[illegible]

భర్తృహరి సుభాషితము

ఏనుగు లక్ష్మణకవి
ఏలకూచి బాలసరస్వతి
పుష్పగిరి తిమ్మకవులు

[illegible]

ప్రకాశకులు:
...మా అండ్ కో.,
[illegible]

894.8271
BIR

5

Aoua 101B 137
9
Dr. B.R. AM... KAR OPEN UNIVERSITY

ఆనందాశ్రమ గ్రంథరత్నమాల

శ్రీ భర్తృహరియోగీన్ద్రవిరచిత సుభాషితత్రిశతి

తంజనగరము-తేవప్పెరుమాళ్లయ్యగారిచే
వ్రాయఁబడిన
ఆంధ్రటీకాతాత్పర్యములతోను
ఏనుఁగు లక్ష్మణకవికృతాంధ్రపద్యములతోను
గూడినది.

వేమూరు-వేంకటకృష్ణమసెట్టి & సన్సువారిచేఁ
బ్రకటింపబడుచుండినది.

ఈ కూర్పు
పట్టాభిరామా ముద్రణాలయములో
ముద్రితమైనది.

ప్రచురణకర్తలు :
రామా అండ్ కో.,
బుక్ సెల్లర్సు అండ్ పబ్లిషర్సు, ఏలూరు.
బ్రాంచెస్: గుంటూరు, రాజమండ్రి, భీమవరం, తెనాలి, విజయనగరం.

Copyright Registered] 1960 [వెల రు 5/-

b

894.8271
BIR

పీఠిక.

సుభాషితత్రిశతి యనంబడు నీకృతియందుఁగల నీతిశృంగార వైరాగ్యశతకంబులు మూఁడు నన్వర్థముగాఁ గ్రమంబున నీతిశృంగార వైరాగ్యంబుల బోధించు. ఈగ్రంథమునకుం గల ప్రతులు రెండు తెగలుగా నున్నవి. ఒకతెగప్రతులు రామచంద్రబుధేంద్రవ్యాఖ్యాత మైన ప్రతి ననుసరించునవై తఱచుగా దక్షిణ హిందూదేశంబున ప్రచారము గలిగి యున్నట్లు గానంబడుచున్నవి. మఱియొక తెగ ప్రతులు రామర్షి పండితవ్యాకృత మైనప్రతికిం బ్రతినిధులై యుత్తర హిందూదేశమునందే వ్యాప్తిఁజెందియున్నట్లు చూపట్టుచున్నవి. ప్రకృత గ్రంథము మొదటితెగం జేరినది. ఈతెగయం దొక్కొకశతకమును బదేసి దశకములుగా విభక్తమై మొత్తమునకు సరిగా నూఱేసి శ్లోకములు గలిగియుండును. శ్లోకముల కొండొంటికి, నట్లే దశకములకును, బూర్వోత్తరసంబంధ ముండును. రెండవతెగ ప్రతులలో దశకములుగా విభాగము లేదు. ఒక్కొక్క శతకమందును శ్లోకములు * నూఱింటి కెక్కుడై యొండొంటితో సంబంధ మంతగా లేకుండును. అందు శ్లోకముల క్రమమును మిక్కిలియు వేఱై యున్నది. ఇంతే కాదు, అందొక శతకములోని శ్లోకములు గొన్ని యిందు మఱొకశతకమునం బొడసూపుచున్నవి. రెండింటిపాఠములును జాల భిన్నములై యుండును. అయిన నిందలిపాఠములకంటె నందలివి మఱింత సమంజసములై ప్రౌఢములుగా నుండును. ఇట్లిరుదెఱంగు ప్రతులకును శ్లోకముల క్రమసంఖ్యాపాఠములందు మిక్కిలియు భేదము గానిపించుటం జేసి యిందుఁ జక్కఁగవిప్రణీతమైన దేదియో మాఱుపడి వచ్చిన దేదియో తెలియరాకున్నది. అందుఁ బాఠములు మఱింత సమంజసములయ్యు శ్లోకములకు సంబంధసంఖ్యానియమము లేమిం జేసి యది కవిప్రణీత మాతృకకుఁ

---

* రెండవతెగయందు నొక్కొక్కశతకమునను నించుమించుగా ముప్పదినలుబది శ్లోకము లెక్కుడుగాఁ గనుపట్టుచున్నవి. కాన మూఁడుశతకములందును మొత్తమునకు నన్నూఱుశ్లోకము లున్నవి. మొదటితెగలో శతకమునకు సరిగా నూఱేసిచొప్పున మూఁడుశతకములకు మున్నూఱుశ్లోకము లున్నవి.

బుత్రిక యగుట సందేహింపవలసియున్నది. ఇం దట్టిసామంజస్యము లేకుండియుఁ దక్కినసంఖ్యాదివ్యవస్థ యుండుటచే నిది కవికృతమైన ప్రతియాకృతి గలిగియుండు ననుట మఱింత యుపపన్నముగా నున్నది. ఎట్లన, లేఖకాదులదోషములంబట్టి పాఠములెంతయు భిన్నములగుం గావున వానిం గొని పాఠసౌష్ఠవము గూర్పవచ్చునుగాని కృతికిం గల తొలియాకృతి నిర్ణయించుట వలనుగాదు. పూర్వోత్తరసంబంధసూచకమైన రచనాప్రణాళికయు సంఖ్యాదివ్యవస్థయుఁ గృతినామ మన్వర్థముసేయు తక్కులక్షణములును గవిరచితమైన కృతిరూపమును యథాతథముగాఁ దెలియుటకుఁ దోడుపడునవి యగును. కావున నీ మొదటితెగ ప్రతులే కవి నిబంధించిన యాకృతి గలవి యగు ననవచ్చును. అయినను విషయ మింతమాత్రమున వ్యవస్థితము గానేరదు. ఎట్లన, భర్తృహరి బహుతరముగా నీ శతకముల ముఖ్యవిషయములగు నీతిశృంగారాదులను మాత్రము మది ననుసంధించి శ్లోకములను బరస్పరసంబంధ మపేక్షింపక యిచ్చకు వచ్చినట్లు రచింపఁగా నిందు సంబంధము లేసి తెఱపిం గాంచి వెనుకటివారిచే బెక్కుశ్లోకములు ప్రక్షిప్తము లగుటవలన రెండవ తెగయందు సంఖ్యానియతి చెడియుండవచ్చును. కావున నది, సంబంధసంఖ్యాదినియమములు లేకుండియుఁ గవి ప్రణీతాకృతి గలిగియుండనోపు. లేక రామచంద్రబుధేంద్రుఁడు సంఖ్యాదివ్యవస్థ మాలి దురవస్థ నున్నయాశ్లోకజాలముం గొని వానియందుఁ బ్రక్షిప్తములని తనకు దోఁచినవానిం దీసివైచి పరస్పరసంబంధము కలుగునట్లు *శ్లోకముల క్రమముమార్చి సరిగా నూఱేసి గూర్చి దశకవిభాగముతో శతకముల నేర్పఱిచియుండవచ్చును. కావున నీ మొదటితెగయుఁ బ్రథమాకృతి యథార్థముగాఁ గలది గాకుండవచ్చును. ఈవిషయ మిట్లుండనిచ్చి యింక దీనిని రచించిన కవి యగు

---

* 'అసారాః సన్త్వేతే' శృం - 32 ఇత్యాదిశ్లోకములు కొన్ని యుపపాఠములంజేసి తమయున్న ప్రకరణములకుం బొసఁగింపబడియున్నవికాని యుదీచ్యకోశములంబట్టి వానిసమంజసపాఠముల బరిశీలింపఁగా నవి ప్రకరణాంతరముం జేరినవిగా గానిపించెడి ఈవిషయము, రామచంద్రుఁడే యాకృతిని వేఱుక్రమమునఁ గూర్చెనను నొక యుపోద్బలకముగా నున్నది.

చరితము దెలియుటావశ్యకము. పండితపరంపరచే వాడుకొనంబడు కొన్ని విషయములు దప్ప భర్తృహరింగూర్చి విశ్వసనీయుంబు లగుచరిత్రాంశములేవియుఁగానరావు. ఆ విషయములు నొండొంటికిఁ బొసఁగియుండవు. ఇతండుజ్జయినీరాజవంశమునం జనించినవాడనియు దానే సింహాసనము నెక్క నర్హుండయ్యు సంసారబంధమురోసి రాజ్యము తనతమ్ముఁడు విక్రమార్కునికి నప్పగించి చన్నవాఁడనియు నొక ప్రతీతి గలదు. ఈ విక్రముండు విక్రమశకాబ్దమూలభూతుండు. * మరియొక ప్రతీతి విక్రమాదిత్యునకు బ్రహ్మక్షత్రవైశ్యశూద్ర కాంతలు బ్రాహ్మణి, భానుమతి, భాగ్యవతి, సింధుమతి యని నలువురు గల రనియు వారియందు వరుసగా వరరుచి విక్రమార్క భట్టి భర్తృహరులు జనించిరనియుఁ దెలిపెడిని. ఇది యెంతవిశ్వసనీయమో తెలిసినది గాదు. ఈ కవి తన్నుగుఱించి యేమియు నీ గ్రంథమునఁ జెప్పినవాఁడు గాఁడు. ఈ కవివంశాదికమెటుండ జీవించియుండినకాల మిది యని తెలియుటకుఁ బండిత ప్రతీతియు గ్రంథస్థనిదర్శనములును నితరకవిచరిత్రమూలకములైన విషయములను సాధనములుగాఁ గొని దానిఁ బరిశీలింపవచ్చును. అందుఁ బండితప్రతీతి యితనిని విక్రమాదిత్యునికాలమువాఁడుగా రూపించెడి. అపుడు విక్రమశకము క్రీస్తు పుట్టుటకు 56 సంవత్సరములకుఁ బూర్వ

* ఈ ప్రతీతికి,

యాం చిన్తయామి సతతం మయి సా విరక్తా
సా ప్యన్య మిచ్ఛతి జనం సజనోఽన్యసక్తః ।
అస్మత్కృతే చ పరితుష్యతి కాచి దన్యా
ధిక్తాం చ తం చ మదనం చ ఇమాం చ మాంచ॥

అనుశ్లోకమూలము. ఒకప్పుడొక బ్రాహ్మణుఁ డమరత్వమునిచ్చు నొకపండు లభింపఁగా నది బహుజనపరిపాలకుం డగు భర్తృహరియే యర్హుం డని యాతని కొసంగె. అతండు దానిఁ దనయిల్లాలి కీయఁగా నది తనవిటునికిని వాఁడు తనయుంపుడుగత్తెయకు నదిమరల భర్తృహరికిని నాపండు నొసంగిరి. అంత భర్తృహరి తత్ఫలవృత్తాంతమంతయుఁ దెలిసి సంసారమునురోసి యీశ్లోకమును జెప్పెనట. మఱియొక ప్రతీతిం బట్టి యాపండు నొకయోగివలన విక్రముండు వడసి యొకబ్రాహ్మణుని కీయఁగా వాఁడు భర్తృహరి కిచ్చెననియు నతనినుండి తక్కినవారికి నున్న చెప్పిన తెఱఁగున లభించె ననియుఁ దెలిసెడి.

మునందుండి యారంభించుచున్నది గాన మనకవి క్రీస్తునకుఁ బూర్వమైన ప్రథమశతాబ్దమున తొలిసగమున నున్నవాఁడని తెలుచున్నది. ఇంక గ్రంథస్థనిదర్శనములం బట్టి యాతనికాలము నిర్ణయించుటయుఁ గష్టముగా నున్నది. శతకములు వేదాంతపరిభాషాజటిలములుగా నున్నవి, అయినను వేదాంతసిద్ధాంతములు పెక్కుసంవత్సరశతములుగాఁ జర్చితములై నిష్పత్తి నొందినవి గాన వానియుత్పత్తికాల మిది యని రూఢిగా నిర్ణయింపఁ దరముగాకున్నది. ఇవి యుపనిషత్తుల కనంతరములై పురాణములకును బుద్ధమతమునకును సమకాలీనములుగాఁ గానిపించుచున్నవి. వీనికాలంబున సుప్రసిద్ధు లగుపురుషులు కుమారిలభట్టును శంకరాచార్యులు నగుదురు. కుమారిలభట్టు రమారమి యెనిమిదవశతాబ్దమునను శంకరులు తొమ్మిదవశతాబ్దమునను నుండిరి. కాన వేదాంతము తొమ్మిదవశతాబ్దము మొదలుగా వ్యాపించినదిగాని దాని ప్రారంభ మంతకుబహుకాలమునకుమును పేయుండును. కాని యది యెప్పుడో సూటిగాఁ జెప్ప నయితిగాకున్నది. కాన వేదాంతపరిభాషం బట్టి మనగ్రంథకాలము నూహించుట యసమంజసము. ఇందుఁ బురాణములును బరామర్శింపఁబడినవి. 'విల్సన్' అనుపండితుఁడు పురాణమేదియు వేయిసంవత్సరములకుమునుపు గానరాదని చూపియున్నాఁడు. దానింబట్టి కొందఱు గ్రంథము ను బదునొకండవ పండ్రెండవ శతాబ్దములనాఁటిదిగా నిష్కర్షించెదరు. పురాణములకుఁ గర్త వ్యాసుండని ప్రసిద్ధి గదా! అతండు వేదవిభాగమును జేసినవాఁడు నగుడు. కాఁబట్టి యాతని కాలము వైదిక పౌరాణిక కాలములకు మధ్యవర్తియై యుండనోపుం గావున నాతండు క్రైస్తవశకమునకు మునుపటివాఁ డగు. ఆతనింబట్టి పురాణము లన్నియో, కొన్నియో ప్రథమశతాబ్దమునకుఁ బూర్వమే యుండినవిగాఁ దెలియుటంజేసి పురాణప్రసక్తింబట్టి యీకృతి యర్వాచీనమైనదిగా నిర్ణయింపరాదు. ఇంక నితరుల చరిత్రలమూలముగా లభించినయాధారములఁ జూతము. ఏతద్గ్రంథవ్యాఖ్యాత లెవ్వరును గవికాలమును విచారించినవారు గారు. పూర్వగ్రంథకారు లెవరుగాని యీ కవింగూర్చి ప్రస్తావించినవారు గారు. దీనివ్యాఖ్యాతలలో నొకరగు రామచంద్రబుధేంద్రుఁడు కవింగూర్చి.

'విప్రేణాభూతపూర్వం ఫలమధితపసాలమ్భి సూర్యప్రసాదా-
ల్లబ్ధ్వా తస్మాత్త్వయం తత్ప్రచురతరజరాపఞ్చతాకుఞ్చనాఢ్యమ్।
హిత్వా మోహం స్వకాన్తాస్వతివిమలధియాతం నిషేవ్య ప్రభవో
యోగీన్ద్రోభర్తృహర్యాహ్వయ ఇహ కురుతేఽద్యాపి విద్యావిలాసమ్'

అని చెప్పియున్నవాఁడు. ఇందు బ్రాహ్మణుండు సూర్యప్రసాదమువలనఁ బడసినఫలము నతనివలనం దాను బొంది కాంతాదులందలి మోహమును వీడి జరాపంచతాకుంచనాఢ్యమైన తత్ఫలభుక్తిం జేసి యేమో యింకను విద్యావిలాసము నెఱపుచున్నాఁడని చెప్పఁబడినది, వ్యాఖ్యాతల గ్రుడ్డిఛాందసమున కిది యొకనిదర్శనము. అయినను గవికాల నిర్ణయమునకు వేఱొక ప్రబలాధారము గనఁబట్టుచున్నది. కలిల-ఉ-డిమ్నా అనునొక పారసీకగ్రంథము గలదు. ఇది సంస్కృతపంచతంత్రమునకు వికృతియైన యొకానొకగ్రంథమునుజూచి పారసీకభాషయందు వ్రాయఁబడినది. కావున నిం దొకవాక్యము పంచతంత్రమునందలి *యొకశ్లోకమును మిక్కిలియుం బోలియున్నది. ఈ గ్రంథము క్రీ. వె. 531 నుండి 579 వఱకు నుండిన యొక పారసీకరాజుకొఱకు వ్రాయంబడినది. కాన దీని కుపజీవ్యమైన పంచతంత్రము దాదాపుగా (క్రీ. వె. 500) ఆఱవశతాబ్దముతొలుతఁ గలిగియుండును. పంచతంత్రము పూర్ణముగా స్వతంత్రనిబంధనము గాదు గావున నది యప్పటివాఙ్మయము నుపజీవించుచున్నదిగాన*నది యపూర్వోక్తశ్లోకమును నీతిశతకము నుండి కయికొనియున్నది. కనుకభర్తృహరియుఁ బంచతంత్రకాలంబగు నాఱవశతాబ్దమునకు మున్ను. అనఁగా నైదవశతాబ్దపు రెండవసగము నందు నుండు ననుట సంభావనీయముగా నున్నది.

భర్తృహరిద్వితయము.

సుభాషితత్రిశతినిర్మాత భర్తృహరియనంబడునట్లు వాక్యపదీయకర్తయు భర్తృహరి నాఁబడు. ఈభర్తృహరు లిరువురు నొక్కరా, లేక భిన్నులా యని విచారింపవలసి యున్నది. 'పఠాక్' (Pathak) అను

---

* ఈశ్లోకము 'శశిదివాకరయోర్గ్రహపీడనం । గజభుజఙ్గమయోరపిబన్ధనమ్ । మతిమతాంచవిలోక్య దరిద్రతాం । విధిరహోబలవానితి మేమతిః'. ఇది భర్తృహరి నీతిశతకమునను గానిపించుచున్నది.

నుత్తరదేశపండితుఁడు, వాక్యపదీయకారుఁడు బౌద్ధుఁడుగాన మనశతకకారుఁడు గాఁడని నిరూపించియున్నాఁడు. చీనాదేశయాత్రికుఁ డగు 'ఇట్సింగ్' (It'sing) ఏఁడవశతాబ్దముకడపట నిండియాకు వచ్చినపుడు వాక్యపదీయకారుఁడగు భర్తృహరి తా నచ్చటికి వచ్చుటకు నలువది యేండ్లకు మునుపు మరణించె ననియు నతఁడు బౌద్ధుఁడనియుఁ గావున రత్నత్రయమునందును ద్వివిధశూన్యమునందును దృఢభక్తి గలవాఁడనియు వ్రాసి యున్నాఁడు. పదునొకండవశతాబ్దమునం దుండినవాచస్పతిమిశ్రుఁ డనుపండితుఁ డావాక్యపదీయకారుని 'బాహ్యుఁ' డని పేర్కొని యున్నాఁడు. బాహ్యు లని వేదబాహ్యు లగు బౌద్ధాదులకు వ్యవహరింపఁబడుచున్నది. కావున నిది పూర్వోక్తయాత్రికుని వ్రాఁత యథార్థము గావించుచున్నది. మఱియుఁ గుమారిలభట్టు వాక్యపదీయకారు నెంతయు నిరసించి వ్రాసియున్నాడు, బుద్ధుఁ డౌటం జేసియే కాని మఱియొకహేతువుంబట్టి యట్లాతనిని నిరసించుటకు మూలము గానరాదు. కాన వాక్యపదీయకర్తయగు భర్తృహరి కేవలబౌద్ధుఁడనుట నిర్వివాదము. సుభాషితత్రిశతీకారుఁడో వేదాంతవిషయతత్పరుండైన శివభక్తుం డగుట శతకత్రయమే ఘోషించుచున్నది. వేయేల 'దిక్కాలాద్యనవచ్ఛిన్న' యను నీతిశతక ప్రథమశ్లోకమే యీకవి వేదాంతతత్పరతను దెలిపెడిని. కావున నీ భర్తృహరు లిరువురును భిన్నులే యగుదురు.

భర్తృహరియు భట్టియు.

భర్తృహరియే భట్టికావ్యకర్త యగుభట్టి యగు నని యొక ప్రతీతి గలదు. ఈభట్టిత్రిశతీకారుఁడగు భర్తృహరియా వాక్యపదీయకర్తయగు భర్తృహరియా యని శంక పొడమెడిని, భట్టి విష్ణుభక్తుఁడగుటంజేసి బౌద్ధుఁడగు వాక్యపదీయభర్తృహరి కానేరఁడు. ఇఁక శతకకారుఁడగుభర్తృహరియా యని ప్రశ్నకలుగుచున్నది. ప్రతీతిని విడిచి యిరువురచరితములం జూడఁగా నిద్దఱు నొకఁడేయగుటకు సయితి గానరాదు. భర్తృహరి క్షత్రియుఁడు; భట్టి బ్రాహ్మణుఁడు. భర్తృహరి మధ్యహిందూదేశవాసి, భట్టి భట్టికావ్యమునందలి యొకవాక్యముంబట్టి, వలభీరాజాస్థానములోఁ జేరినవాఁడని తెలిపెడిని, వీరిరువురకై

లులయందు భేదము గలదు. భట్టిరచన మిక్కిలి ప్రౌఢమై యర్థని బిడమై వ్యర్థపూరణరహితమై యుండును. భర్తృహరిరచనయందు గొన్నియెడలఁ బదవైఖరి గడుసుగాను నన్వయ మసంగతముగాను జూపట్టెడి. మఱియు భర్తృహరి శివవిష్ణులం దభేదప్రతిపత్తిగలయట్లు-గానిపించి 'తథాపిభక్తిస్తరుణేన్దుశేఖరే' యనిశివునియందు భక్త్యతిశయము తెలుపుచున్నాఁడు. భట్టియో యెంతయు విష్ణుభక్తుఁడు. పూర్వగ్రంథకారు లీయిరువురగ్రంథములనుండి యేవేని యుదాహరించునపుడు వానిని భిన్నకవికృతములుగానే చూపిరి కాని యేకకవికృతములుగాఁ జూపరైరి. ఈకారణములంబట్టి యీయిరువురును భిన్నులేకాని యొక్కరుగారు.

ఇందు బౌద్ధసిద్ధాంతసూచకములు గల వందురు గాని యవి యంతఁగా గనుపట్టవు, 'త్రిభువనమపి బ్రహ్మమనుతే' 'లీయే పరబ్రహ్మణి' యిత్యాదులు వేదాంతదర్శన ప్రదర్శకములు. కవి పరామర్శించుయోగప్రక్రియయు దశావతారములును గంగానదియు హిమాలయప్రదేశములును నతండు బుద్ధుఁడు గామిని జాటుచున్నవి.

ఆంధ్రవ్యాఖ్యానము.

ఇఁక దీనియాంధ్రవ్యాఖ్యం గూర్చి కొంత చెప్పనొప్పు. రామచంద్రవ్యాఖ్య ననుసరించియె ప్రాయికముగా నీవ్యాఖ్య గావింపఁబడినది. కాని పెక్కు శ్లోకములకు నావ్యాఖ్యయందుఁ బాఠములుమిక్కిలి యసమంజసము లై యన్వయమును గడు నసంభావిత మై కానంబడుచుంటం జూచి యుదీచ్యకోశపాఠములఁ బరిశీలించి యన్వయసౌలభ్యము నర్థవైశద్యమును గలుగునట్లు సమంజసములును సరసములును బోధకములు నగుపాఠముల గ్రహించి నేను క్రొత్తగా వ్యాఖ్య గావించి యున్నవాఁడ. మనవ్యాఖ్యాతలలోఁ బెక్కండ్రు దమ కఖండపాండిత్యముండినను బాఠసౌష్ఠవములం బరిశీలించుట కావంతబుద్ధియు వెచ్చింపక యవి యెంత యసంగతము లయ్యుఁ దమపాండిత్యపటిమ వలన క్లిష్టప్రక్రియచే నర్థములు గల్పించి యలవరించువాడుక లెఱుచుగాఁ గనపట్టుచున్నది. ఇందులకు నిదర్శన మొకటి చూపెద.

'మాలతీ శిరసిజృమ్భణోన్ముఖీ' చన్దనం వపుషి కుఙ్కుమావిలమ్ ।
వక్షసి ప్రియతమా మనోహరా, స్వర్గ ఏవ పరిశిష్ట ఆగతః.'

ఇందులకు 'సిగయం దపుడు విరియఁబాఱు చున్నజాజిపూదం డయు మేనియందుఁ గుంకుమపూ వైచియు మెదిచినగంధమునునక్కున వ్రాలియున్న మిక్కిలి యనుంగుఁజెలువయు, పుడమియం దనుభవింప బడుటకై వచ్చిన స్వర్గ(భోగ) శేషము' అని తాత్పర్యము. దీనికిరామ చంద్రపాఠము.

శ్లో॥ మాలతీ శిరసి జృమ్భణం ముఖే
చన్దనం వపుషి కుఙ్కుమావిలమ్ ।
వక్షసి ప్రియతమా మదాలసా
స్వర్గ ఏవ పరిశిష్ట ఆగమః॥

'జృమ్భణం ముఖే' అని యావలింతయు స్వర్గభోగమా! ఇం దులకు 'ముఖేజృమ్భణం మదనమదజనితజృమ్భశ్చ' 'జృమ్భస్త్రిషు జృమ్భణమ్' ఇత్యమరః, యద్వా సమ్భోగాత్సుక్యసూచక తాగవి లాసస్ఫూర్తిశ్చ' యని రామచంద్రవ్యాఖ్య. జృమ్భణోన్ముఖీ' యని మాలతీపుష్పమునకుసొంపైనవి శేషణమును గూర్చుపాఠము సరసమో యావులింతను స్వర్గభోగము జేయుపాఠము సరసమో రసజ్ఞులే యూహింతురుగాక. 'స్వర్గఏవ పరిశిష్టఆగమః' అనుచో ఈపూర్వోక్త ములైన మాలత్యాదులే స్వర్గము-అనగా స్వర్గశబ్దవాచ్యములనియు, ఆగమము-అనఁగా వీనిందప్పఁ దక్కినవానిని స్వర్గముగాఁ జెప్పుశాస్త్ర ము, పరిశిష్టమైనది-అనఁగా అముఖ్యమైనది-స్వర్గపదవాచ్యము లైన వాని ముఖ్యార్థమును దెలియనిది, అనియు, కాకున్న పూర్వోక్తము లైనవానినే స్వర్గమని చెప్పుననియు వ్యాఖ్యసేయంబడి యున్నది. ఈ కొండవీటి చేఁతాటిచుట్టయేల? ఈకల్పనాగౌరవముచే కష్టపడి సంపా దించినయర్థగౌరవముకంటె 'పరిశిష్టఆగతః' అనుచో నతిసులభముగా స్ఫురించునర్థసంపద యెంతయు సొంపుగా నున్నది.

శ్లో॥ యదేత త్పూర్ణేన్దు ద్యుతిహర ముదారాకృతి పరం
ముఖాబ్జం తన్వఙ్గ్యాః కిల వసతి యత్రాధరమధు ।

ఇదం తత్కింపాకద్రుమఫల మిదానీ మతిరసం
వ్యతీతేఽస్మిన్కాలే విషమివ భవిష్యత్యసుఖదమ్॥

శృంగార : ౪౭

ఇందు. తన్వంగిముఖాబ్జము కింపాకద్రుమఫల మనఁబడియె. వ్యాఖ్యాతకు 'కింపాక'శబ్దమున కర్థము దెలియక 'కిం-కిమపి' అనిర్వాచ్యమిత్యర్థః. పాకద్రుమస్య - బాలరసాలాదివృక్షస్య, ఫలం - అతిరస బాలరసాలవృక్షఫలమిత్యర్థః 'పోతః పాకోఽర్భకోడిమ్భః' ఇత్యమరః. యద్వా... కిం పాకం-ఈషత్పక్వం - ద్రుమఫలమ్... కింపాకశబ్దో నిఘణ్టుస్తరేషు మృగ్యః' అని వ్రాసినాఁడు. కింపాకమనఁగా ముసిఁడిచెట్టు. 'కింపాక' స్స్యాన్మహాకాళః' అని హలాయుధుఁడు. 'విషముష్టి ర్నిరర్థకేచ' అని శబ్దరత్నకోశము. స్త్రీముఖము ముసిఁడిచెట్టు పండువలె ననుభవించునపు డతిరసముగాను పిదప విషముగాను నుండునని యర్థము. 'కింపాక' శబ్దమును విడిచి బాలరసాలాద్యర్థములు సేయుటవలనఁ బాండిత్యము కొఱవడముగాని * విమర్శాలోపమే కానిపించుచున్నది. మొత్తమునకు రామచంద్రునివ్యాఖ్య మిక్కిలి వ్యుత్పన్నమైనది. ఇతండు.

శ్లో॥ శ్రీమాం స్త్రైలిఙ్గదేశే స జయతి విబుధశ్రేణికోటీరకోటీ
కోటీమాణిక్యభూతాగణితగుణగణోఽఖణ్డపాణ్డిత్యశౌణ్డః।
ధీరః శాణ్డిల్యగోత్రః సకలకవికులాహ్లాదిసూక్తి ప్రవీణో
వీణోదాహార్యవిద్యావివరణనిపుణో రామచన్ద్రో బుధేన్ద్రః॥

శ్లో॥ వేదాన్తోద న్తచిన్తామతినుత చతురేణాన్తరేణాకుతర్కం
తర్కంచాతర్కయద్యః ఫణిపతివచసాం పారమార్థత్తయోగే।
యోగే యః సాఙ్ఖ్యసఙ్ఖ్యాగమసముయువిధావప్యలం తన్త్రవిద్యా
విద్యాయామిన్యధీశః స్ఫురతి నిరుపమావత్సవంశామ్బురాశౌ॥

అని వ్రాసికొన్నట్లుసకలశాస్త్రప్రవీణుఁ డనుటకు నీ వ్యాఖ్యయే నిదర్శ

♦ నీతిశతకమున ముఖ్యముగా 55, 69, 76, 78, 85, 89, 90, 91 వ శ్లోకములును, శృంగారశతకమున 22, 24, 28, 35, 48, 54, 79 వ శ్లోకములును, వైరాగ్యశతకమున 1, 23, 26, 28, 42, 49, 61, 65 వ శ్లోకములును నిట్లే విమర్శారహితములై యుండుట చూచునది.

నము. ఇందుఁ గలవిశేషప్రక్రియలన్నియును దెలుఁగునందును గూర్చి యున్నవాఁడ. శృంగారశతకముతొలుత నవరసములం గూర్చియు విభావానుభావాదులం గూర్చియు వ్యాఖ్యావిషయప్రవేశమునకు వలయు నంత వ్రాసియున్నాఁడ. ఉదీచ్యకోశములను ప్రాచ్యలిఖితగ్రంథ భండారమందలి ప్రతులను బెక్కింటిఁ బరిశీలించి శ్లోకములకు సమంజసపాఠములఁ గుదుర్చుటయేకాక యాంధ్రజనహృదయంగమముగా నేనుఁగు లక్ష్మణకవికృతము లగు తెనుఁగుపద్యముల నాయాశ్లోకములకడఁ గూర్చి యున్నవాఁడ. ఇవి రామచంద్రవ్యాఖ్యను నిర్విచారముగా ననుసరించుటచే, బెక్కుచోట్ల దుష్టములై యున్నను మొత్తమునకుఁ గడు రసవంతములుగానే యున్నవి. ఆయాశతకముల కధికశ్లోకములను నుదీచ్యకోశములనుండి కూర్చి వానికి వ్యాఖ్యయు సొంతముగాఁ దెనుఁగుపద్యములును రచించియున్నవాఁడ. ఇందుఁగల దోషములు పండితులు నాకుఁ దెలుపుదురేని కృతజ్ఞుఁడనై సవరించుకొనువాఁడ.

తం. తేవప్పెరుమాళ్ళయ్య.

ద్వితీయ ముద్రణ పీఠిక.

శ్రీనిధియు, ధీనిధియు నగు శ్రీభర్తృహరి మహారాజయోగీం దునికృతిరత్నమును, నీతి శృంగార వైరాగ్యశతకత్రయాత్మకమును అగు "సుభాషితత్రిశతి" యిదివఱకు పలుసారు లీముద్రాసులో సంస్కృతమూలశ్లోకములును, వానికి రామచంద్రబుధేంద్రుని వ్యాఖ్యానమును, ఏనుఁగు లక్ష్మణకవి విరచితము లయిన యాంధ్రపద్యములును కలిపి ముద్రించుచువచ్చినారు. ఇటీవల 1909 లో మామిత్రులును, కీర్తిశేషులును అగు తంజనగరము - తేవప్పెరుమాళ్ళయ్యగారిచే వ్రాయఁబడిన-ఆంధ్రటీకాతాత్పర్యములతోను, ఏనుఁగు లక్ష్మణకవి కృతాంధ్రపద్యములతోను కూర్చి శ్రీవేమూరి-వేంకట కృష్ణమసెట్టి అండ్ సన్సుచేత నాంధ్రజనోపయోగముగా ముద్రింపించి ప్రకటితమయినది. ఈసంవత్సర మాప్రతి పునర్ముద్రణమునకు రాఁగా శ్రీఅనుమాలసెట్టి కణ్ణన్ శ్రేష్ఠిగా రాంధ్రపద్యములు వ్రాసినలక్ష్మణకవిగారి జీవితచరిత్రముతో ముద్రింపింపఁదలఁచి యాభారము నాయందుంచి యున్నారు. నేనును వారియాజ్ఞను శిరసావహించి లక్ష్మణకవిగారి జీవితచరిత్రను వ్రాయుటకు సిద్ధముగా నున్నసమయమున, ఆంధ్రపత్రికాసంపాదకులయిన దేశోద్ధారక, కాశీనాథుని నాగేశ్వరరావు పంతులవారి సంపాదకత్వమున వెలువరింపఁబడుచున్న "భారతి" అను మాసికపత్రిక - అక్షయాషాఢ సంచికలో ఏనుఁగు లక్ష్మణకవిగారి యాంధ్రసుభాషితరత్నావళి యవతారికాపద్యములు ప్రకటింపఁబడినవి. ఇంతవఱకు ముద్రితములయిన భర్తృహరి సుభాషితత్రిశతికి మూలమునకు సరియైనపద్యములుమాత్రమే ప్రకటించుచువచ్చిరే కాని యెవ్వరును మొదటి యవతారికాపద్యములు ప్రకటింపఁబూనియుండలేదు. కృతిసతికి శిరోజప్రాయమయిన యవతారిక కృతి మొదట నుండుట యెంతో యావశ్యకమయినను ఇదివఱ కట్టులు జరిగి

యుండ లేదు. ఈయవతారికాపద్యము లున్నట్టులే పలువు రెఱిఁగియుం డరు. కవులచరిత్రను వ్రాసిన మ-రా-శ్రీ కందుకూరి వీరేశలింగము పంతులుగా రాయవతారికాపద్యములు తాముచూచియున్నట్లు లక్ష్మణకవిగారి చరిత్రములో వ్రాసియున్నారు. కొన్ని యుదాహరించియు న్నారుకూడను. కాని వా రయినను ఆంధ్రుల యుపయోగము నిమిత్తము ప్రకటించిన వారు గారు. ఇన్నాళ్లకీయవతారికాపద్యముల కాంధ్రులు చూడఁగలిగినభాగ్యము తటస్థించినది. నాకు బాల్యమిత్రులును, సతీర్థ్యులును అగు బ్రహ్మశ్రీ మల్లాది సూర్యనారాయణ శాస్త్రులవార లీయవతారికా పద్యములను కాకినాడకు సమీపముననున్న కరపగ్రామములోని శ్రీచాగంటి సుబ్బారావుగారియొద్దనుండి మ-రా-శ్రీ విస్సా-అప్పారావుపంతులవారు సంపాదించి యీయఁగా లేఖనాది ప్రమాదములు సవరించి భారతిలో ప్రకటింపఁజేసినారు. ఆపద్యములను తమద్వితీయముద్రణపుస్తకములోఁ జేర్పించుటకు గ్రంథప్రకాశకులగు కణ్ణన్ సెట్టిగా రంగీకరించినందున నే నాపద్యములతోఁగూడ లక్ష్మణకవిగారి జీవితచరిత్రమును నాతివిస్తరముగ వ్రాసి వీరికి సమర్పించియున్నాను. ఈయవతారికాపద్యము లాంధ్రులు చూచుటకు కారణభూతులయిన పయివారందఱకును ఆంధ్రులు కృతజ్ఞులయి యుండవలయుట న్యాయ్యము. నే నీ కవిజీవితమును వ్రాయునపుడు శ్రీవీరేశలింగముపంతులుగారి కవులచరిత్రను, భారతిలోని మల్లాది సూర్యనారాయణశాస్త్రులవారు వ్రాసినసంక్షిప్త కవిజీవితమును అవతారికాపద్యములను ఆధారముగా నుంచుకొంటిని. కావున నిఁకఁ బ్రకృత మనుసరించెదను.

ఏనుఁగు లక్ష్మణకవిగారి వంశ చరిత్రము.

గోదావరి మండలములోనిదగు పెద్దాపురపుసంస్థానములోని పెద్దాడ అను గ్రామమున పైడిపాటి సింగన్నమంత్రి యనునాయన యొకఁ డుండెడివాఁడు. ఆయన మనకవిగారికి మూలపురుషుఁడు. వీరాఱువేల నియోగిబ్రాహ్మణశాఖకుఁ జేరినవారు, ఆపస్తంబసూత్రులు,

వాధూలస గోత్రులు. ఆ సింగన మంత్రిగారి సంతానక్రమంబున దేవ మంత్రిసముండయిన జలపాలమంత్రి యను నతఁ డుదయించినాఁడు. ఈయనకు పెద్దాపుర సంస్థానాధీశ్వరుఁడైన శ్రీవత్సవాయ గజపతిరాజు గారు సోమేశ్వర మను నగ్రహారమును, ఒకయేనుఁగును బహుమానముగా నిచ్చియున్నారు. ఆకారణమునుబట్టి యదిమొదలు వీరియింటి పేరు పైఁడిపాటిపోయి యేనుఁగువా రని వాడుకలోనికి వచ్చియున్నది. ఆజలపాలమంత్రికి గరికరాజుఅనుకుమారుఁడు పుట్టినాఁడు. ఈయంశములన్నియు నవతారికలోని 29-30-వ పద్యములవలనఁ దెలియుచున్నది. ఆ గరిక రాజునకు గురుమూర్తి గురురాజు నని యిద్దఱు కుమారులు గలరు. రెండవవాఁడయినగురురాజునకు పేరమాంబ ధర్మపత్ని. ఆ దంపతులకు లక్ష్మణమంత్రి యనుకుమారుఁ డుదయించినాఁడు. ఈయనయే మనకవికిఁ బితామహుఁడు. ఇతఁడు ద్రౌపదీపరిణయము, ధ్రువచరిత్రము, తులామాహాత్మ్యము మొదలయిన గ్రంథములు రచించి పెద్దాపుర సంస్థానాధీశులకును, వారిబంధువులకును కృతు లిచ్చియున్నాఁడు. ఈయనభార్య పేరు సుభద్రాంబ. ఈదంపతులకుఁ దిమ్మనార్యుఁడు, గురువరాజు నని యిద్దఱు కుమారులు పుట్టినారు. పెద్దవాఁడయిన తిమ్మనార్యుఁడు మాచిరాజు నృసింహమంత్రి కూఁతురయిన పేరమాంబను పెండ్లియాడినాఁడు. ఈ దంపతులకు ననంతార్యుఁడు, లక్ష్మణకవి, వీరభద్రుఁడు నను ముగ్గురు కొమాళ్ళు పుట్టినారు. రెండవవాఁడేమనప్రకృతకవి. ఇతనియన్నయగు 'ననంతార్యుఁడు గౌరీపరిణయ మను ప్రబంధము రచించినట్లుగా నవతారికలోని 41-వ పద్యములో నీ కవియే చెప్పియున్నాఁడు. ఈ యనంతార్యునకు సుందరియును నామె భార్య. వీరికి గురువరాజు, తిమ్మనార్యుఁడు నని యిద్దఱుకొడుకులు పుట్టిరి. అందుఁ బెద్దవాఁడయిన గురువమంత్రికి వీరేశ్వరుండను కొడుకుగలఁడు. మన కవిని లక్ష్మీపతి యనియు, లక్ష్మణకవి యనియును బిలుచుచుండెడివారు. ఈయనకు భార్య యెవరో తెలియదుగాని, తిమ్మనార్యుఁడు, పేరనార్యుఁడు, నని యిద్దఱు కొడుకులు పుట్టినారు. పెద్దవాఁడగు తిమ్మనార్యుడు పార్వతి యను నామెను పెండ్లియాడి యామెయందు వీరభద్రుఁడు, లక్ష్మణమంత్రి యను నిరువురు కుమారులను గన్నాఁడు.

అనఁగా మనకవి సుభాషితరత్నావళి తెలిఁగించునప్పటికి యోగ్యులయిన యిద్దఱుమనుమలకుఁ బితామహుఁ డయి యొప్పారుచున్నాఁడు. మన లక్ష్మణకవిగారి పెద్దమనుమఁ డయిన వీరభద్రునకుఁ బేరరాజను కుమారుఁడు గలఁడు. ఈయన పెద్దాడకరణముగా నుండియు సాహిత్య కవిత్వ సంపద గలవాఁడై పెద్దాపురరాజుల ఆస్థానమందే తఱచుగాఁ గాలక్షేపము చేయుచుండెడి వాఁడనియు, శౌర్యధైర్య సాహ సౌదార్యాది గుణములు గలవాఁడనియు, రసజ్ఞుఁడనియు నిప్పటికి నూట పండ్రెండు సంవత్సరముల క్రిందటి శ్రీముఖ సంవత్సరమున శ్రావణ బహుళైకాదశీ భానువారము నాఁ డితని యుంపుడుకత్తెయు, పెద్దాపురనివాసినియు నగు లక్ష్మీబాయి యను వేశ్య యీతని పేరను వ్రాసిన ప్రేమలేఖవలనఁ దెలియుచున్నది. పీచుకాగితము పయిని వ్రాయబడిన ఆ లేఖ యిప్పటికిని గలదఁట! ఈ పేరరాజునకుఁ దమ్ముఁడయిన లక్ష్మన్న యొక్క ప్రపౌత్రుఁడు రామన్నగా రిపుడు జీవించియున్నట్లు వారివంశ వృక్షమువలనఁ దెలియుచున్నది. ఇది మన లక్ష్మణకవిగారి వంశ చరిత్రము.

ఈయన రామేశ్వరమాహాత్మ్యము, విశ్వామిత్ర చరిత్రము, సంస్కృతసూర్యశతకము, గంగామాహాత్మ్యము, సుభాషితరత్నావళి విశ్వేశ్వరోదాహరణ, నృసింహదండకాదిస్తుతులు, రామవిలాసము మొదలయిన గ్రంథములను రచించియున్నాఁడు. తక్కిన గ్రంథముల సంగతి మన కింతవఱకుఁ దెలియకున్నను భర్తృహరిసుభాషితముల తెలుఁగురచనము మూలమునకుఁ గొంచెమయినను విరసముగ నుండక మూలానుసారముగను, నిర్దుష్టముగను, రసవంతముగాను, హృదయరంజకముగాను నున్నదని శ్రీవీరేశలింగము పంతులువారే వ్రాసియున్నారు. మఱియు నీకవివంశమువారు మొదటినుండియు శ్రీ పెద్దాపురపు సంస్థానాధీశుల యాస్థానములోనే కవులుగా నున్నట్టు స్పష్టపడుచున్నది. వీరివంశములోని కవు లందఱును తమ గ్రంథములను సంస్థానాధీశులకును, వారి రాజబంధువులకును గృతిగా నిచ్చియున్నట్టు కవులచరిత్రవలనఁ దెలియుచున్నది. ఈయన శ్రీవత్సవాయ

తిమ్మజగపతి మహారాజుగారి కాలమున శ్రీవారి సంస్థానములో గౌరవ మందుచు, శ్రీవత్సవాయ సింహాద్రి రాజుగారి కుమారుఁ డయిన గోపరాజు గారికిఁ దన కడపటికృతి యగు రామవిలాసమును కృతిగా నిచ్చి సత్కరింపఁ బడియున్నాఁడు. గోపరాజు సంస్థానాధీశ్వరుఁడు గాక, సంస్థానము వారి బంధుకోటిలోఁ జేరియున్నవాఁ డని కవులచరిత్రలోఁ గలదు. ఈయన, పదునెనిమిదవశతాబ్దిలో నున్నవాఁడై రసికజనమనోభిరామాది గ్రంథములు వ్రాసిన కవిసార్వభౌమ, కూచిమంచి తిమ్మకవి గారితో సమకాలికు డయినట్టుగా.

"క. హాటకగర్భశచీధవ, లాటనచలితాంఘ్రిహాపురారావశ్రీ
పాటచ్చరములు తేనియ, తేటలు మాకూచిమంచితిమ్మయమాటల్."

అని యీకవి వ్రాసినట్టనుమానింపఁ బడిన పద్యము వలనఁ దెలియుచున్నది. కనుక నీయన కాలము పదునెనిమిదవ శతాబ్దియే.

ఈ యేనుఁగులక్ష్మణకవిగారి కాశ్రయులయిన పెద్దాపుర సంస్థానాధీశులును, శ్రీవిజయనగరసంస్థానాధీశులగు పూసపాటివారును దగ్గఱబంధువు లగుటచే నొకప్పుడప్పటి పూసపాటి విజయరామరాజు గారు పెద్దాపురమునకు దయచేసినప్పుడు ప్రస్తావవశమున మనకవి గారు భర్తృహరిసుభాషితములు తెలిఁగించినట్టు తెలిసికొని "విద్యా నామ నరస్య రూపమధికం"మ్మను సంస్కృతశ్లోకమున కెట్లు పద్యము చెప్పితిరో చదువుఁ డని యడిగినారఁట! ఆయన "యెందుల కిట్లడిగినారు చెపుమా" యని సంశయించుచుఁ దాను వ్రాసిన "విద్యనిగూఢగుప్తమగు విత్తము" అను దానిపద్యమును చదువఁగా "విద్యావిహీనః పశుః" అనియున్నసంస్కృతమూలమునకు "విద్య నెఱుంగనివాఁడు మర్త్యుఁడే!"అని యుంచుట విని మూలము మోటుదనముగా నున్నను తెలుఁగు చాల సరసముగఁ బడిన దని మెచ్చుకొన్నారఁట! ఈకవివిశ్వాసపాత్రమయిన పెద్దాడ గ్రామమునందలి సోమశంకరస్వామి తన హృదయమున సాక్షాత్కరించినట్టులును, సుభాషితరత్నావళిని తెనిఁగింపు మన్నట్టును అవతారికలోని 21-22-23-24-25-26 వ పద్య

ములలోఁ జెప్పుకొనియున్నాఁడు. ఈ ప్రకారముగా నీకవిచరిత్ర ముగించి యీపుస్తకములో నీకూర్పులో జేర్పఁబడిన మఱిరెండు తెలుఁగురచనలను గూర్చి కొంచెము వివరింపవలసియున్నది. అవి యెద్దియనఁగా-

క్రీ. శ. పదునాఱవశతాబ్దికొనను, పదునేఁడవశతాబ్దిపూర్వార్ధములోను ఉండి మహామహోపాధ్యాయబిరుదము నందినవాఁడయి పాండిత్యముచేతను మిక్కిలి ప్రసిద్ధి కెక్కిన యెలకూచి- బాలసరస్వతి యనుకవి సురభిమల్లభూపాలుని కంకితముగా నీభర్తృహరిసుభాషిత త్రిశతిని తెలిఁగించియున్నాఁడు. మఱియు నితఁడు రంగకౌముదియను నాటకమును, చంద్రికాపరిణయమను ప్రబంధమును, ఆంధ్రశబ్దచింతామణివ్యాఖ్యానము భాషావివరణము నను లక్షణగ్రంథములను, రాఘవ, యాదవ పాండవీయమను త్ర్యర్థికావ్యమును రచించియున్నట్లీ క్రింది పద్యములవలనఁ దెలియుచున్నది:—

"సీ. కవిసమీహితరంగకౌముదీనామనాటకవిధానప్రతిష్ఠాఘనుండ
సారసారస్యసచ్చంద్రికాపరిణయప్రముఖశతాగ్రప్రబంధకర్త
నాంధ్రచింతామణివ్యాఖ్యానభాషావివరణాదిబహుతంత్రకరణచణుఁడ
వేదశాస్త్రపురాణవివిధసంగీతసాహిత్యాదివిద్యోపబృంహణుండ

తే. గీ. ననఘకౌండిన్యగోత్రుండ హరిపదాబ్జ, భక్తిశీలుండ నెలకూచి భైరవార్య
కృష్ణదేవతనూజుండ నే విచిత్ర, కావ్యమొక్కటి నిర్మింపఁగాఁ దొడంగి.

శా. మెండై వట్టి విచిత్రవైఖరులచే మీఁ దౌమహాకావ్యముల్
దండిందొల్లిరయి చేసి రాదిములు తత్కావ్యాధికశ్లాఘ్యమై
యుండన్ రాఘవ కృష్ణ పాండవకథాయుక్త ప్రబంధంబు వా
క్పాండిత్యం బలరార శ్లేషరచనైకప్రౌఢి నేఁ జేసెదన్."

ఈయన నివాసాదికము సరిగా కవులచరిత్రవలనఁ దెలియ కున్నను, ఈభట్టారబాలసరస్వతికవి మహామహోపాధ్యాయుఁడు తానురచించిన చంద్రికాపరిణయమును పత్తియాల జమీందారుఁడగు జూపల్లి వేంకటాద్రియను నతని కంకితముచేసి యున్నందునను, ఈ పత్తియాల బెజవాడకు రెండామడలదూరములో నిజామురాష్ట్రములో నున్నందునను కవియు నారాష్ట్రములోనివాఁడే యయి యుండవచ్చును. ఈ కవిని మన-అప్పకవి చూచియుండు నని శ్రీ వీరేశలింగముపంతులుగా

రూహించియున్నారు. ఇతనినిగూర్చి కాని, ఇతనికృతిపతియగు సురభి మల్లభూపాలునిగూర్చి కాని తెలిసికొనుటకుఁ దగినయాధారములు కానరావు. కడమ యితనికవిత్వ మెటులుండునదియు మనకంతగాఁ దెలియనవకాశము చాలదుగాని మొత్తముమీఁదను సుభాషితత్రిశతి తెలిఁగించినపద్యములు మాత్రము మనయేనుఁగులక్ష్మణకవిగారి పద్యములంత సరసముగా నున్నట్టు కనుపట్టవు. ఈతని పద్యము లిదివఱలోఁ గొంత వఱ కాంధ్రులకుఁ బరిచితములయియే యున్నవి, ఇవు డీపుస్తకములోఁ జేర్పఁబడినందున సంపూర్ణముగాఁ బరిచితములు కాఁగలవు.

మఱియు నిందుఁ బుష్పగిరి తిమ్మకవికృతమయిన నీతిశతకపుఁ బద్యములుగూడఁ జదువరులయుపయోగమునకై చేర్పఁబడినవి. పుష్పగిరి తిమ్మకవి, ఉత్తరరామాయణమును రచించిన కంకంటి పాపరాజుతో సమకాలికుఁడు. వీరిద్దఱును గలిసియే యుత్తరరామాయణమును రచించినారని వాఁడుక. ఇతఁడు సమీరకుమారవిజయమను నేఁడాశ్వాసముల ప్రబంధమునువ్రాసి, భర్తృహరినీతిశతకమునుమాత్రమే తెనిఁగించియున్నాఁడు. ఇది లక్ష్మణకవి కృతమయిన నీతిశతకమునంత రుచిగా లేదు. కవి సంస్కృతాంధ్రములయం దసమానపాండిత్యము గలవాఁడే యయినను కవిత్వములో నక్కడక్కడ లక్షణవిరుద్ధములయిన ప్రయోగము లున్నవి. ఈకవి నివాసస్థలము నెల్లూరిమండలములోని మోడేగుంట యయినట్లు నెల్లూరిమండల చరిత్రసంగ్రహములో వ్రాయఁబడియున్నది. ఇతఁడాశ్వలాయనసూత్రుఁడు, విశ్వామిత్రసగోత్రుఁడు. ఇతని తండ్రి పేరప్పనార్యుఁడు, తల్లి యాబళాంబ. ఇతఁడు పదునెనిమిదవ శతాబ్దిలో నున్నవాఁడు. ఇతఁడు తన సమీర కుమార విజయములోఁ దన్నుఁ గూర్చి యిట్లు చెప్పుకొన్నాఁడు.—

*సీ. శ్రీహనూమత్పాదసేవాగతాధ్యాత్మతత్త్వకవిత్వమహత్త్వవిదుఁడ
ఆశ్వలాయనసూత్ర హారి విశ్వామిత్రగోత్రాబ్ధిచంద్రుఁడఁ గుశలమతిని
అలపుష్పగిరి యప్పనార్యున కాబళాంబకును సుపుత్రుండ బ్రహ్మవేత్త
లైన వేంకటకృష్ణయాగ్రణికిని వేంకటాఖ్యకవీంద్రున కవరజుండ

C

ఆ. వె. సరసగుణయుతుండ వరకవిఁ దిమ్మనా
హ్వయుఁడ నేను జనన మంది మనుట
కెల్లఫలము గల్గఁ గృతి యొక్కటి రచింప
నూహ సేయుచున్న నొక్కవాఁడు."

ఈ ప్రకారముగా భర్తృహరిశ్లోకములకుఁ దెలుఁగుపద్యములు వ్రాసిన ముగ్గురుకవుల పరిచయము నేతత్పుస్తకపాఠకుల యుపయోగమునకై యథామతిగ భాషాస్వరూపయు సన్మత్కులదేవతయు నగు శ్రీకామేశ్వరీదేవి ప్రీతికై వ్రాసి యేతద్గ్రంథప్రకాశకులకు విధేయతతో సమర్పించుకొన్న-ఆంధ్రభాషాసేవకపాదపద్మపరాగరేణువు. —

జయ, భాద్రపదపూర్ణిమ
చెన్నపట్టణము.

పురాణం-సూర్యనారాయణతీర్థులు.

అవతారిక.

ఉ. శ్రీలలితాద్రిజాఘుసృణచిత్రకరాగముఁ గాంచి తావక
భ్రూలత పల్లవించె ననఁబోణి నిజం బని మించుటద్దముం
గేల ధరించి ప్రేమ దిలకింపఁగఁ జూపువిలాసశాలికిం
బాలితసర్వభక్తజనపాలికి మ్రొక్కెదఁ జంద్రమౌళికిన్. ౧

ఉ. తోయధిసార మై యితరదుర్లభ మై గుణరమ్య మై జగ
ద్గేయమహత్త్వ మై భువనదీపక మై కమలాఖ్య మై నిశా
నాయకసోదరం బయి మనఃప్రియమౌ రతనంబు ఱొమ్మునం
బాయక తాల్చుశౌరి నిరపాయసుఖంబులు మాకు నీవుతన్. ౨

ఉ. ప్రామినుకుల్ ముఖాబ్జముల భారతి నెచ్చెలు లై వసింప నె
త్తామరపువ్వు పీఠమునఁ దాపసముఖ్యులు సర్వనిర్జర
గ్రామణు లాత్మకింకరులు గా జగ మేలెడుమేటి భక్తచిం
తామణి మాకు సత్కృపఁ బితామహుఁ డిచ్చుఁ జిరాయురున్నతుల్. ౩

ఉ. శంకరచారుదృక్కుముదచంద్రిక యోగిజనప్రసన్న హృ
త్పంకజరాజహంసి శ్రుతిదర్పణదృశ్య నిజస్వరూప వి
శ్వాంకురజన్మభూమి తుహినాద్రితపఃఫలరాశి చంద్రరే
ఖాంకితరమ్యమౌళి జగదంబ శుభంబులు మాకు నీవుతన్. ౪

చ. మినుకుఁగడానిపైఁడిపస మించన నెమ్మెయిడాలు జాళువా
వనజడికై వడిం మగనివల్లనిమేనికి వన్నె వెట్టఁగా
గొనబు వహించుజవ్వని ముకుందునిపట్టఁపుదేవి ప్రేమతో
వననిధికన్య మామకనివాసములం వసియించుఁ గావుతన్. ౫

చ. నెలకొని తియ్యగాఁ బలుక నేర్పును మాకని చేరుభంగి రా
చిలుకయు వీణయున్ దను భజింపఁగ గీతసుధాపయోధిలోఁ
బొలుపుగ నోల లాడుననఁబోఁడి నిరంతరసుప్రసన్న యై
పలుకువెలంది నావదనపద్మమునం విహరించుఁ గావుతన్. ౬

శా. శ్రీవాణీరమణాదు లెవ్వని జయశ్రీకాము లై కొల్తురే
దేవుం బ్రాఁజదువుల్ గజాననునిగాఁ దెల్పుం జగత్కర్తగా
నా విద్యాగురునిన్ గణేశ్వరుని భక్తాభీష్ట సంధాయకున్
సేవింతున్ మదిలో వినాయకుని సుక్షేమార్థసంసిద్ధికిన్. ౭

ఉ. మూఁడుగుణంబులన్ బరమమూర్తులు మూఁడును మూఁడువేదముల్
మూఁడుమహాక్షరంబు లోకమూర్తిగఁ జూచిన మేటివేలుపున్
బ్రోడలకేలుమోడ్పులు సమున్నతిఁ గైకొనుసామిఁ జూడ్కికిన్
వేడుక సేయుదేవునిఁ గవిస్తుతతేజు రవిన్ భజించెదన్. ౮

చ. ఇనజునితోడ మైత్రి ఘటియించియు వారధి దాఁటి జానకిన్
గనుఁగొని వచ్చియున్ జవముఁ గైకొని మందులు దెచ్చి లక్ష్మణున్
మనిచియు దైత్యులన్ బిలుకుమార్చియు రాఘవుచేత మెప్పు లొం
దిన హనుమంతు శాంతు వినుతింతు మహాబలవంతు నెంతయున్. ౯

తే. గీ. యుక్తి నొక్కొక్కవర్ణ ముత్యుగ్రపాప
విదళనము చేయుశతకోటి విస్తరముగ
రామచరిత మొనర్చినవామలూరు
సంభవునకుఁ బ్రణామముల్ సంఘటింతు. ౧౦

తే. గీ. పరమపావనమగు మహాభారతంబు
పంచమామ్నాయముగ రచియించి ప్రజకు
ముక్తిమార్గంబుఁ జూపిన మునికులేంద్రు
బాదరాయణ కవి సార్వభౌముఁ దలఁతు. ౧౧

తే. గీ. సారకవితాసుధారసాసారకలన
రసికజనుల మనోమయూరములఁ దనుపు
ఘనుల వర్ణింతు శివభద్ర కాళిదాస
చోర మాఘ మయూరాది సుకవివరుల. ౧౨

ఉ. ఆయతయుక్తి మువ్వురు మహామును లంచితవాక్ప్రపంచ ధా
రేయులు శబ్దశాస్త్ర మొనరించినభంగి నుదారభారతా
మ్నాయము మిత్రసూక్తుల నొనర్చిన మాన్యుల నన్నయార్యునిన్
ధీయుతు శంభుదాసకవిఁ దిక్కమఖీశ్వరుఁ బ్రస్తుతించెదన్. ౧౩

తే. గీ. సోమభాస్కర శ్రీనాథ భీమ రామ, భద్ర వీరభద్రాదుల భద్రకరుల
మాననీయుల దేవతామహిమఁ బూని, వెలయు నాంధ్రకవీంద్రుల వినుతిసేతు.

క. ఆకరవల్లికులాబ్ధి ని,శాకరుఁ గోదండరాము సద్గురుఁ దలఁతున్
శ్రీకరవిప్రాకార, శ్రీకంఠుని వేదశాస్త్ర సిద్ధాంతనిధిన్. ౧౪

క. పికమధురోక్తులచాడ్పున, సుకవులవాక్యములు కర్ణసుఖకరము లగున్
కుకవుల పలుకులు కాక, ప్రకరరుతంబులునుబోలెఁ బరుషంబు లగున్. ౧౫

క. సామజముమీఁదఁ గవిసిన, దోమలచందమున సుకవితో వాదింపం
గా నొనసి వచ్చుజడుల న, సామతరుల ఖలులఁ జూచి నవ్వరె సరసుల్. ౧౬

వ. అని యిష్టదేవతా నమస్కార ప్రభృతి కృతిముఖ శుభాచారంబు లాచరించి
మనంబులోన. ౧౭

క. రామేశ్వరమహిమము వి, శ్వామిత్రచరిత్ర సూర్యశతకంబును గం
గామాహాత్మ్యము మొదలగు, శ్రీమత్కృతిరత్నములు రచించియు మఱియున్.

వ. ఏ నొక్కచాటుప్రబంధంబు నిర్మించెద నని నిశ్చయించి దేవపూజాసద్మం
బునఁ బద్మాసనాసీనుండ నయి చిత్తంబు నియమాయత్తంబు గావించి పురహర
చరణారవిందధ్యానసుధాసంధానంబు చేయుచున్న సమయంబున. ౨౦

సీ. కలధాతగిరిచేయును గలధాతగిరియును, విల్లునాఁ బొడ వైనయిల్లు గాఁగఁ
గమలాహితుండును గమలాహితుండును, శరముగా లలితశేఖరము గాఁగ
పద్మోద్భవుండును బద్మోద్భవుండును, సాదిగా మెయిఁ దాల్చుబూది గాఁగఁ
బవనప్రియుండును బవనప్రియుండును, సొమ్ముగా ఫాలనేత్రమ్ము గాఁగఁ

తే. గీ. వరలు పెనువేల్పు ముమ్మొనవాలుదాల్పు
జగములకు ఱేఁడు ధనదునిసంగడీఁడు
హరుఁడు పెద్దాడసోమశంకరుఁడు హృదయ
సరసిజంబున నాకు సాక్షాత్కరించె. ౨౧

క. ఈరీతిని గృప సాక్షా, త్కారుం డగుసాంబశివునిఁ గని మానసపూ
జారచనలఁ గొలిచి నమ, స్కారంబులు సేసితిన్ వికస్వరమతి నై. ౨౨

క. అతివేలానందసమ, న్వితు నన్నుఁ గృపాకటాక్షనిబిడజ్యోత్స్నా
ప్లుతుఁ జేసి పార్వతీపతి, హితమతి నతిమధురఫణితి నిట్టులు పలికెన్. ౨౩

తే. గీ. భర్తృహరి యనఁదగినభూభర్త నాదు, భక్తిచే యోగిజనసార్వభౌముఁడగుచు
నీతి శృంగార వైరాగ్యరీతు లలర, వృత్తశతకత్రయము రచియించె మున్ను.

క. వెలయు సుభాషితరత్నా, వళి యన భర్తృహరియోగివరకృతి వివిధో
జ్జ్వలగుణశోభిత మయి సొం, పులు గుల్కు రసజ్ఞ కంఠభూషణమగుచున్. ౨౪

తే. గీ. అమ్మహాకృతి నీవు రమ్యాంధ్రదేశ, భాషచే సరసముగఁ గబ్బము రచించి
మాకు నదుపాయనముగ సమర్పితంబు, సేయుము నితాంతభక్తివిశేషయుక్తి. ౨౫

తే. గీ. సామసంగీతములకన్న శైలకన్య, భాషితంబులకన్నను బాహులేయు
కథలకన్నను గర్ణసుఖప్రదములు, భక్తు లర్పించు కావ్యగుంఫములు మాకు. ౨౬

వ. అని సర్వజ్ఞుఁ డాజ్ఞాపించి మనోరథసిద్ధియగుత మని దీవించుటం జేసి యంతరంగం
బునం దరంగితం బగుహర్షోత్కర్షంబునఁ గృతి రచియింపఁ దొడంగి మదీయ
వంశావతారక్రమం బభివర్ణించెద. ౨౭

సీ. పరమేష్ఠితుల్యప్రభావుండు వాధూలుఁ డనుమునీంద్రుం డొప్పు ననఘమూర్తి
యమ్మునినాథువంశమ్మున క్షీరాంబునిధి సుధాకరుఁడు జన్మించినట్లు
ప్రభవించె శ్రీపైఁడిపాటిసింగనమంత్రి, వంశాగ్రగణ్యుఁ డై వరలు నతని
మహితసంతానక్రమంబున జలపాల, సచివుఁ డొప్పె బలారిసచివసముఁడు.

తే. గీ. గజపతిక్షితిభర్తచే గజములోడ
నగ్రహారం బితండు పరిగ్రహించె
నెలమి నేనుఁగువా రన్నయింటిపేరు
గలిగె నతనికి గజలాభకలనకలన. ౨౯

తే. గీ. ఈడ్యగజపతిదత్తసోమేశ్వరాగ్ర
హారశాసనుఁ డై మహోదారభాగ్య
మహిమ గల్గినజలపాలమంత్రిమణికి
గరికరాజు జన్మించె విఖ్యాతయశుఁడు. ౩౦

క. సరసుఁడగు గరిక మంత్రికిఁ, బురుహూతోపేంద్రసములు పుట్టిరి తనయుల్
గురుమూర్తియు గురురాజును, శరణాగతభరణనిపుణసద్బిరుదాంకుల్. ౩౧

ఉ. ఆయతభోగవాగ్జితబలారిగురున్ గురురాజు దానరా
ధేయు నజేయు వత్సవయతిమ్మమహీశ్వరరాజ్యభారధౌ
రేయు నుతింపఁగాఁ దగు వరిష్ఠ గజాశ్వ సుఖాసనాదిల
క్ష్మీయుతు దేవవాస సరసీవన సత్కృతి ధర్మకర్మఠున్. ౩౨

ఉ. సారదయారసద్రుహిణసారథికిన్ గురురాజమంత్రికిన్
బేరమయందు నందనుఁడు పేర్మి జనించె విలాససంపదన్
మారుఁడు విక్రమంబునఁ గుమారుఁడు లక్ష్మణశౌరి భూరిశో
భారవి సాహితీవిజితభారతి ధీరవిచారవిశ్రుతిన్. ౩౩

ఉ. దండి మనోజ్ఞ శబ్దకవితాఝరిచే నుపమాసమృద్ధిచే
రెండవకాళిదాసు రసరీతితరంగితసూక్తి సత్కవీం
ద్రుం డని ధీరు లెంచఁగఁ గృతుల్ రచియించినధన్యునిన్ మహా
పండితమాన్యు లెన్నఁ దగుభాజితసూర్యుని లక్ష్మణార్యునిన్. ౩౪

తే. గీ. కృతులొసఁగి వత్సవయతిమ్మ నృపతిచేతఁ
దురగ మణిభూషణాంబరాందోళికాది
పూజఁ గైకొని పెద్దాడపురరమాను
శాసనుం డయి లక్ష్మణశౌరి దనరె. ౩౫

క. ఆ ఘనుఁడు గాంచె దానఘు, నాఘనుల సుభద్రయందు నందనుల గుణ
శ్లాఘార్హుఁ దిమ్మనార్యు ని, రాఘాటసమాఖ్యు గురువరాజసమాఖ్యున్. ౩౬

శా. తిమ్మామాత్యుఁడు మేరుభూధరమహాధీరుండు రాజాధిరా
ట్తిమ్మక్ష్మారమణప్రసాదశుభవర్ధిష్ణుండు విద్వత్సభా
సమ్మోదావహవాగ్విలాసవిబుధాచార్యుండు దిక్కామినీ
ధమ్మిల్లాభరణాద్యశోవిశదముక్తాదాముఁ డెన్నం దగున్.

క. ధీరమతి తిమ్మనార్యుఁడు, పేరమ యనఁ దగినసతిని ప్రేమ వరించెన్
శ్రీరమణీయాకృతి యగు, శ్రీరమణీమణి హరి వరించినకరణిన్.

మ. అనఘస్వాంతుఁడు మాచిరాజు నరసింహార్యుండు మల్లమ్మయున్
జనకుండున్ జనయిత్రి గాఁగ మిహికాశైలేంద్రుఁడున్ మేనయున్
జనకుండున్ జనయిత్రి గాఁ దగుమహేశ(ప్రేయసింబోలి తి
మ్మనమంత్రీశ్వరురాణి రాఁ దనరుపేరాంబన్ నుతింపం దగున్. ౩౯

చ. అతులితకీర్తి పేరమకు నంచితపుణ్యుఁడు తిమ్మమంత్రికిన్
సుతులము సంభవించితిమి సుస్థిరశంకరభక్తిభావనా
చతురుఁ డనంతధీమణియు సన్నుత లక్ష్మణనామధేయవి
శ్రుతుఁ డన నేను శంభువరశోభితభద్రుఁడు వీరభద్రుఁడున్. ౪౦

క. గౌరీపరిణయకావ్యము, సూరీంద్రులు మెచ్చఁ జెప్పి శుంభత్కవితా
పారీణబిరుదు గాంచిన, భూరియశోఘనుఁ డనంతబుధవరుఁ డలరున్. ౪౧

తే. గీ. అయ్యనంతుండు సుందరియందు సుతులఁ
గాంచె నిరువుర సౌజన్యకలితమతుల
ధరణినాయకపూజ్యుని గురువఘనుని
ధీరజనహితగుణధుర్యుఁ దిమ్మనార్యు. ౪౨

ఆ. వె. మాన్యుఁడైన గురువమంత్రికిఁ బట్టిస, వీరభద్రదేవువిపులకరుణ
వలన నుద్భవించె వరిష్ఠుఁడైన వీ, రేశ్వరుండు సుజనహితుఁడు సుతుఁడు. ౪౩

క. చతురజనంబులు లక్ష్మీ, పతి యన లక్ష్మణుఁ డనంగఁ బ్రబలిననాకున్
సుతులై వర్ధిల్లిరి సం, భృతవినయులు తిమ్మశౌరి పేరయఘనుఁడున్. ౪౪

తే. గీ. తిమ్మనార్యుండు పార్వతీదేవియందుఁ
బార్వతీశ్వరువరముచే భాగ్యయుతుల
సుతులఁ గాంచెఁ జిరాయురున్నతుల వీర
భద్ర లక్ష్మణమంత్రుల బంధుహితుల. ౪౫

వ. ఏవంవిధ వివిధ విభవమహనీయ మదీయవంశసంభవులగు వారికెల్ల సకల మనోరథ
ఫలప్రదపారిజాతం బగు నమ్మహేశ్వరునకు. ౪౬

షష్ఠ్యంతములు.

క. శ్రీమంతునకుఁ ద్రిలోకీ, సామంతున కరుణచరణజలజరజోరా
జీమంజులసిందూర, శ్రీమధురశ్రుతిసమాజసీమంతునకున్. ౪౭

క. శివునకు గిరిజాధవునకు, భవునకు నిర్దగ్ధభావభవునకు షడ్వై
భవునకు శిక్షితనలినో, ద్భవునకు మునిదత్తపరమపదవిభవునకున్. ౪౮

క. నీహారవారసురతటి, నీహారపటీరతారనిభదేహునకున్.
వాహాధిపవాహున కని, లాహారాంగదలసన్మహాబాహునకున్ ౪౯

క. స్థాణునకు దానవాంతక. బాణున కభయప్రదానపరిపాలితగీ
ర్వాణునకు వేదమయకం, ఖాణునకు నిశాటఘనజగత్ప్రాణునకున్. ౫౦

క. కరుణాభరితాపాంగున, కరుణాబ్జరథాంగభూశతాంగునకు సుధా
హరిణాంకకుందచందన, హరిణాంగున కక్షిశిఖిహుతానంగునకున్. ౫౧

క. హారునకుఁ బెద్దాడపురీ, శ్వరునకు నక్షత్రకుసుమసంగతచికురో
త్కరునకు మందస్మితసుం, దరునకు సోమేశ్వరునకు నమదమరునకున్. ౫౨

వ. భక్తిసమర్పితంబుగా నా రచియింపంబూనిన "సుభాషితరత్నావళి" యనుచాటు
ప్రబంధంబునకు బ్రారంభం బెట్టి దనిన:—

మఱియు 1879-వ సంవత్సరమున ముద్రితమయిన ఈ పుస్తకములో వైరాగ్యశత
కాంతమున నీ పద్యములు కనబడుచున్నవి:—

ఉ. కూడిక చెంది కొన్నతమహారిమికీర మ దెట్లు పల్కిన
న్వేడుక సేయుచందమున నీదతుఁ గాంచిన నాకవిత్వ మే
జాడ వహించి యున్నఁ గడు సమ్మదమే ఘటియించు నీకుఁ బె
ద్దాడపురీనివాస నిజదాసశివంకర సోమశంకరా!

శా. తారామండలకుండలీశ్వరసుధాతారామరక్ష్మాజ కాం
తారామర్త్యగజాంబుజప్రభవకాంతారామగౌరప్రభా
దారాలంకృతవామభాగ బుధమందారాగ యోగీంద్రబృం
దారాధ్యాంఘ్రిసరోరుహద్వితయ వేదారామఖేలత్పికా!

మాలిని. ప్రణుతకుధరకన్యాఘాలసాదృశ్యహేతు
ప్రణయభరశిరస్సంప్రాపితాబ్జారిరేఖా
ప్రణవనళినపీఠోపాంతసాంతత్యసేవా
చణహరివిధి రామాచామరోద్వీజ్యమానా!

క. సంతోషబాష్పవారిని, రంతరదృగ్జలజభర్తృహారిసంయమిరాట్
శాంతస్వాంతనిశాంతని, తాంతోజ్జ్వలబోధదీప! ధరవరచాపా!

గద్యము. ఇది శ్రీమదుమామహేశ్వరకరుణాకటాక్ష వీక్షాపాత్ర యేనుఁగు లక్ష్మణ
కవిరాజపౌత్త్ర తిమ్మనార్యపుత్త్ర వివిధ విద్వజ్జనవిధేయ లక్ష్మణకవి నామధేయ
ప్రణీతంబయిన "సుభాషితరత్నావళి" కావ్యంబునందు వైరాగ్యశతకంబున, తృష్ణా
దూషణంబును, విషయపరిత్యాగవిడంబనయు, యాచ్ఞాదైన్యదూషణంబును, భోగాస్థైర్య
వర్ణనంబును, కాలమహిమానువర్ణనంబును, యతినృపతిసంవాదంబును, మనస్సంబోధ
నంబును, నిత్యానిత్యవస్తువిచారంబును, శివార్చనానుభావంబును, అవధూతచర్య
ననుప్రకరణంబులుగల తృతీయాశ్వాసము.

క. ఈ కావ్యము లిఖియించినఁ, జేకొని చదివినను వినిన శిష్టుల కెల్లన్
శ్రీకంఠుఁ డిచ్చుఁ గరితుర, గాకల్పానల్పసురుచిరాయుష్యంబుల్.

|

విషయసూచిక

పుట

పీఠిక 1

నీతిశతకము

మంగళము 1
1 మూర్ఖపద్ధతి 2
2 విద్వత్పద్ధతి 12
3 మానశౌర్యపద్ధతి 24
4 అర్థపద్ధతి 34
5 దుర్జనపద్ధతి 46
6 సుజనపద్ధతి 56
7 పరోపకారపద్ధతి 69
8 ధైర్యపద్ధతి 81
9 దైవపద్ధతి 90
10 కర్మపద్ధతి 99

శృంగారశతకము,

1 స్త్రీప్రశంస 113
2 సంభోగవర్ణనము 141
3 పథద్వయనిరూపణము 161
4 కామినీగర్హణము 170
5 సువిరక్తదుర్విరక్తపద్ధతి 190
6 ఋతువర్ణనపద్ధతి 213
7 అధికశ్లోకములు 236

వైరాగ్యశతకము.

1 తృష్ణాదూషణము 243
2 విషయపరిత్యాగవిడంబన 255
3 యాచ్ఞాదైన్యదూషణము 267
4 భోగాస్థైర్యవర్ణనము 280
5 కాలమహిమానువర్ణనము 292

6. యతినృపతి సంవాదవర్ణనము	...	...	304
7 మనస్సంబోధన నియమనము	...	...	315
8 నిత్యానిత్యవస్తువిచారము ...	...	...	326
9 శివార్చనము ...	...	...	336
10 అవధూతచర్య ...	...	...	346
11 అధికశ్లోకములు ...	...	...	357
వల్లభభూపాలీయము—నీతిశతకము	...	...	369
,, శృంగారశతకము	...	...	384
,, వైరాగ్యశతకము	...	...	398
పుష్పగిరితిమ్మకవికృత నీతిశతకము	...	...	413

శ్రీరామచంద్రపరబ్రహ్మణే నమః.

భర్తృహరిసుభాషితము.

అవతారిక

మహాత్ముండును సర్వార్థవిదుండును నగుభర్తృహరి యనుయోగీశ్వరుండు, లోకుల వ్యవహారంబులం బరిశీలించి బహుచింతాకులుండై పరమకారుణికుండు గాన వారల ననుగ్రహింపంగోరి నీతిశృంగారవైరాగ్యముల స్వరూపంబుల వర్ణించు సుభాషితత్రిశతి యనునొక ప్రబంధంబును రచియింపఁబూని, యది పరిసమాప్తినొంది వర్ధిల్లునట్లు దానికిం గలుగు విఘ్నములం దొలంచుటకుంగాను మొదట మంగళాచరణము సేయువలయువాఁడై. 'ఆశీర్నమస్క్రియా వస్తునిర్దేశో వాపి తన్ముఖమ్' అను శిష్టోక్తి ననుసరించి విశిష్టపరంజ్యోతిస్స్వరూప మైన తనయిష్టదైవమునకు నమస్కరించుట యనుమంగళమును మున్నుగా నాచరించుచున్నాఁడు.

శ్లో॥ దిక్కాలాద్యనవచ్ఛిన్నానన్త చిన్మాత్రమూర్తయే।
స్వానుభూత్యేకమానాయ నమశ్శాన్తాయ తేజసే॥ 1

టీక. దిక్కాలా...మూర్తయే-దిక్-కాల-ఆది-అనవచ్ఛిన్న=తూర్పు మొదలగు దిక్కులువర్తమానాదికాలములు మొదలైనవానిచేత (అనఁగా దేశకాలవస్తువులుమూఁటిచేతను) కొలఁదిపెట్టరానిదియు-సర్వవ్యాపకమగుటచే నింతప్రదేశ మావరించియుండునదని కాని నిత్యమగుటచే నింతకాలముండునదని కాని యంతటను దా నేకమైయుండుటచే నిట్టివస్తువుగానుండునని కాని గణింపశక్యముకానిది యనిభావము; (కావున నే) అనంత=పరిమితిలేనిదియు, చిన్మాత్ర=జ్ఞానఘనమైనదియు-జ్ఞానమాత్రస్వరూప మైనదియు అని యర్థము, (అగునట్టి) మూర్తయే=రూపమైనదియు-ఉక్తలక్షణములు గల రూపమేయదియనిభావము; స్వ-అనుభూతి-ఏక-మానాయ=ఆత్మానుభవమేస్వప్రకాశమునకు ముఖ్యసాధనముగాఁ గలదియు-కన్నులు మొదలగుప్రమాణములచేఁ దెలియు కుండలు మొదలైనవానివలెఁగాక స్వయంప్రకాశమగుదీపమువలె తానె తన్నును దక్కినవానిని రెంటిని దెలుపునట్టిదిగాన తన్ననుభవించుటవలనమాత్రమే తాను తెలియఁదగ్గది గాని లోకసాధనముచేఁ దెలియరానిదని భావము; శాన్తాయ=అవికృతగానిశాన్తాకార

ముల సంబంధముగాని లేక ప్రసన్నమై యుండునదియు నగు, తేజసే=జ్యోతిస్స్వరూప బ్రహ్మమునకు, నమః=నమస్కారము.

క. అచ్ఛము దిక్కాలాద్యన, వచ్ఛిన్నానంతచిద్ఘనంబు నిజ
స్వచ్ఛానుభూతిమానము, సచ్ఛాంతము తేజమే నహజ్ప్రముదలంతున్.

తాత్పర్యము. దేశకాలవస్తుపరిచ్ఛేదములును పరిమితియు లేక జ్ఞానమాత్ర స్వరూపమై యుండు రూపమై, అనుభవించియే తెలిసికొనఁదగినదై, ప్రసన్నమైయుండు పరంజ్యోతీరూపబ్రహ్మమునకు నమస్కారము.

అవ. ఈప్రబంధమునకుఁ గలవివిధస్వరూపములు తెలియుట కొఱకు నాయాదానిని ఆయాపద్ధతిఁగా రచింపఁ గోరి యందు మూర్ఖ విద్వత్పద్ధతులు రెండును నిరూపించుటకుఁ బ్రసక్తింపఁగా నశోకవసి కాన్యాయంబున మొదట మూర్ఖపద్ధతిని గైకొని వర్ణించుట కారంభించినవాఁడై, వినుటకు మంచిమనసు గలరసజ్ఞులు లేమింజేసి తాఁ జెప్పఁదలఁచినప్రియవచనమును జెప్పుటకే వీలు లేకున్న దని ముందుగాఁ దెలుపుచున్నాఁడు.

నీతిశతకము - మూర్ఖపద్ధతి.

శ్లో॥ బోద్ధారో మత్సరగ్రస్తాః ప్రభవః స్మయదూషితాః ।
అబోధోపహతా శ్చాన్యే జీర్ణ మఙ్గే సుభాషితమ్॥ 2

టీ. బోద్ధారః=మంచిపరిజ్ఞానము గలవారు-చక్కఁగాఁ దెలిసినవారు, మత్సరగ్రస్తాః=అసూయచేత నాక్రమింపఁబడినవారు-మంచిహృదయము లేనివారని యర్థము-కాఁబట్టి నాప్రియవచనమును సరియని యొప్పుకొనరని భావము; ప్రభవః = రాజులు, స్మయదూషితాః=గర్వముచేఁజెడినవారు-వినయ సంపన్నులుకారని యర్థము-కాఁబట్టి నాప్రియవచనమును చెవియిచ్చి వినరని భావము; అన్యే=(విద్వాంసులునుప్రభువులును గాక) తక్కినజనులు, అబోధ-ఉపహతాః=అజ్ఞానముచే నష్టాత్ములైనవారు-అధికారులు గారని యర్థము-కాఁబట్టి వారికి వినుపాటియోగ్యత సైతములేదని భావము, (కాఁబట్టి సుభాషితం=(నేను జెప్పఁదలఁచిన) ప్రియవచనము, అఙ్గే=అంతరంగమందే, జీర్ణం=మఱుఁగైనది-లోపలనే నిలిచినది కాని యింకను బయటికివచ్చినది కాదని యర్థము. అయిననుగాని యెట్లో దానిని జెప్పెదను అని శేషము గ్రహింపవలయును.

తే. బోద్ధలగువారు మత్సరకపూర్ణమతులు
ప్రబలగర్వవిదూషితుల్ కప్రభువు లెన్న
నితరమనుజు లబోధోపకహతులు గాన
భావమున జీర్ణ మయ్యె సుకభాషితంబు. 2

తా. నే నొకమంచిమాటను జెప్పుదునేని విద్వాంసు లది మంచి దని యెఱింగినవారయ్యు నాయం దసూయచే దానిని సరియని యంగీకరింపరు. ఇఁక ప్రభువు లన్ననో గర్వాంధులై యుండుటచే నడఁకువతో దానిని బాటించి వినరు. మరి యేమియు నెఱుక లేని తక్కినసామాన్యజను లంటిమా వారికి విను నంతయోగ్యతయే లేదు. ఇఁక నెవరికిఁ జెప్పుదును ? కాఁబట్టి చెప్పఁదలచినయీమాట లోపలనె యడఁగినది కాని బయటికి రాకున్నది. అయిన నెట్లో దానిని జెప్పెదను.

అవ. మూర్ఖునిస్వరూపమును దెలుపుచున్నాఁడు.

శ్లో॥ అజ్ఞ స్సుఖ మారాధ్య స్సుఖతరమారాధ్యతే విశేషజ్ఞః ।
జ్ఞానలవదుర్విదగ్ధం బ్రహ్మాపి నరం న రఞ్జయతి॥ 3

టీ. అజ్ఞః=కొంచెమైనను తెలియనివాఁడు-మూఢుఁడు, సుఖం=అనాయాసముగా, ఆరాధ్యః=సమాధానపెట్టదగినవాఁడు, విశేషజ్ఞః=విశేషించి తెలిసినవాఁడు, సుఖతరం = మఱింతసుఖముగా, ఆరాధ్యతే=సమాధానపెట్టఁబడుచున్నాఁడు, జ్ఞానలవదుర్విదగ్ధం=(శాస్త్రములవలనఁ గలిగిన) తెలివి యొక్కింతచేతఁ (దన్నుఁ) బండితునిగాఁ దలంచుకొనునట్టి, నరం=మనుష్యుని-మూర్ఖజనుని, బ్రహ్మ అపి=(అఘటితఘటనాసమర్థుఁ డగు) బ్రహ్మదేవుఁడుకూడ, న రఞ్జయతి=రంజింపఁజేయఁజాలడు.

క. తెలియనిమనుజుని సుఖముగఁ
దెలుపం దగు సుఖతరముగఁ దెలుపఁగ వచ్చుం
దెలిసినవానిం దెలిసియుఁ
దెలియనినరుఁ దెల్ప బ్రహ్మదేవునివశమే. 3

తా. మూఢుఁడు తనంతటఁ దా నేమియుఁ దెలిసికొనలేఁడు గనుక దేనిని గాని యొక రుపదేశించినంతమాత్రముననె సరియని నమ్ముచున్నాఁడు. కావున నట్టివాని నేకష్టము లేకయే సమాధానపెట్టవచ్చును. వస్తుతత్త్వములను విశేషించి యెఱింగినట్టివాఁడన్ననో, వానిబుద్ధి యెప్పుడును విన్నదానియందలి విశేషములను గ్రహించుటకే గాని తక్కిన విపరీతభావములకుఁ బోవదు గనుక, వానిని మూఢునికంటె మఱింత సుఖముగా సమాధానపెట్టవచ్చును. శాస్త్రమూలమున నేదో స్వల్పజ్ఞానము లభించినంతమాత్రననే తన్ను మహాపండితునిగా నెంచుకొని విఱ్ఱవీగు మూర్ఖునికో, మూఢునివలె నొకరు చెప్పుదానియందు నమ్మికగాని, విశేషజ్ఞునివలె తనంతటఁ దెలిసికొనుశక్తిగాని, రెండును లేనందున వానిమనస్సును వేలకొలఁదిమాటలచేతగూడ సమాధానపెట్టుట కష్టము. కాఁబట్టి తలంచినట్లు చేయనుగాని చెఱుపనుగాని మార్పనుగాని చాలినట్టి మహాశక్తిగల యాబ్రహ్మకూడ నట్టిమూర్ఖుని రంజింపఁజేయ శక్తుఁడుఁ గాఁడు. ఇఁక మఱెవ్వఁడును శక్తుఁడుగాఁడని వేఱ చెప్పవలయునా?

అవ. మూర్ఖుని మనస్సును సమాధానపెట్టుట మిక్కిలి కష్టమని మీఁది రెండుశ్లోకములచేఁ జెప్పుచున్నాఁడు.

శ్లో॥ ప్రసహ్య మణి ముద్ధరే న్మకరవక్త్రదంష్ట్రాన్తరాత్
సముద్ర మపి సంతరే త్ప్రచలదూర్మిమాలాకులం।
భుజఙ్గ మపి కోపితం శిరసి పుష్పవ ద్ధారయేత్
న తు ప్రతినివిష్టమూర్ఖజనచిత్త మారాధయేత్॥ 4

టీ. మకర వక్త్ర దంష్ట్ర అన్తరాత్ = (శింశుమార మను పెను) మొసలి నోటి యందలి కోఱపండ్లనడుమనుండి-అట్టి మిక్కిలిసంకటమగు ప్రదేశమునుండి యనియర్థము ప్రసహ్య=బలాత్కారముచే, మణిం=రత్నమును, (ఎవఁడైన నొకఁడు) ఉద్ధరేత్ = బయటికిఁ దీయవచ్చునుగాక, ప్రచలత్ ఊర్మిమాలా ఆకులం=మిక్కిలియుఁ జలించుచున్న యలలపరంపరలచేత కలఁత నొందిన=పెద్దయలలచేమిక్కిలిరేగుచున్నసముద్రం అపి=సముద్రమునైనను-అపిశబ్దముచే దాఁటరానిదైనను అనిభావముస్ఫురించుచున్నది, సం+తరేత్=లెస్సగా దాటఁవచ్చునుగాక, కోపితం=కోపమునొందినట్టి-కోపవశమున బుసకొట్టుచు నాలుకలతో సెలవులు నాకుచున్నట్టి, భుజఙ్గంఅపి = సర్పమునుగూడ అపిశబ్దముచే ధరింప సాధ్యముకానిదైనను అనిభావము, శిరసి = తలయందు అనఁగా సిగయందు, పుష్పవత్ = పూవువలె పూదండవలెనని యర్థము, ధారయేత్=ధరింపవచ్చునుగాక, తు=అయినను,ప్రతినివిష్టమూర్ఖజనునిమనస్సును, నఆరాధయేత్=సమాధానపెట్టుటకు శక్యముకాదు, మూర్ఖునిమనస్సును సమాధానపెట్టుట, మొసలికోఱల నడిమిరత్నమును దీయుట మొదలైనవానితో సమాన మని భావము.

చ. మకరముఖాంతరస్థ మగుసత్మమానికము౦ బెకలింప వచ్చుఁ బా
యక చలదూర్మికానికర సైనమహోదధి దాఁటవచ్చు మ
స్తకమునఁ బూవుదండవలె సర్పము నైన భరింపవచ్చు మ
చ్చిక ఘటియింప మూర్ఖజనచిత్తముఁ దెల్ప నసాధ్య మెరికిన్. 4

తా. శింశుమార మనుపేరుగల పెనుమొసలినోటియందు మిక్కిలి క్రిక్కిఱిసియున్న వాఁడికోఱపండ్లనడుమనుండి, వెలికిదీయరానిరత్నము నెట్లో మెలఁకువతో బలవంతముగా బయటికిఁ దీయవచ్చునుగాక. అట్లే పెద్దయలలచే మిక్కిలి కలంగియుప్పొంగుచున్న మహాసముద్రము దాఁటరాని దైనను, ఏదైన నొకదాఁటుసాధనముచే దానినిగూడ దాఁటవచ్చునుగాక. మిక్కిలి కోపమున బుసలుకొట్టుచున్న యొక సర్పమును ధరింపరానిదానినిగూడ మణిమంత్రాదిసాధనములచే నెట్లో పూదండవలె సిగయందు ధరింపవచ్చునుగాక అయినను దురాగ్రహము పట్టియున్నందున దేనిని పాటింపక యుండు మూర్ఖునిమనస్సునో యేయుపాయమును లేనందున సమాధానపెట్టుటకు సాధ్యముకాదు.

అవ. ఇట్లు సామాన్యముగా దొరకరానివగు వస్తువులుగాని చేయనలవికాని కార్యములుగాని యెట్లో సమర్థించుటకు శక్యములు గావచ్చునుగాని మూర్ఖునిచిత్తము సాధించుటమాత్ర మట్లుకాదని చెప్పి యిప్పు డెంతమాత్రమును దొరకరానట్టివస్తువునుగూడ సాధింపవచ్చును గాని మూర్ఖునిచిత్తమును సాధింపఁ దరముకా నేరదని చెప్పుచున్నాఁడు.

శ్లో॥ లభేత సికతాసు తైలమపి యత్నతః పీడయన్
పిబేచ్చ మృగతృష్ణికాసు సలిలం పిపాసార్దితః ।
కదాచిదపి పర్యటన్ శశవిషాణ మాసాదయేత్
న తు ప్రతినివిష్టమూర్ఖజనచిత్త మారాధయేత్॥ 5

టీ. యత్నతః = ప్రయత్నముచేత, పీడయన్ =(ఏదైననొక యంత్రముచేత) మర్దించి, సికతాసు అపి=ఇసుకయందుగూడ-ఈఅపిశబ్దమువలన కాలత్రయమునందు గాని లోపలఁ జమురులేనట్టిదని భావము స్ఫురించుచున్నది, తైలం=చమురును, లభేత=పొందవచ్చును. పిపాసా అర్దితః=దప్పిచేతఁ బీడింపఁబడినవాఁడై, మృగతృష్ణికాసుచ=ఎండమావులయందుఁగూడ-జలములేనివై జలభ్రాంతిని మాత్రము కలిగించు వానియందని భావము, సలిలం = జలమును, పిబేత్ = త్రాగవచ్చును. పర్యటన్= (అందందు వనములలో) తిరుగుచు, కదాచిత్ = ఎప్పుడైన నొకప్పుడు, శశవిషాణం అపి = కుందేటికొమ్మునుగూడ-మాటయందు మాత్రముకలదై వాస్తవముగా లేనిదాని నని భావము, ఆసాదయేత్ = పొందవచ్చును. తు =అయినను, ప్రతినివిష్ట మూర్ఖజన చిత్తం న ఆరాధయేత్ = దురాగ్రహము పట్టినమూర్ఖజనుని మనసును సమాధాన పెట్టఁ దరముకాదు. మూర్ఖునిచిత్తమును సమాధానపెట్టుట, ఇసుకనుండి తైలము తీయుట మొదలైనవానివలె శక్యము కాని దని భావము.

తే. తివిరి యిసుమునఁ దైలంబుఁ దీయవచ్చుఁ
దవిలి మృగతృష్ణలో నీరు ద్రావ వచ్చుఁ
దిరిగి కుందేటికొమ్ము సాధింప వచ్చుఁ
జేరి మూర్ఖులమనము రంజింపరాదు. 6

తా. ఏకాలమందుఁగాని చమురు లోపలలేకయే యుండునట్టియిసుకనుండికూడ కష్టపడి దాని నేదైననొకయంత్రముచే మర్దించి చమురు తీయవచ్చును. జలములేనివై జల మున్నట్లు భ్రాంతినిమాత్రము కల్పించు నెండమావులయందుఁగూడ మిక్కిలిదప్పి కలిగినప్పుడు నీళ్ళు త్రాగవచ్చును. అడవులందు తిరిగి యొకానొకప్పుడైనను మాట మాత్రమున నున్నట్టికుందేటికొమ్మునుగూడ సాధింపవచ్చును. అయినను దురాగ్రహము పట్టిన మూర్ఖునిమనస్సును సమాధానపెట్టుట మాత్రము శక్యము కాదు.

అవ. మూర్ఖుని సమాధానపెట్టఁగోరువాఁడు మిక్కిలి యవివేకి యని చెప్పుచున్నాఁడు.

శ్లో॥ వ్యాళం బాలమృణాళతన్తుభి రసౌ రోద్ధుం సముజ్జృమ్భతే ।
భేత్తుం వజ్రమణిం శిరీషకుసుమప్రాన్తేన సన్నహ్యతి ।
మాధుర్యం మధుబిన్దునా రచయితుం క్షారామ్బుధే రీహతే ।
మూర్ఖాన్ యః ప్రతినేతు మిచ్ఛతి బలాత్సూక్తైః సుధాస్యన్దిభిః॥ 6

టీ. యః = ఏపురుషుఁడు, సుధా స్యన్దిభిః = అమృతము చిందునట్టి - అనగా దానివలె అత్యంతమధురములైన, సూక్తైః = ప్రియవచనములచేత, మూర్ఖాన్ = మూర్ఖులను, బలాత్ = బలాత్కారమున, ప్రతినేతుం = సమాధానపెట్టుటకు, ఇచ్ఛతి = కోరుచున్నాడో, అసౌ = ఆయీపురుషుఁడు, వ్యాళం = దుష్టమగుగజమును-సాధారణజంతువును గాదని భావము, బాలమృణాళతన్తుభిః = లేఁతతామరతూఁడులలోని దారములచేత రోద్ధుం = కట్టినిలుపుటకు, సం + ఉజ్జృమ్భతే = మిగుల ప్రయత్నించినవాఁ డగుచున్నాఁడు వజ్రమణిం = వజ్రమణిని-రవను, శిరీషకుసుమప్రాన్తేన = దిరిసెనపుఁబువ్వుయొక్క యంచుచేత, భేత్తుం = భేదించుటకు-కోయుటకు, సన్నహ్యతి = ఉద్యుక్తుఁ డగుచున్నాఁడు. క్షారఅమ్బుధేః = ఉప్పుసముద్రమునకు-స్వల్పమైన జలాశయమునకుఁ గాదనియర్థము, మధుబిన్దునా = (ఒక) తేనెబొట్టుచేత-తేనెను ఎడతెగక జడిగాఁ గురియుటచేత గాదని భావము, మాధుర్యం = తియ్యదనమును, రచయితుం = కలిగించుటకు, ఈహతే = కోరుచున్నాఁడు. మూర్ఖులను సమాధానపఱుపఁ దలంచువాఁడు, దుష్టగజమును లేఁదామరతూండ్లలోని దారములతోఁ గట్టఁబూనువాఁడు మొదలగువారివలె మిక్కిలియు నవివేకి యగు నని భావము.

మ. కరిరాజున్ బిసతంతుసంతతులచేఁ గట్టన్ విజృంభించు వాఁ
డురువజ్రంబు శిరీషపుష్పములచేఁ నూహించు భేదింపఁ దీ
ప రచింపన్ లవణాబ్ధికిన్ మధుకణప్రాప్తిం బ్రవర్తించు ని
ద్ధరణిన్ మూర్ఖులఁ దెల్పు నెవ్వఁడు సుధాధారానుకారోక్తులన్. 6

తా. ఇంచుకంత కట్టినిలుపుటకైన నుపయోగపడని లేఁతతామరతూండ్లలోని దారములతో సామాన్యజంతువుగాక మిక్కిలి పెద్దదియగు నొక మదపుటేనుఁగునుగట్ట జూచువాఁడును, రత్నములను మీఁదఁబెట్టి తొలుచునట్టిదియుఁ గావున మిక్కిలి కఠినమైనదియు నగు వజ్రమణినిబువ్వులలోనెల్ల మిక్కిలి మృదువైన దిరిసెనపుఁబువ్వునందుచేతఁ గోయఁజూచువాఁడును, ఒకయల్పమైన నీటిపట్టుగాక మహావిశాలమైనదైమిక్కిలి యుప్పనైయుండు పెనుసముద్రమునం దొక్క తేనెబొట్టునుమాత్రము విడిచి దానిని దియ్యఁగాజేయఁ జూచువాఁడును, ఎంత మిక్కిలియవివేకులో, యమృతము లొలుకు

తియ్యనిమంచిమాటలచే మూర్ఖుని సమాధానపెట్టనెంచువాఁడు నంత మిక్కిలియు నవివేకి యని తాత్పర్యము. మూర్ఖుని తేర్చుట మిక్కిలి కష్టమని ఫలితార్థము.

అవ. తమయజ్ఞానమును గప్పిపుచ్చుటకు మూర్ఖులకుఁ గలగతిని జెప్పుచున్నాఁడు.

శ్లో॥ స్వాయత్త మేకాన్తహితం విధాత్రా
వినిర్మితం ఛాదన మజ్ఞతాయాః।
విశేషత స్సర్వవిదాం సమాజే
విభూషణం మౌన మపణ్డితానామ్॥ 7

టీ. విధాత్రా=బ్రహ్మచేత, ఆయత్తం=తమకు (అనఁగామూర్ఖునకు) నధీనమై యుండునదియు=ఒక రుపదేశించుటచేఁ దెలిసికొన నక్కఱలేక తమకే సిద్ధముగాఁ దెలిసియుండునదియు నని యర్థము, ఏకాన్తహితం=మిక్కిలిహితమును జేయునట్టిది యును, విశేషతః=విశేషించి, సర్వవిదాంసమాజే=సర్వజ్ఞులైనవారిసభయందు-అన్నియుఁ దెలిసినపండితుల కూటమియందు, విభూషణం = (తమకు) భూషణ మైనదియు నగు-అలంకారమువంటిదియు నని యర్థము. మౌనం = మౌనము-ఏమియుఁ బలుకక యూరకుండుట, అపణ్డితానాం=పామరులయొక్క, అజ్ఞతాయాః = మూఢత్వము నకు ఛాదనంసత్ = మునుఁగు అగునట్లుగా-మూసిపెట్టునదిగా, వినిర్మితం=వచింపఁ బడినది. పామరులు తమమూఢత్వమును గోప్యముగా నుంచుకొనుటకు మౌనముతోనే ప్రవర్తింపవలయును. మౌనమే వారికి గతి. ఇట్లుసేయనియెడల వారు పరిహాసమునకుఁ బాత్రులగుదు రని భావము.

తే. స్వవశము హితంబు మూఢతాచ్ఛాదనంబు
గాఁగ నీగతి నిర్మించెఁ గమలభవుఁడు
సర్వవిదు లగుసుజనులసభలలోన
మౌనమె విభూషణము మూఢమానవులకు. 7

తా. బ్రహ్మ మూర్ఖులను జూచి కరుణించి వారు తమమూఢత్వమును మూసిపెట్టుకొనుటకు సాధనముగా నుండునట్లు మౌనమును సృజించెను. దానిగుణములు మఱియుఁ గొన్ని కలవు. అది యామూర్ఖుల కెప్పుడును స్వాధీనమై యుండునదేకాని యొకరివలననుండి పొందవలసినదికాదు. ఇంతేకాక వారికిఁగల యవగుణములనెల్లఁ గప్పిపుచ్చునది కాఁబట్టి యది వారికి మిక్కిలి హితకారియు నగును. విశేషించి పండితజనులనడుమ నది వారి కొకయలంకారమువలె నుండును.

అవ. పూర్వము మూఢత్వము ననుభవించిన యొకానొకఁ డిప్పటి తనయనుభవప్రకారము నితరులకుఁ జెప్పుచున్నాఁడు.

శ్లో॥ యదా కిఞ్చిజ్జ్ఞోఽహం గజఇవ మదాన్ధ స్సమభవమ్
తదా సర్వజ్ఞోఽస్మీ త్యభవ దవలిప్తం మమ మనః ।
యదా కిఞ్చి త్కిఞ్చి ద్బుధజనసకాశా దవగతమ్
తదా మూర్ఖోఽస్మీతి జ్వరఇవ మదో మే వ్యపగతః॥ ౮

టీ. అహం = నేను, కించిజ్జ్ఞః సన్=స్వల్పముగా తెలిసినవాఁడనై, యదా=ఎప్పుడు, గజఇవ=ఏనుఁగువలె, మదఅన్ధః=గర్వముచేఁ గన్నుగానని వాఁడను-ఇదిచేయఁదగును ఇది చేయఁదగదను వివేచనము లేనివాఁడను, అభవం=అయితినో, తదా=అప్పుడు సర్వజ్ఞఃఅస్మిఇతి=అన్నియును దెలిసినవాఁడను అగుదును అని, మమ మనః=నా మనస్సు, అవలిప్తం అభవత్ = గర్వించినది అయ్యెను. 'అల్పవిద్యో మహాగర్వీ' అను న్యాయమున అల్పజ్ఞానమే గర్వమునకు హేతు వగుటవలన నట్లు గర్వించినవాఁడనైతినని భావము. యదా=ఎప్పుడు, బుధజనసకాశాత్ = విద్వజ్జనులసన్నిధినుండి, కించిత్ కించిత్ = (శాస్త్రములు బోధించెడియాచారములు మొదలైనవి) కొంచెము కొంచెము, అవగతం=(నాచే) తెలియఁబడినదో, తదా=అప్పుడు. మూర్ఖఃఅస్మిఇతి= మూర్ఖుఁడను అగుదును అని, మమమదః=నామదము, జ్వరఇవ=జ్వరమువలె-మదము జ్వరమువలె కన్నుమిన్ను తెలియమి మొదలైన వికారములు కలిగించును కాఁబట్టి దీనికి జ్వరసామ్యము చెప్పఁబడినదని తెలియఁదగును. వ్యపగత, (అభూత్) =పోయినది (అయ్యెను.) 'ఆచార్యవాన్ పురుషో వేద' అను శ్రుతినిబట్టి 'ఆచార్యులవలన లభించిన విద్యచేతనే వివేకము కలుగు' నని భావము. అల్పజ్ఞుఁ డైనను దన్ను సర్వజ్ఞునిగాఁ దలంచుకొనువాఁడేమూర్ఖుఁడు, సర్వజ్ఞుఁడయ్యుఁ దన్ను మూర్ఖునిగాఁ దలంచుకొను వాఁడే పండితుఁడు అని వివేచించుకొనవలయు. 'మదము గర్వమునకు హేతువు, గురుశుశ్రూషాదులు వినయమునకు హేతువు' అని ఫలితార్థము.

చ. తెలివి యొకింత లేని యెడఁ దృప్తుఁడ నై కరిభంగి సర్వముం
దెలిసితి నంచు గర్వితమతిన్ విహరించితిఁ దొల్లి యిప్పుడు
జ్జ్వలమతు లైన పండితులసన్నిధి నించుక బోధశాలి నై
తెలియనివాఁడ నై మెలఁగితిం గత మయ్యె నితాంతగర్వమున్. ౮

తా. నేనుస్వల్పజ్ఞానము గలవాఁడనై యుండుటంబట్టి యేనుఁగువలె మదించి కన్నుమిన్ను తెలియక యుండినకాలమున సర్వమును దెలిసినవాఁడనైతినని మనస్సున మిక్కిలి గర్వించియుంటిని. పండితజనులవలన శాస్త్రములు బోధించునాచారములు మొదలైనవి కొంచెము కొంచెము నాకుఁ దెలియఁగా నదివఱకు నన్ను జ్వరమువలెఁ బట్టియుండిన మదము జ్వరము పట్టి విడిచినట్లు నన్ను విడిచిపోయెను.

అవ. మూర్ఖుఁడు మిక్కిలియు నీచుఁడని దృష్టాంతమూలమునఁ దెలుపుచున్నాఁడు.

శ్లో॥ కృమికులచితం లాలాక్లిన్నం విగన్ధి జుగుప్సితం
నిరుపమరసప్రీత్యాఖాదన్ ఖరాస్థి నిరామిషమ్ ।
సురపతి మపి శ్వా పార్శ్వస్థం విలోక్యనశఙ్కతే
న హి గణయతి క్షుద్రోజన్తుః పరిగ్రహఫల్గుతామ్॥ 9

టీ. శ్వా=కుక్క, కృమికులచితం=పురుగులసమూహముచే వ్యాప్తమైనదియు, లాలాక్లిన్నం=నోటిచొల్లచేఁదడుపఁబడినదియు, విగన్ధి=కంపుగొట్టునదియు, (కావుననే) జుగుప్సితం=రోఁతపుట్టించునదియు. (అంతేకాక); నిర్+ఆమిషం=(కొంచమైనను) కండలేనిదియు, నగు, ఖర+అస్థి=గాడిదయెముకను, నిరుపమరసప్రీత్యా=అసమానమైన యొకరుచియెడల నెంతప్రేమపుట్టునో యంతటిప్రేమతో, ఖాదన్=భక్షించుచు-కొఱుకుచు, పార్శ్వస్థం=ప్రక్కనున్న-దగ్గఱనున్న. సురపతిం అపి-దేవేంద్రుఁడైనను-తక్కిన వారినిజెప్పనేల యనిభావము, విలోక్య=చూచి, నశంకతే=లజ్జింపదు, (తథా)హి= అట్లేయగునుగదా, క్షుద్రః జంతుః=నీచజంతువు, పరిగ్రహఫల్గుతాం=తానుస్వీకరించిన వస్తువునందలి తుచ్ఛత్వమును, నగణయతి=సరకుసేయదు, రోఁతకార్యములను జేయుట యందాసక్తిగల మూర్ఖుఁడుగూడ నిట్లే మిక్కిలి నిందకును భయపడఁడని భావము.

చ. క్రిమిసముదాయసంకులము శ్రేవలనింద్యము పూతిగంధహే
యమును నిరామిషంబును ఖరాంగభవం బగునెమ్ముఁ గుక్కదా
నమలుచుఁ జెంత నున్నసురనాథుని గన్గొని సిగ్గుఁజెంద ద
ల్పమని నిజస్వభావము దలంపదు నీచపుఁబ్రాణి యెయ్యెడన్. 9

తా. ఒకకుక్కకు నొకయెముక దొరకెను. అదిదట్టముగాఁబురుగులచేనిండినదై కొఱుకునపుడు నోటినుండి కాఱు చొల్లుచేఁ దడిసి మిక్కిలి కంపుగొట్టుచుఁ జూచుటకే వెగటు పుట్టించునదై యుండెను. ఇట్లుండిన నుండెఁగాని దానియందు కండయేమైనఁ గలదా యన్నచో నది లేశముకూడ లేదు. అందును, అది యతినీచమగు గాడిదయెముక. ఇట్టియెముక దొరికియు నాకుక్క మిక్కిలి రుచ్యమైనపదార్థమునందెంతప్రేమ కలుగునో యంతటిప్రేమతో దానిని తినసాగినది. అప్పుడు ప్రక్క దేవేంద్రుఁడువచ్చి నిలిచినను గూడ నది లజ్జించునదికాదు. వేయేల! నీచజంతువైనది తానొకవస్తువును స్వీకరించుట మాత్రము చూచునేగాని యది యెంతతుచ్ఛముగా నుండినను దానిని బాటించుట లేదనుట తెల్లమేకదా!

అవ. అవివేకమునకుఁ గలుగుననర్థములను జెప్పి తన్మూలమున వివేకమే యావశ్యక మైన దని సూచించుచున్నాఁడు.

శ్లో॥ శిర శ్శార్వం స్వర్గా త్పశుపతిశిర స్తః క్షితిధరం
మహీధ్రా దుత్తుఙ్గా దవని మవనే శ్చాపి జలధిమ్ ।
అథో గఙ్గా సేయం పద ముపగతా స్తోక మథవా ।
వివేక భ్రష్టానాం భవతి వినిపాత శ్శతముఖః॥ 10

టీ. యా=ఏది-(ఏగంగానది), స్వర్గాత్=స్వర్గలోకమునుండి, శార్వంశిరః=శివుని శిరస్సును, ఉపగతా=పొందినదో, పశుపతిశిర స్తః= శివునిశిరసుననుండి, క్షితిధరం=(హిమవత్) పర్వతమును,ఉపగతా=పొందినదో, ఉత్తుంగాత్-మహీధ్రాత్=పొడవైన (యా) కొండనుండి, అవనిం=భూమిని, ఉపగతా=పొందినదో, అవనేః చ అపి= 'భూమినుండియును, జలనిధిం=సముద్రమును; ఉపగతా= ('నదీనాంసాగరోగతిః గంగాసాగరపూరణా' అనువచనముల ప్రకారమున) పొందినదో, అథో=అనంతరము,' (లేక)అధః=క్రిందిప్రదేశమందు అనఁగా పాతాళమున, సాఇయంగంగా=ఆ యీ కనపడుచున్నగంగ, స్తోకంపదం= అల్పమగు (మిక్కిలి కొలదియైన) ప్రదేశమును, ఉపగతా=పొందినదయ్యెను. అథవా=అట్లననేల, వివేకభ్రష్టానాం=వివేకశూన్యులైన వారికి (స్థానమునుండి జారినవారికని యర్థాంతరము). శతముఖః=బహుప్రకారములుగా, వినిపాతః,భంగము (క్రిందుక్రిందుగా పడుట అని యర్థాంతరము), భవతి=కలుగుచున్నది. వివేకములోఁ గూడినవారికో యిది కలుగదనిభావము. సకలలోక ప్రసిద్ధయయ్యొ గంగానది భ్రంశమువలన నిట్టియవస్థ పొందెను. తక్కిన వారిని చెప్పనేల ? కాబఁట్టి వివేకము మిక్కిలి యావశ్యకమైనదని యూహ్యము.

శా. ఆకాశంబుననుండి శంభునిశిరంబంబునుండి శీతాద్రిను
ల్లోకం బైనహిమాద్రినుండి భువి భూలోకంబునం దుండి యు
స్తోకాంభోధిఁ బయోధినుండి పవనాంతోలోకము జేరె గం
గాకూలంకష పెక్కుభంగులు వివేకభ్రష్టసంపాతముల్. 10

తా.*గంగానది మొట్టమొదట స్వర్గలోకమునుండి శివునితలమీఁదను, అక్కడ

---

*పూర్వము సగరునియజ్ఞాశ్వమును దేవేంద్రుఁడు దాచిపెట్టగా నతఁడు దానిని జేరఁ దనకొడుకులను బంపుటయు వారెల్లరొుడల వెదకి పాతాళమునకును బోయి యచటతమధార్ష్ట్యముచేకపిలమహాముని నేత్రాగ్నివలన భస్మీభూతులైరి. వారికినూర్ధ్వ లోకప్రాప్తి కలుగఁజేయుటకు తద్వంశస్థుడగుభగీరథుఁ డుగ్రతపము చేసి స్వర్గలోక మునకుండి గంగానదిని పాతాళమునకుఁ దెచ్చె ననుపురాణకథ నిట గ్రహింపందగును.

నుండి హిమవత్పర్వతముమీఁదను, దానినుండి భూమిమీఁదను భూమినుండి సముద్రము నందును, సముద్రమువనుండి పాతాళమునకును క్రమముగాఁ బడుచువచ్చెను. ఇట్లు స్థానమునుండి జాఱినవారికి పయింబయి నానావిధములుగ క్రిందుక్రిందుగాఁ బడుట యెట్లు కలుగుచున్నదో యట్లే వివేకమునుండి భ్రష్టులైనవారికిని నానావిధములుగ మఱిమఱి తక్కువపాటు కలుగును.

అవ. అగ్ని మొదలైనవానిని నివారించుటకు శాస్త్రోక్తములైన జలము మొదలైనయుపాయములు కలవు గాని మూర్ఖుని నివారించుటకు శాస్త్ర మేమైనఁ జెప్పుటగాని యుపాయ మేదైన నుండుటగాని రెండును లేవని విశదీకరించుచున్నాఁడు.

శ్లో॥ శక్యో వారయితుం జలేన హుతభు క్ఛత్రేణ సూర్యాతపో ।
నాగేన్ద్రో నిశితాఙ్కుశేన సమదో దణ్డేన గో గార్దభః ।
వ్యాధి ర్భేషజసం గ్రహైశ్చ వివిధై ర్మన్త్రైః ప్రయోగై ర్విషం ।
సర్వస్యౌషధ మస్తి శాస్త్రవిహితం మూర్ఖస్య నాస్త్యౌషధమ్॥ 11

టీ. హుతభుక్=అగ్ని, జలేన=ఉదకముచేత, వారయితుం=నివారించుటకు, శక్యః=సాధ్యమైనది, సూర్యాతపః = సూర్యునివేఁడిమి—ఎండ, శూర్పేణ = చేటచేత, పాఠా॥ ఛత్రేణ=గొడుగుచేత, వారయితుంశక్యః = నివారింపఁగూడినది. సమదః=మదముతోఁగూడిన, నాగ+ఇన్ద్రః=శ్రేష్ఠమైనగజము, నిశిత+అంకుశేన=వాఁడియైన యంకుశముచేత, వారయితుంశక్యః = వారింపగూడినది. గౌః గార్దభశ్చ — ఎద్దును గాడిదయును, దండేన = కఱ్ఱచే, వారయితుంశక్యౌ = నివారింపఁగూడినవి. వ్యాధిః=కుష్ఠముమొదలైన రోగము, భేషజసంగ్రహైః చ = ఔషధముల సంగ్రహించుటచేతను - చకారమువలన మహామంత్రజపహోమాదులచేతను నని గ్రాహ్యము, వారయితుంశక్యః = నివారింపఁగూడినది. విషం=కాలకూటాదివిషము, వివిధైః మంత్రైః ప్రయోగైః=నానావిధములగు ప్రణవాదిమంత్రములచేతను ప్రయోగములచేతను, నివారయితుంశక్యః=వారింపఁగూడినది. (కాఁబట్టి) సర్వస్య=(ప్రాణుల హింసకు మూలమగు) అన్నింటికిని, శాస్త్రవిహిత=శాస్త్రముచే నేర్పడిన, ఔషధం అస్తి=మందు కలదు. మూర్ఖస్య=మూర్ఖునికి, శాస్త్రవిహితం ఔషధం న అస్తి= శాస్త్రచోదితమైన మందులేదు.

చ. జలముల నగ్ని శూర్పమునఁ ‡ జండమయూఖుని దండతాడనం
బుల వృషగార్దభంబులను ‡ బొల్పగుమత్తకరీంద్రమున్ సృణిం
జెలఁగెడురోగ మౌషధము ‡ చే విషముం దగు మంత్రయుక్తి ని
మ్ముల్ఁ దగఁ జక్కఁజేయనగుఁ‡మూర్ఖునిమూర్ఖత మాన్పవచ్చునే,11

తా. అగ్నిని జలముచేతను, ఎండను జేటచేతను లేక గొడుగుచేతను, మదగజమును వాఁడియంకుశముచేతను, వృషభగార్దభములను కఱ్ఱచేతను, రోగమును ఔషధమంత్ర జపహోమాదులచేతను, విషమును నానావిధములగు మంత్రతంత్రములచేతను నడంపవచ్చును. ఇంతేల, ప్రాణిహింసాకారణములగు దుష్టజంతువుల కన్నిటికిని నౌషధము శాస్త్రము విధించియున్నదిగాని మూర్ఖునికిమాత్రము వానిమూర్ఖతను బోఁగొట్టఁజాలినట్టి సుభాషితాదిరూపమైన యౌషధ మెందును లేదు.

ఇది నీతిశతకమునందు మూర్ఖపద్ధతివర్ణన మన్నది ప్రథమదశకము.

నీతిశతకము - విద్వత్పద్ధతి

అవ. ఇప్పుడు మూర్ఖపద్ధతికి వ్యతిరిక్తమైన లక్షణములు గలదానినిగా విద్వత్పద్ధతిని వర్ణించుచున్నాఁడు.

శ్లో॥ శాస్త్రోపస్కృతశబ్దసున్దరగిర శ్శిష్యప్రదేయాగమా
విఖ్యాతాః కవయో వసన్తి విషయే యస్య ప్రభో ర్నిర్ధనాః ।
తజ్జాడ్యం వసుధాధిపస్య సుధియ స్త్వర్థం వినాపీశ్వరాః
కుత్సాస్స్యు స్స్యుః కుపరీక్షకై ర్నమణయో యై రర్ఘతః పాతితాః॥ 12

టీ. శాస్త్ర...గిరః-శాస్త్ర ఉపస్కృత = తర్కవ్యాకరణాది శాస్త్రములచే నలంకృతములైనవియు - దోషరహితములైనవని యర్థము, శబ్దసుందర = శబ్దముచే మనోహరములైనవియు-కర్ణసుఖముగా వినంబడునవియు ననియర్థము, (అగు) గిరః = వాక్కులు గలవారును, శిష్యప్రదేయ ఆగమాః=శిష్యులకు (వ్యాఖ్యానరూపముగా) నీయఁదగినశాస్త్రములు గలవారును - పటువైన మంచిశిక్షవలన సకలశాస్త్రసిద్ధాంతములను జక్కఁగా నెఱింగినవారగుటచే శిష్యుల కుపదేశించుమూలమున సర్వశాస్త్రములను వ్యాఖ్యానము చేసినవారని యర్థము, లేక-వంచనచే వెలిపుచ్చక గర్భమునందే జీర్ణించునట్లు చేయఁబడినవికాక శిష్యులకు వినియోగింపఁదగినవిగా నుంచుకొన్నశాస్త్రములు గలవారనియుఁ జెప్పఁదగును. (కావుననే) విఖ్యాతాః=అంతటఁ బ్రసిద్ధికెక్కినవారును, (అగు) కవయః = విద్వాంసులు, నిర్ధనాః (సన్తః) = ధనహీనులై, యస్యప్రభోః = ఏరాజుయొక్క, విషయే = దేశమందు - లేక సన్నిధానమందు, వసన్తి=ఉన్నారో, తత్ = అది (అట్లు వారు ధనహీనులై యుండుట యని యర్థము), (తస్య) వసుధా+అధిపస్య=రాజుయొక్క, జాడ్యం=మాంద్యము-హీనత్వము-వారుధనములేకుండుట వారికి కొఱఁతకా నేరదు. అది యారాజుహీనత్వమే యగు

నని భావము. (ఎట్లనగా) సుధియస్తు=విద్వాంసులన్ననో, అర్థంవినాఅపి = ధనము లేకుండినను గాని, ఈశ్వరాః=సమర్థులు-పూజ్యులనియర్థము-విద్యయే వారికిమహాధనము; తక్కినదిలేకున్నను వారు పూజ్యులే యని భావము, మణయః=(వెలలేని) రత్నములు, ర్యైః=(రత్నశాస్త్రపరిజ్ఞానములేని) ఎవరిచేత, అర్ఘతః పాతితాః = వెలనుండి తగ్గింపఁబడినవో, తైఃకుపరీక్షకైః=అకుత్సితపరీక్షచేయువారిచేత-సరిగా పరీక్షించి వెలచెప్ప నేరనివారిచేత, కుత్స్యాః న స్యుః = నిందితములుకావు-వారు వెలతగ్గినవని చెప్పుటచే నవి నింద్యములు కావనిభావము. పండితులు 'సదాశ్రయేణ శోభన్తే పణ్డితా వనితా లతా' అనున్యాయముచొప్పున ప్రభుల నాశ్రయించియే యుండవలయును. ప్రభువులు వారికోరికల నీడేర్పనియెడల నది యాప్రభువులకుత్సితత్వమే యగును. విద్వాంసులో, కుపరీక్షకులచే వెలతగ్గినవిగాఁ జెప్పఁబడియు నింద్యములు కాని యమూల్యరత్నములవలెఁ దాము నింద్యులు కారు. కావున శ్రేయమును గోరుప్రభువులు విద్వాంసులకోరికల తీర్చువారే కావలయు నని తెలియనగును.

చ. సకలకలావిభూషితులు | శబ్దవిదుల్ నయతత్త్వబోధకుల్
  ప్రకటకవీంద్రు లేనృపతి | ప్రజను విరను లై చరింతు రా
  వికృతపుజాడ్య మాదొరది | విత్తము లేకయు వారు పూజ్యు లం
  ధకజనదూషితంబులు ఘనంబులుగావె యమూల్యరత్నముల్. 12

తా. వ్యాకరణసంస్కారముచే దోషరహితముగాను శ్రవణానందముగాను మాటలాడువారై, యాశ్రయించిన శిష్యులకు సమస్తశాస్త్రములను సవ్యాఖ్యానముగ నుపదేశించువా రగుటంజేసి యెల్లయెడలఁ బ్రసిద్ధినొందియు నుండు విద్వాంసు లొక ప్రభువు నాశ్రయించి యుండియు ధనహీనులై యుందురేని యాలోపము ప్రభువుదే కాని వారిది కాదు. విద్వాంసులు ద్రవ్యములేనివారైనను బూజ్యులే యగుదురు. వెలలేని రత్నములు వెలతక్కువైనవిగాఁ జెప్పఁబడినను నింద్యములు గావు గాని వానిని సరిగాఁ బరీక్షింపనేరక వెలతగ్గినవని చెప్పినవారే నింద్యు లగుదురు.

అవ. సాధారణధనమునకుఁ గల యల్పలక్షణములకంటె వ్యతిరిక్తములై మిక్కిలి గొప్పలై యున్న విద్యాధనలక్షణములను వర్ణించుచు నట్టివిద్యాధనము గలవారి కతిశయమును గూర్చుచు నట్టివారి యెడల గౌరవముతోడి విశ్వాసమును గలిగించుటకొఱకు రాజులను గూర్చి చెప్పుచున్నాఁడు.

శ్లో॥ హర్తు ర్యాతి నగోచరం కిమపి శం పుష్ణాతి య త్సర్వదా
  ప్యర్థిభ్యః ప్రతిపాద్యమాన మనిశం ప్రాప్నోతి వృద్ధిం పరామ్।
  కల్పాన్తే ష్వపి న ప్రయాతి నిధనం విద్యాఖ్య మన్తర్ధనం
  యేషాం తాన్ప్రతి మాన ముజ్ఝ త నృపాః క స్తైస్సహ స్పర్ధతే॥ 13

టీ. యత్ = ఏది (ఏవిద్యాధనము), హర్తుః=అపహరించువానికి, గోచరం= గోచరత్వమును-అనఁగా దొరకునదిగానుండుటను, నయాతి=పొందదో - దొరకునట్టిది కాదనుట: (అట్లే) సర్వదా = ఎల్లప్పుడును, కిమపి = అనిర్వాచ్యమైన - ఇంతంతని చెప్పనలవికాని. శం = సుఖమును, పుష్ణాతి = పెంచుచున్నదో, అనిశం=నిరంతరమును, అర్థిభ్యః = విద్యార్థులకొఱకు (అని విద్యాపరమైనయర్థము) - యాచకులకొఱకు (అని ధనపరమైనయర్థము) - ప్రతిపాద్యమానం అపి = (విద్యాపరముగా) వ్యాఖ్యానము చేయఁబడుచున్నప్పటికిని - (ధనపరముగా) ఈయఁబడుచున్నప్పటికి, పరామ్=ఉత్కృష్టమైన, వృద్ధిం=పెంపును, ప్రాప్నోతి=పొందుచున్నదో. వ్యాఖ్యానముచే నభివృద్ధినిఁజెందుననుట, (అట్లే) కల్పాన్తేషు అపి = ప్రళయకాలములందుఁగూడ, నిధనం = నాశమును, నప్రయాతి = పొందదో-కల్పాన్తేష్వపి అని బహువచనముచే విద్యాధనమున కెంతమాత్రమును నేకాలమందును వినాశములేదని తెలియవలయును; (తత్=అ) విద్యాఖ్యం = విద్యయను పేరుగల, అన్తర్ధనం = లోపలి ద్రవ్యము-ప్రసిద్ధధనమువలె తన్నుఁదాల్చిన పురుషునికి బయటనుండునట్టిదిగాక వాని లోపల గుప్తమైయుండునదనుట, యేషాం=ఎవరికి. (అస్తి=కలదో), తాన్ ప్రతి = (ఆవిద్యాధనముగల) వారినిగూర్చి-వారియెడల ననుట, హేనృపాః = ఓరాజులారా, మానం = కోపమును-దురాగ్రహముననుట, ఉజ్ఝత = విడువుఁడు - మానుడు, తైః సహ = వారితోఁడ-ఆవిద్వాంసులతోననుట, కః=ఎవఁడు, స్పర్ధతే=విగ్రహించును-మచ్చరించుననుట-వారి నెవఁడును మచ్చరింపఁజాలఁడనియర్థము. కాఁబట్టివారెప్పుడును మిక్కిలి గౌరవముతో నెన్నఁదగినవారని భావము. ఇచట ఉపమానమగు ప్రసిద్ధధనముకంటె నుపమేయ మగు విద్యాధనమునకు ఆధిక్యమును జెప్పుటచే వ్యతిరేకాలంకారము.

ఉ. హర్తకుఁ గాదు గోచర మహర్నిశమున్ సుఖపుష్టిసేయు స
త్కీర్తి ఘటించు విద్య యను దివ్యధనం బఖిలార్థికోటికిం
బూర్తిగ నిచ్చినం బెరుఁగుఁ బోదు యుగాంతపువేళనైన భూ
భర్తలు దద్ధనాధికులపట్టున గర్వము మాను టొప్పగున్. 13

తా. (స్వర్ణాదిరూపమగు ప్రసిద్ధధనముకంటె విద్యాధనమే మేలైనది. ఎట్లనఁగా) విద్యాధనము దొంగలు మొదలైనవారి కగపడునట్టిది కాదు గనుక ప్రసిద్ధధనము నపహరింప శక్యమగునట్లు దీని నపహరింప శక్యముకాదు. 'అర్థానా మార్జనే దుఃఖమ్' అనునట్లు దానిని సంపాదించుటయందు దుఃఖము కలుగుచున్నది కాని యిది యట్లుగాక యెప్పుడును సుఖము నిచ్చుచుండును. అది యనుభవించినఁగాని యొకరి కిచ్చినను గాని తగ్గి నానాఁటికి నశించిపోవుచుండును. ఇది యొకరి కెల్లప్పుడు నిచ్చుచుండినను గాని కొంచెమైనను తగ్గక మఱిమఱి వృద్ధిం బొందుచు ప్రళయకాలము లెన్ని వచ్చినను నాశము నొందకుండును. దానివలె బయటనుండునది

గాక యిది తన్నుఁ దాల్చినవారిలోపలనె మిక్కిలి పదిలమైయుండును. ఇట్టివిద్యాధనముగలవారియెడ నట్టిసామాన్యధనముగల రాజులునైనను దురాగ్రహము మాని గౌరవబుద్ధితోఁ బ్రవర్తింపవలయును. ఏ లనఁగా నెవ్వరుగాని యట్టివారితో మచ్చరింపఁజాలరని తాత్పర్యము.

అవ. 'రాజా! మీసంపద వారి కేమియుఁ బ్రతిబంధము కలిగింపఁజాలదు. కాఁబట్టి వారిదెస బహుమానము చూపుచునే యుండవలయును' అని దృష్టాంతముతోఁగూడ రాజునకుఁ జెప్పుచున్నాఁడు.

శ్లో॥ అధిగతపరమార్థాన్ పణ్డితాన్ మాఽవమంస్థా
స్తృణమివ లఘు లక్ష్మీర్నైవ తాం త్సంరుణద్ధి।
అభినవమద రేఖాశ్యామగణ్డస్థలానాం।
న భవతి బిసతన్తు ర్వారణం వారణానామ్॥ 14

టీ. (హేనృప=ఓరాజా) అధిగతపరమార్థాన్ = తెలిసికొనఁబడినతత్త్వార్థములుగల-తత్త్వార్థముల నెఱిఁగిన యనుట, లేక, పొందఁబడిన పురుషార్థములుగల-పురుషార్థములు లభించిన యనుట, పండితాన్=విద్వాంసులను, మా అవమంస్థాః= అవమానింపకుము. (ఏలనఁగా) తృణం ఇవ=గడ్డిపరకవలె, లఘు=అల్పమైన-నిస్సారమైనయనుట, లక్ష్మీః=నీసంపద, ('శోభాసమ్పత్తిపద్మాసులక్ష్మీః శ్రీరపీయతే' అని విశ్వము) తాన్=వారిని-ఆపండితులను, నఏవ సంరుణద్ధి=కొంచెమైనను అడ్డపెట్టఁజాలదు-కట్టుపఱుపఁజాలదనుట. (ఇందులకు దృష్టాంతము) అభి.. స్థలానాం-అభినవ=మిక్కిలి క్రొత్తలైన, మదరేఖా=మదజలధారలచే, శ్యామ=నల్లని, గండస్థలానాం=చెక్కిళ్ళు ప్రదేశములుగల, వారణానాం=ఏనుఁగులకు, బిసతన్తుః=తామరతూఁడుల దారము, వారణం=అడ్డగించునట్టిది. నభవతి=కాదు. కావున వారియెడల మిక్కిలి గౌరవముతోనే మెలఁగవలయునని భావము. అలంకారము దృష్టాంతము. దీనికి నంగను-ఉపమ. కావున రెంటికిని సంకరము. ఇచట పండితులపరమార్థజ్ఞానమునకు నుండట రాజులసంపద తృణప్రాయ మనునాశయముతో లక్ష్మికి తృణోపమానము కల్పితమని యెఱుంగునది.

---

* విద్యాధనమునుగూర్చి యీతీరుననే 'నభోగహార్యా నచబన్ధుహార్యా నభ్రాతృహార్యా నచరాజహార్యా॥ స్వదేశమిత్రం పరదేశబన్ధు ర్విద్యాసుధాం యేపురుషాః పిబన్తి॥ విద్యాధనము అనుభవించుటచే దఱుఁగదు, బంధువులచేతను, అన్నదమ్ములచేతను, రాజులచేతను నపహరింపఁబడదు. స్వదేశమందు మిత్రునివంటిది. పరదేశమునందు బంధువువంటిది. అట్టివిద్య యనునమృతము నేపురుషులు త్రాగుదురో వారి యట్టిధనము కలుగును అని చెప్పఁబడియున్నది.

తే. ప్రభులు పండితు లగువారివలన గర్వ
కలన మానుఁడు వారు మీ ♦ కలిమి తృణము
లీలఁ బోలింప లేమి మృణాళగుణము
భూరిమదవారణములకు ♦ వారణంబె. 14

తా. రాజా! తత్త్వవేత్తలగు విద్వాంసుల నవమానింపకుమా! గడ్డిపరకవలె సారహీనమైన నీసంపద యట్టిమహాత్ములను గొంచెమైనను గట్టుపఱుపఁజాలదు. క్రొత్తలైన మదజలధారలచేఁ నలుపెక్కిన చెక్కిళ్లుగల మదపుటేనుఁగులను దామర తూండ్లదారముచేఁ పట్టి కట్టఁదరముకాదు. అట్లే నీసంపదయు వారిని గట్టుపఱుపఁజాలదు.

అవ. వేయేల, బ్రహ్మదేవునివంటివాఁడును వారినేర్పు నపహరింపఁజాలఁడని దృష్టాంతమూలముగాఁ జెప్పుచున్నాఁడు.

శ్లో॥ అమ్భోజినీవనవిహారవిలాసమేవ
హంసస్య హన్తి నితరాం కుపితో విధాతా
న త్వస్య దుగ్ధజలభేదవిధా ప్రసిద్ధాం
వైదగ్ధ్యకీర్తి మపహర్తు మసౌ సమర్థః॥ 15

టీ. విధాతా=బ్రహ్మ, క్రుద్ధః=(ఒకానొకహేతువుచే) కోపించినవాఁడై హంసస్య=(తనవాహనమైన) హంసయొక్క, అమ్భో..మేవ-అమ్భోజినీవన=తామరతీఁగలతంపరయందు, విహార=క్రీడించుటయనెడి, విలాసం ఏవ=విలాసమునుమాత్రమే-మఱివేఱొక్కటిని గాదనుట, నితరాం=మిక్కిలి, విశేషించి. హన్తి=నాశము చేయుచున్నాఁడు. తామరకొలనిని మిక్కిలి యెండించుటచే నందు విహరించుటను చెఱుపుటకుమాత్రమే శక్తుఁడగుచున్నాఁడని యర్థము. (అయినప్పటికిని) అసౌ=ఈతఁడు-బ్రహ్మ, అస్య=దీనియొక్క-హంసయొక్క, దుగ్ధ...విధా-దుగ్ధజల=పాలునీళ్ళను, భేదవిధా=వేఱుసేయుటయందు, ప్రసిద్ధాం=ప్రసిద్ధమైన. వైదగ్ధ్యకీర్తిం=నేర్పుచేఁగలిగిన కీర్తినిగూడ, 'కృత్యవస్తుషుచాతుర్యం వైదగ్ధ్యం పరికీర్త్యతే' అని చేయఁదగిన వస్తువులందుఁ జూపునేర్పు, వైదగ్ధ్యము. అపహర్తుం = పోఁగొట్టుటకు నసమర్థః = శక్తుఁడుకాఁడు. హంస పాలు నీరును గలసియుండఁగా నీటినివిడిచి పాలును మాత్రము గ్రహించునని ప్రసిద్ధి. అప్రకృతమగు బ్రహ్మ హంసవృత్తాంతముచే ప్రస్తుతమగురాజవిద్వజ్జనవృత్తాంతము తెలియనగుటచే నిట యలంకారము అప్రస్తుత ప్రశంస.

చ. వనజభవుండు గోపమున ♦ వాహనమైన మరాళభర్తకున్
వనజవనీవిహారకలనంబు దొలంగఁగఁ జేయుఁ గాని గుం

భనమున దుగ్ధజీవన విభాగవిధాననిరూఢనైపుణీ
జనితమహాయశోవిభవసారము హంసకు మాన్పఁజాలునే. 15

తా. బ్రహ్మ యెట్లో కోపమునొంది తామరకొలని నెండించి తానెక్కి తిరుగు హంసకుఁ దామరవనమునందు విహరించువేడుక లేకుండునట్లు చేసెనుగాని పాలనునీటిని వేఱుపఱుచునట్టి నేర్పువలన దానికిఁ గలిగినట్టి కీర్తినిగూడఁ బోగొట్టుటకు శక్తుఁడు గాఁడయ్యెను. ఇట్లే రాజు పండితులపైఁ గోపముకలిగెనేని వారు తనదేశమందు వసించుట మొదలైనవానిని మాత్రము చెఱుపఁగలఁడే కాని సమస్తవిద్యా పరిశీలనమువలన వారికిఁ గలిగినట్టి చాతుర్యమును జెఱుపఁజాలఁడు.

అవ. పండితులకు విద్యయే భూషణమని చెప్పుచున్నాఁడు.

శ్లో॥ కేయూరాణి నభూషయన్తి పురుషం హారా న చన్ద్రోజ్జ్వలా
న స్నానం న విలేపనం న కుసుమం నాలఙ్కృతా మూర్ధజాః ।
వాణ్యేకా సమలఙ్కరోతి పురుషం యా సంస్కృతా ధార్యతే
క్షీయన్తేఽఖిలభూషణాని సతతం వాగ్భూషణం భూషణమ్॥ 16

టీ. పురుషం=పురుషుని, కేయూరాణి=బాహుపురులు, నభూషయన్తి=అలంకరింపవు, చన్ద్రోజ్జ్వలాః=చంద్రునివలె మిక్కిలి తెల్లగాఁ బ్రకాశించునట్టి, హారాః = ముత్తెపుహారములు, నభూషయన్తి=అలంకరింపజాలవు (పురుషుని అని ముందంతటను గూర్చుకొనవలయును.) స్నానం=అభిషేకము, నభూషయతి = అలంకరింపఁజాలదు. విలేపనం=పచ్చకర్పూరము కస్తూరి గంధము మొదలైనవాని మైపూఁతయు, నభూషయతి=అలంకరింపదు, కుసుమం (ఇదిజాత్యేకవచనము) = మల్లెలు మొల్లలుసంపెఁగలు మొదలైన పువ్వులును, నభూషయన్తి=అలంకరింపవు, అలఙ్కృతాః=అభ్యంగనము చేయుట, పువ్వులుదురుముట మొదలైనవానిచే చక్కఁగాసవరింపఁబడిన, మూర్ధజాః= తలవెండ్రుకలును, నభూషయన్తి=అలంకరింపవు. (కింతు=అయితే)యా=ఏది-ఏవాక్కు సంస్కృతా=వ్యాకరణాదిశాస్త్రములచేఁ బరిశుద్ధమైనదై, ధార్యతే = ధరింపఁబడుచున్నదో-స్వాధీనము చేసికొనఁబడుచున్నదో, (సా=అట్టి)ఏకా=కేవలమైన, వాణీ= వాక్కు, పురుషం = పురుషుని, సమలంకరోతి = చక్కఁగా నలంకరించుచున్నది. కేయూరములు మొదలైనవి భూషణము లగుట ప్రసిద్ధమైయుండఁగా నట్లు కాదని నిషేధించుటచేఁ బ్రత్యక్షముగా నిజమును మఱుఁగుపెట్టుటయే యగునని యాశంకించినవాఁడై యవి భూషణములేయైనను క్షీణించునట్టి స్వభావము గలవియగుటచేభూషణములు కాఁదగవు గాన నవి భూషణములు కావని సమర్థించి చెప్పుచున్నాఁడు. అఖిలభూషణాని=బాహుపురులు మొదలైన సమస్తభూషణములును, క్షీయంతే=కాలక్రమమున నశించుచున్నవి-కాఁబట్టి యవిభూషణములే కావని యాశయము, వాక్ భూషణం =

సంస్కారము నొందినట్టి వాక్కు రూపమున నుండు భూషణమన్నో, సతతంభూషణం= నిత్యమైనభూషణము-ఎప్పుడును నశింపదనుట. కాఁబట్టిదియే భూషణమగునని భావము. అలం. వ్యతిరేకము.

ఉ. భూషలు గావు మర్త్యులకు భూరిమయాంగదతారహారముల్
భూషితకేశపాశమృదు పుష్పసుగంధజలాభిషేకముల్
భూషలు గావు పూరుషుని భూషితుఁ జేయుఁ బవిత్రవాణి వా
గ్భూషణమే సుభూషణము భూషణముల్ నశియించు నన్నియున్.

తా. పురుషుని బాహుపురులు అలంకరించునవి గావు, చంద్రునివలెఁ దెల్లగా మెఱయుచుండు ముత్యాలదండలును అలంకరించునవిగావు. స్నానముగాని, చందనము మొదలగు మైపూఁతలుగాని, మల్లెలు మొల్లలు మొదలగుపువ్వులుగాని దువ్వుట మొదలైనవానిచేఁ జక్కనై నిద్వటిల్లునెఱికురులుగాని యలంకరించునవిగావు. వ్యాకరణాది శాస్త్రశుద్ధమైన వాక్కు ఒక్కటియే పురుషుని చక్కఁగా నలంకరించునదగును. బాహుపురులు మొదలైన భూషణములెల్ల క్షీణించునట్టివిగాన నవిభూషణములుకావు. వాక్కనెడి భూషణమే యెప్పుడును నశింపకుండు భూషణము.

శ్లో॥ విద్యానామ నరస్య రూప మధికం ప్రచ్ఛన్నగుప్తం ధనం
విద్యా భోగకరీ యశస్సుఖకరీ విద్యా గురూణాం గురుః।
విద్యా బన్ధుజనో విదేశగమనే విద్యాపరా దేవతా
విద్యా రాజసు పూజ్యతే నహి ధనం విద్యావిహీనః పశుః॥ 17

టీ. విద్యానామ=వేదశాస్త్రాదివిషయమగు విద్య యనునది, నరస్య=పురుషునికి అధికం=ఎక్కువయైన-హెచ్చైన, రూపం=(కుండలహారనూపురాంగదములను చతుర్విధ భూషణములచేనలంకృతము గాకున్నను అలంకరింపఁబడినదానివలెనె ప్రకాశించుచుండునట్టి) యాకారవిశేషము *అట్టిరూపమువలె లోకమునురంజింపజేయునదని భావము. ప్రచ్ఛన్నం = రహస్యముగా-కనఁబడకుండునట్లు, గుప్తం = దాఁపఁబడినట్టి, ధనం = ద్రవ్యము. (విద్యయేయని కూర్చుకొనఁదగును.) ధనమువలె కాలాంతరమందు నుపయోగించుననిభావము. విద్యా=ఆవిద్య. భోగకరీ=భోగములను గలుగఁజేయునది. హార చందనాది భోగ్యవస్తువులను లభించుట కది మూలమని భావము, యశస్సుఖకరీ.

---

* 'అవేధ్యాశోప్య విక్షేప్య బంధనీయైరభూషితం యద్భూషితమివాభాతి తద్రూపమితికథ్యతే' కూర్చితాల్పఁదగిన కుండలాదులు, పైకివేసికొనఁదగినహారములు, విదుల్చనట్లు తొడుగఁదగిన నూపురములు, కట్టుకొనఁదగిన బాహుపురులుఅను నాలుగు విధములగుభూషణములచే నలఁకరింపఁబడకున్నను నలంకృతమైనదానివలెఁ ప్రకాశించునదియే రూప మనఁబడును-అని కావ్యప్రకాశిక.

యశఃకీర్తిని, సుఖ = ఇంద్రియతర్పణమును, కరీ = చేయునట్టి ది-కీర్తికిని నింద్రియతర్పణమునకును హేతువని భావము. విద్యా = విద్య, గురూణాం=(గృణన్తి = ఉపదిశన్తి అను వ్యుత్పత్తిచే) హితాహితముల నుపదేశించుచునట్టియాచార్యులకుఁగూడ, గురుః=ఉపదేశించునట్టిది-గురువులవలె పరమార్థమును బోధించునదని భావము, విద్యా=విద్య, విదేశగమనే = దేశాంతరమునకుఁబోయినపుడు - ప్రవాసమునందు, బన్ధుజనః = సుహృజ్జనుఁడైనది-సుహృజ్జనునివలె విశేషోపచారములను జేయునట్టిదని భావము, విద్యా = విద్య, పరాదేవతా = పరమాత్మ-పరమాత్మునివలె మోక్షదాయకమైనదని భావము, లేక, పరాదేవతా = తనకభీష్టమైనదైవము-ఇష్టదైవమువలె నైహికాముష్మికఫలములనిచ్చున దని భావము, విద్యా=విద్య, రాజసు=రాజులయందు-రాజులచేతననుట, పూజ్యతే = కొనియాడఁబడునది-గౌరవసంపన్నమైనదిగనుక రాజపూజ్యమగుచున్నదని భావము. లేక, విద్యాశబ్దమునకు విద్యావంతుఁడనియు రాజశబ్దమునకు రాజసభలనియు లక్ష్యార్థము లుగ్రహించినయెడల, విద్యావంతుఁడు రాజసభలయందు గౌరవింపఁబడుననియర్థము. ధనం = ద్రవ్యమన్ననో, నహి = క్రిందఁజెప్పఁబడినప్రకారము గలది కానేరదు. (కాఁబట్టి) విద్యావిహీనః=(క్రిందఁజెప్పఁబడినట్టిదగు) విద్యలేనివాఁడు, పశుః = పశుప్రాయుఁడు-కర్తవ్యాకర్తవ్యవివేకము లేనివాఁడని భావము. పెక్కుపకారములు సేయునది కాఁబట్టి మంచివిద్యయే ముఖ్యముకాని మఱివేఱెద్దియును గాదని యాశయము. ఇచట విద్యను, రూపము ధనము మొదలయిన యాకారములచేఁ బలువిధములుగా రూపించుటవలన నిరవయవమాలారూపక మలంకారము.

ఉ. విద్య నిగూఢగుప్త మగుకవిత్తము రూపము పూరుషాళికిన్
విద్య యశస్సు భోగకరి \ విద్య గురుండు విదేశబంధుఁడున్
విద్య విశిష్టదైవతము \ విద్యకు సాటిధనంబు లే దిలన్
విద్య నృపాలపూజితము \ విద్య నెఱుంగనివాఁడు మర్త్యుఁడే. 17

తా. విద్యయే పురుషునికిఁ గుండలహారాదిభూషణములులేకయే ప్రకాశింపఁజేయునట్టి రూపమువంటిదై లోకమును రంజింపఁ జేయును. మఱియు నది యెవ్వరికిని దెలియనట్లు మిక్కిలిపదిలముగా దాఁచిపెట్టబడిన ధనమువంటిదై కాలాంతరములం దుపయోగించును. సమస్తభోగములను గీర్తిని సుఖమును బొందుట కదియే హేతువు. విద్య గురువులకు గురువువంటిదై హితాహితముల బోధించుచుండును. దేశాంతరమునకుఁ బోవునపు డది బంధుజనునివలె మిక్కిలియు నుపచరించును. విద్య పరమాత్మవలె మోక్షమునుగాని లేక యిష్టదైవమువలె నైహికాముష్మిక ఫలములనుగాని యిచ్చును. విద్య రాజులచేతను గొనియాడఁబడును. విద్య గలవారు రాజసభలందు బూజితులగుదురు. విద్యకుఁగల యిట్టిలక్షణములు ధనమునకులేవు. కాఁబట్టి యిట్టివిద్య లేనివాఁడు కర్తవ్యాకర్తవ్యవివేకశూన్యుఁ డగుటచే పశుప్రాయుఁడే యగును.

అవ. లోకులకు హితము లైనవానిని నహితము లైనవానిని వర్ణించుచు నా ప్రసక్తిమూలమున వారికి విద్యయే మిక్కిలి గొప్ప యైశ్వర్యమని చెప్పుచున్నాఁడు.

శ్లో॥ క్షాన్తిశ్చే త్కవచేన కిం కి మరిభిః క్రోధోఽస్తి చే ద్దేహినాం
జ్ఞాతిశ్చే దనలేన కిం యది సుహృ ద్దివ్యౌషధైః కిం ఫలమ్ ।
కిం సర్పై ర్యది దుర్జనాః కిము ధనై ర్విద్యానవద్యా యది
వ్రీడాచే త్కిము భూషణైః స్సుకవితా యద్యస్తి రాజ్యేన కిమ్॥ 18

టీ. దేహినాం=ప్రాణులకు, క్షాన్తిః = ఓర్పు - అవమానాదులు కలుగుచున్నపుడు కోపమును గలుగనీక యడ్డగించునట్టి గుణవిశేషము, అస్తిచేత్ = ఉండినయెడల, కవచేన=కవచముతో, కిం (ఫలమ్)=ఏమి ప్రయోజనము? (ఫలమ్ అని యంతటను గూర్చుకొనవలయును.) కవచ మెట్లు మర్మములందు బాణాదులను గ్రుచ్చుకొనకుండఁ జేయునో యట్లే యోర్పును మర్మముల బాధించువానిని దగులనీయకుండును. ఓర్పువలన మర్మబాధ కలుగదని యాశయము, దేహినాం=ప్రాణులకు, క్రోధః=కోపము-మనస్సునకు క్షోభము గలిగించునట్టి గుణము, అస్తిచేత్=ఉన్నయెడల, అరిభిః కిం (ఫలమ్) = శత్రువులతో నేమి ప్రయోజనము-కోపమే లోపలనుండు శత్రువువంటిదై యుపద్రవము కలిగింపఁగా తక్కిన బయటిశత్రు లేల యని భావము. జ్ఞాతిః = దాయాది, అస్తిచేత్=ఉన్నయెడల, అనలేన కిం ఫలమ్=అగ్నితో నేమి ప్రయోజనము? దాయాది అగ్నివలె సమస్తమును నిర్మూలము చేయునని భావము. సుహృత్ = మంచిమిత్రుఁడు, అస్తి యది=ఉన్నయెడల, దివ్యౌషధైః=సిద్ధౌషధములతో, కిం ఫలం=ఏమి ప్రయోజనము? మిత్రుఁడు మంచియౌషధమువలె నారోగ్యము నిచ్చునని భావము. దుర్జనాః=దుష్టులు, యది (సన్తి)=ఉన్నయెడల, సర్పైః కిం (ఫలమ్)=సర్పములతో నేమి ప్రయోజనము?-దుర్జనులు సర్పములవలె ప్రాణములను హరింతురని భావము. అనవద్యా=నిర్దోషమయిన, విద్యా=వేదవేదాంగాదిమయ మగు చదువు, (అస్తి) యది = ఉన్నయెడల, ధనైః = ద్రవ్యములతో, కిము(ఫలం)=ప్రయోజనమేమి? - విద్య ధనమువలె సకలభోగములను సాధించి యిచ్చునని భావము. వ్రీడా = లజ్జ - చేయఁదగినకార్యములందు ప్రవర్తించుటకు మనస్సు సంకోచపడుట, (అస్తి)చేత్ = ఉన్నయెడల, భూషణైః కిం = ఆభరణములతో నేమి ప్రయోజనము?-లజ్జయే లోకోత్తరమైన భూషణమని భావము. సుకవితా=మంచిపాండిత్యము - 'సజ్ఞ్యావాన్ పణ్డితః కవిః' అని యమరము, లేక, మంచికవిత్వము, యది అస్తి = ఉన్నయెడల, రాజ్యేన కిం = భూమండలాధిపత్యముతో, లేక, ప్రజాపరిపాలనముతో నేమి ప్రయోజనము? - మంచిపాండిత్యము గాని కవిత్వము గాని రాజ్యమువలె సకలలోకవశీకర మని భావము.

చ. క్షమ గవచంబు క్రోధ మది శత్రువు జ్ఞాతి హుతాశనుండు మి
త్రము దగుమందు దుర్జనులు దారుణపన్నగముల్ సువిద్య వి
త్త ముచితలజ్జ భూషణ ముదాత్తకవిత్వము రాజ్య మీక్షమా
ప్రముఖపదార్థముల్ గలుగుఁబట్టునఁ దత్కవచాదు లేటికిన్. 18

తా. ప్రాణులకు నోరుపు కలిగియుండెనేని మర్మబాధకములగువానిని దగులకుండఁ జేసికొనుటకు వేఱుకవచ మక్కఱలేదు. లోపల శత్రువువలె మనస్సును గలంచునట్టి పెనుకోప ముండెనేని నుపద్రవపెట్టుటకు వేఱుశత్రువు లక్కరలేదు. దాయాది యుండెనేని సమస్తమును నిర్మూలము సేయుటకు నిఁక నిప్పక్కరలేదు. ఆరోగ్యము నిచ్చుటకు మిత్రుఁడుండెనేని మంచిసిద్ధౌషధము లక్కఱలేదు. దుర్జనులుండెరేని ప్రాణములను దీయుటకు సర్పము లక్కఱలేదు. నిర్దోషమైనవిద్య యుండెనేని సకలభోగములను సాధించుటకొఱకు వేఱుధనము లక్కఱలేదు. లోకోత్తర భూషణమగు లజ్జయుండెనేని వేఱుభూషణము లక్కఱలేదు. మంచిపాండిత్యముగాని కవిత్వముగాని యుండెనేని సకలలోకులవశముచేసికొనుటకు రాజ్యమక్కఱలేదు.

అవ. విద్వాంసులగుణములను వర్ణించి యట్టిగుణవంతులవలననే లోకస్థితి జరుగుచున్నదని చెప్పుచున్నాఁడు.

శ్లో॥ దాక్షిణ్యం స్వజనే దయా పరిజనే శాఠ్యం సదా దుర్జనే
ప్రీతి స్సాధుజనే నయో నృపజనే విద్వజ్జనే చార్జవమ్।
శౌర్యం శత్రుజనే క్షమా గురుజనే కాన్తాజనే ధృష్టతా
యేచైవం పురుషాః కలాసు కుశలా స్తేష్వేవ లోకస్థితిః॥ 19

టీ. స్వజనే=తనవారియందు - బంధుజనులయెడ ననుట, (ఇట జనశబ్దము జాత్యేకవచనము ఇట్లే మీఁదట నెల్లఁ దెలియునది), దాక్షిణ్యం = మోమోటము - వారియిష్టానుసారముగా వర్తించుట, అట్లు లేనియెడల వారు నిందింతురని భావము; పరిజనే=భృత్యులయందు, దయా = కనికరము - వారిదారిద్ర్యము మొదలైన దుఃఖములను బోఁగొట్టవలయుననుకోరిక, కనికరము చూపనియెడల వారిని విడిచిపెట్టుదురని భావము; దుర్జనే=దుష్టులయందు, సదా=ఎల్లప్పుడును, శాఠ్యం = అప్రియము చేయుట, లేనియెడల వారు ధిక్కరింతురని భావము; సాధుజనే = సజ్జనులయందు, ప్రీతిః=స్నేహము, స్నేహము చూపనియెడల వా రనుతాపపడుదురని భావము; నృపజనే=రాజులయందు, నయః=నీతి-అనువర్తించుటయం దాసక్తి ఇదిలేనియెడల వారు దండింతురనిభావము; విద్వజ్జనే-పండితజనులయందు, ఆర్జవమ్=వక్రతలేమి - సరియైన నడవడియనుట, ఇది లేనియెడల వారు నిషేధింతురనిభావము; శత్రుజనే = పగవారియందు, శౌర్యం=శూరత్వము-ఇదిలేనియెడల వారు పడఁద్రొక్కుదురనిభావము; గురుజనే=(తండ్రి మొదలగు) పెద్దలయందు, క్షమా=ఓర్పు-ఇది లేకున్న వారు శపింతు

రని భావము: కాన్తాజనే=స్త్రీలయందు, ధృష్టతా=దిట్టతనము-ఇది లేకున్న వారు తమకు లోకువచేసికొందురని భావము; ఏవం=ఇట్లు చెప్పఁబడిన, కలాసు = శిల్పము లందు, 'కళాశిల్పే కాలభేదే చంద్రాంశే కలనా కలా' అని వైజయంతి, యేచపురుషాః=ఏపురుషులు, కుశలాః=నిపుణులో, తేషు ఏవ=వారలయందే, లోకస్థితిః =లోకమర్యాద, (అస్తి=ఉన్నది). అట్టిగుణములు గలవారే లోకముకట్టుపాటును స్థాపించునట్టివారుగాని తక్కినవారుగారని భావము. అట్టివారే విద్వాంసులు గాని తక్కినవారు గా రని యాశయము.

చ. వరకృప భృత్యులందు నిజవర్గము నం దనుకూలవృత్తి కా
పురుషులయందు శౌర్యము సుబుద్ధులయం దనురక్తి దాల్మి స
ద్గురువులయందు గౌరవము కోవిదులందు నయంబు రాజులం
దరిజనులందు శౌర్యము మృగాక్షులయందుఁ బ్రగల్భభావ మీ
వరుసఁ గళాప్రవీణు లగు వారలయందు వసించు లోకముల్. 19

తా. బంధుజనులయెడల వారియిష్టానుసారముగానడచుకొనుట,భృత్యులయెడల దయగలిగి యుండుట, దుర్జనులయెడలఁ గటువుగాఁ బ్రవర్తించుట, సజ్జనులచెస స్నేహము, రాజులయెడల నీతియు, విద్వాంసులయెడల సరియైననడత, పగవారిచెసఁ బరాక్రమము, పెద్దలయెడల నోర్పు, స్త్రీలయెడ దిట్టతనము, అను నీగుణములయందు నేర్పరులైనవా రెవరో వారివలననే యీలోకమర్యాద జరుగుచున్నదిగాని తక్కిన వారిచేతఁ గాదు, వారే విద్వాంసులు.

అవ. ఇట్లు విద్వజ్జనులను వర్ణించి యిప్పుడు సజ్జనులతోడి సహవాసము శ్రేయస్సును గలిగించున దని చెప్పుచున్నాఁడు.

శ్లో॥ జాడ్యం ధియో హరతి సిఞ్చతి వాచి సత్యం
మానోన్నతిం దిశతి పాప మపాకరోతి।
చేతః ప్రసాదయతి దిక్షు తనోతి కీర్తిం
సత్సఙ్గతిః కథయ కిం న కరోతి పుంసామ్॥ 20

టీ. ధియః = బుద్ధియొక్క, జాడ్యం=మందతను, హరతి—పోగొట్టుచున్నది. వాచి=వాక్కునందు, సత్యం=సూనృతభావమును, సిఞ్చతి=చల్లుచున్నది-కలిగించుచున్నదనుట. మాన ఉన్నతిం=గౌరవాతిశయమును - మిక్కిలిగణ్యతను, దిశతి=ఇచ్చుచున్నది. పాపం=పాపమును, అపాకరోతి = నాశముచేయుచున్నది - ధర్మోపదేశాదులచేత నని భావము. చేతః=మనస్సును, ప్రసాదయతి = నిర్మలముచేయుచున్నది-జ్ఞానోపదేశాదులచేత నని భావము. దిక్షు = దిక్కులయందు, కీర్తిం=యశస్సును తనోతి = విస్తరింపఁజేయుచున్నది. (కాఁబట్టి) సత్సఙ్గతిః = సజ్జనులతోడి

కూడిక, పుంసాం=పురుషులకు, కింశ్రేయః=ఏశ్రేయస్సును, నకరోతి=చేయదు. కథయ=చెప్పుము-అని యిచట వేఱొకని సంబోధించుట తెలియదగును. సమస్తములైన శ్రేయస్సులను జేయునని యర్థము. కాఁబట్టి వారితోడనే సహవాసము చేయవలయును గాని దుర్జనులతోఁ గాదని తాత్పర్యము. ఇచటఁ గ్రియలు పెక్కు సముచ్చితములై యుండుటచే సముచ్చయాలంకారము.

తే. సత్యసూక్తి ఘటించు ధీజడిమ మాన్చు
గౌరవ మొసంగు జనులకుఁ గలుష మడఁచు
గీర్తిఁ బ్రకటించుఁ జిత్తవిస్ఫూర్తిఁ జేయు
సాధుసంగంబు సకలార్థసాధనంబు. 20

తా. సజ్జనులతోడిసహవాసము బుద్ధిమాంద్యమును బోఁగొట్టుచున్నది, సత్యభాషణమును గలిగించుచున్నది. మంచిగౌరవమునిచ్చుచున్నది, ధర్మోపదేశాదులచేఁ బాపములను బోఁగొట్టుచున్నది, జ్ఞానోపదేశాదులచే మనస్సును నిర్మలము చేయుచున్నది, కీర్తిని నలుగడల వ్యాపింపఁజేయుచున్నది. మనుష్యుల కది చేయని మేలొక్కటియు లేదు.

అవ. పండితు లసాధారణమైనమహిమ గలవా రగుటచే వారు లోకమునం దెల్లవారికి నుత్కృష్టులైనవారని చెప్పుచున్నాఁడు.

శ్లో॥ జయన్తి తే సుకృతినో రససిద్ధాః కవీశ్వరాః ।
నాస్తి తేషాం యశఃకాయే జరామరణజం భయమ్॥ 21

టీ. సుకృతినః=ధన్యులును రససిద్ధాః=సిద్ధించిన శృంగారాది నవరసములు గలవారును-సిద్ధించిన పాదరసఘుటిక గలవారును అని యర్థాంతరము, తే=ప్రసిద్ధులును-లేక ముందు వర్ణింపఁబడినవారును (అగు), కవి ఈశ్వరాః = కవిశ్రేష్ఠులు-లేక పండితోత్తములు, జయన్తి = సర్వోత్కృష్టులై వర్తించుచున్నారు (ఇప్పటికిని అని శేషము.) వేఱొకయర్థమెట్లనఁగా 'రసోవైసః' అను శ్రుతివలనను 'శృఙ్గారాదౌ విషే వీర్యే పారదే బ్రహ్మవర్చసి। శేతస్యాస్వాదనే హేమ్ని నిర్యాసేఽమృతశబ్దయోః' అనునభిధానమువలనను రస మనఁగా బ్రహ్మమని యర్థము. కాఁబట్టి రససిద్ధాః= సిద్ధించిన రసము (బ్రహ్మము) గలవారును, (అట్టి) బ్రహ్మసాక్షాత్కారము గలవారనుట. కవు లనఁగా క్రాన్తదర్శులు-దివ్యదృష్టి గలవారు, వారికి, ఈశ్వరాః = నాథులు-కాలత్రయాభిజ్ఞులు-బ్రహ్మవిద్యావిశారదులనుట, ఇట్టివారు, జయన్తి=సర్వోత్కృష్టులై వర్తించుచున్నారని యర్థము. సర్వోత్కృష్టులై వర్తించుట కేమి హేతు వనఁగా, తేషాం = ఆకవీశ్వరులయొక్క యశఃకాయే=కీర్తి (రూపమైన) శరీరమునందు, జరామరణజం=జరామరణములవలనఁ బుట్టినట్టి, భయం=దిగులు, నఅస్తి=లేదు. రససిద్ధులైనవారికి పంచభూతమయమగు శరీరమునకే జరామరణభయము లేకుండఁగా

ఇఁక కల్పాంతస్థాయి యగువారి కీర్తిమయశరీరమున కాభయము కలుగదని చెప్పవలెనా యని భావము. పాదరసఘుటికాసిద్ధి గలవారికిఁగాని బ్రహ్మసాక్షాత్కారము గలవారికిఁగాని జరామరణభయము లేదనుట ప్రసిద్ధము. ఇచట కవీశ్వరుల 'రససిద్ధాః' అనువిశేషణమునకు న్యాయముగా శృంగారాది నవరససిద్ధి గలవారనియే యర్థమైనను, ఆవిశేషణమునకుఁగల క్లిష్టశక్తిచే పాదరససిద్ధిగలవారనియు, బ్రహ్మసాక్షాత్కారముగలవారనియు నర్థమును గలుగఁజేసి యట్టివా రగుటచే వారికి జరామరణభయము లేదనుటకు సమర్థించినాఁడని సారస్యము గ్రహింపవలయును. ఇచట రససిద్ధపదార్థము విశేషణగతిచే భయాభావపదార్థమునకు హేతు వగుటం జేసి కావ్యలింగ మలంకారము.

క. సుకృతాత్ములురససిద్ధులు, సుకవీంద్రులువిజయనిధులు కసుమ్ముతదీయా
ధికకీర్తిశరీరంబులు, ప్రకటజరామరణజన్మకృభయరహితంబుల్. 21

తా. ధన్యాత్ములును రససిద్ధి గలవారు నగు కవీశ్వరులు తమ కీర్తిశరీరములకు జరామరణభయము లేమిచే నిప్పటికిని సర్వోత్కృష్టులై వర్తించుచున్నారు.

ఇది నీతిశతకమునందు విద్వత్పద్ధతివర్ణన మన్నది ద్వితీయదశకము.

నీతిశతకము – మానశౌర్యపద్ధతి.

అవ. విద్వాంసులకుఁగూడ మానశౌర్యము లావశ్యకము లగుటవలన విద్వత్పద్ధతిని నిరూపించినపిదప మానశౌర్యపద్ధతిని నిరూపించుచున్నాఁడు.

శ్లో. క్షుత్క్షామోఽపి జరాకృశోఽపి శిథిలప్రాయోఽపి కష్టాం దశా
మాపన్నోఽపి విపన్నదీధితిరపి ప్రాణేషు నశ్యత్స్వపి।
మత్తేభేన్ద్రవిభిన్నకుమ్భపిశితగ్రాసైకబద్ధస్పృహః
కిం జీర్ణం తృణ మత్తి మానమహతా మగ్రేసరః కేసరీ॥ 22

టీ. మత్తే... స్పృహః - మత్త ఇభ ఇన్ద్ర=మదించిన గజశ్రేష్ఠముయొక్క విభిన్న=చీల్చఁబడిన, కుంభ = కుంభస్థలమందలి, పిశిత = మెదటిమాంసమును గ్రాస=మ్రింగుటయందు, ఏక = ముఖ్యముగా, బద్ధ = కట్టఁబడిన - నెలకొల్ప బడిన దృఢముగానుంపఁబడినయనుట-స్పృహః=వాంఛగలదియు-సింహము ఏనుఁ మెదటిని మాత్రమే ముఖ్యముగాఁ గోరునేగానితక్కినదానిని గోరదనుట-ఇదిశౌర్యా శయమును జెప్పెడుమాట, మానమహతాం=మానముచేగొప్పయగువారిలోపల -మిక్కి మానముగలవారిలోపల, అగ్రేసరః=మొదటిదైనదియు (అగు), కేసరి = సింహమ

(ఇదికర్త), క్షుత్=ఆఁకలిచేత, క్షామః అపి=క్షీణించినది అయినప్పటికిని, జరా=ముసలితనముచేత, కృశః అపి=చిక్కినదైనప్పటికిని, శిథిలప్రాయః అపి=ఇంచుమించుగా అంగసంధులు వదలినదైనప్పటికిని - అవయవములబిగి సడలుటచే బలహీనమైనదైనప్పటికి ననుట, కష్టాం=మిగుల కష్టమైన, దశాం=అవస్థను, ఆపన్నః అపి=పొందినదైనప్పటికిని, (కాఁబట్టియే) విపన్న=నష్టమైన - చెడిన, దీధితిః అపి=కాంతిగలదైనప్పటికిని, ప్రాణేషు=(అయిదు) ప్రాణములు. నశ్యత్సు (సత్సు) అపి = నశించుచున్నప్పటికిని - వెడలిపోవుచున్నప్పటికిని - ప్రాణసంకటము కలిగినప్పటికి ననుట, జీర్ణం తృణం=ఎండిన గడ్డిపరకను, అత్తి కిం=తినుచున్నదా యేమి-తినదని భావము. ఇది మానాతిశయమును జెప్పెడుమాట. నీచజంతు లిట్లు కావని భావము. ఇట అపిశబ్దము ఒక్కొక్క విశేషణముతోడను గూడియుండుటవలన, ఆయొక్కొక విశేషణమే నీచవృత్తియందు ప్రవర్తింపఁజేయుటకుఁ జాలినదని తెలుపుచున్నది. అట్టివిశేషము లన్నియుఁ గలిగినప్పటికిని ఏనుఁగుమెదటినే తినునట్టి ప్రతిజ్ఞగలసింహము నీచవస్తువులకుఁ బ్రవర్తింపదు అని దాని మానశౌర్యములుచెప్పఁబడుట తెలియఁదగును. 'ప్రాణానపి పరిత్యజ్య మానమేవాభిరక్షయేత్ । ప్రాణాస్తురజ్జచపలా మాన మాచన్ద్రతారకమ్,' అను వచనముప్రకారమున యశస్సును గోరువాఁడు మానశౌర్యసంపన్నుఁడై యుండవలయు నని భావము. ఈప్రకరణమునఁ గొన్నియెడల మానమును గొన్నియెడల శౌర్యమును గొన్నియెడల రెండును బ్రధానముగాఁజెప్పఁబడియుండుట తెలియఁదగును. కులక్రమముగా వచ్చిన యుత్తమశీలమును గాపాడుకొనుటయే మాన మనియుఁ సాహాయ్యమును గోరక శత్రువులను సంహరించునట్టిసామర్థ్యమే శౌర్య మనియు వివేచించుకొనఁ దగును. ఇందు అలంకార మప్రస్తుతప్రశంస.

ఉ. గ్రాసములేక స్రుక్కిన జరాకృశమైన విశీర్ణమైన సా
యాసమునైన నష్టరుచియైనను బ్రాణభయార్తమైన సం
త్రాసమదేభకుంభపిశితగ్రహలాలసశీలసాగ్రహా
గ్రేసరభాసమాన మగు కేసరి జీర్ణతృణంబు మేయునే. 22

తా. మదగజము మెదటిని మాత్రమే తినఁగోరునదియు మిక్కిలిమానముగలదియు నైనసింహము, తా నాఁకటిచే నెంత క్షీణించినప్పటికిని, ముసలితనముచే నెంత కృశించినను, తనయవయవములసంధులు బిగిసడలుటచే మిక్కిలి బలహీనమైనను, మిక్కిలికష్టదశను బొందినను, ఆకారణముచే శోభ మిక్కిలిచెడినదైనను, వేయేల, దాని ప్రాణములే పోవుచుండినను, ఎండిపోయిన గడ్డిపరకలను దినదు. ఇట్లే మానశౌర్యసంపన్నుఁడైనవాఁ డెట్టికష్టములు వచ్చినను నీచకార్యములు చేయఁబూనఁడు.

అవ. క్షుద్రజంతువునకో యట్టిగొప్పగుణములు లేవు అని చెప్పిన యర్థమునే వేఱురీతిని జెప్పుచున్నాఁడు.

శ్లో॥ స్వల్పస్నాయువసావసేకమలినం నిర్మాంసమప్యస్థి గోః
శ్వా లబ్ధ్వా పరితోష మేతి నచ త త్తస్య క్షుధా శాన్తయే।
సింహో జమ్బుక మఙ్క మాగతమపి త్యక్త్వా నిహన్తి ద్విపం
సర్వః కృచ్ఛ్రగతోఽపి వాఞ్ఛతి జన స్సత్త్వానురూపం ఫలమ్॥ 23

టీ. శ్వా=కుక్క, స్వల్ప...మలినం-స్వల్ప=కొంచెమైన, స్నాయు=సన్నపు నరములయొక్కయు, వసా=మేదస్సు (ఎముకలలోని మెదటి)యొక్కయు-లేక, మేలైన మాంసపుఁగ్రొవ్వుయొక్కయు, అవసేక=కూడికొనుటచేత, మలినం = మలదూషితము ఐనప్పటికిని, నిర్మాంసం అపి=మాంసముకొంచెమైనను లేనిదైనప్పటికిని, గోః=పశువు యొక్క, అస్థి=ఎముకను, లబ్ధ్వా=పొంది, పరితోషం=సంతోషమును, ఏతి=పొందు చున్నది; తచ్చ=అదియో-ఆయెముకయన్ననో, తస్య=దాని-ఆకుక్కయొక్క, క్షుధా= ఆఁకలియొక్క, శాన్తయే=నివర్తించుటకు, న=(చాలినది) కాదు. అనీచజంతువునకని భావము. సింహః=సింహమో, అఙ్కం=తనసమీపమునుగూర్చి, ఆగతం అపి=వచ్చిన దైనప్పటికిని=దగ్గఱ మెలఁగుచున్న దైనప్పటికిననుట, జంబుకం=నక్కను, త్యక్త్వా= విడిచి-పాటింపక-లేక; లక్ష్యపెట్టక యనుట, ద్విపం=ఏనుఁగునే, (అది దూరమునం దున్నప్పటికిని అని భావము) నిహన్తి=చంపుచున్నది. కృచ్ఛ్రగతః అపి = మిక్కిలి సంకటమును బొందినప్పటికిని-సర్వః జనః=సమస్తమైనజనము, సత్వఅనురూపం=తమ శక్తికిఁ దగినట్టి, ఫలం=లాభమును, వాఞ్ఛతి=కోరుచున్నది. దుర్బలుఁడు గొప్పఫల ములు గోరఁడు, ప్రబలుఁడు అల్పలాభమును, గోరఁడు; కాఁబట్టి యీసింహశునక దృష్టాంతముచేత ఆయుష్మంతుఁ డగునాఁడు మిక్కిలియల్పము కానట్టియు మిక్కిలి గొప్పది కానట్టియు వస్తువులను బరిగ్రహించువాఁడు కావలయు నని భావము.

ఉ. స్నాయువసావసేకమలినమ్మగు నెమ్ముగ్రహించి జాగిలం
బాయతమోద మందుఁ జనదాఁకలి దానికిఁ జెంత నున్న గో
మాయువు దానిఁ జూచి పరిశమూర్పక సింగము దంతిఁ గూల్చు నే
చాయల నెల్లవారు నిజ సత్త్వ సమానఫలార్థులే కదా! 23

తా. కొంచెము సన్ననరమును గ్రొవ్వును కలదై కంపుకొట్టుచు మాంసమే లేని యొకపశువునెముక కుక్కకు దొరికనేని, అది యెంతో సంతోషించుచున్నదిగానియట్టి యెముకచే దానియాఁకలిమాత్రము తీఱదు. సింహమో తనకుదగ్గఱ నే నక్కయుండి నను దానిని లక్ష్యపెట్టక వదలి దూరమందుండిన ఏనుఁగు నే పోయి చంపును. కాఁబట్టి

యొకొక్కరును దమ కెట్టికష్టము వచ్చినను దమశక్తికిఁ దగినంత లాభమునే కోరుదురు గాని యెక్కువగోరరు.

అవ. నీచజంతువు చేయుచేష్టలను జెప్పుచున్నాఁడు.

శ్లో॥ లాఙ్గూలచాలన మధ శ్చరణావఘాతం
భూమౌ నిపత్య వదనోదరదర్శనఞ్చ।
శ్వా పిణ్డదస్య కురుతే గజపుఙ్గవస్తు
ధీరం విలోకయతి చాటుశతైశ్చ భుఙ్క్తే॥ 24

టి. శ్వా=కుక్క,పిణ్డదస్య=పిండము పెట్టువానియొక్క (ముందట అని శేషము) లాఙ్గూలచాలనం=తోఁకయాడించుటయును, అధః=క్రింద-భూమియందనుట, చరణ అవఘాతం=కాలితోఁ గొట్టుటను, భూమౌ=భూమియందు, నిపత్య=(తానే) పడి, వదన ఉదర దర్శనంచ=నోటిని కడుపును జూపుటయును, కురుతే=చేయుచున్నది. గజపుఙ్గవస్తు=గజశ్రేష్ఠమున్ననో, ధీరం...గంభీరముగా విలోకయతి=చూచుచున్నది. ఆహారము పెట్టువానియెదుట నని భావము. చాటుశతైః=అనేకప్రియవచనములచేత-పెక్కుబుజ్జగింపువాక్యములచేత. భుఙ్క్తే=(బెల్లము బియ్యము మొదలైనవానిని) తినుచున్నది. నీచులకును అనీచులకును ఈరెండే దృష్టాంతములని భావము.

ఉ. వాలము ద్రిప్పి నేలఁబడి కవక్త్రము గుక్షియుఁ జూపుఁ గ్రిందటం
గాలిడు ద్రవ్వుఁ బిండదుని కక్కట్టెనుటన్ శునకంబు భద్రదమిం
డాలము శాలితండులగుడంబులు చాటువచశ్శతంబుచే
నోలి భుజించు ధైర్యగుణయుక్తిగఁజూచు మహోన్నతస్థితిన్. 24

తా. కుక్క యాఁకలియెత్తినపుడు తనకుఁబిండము పెట్టువారియెదుటఁ దోఁక నాడించుట కాళ్ళతో నేలనుగొట్టుట తానేక్రిందపడినోటిని బొట్టను. జూపుట మొదలగు నీచచేష్టలను చేయుచున్నది. శ్రేష్ఠమగు గజమో యట్లుగాక యతిగంభీరముగాఁ జూడ్కులు నిగుడ్చుచు నాహారము పెట్టువాఁడు పెక్కుమంచిమాటలతోఁ దన్ను బుజ్జగించుచుండఁగా బెల్లము బియ్యము మొదలైనవానిని దినును.

అవ. మానశౌర్యములుఁ గలవాఁడై వంశము నభివృద్ధికిఁ దెచ్చునట్టివానికే జన్మమెత్తుట యొకలాభ మగును. వానికే జన్మము సార్థకము. తక్కినవానికిఁగా దని చెప్పుచున్నాఁడు.

శ్లో॥ పరివర్తిని సంసారే మృతః కోవా న జాయతే।
సజాతో యేన జాతేన యాతి వంశ స్సముఞ్నతిమ్॥ 25

టీ. పరివర్తిని=(పుణ్యాపాపవశమున మరలమరలఁ బుట్టి) చుట్టి వచ్చుచున్న, సంసారే=జరామరణరూపమగు సంసారచక్రమునందు, కోవా=ఎవ్వఁడు, మృతః= మరణించినవాఁడు, నజాయతే=కాఁడు-పుట్టినవాఁడును గాఁడని శేషము గ్రహింపవలయును. లేక, కోవానమృతః కోవానజాయతే=చావనివాఁ డెవఁడు పుట్టనివాఁ డెవఁడు అనియు నన్వయమును అర్థమును చేయవచ్చును. అందఱును బుట్టుకయును జావును గలవారే యగుదురనుట. *యేనజాతేన=పుట్టినయెవనిచేత-ఏపురుషుఁడుపుట్టుట చేత. వంశః=కులము, సమున్నతిం=మిక్కిలి గొప్పతనమును, యాతి=పొందుచున్నదో. సః=వాఁడు,జాతః=పుట్టినవాడు-జన్మించుటవలని లాభమును బొందినవాఁడు-ఎవఁడు వంశోద్ధారకుఁడో వాఁడే జన్మమెత్తినవాఁడు. మానశౌర్యములుగలవాఁడే యిట్టివాఁడగును గాని తక్కినవాఁడు కాఁడు. కాఁబట్టి మేకమెడచన్నులవలెఁబుట్టిమళకము వలెనశించునట్టి తక్కినవారివలనఁ బ్రయోజన మేమి యని భావము.

గీ. ప్రాణిలోకంబు సంసారపతిత మగుట
వసుధపై గిట్టిపుట్టనివాడు గలఁడె
వానిజన్మంబు సఫలమోవ్వానివలన
వంశ మధికోన్నతి వహించునవ్వెకెక్కు. 25

తా. పుణ్యాపాపవశమున జరామరణరూపముగాఁ దిరిగి తిరిగి వచ్చుచున్న సంసారచక్రమునందుఁ దగుల్కొని పుట్టనివాఁడెవఁడు ? చావనివాఁ డెవఁడు ? అందఱికిని బుట్టుకయును జావును గలవు. ఊరక పుట్టినంతమాత్రమున నొకఁడు పుట్టినట్టివాఁడు కానేరఁడు. ఎవఁడు పుట్టి తనవంశము మిక్కిలియున్నతికిఁ దెచ్చునో యట్టివాఁడే పుట్టినట్టివాఁడు. వానిపుట్టుకయే పుట్టుక.

అవ. ఇట్టిపురుషునికిఁ గలవృత్తిని పూగుత్తితోఁ బోల్చి చెప్పుచున్నాఁడు.

శ్లో॥ కుసుమ స్తబకస్యేవ ద్వయీవృత్తిర్మనస్వినః!
మూర్ధ్ని వా సర్వలోకస్య శీర్యతే వనఏవ వా॥ 26

టీ. కుసుమ స్తబకస్యేవ (ఇది శబ్దముతోడి సమాసము గనుక ఏకపదమని తెలియఁదగును.)=పూగుత్తివలె, మనస్వినః=ధీరునికి-మానశౌర్యములచే నొప్పు పురుషునికి, వృత్తిః=వ్యాపారము,ద్వయీ= రెండువిధములైనది. 'ద్వేగతీహి' పాఠమున రెండే గతులనియర్థము. మూఁడవదిలేదనుట. (ఆవృత్తులు రెండు నెవ్వియనఁగా)సర్వలోకస్య=

---

* 'జాతస్య హి ధ్రువో మృత్యుర్ధ్రువం జన్మ మృతస్యచ' అనుభగవద్గీతావచన మిట ప్రమాణము.

సమస్తజనులయొక్క, మూర్ధ్ని=శిరస్సునందు (అని పుష్పస్తబకపరమైన యర్థము, ఉన్నతిస్థానమందు (అని పురుషపరమైన యర్థము) క్షీణించుననిశేషము, వా = లేక, వనఏవ=అరణ్యమునందే, శీర్యతే=జీర్ణించుచున్నాఁడు. శౌర్యమువలన నున్నతస్థానమును బొందుట, అది దొరకనియెడల మానమువలన నరణ్యమందే జీర్ణించుట యని వృత్తివిధములు రెంటిని వివేచించుకొనఁదగును. ఇట్టివృత్తియే పురుషులకు శ్రేయస్కరమని భావము. అలంకారము ఉపమ.

గీ. కుసుమగుచ్ఛంబునకుఁ బోలె * బొసఁగు శౌర్య
మానవంతున కివి రెండు * మహితగతులు
సకలజనమస్తకప్రదేశముల నైన
వనమునం దైన జీర్ణభావంబు గనుట. 26

తా. మానశౌర్యములు గలధీరునికిఁ బూవుగుత్తికింబోలెవృత్తి రెండువిధములు, ఎట్లన, వాఁడు దానివలె సమస్తజనులచేత శిరసావహింపఁబడి కాలక్రమమున క్షీణించుచున్నాఁడు. లేదా, యడవియందే జీర్ణించుచున్నాఁడు.

అవ. ముందు చెప్పఁబడిన మానశౌర్యము లనునట్టిరెండుగుణములు గలవాఁడే యుత్కృష్టుఁ డని మరలఁ జెప్పుచున్నాఁడు.

శ్లో॥ సన్త్యన్యేఽపి బృహస్పతిప్రభృతయః సమ్భావితాః పఞ్చషా
స్తాన్ప్రత్యేష విశేషవిక్రమరుచీ రాహుర్న వైరాయతే।
ద్వావేవ గ్రసతే దివాకరనిశాప్రాణేశ్వరౌ భాస్వరౌ
భ్రాతః పర్వణి పశ్య దానవపతి శ్శీర్షావశేషాకృతిః॥ 27

టీ. అన్యే=మీఁదఁజెప్పఁబడు సూర్యచంద్రులు కాక) యితరులైన, బృహస్పతిప్రభృతయః=బృహస్పతి మొదలైనవారు (ప్రభృతిశబ్దముచే బుధుఁడు శుక్రుఁడు మొదలగువారును గ్రహింపఁబడుచున్నారు), పంచషాః (పంచషడ్వా)=అయిదుగురు-లేక, ఆఱుగురు, సంభావితాః=(పట్టుకొనుటకు దగ్గఱనే) కలవారై - లేక-గొప్పగా నెన్నఁబడినవారై, సన్తి=ఉన్నారు, తాన్ ప్రతి=వారినిగూర్చి - ఆబృహస్పతి మొదలగువారిని లక్ష్యపెట్టియనుట, విశేష...రుచిః విశేష = విశిష్టులైనవారియందు - గొప్పతేజస్సుగలవారియెడల ననుట, విక్రమ = పరాక్రమము చూపుటయందు, రుచిః = ప్రీతిగలవాఁడైన - మిక్కిలి తేజోవంతులతోడనే కలహించుట కాసక్తిగలవాఁడైయనుట, ఏష రాహుః = (గ్రహణమునకు కర్తయగుటచేఁ బ్రసిద్ధుఁడైన) ఈ రాహువు, న వైరాయతే=వైరముపెట్టుకొనఁడు - లక్ష్యపెట్టమిచే వారిని మ్రింగఁబోఁడఁడనిభావము. (అయితే), భాస్వరౌ = తేజస్సుగలవారైన, దివాకరనిశాప్రాణేశ్వరౌ = సూర్యచంద్రులను ద్వావేవ=ఇద్దఱిని మాత్రమే, శీర్షా...కృతిః=

శీర్ష=తలమాత్రమే, అవశేష=మిగతగాఁగల, ఆకృతిః = ఆకారము (అనఁగా దేహము) గలవాఁడైన, దానవపతిః =రాక్షసశ్రేష్ఠుఁడు-రాహువు, పర్వణి=పర్వము నందు-పూర్ణిమామావాస్యలందు. గ్రసతే=మ్రింగుచున్నాఁడు. హే భ్రాతః=ఓయన్న దమ్ముఁడా-ఇది యాదరముచేత మఱియొక్కనిఁ బిలిచి చెప్పుట, పశ్య=చూడుము. ఇచట శీర్షావశేషాకృతిః అను విశేషణముచేత శరీరమెల్లను లేక తలమాత్రమే మిగిలి యున్నప్పుడు రాహు విట్టికృత్యముచేయగా నిఁక నంగములెల్లఁ బూర్ణముగా నుండిన యెడల నేమిసేయునో తెలియరాదనుభావము స్ఫురించుచున్నది. ఇట్లే మాన శౌర్యములుగలవాఁడు తనయంగ వైకల్యమును బాటింపక గొప్పకార్యమునే చేయుఁబూను నని తాత్పర్యము.

మ. గురుముఖ్యుల్ గల రేవురార్వురు శుభాంగుల్ ఖేచరుల్ వారితో
వరవిక్రాంతివిహారి రాహు వెపుడున్ వైరంబు సేయండు భా
స్వరులన్ భాస్కరయామినీచరులనే బాధించుచున్నాఁడు ద
త్పరతన్ మస్తకశేషమూర్తియగు నా దైత్యుండు గర్వంబునన్.

తా. సూర్యచంద్రులేకాక బృహస్పతి మొదలైన గొప్పవారైదాఱుగురు కూడ నుండినను, రాహువు మిక్కిలి తేజోవంతులైనవారియెడలనే పరాక్రమము చూప గోరువాఁడుగావున నా యైదాఱుగురిని అత్యుపెట్టకయు వారియెడ వైరము చూప కయు సూర్యచంద్రులు మిక్కిలితేజోవంతులుగావున వారిద్దఱితోనే విరోధించి తాను *దేహమేమియులేక తలయొక్కటిమాత్రమే మిగిలియున్నవాఁడైనను, అట్టి యిరువు రిని పర్వములందు గబళించుచున్నాఁడు.

అవ. మహాత్ముల మహత్త్వమును జెప్పుచున్నాఁడు.

శ్లో॥ వహతి భువనశ్రేణిం శేషః ఫణాఫలకస్థితాం
కమఠపతినా మధ్యేపృష్ఠం సదా సచ ధార్యతే।
తమపి కురుతే క్రోడాధీనం పయోధి రనాదరా
దహహ మహతాం నిస్సీమాన శ్చరిత్రవిభూతయః॥ 28

టీ. శేషః=ఆదిశేషుఁడు, ఫణాఫలక స్థితాం=పలకలవంటి (వేలకొలఁది) పడగలమీఁద ఉన్నదానినిగా, భువనశ్రేణిం =(పాతాళము మొదలుగాఁగల పదునా

* దేవతలును రాక్షసులును గూడి సముద్రమును జిలికినప్పుడు పుట్టిన యమృత మును విష్ణువు దేవతలకుమాత్రము పంచిపెట్టుచుండఁగా రాక్షసుఁడగు రాహువుదేవతా వేషమున వారినడుమఁగూర్చుండి యమృతముద్రాగుటంజూచి విష్ణువు తన చక్రముచే వానిశిరస్సును ఖండింపఁగా నాశిరస్సుమాత్రము ప్రాణముతో నిలిచియుండె నని పురాణకథ.

లుగు) లోకముల పంక్తిని, వహతి = ధరించుచున్నాఁడు, సచ = ఆశేషుఁడును కమఠపతినా=ఆదికూర్మముచే, మధ్యేపృష్ఠం (పృష్ఠస్య) మధ్యే)=వీఁపునడుమ - వీఁపుఁజిప్పమీదననుట, సదా = ఎప్పుడును. ధార్యతే=ధరింపఁబడుచున్నాఁడు. తం అపి = ఆయాదికూర్మమునుగూడ, పయోధిః = (ప్రళయ) సముద్రము, అనాదరాత్ = పాటింపక-అనాయాసముగాననుట, క్రోడ అధీనం=పందికి (అనగా ఆదివరాహమునకు) లోనైనదానినిగా, కురుతే=చేయుచున్నది. ప్రళయకాలమునందుఁ బాతాళగతమైన భూమండలమును విష్ణు వాదివరాహమై యవతరించి తనకోఱపంటితోఁ బైకిలేవనెత్తెననుట యిచటఁ దెలియనగును. (కాఁబట్టి); మహతాం=(మానశౌర్యములచేనొప్పు) మహానుభావులయొక్క, చరిత్రవిభూతయః = మహత్త్వవైభవములు-ప్రభావసంపదలు, నిస్సీమానః మేరలేనివి - అవాఙ్మానసగోచరము లనుట, అహహ=ఏమియాశ్చర్యము. ఇచట ముందుముందు చెప్పఁబడినవి వెనుకవెనుక, జెప్పఁబడినవానికి నుత్కర్షమును గలిగించుటచే మాలాదీపక మలంకారము.

మ. భువనశ్రేణి వహించు శేషుఁడు ఫణాభోగంబుపై సంతతం
బవలీలన్ ధరియించుఁ బృష్ఠమునఁ గూర్మాధీశ్వరుం డాతనిన్
ధవళక్రోడ వశాత్ముఁ జేయు నతనిన్ వారాశి యుగ్రాంతిచే
నవురా ! ధీరచరిత్రసంపద లసంఖ్యాతప్రభావోన్నతుల్. 28

తా. ఆదిశేషుఁ డొకటిపై నొకటి వరుసగా నుండు పదునాలుగులోకములను పలకలవలెనుండు తనపడగలచే ధరించుచున్నాఁడు. అట్టిశేషునిఁదనవీఁపుమీఁద నాదికూర్మమెప్పుడును వహించుచున్నది. ప్రళయకాలసముద్రజలములచే భూమండలముతోఁగూడఁ బాతాళ మంటినయాకూర్మమును ఆదివరాహము ధరించుచున్నది. కాఁబట్టి మానశౌర్యసంపన్ను లగుమహాత్ములయొక్క ప్రభావములు మిక్కిలి యాశ్చర్యకరములుగా నున్నవి.

అవ. మానశౌర్యములు గలవారికే యిట్టిమహత్త్వము గాని యవిలేనివారికిఁ గా దని మైనాకుని దృష్టాంతముగాఁ జెప్పుచున్నాఁడు.

శ్లో॥ వరం ప్రాణోచ్ఛేద స్సమదమఘవన్ముక్తకులిశ
ప్రహారై రుద్గచ్ఛద్బహులదహనోద్గారగురుభిః ।
తుషారాద్రేః సూనో రహహ పితరి క్లేశవివశే
న చాసౌ సమ్పాతః పయసి పయసాం పత్యు రుచితః॥ 29

టీ. తుషారాద్రేః = మంచుకొండయొక్క - హిమవంతునియొక్క. సూనోః=పుత్త్రుఁడగు మైనాకునికి, ఉద్గచ్ఛత్...గురుభిః - ఉద్గచ్ఛత్ = విజృంభించుచున్న-పైకి మిక్కిలిలేఁగుచున్న, బహుళ = అధికమైన, దహన=(రాతితో నొగసికొనుటవలనఁబుట్టిన) నిప్పు. ఉద్గార=క్రక్కుటవలన, గురుభిః = సహింపరాని

మైన-నిప్పుకలు మిక్కుటముగా రేఁగుటచే భరింప శక్యముకానిదైన యనుట, సమద...ప్రహారైః-సమద = గర్వముతోఁగూడిన, మఘవత్ = ఇంద్రునిచేత, ముక్త=ప్రయోగింపఁబడిన, కులిశ = వజ్రాయుధముయొక్క, ప్రహారైః = ప్రేటులచేత-ఇంద్రుఁడు కొండను వజ్రముతో ప్రేట్లువేయఁగా నది యాకొండఱాతితో నొరసికొనుటచేఁ బుట్టిన పెనునిప్పుమంటలతోఁ గూడి యా ప్రేట్లు మిక్కిలి సహింపగూడనివగుచున్న వనుట, ఇట్టి ప్రేటులచేత, ప్రాణ ఉచ్ఛేద=ప్రాణముఁ బాయుట - మరణము, వరం = కొంతమంచిది, ఏలనఁగా, అహహ=అకటకటా, పితరి=తండ్రియగు హిమవంతుఁడు, క్లేశవివశే(సతి-క్లేశ=వజ్రపుదెబ్బలచేఁ (బుట్టిన) దుఃఖముచే, వివశే సతి=విహ్వలించుచుండఁగా-అవయవముల స్వాధీనత తప్పియుండఁగా ననుట, పయసాం పత్యుః = (జలముల కధిపతియైన) సముద్రునియొక్క, పయసి=నీటియందు-అసౌ = ఈ-ఇప్పటికిని దెలియుచున్న యనుట, సమ్పాతః = పడుట-తనప్రాణరక్షణముకొఱకు మునిఁగి పడియుండుట, ఉచితః = తగినది, నభవతి=కాదు, వీనికి అని శేషము. మానశౌర్యములు గలపురుషుఁడు తనప్రాణములనుమాత్రముకాపాడుకొనఁగోరి యెచటనైన మఱుఁగుపడియుండుటయే మిక్కిలి యుపయుక్తకరము. ఇఁక తండ్రి దుఃఖవశుఁడై యుండఁగా నట్లుండెనేని ఏమనవచ్చును. కావున ప్రాణములు విడిచియైనను మానశౌర్యములనే మిక్కిలి నిలుపుకొనవలయును. లేనియెడల మిగుల నపవాదము కలుగునని భావము. ఇచట ఉద్గారశబ్దము గౌణమగుటచే గ్రామ్యము కాకసౌందర్యాతిశయమునే కలిగించుచున్నది. ఇందులకుఁ బ్రమాణము నిష్ఠ్యూతోద్గీర్ణవాన్తాదిగౌణవృత్తివ్యపాశ్రయః । అతిసున్దర మన్యత్ర గ్రామ్యకక్ష్యాం వ్యగాహతే' అని దండ్యాచార్యులు.

చ. సమధికభీషణజ్వలనకజాలవినిర్గమదుస్సహంబుచే
సమదసురేంద్రముక్తకులిశక్షతిచే నుచితంబు ప్రాణఘా
తము హిమవత్కుమారునకుఁ దండ్రి నిశాతశతారపాతఖే
దమున మునుంగు చున్నతఱిఁ దా జలరాశిఁ దొలంగ నర్హమే. 29

తా- హిమవంతునికొడు కగుమైనాకునికి, నింద్రుఁడు గర్వించి వజ్రాయుధముచే నిప్పులు రేఁగునట్లు కడుదుస్సహముగా, ప్రేయుప్రేటుల చేతఁజచ్చుటయేకొంత మంచిదికాని, యట్లు తనతండ్రి యగుహిమవంతుండు వజ్రప్రహారములచే దుఃఖపడి తబ్బిబ్బు నొందుచుండఁగాఁ దాను సముద్రజలములోదాఁగికొని తన్ను మాత్రము కాపాడుకొనుట తగదు.

అవ. మానవంతులు పరులుచేయు నవమానమును నోర్వజాలరని దృష్టాంతముతోఁ గూడఁ జెప్పుచున్నాఁడు.

శ్లో॥ యదచేతనోఽపి పాదైః స్పృష్టః ప్రజ్వలతి సవితు రినకాన్తః ।
తత్తేజస్వీ పురుషః పరకృతనికృతిం కథం సహతే॥ 30

టీ. యత్ = ఎందుచేత, అచేతనః అపి = చేతనములేనిదైనను - పాషాణమగుటచే జీవము లేనిదైనప్పటికి ననుట, ఇనకాన్తః = సూర్యకాంతమణి, సవితుః = సూర్యుని యొక్క, పాదైః = కిరణములచేత స్పృష్టః = తాఁకఁబడినదై, ప్రజ్వలతి = మిక్కిలి ప్రకాశించుచున్నదో-(ఇచట సూర్యకాంతమణిని మానముగలదానినిగా వర్ణించుటచే మణిపరముగాను మానిపరముగాను నర్థములు; నేయవలయును కాఁబట్టి సూర్యకాంతమణి సూర్యునియొక్క), పాదైః = కాళ్ళచేత, స్పృష్టః = కొట్టఁబడినదై, ప్రజ్వలతి = కోపముచే మండిపడుచున్నదో (అని యర్థాంతరము), తత్ = అందుచేత) తేజస్వీ = తేజముగల-మానశౌర్యములు గల యనుట, పురుషః = పురుషుఁడు-సచేతనుఁడు అని యిచట శేషము, పర...నికృతిం-పర = శత్రువులచేత, కృత = చేయఁబడిన, నికృతిం = అపకారమును కథం సహతే = ఎట్లు ఓర్చును? ఎట్లును ఓర్వఁ డనుట-మైనాఁడో యిట్టిమానవంతుఁడు గాఁ డని భావము.

గీ. అర్కకాంత మచేతనం బయ్యు సవితృ
పాదములు సోఁకినంతనే ప్రజ్వరిల్లుఁ
గాన నభిమానవంతుఁ డెం దయిన శత్రు
కృత తిరస్కార మెట్లు సహింప నేర్చు! 30

తా. సూర్యకాంతమణి సూర్యునిపాదములు తనకుఁ దగులఁగానే మిక్కిలి జ్వలించుచున్నది (మండిపడుచున్నది.) అచేతనమైన యామణియే పరులుచేయునపకారమును సహింపకుండఁగా సచేతనుఁడును మానశౌర్యసంపన్నుఁడు నైనపురుషుఁడెట్లు సహింపఁ గలఁడు?

అవ. పరాక్రమమునకు వయస్సు గారణముగాదని చెప్పి యీ పద్ధతిని ముగించుచున్నాఁడు.

శ్లో॥ సింహ శ్శిశురపి నిపతతి మదమలిన కపోలభిత్తిషు గజేషు ।
ప్రకృతి రియం సత్త్వవతాం నఖలు వయ స్తేజసాం హేతుః॥ 31

టీ. శిశుః అపి = శిశువైనప్పటికిని - పరాక్రమము చూపుటకు యోగ్యముకాని బాల్యావస్థయందున్నదైనప్పటికి ననుట, సింహః = సింగము-మద...భిత్తిషు - మదమలిన = మదజలములచే బురదయైన, కపోలభిత్తిషు = గోడలవంటిచెక్కిళ్ళుగల, గజేషు = ఏనుఁగులయందు-మదపుటేనుగులమీఁద ననుట, నిపతతి = (కుంభస్థలము చీల్చుటకొఱకు) పడుచున్నది. ఇయం = ఇది-బాల్యావస్థయందైనను ఇట్లు విక్రమము చూపుట,

సత్త్వవతాం=బలాఢ్యులకు, ప్రకృతి = స్వభావము. ఎట్లనఁగా వయః= వయస్సు, తేజసాం=ప్రతాపముగలవారికి, (తేజశ్శబ్దమునకు కేవలతేజస్సని యర్థము. దాని నిచట అభేదాధ్యవసాయముచే తేజస్సు గలవారికిఁ బ్రయోగించుట వారత్యంత తేజోవంతులని దెలుపుట కని తెలియనగును.) హేతుః = కారణము, న ఖలు = కాదుగదా. 'తేజసాంహి న వయః సమీక్ష్యతే' అను న్యాయ మిచట ననుసంధింపఁదగును.

క. విదళింప నుఱుకుసింగపుఁ
 గొదమయు మదమలినగండ కుంజరములపై
 నిది బలశాలికి నైజము
 గద తేజోనిధికి వయసు కారణ మగునే! 31

తా. సింహము పరాక్రమము చూప యోగ్యము కానట్టిశిశుత్వదశయందుండినను మదజలముచే జొంపిగొని గోడలవలె గట్టివై విశాలములై యున్న చెక్కిళ్ళచే నిక్కుచున్న యేనుఁగుల కుంభస్థలములను జీల్చుటకు వానిమీఁది కెగిరి పడుచున్నది. ఇట్లు బాల్యమైనప్పటికిని బరాక్రమము చూపుట బలవంతుల స్వభావముగానున్నది. ఏలనఁగా' తేజస్సునకు వయస్సు కారణము గాదు.

ఇది నీతిశతకమునందు మానశౌర్యపద్ధతివర్ణనమన్నది తృతీయదశకము.

నీతిశతకము - అర్థపద్ధతి.

అవ. మానశౌర్యముల నిరూపించినవెనుక వానికి మూల మర్థ మగుటచే నర్థపద్ధతిని నిరూపించుచున్నాఁడు. అందు మొదటఁ గేవల మర్థపరాయణులైన వారి మత ప్రకారమున నర్థమును జెప్పుచున్నాఁడు.

శ్లో॥ జాతి ర్యాతు రసాతలం గుణగణ స్తత్రాప్యధో గచ్ఛతాత్
 శీలం శైలతటా త్పత త్వభిజన స్సన్దహ్యతాం వహ్నినా।
 శౌర్యే వైరిణి వజ్ర మాశు నిపత త్వర్థోఽస్తు నః కేవలం
 యేనైకేన వినా గుణా స్తృణలవప్రాయా స్సమస్తా ఇమే॥ 32

టీ. జాతిః=బ్రాహ్మణత్వము మొదలైనజాతులు, రసాతలం=రసాతల మను లోకమునుగూర్చి, యాతు=పోవునుగాక-భ్రంశము నొందును గాక యనుట, గుణగణః= (ధైర్యము ఔదార్యము శౌర్యము మొదలైన) గుణములసమూహము, తత్రాపి = దానికంటెను - అరసాతలముకంటెను, అధః = క్రిందుగా - అనఁగా పాతాళలోకమును, గచ్ఛతాం = పొందునుగాక - జాతికంటె మఱింత భ్రంశము నొందుఁగాక

యనుట, శీలం=మంచిస్వభావము, శైలతటాత్=కొండచఱియనుండి, పతతు=పడునుగాక-పటాపంచలై పోవునుగాక యనుట, అభిజనః = వంశము, వహ్నినా = నిప్పుచేత, సందహ్యతాం=కాల్పఁబడునుగాక, వైరిణి=(మనస్సునుమిక్కిలి కలంచుటచే) శత్రువు (వంటిది) అయిన, శౌర్యే=శూరత్వమునందు - శూరత్వము తలమీఁద ననుట, ఆశు=శీఘ్రముగా వజ్రం=పిడుగు, నిపతతు=పడునుగాక - పిడుగుపడి యది ధ్వంసమునొందును గాక యనుట, నః = మాకు, కేవలం అర్థః = ద్రవ్యము మాత్రమే, అస్తు=కలుగును గాక - ఇదియే మాకు పరమార్థమని భావము. యేన ఏకేన వినా=ఏ యొకటి లేక, ఇమే=ఈపూర్వోక్తములైన, సమస్తాఃగుణాః=సమస్తమైన జాతికులశీలాభిమానాదిగుణములు, తృణలవప్రాయాః=గడ్డిపరకలతో సమానములో - వానివలె నిస్సారములైనవనుట కావున గుణహీను ద్రవ్యమే మూలము గనుక దానినే సంపాదింపవలయు నని భావము. 'ధన మార్జయ కాకుత్స్థ ధనమూలమిదం జగత్ ॥ అన్తరంనాభిజానామి నిర్ధనస్య మృతస్యచ॥' అను లక్ష్మణవాక్యమే ఇట సిద్ధాంతము. 'అర్థానా మార్జనే దుఃఖ మార్జితానాంచ రక్షణే॥ రక్షితానాం వ్యయే దుఃఖం ధి గర్థం దుఃఖభాజనమ్' అను మనుస్మృతి 'యశక్తులగువారిని గుఱించినదని తలంపఁదగును.

ఉ. జాతి దొలంగుఁగాత గుణ్యశక్తి రసాతలసీమకుం జనుం
గాత కులంబు బూడి యగుఁ గాత నగంబుననుండి శీలముం
బాతముఁ జెందుఁ గాత బహు భంగుల విత్తమె మాకు మేలు వి
ఖ్యాతగుణాళి యెల్లఁ దృణకల్పము లొక్క ధనంబు లేవడిన్. 32

తా. జాతి రసాతలమునకు జాఱిపోవును గాక! శౌర్య ధైర్యాదిగుణములు మఱింత భ్రంశమునొంది పాతాళమునకుఁ బోవుఁ గాక! శీలము పటాపంచలగును గాక! వంశము నిప్పుతగిలి భస్మమగును గాక మనస్సును గలంచునట్టి విరోధియగు శూరత్వము యొక్క తలయందుఁ బిడుగు బడును గాక. ఈగుణములెల్ల నశించినను మాకేమికొఱత లేదు. మేము కోరినదెల్ల ద్రవ్యమొకటియే. అదియే మాకు పరమార్థము. మేలిమిని గలిగించునట్టివిగా వాసికెక్కిన పూర్వోక్తగుణములెల్లఁ జెడుటకును సమ్మతించి ద్రవ్యమొక్కటినే కోరెదము. ఏలనఁగా నదియొకటి లేనియెడల నీగుణములన్నియు గడ్డిపరకవలె నిస్సారములే యగును.

అవ. గుణములు లేనియెడలఁ గేవలద్రవ్య మేమియును జేయఁ

*కాకుత్స్థా! ద్రవ్యము నార్జింపుము. ఈజగత్తు ద్రవ్యమూలము. ద్రవ్యము లేనివారికి జచ్చినవారికిని భేదమును నేను గనిపట్టఁజాలను.

1. ద్రవ్యము నార్జించునపుడు దుఃఖము కలుగుచున్నది. ఆర్జించినవానినిరక్షించునపుడును, అట్లురక్షించినవానిని వెచ్చించునపుడును దుఃఖము కలుగుచున్నది. ఇసీ! ద్రవ్యము దుఃఖమున కాస్పదము.

జాలదే యని శంక రాఁగా నా ద్రవ్యమే యుండెనేని నదియే సమస్త గుణములనుగూడఁ గలిగించుచున్నదని చెప్పుచున్నాఁడు.

శ్లో॥ యస్యాస్తి విత్తం స నరః కులీనః స పణ్డిత స్స శ్రుతవాన్ గుణజ్ఞః।
స ఏవ వక్తా స చ దర్శనీయః, సర్వే గుణాః కాఞ్చన మాశ్రయన్తి॥

టీ. యస్య=ఎవనికి, విత్తం=ద్రవ్యము, అస్తి=కలిగియున్నదో, సనరః=ఆపురుషుఁడు, కులీనః=గొప్పకులమునఁబుట్టినవాఁడు స (ఏవ)=వాఁడే పణ్డితః=విద్వాంసుఁడు, సః=వాఁడే, శ్రుతవాన్=శాస్త్రజ్ఞుఁడు-(లేక) శ్రుతమనఁగా వినుట గనుక ధర్మశాస్త్రాదులను వినుటయందు నేర్పరియైనవాఁ డనియు నర్థము. సఏవ=వాఁడే, గుణజ్ఞః=గుణములను గ్రహించువాఁడు. సఏవ = వాఁడే, వక్తా=వాగ్మి - లెస్సగా మాటలాడువాఁడు. సచ=వాఁడే, దర్శనీయః=చూడఁదగినవాఁడు. సుందరుఁడనుట కులీనత పాండిత్యము మొదలైన పూర్వోక్తగుణములు లేకుండినను ద్రవ్య మొకటి యుండెనా యాయన్నిగుణము లుండినట్లే యని భావము ఎట్లనఁగా, సర్వేగుణాః = పూర్వోక్తగుణములెల్ల, కాఞ్చనం=ద్రవ్యమును, ఆశ్రయన్తి=ఆశ్రయించుచున్నవి. కాఁబట్టి యది యుండినయెడల దానితోఁగూడ తక్కినగుణములును నుండునని గ్రాహ్యము. ఇచట ద్రవ్యమునకు నిట్టిగుణములసంబంధము లేకున్నను సంబంధమును జెప్పుటచే నతిశయోక్తి అలంకారము.

క. ఏరునకు విత్తముగల, దా నరుఁడు కులీనుఁడధికుఁ డార్యుఁడతండే
ధీనిధి ధన్యుఁడు నేర్పరి, నానాగుణగణము కాంచనంబున నిలుచున్.

తా. ఒకనికిఁ గులము, పాండిత్యము, శాస్త్రజ్ఞత, గుణగ్రాహిత్వము, వక్తృత్వము, సౌందర్యము మొదలైనగుణములు లేకుండినను విద్యయొకటి యుండెనావాఁడా గుణములన్నియుఁ గలవాఁడే యగుచున్నాఁడు. ఆగుణములులేక ద్రవ్య మొకటి మాత్ర ముండుటచేత నాగుణములన్నియు నెట్లుకలుగునని శంకింపవలదు. ఆ గుణము లన్నియు ద్రవ్యము నాశ్రయించియే యుండునవి గనుక నదియున్నచో దానితోఁ గూడ నాగుణములు నుండును.

అవ. ఇది మొదలుకొని రెండుశ్లోకములచే ద్రవ్యమునకు నాశము గలుగు విధమును జెప్పుచున్నాఁడు.

శ్లో॥ దౌర్మన్త్ర్యాన్నృపతి ర్వినశ్యతి యతి స్సఙ్గా త్సుతో లాలనా
ద్విప్రోఽనధ్యయనా త్కులం కుతనయా చ్ఛీలం ఖలోపాసనాత్ ।
హ్రీర్మద్యా దనవేక్షణా దపి కృషిః స్నేహః ప్రవాసాశ్రయా
న్మైత్రీ చాప్రణయాత్సమృద్ధి రనయాత్త్యాగాత్ప్రమాదాద్ధనమ్॥

టీ. నృపతిః=రాజు, దౌర్మన్త్ర్యాత్ - దుష్టమైనమంత్రము గలవానిమనుచే చెడ్డమంత్రము గలిగియుండుటచే 'నశించుట, (మంత్రమనఁగా సంధివిగ్రహాదు లెందలైన

షడ్గుణములను వివేచించి ప్రయోగించుట), వినశ్యతి = నశించుచున్నాఁడు. మంత్రము వికలమైనయెడల శత్రువులకు వీలుకలిగి వానిరాజ్యాదుల నపహరింతురని భావము లేక, దౌర్మంత్ర్యాత్ = దుష్టులైనమంత్రులఁ గలిగియుండుటచేత, చెడుచున్నాఁడనియుఁ జెప్పవచ్చును. అట్టిమంత్రులు దండింపఁ దగినవాని దండింపుమనుట మొదలైనపాపముల రాజున కుపదేశించుటచే వానికి సంపద మొదలైనవి తొలఁగిపోవుచున్న వని భావము, * 'సన్మన్త్రిణా వర్ధయతే నృపాణాం లక్ష్మీర్మహీధర్మయశస్సమూహః। దుర్మన్త్రిణాం నాశయతే తథైవలక్ష్మీర్మహీధర్మయశస్సమూహః॥'' అను వచన మిచట ననుసంధేయము. యతిః=యోగి, సఙ్గాత్ =సాంగత్యమువలన, నశ్యతి = చెడుచున్నాఁడు. సంగమునకు గామక్రోధాదులు మూలమగుటచే నవి పుట్టినయెడ వానియోగము నశించుచున్నదనుట. '† సఙ్గాత్సఞ్జాయతే కామః కామాత్క్రోధోఽభిజాయతే। క్రోధాద్భవతి సమ్మోహః సమ్మోహాత్స్మృతివిభ్రమః,' అను గీతావచన మిట బోధ్యము. సుతః = కొడుకు, లాలనాత్ = బుజ్జగించుటచేత, నశ్యతి = (గుణహీనుఁడై) చెడుచున్నాఁడు. ‡ 'లాలనా ద్బహవో దోషా స్తాడనా ద్బహవో గుణాః॥ తస్మాత్పుత్త్రంచ శిష్యంచ తాడయేన్నతు లాలయేత్॥ 'అనున్యాయ మిటఁ దెలియఁదగును, విప్రః=బ్రాహ్మణుఁడు, అనధ్యయనాత్=వేదశాస్త్రాదుల చదువక పోవుటచేత, నశ్యతి = నశించుచున్నాఁడు-నీచుఁడగుచున్నాఁడనుట. ¶ 'వేద వేదాఙ్గతత్త్వజ్ఞో విప్రః సర్వత్ర పూజ్యతే। అనధీతశ్రుతి ర్విప్రః సభామధ్యే నశోభతే,' అనుట నిట నెఱుంగవలయును. కులం = వంశము, కుతనయాత్ = దుష్టపుత్రునివలన నశ్యతి=చెడుచున్నది. § 'కోటరాన్తర్భవో వహ్ని స్తరుమేకం దహిష్యతి। కుపుత్త్రిస్తు కులేజాతః స్వకులంనాశయే త్వరమ్॥' అను న్యాయ మిచట ప్రమాణము. శీలం=మంచిస్వభావము, ఖల+ఉపాసనాత్ = దుర్జనులను సేవించుటవలన, నశ్యతి=

* రాజుల లక్ష్మియు, రాజ్యమును, ధర్మమును, కీర్తిసమూహమును మంచి మంత్రిచేత వర్ధిల్లుచున్నవి. అట్లే చెడ్డమంత్రిచే నశించుచున్నవి.

† సంగమమువలన కామమును, కామమువలన క్రోధమును, క్రోధమువలన సమ్మోహమును, సమ్మోహమువలన స్మృతి తప్పుటయుఁ గలుగుచున్నవి.

‡ లాలించుటవలన బహుదోషములును, గొట్టుటవలన బహుగుణములును కలుగుచున్నవి. కాఁబట్టి పుత్త్రుని శిష్యుని గొట్టవలయునే కాని లాలింపరాదు.

¶ వేదవేదాంగములతత్త్వముఁ దెలిసినబ్రాహ్మణుఁడు అంతటను బూజింపఁబడుచున్నాఁడు. వేదములఁ జదువనిబ్రాహ్మణుఁడు సభామధ్యమునఁ బ్రకాశింపఁడు.

§ చెట్టులో ఁటలలోఁ బుట్టిననిప్పు ఆచెట్టు నొక్కటినే దహించుచున్నది. కులమునందుఁ బుట్టినదుష్పుత్త్రుఁ డాకులము నెల్ల నాశనముసేయును.

(వారు మిక్కిలి యనర్థము కలిగించువా రగుటచే) చెడుచున్నదని భావము. * 'ఛాదయిత్వాఽత్మనో భావం చరన్తి శఠబుద్ధయః । ప్రహరన్తిచ రన్ధ్రేషు సోఽనర్థః సుమహాన్ భవేత్' అను వాక్యమిచట గ్రాహ్యము. హ్రీః = లజ్జ - రోఁతపుట్టించుపనులు సేయుటవలననుండి తొలఁగునట్టిగుణ మనుట, మద్యాత్ = కల్లు (త్రాగుట) వలన, నశ్యతి=చెడుచున్నది, † 'అయుక్తం బహుభాషన్తే యత్రకుత్రాపి శేరతే । నగ్నా విక్షిప్య గాత్రాణి తే బాలా ఇవ మద్యపాః॥' అనుట నిట భావ్యము, కృషిః=సస్యము అనవేక్షణాత్ = (నిత్యమును) చూచుకొనకపోవుటచేత, నశ్యతి = చెడుచున్నది. ‡ 'కృషించ పత్నీమనవేక్ష్యయః పుమా నన్యాని కార్యాణి సమాచరేచ్చ । తే త్యేవ మేవంచ సమాకులే ద్వే తథేతి బాధానిచయంచ యాతి' అనుట యూహ్యము. స్నేహః = ఆలుబిడ్డలయందుఁ బుట్టినమోహము, ప్రవాస ఆశ్రయాత్ = దేశాంతరసంచారమును అవలంబించుటవలన, నశ్యతి=చెడుచున్నది. ¶ 'సుతాఙ్గనాబన్ధుషు సోదరేషు నృపేషు భృత్యేషుచ జాతమోహః ప్రవాసమాత్రేణహినశ్యతేఽఖిలంచిరం ప్రవాసేన హరత్యశేషమ్' అనువచన మిచట నూహ్యము. మైత్రీ = మిత్రభావము, అప్రణయాత్=అనురాగములేమివలన, నశ్యతి=చెడుచున్నది. § 'మృద్ఘటఇవ సుఖభేద్యో దుస్సన్ధానశ్చ దుర్జనో భవతి । సుజనస్తు కనకఘటఇవదుర్భేద్య శ్చాశుసన్ధేయః' అనుట నిటఁ దెలియవలయును. సమృద్ధిః = సంపత్తి, అనయాత్ = నీతిలేమివలన నశ్యతి = చెడుచున్నది. 'రక్షాయాం స్వమతి క్షిపత్యధికరం శిక్షాగుణైర్లభ్యతే । విద్వేష్టిస్వజనం త్యజ త్యవనతిం మృద్నాతి మార్గస్థితాన్ । ధూతిం చ్ఛతియోజనా త్పరితిభయం దుర్వృత్తనాగచ్ఛతి । క్రూరాగ్రం వినయాంకుశం నసహతే భూపాలమత్తద్విపః॥' అనుట తెలియనగును. ధనం = ద్రవ్యము. త్యాగాత్ =

---

* కుత్సితబుద్ధు లగువారు, తమ కుత్సితభావమును గప్పిపుచ్చుకొని (బయట మంచివారివలె నగపడుచు సమయమువేచి) తిరుగుచుందురు. సందులు దొరకెనా వాని మూలమునఁ గొట్టుదురు. అందుచే మిక్కిలి యనర్థము కలుగును.

† కల్లుద్రావువారు ముందువెనుక యోచింపని క్రూరులవలెఁ దగనిమాట పెక్కు లాడుదురు; దిగంబరులై యవయవము లెగాదిగ వైచుకొని యెచ్చటఁదలఁచి నచ్చటఁ బరుండుదురు.

‡ పైరును పెండ్లమును జూచుకొనక యితరకార్యముల నేచేయుచుండు వానికి రెండు నట్లట్లు దక్కక చెదరిపోవును. వాఁడును పెక్కుబాధల పాలగును.

¶ ఆలుబిడ్డలు, చుట్టములు, తోఁబుట్టువులు. రాజులు, సేవకులు మొదలైన వారియెడలఁ గలిగిన మోహము,దేశాంతరము పోయినంతమాత్రముననే నశించుచున్న దిక చిరకాలము దేశాంతరమున వసించియున్నయెడల నది బొత్తిగా నశించును.

§ దుర్జనుని మట్టికుండవలె సుఖముగా భేదింపవచ్చునుగాని మరల సంధించుట కష్టము. సజ్జనుని బంగారుకుండవలె భేదించుట కష్టముగాని మరలసంధించుట సులభము.

దానమువలనగాని, ప్రమాదాత్ = పరాకువలనగాని, నశ్యతి = నశించుచున్నది. పరాకువలన ధనముపోవుట యనుభవసిద్ధమే. దానమువలన ధనముపోవుట నుత్తర శ్లోకమే చెప్పుచున్నది. శిష్టానాం గర్హణాన్నాశః సదాచారవివర్జనాత్, అనుటచే శిష్టులైనవారి నిరసించుటవలనను సదాచారమును వదలుటవలనను ధనము నశించుచున్నదని తెలియనగును.

మ. యతి సంగంబున బాలుఁ డాదరముచే ◆ జ్యాభర్త దుర్మంత్రిచే
శ్రుతిహీనిన్ ద్విజుఁ డన్వయంబు ఖలుచేఁ ◆ గ్రూరాప్తిచే శీలము
ధృతిచే మిత్రత చూపులేమిఁ గృషి మద్యాప్తిచే సిగ్గు దు
ర్మతిచే సంపదలున్ నశించుఁ జెడు నర్థంబుల్ ప్రమాదంబునన్. 34

తా. దుర్మంత్రము సేయుటవలన (లేక) దుర్మంత్రులమాట వినుటవలన రాజును, సంగమువలన యోగియు, లాలనమువలనఁ బుత్త్రుఁడును, వేదశాస్త్రాధ్యయనము లేమివలన బ్రాహ్మణుఁడును, దుష్పుత్త్రునివలనఁ గులమును దుర్జనుల సేవించుటవలన శీలమును, కల్లు ద్రాగుటవలన లజ్జయు, నిత్యము పరామర్శలేకపోవుటవలనఁ బైరును, దేశాంతరము పోవుటవలన నాలుబిడ్డలు మొదలైనవారియందలి మోహమును, అనురాగము లేమివలన మైత్రియు, నీతిలేమివలన సంపదయు, దానమువలనఁ గాని హెచ్చరిక లేకుండుటవలనఁగాని ధనమును నాశమగును.

అవ. ధనము ఉత్తమమధ్యమాధమము లని మూఁడువిధము లుగా నుండుటను జెప్పుచున్నాఁడు.

శ్లో॥ దానం భోగో నాశ, స్తిస్రో గతయో భవన్తి విత్తస్య।
యో న దదాతి న భుఙ్క్తే, తస్య తృతీయా గతి ర్భవతి॥ 35

టీ. దానం = సత్పాత్రమునకు దానముసేయుట, భోగః = హారచందనాదుల ననుభవించుట, నాశః = (దానధర్మములు సేయకున్నయెడల దొంగలు మొదలైనవారిచే) నాశమగుట, (అని) విత్తస్య = ధనమునకు, తిస్రః = మూఁడు, ◆గతయః=పోకడలు - వ్యయమై పోయెడి యుపాయము లనుట, భవన్తి=కలవు. ఈమూఁడుగతులును వరుసగా ఉత్తమ మధ్యమాధములని యెఱుఁగునది. యః = ఎవఁడు, నదదాతి = యాచకులకునీయఁడో (ధనమును అని శేషము), నభుఙ్క్తే=తానును అనుభవింపఁడో, తస్య=వానియొక్క - దానభోగములచే ధనము వ్యయము చేయని పురుషునియొక్క యనుట, (విత్తస్య=ధనమునకు అని శేషము) తృతీయాగతిః=మూఁడవగతి - అనగా

◆ 'చత్వారో ధనదాయాదా ధర్మాగ్నినృపతస్కరాః । తేషాం జ్యేష్ఠావమానేన త్రయః కుప్యన్తి సోదరాః' ధర్మము, అగ్ని, రాజు, దొంగయని ధనమునకు దాయాదులు నలుగురు. అందు పెద్దదియగు మొదటిదానిని (ధర్మమును) అవమానించుటచే తక్కినదాని ముగ్గురు తోఁబుట్టువులు కోపము నొందుదురు' అనుశ్లోక మిచట ననుసంధింపఁదగును.

నాశము, భవతి=కలుగుచున్నది. ఆ నాశావస్థయే మిక్కిలికష్టప్రదమైనదని భావము. ధనమునకు దానముచే వ్యయమగుట యుత్తమము, తానుభోగించుటచే వ్యయమగుట మధ్యమము, దొంగలు మొదలైనవా రెత్తికొని పోవుటచే నాశమగుట యధమమని తెలియునది. కావున ధనాఢ్యులైనవారు దానతత్పరులై యుండవలయునని భావము.

క. దానము భోగము నాశము
పూనికతో మూఁడుగతులు ౯ భువి ధనమునకున్
దానము భోగము నెఱుఁగని
దీనునిధనమునకు గతి తృతీయమె పొసఁగున్, 3

తా. సత్పాత్రమున కిచ్చుట, తాననుభవించుట, దొంగలు మొదలైనవా రెత్తికొనిపోవుటచే నశించుట, అని ధనము పోవుటకు మూఁడుగతులుగలవు. ఈమూఁటిలో నేదైన నొకగతి దానికిఁ దప్పక కలుగవలయును. ఎవఁడు ధనము నొకరికిఁ బెట్టక తాను ననుభవింపకయుండునో వానిధనమునకు మొదటిరెండుగతులును లేనందు దొంగలు మొదలగువా రపహరించుట యనెడిమూఁడవగతియే తప్పక కలుగును.

అవ. దానశీలునికి దానముచే ధనమెల్ల వ్యయమైపోవుటవల కలుగుకృశత్వముకూడ వానికిశోభనేకలుగఁజేయునని చెప్పుచున్నాఁడు.

శ్లో॥ మణి శ్శాణోల్లీఢః సమరవిజయీ హేతిదళితో
మదక్షీణో నాగః శరది సరి దాశ్యానపులినా।
కలాశేష శ్చన్ద్రః సురతమృదితా బాలవనితా
తనిమ్నా శోభన్తే గళితవిభవా శ్చార్థిషు నరాః॥ 3

టీ. శాణ ఉల్లీఢః = సానఱాతిచే ఒరపెట్టఁబడిన - సానపెట్టబడిన యను మణిః=రత్నమును, హేతిదళితః=ఆయుధముచే గాయపఱుపఁబడిన, సమరవిజయీ యుద్ధమునందు జయముగలవాఁడును - రణశూరుఁడు ననుట, మదక్షీణః = మదజల (మిక్కిలికాఱుట)చేత కృశించినట్టి, నాగః=గజమును, శరది = శరత్కాలమునం ఆశ్యానపులినా=కొంచెముగా నెండియున్నయిసుకతిన్నెలు గల, సరిత్=నదియు కలాశేషః = పదునాఱవపాలుమాత్రము - అనఁగా పదునాఱుకళలలో నొక్క మాత్రము మిగిలియున్నట్టి, చన్ద్రః=చంద్రుఁడును, 'కలాతు షోడశోభాగః అని య రము. తక్కిన పదునైదుకళలను వరుసగా నగ్ని మొదలైనదేవతలు త్రాగుచు రనుట యితిహాసప్రసిద్ధము. సురతమృదితా = మన్మథయుద్ధముచే (రతిక్రీడచేనన మర్దింపఁబడిన-అనఁగావిహ్వలించునదిగాఁ జేయఁబడిన, బాలవనితా=ముగ్ధస్త్రీయు ఆర్థిషు = యాచకులవిషయమందు, గళితవిభవాః=పోయినద్రవ్యసంపత్తి గలవారై

యాచకుల కవ్వారిగాఁ దమసంపత్తినెల్ల దానముచేసి పేదపడినవారైన యనుట, నరాశ్చ=మనుష్యులును-దాతలనుట.తనిమ్నా=కృశత్వముచేత,శోభన్తే=ప్రకాశించుచున్నారు-ఇట్టి కృశత్వమే వారికి శోభాకరమని భావము.

ఇచట ప్రస్తుతములైనమణ్యాదులకును నదులకును ఏకధర్మాన్వయముచే ఔపమ్యము గమ్యమగుచుండుటఁబట్టి దీపకాలంకారము.

ఉ. శాణవిఘృష్టరత్నమును శస్త్రహతుం డగుశూరుఁడున్ మద
క్షీణగజంబు సైకతవిశిష్టశరన్నదియుఁ గ్ష నవక్షపా
ప్రాణవిభుండు చండసురతాలసబాలికయున్ ధనైక వి
శ్రాణనసూరులుం గడుఁ గృశత్వమునం బ్రభఁ గాంతు రిద్ధరన్. 36

తా. సానపెట్టఁబడిన రత్నమును, ఆయుధప్రవేటుదగిలియున్నరణశూరుఁడును మిక్కిలి మదజలము స్రవించుటచేఁ జిక్కిన యేనుఁగును, శరత్కాలమందుఁ గొంచె పిండినట్టిఇసుకతిన్నెలుగలనదియును, నొక్కకళమాత్రమే కల చంద్రుఁడును, రతిక్రీడయందు నలిఁగి పరవశయైయున్న ముగ్ధకాంతయును, తమద్రవ్యమును యాచకుల కొసంగి బీదలైనదాతలును ఎంత కృశించినప్పటికిని ఆకృశత్వమే వారికి మఱింతఁశోభఁ గించుచున్నది.

అవ. పురుషులకు ధనము కలిగినప్పుడు నది లేనప్పుడును గలుగు శను (స్థితిని) జెప్పుచున్నాఁడు.

శ్లో॥ పరిక్షీణః కశ్చిత్ స్పృహయతి యవానాం ప్రసృతయే
స పశ్చాత్సంపూర్ణః కలయతి ధరిత్రీం తృణసమామ్ ।
అతశ్చానేకాన్తా గురులఘుతయార్థేషు ధనినా
మవస్థా వస్తూని ప్రథయతి చ సఙ్కోచయతి చ॥ 37

టీ. కశ్చిత్=(ధనవంతుఁడగు) ఒకానొకపురుషుఁడు, పరిక్షీణః - దైవికముగా ద్రుఁడై, యవానాం=యవధాన్యములయొక్క, ప్రసృతయే = పుడిసెఁడుకొఱకు, స్పృహయతి=కోరుచున్నాఁడు-యవలాకపుడిసెఁడుమాత్రమే మిక్కిలి గొప్పగా ంచున్నాఁడనుట. సః=వాఁడు-ఆదరిద్రుఁడైయున్నవాఁడనుట, పశ్చాత్ =పిదప, లాంతరమునందనుట, సంపూర్ణః=(దైవవశమున) ధనసంపన్నుఁడై, ధరిత్రీం=భూమిని ణసమాం=గడ్డిపోచతో సమానమైనదానినిఁగా-దానివలె చులుకనైనదిగా ననుట, యతి=తలఁచుచున్నాఁడు-ధనమదముచేత దానినటుచూచుచున్నాఁడనుట అతశ్చ= బట్టియే, అర్థేషు=(యవలు, భూమి మొదలైన) వస్తువుల విషయమున, గురులఘు =గురుత్వలఘుత్వములచేత - గొప్పది అల్పమైనది యనుభావముచేత ననుట

అనేకాన్తా=ఒక్కతీరుగానేయుండని-ఒకటేనియతి లేని-గొప్పది గొప్పదిగానేఅల్పము నల్పమైనదిగానే ఎప్పుడును గ్రహించునియమము లేనిదైన యనుట, ధనినాం అవస్థా=ధనవంతులదశ (వ్యాపారము) వస్తూని=యవలు, భూమి మొదలైన గొప్పవియు నల్పములునైన, వస్తువులను, ప్రథయతిచ=(ధనములేనపుడల్పమైనవానిని)గొప్పవిగాను జేయుచున్నది. అశ్లే సజోక్యచ యతిచ=(ధనముగలయప్పుడు గొప్పవస్తువునుగూడ) తక్కువగాఁ జేయుచున్నది-చులకనఁగా. దలఁచుచున్నదనుట,మనుష్యులొకవస్తువునే ధన మున్నపు డొకరీతిగాను లేనపుడు మఱియొకరీతిగాను జూచుట ప్రత్యక్షసిద్ధముగా నున్నది. కావున వివేకము గలవాఁడటు తాఱుమాఱు బుద్ధి కలిగియుండరాదని భావము.

ఉ. చేరి యొకండు నెవ్వఁబడి ϟ చిక్కుచుఁ జేరెడుశాలిధాన్యమే
కోరు నతండు పిమ్మట నకుంఠధనోన్నతుఁడై వసుంధరం
బూఁకి సాటిగాఁ దలఁచు ϟ భూరిధనాఢ్యులచొప్పనేకమై
గౌరవమున్ లఘుత్వమును ϟ గైకొను వస్తువులందు నెల్లెడన్. 87

తా. ధనవంతుఁ డొకానొకఁడు దైవవశమున దారిద్ర్యముకలుగఁగా నపుడొ పుడిసెఁటియవలనుమిగులగొప్పగాదలఁచికోరుచున్నాఁడు. పిదపఁగాలాంతరమున నవానికి సంపదలు కలిగినప్పుడు ధనమదముచే భూమినిసైతము గడ్డిపోచవలెఁదలఁచుచున్నాఁడు. కాఁబట్టి ధనవంతు లొకవస్తువునే యొకప్పుడు గొప్పదిగాను మఱొకప్పుడల్పముగాను భావించుటచే వస్తువులయెడల వారివ్యాపారము (స్థితి) ఎప్పుడునొక్కతీరుగలది(అనఁగా గొప్పదానినెప్పుడునుగొప్పదిగానునల్పమునెప్పుడునల్పముగాను భావించునట్టినియమ గలది)గా లేదు. అది తనకనురూపముగా వారికి వస్తువులను జిన్నవానిని, పెద్దవా గాను బెద్దవానిని చిన్నవానినిగాను దోపించును.

అవ. రాజను సంబోధించి వానికి ద్రవ్యము సంపాదించు నుపాయమును జెప్పుచున్నాఁడు.

శ్లో॥ రాజన్ దుధుక్షసి యది క్షితిధేను మేనాం
తే నాద్య వత్స మివ లోక మముం పుషాణ।
తస్మింశ్చ సమ్య గనిశం పరిపుష్యమాణే
నానాఫలం ఫలతి కల్పలతేవ భూమిః॥

టీ. రాజన్=రాజా, (నీవుఅనిశేషము) ఏనాం=ఈనీహస్తగతమైనయనుట, ఇ అన్యాదేశములేమిచే ఏనాదేశము చింత్యము, క్షితిధేనుం=ఆవువంటి భూమిని, దుధు క్షసియది=పిదుకగోరితివేని, (అర్థమును అనిశేషము), తేన = దానిచేత - పిదుకఁగో కారణములచేత వనుట, అద్య=ఇప్పుడు, అముం = ఈ లోకం=జనమును, వత్స

దూడవలె, పుషాణ=పోషింపుము. దూడ నశించినయెడల పా లెట్లు కలుగవో యట్లే జనసము నశించినయెడల ద్రవ్యమును గలుగదని భావము. అట్లు పోషించుటచేఁ గలుగు ఫలమును జెప్పుచున్నాఁడు. తస్మింశ్చ = ఆలోకము, అనిశం = ఎల్లప్పుడును, సమ్యక్ = చక్కఁగా, పరిపుష్యమాణే సతి = పరిపాలింపఁబడుచుండఁగా, భూమిః= భూమి, కల్పలతా ఇవ = కల్పవృక్షపుఁగొమ్మవలె)'సమేశాఖాలతే' అని యమరము) లేక, యభీప్సితములను గల్పించునదిగాన కల్పా, అదియే లతయు. అని విగ్రహము సేయవచ్చును, అప్పుడు 'కల్పాకు పుంవద్భావము కలుగఁగా కల్పలతా యగునని వ్యుత్పత్తిచేసినచో, కల్పవల్లియన కోరినకోర్కుల నిచ్చునట్టితీఁగయని యర్థము. దానివలె, నానాఫలం=(ధనధాన్యములు మొదలైన) పెక్కురూపములగు ఫలములును, ఫలతి = ఫలించుచున్నది. లోకమును బరిపాలించుట తప్పఁ దక్కిన విధమున నీకు ధనము కలుగ నేరదు. ఏలనఁగా లోకపరిపాలనమూలమునమాత్రమేభూమి సకలఫలము లను బిరుదుకుసుగాని తక్కినవిధమునఁ బిదుకదు. కాఁబట్టి సమస్తలాభములను బొందు టకై లోకమును బోషించుట యావశ్యకము. ఇచట పూర్వవాక్యమందలి యుపమచే నుత్తరవాక్యమంతలి యుపమ నిర్వహింపఁబడుటవలన రెంటికి నంగాంగీభావముచే సంకరము.

తే. ధరణి ధేనువుఁ బిదుకంగఁ దలఁచితేని
జనులఁబోషింపు మధిప వత్సములమాడ్కి-
జనులు పోషింపఁబడుచుండ జగతి కల్ప
లత తెఱంగున సకలఫలంబు నొసఁగు. 38

తా. రాజా! ఆవువంటి యీ భూమినినుండి ధనమును బిదుకఁగోరితివేని, ఈజనమును దానిదూడవలెఁ దలఁచి పోషింపుము. దూడను బోషించిననేకదా యావుపాలు పిదుకఁగూడును. ఇట్లే యీజనమునెల్లప్పుడు జక్కఁగాఁ బరిపాలించితి వేని భూమి కల్పలతవలె ధనధాన్యాదిరూపము లగునానావిధములను నీకుఁగలిగించును.

అవ. రాజును సంబోధించునట్టి ప్రసక్తిచేత వానినీతియు నెట్టిదని యాశంక కలుగఁగా నది బహువిధములైనదని చెప్పుచున్నాఁడు.

శ్లో॥ సత్యానృతాచ పరుషా ప్రియభాషిణీచ
హింస్రా దయాళు రపి చార్థపరా వదాన్యా।
నిత్యవ్యయా ప్రచురనిత్యధనాగమాచ
వారాఙ్గనేవ నృపనీతి రనేకరూపా॥ 39

టీ. సత్యా = (కొన్నివిషయములందు) సత్యముగాఁ బలుకునది, అనృతాచ (కొన్నిట) అసత్యముగా చెప్పునదియును "కొన్నివిషయములందు" అని అంతటను గూర్చుకొనవలయును, పరుషా = కఠినముగా మాటలాడునది' ప్రియవాదినీచ =

తియ్యగా మాటలాడునదియును, హింస్రా = చంపునట్టిది, దయాళురపి = కనికరము గలదియును, అర్థపరా = ధనలోభముకలది, వదాన్యాచ=దానముచేయునట్టిదియును, నిత్యవ్యయా = నిత్యమును ధనవ్యయము గలది - ధనమును వెచ్చించునట్టి దనుట, ప్రచుర...ఆగమాచ-ప్రచుర=మిక్కిలి, నిత్య=నిత్యమును, ధనఆగమా=ధనము యొక్క రాకగలది - నిత్యమును మిక్కిలి ధనమును వెచ్చించుటయు సంపాదించుటయుఁ గలది యనుట. కాఁబట్టి, వారాఙ్గనాఇవ = వేశ్యవలె, నృపనీతిః = రాజువృత్తి అనేక రూపా = బహుప్రకారములుగలది. ఒక్కతీరునసే యుండునది కాదనుట, నీతికిఁగల విశేషణములెల్ల వారస్త్రీకిని సమానము అని తెలియనగును. ఇచట సత్యా, అనృతా ఇత్యాదిపదములను వినినతోడనే విరోధముస్ఫురించుచున్నది. దానిని స్వాభావ్యమున నాభాసముగాఁ జేయుటను నిది విరోధాభాసాలంకారమగుచున్నది. అది 'వారఙ్గనేవ' అనుచోఁ గలయుపమతో సంగాంగీభావముచే సంకీర్ణమగుచున్నది.

తే. సత్య మనృతంబు పరుషోక్తి సరసభాష
ప్రాణిహింసయు దయయు లోభంబు నీఁగి
కనక సంగ్రహవ్యయములు గలుగు వార
రమణికైవడి బహురీతి రాజనీతి. 39

తా. రాజనీతి వేశ్యవలెఁ గొన్నియెడల నిజముపలుకుచుఁ, గొన్నియెడల నబద్ధములాడుచుఁ, గొన్నిచోట్లఁ జంపుచు, మఱికొన్నిచోట్లఁ గనికరముచూపుచుఁ, గొన్నివిషయములందు ధనలోభము చూపుచు, మఱికొన్నిట మిక్కిలి దానము చేయుచు, నిత్యమును మిక్కిలి ధనమును వెచ్చించుచు నిత్యమును మిక్కిలి ధనము సంపాదించుచు, నానాప్రకారములుగా నుండును,

అవ. గుణసంపన్నుఁడైన రాజునే యాశ్రయింపఁదగును గాని గుణహీనుని గా దని చెప్పుచున్నాఁడు.

శ్లో॥ ఆజ్ఞా కీర్తిః పాలనం బ్రాహ్మణానాం
దానం భోగో మిత్రసంరక్షణంచ ।
యేషా మేతే షడ్గుణా న ప్రవృత్తాః
కోఽర్థ స్తేషాం పార్థివోపాశ్రయేణ॥ 40

టీ. పార్థివ = ఓరాజా, ఆజ్ఞా=మర్యాదను బరిపాలించుశాసనము. కీర్తిః=దానశాత్రములచేఁబుట్టిన మంచిపొగడ్త, బ్రాహ్మణానాం పాలనం=బ్రాహ్మణులను బాలించుట - నిరుపద్రవముగా బ్రాహ్మణసంతర్పణము సేయుట. దానం = సత్పాత్రమున కిచ్చుట, భోగః = హారచందనాదులవలనిసుఖము ననుభవించుట, మిత్రసంరక్షణంచ= చెలికాండ్ర నుద్ధరించుటయును (అను), ఏతేషడ్గుణాః = ఈ యాఱుగుణములు,

యేషాం =ఎవరికి-ఏరాజులకనుట, నప్రవృత్తాః=ప్రవర్తింపవో - కలుగవో యనుట, తేషాం = వారియొక్క, ఉపాశ్రయేణ=ఆశ్రయించుటచేత, కః అర్థః = ఏమిలాభము - లాభమేమియు లేదనుట, కాఁబట్టి పూర్వోక్తములైన గుణములు గలరాజునే యాశ్రయింపవలయును గాని కుక్షింభరి యైనవానిని గాదని భావము.

తే. ఆజ్ఞయును గీర్తియును భూసురావనంబు
దానమును భోగమిత్రసంరక్షణములు
షడ్గుణంబులు గలుగవేరాజులయందు
వారిఁ గొల్చిన ఫల మేమి రా వసుమతీశ. 40

తా. ఏరాజులకుఁ గట్టుపాటులను జెడకుండునట్లు గాపాడునట్టి శాసనమైన యాజ్ఞ, కీర్తి, నిరుపద్రవ మగుబ్రాహ్మణసంతర్పణము, సత్పాత్రదానము, హారచందనాది సుఖానుభవరూపమైనభోగము, చెలికాండ్ర నుద్ధరించుటయు, యనెడి యీయాఱుగుణములు లేవో యట్టిరాజులను గొలుచుటవలన లాభ మేమియు లేదు.

అవ. లాభాలాభములు దైవాయత్తములుగాఁ గలుగునవి గాన వానిని గుఱించి దైన్యము నొందకు మని చెప్పుచున్నాఁడు.

శ్లో॥ యద్ధాత్రా నిజఫాలపట్టలిఖితం స్తోకం మహద్వా ధనం
తత్ప్రాప్నోతి మరుస్థలేఽపి నితరాం మేరౌచ నాతోఽధికమ్ ।
తద్ధీరో భవ విత్తవత్సు కృపణాం వృత్తిం వృథా మాకృథాః
కూపే పశ్య పయోనిధా వపి ఘటో గృహ్ణాతి తుల్యం జలమ్॥ 41

టీ. ధాత్రా=బ్రహ్మచేత. స్తోకం=అల్పముగాఁగాని, మహద్వా=మిక్కిలిగాఁగాని, యత్ ధనం=ఏధనము, నిజఫాలపట్టలిఖితం = తననొసట అనెడుపట్టికయందు వ్రాయఁబడినదో, తత్ = అది-బ్రహ్మ లిఖించినయాధన మనుట, మరుస్థలేపి = ఊషరప్రదేశమందుఁగూడ - ఇఁక తక్కినచోట్ల దొరకుట చెప్పనేల యని భావము, నితరాం=మిక్కిలి, ప్రాప్నోతి=పొందుచున్నాడు (తక్కువపడకుండ నని శేషము). మేరౌచ=బంగారుకొండయందును, అతః = (బ్రహ్మ లిఖించిన) దానికంటెను, అధికం=ఎక్కువను, నప్రాప్నోతి=పొందఁడు, తత్ = కాఁబట్టి, ధీరః=స్థిరచిత్తుఁడవు భవ=కమ్ము, విత్తవత్సు=ధనాఢ్యులైనవారియెడల, కృపణాంవృత్తిం=దీనవ్యాపారమును, వృథా=వ్యర్థముగా, మాకృథా = చేయకుమా-అట్లు దీనత్వముచూపుటవలన నిందమాత్రమే గలుగును గాని ధనమధికముగాఁ గలుగదని భావము. ఇందులకు దృష్టాంతము చెప్పుచున్నాఁడు. ఘటః=కుండ, కూపే = (అల్పజలము గల) బావియందును, పయోనిధావపి=సముద్రమునందునుకూడ, తుల్యం = తనకు పరిమితమైనంత, జలం=జలమును, గృహ్ణాతి=గ్రహించుచున్నది. పశ్య=చూడుము, ఇట్లని కృపణుని సంబోధిం

చుట తెలియనగును. కుండ కూపమునందుఁ గొంచెముగాను సముద్రమునందు నధికముగాను జలమును గ్రహింపదుగదా! కాఁబట్టి కలిగినంతమట్టునకు తృప్తినొంది ధైర్యముతో నుండవలయునుగాని దీనత్వముతో వ్యాకులపడుట తగ దని భావము.

చ. వనజభవుండు నెన్నొసట వ్రాసినసొమ్ము ఘనంబొ కొంచెమో
వినుమ మరుభూమి కేఁగిన లభించును మేరువుఁ జేరఁ బోయినన్
ధన మధికంబు రాదు కడు దైన్యము మాను ధనాఢ్యులందు న
వ్వననిధినూతఁ దుల్యముగ వారి గ్రహించుఘటంబు సూడుమా.

తా. బ్రహ్మ నొసటియం దెంతధనము కలుగునట్లు వ్రాసియున్నాఁడో యంతమాత్రమే కొంచెమైనను తక్కువపడక మరుభూమియం దైనను దప్పక దొరకును. బంగారుమయ మగుమేరుపర్వతమునకుఁ బోయినను దానికంటె నెక్కువ దొరక నేరదు. కాఁబట్టి మనస్సున ధైర్యము కలిగియుండుము. ధనవంతులయెదుట దీనత్వము చూపకుము. దీనిచే నీకు నింద గలుగునేగాని ధన మెక్కువగాదు. కుండ బావియందుముంచినను సముద్రమున ముంచినను దన కెంతమితమో యంతజలము మాత్రమే గ్రహించుట జూడుము. ఈదృష్టాంతముచే నెచటికిఁబోయిననుగాని ప్రాప్తమెంతో యంతే లభించునని తలంచి వ్యాకులపడకుండుము.

ఇది. నీతిశతకమునందు-అర్థపద్ధతివర్ణన మున్నది చతుర్థదశకము.

నీతిశతకము - దుర్జనపద్ధతి.

అవ. అర్థము మొదలైనవి గలవాఁ డైనప్పటికిని దుర్జనుని గ్రాకొనరాదని చెప్పునభిప్రాయముతో నర్థపద్ధతి నిరూపించిపిదప దుర్జనపద్ధతిని నిరూపించుచున్నాఁడు.

శ్లో॥ అకరుణత్వ మకారణవిగ్రహః, పరధనే పరయోషితి చ స్పృహా
సుజనబన్ధుజనే ష్వసహిష్ణుతా, ప్రకృతిసిద్ధ మిదంహి దురాత్మనామ్

టీ. అకరుణత్వం = (పరదుఃఖములను బోగొట్టుగోరిక కరుణ కావున నట్టి) కరుణలేమి-దయాహీనత్వమును, అకారణవిగ్రహః = కారణములేని కలహమును, పరధనే=ఇతరుల ద్రవ్యమునందును, పరయోషితి=పరుని స్త్రీయందును, స్పృహా=ఆశ పరధన మపహరించుటకును పరభార్యలతో సంభోగించుటకును గోరికయనుట,సుజనః సజ్జనులయందును, బన్ధుజనేషు — చుట్టములయందును, అసహిష్ణుతా = సహింపలే

తనమును (అను), ఇదం = ఇవియెల్లను, దురాత్మనాం=దుర్జనులకు, ప్రకృతిసిద్ధంహి = స్వభావసిద్ధమైనదిగదా. కావున నట్టివారిని గైకొనరాదని భావము.

తే. కారణము లేనికలహంబు కరుణలేమి
పరవధూపరధనవాంఛ బంధుసాధు
జనములం దసహిష్ణుత్వ మనఁగ జగతిఁ
బ్రకృతిసిద్ధంబు లివి దుష్టనికరమునకు. 42

తా. కరుణలేమి, కారణములేనికలహము, పరధనముల నపహరించుకోరిక, పరస్త్రీలతో సంభోగింపఁదలఁచుట, సజ్జనులయెడలను బంధుజనులయెడల నోరుపుమాపకుండుట, ననునివియెల్ల దుర్జనులకుసహజగుణములు కావునట్టివారు.గైకొనఁదగనివారు.

అవ. కేవలదుర్జనుఁడు త్యజింపఁదగినవాఁ డనుట యటుండఁగా వాఁడు తనయవగుణముల నన్నింటిని బోఁగొట్టఁజాలిన గొప్పలక్షణములోఁ గూడియున్నప్పటికినిగూడఁ ద్యజింపఁదగినవాఁడే యని చెప్పుచున్నాఁడు.

శ్లో॥ దుర్జనః పరిహర్తవ్యో, విద్యయాలఙ్కృతోఽపి సన్।
మణినా భూషిత స్సర్పః, కి మసౌ న భయఙ్కరః॥ 43

టీ. దుర్జనః = దుష్టుఁడైనవాఁడు, విద్యయా = వేదవేదాంగాదిమయమైన విద్యచేత, అలంకృతః సన్ అపి = అలంకరింపఁబడినవాఁ డైనప్పటికిని, పరిహర్తవ్యః = త్యజింపఁదగినవాఁడు, ఏలనఁగా, సర్పః=సర్పము, మణినా = పడగయందలి మాణిక్యముచేత, భూషితః సన్ అపి = అలంకరింపఁబడినదైనప్పటికిని, అసౌ = ఇది - ఈసర్పమనుట, నభయఙ్కరః కిం = భయము కలుగఁజేయునట్టిది కాదా యేమి - భయంకరమైనదే యగుననుట. ఇచట బింబప్రతిబింబన్యాయముచే ధర్మమును ధర్మియు రెండు వాక్యములందు వేఱువేఱ నిర్దేశింపఁబడుటచే దృష్టాంతాలంకారము.

తే. విద్యచే భూషితుం డయి వెలయుచున్నఁ
దొడరి వర్జింప నగుఁ జుమీ దుర్జనుండు
చారుమాణిక్యభూషితశస్తమస్త
కం బయినపన్నగము భయంకరము గాదె. 43

తా. సర్పము పడగయందు రత్నము గలదైనప్పటికినిగూడ నది భయంకరమగుటచే దూరముననె త్యజింపఁదగినది యెట్లగునో యట్లె దుర్జనుఁడు విద్య గలవాఁ డైనప్పటికిని వానిని దుష్టత్వమునుబట్టి దూరముననే త్యజింపవలయును.

అవ. దుర్జనుఁడు సర్వదూషకుఁ డని చెప్పుచున్నాఁడు.

శ్లో॥ జాడ్యం హ్రీమతి గణ్యతే వ్రతశుచౌ దమ్భః శుచౌ కైతవం
శూరే నిర్ఘృణతా మునే ర్విమతితా దైన్యం ప్రియాలాపిని
తేజస్విన్యవలిప్తతా ముఖరతా వక్తవ్యశక్తిస్థిరే
తత్కో నామ గుణో భవేత్స గుణినాం యో దుర్జనై ర్నాఙ్కితః॥

టీ. (దుర్జనైః=దుర్జనులచేత). హ్రీమతి = లజ్జగలవానియందు, జాడ్యం=మాంద్యము-చురుకుఁదనము లేమి యనుట, గణ్యతే=గణింపఁబడుచున్నది - భావింపఁబడుచున్నదనుట. వానిలజ్జను, రోఁతపుట్టించుపనులను జేయుటకు వెనుదీయునట్టి యొక గుణవిశేషముగా నెన్నక మందత్వముగా దుష్టు లెన్నుదు రనుట. వ్రతశుచౌ - వ్రత=తపము చాంద్రాయణము మొదలైన నియమములచేత, శుచౌ = శుద్ధుఁడైనవానియందు, దమ్భః=డంబము, గణ్యతే గణింపఁబడుచున్నది-వాని వ్రతములను అనుష్ఠానములనుగాఁ దలంపక డంబముగాఁ దలంతురనుట. శుచౌ =(స్వభావముచేతనే బాహ్యాభ్యంతరముల యందు) నిర్మలుఁడైనవానియందు, కైతవం = కపటము (గణింపఁబడుచున్నది) - సహజమైన వానిబాహ్యాభ్యంతరశుద్ధిని పారమార్థికమైనదానినిగా నెన్నక వేషముగా నెన్నుదు రనుట. శూరే = శూరునియందు, నిర్ఘృణతా దయలేనితనము (గణింపఁబడుచున్నది) - వానిశూరత్వమును బరాక్రమముగా నెన్నక దయలేమిగా నెంతు రనుట. మునౌ=*మననశీలునియందు - ఆత్మస్వరూపానుసంధానరూపమైన మననము గలవానియం దనుట, విమతితా = మతిలేనితనము - బుద్ధిహీనత (గణింపఁబడుచున్నది) - వాని మననమును ఆత్మానుసంధానముగాఁ దలంపక బుద్ధిహీనతగాఁ దలంతురనుట. ప్రియ ఆలాపిని=ఇంపుగా మాటలాడువానియందు, దైన్యం=దీనత్వము (గణింపఁబడుచున్నది.) - వానిమాటలు శ్రవణానందకరము లగుటను, గణింపక దీనోక్తులనుగా గణింతురనుట. తేజస్విని = తేజస్సు (ప్రభ లేక ధీరత్వము) గలవానియందు, అవలిప్తతా=గర్వము (గణింపఁబడుచున్నది.) - తేజస్సును వానికి స్వభావముఁగాఁ దలంపక గర్వముగాఁ దలంతురనుట. వక్త...స్థిరే-వక్తవ్య=మాటలాడఁదగిన విషయములందు శక్తి=ప్రతిభారూపమైన సామర్థ్యముచేత, స్థిరే = నిలుకడయైనవానియందు-చలింపని బుద్ధిసామర్థ్యముతోఁ దగిన విషయముల నెత్తి చక్కఁగా సంభాషించువానియం దనుట, ముఖరతా=అసంబద్ధప్రలాపము లాడుట - వదరుఁబోతుతనము (గణింపఁబడుచున్నది.) - వానిని బొంకముగా. మాటాడ నేర్చినవానిగాఁ దలంపక వదరుఁబోతుఁగా గణింతురనుట. తత్ =కాఁబట్టి, యః = ఏది - ఏగుణము, దుర్జనైః=దుర్జనుల చేత, న అఙ్కితః=తప్పుపెట్టఁబడనిదో - దూషింపఁబడనిదో, సఃగుణః = అట్టిగుణము,

---

* మననము అద్వైతపక్షమున ఆత్మైక్యానుసంధానముగాను, విశిష్టాద్వైత పక్షమున ఆత్మస్వరూపానుసంధానముగాను చెలియవలయును.

గుణినాం=గుణవంతులకు. కోనామధవేత్ = ఏది కలదు? దుర్జనులు తప్పుపెట్టనిగుణ మొక్కటియును సజ్జనులకు లేదు. అనఁగా సజ్జనులగుణము లన్నింటిని దుర్జనులు దూషించుచునే యుందురనుట.

శా. హ్రీరమ్యుం జడుఁగాఁగఁ సువ్రతుని మాయావింగా శుచిందంభిఁగా
శూరుం నిర్దయుఁగా మునిం విమతిఁగా స్రక్త్రిప్రియాలాపు ని
స్సారుంగా బలవంతు గర్వితునిగా సద్వక్త వాచాలుఁగాఁ
గ్రూరుం డెన్ని సుధీగుణంబు దురితాకారూఢంబుఁ జేయుంగదా. 44

తా. దుర్జనులు సిగ్గుగలవానిని జడునిగాను, తపశ్చాంద్రాయణాది వ్రతానుష్ఠానములచే బరిశుద్ధుఁడైనవానిని డాంబికునిగాను, ఏవ్రతములేక సహజముగానే లోపలను వెలుపలను నిర్మలుఁడై యున్నవానిని వేషధారిగాను, శూరుని దయలేనివానినిగాను, ఆత్మస్వరూపమును మననము సేయువానిని బుద్ధిహీనునిగాను, చెవుల కింపుగా మాటలాడువానిని దీనునిగాను, తేజస్సు గలవానిని, గర్విఁగాను మంచిసామర్థ్యముతోయుక్తియుక్తముగా మాటాడువానిని వదరుఁబోతుగాను గణింతురు. ఇట్లు గుణవంతు లగువారి గుణములలో నేదిగాని దుర్జనులు దూషింపనది లేదు.

అవ. గుణములను అవగుణములను వరుసగాఁ జెప్పుచున్నాఁడు.

శ్లో॥ లోభ శ్చే దగుణేన కిం పిశునతా య ద్యస్తి కిం పాతకైః
సత్యం చే త్తపసాచ కిం శుచి మనో యద్యస్తి తీర్థేనకిమ్।
సౌజన్యం యది కిం బలేన మహిమా య ద్యస్తి కిం మణ్డనైః
సద్విద్యా యది కిం ధనై రపయశో య ద్యస్తి కిం మృత్యునా॥45

టీ. లోభః=(ద్రవ్యాదులయందలి) పేరాస,(అస్తి)చేత్ =ఉండెనేని,అగుణేన= దుర్గుణముతో, కిం=(పని) ఏమి - ఏమియును లేదనుట - మిక్కిలినింద కలిగించుటకు లోభ మొకటిచాలును మఱియొకదుర్గుణ మక్కఱలేదనిభావము, పిశునతా = కొండెము చెప్పుట-మఱిఁగున పరులపైతప్పులెత్తిచూపుట. అస్తియది=ఉండెనేని, పాతకైః కిం= బ్రహ్మహత్యాదిపాతకములతో పనియేమి-నరకములోఁ ద్రోయుటకు కొండెము చెప్పుట యొకటియెచాలును మఱియొకపాతక మక్కఱలేదనుట. సత్యం=నిజము పలుకుట, లేక, సమదర్శిత్వము, అస్తిచేత్=ఉండెనేని, తపసాచ కిం=చాంద్రాయణాది తపములతో పనియేమి - పరిశుద్ధి కలిగించుటకు సత్యభాషణమే చాలును మఱియొక నియమ మక్కఱలేదనుట, శుచి =(ద్రోహచింతనము మొదలైనవి లేక) శుద్ధమైన = మనస్సు, అస్తియది=ఉండెనేని, తీర్థేన=ప్రయాగ మొదలైన తీర్థములతో, కిం = పని యేమి - మోక్షమును గలిగించుటకు నిర్మలమైన మన సొకటియె చాలును మఱియొక పుణ్యతీర్థ మక్కఱ లేదనుట. సౌజన్యం=సుజనభావము-మంచితనము,అస్తియది= ఉండె

లేని, బలేన=బలగముతో - పరిజనముతో, కిం=పని యేమి? సర్వకార్యములు నిర్వహించుటకు మంచితన మొకటియే చాలును పరిజను అక్కఱలేదనుట. మహిమా = మాహాత్మ్యము-గొప్పతనము, యది అస్తి=ఉండెనేని, మణ్డనైః=కుండలహారాదులైన యలంకారములతో, కిం=పనియేమి-అలంకారము సేయుటకు గొప్పతనమే చాలును వేఱొకభూషణమక్కఱలేదనుట. సద్విద్యా=మంచివిద్య, యది అస్తి = ఉండెనేని, ధనైః కిం=ద్రవ్యముతో పనియేమి? కార్యములను సాధించుటకు మంచివిద్యయొక్కటి చాలును ద్రవ్యమక్కఱలేదనుట. అపయశః=అపకీర్తి, అస్తి యది=ఉండెనేని,మృత్యునా కిం=మరణముతో పనియేమి-*అపకీర్తికలుగుటయే చచ్చుటతో సమానము, నిజముగా చావ నక్కఱలేదనుట. ఇట్లు విచారించినవాఁడై పురుషుఁడు సద్గుణములనే యార్జింప వలయును. లేనియెడల దుర్జనత్వ మతిసులభముగాఁ బట్టుపడుననియిచట వాక్యశేషముగా నూహించుకొనఁదగు.

చ. వగ గొనులోభముం బిసునభావము సత్యము చిత్తశుద్ధియుం
దగుసుజనత్వమున్ సుమహితతత్వము విద్యయు లోకనిందయుం
దగిలిన దుర్గుణంబు దురితంబు దపంబును దీర్థసేవ భృ
త్యగణము సొమ్ములుం ధనచయంబును జావును వేఱయున్నదే.

తా. లోభముకంటె మిక్కిలి నిందావహమైన దుర్గణము లేదు. కొండెము చెప్పుటకంటె మిక్కిలి నరకములోఁగూల్చునట్టిపాతకము లేదు. సత్యము చెప్పుటకంటెఁ పవిత్రమైన నియమము లేదు. † నిర్మలమగు మనస్సుకంటె మోక్షదాయకమైన పుణ్యతీర్థము లేదు. మంచితనముకంటె నన్నిపనులు నిర్వహించునట్టి పరిజనము లేదు. గొప్పతనముకంటె మించినయలంకారము లేదు. మంచివిద్యకంటె మించినధనము లేదు. అపకీర్తికంటె ఘోరమైన మరణము లేదు.

అవ. కవి యొకానొక యనుభవశాలి పడినకష్టములను దనతోఁ జెప్పినట్లు అభినయించి చెప్పుచున్నాఁడు.

శ్లో॥ శశీ దివసధూసరో గళితయౌవనా కామినీ
సరో విగతవారిజం ముఖ మనక్షరం స్వాకృతేః।
ప్రభు ర్ధనపరాయణః సతతదుర్గతి స్సజ్జనో
నృపాఙ్గణగతః ఖలో మనసి సప్తశల్యాని మే॥ 46

టీ. దివసధూసరః-దివస=పగటియందు,ధూసరః=కాంతిమాసిన,శశీ=చంద్రుఁడును, గళితయౌవనా=జాఱిపోయిన యౌవనముగల-ఎలప్రాయము, గడచినట్టి. కామినీ =

---

* 'సమ్భావిత స్యచాకీర్తిర్మరణాదతిరిచ్యతే' అనుభగవద్గీతా వాక్యమిచట ననుసంధేయము. * 'యస్స్వాత్మతీర్థం భజతే వినిష్క్రియః స సర్వవి త్సర్వగతోఽమృతో భవేత్' అనుట యిచట ననుసంధేయము.

స్త్రీయును, విగళవారిజం=పోయిన తామరపువ్వులు గల-తామరపువ్వులులేని, సరః=కొలనును, సు-ఆకృతేః = మంచియాకారము గలవానియొక్క సుందరపురుషుని యొక్క, అనక్షరం = అక్షరములేని-శాస్త్రములు చదివినట్టిదికాని, ముఖం=ముఖమును, ధనపరాయణః=ధనమందు పేరాసగల- ప్రభుః=రాజును, సతతదుర్గతిః=నిరంతరమును దారిద్ర్యము గలిగియున్న, సజ్జనః=సత్పురుషుఁడును, నృప అఙ్గణ గతః = రాజగృహమును బొందిన - రాజగృహమునందు వర్తించునట్టి, ఖలః=దుర్జనుఁడును (వీఁడు రాజుచెంతనుండి యితరులకు విఘాతము సేయువాఁడగుటచే నిట్లు చెప్పఁబడెను.) అని యిట్లు, సప్త=ఏఁడును, మే=నాయొక్క, మనసి = మనస్సునందు, శల్యాని=శూలములు-శూలములవలె సహింపరాని దుఃఖమును బుట్టించునవి యనుట. శల్యములనుటయే మిక్కిలి కష్టమును దెలుపునట్టిమాటయని దెలియవలయును. ఇచట అప్రకృతములైన దివసధూసరచంద్రాదులకును ప్రకృతమైన ఖలునికిని సమానమగు దుఃఖహేతుత్వమువలనఁ గలిగిన సామ్యముచే ఉపమాభావము గమ్యమగుచున్నదిగాన దీపకాలంకారము.

చ. దినమలినాంగుఁడైన హిమదీప్తియుఁ బ్రాయము దప్పినాతియున్
వనరుహశూన్యమౌ కొలను వర్ణితరూపు నిరక్షరాస్యమున్
ధనపరుఁడైన రాజు సతతంబును లేమిని గుందు సాధువున్
జనపతిచెంత దుర్జనుఁడు శల్యము లేడివి నామనంబునన్. 4.

తా. పగటియందుఁ దేజస్సు మాసినచంద్రుఁడును, యౌవనము గడచిపోయిన స్త్రీయును, తామరలు లేనికొలఁకును, చదువులేనిసొగసుకాఁడును, మిక్కిలి ద్రవ్యాశగలరాజును, నిరంతరమును దరిద్రుఁడైన సజ్జనుఁడును, రాజుచెంత నుండి యితరుల కార్యములకు విఘాతము సేయుచుండు దుర్జనుఁడును అను నీయేడుగురు మనస్సునాటినశూలములవలె దుస్సహమైన దుఃఖమును గలిగింతురు.

అవ. దుష్టరాజలక్షణమును దృష్టాంతముతోఁ జెప్పుచున్నాఁడు

శ్లో॥ న కశ్చిచ్చణ్డకోపానా, మాత్మీయో నామ భూభుజామ్।
హోతార మపి జుహ్వానం, స్పృష్టో దహతి పావకః॥ 47

టీ. చణ్డకోపానాం = తీక్ష్ణమైనకోపము గలవారగు - ఉగ్రులైనట్టి, భూభుజాం=రాజులకు, కశ్చిత్=ఎవఁడుగాని, ఆత్మీయః=తమవాఁడు-తమ ప్రేమకుఁ బాత్రుఁడై యుండునట్టివాఁడనుట, న నామ=కాఁడుగదా-వారికిఁ దమవాఁడుగాఁ బ్రసిద్ధిఁబొందినవాఁ డొక్కఁడును లేడనుట-ఎట్లో యొకట్లు వారికి హితముచేయుచుండువాఁడు వారివాఁడే యగునుగదా యనఁగా గానేరఁడని దృష్టాంతము చూపుచున్నాఁడు. జుహ్వానం అపి=వేల్చుచున్నవాఁడైనను-నెయ్యి పురోడాశము మొదలగునవి యొసఁగి యుపచరించుచున్నవాఁడైనప్పటికిని, హోతారం=యజించుచున్న

వానిని-యజ్ఞము సేయుచున్న వానిని, పావకః=అగ్ని, స్పృష్టస్సన్ = తాఁకఁబడిన వాఁడై, దహతి=దహించుచున్నాఁడు. అలంకారము దృష్టాంతము.

క. మనుజులలో నెవ్వాఁడు దగఁ
దనవాఁ డనువాఁడు దుష్ట ధరణీశులకుం
దనకయి ప్రేలిమి ప్రేల్చెడు
జనునితనువుఁ గాల్చు వాయుసఖుఁ డదయుండై. 47

తా. మండుచుండు నగ్నికి యజించునట్టివాఁడు నెయ్యి మొదలైనవి యర్పించి యుపచరించుచున్నప్పటికిని గూడ నది తన్నుఁ దాఁకినయెడల వానిని దహింపక విడువదు. అట్లే కోపముచే మండుచుండు రాజులకు నెంతహితము సేయువాఁడుగాని వరికి ప్రేమపాత్రుఁడై వారివాఁడని చెప్పదగినవాఁ డొక్కఁడును లేఁడు. కాఁబట్టి వారి నాశ్రయింపఁదగదు.

అవ. వారిని గొలుచుట మిక్కిలి కష్టమగుటవలన వారినాశ్రయింపఁదగదని చెప్పుచున్నాఁడు.

శ్లో॥ మౌనా న్మూకః ప్రవచనపటు ర్వాచకో జాల్పకో వా
దృష్టః పార్శ్వే భవతిచవసన్ దూరతోఽప్యప్రగల్భః॥
క్షాన్త్యా భీరు ర్యది న సహతే ప్రాయశో నాభిజాతః।
సేవాధర్మః పరమగహనో యోగినా మ ప్యగమ్యః॥ 48

టీ. మౌనాత్=మౌనమువలన-ఏమియుఁబలుకకుండుటవలన, మూకః=మూఁగ, భవతి=అగుచున్నాఁడు-సేవకుఁడు అని శేషము. మీఁద నెల్లఁగూర్చుకొనునది. సేవకుఁడు భయభక్తులచే మాటలాడక మిన్నకుండినయెడల వానిని మూఁగవాఁడని నిందింతురనుట. ఇట్లే యంతటను భావము గ్రహించునది. ప్రవచనపటుః = చక్కఁగా మాటలాడుట యందు సామర్థ్యము గలవాఁడు, వాచకః=మిక్కిలి మాటలాడువాఁడుగాఁ గాని, జాల్పకః వా=అసంబద్ధముగా మాటలాడువాఁడుగాఁగాని, (భవతి=అగుచున్నాఁడు), పార్శ్వే=సమీపమునందు, వసన్=వసించువాఁడు, ధృష్టః=భయభక్తులులేనివాఁడు (అగుచున్నాఁడు), దూరతః=దూరముగా, వసన్ అపి=ఉండువాఁడైనను, అప్రగల్భః=ప్రౌఢి లేనివాఁడు-దిట్టగానివాఁడు (అగుచున్నాడు), క్షాన్త్యా=(అవమానాదులు గలుగుచున్నను క్రోధము నడ్డగించునట్టి గుణవిశేషమైన) ఓర్పుచేత (కూడినవాఁ డైనయెడల), భీరుః = భయశీలుఁడు (అగుచున్నాఁడు), నసహతే యది = (అవమానాదులను) ఓర్చుకొనినయెడల, ప్రాయశః = తఱచుగా - మిక్కిలి, అభిజాతః=మంచికులమునఁ బుట్టినవాఁడు, న=కాఁడు, కాఁబట్టి

పరమగహనః - పరమ=మిక్కిలియును, గహనః=దురవగాహమైన-గ్రహింపసాధ్యముకాని, సేవాధర్మః=పరిచర్యసేయుటయను కర్మము, యోగినాం అపి=యోగులకుఁగూడ-కాలత్రయాభిజ్ఞులకుఁగూడ - ఇంద్రియములకు గోచరముగాని వస్తువుల నెఱుఁగునట్టివారికిఁగూడననుట, అగమ్యః=తెలిసికొనుటకు సాధ్యముకానిది-అవాఙ్మానసగోచరమైన పరబ్రహ్మమునుగూడ ధ్యానాదులచేఁ గనుఁగొననేర్చినట్టి యోగులకుసైతము దీనినిగనుఁగొనుటసాధ్యముకాదని భావము. రాజులనుసేవించునప్పుడు మానాదులనుజూపినయెడల నొక్కొక్కటికి నొక్కొక్కతప్పు వారు పెట్టెదరు. కావున నవి లేనట్టిసేవ ననుష్ఠింపవలెననియును, అయిన నట్టిసేవాధర్మము గగనారవిందమువలె కలుగనేకలుగదు. అది బ్రహ్మకైనను దెలియదు. కాఁబట్టి యట్టిధర్మము అనుష్ఠించుట దుష్కరమనియాశయము. ఇచట సేవాధర్మము యోగులకు గమ్యమైయుండినను దానికి నగమ్యత్వము సెప్పుటవలన సంబంధ ముండఁగా నసంబంధమును జెప్పెడియతిశయోక్తి యలంకారము.

ఉ. మౌనముచేత మూఁగయును సమ్మంచితవక్తృ ప్రలాపి చెంగటం
బూని వసింప దిట్ట దమకై ముందట దవ్వుగ నుండెనేని శా
లీనుఁడు దాల్మి భీరుఁ డవ్వశిప్పుఁడు దాలిమి లేనిబంటు భూ
జానులసేవ దుష్కర మసాధ్యము యోగులకైన నిద్ధరన్. 48

తా. రాజులుతమసేవకుఁ డేమి పలుకకుండిన, వాఁడుమూఁగవాఁడనియుఁ, జక్కఁగా మాటాడఁజాలినయెడల మితిమీఱిగాని (లేక) తాఱుమాఱుగాఁ గాని మాటాడువాఁడనియు, దగ్గఱ నిలుచున్నయెడల భయభక్తులులేనివాఁ డనియు, దూరమునందు నిలుచుకొన్నను గట్టివాఁడు కాఁడనియు, నవమానాదుల నోర్చుకొనువాఁడైనయెడలఁ బిఱికి యనియు, నోర్చుకొననియెడల మిక్కిలి మంచికులమునఁ బుట్టినవాఁడు కాఁడనియుఁ జెప్పుదురు. కావున వారలను సేవించువిధ మిట్టిదట్టిదని గ్రహించుట మిక్కిలి యశక్యముగా నున్నది. వేయేల, ఇంద్రియగోచరములుగాని వస్తువుల నెఱుఁగునట్టియోగులకుఁగూడ దానిని దెలిసికొనుట సాధ్యము కాదు.

అవ. వేయేల, దుర్జనులగు ప్రభువులయెదుట నిలుచుటకుఁగూడ నెవ్వనికి శక్యము గా దని చెప్పుచున్నాఁడు.

శ్లో॥ ఉద్భాసితాఖిలఖలస్య విశృఙ్ఖలస్య
ప్రోద్గాఢవిస్మృతనిజాధమకర్మవృత్తేః ।
దైవా దవాప్తవిభవస్య గుణద్విషోఽస్య
నీచస్య గోచరగతైః సుఖ మాస్యతే కైః॥ 49

టీ. ఉద్భాసిత=ప్రకాశింపఁ జేయఁబడిన, అఖిల ఖలస్య=సమస్త దుర్జనులు గలవాఁడును-అధికారములనొసంగి దుర్జనుల నెల్ల ముందఱికిఁ దెచ్చినవాఁ డనుట-విశృ

RLA MEMO
V.R.NA
D.No

నులను ద్వేషించుటవలన ననిభావము. విశృఙ్ఖలస్య=విధినిషేధములనుబాటింపక విచ్చలవిడిగాఁ బ్రవర్తించువాఁడును, ప్రోద్గాఢ...వృత్తేః-ప్రోద్గాఢ=మిక్కిలి, విస్మృత=మఱవఁబడిన, నిజ=తనదైన, అధమకర్మవృత్తిః=(పూర్వపు) నీచకృత్యములచేతనైనజీవిక గలవాఁడును-తాను బూర్వము జరుపుచుండిన నీచపుబ్రతుకు నిపుడు బొత్తిగా మఱచినవాఁడనుట-మిక్కిలి లజ్జాహీనుఁడనిభావము, దైవాత్=దైవికముగా-అదృష్టవశమున, అవాప్తవిభవస్య=అప్పుడు కలిగినయైశ్వర్యసంపత్తి గలవాఁడును, గుణద్విషః=సుగుణముల నిందించునట్టివాఁడును అగు, అస్య నీచస్య=ఈనీచునియొక్క - నీచుఁడైన యీపూర్వోక్త ప్రభువుయొక్క, గోచరగతైః=దేశమందు వసించునట్టి - ఎఱుకకందినట్టి-లేక, పాలంబడినట్టి యనియుఁ జెప్పవచ్చును, కైః=ఎవ్వరిచేత, సుఖం=సుఖముగా, ఆస్యతే=ఉండబడుచున్నది-ఎవరును దుఃఖములేక యుండరనుట. కాఁబట్టి నీచుల నాశ్రయింపఁదగదనిభావము. ఇచట 'ఉద్భాసిత' ఇత్యాదిపదార్థము విశేషణగతిచే సుఖస్థిత్యభావపదార్థమునకు హేతు వగుటవలన పదార్థహేతుక కావ్యలింగమలంకారము.

చ. ఖలు లగువారలం దురధికారసమర్థులఁజేసి తా నిర
 ర్గళగతియై నికృష్టనిజకర్మము విస్మృతిపాలొనర్చి ని
 శ్చలగుణవైరియై విధివశంబున సంపద గాంచి త్రుళ్ళుచున్
 మెలఁగునృపాలుదేశమున క్షేమను లభించునె యెట్టివారికిన్. 49

తా. సజ్జనులనొల్లక దుర్జనుల కధికారములిచ్చి వారికివన్నెఁ దెచ్చినట్టివాఁడును, ఇదితగును ఇది తగదని విచారింపక విచ్చలవిడిగాఁ బ్రవర్తించువాఁడును, లజ్జాహీనుఁడగుటవలనఁ దాను బూర్వము నీచకృత్యములచేఁ గడపినబ్రతుకునుమఱచియదృష్టవశముగా నప్పుడు కలిగిన యైశ్వర్యములచే మదించి మదించి గుణము నొల్లక యుండువాఁడును, గావున నీచుఁడు నైనట్టి ప్రభువుయొక్క దేశమందు వసించునట్టివాఁడెవ్వఁడును సుఖముగా నుండేఁడు.

అవ. దుర్జనులయొక్కయు సుజనులయొక్కయు స్నేహముల రీతిని జెప్పుచున్నాఁడు.

శ్లో॥ ఆరమ్భగుర్వీ క్షయిణీ క్రమేణ, లఘ్వీ పురా వృద్ధి ముపైతి పశ్చాత్।
 దినస్యపూర్వార్ధపరార్ధభిన్నా, ఛాయేవ మైత్రీ ఖలసజ్జనానామ్॥ 50

టీ. ఖలసజ్జనానాం = దుర్జనులయొక్కయు సుజనులయొక్కయు, మైత్రీ = చెలిమి, దినస్య=పగటియొక్క, పూర్వార్ధ...భిన్నా-పూర్వార్ధ=ముందటి సగముచేతను పరార్ధ = వెనుకటి సగముచేతను, భిన్నా = వేఱువేఱైన, ఛాయా ఇవ=నీడవలె - పగటియందు ముందటిభాగమున నొకవిధముగాను వెనుకటిభాగమున వేఱువిధముగాను నిట్లు రెండుభాగములచే రెండువిధములుగా వేఱుపడియున్న నీడవలె ననుట

ఆరమ్భ గుర్వీ-ఆరమ్భ = ఆరంభించుసమయమున, గుర్వీ=గొప్పది-పెరుఁగునట్టిదనుట, క్రమేణ = కాలక్రమమున-ప్రొద్దెక్కేకొలఁదిని, క్షయిణీ = తగ్గునట్టిది - దినపూర్వభాగపునీడ యట్లనుట, పురా=మొదట, లఘ్వీ=చిన్నది, పశ్చాత్=వెనుక, వృద్ధిం=పెరుఁగుటను, ఉపైతి = పొందుచున్నది-ఇట్టిది వెనుకటిభాగపునీడ యనుట. ఇచట యథాసంఖ్యము ఉపమ అను నలంకారములు రెంటికి సంకరము.

తే. మొదలఁ జూచిన గడుగొప్ప పిదపఁ గుఱుచ
యాదిఁ గొంచెము తర్వాత నధిక మగుచుఁ
దనరు దినపూర్వపరభాగజనిత మయిన
ఛాయపోలికఁ గుజనసజ్జనులమైత్రి. 50

తా. దుర్జనులమైత్రి ప్రొద్దుటిపూఁటనీడవలె మొదటఁ బెద్దదిగా నుండి క్రమక్రమముగా క్షీణించిపోవును. సజ్జనులమైత్రియో మాపటిపూఁటనీడవలె మొదటఁ జిన్నదై పిదపఁ బెరుగుచు వచ్చును. ఈ రెంటిలో నేది యుక్తమో దానిని గుశలుఁడైనవాఁడు గైకొనవలయును.

అవ. 'అకరుణత్వ మకారణవిగ్రహః' అనుచో దుర్జనుఁడు నిష్కారణముగా వైరము చూపు నని చెప్పినవిషయమునే మరల విశదముగాఁ జెప్పుచున్నాఁడు.

శ్లో॥ మృగమీనసజ్జనానాం, తృణజలసన్తోషవిహితవృత్తీనామ్।
లుబ్ధకధీవరపిశునా, నిష్కారణ మేవ వైరిణో జగతి॥ 51

టీ. తృణ...వృత్తీనాం-తృణ=గడ్డిపఱకలచేతను, జల = నీటిచేతను, సన్తోష = (దైవవశమున లభించినదానిచేతనే మనస్సునఁబొందు) సంతుష్టిచేతను, విహిత = కల్పింపబడిన, వృత్తీనాం = జీవనముగల-ఒరులను బీడించి పొట్టపోసికొనక దొరకినదానితో నెమ్మదిగాఁ గాలము గడపునట్టి యనుట, మృగమీనసజ్జనానాం-మృగ = మృగములకును, మీన = చేఁపలకును, సజ్జనానాం=సాధువులకును, లుబ్ధ...పిశునాః-లుబ్ధక=బోయవాండ్రును, ధీవర = చేఁపలనుబట్టు జాలరివాండ్రును, పిశునాః=కొండెగాండ్రును, జగతి = భూమియందు, నిష్కారణంఏవ = కారణము లేకయే, వైరిణః = శత్రువులు - ఘాతుకు అనుట, ఇచట తృణవిహితవృత్తు లగుమృగములకు లుబ్ధకులు నిష్కారణముగా వైరులు అని యాతీరున నొక్కొక్కటికి యథాక్రమముగా నన్వయము కలుగుటచే క్రమ మను నామాంతరముగల యథాసంఖ్య మలంకారము.

తే. కసవుచే నీటిచే మోదకలనచేత
బ్రతుకు మృగమీనసజ్జనప్రకరమునకు

శబరకైవర్తసూచకజనులు జగతిఁ
గారణము లేనిపగవారు గారె తలఁప. 51

తా. ఇతరుల నొక్కరినిగాని పీడించి పొట్టపోసికొనక గడ్డిపరకలచేత జింక మొదలైన మృగములును, నీళ్ళచేతఁ జేఁపలును, దొరకినదానితోఁ దృప్తినొంది సజ్జనులును దమతమకాలములను గడపుదురు. ఇట్లుండినను మృగములకు బోయవాండ్రును, జేఁపలకు జాలరివాండ్రును, సజ్జనులకుఁ గొండెగాండ్రును గారణము లేకయే విరోధులైయున్నారు.

ఇది నీతిశతకమునందు దుర్జనపద్ధతివర్ణనమన్నది పంచమదశకము.

నీతిశతకము - సుజనపద్ధతి

అవ. దుర్జనపద్ధతికి వ్యతిరిక్తమైనలక్షణములతో సుజనపద్ధతిని నిరూపించువాఁడై మొదట నాదరాతిశయమువలన సుజనులకు నమస్కరించుచున్నాఁడు.

శ్లో॥ వాఞ్ఛా సజ్జనసఙ్గతౌ పరగుణే ప్రీతి ర్గురౌ నమ్రతా
విద్యాయాం వ్యసనం స్వయోషితి రతి ర్లోకాపవాదా ద్భయమ్।
భక్తి శ్శూలిని శక్తి రాత్మదమనే సంసర్గముక్తిః ఖలై
రేతే యేషు వసన్తి నిర్మలగుణా స్తేభ్యో నమః కుర్మహే॥ 52

టీ. సజ్జనసఙ్గతౌ = సాధువులతోడి సాంగత్యమున, వాఞ్ఛా = అభిలాష-దుర్జనులకుంబోలె వెగటుకాదనుట. ఇట్లే దుష్టులవిరుద్ధలక్షణము లెల్లఁ జెప్పఁబడియుం డుట యూహ్యము. సజ్జనసాంగత్యము మోక్షసాధకమగుటచే దానియం దభిలాష యనిభావము. అది మోక్షసాధకమగుట జ్ఞానవాసిష్ఠమునందు * 'మోక్షద్వారే ద్వారపాలా శ్చత్వారః పరికీర్తితాః। శమో విచారః సన్తోష శ్చతుర్థః సాధుసఙ్గమః॥' అనియును, శ్రీమద్భాగవతమున † 'మహత్సేవాం ద్వార మాహు ర్విముక్తేః' అనియు నిందు ‡ 'చేతః ప్రసాదయతి దిక్షు తనోతి కీర్తిం సత్సఙ్గతిః కథయ కిం నకరోతి పుంసామ్' అనియును జెప్పఁబడియున్నవి. పరగుణే = ఇతరులగుణమునందు, ప్రీతిః = సంతోషము-దుష్టులవలె తప్పు పెట్టుట కాదనుట. దీనిని గురించి యిందు 'పరగు

---

* మోక్షద్వారమున, శమము విచారము సంతోషము నాలుగవది సాధ సంగమము అని నలుగురు ద్వారపాలకులుండునట్లు చెప్పబడియున్నారు.

† మహాత్ములను సేవించుటను మోక్షమునకు బోవుద్వారమునుగాఁ జెప్పుదురు

‡ చూడు 23 పుట, 20 శ్లోకము.

పరమాణూన్ పర్వతీకృత్య నిత్యం నిజహృది వికసన్తః సన్తిసన్తః కియన్తః, అని మీఁద జెప్పఁబడుచున్నది. గురౌ=విద్య నుపదేశించువానియందు, నమ్రతా=(భక్తిశ్రద్ధాదరముచే) అణఁగియుండుట-గర్వోద్రేకము లేకుండుట, దీనిని గుఱించి † 'యస్య దేవే పరాభక్తి ర్యథాదేవే తథాగురౌ । తస్యైతే నిఖిలాహ్యర్థాః ప్రకాశన్తే మహాత్మనః॥, అనియు, ‡ 'గురుర్బ్రహ్మా గురుర్విష్ణు ర్గురుర్దేవో మహేశ్వరః । గురుస్సాక్షాత్పరంబ్రహ్మ తస్మై శ్రీగురవే నమః॥, అనియు శ్రుతిస్మృతులు చెప్పుచున్నవి. విద్యాయాం = వేదాంతాది విద్యల నభ్యసించుటయందు, వ్యసనం= ఆసక్తి-విద్య మోక్షసాధనమును బ్రహ్మజ్ఞానము నొసంగునదియు నగుటచే దానియం దాసక్తియని భావము - జూదము మొదలైన వాని యందు కాదనుట, స్వయోషితి = తనభార్యయందు, రతి=సంభోగము - పరభార్యల యందు కాదనుట; ¶'రమ్యం కులస్త్రీరతమ్, అను వచనమునుబట్టి స్వభార్యతో మాత్రమే సుజనులు సుఖింతురని భావము. లోక అపవాదాత్ = లోకనిందవలన, భయం=భయము-సిగ్గుమాలియుండుట కాదనుట, *'లోకాపవాదో బలవానితి సత్యవతీ శ్రుతిః, ఇత్యాదివచనముంబట్టి లోకాపవాదము బలిష్ఠమైన దగుటచే దానికి సుజనులు భయపడుదురనిభావము. శూలిని=పరదైవమగు శివునియందు, (పాఠాం) చక్రిణి=విష్ణువు నందు, భక్తిః=అనురాగము - క్షుద్రదేవతలయందుఁ గాదనుట, ♦ 'శివే భక్తిః శివే భక్తిః' ఇత్యాది వచనములంచు శివభక్తికి శ్రుతులు ప్రాశస్త్యము చెప్పుటవలన శివునియందుభక్తి కలిగియుందురని భావము. ఆత్మదమనే (సతి,) = తన కవమానము కలుగుచుండఁగా, శక్తిః =సామర్థ్యము-పరాక్రమించుట-ఉపశాంతితో (అనఁగా ఓర్పుతో) మిన్నకుండుట కానుట);|| 'అన్యథా భూషణం పుంసాం శమో లజ్జేవ యోషితాం । పరాక్రమః పరిభవే వైయాత్యం సురతేష్వివ' అను వచనముంబట్టి పరిభవము కలిగనేని పరాక్రమము చూపుదురని భావము, ఖలైః (సహ) = దుర్జనులతోడ, సంసర్గముక్తిః = సాంగ

---

§ ఎవనికి దేవునియందును, దేవునియం దెట్లో యట్లే గురువునందును, ఉత్కృష్టమైన భక్తిగలదో యామహాత్మునికే యీ సమస్త విషయములు స్పష్టముగాఁ దెలియుచున్నవి.

§ గురువే బ్రహ్మ, గురువే విష్ణువు. గురువే పరమేశ్వరుఁడు. గురువే సాక్షాత్పరబ్రహ్మము, అట్టి శ్రీగురువునకు నమస్కారము.

† కుల స్త్రీసంభోగ మింపైనది.

♦ లోకనింద బలీయమైన దని చెప్పు శ్రుతి సత్యమైనది.

♦ శివునియందుభక్తి శివునియందుభక్తి.

|| సురతము తప్పఁ దక్కిన కాలమునందు స్త్రీలకు లజ్జవలె, పరిభవములేని కాలమునందుఁ బురుషులకు శమము భూషణ మగును. స్త్రీలకు సురత (కాల) ములందు దిట్టతనము (లజ్జలేమి)వలె, పురుషులకు పరిభవమునందు పరాక్రమము భూషణము.

త్యము వదలుట-వారితో సాంగత్యము చేయఁగోరుట కాదనుట; * దుర్జనం దూరతస్త్యజేత్' † 'దుర్జనః పరిహర్తవ్యః' ఇత్యాదివచనములంబట్టి దుష్టసహవాసము మానుదురని భావము. ఏతే = ఈ (చెప్పఁబడిన), నిర్మలగుణాః=(సజ్జనసాంగత్యము వసించుచున్నవో, తేభ్యః. మహాద్భ్యః = ఆ మహాత్ములకొఱకు, నమస్కుర్మహే= నమస్కరించుచున్నారము. ఇట్టి గొప్పగుణములతోఁ గూడినవారే నమస్కరింపఁ దగినవారని భావము.

మ. సుకృతిశ్రేష్ఠులగోష్ఠియుం బరగుణస్తోమంబునం బ్రీతి దే
శికసంసేవయు విద్యయందు రుచి స్వస్త్రీ కేళి లోకాపవా
దకథాభీతియు విష్ణుభక్తిదమనోవ్యచ్ఛక్తియున్ సాధుదూ
షకసాంగత్య విముక్తియుం గలమహాపావంతులం గొల్చెదన్. 52

తా. సజ్జనసహవాసమును గోరుట, పరులగుణములకు సంతోషించుట, విద్యనుపదేశించు గురువునకు భయభక్తులచే వణఁగియుండుట, వేదాంతాదివిద్యల నభ్యసించుటకాసక్తి, స్వభార్యతో మాత్రము సంభోగించుట. లోకనిందకు వెఱచుట, శివునియందు భక్తి, అవమానము కలిగానేని పరాక్రమించుట, దుర్జనులతోడి సహవాసము వదలుట, యనెడి యీ నిర్మలగుణము లెవ్వరికిఁ గలవో యట్టిమహాత్ములే నమస్కరింపఁ దగుదురుగాన వారికి నమస్కారము.

అవ. సుజనులకు స్వభావసిద్ధములైన గుణములను జెప్పుచున్నాఁడు.

శ్లో॥ విపది ధైర్య మథాభ్యుదయే క్షమా
సదసి వాక్పటుతా యుధి విక్రమః।
యశసి చాభిరతి ర్వ్యసనం శ్రుతౌ
ప్రకృతిసిద్ధ మిదం హి మహాత్మనామ్॥ 53

టీ. విపది = ఆపత్కాలమందు, ధైర్యం=ధైర్యము-నిర్వికారచిత్తము (అనఁగా కలఁతనొందనిమనస్సు) గలిగియుండుట=దీనత్వము కాదనుట; అథ=పిదప, అభ్యుదయే= సంపదయందు, క్షమా = సహించుట-మన్నించుట-ఉగ్రత కాదనుట; సదసి = రాజును విద్వాంసులునుండు) సభయందు. వాక్పటుతా=చక్కఁగామాటాడుశక్తి-లైక సరసవచనరచనాచాతుర్యము - మూఁగవలెనుండుట కాదనుట; యుధి = యుద్ధరంగమందు, విక్రమః=పరాక్రమము-పలాయనము కాదనుట; యశసి = కీర్తియందు, అభిరతిః = సంపాదింపవలయునను కోరిక - అనాదరము కాదనుట; శ్రుతౌ = వేదశాస్త్రము= నభ్యసించుటయందు, వ్యసనం = ఆసక్తి-హేయముగాఁ దలఁచుట కాదనుట; ఇదంల

* దుర్జనుని దూరముననే విడువవలయును.

† దుర్జనుఁడు పరిహరింపవలయువాఁడు.

ఇది-ఈ చెప్పఁబడినదంతయు. మహాత్మనాం=మహానుభావులకు, ప్రకృతిసిద్ధంహి=స్వభావసిద్ధమైనదిగదా!

ఉ. ఆపదలందు ధైర్యగుణ మంచితసంపదలందుఁ దాల్మియున్
భూపసభాంతరాళమునఁ బుష్కలవాక్చతురత్వ మాజి బా
హాపటుశక్తియున్ యశమునం దనురక్తియు విద్యయందు వాం
ఛాపరివృద్ధియున్ బ్రకృతిసిద్ధగుణంబులు సజ్జనాళికిన్. 53

తా. ఆపత్కాలమందు మనోధైర్యము కలిగియుండుట, సంపద కలిగినప్పుడు ఓర్పు కలిగియుండుట, రాజును పండితులును గలసభలందుఁ జక్కఁగా నేర్పుతో మాటలాడుట, యుద్ధమునందుఁ బరాక్రమము నెఱపుట, కీర్తి నార్జింపవలయునను కోరిక, వేదశాస్త్రము అభ్యసించుటయం దాసక్తియు నెడి యీగుణములన్నియు మహాత్ములైనవారికి స్వభావసిద్ధములుగా నుండును.

అవ. సజ్జనులకు మణిసువర్ణాదులచేఁ జేయఁబడు హారకటకాది ప్రసిద్ధభూషణములు భూషణములు గావనియు, వారిభూషణము లా ప్రసిద్ధభూషణములకంటె వేఱువిధముగా నుండు ననియుఁ జెప్పు చున్నాఁడు.

శ్లో॥ కరే శ్లాఘ్యస్త్యాగః శిరసి గురుపాదప్రణయితా
ముఖే సత్యా వాణీ విజయి భుజయో ర్వీర్య మతులమ్।
హృది స్వచ్ఛావృత్తిః శ్రుత మధిగతం చ శ్రవణయో
ర్వినా ప్యైశ్వర్యేణ ప్రకృతిమహతాం మణ్డన మిదమ్॥ 54

టీ. కరే=హస్తమునందు, శ్లాఘ్యః=సకలలోకప్రశస్తమైన, త్యాగః=దానము, మణ్డనం=భూషణము - కంకణములు కాదనుట, ఇందు *'దానేన పాణి ర్నతు కఙ్కణేన' అని మీఁదఁ జెప్పబడుచున్నది. శిరసి=శిరస్సునందు, గురు...ప్రణయితా-గురుపాద=గురువుయొక్క పాదములందు, ప్రణయితా=(మ్రొక్కుటకు) ఆసక్తి (భూషణము)-మణిసువర్ణమయ కోటీరాదులు కావనుట; ముఖే=ముఖమునందు సత్యా, వాణీ=సత్యమైనవాక్కు - నిజముచెప్పుట (భూషణము) - తాంబూలచర్వణాదులు కావనుట; భుజయోః=బుజములందు, అతులం=సమానములేనిదియు, విజయి=జయశీలమైనదియును అగు, వీర్యం=బలము, (భూషణము) - బాహుపురులు మొదలైనవి కావనుట; హృది=(వృత్తిపరముగా) మనస్సునందు,(భూషణపరముగా)వక్షస్స్థలమునందు, స్వచ్ఛావృత్తిః=నిర్మలమైనవ్యాపారము (భూషణము) - హారాదులు కాదనుట; ఇచట స్వచ్ఛవృత్తి మండనముగా నిరూపితముగదా. అయినను స్వచ్ఛవృత్తికి స్థానము అంతరంగము, మండనమునకు స్థానము వక్షము, కాఁబట్టి రెంటికిని బొసఁగునట్లుగా

*చూ॥ నీతిశతకము - పరోపకారపద్ధతి, 68 శ్లోకము.

నారెంటికిని బర్యాయ మగు హృత్ శబ్దమును బ్రయోగించినాఁ డని తెలియవలయును. శ్రవణయోః=రెండుచెవులయందును, అధిగతం=పొందఁబడిన - వినఁబడిన యనుట, శ్రుతం=శాస్త్రము (భూషణము)-కుండలములు కావనుట-ఇందే 'శ్రోత్రం శ్రుతేనైవ న కుణ్డలేన' అనిమీఁదఁ జెప్పఁబడును. ఇదం=ఇది ఈచెప్పఁబడిన దానాదు లన్నియు ననుట, ఐశ్వర్యేణవినా=ధనరత్నసంపత్తి లేకపోయినను, ప్రకృతిమహతాం=స్వభావముచేత మహాత్ములైనవారికి-సుజనత్వము గలవారి కనుట, మణ్డనం = భూషణము, హారకంకణాది ప్రసిద్ధభూషణములకంటె దానాదిరూపములైన భూషణములే లోకోత్తరమైన రామణీయకత్వము గలిగించు నని భావము. భూషణమునకుఁ గారణమైన యైశ్వర్యము లేకపోయినను ఐశ్వర్యమునకు ఫలమైన భూషణము వ్యక్తమగుటచే నిచట నలంకారము విభావన.

చ. కరమున నిత్యదానము ముఖంబున సూనృతవాణి యౌదలం
గురుచరణాభివాదన మకుంఠితవీర్యము దోర్యుగంబునన్
వరహృదయంబునన్ విశదవర్తన మంచితవిద్య వీనులన్
సురుచిరభూషణంబు లివి శూరులకున్ సిరి లేనియప్పుడున్. 54

తా. స్వాభావికముగా సుజనులై యుండుమహాత్ములైశ్వర్యమునలేమిచే హారకంకణాద్యాభరణము లేనివారైనను వారి నాభరణహీనులనుగాఁ దలంపరాదు. వారి యవయవములకుఁ బ్రసిద్ధములైన కంకణాద్యాభరణములకంటె మిక్కిలియు రమణీయములైన యాభరణములు వేఱు గలవు. ఎట్లన, వారిహస్తములకుఁ బ్రశస్తమైన దానమును, శిరస్సునకు గురుచరణప్రణామమును, ముఖమునకు సత్యభాషణమును, భుజములకు జయమునిచ్చునట్టి యసమానబలమును, హృదయమునకు నిర్మలవృత్తియు, చెవులకు శాస్త్రశ్రవణమును అనెడియివియే యాభరణములు, తక్కినయాభరణములిట్లు లోకోత్తరరమణీయము లైనవి గావు.

అవ. సుగుణములు కలిగియుండుటవలన లాభ మేమని యడుగఁగా నవి మిక్కిలి శ్రేయస్కరము లని తెలుపుచున్నాఁడు.

శ్లో॥ ప్రాణాఘాతా న్నివృత్తిః పరధనహరణే సంయమః సత్యవాక్యం
కాలే శక్త్యా ప్రదానం యువతిజనకథామూకభావః పరేషామ్।
తృష్ణాస్రోతోవిభఙ్గో గురుషుచ వినయః సర్వభూతానుకమ్పా
సామాన్యం సర్వశాస్త్రేష్వనుపహతవిధిః శ్రేయసామేష పన్థాః॥

టీ. ప్రాణ అఘాతాత్=ప్రాణహింసనుండి-ప్రాణులను హింసించుటవలననుండి యనుట, నివృత్తిః=నివర్తించుట తొలంగుట, పరధనహరణే=ఇతరులద్రవ్యము నపహరించుటయందు, సంయమః=మనోనిగ్రహమును, కాలే=సమయమందు-సత్యము చేత

వలసినట్టిసందర్భమునం దనుట, సత్యవాక్యం = యథార్థమును జెప్పుటయు, 'ఇచట బ్రాహ్మణార్థే గవామర్థే' ఇత్యాదుల యందు గోబ్రాహ్మణాదులరక్షణకుఁ గాను అసత్యమును బలుకవచ్చునని శ్రుతిచెప్పుటచే నెప్పుడును సత్యమే చెప్పవలయుననుట విహితము కాఁజాలదు. కాఁబట్టి సత్యమును జెప్పఁదగినకాలమందే చెప్పవలయు నని తెలుపుటకై 'కాలే' అని ప్రయుక్తమైనది. శక్త్యా = శక్తిచేత - శక్తికొలఁదిని - ద్రవ్యమునకుదగినట్లుగా, ప్రదానం=దానమును, పరేషాం=ఇతరులయొక్క, యువతి... భావః-యువతిజనకథా = స్త్రీలవృత్తాంతమును జెప్పుటయందు, మూకభావః = మూగతనము - ఏమియుఁజెప్పక మిన్నకుండుట-పరస్త్రీలనుగుఱించి మాటలాడుకొనుటయే కూడదనఁగా షఁక వారిని గోరఁదగదనుట చెప్పవలయునా యనిభావము, తృష్ణా...విభఙ్గః=తృష్ణాస్రోతః=ధనమును పొందవలయుననెడి) యాశాప్రవాహముయొక్క, విభఙ్గః = నిరోధమును - అడ్డగించుటయుఁ, బ్రవాహమువలెఁ బైపైసాగు తనయాశను సాఁగనీక యంతటితో నిలుపుట. గురుషు = గురువులయందు, వినయంచ=నమ్రత్వమును సర్వ...కమ్పా-సర్వభూత=సమస్తప్రాణులయందును. అనుకమ్పా=దయయు, (అనఁబడు ఏషః = ఈ, శ్రేయసాం = అఖండైశ్వర్యము మొదలైన) శ్రేయస్సులకు, లేక, ప్రసన్నులైనవారియొక్క, పన్థాః=మార్గము శ్రేయస్సులను బొందునట్టిమార్గమనుట - ప్రాణాఘాతనివృత్తి మొదలైనవానిరూపముననున్న యీశ్రేయోమార్గమని భావము, సర్వశాస్త్రేషు=సకలశాస్త్రములందును, సామాన్యః = సమానముగా నుండునది - శాస్త్రములన్నియు నీమార్గమును బ్రతిపాదించుచున్నవనుట. మఱియు, అనుపహతవిధిః = కొట్టుపడని (అడ్డగింపఁబడని) యనుష్ఠానముగలది-దీని ననుష్ఠింపఁగా నేయాతంకమును లేక ఫలము కలుగదనుట, లేక, కొట్టుపడనిశాస్త్రవిధులు గలది - అనగా శాస్త్రవిధుల నతిక్రమింపనిది. ఇట్టిసుగుణసంపత్తి సుజనులకే గనుక వారు శ్లాఘ్యులని యాశయము.

మ. పరహింసాపరకీయవిత్తహరణాభావంబు సత్యవ్రతా
దరముం దానపరత్వ మన్యవనితోదంతోక్తి మూకత్వముం
బరతృష్ణాఝరభంజనంబు గురునమ్రత్వంబు సంప్రాణిభృ
త్కరుణాశాస్త్రసమత్వసద్విధులు భద్రప్రాప్తికిన్ మార్గముల్. 55

తా. * ('మాహింస్యాత్సర్వభూతాని' 'అహింసా పరమోధర్మ స్త్వధర్మః ప్రాణినాం వధః' ఇత్యాదిప్రమాణములచే నగ్నిషోమీయయజ్ఞమందుఁ జేయుపశువధను తప్పఁ దక్కినహింస నిషిద్ధమని శ్రుతిచెప్పుటచే) ప్రాణిహింసచేయుటను మాను

* సమస్తభూతములను హింసింపరాదు. హింసచేయమియే పరమధర్మము. ప్రాణులను వధించుటే యధర్మము.

టయు; * 'పరద్రవ్యాణి లోష్టవత్' అను న్యాయమునుబట్టి పరధనాపహరణమందు మనస్సును బోనీక యడంచుటయు; ('బ్రాహ్మణార్థే గవామర్థే' అనునట్లు గోబ్రాహ్మణాదులను రక్షించుటకు నసత్యము చెప్పినను నిషిద్ధము కాదు. అట్టిసమయములందు వానికి బాధకముగు సత్యమైనను నిషిద్ధము కావున సత్యమైనంతమాత్రమున సమయము మెఱుఁగక చెప్పరాదు గాన) సమయమెఱిఁగి సత్యము పలుకుటయు, ('విత్తశాఠ్యం న కారయేత్' అనునట్లు,) శక్తికొలఁది దానము చేయుటయు; † ('స్వప్నే ప్యన్యవధూకథామ్' అనునట్లు, పరస్త్రీలవృత్తాంతముల మూఁగవలె నెంతమాత్రమును బలుకక యూరకుండుటయు; ప్రవాహమువలె మీఁదుమిక్కిలి సాఁగునట్టి యాశను నిలుపుటయు; (గురౌ నమ్రతా' అనునట్లు) గురువులయెడ నడఁకువయు; సమస్తప్రాణులయెడ దయయు ననునిదియే యఖండితైశ్వర్యము మొదలైన శ్రేయస్సులను బొందు మార్గము. మఱియు నిది సర్వశాస్త్రములందును బ్రతిపాదితమై విధ్యుక్తమై, కోరిన కోర్కుల తప్పక నొడఁగూర్చునదియై యొప్పును.

అవ. ఆపదలందును సంపదలందును సజ్జనులమనస్సు ఉండెడి రీతిని జెప్పుచున్నాఁడు.

శ్లో॥ సమ్పత్సు మహతాం చిత్తం, భవే దుత్పలకోమలమ్।
‡ ఆపత్సు చ మహాశైల, శిలాసఙ్ఘాతకర్కశమ్॥ 56

టీ. సమ్పత్సు = సంపదలందు - ధనధాన్య వస్తువాహనాది సమృద్ధులయందు, మహతాం = మహాత్ములయొక్క-సజ్జనులయొక్క యనుట, చిత్తం=మనస్సు ఉత్పలకోమలం=కలువలవలె మెత్తనిదిగా, భవేత్=అగును - కఠినమైనది కాదనుట, ఆపత్సు= ఆపదలందు-దారిద్ర్యము మొదలైన యనర్థసంకటములందు, మహా...కర్కశం - మహాశైల = పెద్దకొండలయొక్క, శిలాసఙ్ఘాత=ఱాలసమూహమువలె, కర్కశంచ = కఠోరమైనదియు, (భవేత్ = అగును) - అధైర్యముచే వికవికలు గాదనుట, వారిమనస్సు ఇచటఁజెప్పఁబడినట్లుండును గాని వేఱువిధమున నుండదు. అట్లుండినయెడల వారు మహాత్ములు కానేరరని భావము. వివేకులు గాని అవివేకులు గాని యిట్టిపద్ధతి నే (అనఁగా

* పరులద్రవ్యములను మట్టిపెళ్ళవలెఁ జూడవలెను.

† స్వప్నమందును పరస్త్రీలను గుఱించిన విషయములను స్మరింపరాదు.

‡ ఇదియే 'సౌజన్యామృతసిన్ధవః పరహితప్రారబ్ధవీరవ్రతాః । వాచాలాః పరవర్ణనే నిజగుణాలాపేచ మౌనవ్రతాః । ఆపత్స్వ ప్యవిలుప్తధైర్యనిలయాః సంపత్స్వనుత్సేకినో । మాభూవ న్ఖలవక్త్రనిర్గతవిషమ్లానాననాః, సజ్జనాః, అని మఱియొకచోటను జెప్పఁబడినది.

ఇట్టిమనోవృత్తులనే యాదరింపఁదగునని తాత్పర్యము). 'మహాశైల' అనుచో శైలము నకు 'మహత్' అను విశేషణము పెట్టుట. అట్టిదాని శిలాసమూహము భేదింపరానిదని తెలుపుటకొఱకని యెఱుఁగునది. ఇందు అలంకారము ఉపమ.

తే. సంపదలు గల్గుతఱి మహాత్మ జనులహృదయ
మభినవోత్పలకోమలం బగుచు వెలయు
నాపదలు వొందునపుడు మహామహీధ
రాశ్మసంఘాతకర్కశం బై తనరు. 56

తా. మహాత్ములగు సజ్జనులయొక్క మనస్సు ధనధాన్యాదిసంపదలు కలిగినప్పుడు గర్వముచేఁ గఠినముగాక కలువపూవువలెఁ గోమలమైనదిగానే యుండును. దారిద్ర్యము మొదలైన యాపదలు కలిగినపుడు దిగులుపడి విలవిలఁబోక పెద్దకొండ యొక్క గండశిలవలె భేదింపరానిదై కఠోరముగా నుండును.

అవ. ఇట్టిసజ్జనవృత్తి సాధారణమైనదికాదు ఇది మిక్కిలి కఠినమైనదని యీక రెండుశ్లోకములచేఁ జెప్పుచున్నాఁడు.

శ్లో॥ ప్రియా న్యాయ్యా వృత్తిర్మలిన మసుభఙ్గేఽప్యసుకరం
త్వసన్తో నాభ్యర్థ్యాః సుహృదపి న యాచ్యః కృశధనః।
విప ద్యుచ్చైర్ధైర్యం పద మనువిధేయంచ మహతాం
సతాం కేనోద్దిష్టం విషమ మసిధారావ్రత మిదమ్॥ 57

టీ. న్యాయ్యా=న్యాయముతోఁ గూడినట్టి నీతియుక్తమైన, వృత్తిః=వర్తనము, ప్రియా=ఇష్టమైనది-(ఇట్టివర్తనమే శ్రేయస్కరముగాన నిదియే యిష్టమైనదిగాని వేఱొకటికాదని భావము.) అసుభఙ్గే అపి = ప్రాణప్రయాణమందును - ప్రాణమునకు కష్టము కలిగినప్పుడుకూడ-ఇంక వేఱొకప్పుడు చెప్పనేల యనిభావము, మలినం=పాపకర్మము, అసుకరం = చేయదగినది కాదు - ఇట్లు చేయుకుండుటయే యైహికాముష్మికఫలప్రదము గాన 'ఆపత్కాలేనాస్తి మర్యాదా=ఆపత్కాలమందు మర్యాద యక్కరలేదు' అను న్యాయము ననుసరించి తగని కార్యము చేయరాదని భావము. అసన్తః=దుష్టులు, న అభ్యర్థ్యాః = ఏ విషయమునందును వేఁడఁదగినవారు కారు - దుష్టులు పేక్షింపఁదగినవారే యగుదురుగాని సజ్జనులనే యే విషయమందుఁగాని వేఁడుకొనఁదగునని భావము. 'న పదాదౌ ఖల్వాదయః-పదాదిని ఖలు మొదలైనవి రాఁగూడదు' అని వామనుఁడు చెప్పియుండుటవలన నిచట 'త్వసన్తః = తు+అసన్తః' అని పదాదిని తు శబ్దము ప్రయోగించుట దోషమైనను కవి ప్రౌఢిచే నట్లు ప్రయుక్తమైనదని తెలియవలయును. సుహృదపి=మిత్రుఁడైనను - ప్రాణప్రియబంధువైన ననుట - ఇఁక తక్కినవారిని జెప్పనేల యని భావము. కృశధనః =

కృశించినధనము గలవాఁడు-ధనములేనివాఁడు, నయాచ్యః=(ధనాదులను) యాచింపఁ దగినవాఁడు కాఁడు. ధనాఢ్యునే ధనాదులకు యాచింపఁదగును గాని ధనహీనుని యాచించుట మిక్కిలి యనుచితముగాన వాఁడెంత ప్రాణమిత్రుఁడుగా నుండినను వానిని యాచింపరాదనుట. విపది=ఆపదయందును, ఉచ్చైః ధైర్యం=అధికమైన ధీరత్వము, 'ఆపత్స్వప్యవిలుప్తధైర్యనిలయాః' 'విపది ధైర్య మథాభ్యుదయే క్షమా' అనునట్లు ఆపదయందు ధైర్యము గలిగియుండవలయునే కాని భయముచే విలవిలఁ బోరాదని భావము. మహతాం = మహాత్ములకు, అనువిధేయం = అనుకూలమైన, పదం=వ్యవసాయము-పూనిక (అనెడి), ఇదం = ఈ, విషమం = (అసాధారణమైన దగుటచే) దుష్కరమైన * అసిధారావ్రతం = కత్తివాఁదరవంటి వ్రతము, సతాం = సత్పురుషులకు, కేన = ఎవనిచేత, ఉద్దిష్టం = ఉపదేశింపఁబడినది - అది వారికి స్వ[...] స్సిద్ధమైనదే కాని యొకరిచేతను ఉపదేశింపఁబడినది కాదని భావము - అసిధారా వ్రత మనఁగా, కత్తివాఁదరవలె వాఁడియైనదని కాని లేక కత్తివాఁదరను ద్రిప్పుసాధనవలె మిగుల మెలఁపుతోను హెచ్చరికతోను జేయఁదగిన వ్రతమని కాని లేక కత్తివాఁదరతో వ్యవహరించువారియొక్క (అనఁగా వీరులయొక్క) వ్రతమని కాని యర్థము గ్రహింప వలయును.

మ. అసమానప్రియుఁ డీవ ర్తనము ప్రాణాంతంబునందున్ మలీ
మస మగ్రాహ్య మదిష్టయాచన మసంకల్పత్వార్థనాభావమున్
వ్యసనావాప్తిని ధైర్యమున్ బుధజనాకల్యంతానుకూలత్వ మీ
యసిధారావ్రతచర్య యెవ్వఁడు మహాత్ముల్ కేకికిం దెల్పెనో. 57

తా. న్యాయమైన వర్తనమునే యిష్టపడుట, ప్రాణసంకటము కలిగినపుడును[...] దుష్కార్యములు చేయకుండుట, ఎట్టి విషయమునందుఁ గాని దుష్టులను బో[...] యాచింపకుండుట, ఆపత్కాలమందు మిక్కిలి ధైర్యము కలిగియుండుట, మహాత్ము[...] కనుకూలము లయిన ప్రయత్నము లనే చేయుట, అనెడి యీదుష్కరమైన అసిధా[...] వ్రతము సజ్జనులకు స్వభావముచేతనే కలుగును గాని యొకరి యుపదేశముచ[...] వచ్చునది కాదు.

---

* 'అసిధారావ్రతమ్-అసిధారాంయాం వదన్తి దుష్కరం వ్రతమ్' కత్తి[...] దరమీఁద నిలుచుకొనుటవలె దుష్కరమైన వ్రతము అని కొందఱిమతము. 'యత్రై[...] శయనస్థాపి ప్రమదా నోపభుజ్యతే॥ అసిధారావ్రతం నామ వదన్తి మునిపుఙ్గవా[...] అనునట్లు కాంత తనతోడఁగూడ నేకశయ్యను పరుండుచున్నదైనను దాని[...] భోగింపకుండినట్టి నియమము అసిధారావ్రతము. లేక, 'శయనే మధ్యే ఖ[...] నిధాయ స్త్రీపుంసౌ యత్ర బ్రహ్మచర్యేణ స్వపతస్తత్' పడుకనడుమఁ గత్తిను[...] యందు స్త్రీపురుషులిరువురు పరుండి బ్రహ్మచర్యముతో నిదురపోవునట్టి నియమ[...] లేక, 'యువా యువత్యా సార్ధం యన్ముగ్ధ భర్తృవదాచరేత్ ॥ అంతర్నివృత్త[...]

శ్లో॥ ప్రదానం ప్రచ్ఛన్నం గృహ ముపగతే సంభ్రమవిధిః
ప్రియం కృత్వా మౌనం సదసి కథనం చాప్యుపకృతేః।
అనుత్సేకో లక్ష్మ్యాం నిరభిభవసారాః పరకథాః
సతాం కేనోద్దిష్టం విషమ మసిధారావ్రత మిదమ్॥ 58

టీ. ప్రచ్ఛన్నం = రహస్యమైన, ప్రదానం = దానమును - రహస్యదానమునకే మహాఫలము కలుగుననుటవలన దానమును ప్రకాశముగాఁ జేయరాదనిభావము. గృహం ప్రతి=తనయింటిని గూర్చి, ఉపగతేసతి=యాచకుఁడు రాఁగా, సంభ్రమవిధిః=(ఎదురుకొనుట వందనము చేయుట మొదలైన) సంభ్రమముతోఁగూడిన వ్యాపారములు చేయుటయు-అలక్ష్యముగా నూరకుండక లేచి యెదుర్కొనుట మొదలైనయాదరణలు త్వరపడి చేయుటయు - ఇట్లు చేయుటయే శాస్త్రోక్తమైన యాచారము గనుక విముఖముగా నుండరాదనిభావము. ప్రియం=(ఆయతిథికి) ఇష్టమైనదానిని, కృత్వా = చేసి, మౌనం=ఊరకుండుటయు-చేసినదానిని చెప్పకొన కుండుటయు ననుట. 'కృతస్యాపరికీర్తనమ్' 'నదత్వాపరికీర్తయేత్' అను మనుస్మృతినిఁబట్టి చేసినమేలును ప్రకటించుకొనకుండుటయు నని భావము, సదసి = (రాజులు పండితులు నుండు) సభయందు, ఉపకృతేః=ఒకరు తమకుఁ జేసిన యుపకారముయొక్క, కథనం = చెప్పుటయు - చెప్పక మిన్నకుండుట గాదనుట, అట్లు చెప్పనియెడల కృతఘ్నత కలుగును గనుక చెప్పకొనఁదగుననిభావము. లక్ష్మ్యాం = సంపదయందు, అనుత్సేకః = గర్వము లేమియు-మదాంధత్వము కాదనుట 'సమ్పత్స్వనుత్సేకినః' అని చెప్పి యున్నట్లు గర్వములేకుండుట యనిభావము. నిరభిభవసారాః=నిందింపమియే సారముగాఁ గలిగిన నిందించుటయే లేనట్టి, పరకథాః = ఇతరపురుషులను గూర్చిన ప్రస్తావములును-ఇతరులను గూర్చి ముచ్చటించునపుడు వారిని గొంచెమైనను నిందింపకుండుటయు ననుట 'ఆత్మప్రశంసాం పరగర్హాంచ వర్జయేత్' అను స్మృతి ప్రకారమున ఒకరిని నిందింపకుండుట యని భావము. (అనెడి) ఇదమ్ = ఈ విషమం = దుష్కరమైన, అసిధారావ్రతం=అసిధారావ్రతము, సతాం=సజ్జనులకు, కేన = ఎవనిచేత, ఉద్దిష్టం = ఉపదేశింపఁబడినది-స్వతస్సిద్ధమైనదే కాని ఒకరిచే నుపదేశింపఁబడినది కాదనుట.* సముచ్చయాలంకారము.

మ. పొసఁగం దానము గుప్తమూర్తి భవనంబుం జేరుచో సంభ్రమో
ల్లసదుత్థానవిధానముం బ్రియవిధుల్ గావించి మౌనంబు రా

స్యాన్న్య దసిధారావ్రతం స్మృతమ్' ఒక యౌవనవంతుఁడు తనయువతితోఁ గలసియుండియు మనస్సున సంగమును వదలినవాఁడై మిక్కిలి వేలయగు భర్తవలె నే వికారమును బొందక దానియెడల నడుచుకొనునట్టి నియమము; అనియు కొందఱిమతము.

జనసభన్ మిత్రకృతప్రకాశనము గుణత్యాసకర్మ వైముఖ్య మీ
యసిధారావ్రతచర్య యెవ్వఁడు మహార్యశ్రేణికిం దెల్పెనో. 58

తా. రహస్యముగా దానముచేయుటయు, యాచకుఁ డింటికివచ్చినపుడు మొగము త్రిప్పుకొని మిన్నకుండక యెదుర్కొని వందనాదులు సంభ్రమముతోఁ జేయుటయు, వాని కిష్టమైనదానిని జేసి చెప్పుకొనకుండుటయు, రాజులు పండితులు నుండు సభయందు తమ కొకరు చేసిన యుపకారమును జెప్పుటయు, సంపద గలిగినపుడు గర్వములేకుండుటయు, పరులవిషయములను నిందారహితముగా ముచ్చటించుటయు, ననెడి యీదుష్కరమైన యసిధారావ్రతము సజ్జనులకు స్వభావసిద్ధమైనదే కాని ఎవరి యుపదేశముచేతను వచ్చినది కాదు.

అవ. అధములు, మధ్యములు, ఉత్తములు అను నీ మువ్వురి యొక్క వృత్తులను దెలియఁ జేయుచున్నాఁడు.

శ్లో॥ సన్తప్తాయసి సంస్థితస్య పయసో నామాపి న శ్రూయతే
ముక్తాకారతయా తదేవ నలినీపత్త్రస్థితం దృశ్యతే।
అన్తస్సాగరశుక్తిమధ్యపతితం తన్మౌక్తికం జాయతే
ప్రాయేణాధమమధ్యమోత్తమజుషా మేవంవిధా వృత్తయః॥ 59

టీ. సన్తప్తఅయసి=చక్కఁగా కాలినయినుమునందు, సంస్థితస్య=ఉన్నట్టి-ఉంపబడినట్టి యనుట, పయసః=జలముయొక్క, నామఅపి = పేరుమాత్రముకూడ, నశ్రూయతే = వినఁబడదు - మొదలంట నశించుచున్నదనుట - దానిపేరే లేనపుడు దాని స్వరూపమును జూచుట యెక్కడిదని భావము, తదేవ = అదియే-ఆజలమే, నలినీపత్రస్థితంసత్ = తామరపాకునందున్నదై, ముక్తాకారతయా = ముత్యముయొక్క యాకారముతో-ముత్యమువలెననుట, దృశ్యతే=చూడబడుచున్నది-ముత్యమువలెనే యుండును గాని ముత్యమే కాదనుట, తత్ = ఆజలమే, అన్త...పతితం సత్ - అన్తస్సాగర = సముద్రములోపలఁగల, శుక్తి = ముత్తెపుఁజిప్పయొక్క. మధ్య = నడుమ - కడుపునందనుట, పతితంసత్ = పడినదై, మౌక్తికం=ముత్యముగా, జాయతే=పుట్టుచున్నది. మంచిముత్యముగా పరిణమించు చున్నదనుట. ప్రాయేణ=తఱచుగా, అధమ మధ్యమ ఉత్తమ జుషాం=నీచమైనవియు, నడితరమైనవియు హెచ్చైనవియు నగు ఆశ్రయమును బొందినవారికి, ఏవం విధాః = ఇటువంటి, వృత్తయః = వ్యాపారములు (కలుగుచున్నవి) ఇందు యథాక్రమముగా అన్వయముండుటవలన యథాసంఖ్యాలంకారము. మన మాశ్రయించిన దెట్టిదియో అట్టిస్థితియే మనకుఁ గలుగుచున్నది గాన 'నీచాశ్రయో నకర్తవ్యః కర్తవ్యో మహదాశ్రయః' అన్నట్లు గొప్పదానినే యాశ్రయింప వలయు నని యాశయము,

ఉ. నీరము తప్తలోహమున నిల్చి యనామకమై నశించు నా
నీరమె ముత్యమట్లు నళినీదళసంస్థితమై తనర్చు నా
నీరమె శుక్తిలోఁ బడి మణిత్వము గాంచు సమంచితప్రభం
బౌరుషవృత్తు లిట్లధమమధ్యము నుత్తముఁ గొల్చువారికిన్. 59

తా. మిక్కిలికాలియున్న యినుమునందు జలమును పోసినయెడల నది పేరు కూడ తెలియనట్లు మొదలంట నశించుచున్నది. ఆజలమే తామరాకుమీదఁ బడి తళతళలాడుచు నిజమైన ముత్యము కాకపోయినను ముత్యమువలె కానఁబడుచున్నది. అదియే సముద్రమధ్యముననున్న ముత్తెపుఁజిప్పలోపలఁబడి నిజమైనముత్యమే యగుచున్నది. కావున అధములు మధ్యములు ఉత్తములు నైనవానిని ఆశ్రయించినవారికి తఱుచుగా నీరీతినే అధములు మధ్యములు ఉత్తములు నైన వ్యాపారములు వరుసగాఁ గలుగుచున్నవి.

అవ. పుణ్యము లాచరించువారికే మంచి పుత్రమిత్ర కళత్రములు కలుగునని చెప్పుచున్నాఁడు.

శ్లో॥ ప్రీణాతి యస్సుచరితైః పితరం స పుత్రో
యద్భర్తు రేవ హిత మిచ్ఛతి తత్కళత్రమ్।
తన్మిత్ర మాపది సుఖేచ సమక్రియం య
దేతత్త్రియం జగతి పుణ్యకృతో లభన్తే॥ 60

టీ. యః = ఎవ్వఁడు, సుచరితైః = (చెప్పినట్లు చేయుట మొదలైన) మంచి నడవడులచేత, పితరం = తండ్రిని, ప్రీణాతి = సంతోషింపఁజేయునో, సః పుత్రః = వాఁడే పుత్రుఁడు = పున్నామనరకమునుండి కాపాడువాఁడు అను వ్యుత్పత్తి ప్రకారముగా * పుత్రశబ్దమునకుఁ దగినవాఁడనుట, యత్=ఏది, భర్తుః = పెనిమిటికి, హితం=హితమైనదానిని, ఇచ్ఛతి=(చేయుఁ) గోరుచున్నదో, తదేవ=అదియే, కళత్రం=భార్య-నయిచ్చవచ్చినట్లు నడచుకొనుట్టినది కాదనుట యత్ = ఏది - ఎవఁడనుట, ఆపది = ఆపత్కాలమందును, సుఖేచ = సంపత్కాలమందును, సమక్రియం = సమానమైన వృత్తి గలదో - ఒక్కవిధముననే నడచుకొనునో, తదేవ = అదియే - వాఁడే యనుట, మిత్రం=మిత్రము-స్నేహితుఁడు - ఆపదవచ్చినపుడు విడచుటయు సంపదవచ్చినప్పుడు

* జీవతో వాక్యకారణాత్ ప్రత్యబ్దం భూరిభోజనాత్। గయాయాం పిణ్డదానేన త్రిభిః పుత్రస్య పుత్రతా. తలిదండ్రులు జీవించియుండఁగా వారు చెప్పినట్లు నడచుకొనుట, వారు గతించిన వెనుక ప్రతిసంవత్సరము శ్రాద్ధమున మిక్కిలిభోజనము పెట్టుట, గయయందు వారికి పిండములు పెట్టుట, అను నీమూఁటిచే పుత్రునికి పుత్రత్వము కలుగుచున్నదిః అని స్మృతి.

అనువర్తించుటయుఁ గలవాఁడు మిత్రుఁడు కాఁడనుట. ఏతత్ త్రయం = ఈమూటిని ముగ్గురిననుట, జగతి=పుడమియందు, పుణ్యకృతః=ధన్యులు, లభన్తే=పొందుచున్నారు-పుణ్యహీనులు పొందరనుట. ఇట్టి పుత్రమిత్రకళత్రములు మహాపుణ్యమువలననే కలుగుదురుగాన పుణ్యముచేయువారే వారిని బొందుదురని భావము.

చ. జనకుని బూజలం గడుఁ బ్రసన్నుని జేయునతండు పుత్రుఁడే
వనిత హితంబుఁ గోరునదియె సత్కళత్రమే
జనుఁడు విపత్తిసౌఖ్యసదృశక్రియుఁ డాతఁడు మిత్రుఁ డీత్రయం
బరువు జగతిన్ లభించుఁ గడుఁ బుణ్యముఁ జేసినయట్టివారికిన్. 6…

తా. మంచినడవడిచేఁ గన్నతండ్రిని సంతోషపెట్టువాఁడే పుత్రుడు. పెనిమిటికి హితము గోరునదియె పెండ్లము. ఆపదయందుఁగాని సంపదయందుఁగాని సమముగా చెలిమికలిగి యుండువాఁడే చెలికాఁడు. లోకమున నిట్టి ముగ్గురును పుణ్యాత్ములకే కలుగుదు.

అవ. సజ్జనులు మిక్కిలియు గొప్పతనముగలవా రగుటచే నందఱికిని బూజ్యు లనుచున్నాఁడు.

శ్లో॥ నమ్రత్వేనోన్నమన్తః పరగుణకథనైః స్వాన్గుణాన్ ఖ్యాపయన్తః
స్వార్థాన్సమ్పాదయన్తో వితతపృథుతరారమ్భయత్నాః పరార్థే।
క్షాన్త్యైవాక్షేపరూక్షాక్షరముఖరముఖాన్ దుర్జనాన్ దుఃఖయన్తః
సన్తస్సాశ్చర్యచర్యా జగతి బహుమతాః కస్య నాభ్యర్చనీయాః॥

టీ. నమ్రత్వేన=అణఁకువచేత, ఉన్నమన్తః=ఉన్నతిని పొందుచున్నట్టివారును అణఁకువయే యున్నతికి హేతువు గాన దానిచే నున్నతిని బొందుచున్నవారనుట. పరగుణకథనైః = ఇతరులయొక్క సుగుణములను వర్ణించుటచే - తమగుణములను వర్ణించుకొనుట చేతఁగాదనుట, స్వాన్ గుణాన్ = (సౌజన్యము పొందదైన) తమయొక్క గుణములను, ఖ్యాపయన్తః=ప్రకటించుచున్నవారును - ఒకరిగుణములనువర్ణించుటయే తమసుగుణములు ప్రకటితమగుటకు హేతువుగాన అట్లు వారిని వర్ణించుట తమసుగుణములే ప్రకటింపఁబడుచున్నవని భావము. పరార్థే = పరులయొక్క ప్రయోజనమందు, వితత...యత్నాః-వితత = విస్తరించినదైన. పృథుతర = మిక్కిలి గొప్ప… యగు, ఆరమ్భ = కార్యములయందు, యత్నాః సన్తః=పూనికగలవారై, స్వార్థాన్ తమప్రయోజనములను, సంపాదయన్తః = సంపాదించుకొనుచున్న వారును - ఒ… గూర్చుకొనుచున్నవారనుట-వారు పరులకొఱకు గొప్పకార్యములను జేయఁబూనఁ… వారికార్యములను పరులుతామై సాధించి యిచ్చుచున్నారనుట - తమ కార్య… లనుమాత్రమే చూచుకొన్నవారు కాదనుట, 'వితత' శబ్దము 'యత్న'ము…

విశేషణము, క్షాన్త్యైవ=ఓర్పుచేతనే ఉగ్రతచేత కాదనుట, ఆక్షే...ముఖాన్ - ఆక్షేప=నిందచేత, రూక్ష=పరుషములైన, అక్షర = వాక్యములచేత, ముఖర=శబ్దించుచున్న కఠినవాక్యములను వదరుచున్నయనుట, ముఖాన్ = ముఖములుగల, దుర్జనాన్=దుష్టులను, దుఃఖయన్తః = సంతాపము నొందునట్లు చేయువారును - తమయోర్పే దుష్టులకు హృదయశల్యమువలె బాధించును గాన నాయోర్పుచేతనే వానిని దుఃఖింపఁజేయుచున్నారని భావము. ఇట్లు కావుననే, సాశ్చర్యచర్యాః = మిక్కిలియాశ్చర్యకరమైన చరిత్రముగలవారైన, సన్తః=సత్పురుషులు, జగతి=లోకమునందు, బహుమతాః సన్తః= గొప్పగా నెంచఁబడినవారై, కస్య=ఎవ్వరికి, న అభ్యర్చనీయాః = పూజింపఁదగినవారు కారు, అందఱికిని బూజింపఁదగినవారేయగుదురని భావము. విరోధాభాసాలంకారము.

చ. నతిఁ దగుచున్ మహోన్నతిఁ దనర్చుచు నన్యగుణోక్తిచే గుణో
న్నతిఁ బ్రకటించుచుం బరజనప్రియకార్యసమర్థతన్ స్వమం
చితనిజకార్యసంగ్రహముఁ జేయుచు నిష్ఠురవాదులన్ క్షమా
ధృతి నిరసించుచుం బరఁగుసద్ధీరులు పూజ్యులు గారె యేరికిన్, 61

తా. సజ్జనులు అణఁకువచేతనే యౌన్నత్యమును బొందుదురు. పరులగుణముల వర్ణనసేయుటచేత తమసౌజన్యాదిగుణములను బ్రకటింతురు. పరులకొఱకు గొప్పకార్యములను జేయుటయందు మిక్కిలి పూనిక గైకొని పాటుపడుటవలన తమకార్యముల నొడఁగూర్చుకొందురు. తమ్ముఁ బరుషముగా మాటలాడుదుష్టులను తమయోర్పుచేతనే సంతాపము నొందునట్లు చేయుదురు. కావున వారిచరిత్రలు మిక్కిలి యాశ్చర్యకరములై లోకమునందంతట వారికి మిక్కిలి మెప్పుకలిగించుచున్నవి. కాన నట్టివా రందఱికిని బూజనీయులే యగుదురు.

ఇది నీతిశతకమునందు సుజనపద్ధతివర్ణన మన్నది షష్ఠదశకము.

నీతిశతకము - పరోపకారపద్ధతి.

అవ. సౌజన్యమునకు పరోపకారమే ఫలముగావున సుజనపద్ధతి నిరూపించిన వెనుక పరోపకారపద్ధతిని వర్ణించుచున్నాఁడు,

శ్లో॥ భవన్తి నమ్రాస్తరవః ఫలోద్గమై
ర్నవామ్బుభి ర్భూరివిలమ్బినో ఘనాః।
అనుద్ధతా స్సత్పురుషా స్సమృద్ధిభిః
స్స్వభావ ఏవైష పరోపకారిణామ్॥ 62

టీ. తరవః=(పనస మామిడి మొదలైన) వృక్షములు, ఫలఉద్గమైః=పండ్లభారములచేత, నమ్రాః =వంగినవిభవన్తి=అగుచున్నవి. ఘనాః=మేఘములు, నవామ్బుభిః (ఉపలక్షితాః సన్తః) = క్రొత్తనీళ్ళతోఁ (గూడినవై), భూరి విలమ్బినః = మిక్కిలి వ్రేలాడునవి-జలభారముచే క్రిందుగా మిక్కిలితగ్గి సంచరించునవి యనుట, (భవన్తి= అగుచున్నవి) సత్పురుషాః=సజ్జనులు, సమృద్ధిభిః (ఉపలక్షితాఃఅపి)=సంపదలతోఁ (గూడియున్నవారైనప్పటికిని), అనుద్ధతాః = ఉద్ధతిలేనివారు-ఉగ్రులుకానివారనుట, (భవన్తి=అగుచున్నారు). 'అనర్థితాః' అను పాఠమునందు యాచించబడని వారని యర్థము. పరులు తమ్ము యాచించుట నక్కఱలేకయే వారికి తాము హితములు సేయుదురని భావము. ఏషః=ఇది-ఈ నమ్రత్వము మొదలైనవి యనుట, పరోపకారిణాం=పరులకు హితముసేయుటయందు దాసక్తులైనట్టివారికి, స్వభావ ఏవ =స్వభావమే-స్వతస్సిద్ధమైనదేకాని తెచ్చిపెట్టుకొన్నది గాదనుట, * మహాత్ములకుఁ బరోపకారముసేయుట స్వాభావికముగుటవలన వారు దానిచేఁ గలుగుక్లేశమును క్లేశముగా గణింప రనుట-అలంకారము అర్థాంతరన్యాసము.

తే. తరువు లతిరసఫలభారగురుతఁ గాంచు
నింగి వ్రేలుచు నమృత మొసంగు మేఘుఁ
డుద్ధతులు గారు బుధులు సమృద్ధిచేత
జగతి నుపకర్తలకు నిది సహజగుణము. 62

తా. పనసరసాలాదివృక్షములు ఫలభారముచే నమ్రములై (వంగి) యున్నవి. మేఘములు నూతనజలభారముచే క్రిందుఁగాఁదగ్గి యంతరిక్షమున సంచరించుచున్నవి. సుజనులు సకలసంపదలతోఁ గూడియున్నవారైనను గర్వముచే మిట్టిపడువారు కారు. (లేక యాచింపఁబడకయే దానముసేయుదురు). ఈ నమ్రత్వము మొదలైనవి పరోపకారులకు సహజగుణములేకాని వేఱుకావు.

అవ. పరోపకారులకు ముఖ్యములైన యలంకారములను జెప్పుచున్నాఁడు.

శ్లో॥ శ్రోత్రం శ్రుతేనైవ న కుణ్డలేన, దానేనపాణి ర్నతు కఙ్కణేన।
విభాతి కాయః కరుణాపరాణాం, పరోపకారేణ న చన్దనేన॥ 63

---

* పరోపకారాయ ఫలన్తివృక్షాః పరోపకారాయ వహన్తి నద్యః । పరోపకారాయ చరన్తి గావః పరోపకారార్థమిదం శరీరమ్॥' వృక్షములు ఫలించుటయు నదులు ప్రవహించుటయు గోవులు చరించుటయుఁ బరోపకారముకొఱకే. ఈ శరీరమును పరోపకారముకొఱకే అనుభవనము నిట తెలిపియున్నది.

టీ. కరుణాపరాణాం=దయాళువులైన వారికి-పరోపకారులకనుట, శ్రోత్రం= చెవి, శ్రుతేనఏవ = (ధర్మశాస్త్రములను) వినుటచేతనే, విభాతి = ప్రకాశించుచున్నది, కుండలేన = (సువర్ణమణిమయమైన) కర్ణాభరణముచేత, న (విభాతి) = ప్రకాశింపదు. పాణిః=చేయి, దానేన=(సత్పాత్రమునకుఁజేయు)దానముచేత, విభాతి=ప్రకాశించుచున్నది), కఙ్కణేన తు=కంకణముచేతనో, న(విభాతి)=ప్రకాశింపదు. కాయః= దేహము, పరోపకారేణ=పరులకు హితముచేయుటచేత, (విభాతి=ప్రకాశించుచున్నది) చన్దనేన=చందనముచేత-న(విభాతి)=ప్రకాశింపదు. మహాత్ములకు నశించునట్టి కుండలాదులు అభరణములు కావు. శాస్త్రశ్రవణము మొదలైనవియే వారికి సహజములైన యాభరణము అని భావము. అలం. పరిసంఖ్యా.

తే. అమరుఁ జెవి శాస్త్రమునఁ గుండలమునఁ గాదు
వలయమున నొప్పు దీవిచేఁ జెలయుఁ బాణి
యురుదయాఢ్యుల మేను పరోపకార
కలన రాణించు గంధంబువలనఁ గాదు. 63

తా. దయాళువులైన పరోపకారశీలురయొక్క కర్ణములకు శాస్త్రశ్రవణమే యలంకారముకాని కుండలములుకాదు. వారిహస్తములకు సత్పాత్రదానమే యలంకారముగాని కడియములుకాదు. వారిదేహమునకు పరోపకారమే యలంకారముగాని కస్తూరి పచ్చకర్పూరము మొదలైనవానితో మెదిపిన చందనపుఁబూఁత కాదు.

అవ. 'అనర్థితాః సత్పురుషాః' సత్పురుషులు యాచింపఁబడకయే దానముచేయుదురు, అని చెప్పినదానినే మరలవిస్తరించిచెప్పుచున్నాఁడు.

శ్లో॥ పద్మాకరం దినకరో వికచం కరోతి
చన్ద్రో వికాసయతి కైరవచక్రవాలమ్ ।
నాభ్యర్థితో జలధరోఽపి జలం దదాతి
సన్తః స్వయం పరహితే విహితాభియోగాః ॥ 64

టీ. దినకరః = సూర్యుఁడు, అభ్యర్థితః అపి = యాచింపఁబడని వాఁడైనను, పద్మాకరం=తామరతంపరను, వికచం=వికసించినదానినిగా, కరోతి=చేయుచున్నాఁడు, చంద్రః=చంద్రుఁడు, (అట్లే యాచింపఁబడనివాఁడైనను) కైరవచక్రవాలం-కైరవ= తెల్లగలువలయొక్క, చక్రవాలం = సమూహమును, వికాసయతి=వికసింపఁజేయుచున్నాఁడు. జలధరః=మేఘుఁడు, (యాచింపబడనివాఁడైనను,) జలం=జలమును, దదాతి=ఇచ్చుచున్నాఁడు-వర్షించుచున్నాఁడనుట, సన్తః=సత్పురుషులు, స్వయం= తమంతటనే - ఒకరిచే యాచింపఁబడకయే యనుట; పరహితే = పరులకు హితము

చేయుటయందు, విహిత అభియోగాః=చేయబడిన అభినివేశముగలవారు - పరోపకారమందు తమంతటనే యభినివేశముగలవారుగాని యొకరుచెప్పుటచేత కాదనుట. ఇట్టివారికి పరోపకారముచేయుట యుక్తమేయని భావము. అలం. అర్థాంతరన్యాసము.

తే. ద్యుమణి పద్మాకరము వికచముగఁ జేయుఁ
గుముదహర్షంబు గావించు నమృతసూతి
యర్థితుఁడు గాక జల మిచ్చు నంబుధరుఁడు
సజ్జనులు దారె పరహితాచరణమతులు. 64

తా. సూర్యుడు యాచింపఁబడకయే తామరలను వికసింపఁజేయుచున్నాఁడు. చంద్రుఁడును యాచింపఁబడకయే కలువలను వికసింపఁజేయుచున్నాఁడు. మేఘుఁడును యాచింపఁబడకయే జలమును గురియుచున్నాఁడు. కావున సత్పురుషులు ఒకరుకోరుటవలనఁగాక తమంతటనే బరులకు హితము సేయఁజూత్తురు.

అవ. పురుషులు తమ తమ వ్యాపారములం గలతారతమ్యము వలనను త్తమమధ్యమాదిభేదములను బొందుచున్నారని చెప్పుచున్నాఁడు.

శ్లో॥ ఏతే సత్పురుషాః పరార్థఘటకాః స్వార్థాన్ పరిత్యజ్య యే
సామాన్యాస్తు పరార్థ ముద్యమభృతః స్వార్థావిరోధేన యే।
తేఽమీ మానుషరాక్షసాః పరహితం స్వార్థాయ నిఘ్నన్తి యే
యేతు ఘ్నన్తి నిరర్థకం పరహితం తే కే న జానీమహే॥ 6

టీ. యే=ఏపురుషులు, స్వార్థాన్=తమసొంతప్రయోజనములను, పరిత్యజ్య=విడిచి, పరర్థఘటకాః-పర=ఇతరులయొక్క, అర్థ=ప్రయోజనములను, ఘటకాః=ఘటింపఁజేయువారో-ఒడఁగూర్చునట్టిశీలముగలవారో. ఏతే=(అ) వీరు, సత్పురుషాః=మంచిపురుషులు-పురుషులలో నుత్తము లనుట. యేతు=ఎవరైతే. స్వార్థావిరోధేన-స్వార్థ=తమప్రయోజనములకు, అవిరోధేన=విరోధములేమిచే-భంగము కలుగకుండునట్లు-తమప్రయోజనముల నిర్వహించుకొనుచునే యనుట, పరార్థం=ఇతరులకొఱకు ఇతరులప్రయోజనముల నిర్వహించుకొఱకనుట, ఉద్యమభృతః = పూనికగలవారో (తే=వారు), సామాన్యాః=సాధారణపురుషులైనవారు-మధ్యమపురుషులనుట. యే=ఎవరైతే, స్వార్థాయ=తమప్రయోజనముకొఱకు, పరహితం=ఇతరులకుహితమైనదానిని నిఘ్నన్తి=నాశము సేయుదురో, తే అమీ=ఆవీరు, మానుషరాక్షసాః = మనుష్యుల చెప్పఁబడు రాక్షసులు-మనుష్యులని పేరుకలిగినను క్రూరాచారములను బట్టి రాక్షసు యగుదు రనుట - పురుషులలో అధములనిభావము. యేతు=ఎవరైతే, నిరర్థకం= నిష్ఫలముగా-ఏప్రయోజనముగాని కలుగకపోయినను అనుట. పరహితం=ఇతరుల హితమైనదానిని, ఘ్నన్తి=చెడగొట్టుచున్నారో, తే=వారు, కే=ఎవరో-ఎట్టివారో

న జానీమహే=ఎఱుఁగము. ఈ చెప్పఁబడిన ఉత్తములు మొదలైన మూఁడువిధముల పురుషులకంటెను వీరు మిక్కిలి వేఱువిధముగా నుండుటవలన వీ రిట్టివారని తెలియఁజాలమనుట. కావుననే వీరుపరమనీచులని తెలియునది. ఇట్లుచెప్పఁబడిన యుత్తమాది పక్షములలో నేది మేలైనదో దానిని ఆయుష్మంతుఁడైనవాఁ డాశ్రయింపవలయు నని భావము.

మ. తమకార్యంబుఁ బరిత్యజించియుఁ బరార్థప్రాపకుల్ సజ్జనుల్
దమకార్యంబుఘటించుచున్ బరహితార్థవ్యాపృతుల్ మధ్యముల్
దమకై యన్యహితార్థఘాతుకజనుల్ దైత్యుల్ వృథాన్యార్థభం
గము గావించెడువార లెవ్వరో యెఱుంగఁగన్ శక్యమే యేరికిన్.

తా. తమకార్యములను విడిచి పరులప్రయోజనముల నొడఁగూర్చునట్టి వారుత్తములు, తమకార్యములకు భంగము లేకుండ నెఱవేర్చుకొనుచునే యితరులకార్యములను సైతము నిర్వహించుటకుఁ బూనునట్టివారు మధ్యములు. తమకార్యముల నెఱవేర్చుకొనుటకొఱకై పరులకార్యములను జెడగొట్టువారు మనుష్యు లనఁబడు రాక్షసులేగాన నధములు. తమ కేప్రయోజనముగాని కలుగకయే పరులకార్యములను జెఱుచునట్టి వారిని ఎట్టివారని చెప్పవచ్చునో తెలియకున్నది.

అవ. నిజమైన మిత్రుని యొక్క లక్షణములను జెప్పుచున్నాఁడు.

శ్లో॥ పాపాన్నివారయతి యోజయతే హితాయ
గుహ్యం నిగూహతి గుణాన్ ప్రకటీకరోతి
ఆపద్గతం చ న జహాతి దదాతి కాలే
సన్మిత్రలక్షణ మిదం ప్రవదన్తి సన్తః॥ 66

టీ. పాపాత్=పాపము చేయుటవలననుండి, నివారయతి = నివర్తింపఁజేయుచున్నాఁడు-ధర్మోపదేశముచేత దుష్కర్మములందు ప్రవర్తించుటను విడుచునట్లుచేయుచున్నాఁడనుట, హితాయ=సత్కర్మములను జేయుటకొఱకు, యోజయతే=ప్రవర్తింపఁజేయుచున్నాఁడు, లేక, హితాయ=మేలు (ఒనగూర్చుకొనుట) కొఱకు, యోజయతే=పురికొలుపుచున్నాఁడు అనియు నర్థము చేయవచ్చును, గుహ్యం=గోప్యమైన దానిని-రహస్యమును, నిగూహతి=దాఁచుచున్నాఁడు-దానినిఎక్కడను వెలిపుచ్చఁడనుట గుణాన్=సౌశీల్యము మొదలైన మంచిగుణములను, ప్రకటీకరోతి=ప్రకటనము చేయుచున్నాఁడు-అందఱికిఁ దెలుపునేగాని దాఁపఁడనుట, ఆపద్గతంచ=మిక్కిలిసంకటమును పొందియున్నవానిని గూడ-ఆపద వచ్చినపుడునుగూడ ననుట-నజహాతి=విడిచిపెట్టఁడు కాలే = (వ్యసనాదులుకలుగు) సమయమునందు, దదాతి = (కోరిన దానిని) ఇచ్చు

చున్నాఁడు. ఇదం = ఇది-ఈపాపమునుండి నివర్తింపఁజేయుట మొదలైనవి యనుట, సన్మిత్రలక్షణం-సన్మిత్ర=నిజమైనస్నేహితునియొక్క, లక్షణం-స్వరూపముగా సన్తః= సత్పురుషులు, ప్రవదన్తి=చెప్పుచున్నారు.

తే. అఘమువలన మఱల్చు హితార్థకలితుఁ
జేయు గోప్యంబు దాఁచుఁ బోషించు గుణము
విడువఁ డాపన్ను లేవడిన్ వేళ నిచ్చు
మిత్రుఁ డీలక్షణంబులన్ మెలఁగుచుండు. 66

తా. పాపకృత్యములనుండి మఱల్చుట, మంచికర్మము లాచరించునట్లుగాను మే లొనగూర్చుకొనునట్లుగాని పురికొలుపుట, రహస్యమును దాఁచుట, మంచిగుణములనే వెల్లడిసేయుట, ఆపదకలిగినప్పుడుగూడ విడిచిపోకుండుట, వ్యసనాదులు కలిగినప్పుడు వలయుదాని నిచ్చుట, మొదలైనవి నిజమైనమిత్రునియొక్క లక్షణములని సత్పురుషులు చెప్పుదురు.

అవ. మరల నాసన్మిత్రలక్షణమునే క్షీరనీరదృష్టాంతపూర్వకముగా వర్ణించుచున్నాఁడు.

శ్లో॥ క్షీరేణాత్మగతోదకాయ హి గుణా దత్తాః పురా తేఽఖిలాః।
క్షీరోత్తాప మవేక్ష్య తేన పయసా స్వాత్మా కృశానౌ హుతః।
గన్తుం పావక మున్మన స్తదభవ ద్దృష్ట్వాతు మిత్రాపదం
యుక్తం తేన జలేన శామ్యతి సతాం మైత్రీ పున స్త్వీదృశీ॥ 67

టీ. క్షీరేణ=పాలుచేత, ఆత్మ...కాయ-ఆత్మ = తన్ను-గత=పొందిన, ఉదకాయ=జలముకొఱకు-తనతోఁగలుపఁబడినజలమునకనుట, పురా=ముందుగా, తే= ప్రసిద్ధములైన, అఖిలాః=సమస్తములైన. గుణాః=(తీయదనము, తెల్లఁదనము మొదలైన తన) గుణములు, దత్తాహి=ఇయ్యఁబడినవి కదా. ఇట్లు తనగుణముల నిచ్చుట వలన పాలునకు జలముతో మైత్రికలిగెననుట. క్షీరోత్తాపం = (కాఁగుటకై నిప్పునందుంపఁబడిన) పాలయొక్క సంతాపమును - పాలుకాఁగుటనని భావము. అవేక్ష్య=చూచి. తేనపయసా = క్షీరముతోఁ గలిగియున్న జలముచేత. స్వాత్మా=తన శరీరము, కృశానౌ = అగ్నియందు, హుతః = వేల్వఁబడినది - హోమము చేయఁబడినది_ మిత్రమగు పాలయొక్క సంతాపమును జూచి తాళలేక నిప్పులోఁబడి నశించెననుట- ఇగిరిపోయెనని భావము. తత్ తు = ఆపాలును, మిత్రాపదం = మిత్రమగు జలముయొక్క (ఇగిరిపోవుటయనెడి) విపత్తిని, దృష్ట్వా=చూచి, పావకం = అగ్నినిగూర్చి, గన్తుం=పోవుటకు, ఉన్మనః =ఉద్యుక్తమైనది, అభవత్ = అయెను. నీరు ఇగిరిపోఁగా పాలు పొంగి పైకివచ్చుచున్నదని భావము తేన = ఆ. జలేన=జలముతోడ,

యు క్తం సత్=కూడినదై. శామ్యతి=ఉపశమించుచున్నది-పొంగుతీసిపోవు నని భావము. సతాం=సజ్జనులయొక్క, మైత్రీ=స్నేహము, ఈదృశీ పునః=ఇటువంటిదిగదా - ఒండొరుల వ్యసనములకుఁ దాళనట్టిస్వభావము గలది యనుట.

ఉ. క్షీరము మున్ను నీటి కొసఁగెన్ స్వగుణంబులు దన్నుఁ జేరుటన్
క్షీరము దప్త మౌటఁ గని చిచ్చుఁ జొచ్చెన్ వెతచే జలంబు దు
ర్వారసుహృద్విపత్తిఁ గని వహ్నిఁ జొరం జనె దుగ్ధ మంతలో
నీరముఁగూడి శాంతమగు నిల్చు మహాత్ములమైత్రి యీగతిన్. 67

తా. పాలు తనతోఁగలసినజలమునకు తీయదనము తెల్లఁదనము మొదలైన తనగుణము లన్నిటిని ముందిచ్చి దానితో మైత్రిచేసికొనెను. పిదప నాపా లగ్నియందు మిక్కిలి తపించుటఁజూచి దానిమిత్రమగు జలము తాళలేక తనశరీరము నగ్నియందు హోమము చేసికొనెను. జలమున కిట్టియాపద వచ్చెనే యని పాలు దుఃఖించి తాను నగ్నియందుఁబడుటకుఁ దమకించుచుండఁగా నింతలో జలమువచ్చి దానితోఁ గలియుటవలన నాపా లూఱడిల్లెను. సత్పురుషుల స్నేహముకూడ నిటు వంటిదే యగును. [పాలుతో మొట్టమొదట జలము కలుపఁబడును. పిదప పాలు ప్రొయ్యిమీఁద కాఁచబడును. అది కాఁగునపుడు జలమంతయు నిగిరిపోవును. అది యిగిరిపోఁగా పాలుపొంగి పైకివచ్చును. అప్పుడు జలమును జల్లఁగా పాలుపొంగక యణఁగిపోవును. ఈ వ్యవహారము క్షీరనీరములకు స్వభావసిద్ధమైనది. ఆ రెంటికిని స్వాభావికమైన యీ వ్యవహారమును నొండొరులతాపమునకు తాళలేని హేతువుచేఁ గలిగిన స్నేహవ్యాపారముగాఁ గవి యుత్ప్రేక్షించి వర్ణించినాఁడు. కావున నిందు క్రియానిమిత్తక్రియాస్వరూపోత్ప్రేక్ష. ఈ యుత్ప్రేక్ష 'సతాం మైత్రీ పునస్త్వీదృశీ' అనుచోఁగల అర్థాంతరన్యాసముచే నిర్వహింపఁబడుటవలన రెంటికిని విజాతీయసంకర మని తెలియునది.]

అవ. పరోపకారులమాహాత్మ్యమును జెప్పుచున్నాఁడు,

శ్లో॥ ఇతః స్వపితి కేశవః కుల మిత స్తదీయద్విషాం
మిత శ్చ శరణార్థినాం శిఖరిణాం గణాః శేరతే।
ఇతోఽపి బడబానలః సహ సమస్తసంవర్తకై
రహో వితత మూర్జితం భరసహంచ సిన్ధో ర్వపుః॥ 68

టీ. ఇతః=ఈదిక్కున-ఈ ప్రదేశమందనుట, కేశవః=విష్ణువు-సకలభువనములను గుక్షియందుఁ గలయట్టివాఁడని భావము. స్వపితి-యోగానుసంధానముతో నిదురించుచున్నాఁడు-యోగనిద్రపోవుచున్నాఁడనుట, ఇతః = ఈప్రక్కను - మఱియొకచోట ననుట, తదీయద్విషాం - తదీయ = ఆ విష్ణువుయొక్క, ద్విషాం = (కాలకేయాది)

శత్రువులయొక్క, కులం = సమూహము, (ఉన్నది యని శేషము గ్రహింపవలెను. ఇతః ఈప్రక్కన మఱియొక చోటనుగూడ ననుట, శరణ అర్థినాం = శరణము గోరినట్టి, శిఖరిణాం=మైనాకాదిపర్వతములయొక్క, గణాశ్చ=సమూహములును, శేరతే= నిద్రించుచున్నవి. ఇతః = ఈప్రక్క - ఈ యింకొకచోట, సమస్తసంవర్తకైః సహ = సమస్త = సకలమైన, సంవర్తకైస్సహ = (ప్రళయకాలమందు జగత్తును దహించునట్టి) యగ్నులతోఁగూడ, బడబానలః అపి=బడబాగ్నియును, (వసించుచున్నదని శేషము) సిన్ధోః=సముద్రముయొక్క, వపుః=శరీరము, వితతం = (విష్ణువునంతటి పెనుమూర్తియుండునట్టిస్థల మగుటచే) విరివియైనదియు, ఊర్జితం = (బడబానలము నీరునంతయు ద్రాగుచుండియుఁ దగ్గకుండుటవలన) మిక్కిలి వర్ధిల్లుస్వభావముకలదియు, భరసహంచ = (మహాపర్వతములను సైతము భరించుటచే) బరువును వహింపజాలినదియు, అహో = ఆశ్చర్యము-కొలఁదిలేనిప్రభావము గలిగియుండుటచే మిక్కిలి యాశ్చర్యమైన దనుట అలం. అప్రస్తుతప్రశంస.

చ. ఒకయెడఁ బవ్వళించు హరియొక్కయెడన్ వసియించు రాక్షస
ప్రకరము లొక్కచోనడఁగుఁ బర్వతసంఘము లొక్కెడన్ బలా
హకములతోడ నుండు బడబాగ్నియు విస్తృత మూర్జితంబునుం
బ్రకటభరక్షమం బగుచు భాసిలు నౌర సముద్ర మెంతయున్.

తా. సముద్రమునం దొకప్రక్క పదునాలుగుజగములు కడుపునంగల విష్ణువు యోగనిద్ర బోవుచున్నాఁడు. వేఱొకప్రక్క నావిష్ణునిశత్రువు లగు కాలకేయుఁడు మొదలైనవారి సమూహము ఉన్నది. ఇంకొకప్రక్క నింద్రాదులకు వెఱచి శరణు గోరివచ్చి దాఁగియున్న మైనాకాది మహాపర్వతసమూహములు పడియున్నవి. మఱియొకప్రక్క ప్రళయకాలమందు జగత్తును దహించి నశింపఁజేయునట్టి యగ్నులతోఁ గూడ బడబాగ్ని వసించుచున్నది. ఈ విషయములనుబట్టిచూడఁగా సముద్రముయొక్క దేహము అత్యంతవిస్తారమైనదియు మఱిమఱి పెరుఁగునట్టిదియు మిక్కిలి భారమును వహింపఁజాలినదియునై యున్నది. ఏమాశ్చర్యము. (ఇందు లక్షయోజనములకొలది గల సముద్రమును కొలఁదిలేనికేశవాదివాసప్రదేశముగాఁ జెప్పఁబడినది గాన ఆధారముకంటె ఆధేయము పెద్దది యగుటచే అధికాలంకారము.)

అవ. నిరతిశయమైనపరోపకారశీలము గలవారిద్దఱే గనుక నాయిద్దఱిజన్మమే సఫలమైనది కానితక్కినవారిది కాదని చెప్పుచున్నాఁడు.

శ్లో॥ జాతః కూర్మః సఏకః పృథుభువనభరా యార్పితం యేన పృష్ఠం
శ్లాఘ్యం జన్మ ధ్రువస్య భ్రమతి నియమితం యత్ర తేజస్విచక్రమ్ ।
సఞ్జాతవ్యర్థపక్షాః పరహితకరణే నోపరిష్టాన్నచాధో
బ్రహ్మాణ్డోదుమ్బరాన్తర్మశకవ దపరే జన్తవో జాతనష్టాః॥ 69

టీ. యేన = దేనిచేత - ఏకార్యముచేత ననుట, పృథు...రాయ-పృథు=అధికమైన, భువనభరాయ = పదునాలుగులోకముల భారముకొఱకు-అంతటిభారమును వహించుటకొఱకు, పృష్ఠ=వీఁపు - తనవీఁపుజిప్ప యనుట, (ఇచట 'పృథు' శబ్దమును వేఱుగా విడఁదీసి దానిని 'పృష్ఠ' మునకు విశేషణముగా గ్రహించిన 'పృథు పృష్ఠం విశాలమైనవీఁపు అనియర్థము.) అర్పితం = ఇయ్యఁబడినదో, సః ఏకః కూర్మః = ఆ ఒక్క కూర్మమే-ఆయాదివరాహావతార మొకటిమాత్రమే యనుట, జాతః = పుట్టినది-సార్థకమైనజన్మము గల దనుట - పదునాలుగులోకములను వీఁపుపై భరించియుండుటచే నని భావము-నిరంతరమును లోకములకన్నిటికిని క్రిందిప్రదేశమునం దుండుటవలన భరింపరాని యాభువనములభారముచేఁ గలిగిన క్లేశమును సహించినట్టిదనుట, యత్ర = ఎవనియందు - ఏధ్రువునియందు, తేజస్విచక్రం - తేజస్వి = జ్యోతిషులగు గ్రహనక్షత్రాదులయొక్క, చక్రం = శింశుమారచక్రము, లేక, మండలము, నియమితంసత్ = నియోగింపఁబడినదై - ఏర్పఱుపఁబడినదై, భ్రమతి = తిరుగుచున్నదో, ధ్రువస్య = ఆధ్రువునియొక్క, జన్మ=జన్మమును, శ్లాఘ్యం=(సకలలోకములందును)బొగడ్తకెక్కినది-గ్రహనక్షత్రములనంతయు మెలయుచుండుటచే నని భావము-సకలలోకములకును బొడవైన మేరువుయొక్క శిఖరమునకు శిఖామణి యగు ధ్రువుఁడు జ్యోతిశ్చక్రమునంతయు తన కధీనము చేసికొని నడపుచుండుట శ్రీవిష్ణుపురాణ భాగవతాదులందుఁ బ్రసిద్ధము. అపరే = ఇతరులైన-ధ్రువకూర్మములు తప్ప తక్కిన, జన్తవః = ప్రాణులు, పరహితకరణే=పరోపకారముచేయు విషయమందు, సఞ్జాత...పక్షాః-సఞ్జాత=కలిగిన వ్యర్థ=నిరర్థకమైన-ప్రయోజనములేని, పక్షాః = పక్షముగలవారు - పరహితముఁజేయ నేరనిపక్షముం దున్నవారు కాఁబట్టి, ఉపరిష్టాత్ న = మీఁదను లేరు - ధ్రువునివలె ఉపరిభాగమందు వర్తించువారును కారు. (మఱి యెట్టివా రగుదురనిన), బ్రహ్మ...వత్-బ్రహ్మాణ్డ=బ్రహ్మాండ మనెడు, ఉదుమ్బర=అత్తిపండుయొక్క, అన్తః=లోపలి మశకవత్ = పురుగులవలె, జాతనష్టాః=పుట్టినవారును నశించినవారును అగుదురు అని శేషము. తక్కినవారికి జంతువులు అనుశబ్దము ప్రయోగించుట వారి నీచత్వము తోఁపించుటకొఱ కని తెలియునది, తక్కినవారు సాధించినదేదియు లేమిచే అత్తిపండులోని పురుగులవలె నిరర్థకముగా పుట్టిచచ్చునట్టివానితో సాటియగుదురు గాన వారితో బనియేమియని భావము.

చ. వితతజగద్భరంబు తన ✱ వీఁపునఁ దాల్చినకూర్మనాథుఁడున్
సతతము చంద్రభాస్కరుల ✱ చక్రముఁ ద్రిప్పు ధ్రువుండు సజ్జనుల్
ప్రతిభ నజాండజంతుఫల ✱ రంధ్రవసన్మశకంబులట్లు సిం
దితవిఫలార్థసంగతి జ ✱ నించి నశించుఁ దదన్యజంతువుల్. 69

V.R. NARLA MEMORIAL
Acc. No: DL-4

తా. అవతారములందు సైతము ఆదికూర్మావతార మొకటియే సకలలోకము లను వీఁపుపై భరించియుండుటంజేసి సార్థకమైనజన్మము కలది. ఇఁక దక్కినవాని జన్మములమాట చెప్పనేల? ఇంతే కాక ధ్రువుఁడు మేరుపర్వతశిఖరముననుండి జ్యోతిశ్చక్రమునంతయుఁ ద్రిప్పుచుండును గాన నట్టివానిజన్మమును శ్లాఘ్యమైనది. ఈ యిరువురు తప్ప పరహితముసేయుటయందు సమర్థులు కాని దక్కినప్రాణులు ధ్రువునివలె మీఁదను లేక, యాదికూర్మమువలెఁ గ్రిందను లేక, బ్రహ్మాండమునడుమ నత్తిపండులోని పురుగువలెఁ బుట్టి నశించువారే యగుదురు. కావున వారిజన్మము లెల్ల నిరర్థకములే యగును. 'బ్రహ్మాణ్డోదుమ్బరాన్తర్మశకాః' అనుచో రూపకము 'మశకవత్ జాతనష్టాః' అనుచో ఉపమ ఈరెంటికిని సంకరము.

అవ. విధేయులగువారిని బిలిచి వారికి సదాచారమును గఱపుచున్నాఁడు.

శ్లో॥ తృష్ణాం ఛిన్ధి భజ క్షమాం జహి మదం పాపే రతిం మా కృథాః
సత్యం బ్రూహ్యనుయాహి సాధుపదవీం సేవస్వ విద్వజ్జనమ్।
మాన్యాన్మానయ విద్విషోఽప్యనునయ ప్రఖ్యాపయ ప్రశ్రయం
కీర్తిం పాలయ దుఃఖితే కురు దయామేతత్సతాం చేష్టితమ్॥ 70

టీ. ఓయిజనుఁడా! అని అధ్యాహరించుకొనవలయును. తృష్ణాం=ఆశను ఛిన్ధి=(వైరాగ్యశాస్త్రముచేతి) ఛేదింపుము - లేనియెడల ననేకములైన యాశాపాశములచే కట్టుపడి క్లేశమును బొందుదువని భావము. తృష్ణయనఁగా లభింపరాని పరధనముల లభింపవలయు ననెడియభిలాష. క్షమాం=ఓర్పును, భజ=సేవింపుము-పొందుమనుట- లేనియెడల నుగ్రభావము కలిగి కార్యములను జెఱుచునని భావము. క్షమయనఁగా అవమానాదులు సంభవించునపుడు కలుగుకోపము నడంచుట మదం = (విద్య వలనఁబుట్టిన) క్రొవ్వును, జహి = (విజ్ఞానముచేత) నాశనముచేయుము-లేనియెడలవివే కముమాలి తగనికార్యములందు ప్రవర్తించి యనర్థములను దెచ్చుకొందువని భావము పాపే = పాపమునందు - పాపకృత్యములను జేయుటయందనుట. రతిం = ప్రీతిని మాకృథాః = అజ్ఞానముచేత) చేయకుము. అయితే 'ధర్మంచర' ఇత్యాద్యుపదే వచనములచొప్పున సత్కర్మములను జేయుటయందే మనస్సునుంపుము - లేనియెడ నరకమునం బడుదువని భావము, సత్యం = నిజమును, బ్రూహి=చెప్పుము 'సత్యంవద అనువచనముచొప్పున యథార్థమునే చెప్పుము - లేనియెడల 'నానృతాత్పాతకంపరమ్ అనృతముకంటె మించినపాతకములేదు' అను న్యాయమువలన అవివేకిత్వము కల ననిభావము, సాధుపదవీం=సన్మార్గమును, అనుయాహి=ధర్మశాస్త్రానుసారము అనుసరింపుము. లేనియెడల దుర్మార్గమునఁ బ్రవర్తించుటవలన దోషము సంభవిం ననిభావము. విద్వజ్జనం = (మంచియుపదేశములచేత కృతార్థత్వమును కలిగి

నట్టి) పండితమండలమును, సేవస్వ=(బుద్ధిప్రసన్నతకొఱకు) శుశ్రూషచేయుము - లేని యెడల బుద్ధి విశదముకామి పెద్దలశిక్షలేమి * మొదలైన దోషములు సంభవించు ననిభావము. మాన్యాన్ = పూజ్యులను, మానయ=తగినట్లుపూజింపుము-లేనియెడల ♦ కీర్తి ధర్మము ధనము అను నీమూఁడును వదలిపోవునని భావము. విద్విషఃఅపి=శత్రువుల నైనను-ఇఁక తక్కినవారిని జెప్పనేల యనుట, అనునయ=ఉపలాలింపుము-ప్రసన్నులనుగా, జేయుమనుట, 'సముశ్శత్రౌచ మిత్రేచ' అను వచనము చొప్పున శత్రువులను నీయెడల కలఁకలేనివారినిగాఁ జేసికొనుమనుట-లేనియెడల వారు నీలోపములను గని పెట్టి తన్మూలమున కూలఁద్రోయుదు రనిభావము. ప్రశ్రయం=(గురువు లాచార్యులు మొదలైనవారి యెడల) నమ్రత్వమును అడఁకువను, ప్రఖ్యాపయ = ప్రకటింపుము - 'గురౌనమ్రతా' అనునట్లు వినయమును జూపుమనుట-లేనియెడల దుర్వినీతుఁడనెడియపవాదము కలుగునని భావము 'ప్రచ్ఛాదయ స్వాన్గుణాన్' అనుపాఠమున. సొంతగుణములను మూసిపెట్టుము (అనఁగా చెప్పకొనకుము) అని యర్థము. కీర్తింపాలయ=(జన్మసాఫల్యము కలుగుటకై) కీర్తిని నిర్వహించుటకు ప్రయత్నము చేయుము-లేనియెడల భూమియందు 'కింజన్మకీర్తింవినా-కీర్తిలేనిజన్మమేల' అనునట్లు జీవన్మృతుఁడను పేరు కలుగునని భావము. దుఃఖితే=దుఃఖముగలవారియందు - ఇచట జాత్యేకవచనము, దయాంకురు=కరుణసేయుము-దయ యనఁగా నితరుల దుఃఖములను బోఁగొట్టవలయు ననెడియిచ్ఛ. 'దుఃఖిషుకరుణా' అను శాస్త్రము చొప్పున కరుణమూపని యెడల చిత్తశుద్ధి కలుగదని భావము. ఏతత్=ఇది-తృష్ణను ఛేదించుట మొదలైనవి, సతాం=సజ్జనులయొక్క, చేష్టితం=వ్యాపారము-కావున నీవు సుజనుఁడను కీర్తి పొందఁగోరితివేని నిట్లు ప్రవర్తింపుము-లేనియెడల పురుషార్థములు నీకు లభింపవని యాశయము. 'సతాం లక్షణమ్' అని పాఠాంతరము.

శా. ఆశాసంహరణంబు నోర్మియు మదత్యాగంబు దుర్దోషవాం
ఛాశూన్యత్వము సత్యమున్ బుధమతాచారంబు సత్సేవయున్
వైశద్యంబును శత్రులాలనము మాన్యప్రీతియుం బ్రశయ
శ్రీశాలిత్వము దీనులందుఁ గృపయున్ శిష్టాలికిన్ ధర్మముల్. 70

---

* 'యస్తు పర్యటతే దేశాన్యస్తు సేవేత పణ్డితాన్ । తస్య విస్తారితా బుద్ధిస్తైలబిన్దు రివామ్భసి' ఎవఁడు దేశాటనము చేయునో, ఎవఁడు పండితులను సేవించునో, వాని బుద్ధి నీటియందు నూనెబొట్టువలె విస్తరించును. అనుట యభిప్రాయము.

♦ 'అపూజ్యా యత్ర పూజ్యన్తే పూజ్యాశ్చైవాపమానితాః । అయశో మహదాప్నోతి ధనా ద్ధర్మాచ్చ హీయతే' ఎవనిచే పూజ్యులు కానివారు పూజింపఁబడుదురో పూజ్యులైనవా రవమానింపఁబడుదురో వాఁడు మిక్కిలి యపకీర్తిని బొందును; ధనమును ధర్మమును క్షీణించినవాఁడగును; అనుట యిట గ్రాహ్యము.

తా. పేరాసను ద్రుంచుట, ఓర్పుగలిగి యుండుట, విద్యవలని మదము వడంచుట, పాపకృత్యములందు ప్రీతిలేకుండుట, సత్యముపలుకుట, సన్మార్గము ననుసరించుట, పండితజనులను గొలుచుట, పూజ్యులను బూజించుట. పగవారినైనను లాలించి కలుకదేర్చుట, పెద్దలయెడల వడకువఁజూపుట, కీర్తిని రక్షించుకొనుట, దుఃఖితులయెడ దయఁజూపుట యనునివి యెల్ల సజ్జనుల వ్యాపారములే యగును.

అవ: ఇటువంటివారు మిక్కిలి కొందఱేయని చెప్పుచున్నాఁడు

శ్లో॥ మనసి వచసి కాయే పుణ్యపీయూషపూర్ణా
స్త్రిభువన ముపకారశ్రేణిభిః ప్రీణయన్తః ।
పరగుణపరమాణూన్ పర్వతీకృత్య నిత్యం
నిజహృది వికసన్తః సన్తి సన్తః కియన్తః ॥ 71

టీ. మనసి వచసి కాయే = మనోవాక్కాయములందు - త్రికరణములందును, పుణ్య...పూర్ణాః - పుణ్య = పుణ్యమనెడి, పీయూష = అమృతముచేత, పూర్ణాః = నిండినవారు - త్రికరణములచేతను సత్కర్మములనే యాచరించుటయందాసక్తిగలవారనుట; త్రిభువనం = మూఁడులోకములను - మూఁడులోకములందున్నట్టి జనులననుట, ఉపకా[ర]శ్రేణిభిః = ఉపకారపరంపరచేత, ప్రీణయన్తః = సంతోషింపఁ జేయుచున్నవారును, పర...అణూన్ - పర = ఇతరులయొక్క, గుణపరమాణూన్ = మిక్కిలిస్వల్పములయిన గుణములను, పర్వతీకృత్య = కొండంతచేసి - గోరంతదానిని కొండంతసేసి యనుట; నిత్యం = ఎప్పుడును, నిజహృది = తమయంతఃకరణమునందు, వికసన్తః = సంతోషించుచున్నవారును (అగు), సన్తః = సత్పురుషులు, కియన్తః = కొందఱే, సన్తి = కలరు - ఇటువంటిగుణసంపత్తి మిక్కిలి యరుదగుటచే దీనిని గలవారు ఎక్కడనో యొక్కరిద్దఱుగా నుందురే కాని తఱుచుగా నుండరని భావము.

చ. హృదయవచశ్శరీరముల నెంతయుఁ బుణ్యసుధాప్రపూర్ణులై
ముదము బహూపకారముల మూఁడుజగంబులకున్ ఘటించుచున్
వదలక సాధుసద్గుణలవంబులు గొండలు సేసి మెచ్చుచున్
మదిని వికాసయుక్తులగు మాన్యులు గొందఱు వొల్తు రిద్ధరన్.

తా. పుణ్యమనెడియమృతముచే నిండిన త్రికరణములు గలవారును, నుపకా[ర]ములు పెక్కులాచరించి ముల్లోకముల నుల్లసిల్లఁజేయువారును, బరులగుణముల గోరలను గొండంతలుగాఁ జేసి వర్ణించి మదినానందించువారును నగుసత్పురుషులు కొంద కలరు కాని పెక్కండ్రు గలుగరు.

ఇది నీతిశతకమునందు పరోపకారపద్ధతి వర్ణన మన్నది సప్తమదశక[ము]

శ్లో॥ రత్నైర్మహాబ్ధే స్తుతుషు ర్న దేవా, న భేజిరే భీమవిషేణ భీతిమ్।
సుధాంవినా న ప్రయయు ర్విరామం, న నిశ్చితార్థా ద్విరమ న్తిధీరాః॥

టీ. దేవాః=దేవతలు, మహాబ్ధేః=మహాసముద్రముయొక్క-పాలసముద్రమును సంబంధించినట్టి యగుట, రత్నైః=కౌస్తుభము మొదలయిన మణులచేత-లేక 'జాతౌ జాతౌ యదుత్కృష్టం తద్రత్నమితి కథ్యతే' ఒక్కొక్కజాతియందును ఏది మిక్కిలి మేలైనదో అది రత్నమని చెప్పఁబడుచున్నది' అను వచనముచొప్పున ఐరావతము, ఉచ్చైశ్శ్రవము, కల్పవృక్షము, కామధేనువు మొదలైన జాతిశ్రేష్ఠములగువస్తువులచేత, న తుతుషుః=సంతుష్టినొందినవారు కారు-సముద్రమును చిలుకునప్పుడని శేషము. భీమవిషేణ=భయంకరమైన కాలకూటవిషముచేత, భీతిం=భయమును. న భేజిరే=పొందినవారు కారు-ఇది ధైర్యాతిశయమును సూచించుమాట. సుధాంవినా=అమృతములేక - అమృతమును లభింపక యనుట, విరామం=ఉడుగుటను-చిలుకుటమానుటను, న ప్రయయుః=పొందినవారు కారు-అమృతము పుట్టువఱకు చిలుకుటను వదలినవారు కారనుట-ఇది శీలసంపత్తిని సూచించుమాట. ధీరాః=ధీరులు-దిట్టలైనవారు, నిశ్చితార్థాత్=ప్రతిజ్ఞ చేసికొన్నకార్యమునుండి, న విరమన్తి=విరమింపరు. ధైర్యశీల సంపన్నులైన వారు పట్టినకార్యమును విడువక ఫలముగలుగువఱకు ప్రయత్నముచేయుచునే యుందురనుట దేవతలును ధైర్యశీలసంపన్నులు గనుక వారును బట్టినకార్యము విడువకుండుట (అనగా అమృతము పుట్టువఱకు చిలుకుట వదలకుండుట) యుక్తమే యగునని భావము.

తే. తనిసిరే వేల్పు లుదధిరత్నములచేత
 వెఱచిరే ఘోరకాకోలవిషముచేత
 విడిచిరే యత్న మమృతంబువొడముదనుక
 నిశ్చితార్థంబు వదలరు నిపుణమతులు. 72

తా. పాలసముద్రమును జిలుకునప్పుడు దేవత లందలిరత్నములకు సంతోషింపక, యందుఁ బుట్టిన హాలాహల మనుభయంకర విషమునకు భయపడక, యమృతము పుట్టువఱకు చిలుకుటను జాలించినవారు కారు. ధీరులైనవారు తాముచేయ నిశ్చయించుకొన్న కార్యమును ఫలముగలుగువఱకును జేయక విడువరు. అలం. అర్థాంతరన్యాసము.

అవ. నీచులు మొదలైనవారివృత్తులను జెప్పుచు తన్మూలకమున

☞ ఈదశకమందుఁ గొన్నియెడల ధైర్యము ప్రధానముగాను గొన్నియెడల [నయ]యము ప్రధానముగాను నిర్దేశింపఁబడుచున్నదని యెఱుంగునది.

'ధీరులు పూనినకార్యమును విడువరు' అని ముందుచెప్పినవిషయమునే గట్టిపఱుచుచున్నాఁడు.

శ్లో॥ ప్రారభ్యతే న ఖలు విఘ్నభయేన నీచైః
ప్రారభ్య విఘ్నవిహతా విరమన్తి మధ్యాః।
విఘ్నైః పునః పునరపి ప్రతిహన్యమానాః
ప్రారబ్ధ ముత్తమగుణా న పరిత్యజన్తి॥ 73

టీ. నీచైః=అధములచేత, విఘ్నభయేన=విఘ్నములవలనిభయముచేత, నప్రారభ్యతే ఖలు=ఆరంభింపబడదు. కార్యము అని శేషము. మధ్యాః = మధ్యములు, ప్రారభ్య = (కార్యమును) ఆరంభించి, విఘ్నవిహతాః సన్తః=విఘ్నములచే నడ్డుపఱుపఁబడినవారై, విరమన్తి=ఉడుగుచున్నారు-కార్యము చాలించుచున్నారనుట. ఉత్తమగుణాః=ఉత్కృష్టములైన ధైర్యము శీలము మొదలైనగుణములు గలవారు పురుషశ్రేష్ఠులనుట, విఘ్నైః=విఘ్నములచేత, పునఃపునః=మాటిమాటికి, ప్రతిహన్యమానాః అపి= కొట్టఁబడినవారైనప్పటికిని, ప్రారబ్ధం=ఆరంభించినదానిని, న పరిత్యజన్తి=విడిచిపెట్టరు. దేవతలును †ధైర్యము శీలము మొదలైన యుత్తమగుణములుగలవారే కాన కాలకూటవిషము బడబానలము మొదలైన విఘ్నములచే కొట్టఁబడినను అమృతము లభించువఱకు నారంభించిన మథనమును పరిత్యజింపకుండుట యుక్తమేయని యీచెప్పఁబడిన రెండు శ్లోకములచే నేర్పడిన యాశయము.

శా. ఆరంభింపరు నీచమానవులు విఘ్నాయాససంత్రస్తులై
యారంభించి పరిత్యజింతురు రువిఘ్నాయత్తులై మధ్యముల్
ధీరుల్ విఘ్నవిహన్యమానులగుచున్ ధృత్యున్నతోత్సాహులై
ప్రారబ్ధార్థము లుజ్జగింపరు సుమీ ప్రజ్ఞానిధుల్ గావునన్. 7[illegible]

తా. అధములు విఘ్నములు కలుగునను భయముచేతఁ గార్యము సేయారంభింపరు. మధ్యములు కార్యమును ప్రారంభింతురుగాని నడుమ విఘ్నములు కలిగనేని దానిని విడిచిపెట్టుదురు. ధైర్యశీలాదిగుణములు గలయుత్తములు ప్రారంభించిన కార్యమును విఘ్నములు మాటిమాటికిఁ గలిగినను విడిచిపెట్టరు.

అవ. ధైర్యశీలసంపన్నుఁడైనవాఁడు లోకకార్యమునకుఁ బూ[illegible] నపుడు సుఖదుఃఖములు కలిగిన సరకుసేయఁడు. అట్లు సరకుసేయకుండుట

---

† 'మనసో నిర్వికారత్వం ధైర్యం సత్స్వపిహేతుషు' మనస్సునకు వికారమ[illegible] కలిగించుహేతువులు కలిగియున్నను అది వికారము నొందకుండుటయే ధైర్యము. [illegible]లోచితమైన మంచిస్వభావమే శీలము అని రెంటికిని భేదము తెలుసుకొనవది.

వలన నాకార్యమును సాధించుకొను నని చెప్పుచున్నాఁడు.

శ్లో॥ క్వచి త్పృథ్వీశయ్యః క్వచి దపిచ పర్యఙ్కశయనః
క్వచి చ్ఛాకాహారః క్వచి దపిచ శాల్యోదనరుచిః
క్వచి త్కన్థాధారీ క్వచి దపిచ దివ్యామ్బరధరో
మనస్వీ కార్యార్థీ న గణయతి దుఃఖం న చ సుఖమ్॥ 74

టీ. క్వచిత్=ఒకానొకచోట, లేక, ఒకానొకప్పుడు, పృథ్వీశయ్యః=భూమియే శయ్యగాఁగలవాఁడును-కఠినమగు నేలపై పరుండువాఁడు ననుట, క్వచిత్ చ = ఒకానొకచో, లేక, ఒకానొకప్పుడు; (ఇట్లే క్వచిచ్ఛబ్దమునకు మీఁద నెల్ల నర్థము తెలియవది) పర్యఙ్కశయనఃఅపి=(హంసతూలికా)తల్పమున నిదురించుటగలవాఁడును - మిగుల మెత్తనిపరుపున పరుండువాఁడుననుట, క్వచిత్, శాక ఆహారః=కాయకూరలే యాహారముగాఁ గలవాఁడును - నీరసమైనయాహారము గలవాఁడు ననుట, క్వచిత్ శాల్యోదనరుచిరపి-శాల్యోదన=శాల్యన్నమునందు, రుచిఃఅపి = రుచిగలవాఁడును, షడ్రసోపేతమృష్టాన్న భోజనముచే సంతుష్టుఁడైనవాఁడుననుట, క్వచిత్, కన్థాధారీ= చింపిగుడ్డలనుగూర్చి కుట్టినబొంతను ధరించినవాఁడును, క్వచిత్, దివ్యామ్బరధరో ఽపి=ప్రకాశించుచున్న బంగారుపీతాంబరమును ధరించినవాఁడును (అగు), కార్యార్థీ కార్యసిద్ధినిగోరునట్టి, మనస్వీ=ధీరుఁడు, దుఃఖంచ - (భూశయ్యాదులవలనఁ గలుగు) దుఃఖమును, నగణయతి=సరకుసేయఁడు, సుఖంచ = (పర్యంకశయనాదులవలనఁ గలుగు) సుఖమును, నగణయతి=సరకుసేయఁడు-సుఖదుఃఖములను సమముగాఁజూచి లక్ష్యపెట్టక కార్యమును సాధించుటయందే కనుగలిగి యుండుననుట.

మ. ఒకచో నేలను బవ్వళించు నొకచోనొప్పారుఁ బూసెజ్జపై
నొకచో శాకము లారగించు నొకచో నుత్కృష్టశాల్యోదనం
బొకచో బొంత ధరించు నొక్కొకతఱిన్ యోగ్యాంబరశ్రేణి లె
క్కకు రానీయఁడు కార్యసాధకుఁడు దుఃఖంబున్ సుఖంబున్ మదిన్.

తా. కార్యమును సాధింపఁగోరుధీరుఁడు కష్టసుఖములనులక్ష్యపెట్టక యాయా సందర్భములకుఁ దగినట్లు కటువైన నేలమీఁదఁ గాని మృదువైన పరుపునందుఁగాని పరుండి నిదురించును. చవిలేని కూరగాయలనుగాని రసవంతమైన శాల్యన్నమునుగాని భుజించును. చింపిగుడ్డలబొంతనుగాని, తళతళ లాడు బంగరుపీతాంబరమునుగాని ధరించును. ఇట్లు కష్టములైనవానివలనఁ గలుగుదుఃఖమునుగాని కష్టములుకాని వానివలనఁ గలుగు సుఖమునుగాని సరకుసేయఁడు. [ఇట్లు సుఖదుఃఖములను లక్ష్యపెట్టకుండుట వలన వానిచేఁ గార్యము చెడక సిద్ధించుచున్నదని యాశయము.]

అవ. ధీరులైనవారు లోకులు నిందించినను గాని స్తుతించినను గాని న్యాయమార్గముననుండి చలింప రనుచున్నాఁడు.

శ్లో॥ నిన్దన్తు నీతినిపుణా యది వాస్తువన్తు
లక్ష్మీః సమావిశతు గచ్ఛతువా యథేష్టమ్।
అద్యైవవా మరణ మస్తు యుగాన్తరేవా
న్యాయ్యాత్పథః ప్రవిచలంతి పదం న ధీరాః॥ 75

టీ. నీతినిపుణాః = నీతిశాస్త్రమునందు నేర్పరులైనవారు - నీతిని జక్కఁగాఁ దెలిసినవారనుట, నిన్దన్తువా = నిందింతురుగాక, యది = కాదేని, స్తువన్తువా = స్తోత్రము సేయుదురుగాక, లక్ష్మీః = సంపద, సమావిశతువా = కలుగునుగాక, (అథవా) యథే = ష్టం = ఇచ్చవచ్చినట్లు-అడ్డపాటులేక, గచ్ఛతువా = పోవునుగాక, మరణం = మృతి, అద్యఏవవా = ఇప్పుడేకాని, (అథవా) యుగాన్తరేవా = కల్పాంతరమందుఁగాని, అస్తు = కలుగుఁగాక, ధీరాః = బుద్ధిశాలులు, న్యాయ్యాత్ = న్యాయముతోఁగూడిన, పథః = మార్గమునుండి, పదం = అడుగు-ఒక్కయడుగు పెట్టునంతమాత్రముగూడననుట, నప్రవిచలన్తి = చలింపరు-న్యాయమార్గమును విడువకుండుటయే వారికి పరమార్థముగా నిందాస్తోత్రములు కావని భావము.

శా. నీతిప్రౌఢవిహారులై ననిపుణుల్ కనిందింపనీ మెచ్చనీ
ఖ్యాతిం జెందినసంపదల్ నిలువనీ కగాఢంబుగా సాఁగనీ
ఘాతం బప్పుడు పొందనీ నియుతిమైకల్పానీ యుగాంతంబునన్
నీతిశ్లాఘ్యపదంబు దప్పరుగదా క నిత్యంబు ధీరోత్తముల్. 75

తా. నీతివేత్తలు దూషించినను లేక భూషించినను, సంపదకలిగినను లేక తొలఁగినను, మరణ మిప్పుడే కలిగినను లేక కల్పాంతరమునఁ గలిగినను, ధీరులైన వారు న్యాయమార్గముననుండి యొక్కయడుగుకూడఁ జలింపరు.

అవ. ధీరుఁ డనఁగా నెవఁడు ? వాఁడేమి సాధించుననఁగా దానికిఁ జెప్పుచున్నాఁడు.

శ్లో॥ కాన్తాకటాక్షవిశిఖా న ఖనన్తి యస్య
చిత్తం న నిర్దహతి కోపకృశానుతాపః ।
కర్షన్తి భూరివిషయాశ్చ న లోభపాశై
ర్లోకత్రయం జయతి కృత్స్నమిదం స ధీరః॥ 7

టీ. యస్య = ఎవనియొక్క, చిత్తం = మనస్సును, కాన్తా *కటాక్షవిశిఖాః

* 'యుద్గతాగతవిశ్రాన్తివైచిత్ర్యేణ వివర్తనమ్। తారకాయాః కలాభిజ్ఞః.

కాన్తా=స్త్రీలయొక్క, కటాక్ష = కడగంటిచూపులనెడి, విశిఖాః = బాణములు నఖనన్తి=గ్రుచ్చవో-మోహింపఁజేయవోయనుట, కోప... తాపః-కోపః-క్రోధమనెడి, కృశాను=అగ్నియొక్క, తాపః=తాపము-వేఁడిమి, ననిర్దహతి=దహింపదో-వ్యాకులపెట్టదో యనుట, భూరివిషయాః చ = బలవత్తరములైన శబ్దము రసము మొదలైన యింద్రియార్థములును, లోభపాశైః = లోభములనెడి త్రాళ్లచేత - (లోభ మనఁగా పరధనాపహరణమందు ప్రయత్నము - అది బంధనహేతువగుటచే పాశముగారూపింపఁబడినది). నకర్షన్తి = ఆకర్షింపవో - (కర్షన్తి) అనుపాఠమున తృష్ణ గలదిగాఁజేయవో యవి యర్థము) సః ధీరః = ఆధీరుఁడు, కృత్స్నం = సమస్తమైన, లోకత్రయం = స్వర్గము మొదలైన మూఁడులోకములను, జయతి = జయించుచున్నాఁడు-స్వాధీనములుగాఁ జేసికొనుచున్నాఁడనుట. వాని కేదియు నసాధ్యము కాదనిభావము.

ఉ. మానవతీకటాక్షశిత ♦ మార్గణముల్ విదలింపఁ జాల వె
వ్వానిమనంబు కోపమయ ♦ వహ్ని దహింపదు లోభపాశసం
తానము మాల్యచందనవి ♦ తానములున్ వశ సేయ నోప కె
వ్వానివశంబునన్ మెలఁగు♦వాఁడు జయించు జగంబు లన్నియున్.

తా. ఎవనిమనస్సు, పూవుఁబోఁడుల వాఁడిమాఁపులనెడితూపులచేఁ గాఁడకయుం గోపాగ్నిచేఁ గ్రాఁగకయు, శబ్దాదివిషయములం దగిలి లోభపాశములచే కట్టుబడి పేరాసపాలు కాకయు నుండునో, వాఁడే ధీరుఁడు. వానికి మూఁడులోకములును వశమై యుండును.

అవ. ధైర్యగుణమును దిరస్కరించుట యెట్లును యుక్తము కాదనుచున్నాఁడు.

శ్లో॥ కదర్థితస్యాపిహిధైర్యవృత్తే, ర్నశక్యతే ధైర్యగుణఃప్రమార్ష్టుమ్।
అధోముఖస్యాపికృతస్యవహ్నే॥ ర్నాధః శిఖాయాతి కదాచిదేవ॥

తా. కదర్థితస్యాపి = తక్కువపఱుపఁబడినవాఁడయ్యును-అతిదుఃఖితుఁడైనను ధైర్యవృత్తేః=ధైర్యముతో వర్తించునట్టివానియొక్క - ధీరునియొక్క ధైర్యగుణః = ధైర్యమనెడిగుణము, ప్రమార్ష్టుం=తుడిచివైచుటకు - తక్కువపఱుపకనుట, నశక్యతేహి=శక్యముగా నేరదు. దీనికి దృష్టాంతమేమన, అధోముఖస్య = దిగుముఖముకలదిగా, కృతస్యాపి = చేయఁబడినదైనను, వహ్నేః = అగ్నియొక్క, శిఖా=జ్వాల కటాక్షం ప్రచక్షతే' నల్లగ్రుడ్డు ఇటు నటు పోవుచును మరల వచ్చుచును నిలుచుచును ఇట్లు విచిత్రముగా విలాసములతోఁ దిరిగివచ్చుటయే కటాక్షము అని భావప్రకాశమున జెప్పఁబడినది.

కదాచిదేవ=ఒకప్పుడును, అధః=క్రిందుగా, నయాతి=పోదు-మీఁదనే ప్రసరించుననుట- ఇట్లే ధీరుని ధైర్యగుణమును నుండునని తెలియునది. అలంకారము-దృష్టాంతము.

తే. నియతి చేతఁ గదల్పఁబడియున ధైర్య
పరుని ధైర్యగుణంబు మానవ్వంగఁ దరమె
క్రిందు సేయంగఁ బడినట్టి కృష్ణపథుని
కీల లెందైన మీఁదుగాఁ గెరలుఁగాదె. 77

తా. అగ్నిని దలక్రిందుగాఁ బట్టినను దానిజ్వాల క్రిందుగా బ్రసరింపనియట్లు ధీరుని సెంతతక్కువపఱిచినను వాని ధైర్యగుణము తక్కువకాదు.

అవ. శీలము నశించుటకంటె మరణము నొందయత్నించుటయే మేలనుచున్నాఁడు.

శ్లో॥ వరం తుఙ్గాచ్ఛృఙ్గాద్గురుశిఖరిణః క్వాపి విషమే
పతిత్వాయం కాయః కఠినదృషదన్తే విదలితః।
వరం న్యస్తో హస్తః ఫణిపతిముఖే తీక్ష్ణదశనే
వరం వహ్నౌ పాతస్తదపి న కృతః శీలవిలయః॥ 78

టీ. అయం ఈ, కాయః=దేహము, గురుశిఖరిణః=మిక్కిలి పొడవైన పర్వతముయొక్క, తుఙ్గాత్ శృఙ్గాత్ = పొడవైన శిఖరమునుండి, క్వాపి=ఒకానొక, విషమే=వికటమైన - ఒడుదొడుకైన, కఠిన దృషత్ అన్తే = కఠినమైన ఱాతినడుమ, పతిత్వా =పడి, విదలితః=తునుకలై నది (అయ్యేనేని), వరం=కొంతమేలు, హస్తః= చేయి, తీక్ష్ణ దశనే = విషాగ్నిచే నుగ్రమైన కోఱలుగల, ఫణిపతిముఖే = సర్పరాజు యొక్క నోటియందు, న్యస్తః = పెట్టఁబడినది (అయ్యేనేని) వరం = కొంతమేలు, వహ్నౌ=అగ్నియందు, పాతః=పడుట-అగ్నిప్రవేశ మనుట, వరం = కొంత మేలు, తదపి=అయినను, శీలవిలయః = మంచిస్వభావముయొక్క నాశము - మంచి స్వభావమును విడిచిపెట్టుట, కృతః = చేయఁబడినది (అయ్యేనేని), న వరం = కొంచెమైనను మంచిది కాదు-ప్రాణసంకటము కలిగినను శీలమును విడువరాదని భావము.

చ. ఉరుతరపర్వతాగ్రమున నుండి దృఢం బగుఱాతిమీఁద స
త్వరముగఁ ద్రెళ్ళి కాయము హతంబుగఁ జేయుట మేలు గాలిమే
పరిదారవాతఁ గేలిడుట బాగు హుతాశనమధ్యపాతమున్
వర మగుఁ జారుశీలగుణవర్జన మర్హము గాదు చూడఁగన్. 78

తా. పొడవైనయొక పర్వతపుఁగొననుండి యొకానొక కఠినశిలనడుమఁబడియుడల ముక్కలుగాఁ జేసికొనుటయుఁ గొంత మే లనవచ్చును. బెదరింపుఁగోఱలుగల

యాదిశేషుని ముఖమునందుఁ జేయిఁ జొనుపుటయుఁ గొంత మేలనవచ్చును. అగ్నిఁ జొచ్చుటయు మేలనవచ్చును. కాని, శీలమును విడుచుట మాత్రము కొంచెమైనను మంచిదికాదు.

అవ. శీల మత్యంతావశ్యక మైనదని చెప్పఁబడినదిగదా. అది యుండుటవలనఁ గలుగులాభ మేమి ? అని యడుగఁగా దానికిఁ జెప్పుచున్నాఁడు.

శ్లో॥ వహ్ని స్తస్య జలాయతే జలనిధిః కుల్యాయతే తత్ క్షణా
న్మేరుః స్వల్పశిలాయతే మృగపతిః సద్యః కురఙ్గాయతే
వ్యాలో మాల్యగుణాయతే విషరసః పీయూషవర్షాయతే
యస్యాఙ్గేఽఖిలలోకవల్లభతమం శీలం సమున్మీలతి॥ 79

టీ. యస్య=ఎవనియొక్క, అఙ్గే = అవయవమునందు - శరీరమునం దనుట, అఖి...తమం-అఖిలలోక = సమస్తజనులకును, వల్లభతమం=మిక్కిలియు మనోహరమైన, శీలం=సత్స్వభావము, సమున్మీలతి=మిక్కిలియు ల్లసిల్లుచున్నదో,తస్య=వానికి, వానియెడ, వహ్నిః = అగ్ని (దహించునట్టిదైనను), జలాయతే = జలమువలె నాచరించుచున్నది-జలమువలె చల్లఁగుచున్నదనుట. జలనిధిః = సముద్రము (దాఁటరానిదైనను), తస్య=వానికి - (ఇట్లే మీఁద నొక్కొక్కదానికిని గూర్చుకొనవలయును), కుల్యాయతే=కాలువవలె నాచరించుచున్నది. తత్ క్షణాత్=అక్షణమున నే-ఆలస్యమునఁగాదనుట, మేరుః=మేరుపర్వతము, స్వల్పశిలాయతే=చిన్నరాయివలె నగుచున్నది, మృగపతిః = సింహము (మిక్కిలి హింసించు స్వభావము గలదైనను); సద్యః = అప్పుడే-తోడనే, కురఙ్గాయతే = జింకవలె నగుచున్నది. వ్యాలః=సర్పము (విషము చేతను కోపముచేతను భయంకరమైనదయ్యును), మాల్యగుణాయతే= పూదండవలెనగుచున్నది. విషరసః= విషద్రవము (ప్రాణములను హరించునట్టిదైనను,) పీయూషవర్షాయతే=అమృతవర్షమువలె నాచరించుచున్నది-దుఃఖమునుగలిగించునవియెల్ల శీలసంపన్నునికి సుఖమునుగలిగించుచున్నవి. ఇదియే శీలమువలనఁ గలుగుపరమలాభమని భావము.

చ. అతనికి వార్ధి కుల్య యగు ♦ నగ్ని జలం బగు మేరుశైల మం
చితశిలలీల నుండు మదసింహము జింక తెఱంగుఁ దాల్చుఁ గో
పితఫణి పూలదండ యగు ♦ భీష్మవిషంబు సుధారసం బగున్
క్షితి జనసమ్మతం బగు సు♦ శీల మ దెవ్వనియందు శోభిలున్. 79

తా. సకలజనులకు నత్యంతమనోహరమైన శీలము కలిమిచే నెవ్వనిమూర్తి యుల్లసిల్లుచుండునో యట్టిపురుషునికి దహించునట్టియగ్ని జలమువలెఁ జల్లగను, దాఁటరానిసముద్రము చిన్నకాలువవంటిదిగాను, బొడవైన మేరు పర్వతము చిన్నఱాతివంటిది

గాను, హింసించునట్టి సింహము బెదరి పాఱునట్టి జింకవంటిదిగాను, విషకోపములచే బెడిదమైన సర్పము సొంపైన పుష్పసరమువంటిదిగాను, విషద్రవ మమృతవర్షము వంటిది గాను నిట్లు దుఃఖహేతువులైనవన్నియు సుఖప్రదములుగా నగును. ఇచట కృఙర్థము వలన ఔపమ్యప్రతీతి కలుగుటచే నుపమాలంకారము.

అవ. శీలసంపన్నులగువారికి నెప్పుడును సంతాపము గలుగ దని చెప్పుచున్నాఁడు.

శ్లో॥ ఛిన్నోఽపి రోహతి తరుః, క్షీణో ప్యుపచీయతే పునశ్చన్ద్రః।
ఇతి విమృశన్త స్సన్తః, సన్తప్యన్తే న విప్లుతా లోకే॥

టీ. తరుః=వృక్షము, ఛిన్నస్సన్నపి = ఛేదింపఁబడినదైనను, పునః = మరల, రోహతి=పైకిపోవుచున్నది- పెరుఁగుచున్నదనుట. చన్ద్రః=చంద్రుడు, క్షీణస్సన్నపి= కృష్ణపక్షమునందు నానాఁటికిం గృశించినవాఁడైనను, పునః=మరల, ఉపచీయతే = పెరుగుచున్నాఁడు, ఇతి=అనియిట్లు, విమృశన్తః =మనస్సునఁ దలపోయుచున్నవా రైన, సన్తః = సత్పురుషులు-శీలసంపన్నులనుట, లోకే=ఈలోకమునందు, విప్లుతా స్సన్తః=సంకటము నొందినవారగుచు, నసన్తప్యన్తే=సంతాపమునొందరు. అయితే తరు వృక్షములవలె తాము అభివృద్ధికి మఱియొకప్పుడు రాఁగూడునని తలంతురనుట.

గీ. ఖండితం బయ్యు భూజంబు ♪ వెండి మొలచు
క్షీణుఁ డయ్యును నభివృద్ధిఁ ♪ జెందు సోముఁ
డెసఁద దీని విచారించి ♪ యొకలు దెగిన
జనములకుఁ దాప మొందరు ♪ సాధుజనులు. 80

తా. చెట్టు ఛేదింపఁబడినను మరల పైకి పెరుఁగుట, చంద్రుఁడు కృష్ణపక్ష మునఁ గృశించినను మరల వృద్ధినొందుట, యను నీ రెండు దృష్టాంతములను మనస్సునఁ దలపోసినవారై శీలసంపన్నులు తమకు దుఃఖము కలిగనేని తాపమునొందక తా మా తరుచంద్రులవలె ముం దభివృద్ధికి రాఁగూడునని తలఁచుచుందురు. (ఇప్పుడు క్షీణదశ నొందినను పిదప వృద్ధినొందుదు మను విమర్శవలన వారికి సంతాపమే కలుగదని యాశయము.)

అవ. శీలమే సమస్తభూషణము అని చెప్పుచున్నాఁడు.

శ్లో॥ ఐశ్వర్యస్య విభూషణం సుజనతా శౌర్యస్య వాక్సంయమో
జ్ఞానస్యోపశమః శ్రుతస్య వినయో విత్తస్య పాత్రే వ్యయః॥
అక్రోధ స్తపసః క్షమా ప్రభవితు ర్ధర్మస్య నిర్వ్యాజతా
సర్వేషా మపి సర్వకారణ మిదం శీలం పరం భూషణమ్॥ 8

టీ. ఐశ్వర్యస్య = స్వామ్యమునకు - పతిత్వమునకు, సుజనతా=సుజనత్వము - మంచితనము, విభూషణం=అలంకారము-దుర్జనత్వ మలంకారము కాదనుట, శౌర్యస్య=శూరత్వమునకు, వాక్సంయమః = వాక్కుయొక్క నియమము - మితభాషిత్వ మనుట భూషణము-అసంబద్ధప్రలాపములాడుట, కాదనుట. జ్ఞానస్య=తెలివికి-ఇది చేయఁదగును తగదు అను వివేకమునకు, లేక, ఆత్మవిషయజ్ఞానమునకు, ఉపశమః = శబ్దాదివిషయము లందు ఆశలేమి, విభూషణము-విషయలోలుపత్వము కాదనుట, శ్రుతస్య=శాస్త్రమునకు, వినయః=అడఁకువ, భూషణము-గర్వోద్రేకము కాదనుట. విత్తస్య=ధనమునకు, పాత్రే=సత్పాత్రమునందు, వ్యయః=వ్యయము, భూషణము-నటవిటాదులందుఁ జేయు వ్యయము కాదనుట, తపసః=చాంద్రాయణాదిరూపమైన తపమునకు, అక్రోధః = కోపములేమి, భూషణము-కోపశీలత్వము కాదనుట. ప్రభవితుః=సమర్థుఁడైనవానికి-సామర్థ్యమునకు. క్షమా=ఓర్పు, విభూషణము-ఉగ్రత కాదనుట, ధర్మస్య=సత్పాత్రదానమునకు, నిర్వ్యాజతా=వ్యాజములేమి, భూషణము-ఒక నెపమునకై చేయుట కాదనుట. సర్వకారణం = ఐశ్వర్యము మొదలైన సమస్తమునకు మూలమగు, ఇదం=ఈ పూర్వోక్తమైన, శీలం=శీలము, సర్వేషామపి=సకలపురుషులకును, పరం=(సౌజన్యాదులకంటె) నుత్కృష్టమైన, భూషణం=అలంకారము. కావున సర్వవిధముల శీలమునే యాశ్రయింప వలయు నని భావము.

ఉ. జానుగ భూతికిం దొడవు సజ్జనభావము శౌర్యశాలికిన్
మౌనము నీతి విద్యకు శమంబు సుబుద్ధికి విత్తవృద్ధికిన్
దానము దాల్మి శక్తికిని ధర్మనిరూఢి కదంభవృత్తియుం
బూనికతోడ సర్వగుణభూషణ మెన్నఁగ శీలమే సుమీ. 81

తా. స్వామిత్వమునకు సుజనత్వమును, శౌర్యమునకు మితభాషిత్వమును, జ్ఞానమునకు శబ్దాదివిషయములందు రక్తిలేమియు, శాస్త్రజ్ఞులకు వినయమును, ధనమునకు సత్పాత్రవినియోగమును, తపమునకుఁ గోపములేమియు, సామర్థ్యమునకు సహన శీలత్వమును, ధర్మమునకు వ్యాజములేకుండుటయు నలంకారములు. శీలమనునది ఐశ్వర్యము మొదలైనవాని కన్నిటికిని మూలము గనుక సకలపురుషులకు నిదియే సౌజన్యాదుల కంటెను మేలైన భూషణము-(ఐశ్వర్యము మొదలైనవి గల యాయా పురుషులకు వరుసగా సౌజన్యము మొదలైన యాయాగుణములు భూషణములు. ఐశ్వర్యాదులకెల్ల శీలమే మూలము, గనుక నాయైశ్వర్యాదులు గలవారికి ఆ సౌజన్యాదులకంటె నిదియే మేలైనభూషణ మని తాత్పర్యము.)

ఇది నీతిశతకమునందు ధైర్యపద్ధతివర్ణన మన్నది అష్టమదశకము.

అవ. ధైర్యశీలములు రెండునుగూడ దైవాయత్తము లగుటం జేసి వానిని నిరూపించిన పిదప దైవపద్ధతిని నిరూపించుచున్నాఁడు.

శ్లో॥ నేతా యస్య బృహస్పతిః ప్రహరణం వజ్రం సురాః సైనికాః
స్వర్గో దుర్గ మనుగ్రహః ఖలు హరే రైరావణో వారణః ।
ఇత్యాశ్చర్యబలాన్వితోఽపి బలభి ద్భగ్నః పరైః సఙ్గరే
తద్వ్యక్తం నను దైవమేవ శరణం ధిక్ ధిక్ వృథా పౌరుషమ్॥ 82

టీ. యస్య=ఎవరికి, నేతా=నడపువాఁడు-హితాహితము లుపదేశించి తగిన దారిని ప్రవర్తింపఁజేయువాఁడనుట, బృహస్పతిః=బృహస్పతియో-ఎవఁడో యొకఁడు కాదనుట, ప్రహరణం=ఆయుధము-పగతురను గొట్టుసాధనము, వజ్రం=వజ్రాయుధమో-కొండల రెక్కలు గొట్టినను మొక్కవోనట్టివజ్రాయుధమే కాని యేదో యొక యినుపసాధనము కాదనుట. సైనికాః = సైనికులు, సురాః = దేవతలో - బలహీను లగు నీలోకపు మనుష్యులు కారనుట, దుర్గం = గుప్తస్థానము, స్వర్గః = స్వర్గలోకమో-మన్నితాలు పొందలైనవానితోఁ గట్టఁబడినది కాదనుట, అనుగ్రహః=రక్షించు నాశక్తి, హరేఃఖలు= హరివలననుండియో తుచ్ఛదేవతవలననుండి కాదనుట-హరి యింద్రుని రక్షింపఁగోరుట సకలలోకాధీశ్వరుఁ డగుటవలననే కాని వానికిఁ దమ్ముఁడుగాఁ బుట్టుటవలనఁ గాదని ఖలుశబ్దప్రయోగము తెలుపుచున్నది, వారణః = ఏనుఁగు, ఐరావణః = ఐరావతమో - ఏదో యొక ఏనుఁగుగున్న కాదనుట, బలభిత్-అట్టియింద్రుఁడు, ఇతి=ఇట్లు, ఆశ్చర్య బలాన్వితోఽపి=(ఇతరులకు సాధారణము కాని దగుటవలన) ఆశ్చర్యమునుగలిగించునట్టి శక్తితోఁ గూడినవాఁడైనను, సఙ్గరే=యుద్ధమునందు, పరైః=ఇతరులచేత-రాక్షసులచేత ననుట, భగ్నః=భంజింపఁబడెను. తత్=కాఁబట్టి, వ్యక్తం = స్పష్టముగా, దైవమేవ = దైవమే, శరణంనను=రక్షకముకదా-పౌరుషము రక్షకము కాదనుట. పౌరుషం=పురుష కారమును-పురుషప్రయత్నమును, ధిక్ ధిక్=ఛీఛీ (అనఁదగును.) వృథా=అదివ్యర్థము- అప్రయోజకమైన దగుటచే పౌరుష మేమియుఁ జేయనేరదని భావము.

చ. గురుఁడు గురుండు వాలు శత కోటి సుపర్వులు వాహినీపతుల్
సురభవనంబు గోట మధుసూదనుఁడున్ సయిదోడు దంతి ది
క్కరిపతిగాఁగ నొప్పుబల ఘాతియు దాయుల కోడె నాజిలో
శరణము దైవమే పురుష శక్తి నిరర్థక మెన్నిభంగులన్. 82

తా. ఇంద్రుని కాలోచన చెప్పుమంత్రి బృహస్పతి. ఆయుధము కొండల రెక్కలఁ గొట్టినను మొక్కవోనివజ్రము. సైనికులు దేవతలు. దుర్గము స్వర్గము.

అనుగ్రహించినవాఁడు సకలలోకాధినాథుఁడగు విష్ణువు. గజము ఐరావతము. ఇట్లాశ్చర్యకరమైన శక్తితోఁ గూడినవాఁడైనను ఇంద్రుఁడు యుద్ధమునందు రాక్షసులచే భంగపడెను. కాఁబట్టి * దైవమే రక్షక మనుట స్పష్టముగాఁ దెలియుచుండుటవలన నిస్సీ! పౌరుష మెంతయు వ్యర్థము. (ఇందు సాభిప్రాయ విశేషములవలన పరికరాలంకారము.)

అవ. బంధమోక్షములకును హానివృద్ధులకును సైతము దైవమే కారణ మని చెప్పుచున్నాఁడు.

శ్లో॥ భగ్నాశస్య కరణ్డపిణ్డితతనో ర్మ్లానేన్ద్రియస్య క్షుధా
కృత్వాఖు ర్వివరం స్వయం నిపతితో నక్తం ముఖే భోగినః।
తృప్త స్తత్పిశితేన సత్వర మసౌ తేనైవ యాతః పథా
స్వస్థా స్తిష్ఠత దైవమేవ హి పరం వృద్ధౌ క్షయే కారణమ్॥ 83

టీ. ఆఖుః=ఎలుక, నక్తం=రాత్రియందు, వివరం=బిలమును, కృత్వా=చేసి-పెట్టెనని భావము, కరణ్డపిణ్డితతనోః = పెట్టెయందు ముద్దగాఁ గూర్పఁబడిన దేహము గలదియు తిరుగుటకును మేనుచాచుటకును లేక కష్టదశయందున్నట్టియనుట, కావుననే, భగ్న ఆశస్య=తప్పించుకొనిపోవ (వీలులేమిచే) చెడినమనోరథము గలదియు, క్షుధా=ఆఁకటిచేత, మ్లాన ఇన్ద్రియస్య=వాడిన యింద్రియములు గలదియు-ఇంద్రియములపాటవము చెడినదియు ననుట, (అగు) భోగినః = సర్పముయొక్క, ముఖే=నోటియందు; స్వయమేవ = తనంతనే దైవవశమున, నిపతితః=పడినదాయనుట, అసౌ=ఈ సర్పము, తత్ పిశితేన = దాని (ఎలుకయొక్క) మాంసముచేత, తృప్తస్సన్ = తృప్తినొందినదై, తేనైవపథా = ఆదారినే-ఆబిలముదారి నేయనుట, సత్వరం = శీఘ్రముగా, యాతః=(బయటవచ్చిపాతి) పోయెను. (కాఁబట్టి హేజనాః=జనులారా! అని శేషము). స్వస్థాఃసన్తః = స్థిరచిత్తులై-నెమ్మదితోననుట, తిష్ఠత = ఉండుఁడు, (ఏలనఁగా) వృద్ధౌ=వృద్ధియందును, క్షయే=క్షీణతయందును, దైవమేవ = దైవమే, పరంహి = ఉత్కృష్టమైనదిగదా - ఉత్కృష్టమైన కారణముగదా యనుట - వేఱొకటి కారణము గాదనిభావము, ఈ మూషకభోగిదృష్టాంతమును దలంచుకొని వృథా పౌరుషములకు సంకటపడక, స్వస్థచిత్తులై యుండుఁడని యాశయము.

ఉ. రాతిరి మూషకంబు వివరంబొనరించి కరండబద్ధమై
భీతిలి చిక్కియాస చెడి ? పెద్దయు డస్సినపాముపాలి సం

---

* 'ఉద్యోగినం పురుషసింహముపైతి లక్ష్మీ ర్దైవం ప్రధాన మితికాపురుషా వదన్తి॥ దైవం నిహత్యకురు పౌరుష మాత్మశక్త్యా యత్నే కృతే యది న సిద్ధ్యతి కోఽత్రదోషః' అని పౌరుషమే యధిక ప్రధానమైనదిగాఁ జెప్పుటను పైశ్లోకము ఖండించుట తెలియుదగును.

పాతముఁ జెందె దానిఁ దిని ♦ పాము దొలంగెబిలంబు త్రోవనే
యేలతఁటి హానివృద్ధులకు ♦ నెక్కటి దైవము కారణం బగున్. 83

తా. ఒకనాఁటిరాత్రి యొకయెలుక యాహారము సంపాదించుకొనుటకు నొక పెట్టెకు రంధ్రముచేసి దానిలోనికిఁ దూఱెను. అప్పు డంతకుమును పే యొక పాము పెట్టెలో తగులఁబడి యాశచెడి యిఱుకటమువలన దేహముసంతయు ముద్దగాఁగూర్చు కొన్నదై యాఁకటివలన నింద్రియముల పాటవమును దప్పి కృశించుచుండెను. అంత నది యాయెలుక ప్రవేశింపఁగానే పట్టుకొని దానిమాంసమును దిని తృప్తినొందినదై యాయెలుక చేసిన రంధ్రముగుండనే బయటికి తప్పించుకొని పాఱిపోయెను. ఇట్లెలుక యాహారము వెదకవచ్చి చిక్కుకొని చచ్చుటయు, చిక్కుకొని చావనున్న సర్పమా యాహారమును దిని తప్పించుకొని బ్రదుకుటయు, నెలుకచేసిన బొందయే యది చిక్కు కొనుటకు నుపాయమును బాము తప్పించుకొనుటకు హేతు వగుటయుఁ జూడఁగా దైవమేముఖ్యకారణమైనిలిచివృద్ధిక్షయములు కలిగించుచున్నదిగాని పురుషప్రయత్నము వలన నేమియు లేదని తెలిపెడిని, కావున లోకులారా! యీసర్పమూషక దృష్టాంత మును దలఁచుకొని కష్టములు కలిగినయెడల వానికి దైవమే మూలమని తలఁచి దుఃఖింపక స్వస్థచిత్తులరై యుండుఁడు.

అవ. దైవభక్తి గలవానికిని లేనివానికిని గలుగు నవస్థలను జెప్పుచున్నాఁడు.

శ్లో॥ యథా కన్దుకపాతే నో, త్పత త్యార్యః పతన్నపి।
తథా త్వనార్యః పతతి, మృత్పిణ్డపతనం యథా॥ 84

టీ. అర్యః=పూజ్యుఁడు-దైవభక్తి గలవాఁడు, పతన్నపి = (ఏదేనొక కారణము చేత) పడుచున్నవాఁడైనను - తక్కువదశకు వచ్చుచున్నను అనుట. కన్దుక పాతేన = బంతిపాటుచేత - బంతిపడి పైకిలేచులాగున అనుట, యథా ఉత్పతతి = ఎట్లు పైకి వచ్చునో-ఉన్నతికివచ్చునో యనుట. తథా=అట్లే అనార్యః=పూజ్యుఁడుకానివాఁడు-దైవభక్తి లేనివాఁడనుట, మృత్పిణ్డపతనం యథా = మట్టిముద్దయొక్క పాటువలెఁ పతతి = పడుచున్నాఁడు - తక్కువస్థితికి వచ్చుచున్నాఁడనుట.

క. కందుకము లోలె సుజనుఁడు
క్రిందం బడి మగుడ మీఁదికి ♦ నెగయు సుమీ
మందుఁడు మృత్పిండము వలె
క్రిందం బడి యడఁగియుండుఁ ♦ గృపణత్వమునన్. 84

తా. బంతి క్రిందఁబడినను మరల పైకిలేచునట్లు దైవభక్తిగల పూజ్యుఁడు క్రిందు పడినను తిరిగి యున్నతికి వచ్చును. మట్టిముద్ద క్రిందఁబడి యట్లె యుండినట్లు దైవభక్తి లేనివాఁడు క్రిందపడియే యుండును.

అవ. దైవకృప లేనివానికి నెక్కడఁగాని సుఖము కలుగ దను చున్నాఁడు.

శ్లో॥ ఖల్వాటో దివసేశ్వరస్య కిరణైః సన్తాపితో మస్తకే
వాఞ్ఛన్దేశ మనాతపం విధివశా త్తాలస్య మూలం గతః।
తత్రాప్యస్య మహాఫలేన పతతా భగ్నం సశబ్దం శిరః
ప్రాయోగచ్ఛతి యత్ర దైవహతక స్తత్రైవ యా న్త్యాపదః॥ 85

టీ. ఖల్వాటః = బట్టతలవాఁడు, మస్తకే = తనతలయందు, దివసేశ్వరస్యకిరణైః = సూర్యునియొక్క కిరణములచేత, సన్తాపితస్సన్ = మిక్కిలి తపింపఁజేయఁబడినవాఁడగుచు, అనాతపం=ఎండలేనట్టి-నీడగలయనుట, దేశం=ప్రదేశమును, వాంఛన్ = కోరుచు, విధివశాత్ = దైవయోగమున. తాళస్య = తాటిచెట్టుయొక్క. మూలం (ప్రతి) = మొదటిని (గూర్చి), గతః=పోయెను - తాటిచెట్టుక్రిందికిఁబోయియుండెననుట, తత్రాపి= అచ్చటనుగూడ, పతతా=కాడ తునిగి పడుచున్న, మహాఫలేన= పెద్ద (తాటి) పండుచేత, అస్య = వీనియొక్క, శిరః=తల, సశబ్దః=పటపటయనుశబ్దముతోఁ గూడునట్లుగా, భగ్నం=పగుల్పఁబడినది-పగిలెననుట. (దీనికి హేతు వేమనగా), దైవహతకః=దైవము ప్రతికూలముగా నుండువాఁడు, యత్ర=ఏచోటికి, గచ్ఛతి = పోవుచున్నాఁడో, తత్రఏవ =ఆచోటికే, ఆపదః=ఉపద్రవములుఁగూడ, ప్రాయః= బహుతరముగాను యాన్తి=పోవుచున్నవి - దోమలకు వెఱచి యూరువిడిచి యడవికిఁ బోయినవానిని పులి పట్టుకొన్నట్లనుట.

మ ధర ఖల్వాటుఁ డొకండు సూర్యకరసంతప్తప్రధానాంగుఁడై
త్వరతోడన్ బరువెత్తి చేరి నిలిచెన్ దాళద్రుమచ్ఛాయఁ ద
చ్ఛిరముం దత్ఫలపాతవేగమున విచ్చెన్ శబ్దయోగంబుగాఁ
బోరి దైవోపహతుండు పోవుకడకుం బోవుం గదా యాపదల్. 85

తా. బట్టతలవాఁడొకఁడు తనతల యెండచేఁ గాలుటకుఁ దాళలేక నీడగల టిని గోరి యొకతాటిచెట్టుక్రిందఁజేరెను. దైవికముగా, అచ్చటికిఁ బోయియుండినను తాటిపండొకటి మీఁదఁబడి వానితల పటపటమని బ్రద్దలయ్యెను. కావున దైవము తికూలముగానుండువాఁ డెక్కడికిఁబోయినక్కడికి వానియాపద కూడవచ్చునే గాని నిని విడిచిపెట్టదు. (తలను ఎండసోకుననుండి తప్పింపఁజూడగా పండువేసి దానిని గుల్చుట ప్రతికూలమగు దైవముయొక్క చేష్టితమని యూహించునది.)

అవ. ఇట్లుండుటవలన దైవమే బలీయ మని నాయభిప్రాయ ని చెప్పుచున్నాఁడు.

శ్లో॥ గజభుజఙ్గవిహఙ్గమబన్ధనం, శశిదివాకరయో ర్గ్రహపీడనమ్ ।
మతిమతాంచ విలోక్యదరిద్రతాం, విధిరహో బలవానితి మేమతిః॥

టీ. గజభుజఙ్గ విహఙ్గమ బన్ధనం = ఏనుఁగులు సర్పములు పక్షులు వీనియొక్క కట్టుపడుటయు, శశిదివాకరయోః = సూర్యచంద్రులయొక్క, గ్రహపీడనం = రాహుగ్రహముచే పీడింపఁబడుటయు, మతిమతాం = ప్రాజ్ఞులైనవారియొక్క, దరిద్రతాంచ = పేదతికమును, విలోక్య = చూచి, అహో = ఔరా, విధిః = దైవము, బలవాన్ ఇతి = బలీయమైనది అని, మేమతిః = నాయభిప్రాయము-దైవమే యన్నిటికిని మూల మనిభావము.

తే. ఫణులు గజములుఁ బక్షులుఁ గ బట్టువడుట
రవిసుధాకరులకు నైన గ రాహుబాధ
బుద్ధిమంతులలేమియుఁ గ బొసఁగఁ జూచి
విధి బలాఢ్యు డటంచు భావింతు మదిని. 86

తా. పట్టుకొనసాధ్యముకాని యేనుంగులు సర్పములును పక్షులును గట్టువడుటయు, జగమునంకయు వెలిఁగించునంతటి మహిమగల సూర్యచంద్రులను రాహువు పీడించుటయు, మిక్కిలి బుద్ధిశాలులైనవారికిఁ బేదతికముకలుగుటయును జూడఁగా ఔరా! అందతికంటెను దైవమే బలీయమైనది, కానిచో నింతటిగజాదు లిట్టిపాట్లకు లోనగునాయని నేను దలంచుచున్నాను. అలం, అర్థాంతరన్యాసము, కావ్యలింగము.

అవ. దైవమిట్లు చేయునేని నదిగూడ తెలివి లేనిదియే యగునని తలఁచి చెప్పుచున్నాఁడు.

శ్లో॥ సృజతి తావదశేషగుణాకరం, పురుషరత్న మలఙ్కరణంభువః।
తదపి తత్క్షణభఙ్గి కరోతి చే దహహ కష్ట మపణ్డితతావిధేః। 87

టీ. (విధిః = దైవము), అశేషగుణ ఆకరం = సకల సద్గుణములకును గనియైన (అనఁగా ఆశ్రయమును), భువః = భూమికి, అలఙ్కరణం = అలంకారమును, (అగు) పురుషరత్నం = పురుషుఁ డనురత్నమును-పురుషశ్రేష్ఠుని అనిభావము, సృజతితావత్ = నిర్మించుచున్నాఁడుగదా, తదపి—అయినను-అట్లు సృజించినప్పటికిని, తత్ = ఆపురుషరత్నమును, క్షణభఙ్గి = క్షణమాత్రమున, భంగము నొందువానినిగా, కరోతిచేత్ = చేయుచున్నయెడల, విధేః = దైవముయొక్క, అపణ్డితతా = పాండిత్యములేమి-మూఢత్వమనుట, అహహ = అక్కటా, కష్టం = కష్టము. 'అహహ' మిక్కిలి విషాదమును దెలుపుటకొఱకని తెలియునది. ఇచట 'అశేషగుణాకరం' 'అలఙ్కరణంభువః' అనునీరెండు విశేషణములును 'పురుషరత్నం' అను రూపకసమాసమునఁ గల పురుషుని రత్నమునకును సమానములు.

క. గుణమణిఖని యగుపూరుష
మణి ధరణికి రవణముగ న గ మర్చిన విధి యా

గుణవంతుని వెసఁ దునిమిన
గుణహీనునిఁగాఁగ నెన్నుకొనరే ధాతన్. 87

తా. దైవము సకలగుణసంపన్నుఁడును జగమున కలంకారభూతుఁడు నగు పురుషశ్రేష్ఠుని నిర్మించినప్పటికిని వాని నతిత్వరలో నశించునట్లు చేయును నీని, కట కటా! దానికిని దలివిలేదు. ఏమి చేయవచ్చును? అలం. రూపకము.

అవ. దైవయోగము నెట్లుగాని యతిక్రమించుట కష్ట మను చున్నాఁడు.

శ్లో॥ అయ మమృతనిధానం నాయకో ఽప్యోషధీనాం
శతభిషగనుయాతః శమ్భుమూర్ధ్నోఽవతంసః ।
విరహయతి న చైనం రాజయక్ష్మా శశాఙ్కం
హతవిధిపరిపాకః కేన వా లఙ్ఘనీయః ॥ 88

టీ. అయం=వీఁడు ఈ కనఁబడుచున్న చంద్రుఁ డనుట, అమృతనిధానం=అమృతమునకు స్థానమును, ఓషధీనాం=సంజీవిని మొదలైన మూలికలకు, నాయకః అపి=...లికయును, శతభిషక్ అనుయాతః=నూర్గురు వైద్యులచేత అనుసరింపఁబడినవాఁడు ను-(చంద్రునికి నూఱువైద్యులు లేమిచే నట్లు చెప్పుటవలన దోషముకలుగఁగా శతభి...నక్షత్రముచే ననుసరింపఁబడినవాఁడు అని యర్థాంతరమువలన దోషమునకు పరిహారము ...గహింపవలయును), శమ్భుమూర్ధ్నః = శివునియొక్క-శిరస్సునకు, అవతంసః = శిరో...షణమును, ఏనంశశాఙ్కం=పూర్వోక్తలక్షణములతోఁ గూడియున్న యీ చం...ుని, రాజయక్ష్మా = క్షయరోగము, నచ విరహయతి = విడువలేదుగదా. (కావున) ...త...పాకః-హతవిధి=నష్టదైవముయొక్క-చచ్చినదైవముయొక్క, పరిపాకః=నియోగము, కేనవా=ఎవ్వనిచేత, లఙ్ఘనీయః = అతిక్రమింపఁదగినది? ఎవ్వనికిని అతిక్రమింప ...దనుట. 'హతవిధి' అనుచో హతశబ్దము నిర్వేదపడుటను దెలుపుచున్నది. అనఁగా ...యముగాఁ దలఁచి చెప్పినమాట యని తెలియనగును.

శతభిషగాఢ్యుఁడున్ సతతశంభువతంసము నయ్యు నోషధీ
తతులకు నాథుఁ డయ్యును సుధారససేవధి యయ్యుఁ దారకా
పతి దనరాజయక్ష్మభవబాధలఁ బాపఁగ నోపఁ డక్కటా
హతవిధికృత్య మెవ్వనికి నైన జగంబున దాటవచ్చునే. 88

తా. ఈ కనఁబడుచున్న చంద్రుఁడు అమృత ముండెడుస్థానము; సంజీవిని మొదలు మూలికలకెల్ల రాజు. వైద్యులొకనూర్గురు కూడ నేయుందురు. సకలలోకశ్రేష్ఠు

కరుఁడగు శివునికి శిరోభూషణమైనవాఁడును, ఇట్టి యీచంద్రుని క్షయరోగము పట్టి విడువకున్నది. కాఁబట్టి పాడుదైవముయొక్క నియోగమును దప్పింప నెవరికిని దరముకాదు.

అవ. మనస్సును మెలపునదికూడ దైవమే యని చెలికానిని చూచి చెప్పుచున్నాఁడు.

శ్లో॥ ప్రియసఖ విప ద్దణ్డవాతప్రపాతపరమ్పరా
పరిచయచలే చిన్తాచక్రే నిధాయ విధిః ఖలః ।
మృద మివ బలా త్పిణ్డీకృత్య ప్రగల్భకులాలవ
ద్భ్రమయతి మనో నో జానీమః కి మత్ర విధాస్యతి॥ 89

టీ. ప్రియసఖ=ప్రియస్నేహితుఁడా! ఖలః=దుష్టుడైన, విధిః=దైవము, ప్రగల్భకులాలవత్=ప్రౌఢుఁడైన (అనగా ఆరితేరిన) కుమ్మరివానివలె, మనః=నామనస్సును, మృదం ఇవ = మట్టినివలె, బలాత్ = సామర్థ్యముతో, పిణ్డీకృత్య = ముద్దచేసి, విపత్ ...చలే-విపత్ =ఆపదలనెడి, దండ=కొయ్యలయొక్క, వ్రాత=సమూహముయొక్క, ప్రపాత=పాటులయొక్క, పరమ్పరా=పరంపరయొక్క, పరిచయ=మచ్చికచేతఁ గూడిక చేతననుట-విపత్తులనెడికొయ్య లొకటివెనుక నొకటిగా పెక్కులు తనపైఁ బడుచుండుటచేతనని భావము, చలే = తిరుగునట్టిదైన-దైవమనెడి కుమ్మరి విపత్తులనెడి కొయ్యలను వరుసగా మీఁదవైచికొట్టుటచేఁ దిరుగుచున్నట్టి యనుట, చిన్తాచక్రే చింతయనెడి చక్రమునందు, నిధాయ=ఉంచి, భ్రమయతి=త్రిప్పుచున్నది, అత్ర=ఇందు-ఈత్రిప్పుటయందు, కిం విధాస్యతి=ఏమి చేయబోవుచున్నాఁడో - ఏమి చేయుటకిట్లు త్రిప్పుచున్నాఁడో, నో జానీమః=ఎఱుఁగము.

చ. కలితవిపత్తిదండ ఘటనఘట్టన సేయుచు మున్నకై వడిన్
ఖలుఁడు విధాత పిండితముగా నొనరించి నితాంతచింత యన్
బలితపుసారెపై నిలిపి క్రమ్మఱ డెందము ద్రిప్పుచున్నవాఁ
డలఘు కులాలురీతిఁ దెలియంగలవారమె యేమి సేయునో.

తా. దుష్టమగుదైవ మొకయారితేరిన కుమ్మరివలె నామనస్సును బలిమిచేఁ బట్టి మట్టివలెముద్దఁజేసి యాపద లనియెడి కొయ్యగుదియలచే నెడతెగక కొట్టుటవలన దిరుగుచున్న చింతయనెడు చక్రమునం దునిచి త్రిప్పుచున్నది. ఏమి చేయుటకిట్లు త్రిప్పుచున్నదో తెలియరాదు. [కుమ్మరి త్రిప్పుట కుండచేయుట కని తెలియును. ఇది త్రిప్పుట యెందులకో తెలియరాదనుట, దైవప్రాతికూల్యమువలన ఆపదలు వచ్చుటయు, అవి చింతను గలిగించుటయు, ఆచింత మనస్సును ద్రిప్పుటయు కుమ్మరివాఁడు మట్టిని ముద్దచేసి చక్రమునఁబెట్టి త్రిప్పుట యనెడు కుమ్మరివాని వ్యాపారముగాఁ గవి భావించినాఁ డని యెఱుంగునది.]

శ్లో॥ విరమ విరసాయాసా దస్మా ద్దురధ్యవసాయతో
విపది మహతాం ధైర్యధ్వంసం యదీక్షితు మీహసే।
అపి జడ విధే కల్పాపాయే వ్యపేతనిజక్రమాః
కులశిఖరిణః క్షుద్రా నైతే న వా జలరాశయః॥ 90

టీ. జడ=ఓయి మందుఁడా! విధే=దైవమా, విపది=నీవు కలిగించిన యాపద యందు, మహాత్మనాం = మహాత్ములైనవారికి, ధైర్యధ్వంసం = ధైర్యము చెడుటను, ఈక్షితుం=కనుఁగొనుటకు, ఈహసే=కోరెదవు, (అనుట)యత్ =ఏదికలదో, విరసఆయాసాత్ =నిష్ప్రయోజనమైన ఆయాసము గల మహాత్ముల ధైర్యమెట్టియాపదచేనిఁ దూలనేరదు గాన దానిని దూలించుటకైన యాయాసము వ్యర్థమే యగును కాఁబట్టి యట్టియాయాసముగల, అస్మాత్ =యీ-మహాత్ముల కాపద పుట్టించి వారి ధైర్యమును దూలింపఁజూచుట యనునట్టి యనుట, దురధ్యవసాయతః = చెడ్డపూనికనుండి, విరమ=ఉడుగుము, వారిధైర్యమును దూలించుట యసంభావిత మని దృష్టాంతముచే దృఢపఱుచుచున్నాఁడు. కల్ప అపాయే = కల్పాంతమునందు - కల్పాంతము వంటి మిక్కిలి సంకటమునందు - ఇఁక తక్కినపుడు చెప్పనేల యని భావము, వ్యపే... క్రమాః వ్యపేత=మిక్కిలివీడిన-చెడియనుట, నిజక్రమాః అపి = తమమర్యాదలుగల వయ్యు - తమతమమేరలు తప్పినవట్టివయ్యు - భూమిని దాల్చియుండుట చెలియలికట్ట దాఁటి రాకుండుట యను కట్టుపాటులను వదలినవయ్యు, ఏతే = ఈ, కులశిఖరిణః = మహేంద్రాది సప్తకులపర్వతములుగాని, జలరాశయో వా=సప్తసముద్రములు గాని క్షుద్రాః=నీచములు, న (ఖలు) = కావుగదా-అపుడు మేరలు తప్పినవయ్యు వీడవి మిగుల తమతమ మరియాదలయందే వర్తించుచున్నవి చూడుమనుట. * లేక, 'అపి' అనునది సంబోధనవాచకముగాఁగాని తక్కినదానికి 'కల్పాపాయే వ్యపేత నిజక్రమాః క్షుద్రాః కులశిఖరిణః = కల్పాంతమునందు క్రమము తప్పినవియు కావున నే నీచము

* గాంభీర్యస్థైర్యాదులందు మహాత్ములకును సముద్రకులపర్వతములకును సామ్యముఁ జెప్పుట కవులందు సామాన్యముగాఁ జూపట్టుచున్నది, కిరాతార్జునీయమున 'స్థిత్యతిక్రాన్తిభీరూణి స్వచ్ఛాన్యాకులితాన్యపి। తోయాని తోయరాశీనాం మనాంసి చ మనస్వినామ్' అనియు, మహావీరచరితమున 'సకమ్ప్రస్తే ఝుంఝామరుతి కిల వాతి ప్రతిదిశమ్। సమున్మార్చ్ఛాపారాః కులశిఖరిణః కిఞ్చదపి తే॥ న మర్యాదాన్తేఽపి ప్రతిజహాతి గాంభీర్యగరిమస్ఫురద్వార్ప్రహ్మాణః కలితమహిమానోఽమ్బునిధయః అనియు, సామ్యము వర్ణితము. కాన నీ సామ్యమును బ్రతిపాదించు నెందటి యర్థము సరసముగానున్నది. అయినను 'తతస్సముద్ర ఉద్వేల స్సర్వతః ప్లావయన్మహీమ్' భాగవత-8-24, అనునట్లు సముద్రాదులు ప్రళయకాలమున మేరలు దప్పుటచే నీచము

లై నవియగు కులపర్వతములు, ఏతే=ఈ మహాత్ములు, న=కారు. జలరాశయోవా= (అట్లై అప్పుడు క్రమము తప్పుటచే నీచములై) సముద్రములుగాని, న = కారు - మహాత్ములు ఎప్పుడైనను సముద్రకులపర్వతములవలె నీచులై మేరతప్పువారు కారనుట- అనియు నర్థాంతరము. ఈ దృష్టాంతమునుబట్టి ధీరధైర్యధ్వంసము అతిదుష్కరమగుటచే దానికై పూనుటవలన వట్టిప్రయాసతప్ప వేఱొక్క ఫలము గలుగదనుట. రెండవ యర్థమున అలం. వ్యతిరేకము.

చ. దొసఁగులు వచ్చువేళ గుణ ధుర్యుల ధైర్యగుణంబు సర్వముం
బస చెడ నంచుఁ జూచెదవు పాపపుదైవమ యాదురాగ్రహ
వ్యసనము మాను మాను ప్రళ యంబున వీతనిజక్రమంబులై
పసి సెడ వించు కంతయును సాగరముల్ గులపర్వతంబులున్. 90

తా. మందబుద్ధి వైన యో దైవమా! మహాత్ములకు నీ వాపదలు కలిగించి వారి ధైర్యమును దూలింపఁ గోరెదవు. నీ యీపూనిక వట్టిప్రయాసమే యగును గాని ఫలింప నేరదు గాన దీని నుడుగుము. ఏలన, కల్పాంతమున సప్తకుల పర్వతములును సప్తసముద్రములును దమతమ మేరలు తప్పినను మరల నవి తమతమ మేరలయందే యెంతయు నెలకొని వర్తించుచుండుటఁ జూడుము.

అవ. అయినను దైవమే శరణ మనుచున్నాఁడు.

శ్లో॥ దైవేన ప్రభుణా స్వయం జగతి యద్యస్య ప్రమాణీకృతం
తత్తస్యోపనమే న్మనాగపి మహా న్నైవాశ్రయః కారణమ్ ।
సర్వాశాపరిపూరకే జలధరే వర్షత్యపి ప్రత్యహం
సూక్ష్మా ఏవ పతన్తి చాతకముఖే ద్విత్రాః పయోబిన్దవః ॥ 91

టీ. ప్రభుణా=సమర్థుఁడైన, దైవేన = దైవముచేత, జగతి = లోకమునందు, యస్య=ఎవనికి, యత్ = ఏది-ఏవస్తువు, ప్రమాణీకృతం = నిర్దేశింపఁబడినదో-ఏర్పఱుపఁబడినదో, తత్=ఆవస్తువు, తస్య=వానికి, స్వయం = తనంతట, ఉపనమేత్ = కలసివచ్చును-తనంత దొరకును. మహాన్=గొప్పదైన, ఆశ్రయః = పట్టు-గొప్పవారి నాశ్రయించుట యనుట, మనాక్ అపి = కొంచెమైనను, కారణం సాధనము-గొప్ప

లగుననియు నట్టినీచులు మహాత్ములు కారనియు - అనఁగా సముద్రాదులకంటె నతిశయించినవా రనియు, ప్రతిపాదించు రెండవయర్థము మఱింత సమంజసముగా నున్నది. మహాత్ములకుఁ గల యీయతిశయమే 'గిరయో గురవస్తేభ్యోఽప్యుర్వీ గుర్వీ తతోఽపి జగదణ్డమ్ । తస్మాద ప్యతిగురవః ప్రలయే ప్యచలా మహాత్మానః' అనుటం దెలియనగు. 'మహేన్ద్రో మలయః సహ్యః శుక్తిమా నృక్షపర్వతః॥ విన్ధ్యశ్చ పారియాత్రశ్చ సప్తైతే కులపర్వతాః॥' అని కులపర్వతము లేడును, 'లవణేక్షు సురాసర్పిర్దధిక్షీరజలార్ణవాః' అని సముద్రము లేడును గలవు.

వారి నాశ్రయించుట గొప్పఫలప్రాప్తికి సాధనము. నైవ=కానేకాదు. ఇందులకు దృష్టాంతము సర్వా..రకే-సర్వ=సర్వలోకముయొక్క, ఆశా = మనోరథములను, పరిపూరకే=ఒడఁగూర్చునట్టి, లేక, సర్వాశాపరిపూరకే = సకలదిగంతములందును వ్యాపించినట్టి ఫలముగల అనియర్థాంతరము, జలధరే=మేఘము, ప్రత్యహం=ప్రతిదినము వర్షతి సత్యపి=వర్షించుచున్నను, చాతకస్య=చాతకపక్షియొక్క, ముఖే = నోట - చంచూపుటమునందు, సూక్ష్మాః=అణువులైన, (అందును), ద్విత్రాః=రెండో మూఁడో (యైన), పయోబిన్దవః=జలకణములు-నీటిబొట్లు, పతన్తి=పడుచున్నవి. అన్నిటికి దైవము నియామకమైయుండుటచే మన మాశ్రయించినట్టి తక్కినవి యెంతపెద్దవి యయ్యు ఫలము నంతపెద్దవిగా నుండు నని తలంపరాదు. కావున దైవమే శరణము నియాశయము.

తే. ఎవ్వనికి నిజ్జగంబున నెంతఫలము
దైవకృత మగునది వొందు దప్ప కతనిఁ
గారణము గాదు పెనుఁ బ్రాపు ఘనునిఁ జేరు
చాతకము వాతఁ బడు నల్ప జలకణములు. 91

తా. అన్నిటికిని శక్తిగలదైవము లోకమునం దెవనికి నేదిగలుగునట్లేర్పఱుచుచున్నదో యదియే వారికిఁ దనంత దొరకును. కావున గొప్పవారి నాశ్రయించుటచే గొప్పఫలము కొంచెమేనియుఁ గలుగు ననరాదు. ఎట్లన, నలుగడలవ్యాపించియెల్లవారి కోరికలు నీడేరునట్లు మేఘము ప్రతిదినము వర్షించుచుండియుఁ జాతకపక్షినోట రవ్వంతేని నీటిబొట్లు రెండో మూఁడో పడుచున్నవే కాని యంత కెక్కువపడవుగదా.

ఇది నీతిశతకమునందు దైవపద్ధతివర్ణన మన్నది నవమదశకము.

నీతిశతకము - కర్మపద్ధతి

అవ. 'దైవేన ప్రభుణా ఇత్యాదిసందర్భముచే దైవమె మిక్కిలి యావశ్యకమైనదని తెలుపఁబడినది. ఆదైవము కర్మముచే నియమింపఁబడునదై యుండుటచే దానికి స్వాతంత్ర్యము లేదను నభిప్రాయముతో దైవపద్ధతి నిరూపించినవెనుక కర్మపద్ధతిని నిరూపింపఁ గోరినవాఁడై యుంకును, సర్వదేవతలను నియమించునది విధి యనియు నట్టి విధిని నియమించునది కర్మమనియుఁ గర్మముయొక్క ప్రాబల్యమును దెలుపుటకై దేవాది కర్మపర్యంతమైన పరంపరను అనువదించుచున్నాఁడు.

శ్లో॥ నమస్యామో దేవాన్నను హతవిధేస్తేఽపి వశగా
విధిర్వన్ద్యః సోఽపి ప్రతినియతకర్మైకఫలదః।
ఫలం కర్మాయత్తం కిమమరగణైః కించ విధినా
నమస్తత్కర్మభ్యో విధిరపి న యేభ్యః ప్రభవతి॥ 92

టీ. దేవాన్=ఇంద్రాదిదేవతలను, నమస్యామః = నమస్కరించుచున్నారము - అయినను దేవతలనుమాత్రమే తుదముట్ట నమస్కరింపఁదగదు, వారినిసైతమునియమించు నట్టిదైన దైవమనునది యొకటి యుండుటచే దానికిఁగూడ నమస్కరింపవలయు నను చున్నాఁడు. తే అపి=వారును, హతవిధేః=పాడుదైవమునకు,వశగాః=లోనైనవారు గదా, కాఁబట్టి, విధిః=దైవము (కూడ) వన్ద్యః=వందనము చేయఁదగినది, సోఽపి= అదికూడ-ఆదైవముకూడ, ప్రతి...లదః=ప్రతినియత=ఏర్పరుపఁబడిన - ఈకర్మమున కీఫలమని ముందుగానే వేరువేర నియమింపఁబడియున్నదైన (ఇది ఫలమాతో నన్వయించును), కర్మ=కర్మముయొక్క, ఫల=ఫలమును, దః=ఇచ్చునది,ఆయాకర్మమునకు ప్రతినియతమైయున్న యాయాఫలమును మాత్రము నియ్యఁజాలునేకానితానుస్వతంత్రముగా నేదియు నియ్యఁజాల దనుట. ఫలం=ఫలమో, కర్మఆయత్తం = కర్మమునకు లోనైనది-కర్మమువలననే ఫల మొనగూడునుగాని మఱొకటిచేఁ గాదనుట, కావున, అమరగణైఃకిం=దేవతాసమూహములతోఁ బనేమి 'ఫలంకర్మాయత్తం యదికిమమరైః,' అను పాఠమున 'ఫలము కర్మమునకు లోనైనయెడల దేవతలతోఁబనేమి'యని యర్థము. విధినాచకిం=విధితోడనుబనేమి-దేవతలను దైవమును ఫలమును దమంతట నిచ్చు నధికారము లేనివారుగాని ఫలమునకై వానిని బ్రార్థించి యభివందనము సేయవలసినపని లేదనుట. తత్=కాఁబట్టి; యేభ్యః= ఎవరివలన-ఏకర్మముల యెడననుట,విధిరపి = దైవముకూడ, నప్రభవతి=చాలదో-సమర్థమైనదికాదో-ఫలము తనంతనే యిచ్చుటకు నేరదుగావున తనంతనే యీయఁజాలిన కర్మమునకంటె శక్తికలదిగాదోయుట,కర్మభ్యః (అట్టిజ్యోతిష్టోమ తపోదానాది రూపమైన) కర్మములకొఱకు, నమః=నమస్కారము - విధికంటె సమర్థమైనది గాన నమస్కరింపఁ దగినదనిభావము-ఇచ్చటఁబూర్వపూర్వము లైనవి యుత్తరోత్తరములకు నుత్కర్షము కలిగించుటచే నలంకారము మాలాదీపము - ఇదియె ఉత్తరోత్తర ముత్కర్షో భవేత్సారః పరావధిః; అని సారాలంకారముగా గ్రావ్యప్రకాసమునఁ జెప్పఁబడినది.

చ. శిథిలత లేనిభక్తి నతి సేతుము వేల్పుల కాసుపర్వులున్
విధివశవర్తు లావిధియు విశ్రుతకర్మఫలప్రదాత యై
య్యధికఫలంబు కర్మవశ మట్లగుటం బనియేమి వారిచే
విధి కధికంబు గర్మ మని వేమఱు మ్రొక్కి భజింతుఁ గర్మమున్

తా. సకలఫలముల నొసంగువారు దేవతలుగాన వారికి మ్రొక్కుదము. అయినను దేవతలుసైతము పాడుదైవమునకు లోనైనవారుగాన దైవమునకును మ్రొక్కఁదగును. ఈదైవమో కర్మమునకుఁబూర్వము యేర్పడియుండునట్టిఫలము నిచ్చునదికాని వేఱు కాదు. ఆఫలమును గర్మమునకు లోనైనది. కాఁబట్టి యొకఫలమునకొఱకు మనకు స్వతంత్రులు కాని దేవతలతోఁగాని దైవముతోఁగాని పనేమి? కాఁబట్టి దైవముకూడ దేనిని నీయఁజాలదో యట్టికర్మములే మ్రొక్కఁదగినవి గాన వానికే మ్రొక్కుదము.

అవ. విధికూడ కర్మములను మీఱఁజాల దన్నవిషయమునే విస్తరించి చెప్పుచున్నాఁడు.

శ్లో॥ బ్రహ్మా యేన కులాలవ న్నియమితో బ్రహ్మాండభాండోదరే
విష్ణు ర్యేన దశావతారగహనే క్షిప్తో మహాసఙ్కటే।
రుద్రో యేన కపాలపాణిపుటకే భిక్షాటనం కారితః
సూర్యో భ్రామ్యతి నిత్యమేవ గగనే తస్మై నమః కర్మణే॥ 93

టీ. యేన=దేనిచేత-ఏకర్మముచేతననుట, బ్రహ్మా=బ్రహ్మ, బ్రహ్మా...దరే = బ్రహ్మాండ భాండ = బ్రహ్మాండమనెడు కుండయొక్క ఉదరే =నడుమ, కులాలవత్= కుమ్మరివలె, నియమితః = వివిధవస్తువులను నిర్మించువాఁడుగా) నియోగింపఁబడెనో) బ్రహ్మ బ్రహ్మాండమనెడు కుండలోపల కుమ్మరివలె నియుక్తుఁడైనాఁడనుట యాభాసము. కుమ్మరి కుండలోపల నియుక్తుఁడగుట లేదుగదా. 'బ్రహ్మాండభాండోదరే = మేలైన బ్రహ్మాండమనెడు కుండయందు-అనఁగా బ్రహ్మాండము అనెడికుండలనునిర్మించుటయందు' అను పాఠ ముచిత మని తోఁచెడి) యేన = దేనిచేత, విష్ణుః విష్ణువు-కుక్షియందును నఖిలజగములు గలయట్టివాఁడయ్యు ననుట, దశా...హనే-దశ అవతార = పదియవతారములచేత, గహనే = చొరరాని-బహుప్రయాసకరములైన పదియవతారములు గలిగియుండుటచే ననుభవింప శక్యము కాని యనుట, మహాసఙ్కటే =గొప్పకష్టమునందు - పదియవతారము లెత్తుట యను పడరాని పెనుగష్టమునం దనుట, క్షిప్తః = తోయఁబడెనో, 'మహాసఙ్కటే దశావతారగహనే' అనునన్వయమున 'మిక్కిలికష్టమైన దశావతారములనెడి యడవియందు' అని యర్థము. దీనికంటె పూర్వోక్తమైన యన్వయార్థములు సరసములు. యేన= దేనిచేత, రుద్రః = శివుఁడు - మృత్యువును జయించినవాఁడయ్యు ననుట, కపాలపాణిపుటకే=పునుకయనెడి (అనఁగా బ్రహ్మశిరస్సు అనెడి) చేతిపాత్రయందు - పునుకనే బిచ్చమెత్తుటకైనచేతిపాత్రగాఁ గలిగి యనుట, భిక్ష అటనం = భిక్షమునకై తిరుగుట, కారితః = చేయింపఁబడెనో, 'పుటకః భిక్షాటనం' పాత్రయందు బిచ్చమునకై తిరుగుట' అనుట యసంగతము, 'పుటకః భిక్షాటనం' పాత్రగలవాఁడై బిచ్చమునకైతిరుగుట అనియే పాఠముండునని తోఁచెడి, లేక, 'పుటకే భిక్షోదనంసేవతే = పాత్రయందు భిక్షాన్నమును గుడుచు

చున్నాఁడు' అనుపాఠాంతరమును సుచితమే. అయినను, 'క్షిప్తః. 'నియమితః' అని మొదట కర్మార్థకములు ప్రయోగించి యిచట 'సేవతే' అని కర్త్రర్థకము నుంచుట ప్రక్రమభంగముగాన 'కారితః' అనునదియే సరసము. (యేన = యెవరిచేత), సూర్యః = సూర్యుఁడు - సకలలోక ప్రకాశకుఁడయ్యును, నియమితస్సన్ = నియోగింపఁబడినవాఁడగుచు), గగనే = ఆకాశమునందు, నిత్యమేవ=ఎప్పుడును - ఒకనిమిషమైనను విశ్రాంతిలేక యనుట; భ్రామ్యతి = తిరుగున్, తస్మై = ఆ-సకలమును నియమించునట్టియనుట, కర్మణే = కర్మమునకు, నమః = నమస్కారము. సర్వనియంత యైనదానికే నమస్కారము సేయఁదగును గాన అట్టిదైవకర్మమునకు నమస్కరించెద నని భావము.

చ. నలువ కులాలుభంగి నలినప్రభ వాండముసందు దేనిచే
నిలిచె దశావతారవనకనిషిక్తుఁడయ్యె మురారి దేనిచే
బెలుచఁ గపాలహస్తుఁడయి భిక్షుకుఁడయ్యెఁ బురారి దేనిచే
నల రవి దేనిచేఁ దిరుగు నా ఘనకర్మము వంద్యమే కదా. 93

తా. దేనిచేత బ్రహ్మ కుండవలెనుండు బ్రహ్మాండమనుకుమునుండి కుమ్మరివలె నానావిధవస్తువులు నిర్మించుటకు నియోగింపఁబడెనో, దేనిచేత విష్ణువు పది యవతారములెత్తి పెనుఁగష్టమున కగ్గమయ్యెనో, దేనిచేత శివుఁడు పునుకను బాత్రగాచేకొని బిచ్చమెత్తుటకుఁ దిరిగెనో, దేనిచేత సూర్యుఁడు నియుక్తుఁడై యొక్క నిమిషమునేపేని నిలువక యెప్పుడు నాకాశమునఁ దిరుగాడుచుండునో, యట్టిసర్వనియమనశక్తిగల కర్మమునకు నమస్కారము.

అవ. ఇట్లు రెండుశ్లోకములఁ గర్మము సకలనియంత యగుటచే నవి యభివాదనము సేయఁదగిన దని నిరూపించి, తాను దాని కభి వందనము సేసి, యిప్పుడది బహుశ్రేయస్సులకు హేతువైనదగుటచే నుపాదేయము నైన దని చెప్పుచున్నాఁడు. ద్వేషిణ

శ్లో॥ యా సాధూంశ్చ ఖలాన్ కరోతి విదుషో మూర్ఖాన్హితాన్
ప్రత్యక్షం కురుతే పరోక్ష మమృతం హాలాహలం తత్క్షణాత్।
తా మారాధయ సత్క్రియాం భగవతీం భోక్తుం ఫలం వాఞ్ఛిత
హేసాధో వ్యసనైర్గుణేషు విపులే ష్వాస్థాం వృథా మాకృథాః॥

టీ. యా=ఎది-ఏసత్క్రియయనుట, ఖలాంశ్చ = దుర్జనులనుగూడ, సాధూన్ సజ్జనులనుగాను, మూర్ఖాన్ = అజ్ఞానులను, విదుషః = పండితులనుగాను, ద్వేషిణః = ద్వే షించువారిని. హితాన్ = హితులనుగాను-మేలుకోరువారినిగా ననుట, పరోక్షం=మఱుగైన దానిని-ఇంద్రియములకు గోచరింపనిదాని ననుట, ప్రత్యక్షం = ఇంద్రియ

లకు గోచరించుదానినిగాని, హాలాహలం=విషమును, తత్క్షణాత్=తోడనే-అప్పుడే యనుట, అమృతం=అమృతమునుగాను, కరోతి=చేయుచున్నదో, తాం=ఆ, భగవతీం=భగవతియగు సత్క్రియాం=సత్కర్మమును, 'వక్రికామ్' అనుపాఠమున 'మంచివారిని చెడ్డవారినిగాఁ జేయుట మొదలైన వక్రములు చేయఁజాలిన దైవట్టిది' యను నర్థము గ్రాహ్యము. హే సాధో=ఓసుజనుఁడా, లేక, నేర్పరియైనవాఁడా యనియుఁ జెప్పవచ్చును. 'సాధుస్సమర్థో నిపుణో వా' అని కోశిక; వాఞ్ఛితం = కోరినట్టి, ఫలం=ఫలమును, భోక్తుం=అనుభవించుటకు - కోరినఫల మనుభవింపఁ దలఁచితివేని ననుట, ఆరాధయ=ఆరాధింపుము. అది సర్వఫలప్రదాయిని యగుటచేననుట, (అయితే) వ్యసనైః = ఆపదలచేత, విపులేషు = మిక్కిలియైన - మిక్కిలి యాపదలతోఁగూడినవైన, లేక, 'వ్యసనైః' అనుటను క్రియావిశేషణపర్యాయముగా గ్రహించినచో 'మిక్కిలి యక్కఱలతో - చాల అక్కఱయెత్తుకొని, విపులేషు = అనేకములైన' అనియు నర్థ మూహ్యము, గుణేషు = రజస్సు తమస్సు మొదలైన గుణములందు, వృథా=వ్యర్థముగా, ఆస్థాం=ఆసక్తిని-ప్రయత్నము ననుట, మాకృథాః=చేయకుము-గుణములు క్లేశకరములైనఫలముల నిచ్చునవిగాన వానికై పూనకు మని భావము. ఇచట ఖలాదులను సాధువులు మున్నగువారినిగాఁ జేయుట అను అశక్యవస్తుకరణ ముండుటచే తద్రూపమైన విశేషాలంకార మూహ్యము.

మ. ఖలునిన్ సజ్జనుఁగాగ మూర్ఖజను సంఖ్యావంతునింగాఁగ దా
యుల సన్మిత్రులుఁగా నగోచరముఁ బ్రత్యక్షంబుగాఁ బ్రాణహృ
త్కాలనంబైన మహావిషం బమృతముంగాఁ జేయు సత్కర్మము
జ్జ్వలసిద్ధానిధివై భజింపుము వయస్యా వాంఛితార్థాప్తికిన్. 94

తా. ఓయీ! నిపుణుఁడా! నీవు కోరినకోరికఁ బడయుఁదలంచితివేని నేదిసుజనులను దుర్జనులనుగాను, మూర్ఖులను బండితులనుగాను, బగతురను హితులనుగాను, ఇంద్రియములకు గోచరింపనిదానిని గోచరించుదానినిగాను, హాలాహలమును నమృతముగాను తోడనే చేయఁజాలినదో యట్టి భగవతిని సత్క్రియను (మంచికర్మమును) నారాధింపుము, అట్లు గాక యనేకములైన రజస్తమోగుణాదులను బట్టితివేని నవి క్లేశకరములైన ఫలములనే యొసంగునుగాన వానికొఱకై మిక్కిలి యక్కఱతోఁ వ్యర్థముగాఁ బాటుపడకుము.

అవ. వృద్ధియు హానియు దీనివలననే కలుగు ననుచున్నాఁడు.

శ్లో॥ శుభ్రం సద్మ సవిభ్రమా యువతయః శ్వేతాతపత్రోజ్జ్వలా
లక్ష్మీ రిత్యనుభూయతే చిర మనుస్యూతే శుభే కర్మణి।

విచ్ఛిన్నే నితరాం మనఙ్గకలహక్రీడాత్రుటత్తన్తుకం
ముక్తాజాలమివ ప్రయాతి ఝడితి భ్రశ్యద్దిశోదృశ్యతామ్॥ 95

టీ. శుభేకర్మణి = మంచికర్మము - మంగళమైన పురాకృతవిశేష మనుట, చిరం=చిరకాలమునుండి, అనుసూత్యేసతి=కూడ గ్రుచ్చఁబడినదై యుండగా - అనుసరించి వచ్చుచుండఁగా ననుట, శుభ్రంసద్మ=నిర్మలమైనయిల్లును- తెలిగచ్చు మున్నగువానిచే నిగనిగలాడు మేడలు మొదలైనవి యనుట, సవిభ్రమాః=విలాసములోఁ గూడిన, యువతయః = జవరాండ్రును, శ్వేతా...జ్వలా-శ్వేత ఆతపత్ర = తెల్లని గొడుగుచేత, ఉజ్వలా=ప్రకాశించునట్టి-తెల్లనియొకగొడుగు చక్రవర్తులే ధరింతురుగాన ఏకచ్ఛత్రాధిపత్యముచే శోభిల్లునట్టి యనుట, లక్ష్మీః=లక్ష్మియు-రాజ్యలక్ష్మియు ననుట. ఇతి=అనునట్టి యీచెప్పఁబడినవి యెల్ల, అనుభూయతే = అనుభవింపఁబడుచున్నది- జన్మాంతరకృతఫలము ఎడతెగక వచ్చుచుండగాఁ నివియెల్ల ననుభవింపబఁడు ననుట. విచ్ఛిన్నే=(అశుభకర్మము) తెగిపోఁగా-నశింపఁగా ననుట, నితరాం = మిక్కిలియు, అనఙ్గ...తన్తుకమ్-అనఙ్గకలహ = మన్మథయుద్ధము - మరుపోరు - మిక్కుటమైనరతి, (యనెడు) క్రీడా=కేళిచేత-బెట్టిదముగా మరుకేళి సలుపుటచేతననుట, త్రుటత్=తెగు, తన్తుకం=దారముగల, 'అనఙ్గక్రీడా' అనుటయే చాలియుండఁగా 'కలహ' శబ్దమును గూడ ప్రయోగించుట దారము తెగునంతటి యౌత్కట్యమును సూచించుట కొఱకని తెలియునది, ముక్తాజాలమివ=ముత్తెపుసరివలె, సద్మము మొదలైనవి. ఝడితి=త్రోడనే. దిశః=దిశలను గూర్చి, భ్రశ్యత్=జాఱిపోయినదై-దారము తెగుటచే జాఱిపడి నలుగడలఁ జెదరిపోయినదై, అదృశ్యతాం=కానరాకుండుటను, ప్రయాతి=పొందుచున్నది-కానఁబడకపోవు ననుట. లేక దిశోదృశ్యతాం = దిక్కులయందుఁ గనఁబడుటను-అనగా చూపునకుఁ దెలియక మూలలలో మాటుగాఁ బడియుండుటను, ప్రయాతి = పొందుచున్నది.' యని కాని, లేక; 'దిశః ప్రయాతి దృశ్యతామ్ =దిక్కులనుగూర్చి పోవుచున్నది చూడుఁడు' అని కాని యర్థాంతరము లూహ్యములు. చూడుఁడు అనుచో వృద్ధిహానులకు నిదియే కారణ మగుట చూడుఁడని భావము. ఇందు ముత్తెపుసరినుపమానముగాఁ దెచ్చుటచే దానికిని బోసఁగునట్లు ఉపమేయమునకు-'అనుసూత్యేః విచ్ఛిన్నే' అను విశేషణము లుంపఁబడినవని సారస్యముగ్రహించునది. అలం. ఉపమ.

చ. లలిత నికేతనప్రియసువిభ్రలాసవతీధవళాతపత్రసం
ద్విలసితపై భవం బనుభవింపఁబడున్ సుకృతానువృత్తిచేఁ
జెలువగుపుణ్యకర్మము నశించిన నంగజసంగరత్రుట
త్కలితగుణోరుమౌక్తికసరాయము లట్లు దొలంగు సంపదల్.

తా. పురాకృతమైన శుభకర్మవిశేషము ఎడతెగక యనువర్తించుచుండఁగాఁ జెలికచ్చుచే మెచ్చులుగులుకు మిద్దెలు మేడలును, నొయ్యారంబు గులుకు లేజవరాండ్రును, ఏకచ్ఛత్రాధిపత్యముచే శోభిల్లునట్టి రాజ్యలక్ష్మియు మొదలైనవి యనుభవింపఁబడును. ఆ కర్మవిశేషము తీఱి పోయెనేని దోడనే యామిద్దెలు మొదలైనవి మిక్కుటమైన మరుకేళియందు దారము తెగి నలుగడల చెదరి కానరాకపోవు ముత్తెపు సరివలెనే మటుమాయ మగును.

అవ. ఇఁక నీకర్మముల నాచరింపఁ దగుప్రకారమును జెప్పుచున్నాఁడు.

శ్లో॥ గుణవ దగుణవ ద్వా కుర్వతా కార్య మాదౌ
పరిణతి రవధార్యా యత్నతః పణ్డితేన ।
అతిరభసకృతానాం కర్మణా మావిపత్తే
ర్భవతి హృదయదాహీ శల్యతుల్యో విపాకః॥ 96

టీ. గుణవత్ = గుణము కలిగినట్టికాని, అగుణవత్ వా=గుణము లేనట్టికాని, కార్యం = కార్యమును, కుర్వతా=అనుష్ఠించునట్టి, పణ్డితేన=పండితునిచేత-ఎఱుకగలవానిచేత ననుట, పరిణతిః=పరిపాకము-ఆకార్యముయొక్క పర్యవసాన మనుట, ఆదౌ=మొదట, యత్నతః=అతిప్రయత్నముచేత-హెచ్చరికతో ననుట, అవధార్యా=ఆలోచింపఁదగినది - ఒకకార్యమును మొదటనే దానిపర్యవసానమును ఆలోచించుకొని పిదప మిక్కిలి యత్నముతో నారంభింపవలయు ననుట. అట్లుగాక, అతిరభసకృతానాం=మిక్కిలిత్వరతోఁ జేయఁబడినట్టి, కర్మణాం = కర్మములకు-అవి గుణవంతములైననుగాని యని శేష మూహ్యము, ఆవిపత్తేః = మరణపర్యంతము-లేక, 'ఆవిపత్తేః=నివృత్తిపర్యంతము-అవి యొనగూడువఱకు ననుట' అనియు నర్థాంతరము సరసముకాదు. శల్యతుల్యః = శల్యముతో సమానమై, హృదయదాహీ=మనస్సునకు సంతాపము కలిగించునట్టి, విపాకః=పరిపాకదశ - అతిత్వరగాఁ జేసినయెడల కార్యములకు మనస్సునకు బాధకర మైనట్టి పరిణామము, భవతి = కలుగును. కాన మొదట పర్యవసాన మిట్టి దగునని యాలోచించియే యొకకార్యము నారంభింపవలయు ననియు నట్లు చేసిననే యది మనస్సునకు సమాధానకరముగా నుండు ననియు భావము.

౧౦౦. ఉపను.

తే. సగుణనిర్గుణ కార్యముల్ ౙ సలుపు సుమతి
చేతఁ బరిణతి గడుఁ బ్రతీ ౙ క్షింపఁ దగును
బరుషకర్మ విపాకంబు ౙ ఫలముదనుక
హృదయమ్ము దహించు శల్యంబు ౙ రీతి జగతి. 96

తా. ఎఱుకగలవాఁడు మంచిదో చెడుదో యొకకార్యమును జేయఁబూనినపుడు మొదట దాని కెట్టిపర్యవసానము గలుగునో యని మిక్కిలి ప్రయత్నముతో నాలోచించుకొనవలయును. అట్లుగాక యేకార్యమునుగాని ముందువెనుక చూడక యతిత్వరతోఁ జేసినయెడల నది మరణపర్యంతము శల్యమువలె మనస్సును దహించునట్లుగాఁ బరిణమించును.

అవ. కాఁబట్టి సత్కర్మము ననుష్ఠింపని వానికి బుద్ధి లేదనుచున్నాఁడు.

శ్లో॥ స్థాల్యాం వైడూర్యమయ్యాం పచతి తిలఖలీ మిద్ధ నైశ్చన్దనాద్యైః
సౌవర్ణైర్లాఙ్గలాగ్రైర్విలిఖతి వసుధా మర్కమూలస్య హేతోః।
ఛిత్త్వా కర్పూరఖణ్డాన్ వృతి మిహ కురుతే కోద్రవాణాం సమన్తాత్
ప్రాప్యేమాం కర్మభూమింనభజతి మనుజో యస్తపో మన్దభాగ్యః॥

టీ. ఇమాం కర్మభూమిం=కర్మమాచరించుటకుఁ దగిన యీభూమిని, ప్రాప్య=పొంది, యః=ఏ, మన్దభాగ్యః = నిర్భాగ్యుఁడైనమనుజః = మనుష్యుఁడు, తపః = చాంద్రాయణాదికర్మరూపమైన తపమును, నభజతి = సేవింపఁడో - ఆచరింపఁడో యనుట, సః=అట్టివాఁడు వైడూర్యమయ్యాం = వైడూర్యమణులతోఁ జేయఁబడిన స్థాల్యాం=వంటకుండలో, చన్దనాద్యైః= చందము మొదలైన, ఇద్ధనైః = వంటకట్టియలతో, 'చాన్దనైరిన్ధనాఘైః' అనుపాఠమున చందనసంబంధియైన కట్టెల సమూహములచే నని యర్థము, తిలఖలీం = తెలికపిండిని, పచతి=వండుచున్నాఁడు - వండునట్టివానితో సమానుఁడనుట, సౌవర్ణైః=బంగారుమయములైన, లాఙ్గలాగ్రైః=నాఁగేటి మొనలతో-అర్కమూలస్య హేతోః= జిల్లేడువేరుయొక్క కారణమునుబట్టి - జిల్లేడవేరుకొఱకనుట, 'అర్కతూలస్య' అనుపాఠమున జిల్లేడుదూదికొఱకని యర్థము ఈపాఠము సరసముకాదు. వసుధాం = భూమిని; విలిఖతి = దున్నుచున్నాడు-బంగారునాఁగేళ్లతో జిల్లేడువేరుకొఱకు నేలదున్నువానితో సమానుఁడగుననుట. కర్పూరఖణ్డాన్=కర్పూరవృక్షముల సమూహమును, లేక, కప్పురపుటరఁటిబోదెలను, ఛిత్త్వా=ఛేదించి, కోద్రవాణాం = అల్లకు, ఇహ=ఇచట, సమన్తాత్ =చుట్టును, వృతిం=వెలుగును, కురుతే=చేయుచున్నాఁడు-చేయునట్టివానితో, సమానుఁడగు ననుట. ఈకర్మభూమియందు తపం బనుష్ఠింపకుండుట వైడూర్యపుఁగుండలలో తెలికపిండి వండుచున్నగువానితో సాటియని భావము. కాఁబట్టి శ్రేయస్సు కోరువాఁడు సర్వవిధముల సత్కర్మము ననుష్ఠింపవలయు నని తాత్పర్యము, ఇచట అలం. మాలానిదర్శనః

మ. చెలువారత్నఘటంబునం దతఁడు సున్నశ్రీఖండఖండంబులం
 దిలపిణ్యాకము వండె నాగరుల కర్షిన్ సప్తపర్ణావృతుల్
 సిలిపెన్ జిల్లెడుకూదికై పుడమి దున్నెన్ బైఁడినాఁగేళ్ళ ని
 మ్మలఁ గర్మక్షితిఁ బుట్టియెవ్వఁడు దపంశంబుల్ సేయఁ డప్రాజ్ఞతన్.

తా. కర్మ యాచరించుటకు యోగ్యమైన యీభూమిని బ్రాపించియు శేభాగ్యహీనుఁడు చాంద్రాయణాదిరూపమైన తపంబు నాచరింపఁడో, యట్టివాఁడు వైడూర్యమణిమయమైన వంటకుండయందుఁ దెలికపిండిని వండువారితోను, పనికిమాలిన జిల్లెడువేరుకొఱకు బంగరునాఁగేళ్ళతో నేలను దున్నించువానితోను గప్పురపుటరఁటుల నతికి వానితో నాళ్ళకు వెలుగు వేయువానితోను సమానుఁ డగును.

అవ. పుణ్యవిశేషమే ఫలముగాని మఱియొకటి ఫలముగానేరదనుచున్నాఁడు.

శ్లో॥ నైవాకృతిః ఫలతి నైవ కులం న శీలం
 విద్యాపి నైవ నచ యత్నకృతాపి సేవా।
 భాగ్యాని పూర్వతపసా ఖలు సఞ్చితాని
 కాలే ఫలన్తి పురుషస్య యథైవ వృక్షాః॥ 98

టీ. ఆకృతిః = ఆకారసంపత్తి - శరీరముయొక్క చక్కఁదనము, నైవఫలతి = ఫలింపనేఫలింపదు - ఫలమునకు హేతువు కానేకాదనుట, కులం = మంచివంశమును, నైవ (ఫలతి)=ఫలింపనేఫలింపదు, శీలం న=మంచిస్వభావమును ఫలింపదు, విద్యాపి= వేదవేదాంగాత్మకమైన విద్యయు, నైవ (ఫలతి) = ఫలింపనేఫలింపదు, యత్నకృతా=ప్రయత్నముతోఁ జేయఁబడినట్టి-మిక్కిలి పాటుపడిచేసినట్టి యనుట, సేవా అపిచ = (రాజాదులకుఁ జేయు) పరిచర్యయును, న=ఫలింపనేఫలింపదు, అయితే, పూర్వతపసా = పురాకృతమైన తపస్సుచేత - అనగా సుకృతముచేత, సఞ్చితాని = కూర్పఁబడిన-సంపాదింపఁబడిన యనుట, పురుషస్య=పురుషసంబంధియైన, భాగ్యాని= భాగ్యములు, యథా వృక్షాః=వృక్షములవలెనే, కాలేఏవ = పరిపాకసమయమునందే, ఫలన్తి ఖలు = ఫలించుచున్నవిగదా-తపస్సుచేఁ గలుగుభాగ్యవిశేషముతప్ప తక్కినదేదియు ఫలమొసంగునదొక్కటియు లేదనిభావము. అలం. దీపకము, ఉపమయు.

తే. రమ్యరూపంబు విద్యయు రాజసేవ
 కులము శీలంబుఁ జాలవు ఫల మొసంగఁ

బూర్వపుణ్యసంచితభాగ్యక్రములు ఫలించు
గాలమునఁ బనసాదివృక్షములకరణి. 98

తా. పురుషునకు మేనిచక్కఁదనముగాని, మంచికులముగాని, మేలైన స్వభావముగాని, వేదాదిరూపమైన విద్యగాని, పాటుపడి రాజాదులకు జేసినపరిచర్యలుగాని ఫలము నొసంగునవి కావు. పూర్వకృతమైన తపస్సుచేఁ గలిగినట్టిభాగ్యమే వృక్షముల వలె పరిపాకకాలమున ఫలము నొసంగును.

అవ. 'కానిది కానేరదు' అనుట సర్వవిధముల కర్మవశముననే యగు ననుచున్నాఁడు.

శ్లో॥ మజ్జత్వమ్భసి యాతు మేరుశిఖరం శత్రూన్ జయత్వాహవే
వాణిజ్యం కృషిసేవనాది సకలావిద్యాః కలాః శిక్షతామ్ ।
ఆకాశం విపులం ప్రయాతు ఖగవత్కృత్వా ప్రయత్నం పరం
నాభావ్యం భవతీహ భాగ్యవశతో భావ్యస్య నాశః కుతః॥ 99

టీ. (పురుషుఁడు అనుకర్త అధ్యాహారము), అమ్భసి = నీటియందు, మజ్జతు = (జలస్తంభాదులచే) మునుఁగునుగాక, మేరుశిఖరం = మేరుపర్వతపుకొననుగూర్చి, యాతు=(యోగానుసంధానాదులచే) పోవుఁగాక, ఆహవే=యుద్ధమునందు, శత్రూన్= పగతురను, జయతు = జయించునుగాక, వాణిజ్యం = (క్రయవిక్రయాదిరూప) వర్తకము, కృషిసేవనాది = దున్నిబ్రదుకుట కొలువుగొలుచుట మొదలైనవియు, లేక, 'కృషిసేవనేచ' అనుపాఠమున-దున్ని బ్రదుకుటయు కొలువు గొలుచుటయు నని యర్థము. సకలాః = సమస్తములైన, *విద్యాః = పదునాలుగువిద్యలను, కలాః = ఇతిహాసాగమాదులైన యఱువదినాలుగుకళలను, శిక్షతాం = అభ్యసించునుగాక, పరం = ఉత్కృష్టమైన, ప్రయత్నం = (పాదుకాసిద్ధి మొదలైనట్టి) ప్రయత్నమును, కృత్వా = చేసి, ఖగవత్ = పిట్టవలె, విపులం=విరివియైన, ఆకాశం = ఆకాశమునందు, ప్రయాతు = పోవునుగాక, (ఏమిచేసినను), భాగ్యవశతః = భాగ్యవశమున- 'కర్మవశతః' అనుపాఠమున ధర్మాధర్మాత్మకమైన కర్మవశమున అనియర్థము, ఇహ = ఈలోకమునందు, అభావ్యం = కలుగనిది-భాగ్యము కలిగింపఁబూనని యేవస్తువుగాని ఫలముగాని యనుట, నభవతి=కలుగదు. భావ్యస్య = భాగ్య మవశ్యమును గలిగింపఁ జూచుటచేఁ) గలుగు నున్నదానికి-కానున్నదాని కనుట, నాశః = నాశము, కుతః= ఎక్కడిది? కానున్నది బ్రహ్మయడ్డగించినను కాకమానదనుట! 'నాభావ్యం భవతీహ

---

* 'అఙ్గాని వేదాశ్చత్వారో మీమాంసా న్యాయవిస్తరః। పురాణంధర్మశాస్త్రంచ విద్యాహ్యేతా శ్చతుర్దశ' అని విద్యలు పదునాలుగు.

అనుటకు ‘భావ్యస్య నాశః కుతః’ అనుట హేతువు. కానిది కానేకాదు’ అది కానున్నదైనయెడల కాక యెందుకు నశించును. అనియాశయము. ఇట్లుగాక మొదటివాక్యముచే ‘కానిదికాదు’ అనియు, రెండవదానిచే ‘కానున్నది కాకపోదు, అనియు వేఱువేఱు రెండర్థములు ముఖ్యములుగాఁ బ్రతిపాదింపఁబడినవని గ్రహించుట యసమంజసము. మొదటియర్థమే ముఖ్యప్రతిపాద్యమై దానికి రెండవది అంగమాత్ర మగునని తెలియఁదగును. ‘యద్భావి తద్భవత్యేవ యదభావి నతద్భవేత్’ అనున్యాయ మిచట ననుసంధేయము. ఇందు అంభోమజ్జనాదులు చతుష్షష్టికళలలో నంతర్భూతములు.

చ. సలిలముఁ జొచ్చినం గనక శైలముఁ జేరిన వైరివీరులం
గెలిచిన రాజసేవఁ దిల కించిన వేదము లభ్యసించినం
గళల తెఱం గెఱింగిన ఖగత్వము దాల్చినఁ గర్మనిఘ్నతా
కలన నభావ్య మైనపని గాదు వినాశము లేదు భావికిన్. 99

తా. ఒకఁడు నీళ్ళయందు మునిఁగినను, మేరువుకొనకుఁ బ్రాకినను, గయ్యంబునఁ బగతురఁ గెలిచినను, వర్తకము చేసినను, దున్నికొని బ్రతికినను, గొలువు చేసినను, మఱి సకలవిద్యలను సమస్తకళలను గరచినను, మిక్కిలియు బాటుపడి పిట్టవలె నాకసమునఁ బాఱినను, మఱి యింకేమి చేసినను గాని, భాగ్యమేమి వానికిఁ గల్గింపఁబూనదో యది కలుగనేకలుగదు. అది కలుగనున్నయెడల గలుగక నశించుటెట్లు? (అది కలుగనున్నది కాదు గాఁబట్టియే నీళ్ళలో మునుఁగుట మొదలైనపాట్లు పడినను గలుగఁ జాలదని యాశయము.)

అవ. ఒకఁడు పూర్వకృతపుణ్యము గలవాఁ డెట్టిసంకటమునం దుండినను జెఱుపు నొందఁడనుచున్నాఁడు.

శ్లో॥ వనే రణే శత్రుజలాగ్నిమధ్యే, మహార్ణవే పర్వతమస్తకే వా।
సుప్తం ప్రమత్తం విషమస్థితం వా, రక్షన్తి పుణ్యాని పురాకృతాని॥

టీ. వనే=అడవియందుఁగాని, రణే=యుద్ధమునందుఁ గాని, శత్రు జల అగ్ని మధ్యే=పగతురు నీళ్ళు నిప్పు అనెడివానినడుమఁ గాని, మహత్ అర్ణవే=పెద్దసముద్రమున గాని, పర్వతమస్తకే వా=కొండపైని గాని, సుప్తం=నిదురించిన వానినేని - నిద్రపోయియున్ననుగాని యనుట, ప్రమత్తం=పరాకుపడియున్నవానినేని - పరాకునొందియున్నను గాని యనుట, విషమస్థితం వా=ఒకడుదొడుకైనచో నున్నవానినేని - ఒడుదొడుకుచోటనున్నను గాని యనుట, పురాకృతాని=పూర్వకృతములైన, పుణ్యాని=సుకృతములు, రక్షన్తి=రక్షించుచున్నవి.

. కాననమున రణమున సలి, లానలరిపుమధ్యమున మహాబ్ధి నగాగ్ర
స్థానమున మత్తు నిద్రితుఁ, బూనికతోఁ బూర్వపుణ్యములు రక్షించున్.

తా. ఒకఁడు పూర్వమునందు పుణ్యము లాచరించి యున్నవాఁ డేని, అట్టి వాఁడు అడవియం దున్నను, యుద్ధము సేయుచున్నను, శత్రువులు నీళ్ళు నిప్పు మొద లయినవానినడుమఁ జిక్కుకొని యున్నను, మహాసముద్రమునందుఁగాని పెనుఁగొండ పైభాగమునఁగాని యున్నను, నిదురవోంది యున్నను, పరాకుపడియున్నను, ఒడు దొడుకైనచో నున్నను, వానిని నాపుణ్యములు చెరుపు కలుగనీయక కాచును.

అవ. వేయేల, పుణ్యాత్మునికి కన్నియు ననుకూలముగా యుండునని చెప్పి నిగమించుచున్నాఁడు.

శ్లో॥ భీమం వనం భవతి తస్య పురం ప్రధానం
సర్వోజనః సుజనతా ముపయాతి తస్య।
కృత్స్నాచ భూర్భవతి సన్నిధిరత్నపూర్ణా
యస్యాస్తి పూర్వసుకృతం విపులం నరస్య॥ 101

టీ. యస్యనరస్య=ఏమనుష్యునకు, విపులం=విస్తారమైన, పూర్వసుకృతం=పురా కృత సత్కర్మములచేఁ గలిగినట్టి పుణ్యము, అస్తి = ఉన్నదో, తస్య = అట్టివానికి, భీమం=(ఘాతుకములైన సింహములచే) భయంకరమైన, వనం = అరణ్యము, ప్రధాన పురం = ముఖ్యపట్టణము, భవతి = అగుచున్నది-ఒకప్రధానపట్టణమువలె సకలభోగ సాధన మగు ననుట, తస్య=వానికి, సర్వేజనః = జనులందఱును, సుజనతాం=మంచి వారైయుండుటను, 'సర్వజనతాం' అనుపాఠమున కింకరులై యుండుట ననియర్థము, ఉపయాతి=పొందును-పొందుదురనుట. జనులందఱు అట్టివానికి మంచివారగుదురనుట (తస్య=వానికి), కృత్స్నా = సమస్తమైన-నాలుగు సముద్రములనడుమ నుండునట్టి, భూః=భూమియు, సన్నిధి.. పూర్ణా-సన్నిధి = శ్రేష్ఠములైనవిధులతోను-పాతఱ లతోను, రత్న=రత్నములతోను, పూర్ణా=నిండినది, భవతి = అగుచున్నది-సమస్త ములను ఈను నని భావము. కాఁబట్టి శ్రేయస్కాముడైనవాఁడు సత్కర్మాచ రణపరాయణుండై యుండఁదగు నని సందర్భాభిప్రాయము.

తే. భువనమునఁ బూర్వసంభృత ♦ పుణ్యరాశి
యగుచు నుదయంబు గాంచిన ♦ సుగుణనిధికి
వనము పుర మగుఁ బరు లాత్మ ♦ జనము లగుదు
రవని నిధిరత్న పరిపూర్ణ ♦ యయి ఫలించు.

తా. ఎవ్వఁడు మిక్కిలియుఁ బురాకృతపుణ్యము గలవాఁడో యట్టి సింహశార్దూలాదులచే భీకరమైనయరణ్యము నౌకరాజధానివలె సకలభోగసాధ

యుండును. అట్టివానికి జనులందఱు మంచివారై చెలిమి చూపుచుందురు. మఱియు నట్టివారికి నాలుగుపెఱుగులలోని నేలయంతయు వెలలేని పాఁతఱలతోను తళతళలాడు రతనములతోను నిండియుండునదై కోరినకోరిక లీనుచుండును.

మ. యమునానీల సరోజ సౌరభ రస వ్యాసంగి భృంగీ కులో
పమకంఠద్యుతి లిప్త శేష భుజగ ప్రాలంబ జాంబూనదా
ద్రిమహాకార్ముక రూఢగూఢ పదమా ర్వీసంప్రయుక్తత్రివి
క్రమ శాతాంబక పాతితాంబర చర క్రవ్యాత్పురాట్టాలకా.

మాలిని. ప్రమథగణ పరీతా పాపజీమూత వాతా
కమల భువననూతా గణ్యలీలా కిరాతా
శమిత దనుజనేతా చారువక్త్రాంబుజాతా
సమరజయసమేతా సామవేదాంతగీతా.

క. సుమనోనాయకసంభృత, సుమనోర్చిత పదబిసప్రసూన భవానీ
సుమనోహర సురనిర్ఝర, సుమనో దామార్హ జాట జూటోద్దేశా.

గద్యము. ఇది శ్రీమదుమామహేశ్వరకరుణాకటాక్షవీక్షాపాత్రయేనఁగు
లక్ష్మణకవిరాజపౌత్ర తిమ్మనార్యపుత్ర వివిధ విద్వజ్జన విధేయ
లక్ష్మణకవినామధేయప్రణీతం బయినసుభాషితరత్నావళికావ్యంబు
నందు నీతిశతకంబు మూర్ఖపద్ధతియు విద్వత్పద్ధతియు మానశౌర్య
పద్ధతియు నర్థపద్ధతియు దుర్జనపద్ధతియు సుజనపద్ధతియుఁ బరోపకార
పద్ధతియు ధైర్యపద్ధతియు దైవపద్ధతియుఁ గర్మపద్ధతియు నగు
ప్రకరణంబులు గల ప్రథమాశ్వాసము.

ఇది నీతిశతకమునందు కర్మపద్ధతివర్ణన మన్నది దశమదశకము.

సుభాషితత్రిశతియందు నీతిశతకము సంపూర్ణము.

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః.

భర్తృహరిసుభాషితము - శృంగారశతకము.

అవతారిక

రాజర్షి ప్రవరుండగు భర్తృహరి లోకంబునకు వైరాగ్యంబు బోధింపఁబూనినవాఁడై, శృంగారరసంబు తొలుత విషయంబుల చవి చూపి పిదప వాని వైరస్యంబు వెలవుచ్చి కడపట వైరాగ్యంబును దిరముగాఁ గలుగునట్లు సేయునదిగావునను, శృంగారస్వరూపంబు తెలిసిననే తద్విరుద్ధమైన వైరాగ్యస్వరూపంబు తెలియుట సుకరమగుం గావునను, మొదట శృంగారంబును వర్ణింపఁదలంచియు, నీతిని మున్నిడుకొనియేకాని నీతిని మాని యాశృంగారంబును సేవింపరాదు గాన నన్నిటికిని మొదట నీతిశతకమును రచించినవాఁడయ్యె. ఇఁక నీతిపూర్వకముగా సేవింపఁదగినదియు, నంతమున వైరాగ్యమును గలిగించునదియు నైనశృంగారముయొక్క స్వరూపము నిరూపింపఁబూని యది నిర్విఘ్నముగాఁ దుదముట్టుటకై యేదేని మంగళమును మునుముట్ట నాచరింపఁదగును గాన శృంగారరసమున కధిదేవతయైన మన్మథునికి నమస్కరించుటయను నమస్కారరూపమంగళమును మొట్టమొదట నాచరించుచున్నాఁడు.

శ్లో॥ శమ్భుస్వయమ్భుహరయో హరిణేక్షణానాం
 యేనాక్రియన్త సతతం గృహకుమ్భదాసాః।
 వాచామగోచర చరిత్రవిచిత్రితాయ
 తస్మై నమో భగవతే కుసుమాయుధాయ॥ 1

టీ. శమ్భు స్వయమ్భు, హరయః=శివబ్రహ్మవిష్ణువులు - సంహారసృష్టిస్థితుల సేయువారగుటచే సకలలోకములకు నధిపతులైన వారయ్యుననుట-దేనినిగాని చేయుటకును జెఱుపుటకును మఱొకరీతిని మార్చుటకును శక్తిగలవారై యుండియునను భావము, యేన = ఎవ్వనిచేత-ఏమన్మథునిచేతననుట, హరిణ ఈక్షణానాం = (లే కన్నులవలె సొగసైనకన్నులు గల తమ) కాంతలకు - అనఁగా పార్వతీ సరస్వ

లక్ష్మీదేవులకు, గృహ...దాసాః-గృహ= ఇంటియందు, కుమ్భ=నీటికడవలకు-నీటికడవలను మోసి తెచ్చునట్టి యనుట, దాసాః = సేవకులుగా, ('గృహకర్మదాసాః' అను పాఠమున నింటిపనులు సేయుపరిచారకులుగా నని యర్థము.), అక్రియన్త = చేయఁబడిరో-మిక్కిలి విధేయులు గావింపఁబడిరో యనుట-సర్వశక్తియుక్తులైన త్రిమూర్తుల వంటివారినిగూడ సరస్వతి మొదలైన వారివారిపడఁతులయందు మోహమును గలిగించి యాలలనలకు మిక్కిలియు లోనై యుండునట్టివారినిగాఁ జేసినాఁ డనుట; ఇంక తక్కినవారిని జేయుట చెప్పనేల యని భావము-బ్రహ్మ సరస్వతిని దన వాక్కునసే యుంచుకొనుటచేతను, శివుఁడు పార్వతికిఁ దనయర్ధదేహ మిచ్చుట చేతను. విష్ణువుతన ఱొమ్మునసే లక్ష్మిని దాల్చియుండుటచేతను నిట్లు గృహకుంభదాసు లనఁబడిరని తెలియునది, ఇచట 'హరిణేక్షణా'శబ్దము దాసు లగుటకు హేతువును దెలిపెడిని-బెళుకుంగన్నుఁగవసొగసునకుఁ జొక్కి మిక్కిలి లోనైరని యాశయము, కావున నే, వాచా...చిత్రితాయ-వాచాం=వాక్కులకు, అగోచర = తెలియని-పలుకులకందరాని-వర్ణింపఁదరముకాని యనుట, చరిత్ర=చర్యలచేత, విచిత్రితాయ=విచిత్రమైనవాఁడుగాఁ జేయఁబడిన-వర్ణింపరాని తనయద్భుతచర్యలచే లోకముతోపాటివాఁడు గాక వారికంటె విలక్షణుఁడుగా నుండునట్లు చేయఁబడిన యనుట కావున నే, *భగవతే=ఐశ్వర్యవంతుఁడైన-సర్వలోక నియమనశక్తిగల, తస్మై = ఆ-అనఁగా జగత్ప్రసిద్ధుఁడైనట్టి, కుసుమాయుధాయ=(పువ్వులే యాయుధముగాఁగల) మన్మథునికి, 'మకరధ్వజాయ' యను పాఠమున మొసలిని పడగయందుఁగల మన్మథునికి నని యర్థము. నమః=నమస్కారము.

ఉ. శంకరపద్మగర్భమురశాసనులన్ భువనేశులన్ నిరా
తంకధృతిన్ మృగాక్షులకు దాసులఁ జేసినమేటికిం గురం
గాంక వసంతమిత్రునకు నంజలిఁ జేసెద వాగతీతని
శ్శంకచరిత్రచిత్రునకు షడ్గుణహారికి శంబరారికిన్. 1

తా. సృష్టిస్థితిసంహారకర్తలగు బ్రహ్మ విష్ణు మహేశ్వరులనుగూడ † శృంగార రసంబునకు లోఁబఱచి తమతమపూఁబోండ్లకు మిక్కిలి విధేయులుగా నుండు

---

* భగవంతుఁ డగు వాసుదేవునకు, వాసుదేవ సంకర్షణ ప్రద్యుమ్నానిరుద్ధులను నాలుగు వ్యూహములలో ప్రద్యుమ్నవ్యూహముగా నుండుటంబట్టికాని, విష్ణువునకుఁ బుత్రుఁడగుటంజేసికాని, భగవచ్ఛబ్దము మన్మథునకుఁ బ్రయుక్తము కావచ్చునని తెలియునది.

† ఒకరిసుఖదుఃఖాదులను జూచునపుడు వాసనారూపముగా మనమనస్సులకును నొకవికారము పుట్టును. ఇట్టిమనోవికారమే భావ మనఁబడును. ఇట్టిభావము

నట్లు సేయుచున్నాఁడుగాన వర్ణింప నలవికాని యిట్టి యతివిచిత్రచర్యలచే మిక్కిలి యాశ్చర్యమును గలిగించునట్టి యాభగవంతుఁడగు మన్మథునికి నమస్కారము.

సజాతీయభావములచేఁగాని విజాతీయభావములచేఁగాని డిందుపడక రసముగాఁబరిణమించు వఱకు చిత్తమున స్థిరముగానుండు నేనినది స్థాయియనఁబడును. అనఁగా నొకనాయకునకు నొకనాయకయందు రతి (అనఁగా వలపు) అనెడి భావము గలిగినయెడల నది మఱియొక నాయికయందలి రతియనెడి సజాతీయభావముచేఁగాని హాస్యబీభత్సాదులనెడి విజాతీయ భావములచేఁగాని కొట్టువడక చిత్తమున స్థిరముగా నెలకొని తనకనుకూలముగా సంబంధించియుండు వానిచే వర్ధిల్లి రసముగాఁ బరిణమించు నేని నది స్థాయీభావ మనఁ బడును. లవణసముద్రము తనయందుఁగలయు నదులతీయనిజలముల నుప్పనఁగా జేయు నట్లు స్థాయీభావము తన్నుఁ గలయు నితరభావములనెల్ల తనయందు మగ్నములు గావించునంతపటువై యుండును. ఇట్టిస్థాయీభావము పైపయి వర్ధిలి మిక్కిలియానంద రూపముగాఁ బరిణమించు నేని నదియె రస మనఁబడును. రతి యనఁగా సంభోగవిష యముగాఁ గలుగు నొక యిచ్ఛావిశేషము. ఈ భావమే స్థాయిత్వమును బొంది పూర్వోక్తరీతిగాఁ బుష్టిం జెందు నేని శృంగార మనెడురసముగాఁ బరిణమించును. ఈ రతితోఁగూడ, హాసము, శోకము, క్రోధము. ఉత్సాహము, భయము, జుగుప్స, విస్మయము, శమము అని స్థాయీభావములు తొమ్మిది గలవు. ఇవియె వృద్ధి నొంది నగుసగాఁ శృంగారము, హాస్యము, కరుణము, రౌద్రము, వీరము, భయానకము, బీభత్సము. అద్భుతము, శాంతము, అని నవరసము లగుచు. ఈ స్థాయిని బుష్టి నొందించి రసముగాఁ బరిపక్వము సేయు సామగ్రియుఁ గలదు. అది విభావములు, అనుభావములు, సాత్త్వికములు, వ్యభిచారులు అని నాలుగువిధముల నుండును. వ్యంజనాదులు అన్నము నెట్లు భోగ్యముగాఁ జేయునో యట్లే విభావాదులును స్థాయిని స్వాద్యముగాఁ జేసి రసముఁ గావించును. ఇదియె 'విభా'వైరనుభావైశ్చ సాత్త్వికై ర్వ్యభిచారిభిః। ఆనీయ మాన స్స్వాదుత్వం స్థాయీభావో రసః, స్మృతః అని చెప్పఁబడినది. స్థాయిని గలిగించు టకు మొదటిసామగ్రియైనది విభావము. ఇది ఆలంబనము, ఉద్దీపనము అని ద్వివిధము. నాయికానాయకులయాలంబన విభావము. ఈ యాలంబనముయొక్క (1) గుణములు (2) చేష్టలును (3) అలంకారములు (4) మఱి తక్కినతటస్థములును అని ఉద్దీపన విభావము నాలుగువిధములు గలది. గుణముల రూపయౌవనాదులు. చేష్టలు యౌవ నమువలనఁ బుట్టు హావభావాదులు. అలంకారము నూపురాంగదహారాదులు. తటస్థములు మలయానిల చంద్రశుకపికాదులు. ఈ నాయికా నాయక తద్గుణ చేష్టాదిరూపమైన యాలంబనోద్దీపన విభావములచే రత్యాదిభావములకు స్థాయిత్వము గలుగును. అనఁగా నాస్థాయీభావములకు నవియె కారణము లగును. రెండవసామగ్రియైన అనుభా నములు శరీరజనితము లైన కటాక్షము (కడఁగంటిచూపులు భ్రూవిక్షేపము (కను

అవ. ఆలంబనవిభావభూతు లైన స్త్రీపురుషులలో స్త్రీలే ప్రశస్తమైన యాలంబనము గాన నింకఁ బందొమ్మిదిశ్లోకములచే మొదట నా స్త్రీలను బ్రశంసింపఁ బూని మున్నుగా వారు పురుషులకు బంధనహేతువు లగుటను జెప్పుచున్నాఁడు

బోమలు (త్రిప్పుట) మొదలగునవి. ఇవి హృదయమునందలి రత్యాదిభావములను వెలిపుచ్చును. ఇవి స్థాయివలనఁ గలుగునట్టి వైనయెడల స్థాయిని గలిగించుసామగ్రి యెట్లగుననరాదు. ఏలన, ఒకరిచిత్తమునందుఁ గల రత్యాదులచే భ్రూవిక్షేపాదులు పుట్టునవయ్యు నా భ్రూవిక్షేపాదులు వారిచిత్తమునందలి రత్యాదిభావములను మఱియొకరికిఁ దెలిపి ఆ యితరులకుఁ గూడ నారత్యాదులు కలిగించుచున్నవి. ఇట్లు మొదటివారి రత్యాదుల కవి కార్యము లయ్యును, రెండవవారి రత్యాదులకు గారణము లగుటచే సామగ్రిగాఁ జెప్పఁబడె నని తెలియునది. మూఁడవసామగ్రియైన సాత్త్వికభావములు సత్త్వమువలనఁ బుట్టినవి. సత్త్వ మనఁగా ఒకరిసుఖదుఃఖాదులను భావించుటకు మనసు మిక్కిలి యనుకూలముగా నుండుట. ఇట్టిమనఃస్థితి యగుసత్త్వమువలనఁ బుట్టునవి గాన నివి సాత్త్వికము లనఁబడియె. ఇవి స్తంభము. ప్రళయము, రోమాంచము మొదలైనవి యెనిమిది గలవు. నాలుగవసామగ్రి యైన వ్యభిచారిభావములు స్థాయికి సహకారములు. ఇవి నిర్వేదము, గ్లాని, శంక మొదలైనవి ముప్పదిమూఁడు గలవు. ఇట్లుస్థాయీభావ మీచతుర్విధ సామగ్రిచే సముల్లాసితమై రసమగును. రసము వస్త్రమువంటిది. దానికి స్థాయి తంతువులవంటిది. విభావాది సామగ్రులు నాలుగును సాలెవాఁడు మున్నగువానివంటివి. వస్త్రమునకు తంతువు లెట్లు సన్నిహితములో అనఁగా వస్త్రమునకు మిక్కిలి సమీప మైన పూర్వావస్థ తంతువు లెట్లగునో, యట్లే రసమునకు మిక్కిలిదాపైన పూర్వావస్థ స్థాయియే యగును, అనఁగా తంతువులే వస్త్రమగునట్లు స్థాయియే రసమగును. సాలెవాండ్రు మున్నగునవి తమంతఁ గాక తంతువులమూలముననే వస్త్రము కలిగించునట్లు, విభావాదులు తమంతటఁ గాక స్థాయీమూలముననే రసమును గలిగించును. కాన భావములలో స్థాయి రసమునకు సన్నిహితమైనదనియు విభావాదులు వ్యవహితము లైనవనియు గ్రాహ్యము.

శృంగారరసమున సాత్త్వికవ్యభిచారభావము లన్నియు వర్తించును. తక్కిన రసములందు అవి అన్నియుం గాక కొన్నియే వర్తించును.

ఇచటఁ బ్రకృతరసము శృంగారము, దీనికి స్థాయి రతి, తక్కినరసములకుం బోలె దీనికిని నాయికానాయకులు ఆలంబనమును తద్గుణచేష్టాదులు ఉద్దీపనమును అగును గదా. శృంగారరసమునకుఁ గల యుద్దీపనము యొక్క చేష్టలు భావము, హావము, హేల, మాధుర్యము. ధైర్యము, లీల, విలాసము, విచ్ఛిత్తి, విభ్రమము, కిలికించితము, మోట్టాయితము, కుట్టమితము. బిబ్బోకము, లలితము, కుతూహలము, చకితము, విహృతము, హాసము అని పదునెనిమిది గలవు.

శ్లో॥ స్మితేన భావేన చ లజ్జయా భియా
  పరాఙ్ముఖై రర్ధకటాక్షవీక్షణైః।
  వచోభి రీర్ష్యాకలహేన లీలయా
  సమస్తభావైః ఖలు బన్ధనం స్త్రియః॥

టీ. స్మితేన = (యౌవనము మొదలైన మదవికారములవలనఁ దనంతనె కలుగు చిఱునవ్వుచేతను, భావేన = (బాల్యము వీడి యౌవనము వచ్చుటకు నడుమ మనసునకు శృంగారవిషయముగా మొట్టమొదటఁ గలుగువికారమగు భావము. అట్టి) మనోవికారముచేతను, లజ్జయా = (చన్నుఁగవయును చంకలును మూసికొనుట, మోము వంచుట, కన్నులరమోడ్చుట మొదలైనవి కలిగించునట్టి) మనస్సు కొంకుపాటుచేతను, భియా = (తటాలున భయపడుటచేఁ బుట్టినట్టి) బెదరుచేతను-అట్టి భయముచే మనస్సునకుఁ గలుగు కలఁకపాటుచేత ననుట, 'గుణైః' అనుపాఠమున ఆలంబనభూతము లైన యాస్త్రీలరూపయౌవనాదిగుణములచేత నని యర్థము. పరాఙ్ముఖైః = లజ్జచేత మాఱు గతిపడిన-అనఁగా తాము చూచుపురుషునిదెస సిగ్గుచేత సగముమాత్రము స్పష్టము గాకుండునట్లు నిగుడ్చుచును తక్కిన సగము మఱొకదెస స్పష్టముగా సగము నిగుడ్చుచును ఉన్నట్టి యనుట, * అర్ధకటాక్షవీక్షణైః = సగమైన (అనఁగా సమగ్రముగా నిగుడింపక కొంచెముగా నిగుడించు) కడఁగంటి చూపులచేతను, వచోభిః = చిలుకల కోయిలలపలుకులవలె ఇంపు గులుకు తీయనిపలుకులచేతను, ఈర్ష్యాకలహేన-ఈర్ష్యా = ఒకరి మేలిమికి నోర్వకుండుట (అనఁగా చూపోపమి) చేతనైన

ఇందు మొదటఁ జెప్పఁబడినభావము సామాన్యవాచి యగుభావశబ్దము గాదు, ఇది శృంగారచేష్టావిశేష మైనది. వికాసము కలిగించుకారణ ముండఁగా చిత్తమునకుఁ గలుగు వికృతియే సత్త్వము అనఁబడును, ఇది చిత్తవికారములకు బీజమువంటిది. ఇదియె పరులసుఖదుఃఖాదులను భావించుటకు యోగ్యమైన చిత్తస్థితి యనఁబడియె. బీజముయొక్క మొట్టమొదటివికారమువలె నిట్టిసత్త్వముయొక్క కొంచెమెక్కుడైన వికారము భావ మనఁబడును. ఇది శృంగారముయొక్క ప్రథమచేష్ట. బాల్యము వీడి యౌవనము రానున్నపుడు శృంగారవిషయముగా- మనస్సునకు మొట్టమొదటఁ గలుగు వికారమే యిది యగును. ఇదిస్పష్టముగాఁ గానిపింపదు, దీనికంటెఁగొంచె మెక్కువ స్పష్టముగాఁ దోఁచుశృంగారచేష్టయే హావము, దానికంటె నెక్కువస్పష్టమై (అనగా సువ్యక్తముగాఁ) గలుగునది హేల. ఇట్లే తక్కిన శృంగారచేష్టలును నాయాసందర్భములందు మీఁద వివరింపఁబడును.

* 'యద్గతాగతవిశ్రాన్తి వైచిత్ర్యేణ వివర్తనమ్। తారకాయాః కలాభిజ్ఞాస్తం కటాక్షం ప్రచక్షతే' అన్నట్లు కనుగ్రుడ్డు పోవుచును వచ్చుచును నిలుచుచునునిట్లు పలువగల సొగసుగా చుట్టి తిరుగుటయే కటాక్ష మనఁబడును.

కలహముచేతను - ప్రణయకలహముచేత ననుట. †లీలయా = వాక్కు మొదలైన వానిచే ప్రియుని ననుకరించునట్టి విలాసవిశేషముచేతను - ప్రియుఁడెట్లు నడచుకొనునో యట్లే తానును వాగాదులచే ననుకరించి నడచుట యను విలాసముచేత ననుట, వేయేల, సమస్తభావైః = స్తంభము రోమాంచము మొదలైనసాత్త్విక భావములు హర్షము ఔత్సుక్యము మొదలైన వ్యభిచారిభావములు అన్నిటి చేతను, స్త్రియః=స్త్రీలు, బన్ధనం ఖలు = పురుషులకు బంధనము అందురు కదా-పురుషులకు సంసారబంధము కలిగించువా రగుదు రనుట. ఇందు స్మితము కటాక్షములు ఆలాపము లను మూఁడును అనుభావములు; లజ్జ భయము ఈర్ష్య అను మూఁడును వ్యభిచారిభావములు, భావము లీల అను రెండును శృంగారముయొక్క చేష్టావిశేషములు అని తెలియునది. ఇట్టి హావభావాదిసాధనసంపత్తి స్త్రీల కుండఁగా వారు పురుషులకు బంధనహేతువు లగుదు రని చెప్పనేల యని భావము. మఱియు నిందుఁ జెప్పఁబడినశృంగారనాయికలలో భావలజ్జాభయములు గలవారు మధ్యమ లనియు ఈర్ష్యాకలహలీలలు గలవారు ప్రౌఢ లనియు వివేకించుకొనవలయును.

చ. చెలువపుఁదేట లేనగవుచేతను భావముచేత సిగ్గుచే
నలువగులీలచేత సుగుణంబులచేఁ గడఁగంటిచూపుచేఁ
గలహముచేత విందు లగుకెంపువమాటలచే ననూయచేఁ
బెలుచన నెంతవారి వశపింతురు కాంతలు పెక్కుభంగులన్. 2

తా. మవ్వంపుఁజిఱునవ్వు మొలకచేతను, మనంబునఁ దొలితొలి తోఁచు మోహంపువికారముయొక్క మురుపుచేతను, మనుసిగ్గుచేతను, నారజంపు బెదరుపాటు చేతను, నొఱపు మీఱ నోరగా మలంచి చూచుకడంగంటిపిసాళిమురమోడ్పుచూడ్కులచేతను చిలుకలకోయిలలపలుకులవలె ముద్దులుగులుకు పలుకులచేతను, నెయ్యంపు జగడముచేతను, సవకంపులీలచేతను, ఇది యది యననేల, సమస్తభావములచేతను, స్త్రీలు పురుషులను వశపఱుచుకొని సంసారబంధమునకుఁ గట్టుపఱుతురు.

అవ. చెప్పినయర్థమునే మఱొకరీతిని జెప్పుచున్నాఁడు.

శ్లో॥ భ్రూచాతుర్యాత్కుఞ్చితాక్షాః కటాక్షాః
స్నిగ్ధా వాచో లజ్జితాన్తాశ్చ హాసాః।
లీలామన్దం ప్రస్థితం చ స్థితం చ
స్త్రీణా మేత ద్భూషణం చాయుధం చ॥ 3

† 'లీల' యనఁగా శృంగారముయొక్క యష్టాదశచేష్టలలో నొకటి. 'లీలా ప్రియానుకరణం వాగ్భి ర్గత్యాథచేష్టయా-మాటలచేతను, నడకచేతను, చేష్టచేతను ప్రియుని ననుకరించుట లీల' అని లక్షణము.

టీ. భ్రూచాతుర్యాత్-భ్రూ = కనుబొమ్మలయొక్క, చాతుర్యాత్ = నేర్పు వలన-కనుబొమల నీటుగా త్రిప్పుటయందలి నేర్పువలన ననుట. కుఞ్చితాక్షాః-కుఞ్చిత=కొంచెము వంకరగాఁ జేయఁబడినట్టి, అక్షాః=కన్నులు గల, కటాక్షాః=కడగంటి చూపులును-బొమల నొయ్యారముగా నటు త్రిప్పఁగా నొకింత వంకరలైన కన్నుంగవకొలుకులచేఁ జూచు వాలుఁజూడ్కు అనుట-ఇందు *రేచితము భ్రూకుటి యను భ్రూలతావ్యాపారములు రెండును జెప్పఁబడియె స్నిగ్ధాః = నెయ్యముతోఁగూడిన, వాచః=పలుకులును-నెయ్యంపుఁదియ్యనిపలుకు లనుట, లజ్జిత అన్తాః=లజ్జ కడపలగాఁగల-సిగ్గునందు ముగియునట్టి యనుట, హాసాః=చిఱునవ్వులును-నునుసిగ్గుగాఁ బరిణమించు చిఱునవ్వే మోహాకరముగాని నవ్వియు సిగ్గుమాలియుండుట మదనోద్దీపకము గాదు; అది హాస్యజనకమే యగును; గాన నవ్వునకు సిగ్గునందుఁ బర్యవసానము చెప్పఁబడినది. †లీలామన్దం-లీలా = విలాసముచేత - మురువుచే ననుటఁ మన్దం= మెల్లనైన, ప్రస్థితం = నడకయు, స్థితంచ = నిలుచుటయు - అల్లనల్లన నొయ్యారముగా నడచుటయు నిలుచుటయు ననుట, ఏతత్ = ఇది (ఇంతయు), స్త్రీణాం= స్త్రీలకు, భూషణం = (మిక్కిలి నీటును గలుగఁజేయునదిగాన) అలంకారము; ఆయుధం చ=(వయసుకాండ్ర గెలుచుటకు సాధనము అగుటచే) కైదువును; అగునను. ఇందు భ్రుకుటి మొదలైనవానిని భూషణములుగాను ఆయుధములుగాను రూపించుటచే రూపకాలంకారము. ఇందు కటాక్షాదులు స్థాయికిఁ బోషకములై దానిని రసముగాఁ బరిణమింపఁజేయునట్టి యనుభావము లని, పూర్వమే చెప్పఁబడినవి. ఇందుఁ జెప్పఁబడినలీల శృంగారచేష్ట యగును. భ్రుకుటి మున్నగునొక్కొనవి అనుభావము లని తెలియనగును.

తే. భ్రూలతాక్షేపకుంచితస్ఫురణఁ దాల్చు
కలికిచూపులు నెయ్యంపుఁబలుకుతీపు
సిగ్గునవ్వులు చిన్నగుచిన్నినడలు
సొమ్ములాయుధములు ముద్దుగుమ్మలకును. 3

తా. బొమ్మలు నీటుగాఁ ద్రిప్పి వంకరవలైన యోరగన్నులతోఁ జూచు చూడ్కులును, నెయ్యంబుఁ గలుగు తియ్యనిపలుకులును, నునుసిగ్గున గిలిగొను చిన్నారి

* 'స్యాద్భ్రువోర్లలితాక్షేప ఏకస్యా ఏక రేచితమ్। ద్వయోర్మూలసమాక్షేప కౌటిల్యాద్భ్రుకుటిం విదుః' ఒకబొమ లలితముగాఁ ద్రిప్పుట రేచితము. రెంటిని త్రిప్పి మూలల ముడివఱిచి వంకరగావించుట భ్రుకుటి.

†ఇందు గమనమును లీలామందమైనదిగాఁ జెప్పఁబడినది. ఇట్టిమందయానము పద్మినీజాతిస్త్రీలకే నియతము కాన వారికిఁ గల లజ్జాతిశయమును నిందు సూచిం చుచున్నది, పద్మినీజాతి, 'వ్రజతి మృదుసలీలం రాజహంసీవ తన్వీ త్రివళిలలితమధ్యా హంసవాణీసువేషా। మృదుశుచి లఘు భుఙ్క్తే మానినీ గాఢలజ్జా ధవళకుసుమవాసో వల్లభా పద్మినీ స్యాత్'.

లేనగవులును, హొయలుమీఱ నల్లల్ల నడచు నడకయు, ఎలదీఁగవలెఁ బొలసి నిలుచు నిలువును, అనునివి స్త్రీలకు సొమ్ములు నాయుధములు నగును.

అవ. ఇఁక శృంగారమునకు అనుభావములైన దృగ్విలాసములను సపరికరముగా వర్ణించుచున్నాఁడు.

శ్లో॥ క్వచి త్సభ్రూభఙ్గైః క్వచిదపిచ లజ్జాపరిగతైః
క్వచి ద్భూరిత్రస్తైః క్వచిదపిచ లీలావిలసితైః।
కుమారీణా మేతై ర్మదనసుభగై ర్నేత్రవలితైః
స్ఫురన్నీలాబ్జానాం ప్రకరపరికీర్ణా ఇవ దిశః॥ 4

టీ. క్వచిత్=ఒకానొకచోట, సభ్రూభఙ్గైః=బొమముడిపాటుతోఁ గూడినవియు - భ్రుకుటిరేచితములనెడి భ్రూవ్యాపారములతోఁ గూడినవనుట, క్వచిదపిచ=ఒక్కయెడను, లజ్జాపరిగతైః=సిగ్గుచేఁ జుట్టఁబడినవియును-నునుసిగ్గు గిఱిగొన్నట్టియు ననుట-('సవ్రీడాలోక నైవైవ స్వానురాగ్యప్రకాశనమ్' అన్నట్లు సిగ్గుతోడి చూడ్కులే స్త్రీలయాను రాగ్యమును దెలుపును గాన) నిజానురాగ్యమును దెలుపునట్టియు నని భావము, క్వచిత్=మఱియొక్కెడ, భూరిత్రస్తైః=మిక్కిలి భయముచే తత్తరపడినవియు - మిక్కిలి బెదరినవియునను నుట, క్వచిదపిచ = మఱియొకచోట, లీలా విలసితైః-లీలా=రాకపోకల విలాస విశేషముల చేత-నీటుగులుకుచు నటుపోవుట మరలి యిటువచ్చుట యను వ్యాపారములచేత ననుట, విలసితైః=ఇంపైనవియు-లేక చక చకని మెఱుఁగు లడరించునవియు, మదనసుభగైః-మదన=మన్మథునిచేత, సుభగైః=మనోహరమైనవియు, మరులు గొలుపునంత సొగసైనవియనుట- ('యద్దర్శనా ద్విరక్తోఽపి క్షుభ్యతే సత్సమన్మథమ్' దేనిని జూచుటచే విరక్తుఁడును గలఁతనొందునో యది సమన్మథ మనఁబడును గాన) విరక్తుని మనస్సునైనఁ గలంచునట్టివియునను నుట, ఏతైః=ఈ-ఇట్లు చెప్పఁబడినటువంటివైనయనుట, కుమారీణాం=కొమరాండ్రయొక్క-కలువరేకులవంటి కన్నులు గలజవరాండ్రయొక్క యనుట, నేత్రవలితైః=నయన విలాసములచేత -=బెళుకులీను కన్నుంగవల కులుకుం దిరుగుడులచేత-వానిని నీటుగాఁ ద్రిప్పుటలచేత ననుట. దిశః = దిక్కులు, స్ఫురత్ నీల అబ్జానాం=వికసిల్లుచున్న నల్లగలువలయొక్క, ప్రకరపరికీర్ణా ఇవ=సమూహములచేత వెదచల్లఁబడినవో యనునట్లు; కనఁబడుచున్నవని శేషము. జవరాండ్రచూపులు కలువ పూగుంపులవలె నిగుడుటచే నలుగడలు కలువలు చల్లబడినవో యనునట్లు గానిపించినవని యుత్ప్రేక్ష.

[ఇచట నయనవిలాసములు ప్రియజనులు మొదలైనవారిఁ గనుఁగొనుటయందలి చాపలముచేతఁ గలుగునవి గాన 'కుతూహలం రమ్యదృష్ట్యా చాపలం పరికీర్తితమ్' రమ్యములైనవానిని చూచుటయందలి చాపలమె కుతూహల మనఁబడు ననుటచే, కుతూహలమనెడి శృంగారచేష్ట సూచిత మైనది. మఱియు నిందు నయనముయొక్క వలన మను

క్రియచేత దిశలు వికీర్ణము లయ్యె ననెడి క్రియ యుత్ప్రేక్షింపఁబడుటచే క్రియానిమిత్త క్రియాస్వరూపోత్ప్రేక్ష యీపద్యము. 'నయనవలితములచే దిక్కులు నల్లగలువలచే వెదచల్లఁబడెనో యన్నట్లుండె' ననెడియీయుత్ప్రేక్షచే నయనములు నల్లగలువలతో సమానమగుట గమ్యమగుచున్నది, గమ్యమైనయీసామ్యముచే ఉపమ వ్యంజిత మగుచున్నదిగాన నిచట అలంకారముచే నలంకారధ్వని యని యెఱుఁగునది.

ఉ. భ్రూలతికావిభంగయుతవక్త్రముల్ సభయంబులు సత్రపంబు లు
ద్వేల విలాసముల్ మదనదీపనముల్ రుచిరంబు లైన తాం
తాలసమాననేత్రవలితంబులచే దిశ లెల్ల విస్ఫుర
న్నీలసరోజపత్రములు నిండె ననం గనుపట్టె నెంతయున్. 4

తా. *ఎలప్రాయంపుఁబువుఁబోండ్లు ఒక్కెడ బొమలు ముడివెట్టియు, నొక్కచో నునుసిగ్గున మూలకొల్పియు, నొకచక్కి మిక్కిలి బెదరున బిత్తరంపు తత్తరపాటు నొందియు, నొక్కెకలన నును మెఱుఁగు లడరించునట్లు నిటునటుఁ జఱపియును, నిట్లు మరుఁడు కో యని యార్చి చూపఁలం బైకొనునంతసొగసుగా, దమ నిడువాలుఁ గన్నుగవ గిఱపి దెసలఁ గీలుకొలిపికేని నల్లనికలువఁపూఁజాయల నిగనిగలాడు వాని నునుఁ జూడ్కుల దిక్కులనల్లగలువలు వెదచల్లఁబడెనో యన్నట్లు గానిపించెడివి.

---

* ప్రాయంబుననే స్త్రీలకుఁ గన్నులు నల్లఁగలువలతో సాటి యగును గాన నిచట నీలాబ్జవికిరణమునకు అనుగుణముగా యౌవనసూచక మగుకుమారీశబ్దము ప్రయుక్త మైనది. స్త్రీలకు యౌవనప్రాదుర్భావమున నయనములు నీలోత్పల సమానము అగుట

శ్లో॥ నీరాత్తీర ముపాగతా శ్రవణయో స్సీమ్ని స్ఫురన్నేత్రయో
శ్శ్యామం లగ్న మిదం కి ముత్పలమితి జ్ఞాతుం కరం న్యస్యతి !
శైవాలాఙ్కురశఙ్కయా శశిముఖీ రోమావళీం ప్రోజ్ఝతి
స్రస్తా స్మీతి ముహు స్సఖీ మవిదితశ్రోణీభరా పృచ్ఛతి॥

శా. లీలన్ బాల తటాకమున్ వెడలి హా ♦ లిం గేలఁ గర్ణస్ఫుర
ల్లోలాపాంగము లంటుఁ గేళిరస దః♦ల్లోలోత్పలం బంచు శై
వాలభ్రాంతిని నారుఁ జిమ్ము నఖర ♦ వ్యాపారలీలం జెలీ
సోలెన్ మే నని పల్కుఁగా యవిదిత ♦ శ్రోణీభరాయాస యై.'

అని అజ్ఞాతయౌవనవిషయము రసమంజరియందును,

అవ, ఉద్దీపనవిభావము ఆలంబనముయొక్క-గుణము, చేష్ట, అలంకారము, తటస్థము అని నాలుగువిధములుగా నుండును గదా. ఆ నాలుగింటిలో మొదటఁ జెప్పఁబడిన గుణములను పిదపఁ జెప్పఁగోరికతో నిప్పుడు మానినవాఁ డై 'స్మితేన' ఇత్యాదు లగు మూఁడుశ్లోకములచే రెండవది యగుశృంగారచేష్టలను గొన్నిటి వానితోఁగూడ కొన్ని యనుభావములను వ్యభిచారములను వర్ణించినాఁడు. ఇప్పుడు మూఁడవది యైన యలంకారమును జెప్పఁబూనినవాఁ డై అవి నైసర్గికము, ఆహార్యకము అని ద్వివిధ మగుటచే ఆహార్యకము వెంబడినే తెలియుగల దని లోఁ దలఁచి యిప్పుడు నైసర్గికాలంకారమును జెప్పుచున్నాఁడు.

శ్లో॥ వక్త్రం చన్ద్రవికాసి పఙ్కజపరీహాసక్షమే లోచనే
వర్ణః స్వర్ణ మపాకరిష్ణు రలినీజిష్ణుః కచానాం చయః।
వక్షోజా విభకుమ్భవిభ్రమహరౌ గుర్వీ నితమ్బస్థలీ
వాచాం హారిచ మార్దవం యువతిషు స్వాభావికం మణ్డనమ్॥ 5

టీ. చన్ద్రవికాసి=చంద్రునివలె వికసించునట్టి-అనఁగా సుందరమైన, వక్త్రం=ముఖమును, పంక...క్షమే-పంకజ=తామరలను, పరీహాస = పరిహాసించుటయందు, క్షమే=సమర్థములైనట్టి-తామరలను నిరసింపఁజాలినట్టి-తామరలను బోలినట్టి యనుట, లోచనే=కన్నుఁగవయు; స్వర్ణమపాకరిష్ణుః=బంగారునుసరకుసేయని స్వభావముగల-బంగరుచాయం బోలిన యనుట, వర్ణః = దేహకాంతియు-దీనిచే పద్మినీజాతి సూచితము '(కాఽపి చామ్పేయగౌరీ - సంపెఁగపూవంటిపసుపువన్నె గలది' అని పద్మిని లక్షణము.) అలినీజిష్ణుః=ఆఁడుతుమ్మెదలను జయించునట్టిశీలము గల-ఆఁడుతుమ్మె

'అపక్రాన్తే బాల్యే తరుణిమని చాగన్తుమనసి
ప్రయాతే ముగ్ధత్వే చతురిమణి చాశ్లేషరసికే।
న కేనాపి స్పృష్టం య దిహ వయసా మర్మ పరమమ్
త దేత త్పుష్ణ్చేషో ర్జయతి వపు రిన్దీవరదృశః॥'

అని ప్రసన్న రాఘవనాటకమునను,

శ్లో॥ ఆకృష్టే వసనాఞ్చలే కువలయశ్యామా త్రపాధఃకృతా
దృష్టి స్సంవలితా రుచా కుచయుగే స్వర్ణప్రభే శ్రీమతి।
బాలః కశ్చన చూతపల్లవ ఇతి ప్రాన్తస్మితాస్య శ్రియం
శ్లిష్యం స్తామథ రుక్మిణీం నతముఖీం కృష్ణ స్స పుష్ణాతు నః॥

అని కృష్ణకర్ణామృతమునను వర్ణితము

దళవలెనల్లనైన యనుట, కచానాంచయః = వెండ్రుకలసమూహమును ఇభ...హరా-ఇభకుమ్భ=ఏనుఁగుకుంభములయొక్క విభ్రమ=విలాసమును, హరా=తీసివేయునట్టి-వానికెనయైనవనుట, వక్షోజౌ = చన్నుదోయియు; గుర్వీ = పెద్దదియైన-బటువైన, నితమ్బస్థలీ=పిఱుఁదుపట్టును, హారి = మనోహరమైన, వాచాం = పలుకులయొక్క మార్దవంచ = మృదుత్వమును - ఇంపారుమెత్తనికులుకుపలుకులునుట (ఇవి యెల్ల), యువతిషు = యౌవనవతులయందు, స్వాభావికం=స్వభావసిద్ధమైన-తెచ్చికొన్నది. గాక తనంతట నేకలిగినట్టి యనుట, మణ్డనం = అలంకారము-ఇవి యెల్ల దేహమునందే పుట్టినసొమ్ము లనుట. ఇం దలంకారము *ఉపమ.

ఉ. తమ్ముల నేలుకన్నులు సుధానిధిఁ బోలుమొగంబు మత్తభృం
గమ్ముల గెల్చుకొప్పు కనకద్యుతి మీఱుమెఱుంగు కుంభికుం
భమ్ముల నవ్వుగుబ్బచనుఁబంతులు గొప్పపిఱుందు తేనియ
ల్చిమ్మెడు ముద్దుఁబల్కు లనుఁజేయని సొమ్ములు సుందరాంగికిన్. 5

తా. † నిండుచందురునివలె ముద్దులు గులుకు నెమ్మొగంబును, దామరరేకులం బురడించు నిడువాలుకన్నుంగవయు, జాళువాపసిడిచాయను జీ యను మేనికాంతియు, తుమ్మెదగఱులవలె నల్లనై నిగనిగలాడు నెఱికురులును, గజకుంభములంబోలు

---

* 'స్పర్ధతే జయతి ద్వేష్టి హాస తీర్ష్య త్యనూయతి।త దన్వే త్యనుబధ్నాతి త చ్ఛీలతి నిషేధతి।తచ్చైవానుకరోతీతి శబ్దాః సాదృశ్యవాచకాః॥' అను ఆచార్యదండివచనముంబట్టి 'వికాసి' 'పరీహాసక్షమే' ఇత్యాదులు ఇట సాదృశ్యమునే తెలుపునవి గాన అలంకార ముపమయే యగును.

† చంద్రవికాసి యను వక్త్రము మున్నగునవి యౌవనలక్షణములు గనుక యువతీశబ్దము సాభిప్రాయము ఇందులకు-

మ. వరవక్త్రేందు విలాసకృన్నవవయో-వర్షావసానంబునం
దరుణీశైశవసింధు లింకెనెడఁ ద-త్తత్కాలలక్ష్యంబు లా
నరపాంతస్మితగండశైలము లనం - జందోయి యంతంతకుం
బరఁగుం దత్క్రిమశోషరేఖ యనఁ గ-న్పట్టున్ వళీపుంజముల్.

నరసభూపాలీయము.

చ. కలికిముఖేందుకాంతికర-కాంతవయోజలదాంతవేళ వ
ర్తులకుచగండశైలములు-దోఁప వళిత్రయశోషరేఖ లిం
పలరఁగ మధ్యసీమ బయ-లై కటిసైకత మొప్ప బాల్య మ
న్బలునది యింకుచో మెఱసె - నాభి గభీరజలాశయంబనన్.

వసుచరిత్ర.

గబ్బిచనుగుబ్బలును, బటువులై మిటారించు వలఁదపిఱుందులును, మెత్తనై యింపారు పలుకుపలుకులును, అను నివియె జవరాండ్రకు పెట్టక తమంతటనే మేనం బుట్టిన రొమ్మెసొమ్ములు.

అవ. ఇఁక ఆలంబనముయొక్క గుణమైన యౌవనమును వర్ణించు చున్నాఁడు.

శ్లో॥ స్మితం కించి న్ముగ్ధం సరళతరళో దృష్టివిభవః
పరిస్పన్దో వాచా మభినవవిలాసో క్తిసరసః।
గతానా మారమ్భః కిసలయితలీలాపరికరః
స్పృశన్త్యా స్తారుణ్యం కిమివ నహి రమ్యం మృగదృశః॥ 6

టీ. స్మితం=మందహాసము-చిఱునవ్వు, కించిత్ ముగ్ధం = కొంచెము మనోహరమైనది-కొంచెముమాత్రమే ముద్దుగొలుపునది, (అగును అని శేషము. ఇట్లే మీఁద నెల్ల యథాయోగముగా నధ్యాహరించుకొనునది.) ఇచట తరుణి, బాల్యమునకును యౌవనమునకును నడుమ నున్నదిగాన యింకను ప్రాగల్భ్యము కలుగమింజేసి చిఱునగ వొక్కింత సుందరమైనదిగాఁ జెప్పఁబడెనని తెలియునది; 'కించిద్వక్త్రే' అను పాఠమున మొగమున చిఱునవ్వు కొంచెము కలిగియున్నదని యర్థము. ఈపాఠమును సరసమే. దృష్టివిభవః=విలోకనసంపద-చూడ్కులసొంపు, సరళతరళః - సరళ=అకుటిలముగా-ఏకుంటును లేక యనుట, తరళః = చలించునది-చూడ్కు లేవంకయు లేక ధారాళముగా బెళుకులు దళుకొత్తుచుండు ననుట, వాచాం=వాక్కులయొక్క, పరిస్పన్దః=రచన-పన్నికయనుట-వాగ్వ్యాపార మని భావము, అభి...సరసః-అభినవ=క్రొత్తదైన, విలాస = మురువులుగల-వింతపొలుపైనకులుకులతోఁ గూడిన యనుట, ఉక్తి=పలుకులచేత, సరసః=రసవంతమైనది-మాటలాడునప్పుడు పలుకులు మునుపటివలెఁ గాక మతియొకక్రొత్తచెలువతోఁ గూడి తులకించుచుండుననుట; గతానాం = నడలయొక్క, ఆరమ్భః=మొదలుపెట్టుట-నడచుటకుం బూనఁగా ననుట, కిస...కరః-కిసలయిత=చిగిర్చిన-క్రొత్తగా నంకురించిన యనుట, లీలాపరికరః = విలాససమృద్ధి గలది-నడలయం దిప్పుడిప్పుడే క్రొత్తగా నెఱనీటుహొయలు గలుగుచుండు

సీ. దేవకీసుతుకోర్కి - తీఁగలు వీడంగ, వెలఁదికి మైదీగ - వీడఁదొడఁగె
కమలనాభునిచిత్త-కమలంబు వికసింపఁ, గాంతి నింతికి ముఖ-కమల మొప్పె
మధువిరోధికిలోన-మదనాగ్ని పొడనూపఁ, బోఁటికిఁ జనుదోయి-పొడవుసూపె
శౌరికి ధైర్యంబు - సన్నమై డాయంగ, జలజాక్షిమధ్యంబు - సన్నమయ్యె
ఆ. హరికిఁ బ్రేమబంధ-మధికంబు గాఁ గేశ,బంధ మధికమగుచు-బాలకలరెఁ
బద్మనయనుకలనఁ-బ్రమదంబునిండార, నెలఁతయౌవనంబు-నిండియుండె.

భాగవతము

నసుట, లేక పరికర మన గా ఆరంభము నగుఁ గాన ఒయ్యారము కొంతకొంత సూపు చున్న దని యర్థాంతరము; (కాఁబట్టి) తారుణ్యం = యౌవనమును-లేఁ బ్రాయము నసుట, స్పృశన్త్యాః = తాకుచున్న-ఎలపరువ మప్పుడే కొంచెము వచ్చియున్నట్టి యసుట, మృగదృశః = (లేడికన్నులవంటికన్నులు గల) స్త్రీయొక్క-అనఁగా ఎలపరువ ము తలసూపుచున్న పడఁతికి సంబంధించినట్టి దైన యనుట, కిమివ = ఏది, రమ్యం = మనోహరము, నహి (భవతి) = కాదు-పసమించు నెలప్రాయముగల పువుఁబోఁడియొక్క-యొక్కింతముద్దు లేనగవు మాన్నగునవి యొక్కొక్కటియు మనోహరమే యగు నని భావము, [ఇందు నాయికకు యౌవనముపొడసూపు చున్నది గాన యిది *ముగ్ధయగును. ఈరెండుశ్లోకములను శ్లాఘ్యములైన విశేషణము లుండుటచే ఉదాత్త

* నాయికలు ముగ్ధ, మధ్య, ప్రౌఢ అని మూఁడువిధములు. ఇందులకు లక్షణము.
'ఉదయద్యౌవనా ముగ్ధా లజ్జా విజితమన్మథా।
లజ్జా మన్మథమధ్యస్థా మధ్యమోదితయౌవనా।
స్మరమందీకృతవ్రీడా ప్రౌఢా సంపూర్ణయౌవనా॥.
ఉదయించుచున్న యౌవనము గలదియు, లజ్జచే జయింపఁబడిన మన్మథుఁడు గల దియు (అనఁగా సిగ్గుచే కామము నడంచినదియు) ముగ్ధ. యౌవన ముదయించినది యు సిగ్గును కామమును సమముగాఁ గలదియు మధ్య. యౌవనము నిండారినదియు కామముచే సిగ్గుఁ దగ్గుపఱిచినదియు ప్రౌఢ. అందు ముగ్ధ యెట్లన,

ఉ. సేరని సేర్పు కౌఁగిటికి - నిండనిచన్నులు సిగ్గుపాటునం
జేరక చేరుదేహమును - జిన్నిమిటారపుఁగల్కి-సేఁతలున్
బీరము లేనిపొందికలుఁ-బ్రీతివిలాసపుముద్దుమాటలుం
గోరక కోరుచుంబనముఁ - గొంచెపుఁజూపులు ముగ్ధభామకున్.

మధ్య యెట్లన,

చ. సెఱి గలగుబ్బచన్నులును - సేర్పులు గుల్కెడివాలుఁజూపులుం
దలకొను మారుకేళియును - దట్టపుగర్వము భూషణంబులున్
వెలవక చేయుసేఁతలును - వీడనికౌఁగిలి మోహకోపముం
దులఁగలియొప్పు లేఁజెమట - తోరపుమాటలు యౌవనాంగికిన్.

(ప్రౌఢ యెట్లన)

చ. కులుకు మెఱుంగుఁజూపులును-గొండెపుఁజేతలుఁ దియ్యమాటలున్
జిలిబిలిపాటలుం గలికి-చిత్తము మన్మథబంధభేదముం
దలకొనుచుంబనంబులును - దాటవపేటవభూషణవ్రజం
బలుకలుఁ గల్గి పైకొనుచు-నాసలఁ దేల్తురు ప్రౌఢభామినుల్.

మనుగుణము చెప్పఁబడినది. శ్లాఘ్యైర్విశేషణైర్యోగో యస్యాశ్చ స్యాదుదాత్తతా' అని ఉదాత్తగుణలక్షణము.]

ఉ. ఇంచుకముద్దులేనగవు ◆ లిం పగునవ్యవిలాససూక్తు ల
భ్యంచితలోలదృష్టియు న ◆ వారుణపల్లవమండలంబు ని
ర్మించు సలీలయానములు ◆ మేలుగ యౌవనలక్ష్మితోడ వ
ర్తించు మృగాక్షిచందము లశక్తిప్రమదంబు ఘటింపఁ జాలవే. 6

తా. ఎలప్రాయము తలసూపుచున్న చిగురాకుఁబోఁడియందు మొలక నగ వొకింత ముద్దుగులుక్కుచున్నది, వాలారుఁజూపుల్క లేయఱుకును లేక బెళుకులు దళు కొత్తుచున్నవి. మాటాడుతీరు వింతచెలువుతోఁ గూడినపలుకులచే నొప్పాలొలుకు చున్నది. నెన్నడలయందు నొయ్యారంపుఁగులుకుదులకింప మొదలుపెట్టుచున్నది. పూవ జవరాలిపొలు పేది మనోహరము గాదు?

అవ. ఇపుడు కన్నుమొదలైన యాతేంద్రియములలో నొక్కొ క్కటికిని లోకోత్తరములైన విషయము లిందే నియమితమై యున్నవని చెప్పుచున్నాఁడు.

శ్లో॥ ద్రష్టవ్యేషు కి ముత్తమం మృగదృశః ప్రేమప్రసన్నం ముఖం
ఘ్రాతవ్యే ష్వపి కిం తదాస్యపవనః శ్రావ్యేషు కిం తద్వచః।
కిం స్వాద్యేషు తదోష్ఠపల్లవరసః స్పృశ్యేషు కిం తద్వపు
ర్ధ్యేయం కిం నవయౌవనం సహృదయైః సర్వత్ర తద్విభ్రమాః॥ 7

టీ. ఇందు ప్రశ్నోత్తరరూపంబుగా అన్వయము గ్రహించుకొనునది) ద్రష్ట వ్యేషు = చూడఁదగినవానిలో-చూడనింపైనవస్తువులలో ననుట, ఉత్తమం=శ్రేష్ఠమైనది, కిం=ఏది-ఇది ప్రశ్నము. ప్రేమప్రసన్నం=అనురాగముచే వికసిల్లినట్టిదైన - ద్రవీభూతం మనో యత్రదర్శనే ప్రేమదాయిని - దేనిని జూడఁగా మనస్సు ద్రవమువలె కరఁగునో యది ప్రేమదాయి' అనునట్లు ప్రేమదాయియైనట్టి, మృగదృశః = తరుణి యొక్క, ముఖం=ముఖము-ఇది ఉత్తరము. ఇట్లె ప్రశ్నోత్తరములు మీఁద నెల్లఁ దెలి యునది. కన్నులకు మిక్కిలియింపుగూర్చున దగుటచే నిదియె శ్రేష్ఠమనుట. ఘ్రాత వ్యేషు=మూచూడఁదగినవానిలో-కిం=ఏది శ్రేష్ఠము. తత్ ఆస్యపవనః=దాని (ఆతరుణి యొక్క) మొంగముయొక్క గాలి-దాని కమ్మనిముద్దుమొంగముపైఁ బొలసి వచ్చునట్టి గాలి యనుట; ఇదియె-మిక్కిలి ఘ్రాణతర్పణమైనదిగాన శ్రేష్ఠమనుట. మూర్కొనఁ దగినది గంధమేకాని గాలికాదు గావున స్త్రీముఖపవనమును మూర్కొనఁజెప్పుట యెట్లు? అన్నచో ఇచట తరుణి పద్మినీజాతిగాన పద్మవాసన దానిపై బొలయు

గాలికిని తగులుచుచున్నది. 'పుష్పము లాఘ్రాణింపఁబడును' అన్నచో పుష్పము అనఁగా కేవలపుష్పములు కాక గంధముతోఁగూడిన పుష్పములను (అనఁగా పుష్పముల యొక్క గంధమును) ఆఘ్రాణించుట యర్థమైనట్లు ఇచట ముఖపవనము నాఘ్రాణించుటయనఁగా పద్మవాసనగల ముఖపవనమును (అనఁగాముఖపవనముయొక్క పద్మ గంధమును) ఆఘ్రాణించుట యగును గాన దోషములేదు. శ్రావ్యేషు = వినఁదగిన వానిలో, కిం=(శ్రేష్ఠమైనది) ఏది? తత్ వచః = దానియొక్క (ఆతరుణియొక్క) పలుకు-మృదుమధురభాషణ మనుట; ఇదియె మిక్కిలిశ్రవణానందకరమైనదిగాన శ్రేష్ఠ మనిభావము, స్వాద్యేషు = అనుభవింపఁదగినవానిలో, కిం = (శ్రేష్ఠమైనది) ఏది? తదో...రసః-తత్ =ఆతరుణియొక్క ఓష్ఠపల్లవ=చిగురాకువంటి మోవియొక్క, రసః= రసము - అధరామృతమనుట; ఇదియే మిక్కిలి చవిగొలుపునదిగాన శ్రేష్ఠమని భావము, స్పృశ్యేషు=స్పృశింపఁదగినవానిలో, కిం=(శ్రేష్ఠమైనది) ఏది? తత్ =వపుః=ఆతరుణి యొక్క శరీరము - పుష్పమువలె నతిసుకుమారమై యుండు దానిమే ననుట; ఇదియె మిక్కిలి యింద్రియసౌఖ్యావహమైనది గాన శ్రేష్ఠమైనదని భావము. ధ్యేయం=ధ్యానిం పఁదగినది, కిం = ఏది? ధ్యానింపఁదగినవానిలో శ్రేష్ఠమైనది ఏది యనుట, నవయౌ వనం=(తరుణియొక్క) ఎలప్రాయము. ఇదియె మిక్కిలి మనస్సును రంజించునదిగాన శ్రేష్ఠమనుట. అన్నివిధముల ముఖ్యముగా ధ్యేయమెద్దియో చెప్పుచున్నాఁడు. సహృదయైః=హృదయముగలవారిచే-రసికజనులచే ననుట, సర్వత్ర=అన్నియెడలను, లేక, అన్నికాలములను, తత్ విభ్రమాః=ఆతరుణియొక్క విలాసములు-ఒయ్యారపుఁ గులుకులు, ధ్యానింపఁదగినవని శేషము.

[ఇచట నాయూదానికిఁ బ్రసిద్ధములై యుండువిషయములెల్ల మరియొకచోట నే యొక్కటిగా యొనగూడియుండుటను జెప్పుటచే దీనికి (తరుణికి) శృంగారరసము ను బరిపోషించునట్టియతిశయము మిక్కిలి యుఁ గలిగియుండుట చెప్పఁబడియె. దీని వలన దీనికి లోకోత్తరమైన సౌభిరూప్యము సూచిత మగుచున్నది. ఇట్లై, మిక్కిలి యుత్తమవిషయములను గోరువారికి నిట్టివిశిష్టతరుణీసంభోగమే కర్తవ్య మనియు నర్థము ఫలించుచున్నది. ఇందు చాతుర్య మతిశయించుకొఱకు ప్రశ్నోత్తరముల నలుమారు నిబంధించుటచే నలంకారము ఉత్తరము]

సీ. చూడంగఁ దగినవస్తువులందు ఘన మెద్ది
తుల లేక తగువెలందుల మొగంబు
వలపు గైకొనఁదగునవానిలో నెయ్యది
మగువలవదనాబ్జమారుతంబు
వీనుల కింపైనవానియం దెయ్యది
కోమలాంగులముద్దుగులుకుపలుకు

తనువు సోఁకిన సుఖం ॥ బొనరించు నెయ్యది
మెలఁతలసొబగైన ॥ మేనుదీవ

తే. యతిమధుర మెద్ది కాంతాధ॥రామృతంబు
సరసజనులకుఁ జింతింపఁ ॥ జాలు నెద్ది
పువ్వుఁబోఁడులవెలలేని ॥ జవ్వనంబు
వెలయు నెల్లెడఁ బఁడతుల ॥ విభ్రమములు.

తా. రసికులైనవారికి జవరాలియొక్క ప్రేమలోలుకు తెలిముద్దు మొగము కంటె మిక్కిలియుఁ జూడఁదగినది గాని, తమ్మివాసనలు గొలుపు దానినెమ్మొగము పైఁ బొలసివచ్చు కమ్మనితెమ్మెరకంటె మిక్కిలియు మూర్కొనఁదగినదిగాని, తేనియ లొలుకు దాని తీయనిపలుకులకంటె మిక్కిలియు వినఁదగినదిగాని, చిగురాకువంటి దానికెమ్మోవి పానకముకంటెమిక్కిలియుం గ్రోలఁదగినదిగాని; మల్లెంపు నునుఁ బువ్వువంటి దాని మెయిదీఁగెకంటె మిక్కిలియు స్పృశింపఁదగినదిగాని; దానియెల ప్రాయము కంటెను, దానికన్న ముఖ్యముగా నన్నిరెడల దాని యొయ్యారంపుఁ గులుకులకంటెను, మిక్కిలి ధ్యానింపఁదగినవి గాని మఱి వేఱెవ్వియు నెందునులేవు.

అవ. ఇపుడు వీరల ముఖాద్యలంకారములను వర్ణించుమూలముగా సకలలోకములను మిక్కిలి యూహింపఁ జేయునట్టివా రగుదు రని చెప్పుచున్నాఁడు.

శ్లో॥ ఏతా శ్చలద్వలయసంహతి మేఖలోత్థ
ఝుఙ్కార నూపురపరాజితరాజహంస్యః।
కుర్వన్తి కస్య న మనో వివశం తరుణ్యో
విత్రస్తముగ్ధహరిణీసదృశైః కటాక్షైః॥

టీ. చలత్ ... =హంస్యః=చలత్ =గతివైచిత్ర్యమువలన-అనఁగా నడకతీరువలన)-కదలుచున్న, వలయ సంహతి=కడియముల సమూహమునుండియు. మేఖలా=మొలనూలినుండియు-మొలనూలి చిఱు గజ్జెలనుండియు, ఉత్థ=లేచిన-పుట్టినయనుట, ఝఙ్కార = ఝుణఝుణత్కారముచేతను, నూపుర = అందెలచేతను - అందియల రవళిచేతను అనుట, పరాజిత=ఓడింపఁబడిన-'నూపురరవాహృత' అనుపాఠమున 'అందియల రవళిచే గెలువఁబడిన' అని యర్థము, రాజహంస్యః=రాయంచకెంట్లుగలవారు-డియములయొక్కయు మొలనూలి గజ్జెలయొక్కయు ఝుణఝుణధ్వనిచేతను గిలుకు అందియల రవళిచేతను ఆఁడురాయంచల గెలిచినవారనుట - రాయంచల యెలుఁగులకంటె వారలకంకణ కాంచీనూపురధ్వనులు మఱింత శ్రావ్యము అనియుఁ గాఁబట్టి విహరణంబులు సేయుచు సుందరమందగమనముతోఁ బోవురాజహంసాంగనలవలె కర

కంకణాదిధ్వను లతిశ్రావ్యముగాఁ జెలంగహొయలుగులుకుచు - నడచువారనియు నాశయము. ఏతాః=ఈ-అనఁగా పూర్వోక్తలైన, *తరుణ్యః = జవరాండ్రు-ఇరువదియేండ్లకొక్క కింతతక్కువవయస్సు గలస్త్రీలు, విత్రస్త...దృశైః-విత్రస్త - చకితమైనట్టియు, ముగ్ధ = సుందరమైనట్టియు, హరిణీ = జింకతో-జింకయొక్క కన్నులతోననుట, సదృశైః=సమానములై నవియగు, కటాక్షైః = కడగంటిచూపులచేత (ఈచకితహరిణీ కటాక్షములచేత వీరు 'చకితమృగదృగాభే ప్రాన్తరక్తేచ నేత్రే' అన్నట్లు పద్మినీ జాతివారని సూచిత మగుచున్నది) కస్య = ఎవనియొక్క, మనః=మనస్సును, వివశం= మోహమునొందినదిగా, నకుర్వన్తి = చేయరు, - చేయనేచేయుదురనుట. ఇందుచెప్పఁబడిన నాయికలు మధ్యములు, ఇచట రాజహంసియొక్క పరాజయము, దండివచనానుసారముగా సాదృశ్యమనందే పర్యవసించునుగాన ఉపమ, 'హరిణీసదృశైః' అనుచో మఱొక యుపమ. ఈరెండును ఒకటొకటిని అంగములై యాశ్రయింపక పరస్పరనిరపేక్షములుగా నుండుటచే సజాతీయసంసృష్టి అలంకారము.

మ. కరచంచన్మణికంకణక్వణరణ త్కాంచీగుణస్వర్ణనూ
పురనాదాహృతరాజహంసరమణుల్ పూర్ణేందుబింబాననల్
ధర నెవ్వానిమనంబు సేకొనరు ము గ్ధత్రస్తవలన్మృగీ
తరళాలోకనతుల్యవిభ్రమదృగం తస్తోమపాతంబులన్.

తా. కలరవములు సేయుచుహొయలుగాఁ బోవు నాఁడురాయంచలవలెకరంబు నల్లలాడు కడియంబులును మొలనూలిచిఱుగజ్జెలును ఝణఝణధ్వనులు సేయ గిలుకుటందియలు గల్లుగల్లు మని మొరయ మురిపెంపుఁగులుకునడలతోఁ బోవు

* తరుణీలక్షణము రతిరహస్యమున

బాలా స్యాత్షోడశాబ్దా తదుపరి తరుణీ త్రింశతే ర్యావదూర్ధ్వం।
ప్రౌఢా స్యా త్పంచపంచా శదవధి పరతో వృద్ధతా మేతి నారీ॥

క. 'పదియాఱు బాలకును ము, ప్పదియేఁడులు-జవ్వనికిని ప్రౌఢకు నైదుం,
బదియేఁడులు నటమీఁదట, తుదియేఁడులు లోలకయ్యెఁ దోడ్తోవరుసన్' అని

ఆయావయస్సులయొక్క లక్షణములు,

'నిదాఘశరదో ర్బాలా పథ్యా విషయిణో భవేత్॥
హేమన్తేతరుణీ యోగ్యా ప్రౌఢా వర్షావసన్తయోః।
సతతం సేవ్యమానాపి బాలా ప్రథయతే బలమ్॥

క. హేమంతంబున యౌవన, కామినివర్షావసంత-కాలములందుం,
గామించుఁ బ్రౌఢ బాలకు, నేమాసంబైన బలము - నిచ్చును వరుసన్.

అనియుఁ జెప్పఁబడినవి.

రాండ్రు బెదరినబిత్తరిజింకవంటి బెళుకుంగడగంటిచూడ్కులచే నెట్టివారి మనసును మరులుకొలుపుదురు.

శ్లో॥ కుఙ్కుమపఙ్కకళఙ్కితదేహా, గౌరపయోధరకమ్పితహారా ।
నూపురహంసరణత్పదపద్మా, కం న వశీ కురుతే భువి రామా॥ 9

టీ. కుఙ్కు...దేహా...కుఙ్కుమపఙ్క = కుంకుమ రొంపిచేత - రొంపివలెఁ జిక్కఁగా మెదిచినకుంకుమచేత ననుట, ('అథ కుఙ్కుమమ్ । కాశ్మీర జన్మాగ్నిశిఖమ్' 'పఙ్కోఽస్త్రీ శాదకర్దమౌ' అని యమరుఁడు; లేక, 'కుఙ్కుమం ఘుసృణమ్' అను అభిధానరత్నమాలచొప్పున కుంకుమ మనఁగా కుంకుమపువ్వు గాన 'కుంకుమపువ్వు మెదిచిన చందనఁపుజిక్కనిపూఁతచేత, ననుట; లేక, సిన్దూరం నాగసమ్భవమ్ । చీన పిష్టంచ గాన్ధారం పఙ్కం శృఙ్గారభూషణమ్' అనునమరుని చొప్పున పఙ్క మనఁగా సిందూర మను నామాంతరముగల శృంగారభూషణ మనియెడి యొక ద్రవరూపమైన ద్రవ్యవిశేషమును అగును గాన 'కుంకుముచేతను అట్టి సిందూర మనెడిపంకముచేతను' అని యర్థాంతరము.) కళఙ్కిత = చిహ్నితమైన-గుఱుతుగలదిగాఁ జేయఁబడిన-అలఁదబడిన యనుట, దేహా = దేహము గలదియు...కుంకుమసిందూరాది రంజకద్రవ్యములచే శృంగారితమైన యాకారముగలదియు ననుట, కాఁబట్టియే, గౌర...హారా-గౌర = ఎఱుపువన్నెగల-లేక. పద్మినీజాతి యగుటచే 'స్తనయుగళ మనిన్ద్య శ్రీఫలశ్రీ విడమ్బి' అన్నట్లు మారేడుపండువన్నెగల, పయోధర = గుబ్బపాలిండ్లయందు, కమ్పిత = చలితమైన-అల్లలాడుచున్న యనుట, హారా = ముక్తావళులు-అనఁగా ముత్తెపుసరులు, గలదియు; నూపు...పద్మా-నూపురహంస = అందియలనెడిహంసలచేత-లేక, హంసలవంటియందియలచేత, రణత్ = మ్రోఁగుచున్న, పదపద్మా = అడుగులనెడి తామరలుగలదియు-లేక, తామరలవంటియడుగులు గలదియు అగునట్టి, రామా = సుందరి, భువి = పుడమియందు, కం = ఎవనిని, న వశీకురుతే = వశముచేసికొనదు ఎట్టివాని నైనను వశముసేసికొను ననుట, ఇచట రూపకమును ఉపమయు రెండు నగుటకు సాధకబాధకములు లేమింజేసి సందేహసంకరము.

[ఇచట హారములు అల్లలాడుచున్నవనుటచే గన్నుఁగవలు మిక్కిలిబిగువులగుట సూచితమగుచున్నది. మిక్కిలిబిగి లేనియెడ వానిపై ముత్తెపుసరులు వ్రాలియుండును కాని తాఁకితాఁకి యెగయుచు నిట్లు అల్లలాడుచుండు ననుట పొసఁగదు. చన్నుఁగవ నిబ్బరంపుబిగిచే మిక్కిలి మిక్కుటమైన పరువంపుసొంపు సూచితమయ్యెడిని, పాలిండ్లకు గౌరవము ననుటచే రూపసమృద్ధియు వ్యక్తమగుచున్నది. ఇందువలన ఆలంబనగుణము లభించుట తెలియనగును. ఇట్లే 'కుఙ్కుమపఙ్క' అనుటచే తటస్థమైన యుద్దీపనవిభావము చెప్పఁబడినది. అట్లే హారనూపురము లనెడి ఆలంబనాలంకరణము తెలుపఁబడియె. 'రణత్పదపద్మా' అనుటచే లీలాగతి విశేషరూపమైన అనుభావమును దెలియనయ్యెడి. ఇట్లు 'అభిరూప్యమకాఠిన్య మఙ్గానాం చాతిమార్దవమ్ । ఏవమాదిగుణావస్థా ప్రథమే

యౌవనే భవేత్’ అన్నట్లు యౌవనమునం బొడసూపు ఆలంబనగుణానుభావాదిసామగ్రిచే సముల్లసితమైనట్టియు, ’కృతాధరాఙ్గసంస్కారా సఖీ కేళీషు లాలసా’ అను చేష్టావిశేషములతోం గూడిన యౌవనముచే నిండారి యున్నట్టియు, ‘రమయతీతి రామా’ అను వ్యుత్పత్తివలన రమింపజేయునట్టిదిగాన లోకోత్తర లావణ్యసంపన్నమైనదియు నగు ఆలంబనవిభావముచేత (అనంగా నాయికా రూపవిభావముచేతం బొడమిన శృంగార రసంపు సముద్రమున నెవ్వండు మునంగకుండునని భావము. ఇచట శ్లాఘ్యములైన విశేషణములతోం గూడి యుండుటవలన ఉదాత్తత యను కావ్యగుణము తెలియునది, మఱియు నత్యంతసుకుమారమైన యర్థ సందర్భము కలిమిచే నిచట వృత్తి కైశికి యగును.)

చ॥ గొన బగుమేని సంకుమద ✠ కుంకుమపంక మెసంగ సిబ్బెపుం
జనుంగవ రత్నహారములు ✠ సారె పెసంగం బదాంబుజంబులన్
మొనసినగిల్కుటందియలు ✠ మ్రోంత చెలంగ ననంగవైభవం
బెనయంగం గుల్కుకల్కిసాబ ✠ గెవ్వనిం దా వలపింప దిమ్మహిన్.

తా. కుంకుమపువ్వుతోం జక్కగా మెదిచినచందనంబు మెయినిండ నలందుకొని, పసిమిగన్నగబ్బిగుబ్బలపై ముత్తియంపుసరులు అల్లలాడుచుండంగా, నంచరొదలవలె నింపుగులుకు గిలుకుటందియలరవళి యకుగుందమ్ముల నెమ్మెలు నూప, నలరారు మిటారికి నిప్పుడమియం దెవ్వరు వశులు గారు?

అవ. వీరలప్రాబల్యమును వర్ణించుచున్నాండు.

శ్లో॥ నూనం హి తే కవివరా విపరీతవాచో
యే నిత్య మాహు రబలా ఇతి కామినీ స్తాః।
యాభి ర్విలోలతరతారకదృష్టిపాతైః
శక్రాదయోఽపి విజితా స్త్వబలాః కథం తాః॥ 10

టీ. యే=ఎవరు-ఏ కవివరు లనుట, తాః=ఆ-ప్రసిద్ధలైనట్టి, కామినీః=స్త్రీలను అబలాః = అబలలు అని-అనగా బలహీనురాండ్రని, నిత్యం=ఎప్పుడును, ఆహుః = చెప్పుదురో-వర్ణింతురో యనుట, తే = ఆ, కవివరాః = కవిశ్రేష్ఠులు, విపరీతవాచః = వ్యత్యస్తమైన వచనములు గలవారు - ఒకవిషయమును దానికి విరుద్ధమైన మఱొక విషయముగాం జెప్పువారనుట, నూనంహి=సత్యమేగదా. అబలాశబ్దమునకు రూఢ్యర్థమ స్త్రీయైనను దాని నిచట యోగార్థమున (అనంగా బలహీనురాలు అనునర్థమున

గ్రహించి యిట్టియర్థమునకు విరుద్ధముగా స్త్రీ లుండుటచే కవీశ్వరు లిట్టి యర్థముతో వారిని వ్యవహరించుట విపరీతముగాదా యని యీ శంకించి విపరీతమేయని స్థాపించుటకు నాస్త్రీలు ప్రబలురాండ్రని సాధించుచున్నాడు యాభిః = ఏ స్త్రీలచేత, విలోల...పాతైః-విలోలతర = మిక్కిలియుఁ జలించుచున్నట్టి, తారక = నల్లగ్రుడ్డులుగల; దృష్టిపాతైః=లోచనప్రసారములచేత-చూపుల-నిగుడ్పుటలచేతననుట-ఇటునటు నల్లగ్రుడ్డును సలీలముగాఁ ద్రిప్పి నిగుడ్చునట్టిచూడ్కులచేత ననిభావము, శక్రాదయః అపి = ఇంద్రుఁడు మొదలైనవారు గూడ - తక్కినవారిని జెప్పనేల యనుట, విజితాః=జయింపఁబడిరో-తమకు లోఁబడవగాఁ జేసికొనఁబడిరో, తాస్తు= వారో-అట్టికామినులో, అబలాఃదుర్బలలు, కథం = ఎట్లు, దుర్బలలు గారు ప్రబలలే యని భావము. వీక్షణమాత్రముచేతనే యింద్రాదులను సైతము గెలువఁజాలినట్టి వారిబలము నేమని చెప్పవచ్చును. అట్టి యీ స్త్రీలకు దౌర్బల్యమును ప్రతిపాదించు కవులపలుకులే దుర్బలములుగాని వారు గాదు అని భావము. ఇందు ఉత్తరవాక్యార్థము పూర్వవాక్యార్థమును సమర్థించుచున్నదిగాన తద్వాక్యార్థసహేతుకమైన కావ్యలింగము అలంకారము.

చ. అతివలఁ జూచి వీ రబల లంచు వచించుమహాకవీంద్రు లు
దతవిపరీతవాదు లిది దబ్బఱ గాదు విలాసినీసమం
చితతరశాక్షిపాతముల చే గెలువంబడి రింద్రముఖ్యులున్
ధృతి నటుఁగాన నీవా రబల లేగతి నైరి తలంచి చూడఁగన్. 10

తా. కవీశ్వరు లెప్పుడును కామినులను అబల లనుచుందురు. ఆకామినులో నల్లగ్రుడ్డును నొయ్యారముగా నటు నిటుఁ ద్రిప్పి నిగిడ్చు నునువాలుం జూడ్కుల చేతనే యింద్రాదులనుగూడ తమకు లోఁబడఁగావించుకొనునట్టి ప్రబలురాండ్రు. అట్టి వారి నబల అని చెప్పుకవులు విపరీతములు మాటలాడువారే యగుదురు.

అవ. కామదేవుఁడును కామినులకుఁ గింకరుఁడే యగుట నుత్ప్రేక్షించుచున్నాఁడు.

శ్లో॥ నూన మాజ్ఞాకర స్తస్యాః, సుభ్రువో మకరధ్వజః।
యత స్తన్నేత్రసఞ్చార, సూచితేషు ప్రవర్తతే॥ 11

టీ. మకరధ్వజః = కామదేవుఁడు-మన్మథుఁ డనుట, యతః=ఎందుచేత,తన్నేత్ర...తేషు-తత్-ఆకామినియొక్క, నేత్రసఞ్చార=దృష్టిప్రసారముచేత - ఆకాంత నిగిడ్చినచూడ్కిచేత ననుట, సూచితేషు=సూచింపఁబడినవానియందు - గుర్తింపఁబడిన పురుషులయందు, ప్రవర్తతే=ప్రవర్తించుచున్నాఁడో - కామినులుతమవాలుఁజూపుల, గీలుకొలిపినంతనే మన్మథావేశము పురుషులకుఁ గలుగు ననుట, (అతః=అందువలన)

తస్యాః=ఆ-ప్రసిద్ధమైన-లేక, పూర్వోక్తయైనట్టి, సుభ్రువః=(చక్కని కనుబొమలు గల) స్త్రీయొక్క-ఇట జాత్యేకవచనము గనుక స్త్రీలయొక్క అనిభావము. ఆజ్ఞాకరః-ఆజ్ఞనుజేయువాఁడు-కింకరుఁడనుట-ఏమిచెప్పిన నది సేయువాఁడనుట, నూనం=నిజము - ఇది యుత్ప్రేక్షావాచకము. లోకమునందు స్వామి కన్నుఁజూపినచోట సేవకుఁడు - వర్తించునట్లు స్త్రీలు తమచూడ్కులు నిగిడ్చినవానియందు మన్మథుఁడు ప్రవర్తించుచున్నాఁడు-అనఁగా వానికి మరులుకొలుపుచున్నాఁడు గాన వాఁడు వారికి కింకరుఁడే యని భావము.

[కామినీకటాక్షముచేతనే జనులకు మన్మథావేశము కలుగుటవలన నీయుత్ప్రేక్ష కలిగినది. ఇదియు 'నూనమ్' అను వ్యంజకశబ్ద ముండుటవలన వాచ్య మగుచున్నది. 'మన్యేశఙ్కే ధ్రువం నూనం ప్రాయ ఇత్యేవమాదిభిః। ఉత్ప్రేక్షా వ్యజ్యతే శబ్దై రివశబ్దోఽపితాదృశః' అనుటంబట్టి 'నూనమ్' అనుశబ్దముచే నిచట నుత్ప్రేక్ష యుత్థాపిత మైనది. దీనిచే స్త్రీలు జగత్తునెల్ల వశీకరించుకొనుటయందు నెదురులేని సామర్థ్యము గలవారని వ్యక్త మగుచున్నది) బొమలతీరుతోఁ గూడిన కన్నుంగవ చూడ్కులు మఱింత మదనోద్దీపకములు గాన 'సుభ్రువః' అనుపద మిట సాభిప్రాయము.]

క. నారీజనముల కాజ్ఞా
కారి యగుభటుండు మరుఁడు గాఁబోలు జుమీ
వారికటాక్షము సోఁకిన
వారియెడన వాఁడిఁ జూపి వర్తించుఁ గదా. 11

తా. మన్మథుఁడు చక్కనికనుబొమలతీరు గలయెలనాఁగలు తమచూడ్కు లెందు నిగుడింతురో యందే ప్రవర్తించుచున్నాఁడు గాన వాఁడు వా రానతిచ్చు పని సేయుకింకరుఁ డగుట నిజము.

అవ. కామినులయందు రాగముగల యొకఁడు ఒకానొక కామినిం జూచి శ్లేషవైచిత్ర్యముచే దానిని బ్రశంసించుట యగునట్లుగాఁ జెప్పినవచనమును రెండుశ్లోకములచేఁ జెప్పుచున్నాఁడు.

శ్లో॥ కేశాః సంయమినః శ్రుతే రపి పరం పారం గతే లోచనే
అన్తర్వక్త్ర మపి స్వభావశుచిభిః కీర్ణం ద్విజానాం గణైః।
ముక్తానాం సతతాధివాసరుచిరా వక్షోజకుమ్భా విమా
విత్థం తన్వి వపుః ప్రశాన్త మపి తే రాగం కరోత్యేవ నః॥ 1

టీ. కేశాః=కురులు, సంయమినః=కట్టఁబడినవి-ఇది సామాన్యమైన యర్థము. మంచినియమములోఁ గూడిన వని ప్రశంసాపరమైన విశేషార్థము. ఇట్లు శ్లే

వైఖరిచే మీఁద నెల్ల విశేషణములకు రెండేసియర్థములు గలుగుట తెలియునది. లోచనే అపి=కన్నులుగూడ, శ్రుతేఃపరం పారం = చెవులయొక్క యవ్వలిదరిని - అనఁగా కర్ణాంతము ననుట, వేదములయొక్క యవ్వలిదరిని - అనఁగా వేదాంతముల ననుట, గతే=పొందినవి-కర్ణాంతవిశ్రాంతము లైనవనియు, వేదాంతపరిశీలన తత్పరము లనియు నర్థద్వయము, అంతర్వక్త్రం=ముఖముయొక్క లోపలిభాగము, స్వభావశుచిభిః=స్వభావముచేత తెల్లనైనట్టి స్వభావముచేత పవిత్రమైనట్టి, ద్విజానాం గణైః=దంతములసమూహముచేత, బ్రాహ్మణులసమూహముచేత, 'దన్తవిప్రాణ్డజా ద్విజాః' అని యమరుఁడు, కీర్ణం=వ్యాప్తమైనది - స్వాభావికముగాఁ దెల్లనైయుండు పండ్లవరుసచేత నెలసిన దని యర్థము; స్వాభావికముగాఁ బవిత్రులైన బ్రాహ్మణగణములు గలిగియున్న దని యర్థాంతరము. ఇమౌ = ఈ-ఈ యని చేతితోఁ జూపుటఁ తెలియునది. కుచకుమ్భౌ=కుచకుంభములు గుబ్బపాలిండ్లు, ముక్తానాం=ముత్తెపుసరులయొక్క, జీవన్ముక్తులయొక్క, సతత...రుచిరౌ-సతత = నిరంతరమైన, అధివాస=ఉనికిచేత, కాఁపురముచేత, రుచిరౌ = మనోహరములైనవి. 'ముక్తాతు మౌక్తికే ముక్తః' 'ప్రాప్తముక్తౌతు మోచితః' అని విశ్వము గబ్బిగుబ్బలు ముత్తెపుసరుల కెపుడు నాటపట్టై యుండునని యర్థము; జీవన్ముక్తులకు నెపుడు వాసస్థానమై యుండు నని యర్థాంతరము. కాఁబట్టి, హేతన్వి=ఓతీఁగబోఁడీ, ఇత్థం=ఈ చెప్పఁబడిన ప్రకారముగ, తే=నీయొక్క, వపుః = శరీరము, ప్రశాన్తమపి=ప్రసన్నమైనను - తిన్నదనముగలదైనననుట; మిక్కిలికాంతి గలదైనను - అనఁగా వైరాగ్యమునకు వలయు సంయమాదిసాధనసంపత్తిగల దయ్యును అని యర్థాంతరము, నః=మాకు, రాగం=అనురక్తిని-సంభోగాభిలాష నేయనుట, (క్షోభం= కలఁతను, అని పాఠాంతరము) కరోతి=పుట్టించుచున్నది - వైరాగ్యసాధనములైన సంయములు, వేదాంతపారీణత, పవిత్రబ్రాహ్మణగణములు, జీవన్ముక్తులు అనెడు నివి గలిగియుండుటచే వైరాగ్యమునే కలిగింపవలసినదై యుండఁగా దానికి విరుద్ధముగా రాగమును గలిగించుచున్నదని విరోధము స్ఫురించుచున్నది. ఈవిరోధము ఆభాసిత మగుటచే నిచట అలంకారము విరోధాభాసము. ఇదియును 'సంయమినః' ఇత్యాదులందలి శ్లేషయొక్క శక్తిచే నుత్థాపిత మైనదిగాన రెంటికిని అంగాంగిభావముచే సంకరము.

ఉ. వావిరిగనున్నదోయి శ్రుతిశ్రపారగ మెంతయు సంయముల్ కురుల్
భావశుచిద్విజప్రకరభాజన మెన్న ముఖాంతరంబు ము
క్తావళిరమ్యముల్ కుచముల్కట యిట్లు ప్రశాంత మయ్యు నా
జీవదళాక్షి మేను విరచించుచు నున్నది మాకు రాగమున్. 12

తా. ఓ తీఁగబోఁడీ ! నీ నెఱికురులు సంయములు (ముడువఁబడిన వనుట), నీలోచనములు శ్రుతియొక్క పారమును జెందినవి (కర్ణాంతవిశ్రాంతము లనుట) నీ ముఖములోపల సహజముగా శుచిగల ద్విజగణములు నిండియున్నవి (తెలిపలువరుస

గలిగియున్నవనుట). నీగుబ్బపాలిండ్లో ముక్తావళికి నిరంతరవాసమై యొప్పుచున్నవి (ముత్తెపుసరు లెపుడు వ్రేలుచుండుననుట). ఇట్లు నీశరీరము వైరాగ్యసాధనభూతులగు సంయములు, బ్రాహ్మణులు, జీవన్ముక్తులు మున్నగువారిం గలిగి ప్రశాంతమైయుండియు (తిన్నఁదనము కలిగియుండియు ననుట) మాకు రాగమునే కలిగించుచున్నది కాని వైరాగ్యమును గలిగింపదు.

శ్లో॥ ముగ్ధే ధానుష్కతా కేయ, మపూర్వా త్వయి దృశ్యతే॥
యయా విధ్యసి చేతాంసి, గుణై రేవ న సాయకైః॥ 18

టీ. హేముగ్ధే=ఓసుందరీ-లేక, యౌవనము పొటమరించుచున్నదానా, త్వయి=నీయందు, అపూర్వా=ఇంతవఱకుఁజూచి యెఱుఁగనట్టి - అసాధారణమైన యనుట, ధానుష్కతా=విలుకానితనము-విలువిద్యయనుట, దృశ్యతే=కనఁబడుచున్నది,ఇయం కా=ఇది యేది-ఇది యెట్టిదో తెలియరాకున్న దనుట. ఏలనఁగా, యయా = దేనిచేత ఏవిలువిద్యను గొని యనుట, చేతాంసి=(వయసుకాండ్ర) మనస్సులను - దుర్లక్ష్యము లైనవాని ననుట, గుణైః ఏవ=అల్లెత్రాడులచేతనే యని యర్థము; రూపయౌవనాది గుణములచేతనే యని యర్థాంతరము, విధ్యసి=గ్రుచ్చుచున్నావో, ఆయీవిలువిద్య యెట్టిదో తెలియరాకున్నదని పూర్వముతో నన్వయము. సాయకైః=బాణములచేతనే న (విధ్యసి)=గ్రుచ్చవు. లోకమునఁ బ్రౌఢు లైన విలుకాండ్రుగుఱిపెట్టగూడినలక్ష్య ములనే బాణములతో నాటుచున్నారు; నీవో ముగ్ధవయ్యు గుఱిపెట్టరానిలక్ష్యములను (యువజనమనంబులను) అల్లెత్రాడులచేతనే నాటుచున్నావు, ఈవిలువిద్య మిక్కిలి వింతగా నుండుటచే ఎట్టిదో తెలియరాకున్నదని భావము. ఇచట గుణమనఁ ఆలంబనగుణము లైన రూపయౌవనాదులు నగును గాన నీరూప యౌవనాదిగుణము చేత వయసుకాండ్రమనసులను మరుతూపులపాలు సేయుచున్నావనిభావము. స్త్రీల దమరూపయౌవనాదిగుణసంపత్తియే పరులను బ్రహరించుటకు సాధన మగు న ఫలితార్థము. ఇచట ఉత్తరవాక్యము పూర్వవాక్యమును హేతువై సమర్థించుటచే వాక్యార్థహేతుక మగుకావ్యలింగము అలంకారము. అదియు 'గుణైః' అను శ్లే యొక్క భిత్తికాభేద మగు అధ్యవసాయమువూలమునఁ గలిగిన అతిశయోక్తి నిర్వహింపఁబడినది. కాన రెంటికిని అంగాంగీభావముచే సంకరము. దానిచేఁబ్రసిద్ధ మాన మగుధానుష్కునికంటె ఉపమేయభూత యగుముగ్ధకు ఆధిక్యము ప్రతీత మ టచే వ్యతిరేకాలంకారము వ్యక్తమగుచున్నది, గాన అలంకారముచే అలంకారధ్వ యని యెఱుంగునది.

క. శరములచే భేదింపక
నిరతముఁ జేసెదవు హృదయనిర్భేదము భా

సురగుణములచే నద్భుత
కరచాపప్రౌఢి నీకె ౪ కలదు లతాంగీ. 13

తా. ముద్దరాలా ! గుఱిపెట్టరాని యువజనమనంబులను గుణములచేతనే (రూపయౌవనాదిగుణములచేతనే యనుట) గ్రుచ్చుచున్నావు కాని తక్కినవిలుకాండ్రవలె బాణములచేఁ గాదు. నీ యీ విలువిద్య మిక్కిలి వింతగా నుండుటచే నెట్టిదో తెలియరాకున్నది.

అవ. ఇఁక నీ మొదటివింశతి ముగియువఱకును కామినులయం దత్యంతానురాగము గలవా రా కామినులం గుఱించి చెప్పు ప్రశంసావచనములం జెప్పుచున్నాఁడు.

శ్లో॥ సతి ప్రదీపే సత్యగ్నౌ, సత్సు తారారవీన్దుషు।
వినా మే మృగశాబాక్ష్యా తమోభూత మిదం జగత్॥ 14

టీ. ప్రదీపే = (విషయములను బ్రకాశింపఁజేయునట్టి వెలుంగుగల) దీపము. సతి = ఉండఁగా-ఉండిన దనుట, అగ్నౌ = (అటువంటిదే యైన) అగ్ని, సతి=ఉండఁగాను, 'అర్కే' అనుపాఠమున త్రిలోకప్రకాశకుఁడైన సూర్యుం డుండఁగా నని యర్థము. తారా రవి ఇన్దుషు = (చీఁకటిని బోఁగొట్టునవిగాఁ బ్రసిద్ధములై యున్న), చుక్కలు సూర్యుఁడును చంద్రుఁడును' ('తారామణీన్దుషు' అను పాఠమున మణి యనఁగా కెంపులు మొదలైన మాణిక్యములు అని యర్థము.) సత్సు=ఉండఁగాను-వీరందఱు నుండినను గాని యనుట, మృగశాబ అక్ష్యా వినా = లేడిపిల్ల కన్నులవంటి కన్నులు గలదానిని (అనఁగాఁ బూర్వము నే ననుభవించిన యా ప్రియురాలిని) విడిచి-అట్టి ప్రియురాలు లేకుండుటవలన ననుట, ఇదం జగత్ = ఈజగము, మే= నాకు తమోభూతం = అంధకారమైనది-చీఁకటివలెఁ గనఁబడుచున్నదని శేషము. అదియె నాకన్నుఁగవకు వెలుతురువంటిది గాన నది లేనిచో జగమెల్ల నాఁకు జీఁకటిగానే కనుపట్టుచున్న దని భావము. చీఁకటిని నిరసించునవిగాఁ బేర్కొందిన ప్రదీపాదికారణములుండియు వానివలన చీఁకటిని నిరసించు కార్యము పుట్టనందున నలంకారము విశేషోక్తి. మఱియు ప్రదీపాదు లున్నను చీఁకటియయ్యె ననుటచే విరోధమును వ్యంజిత మగుచున్నది. దీనిచే నీయనురాగికిఁ గలమోహాంధత్వము అనెడివస్తువు గమ్య మగుచున్నది గాన అలంకారముచే వస్తుధ్వని యని తెలియునది.

ఆ. పెక్కుదివియ లున్న ౪ జక్కవచెలి యున్న
రిక్కరాయఁ డున్నఁ ౪ జుక్క లున్నఁ
జిన్న లేడిచూపు ౪ చేడియ నెడఁబాయ
నప్పు డంధకార ౪ మయ్యె జగము.

తా. విషయములను దనవెలుఁగుచేఁ బ్రకాశింపఁజేయుదీప ముండినను, అట్టిదే యగునగ్ని యుండినను, జీఁకటిని బోఁగొట్టునవిగా వన్నెకెక్కిన చుక్కలను సూర్యుఁ డును జందురుఁడు నుండినను, కొదమలేడివంటి బెళుకుఁగన్నుఁగవ గల నావగలాడి లేనిచో యీలోకం బంతయుఁ జీఁకటి గాఁబుకొన్నట్లే తోఁచుచున్నది.

శ్లో॥ ఉద్వృత్తః స్తనభార ఏష తరళే నేత్రే చలే భ్రూలతే
రాగాధిష్ఠిత మోష్ఠపల్లవ మిదం కుర్వన్తు నామ వ్యథామ్।
సౌభాగ్యాక్షరపఙ్క్తికేవ లిఖితా పుష్పాయుధేన స్వయం
మధ్యస్థాపి కరోతి తాప మధికం రోమావలిః కేన సా॥ 1

టీ. ఉద్వృత్తః=మిక్కిలి వట్టువులైన-ఉత్పథము గలదైన; అనఁగా శా[...] త్రోవను వర్తించునదైన అని యర్థాంతరము, ఏషః = ఈ-ఈయని చేతజూపిచెప్ప[...] స్తనభారః=చన్నులబరువును, బలుపులైనచన్నులనుట, తరలే=సలీలముగా చలి[...] చునట్టి-నీటుగా నిటు నటు తిరుగునట్టి యనుట, చపలములైన యని యర్థాంతరము[...] నేత్రే = కన్నుదోయి, చలే = కేచితము మొదలైన విలాసములచేఁ గదలునట్టి[...] నిలుకడలేనట్టి యని యర్థాంతరము, భ్రూలతే=తీగెలవంటికనుబొమలును, రాగ అ[...] ష్ఠితం = ఎఱుపు నెలకొన్నట్టిది; మత్సరము నెలకొన్నట్టిదని యర్థాంతరము. 'ర[...] శ్చ రక్తే మాత్సర్యే క్లేశాదౌ లోహితేషుచ' 'అని విశ్వము' ఇదం=ఈ, ఓష్ఠపల్లవంబు[...] మోవిచిగురును. చిగురాకుమోవి యనుట, అనునివి, వ్యథాం=మనస్సునకుఁ బీడ[...] కుర్వన్తునామ = కలిగించినఁ గలిగింపని - ఇచట ఉద్వృత్తాది విశేషణములందు [...] వలన నర్థాంతరములుగా ఉత్పథవృత్తి, చపలత్వము, నిలుకడలేమి, మాత్సర్య[...] స్తత మొదలైన దుష్టలక్షణములు ప్రతిపాదింపఁబడుటచే నట్టి దుష్టములైన స్తన[...] రాదులు వ్యథ కలిగించుట యొకయాశ్చర్యము కాదనుట - దుష్టులకు పరులను పీ[...] చుట స్వాభావికము గాన నవి పీడించిన పీడించుఁగాక యని భావము. అటు[...] పుష్పాయుధేన = (పువ్వు లాయుధముగాఁ గలయట్టి) మన్మథునిచేత, స్వయం తనంత-తనచేతితోనే యనుట, లిఖితా = వ్రాయబడినదైన, సౌ...పంక్తికే సౌభాగ్య=సౌభాగ్యమును దెలుపునట్టి, అక్షరపంక్తికా ఇవ=పుణ్యవర్ణముల వలె-అట్టివర్ణముల బంతియో యన్నట్లు ఉన్నట్టి యని యుత్ప్రేక్ష, సా=ఆ,రో[...] వలిః=ఆరు, మధ్యస్థా అపి=నడుమునందున్నదైనను; తటస్థమైనదిగా నున్నప్ప[...] అని యర్థాంతరము, కేన=ఎందుచేత, అధికం=మిక్కుటమైన. తాపం=తుం[...] కును. కరోతి = చేయుచున్నది తటస్థులైనవార లొకరికి సంతాపము చేయర[...] విశేషించి తటస్థమైన యీ యారేఖ మనస్సును తపింపఁజేయుచున్న దనుట - స్తనభారాదులకును రోమావళికిని శ్లేషచే నర్థాంతరములు కల్పించి యా యర్థ[...] స్తనాదుల నెల్లదుష్టులనుగాను రోమావళినిమాత్రము మధ్యవర్తియైనదిగాను అటు[...]

దుష్టములైన స్తనాదులకు మనస్సును బీడించుట తగునుగాని మధ్యవర్తియైన యారున కట్లు చేయఁదగదు. అయినను ఆరే యన్నిటికంటె నధికతాపము చేయుచున్నదని యాశయము నిబంధించినాఁడు.

[ఇచట పూర్వార్ధమున శ్లేషభంగిని ఉద్వృత్తాది పదార్థములు విశేషణగతిచేత, పీడించుట యనుపదార్థమునకు హేతువు అగుటచే పదార్థహేతుక కావ్యలింగ మలంకారము. ఉత్తరార్ధమున మధ్యస్థపదార్థము శ్లేషభంగిచేతనే 'కేనసాతాపమధికం కరోతి' అను ఆక్షేపముఅనెడి పదార్థమునకు హేతువగుటచే పదార్థహేతుక కావ్యలింగము మఱియొకటియుఁ జూపట్టుచున్నది, ఈరెండవది 'సౌభాగ్యాక్షరపంక్తికేవ' అనుఉత్ప్రేక్షచే నపేక్షిత మగుటచే రెంటికిని సంకరము. మొదటి కావ్యలింగమునకివి యపేక్షితములుగామిచే సజాతీయసంసృష్టి యలంకారము. దీనిచే స్తనభారాదులు లోకోత్తర లావణ్య సంపత్తి గలవనియు నత్యంతమోహనకరములైనవనియు సూచితమగుచున్నది. ఆరును సౌభాగ్యాక్షరపంక్తికగా నుత్ప్రేక్షించుటచే నది నల్లనియక్షరముల బంతివలె నిడుదగా సాఁగియుండుట సౌభాగ్య సూచకమగుటయు దానినే 'స్వయంలిఖితా' అనుటచే అత్యంతమదనోద్దీపక మగుటయు నూహ్యము.

చ. గరువపుఁజన్నులుం బెళుకుఁ గన్నులు నిల్కడలేని కన్బొమల్
మఱియును నెఱ్ఱబాఱుజిగిక్రొమ్మోవియుఁ దాపముఁ జేయుఁగాదగున్
స్మరలిఖితోరుభాగ్యలిపి జాల మనం దగి మధ్యవర్తియై
పరఁగినరోమరాజియును బాయక తాపముఁ జేయు నేరమే. 15

తా. చనుగుబ్బలు (మిక్కిలివట్రువులైనవి) త్రోవదప్పి నడచునవి. కన్నుఁగవ (నీటుగా నిటునటుచలించునది) చపలమైనది. కనుబొమ (విలాసపుఁ ద్రిప్పులు గలది) నిలుకడలేనిది. చిగురుంగెమ్మోవియో (ఎఱుపుగిఱిగొన్నది) మత్సరము మిక్కిలియుఁగలది, ఇట్టివియెల్ల దుష్టము లగుటచే మనస్సును బీడించినఁ బీడించుఁగాక. మన్మథుఁడు తన చేతులార వ్రాసినపుణ్యాక్షరముల బంతివలె నల్లనై నిడుదగాఁ జాఁగి సొంపు నింపుచున్న యారు తాను (నడుమునందున్నదైనను) మధ్యవర్తిగామన్నదైనను దుష్టులైన యాస్తనాదులకంటె నధికతాపము చేయుచున్నది. ఇది యెట్లో తెలియరాదు.

శ్లో॥ ముఖేన చన్ద్రకాన్తేన మహానీలైః శిరోరుహైః ।
కరాభ్యాం పద్మరాగాభ్యాం రేజే రత్నమయీవ సా॥ 16

టీ. చన్ద్రకాన్తేన=చంద్రునివలె మనోహరమైన, చంద్రకాంతి రూపమైన యని యర్థాంతరము, ముఖేన = ముఖముచేతను, మహానీలైః = మిక్కిలినల్లనైన; సింహళద్వీపమునఁబుట్టు నింద్రనీలములైన యని యర్థాంతరము, శిరోరుహైః = కురులచేతను,

('సింహలస్యాకరోద్భూతా మహానీలాస్తు తేస్మృతాః' అని యగస్త్యులు.) పద్మరాగాభ్యాం=తామరలవలె నెఱ్ఱనైన, పద్మరాగమణులు రూపమైన యని యర్థాంతరము, కరాభ్యాం=చేదోయిచేతను, సా=ఆసుందరి, రత్నమయీ ఇవ = రత్నరూప మైనదానివలె- రత్నములచేతనే చేయఁబడినదానివలె, రేజే=విలసిల్లెను. ఇచట చంద్రకాంతాది శబ్దములకుఁ గల యర్థాంతరములచేత చంద్రకాంతమణ్యాదుల నలవరించి యాసుందరి మణులచేతనే రచిత మైన దని యుత్ప్రేక్షించినాఁడు. ఇచట శ్లేషానుప్రాణితమైనయుత్ప్రేక్ష యలంకారము.

తే. మిగుల శశికాంత మైన నెమ్మొగముచేత
నెఱి మహానీలగుచు లైన కై నెఱులచేత
జలజరాగము లయిన హస్తములచేత
రత్నమయి యనఁ గామినీ రత్న మమరె. 16

తా. ఆముద్దుగుమ్మ నెమ్మొగము చంద్రకాంతము (చంద్రునివలె మనోహరమైన దనుట). దానికురులు మహానీలములు (మిక్కిలి నల్లనైనవనుట). దానికరములు పద్మరాగములు (తామరలవలె నెఱ్ఱనైనవనుట). కాఁబట్టి యది రత్నములచేతనే చేయఁబడినదో యన్నట్లు ప్రకాశించుచున్నది.

శ్లో॥ గురుణా స్తనభారేణ ముఖచన్ద్రేణ భాస్వతా ।
శనైశ్చరాభ్యాం పాదాభ్యాం రేజే గ్రహమయీవ సా॥ 17

టీ. గురుణా=గొప్పదియైన, బృహస్పతిరూపమైన అని యర్థాంతరము-('గురుస్తు గీష్పతౌ శ్రేష్ఠే గురౌ పితరి దుర్భరే' అని శబ్దార్ణవము) స్తనభారేణ=చన్నుల బరువుచేత- నిబ్బరంపుగుబ్బచన్నులచేత ననుట, భాస్వతా = ప్రకాశముగల: సూర్యుని చేతను ('భాస్వాన్ భాస్కరసూర్యయోః' అని విశ్వము.) ముఖచన్ద్రేణ = ముఖమనెడి చంద్రునిచేత-ఇచట 'భాస్వతా' అనుశబ్దముయొక్క మొదటియర్థము ముఖచంద్రునికి విశేషణము; రెండవయర్థము విశేషణముగాక తనంత వేఱై నవగ్రహములలో సూర్యుని నిర్దేశించుచున్నదని తెలియునది. శనైశ్చరాభ్యాం = మందగమనము గల, శనైశ్చరుఁడను గ్రహముచేతను, పాదాభ్యాం = అడుగులచేతను - ఇందును శనైశ్చరశబ్దము మొదటియర్థము పాదములకు విశేషణ మనియు, రెండవ యర్థము వేఱై శనిని నిర్దేశించుచున్న దనియుఁ దెలియునది, సా = ఆసుందరి, గ్రహమయీ ఇవ = గ్రహరూపమువలె - గ్రహము లనెడి సామగ్రిచేతనే రచింపఁబడినదో యన్నట్లు, అని యుత్ప్రేక్ష, రేజే=విలసిల్లెను - ఇందును శ్లేషమహిమచే గురువు మొదలైన గ్రహములను అలవఱిచి యా స్త్రీని గ్రహమయిగా నుత్ప్రేక్షించినాఁడు. కాన శ్లేషసంకీర్ణమైన యుత్ప్రేక్షయిచట నలంకారము. ఇట్లు రెండుశ్లోకములను

రత్నమయిగాను గ్రహమయిగాను నుత్ప్రేక్షించుటవలన లోకోత్తరములైన యాకార రూప లావణ్య సౌందర్య కాంతి విశేష భాగ్య సౌభాగ్యాదు లగు సకలకల్యాణగుణములచే మనోహరమై యుండుట సూచిత మగుచున్నది.

క. గురుపగు కుచభారంబును
సరసకళాభాస్వదాస్యకచంద్రుండు శనై
శ్చరము లగుచరణములుఁ గల
కరిగమన దనర్చె నొక గ్రహరూప మనన్. 17

తా. గుబ్బచనుంగవ గురువు (గొప్పది). మొంగంబు చంద్రుండును భాస్వంతుండును. (ప్రకాశముగలదియు), పాదములు శనైశ్చరములు మందగమనముగలవి), కాఁబట్టి యాసుందరి గ్రహములచేఁ నే చేయఁబడ్డదో యనునట్లున్నది.

శ్లో॥ తస్యాః స్తనౌ యది ఘనౌ జఘనం చ హారి
వక్త్రం చ చారు తవ చిత్త కి మాకులత్వమ్।
పుణ్యం కురుష్వ యది తేషు త వాస్తి వాఞ్ఛా
పుణ్యైర్వినా నహి భవన్తి సమీహితార్థాః॥ 18

టీ. తస్యాః=ఆతరుణియొక్క, స్తనౌ=చన్నుఁగవ, ఘనౌ = గొప్పలైనవి - క్రిక్కిరిసినవనుట, యద్యపి=అయినను, జఘనంచ = కటిపురోభాగమును, హారి=మనస్సును హరించునట్టిది, (యద్యపి=అయినను), వక్త్రంచ= మొంగమును, చారు = సొగసైనది (అయినను), హేచిత్త=ఓమనస్సా, తవ=నీకు, ఆకులత్వం = ఆకులపాటు - కలఁత, కిం=ఎందుకు-ఇట్లు స్తనములఘనత్వము మున్నగువానింబట్టి యాకులపడుట వలన నాయాకులపాటు మాత్రమే కలుగును గాని మఱేమియుఁ గలుగదు గాన నది వలదని భావము, అయితే చేయవలసినదేమియున్నచో, తేషు = వానియందు - ఆ స్త నాదులయందు దనుట, తవ = నీకు, వాఞ్ఛాయది=కోరిక గలదేని, పుణ్యం =సత్కార్మమును, కురుష్వ=ఆచరింపుము. ఏలననఁగా, పుణ్యైః వినా=పుణ్యములులేక, సమీహిత అర్థాః=కోరినయర్థములు, నభవన్తి హి=కలుగవుకదా. జ్యోతిష్టోమాది సత్కార్మము లాచరించుటవలన రంభాసంభోగము కలుగునట్లు ఏదేని నొక పుణ్యవిశేషము చేత నీకును ఆతరుణితోడి సంభోగము కలుగఁగలదు గాన పుణ్య మాచరింపు మని భావము. అలం - అర్థాంతరన్యాసము.

చ. సుదతిపయోధరంబు లతికసుందరముల్ జఘనంబు రమ్య మా
వదనము హృద్య మంచుఁ జలకవర్తన మేటికి నీకుఁ జిత్తమా
కదలక వానిపైఁ దలఁపు కగల్గినఁ బున్నెము లాచరింపు మిం
పొదవ లభించునే సుకృతికయోగము లేక సమీహితార్థముల్. 18

తా. ఆ అలనజిగిబిగిగుబ్బపాలిండ్లం జూచియు, మరులుగొలుపు దానికటిం జూచియు, ముద్దుగులుకుదానిమొగంబుం జూచియు, ఓమనసా ! నీవూరక యాతురపడుటవలనం బస యేమి? వానియందు నీకు సంభోగవాంఛకలదేని పుణ్యకర్మము లాచరింపుము. పుణ్యములు సేయనిచో వాంఛితార్థములు కలుగనేరవుగదా!

అవ. ఇంక విలాసవర్ణనము నిగమించుచున్నాఁడు.

శ్లో॥ ఇమే తారుణ్యశ్రీనవపరిమళాః ప్రౌఢసురత
ప్రతాపప్రారమ్భాః స్మరవిజయదానప్రతిభువః।
చిరం చేతశ్చోరా అభినవవికారైకగురవో
విలాసవ్యాపారాః కిమపి విజయన్తే మృగదృశామ్॥ 19

టీ. తారుణ్య...మళాః-తారుణ్యశ్రీ = యౌవనపుసంపదయొక్క, నవ=క్రొత్తలైన. పరిమళాః=వాసనలైనవి వాసనలవంటివి యనుట వాసన లెట్లు తాము కలిగియున్నవస్తువులను బయలుపఱుచునో యట్లే యనియు జవ్వనంపుసొంపును వెలిపుచ్చునవి యనుట-లేక, తారుణ్యశ్రీయొక్క, నవ=అపూర్వమైన, పరిమళాః=సౌభాగ్యవిశేషము గలవి యనియు నర్థము -యౌవనముయొక్క యపూర్వసౌభాగ్య విశేషమును సూచించునవి యని భావము, ప్రౌఢ...ప్రారమ్భాః - ప్రౌఢసురత = మిక్కుటమైనరతికేళియందలి, ప్రతాప = సామర్థ్యముయొక్క, ప్రారమ్భాః = ఉపక్రమములైనవియు మరుకేళి సురవడిగాఁ జేయు నేర్పు క్రొత్తక్రొత్తగా నలవడుచున్నదనుటకు సూచకములైనవని భావము. స్మర...భువః=స్మర-జగత్తులనెల్ల జయింపఁజాలు) మన్మథునికి, విజయ=గెలుపును, దానే=ఇచ్చుటయందు, ప్రతిభువః=అగ్నకములు-పూఁటకాఁపులైనవియు ననుట-ఒకరు చేయుపనిని తాను జేసియిచ్చునట్లు పూనుకొనువాఁడు పూఁటకాఁపు. మన్మథుఁడు సేయవలయు త్రిలోకజయమును దాము చేసియిచ్చుటచే నివి పూఁటకాఁపు లనఁబడెను. అప్పులకాఁపు లీయవలసినధనము తీసి యిప్పించినవారలకు నిచ్చుపూఁటకాఁపులవలె మన్మథునికిఁ గలుగవలసిన దిగ్విజయమును దామే కలిగించి యిచ్చునని యాశయము, చిరం=చిరకాలమునుండి, చేతఃచోరాః=మనస్సును దొంగిలునట్టివియు మనస్సును చిరకాలము హరించియుండునట్టివియు ననుట, అభినవ...గురవః-అభినవ, వికార = క్రొత్తలైన యౌవనవికారముల చేత-ఆకస్మికముగా బెదరుట, కంపించుట, ప్రియునిగుణచేష్టాదు లనుకరించుట మొదలైన యొలపరువంపువికారములచేత ననుట, ఏకగురవః మిక్కిలి గొప్పలైనవి-అట్టివికారము లెంతయు నిండారియుండు నని యనుట-లేక, ఏకగురవః=ముఖ్యశిక్షకులైనవియు-అనఁగా పైపయిఁ గ్రొత్తక్రొత్త లగు శృంగారవికారములను ముఖ్యముగాఁ గఱపునట్టివియు నని యర్థాంతరము, అగు, మృగదృశాం=(లేడికన్నులవంటికన్నులుగల) జవరాండ్రయొక్క ఇమే=ఈ-ఈ మున్నువర్ణింపఁబడినట్టి యనుట, విలాస

వ్యాపారాః=శృంగారచేష్టావిశేషములు, కిమపి=అనిర్వాచ్యముగా - ఇంతింతనరాని యట్లు, విజయన్తే=సర్వోత్కృష్టములై వర్తించుచున్నవి.

చ. కనఁదగు నిండుజవ్వనపుఁ గల్మికిఁ దావులు ప్రౌఢసంగమం
బునకు సుపక్రమక్రియలు పుష్పధనుర్జయదానదక్షవా
క్మనసిజచిత్రహారులు వికారనిదానము లైన కామినీ
జనలవిలాసకృత్యములు సంతతరమ్యతరంబు లెన్నఁగన్. 19

తా. లేడికన్నులవంటికన్నులు గలకులుకులాండ్రశృంగారంపు కలికిచెయ్వులు, వారి యెలపరువంపుసొంపును తొలుదొలుత వెలువరించునవియును, మరుకేళి సరవడిగాఁ జేయు ప్రౌఢతనము వారి కల్లల్ల నలవడుచుండుటకు సూచకములును, పూవిలుకానికి యుల్లోకంబుల గెలుపు నొడఁగూర్చి యిచ్చుటకుఁ బూఁటకాఁపులునై, మనంబు తద్దయుఁ గాలము చూలిగొని, పయింబయి నవయౌవనంపువికారములు మిక్కిలియు నిండార, గండరించి యెల్లయెడల నింతింతనరాని యొలుపు మీఱి వలలుచున్నవి.

శ్లో॥ *ప్రణయమధురాః ప్రేమోద్గారా రసాశ్రయతాం గతాః
ఫణితిమధురా ముగ్ధప్రాయాః ప్రకాశితసంమదాః।
ప్రకృతిసుభగా విస్రమ్భార్ద్రాః స్మరోదయదాయినో
రహసి కిమపి స్వైరాలాపా హరన్తి మృగీదృశామ్॥ 20

టీ. ప్రణయమధురాః-ప్రణయః = స్నేహముచేత, మధురాః=తాపమును హరింపునవియును, ('శీతలీక్రియతే తాపో యేన తన్మధురం స్మృతమ్' అనుటచే తాపము ల్లార్చునవి మధుర మనఁబడును.) ప్రేమ ఉద్గారాః = అనురాగము గ్రక్కునవియును, సా...గతాః రస = శృంగారరసమునకు, ఆశ్రయతాం = ఆస్పద మైయుండుటను, తాః = పొందినవియును-శృంగారరస మొలకఁ గులుకు చూపునట్టివియు ననుట, ణితి మధురాః-ఫణితి = ఫక్కిచేత-మాటల కూర్పుపొందికచేత-సందర్భవిశేషముచే నుట, మధురాః=మాధుర్యగుణముతోఁ గూడినవియు-అమృతప్రాయము లైన వనుట, గ్ధప్రాయాః=సౌకుమార్యముతో నెలసినవియు-చెవుల కింపైన వనుట, ప్రకాశిత ంమదాః=వెలిపఱుపఁబడిన సంభోగంపు తమి గలవియు-సంభోగంబునందలి తమిని లిపుచ్చున వనుట, ప్రకృతి సుభగాః=స్వభావముచేతనే యింపారునవియు, విస్రమ్భ ార్ద్రాః=విశ్వాసముచేఁ దడిసినవియు-నమ్మికతోఁ గూడుటచే సరసములుగా నుండు

* ప్రణయ మనఁగా 'విస్రమ్భ పరమాం కాష్ఠా మారూఢో యౌవనాదిభిః। సాన్తరఙ్గం ద్రవతి సస్నేహ ఇతి కథ్యతే' యౌవనాదులచే మిక్కిలియు నెక్కుగా వర్ధిలినదై యంతరంగమును గరఁగింపఁజాలునట్టి విస్రంభము (విశ్వాసము) నేహ మనఁబడును' అది స్నేహమే యగును.

నవియును ననుట, కావుననే, స్మరో...దాయినః-స్మర ఉదయ=మన్మథుని పుట్టుటను-మారవికారము ననుట, దాయినః = ఇచ్చునట్టివియు-జితేంద్రియులైనను మరులు కొలుపునట్టివియు ననుట. అగు, మృగీదృశాం=స్త్రీలయొక్క, రహసి=రహస్యమునందు స్వైర ఆలాపాః = చదువుతోడి మాటలు - మంతనమునఁ జనవు మెఱసియిచ్చు మెయి నాడుమాట లనుట-సర్వోత్కృష్ట అని భావము. కిమపి=అనిర్వాచ్యముగా, ఇట్టట్టు అని చెప్పరానట్లు, హరన్తి = మనస్సును హరించునవి-మనోహరము లైనవి.

[ఇచట రెండు శ్లోకములందును శృంగారము చదువుచుండఁగానే ఆస్వాదింపఁబడుచుండుటచే లోపలను వెలుపలను స్ఫురించునదగుం గావున నిందు ద్రాక్షాపాక మని తెలియం దగును.]

మ. ప్రణయశ్రీమధురంబు లుజ్జ్వలరసప్రాచుర్యముల్ ప్రేమ భూ
షణముల్ దర్శితహర్షముల్ రుచిరవిశ్వాసార్ద్రిముల్ ముగ్ధముల్
ఫణితిశ్రావ్యము లంగజప్రభవముల్ ప్రాణేశ్వరీనర్మభూ
షణముల్ నామదిఁగొల్లలాడెడి రహస్యక్రీడలం దెప్పుడున్. 20

తా. బెళుకుఁగన్నులపూవుఁబోండ్లు మంతనమునఁ జనవు మెఱసి యిచ్చు మెయి నాడునునుఁబలుకులు, సౌఖ్యంబుచే తియ్యంబులై, తలపుసొంపుచే నింపుగులుకుచు శృంగారరసంబు నొలుకుచు, కూర్చుపొందికచే నమృతముచిందుచు, మెత్తందనమునఁ దళుకొత్తుచు, మరుకేళికమిఁ గొమరుఁజూపుచు, తమంతటఁ జెలువంబు నమ్మికచే మతిమఱియిమ్ములై, మరులు మొలపించుచు, నింతింతని చెప్ప నలవికా మనోహరము లగును.

ఇది శృంగారశతకమునందు స్త్రీ ప్రశంస మున్నది ప్రథమవింశతి.

శృంగారశతకము - సంభోగవర్ణనము

అవ. * సంభోగము విప్రలంభము అను శృంగారవిధము లో సంభోగశృంగారమును సవిస్తరముగా మీఁద వర్ణించువాఁ మొదట నొకశ్లోకముచే విప్రలంభశృంగారమును జెప్పుచున్నాఁడు.

---

* శృంగారము-సంభోగము విప్రలంభము అని ద్వివిధము. ఒండొరులఁ గూడియున్న స్త్రీపురుషులకుఁ గలుగునది సంభోగము ఒండొరుల నెడఁబాసియున్న పురుషులకుఁ గలుగునది విప్రలంభము. కావున 'సంయుక్తయోస్తు సంభోగో విప్రలంభో వియుక్తయోః' అనఁబడినది. అందు సంభోగము ఒండొరులఁజూచుట, మా

శ్లో॥ విశ్రమ్య విశ్రమ్య వనే ద్రుమాణాం
ఛాయాసు తన్వీ విచచార కాచిత్।
స్తనోత్తరీయేణ కరోద్ధృతేన
నివారయన్తీ శశినో మయూఖాన్॥ 21

టీ. కాచిత్=ఒకానొక, తన్వీ=(కృశించినయంగములుగల) స్త్రీ, వనే=వనమునందు, కరఉద్ధృతేన = చేతిలోఁ బైకెత్తబడిన, స్తన ఉత్తరీయేణ = గుబ్బలమీఁది వలువచేత - పయ్యెదచేతననుట, శశినః=చంద్రునియొక్క, మయూఖాన్=కిరణములను - అనఁగా వెన్నెలలనుట, నివారయన్తీ=అడ్డగించుచున్నదై- పైఁటచెఱంగుఁ బైకి నెత్తి అడ్డముగాఁ బట్టుకొని వెన్నెల తనకుసోఁకకుండునట్లు వారించుకొనుచున్నదై యనుట, ద్రుమాణాం = చెట్లయొక్క, ఛాయాసు = నీడలయందు - వెన్నెలలులేని చెట్లక్రిందిప్రదేశములం దనుట, విశ్రమ్యవిశ్రమ్య=విశ్రమించి విశ్రమించి-సారెసారెకు నలపుదీర్చుకొనుచుననుట, విచచార = సంచరించెను - వనములయందు విహరించుట విరహిజనుల కొకవినోదోపాయ మగుటచే నందు సంచరించెననుట - వీవనచే వేసవి తాపమును వారించునట్లు పయఁట చెఱంగుచే వెన్నెలతాపమును వారించుకొనుచున్న దనుట, వెన్నెల విరహిణులకు సంతాపకర మగుటచే దాని నివారించుకొనుట చెప్పఁ బడినది. *దశావస్థలు చెప్పుపక్షము ననుసరించినయెడల నిందు ఆఱవదియైన మన్మథావస్థయు నాలుగవది యగు జాగరావస్థయుఁ జెప్పఁబడినవి. పైఁటచెఱంగుతోఁ

టుట, కౌఁగిలించుకొనుట, ముద్దిడుట మొదలైన వ్యాపారము లనంతముగాఁ గలిగి యుండుటచే నది వేర్వేఱుగ విభాగించుటకు శక్యముగాక యంతయు నొక్కవిధము గానే గ్రహింపఁబడెడిని. విప్రలంభము - అభిలాష, ఈర్ష్య, విరహము, ప్రవాసము అనెడి నాలుగు హేతువులచే నాలుగువిధములుగా గ్రహింపఁబడుచున్నది. అభిలాష యనఁగా సంభోగమునకు మునుపు గలుగునను రాగము. ఈర్ష్యయనఁగా నాయకుఁడు ఱొక స్త్రీయందు ఆసక్తుఁడై యుండుటచేఁ గలుగు చిత్తవికారము. విరహమనఁగా న్న కలిసిన నాయికానాయకులకు మఱల నొక కారణముచే కూడిక కలుగనీయని యెడఁబాటు. ప్రవాస మనఁగా దేశాంతరమునం దుండుట. ఈనాలుగింటిచె విప్రలంభము నాలుగువిధము లగును.

* ఈ శృంగారమునకు అంకురితత్వ (మొలకెత్తుట), పల్లవితత్వ (చిగుర్చుట), కుసుమితత్వ (పూచుట), ఫలితత్వము (పండుట) అను గలిగించు నవస్థలు కొందఱు ్రెండనియు మఱికొందఱు పదియనియుఁ జెప్పుదురు. 'చక్షుః ప్రీతి ర్మనస్సంగ ంకల్పోఽథ ప్రలాపితా। జాగరః కార్శ్యమరతి ర్లజ్జాత్యాగోఽథసంజ్వరః। ఉన్మా మూర్ఛనంచైవ మరణం చరమం విదుః॥' కంటికిఁ బ్రీతిగలుగుట, మనస్సు తగుల ట, తలంచుచుండుట, ప్రలాపించుట, నిదురతప్పుట, మేను చిక్కుట, అరతి, గ్గువిడుచుట, కాఁకపుట్టుట, మతిభ్రమయుట, సొమ్మసిల్లుట, మరణము అని కా

చంద్రకిరణములు నివారింపరా దనువివేకము లేమిచే చిత్తవిభ్రమము తెలియుచున్నది. గాన కామశాస్త్రప్రోక్తద్వాదశావస్థలయందు పదియవదియైన ఉన్మాదావస్థ సూచితముగుచున్నది. తన్వీ అనుటచే కార్శ్యావస్థయుఁ జెప్పఁబడినది. * ఇందు నాయిక విరహోత్కంఠిత.

చ. విరహకృశాంగియైన ఘనకవేణి యొకర్తు వనంబులోపలం
దరువులనీడలందు సుచిరంబుగ మాటికి విశ్రమించి బం
ధురగతి సంచరించెఁ జనుదోయిని బయ్యెదకొంగుఁ గేలఁ దా
వెరవుగఁ బూని యగ్గలపు వెన్నెలకాఁక దొలంగఁజేయుచున్. 21

మశాస్త్రప్రోక్తము లైన ద్వాదశావస్థలు. 'దృఙ్మనస్సంగసంకల్పా జాగరః కృశతారతిః । హ్రీత్యాగోన్మాదమూర్ఛాన్తా ఇత్యనఙ్గదశా దశ' అని, ప్రలాపము అరతి అను రెండవస్థలను విడిచి తక్కిన దశావస్థలు చెప్పఁబడినవి.

* శృంగారరసాలంబనభూతు లగు నాయకులు-అనుకూలుఁడు, దక్షిణుఁడు, ధృష్టుఁడు, శఠుఁడు అని నాలుగువిధముల నుందురు. ఒక్కతరుణియందే మిక్కి యనురక్తుఁ డైనవాఁడు అనుకూలుఁడు. అనేక నాయికలందు భేదములేక సమానమైన యనురక్తిగలిగి యుండువాఁడు దక్షిణుఁడు. తాను జేసిన నేరము నాయికకుఁ దెలుపుచు భయములేకుండువాఁడు ధృష్టుఁడు. నాయికకు మాత్రము దెలియనిగూఢ విప్రియమును జేసినవాఁడు శఠుఁడు. ఇదియే 'ఏకాయత్తోఽనుకూలః స్యాత్తుల్యోఽనేకత్ర దక్షిణ వ్యక్తశ్చ గతభీ ర్ధృష్టో గూఢవిప్రియకృచ్ఛఠః' అని చెప్పఁబడినది. నాయికలు-స్వాధీనపతిక, వాసకసజ్జిక, విరహోత్కంఠిత, విప్రలబ్ధ, ఖండిత, కలహాంతరిత, ప్రోషిత భర్తృక, అభిసారిక అని యెనిమిది విధములు. ప్రియునిచే నెప్పుడు సుపలాలింపఁబడు నది స్వాధీనపతిక. ప్రియుఁడు వచ్చువేళయందు కేళీగృహమును దన్నును మాటిమాటి నలంకరించునది వాసకసజ్జిక. ప్రియుఁడురాక తడవుసేసినేని మనసున నార పడునది విరహోత్కంఠిత. పురుషుఁడొకసంకేతపుఁచోటు చెప్పి రాక వంచనసేయఁగా మిగుల మదనార్తిం గుందునది విప్రలబ్ధ. ప్రియుఁడు మఱొకతరుణికడకు రా పోయియుండి దానితోడి సంభోగపుచిహ్నములతో వేకువ తనకడకు రాఁగా కోపించు నది ఖండిత. కోపముచే మున్దు ప్రియుని పరుషములాడి పశ్చాత్తాపపడునది క హాంతరిత. ప్రియుఁడు దేశాంతరమునం దుండుటచే దుఃఖించునది ప్రోషితభర్తృ మదనార్తిచే తాను గోరిన చెలువునికడకుఁ దానై వేషాదులుదాల్చి పోవునది అభి రిక. నాయికలకు పద్మిని, చిత్తిని, హస్తిని మొదలైనజాతులు కామశాస్త్ర ప్రో ములు, సంక్షేపమున నాయికలు, ముగ్ధ, మధ్య, ప్రౌఢ యని ముత్తెరంగులు మున వివరింపఁబడియె.

తా. ఒకవనములో నొకకానొకలతీఁగఁబోఁడి విరహతాపముచేఁగృశించినమేనితో వేడుకగా నుబుసుపోకకై విహరింపవచ్చి యందు నిచ్చలు గాయు పండువెన్నెల వేఁడిమికిఁ దాళంజాలక పైటచెఱంగు నెత్తి యది తనకు సోఁకకుండునట్లు అడ్డముగా బట్టుకొనుచు వెన్నెలలులేని చెట్లయడుగునీడలయందుమాటికిమాటికినలపుదీర్చుకొనుచు నందుఁ దిరుగుచుండెను.

అవ. ఇఁక సంభోగశృంగారము అది *బాహ్యము ఆభ్యంతరము అని రెండువిధములు. అందు ఆలింగనాదిరూపమైన మొదటి విధమును సపరికరముగా రెండు శ్లోకములచేఁ జెప్పుచున్నాఁడు.

శ్లో॥ అదర్శనే దర్శనమాత్రకామా
దృష్ట్వా పరిష్వఙ్గసుఖైకలోలాః
ఆలిఙ్గితాయాం పునరాయతాక్ష్యా
మాశాస్మహే విగ్రహయో రభేదమ్॥ 22

టీ.(పురుషులు అను కర్త యిచట అధ్యాహార్యము.)అదర్శనే=దర్శనములేనపుడు-కాంతను చూచుట కలుగనపు డనుట, దర్శ... కామా, దర్శనమాత్ర - చూచుట యందుమాత్రము, కామాః=కోరిక గలవారు-ఒకచెలువ కంటికిఁ గనఁబడకుండఁగా దానిం జూచునంతమాత్రమేని కలిగినఁ జాలునని కోరుచుండువా రనుట, అగుదుము అని భావము, పిదప, దృష్ట్వా=చూచి-దైవికముగా దానిని చూడఁగలిగెనా యనుట,పరి... లోలా-పరిష్వఙ్గ=కౌఁగిలించుటయొక్క-కౌఁగిలించుటచేఁ గలుగునట్టి, సుఖ = సుఖము నందు-('రస') అనుపాఠమున కౌఁగిలింతయుండలి (ప్రేమయం దని యర్థము),ఏక=ముఖ్యముగా-మిక్కిలియనుట, లోలాః=లమకముగలవారము, అగుదుము, పునః = అయితే, ఆయత+అక్ష్యాం=(నిడువాలుకన్నులు గలయా) చెలువ, ఆలిఙ్గితాయాం (సత్యాం) = కౌఁగిలింపఁబడినది అగుచుండఁగా, మేము, విగ్రహయోః=దేహములయొక్క - దానియొక్కయు మాయొక్కయు దేహములు రెంటియొక్క,అభేదం=వేఱుపాటులేకుండుటను, వేఱువేఱుకాక ఒక్కటియేయై యుండుటను, ఆశాస్మహే=కోరుచున్నారము-దైవికముగా ఆలింగనము సైతము కలిగెనేని అవి మరల కలుగకపోవునేమోయనుభీతిచే మాపురదేహములు రెండును ఎప్పుడు నొక్కటియెయై యుండునాయని యువ్విళ్లూరుదు మనుట.

['ప్రియయాస్త్రియా సంపరిష్వక్తో నబాహ్యం కిఞ్చనవేదనాన్తరమేవాయం

* వాత్స్యాయనుఁడు వీనికే మతియొకరీతిని రెండుభేదములు'బాహ్యమాభ్యన్తరం సురతం ద్వివిధం స్మృతమ్। తత్రాద్యం చుమ్బనాశ్లేష నఖద న్తక్షతాదికమ్। ద్వితీయం సురతం సాక్షా న్నానాకరణకల్పితమ్' అని చెప్పియున్నాఁడు.

పురుషః ప్రియురాలగు చెలువచేఁ గౌఁగిలింపఁబడిన యాపురుషుఁడు వెలుపలివస్తువు దేనినిగాని లోపలివస్తువునుగాని యెఱుఁగడు' ఇత్యాదిశ్రుతులవలన, ప్రియతముల బిగికౌఁగిలింతలవలన మఱి వేఱెద్దియుఁ దెలియకుండునట్లు చొక్కించు బ్రహ్మానంద ముతో సాటియైన మహాసుఖవిశేషము కలుగుటచే నట్టి గాఢాలింగనము గోరుట యుక్తమే యని భావము. ఇదియే రతిరహస్యమున 'తత్సౌఖ్యం పరతత్త్వవేదన మహా నన్దోపమం మూఢధీః। కోవా నిన్దతి సూక్ష్మమన్మథకలా వైచిత్ర్యమూఢో జనః' పరి తత్త్వమును దెలియుటచేఁ గలుగుమహానందముతో సాటియైనయాసౌఖ్యమునుసూక్ష్మము అగు మన్మథవిద్యయందలి విన్నాణములను దెలియని మూఢమతి యెవఁడు నిందించునో, అని చెప్పఁబడియున్నది. ఇందే యింకొకచోట 'ప్రౌఢాలిఙ్గనచుమ్బ నామితసుఖం ప్రచ్ఛన్నవేద్యాన్తరమ్' అని కాన నగు]

ఉ. బాలిక నన్నుఁ గన్గొనని ¶ పట్టున దర్శనమాత్ర మబ్బినం
జాలు నటంచు గోరి మఱి ¶ చక్కఁగఁ గన్నుల నన్నుఁజూడి ప్రో
యాలు కవుంగిలింపవలె ¶ నంచుఁ దలంచెఁ దమిం గవుంగిటన్
మేలుగఁ జేర్చుకొన్న నిరు ¶ మేనులు నొక్కటి సేయఁగోరితిన్. 22

తా. ఒకవగలాడిని జూడకుండునంతవఱకు దానిం జూడనైనఁగలుగునా యని కోరుచుందుము. దైవికముగా దానిని జూడనోచితమా దానిని బిగియారఁ గవుంగిలించి చొక్కఁగలుగునాయని యువ్విళ్ళూరుచుందుము. అదృష్టవశమున నా వాలుగంటిని బిగియఁ గవుఁగిలించుకొనుటయుఁ గలిగెనా యిఁక నిట్టిమహాసుఖము మరలం గలుగునో కలుగదో యను విరహాభీతిచే మాయిద్దఱదేహములను వేలువేలుగాక యొక్కటియేయై యెప్పుడు నుండునా యని కోరుదుము. వగలాండ్రతోడి సుఖమువిుతిలేనిదిగాన యెంత యనుభవించినను దృప్తి కలఁగదు.

అవ. ఇట్లు పరమానందసంధాయక మగుటచే స్త్రీలయాలింగ నము అపవర్గమే యగునని చెప్పి యిప్పు డదియే స్వర్గమనుచున్నాఁడు.

శ్లో॥ మాలతీ శిరసి జృమ్భణోన్ముఖీ, చన్దనం వపుషి కుఙ్కుమావిలమ్॥
వక్షసి ప్రియతమా మనోహరా, స్వర్గ ఏవ పరిశిష్ట ఆగతః॥ 23

టీ. శిరసి=తలయందు, జృమ్భణ+ఉన్ముఖీ - వికసించుటయందు ఆసక్తిగల - వికసింప నారంభించినట్టి యనుట, మాలతీ=(జాజి-పూదండయు ననుట, 'జృమ్భణం ముఖే' అనుశాస్త్రముల యౌవనంపుమదముచే మోమునఁగలుగు ఆవులింత యని గాని సంభోగంపుఁదమిని జూపు రాగవిలాసస్ఫూర్తి యనిగాని యర్థము. ఇది మిక్కిలి విర సము), వపుషి=దేహమునందు, కుంకుమ+ఆవిలం = కుంకుమపూవుతో మెదిచిన,

చన్దనం=గంధమును-దానిపూఁతయు, వక్షసి=ఱొమ్మున. మనోహరా=చక్కనిదైన, ('మదాలసా' అనుపాఠమున యౌవనంపు మదముచే మందవ్యాపారములు గల - అనఁగా జవ్వనపుపెంపుచే మత్తిలి లీనమై నల్లన నల్లన మెలఁగునట్టియనియర్థము), 'ప్రియతమా=చెలువయు - అక్కున బిగియఁ గౌఁగిలింపబడియున్న చెలువంపుతరుణియు ననుట, ఏషః=అనెడి యిది - మాలతి మొదలైన యీ మూఁటియొక్క సముదాయ మనుట, పరిశిష్టః=పుణ్యావశిష్టమై-పుణ్యముచే అనుభవింపఁగా మిగిలినదై, ఆగతః= ఈభూలోకమునకు వచ్చినట్టి, స్వర్గః=స్వర్గము, పుణ్యవిశేషముచేఁ జాలవఱకు స్వర్గమును అనుభవింపఁగా అందుఁ గొంత మిగిలి యీభూలోకమునం దనుభవింపఁబడుటకు వచ్చిన (స్వర్గ) భాగమే యీ మాలత్యాదు లని యాశయము. ['పరిశిష్ట ఆగమః'] అనుపాఠమున యీ మాలత్యాదులు మూఁడే స్వర్గ మగును. ఇవితప్ప వేఱైనదానిని స్వర్గముగాఁ జెప్పు ఆగమ (శాస్త్ర) ము అముఖ్యమైనది - అనఁగా స్వర్గమునకు ముఖ్యార్థమైన యీ మాలత్యాదులను జెప్పక మఱి యేయర్థమునో చెప్పిన దని యర్థము. ఈపాఠము అంతగా సరసముకాదు.) తలను జాజిదండ దాల్చుట మున్నగునవి స్వర్గసమానసుఖప్రదము లని యాశయము.

చ. తలపయి మాలతీకుసుమదామము నెమ్మెయిఁ గుంకుమంబుతోఁ
గలసినకమ్మతావి విరిగంధవుఁబూఁత వెడందఱొమ్మునం
దలికులనీలకుంతలమదాలసనీలసరోరుహాక్షియుం
గలుగుట నింద్రభోగ మనఁగాఁ దగదే మఱి వేఱెయున్నదే. 23

తా. సిగయం దప్పుడు వికసించుచున్న జాజిపూదండయు. మేనియందు కుంకుమపూవైచి మెఱిచినచందనంపుఁబూఁతయు, వక్కున బిగికౌఁగిలియందు నెలకొన్న జక్కవగుబ్బలాఁడియు ననెడి యీమూఁడును, మిగతపడి రాఁగా నిం దనుభవింపఁబడు స్వర్గమే కాని వేఱుకాదు.

అవ. ఇఁక ఆభ్యంతరసంభోగమును వర్ణింప నుపక్రమించుచున్నాఁడు.

శ్లో॥ ప్రాఙ్మామేతి మనా గనాగతరసం జాతాభిలాషం తతః
సవ్రీడం తదను శ్లథీకృతతను ప్రత్యస్తధైర్యం పునః ॥
ప్రేమార్ద్రం స్పృహణీయనిర్భరరహః క్రీడాప్రగల్భం తతో
నిశ్శఙ్కాఙ్గవికర్షణాధికసుఖం రమ్యం కులస్త్రీరతమ్॥ 24

టీ. ప్రాక్=మొదట, మనాక్=కొంచెముగా, మామా ఇతి=వద్దువద్దు అని-అడ్డగింపుఁబలుకులచేత ననుట, అనాగతరసం = రానట్టి (అనఁగా పుట్టని) అను

రాగవిశేషము గలదియు-బేలతనముచే నింకను అనురాగము పుట్టనందున కలుగువలదను నడ్డగింపుఁబలుకులతోఁ గూడియుండున దనుట, ('అమానితగుణమ్' అనుపాఠమున కొంచెము సన్నంబడనిగుణములుగలదియు గుణములులెస్సగా నెఱుంగఁబడనిదియనుట ఈపాఠము సరసము కాదు.) తతః=పిమ్మట - అడ్డగింపుమాటలకుఁ బిదప ననుట, జాత+అభిలాషం=అంకురించిన కోరిక గలదియు - మొదట నడ్డగింపుఁబలుకు లాడి తీఱినవెనుక రతియందు కొంతకోరిక మొలకెత్తు ననుట, తదను=దానివెంట-ఆకోరిక గలిగినపిమ్మట, సవ్రీడం (యథా తథా) = సిగ్గుతోఁ గూడునట్లుగా' శ్లథీకృతతను= ప్రిదులఁజేయఁబడిన మేనుగలదియు-అవయవములు మూడుఁచుకొనియుండి రతియందుఁ గోరిక యుదయింపఁగా మేనిని రతి కనుగుణముగాఁ బ్రిదులఁజేయు ననియు న[...] సేయునప్పుడు లజ్జ తలసూపు ననియు భావము. ('సవ్రీడం తదను శ్లథోద్యమ మథ[...] అనుపాఠమున, తదను=పిమ్మట - కోరిక యుదయించిన పిదప, సవ్రీడం=సిగ్గుతోఁ గూడినదియు - చెలువకుఁ గోరిక యుదయింపఁగా బురుషుఁడా కీలెఱింగి పోకముడి వదల్చుట మొదలైనవ్యాపారములు సేయునపుడు దానికి నునుసిగ్గు మీఱు ననుట. అథ=సిగ్గుగలిగినపిమ్మట, శ్లథ+ఉద్యమం = ప్రిదిలినపూనిక గలదియు - పురుషుని నడ్డగించుపూనిక బిగి వీడినది యనుట - సిగ్గు గలిగియుండఁగా నడ్డగించుపూనిక బి[...] రొచ్చునే కాని తగ్గునా యన్నచో సిగ్గుకంటెఁ గోరిక యెక్కుడుగా నుదయిం[...] యుండుటచే నాసిగ్గు విఘ్నకారి గాదయ్యె నని తెలియునది - ఈపాఠ మంతగా[...] సరసముగాదు.) పునః = పిదప, ప్రత్యస్తధైర్యం= నశించినధైర్యము గలదియు-అ[...] గించుదిట్టతనము మానినది యనుట, 'ప్రత్యస్తధైర్యమ్' అనుటకును ఇదియే యర్థము[...] ప్రేమ+ఆర్ద్రిమ్=ప్రణయరసముచేఁ దడిసినదియు - నెయ్యముచే సరస మైనది[...] ననుట; స్పృహా...గల్భం - స్పృహణీయ = ఒండొరులు కోరఁదగినదియు, నిర్భర= మిక్కుట మైనదియు అగు రహః క్రీడా = ఏకాంతకేళికలయందు - ఏకాంతమ[...] సిగ్గువిడిచి కోరికలు ప్రబ్బ నిబ్బరముగా సలుపు విహారాదివ్యాపారములయ[...] దనుట - ప్రగల్భం=ప్రౌఢమైనదియు-ఆఱితేఱినదియు ననుట, తతః=దానికి బిద[...] నిశ్శఙ్క...సుఖం — నిశ్శఙ్క=జంకులేని, అఙ్గ=కుచాద్యవయవములయొక్క, [...] ర్షణ=మర్దనముచేత - ఒండొంటితోడి యొరపిడిచేత ననుట, అధికం = మిక్కిలియై[...] సుఖం = పరమానందము గలదియు - ఏకతమున నిచ్చలు గలసి మెలసి విహారాద[...] సేయుటయందు నేర్పు మీఁదిరినపిదప జంకువిడిచి యొండొరులతో నణఁగి పెన[...] చేయుకూటువలయందు కుచాద్యవయవముల యొరపిడివలన మిక్కిలియుం బుట్టు మ[...] సుఖము గలదియును, అగు కులస్త్రీరతమ్ = కులకాంతలతోడి - (అనఁగా స్వస్త్రీ[...] తోడి) సంభోగము-తమతమ పత్నులతోడి రతియనుట, రమ్యం = మిక్కిలియు మ[...] హరమైనది, ఇచట 'మామా' అను నిషేధవచనము లాడుట మొదలుకొని '[...] ఙ్కాఙ్గవికర్షణ' మను గాఢకేళియందుఁ జొక్కుటవఱకుఁ గల సురతవ్యా[...]

రములు వర్ణింపఁబడిన క్రమముంబట్టి యిది ప్రథమసమాగమపర మైన దని తెలియు నది, కావున నిట్టివ్యాపారక్రమము కలుగదు. ఇందలి నాయిక ముగ్ధ, నాయకుఁడు ఉత్తముఁడును గామతంత్రనిపుణుఁడును అగు అనుకూలుఁడు. అట్టివాఁడు గావున. నీచెప్పఁబడినక్రమమున చతురముగా నాలలనను గరఁగించి చొక్కించుట కలుగదు. సంభోగము రతిరహస్యమున 'అనుకూలౌ నిషేవేతే యత్రాన్యోన్యం విలాసినౌ। దర్శన స్పర్శనాదీని సస్సంభోగ ఉదాహృతః' 'విలాసు లిరువురు అనుకూలురై యొండొరులను దర్శనస్పర్శనాదులచే మిక్కిలి సేవించుటయే సంభోగము' అని చెప్పఁబడినది. మఱియు నిందు 'మామా' అను పలుకులచే సూచితములైన యనుభావములచేతను, 'జాతాభి లాషమ్' అని చెప్పఁబడిన రతి యనెడి స్థాయీభావముచేతను. సవ్రీడం' అనుటచే నుపలక్షితము లగు వ్యభిచారిభావములచేతను, తత్కాంగల విశేషణములచే సూచ్యము లైన యాయా యనుభావాదులచేతను, 'కులస్త్రీ' అని చెప్పఁబడిన యాలంబనవిభావము చేతను, ప్రతీయమానమైన రసలలామ మగుశృంగారము 'నిశ్శఙ్కాఙ్గవికర్షణాధిక సుఖమ్మను పరిపోషాతిశయము పొందుటను తెలియునది.

ఉ. ఆది మితాదరంబు తదనంతర మంచితరాగ మంత ల
జ్జోదయరమ్య మంత శిథిలోద్యమ మంత నితాంతధైర్యవి
చ్ఛేదము ప్రేమపూరము విశేషవివిక్తవిహార మంత నా
హ్లాదకరాంగసంగము కులప్రమదారత మల్పసౌఖ్యమే. 24

తా. ఇల్లాలితో మొట్టమొదట మరుకేళిం గూడునపుడు తొలుత రసం బుప్పతిల్లకుండుటచే వలదు వల దని యడ్డగింపఁబలుకు లాడును. పిదపఁ గవగూడుటకుఁ గోరికగలది యగును. అట్టికోరిక కలిగినపిదప మున్ను బిగియఁ బట్టుకొన్న యవయవములను అగ్గలంపుసిగ్గు మీఱి మరుకేళి కనుగుణముగా సడలుచును. పిదప రసము పైకొనఁగా తాలిమి యిసుమంతయు లేక తూలును. ఇట్లు తాలిమి దూలఁగా ప్రేమరసం బెసలార నొలుకును. పిమ్మట మంతనమున నిచ్చలు గలసిమెలసి లీలావిహారాదిక్రీడలుపలుపు నెఱజాణయై రాణించును. అనంతరము అవంతయు జంకుగొంకును లేక బిగిగుబ్బలు మున్నగువాని నదిమి గదిమి యింతింతనరాని యానందమున నోలలార్చును. కావున యిట్టికులకాంతతోడి మరుకేళియే యెంతయు మనోహరము.

అవ. వాత్స్యాయనుఁడు 'ద్వితీయం సురతం సాతు నానాకరణకల్పితమ్' అని ఆభ్యంతరసురతమును నానాకరణకల్పితముగా (అనఁగా నానాబంధవిరచితముగాఁ) జెప్పినాఁడు. ధేనుకము మొదలైన యాబంధవిశేషములలో నొకబంధమును (అనఁగా పురుషాయితమును)

జెప్పఁబూని దాని కనుకూలమైన యుపరిసురతమును జెప్పుచున్నాఁడు.

శ్లో॥ ఉరసి నిపతితానాం స్రస్తధమ్మిల్లకానాం
ముకుళితనయనానాం కిఞ్చిదున్మీలితానామ్।
ఉపరిసురతఖేదస్విన్నగణ్డస్థలానా
మధరమధు వధూనాం భాగ్యవన్తః పిబన్తి॥ 25

టీ. ఉరసి=రొమ్మునందు, నిపతితానాం=వ్రాలినవారును-పురుషాయితబంధవశమున ప్రియునిరొమ్మున వ్రాలియున్నవారనుట, కావుననే, స్రస్తధమ్మిల్లకానాం=జాఱినకీలుగంటు గలవారును = మరుకేళిసేయ నురవడివలన ముడివీడినకీల్గంటుగలవారనుట, ముకుళితనయనానాం =మోడ్పఁబడినకన్నులు గలవారును-సుఖపారవశ్యమువలనఁగాని లజ్జానుభావము ననుకరించుటవలనఁగాని కన్నుఁగవ మోడ్చియున్నవారనుట, అట్లు మోడ్చినప్పటికిని, కిఞ్చిత్ ఉన్మీలితానాం=కొంచెముకన్నులు తెఱచియున్నవారును-కన్నుంగవ యరమోడ్చినవారనుట, కన్నులు పూర్ణముగా మొగుడ్చుట పురుషాయితమునకును అనుచితముగాన యరమోడ్పు చెప్పఁబడినది, కాఁబట్టియే, ఉపరి...స్థలానాం-ఉపరి సురత = పైపయిం జేయు రతియందలి, ఖేద = శ్రమచేత, స్విన్న=చెమర్చిన, గణ్డస్థలానాం=చెక్కిళ్ళప్రదేశములు గలవారును, ('శ్రమః ఖేదోఽపి రత్యాదేర్జాతః స్వేదాదిభూమికృత్' అని ఖేదలక్షణము) అగు. వధూనాం = చెలువ యొక్క, అధరమధు=అధరామృతము-మోవిపానకమును, భాగ్యవన్తః = భాగ్య… గలవారు, పిబన్తి = గ్రోలుదురు, *పురుషాయితమున స్త్రీముఖము తమముఖమున కెదురై యుండుటంజేసి యనాయాసముగాఁ గెమ్మోవి నొక్కుదురని యర్థము. ఇట్టి సుఖము పుణ్యాత్ములకేకాని తక్కినవారికిఁ గలుగదు గాన 'భాగ్యవన్తః' అనఁబడిరి. ఇచట చుంబనము బాహ్యరతవిశేషమయ్యును నది అభ్యంతరమునకు అంగముగాఁ జెప్పఁబడినదని తెలియునది. ఇచట నాయికలు ప్రౌఢలు, నాయకులు కామతంత్రకుశలులైన యనుకూలురు. అలం. స్వభావోక్తి.

ఉ. అక్కున వ్రాలి కొప్పు విడి కయ్యల్లల నాడఁగఁ గన్నుఁదామరల్
చక్కఁగ మోడ్చి చొక్కి పురుషాయితసంజనితశ్రమంబునం
జెక్కుల ఘర్మబిందువులు చిందఁగ విం దొనరించుబోంట్లమే
లొప్పెక్కపుమోవితేనె చవిఁజూతురు భాగ్యముఁ గల్గునేర్పరుల్.

---

*'స్వేచ్ఛయా శ్రమిణి వల్లభే తథాయోఽపి దాచరతి పూరుషాయితమ్' ప్రియుఁడు అలసిసొలసియుండఁగా స్త్రీ తనయిచ్ఛగా పైకొని యతనివలె రతి నాచరించు పురుషాయితము; అని రతిరహస్యము.

తా. ప్రియునియొక్క బిగికౌగిలిని గ్రుమ్మచు గ్రాలి, మరుకేలియందు రపడిని మిటారించు కీలుగంటు బిగివీడ, నక్కజంపుజొక్కున వాలుగన్నుగవ అరమొగుడ, నుపరిసురతంబున నలసి సొలసి నిద్దంపుచెక్కులు చెమర్పఁ, గొమరారునట్టి ముద్దుగుమ్మలకెమ్మోవి తేనియలం గ్రోలుట పుణ్యాత్ములకే కలుగును గాని తక్కినవారలకుఁ గలుగదు.

అవ. జ్ఞానపూర్వకముగాఁ జేయు సురతానుభవమే సార్థకము గాని తక్కినది కాదనుచున్నాఁడు.

శ్లో॥ అమీలితనయనానాం, యః సురతరసోఽను సంవిదం భాతి।
మిథునైర్మిథోఽవధారిత, మవితథమిదమేవ కామనిర్వహణమ్॥ 26

టీ. ఆమీలితనయనానాం = (చొక్కి) ఒక్కింత మోడ్చిన కన్నులు గలవారి యొక్క, యః = ఏ, సురతరసః = సురతముయొక్క ఆస్వాదము-రతికేళియొక్క చవి, సంవిదం అను = జ్ఞానమును అనుసరించి-తెలివియందింపై నెలకొని యనుట, భాతి = ప్రకాశించునో-ఇది యిట్టిది యని తెలివితో ననుభవింపఁబడునో, ('భవతి' అనుచో గలుగునో యని యర్థము) ఇదమేవ = ఇదియే-ఇట్టిసురతానుభవవిలసనమే, అవితథం = వ్యర్థము కాని-సార్థకమైనట్టి యనుట, కామనిర్వహణమ్-కామ = మన్మథునియొక్క-లేక, కామపురుషార్థముయొక్క, నిర్వహణం = ప్రతిష్ఠాపనము-ఉజ్జీవనమనుట-ఇట్టిది కాఁబట్టి తక్కినసురతము కామోజ్జీవనము కాదనుట, అని, మిథునైః = స్త్రీపురుషులిరువురచేత, మిథః = అన్యోన్యముగా, అవధారితం = నిశ్చయింపఁబడినది. అనుభవము గలవారికే విషయము ఇట్టిదని నిర్ణయింపఁ గలుగును గాన అట్టిసురతరస మనుభవించు స్త్రీపురుషులకే యది యిట్టిదని నిర్ణయింపఁగలుగునని భావము. రతిపారవశ్యమునఁ గన్ను అరమోడ్చి తెలివితో మనంబున సురతంపుచవి ననుభవించుటయే కామపురుషార్థము సిద్ధించుట యని భావము. ఇట్టి సురతరసము ననుభవింపనియెడల కామపురుషార్థ మొందఁగూడినది కానేరదని యాశయము.

తే. కన్ను లరమోడ్చి విహరించుచున్న వారి
సురతభోగంబు తెలివితోఁ బరఁగెనేని
రమ్య మగునది కామనిర్వహణ మనుచు
నాయికానాయకులకు నిర్ణయము గాదె. 26

తా. మరుకేళిపారవశ్యమునఁ జొక్కి కన్నుఅరమోడ్చి యువయువతీజను లేరతంపురసమును తెలివితో తమమనంబుల ననుభవింతురో అదియే కామపురుషార్థముయొక్క సిద్ధి యని తత్రవిజ్ఞులైన స్త్రీపురుషులచే పరస్పరము నిశ్చయింపఁబడియున్నది.

అవ. సురతకాలావధిని జెప్పుచు నిగమించుచున్నాఁడు.

శ్లో॥ ఇద మనుచిత మక్రమ శ్చ పుంసాం
యదిహ జరాస్వపి మాన్మథా వికారాః।
యదపి చ న కృతం నితమ్బినీనాం
స్తనపతనావధి జీవితం రతం వా॥ 27

టీ. ఇహ=ఇందు-ఈలోకమం దనుట, పుంసాం=పురుషులకు, జరాసు అపి=వార్ధకదశలయందును-ముసలితనమునం దనుట, మాన్మథాః=మన్మథునిసంబంధించిన-మన్మథకృతము లైన, వికారాః=వికారములు-సురతవ్యాసంగము లనుట (కృతాః=చేయఁబడినవి అని శేషము), (ఇతి) యత్ = అని యేదియో, నితమ్బినీనాం=స్త్రీలకును, స్తన...వధి- స్తన=గుబ్బలయొక్క, పతన=పడుట-సోలుట, అవధి=మేరగా-కడపటఁగా గల - చన్నుఁగవ బిగివీడునంతవఱకుమాత్ర ముండునట్టి యనుట, జీవితంవా=బ్రతుకునుగాని, రతంవా=సురతముగాని, నకృతం=చేయఁబడదు, (ఇతి) యదపి=అనునది యేదియో, ఇదం=ఇది-అనఁగా మగవారలకు ముదిమి గలిగినప్పుడు సైతము వలపుచిన్నెలు కలిగించుటయు, నాఁడువారిని గుబ్బలబిగి వీడకుండునంత వఱకే బ్రతికియుండునట్లు గాని రతి సలుపునట్లుగాని చేయకపోవుటయు ననెడి యీరెండును, అనుచితం = తగనిది, అక్రమశ్చ = క్రమమునుగానిది-మర్యాదమీఱిన దనుట. మగవారికి యౌవనమునఁ గామవికారములు కలుగుటయే సార్థకముగాన ముదిమియందుఁ గలుగుట నిరర్థకమే యగుటంజేసి యవి అనుచితములు అక్రమములును అగును. స్త్రీలకుఁ జన్నుంగవ బిగి గలిగి మరులుకొలుపుచుండు వయసువఱకే బ్రతికియుండుటయు రతిసలుపుటయు సార్థకము గాని *గుబ్బలు సోలి యెమ్మె దొలఁగిన ముదిమిని బ్రతికియుండుటగాని రతి సలుపుటగాని అనుచితములును అక్రమములును అగునని భావము. స్త్రీపురుషులకు యౌవనమందు సేయు సురతమే రమణీయ మని భావము.

---

* పఞ్చపఞ్చాశదవధిపరతో వృద్ధతా మేతి నారీ' అని కామశాస్త్రవచనము చొప్పున వృద్ధలు సంభోగమునకు ననర్హ లగుటచేతను. 'త్యజే ద స్త్యకులోద్భూతాం వృద్ధస్త్రీం కన్యకాం త్యజేత్' అని వృద్ధస్త్రీని నిషేధించుటచేతను, 'ఆలిఙ్గనం అమ్బపయోధరాణాం స్త్రీణాంచ దుఃఖం త్రయమేవ 'భూమా, అని చన్నులు సోలిన స్త్రీతోడిసంభోగము దుఃఖరూప మగుటచేతను, స్త్రీలకు స్తనపతనపర్యంత మైనజీవితమును రతమునే యుచితమును క్రమము నని యెఱుంగునది. మాఘుఁడును 'అయమతిజరఠాః ప్రకామ గుర్వీ రలఘువిలమ్బిపయోధరోపరుద్ధాః। సతత మసుమతా మగమ్యరూపాః పరిణతదిక్కరికా స్తటీర్బిభర్తి' అని చెప్పఁబడుట యును సంధించుకొనునది.

చ. ఇది యుచితంబుగా నిపని యిమ్మహిలోఁ మగవారి కెంతయున్
మదనసుఖాభిలాషములు మానకయుండ్కి జరాభరంబునం
గొదమమిటారి ముద్దుచనుగుబ్బలు జాఱిన వెన్క బోంట్లకున్
మదనసుఖంబు జీవితము మాన్పఁడు తామరచూలి జాణయే. 27

తా. మగవారికి ముదిసినపిదపసైతము కామవికారములు కలిగించుటయు, స్త్రీలకు గుబ్బపాలిండ్లబిగి వీడినపిదపఁ గూడ బ్రతికియుండునట్లును రతిసలుపునట్లును గావించుటయు నను నీరెండును సృష్టికర్తకు మిక్కిలి యనుచితములును అక్రమములు నగును.

అవ. సురతంపుసొంపు గోరినయెడల యౌవన మత్యంతావశ్యకమని మూఁడుశ్లోకములచే వర్ణించుచున్నాఁడు. అందును మొదట రాజసేవాపరత్వమునఁ జిరకాల మిల్లాలిని బాసి దేశాంతరమునందున్న కోడెగాండ్రపలుకులఁ జెప్పుచున్నాఁడు.

శ్లో॥ రాజం స్తృష్ణామ్బురాశే ర్నహి జగతి గతః కశ్చిదేవావసానం
కో వార్థోఽర్థైః ప్రభూతైః స్వవపుషి గళితే యౌవనే సానురాగే
గచ్ఛామః సద్మ యావద్వికసితనయనేన్దీవరాలోకినీనా
మాక్రమ్యాక్రమ్యరూపంఝటితినజరయాలుప్యతే ప్రేయసీనామ్.

టీ. రాజన్=రాజా, జగతి=ఈలోకమునందు, కశ్చిత్ ఏవ=ఎవ్వఁడును, తృష్ణ అమ్బురాశేః = పేరాస యనెడు సముద్రముయొక్క-తృష్ణ గొలఁదియిడరానిదగుటచే అంబురాశిగా నిరూపితమైనది, పారం = గట్టును, నగతోహి = పొందఁడుగదా - తృష్ణాసముద్రమున మునింగినవాఁడే కాని దానిదరి చేరినవాఁడు లేనే లేఁడనుట, స్వవపుషి=తనశరీరమునందు, స+అనురాగే = అనురాగముతోఁగూడిన-వలపుఁ బుట్టించునట్టి యనుట, యౌవనే = ప్రాయము, గళితేసతి = జాఱినదగుచుండఁగా, ప్రభూతైః=మిక్కిలియైన. అర్థైః=ద్రవ్యములచేత, అర్థః = ప్రయోజనము, కోవా = ఏమి ఆశయో మితిలేనిది, దానిని యౌవనమందు తృప్తిపఱచుటయే మిగులసుకరము. యౌవనముతీఱినపిదప దానిని తృప్తిపఱుచుటకు శక్తియుండ నేరదు. ఆశయో ఎంతవయస్సు చెల్లినను విడువదు. కావున శక్తియుక్తమైన యౌవనముననే దానిని తృప్తిపఱుపఁ దగునుగాని యౌవనముతీఱినవెనుక ఎంతద్రవ్యమున్నను అట్లు తృప్తిపఱుప శక్యమగునా యని యర్థము. రాజా! నీ వెంతద్రవ్యము నవ్వారిగా నిచ్చినను, యౌవనముండునపుడే వానినిగొని స్త్రీ సంభోగాదిరూపమైన తృష్ణను దృప్తిపఱుపఁ

గూడునుగాని అది లేనిపిదప నన్నియు వ్యర్థమేయగు నని భావము. కాఁబట్టి, విక... కసీనాం-వికసిత=వికసించిన, నయన+ఇన్దీవర=నల్లగలువలవంటి కన్నులచేత, ఆలోకినీనాం = చూచునట్టి-కన్నులు నల్లగలువల వెదచల్లఁగా నీటుగులుక చూడ్కులు నిగుడ్చునట్టి యనుట ('వికసితకుముదేన్దీవరాలోకినీనాం' అను పాఠమున వికసించిన తెల్లగలువల నల్లగలువలవంటి కన్నులు గలవారైన యని యర్థము.)=ప్రేయసీనాం = ప్రియురాండ్రయొక్క. రూపం = పరువంపుఁ జక్కదనము, జరయా = ముదిమిచే, ఆక్రమ్య ఆక్రమ్య=మిక్కిలి యాక్రమింపఁబడి, ఝటితి = కటాలున-అతిత్వరలో ననుట, నలుప్యతే యావత్ = ఎంతవఱకు మాపఁబడదో, (తావత్=అంతలోఁగా), సద్మ = మాయింటికి, గచ్ఛామః = పోయెదము-మాప్రియురాండ్రపరువంపుఁజెలువు మాసి ముసలితనము రాకమునుపే మేము పోయి వారితో నిష్టసుఖము ననుభవింపఁదగును. లేనియెడల మాకు ముదిమివచ్చి యశక్తులమై యాశాతృప్తికి అనర్హులమగుదుము వారును, ముదిమివచ్చుటచేతను వృద్ధస్త్రీ సంభోగము నిషిద్ధము గావునను, నిరర్థకలే యగుదురు. ఇచట 'నయనేన్దీవరాలోకినీనాం' అనుటచే చూడ్కులకు నల్లగలువల సాటియు దానిచే యౌవనమును ప్రియురాండ్రయందు గమ్యములు.

శా. ఆశాసాగరపార మేరికిని శక్యం బౌనె చేరంగ భో
గాశాయుక్తము జవ్వనంబు గళితంబైనన్ ధనం బేల ధా
త్రీశా యింటికిఁ బోదుమే ప్రియవధూవ్యాహ్యోల్లసద్రూపరే
ఖాశోభాతిశయంబు దుర్భరజరాక్రాంతంబు గా కుండఁగన్. 28

తా. రాజా ! ఆశ సముద్రమువలె మేరలేనిది. కావున నట్టిదానిని ధరించినవాఁ డెవ్వఁడును లేఁడనుట తెలిసినవిషయమే గదా. అట్టిదానిని వలఁపు గొలుపునట్టి యౌవనమునందే చేతనైనంతవఱకు తృప్తిపఱుపఁదగును. దేహమున యౌవనము జాఱి వలపుడిగిన పిదప నెంతద్రవ్య మూండిననేమి ? దానిని తృప్తిచేయఁగూడునా ? కావున నల్లగలువచాయల వెదచల్లునట్టి నిడువాలుఁజూడ్కులు నిగుడ్చు ప్రియురాండ్ర యొ జవ్వనంపుసొంపు ముదిమిచే మాయకమునుపే మామాయిండ్లకుఁ బోయి వారితో నిష్టసుఖము ననుభవించెదము.

అవ. ఇఁక యౌవనము అనర్థమునకు మూలమనుచున్నాఁడు.

శ్లో॥ రాగస్యాగార మేకం నరకశతమహాదుఃఖసంప్రాప్తిహేతు
ర్మోహ స్యోత్పత్తిబీజం జలధరపటలం జ్ఞానతారాధిపస్య ।
కన్దర్ప స్యైకమిత్రం ప్రకటితవివిధస్పష్టదోషప్రబన్ధం
లోకేఽస్మి న్నహ్యనర్థవ్రజకులభవనం యౌవనా దన్య దస్తి॥ 29

టీ. రాగస్య=అనురాగమునకు, ఏకం=ముఖ్యమైన, అగారం=గృహము, నర... హేతుః-నరకశత = నరకపరంపరలయందలి, మహాదుఃఖ-తీవ్రయాతనాది రూ...

మైన) మహాదుఃఖములయొక్క, సంప్రాప్తి=పొందుటకు, హేతు=సాధనమైనది-సంభోగింపఁదగనివారితో సంభోగించుట మొదలైనదుష్కర్మములందుఁ బ్రవర్తింపఁజేయుటచే నరకదుఃఖావహమైనదనుట మోహస్య=(మఱొకస్త్రీయందలి) ఆసక్తియొక్క, ఉత్పత్తి బీజం=పుట్టుకకువిత్తు-జన్మకారణమైనదనుట, జ్ఞానతారాధిపస్య-జ్ఞాన=ప్రబోధమనెడి-తత్త్వజ్ఞానమనెడు తారాధిపస్య=చంద్రునికి, జలధరపటలం = మేఘసమూహము - మబ్బులెట్లు గ్రమ్మి చంద్రుని ప్రకాశమును మఱుఁగుపఱుచునో యట్లె ఇదియు జ్ఞానమును ప్రకాశింపనట్లు చేయుననుట, కన్దర్పస్య = మన్మథునికి, ఏకమిత్రం = ముఖ్యుఁడైన చెలికాఁడు-మన్మథుని ఉద్రేకింపఁజేయునదనుట, ప్రక...బన్ధం-ప్రకటిత=ప్రకటింపబడిన వివిధ=నానావిధములు గలదియు, స్పష్ట=ప్రకాశమైనదియునగు, దోషప్రబన్ధం=పాతక సంబంధము గలదియు, 'యౌవన మగును గావున' అని శేషము. అస్మిన్=ఈ, లోకే = లోకమునందు, అనర్థ...భవనం-అనర్థ=అనర్థములయొక్క, వ్రజ = సమూహమునకు, కులభవనం=పుట్టినిల్లు అగునది ('కుసుమ వనం' అనుపాఠమున పూదోఁట - యనఁగా అనర్థములెల్ల మిక్కిలి తలసూఁపునట్టి స్థానము అని యర్థము,) యౌవనాత్=యౌవనము కంటె, అన్యత్=మఱొకటి, నాస్తిహి=లేదుగదా, యౌవనమే అత్యంతానర్థమూలమని భావము. ఇదియే 'యౌవనం ధనసమ్పత్తిః ప్రభుత్వ మవివేకితా ఏకైకమప్యనర్థాయ కిము యత్రచతుష్టయమ్' అని చెప్పఁబడినది.

చ. రతిపతిచేతివాలు ఘనశరాగనివాసము నీతివైరి దు
ర్గతిశతదుఃఖమోహజనిశకారణ ముజ్జ్వలబోధతారకా
పతినిబిడాభ్రబృందము కుశథ ప్రతిబంధము దోషసంఘసం
గత మగుసేఁగి జవ్వనముశకన్న జగంబున వేఱె యున్నదే. 29

తా. యౌవనము అనురాగము గలిగించును. నరకపరంపరలం బొరలించి పెను దుఃఖములకుఁ బాలుపఱుచును. పరకాంతలయం దాసక్తిపుట్టించును. మబ్బు చంద్రుని గప్పునట్లు జ్ఞానమును గప్పి దానిని ప్రకాశింపనట్లు చేయును. మదనవికారము సేయును. పలువగల పాతకములఁ బ్రకటముగాఁ జేయించును. ఇట్లు అనర్థములను గలిగించునది యౌవనముకంటె మఱొకటి యీలోకమునందు కలుగనే కలుగదు.

అవ. ఇట్టి యౌవనము కలిగినప్పుడు వికారము నొందనివాఁ డెవ్వఁడో యొకఁడని చెప్పుచున్నాఁడు.

శ్లో॥ శృఙ్గారద్రుమనీరదే ప్రసృమరక్రీడారసస్రోతసి
ప్రద్యుమ్నప్రియబాన్ధవే చతురవాఙ్ముక్తాఫలోదన్వతి।
తన్వీనేత్రచకోరపార్వణవిధౌ సౌభాగ్యలక్ష్మీనిధౌ
ధన్యః కోఽపి న విక్రియాం కలయతే ప్రాప్తే నవే యౌవనే॥ 30

టీ. శృఙ్గార...నీరదే - శృఙ్గార = శృంగారరసమనెడి, ద్రుమ=చెట్టునకు, నీరదే=మేఘమైనదియు-మేఘము వృక్షమున కెట్లో యట్లే యిదియు శృంగారమునకు, పాటమరించుట, మొలకెత్తుట, చిగుర్చుట, పూచుటయను నవస్థలఁగలిగించిపోషించున దనుట, ప్రసృమర...స్రోతసి=ప్రసృమర=వ్యాపించుగుణముగల, క్రీడారస=మన్మథకేళీరసమునకు, స్రోతసి = ప్రవాహమైనది - జలములను ప్రవాహస్థానములగు నదులు మొదలైనవి యెట్లు ఎడతెగక విచ్చలవిడిగాఁ బ్రవహింపఁజేయునో యట్లె యిదియు మన్మథక్రీడారసమును ఎడతెగక ప్రవహింపఁజేయుస్థాన మగునని యర్థము - దానిని ఎడతెగక ప్రవర్తింపఁజేయున దనిభావము. ప్రద్యు...ధవే-ప్రద్యుమ్న) =మన్మథుని ప్రియబాన్ధవే=ఆప్తబంధువైనదియు-మన్మథోద్రేకము కలిగించునది యనుట, చతుర... దన్వతి-చతుర=నిపుణములైన, వాక్ = మాటలనెడి, ముక్తాఫల = ముత్తెములకు, ఉదన్వతి=సముద్రమైనదియు - సరససల్లాపములనుబుట్టించునది యనుట,తన్వీ...విధౌ-తన్వీ-విలాసినులయొక్క, నేత్ర=కన్నులనెడి, చకోర=వెన్నెలపులుగులకు, పార్వణ విధౌ=పున్నపుచందురుఁడైనదియు - చకోరములను బూర్ణచంద్రుఁ డెట్లు ఉల్లసిల్లఁ జేయునో యట్లె యిదియు విలాసినుల కన్నుఁగవల నుల్లసిల్లఁజేయు నని భావము, సౌభాగ్య...నిధౌ-సౌభాగ్యలక్ష్మీ=సౌందర్యసంపదకు,నిధౌ=నిధానమైనదియు మంచి చక్కఁదనమును గూర్చునది యనుట, అగు, నవే యౌవనే=నూతనమైన వయస్సు - ఎలప్రాయమనుట, ప్రాప్తేసతి=కలిగినదగుచుండఁగా, కోఽపిధన్యః=ఎవఁడో యొక ధన్యుఁడు, విక్రియాం=మన్మథవికారమును, కలయతే=పొందఁడు.ఇట్టివాఁడుమిక్కిలి యరుదని భావము. ఈరెండుశ్లోకములను అలం. నిరవయవరూపకము.

ఉ. మారుని కూర్మిచుట్టము సమంచిత కేళిరసప్రవాహదంబు శృం
గారమహీజనీరదము కంజముఖీజనదృక్చకోర రా
కారజనీశమండలము కాంతవచోమణివార్ధి యౌవనం
బారయఁ జెందుచో వికృతిఁ జెందనివాఁడె కృతార్థుఁడిమ్మహిన్. 3[illegible]

తా. ఒక చెట్టునకు మబ్బువలె శృంగారరసమును అంకురించి,చిగిర్చి, పుష్పించ నట్లు పోషించునదియు, జలమునకుఁ ప్రవాహమువలె మన్మథకేళీరసము నెడతె[illegible] విచ్చలవిడిఁ బ్రవర్తింపఁ జేయునదియు, అనుంగుచుట్టమువలె మన్మథునికిఁ ద్రో[illegible] యుద్రేకింపఁ జేయునదియు, *సముద్రము ముత్తియముల నీనునట్లు విన్నాణ[illegible]

---

* 'కరీన్ద్రజీమూత వరాహశఙ్ఖమత్స్యాహి శుక్త్యుద్భవ వేణుజాని । ముక్తాఫల[illegible] ప్రథితాని లోకే తేషాంతు శుక్త్యుద్భవమేవ భూరి' ఏనుఁగు, చెలికు, మబ్బు, పం[illegible] సంకువు, చేఁప, పాము, ముత్తెపుఁజిప్ప, సముద్రము, వెదురు అను వీనిలోఁ బు[illegible] ముత్తెములు లోకమునఁ బ్రసిద్ధములైనవి. వానిలో ముత్తెపుఁజిప్పను బుట్టునవియే మెండ[illegible]

నెఱజాణమాటల నీటుగులుకు గలిగించునదియు, పున్నమచందురుఁడు చకోరములనుల్లసిలఁ జేయునట్లు చెలువలకన్నుఁగవల కుల్లాసము గలిగించునదియు, నక్కజంపుఁజక్కందనపుసిరిని గిఱిగొనఁజేయునదియు, నైనయొఱజవ్వనము దలసూపఁగా ధన్యుఁడెవఁడో యొక్కఁడు మన్మథవికారము నొందక యుండునుగాని యెందఱు నట్లుండుట యరిది.

అవ. యౌవనము అనర్థమూలము గాన కామినులను వదలిన యెడల నది యనర్థములకు మూలమగుటయు మిక్కిలి దొలఁగిపోవును గదా యని యాశంకించి యాకామినులను విడుచుట యుఁ గష్ట మని మూఁడుశ్లోకములచే వర్ణించుచున్నాఁడు.

శ్లో॥ *సంసారేఽస్మి న్నసారే కునృపతిభవనద్వారసేవాకళఙ్క-।
వ్యాసఙ్గవ్యస్తధైర్యంకథ మమలధియో మానసం సంవిదధ్యుః।
యద్యేతాః ప్రోద్యదిన్దుద్యుతిసిచయభృతో న స్యురమ్భోజనేత్రాః
ప్రేఙ్ఖత్కాఞ్చీకలాపాః స్తనభరవినమన్మధ్యభాజ స్తరుణ్యః॥ 31

టీ. అమలధియః=నిర్మలమతులు-మహాత్ములనుట, ప్రోద్య...భృతః-ప్రోద్యత్=ఉదయించుచున్న, ఇన్దు = చంద్రునియొక్క, ద్యుతి=కాంతి వంటికాంతి గల, సిచయ=చీరలను, భృతః=ధరించువారును - ఉదయించుచున్న చంద్రునికాంతితోఁ బోల్చుటచే నిట చీరలు మాంజిష్ఠవర్ణము (అనఁగా ఎఱుపుమించిన పసుపువన్నెగలవిగాఁ దెలియునది-అట్టిచీరలను దాల్చినవారు ననుట, అమ్భోజనేత్రాః=తామరలవంటికన్నులు గలవారును-తామరరేకులవలె నిడుదలైనకన్నులు గలవారనుట, ప్రేఙ్ఖత్...కలాపాః- ప్రేఙ్ఖత్ =కదలుచున్న-మ్రోఁగు, కాఞ్చీ=ఒంటిపేట మొలనూలును, కలాపాః=ఇరువదియైదు పేటలయొడ్డాణమును గలవారును-లేక అట్టి మొలనూలును దక్కినహారాదిభూషణములును గలవారనుట, స్తన...భాజః- స్తనభర=గుబ్బలబరువుచేత, వినమత్=వంగుచున్న, మధ్య=నడుములను, భాజః=పొందినవారును ('మధ్య

* ఈ శ్లోకమునకు.

సంసారేఽస్మిన్ ...కునృపతిభవనద్వారసేవావలమ్బ।

వ్యాసఙ్గధ్వస్తధైర్యం...మానసం సన్నిదధ్యుః॥

అనుపాఠమున, కునృప...ధైర్యం=దుష్టరాజుల మోసలకడ కొలువును జేకొనుటయందలి యాసక్తిచే మిక్కిలి నశించిన ధైర్యము గల, మానసం=మనస్సును, కథం = ఎట్లు, సన్నిదధ్యుః=సమీహితముగా వించుకొందురు-అనఁగా తెర్చుకొందురని యర్థము. తక్కినవానికర్థముసమము. ఇట్టిజవరాండ్రు లేనిచో నట్టికొలువులవలన దిటవుమాలిన మనస్సును దేర్చుకొనలేరని భావము-అట్టికొలువు మనస్సు పెంపును దూలించియు నిట్టి జవరాండ్రు ఉండుటంబట్టి వారిమనస్సునకు దిటవు కలుగునని యాశయము.

భాగాః' అనుపాఠమున నడుమనెడి భాగము గలవారని యర్థము), బలితంపు గుబ్బచన్నులను సన్ననినడుమును గలవారుననుట-ఇది సౌందర్యాతిశయసూచకము, అగు, ఏతాః=ఈ-ప్రసిద్ధములైనయనుట, తరుణ్యః=జవరాండ్రు, నస్యుః యది=లేకపోయిరేని, అమలధియః=నిర్మలమతులగువారు-మహాత్ములనుట, అసారే=సారములేని, అస్మిన్=ఈ, సంసారే=(దారపుత్రాది పోషణవ్యాసంగరూపమైన) సంసారమునందు, కునృపతి=దుష్టరాజులయొక్క, భవనద్వార=యింటిమోసలయొక్క, సేవా=కొలుచుట యనెడి, కళఙ్క=అపవాదమునందు-సెలయునందనుట, వ్యాసఙ్గ=మిక్కిలి యాసక్తిచేత, వ్యస్త=చెడిన, ధైర్యం=ధీరత్వము గలదానినిగా, మానసం=మనస్సును, కథం=ఎట్లు, సంవిదధ్యుః=చేయుదురు - ఎట్లును చేయనేరరనుట-మహాత్ములీసంసారము నిస్సారమని తెలిసియు నిందలిజవరాండ్ర కులుకుబెళుకులకు లోనై, ధైర్యముదూలి, తమ నిర్మలమనస్సులను కుచ్ఛితంపురాచవగళుల మోసలలకడ కొలువు గొలువ నియ్యకొనునట్టి కళంకము గలవానినిగాఁ జేసికొని రనియు నీజవరాండ్రు లేకుండిరేని ఈ నిస్సారమగు సంసారమునకై యింకేటి కుచ్ఛితంపు బ్రతుకునకుఁ బాలువడరనియు భావము. ఇట్టి విశిష్టతరుణు లుండుటవలననే మహాత్ములుసైత మిట్టివారైరనియు కానతరుణుల పరిహరించుట కష్టమనియు నాశయము. ఉత్తరవ్యాకార్థము పూర్వవాక్యార్థమును సమర్థించుహేతు వగుటచే కావ్యలింగ మలంకారము.

చ. జలజవిలోచనంబులును సన్నపుఁజంమురకావిచీరలుం
గులుకుమెఱుంగుఁజన్నులును గొంచెపుఁగన్నులు రత్నకింకిణీ
కలరశనాగుణంబులును గల్గినకాంతలు గల్గరేని గా
సిలి మతిమంతు లేటికి వసింతురు రాజగృహాంగణంబులన్. 31

తా. అప్పుడుదయించుచున్న చందురునికాంతిఁబంటివన్నె గల వలువ చెలువుగాఁ గట్టి, తామరరేకులవలె వాలుకన్నుంగవచెన్ను చూప, మొలనూలిగజ్జెలు గల్లుగల్లని మొరయ, బలితంపుగుబ్బలు వ్రేఁగున లేఁగౌఁనుదీఁగె యల్లలాడ, బెడఁగారు లేజవరాండ్రు లేనిచో, నిర్మలాత్ములైనవారు నిస్సారమైన యీవట్టి సంసారమునకై దుష్టరాజులమొగసాలలకడఁ గొలువుకొలుచునట్టి కుచ్ఛితంపుబ్రదుకుచే మనస్సు తెంపుమాలినవారు గాకుందురు.

శ్లో॥ సిద్ధాధ్యాసితకన్దరే హరవృషస్కన్ధావరుగ్ణద్రుమే
గఙ్గాధౌతశిలాతలే హిమవతః స్థానే స్థితే శ్రేయసి।
కః కుర్వీత శిరః ప్రణామమలినం మ్లానం మనస్వీ జనో
యద్విత్రస్తకురఙ్గశాబనయనా న స్యుః స్మరాస్త్రం స్త్రియః॥ 3.

టీ. విత్రస్త...నయనాః-విత్రస్త = మిక్కిలి బెదరిన, కురఙ్గశాబ=లేడిపిల్లవ-
టి, నయనాః = కన్నులుగలవారును-దీనిచే 'చకితమృగదృగ్భాగాః' అను పద్మినీజా-

సూచితము, కావుననే, స్మరాస్త్రం=మన్మథుని బాణమును-మహావీరుఁడైన మన్మథునికి జగములనెల్ల గెల్చుసాధన మైనబాణమగువా రనుట, అగు స్త్రియః = స్త్రీలు, యత్ నస్యుః=లేకపోయిరేని, సిద్ధా...కన్దరే-సిద్ధ=యోగులచేత, అధ్యాసిత = అధిష్ఠింపఁబడిన - యోగులుండునట్టి యనుట, కన్దరే=గుహలుగలదియు, దీనిచే తపస్సిద్ధి గలిగించున దని సూచితము, హర...ద్రుమే-హర = శివునియొక్క, హిమవత్పర్వత శిఖరమగు కైలాసమున శివుఁడు గాఁపుండును గాన నచటనే యెప్పుడు సన్నిహితుఁడై యుండునట్టి శివునియొక్క యనుట, వృష = (వాహనమైన) యెద్దుయొక్క - నందియొక్క యనుట, స్కన్ద=మూపురముచే, అవరుగ్ణ=విఱువఁబడిన, ద్రుమః = చెట్లుగలదియు-నంది వర్తించుటను జెప్పుటచే దాని నెక్కు శివుఁడును దగ్గఱనే యుండుట సూచితమగుచున్నదిగాన నట్టి శివసన్నిధానముచే నఖిలశ్రేయఃప్రదమైన దని భావము, గఙ్గా...తలే-గఙ్గా=గంగచేత, ధౌత=కడుగఁబడిన, శిలాతల=ఱాతిపట్టులుగలదియు-దీనిచే నతిపవిత్రమైనదని సూచితము, కాఁబట్టియే శ్రేయసి-శ్రేష్ఠమైనదనియు - లేక, శ్రేయస్కర మైనదనియునగు, హిమవతః=మంచుకొండయొక్క, స్థానే=ప్రదేశము, స్థితే (సతి) ఉండఁగా, కః మనస్వీ=ఏబుద్ధిమంతుఁడు, మానం=తనమానము, శిరః...మలినం-శిరః ప్రణామ = తలవంచి నమస్కరించుటచే, మలినం = చెడినదిగా-దుష్టరాజులపాదములకుఁ దలవంచి నమస్కారము సేయుటచే కళంకిత మైనదిగా ('శిరఃప్రణామమలినం మ్లానం' అనుపాఠమున, శిరః=తనతలను, ప్రణామ మలినం=నమస్కారముచే కళంకితమైనదిగా - అనఁగా దుష్టరాజులపాదములకు వందనము సేయుటచే దూషితమై, కావుననే, మ్లానం=వాడినదిగా - ఉత్కర్షలేనిదిగా) కుర్వీత = చేయును-ఎవఁడును జేయఁడనియర్థము. కామునితూపులవలె మరులుగొలుపు జవరాండ్రు లేనిచో మతిమంతులు పుణ్యవంతమైన హిమవంతమున వసించి తపంబుసేసి కడతేఱినవా రగుదురుగాని, రాజులకుఁ తలవంచుకొని కొలిచి బ్రతుకునంత మానమును జెఱుపుకొనువారు గారని భావము. అమోఘ మన్మథాస్త్రములవలె నున్న స్త్రీలను బరిహరించుట కష్టము గాన వారినిబట్టియే మనస్వు లగువారికిని ఇట్టిప్రణామాదిదురవస్థాప్రాప్తి యని యాశయము.

శా. గంగాధౌతశిలాతలంబు హరగోస్కంధప్రదేశాహతో
త్తుంగక్ష్మాజము సిద్ధసేవితగుహాస్తోమంబు శీతాచలో
త్సంగం బుండఁగ నెవ్వఁ డోపు నృపపాదంబుల్ దలందాల్ప సా
రంగీశాపవిలోచనల్ మనసిజాస్త్రంబుల్ సతుల్ లేనిచోన్. 32

తా. బెదరిన కొదమలేడివంటి బెళుకుఁగన్నులఁ జెన్నారుచుఁ గామునితూపులవలె మరులుగొలుపు చెలువలంబట్టియే బుద్ధిమంతు లగువారు సైతము రాజులకుఁ దలవంచి కొలువుసేసి దమమానముఁ దూలఁద్రొచ్చుకొను చున్నారుగాని యట్టికామి

మలు లేనిచో (సిద్ధులచేఁ దద్దయు నొప్పుగువాల కలిమిని) దపస్సిద్ధి కలిగించునదై, (నంది తనలోని ప్రమాథుల నండంద లీలమై నిలుచుటవలన దెలియందగు శివసన్నిధిచే) నతిశ్రేయస్కరంబై, (గంగాజలంబులఁ దడిసిన శిలాతలంబులవలన) అతిపవిత్రమై యొప్పుమంచు కొండ నొకయెడనుండి కదలేటఁ జూతురు గాని యట్లు తలవంచి కొలిచి మానము చెలుపుకొనరు.

శ్లో॥ *సంసార తవ పర్యన్తపదవీ న దవీయసీ।
యన్తరా దుస్తరా నస్యు ర్యది తే మది రేక్షణాః॥ 38

టీ. సంసార=ఓసంసారమా; తే=నీయొక్క, అన్తరా = నడుమ-సముద్రము వంటి నీనడుమ ననుట, దుస్తరాః=తరింపశక్యముకానివారై-మహానదులవలె నతిక్రమించి పోవఁదరము కానివారై, మది రేక్షణాః=స్త్రీలు, నస్యుః యది=లేకపోయిరేని, తవ=నీయొక్క, పర్యన్తపదవీ=పొలిమేర, దవీయసి=మిక్కిలిదూరమైనది, న=కాదు - అనఁగా స్త్రీలునడుమనుండుటచేఁ గలిగినదూరముకంటె మరింత తక్కువదూరముననే నీ చివరియెల్ల యుండుననుట. సంసారము దరిచేరుటకు స్త్రీలు అడ్డుపాటు అగుచూరు-కాన వారిని పరిత్యజించుటచేత నే శ్రేయము కలుగునని భావము. అలం. కావ్యలింగము.

తే. అమితసంసార నీదుపర్యంతపదవి
గతి దలంప దవీయసి గాదు సూవె
యురిధి కీలోన గడవంగ నలవిగాని
ఖంజరీటాయతాక్షులు గలుఁగరేని. 3

తా. ఓసంసారమా! నీపొలిమేరను జేరవలయునన్న నడుమ జవరాండ్ర దాఁటఁగూడరానివారై యున్నారు. వారు లేనియెడల నీయెల్ల యిప్పుడు తోఁచునం దవ్వుగా నుండదు. మిక్కిలి దాపుగానే యుండి యుండును.

---

* ఈశ్లోకమునకు.

'సంసారోదధినిస్తారపదవీ న దవీయసీ।
అన్తరా దుస్తరా నస్యుర్యది రే మదిరేక్షణాః॥

అని పాఠాంతరము. రే = ఓరీ - ఓజనుఁడా యనుట, 'అన్తరా దుస్తరా మదిరేక్ష నస్యుర్యది=నడుమ (అనఁగా సంసారసముద్రమునడుమఁ) గడవరాని వారగు స్త్రీ లేకుండిరేని 'సంసార+ఉదధి నిస్తారపదవీ = సంసారమనెడిసముద్రమును దాఁ మార్గము, దవీయసీ న=మిక్కిలిదూరము కాదు - సమీపమునందే యుండుననుట. స్త్రీ బట్టియే సంసారము తరింపరాని దైనది రెండుపాఠములయందును భావముసమాన

అవ. ఇట్లు స్త్రీలయం దనురక్తికై సంభోగమును వర్ణించి యిపుడు బుద్ధిమంతులకేని స్త్రీలను పరిహరించుట కష్ట మగుటచే నందఱు వారియం దాసక్తులే యగుదురు. అట్టి సంసారులకు శ్రేయస్సు కలుగుట యెట్లు? అని యాశంకించి యాస్త్రీలను అనురక్తిచేఁ గలసియున్నవారికి నిహలోకఫలమును, విరక్తిచే వదలినవారికిఁ బరలోకఫలమును గలుగునని దలఁచి దానిని నిరూపించుటకై యనురక్తి విరక్తి యను రెండుపక్షములను నీవింశతి ముగియువఱకు వర్ణించుచున్నాఁడు.

శ్లో॥ * దిశ వనహరిణీభ్యో వంశకాండచ్ఛవీనాం
కబళ ముపలకోటిచ్ఛిన్నమూలం కుశానామ్।
శుకయువతికపోలాపాండు తాంబూలవల్లీ
దళ మరుణనఖాగ్రైః పాటితం వా వధూభ్యః॥ 34

టీ. (హేజన=ఓయీ! అని అధ్యాహార్యము), వనహరిణీభ్యః = పుణ్యారణ్యమందలి యాఁడుజింకలకు-అచ్చటఁ దపస్సుచేయుటవలన వెఱపులేక లేళ్లు దాపునకు రాఁగా వానికని భావము, వంశకాండచ్ఛవీనాం=వెదురుమోసులయొక్క కాంతి గలవియగు, కుశానాం = దర్భలయొక్క, ఉపల...మూలం-ఉపలకోటి=ఱాతిమొనచేత, ఛిన్న=త్రవ్వఁబడిన, మూలం=మొదలుగల-పుణ్యారణ్యములందు కొడవలి మొదలగు సాధనములు గలుగవు గాన కఱకుకొనలు గలఱాలు సాధనముగాఁ జెప్పఁబడినవని తెలియునది, కబళం = గ్రాసమైనను-కఱకుఱాల కొనలచేఁ ద్రుంపఁబడినవై వెదురుమొలకలవలె నొప్పు దర్భలయొక్క గ్రాసమునుగాని యనుట, వా=లేక, వధూభ్యః= స్త్రీలకు; అరుణనఖ అగ్రైః = ఎఱ్ఱనిగోళ్లకొనలచేత, పాటితం = చీల్పఁబడిన శుక...దళం-శుకయువతి=చిలుకపెంటియొక్క, కపోల = చెక్కిలివలె, ఆపాండు= కొంచెము తెలుపుమించిన పసిమివన్నెగల, తాంబూలవల్లీదళం=తమలపాకును గాని, (శకయువతి, అనుపాఠమున, శకయువతికపోల=శకదేశపుతరుణులయొక్క చెక్కులవలె, ఆపాండు = అంతటఁ దెల్లగానున్న, తాంబూలవల్లీదళం=తమలపాకునుగాని. అని అర్థము), దిశ = ఇమ్ము-ఇచట, నడవులందు లేళ్లకు గఱికపోఁచలు ద్రుంచి యిమ్మనుటచే తపస్సు నాచరించుటయు, జవరాండ్రకు బాగా లిమ్మనుటచే సంసా

* 34-వ శ్లోకముతో లుత 'ఇతి సంభోగవర్ణనమ్. అథపక్షద్వయనిరూపణమ్' అని యవతారిక దాక్షిణాత్యకోశములందుఁ గానిపించెడి. 33-వ శ్లోకముతో సంభోగవర్ణనము ముగియఁగా 34-వది మొదలుకొని 40-యవది వఱకుఁగల యేఁడు శ్లోకములచే పక్షద్వయమును (అనఁగా అనురక్తి విరక్తి యనుపక్షముల రెంటిని) నిరూపించునట్లు ప్రతిజ్ఞ చూపట్టుచున్నది.

రము గలుఁగుటయు సూచితములు. విరక్తితో తపంబైనఁ జలుపుము. అనురక్తితో సంసారమునైనఁ జేయు మనుట. విరక్తియందు తపస్సును ననురక్తియందు సంసారమును అను రెండే పరమసౌఖ్యప్రదములు కాని తక్కినవి కావని భావము. ఇట్లే మీఁద నెల్ల నూహించుకొనునది. గోళ్ళు ఎఱ్ఱనివిగా నుండుట మహాభాగ్యలక్షణమగుటచే సుఖిత్వమును దెలుపుటకై యది యిట 'అరుణనఖాగ్రైః' అని చెప్పఁబడియె. ఇందులకు 'పాణీ పాదతలే రక్తే నేత్రాన్తౌ చ నఖ స్తథా। తాలుజిహ్వాధరోష్ఠంచ సప్తరక్తః సుఖీభవేత్' అను సాముద్రికశ్లోకము ప్రమాణము.

చ. శిలమొన మూలముల్ చిదిమి క చెన్నుగ వేణుకరీరకాంతిచే
లలితములైన దర్భకబళంబులు లేళ్ళకు నిమ్ము కానలోఁ
గలితశకాంగనావిపులగండసుపాండురనాగవల్లికా
దళముల గోళ్ళఁ ద్రుంచి వనితాతతికైన నొసంగు మిమ్ములన్.

తా. ఓయీ! పుణ్యారణ్యమునందు బెదరు లేనిదై దాపునకు వచ్చెడి యాఁడు జింకలకు వెదురుమోసులవలెనిసిమిగల గరికపోఁచలను గఱికుటాళ్ళకొనలచేఁ గోసి మేఁతపెట్టుము-(విరక్తి కలవాఁడవేని నడవికిఁ బోయి తపంబుసేయుమనుట). లేదా, జవరాండ్రకు, ఆఁడుచిలుకలచెక్కిళులవలె నించుక తెలుపుమీఱిన పసిమివన్నె గల తములపాకులను నెఱ్ఱగోటిమొనలచేఁ జీల్చి యిమ్ము-(అనురక్తి గలవాఁడవేని నిండ్లయందు చెలువులతో సంసారము సలుపు మనుట.)

శ్లో॥ *అసారాః సన్త్వేతే విరతివిరసా వాథ విషయా
జుగుప్స్యన్తాం యద్వా నను సకలదోషాస్పద మితి।

---

* పక్షద్వయనిరూపకమైన శ్లోకసప్తకములోని యీ' అసారాః సన్త్వేతే' అను శ్లోకమునకు 'అసారాః సర్వేతే విరతి విరసాః పాపవిషయా జుగుప్స్యన్తాం యద్వా నను సకలదోషాస్పద మితి' అను పాఠాంతరము గ్రహించి యీ పూర్వార్థమునకు 'పాపములైన విషయములెల్ల నసారములనికాని, విరతివిరసములనికాని, సకలదోషాస్పదమనికాని యేవగింపఁబడునుగాక' అని 'జుగుప్స్యన్తామ్' అనునొక క్రియను బట్టి విముక్తిపరముగా నర్థముచేసి యుత్తరార్థమునకు అనురక్తిపరముగా నర్థము చెప్పి యిది పక్షద్వయనిరూపకముగా సమర్థింపఁబడినది. అయినను ఉత్తరార్థము నందు మూఁడవ పాదమున 'పుడమిలో పరహితముకంటె నెక్కుడుపుణ్యము లేదు' అనియు, నాలవపాదమున 'సంసారములో స్త్రీకి మించిన రమ్యవస్తువులేదు' అ యు నున్నవి, ఇందు మొదటిది యేపక్షములోను జేరని సామాన్యవిషయము. రెండ ది మాత్ర మనురక్తిలోఁ జేరినది. ఈరెండును పరస్పరసంబద్ధములుకాక వేఱువే నిబద్ధములైనవి. కాన యీరెంటిని గలిపి యనురక్తముగాఁ జేయుట కల్ప గాంవమేకాని కవిహృదయము కానేరదు. పూర్వార్థమెల్ల విరక్తిపరమైనట్లు ఉ

తథాప్యేత ద్భూమౌ నహి పరహితా త్పుణ్య మధికం
న చాస్మిన్ సంసారే కువలయదృశో రమ్య మపరమ్॥ 35

టీ. ఏతే=ఈప్రసిద్ధములైన, విషయాః=శబ్దాదివిషయములు - లేక, హారచందనాదులు, అసారాః=అస్థిరములుగా-లేక, నిస్సారములుగాఁగాని, అథవా = లేక, విరతివిరసాః = పరిణామసమయమున అనర్థములుగాఁ గాని, సంతు=ఉండుఁగాక, యద్వా=లేక, సకల...స్పదమితి = రాగద్వేషమోహాదిసకలదోషములకుఁ బట్టయినదని గాని, జుగుప్స్యన్తాం=ఏవగింపఁబడును గాక-వెగటుతో విడువఁబడును గాక యనుట. అట్లు విడుచుటచే, 'స్వయంత్యక్తా హ్యేతే శయసుఖ మనన్తం విదధతే'అన్నట్లు. పరమసుఖము లభించును. తథాపి=అయినను-విషయములు నిస్సారములు గాను విరతివిరసములుగాను నుండినను దోషాస్పదములుగా ఏవగింపఁదగినవైనను అనుట,రెండువిషయములుమాత్ర మట్టివి గావనుచున్నాఁడు. అవి యేవన, ఏతత్=ఈ, భూమౌ=భూమియందు, పరహితాత్=ఇతరులకుఁ జేయుహితముకంటె,అధికం=ఎక్కుడైన,పుణ్యం=సుకృతము, నహి=లేదుగదా-'శ్లోకార్ధేన ప్రవక్ష్యామి యదుక్తం గ్రన్థకోటిభిః। పరోపకారః పుణ్యాయ పాపాయ పరపీడనమ్'॥అనుటచేపరహితమే అత్యంతపుణ్యమైనదనుట, అస్మిన్ సంసారే=ఈసంసారమునందును, కువలయ దృశః=కలువకంటికంటె,అపరం = వేఱైన, రమ్యం=మనోహరమైనవస్తువు, న=లేదు-ఇదియే మిక్కిలిమనోహర మనుట, కాఁబట్టి విషయములన్నిటిని దోషములుగాఁ గనుఁగొనినను భూమియందు పరహితము సంసారమునందు స్త్రీఅను రెండువిషయములను మాత్రమట్లుగనుఁగొనఁ రాదనిభావము.

చ. దురితనిదానముల్ సకలదోషగృహంబులు సాహసీనముల్
పరిణతిఘోరముల్ విషయపద్ధతు లెంతయుఁ గుత్సితంబు లి
ద్ధరను బరోపకారసుకృతంబును బోలవు పుణ్యముల్ మనో
హరతరవస్తువుల్ కువలయాక్షులకన్నను గల్గ వెవ్వియున్. 35

తా. ఈశబ్దాదివిషయములను నిస్సారములని కాని, కడపట ననర్థముగలిగించునవని కాని, సకలదోషములకుఁ బట్టయినవని కాని యేవగించి విడిచినను వీనిలో పరోపకారమును పూవుఁబోఁడియు నను రెండుమాత్రమట్టివిగావు. ఏలన నిప్పుడమిని పరహితముకంటె మించినపుణ్యము లేదు. ఈసంసారమున కలువకంటికంటె నింపైనది మరొకటిలేదు. కావున పరహిత మాచరించుచుఁ గాంతలం గూడి సంసారము నడపవలయును.

రార్థ మెల్ల అనురక్తిపరము గావలసియుండఁగా నందు తృతీయపాదవిషయము అప్రసక్తమైనదిగాను ఏకదేశమైనచతుర్థపాదముమాత్రము ప్రకృతిపరముగాను నుండె నేల? పూర్వార్థముయొక్క పాఠాంతరమును అంతగాయుక్తముగాఁ దోఁపదు. కాన శ్లోకము పక్షద్వయనిరూపకము గాదు.

శ్లో॥ మాత్సర్య ముత్సార్య విచార్య కార్య
మార్యాః సమర్యాద మిదం వదంతు।
సేవ్యా నితమ్బాః కిము భూధరాణా
ముత స్మరస్మేరవిలాసినీనామ్॥ 36

టీ. ఆర్యాః=పండితులు-లేక పండితులారా అని సంబోధనపరముగాను గ్రహింపవచ్చును, మాత్సర్యం=అసూయను, ఉత్సార్యం=నిరాకరించి-విడిచియనుట-మాత్సర్యము యథార్థమును జెప్పనీయదుగాన దానినివిడిచియనిభావము, కార్యం=కర్జమును-చేయఁ దగినదాని ననుట, విచార్య=చక్కఁగా నాలోచించి, సమర్యాదం = మర్యాదతోఁ గూడునట్టుగా-అనఁగా సన్మార్గ మను మేరను అతిక్రమింపక యనుట, ఇదం=దీనిని, వదన్తు=చెప్పుదురుగాక. అది యేదనఁగా సేవ్యాః=ఆశ్రయింపఁదగినవి, భూధరాణాం=పర్వతములయొక్క, నితమ్బాః కిము=కటకప్రదేశములా, ఉత =లేక, స్మర...విలాసినీనాం-స్మర=మన్మథునిచే, స్మేర=ఉల్లసిల్లునట్టి-అనఁగా మన్మథమదము మిక్కిలి గల, లేక, స్మర=మన్మథావేశముచే, స్మేర=అందకత్తియ లైన, అనఁగా సంభోగంపుతమిని జూపుచిలునవ్వుచే ముద్దుగులుకు నెమ్మొగము గలవారై యనుట, లేక, ఏవిషయమునందును గుఱిగా నెలకొనక విచ్చలవిడి నందంద యల్లల్ల నీటుగా వెలసి పొలయు కడగంటిచూపులు *స్మేర మనఁబడునుగాన, స్మరస్మేర= మన్మథుఁడు ముఖ్యముగాఁ గలిగి (అనఁగామన్మథునిచే ముఖ్యముగాఁ బురికొలుపఁబడి) యందంద విచ్చలవిడి నీటుగా నొలయుకడగంటిచూపులుగల యనియు నర్థాంతరము, విలాసినీనాం=వగలాండ్రయొక్క, నితమ్బాః=మొలలా-కొండనడుములా, కులుకులాండ్రపిఱుఁదులా యాశ్రయింపఁదగిన వేవి చెప్పుదురుగాక యనిభావము. వైరాగ్యమున్నచో గిరినితంబములును, అది లేనిచో విలాసినీనితంబములును, సేవ్యములని యాశయము. ఇచట వృత్త్యనుప్రాస మను శబ్దాలంకారము. పర్వతకటకములను స్త్రీకటీభాగములను 'నితమ్బాః' అను శ్లిష్టమైన యేకపదముచేతనే చెప్పినాఁడు గాన శ్లేష యనునర్థాలంకారము. మఱియు గిరికటక నారీ కటీభాగములు రెండును ప్రకృతములగుటచేత నీశ్లేష కేవలప్రకృతమైనది. ఒక కాడయందు రెండుపండ్లవలె నొకశబ్దమునందే రెండర్థములు స్ఫురించుటచే నిది యర్థశ్లేషము నగు. మొదటఁజెప్పిన వృత్త్యనుప్రాసమును దానికి విజాతీయమైన యీశ్లేషయు తిలతండులములవలెపరస్పర నిరపేక్షములుగా నుండుటచే సంసృష్టి.

అపరిచ్ఛిన్నవిషయం యదమన్థరమీక్షితమ్ - స్ఫురద్భ్రూపత్రతాయుక్తం
స్మేరమితి కథ్యతే, విషయ మిది యనిలేక, మత్తుచే మందటిలి యరమోడ్చి
కదలుచున్న కనుబొమ్మలును తొంగలిఱెప్పలును గలిగినచూపు స్మేర మనఁబ

ఉ. ఆరయ మత్సరంబు విడనాడి సమంచితకార్యనిశ్చయో
దారవిచారులై పరసరితన్ వచియింతురు గాక సజ్జనుల్
ధారుణి సేవ్యముల్ గిరినితంబములో మఱి కాక మన్మథ
స్మేరవిలాసినీజనవిశేషనితంబములో తలంపఁగన్. 36

తా. ఉండఁదగినవి కొండలకటకములా? లేక, మన్మథమదముచే నల్లల్ల నిటు నటు వాలాడఁ గడగంటిమాట్కులు నిగుడ్చు కులుకులాండ్రు కటిదేశములా? ఈసు విడిచి చక్కఁగా విచారించి పండితులైనవారు మేరతప్పనియట్లు చెప్పుదురుగాక.

శ్లో॥ సంసారే స్వప్నసారే పరిణతితరలే ద్వేగతీ పణ్డితానాం
తత్త్వజ్ఞానామృతామ్భఃప్లవలలితధియాం యాతు కాలః కథఞ్చి
న్నోచేన్ముగ్ధాఙ్గనానాం స్తనజఘనఘనాభోగసమ్భోగినీనాం
స్థూలోపస్థస్థలీషు స్థగితకరతలస్పర్శలీలోద్యమానామ్॥ 37

టీ. స్వప్నసారే=స్వప్నముయొక్క సారమువంటిసారము గలదియు - అనఁగా స్వప్నమువలె మిథ్యాభూతమైన దనుట, పరిణతి తరలే - పరిణతి=పరిమాణమునందు, తరలే=అస్థిరమైనదియు-స్థిరమైన పరిణామము లేనిదనుట - శాశ్వతముకానిదని భావము, సంసారే = సంసారమునందు, (సంసారేస్మిన్నసారే' అనుపాఠమున సారహీనమైన యీసంసారమునందని యర్థము). పణ్డితానాం=పండితులైనవారికి - ఎఱుక గలవారి కనుట, ద్వే=రెండు, గతీ=అవస్థలు - లేక మార్గములు, కలవు అని శేషము, ఆ గతులు రెండేవియో చెప్పుచున్నాఁడు తత్త్వ...ధియాం - తత్త్వజ్ఞాన = తత్త్వజ్ఞానమనెడి, అమృతామ్భః=అమృతమువంటి జలమునందు, ప్లవ=తెప్పవలె, లలిత=మనోహరమైన-లేక, ప్లవ = తెప్పలఁదేలుటయందు, లలిత = ఉల్లాసముగలదియగు '(పరిలులిత' అనుపాఠమున అంతట వర్తించునట్లుచేయఁబడినట్టి-అనఁగా ఆజలమున నంతట నోలలార్పఁబడినట్టి యనుట), ధియాం = బుద్ధిగలవారలకు-తత్త్వజ్ఞానామృతరసమున నెవరిమనస్సు నోలలాడునో యట్టిపండితుల కనుట, కాలః = కాలము, కథఞ్చిత్ = ఎట్లోయొకవిధమున, యాతు=కడచి పోవును గాక-తత్త్వజ్ఞానముచేనుల్లసిల్లుచు కాలము పుత్తురు గాక యనుట - ఇది యొకగతి. నో చేత్ = (ఇట్లు) కాదేని, స్తన...సమ్భోగినీనాం- స్తన=చన్నులయొక్కయు, జఘన=మొలలయొక్కయు, ఘన=గొప్పవియైన, ఆభోగ = పరిపూర్ణతయొక్క-విస్తారముయొక్క, సమ్భోగినీనాం = అనుభవము-లేక ఉపయోగము గలవారైన - విరివిచన్నులను బలుఁదపిఱుఁదులను గలవారైన యనుట 'స్తనఘనజఘనాభోగసమ్భోగినీనాం' అనుపాఠమున. స్తన ..భోగ = చన్నులయొక్కయు మొలలయు విస్తారమునందు - అనఁగా విరివియైన చన్నులయందును బలితంపు పిఱుఁదులయందును, సమ్భోగినీనాం = సంభోగించు నిచ్ఛగలవారైన, లేక, స్తన

ములందును ఘనజఘనములందును, ఆభోగసమ్భోగినీనాం = విస్తరించిన సంభోగేచ్ఛ గలవారైన - అనఁగా కుచమర్దనము అనెడి బాహ్యసంభోగమును రతి యనెడి ఆభ్యంతరసంభోగమును అభిలషించువారైన యనుట - దీనిచే స్త్రీకిని సమానురాగము వ్యక్తమగుచున్నది. ఇది లేనిచో *నాభావము ప్రసక్తించునుగాన నిట్లు స్త్రీపురుషులకు సమానురాగత్వము చెప్పఁబడినదని తెలియునది - 'స్తనఘన...సంసర్గిణీనాం' అనుచో. 'చన్నులయు గొప్పమొలలయు సంసర్గము గలవారైన' యని యర్థము.) ముగ్ధాజనానాం=ముద్దరాండ్రయొక్క - నవయౌవనము తలసూపుచున్న చెలువలయొక్క - స్థూలోపస్థస్థలీషు-స్థూల = బరువుగల-వటువై నిండారిన యనుట, ఉపస్థస్థలీషు = మన్మథగృహస్థానములందు, స్థగిత...ద్యమానాం, స్థగిత=స్థిరమైన-గట్టిగా నెలకొలుపఁబడిన యనుట - లేక, కప్పఁబడిన - తెలియునట్లు ఉంపఁబడిన, కరతల = అఱచేతుల యొక్క, స్పర్శ=తాఁకుడు అనెడి, లీలా=లీలయందు, ఉద్యమానాం = పూనికగల వారికి-మగుదల మర్మస్థానముల విలాసముగాఁ గేల స్పృశించి సుఖమనుభవించు పండితులకనుట, (కాలోయాతు=కాలము జరిగి పోవునుగాక) ఇది రెండవగతి. జ్ఞాననిష్ఠచేఁగాని కామినీగోష్ఠిచేఁ గాని పండితులు కాలము పుచ్చవలయు నని యీ రెండు గతులే యుత్తమములు గాన ఈరెండుతప్ప మఱియొక్క గతిని కాలము పుచ్చరాదనియును భావము. స్థూలోపస్థ' అనుటచే నిచట స్త్రీలకు చిత్రిణీజాతి సూచితమగుచున్నది.

శా. సారం బెక్కడ లేక మిథ్య యగుసంసారంబునన్ మార్గముల్
  బాఱం జూచిన రెండు పండితులకున్ బ్రహ్మానుసంధానయో
  గారూఢత్వము రూపవద్యువతిర మ్యస్థూలమీనధ్వజా
  గారన్యస్తకరారవిందకృతయో గ్యస్పర్శలీలాప్తియున్. 8

తా. సంసారము కలవలె కల్లయైనది, నిలుకడయు లేనిది. కాన యెఱుకగలవారి కిందు నడచుకొనవలసినమార్గములు రెండుగలవు. అవి యేవనఁగా, వారు తమనస్సులను తత్త్వజ్ఞాన మనెడి యమృతరసమున నోలలార్చుచు సుఖముగాఁ గాలము పుచ్చవలయును. ఇట్లు కాదేని వలుఁదచన్నులును బలితంపుఁబిఱుఁదులును గల యౌవనంపు ముద్దరాండ్రతోడ విలాసముగాఁ గ్రీడించుచు నైనను కాలము జరపవలయును.

శ్లో॥ †ఆవాసః క్రియతాం గాఙ్గే పాపహారిణి వారిణి।

---

* 'ఏకత్రైవానురాగశ్చే త్తిర్యఙ్మ్లేచ్ఛగతోఽపివా! యోషితో బహుసక్త్రప్రసాభాస స్త్రిధామతః' అని అభాసము త్రివిధము.

† 'గాఙ్గంవారి మనోహారి మురారిచరణచ్యుతమ్। త్రిపురారిశిరశ్చారి పాపహారి పునాతు మామ్॥' 'పాపాపహారి దురితారి తరఙ్గధారి, దూరప్రసారి ...

స్తనద్వయే తరుణ్యా వా మనోహారిణి హారిణి॥ 38

టీ. పాపహారిణీ=పాపములను హరించునట్టి, గాఙ్గే=గంగానదిని సంబంధించినట్టి, వారిణి=జలమునందు, ఆవాసః=నివాసము, స్నానపానాదులు సేయుచు నా గంగానదియొడ్డున వసించుట యనుట. క్రియతాం=చేయఁబడునుగాక; స్నానపానాదులచే బాహ్యాభ్యంతరశుద్ధి గలిగి స్వర్గాపవర్గములం బొందునుగాన నట్లు చేయఁదగునని భావము. (అథ) వా=లేక, హారిణి=ముత్తెపుసరులుగలదియు, కావుననే, మనోహారిణి=మనస్సును మిక్కిలి హరించునదియు, అగు తరుణ్యాః=జవ్వనియొక్క, స్తనద్వయే=చన్నుదోయియందు, ఆవాసః క్రియతాం = నివాసము చేయఁబడునుగాక - అంటే రమింపఁదగుననుట, తరుణీస్తనముల నాశ్రయించుటయె నిరతిశయసుఖము కలిగించునది గాన నట్లు చేయఁదగునని భావము, ఇట తరుణీశబ్దము గ్రహించుట చన్నుంగవ సోలక బిలితంపుబిగి కలిగియున్నదని తెలుపుటకొఱకని తెలియునది. రతనాల కడియములు బంగరుకడియములు రెండు నెట్లోయట్లే చన్నుఁగవయు ముత్తెపుసరులును నొండొంటికి రామణీయకము కలిగించును గాన చందోయికి 'హారిణి' అని విశేషణము గూర్పఁబడెను. తరుణీశబ్దముచే బిగి తెలుపఁబడెను. ముత్తెపు సరులచే నలరారు బిగువుంగుబ్బలే మిక్కిలి రమించుటకుఁ దగినవని భావము. ఇందు పూర్వార్థమున వృత్త్యనుప్రాసము. ఉత్తరార్థమున భిన్నార్థకము లైన యొక తీరుపదము లే 'హారిణి హారిణి' అని వచ్చుటంబట్టి యమకము. ఈ రెండుశబ్దాలంకారములును బరస్పరనిరపేక్షములుగాన వీనికి సంసృష్టియని తెలియునది.

తే. అఖిలపాతకభయహారి యైనగాంగ
వారియందైన యువమనోహారి యగుచు
హారి యగుకలికి కులుకుమిటారిచన్ను
దోయియందైన వాసంబు సేయువలయు. 38

తా. సకలపాపములను దూలించు గంగాజలంబుల స్నానపానంబులు సేయుచు దాని తీరమున వసించి బాహ్యాంతరశుద్ధినొంది స్వర్గాపవర్గములం బడయందగును.

...పహావిహారి। ఝుఙ్కారకారి హరిపాదరజోవిహారి, గాఙ్గం పునాతు పరితః శుభకారి ...రి॥' అని గంగాజలములు సకలపాపక్షయకరములగుట వర్ణింపఁబడినది. మఱియు ...ని స్వర్గాపవర్గప్రదమని 'సితాసితేసరితే యత్ర సఙ్గతే తత్రాప్లుతాసోదివ ముత్పతన్తి। ...వైతన్వ్యం విసృజన్తి ధీరాస్తేజనాసో అమృతత్వం భజన్తే;' తెల్లని నల్లని నదులు ...ండెచట సంగమించుచున్నవో యందు మునిఁగినవారు దేవలోకమునకుఁ బోవు...రు. అచట నెవరు దేహమును విడుతురో సాధీరులు అపవర్గమును బొందుచున్నా...' అని శ్రుతియు 'గఙ్గాతుఙ్గతరఙ్గిణీ భవభయక్లేశాపహా సర్వదా, మర్త్యానా మవ...హాసాత్పకస్సదపి స్వర్గేఽపి సంస్థాపినీ,' అని స్మృతియు ప్రతిపాదించెడిని.

లేదా, *ముత్తెపుసరులచే నలరారు జవరాలి బిగిగబ్బి గుబ్బలయందు రమించుచు నిహ లోకసుఖము నైనఁ బడయందగును.

అవ. ఇఁక రెండుశ్లోకములచే నిగమించుచున్నాఁడు.

శ్లో॥ కి మిహ బహుభి రుక్తై ర్యుక్తిశూన్యైః ప్రలాపై
ర్ద్వయ మిహ పురుషాణాం సర్వదా సేవనీయమ్।
అభినవమదలీలాలాలసం సున్దరీణాం
స్తన భరపరిఖిన్నం యౌవనం వా వనం వా॥ 83

టి. ఇహ=ఈవిషయమునందు, బహుభిః=అనేకములైన, యుక్తిశూన్యైః=ఒప్పిదము లేనివియు సారహీనములు ననుట, ఉక్తైః=చెప్పబడినవియునగు. ప్రలాపైః=ప్రేలుటలచేత-అనర్థకవచనములచేత ననుట, కిం=ఏమి, ఫల మని శేషము - సారము లేని వట్టి ప్రేలరిమాటలు పెక్కు చెప్పుటవలన మొఱ్ఱపెట్టుకొనుటే కాని మఱియొక్క ఫలము గలుగదనుట, అయితే, ఇహ = ఈలోకమునందు, పురుషాణాం=పురుషులకు, ద్వయం=రెండు, సర్వదా=ఎల్లప్పుడును, ('సర్వథా' అనుపాఠమున అన్ని విధములచేత నని యర్థము), సేవనీయమ్=సేవింపఁదగినది. ఆరెండెవ్వియనఁగాఁ జెప్పుచున్నాఁడు. అభినవ...లాలసఁ-అభినవ=క్రొత్తయైన, మద=మన్మథావేశపుమత్తు యొక్క దానిచేఁ గలిగిన యనుట, లీలా=విలాసములందు, లాలసం = ఆసక్తమైనట్టియు-వలపుసొలపునఁ జేయుచిన్నెలు వన్నెలు గలదియు ననుట, స్తన...భిన్నం-స్తనభర=గుబ్బలబరువుచేత, పరిఖిన్నం=మిగుల బడలినట్టియు, సున్దరీణాం=అందకత్తెలయొక్క, యౌవనం వా=ఎలప్రాయముగాని-ఇచట అచేతనమైన యౌవనమునకు చేతనధర్మములైన లాలసత్వపరిఖిన్నత్వములు కలవు గాని యౌవనవతియొక్క యాధర్మము లాయౌవనమునందు ఉపచరించినవని తెలియునది-మరుఁడు పెరరేపునట్టి పుపొలుపునఁ గ్రొత్తలుగాఁ బొటమరించు కలికిపులుకులు గలదియు, గబ్బిగుబ్బల వ్రేఁగున నల్లల్ల పచరించు చేష్టితములు గలదియు నైనయొలజవ్వనముగాని యనుట, వనంవా=పుణ్యారణ్యముగాని, సేవింపఁదగినది. యని సంబంధము. ఈరెండు పరసుఖప్రదము లని భావము.

చ. కనుఁగొన యుక్తియుక్తములు గానివి మాటలు వేయు నేటికిన్
గొనబుగ రెండు మానవులకున్ భజనార్హములై నవస్తువుల్
వినుత నవీన చారు మదవిభ్రమ లాలస సుందరీజన
స్తనభరఖిన్నమై యమరుయౌవనమున్ వనమున్ వసుంధరన్.

* చనుగుబ్బలే ముత్తెపుసరులకు వన్నె గూర్చుట 'తరుణీస్తన ఏవ దీప్యతే మణిహారావలిరామణీయకమ్' అని శ్రీహర్షుఁడు చెప్పియున్నాఁడు.

తా. సారములేనిపలుమాట లూరక ప్రేలుటవలనఁ బని యేమి? మరువికారంపుసొంపు దళుకొత్త మత్తిలి యొయ్యనొయ్యఁ బొడసూపు నొయ్యారంపుఁగులుకు మీఱుచును, గ్రిక్కిఱియుచన్నుఁగవ వ్రేఁగున నల్లల్ల సోలి క్రాలుచునున్న యందకత్తియల యెలప్రాయం బనుభవించి యిహసుఖంబు నేని, లేదా పుణ్యారణ్యంబుల నిలిచి తపంబు సేసి యాముష్మికసుఖంబు నేని పురుషు లెప్పుడును బొందవలయును గాని యీ రెండుదప్ప వేఱెద్దియును దగదు.

అవ. ఇప్పుడు సారముగాఁ దేలినవిషయమును జెప్పుచున్నాఁడు.

శ్లో॥ సత్యం జనా వచ్మి నపక్షపాతా, ల్లోకేషు సప్తస్వపి తథ్యమేతత్ ।
నాన్య న్మనోహారి నితమ్బినీభ్యో, దుఃఖైకహేతు ర్నచకశ్చి దన్య॥

టీ. హేజనాః = ఓజనులారా, సత్యం = నిజమును, వచ్మి = చెప్పుచున్నాను. పక్షపాతాత్ = పక్షపాతమువలన, న (వచ్మి) = చెప్పను-నిష్పక్షపాతముగా నే చెప్పుచున్నాననుట, సప్త సు లోకేషు అపి = ఏఁడులోకములందును, ఏతత్ = ఇదియే, తథ్యం = సత్యమైనది - అది యేదియో చెప్పుచున్నాఁడు. నితమ్బినీభ్యః = యువతులకంటెను, మనోహారి = మనోహరమైన (వస్తువు), అన్యత్ = మఱియొక్కటి, న(అస్తి) = లేదు. అట్లే వారికంటె, దుఃఖ ఏకహేతుః = దుఃఖములకు ముఖ్యకారణమైనది. అన్యః = మఱియొకటి, న (అస్తి) = కలుగదు, కోభోగో రమణీంవినా, ఇత్యాదులచే రమణియే భోగైకసాధనము గాను, 'బద్ధమూలస్య మూలం హి మహద్వైరతరోః స్త్రియః' అన్నట్లు ఇదియే అనర్థకమూలము గాను నుండుటచే నితంబినులే పరమసుఖమునకుఁ గాని పరమదుఃఖమునకుఁ గాని నిదానమైనవా రని భావము. ఇచట స్త్రీకంటె వేఱైన రమ్యవస్తువును అనర్థహేతువును ఉండియు లేవనఁబడెను. ఇట్లా రెంటియొక్క సంబంధ ముండియు లేదని యసంబంధము చెప్పుటచే అతిశయోక్తి.

తే. తథ్యము వచింతుఁ బక్షపాతమునఁ గాదు
నిఖిలజగములయం దిదియే నిక్కువంబు
తొయ్యలులకన్న రమ్యవస్తువులు లేవు
వారలే కష్టముల కెల్లఁ గారణములు. 40

తా. జనులారా! నేను సత్యమొకటి చెప్పెద. అది చెప్పుట పక్షపాతముచేఁ గాదునుఁడీ. వలుఁదపిఱుదులుగల జవరాండ్రకంటె మనోహరమైనవస్తువును లేదు. వారికంటె దుఃఖకారణ మగువస్తువును గలుగదు. ఇది యిందే కాదు. ఈ సప్తలోకములందును నిజము.

ఈ యైదుశ్లోకములందు పక్షద్వయము నిరూపించుటకు భావ మేమనఁగా, అఖండానందప్రాప్తిలక్షణమైన మోక్షము ముఖ్యపురుషార్థమగుట సర్వసిద్ధాంతసమ్మతము. సకలప్రాణులును స్త్రీపుంసయోగాత్మకమైన కామముచేతనే జనించుటచే

తను మహాత్ములును పితృణవిముక్తికై దానిని పరిగ్రహించుటచేతను కామమును పురుషార్థమని నందికేశ్వర శ్వేతకేతు పాంచాల వాత్స్యాయనాదుల సిద్ధాంతము. అందు ముఖ్యపురుషార్థమైన మోక్షమునకై తత్సాధనములందు ప్రవర్తింపవలయును. లేదా, 'పూర్వాలాభే పరః పరః' అను న్యాయముచొప్పున కామపురుషార్థమునకు సాధనములైనవానియందైన నవశ్యము ప్రవర్తింపవలయునని రెండుపక్షములును జెప్పఁబడినవిగాఁ దెలియునది.

ఇది నీతిశతకమునందు సంభోగవర్ణన మన్నది ద్వితీయవింశతి.

భర్తృహరిసుభాషితము-కామినీగర్హణము.

అవ. 'దుఃఖైక హేతు ర్నచ కశ్చి దన్యః' అని చెప్పినదానినే విస్తరించి నిరూపించుట కిపుడు కామినీగర్హణమును అనఁగా స్త్రీనింద నిరువదిశ్లోకములచేఁ జేయుచున్నాఁడు.

శ్లో॥ కాన్తే త్యుత్పలలోచనేతి విపులశ్రోణీభరే త్యున్నమ
త్పీనోత్తుఙ్గపయోధరేతి సుముఖామ్భోజేతి సుభ్రూ రితి।
దృష్ట్వా ముహ్యతి మోదతేఽభిరమతే ప్రస్తౌతి విద్వానపి
ప్రత్యక్షాఽశుచిభస్త్రికాం స్త్రియ మహో మోహస్య దుశ్చేష్టితమ్

టీ. విద్వాన్ అపి=ఎఱుకగలవాఁడైనను-సారాసారములను విచారించు నేరుగలజ్ఞానవంతుఁడైనను, ఇంకొకరిని జెప్పనేల యనుట, ప్రత్య... త్రికాం-ప్రత్యక్ష ప్రత్యక్షముగా, అశుచిభస్త్రికాం = అపవిత్రమైన తిత్తియైన - మిక్కిలియేవగింపదగినస్వరూపము గలదైన యనుట, ('ప్రత్యక్షామవిపుత్రికాం' అనుపాఠమున, ప్రత్యక్షముగాఁ గనఁబడుచున్న చూరగత్తియైనట్టి-అనఁగా చూరగత్తివలె వేధించునదైనదనుట), స్త్రియం=స్త్రీని. దృష్ట్వా=చూచి, కాన్తా ఇతి = మనోహరమైనదియనియు - చెలువయనియు ననుట, ఉత్పలలోచనా ఇతి=నల్లకలువవంటి కన్నులుగలదనియు, విపులశ్రోణీభరా ఇతి=వలుదపిఱుదులబరువు గలది - అనఁగా బలుపువలుఁదపిఱుదులుగలది యనియు, ఉన్న...ధరేతి-ఉన్నమత్=ఎగయుచున్నదియు-మెగయుచున్నట్టిదియనుట, పీన = బలుపుగలదియు, ఉత్తుఙ్గ = పొడవైనదియు పయోధరా ఇతి = చన్నులుగలదియనియు-చన్నులు పీనోత్తుంగము అగుటచే పైకి యున్నో యన్నట్లు గానిపించునవనుట, ('ఉత్సుకః పీనోత్తుఙ్గపయోధ రేతి' అనుపాఠమున, ఉత్సుకః = తమి గలవాఁడై అని విద్వాంసునికి విశేషణమగును), సుముఖ అమ్భోజా ఇతి-చక్కని మోముదామరగలది యనియు-తామరవలె చక్కనైన నెమో

గలదియనుట, సుభ్రూః ఇతి=తీరైన కనుబొమ్మలు గలదియనియు, మాద్యతి=మోహపడుచున్నాఁడు - మతిమాలిసొగయుచున్నాఁడనుట ('మాద్యతి అనుపాఠమునమత్తుఁడగుచున్నాఁడు - చొక్కి మత్తిలుచున్నాఁడనుట), మోదతే=సంతసిల్లుచున్నాఁడు, అభిరమతే=క్రీడించుచున్నాఁడు, ప్రస్తౌతి = (ముందు చెప్పినట్లుగాని మఱొకరీతిని గాని) పొగడుచున్నాఁడు. కాఁబట్టి, మోహస్య=మోహముయొక్క, దుశ్చేష్టితం=దుర్విలసితము - చెడుసయ్యాటము, అహో=ఆహా! ఆశ్చర్యము-విద్వాంసునిగూడనిట్టివానినిగాఁ జేయుచున్నదే యేమాశ్చర్యమనుట. ఇచట పెక్కు క్రియలు సముచ్చితములగుటచే సముచ్చయాలంకారము.

మ. మలభూయిష్ఠపుఁదోలుబొమ్మ యగు కొమ్మం జూచి విద్వాంసుడుం
బులినశ్రోణి మనోహరస్తని నవాంభోజాస్య నీలోత్పలా
క్షి లతాతన్వి యటంచు మత్తుఁడగు హర్షించున్ రమించున్ బళీ
బళియంచున్ వినుతించు మోహవికృతుల్ భావింపఁగాఁ జిత్రముల్.

తా. ప్రత్యక్షముగా కనుమాలపు తిత్తియై చూపట్టుచున్న స్త్రీని జూచినంతనే సారాసారములు తెలిసినపండితుఁడు సైతము మిక్కిలి యసహ్యపడఁదగిన దాని స్వరూపమును మఱచి చెలువ యనియుఁ, కలువకంటి యనియుఁ వలుఁదపిఱుఁదులాడి యనియు, నుదుటుగబ్బిగుబ్బలాఁడి యనియు, తామరవంటి నెమ్మోము గలదనియు, కామునివిలువలెఁ దీరిచినట్లులున్న కనుబొమలు గలదియనియు, మతి దూలి, చొక్కి, యుబ్బి, దానితోఁ, గ్రీడించుచుఁ బొగడుచున్నాఁడు. * ఆహా! మోహముయొక్క సయ్యాట మేమనవచ్చును?

అవ. మూఁడు శ్లోకములచే దానిస్వరూపమును దూషించుచున్నాఁడు.

శ్లో॥ స్మృతా భవతి తాపాయ దృష్టా చోన్మాదకారిణీ ।
స్పృష్టా భవతి మోహాయ సా నామ దయితా కథమ్! 42

*'అమేధ్యపూర్ణం కృమిజన్తుసఙ్కులం స్వభావదుర్గన్ధ మశౌచ మధ్రువమ్ । కళేబరే మూత్రపురీషభాజనే రమేత మూఢో న రమేత పణ్డితః' అమేధ్యముచే నిండినదియు, పురుగులచే నెఱసినదియు, సహజముగా చెడుకంపుగొట్టునదియు, శుచికానిదియు, నిత్యముకానిదియు, మూత్రపురీషములకు పట్టు అయినదియు నగు బొందియందు మూఢుఁడే రమించునుగాని పండితుఁడు రమింపఁడు; అన్నట్లు, పండితునికి సేవగింపఁదగిన యిట్టి కామినియొక్క కళేబరమునందు రమించుటయే కలుగదు. అయినను మోహము మిక్కిలి ప్రబలమైనదిగాన నట్టివానినిగూడ దానియందు రమింపఁజేయుచున్నదని భావము.

టీ. (యా=ఏది), స్మృతాసతీ=తలంచుకొనఁబడినదగుచు - పురుషునిచే దేశాంతరమున నొకప్పుడు స్మరింపఁబడినదగుచు, తాపాయ=తాపముకొఱకు, భవతి = అగుచున్నదో-తాపముకలిగింపఁజాలిన దగునో యనుట, పిదప, దృష్టాసతీ=చూడఁబడిన దగుచు, ఉన్మాదకారిణీ=చిత్తవిభ్రమము కలిగించునదో - మదికిఁ దత్తఱపాటు కలిగించునది యగునో, స్పృష్టాసతీ = తాఁకఁబడినదగుచు-కౌఁగిలింపఁబడినదగుచు ననుట, మోహాయ=మైనుఱపునకు, భవతి=అగుచున్నదో - పారవశ్యమున బయటి ప్రపంచమును మఱచునట్లు సేయుచున్నదోయనుట, సా=అది - ఆకాంత, కథంనామ=ఎట్లు, దయితా=ప్రియతమ-మనస్సునకింపైనదనుట - ఎట్లును ప్రియతమకాదు; ఉక్తకారణములంబట్టి యప్రియతమయె యగు ననిభావము. ఇచట 'స్మృతా భవతి తాపాయ' ఇత్యాదిపదార్థములు 'సా దయితా కథం' అను పదార్థమునకు విశేషణగతిని హేతువు లగుటచే నలంకారము కావ్యలింగము.

క. తనుఁ దలఁచినఁ జరితాపము
 గనుఁగొనఁ జిత్తభ్రమంబుఁ గ గడువేఁడుక ము
 ట్టిన మోహంబు నొసంగెడు
 వనిత దయిత యనుచుఁ బలుక వచ్చునె జగతిన్. 42

తా. దేశాంతరమునందుండి యొకానొకప్పుడు మనకామినిని దలంచుకొందుమేని నది తోడనే మదనతాపము పుట్టించును. దానినిఁ గన్నులారఁ జూచితిమా మతిని దత్తరపఱిచి కలఁచును. వచ్చి కౌఁగిలించితిమా యంతయు మఱచి పారవశ్యము నొందునట్లు చేయును. ఇట్టిది ప్రియురాలని యెట్లు చెప్పవచ్చును?

శ్లో॥ తావదేవామృతమయీ యావల్లోచనగోచరా
 చక్షుష్పథా దతీతాతు విషాద ప్యతిచర్యతే॥

టీ. యావత్=ఎంతవఱకు, లోచనగోచరా=కంటికిఁ గనఁబడునది యగునో తావదేవ=అంతవఱకే, అమృతమయీ=అమృతమైనదిగా నుండును - అమృతమువలె మిక్కిలి మధురముగా నుండుననుట, చక్షుఃపథాత్=కంటియొక్క త్రోవనుండిమా[illegible] మేరనుండి యనుట, అతీతాతు=కడచిపోయినదైతేనో, విషాదపి = విషమునకంటె కాలకూటవిషమునకంటెను, అతిచర్యతే=అతిశయించిన దగును-దానివలె ప్రాణ[illegible] నఱచుననుట. ఇచట వధువు అమృతమయిగాను విషాతిరిక్తముగానునుండు సంబంధ[illegible] లేకున్నను సంబంధ మున్నట్లు చెప్పుటచే నలంకార మతిశయోక్తి.

తే. ఎంతలో నింతి కన్నుల యెదుట నిలుచు
 నంతలో నింపు వాటించు నమృతమట్ల

కాక లోచనమార్గంబు గడచెనేని
గరళమునకన్నఁ బ్రాణసంకటముఁ జేయు. 48

తా. కాంత కంటికి నగపడుచుండునంతవఱకె యమృతమువలె నింపుసొంపు గూర్చుచుండును. కంటికి మఱుఁగయ్యెనా కాలకూటమునకు మించి ప్రాణముల నలంచును.

అవ. చెప్పినయర్థమునే మఱొకరీతిని జెప్పుచున్నాఁడు.

శ్లో॥ నామృతం న విషం కిఞ్చి దేకాం ముక్త్వా నితమ్బినీమ్।
సైవామృతలతా యుక్తా వియుక్తా విషవల్లరీ॥ 44

టీ. నితమ్బినీం=చక్కనిపిఱుఁదులు గలదానిని-కాంతను, ఏకాం=ఒక్కతెను, ముక్త్వా=విడిచి, అమృతం=అమృతమనునది, కిఞ్చిత్=ఏదిగాని, న=లేదు, విషం=విషమునునది, కిఞ్చిత్=ఏదిగాని, న=లేదు-స్త్రీతప్ప అమృతముగాని విషముగాని వేఱొకటి లేదు-ఇదియే అమృతమును విషమును అగు ననుట-అమృతమువంటిదియు విషమువంటిదియు నగునని భావము. అగుట యెట్లనఁగాఁ జెప్పుచున్నాఁడు. యుక్తా (చేత్) =కూడఁబడియుండినది (అగునేని), సాఏవ=అదియే-ఆనితంబినియే-ఆకని అమృలతా= అమృతపు తీఁగ-సంజీవిని-యగుననుట, వియుక్తా (చేత్) =ఎడఁబాయఁబడినది (యగునేని), విషవల్లరీ=విషపుతీఁగ, అగును=ప్రాణాపహారిణి యగుననుట. ('యుక్తా'అనుటకు 'రక్తా' యనియు 'వియుక్తా' అనుటకు 'విరక్తా' యనియు పాఠాంతరములు. అప్పుడు, రక్తా=అనురాగము గలదియనియు, విరక్తా = అనురాగములేనిది యనియు నర్థము.) అమృతలతవలె బ్రతికించునదియు విషవల్లరివలెఁ బంపునదియు నగు ననుట. నితంబినియేకాక వేఱైనయమృతమును విషమును లోకమునఁ గలిగియున్నవి. ఇట్లు వేఱైన యమృతవిషములకుఁ గలిగి యుండునట్టి సంబంధ ముండియు 'నామృతం నవిషం' అని అవి లేవనెడి యసంబంధమును జెప్పుటచే నిచట నలంకార మతిశయోక్తి. ఉత్తరార్థమునందు, నితంబినిని అమృతలతగాను విషవల్లరిగాను రూపించుటచే నలంకారము రూపకము. 'యుక్తా' 'వియుక్తా' అను పదార్థములే హేతువులై అమృతలతాత్వవిషవల్లరీత్వములను సమర్థించుటచే నలంకారము కావ్యలింగమును దెలియునది. 'యుక్తావియుక్తా, అని హేతువులు ప్రతిపాదించు నీ కావ్యలింగముచేతనే 'అమృతలతా' 'విషవల్లరీ' అని రూపణములుసేయు రూపకాలంకారము ఉత్థాపితమైనది. నితంబినినే అమృతలతగాను విషవల్లరిగాను నీరూపకము రూపించుటచే, 'నామృతం నవిషం కిఞ్చిత్' 'మఱొకయమృతమును లేదు విషమును లేదు' అను అతిశయోక్తి యుత్థాపితమైనది గాన నిది రూపకానుప్రాణిత మగును. ఇట్లు అలంకారములు పరస్పరాపేక్షితములై యుండుటంజేసి సంకర మనియుఁ దెలియునది.

ఆ. పడఁతి యొక్కదాని కై విడిచి యుంచుక యమృ
తంబు లేదు భువి విషంబు లేదు
అమృతలత లతాంగి యనురాగవతి యైనఁ
గాక మెలఁగెనేని గరళవల్లి. 44

తా. బలితంపుపిఱుఁదులు గలయొమ్మెలాఁడి కూడియుండునప్పు డమృత లతవలె ప్రాణముల నెలకొలుపుచున్నది. ఎడఁబాసినయెడల విషవల్లరివలె ప్రాణముల నఱంచుచున్నది. కాఁబట్టి యిదితప్ప నమృతముగాని విషముగాని వేఱొకటిలేదు.

అవ. స్త్రీ యనెడుయంత్రమును సృజించినవానిని దూషించుచున్నాఁడు.

శ్లో॥ ఆవర్తః సంశయానా మవినయభవనం పట్టణం సాహసానాం
దోషాణాంసన్నిధానం కపటశతమయం క్షేత్ర మప్రత్యయానామ్।
స్వర్గద్వారస్య విఘ్నో నరకపురముఖం సర్వమాయాకరణ్డం
స్త్రీయన్త్రం కేన సృష్టం విష మమృతమయం ప్రాణిలోకస్య పాశః॥

టీ. సంశయానాం=సందేహములయొక్క, ఆవర్తః=సుడియు-సుడి త్రిప్పునట్లు ఎడతెగని సందేహములచే మనస్సును త్రిప్పునదియు, అవినయభవనం=అవినయములకు నిల్లు అయినదియు-వినయము లేక వర్తించునదనుట. సాహసానాం=తెగుదారితనములకు, పట్టణం=పట్టణమైనదియు, దోషాణాం=రాగద్వేషాదిదోషములకు, సన్నిధానం=అక్షయమైననిధి యైనదియు - తఱుఁగనిఁపాతఱ యైనదనుట - దీనియందలి దోషములెన్నఁటికిఁదఱుఁగవనుట-లెక్కింపరాని దోషములకు పట్టు అయినదని భావము, కపటశతమయం=పెక్కులైన కపటములచే మిక్కిలి యైనదియు- నిలువెల్ల కపటములే కొనపలువిధములైన కపటముల నిండే చూడఁగలుగు నని భావము, అప్రత్యయానాం = అవిశ్వాసములకు, క్షేత్రం=పుట్టుచోటు-అవిశ్వాసములను పెక్కు పుట్టించునది యనుట, స్వర్గద్వారస్య=స్వర్గలోకప్రాప్తికి సాధనమైనదానికి, విఘ్నః=అడ్డపాటుఅయినదియు. నరకపురముఖం=యమలోకమునకు ద్వారమైనదియు - నరకము గలిగించునది యనుట సర్వమాయాకరణ్డం=సమస్తములైన యింద్రజాలాది మాయలకు పెట్టియ యైనదియు పెట్టియవలె నన్నివిధములైన మాయలను సంగ్రహించి యున్నది యనుట, అమృతమయం=అమృతరూపముగా నున్నట్టి, విషం=విషమైనదియు-బయటికి నమృతమువలె దోఁచుచు లోపల విచారింపఁగా విషప్రాయమైనది యనుట, ప్రాణిలోకస్య=జనసమూహమునకు, పాశః=పాశమైనదియు సంబంధించు సాధనమనుట, అగు, స్త్రీయన్త్రం=స్త్రీయనెడి జంత్రము, కేన=ఎవ్వనిచేత, సృష్టం=నిర్మింపఁబడినది-ఇట్టి యనర్థావహమై యంత్రము నిర్మించుట కుల్పితమే యగునుగాన అట్టికుల్పితుఁ డెవ్వఁ డని ప్రశ్నము

లేక, బ్రహ్మయే యిట్టిదుష్టయంత్రమును నిర్మించినవాఁడేని యాతని నామము నుచ్చ రించుటయుఁ దగదుగాన 'కేన' అని అనిర్దిష్టముగాఁ జెప్పఁబడినదనియు గ్రహింప వచ్చును. ఇచ్చట స్త్రీయంత్రమున పట్టణాదిరూపణము లుండుటచే నిరవయవరూప కాలంకారము.

మ. నరకద్వారము సాహసాకరము పుణ్యస్వర్గవిఘ్నంబు దు
స్తరమాయాశతపేటి దంభనిధి దోషస్థాన మప్రత్యయో
త్కరసుక్షేత్రము కాలకూట మమృతాకారంబు స్త్రీయంత్రమున్
ధర నెవ్వాఁడు సృజించెఁ బూరుషగళోద్యద్బంధక్రియాపాశమున్.

తా. ఎడతెగనిసందేహములను బుట్టించి మనస్సును సుళ్ళఁబెట్టునదియు, అవి నయములకు నునికిపట్టయినదియు, సాహసములకు వీడైనదియు, పలువగల కపట ములు నిలువెల్లఁ గలదియు, అవిశ్వాసములను బుట్టించునదియు, స్వర్గప్రాప్తికి సాధ నములైనవాని నెల్లఁ జెఱుపునదియు, నరకమును గలిగించు సాధనమైనదియు, సకల మాయలను సేకరించి పెట్టియున్న పెట్టియవంటిదియు,బయటికమృతమువలె నుండియు లోపల విషప్రాయమై యుండునదియు, జనసముదాయమునకెల్ల బంధనమైనదియు నగు స్త్రీయనెడియంత్రమును గుర్తెఱుఁగ డెవఁడు నిర్మించెనో తెలియరాదు.

ఇవ ఇట్లు కపటమునకే పాలుపడి యున్న స్త్రీయంత్రమును మఱియొక్కవిధమైనదిగా పొగడుకవుల విస్తారవర్ణనముచే మోసపోయి మూఢుఁడు అనువర్తించుచున్నాఁడని చెప్పుచున్నాఁడు.

శ్లో॥ నో సత్యేన మృగాఙ్క ఏష వదనీభూతో న చేన్దీవర
ద్వన్ద్వం లోచనతాం గతం న కనకైర ప్యఙ్గయష్టిః కృతా।
కిన్త్వేవం కవిభిః ప్రతారితమనా స్తత్త్వం విజానన్నపి
త్వఙ్మాంసాస్థిమయం వపు ర్మృగదృశాం మన్దో జనః సేవతే॥ 46

టీ. ఏషః=ఈ కనఁబడుచున్న యనుట, మృగాఙ్కః = చంద్రుఁడు, సత్యే న=యథార్థముగా, వదనీభూతః=ముఖముగా నైనవాఁడు - ముఖముగా పరిణమించిన వాఁడనుట, నో=కాదు, ఇన్దీవరద్వన్ద్వం=రెండునల్లగలువలు, లోచనతాం=లోచనభా వము-కన్నగుటను, గతంనచ=పొందినదియుఁగాదు-రెండుకలువలు కందోయిగాఁ బరి ణమింపలేదనుట, కనకైః=బంగరుతీఁగలచేత-లేక, సంపెంగపూవులచేత, 'అథ చా మ్పేయశ్చమ్పకో హేమపుష్పకః' అని యమరుఁడు, అఙ్గయష్టిః = దేహము, కృతా న=చేయఁబడినది కాదు. 'కాపిచామ్పేయగౌరీ' అని సంపెంగవన్నె గలిగియుండుట పద్మినీలక్షణము, కిన్తు=అయితే, ఏవం=ఇట్లు-మొగము చంద్రుఁడు, కన్నులు నల్లగలు

వలు, మేను బంగారు అని యీప్రకారమున, కవిభిః = (మాటనేర్పుగల) కవుల చేత, ప్రతారితమనాః = వంచింపఁబడినమనస్సు గలవాఁడై - వారివర్ణనములు మది నమ్మి మోహమునొందినవాఁడై యనుట. మన్దః = మూఢుఁడగు, జనః = జనుఁడు, తత్త్వం=కలరూపును, విజానన్ అపి = తెలియువాఁడైనను - ఈ మొగముచంద్రుఁడు గాదు పోలికచేత నట్లు చెప్పఁబడినది యని ముఖాదుల కలరూపును నెఱుఁగుచున్న వాఁ డయ్యు ననుట, త్వ...మయం-త్వక్=తోలు, మాంస=కండ, అస్థి=ఎముకలు, మయం=వీనిచే నైనట్టి మిక్కిలి యేవగింపఁదగినదైనను అనుట, మృగదృశాం=స్త్రీల యొక్క, వపుః=కళేబరమును-బొందిని, సేవతే=సేవించుచున్నాఁడు-సంభోగించుట కై చేసుకొనుచున్నాఁడు. ఎఱుక కలవాఁడో యట్లు దానింగైకొనఁ డనుట, ఇచట 'ప్రతారితమనాః' అనుపదార్థము విశేషణగతిచే త్వఙ్మాంసాస్థిమయవపుః సేవనము అను పదార్థమునకు హేతువగుటచే నలంకారము కావ్యలింగము.

చ. అలనెల కామినీవదనసీమ జనియింపఁగ లేదు కల్వలున్
నెలఁతకు గన్నులై యునికి నిక్కము గాదు కడానిచే నొడల్
వలనుగ జేయలేదు కవివంచితమానసుఁడై వివేకియున్
మలమలినాంగనాతనుసమాశ్రయుఁడై విహరించు మందతన్.

తా. నిజము విచారింపఁగా చంద్రుఁడు స్త్రీయొక్క మొగమైనవాఁడుగాఁడు. దానికన్నులు నల్లగలువలు కావు. దాని మెయితీఁగయు మిసిమిబంగారముతోఁ జేయఁ బడినదిగాదు. అయితే కవులు వానిని అట్లు వర్ణింపఁగా మూఢుఁడు విని మతిమాలి స్త్రీశరీరము తోలు, కండ, యెముకలతో నైనదని తెలిసినవాఁడయ్యు దానినే సేవించుచున్నాఁడు.

అవ. పురుషులు స్త్రీని జూచి భ్రమించుటను దృష్టాంతపూర్వకముగాఁ జెప్పుచున్నాఁడు.

శ్లో॥ లీలావతీనాం సహజా విలాసాస్త ఏవ మూఢస్య హృదిస్ఫురన్తి।
రాగో నలిన్యాహి నిసర్గసిద్ధస్తత్ర భ్రమత్యేవ ముధా షడంఘ్రిః॥

టీ. లీలావతీనాం=విలాసినులయొక్క, విలాసాః=విభ్రమములు-ఒయ్యారంపు నగలనుట, (స్వభావాః' అనుపాఠమున కటాక్షభ్రూవిక్షేపాదిధర్మములని యర్థము). సహజాః = కూడఁబుట్టినవి - వారికి స్వభావసిద్ధములైనవే కాని తెచ్చిపెట్టుకొన్న కావనుట, తేఏవ=అవియే ఆ సహజములైనట్టి విలాసములే మూఢస్య=తెలివిలేనివాని యొక్క. హృది=మనస్సునందు, స్ఫురన్తి=ప్రకాశించుచున్నవి, అవి తన్ను గూర్చి చేయఁబడినవిగా వానిమనస్సునందు ప్రకాశించుననుట, ఇట్లు స్ఫురించుట వ్యర్థమే యగు నెట్లనఁగా, నలిన్యాః = తామరతీఁగయొక్క, రాగః=అనురాగము-ఎఱుపు అనియాశయము, నిసర్గసిద్ధః = స్వభావముచేతనే కలిగినదిగదా, షడంఘ్రిః = తుమ్మెద

ముధా ఏవ = వ్యర్థముగానే, తత్ర = ఆతామరతీఁగయందు, భ్రమతి=తిరుగాడుచున్నది. తన్ను గుఱించియే యాతామరకు రాగముగలిగినదని భ్రమించి దానిఁజుట్టి తిరుగుననుట, నిజముగా తామరతీఁగెకు తుమ్మెదయెడ రాగము లేదుగాన నది భ్రమించుట వ్యర్థమే యని భావము. ఇట రాగమనఁగా ఎఱుపనియు నది తామరతీఁగెకు స్వభావసిద్ధమైన దనియు భావము.

ఇచట రెండువాక్యములందు బింబప్రతిబింబభావముచే సామ్యమును నిర్దేశించుట వలన దృష్టాంత మలంకారము. ఎఱు పనెడిరాగమునకు అనురక్తియనెడు రాగమునకు భేదముండియు శ్లేషచేనైన యభేదాధ్యవసాయమువలన నతిశయోక్తి. దానిచే 'భ్రమత్యేవ' అని భ్రాంతిమదలంకారము నిర్వహింపఁబడియె. ఈ భ్రాంతిమంతముచే, ప్రస్తుతములైన నళినీషట్పదములవలన అప్రస్తుతములైన కామినీ విటులను దోఁపించు సమాసోక్తి ఉజ్జీవితమైనది. ఇది పూర్వోక్తదృష్టాంతమునకు అంగ మగుటచే సంకరము నూహ్యము.

తే. లలిత మైనట్టిలీల లీలావతులకు
సహజ మది మూఢునకు మది నసదడించుఁ
బద్మినికి రాగగరిమ స్వాభావికంబు
తేఁటి పనిలేక దానిలోఁ దిరుగుచుండు. 47

తా. తామరతీఁగెకు రాగము సహజమైనదిగానున్నను అది తన్ను గుఱించినదిగాఁ దలఁచి తుమ్మెద దానియందు భ్రమించుచున్నట్లు లీలావతులకు నొయ్యారంపు వగలుకూడ బుట్టినవే యైనను మూఢున కవి యట్టివిగాఁ దెలియక తన్నుగుఱించి పచరింపఁబడినవిగా మనస్సునఁ దోఁచుచుండును.

అవ, పైకి సొగసైనదిగాఁ దోఁచుఁచెలువల మొగంబును జూచి మోహపడరా దనుచున్నాఁడు.

శ్లో॥ యదేత త్పూర్ణేందుద్యుతిహర ముదారాకృతి పరం
ముఖాబ్జం తన్వఙ్గ్యాః కిల వసతి యత్రాధరమధు
ఇదం త త్కింపాకద్రుమఫల మిదానీ మతిరసం
వ్యతీతేఽస్మి న్కాలే విషమివ భవిష్య త్యసుఖదమ్॥ 48

టీ. యద్ ఏతత్ =ఏ యీ, తన్వఙ్గ్యాః = స్త్రీయొక్క, ముఖ అబ్జం = మోముఁదామర-తామరవంటిసెమ్మొగ మనుట, పూర్ణ... హరం-పూర్ణేందు = నిండుచందురుని యొక్క, ద్యుతి = కాంతిని, హరం = దొంగిలునదియు-నిండుచందురునికి సాటియైనది యనుట, తామర నిండుచందురునికాంతి హరించుట విరుద్ధమని ధ్వని, పరం... దియు, ఉదారఆకృతి=రమ్యమైన ఆకారముగలదియు, యత్ర=ఎందు-ఏ వ...

వం బనుట, అధరమధు=మోవితేనియ, వసతి కిల = ఉన్నదియందురో-ఉన్నది యని లోకు లనుటేకాని యెప్పుడు ననుభవింపఁబడినది కాదు. ప్రసిద్ధమైన తామరయందు పూఁదేనె యున్నది. ఈముఖతామరసమందో అది వార్తామాత్రమే కాని వాస్తవము కాదనుట, తత్ ఇదం=అయిది - ఆయీముఖాబ్జ మనుట. కింపాక...ఫలం-కింపాక ద్రుమ=ముసిఁడిచెట్టుయొక్క, ఫలం = ఫలమైనది ('కింపాకః స్యా న్మహాకాళః' అని హలాయుధుఁడు 'విషముష్టా నిరర్థకేచ' అని శబ్దరత్నకోశము. ముసిఁడిపండగుట యెట్లనఁగాఁ జెప్పుచున్నాఁడు.), ఇదానీం=ఇప్పుడు-భక్షించుకాలమున అవి ముసిఁడి పరముగాను-అనుభవింపఁదగిన యీ యౌవనకాలమునం దని ముఖాబ్జపరముగాను గ్రాహ్యము, అతిరసం=మిక్కిలియు మాధుర్యాదిగుణము గలది-మిక్కిలియు, ననురక్తి గొలుపునదనుట, అయితే, అస్మిన్ కాలే = ఈ యనుభవింపఁబడు కాలము-యౌవన సమయ మనుట, అతీతేతి=కడచిన దగుచుండఁగా, విషమివ=విషమువలె,అసుఖదం= దుఃఖమునిచ్చునది, భవిష్యతి=అగును, ముసిఁడిపండువలె భుజించునపుడతిమధురముగా నుండి పరిణామమున విషతుల్య మైనట్లు తరుణీ ముఖాబ్జమును అనుభవయోగ్యమైన యౌవనసమయమందు నత్రిపేమావహమై యది జాఱినపిదప విషమువలెదుఃఖావహమగు నని భావము.

శ్లో. రాకాకైరవమిత్రకాంతిహరమై కరమ్యాధరోష్ఠామృతా
స్తోకంబై విలసిల్లు చున్నరమణీశుంభన్ముఖాబ్జంబు కిం
పాకక్ష్మాజఫలం బగున్ రుచిరమై క్రప్రారంభకాలంబునం
గాకోలంబు తెఱంగునన్ నరులకుం గష్టం బొసంగుంగుదిన్. 48

తా. నిండుచందురుసిం బోలునదియు, నింపారురూపు గలదనియుఁ మోవియందు దేనియ గలదియనియుఁ జెప్పఁబడు తీఁగబోఁడియొక్క యీమోముఁదామర, ముసిఁడి పండువలె అనుభవింపఁబడు (యౌవన) కాలమున మిక్కిలి రసవంతముగా నుండి యీ (యౌవన) కాలము కడచిపోవగా, విషమువలె దుఃఖప్రద మగును.

అవ. ఇప్పుడు దీనిని అనర్థమును గలిగించు నొకనదిగా నిరూపించి తన్మూలమున పరిత్యజింపఁదగినదిగాఁ జెప్పుచున్నాఁడు.

శ్లో॥ ఉన్మీలత్త్రివళీతరఙ్గవలయా ప్రోత్తుఙ్గపీనస్తన
ద్వన్ద్వే నోద్యతచక్రవాకయుగళా వక్త్రాంబుజోద్భాసినీ।
కాన్తాకారధరా నదీయ మభితః క్రూరాశయా నేష్యతే
సంసారార్ణవమజ్జనం యది తదా దూరేణ సన్త్యజ్యతామ్॥ 49

టీ. ఉన్మీలత్...వలయా-ఉన్మీలత్=పొడసూపుచున్న, త్రివళి=మూఁడువళు రఙ్గ=అలలయొక్క,వలయా = పంక్తులుగలదియు, ప్రోత్తు...ద్వేన-ప్రోత్తు ...పొడవైనదియు, పీన = బలిసినదియునగు, స్తనద్వన్ద్వేన=చనుఁగవచేత

ఇట్టిచన్నుఁగవ యనెడి నెపముచేత ననుట, ఉద్య...గళా-ఉద్యత=పైకినిక్కిన, చక్రవాక=చక్రవాకపక్షులయొక్క, యుగళా=జతగలదియు-మిక్కిలి పొడవుగా నిక్కుచున్న గబ్బిగుబ్బదోయి యనెడి పైకి నెగయు జక్కవకవ గలది యని భావము, స్తనద్వంద్వము ప్రోత్తుంగ మనుటకుసరిగా చక్రవాకముల నుద్యమలని చెప్పినాఁడు, వక్త్రా...సినీ-వక్త్రఅమ్బుజ=మొగ మనెడి తామరచేత, ఉద్భాసినీ = ప్రకాశించుచున్నదియు, అభితః=అంతటను, క్రూర ఆశయా=(నదీపక్షమున) ఘాతుకజంతువులకు (హింసకులు పొందదగినవానికి) స్థానమైనవియు - (స్త్రీపక్షమున) కఠినమైన హృదయముగలదియు (నృశంసోఘాతుకఃక్రూర' అనియు 'కర్కశం కఠినంక్రూరం కఠోరమ్' అనియు నమరుఁడు క్రూరాత్రనావేక్ష్యతే' అనుపాఠమున 'క్రూరా' అనుటకు పూర్వోక్తములైనయర్థములే గ్రాహ్యములు. అత్ర = ఈలోకమునం దని యర్థము), కాన్తాకారధరా=కాంతరూపమును దాల్చినదియు నగు, ఇయం = ఈ - ఈయగపడుచున్నయనుట, నదీ=ఏఱు-వళులనెడియలలును నిక్కుచన్నుఁగవ యనెడి నెగయు జక్కవగవయు మొగ మనెడి తామరయుఁ గల స్త్రీయనెడి యీ నది యనుట, సంసారార్ణవమజ్జనం - సంసారార్ణవ = సంసారమనెడి సముద్రమునందు, మజ్జనం=మునుఁగుట, యదిన ఇష్యతే=కోరఁబడదేని, తదా=అప్పుడు-అట్లుసంసారసముద్రమున మునుఁగ నపేక్షింపనిపక్షమునం దనుట, దూరేణ=దూరముగా, సన్త్యజ్యతాం=మిక్కిలి విడువఁబడునుగాక నదులు సముద్రమునకుఁ బోవునట్లు ఈ స్త్రీ యనెడినది సంసార మనెడి సముద్రమునకుఁ బోవును. ఈస్త్రీని నాశ్రయించిన యెడల నది సంసారమునఁ గొనిపోయి ముంచునుగాన నాసముద్రమున మునుఁగ నిచ్ఛగింపనివాఁ డీనదిని మిక్కిలిదూరముననే విడిచిపెట్టదగు నని భావము. స్త్రీయే సంసారమూలముగాన సంసారము గోరనివారు స్త్రీని మిక్కిలి పరిత్యజింపదలయునని భావము. ఇచట స్త్రీని నదిగాను దానిఁభులు పొందలైనవానిని నదియొక్కయలల పొందలైనవానినిగాను, అది కొంపోవు సంసారమును ప్రవహించు సముద్రముగాను నిరూపించుటచే సావయవరూపక మలంకారము.

ఉ. చన్నులు చక్రవాకములు ♦ చక్కనిమోముఁ గరంబు లబ్జముల్
గన్నులు మీలు నాభి సుడి ♦ గాఢనితంబము సైకతంబుగా
నెన్నికఁ గన్నబోటి యను ♦ నేటికి దవ్వుల నున్కి చాల మే
లెన్న భవాబ్ధిమజ్జన మ ♦ దేమియుఁ గోరని వారి కిమ్మహిన్. 49

తా. వళులనెడియలలును నిక్కువలుఁ దచన్నుగవ యను నెగయుచున్న జక్కవదోయియును, మొగ మనెడి తామరయుఁ గలిగి యంతటఁ గ్రూరజంతువులకు నాశ్రయమై (కఠినహృదయముగలదై) యుండు కామిని యనెడి యీనది సంసారమనెడి సముద్రమునకుఁ గొనిపోవునది కాఁబట్టి యాసముద్రమున మునుంగఁగోరని వారీనదిని మిక్కిలి దూరముగానే విడిచిపెట్టఁదగును.

అవ. స్త్రీలు నమ్మఁదగినవారు గా రనుటకు మఱియు హేతువులు రెండుశ్లోకములచేఁ జెప్పుచున్నాఁడు.

శ్లో॥ జల్పన్తి సార్ధమన్యేన పశ్యన్త్యన్యం సవిభ్రమాః ।
హృద్గతం చిన్తయన్త్యన్యం ప్రియః కో నామ యోషితామ్॥ 50

టీ. (స్త్రీలు), అన్యేనసార్ధం=ఒకపురుషునితోడ, జల్పన్తి=మాటలాడుదురు సవిభ్రమాః=విలాసముతోఁ గూడినవారై-కులుకుబెళుకులు చూపుచుననుట, అన్యం=మఱొకనిని, పశ్యన్తి=చూతురు, హృద్గతం=మనస్సునందుండెడి, అన్యం = ఇంకొకనిని, చిన్తయన్తి=తలఁచుకొనుచుందురు. కాఁబట్టి, యోషితాం=స్త్రీలకు, ప్రియః = ప్రియుఁడైనవాఁడు - నిలుకడగా మిక్కిలి ప్రియుఁడై యుండునట్టివాఁ డనుట, కోనామ=ఎవ్వఁడు-ఎవఁడును లేడనుట.

తే. ఒకనితోఁ గూడి భాషింతు రొక్కనరునిఁ
జూతురు విలాససంపద సొంపుగులుక
మఱియు నొక్కనిఁ దలఁతురు మనసులోనఁ
గూర్చుప్రియుఁ డెవ్వఁడో ముద్దుగుమ్మలకును. 50

తా. కాంత లొకరితో నెయ్యముమీఱ మాటలాడుదురు. మఱొకని నొయ్యారముగాఁ జూతురు. ఇంకొకని మనస్సునఁ దలంచుచుందురు. కాఁబట్టి వారికి నియతముగాఁ బ్రియుఁ డైనవాఁ డెవ్వఁడును లేఁడు.

అవ. స్త్రీని సర్పముగా నిరూపించి చెలికానికి వెఱపు గలిగించుచు దానికి దూరముగాఁ దొలఁగి పొమ్మని యుపదేశించుచున్నాఁడు.

శ్లో॥ అపసర సఖే దూరా దస్మా త్కటాక్షవిషానలా
త్ప్రకృతివిషమా ద్యోషిత్సర్పా ద్విలాసఫణాభృతః
ఇతరఫణినా దష్టః శక్య శ్చికిత్సితు మౌషధై
శ్చతురవనితాభోగిగ్రస్తం త్యజన్తి హి మన్త్రిణః॥ 51

టీ. హేసఖే=ఓచెలికాఁడా, కటాక్షవిష అనలాత్=కడగంటిచూపు లనెడి విషాగ్ని గలదియు, (కటాక్షశిఖానలాత్, అనుపాఠమున కడగంటిచూపు లనెడి జ్వాలలయగ్ని గలది యని యర్థము), ప్రకృతివిషమాత్ = స్వభావముచేతనే కుటిలమైనదియు-పుట్టుకచేతనే వంకరగానుండునది యని సర్పపరమైన యర్థము, విలాస .. భృతః-విలాస=విభ్రమములనెడి, ఫణా=పడగలను, భృతః=తాల్చినదియు నైన అస్మాత్=యీ, యోషిత్ సర్పాత్=స్త్రీయనెడి సర్పమువలననుండి, దూరాత్ = దూరముగా, అపసర=తొలఁగిపొమ్ము, హి=ఏలనఁగా ఇతరఫణినా=తక్కిన ప్రసిద్ధ

స్పర్శచేత - పుట్టుకచేతనే సర్పమైన జంతువుచేత, దష్టః = కఱవఁబడినవాఁడు, ఔషధైః = మందులచేత-మూలికా మణిమంత్రాదులచేత, చికిత్సితుం = కుదుర్చుటకు-విషమును దింపి బ్రతికించుటకు, శక్యః = అలవియైనవాఁడు-వానివిషమును గుదుర్ప సాధ్యుఁడగు ననుట, చతుర...గ్రస్తం-చతుర = నేర్పుకత్తెయైన, వనితా = స్త్రీయనెడి, భోగి = సర్పముచేత, గ్రస్తం = పట్టుకొనఁబడినవానిని-కఱవఁబడినవాని ననుట-స్త్రీకి వశమైనవాని నని యాశయము, మన్త్రిణః॥ మాంత్రికులు - విషవైద్యులనుట - ఆలోచనపరులు - అనఁగా బుద్ధిమంతులని యర్థాంతరము, త్యజన్తి = వదలుదురు-ఆస్త్రీసర్పము గ్రసింపఁగాఁ గలుగు నున్మాదము దీర్పరాని దగుటచే వదలుకొందురనుట. ప్రసిద్ధమైన సర్పముయొక్క కాటువలెఁగాక స్త్రీయనెడి యీసర్పముయొక్క కాటు కుదర్పరాని దగుటచే దీనితోడిసంగతి నుంచుకొనక దవ్వుగాఁ దొలఁగిపొమ్మని యర్థము. ఇచటను సావయవరూపక మలంకారము. దీనిచే, ఉపమానమైన ప్రసిద్ధిసర్పముకంటె నుపమేయమైన వనితాసర్పమున కాధిక్యము తెలియుచున్నది. కాన వ్యతిరేకము వ్యంజిత మగుటంబట్టి యలంకారము నలంకారధ్వని యని యెఱుఁగునది.

ఉ. చూపు విషంబు విభ్రమము సొంపు ఫణాఫలకంబు గా వధూ
రూపము దాల్చు భోగికిని రూఢిగ దూరముగాఁ దొలంగుమీ
డాపుగ సర్పదష్టునకుఁ దప్పు విషంబు మహౌషధంబులం
బాపవధూభుజంగవిషభగ్నుని చెంతకుఁ బోరు మాంత్రికుల్. 51

తా. చెలికాఁడా! వాలారుంగడగంటిచూపు అనెడి విసంపునిప్పులు గుప్పించుచు, స్వభావముచేతనే కుటిలమై (వంకరయై), యొయ్యారము అనెడిపడగలు దాల్చియున్న యీచెలువయనెడి చిలువనుండి దవ్వుగాఁ దొలఁగిపొమ్ము. ఏలనఁగా, ప్రసిద్ధమైన దక్కిన సర్పము గఱచినవానిని మందు లిచ్చి కుదుర్పవచ్చును. కాని నీటుకత్తియయైన బిత్తరియనెడిపాము గ్రసించినవానిని గుదుర్చుట యశక్య మని యెట్టిమంత్రము గలవారును వదలుకొందురు.

అవ. మరల మఱియొకరీతిని వెలయించుచున్నాఁడు.

శ్లో॥ విస్తారితం మకరకేతనధీవరేణ
స్త్రీసంజ్ఞితం బడిశ మత్ర భవాంబురాశౌ।
తేనాచిరా త్తదధరామిషలోలమర్త్య
మత్స్యా న్వికృష్య స పచ త్యనురాగవహ్నౌ॥ 52

టీ. మకరకేతన ధీవరేణ=మన్మథుఁ డనెడిజాలరిచేత, అత్ర=యీ, భవ+అంబురాశౌ=సంసారమనెడి సముద్రమునందు, స్త్రీసంజ్ఞితం=స్త్రీయనెడి సంజ్ఞ (పేరు) గల-స్త్రీరూపమైన యనుట, బడిశం=గాలము, విస్తారితం = పచరింపఁబడినది-విసరి వైవఁబడి యున్నదనుట. తేన=దానిచేత - అట్లువైచియున్న గాలముచేత, అచి

రాత్=త్వరలో, తద...మత్స్యాన్ తత్ = వారియొక్క ఆస్త్రీలయొక్క, అధర = మోవియనెడి, అమిష=ఎరయందు, లోల=ఆసక్తిగల, మర్త్య=మనుష్యులనెడి, మత్స్యాన్=చేఁపలను, వికృష్య=లాగి, అనురాగవహ్నౌ=వలపు అనెడి నిప్పునందు, సః=వాఁడు-ఆమన్మథుఁడు, పచతి=పక్వముచేయును-మిక్కిలి సంతాపము కలిగించును-మన్మథుఁ డీమూలమున పురుషులను బీడించుననుట. ఇచటను సావయవరూపకమలంకారము.

ఉ. చేరి మనోజధీవరుని కచేత భవాంబుధిలోన నంగనా
కారముఁ బూనియున్న పెనుకగాలము చిమ్మఁగ నయ్యె దానిచే
భీరుజనాధరామిషముఁ కబేర్మి భుజించునరాండజంబులన్
వారక సారెకుం దిగిచి క వందు మరుం డనురాగవహ్నిలోన్. 52

తా. మరుఁ డనుజాలరి సంసారమనెడిసముద్రమునం దున్నమనుజు లనెడిచేఁపను బట్టుటకై కులుకులాఁడి యను గాలమును విసరి వైచియున్నాఁడు. ఆగాలమందు కెమ్మోవియను నెర యున్నది. దానికినాసించి చిక్కుపడెడు మనుజులను చేఁపలనాగాలముచేతఁ ద్వరలో లాగి వలపనెడినిప్పునందు వాఁడు పక్వముచేయును.

అవ. ఇప్పుడు మనస్సును వెలయించుచున్నాఁడు.

శ్లో॥ కామినీ కాయకాన్తారే, కుచపర్వతదుర్గమే।
మా సంచర మనఃపాన్థ, తత్రాస్తే స్మరతస్కరః॥ 53

టీ. హేమనఃపాన్థ=ఓమనస్సనెడిబాటసారీ, కుచపర్వత దుర్గమే-కుచపర్వ...చన్నులనెడి కొండలచేత-దుర్గమే = పోవరానిదైన, కామినీ...తారే - కామినీయ=స్త్రీయొక్క దేహమనెడి, కాన్తారే=అడవియందు, మాసంచర = సంచరింపకుమా, ఏలనఁగా, తత్ర=అందు-ఆయడవియందు, స్మర తస్కరః = మన్మథుఁ డనెడిదొంగ, ఆస్తే=ఉన్నాఁడు-వాఁడు నీమానధనమునెల్ల దొంగిలు నని భావము. సావయవరూపక మలంకారము.

క. స్తనపర్వతదుర్గమమై
ఘన మగు కాంతాశరీరకకాంతారమునం
జనఁబోకు మనఃపాంథుఁడ
కనలుచు మరుఁ డనెడిదొంగ క గలఁ డచ్చోటన్.

తా. మనస్సనెడి ఓబాటసారీ! బలితంపుఁజనుఁగొండలచే జొర శక్యముకాని కామినిమేననెడియడవియందు మరుఁడనెడిదొంగ దాఁగియున్నాఁడుగాన నందు నడవకుము. నడతువేని నీమానమెల్ల వాఁడు కొల్లగొనును.

అవ. ఒకానొకనియమభవమును మూఁడుశ్లోకములచేఁ జెప్పుచున్నాఁడు.

శ్లో॥ వ్యాదీర్ఘేణ చలేన వక్రగతినా తేజస్వినా భోగినా
నీలాబ్జద్యుతి నాహినా వర మహం దష్టో న తచ్చక్షుషా।
దష్టే సన్తి చికిత్సకా దిశిదిశి ప్రాయేణ ధర్మార్థినో
ముగ్ధాక్షీక్షణవీక్షితస్య నహి మే వైద్యో న వా ప్యౌషధమ్॥ 54

టీ. ఇచట సర్పమునకును నేత్రమునకును రెంటికిని బొసంగునట్లు విశేషణములు నిబంధించినాఁడు. ఎట్లన, వ్యాదీర్ఘేణ = (పరస్పరముగా) మిక్కిలి నిడుదయైనదియు- (నేత్రపరముగా) చెవులకు నిడుదగాఁ జాఁగియున్నదియు, చలేన = చలించుచుండునదియు - రెంటికినిసమము, వక్రగతినా = (స్వభావముచేతనే) కుటిలమైన సంచారముగలదియు రెంటికిసమము, తేజస్వినా = బలముగలదియు- (నేత్రపరముగా) కాంతిగలదియు, భోగినా = పడగ గలదియు - (నేత్రముగా 'అభోగినా' అని ఛేదముచేయఁగా) వైశాల్యముగలదియు, నీలా...ద్యుతినా - నీలాబ్జ = నల్లగలువయొక్క, ద్యుతినా = కాంతి గలిగినదియు - నల్లగలువవంటి వన్నెగలదియని సర్పపరముగాను నల్లగలువతో సాటియైనదని నేత్రపరముగాను అర్థము గ్రాహ్యము, అహినా = సర్పముచేత, దష్టః =కఱవఁబడినవాఁడగుట, వరం=కొంతమేలు, తచ్చక్షుషా=దాని నేత్రముచేత-ఆచెలువకంటిచేననుట, (దష్టః)న = కఱవఁబడుట కొంచెమేనియు మేలుగాదు. వ్యాదీర్ఘమును, వక్రగతియు, తేజస్వియు, భోగియు, నీలాబ్జద్యుతియు నైనయహిచేతఁ గఱవఁబడుట గొంతమేలుగాని వ్యాదీర్ఘమును, వక్రగతియు, తేజస్వియు, ఆభోగియు, నీలాబ్జద్యుతియు నైన యాచెలికన్నుచేఁ గఱవఁబడుట కొంచెమైనను మేలు గాదనుట, (ఒక్కొకవిశేషణమునకు సర్పనేత్రముల కనుగుణముగా నర్థద్వయము పూర్వోక్తరీతిని దెలియునది.) ఏలనఁగా, దష్టే (సతి) - ఆసర్పముచేతఁ గఱవఁబడినయెడల, దిశిదిశి = ప్రతి దిక్కునందును, ప్రాయేణ = తఱచుగా, ధర్మార్థినః= పరోపకార మనెడి ధర్మమే ప్రయోజనముగాఁ గలవారైన, చికిత్సకాః = విషవైద్యులు, సన్తి=కలరు, అయితే, ముగ్ధా... వీక్షితస్య - ముగ్ధాక్షీ=సొగసైన కన్నులుగల చెలువయొక్క, ఈక్షణ=కంటిచేత, వీక్షితస్య = చూడఁబడినట్టి-లేక, ముగ్ధాక్షిచేత, క్షణవీక్షితస్య=క్షణమాత్రము చూడబడినట్టియనియు నర్థాంతరము - ముద్దరాలిగలారుఁజూడ్కిచే గ్రసింపఁబడినట్టి యనుట, మే = నాకో, వైద్యః=చికిత్సకుఁడు, నహి=లేడుగదా, ఔషధంవా = విషమును హరించుమందుగాని, న=లేదు, ప్రసిద్ధమైన సర్పముకాటునకు మందుమంత్రములు గలవుగాని యాకామినియొక్క వాఁడిచూడ్కి కాటుతగిలెనా దానిచేఁగలుగు నున్మాదమును దీర్చ నేమందును మంత్రమును లేదు. కాన నట్టికంటిచూపు తగులుటకంటె పాముకాటే కొంతమేలని భావము. ఇచటఁ బ్రసిద్ధమైన సర్పముతోఁ బోల్చిచూడఁగా చక్షువనెడియహియే యధికముగాఁ దెలియుటచే వ్యతిరేక మలంకారము.

చ. ఉరగము ముట్టినా నరుల కుర్విని వెజ్జులు ధర్మశీలురై
గరళము నెక్కుడింతు రధికంబుగ నాయతమేచకోత్పల
స్ఫురణ వహించి వక్రగతి బూనినయానినిచూపు సోఁకినం
బురుషున కెందు మందులును బొందవు పొందరు వెజ్జులెవ్వరున్. 54

తా. మిక్కిలి నిడుదయు, చలించుచున్నదియు, వంకరగా బోవునదియు, బలిమిగలదియుఁ, బడగచే బెడిదమైనదియు, నల్లగలువవన్నెవంటి వన్నెగలదియు, నైన పాముచేఁ గఱవఁబడినను గొంత మేలనవచ్చును గాని, చెవులవఱకు నిడుదగాఁ జాఁగి, బెళుకులీనుచు, కుటిలముగాఁ బొలయుచు, కాంతిదళుకొత్తుచు, విఱివియై, నల్లగలువతోఁ బురుడించు నాకలువకంటి కంటిచేఁ గఱవఁబడుట కొంచెమైనను మేలుకాదు. ఏలనఁగా, ఆపాముచేఁ గఱవఁబడినయెడల దానికాటునకుఁ బరోపకారశీలురగు విషవైద్యులెందఱో యేదిక్కునందు నున్నారు. సోగనుగన్నులుగల చిన్నారికంటిచూపు తగిలెనా నాకు దానివలన యున్మాదము దీఱుటకు నే వైద్యుఁడు గాని యేమందుఁగాని కలుగ నేకలుగదు.

శ్లో॥ ఇహ హి మధురగీతం నృత్త మేత ద్రసోఽయం
స్ఫురతి పరిమళోఽసౌ స్పర్శ ఏష స్తనానామ్।
ఇతి హతపరమార్థై రిన్ద్రియై ర్భ్రామ్యమాణః
స్వహితకరణధూర్తైః పఞ్చభి ర్వఞ్చితోఽస్మి॥ 55

టీ. ఇహహి = ఇందే-ఈతరుణులయందే యనుట, మధురం = తాపహరమైన చెవులకింపైన యనుట - 'శీతలీక్రియతే తాపోయేనతన్మధురం స్మృతమ్' అనుటచేమధురమనఁగా తాపహారియని తెలియునది, గీతం = (వారి) గానము, స్ఫురతి = ఒప్పుచున్నది, ఏతత్ = ఈ - కంటికింపైనయనుట, నృత్తం = నాట్యము, ఒప్పుచున్నది అయం = ఈ-నాలుకకింపైన, రసః = రసము - అధరామృతమనుట, ఒప్పుచున్నది. అసౌ = ఈ-ముక్కుకు కింపైన, పరిమళః = వాసన-పద్మినీజాతి యగుటచేఁ గలిగినమేని కమ్మనితావియనుట - లేక, పచ్చకప్పురపు గందము మెండలైనవాని పయిపూఁతలచేఁ గలుగు వాసనావిశేషము, ఒప్పుచున్నది, ఏషః = ఈ-స్పృశించుటకింపైన, స్తనానాం = చన్నులయొక్క, స్పర్శః = తాఁకుడు, ఒప్పుచున్నది, ఇతి = అని ఈవిధముగా, హతపరమార్థైః-హత = నశించిన - చెడినయనుట, పరమార్థః = తత్త్వార్థము గలవియు - విషయములయొక్క కలరూపు తెలియక వానికి లోనైనవి యనుట కాఁబట్టియే, స్వ...ధూర్తైః-స్వహిత = తనయొక్క మేలును, కరణ = చేయుటయందు ధూర్తైః = మోసగాండ్రును-తనకు హితముచేయక పోయినను చేయువానివలె నున్న యనుట, పంచభిః = ఐదు, ఇంద్రియైః = ఇంద్రియములచేత-చెవులు మెండలైనవానిచేత భ్రామ్యమాణః సన్ = త్రిప్పబడుచున్నవాఁడ నగుచు - ఆయావిషయములందుఁ దగుల

కొలుపఁబడినవాఁ డగుచు, వఞ్చితః=మోసపుచ్చఁబడినవాఁడను, అస్మి = అగుచున్నాను. ఈమోసమును మునుపే తెలియనైతి నని భావము.

ఉ. ఈ మృదుగాన మీ నటన మీ కుచమర్దన మీ సుధారసం
బీ మహనీయసౌరభము నింతులయందుఁ దనర్చు నంచు న
న్నేమఱఁజేసి యాత్మహిత మిచ్చినభంగి మెలంగి యింద్రియ
గ్రామము మోసపుచ్చె హితకార్యవిహీనుఁడ నైతి నక్కటా! 55

తా. ఈ జవరాండ్రయందే యిట్టి యింపైనపాట వినఁబడుచున్నదని నా చెవియు, నిందే యీసొంపైనయాట గనఁబడుచున్నదని నాకన్నును, ఇందే యీ తీవి తేనియ యనెడిరసము చవి గులుకుచున్నదని నానాలుకయు, నిందే యీకమ్మతావి గుబులుకొనుచున్నదని నాముక్కును, నిందే చనుగుబ్బల నంటిన సుఖము గా నుండునని నాయొడలును, నిట్లు నాయైదింద్రియములును నా కేమో హితము చేయువానివలె నటించి విషయములకలరూపును దెలియనీక చెఱిపి యాయావిషయములందు నన్నుఁదగులుకొలిపి యేమఱిపించినవి. ఇది యప్పుడే తెలియక మోసపోయినవాఁడ నైతి.

అవ. మిక్కిలి మోహమును బుట్టించుమన్మథుని దూషించుచున్నాఁడు.

శ్లో॥ న గమ్యో మన్త్రాణాం న చ భవతి భైషజ్యవిషయో
న చాపి ప్రధ్వంసం వ్రజతి వివిధైః శాన్తికశతైః।
భ్రమావేశా దఙ్గే కమపి విదధ ద్భఙ్గ మసకృత్
*స్మరాపస్మారోఽయం భ్రమయతి దృశం ఘూర్ణయతి చ॥ 56

టీ. అయం=ఈ, స్మర అపస్మారః=మన్మథుఁడనెడి యపస్మారరోగము-మన్మథుఁడు గలిగించు స్త్రీవ్యామోహమనెడి యపస్మారరోగ మనుట, మన్త్రాణాం=మంత్ర

---

* 'క్రుద్ధై ర్ధాతుభి రాహతేచ మనసి ప్రాణీ తమః సంవిశన్ దన్తాన్ ఖాదతి ఫేనముద్వమతి దోఃపాదౌ క్షిప న్మూఢధీః। పశ్య న్నూప మసత్ క్షితౌ నిపతతి ప్రాయః కరోతి క్రియా బీభత్సాస్స్వయమేవ శామ్యతి తథా వేగేష్వపస్మారరుక్' అపస్మారరోగి ధాతువులు ప్రకోపించి మనస్సునుగొట్టఁగా చీఁకటి గ్రమ్మినట్టివాఁడై పండ్లు కొఱుకును, నుఱువు గ్రక్కును, మతిమాలి కాలుసేతులు జాడించును, భూమిమీఁద లేనిరూపమును గాంచి దానికై పడును. కోఁతపనులు పెక్కు సేయును, దనకుఁదానే యుపశమిల్లును' అని యున్నది. ఇట్టియవస్థలు మన్మథార్తులకును గలుగును గాన వ్యామోహమును అపస్మారరోగముగా వర్ణించినాఁడని తెలియునది.

ములకు, నగమ్యః=విషయమైనదికాదు - సాధ్యమైనదికాదనుట, భైషజ్యవిషయశ్చ = ఔషధమునకువిషయమైనదియు - మందుచే కుదుర్పఁదగినదియు, న భవతి = కాదు, వివిధైః=పలువగలైన, శాన్తికశతైః అపి = నూఱులకొలఁది శాంతికర్మములచేతను, ప్రధ్వంసం=నాశమును, నవ్రజతి=పొందదు, 'పూర్వజన్మకృతంపాపం వ్యాధిరూపేణ బాధతే తచ్ఛాన్తి రౌషధై ర్దానై ర్జపహోమార్చనాదిభిః' అన్నట్లు ప్రసిద్ధమైన రోగము జపాదులచేత శాంతించును. ఇదియో యట్లుగాదనుట. భ్రమ+ఆవేశాత్ = మోహమును బుట్టించుటవలన, అఙ్గే=శరీరమునందు, కమపి= ఇట్టిదట్టిదనరాని, భఙ్గం= జాడ్యమును-లేక, భ్రమావేశాత్=మతిభ్రంశము గలిగించుటవలన, అఙ్గే = అంగము నందు - కరచరణాద్యవయవములందు, కమపి=ఇట్టిదట్టిదనరాని, భఙ్గం = విడుల్పుట మొదలైన వికారమును,అసకృత్=మాటిమాటికి,విదధత్=చేయుచు,దృశం=నాచూపును, భ్రమయతి=తబ్బిబ్బుపఱుచుచున్నది, ఘూర్ణయతిచ = గిరఁగిరఁద్రిప్పుచున్నది. ఏమిచేయుదు దీని నెట్లు కుదర్పనగునని భావము. ఇచట నలంకారము వ్యతిరేకము.

ఉ. ఆరయ మంత్రగమ్యమును నౌషధసాధ్యముఁ గాదు శాంతికా
చారశతంబులం జెడదు చండతరభ్రమకల్పనోద్ధతిన్
భూరివికార మంగములఁ బూన్చుచు మన్మథజన్య మీయప
స్మారము లోచనద్వయముఁ సారెకుఁ ద్రిప్పెడుఁ జక్రముంబలెన్.

తా. లోకములో నపస్మారమనెడిరోగము మందునకు మంత్రాదులకు లో కుదురును. మరఁడు కామినులయెడఁ గలిగించు మోహమనెడి యపస్మారరోగమో మంత్రములకును లోనుగాదు, మందుచేతను గుదురదు. నూఱులకొలఁదిశాంతికర్మముల జేసినను నాశమునొందదు, మఱి మనస్సును భ్రమగలిగించి యవయవములను తా మాఱుగా విడుల్చుట మొదలైనవికారములఁ బుట్టించి చూపులను తత్తఱపఱచిగిరగిరఁ ద్రిప్పుచున్నది. ఏమి చేయుదును? దీని నెట్లు మాన్పుకొందును?

అవ. మూఁడు శ్లోకములచే వెలయాండ్రను నిందించుచు ని మించుచున్నాఁడు.

శ్లో॥ జాత్యన్ధాయచ దుర్ముఖాయచ జరాజీర్ణాఖిలాఙ్గాయచ
గ్రామీణాయచ దుష్కులాయచ గళత్కుష్ఠాభిభూతాయచ।
యచ్ఛన్తీషు మనోహరం నిజవపు ర్లక్ష్మీలవశ్రద్ధయా
పణ్యస్త్రీషు వివేకకల్పలతికాశస్త్రీషు రజ్యేత కః॥ 5

టీ. జాత్యన్ధాయ = పుట్టుగ్రుడ్డికొఱకును, దుర్ముఖాయచ = వదరుఁబోతుకొఱకును-లేక దుర్గంధముగలముఖము గలవానికొఱకును, జరా...లాఙ్గాయచ-జరా=ముదిమిచేత, జీర్ణ=జీర్ణించిన-దిక్కి సందులబిగి వీడిన యనుట, అఖిల = సమస్తమైన, అఙ్గాయచ = అవయవములు గలవానికొఱకును, గ్రామీణాయ = పల్లెటూరివానికొఱకును-లేక, మఱియొక్క గ్రామమునుండి వచ్చి కులగోత్రములు దెలియకుండునట్టివానికొఱకును, దుష్కులాయచ= చెడుకులముగలవానికొఱకును, వేయేల, గళ...భూతాయచ-గళత్ = కాఱుచున్న, కుష్ఠ=కుష్ఠుచేత-కుష్ఠచేనైన చీమునెత్తురు మొదలైనవానిచే ననుట, అభిభూతాయ = నిండితుఁడైనవానికొఱకును - రోయఁదగినవానికొఱకు ననుట, లక్ష్మీ...శ్రద్ధయా-లక్ష్మీ=సంపదయొక్క, లవ=లేశమునందలి, శ్రద్ధయా = అక్కరచేత-ఇంచుకంతధనమున కాసపడి యనుట, మనోహర = మనస్సును హరించునట్టి - మిక్కిలియింపైన, నిజవపుః = తనదేహమును, యచ్ఛన్తీషు=అర్పించుచున్నట్టివారును-ముద్దిడుట కౌఁగిలించుట పంట నొక్కుట గోరఁజీరుట మొదలైన సంభోగవ్యాపారములకై తమదేహమును అట్టివారి కధీనము చేయుచున్నట్టివారు ననుట, వివేక—శస్త్రీషు - వివేక = వివేకమనెడి-ఇది తగును ఇది తగదనెడి విచార మనునట్టి, కల్పలతికా = కల్పపుఁదీఁగెకు, శస్త్రీషు=చూరకత్తులైనవారును-తీఁగెలను ద్రెంచు చూరకత్తులవలె వివేకమునుఛేదించునట్టివారును, (వివేకమునైతము సకలార్థముల నొడఁగూర్చునది గాన కల్పలతగా నిరూపింపఁబడినదని తెలియునది), అగు, పణ్యస్త్రీషు = వేశ్యాంగనలయందు, కః = ఎవఁడు, రజ్యేత=అనురక్తి పొందును-ఎంతవివేకహీనుఁడును అట్టివేశ్యలయందు రక్తినొందఁడని యర్థము. అలం. రూపకము.

చ. విడువక పుట్టుగ్రుడ్డునకు § వృద్ధశరీరికిఁ గుష్ఠరోగికిన్
జడునకు జాతిహీనునకుఁ § జారునిజాంగము లొక్కరూకకై
కడువడి నిచ్చువారి గుణ§కల్పలతల్ విదళించుకత్తులం
బడువుఁబడంతులం దనదు§భావముఁ జేర్చునె యెవ్వఁడేనియున్.

తా. వారకాంత లొకింతద్రవ్యమున కాసపడి మిక్కిలి సొగసైన తమమైదీఁగను పుట్టుగ్రుడ్డివానికైనను, వదరుఁబోతునకైనను, ముదిసి యంగములపటిమ తప్పినవానికైనను, ఊరును పేరును తెలియనియొకపల్లెటూరివానికైనను, చెడుకులమునఁ బుట్టినవానికైనను, వేయేల! కుష్ఠుచేఁ జీము నెత్తురుఁ గాఱుచున్నంతయసహ్యముగా నుండువానికైనను, సంభోగార్థము అప్పగింతురు. సకలార్థముల నొడఁగూర్చుకల్పలతవంటి వివేకమును బటాపంచలు సేయుచు నిట్టియేవపుకార్యముల కొడిగట్టు వారస్త్రీలయెడ నెంతవివేకశూన్యునికైనను రక్తి పుట్టనేరదు.

శ్లో॥ వేశ్యాసౌ మదనజ్వాలా రూపేంధనసమేధితా।
కామిభి ర్యత్ర హూయన్తే యౌవనాని ధనాని చ॥

టీ. అసౌ=ఈ, వేశ్యా=వేశ్య-వెలయాలు, రూపే...ధితా-రూపా=సౌందర్యమనెడి, ఇంధన = కంటకట్టెలచేత, సమేధితా=మిక్కిలి పెంపఁబడినదియైన, మదనజ్వాలా = మన్మథాగ్నిశిఖ, యత్ర = ఎందు-అందు అనుట - వేశ్యయనెడి మన్మథాగ్నిజ్వాలయందు-కామిభిః=కాముకులచేత, యౌవనాని=ప్రాయములును, ధనానిచ= ధనములును, హూయన్తే = హోమము చేయఁబడుచున్నవి. స్వర్గాదిఫలములను గోరువారు ఆహవనీయాగ్నిజ్వాలయందు హవిస్సులను వేల్చునట్లు వేశ్యాసంభోగఫలముఁగోరువారు వేశ్యయనెడి మన్మథాగ్నిజ్వాలయందు యౌవనము ధనము అనెడి ద్రవ్యములను వేల్చుచున్నారనుట. అగ్నియందు వేల్వఁబడు ద్రవ్యము లెట్లు రూపుమాయునో యట్లె వెలయాండ్రకై యుపయోగింపఁబడిన వయస్సును ధనమును మాయునని భావము. ఇచ్చట యౌవనధనములను హోమము సేయుట ప్రకృతము. ఈ ప్రకృతమైన హోమకార్యమున కుపయోగించుటకు నగ్ని యావశ్యకము గాన వేశ్యయందు మదనజ్వాలాత్వము ఆరోపితమగుటవలన పరిణామ మలంకారము. అది రూపేంధన మనెడి రూపకముతో సంకీర్ణమగుచున్నది గాన సంకరమని తెలియునది.

క. రూపేంధనవర్ధిత వే
శ్యాపంచశరాగ్నికీలకయం దంగజపూ
జాపరతంత్రులు వేల్తురు
దాపుగఁ దమజవ్వనము లర్థనములఁ గడకన్. 58

తా. ఈ వెలయాలు ఒకమన్మథాగ్నిజ్వాల, ఇది చక్కందన మనెడిసమిధలచే మిఁదుమిక్కిలి పెంపబడినది. ఈ జ్వాలయందు కాముకులు తమయౌవనము అను ధనము అను హవిస్సులుగా నర్పించి వేల్తురు.

శ్లో॥ క శ్చుమ్బతి కులపురుషో వేశ్యాధరపల్లవం మనోజ్ఞమపి।
చారభటచోరచేటకనటవిటనిష్ఠీవనశరావమ్॥ 59

టీ. మనోజ్ఞమపి = మనోహరమైనది యయ్యును, చార...శరావమ్-చార = వేగులవారు, భట=భటులు, చోర=దొంగలు, చేటక=కుంటెనగాండ్రు, నట= నట్టువులు, విట = జారులు-అనెడి వీరలయొక్క, నిష్ఠీవన = ఎంగిలికి ఎంగిలి నుమియు శరావమ్ = మూఁకుడైనట్టి - ఇటువంటితక్కువపాటిమనుజు లెల్ల మిద్దిడి యెంగిలి సేయుటచే మిక్కిలి యపవిత్రమైనట్టి యనుట, వేశ్యాధరపల్లవం - వేశ్య = వెలయాలియొక్క, అధరపల్లవం = చిగురువంటి మోవిని, కులపురుషః = సత్కులమునందు

బుట్టిన మనుష్యుఁడు, కః=ఎవఁడు, చుమ్బతి=ముద్దిడును-మంచికులమునఁ బుట్టినవాఁడెవఁడును ముద్దువెట్టఁ డనుట, 'రతికాలే ముఖం స్త్రీణాం శుద్ధ మాఖేటకే శునామ్' అన్నట్లు రతిసమయమున స్త్రీముఖముపవిత్రమేయైనను ముందు చెప్పఁబడినకనుమాలపు మనుజుల సంపర్కమువలన హేయమై చుంబనమున కనర్హ మగుటచే దానిని చుంబింపరాదని తాత్పర్యము. ఇచట 'అధరపల్లవం' అనుచో 'చిగురువంటిమోవి' యనియే ఉపమితసమాసముగా నర్థము సేయఁదగును గాని 'మోవి యనెడి చిగురు' అని రూపకసమాసముగా నర్థము దగదు. ఏలన, రూపకమున ఉత్తరపదమే ప్రధానముగనుక 'మోవిచిగురును ఎవఁడు ముద్దాడు' ననుచో మోవికాక యుత్తరపదమైన చిగురునే ముద్దాడుట యని అసంగతి కలుగుచున్నది. కాన ఉపమిత సమాసముగా నర్థము గ్రాహ్యము. కాఁబట్టి, 'అధరపల్లవం' అనుచో ఉపమ. అధరపల్లవమును నిష్ఠీవనశరావముగా రూపించుటచే రూపకము. ఉత్తరార్థమునందు అనుప్రాస మనెడి శబ్దాలంకారము. ఈమూఁడును పరస్పర నిరపేక్షములై యేకవాక్యమున నబద్ధము లగుటచే సంసృష్టి యనియుఁ దెలియునది.

క॥ జారభటచోర చేటక
చారనటప్రభృతి నీచజననిష్ఠీ వా
ధారశరావము వార
స్త్రీరమ్యాధరము సంస్పృశింతురె కులజుల్. 59

తా. వెలయాలియొక్క చిగురువంటికెమ్మోవి యెంత యింపైనదిగా నుండినను అది జారచోరాదులైన కనుమాలపు మనుజులు ముద్దుకొనుటచే వారందఱు నెంగిలి నుమియునూఁచుడు పాత్రవలె మిక్కిలియు నపవిత్రమైనది కాఁబట్టి సత్కులమునందు బుట్టినవాఁ డెవఁడుగాని దానిని జుంబింపఁడు.

అవ. స్త్రీలు మీఁద తీయఁదనమును లోపల విషమును గలిగియుందురు. కావున వారు సర్వవిధములఁ ద్యజింపఁదగినవారే కాని కైకొనఁ దగినవారు కారను నభిప్రాయముతోఁ జెప్పుచున్నాఁడు.

శ్లో॥ మధు తిష్ఠతి వాచి యోషితాం హృది హాలాహలమేవ కేవలమ్।
అత ఏవ నిపీయతేఽధరో హృదయం ముష్టిభి రేవ తాడ్యతే॥ 60

టీ. యోషితాం=స్త్రీలకు, వాచి=నోటియందు, మధు=తేనె, తిష్ఠతి=ఉండును. హృది=హృదయమునందు, కేవలం=ముఖ్యముగా, హాలాహలమేవ=కాలకూటవిషమే ఉన్నది. అత ఏవ=కాఁబట్టియే, అధరః=క్రిందిపెదవి, నిపీయతే=త్రోలఁ బడుచున్నది. అందు తేనియ యున్నదని తలఁచి సకలజనులును మిక్కిలి యాదరముతో జుఱ్ఱుదురనుట,

హృదయం=ఎద-ఱొమ్మనుట, ముష్టిభిరేవ=పిడికిళులచేతనే, తాడ్యతే=కొట్టఁబడుచున్నది. అందు విషము వర్తించుచున్నదని తలఁచి యందఱును గొట్టుచున్నారనుట-స్త్రీలు మాటలందు తేనె లొలుకుచున్నా రనియు మనస్సునందు విషమువంటితలంపులు గలవారనియుఁ బూర్వార్థమునఁ బ్రదర్శింపఁబడినవి గాను, ఉత్తరార్థమున మొందటి పాదమునందలి తేనె గొనుటయు, రెండవపాదము నందలి హాలాహలస్థానమైన హృదయమును గొట్టుటయుం బ్రదర్శింపఁబడినవిగాను నభిప్రాయము. ఇచట 'మధు తిష్ఠతి వాచి' అనుచో వాక్కునకు మధుసంబంధము లేకుండియుఁ జెప్పఁబడుటచేనతిశయోక్తి 'హృది హాలాహల మేవ' అనుచో ఏవకారముచేనిచట నధ్యవసాయము సాధ్యమగుటచే నుత్ప్రేక్ష. పూర్వార్ధముచే ఉత్తరార్థము సమర్థితము గాన కావ్యలింగము. ఇట్లు పైకి తీయగను లోపల విషముగను నుండుననుటచే స్త్రీలు త్యజింపఁదగినవా రనియు ధ్వని స్ఫురించెడిని. ఈ నాలుగింటికి సంసృష్టి.

చ. కలదుగదా సుధారసము కంజదళాక్షులముద్దుఁబల్కులన్
వెలయుఁగదా హాలాహలము వీరలచిత్తమునందుఁ గావునం
బలమఱుఁ బల్లవాధరము బాన మొనర్తురు నిండువేడుకన్
బలితపుఱొమ్ము ముష్టితల పాతములం బ్రహరింతు రెంతయున్.

తా. చెలువలకు నోటియందు తేనియ యొలుకుచున్నది. హృదయమందో హాలాహలమే యున్నది. కాఁబట్టియే పురుషులు వారి కెమ్మోవి నాదరముతోఁ గ్రోలుదురు. హృదయమునో పిడికిళులతో కొట్టుదురు.

ఇది శృంగారశతకమున కామినీగర్హణ మన్నది త్రయోవింశతి.

భర్తృహరిసుభాషితము - సువిరక్త దుర్విరక్త పద్ధతి.

ఇంతవఱకుఁ గామినీగర్హణము సేయఁబడినది. విరక్తులు గలరా లేరా యని యాశంకించి కల రనియే మది నుంచుకొని వారియందును సువిరక్తులు దుర్విరక్తులు అని రెండువిధములుగా నుండుట ప్రతిపాదింపువాఁడై మొదట సువిరక్తపద్ధతిని దొమ్మిదిశ్లోకములచే వర్ణించుచున్నాఁడు.

శ్లో. ధన్యాస్త ఏవ ధవళాయతలోచనానాం
తారుణ్యదర్పఘనపీనపయోధరాణామ్|

క్షామోదరోపరి లసత్త్రివళీలతానాం
దృష్ట్వాకృతిం వికృతి మేతి మనో న యేషామ్॥ 61

టీ. ధవళా...లోచనానాం - ధవళ = తెల్లనైనదియు - తెల్ల దామర రేకుల వంటివి యనుట, ఆయత = విశాలములైనవియు నగు లోచనానాం = కన్నులుగలవారును, తారుణ్య...భరాణాం-తారుణ్య = యౌవనముయొక్క, దర్ప = మదముచేత, ఘన=గొప్పలును-క్రిక్కిఱిసినవియు, పీన=బలుపుగలవియునగు, స్తనానాం=చన్నులుగలవారును, క్షామో...పరి - క్షామ = మిక్కిలి కృశించిన, ఉదర=కడుపుయొక్క నడుముయొక్క యనుట, ఉపరి=మీఁద, లసత్...లతానాం-లసత్ = ప్రకాశించుచున్న, త్రివళీలతానాం = తీఁగలవలె నున్న మూఁడు ముడుతలు గలవారును, 'త్రివళిలలితమధ్యా హంసవాణీ సువేషా' అన్నట్లు మూఁడువళులు కలిగియుండుటచే పద్మినీజాతి సూచితమగుచున్నది. ఇట్టి రూపసంపత్తి గలవా రగుకామినులయొక్క, ఆకృతిం=ఆకారవిశేషమును దృష్ట్వా=చూచి, యేషాం=ఎవ్వరియొక్క - ఏపురుషులయొక్క యనుట, మనః=మనస్సు, వికృతిం=వికారమును-కామినులకు పరతంత్రమైయుండుటను, న ఏతి=పొందదో, తే ఏవ=అట్టివారే, ధన్యాః=ధన్యులు-సుకృతాత్ములనుట-ఇట్టినిర్వికారమైన చిత్తము గలిగియుండుట శమసంపన్నులకే. గాన ధన్యులనఁగా శమవంతులైన సువిరక్తు లని భావము.

చ. కలికిమెఱుంగు వాలుఁదెలిక న్నులు సన్నపుఁగౌను నీఁగపై
నలరెడు సద్వళీలతలు సంచిత యౌవనదర్పలక్ష్మిచేఁ
గులికెడు సిబ్బెపుబ్బుఁదగుబ్బలు నుంగల మించుఁబోండ్లరూ
పులఁ గని నిర్వికారు లగు పూరుషులే కృతకృత్యు లిద్ధన్. 61

తా. తెల్ల దామరరేకులం బురుడించు తెలికన్నుఁగవగలిగి, పరువంపుసొంపునఁ గ్రిక్కిఱిసిన బలితంపు గబ్బిగుబ్బలు నొప్పి, నకనకలాడు సన్నడుముమీఁద నునుఁదీవియలవలె నున్న మూఁడుమడుతలు మురువుఁ జూప, నింపారుచెలువలరూపుం జూచి వికారము నొందనిమనస్సు గలవారే సుకృతాత్ములు.

అవ. ముందు తా ననుభవించి యున్నరమ్యొక కామిని నిపుడుసంబోధించుటచే తనసువిరక్తిని ప్రకటించుచున్నాఁడు.

శ్లో॥ బాలే లీలాముకుళిత మమీ మన్థరా దృష్టిపాతాః
కిం క్షిప్యన్తే విరమ విరమ వ్యర్థ ఏష శ్రమస్తే।
సమ్ప్రత్యన్యే వయ ముపరతం బాల్య మాస్థా వనాన్తే
క్షీణో మోహ స్తృణమివ జగజ్జాల మాలోకయామః॥ 62

టీ. హేబాలే=ఓముద్దరాలా! లీలాముకుళితం - లీలా = విలాసంపువలనచేత, ముకుళితం యథాతథా=ముగుడునట్లుగా-అరమోడ్పఁబడినట్లుగా-అరమోడ్చి అరతెలిచినకంటనుండి నిగుడునట్లుగా ననుట, మన్థరాః=మందసంచారములైన-అల్లల్ల నీటుగాఁ బొలయునట్టి యనుట, అమీ=ఈ, దృష్టిపాతాః=విలోకనప్రసారములు - చూడ్కులపఱింపులు, కిం=ఎందుకు, క్షిప్యన్తే=చిమ్మఁబడుచున్నవి - వానిని జిమ్మఁదగదనుట-విలాసముచే నరమోడ్చిన కన్నుఁదమ్ములనుండి యల్లల్లఁ దిన్నగా నొలయు వాఁడిచూడ్కుల నేల నాపైఁ జులుకుగా నిగిడించెద వనుట. విరమవిరమ = ఉడుగుము ఉడుగుము ఉడుగుము - చూపులఁ జిమ్ముట మిక్కిలియు మాను మనుట, ఏలనఁగా, ఏషః=ఈ, తే = నీయొక్క, శ్రమః=ఆయాసము-కడగంటిచూడ్కుల నిగుడ్చుటచేఁ గలిగినయలఁత, వ్యర్థః=నిరర్థకము - పసలేని దనుట-దానివలనఁ గోరినఫలము ఒనగూడ నేరదుగాన నిష్ఫలమే యనుట. ఇంతవఱకును వలపుమత్తునకు లోనైయున్న మనస్సులు గలమీబోంట్లయందు చూపులు నిగుడ్చుటవలన ఫల మేమి కలుగ దనఁగాఁ జెప్పుచున్నారు, సమ్ప్రతి = ఇప్పుడు, వయం=మేము, అన్యే=వేఱైనవారము-మునుపటివలె నీవిలాసములకు లోనై మోహము నందునట్టివార మిపుడు గా మనుట, ఏ[...] అనఁగా, బాల్యం = పసితనము-లేక బేలతనము అనఁగా అవివేక[...], ఉపరతం = ఉడిగినది, అయితే వనాన్తే = అరణ్యమునడుమ, ఆస్థా = ఆదరము - మిక్కిలియాశ, కలిగియున్న దని శేషము-నీయందు రక్తిని మాని విరక్తితో వనవాసముచేయఁ గోరుచున్నార మనుట, ఇది యెట్లు గలిగె ననగా, మోహః = అజ్ఞానము, క్షీణః = నశించినది-నీయం దాసక్తిని గలిగించు కారణమైన మోహము నిర్మూల మైన దనుట, కాఁబట్టి, జగత్ జాలం = లోకములసమూహమును-సకలప్రపంచము ననుట, తృణమివ = పోఁచవలె - నిస్సారమైనదిగాననుట, ఆలోకయామః =చూచుచున్నారము. 'నిఃస్పృహస్య తృణం జగత్' అన్నట్లు జగము నెల్ల గడ్డిపరకవలె నెన్నుచున్నామనుట - ఇప్పుడు జ్ఞాన ముదయించుటవలన మనస్సుఖము తప్ప తక్కిన వెల్ల తుచ్ఛముగా ననుసంధించుచున్నా మనియు భావము. కావున నీవు మాపయిఁజూపులు చిమ్మవల దని యాశయము.

ఉ. మానిని యేల చిమ్మెదవు ? మాపయి మంథరదృష్టిపాతము
లామనుము నీశ్రమంబు విఫలం బిది వింతల మైత్రి మీఱితిన్
మానుగ జవ్వనం బడఁగె ? మానసవృత్తి వనంబుఁ గోరె న
జ్ఞానము నష్ట మయ్యె యువకసంబుగఁ జూచెద మెల్లలోకమున్.

తా. ఓ ముద్దియా! విలాసంపువలనచే నర మోడ్చినకన్నుఁగవనుండి యల్ల బొలయు నునుఁజూడ్కులు మాపయిఁ జిమ్మకు, జిమ్మకుము. అట్లు చిమ్ముటవ[...] నట్టియాయాసమే కలుగును గాని వేఱుపస లేదు. ఏలనఁగా మేము మునుపటివ[...]

నీకులుకుబెళుకులకు జేఁజారిపోవుచుండినవార మిపుడు గాము. మాచపలతనము తీరిపోయినది. ఇప్పుడు విరక్తితో వనవాసముసేయఁ గోరిక కలిగియున్నది. ఏలన, నీయందుఁ దగులు కలిగించునట్టి మూల మైనమోహము నిర్మూలమైనదిగాన ప్రపంచమంతయు మాకు గడ్డిపోఁచవలె నిస్సారమైయున్నది. అట్టిమాయందు నీచూడ్కులు నిష్ఫలముగాఁ జిమ్మఁ దగదు.

అవ. చెప్పినదానినే మఱొకరీతిని జెప్పుచున్నాఁడు

శ్లో॥ ఇయం బాలా మాం ప్రత్యనవరత మిన్దీవరదళ
ప్రభాచోరం చక్షుః క్షిపతి కి మభిప్రేత మనయా।
గతో మోహోఽస్మాకం స్మరకుసుమబాణవ్యతికర
జ్వరజ్వాలా శాన్తా తదపి న వరాకీ విరమతి॥ 63

టీ. ఇయం=ఈ, బాలా=ముద్దియ, మాంప్రతి = నన్నుఁజూచి, అనవరతం = ఎడతెగక, ఇన్దీ...చోరం-ఇన్దీవరదళ = నల్లగలువ ఱేకులయొక్క, ప్రభా = కాంతిని, చోరం=దొంగిలునట్టి - నల్లగలువ ఱేకులతో సాటియైన యనుట, చక్షుః = కంటిని, క్షిపతి=ప్రసరింపఁజేయుచున్నది-నిగుడ్చుచున్నదనుట, అనయా = దీనిచేత-ఈముద్దియ చేత ననుట, కిం=ఏమి, అభిప్రేతం=అపేక్షితమైనది - ఈ బాలయేమి యపేక్షించి తన కన్నుఁగవ నాపయి నిగిడ్చినదో యని నాకుఁ దెలియకున్న దనుట. అది నీపొందునే యపేక్షించినది, దాని నీవు తెలియకుండుటయెట్లు అని యడుగఁగా జెప్పుచున్నాఁడు, అస్మాకం = మాకు, మోహః = అజ్ఞానము, గతః=పోయినది-ఇప్పు డుడిగిన దనుట, స్మర...జ్వాలా-స్మర=మన్మథునియొక్క, కుసుమ బాణ = పూవుటమ్ములయొక్క, వ్యతికర = సంపర్కముచేత ('స్మర శబరబాణ వ్యతికర' అనుచో మన్మథుఁ డనెడి బోయవానియమ్ముల సంపర్కముచేత నని యర్థము) కలిగిన, జ్వర=సంతాపముయొక్క, జ్వాలా=సెగ, శాన్తా=నిమ్మళించినది-ఉడిగినదనుట, తదపి = అయినప్పటికి, వరాకీ= ఈ దౌర్భాగ్యురాలు - లేక యతినీచురాలు, న విరమతి = ఉడుగకున్నది-చూపులను జిమ్ముట నుడుగకున్న దనుట; పూర్వము ప్రాణప్రియురాలై గొప్పదిగా నెన్నఁబడిన బాల నిప్పుడు వరాకి యని పేర్కొనుటచే దానియెడ నత్యంతవైరాగ్యము కలిమి సూచితమయ్యెడిని. మాకు మోహాదులెల్ల నశించి మహావైరాగ్యము కలిగియుండఁగా ఇది మమ్ముఁ దనవాఁడిచూడ్కులతో గ్రుచ్చుట నిష్ఫలమే కాని దానిచే మాకు తలపు కలుగదు. ఇది తెలిసియు నింకను మాపై చూపులు చిమ్ముచున్నదే యిది యెంతనీచురా లని యాశయము.

ఉ. నీలసరోజపత్రకమనీయవిభాహరణప్రవీణదృ
గ్జాలము లీలతాంగి వెదఁజల్లెడు నాపయి నేమి గోరెనో

తూలెం సమస్తమోహవిక్రియతుల్ రతివల్లభభిల్లభల్లసూ
జ్వాలలడంగె మాకుఁ దనకేవైఖరి మానదు జోటి నేఁటికిన్. 63

తా. ఈముద్దియ, విద్దంపుఁసల్లగలుప తేకుల నునుఁజూపులను జీ యనునట్టి తన కన్నులంగవ నాపయి నెడతెగక నిగుడ్చుచున్నది. ఏమి తలఁచి యిట్లు నిగుడ్చుచున్నదో తెలియరాదు, నేనుఁ దన్నువలతునని తలఁచియా? మాకిపుడు మోహమెల్ల నుడిగినది. మరుని పూవుటమ్ములతాఁకుచే వెమ్మనట్టిపెకుఁగాక సెగలును ఉడిగినవి, ఇట్లు కేవలవిరక్తిచే మాకు వలపులన్నియు నుడిగియుండఁగా ఈ నీమరాలుమాత్రము ముడుగక వలపించుటకు వ్యర్థముగా మాపయి వాఁడిచూడ్కులు చిమ్ముచునేయున్నది.

అవ. ఇపుడు మరునియొక్కయు వాని పరివారముయొక్కయు నేపును గర్వమును నిరాకరించుపలుకుఁ జెప్పుచున్నాఁడు.

శ్లో॥ రే కన్దర్ప కరం కదర్థయసి కిం కోదణ్డటఙ్కారితైః
రే రే కోకిల కోమలైః కలరవైః కిం వా వృథా జల్పసి।
ముగ్ధే స్నిగ్ధవిదగ్ధముగ్ధమధురై ర్లోలైః కటాక్షై రలం
చేత శ్చుమ్బితచన్ద్రచూడచరణధ్యానామృతం వర్తతే॥ 64

టీ. రేకన్దర్ప=ఓరిమన్మథా, 'రే' యనుట నీచసంబోధనము, కోదణ్డటఙ్కారితైః = వింటియొక్కటంకృతులచే-అల్లెత్రాటిని లాగి చేయుటంకారములచేత ననుట, కరం=చేతిని, కిం = ఎందుకు, కదర్థయసి = పీడించుచున్నావు? ('శరం కదర్థయసి కిం కోదణ్డటఙ్కారితం' అనుపాఠమున కోదణ్డటఙ్కారితం = వింటిటంకారముగలదిగాఁ జేయఁబడిన-యందు అల్లెత్రాటిని మొరయించుటతోఁ గూడినదైన యనుట, శరం= బాణమును, కిం=ఎందుకు, కదర్థయసి=చెఱుపుచున్నావు? నారి మొరయించి తూపు నేయుటవలనఁ బనియేమి యని యర్థము), రేరేకోకిల = ఓకోరికోయిలా, కోమలైః= మెత్తనివైన, కలరవైః = అవ్యక్తమధురధ్వనులచేత - కులకులమను తియ్యనిమొలఁకులచేత ననుట, వృథా = వ్యర్థముగా, కింవా జల్పసి = ఏల వదరుచున్నావు? (కోమలం కలరవం......జల్పసి' అనుపాఠమున మృదువైన యవ్యక్తమధురధ్వని యెందులకుఁ గూయుచున్నావనుట), వదరుటవలన ఫలము లేదు గాన నది వ్యర్థమే యని భావము. ముగ్ధే = సుందరీ, స్నిగ్ధ...మధురైః-స్నిగ్ధ = దట్టములును 'స్నిగ్ధస్తు మసృణే సాన్ద్రే' అని యమరుఁడు-లేక 'విస్రమ్భః పరమాం కాష్ఠా మారుఢే దర్శనాదిభిః। యేనాన్తరఙ్గం ద్రవతి స స్నేహ ఇతి కథ్యతే' అనునట్టిస్నేహముతోఁ గూడినవియు ననుట, విదగ్ధ=పలువగలవిలాసములను మెఱయించుటయందు నిపుణములును-అనఁగా 'యద్దర్శనే విరక్తోఽపి క్షుభ్యతే తత్సమన్మథమ్' అన్నట్లు విరక్తులైన వలపించుటయందు చతురములును, ముగ్ధ = సొగసైనవియు - 'అపరిచ్ఛిన్నవి

యం మదమన్థరమీలితం । స్ఫురద్భ్రూభ్రిపక్షతాయుక్తం తత్స్మేరమితి కథ్యతే' అన్నట్లు ఏదే నొకవిషయమాత్రమున నెలకొనుట లేక నల్లల్ల పొలయుచు మదమంథరత్వాదిగుణములు గలిగియుండునట్టి స్మేరములును, మధురైః=ప్రియములును - లేక, 'శీతలీక్రియతే' తాపో యేన తన్మధురం స్మృతమ్' అన్నట్లు సంతాపహారములును, అయినవియు, లోలైః=స్వభావముచే చంచలములైనవియు - లేక తృష్ణగలవియు - కటాక్షై ర్హాసగర్భైస్తు సమ్భోగౌత్సుక్యభావనా అని సంభోగంపుఁదమిని నెఱపునట్టివి యనుట, అగు, కటాక్షైః=కడగంటిచూపులచేత - 'యద్గతాగతవిశ్రాన్తి వైచిత్ర్యేణ వివర్తనమ్' అని పూర్వోక్తలక్షణములు గలచూపులచేత ననుట, అలం=చాలును-ఇటువంటి చూడ్కులు నిగిడింప నక్కఱలేదనుట, ఏలనఁగా చేతః = నా మనస్సు, చుమ్బిత.... .మృతం=చుమ్బిత=ఆస్వాదింపఁబడిన, చన్ద్రిమౌళి=(చందురునిశిరస్సునందుఁ గల) శివునియొక్క చరణ=అడుగులయొక్క, ధ్యాన = ధ్యానమనెడి, అమృతం = అమృతము గలది యగుచు - శివచరణధ్యాన మనెడి యమృతము నాస్వాదించుచు ననుట, వర్తతే=వర్తించుచున్నది, మన్మథుని గెలిచినపరమశివునిచరణముల ధ్యానముచే మాచిత్తము వైరాగ్యము లభించినది. మన్మథుని జయించినవారిని దలఁచుటచే మన్మథజయరూపమైన వైరాగ్యము కలుగునే కదా. అట్టివిరక్తచిత్తులమైనమమ్ము క్షుద్రులైనయీమన్మథాదులు ఏమి చేయఁగలరు రని యొకభావము, 'ధ్యానామృతం' అనుటచే అమృతము గ్రోలి తృప్తిచెందినవానికి పులియఁబెట్టిన కడు గేల యని యొకభావము. బ్రహ్మానందముచే నిండినవానికి విషయములవలనఁ గలుగు క్షుద్రమైన యానందముతోఁ బనియేమియని యొకభావము, నేనిపుడు పూర్వమువలె మీకుఁ గింకరుఁడనుగాను శంకరకింకరుఁడ నని భావాంతరము. ఇట్టిశివచరణధ్యానాసక్తుని నన్ను వశముచేసికొనుట యసాధ్యము గాన నిట్టి యలవికాని పనిని సాధింపఁబూనుటకు మీ కేమివెఱ్ఱి యనియు భావము. అన్నివిధములమాకు కామినులయెడ నపేక్షయే లేదు అని పరమభావము.

ఉ. ఓరిమనోజ సూనశర కార్ముక మూరక చిమ్మకు మిన్నకే కుహూం
కారము లేల చేసెదు పికధ్వజ యో మృగశాబకాక్షి నీ
చారువిలోకనంబు లిఁకఁ జాలును నాహృదయంబు శంకరో
దారపదాబ్జచింతన సుధారసతత్పర మయ్యె నియ్యెడన్. 64

తా. ఓరిమన్మథా! వింటినారి మ్రోయించుచు నీచేయి నేల గానిపెట్టుకొని యెదవు? ఓకోయిలా! కుహూకుహూమని యింపారు మెత్తనియెలుఁగుల నూరక యేల వదరెదవు? ఓచెలువా! నెయ్యంబుచే తియ్యంబులై, నెఱనీటు మిటారించుచు, సొగసులు కులుకుచు, నింపు సొంపారుచుఁ దళుకుంబెళుకు లీను నీకడగంటి వాడిచూడ్కులు

నిగుడ్చుట చాలఁజాలు. నాచిత్తము, పరమశివచరణారవిందమకరందమునఁ గ్రోలియితర విషయములందు విరక్తి నొందియున్నది.

అవ. మనస్సుయొక్క స్థితినిబట్టియే సంగమము గాని విరహము గాని కలుగు నని చెప్పుచున్నాఁడు.

శ్లో॥ విరహేఽపి సఙ్గమః ఖలు పరస్పరం సఙ్గతం మనో యేషామ్।
హృదయ మపి విఘటితం చే త్సఙ్గో విరహం విశేషయతి॥ 65

టీ. యేషాం=ఎవ్వరికి-ఏ స్త్రీ పురుషుల కనుట, మనః=మనస్సు, పరస్పరం=అన్యోన్యముగా, సఙ్గతం=కలిసి యుండునదో-పరస్పరానురాగము కలిగియుండునో యనుట, (తేషాం=వారికి), విరహేఽపి=వియోగావస్థయందును-ఒండొరుల నెడఁబాసియుండునప్పుడును, సఙ్గమః ఖలు = సమాగమమే యగునని శేషము-ఒండొరులను బాసియున్నను గలసియున్నట్టివారే యగుదు రనుట, ('విరహోఽపి సఙ్గమః ఖలు' అను పాఠమున విరహోఽపి=ఎడఁబాటుకూడ, సఙ్గమః ఖలు=సంగమమే యగును-వారియెడఁబాటు సంగమముతో సాటియగు నని యర్థము) 'హృదయసఙ్గమఏవ సుసఙ్గమో న తనుసఙ్గమఏవ సుసఙ్గమః, మనస్సులయొక్క కలయికయె మంచికలయిక గాని దేహములకలయిక మంచికలయిక గాదు' అనువచనముంబట్టియు, శరీరమునకంటె నంతరంగమే బలీయమైన దను న్యాయంబునను, అంతరంగములు కలిసియున్నయెడల శరీరములుకలిసియుండుటతో సమానమగునని భావము. మనస్సుకూడిక లేనిచో సంగమముండినను విహరమే కలిగించు ననుచున్నాఁడు-హృదయం=మనస్సు, విఘటితంచేత్ = వేఱుపఱుపఁబడినదేని-కలిసియుండదేని యనుట, సఙ్గః అపి = కూడికయు, విరహం=ఎడఁబాటును, విశేషయతి=వృద్ధిసేయుచున్నది. 'హృదయం విఘట్టితం చేత్' అనుపాఠమున, హృదయము, విఘట్టితంచేత్ = చక్కఁగా కొట్టబడినదేని లెస్సగా నిగ్రహింపఁబడినదేని యనుట-నిగ్రహించి విరక్తికి లోఁబఱుపబడిన దైనయెడల నని భావము, సఙ్గః=సమాగమము, విరహం = ఎడఁబాటును, విశేషయతి=విశేషించినదానినిగాఁ జేయుచున్నది-తనకంటె మేలైనదానినిగాఁ గావించుచున్నదనుట, స్త్రీపురుషులు మనస్సన ఒండొరులయెడ నిగిడింపక నిగ్రహించిన యెడల నది వారికి సంగమము కలిగియుండినను విరహమునే దానికంటె మేలైనదిగాఁ దోఁపించి దానినే కోరునట్లుచేయునని భావము-ఈపాఠమునకు అనుగుణముగా పూర్వార్థమునకు ఉత్తరార్థమునకు అర్థాన్వయ మెట్లనఁగా స్త్రీపురుషులు తమతమ మనస్సులను నిగ్రహింపక యొండొరులయెడ విచ్చలవిడిగా నిగిడించిరేని వారుఒండొరులనుబాసి విరక్తిని బొందఁజూచినను మనస్సులు కలసియుండుటవలనను రక్తితో నొండొరులఁ గూడియున్నట్టివారే యగుదురు. ఇట్లుగాక వారు మనస్సులను బరస్పరము నిగిడింపక నిగ్రహించిరేని వారు రక్తిగలవారివలెఁ గలసియున్నను విరక్తితో వీడియున్నట్టివారే యగుదురు అని యర్థము. కాఁబట్టి మనస్సును నిగ్రహించుట యావశ్యక మనియు,

అది నిగ్రహింపఁబడఁగా నింద్రియములును విషయములనుండి నివర్తింపఁబడుననియు నింద్రియములు నివర్తింపఁగా దానివిషయము లైదింటను విరక్తి తనంతనే సిద్ధించుననియు, నిట్లు పంచవిషయములందు విరక్తి సిద్ధించుప్రకార మీరెండవ యర్థమున నిరూపిత మైనదని తెలియునది).

క. విరహమునం దైనఁ బర
స్పర మనురాగులకుఁ బొందు భాసిలు మన సె
వ్వరి కెనయదు వారలకును
విరహము హెచ్చుగ నొనర్చు వెస సంగతియున్. 65

తా. స్త్రీపురుషులమనంబులు ఒండొంటితోఁ గలిసియుండెనేని వారెడఁబాసియున్నను గూడియున్నట్టివారే యగుదురు. మనస్సులు వేఱుపడియుండెనా వారు కూడి యుండినను ఎడఁబాసినట్టివారే మిక్కిలి యగుదురు. [రెండవయర్థమునకుఁ దాత్పర్యము తద్వివరణమందే నిబంధింపఁబడినది.]

అవ. దేశాంతరమునందున్న యొకానొకవిరక్తునికింగల వైరాగ్యమును వాఁడు సేయువిచారముంబట్టి ప్రకటించుచుఁ జెప్పుచున్నాఁడు.

శ్లో॥ కిం గతేన యది సా న జీవతి, ప్రాణితి ప్రియతమా తథాపి కిమ్।
ఇత్యుదీక్ష్య నవమేఘమాలికాం న ప్రయాతి పథికః స్వమన్దిరమ్॥

టీ. సా=ఆ, ప్రియతమా=ప్రేయసి - మిక్కిలి ప్రియురాలైన యానాచెలువ యనుట, యది నజీవతి=బ్రతికియుండదేని-విరహవేదనఁ దాళమిచే బ్రతికియుండకుండిన యెడల, ననుట, గతేన=పోవుటచే-నే నింటికిఁ బోవుటచే, కిం=ప్రయోజనమేమి-లేక గతేన మయాకిం' అని 'మయా' శబ్దము నధ్యాహరించుకొన్నయెడలఁ 'పోయినట్టి నాచే నేమి' అని యర్థము. ప్రియురాలు బ్రతికియుండదేని నేనింటికిఁ బోవుటవలనఁ బ్రయోజనమేమియు లేదని భావము. లేక, (యది) ప్రాణితి = బ్రతికియుండునేని - నాప్రియతమ యేదేని వినోదోపాయముచే నెట్లో ప్రాణములు విడువక యొబుసుపుచ్చుచు బ్రతికియుండునేని యనుట, తథాపి=అట్లయినను-అది యట్లు బ్రతికియుండినప్పటికిని, (గతేన) కిం=(నేను పోవుటచే) ప్రయోజనమేమి - అది బ్రతికియున్నను విరక్తుడైన నాకు దానివలనఁ బ్రయోజనములేదు గాన నేను బోవుట వ్యర్థమే యని భావము. ఇతి=ఇట్లని-ఇట్లు విచారముసేసి యనుట. పథికః = (ఒకానొక) తెరువరి, నవ...మాలికాం-నవ=క్రొత్తయైన, మేఘమాలికాం=మబ్బులవరుసను - విరహిజనను మిక్కిలి పీడించునట్టిదానిననుట, ఉదీక్ష్య=కలయెత్తిచూచి, స్వమన్దిరం ప్రతి=నయింటినిగూర్చి, నప్రయాతి=పయనము కాఁడు. * వైరాగ్యమువలన చిత్తము

* 'య ద్భావి తద్భవత్యేవ య దభావి నతద్భవేత్। ఇతి నిశ్చితబుద్ధీనాం నచి

గట్టిగా చలింపకుండుటచే తనచెలువంగూర్చి యింటికిఁ బోఁడయ్యె ననుట.

క. చన నేటికిఁ బ్రేయసి జీ
వనవతి యగునేని ప్రాణవతి గానితఁడిం
బని యే మని యొక తెరువరి
చనఁ డింటికి నవ్యజలదసముదయమునందున్, 66

తా. ఒకానొకపాంథుఁడు అప్పుడు క్రొత్తగా లేచుచున్న * మబ్బులవరుసను జూచినవాఁడై యది విరహిజనులకు మిక్కిలి మదనతాపము కలిగించి ప్రాణసంకటము చేయునట్టిదిగాన యింటనున్న తన నెయ్యంపుటిల్లాలు విరహాగ్నిచే నేమగునో యని తలఁచి యింటికిఁ బోవంజాలియు విరక్తుఁడుగాన తనలో నిట్లు విచారించుచున్నాఁడు: 'ఒకవేళ నాప్రియురాలు విరహతాపముచేఁ గుంది ప్రాణములు విడిచియుండునేని నేనింటికిఁ బోవుటవలనఁ బనియేమి? లేక, యది యెట్లో యీబుగుపుచ్చుచు బ్రతికియే యుండినను నేను విరక్తుఁడను గానఁ బోయియుఁ బ్రయోజన మేమి?' ఇట్లు విచారించినవాఁడై వాఁడు తనయింటికిఁ బయనమై పోయినవాఁడు గాఁడు.

అవ. పండితు లైనవారికి దానియందు వైరాగ్యము నుపదేశించుచున్నాఁడు.

శ్లో॥ విరమత బుధా యోషిత్సఙ్గాత్సుఖా త్క్షణభఙ్గురా
త్కురుత కరుణామైత్రీప్రజ్ఞావధూజనసఙ్గమమ్।
న ఖలు నరకే హారాక్రాన్తం ఘనస్తనమణ్డలం
శరణ మథవా శ్రోణీబిమ్బం రణన్మణిమేఖలమ్॥ 67

టీ హేబుధాః=విద్వాంసులారా, క్షణభఙ్గురాత్=క్షణకాలములో నశించునట్టి, యోషిత్ సఙ్గాత్ = స్త్రీలతోడిసమాగమమనెడి - చెలువలతోడికూడికయనెడి,

---

స్తా బాధతేక్వచిత్ - కలుగనున్నది కలిగి యేతీఱును, కలుగరానిది కలుగనే కలుగదు అని బుద్ధిని నిశ్చయించి యున్నవారిని చింత యెచ్చటను బాధింపదు' అనుట విరక్తచిత్తునిలక్షణము.

* మేఘోదయము మిక్కిలి మదనోద్దీపకము. ఇదియే మేఘసందేశమున 'మేఘాలోకే భవతి సుఖినోఽప్యన్యథావృత్తి చేతః। కణ్ఠాశ్లేషప్రణయిని జనే కింపునర్దూరసంస్థే' 'సుఖముగలవారికి - అనగా కాంతలం గూడియున్న పురుషులకుఁగూడ మేఘమునుజూడఁగా మనస్సు మఱియొకవృత్తి-అనఁగా వికారముగలది యగుచున్నది. కాంతను బాసి దూరమందున్నవాఁడై దానికుత్తుక బిగియార కౌఁగిలించుకొన నువిళ్ళూరునట్టివానినిగుఱించి చెప్పనేల' యని కాళిదాసు చెప్పియున్నాఁడు.

సుఖాత్=సుఖమువలన, విరమత=విరమింపుఁడు-క్షణకాలమే సుఖము నిచ్చునట్టి స్త్రీ సంగమము నుడుగుఁడనుట-దానివలనిసుఖము క్షణికముగాన తుచ్ఛమనియు కావున త్యాజ్యమనియు నాశయము, అయితే, కరుణా...సఙ్గమమ్-కరుణా=దయ-(సర్వభూతములందుఁగాని దుఃఖము నొందినవారియెడఁగాని కనికరము, మైత్రీ=పుణ్యవంతులతోడి) చెలిమి, ప్రజ్ఞా=బుద్ధి-ఆత్మవిషయమైన జ్ఞానము, వీరలనెడి. వధూజన=స్త్రీసమూహము యొక్క, సఙ్గమం=కూటువను, కరుణ మైత్రి ప్రజ్ఞలనెడి స్త్రీలతోడికూడిక ననుట, కురుత=చేయుఁడు, కరుణాదులే అంతఃకరణముయొక్క మాలిన్యమును బోఁగొట్టి శుద్ధపఱుచునట్టివి గాన చిత్తపరికర్మములని సాంఖ్యసిద్ధాంతము-ఈ స్త్రీలవలన నూర్జితమైన సుఖము గలుగఁగా క్షణికసుఖము నిచ్చునా స్త్రీని జేపట్టనేల యని భావము. ఏలనఁగా నరకే=నరకమునందు, హార ఆక్రాంతం=ముత్తెపుసరులచే నాక్రమింపబడినదియైన-ముత్తెపుసరులచే శోభిల్లునట్టిదనుట, ఘన...మణ్డలం-ఘన=గొప్పదైన, స్తనమణ్డలం=కుచమండలము-వి[illegible]రైనవట్రువగుబ్బలును, అథవా=లేక, రణ...ఖలమ్-రణత్=మ్రోఁగుచున్న, మణిమేఖలమ్=మణులు పొదిగిన మొలనూలు గల, శ్రోణీబిమ్బం=నితంబమండలము-గుండ్రని వలుఁదపిఱుఁదులు ననుట, బిగి గబ్బిగుబ్బలు బలితంపువలుఁదపిఱుదులును గలమెఱుఁగుఁబోండ్లనుట; శరణం=రక్షకమైనది, నఖలు=కాదుగదా. కరుణాదులతోడిసంగతియో నరకమందును రక్షించునట్టిది, కాఁబట్టి దానినే కయికొనఁదగు నని యాశయము.

మ. మనసిం పొందఁగ ధీరులార కరుణామైత్రీమనీషాఖ్యమా
వనితాసంగమ మాచరింపుఁ డెపుడున్ ; భామాసుఖం బస్థిరం
బని వర్జింపుఁడు హారరమ్యకుచముల్ ; ప్రాంచన్మణీమేఖలా
ధ్వనితాలంబినితంబమున్ నరకబాధల్ మాన్పి రక్షించునే. 67

తా. విద్వాంసులారా! స్త్రీతోడకూడిక క్షణకాలమే సుఖ మొసంగి నశించునట్టిదిగాన, దానితోఁబనేమి. మీకు స్త్రీలతోకూడికయం దిచ్ఛయుండు నేని కరుణ, మైత్రి, ప్రజ్ఞ యనెడి స్త్రీలతోఁగూడుఁడు. ఏలనఁగా ముత్తెపుసరులచే సిరులు చూపు చెలువలగబ్బిచనుగుబ్బలుగాని లేక చిఱుగజ్జెలచే మ్రోఁగుచున్న రతనంపు మొలనూలిచే దులకించి వారి బలితంపువలుఁద పిఱుఁదులుగాని నరకమునందు వచ్చి మిమ్ము రక్షింపవు గదా.

అవ. ఇట్లు సాంఖ్యసిద్ధాంతముఁ జొప్పున వైరాగ్యమును జెప్పి యిపుడు యోగమతానుసారముగా దానినే చెప్పుచున్నాఁడు.

శ్లో॥ యదా యోగాభ్యాసవ్యసనకృశయో రాత్మమనసో
రవిచ్ఛిన్నామైత్రీ స్ఫురతి కృతిన స్తస్య కిము తైః ।
ప్రియాణా మాలాపై రధరమధుభిర్వక్త్రవిధుభిః
సనిశ్వాసామోదైః సకుచకలశాశ్లేషసురతైః॥ 68

టీ. యదా=ఎప్పుడు, (యస్య=ఎవనికి-మీఁద 'తస్య' అని తచ్ఛబ్దముండుటచే నిది యధ్యాహార్యము), యోగా...కృశయోః-యోగ అభ్యాస = (యమనియమాద్యష్టాంగములచే చిత్తమును నిరోధించి యాత్మయందు నిలుపుట యనెడి) యోగముయొక్క యలవాటునందలి, వ్యసన = ఆసక్తిచేత, కృశయోః=చిక్కినట్టి - యోగాభ్యాసమున మెదిగినట్టి యనుట, ఆత్మమనసోః = ప్రత్యగాత్మ అంతఃకరణము అను రెంటికి, అవిచ్ఛిన్నా = ఎడతెగని, మైత్రి = చెలిమి-సంగడి-యోగాభ్యాసవశమున మనస్సు బాహ్యములైన శబ్దాదివిషయములను బరిత్యజించి ప్రత్యగాత్మయందు రమించుట యనుట. స్ఫురతి=ప్రకాశించునో, (తదా=అప్పుడు), తస్యకృతినః=ఆధన్యునకు, ప్రియాణాం = ప్రియురాండ్రయొక్క, తైః=ఆ, ఆలాపైః = మాటలచేతను-చెవి కింపైన తియ్యనిముద్దుపలుకులచేత ననుట, అధరమధుభిః = మోవితేనియలచేతను - నాలుక కింపైన కెమ్మోవిపానకములచేత ననుట, సనిశ్వాసామోదైః =ఊర్పులయొక్క వాసనలతోఁ గూడినట్టి పద్మినీజాతిని బట్టి ఘ్రాణమున కింపైనవాసనలుగల కమ్మయూర్పులతోఁగూడినట్టి యనుట, వక్త్రవిధుభిః = ముఖచంద్రులచేతను-కంటికింపైన చందురునివలె నొప్పు నెమ్మోములచేత ననుట, సకుచ...సురతైః-సకుచకలశ ఆశ్లేష=గిండ్లవంటి పాలిండ్ల కౌఁగిలింతలతోఁగూడిన, సురతైః= రతికేళులచేతను-ఒడలి కింపైన బాహ్యసంభోగములచేతను అభ్యంతరసంభోగములచేతను - 'కుచకలశ' మనుట బాహ్యరతికిని 'సురత' మనుట ఆంతరరతికిని గమకములు, ఇట్లు చెవి కన్ను మొదలైన యా యా యింద్రియములన్నిటికిని నింపుగూర్చు, ముద్దియలముద్దుపలుకులు, మోముచందురులు మొదలైనవానిచేత, కిము = ఏమి - వానితో ఏమిసంబంధమనుట, మనస్సు ఆత్మయందు నెలకొని యందలి యమందానందమును అనుభవించునపుడు ప్రియురాండ్రయాయాలాపాదులు అతితుచ్ఛములుగాఁ దోఁచును గాన నిట్టివానితోఁ బనేమి యని భావము.

చ. ఎనసినయోగమార్గరతి నెవ్వనిడెందములో వెలుఁగుతో
గొనకొని యేకమై వెలుఁగుఁ గూరిమి మీఱఁగ వాని కేటికిన్
వనితలముద్దుపల్కులును వాతెర తేనియ లూర్పుఁదావులున్
గొనబగుమోముఁజందురులు గుబ్బలఁ గౌఁగిటఁ జేర్చుటాటముల్.

తా. ఎవఁడు యోగాభ్యాసమందలినిష్ఠకు మనస్సును బనుపఱిచి యాత్మయందు నెలకొల్పి యందలి మహానందము నెడతెగక యనుభవించునో యట్టిధన్యునికిఁ బ్రియురాండ్రముద్దుఁబలుకులచేతను, మోవితేనియలచేతను, మోముచందురులచేతను, కమ్మయూర్పులచేతను, గిండ్లవంటిగుబ్బపాలిండ్ల బిగికౌఁగిలింతలతోఁగూడిన పెనఁకువలచేతను వరుసఁగా చెవిమొదలైన యాయాయింద్రియములకుఁ గలుగుసుఖము తుచ్ఛమే యగును గాన నట్టివానితో వానికి సంబంధము కలుగదు.

అవ. వేదాంతముయొక్క సిద్ధాంతముచొప్పున వైరాగ్యమును వర్ణించి నిగమించుచున్నాఁడు.

శ్లో॥ యదాసీ దజ్ఞానం స్మరతిమిరసఞ్చారజనితం
తదా దృష్టం నారీమయ మిద మశేషం జగ దితి ।
ఇదానీ మస్మాకం పటుతరవివేకాఞ్జనజుషాం
సమీభూతా దృష్టి స్త్రిభువన మపి బ్రహ్మ మనుతే॥ 69

టీ. యదా=ఎప్పుడు, స్మర...జనితం-స్మర = మన్మథుఁడనెడి, తిమిర=(బుద్ధిపరముగా) చీఁకటియొక్క - కామాంధకారముయొక్క యనుట - (దృష్టిపరముగా) 'తిమిరం నేత్రరోగే స్యా దన్ధకారేఽపి చ స్మృతమ్' అన్నట్లు, తిమిరమనెడి కంటి తెవులుయొక్క, సఞ్చార=వ్యాప్తిచేత, జనితం = పుట్టింపఁబడినదైన, అజ్ఞానం=అవివేకము, ఆసీత్=ఉండెనో, తదా=అప్పుడు, అశేషం=సమస్తమైన, జగత్=ప్రపంచము, నారీమయం ఇతి = స్త్రీమయ మైనదని - స్త్రీలచే నిండినదని, దృష్టం=కనుఁగొనఁబడినది. మన్మథుఁడు కలిగించిన యజ్ఞానముచే లోకమెల్ల స్త్రీలుగాఁ గనఁబడిన దనుట, ఇదానీం = ఇప్పుడు, పటు...జుషాం-పటుతర=బలీయమైన-(బుద్ధిపక్షమున) అజ్ఞానమును దూలింపఁ జాలినట్టి యనుట-(దృష్టిపక్షమున) ఆ రోగమును దూలింపఁజాలినట్టి, వివేక = వివేక మనెడి, అఞ్జనం = కాటుకను-నేత్రకల్యాణమనెడి సిద్ధాంజనము ననుట, జుషాం = పొందియున్నట్టి, అస్మాకం=మాయొక్క, దృష్టిః= మతి-చూపు అని అర్థాంతరము, సమీభూతా సతీ = సమముగాఁ జేయఁబడినది అగుచు-తన యొప్పటిబాగునకు వచ్చినదై యనుట, త్రిభువనం=మూఁడులోకములను, బ్రహ్మ= బ్రహ్మముగా - బ్రహ్మమయముగా ననుట,-మనుతే=తలఁచుచున్నది-జ్ఞాన ముదయించుటవలన జగములనెల్ల బ్రహ్మస్వరూపముగా తెలియుచున్నదనుట, కాటుకచేత కంటితెవులు తీసిపోఁగా కుండమొదలైన వస్తువులు వానివాని కలరూపునఁ గనఁబడునట్లు, తత్త్వజ్ఞానముచే కామాంధకారమువలనఁ గ్రమ్మిన యజ్ఞానము తొలఁగగా పరవస్తువు సాక్షాత్కరించుచున్నది. ఈ తత్త్వసాక్షాత్కారరూపమైన సమ్యగ్దర్శనముచే సమస్తమును బ్రహ్మాకారముగాఁ గనుపట్టెడి, ఇదియే వేదాంతసిద్ధాంతమని భావము. ఇట్లు వివేకము పరశ్రేయస్సు కలిగించునది గాన దానింబడయుటకై ప్రయత్నము సేయవలయు నని తాత్పర్యము. 'స్మరతిమిర' 'వివేకాఞ్జన' ఇత్యాదిప్రకృతిరంజకములైన యారోపములచే రూపక మలంకారము. 'దృష్టిః' అనుచో మతికిని చూపునకును శ్లేషమూలకమైన యభేదారోపము. అలంకారములు రెంటికిని సంకరము.

చ. స్మరతిమిరప్రచారభవశశ్వదబోధము గల్గువేళ మే
దురగతి ముజ్జగంబులు వధూమయమై కనవచ్చె నిప్పు డిం

పరయుఁగ సద్వివేకమహిత్కతాంజనసంగతమై మదీయభా
సురసమదృష్టి బ్రహ్మముగఁజూచుచునున్నది విశ్వమంతయున్.

తా. కంటికిఁ దిమిరమనురోగము కలిగినపుడు చూపు చెడి ఒక గుణము గల వస్తువు మఱొకగుణము గలదిగా నగపడునట్లు బుద్ధికి కామాంధకారముచే నజ్ఞానము కలిగినపుడు బ్రహ్మాత్మకమైన జగత్తెల్ల మాకు స్త్రీమయముగాఁ దోఁచినదయ్యె. కాటుకచే నాకంటిరెప్పులు నశింపఁగా చూపాయావస్తువులను కలరీతిని గనుఁగొనునట్లు, వివేకముచే నాయజ్ఞానము నశింపఁగా మాబుద్ధి యల్లోకములను బ్రహ్మస్వరూపముఁగా దలఁచుచున్నది.

అవ. ఇంతవఱకును జెప్పఁబడిన సువిరక్తపద్ధతికి విలక్షణమైనదిగా దుర్విరక్తపద్ధతిని జెప్పుచున్నాఁడు. అందు తొలుత కృతాత్ములకు వివేకము స్ఫురించు నని చెప్పినదానినే నిగమించుచున్నాఁడు.

శ్లో॥ తావదేవ కృతినామపి స్ఫుర త్యేష నిర్మలవివేకదీపకః।
యావదేవ న కురఙ్గచక్షుషాం తాడ్యతే చటులలోచనాఞ్చలైః॥

టీ. కృతినాం అపి=కుశలులైనట్టివారికిని, ఏషః= ఈ-పూర్వోక్తమైనయనుట, నిర్మల...దీపకః-నిర్మల=కళంకములేని, వివేక=తత్త్వజ్ఞానమనెడి, దీపకః=దీపము, కురఙ్గచక్షుషాం = జింకకన్నులవంటి కన్నులు గల స్త్రీలయొక్క, చటు...చలైః-చటుల = చంచలములైన, లోచన అఞ్చలైః=కన్నులకొలుకులచేత-కడగంటిచూడ్కులచేతననుట, యావదేవ=ఎంతవఱకు, నతాడ్యతే=కొట్టుబడదో-చూడఁబడదోయనుట, తావదేవ = అంతవఱకే, స్ఫురతి=ప్రకాశించుచుండును. ఎంతటివివేకకుశలుఁడైనను కామినికడగంటిచూపు తగిలెనా యావివేకమును నిర్వహించుకొని యుండువాఁ డెవ్వఁడని భావము. అంచలశబ్దము 'అఞ్చలత్వంశుకాన్తే స్యాత్' అన్నట్లు కొనకు వాచకముగా నుండియు కొనయుండుండు సామ్యమునుబట్టి కడగంటిచూడ్కులయందు ఉపచరించెడి నని తెలియునది.

క. నీలోత్పలనయనాతర
ళాలోకనహతులు సోఁకునంతకు వెలుఁగున్
ధీలలితసుజనవిమలో
ద్వేలాతిస్ఫుటవివేకదీపము నెమ్మిన్.

తా. వివేకకుశలులైనవారికిఁగూడ నిర్మలమైనవివేక మనెడిదీపము, లేడిచూపులవన్నెలాండ్ర బెడకుఁగడగంటిచూడ్కులు గ్రుచ్చుకొనకుండునంతవరకే ప్రకాశించును గాని యవి తగిలెనా ప్రకాశింపనేరదు.

అవ. వీరలు దుర్విరక్తులని వీరి వాక్యములవలననే తెలియు నగును. ఆ వచనము లిట్టివే యని చెప్పుచున్నాఁడు.

శ్లో॥ వచసి భవతి సఙ్గత్యాగ ముద్దిశ్య వార్తా
 శ్రుతిముఖరముఖానాం కేవలం పణ్డితానామ్ ।
 జఘన మరుణరత్నగ్రన్థికాఞ్చీకలాపం
 కువలయనయనానాం కో విహాతుం సమర్థః॥ 71

టీ. శ్రుతి...ముఖానాం - శ్రుతి=వేదములచే, ముఖర=శబ్దించుచున్న - ఎడతెగక వేదములను జపించుచుండుటచే శబ్దించుచున్న యనుట, ముఖానాం=నోళ్ళుగల, పణ్డితానాం=వివేకులకును - వేదాంతపారీణు లైనవారికిఁగూడ ననుట, కేవలం వచసి=వట్టివాక్కునందే - మాటయందుమాత్రమే యనుట, సఙ్గత్యాగం=స్త్రీలతోడి కూడిక వదలుటను, ఉద్దిశ్య=గుఱించి, వార్తా=కథ, భవతి=కలుగుచున్నది - మాటలందుమాత్రమే స్త్రీలసంబంధము వదలుకొనవలయు ననువిషయముగాని మనస్సునందది లేదనుట - అట్లు నూరక చెప్పుటేకాని యాచరించుటలేదని భావము. ఏలనఁగా, కువలయ నయనానాం=కలువ రేకులవంటి కన్నులుగల స్త్రీలయొక్క, అరుణ...కలాపం-అరుణమణి=కెంపులయొక్క, గ్రంథి=కూర్పుగల - కెంపులుపొదిగినయనుట, కాఞ్చీ=మొలనూలనెడి, కలాపం=భూషణముగల, జఘనం=మొలను, విహాతుం=విడుచుటకు, కః=ఎవ్వఁడు, సమర్థః=చాలినవాఁడు - ఎవఁడును విడువఁజాలఁ డనుట. బహుతరముగా దుర్విరక్తులమాట లిట్టివే యని భావము.

చ. నిగమసుభాషితాభ్యసననిష్ఠలు గల్గినయట్టిపండితుల్
 మగువలపొందు నింద్య మని మాటికి వార్తలు చెప్ప నేర్తురుల్
 జగమున నెవ్వఁ డోపు విలసత్కురువిందమణిప్రభాధగ
 ద్ధగితకలాపరమ్యవనితాజఘనంబుఁ బరిత్యజింపఁగాన్. 71

తా. దుర్విరక్తులు వేదముల నెప్పుడు పఠించుచుండు వేదాంతవేత్త లైనను చెలువలతోడి సంబంధము కూడదని మాటలుమాత్రమే చెప్పుచుందురు గాని మనఃపూర్వకముగా నటు లాచరింపరు. ఏలన మంచికెంపులు పొదిగిన మొలనూలిచే చెలువారుచున్న కలువకంటుల మొలలను విడువ నెవ్వరితరము?

శ్లో॥ స్వపరప్రతారకోఽసౌ, నిన్దతి యోఽలీకపణ్డితో యువతీః ॥
 యస్మాత్తపసోఽపి ఫలం, స్వర్గః స్వర్గేఽపి చాప్సరసః॥ 72

టీ. యం=ఏ, అలీకపణ్డితః=కపటపండితుఁడు - నిజమైన పాండిత్యము లేని పురుషుఁ డనుట, యువతీః=జవరాండ్రను, నిన్దతి=దూషించుచున్నాఁడో, అసౌ=

అట్టి యీ, స్వ...తారకః-స్వపర=తనయొక్కయు నితరులయొక్కయు, ప్రతారకః=వంచకుఁడు - తన్నును నితరులను వంచించువాఁడు అగునని శేషము - ఎవఁడు పండితుఁడైయుండి జవరాండ్రను దూషించునో యట్టివానిపాండిత్యము సత్యమైనది కాదు, వట్టి బూటకమే యగును. ఏలన, వాఁడట్లు వారిని నిందించినను దుదకు నిందించిన తన్నును ఆనిందలను విన్న యితరులను వంచించినవాఁడే యగునని భావము. ఆవంచించుట యెట్లో చెప్పుచున్నాఁడు, యస్మాత్=ఎందువలన, తపసోఽపి = (అపండితుఁడు సేయు చాంద్రాయణాదులు వ్రతోపవాసాదులు మొదలైన రూపముగా నుండు) తపస్సునకుఁగూడ, ఫలం=ఫలము,స్వర్గః=స్వర్గమో,స్వర్గేఽపి=ఆస్వర్గమునందుఁగూడ, అప్సరసః=ఊర్వశి మొదలైన యచ్చరలు, ఫలం=భోగ్యవస్తువో - ఆ స్వర్గమునందు యచ్చరలతోడిసంగమమే ఫలమగునో యనుట, అందుచేత వారిని నిందించుకల్ల పాండిత్యము గలవాఁడు తన్నును తనయుపదేశమును విను నితరులను వంచించినవాఁడగు నని పూర్వముతో నన్వయము. తపస్సునకు ఫలము రంభాదిస్త్రీలతోడి సంభోగము. ఇట్లు పండితుఁడు తపంబుచేసి యాస్త్రీలతోఁగూడంబోవువాఁడయ్యు నది తెలియక యిచట స్త్రీలను నిందించుటచేఁ దన్ను వంచించుకొన్నాఁడనియు, నిట్లే పరులకును ఫలమైయుండఁగా స్త్రీలనునిందించిచెప్పుటచే వారినిగూడవంచించినాఁడనియు భావము. ('స పరప్రతారకోఽసౌ') అనుపాఠమున, ఏపండితుఁడు తనకుఁ జవరాండ్రు ప్రియులుగా నుండియు వారిని నిందించుచున్నాఁడో యట్టివాఁడు కేవలము పరులను వంచించువాఁడనియుఁ గాఁబట్టి సరియైనపండితుఁడు గాఁడనియు నర్థము.)

తే. కుటిలవాదియుఁ బరవంచకుండు వాఁడు
నెమ్మి నెవ్వాఁడు యువతుల నిందసేయు
నింద్రలోకము తపములకెల్ల ఫలము
స్వర్గమున నున్నవార లచ్చరలు గారె. 72

తా. తపంబుసేయుటకు స్వర్గము ప్రాప్తించి యందు రంభాదులైనకుంభస్తనుల ననుభవించుటయే ఫలము. ఇట్లు చెలువంపు జవరాండ్రతో కూడికయే ఫలముగా నుండియుఁ బండితుఁ డెవ్వఁడేని వారిని నిందించునేని వాని పాండిత్యము కల్లయే యగును. వాఁడును అట్టిఫలము తెలియక నిందించుటచేత నేకాక, నిందించి చెప్పుటచే తక్కినవారినిగూడ వంచించినవాఁ డగును.

అవ. మన్మథుని జయించుట మిక్కిలియుఁ గష్టమని చెప్పుచున్నాఁడు.

శ్లో॥ మత్తేభకుమ్భదళనే భువి సన్తి ధీరాః
కేచి త్ప్రచండమృగరాజవధేఽపి దక్షాః।

కిన్తు బ్రవీమి బలినాం పురతః ప్రసహ్య
కన్దర్పదర్పదళనే విరలా మనుష్యాః ॥ 73

టీ. భువి=భూలోకమునందు, మత్తే...దళనే-మత్తేభ = మదించిన యేనుఁగుల యొక్క, కుమ్భ=కుంభస్థలమును, దళనే = చీల్చుటయందు, ధీరాః=శూరులైనవారు, సన్తి=కలరు, కేచిత్=కొందఱు పురుషులు, ప్రచణ్డ...వధేఽపి-ప్రచణ్డ = మిక్కిలి భయంకరమైన, మృగరాజ=సింహముయొక్క, వధేఽపి=చంపుటయందును-బెడిదం బైన సింగమును జంపుటకుఁగూడ ననుట, దక్షాః=చాలినవారు-ఏనుఁగును - జంపువారి కంటె శూరులైనవారును గల రని భావము. కింతు=అయినను, బలినాం = బలాఢ్యు లైనవారియొక్క-జ్ఞానబలము గలవారియొక్క యనియు గమ్యము, పురతః = ప్రోల, బ్రవీమి=చెప్పుచున్నాను-చేయెత్తి జంకులేక చాటిచెప్పెదననుట, చెప్పుటయేదనఁగా, ప్రసహ్య=బలాత్కారముగా - భుజబలముచేతఁగాని బుద్ధిబలముచేతఁగాని యనుట, కన్దర్ప.. దళనే-కన్దర్ప=మన్మథునియొక్క, దర్ప=గర్వమును, దళనే = చీల్చుట యందు-పోఁగొట్టుటయం దనుట, మనుష్యాః=(నేర్పరులైన) మనుష్యులు, విరళాః = పలుచనైనవారు-ఎక్కడనో యరుదుగా నుందురు గాని పెక్కండ్రు లేరనుట. ఇచట 'కన్దర్పదర్ప' అనుటచే వృత్త్యను ప్రాసము.

తే. సమదకుంజరకుంభభంజనులు మఱియు
నుగ్రమృగరాజవధదక్షు లుర్విఁ గలరు
లలిచుగా లేరు కందర్పదర్పదళన
నిపుణజను లని చాటింతు నిఖిలసభల. 73

తా. పుడమియందు మదపుటేనుఁగుల కుంభములనుం జీల్పఁజాలినట్టి శూరు లున్నారు. వీరనటేల, మిగుల బెడిదమైనసింగమును దునుమఁజాలు మహావీరులును మఱికొందఱున్నారు. ఎట్టివారుండిననేమి? మన్మథునియేపు రూపుమాపంజాలిన వా రెవరో మిక్కిలి యరుదని యెట్టిబలవంతులముోలనేని జంకులేక చెప్పుచున్నాఁడను.

అవ. మన్మథుని జయింపరాదని ముందుచెప్పినదానినే మఱొక రీతిని మఱలఁ జెప్పుచున్నాఁడు.

శ్లో॥ సన్మార్గే తావ దాస్తే ప్రభవతిచ నర స్తావదే వేన్ద్రియాణాం
లజ్జాం తావ ద్విధత్తే వినయమపి సమాలమ్బతే తావదేవ।
భ్రూచాపాకృష్టముక్తాః శ్రవణపథగతా నీలపక్ష్మాణ ఏతే
యావల్లీలావతీనాం న హృది ధృతిముషో దృష్టిబాణాః పతన్తి॥

టీ. భ్రూచా...ముక్తాః-భ్రూచాప = కనుబొమ యనెడివింటిచేత, ఆకృష్ట = ఈడువబడినవియును, ముక్తాః = విడువబడినవియు - (దృష్టిపరముగా) కనుబొమలు త్రిప్పినిగిడింపఁబడినవియు, (బాణపరముగా) విల్లు వంగునట్లు నారి నీడ్చి ప్రయోగింపఁబడినవియు నని తెలియునది, శ్రవణపథగతాః=చెవిత్రోవను బొందినవియు - (దృష్టిపరముగా) కన్నులు చెవివఱకు నిడుదగాఁ జాఁగి యుండుటచే నందుండి వెడలునపుడు చెవి నొరసికొని నిగుడునట్టియు - (బాణపరముగా) వింటిని జెవివఱకు సారించుట వలన నందుండి వెడలునవి యనియు నర్థములు, నీలపక్ష్మాణః = (దృష్టిపక్షమున) నల్లని ఱెప్పలు గలవియు - (బాణపక్షమున) నల్లనిగఱులు గలవియు, ధృతిముషః = ధైర్యమును హరించునవియు-రెంటికి సమము, అయిన, ఏతే = ఈ-పురుషుల తెంపు దూలించుటచే ప్రసిద్ధములైన యనుట' లీలావతీనాం = వగరాండ్రయొక్క, దృష్టిబాణాః=చూపులనెడితూపులు, యావత్=ఎంతవఱకు, హృది = (దృష్టిపరముగా) మనస్సునందు - (బాణపరముగా) ఱొమ్మునందు. నపతన్తి = పడవో - నాటవో యనుట, నరః=పురుషుఁడు-విద్వాంసుఁడైనవనుట, సన్మార్గే=మంచిమార్గమునందు - శ్రుతిస్మృతులు బోధించెడియాచారమునం దనుట, తావదేవ = అంతవఱకే, ఆస్తే = వర్తించుచున్నాఁడు, ఇన్ద్రియాణాం=ఇంద్రియములకు. తావదేవ=అంతవఱకే, ప్రభవతి=చాలినవాఁడగును-అంతవఱకే యింద్రియముల నడంపజాలు ననుట, లజ్జాం=సిగ్గును - రోఁత పుట్టించు పనులఁ జేయుటకుఁ గొంకుట ననుట, తావదేవ=అంతవఱకే, విధత్తే = అనువర్తించుచున్నాఁడు, వినయమపి=అడఁకువనుగూడ, తావదేవ=అంతవఱకే, విధత్తే=అనువర్తించుచున్నాఁడు, వినయమపి = అడఁకువనుగూడ, తావదేవ=అంతవఱకే, సమా మ్బతే=గైకొనుచున్నాఁడు. కులుకులాండ్రవాలారుఁజూడ్కులు తాఁకినపిదప సన్మార్గప్రవర్తనాదులు నిలుపుకొన నెవ్వఁడును నేరఁడని భావము-ఇచట నుత్తరార్థమున సమ వస్తువర్తిసావయవరూపక మలంకారము.

శా. సారాచారముఁ బూను నింద్రియములన్ శాసించు లజ్జాన్వితు
డై రాజిల్లుఁ బ్రశాంతిఁ జేకొను నరుం డంతాఁక నెంతాఁక దు
ర్వారంబుల్ శ్రుతిమార్గగాములు సుదారభ్రూధనుర్ముక్తముల్
నారీవీక్షణబాణముల్ చొరవు విశ్రాణంబుగా డెందమున్. 7

తా. విలుకాండ్రు వింటిని వంచి చెవివఱకు నారిని లాగి విడుచునట్టి నల్లనిగఱులతోఁ గూడినతూపులవలె, కులుకులాండ్రు కనుబొమలు వంచి చెవివఱకుఁ గడలుకొ కన్నుంగవనుండి నల్లని ఱెప్పలనిటు దీటుకొను వాఁడిచూపులు నిగిడింపకుండునం వఱకే యెట్టిపురుషునకుఁగాని మంచినడవడియు, నింద్రియములనడంచుటయు, లజ్జ వినయమును నుండును. వా రట్టిచూపులు నిగిడించిరా యివియెల్ల నుండనే యుం జాలవు.

అవ. వేయేల! చెలువలు పూనినయెట్టిపనికిఁగాని బ్రహ్మం నడ్డపడఁజాలఁడనుచున్నాఁడు.

శ్లో॥ ఉన్మత్త ప్రేమసంరమ్భా, దారభ్యంతే య దఙ్గనాః।
తత్ర ప్రత్యూహ మాధాతుం, బ్రహ్మాపి ఖలు కాతరః॥ 75

టీ.అఙ్గనాః=స్త్రీలు, ఉన్మత్త... సంరమ్భాత్-ఉన్మత్త=మిక్కుటమైన-విచ్చల విడియైన, ప్రేమ = అనురాగముయొక్క, సంరమ్భాత్=సంభ్రమముచేత - ఉరవడి చేననుట, యత్ = దేనిని-ఏపనిననుట, ఆరభ్యంతే=చేయఁదొడఁగుదురో, తత్ర=అందు ఆపనివిషయమున ననుట, ప్రత్యూహం=విఘ్నమును, ఆధాతుం=చేయుటకు, బ్రహ్మా అపి=బ్రహ్మయును-తక్కినవారినిజెప్పనేల యనుట, కాతరఃఖలు=పిఱికియైనవాఁడు కదా - ఆపనిని చెఱుచుటకు భయపడుననుట-చెఱుచుటకు శక్తుఁడు గాఁడనిభావము. ఒకటిని నిశ్చయించిరా దాని నెవ్వ రడ్డగించినను విడువక యెదురులేక యుండునంగనలను అడ్డగించువాఁ డెవఁ డని యాశయము.

క. ప్రేమావేశభరంబున
భామాజను లాచరించు ♃ పని మరలింపం
దామరవిరిలోఁ బొడమిన
యామేటికి నైన నలవి ♃ యగునె తలంపన్. 75

తా. చెలువలు బలితంబైనవలపున తత్తఱపడి మంచిదో చెడ్డదో యెట్టిపనిని గాని చేయఁబూనిరేని దాని నడ్డగించి నిలుపుటకు బ్రహ్మయు నేరఁ డనఁగాఁ దక్కినయెట్టివారు నడ్డగింపఁజాల రని చెప్ప నక్కఱలేదుగదా.

శ్లో॥ తావ న్మహత్త్వం పాణ్డిత్యం కులీనత్వం వివేకితా ।
యావ జ్జ్వలతి నాఙ్గేషు హతః పఞ్చేషుపావకః॥ 76

టీ. యావత్ = ఎంతవఱకు, హతః = నీచుఁడైన-తన్నుఁ గొలిచినవారినిమిక్కిలి యగౌరవపాత్రులం జేయుటచే నికృష్టుఁడైనట్టియనుట, పఞ్చేషుపావకః =మన్మథుఁ డనెడి యగ్ని, అఙ్గేషు=అవయవములందు, నజ్వలతి=వెలుఁగకుండునో- తాపముపుట్టింపకుండునో యనుట, తావత్ = అంతవఱకు, మహత్త్వం=మహానుభావత్వము-పేరిమి, యనుట, పాణ్డిత్యం = ప్రజ్ఞకలిమి-ఎఱుకయనుట, కులీనత్వం=మంచికులమునఁ బుట్టుటయు, వివేకితా=ఎగ్గులగ్గులను విచారించి తెలియనేరుపును, ఉండు నని శేషము.

క. కులశీలవివేకంబులు
దొలఁగక నరులందు నిల్చు ♃ దుర్భరమదన
జ్వలనము సర్వాంగంబుల
నెలకొననంతాఁక నంత ♃ నిలువఁ గలవే. 76

తా. మన్మథాగ్ని శరీరమును తపింపఁజేయ కుండునంతవఱకే పెద్దతికమును,

నెఱుకయును, అభిజాత్యమును, వివేకమును నిలిచియుండును గాని యది తపింపఁ దొడఁగెనా యవి యేవియు నిలిచియుండవు.

అవ. సాంసారికులకు సద్గతి కలుగుట దుర్లభ మని సహేతుకముగాఁ జెప్పుచున్నాఁడు.

శ్లో॥ శాస్త్రజ్ఞోఽపి ప్రగణితనయోఽ ప్యాత్తబోధోఽపి బాఢం
సంసారేఽస్మి న్భవతి విరలో భాజనం సద్గతీనామ్।
యే నై తస్మి న్నిరయనగరద్వార ముద్ఘాటయ న్తీ
వామాక్షీణాం భవతి కుటిలా భ్రూలతా కుఞ్చికేవ॥ 77

టీ. యేన=ఎందుచేత, ఏతస్మిన్ (సంసారే)=ఈసంసారమునందు, వామాక్షీణాం =(సొగసైనకన్నులు గల) స్త్రీలయొక్క, కుటిలా=వంకరయైన, భ్రూలతా = తీఁగవంటి కనుబొమ, కుఞ్చికా ఇవ=కుంచెకోలవలె-గడియ మ్రానుదీయు వంకరయినుప కమ్మివలె, నిర...ద్వారం-నిరయనగర= యమపురముయొక్క, ద్వారం=వాకిటిని వా[illegible] టితలుపుగడియమ్రాను ననుట, ఉద్ఘాటయన్తీ=తెరచునట్టిది-వ్యామోహమునుబుట్టించి దుర్గతిని ప్రవేశింపఁజేయున దనుట, భవతి = అగునో, (అతః = అందుచేత), శాస్త్రజ్ఞః అపి = సకలశాస్త్రరహస్యములను దెలిసినవాఁడైనను, ప్రగణితనయః అపి-ప్రగణిత = మిక్కిలివల్లింపఁబడిన, నయః అపి = నీతిశాస్త్రము గలవాఁడైనను-నీతిశాస్త్రమును జక్కఁగా పరిశీలించినవాఁడైన ననుట - ('ప్రథితవినయోఽపి' అనుచో ప్రసిద్ధి నొందినవినయము గలవాఁడైనను-వినయముచేఁ బ్రసిద్ధుఁడైనవాఁడనుట), బాఢం = దృఢముగా, ఆత్తబోధః అపి= పొందఁబడినజ్ఞానము గలవాఁడైనను-దృఢజ్ఞానముప[illegible]తిల్లినవాఁడైన ననుట-ఆత్మబోధోఽపి' అనుచో ఆత్మజ్ఞానముగలవాఁడైనను ననుట) అస్మిన్ = ఈ, సంసారే=సంసారమునందు, సద్గతీనాం= మంచిగతులకు, భాజనం= పాత్రము, విరలః = పలుచనైనవాఁడుగా-ఎవఁడో యొకఁ డనుట, భవతి = అగును. స్వర్గాదిసద్గతులను ఎవఁడో యొకఁడు పొందు ననుట. యమపురము వాకిలిఁ దెరచు కుంచెకోలవంటిదై కలువకంటుల వంకరయైన కనుబొమ జనులకు మరలుకొలుపు[illegible] సంసారమునం దెంతవలకు మెఱఁగుచుండునో యంతవలకు శాస్త్రజ్ఞత్వాదిగుణము గలపురుషులుకూడ సద్గతులకుఁ బాత్రులు కాఁజాలరని భావము. స్త్రీలో[illegible] సంగము కలవారికి సద్గతి యెక్కడి దని యాళయము. అలంకార మూహము.

తే. శాస్త్రవిదుఁ డైన బుధుఁ డైన ♣ నయుఁ డైన
సద్గతికిఁ బోవు టరిది సంసారసరణి
యమపుర ద్వారముల కవాటములఁ గుంచి
కలునుబలె విప్పుచున్నవి ♣ కలికిబొమలు.

తా. చెన్నారుకన్నుఁగవలు గల చిన్నారి పూఁబోఁడుల విలుపంపుగలిగి తీవియవలె సొంపారు కనుబొమ, యమపురద్వారముయొక్క తలుపుగడియఁ దీయు కుంచెకోలవలె(దుర్గతికిం జొనుపునదై) యీసంసారమునందు మెలయుచుండఁగా నిందు వర్తించు పురుషుడు శాస్త్రజ్ఞుడైనను, నీతిశాస్త్రకుశలుడైనను, జ్ఞానసంపన్నుడైనను సద్గతికిఁ బాత్రుఁడగుట యరిది.

అవ. రెండుశ్లోకములచే మన్మథునివింతనడవడిని జెప్పుచున్నాఁడు.

శ్లో॥ కృశః కాణః ఖఞ్జః శ్రవణరహితః పుచ్ఛవికలో
వ్రణీ పూయక్లిన్నః కృమికులశతై రావృతతనుః।
క్షుధా క్షామో జీర్ణః పిఠరకకపాలార్పితగళః
శునీ మన్వేతి శ్వా హతమపి చ హన్త్యేవ మదనః॥ 78

టీ. కృశః=(కూడు దొరకమిచే దేహమున తోలు నెముకలుమాత్రము మిగులునట్లు) చిక్కినదియు. కాణః=గ్రుడ్డిదియు లేక, 'కాణః కాకైకచక్షుషోః' అన్నట్లు ఒంటికన్ను గలదియు, ఖఞ్జః=కుంటిదియు - సేయరాని పని చేయుటంబట్టి దుడ్డుకఱ్ఱదెబ్బచేతఁ గాలువిఱిగిన దనుట, శ్రవణరహితః=చెవులు లేనిదియు-చెవులు మొదలంట తెగినదియు, పుచ్ఛవికలః=తోఁకయందు విచ్ఛేదము నొందినదియు-తోఁక తెగినది యనుట, వ్రణీ=(దేహమెల్ల) గాయములు గలదియు-లేక కురుపులు గలదియు, కావుననే, పూయక్లిన్నః=(ఆ కురుపులనుండి కారునట్టి) చీముచేఁ దడిసినదియు, కృమికులశతైః=వందలకొలఁది పురుగుల సమూహములచేత, ఆవృతతనుః-ఆవృత = క్రమ్ముకొనఁబడిన-పురుగులంతటను వ్యాపించిన యనుట, తనుః=దేహము గలదియు, క్షుధా=ఆఁకటిచేత, క్షామః=క్షీణించినదియు; జీర్ణః=ముదిసి యంగములబిగి వీడినదియు, పిఠరక...గళః-పిఠరక=కుండయొక్క, కపాల = పెంకుచేత, అర్పిత = ఉంపఁబడిన, గళః=మెడగలదియు-కుండయొక్క, తలయుమూగా నుండు మూతిపెంకు మెడయందుఁ దగులుపడియున్నది యనుట-కుండయందు తల దూర్చి యందలియన్నమును భూర్ణముగాఁ దిని యంతమాత్రకే బలిసి తలను వెలికిఁ జేయజాలక యిటునటుఁగుండె, నీడిచికొట్టగాఁ నది పగిలి యడుగుపెంకు వేఱుపడినంత దానిమూతిపెంకు తన గొంతునఁ జిక్కుకొనియున్న దనుట-లేక, దొంగతనమునకై దండించుటకుఁగాను చట్టినో ముంగలమునో నడుమ బొందఁజేసి మెడకుఁ దగిలింపఁబడినది యనియు గ్రాహ్యము, ఇట్లు రోఁతఁబుట్టించు లక్షణములుగల, శ్వా=కుక్క, శునీం=ఆఁడుకుక్కను అన్వేతి=వెంబడించుచున్నది-కలయికకొఱకు వెనుకొనుచున్న దనుట, హతమపి చ=నశించినదానిని సైతము, మదనః=మన్మథుఁడు, హన్త్యేవ=చంపనే చంపుచున్నాఁడు.

మరులుకొలిపి పీడించుచున్నాఁడనుట - చచ్చినదానినే చంపుట యన్యాయమనియు విచారింపఁడనుట, పలుగాకియైన మరుఁడు ఎవరిని ఏమి చేఁజేయఁడనుట, మరులు దలనూపరానియిట్టియవలక్షణపుదశనున్నకుక్క మరులుకొనుట దానిస్వభావముకాదు, మరునిప్రభావమే యని యాశయము.

చ. కరము కృశించి కాల్ విఱిగి కన్నులు గానక పుచ్ఛహీనమై
పురుగులు గ్రమ్ముచున్న వ్రణపుంజము మేనలముంగ నాఁకటం
బరవశమై ఘటీముఖకపాలగళం బగుకుక్క వెంటితో
నరిగెడుఁ గూళజంతువులనైన వధించు మనోజుఁడక్కటా. 78

తా. ఎముకలు తేలుగాఁ జిక్కి, యొకకన్ను పోయి, కాలు విఱిగి, తుంటై, చెవులు మొదలంటఁ దెగి, తోఁకయుఁ దునిగి, దేహమంతయు గంట్లును బుండ్లునై వానినుండి కాఱుచీముచే దడిసి, అందుండిపుట్టిన లెక్కిడరాని పురుగులు దేహమునందెల్లఁ బ్రాకులాడ, ఆఁకటిచే దఱిగి, ముదిమిచేఁదూలి, కుండయొక్క వలయాకారపు మూతి పెంకు మెడ, దగులుపడి, యిట్లు రోఁతలపాలైయున్న కుక్కయయితము తనచెఱుగతిని దలంపక యొకయాఁడుకుక్కను జూచెనా మరులుకొని దాని వెనువెంటఁ దగులుచున్నది. ఇది మరుని మహిమ. వాఁడేమి! ఇంచుమించుగా, జచ్చినదాననిగూడ విడువక వలపుగొలిపి చంపనేచంపుచున్నాఁడు. ఏమి యన్యాయము !

శ్లో॥ స్త్రీముద్రాం ఝషకేతనస్య పరమాం సర్వార్థసమ్పత్కరీం
యే మూఢాః ప్రవిహాయ యాన్తి కుధియో మిథ్యాఫలాన్వేషిణః
తే తేనైవ నిహత్య నిర్దయతరం నగ్నీకృతా ముణ్డితాః
కేచి త్పఞ్చశిఖీకృతా శ్చ జటిలాః కాపాలికా శ్చాపరే॥ 79

టీ. కుధియః=దుర్బుద్ధి గలవారును, కాఁబట్టియే, మూఢాః=వివేకము లేనివారును అగు, యే=ఎవరు, మిథ్యాఫలాన్వేషిణః సన్తః-మిథ్యాఫల=బూటకములైన ఫలము లైనవానిని - అభూతచరము లగుటచే లేనివానితో సాటి యగు స్వర్గాది మోక్షఫలముల ననుట, అన్వేషిణః సన్తః = వెదకునట్టివా రగుచు, సర్వా... కరీం-సర్వ అర్థ=సమస్తములైన ధర్మార్థకామము లనెడిపురుషార్థముల యొక్క, సమ్పత్=కలిమిని, కరీం = చేయునట్టిదియు - ధర్మార్థకామపురుషార్థముల సమృద్ధికి హేతు వైనది యనుట, పరమాం = శ్రేష్ఠమైనదియు, ('జయినీం' అను పాఠమున మన్మథునికి జయముగలిగించునదియు ననియర్థము). అగు, ఝషకేతనస్య= (ఝేఁప పడగ గల) మన్మథునియొక్క. ('కుసుమాయుధస్య' అనుచో పువ్వులు ఆయుధముగాఁగల మన్మథునియొక్క), స్త్రీముద్రాం = స్త్రీయనెడి ముద్రను - స్త్రీరూపముగా నున్నవాని చిహ్నము ననుట, ప్రవిహాయ = విడిచి

యాన్తి=పోవుదురో-మఱొకమార్గమునఁ బోవుదురో యనుట-ప్రవ్రాజకు లగుదురో యనిభావము, తే=ఆమూఢులు, తేనఏవ=వానిచేతనే - తనముద్ర నతిక్రమించుటచేఁ గుపితుఁడైన యామన్మథునిచేతనే యనుట, నిర్దయతరం = మిక్కిలి దయలేనట్లుగా, నిహత్య=తక్కువపఱుపఁబడి, నగ్నీకృతాః=దిస్సమొలవారుఁగాఁజేయబడిరి-దిగంబరు లనెడి సన్యాసులు గావింపఁబడిరని యర్థాంతరము, ముణ్డితాః = తల గొఱిగింపఁ బడినవారైరి - ముండితశిరస్కులై యుండు పరమహంసలుగాఁ జేయఁబడిరని యర్థాంతరము, కేచిత్ =కొందఱు, పఞ్చశిఖీకృతాః=అయిదుశిఖలు గలవారుగా - అనఁగా సగము గొఱిగింపఁబడి సగముజుట్టుగలవారుగాఁ జేయఁబడిరి-పంచశిఖు లనఁబడు యతులైరనుట, కేచిత్ =కొందఱు, జటిలాః=జడలుదాల్చినవారైరి - మునులైరని యర్థాంతరము, అపరే=మఱికొందఱు, కాపాలికాశ్చ = తలపునుకతో బిచ్చమెత్తువారైరి - కాపాలికులను నొకతెగ సన్యాసులైరనుట - తనముద్రను బరిత్యజించినవారి నెల్ల వస్త్రహీనులు మొదలైనవారినిగాఁ జేసెనుగాని సౌభాగ్యసంపన్నులను జేయ లేదనుట. లోకమున తీక్ష్ణదండులైన రాజులు తమయాజ్ఞ నుల్లంఘించి యపరాధులైన జనులను కొందఱిని కలధనమెల్లఁ దీసికొని కట్టుగుడ్డసైతము లేకుండఁజేసియుఁ కొందఱిని తలయంతయు, గొఱిగించియు, కొందఱిని సగముతలమాత్రము గొఱిగించియు, కొందఱిని జడలందాల్చునట్లు చేసియు, కొందఱిని పునుకతో బిచ్చమెత్తునట్లు చేసియు నెట్లు దండించునో అట్లే మన్మథుం డనురాజు సంసారసుఖసాధనము స్త్రీయే యని సిద్ధాంతముచేసి దానిమీఁద తాను వేసియున్న స్త్రీరూపమైన ముద్రను ఎవఁ డుల్లంఘించి మఱొకమార్గమునఁ బ్రవర్తించునో వారిని వస్త్రహీనులు మొదలైనవారినిగాఁ గావించి దండించునని భావము. స్త్రీసంగము వదలి వైరాగ్యము నొందిన వారిలోఁ గొందఱు దిస్సమొలగా నుండు సన్యాసులుగాను, (లేక దిగంబరులనెడి బుద్ధసన్యాసులుగాను) గొందఱు పరమహంసలుగాను గొందఱు పంచశిఖులను తెగవారుగాను, గొందఱు జడధారులుగాను, గొందఱు కాపాలికు లనెడియొక తెగయతులుగాను నగుదురని యాశయము. ఇచట వైరాగ్యకృతములైన నగ్నత్వాదు లను మన్మథకృతములుగా నుత్ప్రేక్షించుటచే ఉత్ప్రేక్షాలంకారము. ఇది 'నూనమ్' ఇత్యాదివ్యంజకములు ప్రయుక్తములు కానందున గమ్యమగును.

చ. స్మరునకు సర్వలోకజయైకసంపద లీయఁగఁ జాలు ప్రౌఢలం
దరుణుల నిందసేయుట సకధర్మ్మలు కొందఱు మానవుల్ దిగం
బరులును బ్రహ్మచారులుఁ గకపాలక పాణులు దండహస్తులై
తిరుగుచు నున్నవారు రతిదేవుని మీఱిన భోగ మబ్బునే. 79

తా. ఏమూఢులు బుద్ధిచెడినవారై ప్రత్యక్షముగా సకలార్థముల నొడఁగూర్చునదియు స్త్రీయనఁబడునదియు నైన మన్మథుని మేలిముద్రను గైకొనక వదలి

స్వర్గము మోక్షము ననెడి కంటికిఁ దెలియరాని బూటకపుఫలముల వెదకుచుం బోవుదురో యట్టివారిని మన్మథుఁడు, లోకములో రాజులు తమముద్రను సరకుసేయుని వారిని గావించునట్లు, మిక్కిలియు దయమాలి కీడుపఱిచి వారిలోఁగొందఱిని గట్టుపుట్టము సైతము లేనివారినిగాను (దిగంబరులనుగా ననుట), కొందఱిని దలయంతయు గొఱిగింపఁబడినవారినిగాను (పరమహంసలనుగా ననుట), గొందఱిని సగముతల గొఱిగించి సగముజుట్టు పెట్టఁబడినవారినిగాను, (పంచశిఖులనుగా ననుట), కొందఱిని తలయెల్ల జడలుగట్టినవారిని గాను (జడదారులనుగా ననుట), కొందఱిని పుఱ్ఱెచిప్పలో బిచ్చమెత్తి బ్రతుకువారినిగాను (కాపాలికులనుగా ననుట) చేసి దండించిన వాఁడయ్యె.

అవ. వేయేల, మహర్షులైనయితర మింద్రియముల నిగ్రహింపఁజాలినవారు గారైరని చెప్పి యుపసంహరించుచున్నాఁడు.

శ్లో॥ విశ్వామిత్రపరాశరప్రభృతయో వాతామ్బుపర్ణాశనా
స్తేఽపి స్త్రీముఖపఙ్కజం సులలితం దృష్ట్వైవ మోహం గతాః
శాల్యన్నం సఘృతం పయోదధియుతం భుఞ్జన్తి యే మానవా
స్తేషా మిన్ద్రియనిగ్రహో యది భవేద్విన్ధ్యః ప్లవేత్సాగరే॥

టీ. వాతా...శనాః-వాత=గాలియు, అమ్బు=జలమును, పర్ణ = ఆకులును, ఆశనాః=ఆహారముగాఁ గలవారైన - శరీరయాత్రామాత్రమునకు వలయు గాలిని నీళ్ళను బండుటాకులను భక్షించువారే కాని యింద్రియపుష్టికై మృష్టాన్నమును భుజించువారు కానట్టి యనుట, తే=ఆ, విశ్వామిత్రపరాశరప్రభృతయః అపి=విశ్వామిత్రుఁడు పరాశరుఁడు మొదలుగాఁ గలవారుకూడ, సులలితం = మిక్కిలి సుందరమైనట్టి, స్త్రీ...జం - స్త్రీ=స్త్రీలయొక్క - మేనక రంభ సత్యవతి మొదలైన సుందరమణులయొక్క యనుట, ముఖపఙ్కజం = మోముఁదామరను, దృష్ట్వాఏవ=చూచియే, మోహం = మోహమును, గతాః=పొందినవారైరి-ఆ స్త్రీలకు లోబడినవారైరనుట - ఇంద్రియముల నిగ్రహింపఁజాలకపోయిరని భావము. యేమానవాః = ఏసాధారణ మనుష్యులు, సఘృతం=నెయ్యితోఁగూడినదనియు, పయో...యుతం - పయః = పాలుతోడను, దధి=పెరుఁగుతోడను, యుతం=కూడినదియు, అగు, అన్నం= వరియన్నము - మిక్కిలి వీర్యపుష్టికలిగించుమృష్టాన్నము ననుట. భుఞ్జన్తి = భుజింతురో, తేషాం=అట్టివారికి, ఇన్ద్రియనిగ్రహః=ఇంద్రియముల నడంచుట, భవేత్ యది = కలుగునేని, విన్ధ్యః=వింధ్యపర్వతము, సాగరే=సముద్రమునందు, ప్లవేత్ = తేలును. ('విన్ధ్యస్తరేత్సాగరమ్' అనుపాఠమున వింధ్యము సముద్రమును దాఁటు ననుట, బండలు నీటందేలుట కన్నదియు విన్నదియుఁ గాదు. కాన వింధ్య మెన్నఁడును సాగరమునఁ దేలదు. వింధ్యము దేలుట యెట్లో యట్లె యింద్రియముల నిగ్రహించ

టయు నసంభావితమే యగునని యాశయము. వాతాదులను గొను ఋషులకే యిటువంటి యవస్థ గలిగినప్పుడు ఘృతాన్నమును భుజించు మానవులగురించి చెప్పనేల యని భావము. ఇచట నింద్రియములను గ్రహింపఁబడుసంబంధముండియు వింధ్యప్లవనదృష్టాంతముచే నట్టిసంబంధము లేమిని (అనఁగా అసంబంధమును) జెప్పుటచే నతిశయోక్తి యలంకారము.

చ. వనదళవాతముల్ మెసవు ✻ వారు పరాశరకౌశికాదు లా
ఘనులును సుందరీజనులఁ ✻ గన్గొని మోహితచిత్తులైరి పే
ర్చినఘృతపాయసాన్నము భు ✻ జించెడివారలకున్ మనోజయం
బు నెగడు నేని వింధ్యము సముద్రజలంబులఁ దేలియాడదే. 80

తా. శరీరయాత్రామాత్రమునకు వట్టిగాలి, నీళ్లు, ఆకు అలము అనెడి పేలవమైన యాహారమును దిని తపంబులు సలుపుచుండు విశ్వామిత్రుఁడు పరాశరుఁడు మొదలైన మహర్షులే సొగసులు కులుకు మేనక సత్యవతి మొదలైన చెలువల మొగమును జూచినంతనే మోహముపాలై యుండఁగా, నిఁక నేయిపాలు పెరుగులతోఁ గూడినదై వీర్యపుష్టి కలిగించు మంచివరియన్నమును దిను సాధారణజనులకు నింద్రియనిగ్రహము కలుగుటెట్లు? అట్లు వా రింద్రియముల నిగ్రహించిరేని వింధ్యమనెడి పెనుఁగొండ సముద్రమునఁ దెప్పలఁ దేలదా?

ఇది శృంగారశతకమున సువిరక్త దుర్విరక్తపద్ధతి యన్నది చతుర్వింశతి.

భర్తృహరిసుభాషితము - ఋతువర్ణనపద్ధతి.

అవ ప్రసంగవశముగాఁ జెప్పవచ్చినదానిని జెప్పిముగించి ప్రకృతమైన శృంగారమున కుపయోగించునదిగా ఋతువర్ణనము నారంభింపఁ గోరినవాఁడై లోకమునను వేదమునను, వసంతము మొదటిదిగా వ్యవహరింపఁబడుటవలన దాని నాఱుశ్లోకములచే వర్ణించుచున్నాఁడు.

శ్లో॥ పరిమళభృతో వాతాః శాఖా నవాఙ్కురకోటయో
మధురవిరుతోత్కణ్ఠాభాజః ప్రియాః పికపక్షిణామ్ ।
విరళవిరళస్వేదోద్గారా వధూవదనేన్దవః
ప్రసరతి మధౌ ధాత్ర్యాం జాతో న కస్య గుణోదయః॥ 81

టీ. వాతాః=వాయువులు-ఉపవనములనుండి పొలయు తెమ్మెర లనుట, పరిమళభృతః=పరిమళమును దాల్చునవి-'విమర్దోత్థేపరిమళో గన్ధే' అన్నట్లు నానాపుష్ప

ములసమ్మర్దమువలని వాసనావిశేషమును వలచునవి, అయ్యెను అని శేషము, ఇట్లె మీఁదనెల్ల నెఱుఁగునది, శాఖాః = (మామిడి మొదలైన మ్రానుల) కొమ్మలు, నవ అఙ్కుర కోటయః=క్రొత్తలైన మొలకలు గల కొనలు గలవి-మొనలయందు చిగిర్చి నవనుట, అయ్యెను, పికపక్షిణాం = కోయిలపిట్టలయొక్క, ప్రియాః = స్త్రీలు-ఆఁడు కోయిలలనుట, మధుర...భాజః-మధుర=మామిడిచిగుళ్ల వగరురసమును గ్రోలుటచే నింపైనట్టి, విరుత=ఎలుఁగులందు, ఉత్కణ్ఠా = తమకమును, భాజః = పొందినవి. తీయని యెలుఁగుతోఁ గూయుటకుఁ దమిగలవి యనుట, ('మధురవిరుతోత్కణ్ఠా వాచః' అను పాఠమున, పికపక్షిణాం=కోయిలపిట్టలయొక్క, వాచః=పలుకులు, మధు...త్కణ్ఠా-మధుర=తీయని, విరుత=ఎలుఁగులచేత, ఉత్కణ్ఠాః=ఉత్సుకములైనవియు-మధురమైనధ్వనిచేత నుత్సాహముగలవిగాఁ గనఁబడునవి యనుట - వానిపలుకుల యుత్సాహము అందలికలవరముచేఁ దెలియును నని భావము, కాఁబట్టియే, ప్రియాః = ఇంపైనవియు-కోయిలలు తమకంబుతో తియ్యనియెలుంగుల నింపారుపలుకులు పలుకు ననుట), అయ్యెను, వధూ...న్దవః-వధూ=స్త్రీలయొక్క, వదన+ఇన్దవః = ముఖ చంద్రులు-చందురునివంటి ముద్దుమొగము లనుట, విరళ...ద్గారాః-విరళ విరళ = మిక్కిలిపలుచనైన-వేసవి వేండ్రములేమిచే మిక్కిలి కొంచెముగాఁ గలిగిన యనుట, స్వేద ఉద్గారాః=చెమటల చిందులుఁ గలవి-అతిస్వల్పముగా చెమరించునవి యనుట-కావుననే మఱింత యనుభవయోగ్యములైనవని భావము, అయ్యెను. ('విరళసురతస్వేదోద్గారాః' అనుచో స్వల్పముగా రతిక్రీడయందు చెమట గాఱునవి యనుట), ఇచట ఉద్గారశబ్దమునకు గౌణవృత్తిచే గ్రామ్యత్వము గలుగదు, ఇట్లు ఇవి యెల్ల నగుటకు హేతు వేమనఁగా, ధాత్ర్యాం=భూమియందు, మధౌ=వసంతము, ప్రసరతిసతి=వ్యాపించుచుండఁగా, కస్య=దేనికి-ఏవస్తువునకు, గుణ ఉదయః = గుణము పొడచూపుట - లేశ గుణము హెచ్చుట, న జాతః = కలుగదు - సకలవస్తువులకును గుణాతిశయము కలుగు ననుట, కావుననే వాయువులు మొదలైనవి మనోహరము లైనవని భావము.

చ. వలపు వహించె గంధగిరి * వాతపరంపర భూరిభూజశా
ఖలు చిగిరించె నింపెసఁగెఁ * గారలి కోకిలలందుఁ జెక్కులం
బలుచనిఘర్మబిందువులు * భామలకుం బ్రసరించె నెయ్యెడం
జెలువు ఘటింపఁజాలదు వి * శేషవసంతసమాగమంబిలన్. 81

తా. పుడమియందెల్ల వసంతఋతువు వ్యాపించి విలసిల్లుచుండఁగాఁ బ్రతి వస్తువునకు గుణమతిశయించును. కాఁబట్టి యపు డుపవనములనుండి పొలయు నెల దెమ్మెరలు పలువగలపువ్వులతావులు వలచుచుండును, మ్రాఁకుఁగొమ్మలు మొనలం దెల్లఁ గ్రొంజిగుళ్లు మొలకెత్తి మరువుగాఁ జూపట్టును. కోయిలలు తీయనియెలుఁగ

కొలకొలమని యింపారుపలుకులు సొంపుతోఁ గూయును. ముద్దరాంద్రచంద్రునివంటి ముద్దుమొగంబులు మిక్కిలి పలుచగాఁ జెమరించుటచే మతిరత యుపభోగయోగ్యముగా నుండును.

శ్లో॥ మధు రయం మధురై రపి కోకిలా, కలకలై ర్మలయస్య చ వాయుభిః।
విరహిణః ప్రహిణ స్తి శరీరిణో, విపది హా న్త సుధాపి విషాయతే॥

టీ. అయం = ఈ-పూర్వము చెప్పఁబడిన యనుట, మధుః = వసంతుఁడు, మధురైః = యింపైన, కోకిలాకలకలైః = ఆఁడుకోయిలలయొక్క కలకలమను నెలుఁగులచేను-('కలరవైః' అనుచో వానియవ్యక్తమధురధ్వనులచేత ననుట). మలయస్య = చందనపుఁగొండయొక్క, వాయుభిశ్చ = తెమ్మెరలచేతను-మిక్కిలి హాయిగాఁ బొలయు వానిచేత ననుట, విరహిణః = విరహము గలిగియున్న, శరీరిణః = ప్రాణులను-జనుల ననుట, ప్రహిణస్తి = నాశము సేయుచున్నాఁడు ('ప్రణహన్తి' అనుచో నిదియే యర్థము). ఇంపైన కోయిలపలుకులు మొదలైనవానిచే వసంతుఁడెట్లు విరహిణులను నాశము చేయు ననఁగా, విపది = ఆపత్కాలమందు, సుధా అపి = అమృతముకూడ, విషాయతే = విషమువలె నగుచున్నది-విషమువలె ప్రాణములనలంచుననుట, హాన్త = అక్కటా! 'మధురయం' ఇత్యాదివిశేషముచే 'విపదిహాన్త సుధాపి విషాయతే' అను సామాన్యము సమర్థింపఁబడినది గాన అర్థాంతరన్యాస మలంకారము, అది 'విషాయతే' అనుచోఁ గలయుపమతో సంకీర్ణ మగుచున్నది. అనుప్రాస మనెడి శబ్దాలంకారమును 'మధురయం మధురైః' 'విరహిణః ప్రహిన స్తి' ఇత్యాదులందుఁ దెలియునది.

గీ॥ నించుకొని వచ్చు గందపుఁ గొండచల్ల
గాలియును బికకాకలి కారవంబు
విరహిజనుల వధించె నకవ్వేళఁ గాన
నమృతమును విష మగు విపత్ప్రాప్తి యందు. 82

తా. ఆపత్కాలమందు నమృతమువంటి వస్తువుగూడ విషమువలెఁ బ్రాణాంతకముగా నుండును గాన జనులకు విరహముకలఁగినపుడు కొలకొలమని పలుకు కోయిలల తీయనిపలుకులును, నల్లనహాయిగా, బొలయుమలయమారుతములును, దుస్సహములుగా నుండును. కావున వసంతుఁడు వీనిని గొని విరహిజనుల ప్రాణముల నలంచుచున్నాఁడు.

అవ. వసంతము విరహిజనులకే కష్టముగా నుండును గాని తక్కినవారి కట్లు గాదనుచున్నాఁడు.

శ్లో॥ ఆవాసః కిలికిఞ్చితస్య దయితాః పార్శ్వే విలాసాలసాః
కర్ణే కోకిలకామినీకలరవః స్మేరో లతామణ్డపః

గోష్ఠీ సత్కవిభి స్సమం కతిపయై ర్ముగ్ధా స్సితాంశోః కరాః
కేషాంచి త్సుఖయన్తి చాత్రహృదయం చైత్రే విచిత్రాః స్రజః*॥

టి. పార్శ్వే=ప్రక్కను, కిలికిఞ్చితస్య = రోషము అశ్రువు హర్షముభీతి మొదలైనవానియొక్క సంకరముగానుండు శృంగారచేష్టావిశేషముయొక్క, ఆవాసః=ఉనికిపట్టును - ఉనికిపట్టయినవారును అనుట. ఇచట కిలికించితమునకు ఆధారమాత్రమే చెప్పఁగోరుటవలన 'ఆవాసః' అని ఏకవచనము గ్రహింపఁబడినదిగా వివేచించుకొనునది, 'రోషాశ్రుహర్షభీత్యాదే స్సఙ్కరః కిలికిఞ్చితః' అని కిలికించితలక్షణము, విలాసఅలసాః=లీలలచే మందటిలినవారును-కటాక్షము భుజాక్షేపము మొదలైన వివిధవిలాసముల నల్లల్ల నీటుగులుకఁజేయువారు ననుట-ఇచట 'స్మరమన్దీకృతవ్రీడా' యన్నట్లు వలపుచే సిగ్గు డిందుపరుపఁబడి యుండుటవలన నాయికలు ప్రగల్భరాండ్రని తెలియునది, అగు, దయితాః=ప్రియురాండ్రును, కర్ణే=చెవియందు, కోకిల...రవః = కోకిలకామినీ=ఆఁడుకోయిలలయొక్క,కల=అవ్యక్తమధురమైన, రవః=శబ్దమును, స్మేరః=వికసించినట్టి, లతామణ్డపః=పొదరిల్లును-తీఁగయిల్లును-వికసించిన పువ్వులుగల పొదరిల్లనుట, ఇచటపువ్వులయొక్క వికసించుట యనుధర్మము,పువ్వులుగల పొదరింటియందు ఉపచరించునట్లు చేయఁబడెనుగాన పొదరింటిపువ్వులు వికసించె ననుటకు మాఱుగా పొదరిల్లే వికసించెనని చెప్పఁబడెను, కతిపయైః=కొందఱగు-పెక్కండ్రైనరసాభాసముగునుగాన కొంద అనఁబడెను, సత్కవిభిస్సమం = మంచికవులతోఁ గూడ, గోష్ఠీప్రసంగము, ముగ్ధాః=మనోహరములైన, సితాంశోః = చంద్రునియొక్క, కరాః=కిరణములు, విచిత్రాః=పలువిధములైన స్రజః=పూదండలును, అత్ర=ఈ,చైత్రే=వసంతమునందు, కేషాంచిత్ = కొందఱియొక్క - విరహులుకాని యితరులయొక్క యనుట, హృదయం=మనస్సును, సుఖయన్తి=రంజింపఁ జేయుచున్నవి-అందఱియొక్కహృదయము లనురంజింపఁజేయు ననుట,ఇటువంటిసౌభాగ్యముగలవారు కొందఱే గాన కొందఱి [illegible] రంజిల్లఁజేయునని భావము. ఇచటదయితలు మొదలైనబహుకారణములు హృదయమును రంజించుట యనునొక కార్యమును సాధించుటకై పూనుటను జెప్పుటచే ద్వితీయ సముచ్చయ మలంకారము.

---

*ఈశ్లోకమునకుఁ బాఠాంతరము.

శ్లో॥ ఆవాసః కిలకిఞ్చిదేవ దయితాపార్శ్వే విలాసాలసః
కర్ణే కోకిలకామినీకలరవః స్మేరో లతామణ్డపః।
గోష్ఠీ సత్కవిభి స్సమం కతిపయై స్సేవ్యాః సితాంశోః కరాః
కేషాంచి త్సుఖయ న్త్యహో హృదయే చైత్రే విచిత్రాః స్ప[illegible]

టీ. దయితాపార్శ్వే=ప్రియురాలిప్రక్కను,విలాసఅలసః=లీలచే నల్లల్ల [illegible]

చ. ఘనకిలికించిత ప్రచుర కాంతలు చెంతఁ బికాంగనాకల
స్వనములు వీనులందు సుమ శాలినికుంజము పుష్పమాల్యముల్
వినుత కవి ప్రసంగమును వెన్నెలతేటలు భాగ్యవంతు లౌ
జనులకుఁ జైత్రమాసమున సౌఖ్యమొసర్చు సుగంధితోయముల్.

తా. ఈ వసంతకాలమందు, జంకెనచూపులు కన్నీళ్లనుబ్బును వెలుపును బిరిగొన్న శృంగారంపుచేష్టలు పచరించుచుఁ, గడగంటఁజూచుట బొమలు త్రిప్పుట మొదలైన యొయ్యారంపువగలు కులుకుచుఁ, గొలఁకులఁ జెలువారుచుండు చిగురాకుఁ బోండ్లును, చెవులకింపుగా గూయు నాఁడు కోయిలలును నిండారఁబూచిన పొదరిండ్లును, సరసవచన రచనాచతురులైనకొందఱు కవివరులతోడి ముచ్చటలును, చందురుని సొంపారు చల్లని తెల్లని వెన్నెలలును, పలువగల పూవుదండలును సౌభాగ్యసంపన్నులైన యొక కొందఱికి మాత్రము గలిగి వారిని సుఖింపఁజేయును.

శ్లో॥ పాన్థస్త్రీవిరహానలాహుతికలా మాతన్వతీ మఞ్జరీ
మాకన్దేషు పికాఙ్గనాభి రధునా సోత్కణ్ఠ మాలోక్యతే ।
అల్పాస్తే నవపాటలాపరిమళప్రాగ్భారపాటచ్చరా
వాన్తి క్లాన్తి వితాన తానవకృతః శ్రీఖణ్డశైలానిలాః॥ 84

టీ. అధునా=ఇప్పుడు-ఈవసంతసమయమునందనుట. పాన్థ...కలాం-పాన్థస్త్రీ=ప్రోషితభర్తృకలయొక్క. విరహ+అనల=వియోగాగ్నియొక్క, ఆహుతి కలాం=హవిస్సువేల్చు వ్యాపారమును-అగ్ని నెట్లు హవిస్సు వేల్చి ప్రజ్వరిల్లఁ జేయుదురో యట్లే యావిరహ మనెడియగ్నిని వేల్చి యుద్దీపింపఁజేయు ననుట - విరహాగ్నిని మిక్కిలి యుద్దీపింపఁజేయుననిభావము. ('ఆహుతికథాం') అనుచో ఆహుతి యనెడి వృత్తాంతము ననుట), ఆతన్వతీ = చేయుచున్నట్టిదైన, మాకన్దేషు = తియ్యమామిడి

చునట్టి, కిఞ్చిదేవ=ఒక్కింతయేయైన, ఆవాసః = నివాసమును, ('కర్ణే—కతిపయైః' అనువఱకు ఉభయపాఠములను అర్థము సమము), సేవ్యాః = సేవింపఁదగినవైన, సితాంశోః కరాః=చంద్రకిరణములు, చైత్రే=వసంతమునందు, విచిత్రాః = పూర్వోక్తములైన 'ఆవాసః' ఇత్యాదివివిధసుఖములచే వింతలైన, క్షపాః=రాత్రులు, కేషాంచిత్ = కొందఱియొక్క, హృదయం = మనస్సును, సుఖయన్తి = రంజింపఁజేయుచున్నవి. అవేహి=ఎఱుఁగుము.

తా. వసంతర్తువునందు ప్రియురాండ్రపజ్జ నీటుగులుక వసించుటచేతను, చెవికింపైన యాఁడుకోయిలలపలుకులచేతను, పూచినపొదరిండ్లచేతను, కొందఱు కవివరులతోడి ముచ్చటలచేతను, వెన్నెలలచేతను వింతలు సేయు రాతిరులు కొందఱు పుణ్యాత్ములకే కలిగి వారిని మిక్కిలి రంజింపఁజేయునని యెఱుంగుము.

చెట్లయందు, (గల అని శేషము), మంజరీ=పూగుత్తి, పికాఙ్గనాభిః = ఆఁడుకోయిలల చేత, స ఉత్కణ్ఠం=తమకముతో ఆలోక్యతే=చూడఁబడుచున్నది-ఇష్టమై యుండుట చేత నని భావము. నవ...చ్చరాః-నవ=క్రొత్తయైన, పాటలా = కలిగొట్టు చెట్టుల యొక్క, పరిమళ=వాసనలయొక్క, ప్రాగ్భార = అతిశయమును, పాటచ్చరాః = దొంగిలించునవియు-కలిగొట్టు చెట్లయందప్పుడు క్రొత్తగాఁ బుట్టినపువ్వులనుండి గుబులుకొను తావులతోఁ గూడినది యనుట, క్లాన్తి...కృతః-క్లాన్తి = బడలికలయొక్క, వితాన=సమూహముయొక్క, తానవ=తనుత్వమును-కృశత్వముననుట, కృతః=చేయు నవియు-బడలికలనెల్లఁ బోగొట్టునవి యనుట, అల్పాః = మందములైనవియు, నగు, తే=ఆ ప్రసిద్ధములైన, ('అప్యేతే నవపాటలా...' అనుపాఠమున, అపిచ = మఱియును, ఏతే = ఈ-ప్రసిద్ధములైన యనియర్థము), శ్రీఖణ్డ ..నిలాః-శ్రీఖణ్డశైల= చందనపుఁగొండయొక్క, అనిలాః=వాయువులు-మలయమారుతములనుట, వాన్తి=వీచుచున్నవి. మంజరీప్రభృతులచే వసంతము విరహిజనులకు దురంత దుఃఖకరమనియుఁ, గవగూడియున్న వారికి పరమానందకర మనియుఁ దెలియునది. 'వియోగాగ్ని' యనుచోఁ గల రూపకము 'ఆహుతికలామ్' అనుచోఁ గలరూపము నపేక్షిత మగుటచే దానితో సంకరము నొంది శాబ్దమైన అనుప్రాసముతోడను సంకీర్ణమయ్యెడి.

చ. వరలు వియోగినీవిరహ ౘ వహ్నికి నాహుతిలీలఁ బొల్చు భా
సురసహకారమంజరులఁ ౘ జూచి మదించెఁ బికంబు లత్తఱిన్
సురతపరిశ్రమాతిశయ ౘ సూదనముల్ విహరించెఁ బాటలీ
పరిమళభారచోరములు ౘ బంధురచందన శైలవాతముల్. 84

తా. వసంతకాలమునఁ దియ్యమావులందుఁ బూగుత్తి పొడసూపుచున్నది. హవిస్సు అగ్ని నెట్లో యట్లె యాపూగుత్తియు, దేశాంతరమునందుఁ బురుషు లుండుటచే వారి నెడఁబాసి గాసిపడుచున్న యెలనాఁగల మదనాగ్నిని మఱింత యధికముగాఁ జేయుచున్నది. దాని మెసపుటకై యాఁడుకోయిలలు మిక్కిలి యాతురతతోఁ జూచుచున్నవి. చందనపుఁగొండనుండి చిఱుదెమ్మెరలు కలిగొట్టు చెట్టులందుఁ గ్రొత్తగా ననిచినపువ్వుల గుబులుకొనుతావులను గొల్లగొనుచు, బడలికలనెల్లఁ బాపుచు వీచుచున్నవి.

శ్లో॥ ప్రథితః ప్రణయవతీనాం, తావ త్పద మాతనోతు హృదిమానః।
భవతి న యావ చ్చన్దనతరుసురభి ర్మలయపవమానః॥ 85

టీ. ప్రథితః=ప్రసిద్ధమైన-మఱింతదృఢమైనయనుట, మానః = మానము-మనస్సుయొక్క బిగి-ప్రియుఁడు పరకాంతతోఁ గూడుటవలని యసూయచేఁ గలిగిన కో[పము]మనుట, 'స్త్రీణా మీర్ష్యాకృతః కోపోమానోఽన్యాసఙ్గిని ప్రియే। శ్రుతే వానుమి[తే] దృష్టే' అని మానలక్షణము, చన్దనతరుసురభిః-చన్దనతరు = చందనపుచెట్లచేత-వాస[నా]

వీచి వాని తావులతోఁ గూడుటచేత ననుట, సురభిః = పరిమళించుచున్న, మలయపవమానః = మలయపర్వతపుగాలి, యావత్ = ఎందాఁక, నభవతి = కలుగదో-వీవదో యనుట, తావత్ = అందాఁక, ప్రణయవతీనాం = ప్రేమ గల ప్రియురాండ్రయొక్క, హృది = మనసునందు, పదం = స్థానమును, ఆతనోతు = చేయునుగాక-అందాఁక నెలకొని యుండుననుట. మలయమారుతము మిక్కిలి మదనోద్దీపకమైనదిగాన మానినులకుఁ దమ ప్రియులయెడ మాన మెంతదృఢముగా నుండినను ఆగాలి వీవఁగానే దానిని విడిచి తమంతటనే ప్రియులకు లోనగుదు రని భావము.

తే. అంగజునిగంధసింధురం బనఁగఁ బరఁగు
మలయజసుగంధిమలయాద్రిమారుతంబు
మలయ దెందాఁక నందాఁక మానవతుల
మానసంబుల నెలకొని మాన మమరు. 85

తా. మానినులకుఁ దమప్రియులయం దెంతప్రేమయుండియు వారు పరకాంతలతోఁ గలిసినయీసుచే నాప్రేమ మడంచి మిక్కిలియుఁ గోపము పూనియుందురు. అయినను మలయపర్వతమునందలి చందనపుచెట్లయొక్క వాసనలతోఁ గూడిన చల్లనిగాలి మరులుకొలుపుచుఁ బయిని వీవకుండునంతవఱకే యాకోపము దాల్చియుండఁ జాలుదురు గాని యది వీచెనా మానము వీడి తల పగ్గలింపఁగాఁ దమంతనె ప్రియులకు వశమగుదురు.

శ్లో॥ సహకారకుసుమకేసర, నికరభరామోదమూర్ఛితదిగన్తే
మధురమధువిధురమధుపే, మధౌ భవే త్కస్య నోత్కణ్ఠా॥ 86

టీ. సహ...అన్తే-సహకార = తియ్యమావుల, కుసుమ = పూవులయొక్క, కేసర నికరభర = ఆకరువుగుంపుల పెంపులయొక్క-మిక్కిలియెక్కువగా నిర్వటిలుచున్న యకరువులయొక్క యనుట, ఆమోద = వాసనలచేత, మూర్ఛిత = వ్యాప్తములైన, దిగన్తే = దిక్కులకొనలుగలదియు, మధుర...మధుపే-మధుర = తీయని, మధు = పూదేనియచేత-దానిని గ్రోలుటచేత ననుట, విధుర = విహ్వలములైన-మత్తిల్లి నికళవళించుచున్న, మధుపే = తుమ్మెదలుగలదియు-మామిడిపూవుల యకరువుల వాసనలు బుగులుకొనుటచేతను దేనియ లాని సొక్కుచు ఝుంకారములు సేయుతుమ్మెదలచేతను మిక్కిలి యుద్దీపకమైనట్టియనుట, మధౌ = వసంతమునందు, కస్య = ఎవరికి - స్త్రీకిఁగాని పురుషునికిఁగాని యనుట, ఉత్కణ్ఠా = తమి-మరుకేళియందు తమకము, నభవేత్ = కలుగదు-అందఱికిని గలుగుననుట, కాఁబట్టి యప్పుడు మానమును విడుచుటయే యుక్తమని భావము. అనుప్రాసము శబ్దాలంకారము.

తే. సరససహకారకుసుమకేసరసమూహ
గురుతరామోదమయదిగంతరము మధుర

మధువిధురమధుపము మధుకమానసమయు
మెవ్వనికి వేడ్క వాటింపకఁ జగమున. 86

తా. వసంతమునందు తియ్యమావులు పూచుటచే వానియందలి యకరువుల తావులు నలుగడల గుబులుకొనుచున్నవి. తీయనిపూఁదేనియలు క్రోలి సోలి తుమ్మెదలు పాటలు పాడుచున్నవి. ఇట్టికమ్మవాసనలచేతను గండుతుమ్మెదలపాటలచేతను మిక్కిలి మరులుకొలుపుచు వసంతము రాఁగా నప్పు డెట్టివానికేని మరుకేళియందుఁ దమి కలుగకపోవదు.

అవ. ఇఁక మూఁడుశ్లోకములచే గ్రీష్మఋతువును వర్ణించుచున్నాఁడు.

శ్లో॥ అచ్ఛాచ్ఛచన్దనరసార్ద్రతరా మృగాక్ష్యో
ధారాగృహాణి కుసుమానిచ కౌముదీచ।
మన్దో మరుత్సుమనసః శుచి హర్మ్య పృష్ఠం
గ్రీష్మే మదంచ మదనంచ వివర్ధయన్తి॥ 87

టీ. అచ్ఛ...తరాః - అచ్ఛ = మిక్కిలియుఁ నచ్ఛమైన - కడుం దెల్లనైన యనుట, చన్దనరస=గంధపుద్రవముచేత అనుకొగానున్న గంధంపుఁబూఁతలచేత ననుట, 'గుణేరాగే ద్రవేరసః' అని యమరుఁడు, ఆర్ద్రతరాః = మిక్కిలి తడిసినవారైన-వేఁడిమి శమించి చలువగలుగుటకై దట్టముగా మేనఁ గలప మలందుకొన్నవారై నట్టి యనుట, మృగాక్ష్యః=జవరాండ్రును, ధారాగృహాణి=నీటిని ధారలుగాఁగాని తుంపరలుగాఁగాని చల్లునట్టియంత్రములు గల యిండ్లును, కుసుమానిచ = మల్లెలు మొదలయిన పువ్వులును, కౌముదీచ=వెన్నెలయును, సుమనసః=జాజిపువ్వుయొక్క-జాజిపూవుందావులతోఁ గూడిన యనుట, 'సుమనా మాలతీ జాతీ' అని యమరుఁడు, మన్దః=మెల్లగాఁ బొలయునట్టి, మరుత్=గాలియు, శుచి = (పాలగచ్చుచే) శుభ్రమైన, హర్మ్యపృష్ఠం=మేడమీఁదిభాగమును, గ్రీష్మే = వేసవికాలమునందు, మదం= ఉబ్బును, మదనంచ=మన్మథునిని-మరులుననుట, వివర్ధయన్తి=పెంచుచున్నది. ఇందు నొక్కకార్యమునకై కారణములు పెక్కు చెప్పఁబడుటంజేసి ద్వితీయ మగు సముచ్చయ మలంకారము.

చ. అతిసితచందనార్ద్రరుచిరాంగులు భామినులున్ సుగంధసం
గతమగుమందమారుతముఁ గౌముదియున్ జలయంత్రగేహము
న్నతశుచి సౌధభాగము ఘనంబగు వాసనఁ బూనుపువ్వుసం
తతియు మదంబు దర్పకునిదర్పముఁ బెంపుగఁ జేయు వేసవిన్. 87

తా. వేసవికాలమునందు ననుకొగాఁ గలిపిన యచ్చంపుగందమును దట్టముగా నలందుకొనుటచే చల్లనైయున్న చెలువంపుమేనులు గల జవరాండ్రును, జలయంత్ర

ములు గలయిండ్లును, మల్లెలు మొదలగు పువ్వులును, బండువెన్నెలయు, జాజిపూవుల తావులం గలసి హాయిగాఁ బొలయుగాలియు, పాలగచ్చుపూఁతలచే శుద్ధముగానుండు మేడలును, జనులకు మిక్కిలిసొంపు పెంపారఁ జేసి మన్మథవికారము నెసకొలుపును.

శ్లో॥ స్రజో హృద్యామోదా వ్యజనపవన శ్చన్ద్రకిరణాః
పరాగః కాసారో మలయజరసః శీధు విశదమ్ ।
శుచిః సౌధోత్సఙ్గః ప్రతను వసనం పఙ్కజదృశో
నిదాఘర్తా వేత ద్విలసతి లభ న్తే సుకృతినః 88

టీ. హృద్య ఆమోదాః=ఇంపైనవాసన గల, స్రజః=పూదండలును, వ్యజన పవనః=వీవనలగాడ్పును, చన్ద్రకిరణాః = చందురుని వెలుంగులును - వెన్నెలయు ననుట, పరాగః = పుప్పొడియు, కాసారః = (క్రీడించుటకైన) తమ్మికొలనును, మలయజరసః = గంధపుద్రవమును-అనుకైన కలప మనుట, ('మలయజరజః' అనుచో గంధపుఁబొడియనుట), విశదం=తేటయైన, శీధు=మద్యమును, ('సీధు' అనుచో నిదియే యర్థము), శుచిః = నిర్మలమైన - తెలిగచ్చుచే మెఱయుచు నేయుతికియు లేకుం డుటచేఁ గ్రీడించుటకు రమణీయముగా నున్న యనుట, సౌధ ఉత్సఙ్గః = మేడపయి భాగమును, ప్రతను=సూక్ష్మమైన - సన్నని, వసనం=వలువయు-జిలుగువస్త్రమనుట, పఙ్కజదృశః=(తామరలవంటికన్నులు గల) చెలువలును, అనెడి, ఏతత్ =ఇది-ఈ చెప్పఁబడిన భోగసాధనములెల్ల ననుట, నిదాఘర్తౌ=వేసవికారు, విలసతిసతి = మిక్కిలి యొప్పుచుండఁగా, సుకృతినః=పుణ్యశాలులు, లభన్తే=పొందుచున్నారు. ('నిదాఘార్తా హ్యేతత్సుఖ ముపలభన్తే సుకృతినః' అనుపాఠమున నిదాఘ ఆర్తాః= వేసవిచేఁ బీడింపఁబడినవారైన, సుకృతినః=పుణ్యవంతులు, ఏతత్ = ఈపూర్వోక్త మైనవాని నెల్ల, సుఖం=అనాయాసముగా-పుణ్యాత్ములుగాన కష్టములేకయే యనుట, ఉపలభన్తేహి=పొందుదురుగదా, యని యర్థము.) పుణ్యాత్ములు కాని వారికిట్టిభోగము లెట్లు కలుగు ననిభావము.

ఉ. కమ్మనిదండలున్ సురఁటిగాడ్పులు వెన్నెలయుం బరాగముం
జమ్మను మంచిగంధమును సన్నపువల్వలు సీధుపానముం
దమ్మికొలంకు మేడయును దామరసాక్షు లనంగ నొప్పు భో
గమ్ములు పుణ్యవంతులకుఁ గాని లభింప వటంచు వేసవిన్. 88

తా. గుమగుమవాసనలు మెండుకొను పూదండలును, వీవనలనుండి హాయిగాఁ బొలయుగాలియు, చందురునిచలివెలుంగులును, గమ్మపుపుప్పొడియుఁ, దమ్మికొలఁకును, కలపంపుఁబూఁతయుఁ, జెఱకురసముఁగాని యారెపువ్వులచేఁ గాని చేయఁబడి

మీఁదైన తేటకల్లును, ముఱికి యించుమంతయును లేక తెలిగచ్చుచే మెఱయునట్టి మేడలును, జిలుఁగు వలువలును, జవరాండ్రును, వేసవికాలపువేండ్రము నడంచి మిక్కిలి సౌఖ్యము నొసంగును అయిన నివి పుణ్యాత్ములకే కలుగును. కావున వారే యాబుతువున నీభోగముల నెల్ల ననుభవింతురు గాని తక్కినవా రనుభవింప నేరరు.

శ్లో॥ సుధాశుభ్రం ధామ స్ఫురదమలరశ్మిః శశిధరః
ప్రియావక్త్రామ్భోజం మలయజరస శ్చాతిసురభిః।
స్రజో హృద్యామోదా స్తదిద మఖిలం రాగిణి జనే
కరో త్యన్తఃక్షోభం నతు విషయసంసర్గవిముఖే॥ 89

టీ. సుధాశుభ్రం=సున్నపుఁబూఁతచే స్వచ్ఛమైన-లేక, అమృతమువలె స్వచ్ఛమైన, 'సుధా స్యాల్లేపనద్రవే౽మృతేచ' అని విశ్వము, ధామ = గృహమును, స్ఫురత్ అమలరశ్మిః = ప్రకాశించుచున్న తెల్లని కిరణములు గల-తెల్లనికాంతిచేఁ దులకరించుచున్న యనుట, శశిధరః=చంద్రుఁడును, ప్రియా వక్త్ర అమ్భోజం = ప్రియురాలియొక్క మోముఁదామరయు-తామరపువ్వువలె మనోహరమైన ప్రియురాలి నెమ్మొగ మనుట. అతిసురభి=మిక్కిలి పరిమళించుచున్న, మలయజరసః=చందనంపు ద్రవమును అనఁగఁ దంపుఁబూఁత యనుట, ('మలయజరజః' అనుచో చందనపుఁబొడి యనుట). హృద్య ఆమోదాః=ఇంపైనతావి గల, స్రజః=పూదండలును, అనెడి, తత్ ఇదం అఖిలం = ఆ యీ సమస్తమును - పూర్వోక్తములైన భోగసాధనము లన్నియు ననుట, రాగిణి = రాగముగల విషయములందు రక్తి గలిగినట్టి, జనే=జనునియందు - విషయాసక్తునివిషయమం దనుట, అన్తః క్షోభం=లోపలియొక్క కలఁతను-మనస్సును గలంచుటను, కరోతి=చేయుచున్నది.విషయ...విముఖే-విషయ సంసర్గ=విషయములతోడిసంబంధమునందు, విముఖేతు = పెడమొగముగలవానియందు దన్ననో-విరక్తునియందో యనుటఁ న (కరోతి)=(మనస్సు కలఁతను) జేయదు - విరక్తునిగలంపఁజాల దనుట.

తే. కలువచెలియును బూవ్వుదండలును మంచి
గంధమును గేళిసౌధంబుఁ గలికిమోముఁ
గాముకునకు వికారంబుఁ గలుగఁజేయుఁ
గలఁక వాటింప వెపుడు నిశ్చాహముకునకు. 89

తా. అచ్చంపుఁ దెలిగచ్చుచే మెచ్చులు గులుకు గృహమును, దెలివెలుంగులు దులకరించుచున్న చందురుఁడును, విరిదమ్మివలె ముద్దుగొలుపు ప్రియురాలి నెమొగంబును, గమగమతావులు గుబులుకొను గంధమును, కమ్మనివాసన లీను పూదండలు అనునివి యన్నియు విషయాసక్తుఁ డగువానిమనస్సును గలంచునే కాని విషయవిరక్తు గలంపఁజాలవు.

అవ. ఇఁక వర్షాకాలమును వర్ణింప నారంభించుచున్నాఁడు.

శ్లో॥ తరుణీ వైషా దీపితకామా వికసితజాతీపుష్పసుగన్ధిః ।
ఉన్నతపీనపయోధరభారా, ప్రావృట్ తనుతే కస్య న హర్షమ్॥

టీ. ఇందు వర్షర్తువును దరుణితోఁ బోల్చుచున్నాఁడు-దీపితకామా=ఉద్దీపింపఁబడిన మన్మథుఁడు గలదియు-మన్మథు నుద్దీపింపఁజేయునదనుట, వికసిత...గన్ధి-వికసిత విరిసిన, జాతీపుష్ప=జాజిపూవులచేత, సుగన్ధిః=మంచివాసనగలదియు (వర్షాపరముగా జాజిపువ్వులు వికసించుటచేత వాసించు ననియు-(తరుణీపరముగా) జాజిపువ్వులు దుఱుముటచే వాసించునని యర్థము, ('వికసితజాతిః పుణ్యసుగన్ధి' అనుపాఠమున వికసించిన జాజిపువ్వులు గలదనియుఁ గావుననే పుణ్యమైన-అనఁగా మనోజ్ఞమైన-వాసన గలదనియు రెంటికి నర్థము సమము 'పుణ్యం త్రిషు మనోజ్ఞే స్యాత్' అని విశ్వము), ఉన్న...భారా-ఉన్నత=పొడవైనవియు, పీన=బలిసినవియునగు, పయోధర=మేఘముల యొక్క, భార=అతిశయము గలది అని మేఘపరము-పొడవులై బలిసినచన్నుల బరువు గలది యని తరుణీపరము, స్తనామ్బుధౌ పయోధరౌ' అని వైజయంతి, అగు ఏషా=ఈ, ప్రావృట్=వానకాలము, తరుణీ ఇవ=జవరాలివలె, (తరుణీవేషా' అను పాఠమున జవరాలివేషమువంటి వేషము గల, ప్రావృట్=వర్షాకాలము, అని యర్థక్రమము), కస్య=ఎవనికి, హర్షం=సొంపును-సంభోగంపుఁదమిని, నతనుతే=చేయదు-ఎల్లవారికిని మరుకేళియందుఁ దమకము పుట్టించు ననుట. వర్షర్తు వొకతరుణివలె కాము నుద్దీపింపఁజేయుచు, వికసించిన జాజిపువ్వులు గుబుల్కొన్నదై, యున్నత పీనపయోధరములు గలదియునై యుండుటచే దానివలెనే తానును బ్రతివానికిసంభోగమునందు, దమి కలిగించునని యర్థము ఒకతరుణి యెట్లు కొప్పునఁ దుఱిమిన జాజిపువ్వుల గుమగుమ తావులచేతను, నునుఁబ్బుగుబ్బలచేతను మరులుకొలుపుచుఁ బ్రతివానికి సంభోగాభిలాష కలిగించునో యట్లె వర్షర్తువును నలుగడల జాజిపువ్వులు వికసించి వాసనలు వెదజల్లుటచేతను, పొడవుగా మింటఁ బొడసూపు పెనుమబ్బులచేతను మరులుకొలుపుచు బ్రతివానికి సంభోగాభిలాష కలిగించునని భావము. జాజిపువ్వవాసనయు మేఘోదయమును స్మరోద్దీపకములుగాన నవిగల వర్షర్తువును స్మరోద్దీపకురాలగు తరుణితోఁ బోల్పబడిన దని తెలియునది. ఇచట నలంకార ముపమ. ఇది శ్లేషానుప్రాణితమైనది.

క. కామోద్దీపకయు సము, ద్దామపయోధరవిరాజితయు జాతిసుమ
స్తోమసుగంధియునై స,ర్వామోద మొనర్చెఁ బ్రావృట్సంగనబళిరే.

తా. ఈవర్షర్తువు కాము నుద్దీపింపఁజేయుచు, వికసించు జాజిపువ్వులు తావులు గుబులుకొనుచున్నదై, పొడవులైన బలితంపు పయోధరములు (మబ్బులు, గుబ్బలు)

గలిగి, యొకతరుణివలె నొప్పుటంజేసి దానివలెనే ప్రతివానికి మరుకేళియందుఁ దమి పుట్టించుచున్నది.

శ్లో॥ వియ దుపచితమేఘం భూమయః కన్దళిన్యో
నవకుటజకదమ్బామోదినో గన్ధవాహాః।
శిఖికులకలకేకారావరమ్యా వనాన్తాః
సుఖిన మసుఖినం వా సర్వ ముత్కణ్ఠయన్తి॥ 91

టీ. ఉపచితమేఘం=పుష్టినొందింపఁబడినమేఘములు గల - బలితంబుమబ్బులు గ్రమ్మిన యనుట, వియత్=ఆకాశమును, కన్దళిన్యః=మొలకలుగల క్రొమ్మొలకలు దలసూపిన, భూమయః=నేలలును, నవ...మోదినః-నవ=క్రొత్తలైన, కుటజ=కొండమల్లెలయొక్కయు, కదమ్బ=కడపపువ్వులయొక్కయు, ఆమోదినః=వాసనలుగల, గన్ధవాహాః=గాడ్పులును-ఎలదోఁటలందలి కొండమల్లెలు కడపపువ్వులు మున్నగువాని తావులఁ గలసి పొలయు నెలదెమ్మెరలనుట, శిఖి...రమ్యాః-శిఖికుల=నెమిళ్ళగుంపుయొక్క, కల=అవ్యక్తమధురమైన-లేక, మందమైన, కేకా ఆరావ=కేకలశబ్దముచేత కేకయనఁగా నెమిలికూఁత,రమ్యాః=మనోహరములైన,వనాన్తాః = అరణ్యప్రదేశములును-లేక,కేళీవనమధ్యప్రదేశములును,సుఖినం=సుఖముగలయట్టి కాని, అసుఖినంవా=సుఖములేనట్టి కాని-దుఃఖము గలయట్టి కాని యనుట,సర్వం=అందఱిని,ఉత్కణ్ఠయన్తి=తమి గొలుపుచున్నవి. తమకొంతలతో సంభోగించుటకై మిక్కిలితమకముగలవారినిగాఁ జేయుచున్న వనుట.

చ. జలధరమాలికాఖచితచారునభంబు నవాంకుర ప్రభా
లలితమహీతలంబును గళలస్వనకేకికులోల్ల సద్వన
స్థలములు జాతినీపకుటజస్ఫుటగంధిలగంధవాహముల్
నెలకొని యెల్లవారలకు నిండుముదంబు ఘటించె నత్తఱిన్. 91

తా. వానకాలమున పెనుమబ్బులు పయింబయి గ్రమ్ముకొన్న మిన్నును క్రొమ్మొలకలు దలసూపిన నేలలును ఎలదోఁటల కొండమల్లియలు కడపపువ్వులు మొదలగువానితావులం గలసి వీచు కమ్మదెమ్మెరలును, నెమిళ్ళగుంపులుకూయునింపారు కూఁతలచే మిగుల సొంపునింపు నడవిపట్టులును, వీఁడు సుఖి వీఁడు దుఃఖాత్ముఁడను భేదమెన్నక యందఱికిని దమదమసుందరులతో రమించునట్లు తమిగొలుపుచున్నవి.

శ్లో॥ ఉపరి ఘనం ఘనపటలం, తిర్యగ్గిరయో౾పి నర్తితమయూరాః।
క్షితి రపి కన్దళధవళా, దృష్టిం పథికః క్వ పాతయతి॥ 9

టీ. ఉపరి=మీఁద, ఘనం=దట్టమైన, ఘనపటలం=మేఘములసమూహ ఉన్నది యని శేషము. తిర్యక్=అడ్డముగ - దిక్కులయం దనుట, నర్తితమయూర

నర్తిత = ఆడుచున్న - లేక, మేఘోదయమునం దుల్లాసముచే నాడుట గలదు గానమబ్బులచే నాడింపఁబడిన, మయూరాః = నెమిళ్ళుగల, గిరయోఽపి = పర్వతములును, ఉన్నవి అని శేషము. క్షితిరపి = భూమియు, కన్దళధవళా = పలువగల మొలకలచేత స్వచ్ఛమైనది. కాఁబట్టి, పథికః = తెరువరి - ప్రియురాలిని విడిచి యాత్రాదికారణమున నితరదేశయులం దిరుగుచున్నవాఁడనుట, దృష్టిం = చూపును) క్వ = ఎక్కడ, పాతయతి = పడవైచును - నిగిడించు ననుట, ఎటుప్రక్కఁ జూచినను గామోద్దీపకములైన మబ్బులు మెండలైనవి గానంబడుటచే నెచ్చోటను వానికిఁ జూడ్కి నిగుడ్చుట కష్టముగా నున్నదని భావము, విరహిజనుల కీవానకాలము మిక్కిలి కష్టమైనదని పరమార్థము. ('దృష్టిం పథికస్య వారయతి, అనుచో పథికునిచూపును వారించుచున్నదని యర్థము. వాని నెటుప్రక్కను జూడనీయదనుట - వలుగడల మబ్బులు మెండలైనవి మరలుగొలుపుచు గానంబడుటచే వాఁ డేప్రక్కను జూడఁ జాలఁ డయ్యె నని భావము.)

తే. మీఁద మబ్బులు మోసులు మిసిమిచూపఁ
బుడమియును గంపళమ్ములఁ బొదల నాడు
నెమ్మిగమితోడ దెసల శైలమ్ము లుండ
విరహిజనుఁ డెందుఁ దనదృష్టి విరియఁజేయు. 92

తా. మీఁద, నలుపు బలుపు నెక్కినమబ్బులు దట్టముగాఁ గ్రమ్మియున్నవి. చుట్టు నామబ్బులం జూచి చెలరేఁగి యాడుచున్న నెమిళ్ళతోడం గూడిన కొండలు మెండుకొనియున్నవి. క్రింద భూమియంతయుఁ బలువగల క్రొమ్మొలకలచేఁ జెలువారుచున్నది. ఎటు చూచిన నివియున్నియుఁ గామోద్దీపకములై కనఁబడుచున్నవి. కాన యిల్లాలిని బాసి క్రుమ్మరుచున్న బాటసారి యేవంకను జూపు నిగిడింపఁ జాలకున్నాఁడు.

శ్లో॥ ఇతో విద్యుద్వల్లీవిలసిత మితః కేతకితరోః
స్ఫురన్గన్ధః ప్రోద్యజ్జలదనినదస్ఫూర్జిత మితః।
ఇతః కేకిక్రీడాకలకలరవః పక్ష్మలదృశాం
కథం యాస్యన్త్యేతే విరహదివసాః సమ్భృతరసాః॥ 93

టీ. ఇతః = ఈప్రక్క, విద్యు...సితం - విద్యుద్వల్లీ = మెఱుపుఁదీఁగయొక్క, విలసితం = స్ఫురణము - మెఱముటయనుట, 'భవతి' (ఉన్నది) అని శేషము, ఇతః = ఈ చోట, కేతకితరోః = మొగలిచెట్టుయొక్క దానిపూవులయొక్క యనుట. స్ఫురన్ = వ్యాపించుచున్న, గన్ధః = పరిమళము, 'వర్తతే' అని శేషము. ఇతః = ఈయెడ, ప్రోద్య...ర్జితం - ప్రోద్యత్ = పయికి లేచుచున్న, జలద = మబ్బుయొక్క, నినద = ధ్వనియొక్క - ఉఱుముయొక్కయనుట, స్ఫూర్జితం = స్ఫురణమును, 'భవతి' అని శేషము, ఇతః = ఈ

చాయ, కేకి...రవాః-కేకి = నెమిళ్లయొక్క, క్రీడా = కేళీయందలి, కలకలరవాః = కోలాహలధ్వనులును-లేక, మిక్కిలి నవ్యక్తమధురములైన శబ్దములును, 'ఉజ్జృమ్భతే' (చెలరేఁగుచున్నవి) అని శేషము, కాఁబట్టి, సంభృతరసాః-సంభృత = కడలుకొన్న, రసాః = శృంగారరసము గల-శృంగారరసమును గడలుకొలుపునట్టి యనుట-మెఱపు తీఁగలు మొగలిపూవాసనలు మొదలైనవానిచే శృంగారరస ముప్పొంగఁ జేయునట్టి యనిభావము, ఏతే=ఈ-కామోద్దీపకము అని ప్రసిద్ధములైన యనుట, విరహదివసాః= వియోగపుదినములు-ప్రియుల నెడఁబాసియున్న దినము లనుట, పక్ష్మలదృశాం= స్త్రీలకు, కథం=ఎట్లు, యాస్యన్తి = కడచును-ఎట్లును గడవనేర వనుట. దినమొక్క యుగముగాఁదోఁచి కడపరానిదై యుండునని భావము. మెఱపుఁదీఁగలు మొగలి పూవాసనలు మబ్బులయుఱుములు నెమిళ్ళకూఁతలును శృంగారరసోద్దీపకములని కవి సమయము.

ఉ. ఇక్కడఁ గ్రొమ్మెఱుంగుఁదివె లిక్కడఁ గేతకిగంధవైభవం
బిక్కడ భూరిగర్జితము లిక్కడ మత్తమయూరనిస్వనం
బక్కట యీరసోజ్జ్వలము లైనదినంబులు మన్మథార్తి పెం
పెక్క వియోగినీజనుల కెట్లు చనం గల వెన్ని చూడఁగన్. 93

తా. ఒక్కయెడఁ దళతళమని మెఱపుఁదీఁగె మెఱయుచున్నది. ఒకచోట మొగలిపూవులతావులు బుగులుకొనుచున్నవి. మఱియొకచక్కి పొడతెంచుచున్నమబ్బు ఉఱుముచున్నది. ఇంకొకవంక నెమిళ్ళు కలకల మని యాడుచుఁ గూయుచున్నవి. ఇవియెల్ల నీదివసములయందు శృంగారరస ముప్పొంగఁజేయునవి, ప్రియుల నెడఁబాసియున్న యువతులు మిక్కిలియు మరులుకొలుపు నిట్టిదినముల నెట్లు గడపుదురో తెలియరాదు.

శ్లో॥ అనూచీసఞ్చారే తమసి నభసి ప్రౌఢజలద
ధ్వనిప్రాజ్ఞంమన్యే పతతి పృషతానాంచ నిచయే।
ఇదం సౌదామిన్యాః కనకకమనీయం విలసితం
ముదంచ మ్లానించ ప్రథయతి పథి స్వైరసుదృశామ్॥ 94

టీ. తమసి=చీఁకటి, అనూచీ సఞ్చారేసతి=సూదియొక్క తిరుగుట లేనట్టి దగుచుండఁగా-సూదిమొనమోపునంతమాత్రమేని యెడములేనట్లుక్రమ్ముకొనుచుండఁగా ననుట-కారు క్రమ్ముకొనుచుండఁగా నని భావము, నభసి=ఆకాశము, ప్రౌఢ... మన్యేసతి-ప్రౌఢ = గంభీరమైన, జలదధ్వని = మేఘగర్జితముచే - ఉఱుము చేత ప్రాజ్ఞంమన్యే = తన్ను మాటకారిగా నెన్నుకొనునది యగుచుండఁగా - మిక్కి... యుఱుములతో నిండిన దగుచుండఁగా ననుట, ('ప్రౌఢ జలదధ్వని ప్రాదే... అనుచో బెడిదము లైన యుఱుములచే దఱుచైనది యగుచుండఁగా ననుట

పృషతానాం=నీటిబిందువులయొక్క, నిచయే=సమూహము, పతతిసతి=పడుచుండఁగా, ('పతతిదృషదాంనీరనిచయే' అనుచో, దృషదాం = వడగండ్లయొక్క, నీరనిచయే = నీటితోఁ గూడినసమూహము, పడుచుండఁగా ననుట), కనకకమనీయం - కనక = బంగారువలె-ఒరగంటియందలి బంగరుగీఱవలె ననుట, కమనీయం=మనోహరమైన, ఇదం = ఈ, సౌదామిన్యాః = మెఱపుఁదీఁగెయొక్క, విలసితం=స్ఫురణము-మెఱుచుట యనుట - ఒరగంటియందు తళతళలాడు బంగారుగీరవలెఁ బొలుపై మెరచుచున్న మెఱు మనుట, స్వైరసుదృశాం = అభిసారికలకు, పథి = ప్రియునింగూర్చి పోవు మార్గమునందు, ముదంచ = (మార్గమును దెలుపుటచే) సంతోషమును, మ్లానించ = (తమ్ము వెలిపుచ్చుటచే) వాడుటను - విన్నఁ దనమునను, ప్రథయతి=ప్రకటించుచున్నది - కలిగించుచున్నదనుట, మెఱపులు మెఱచుట, కటికచీఁకటిలోఁ గానరాని మార్గమును దెల్పుటచే సంతోషమును, గూఢముగాఁ బోవుచున్నతమ్ము బయలుపఱుచుటచే సంకోచమును అభిసారికలకుఁ గలిగించిన దని భావము, వేషాదులందాల్చి ప్రియునింగూర్చి సంకేతస్థానమునకుం బోవునది యభిసారిక యని తెలియునది. 'కాన్తాభిసరణోద్యుక్తా స్మరార్తా సాభిసారికా' అని తల్లక్షణము.

చ. ఘనతిమిరంబు నూది కవక కాళ మొసంగమి నీరఁద వారిద
స్వనముల మిన్ను పిక్కటిల శ వారికణంబులు రాలుచుండఁగాఁ
గనకపురేఖలం దెగడుశ కారు మెఱుంగులు జార కామినీ
జనములకున్ ముదంబునువిషాదమునుం బ్రకటించెఁ ద్రోవలన్. 94

తా. కటికచీఁకటి నూదిమొన పోపునంతయెడమును లేనట్లు నిబిడముగాఁ గ్రమ్ముకొనుచుండఁగాను, బెడిదములైన యుఱుములచే మిన్నెల్ల మ్రోఁగుచుండఁగాను, చినుకులు పడుచుండఁగాను, ఒరగంటియందు రాచిన బంగరుగీరవలెఁ దళతళ మెరచుచున్న మెరపుఁదీగ యభిసారికలకుఁ జీఁకటిలోఁ గానరాని మార్గముం దెలుపుటచే సంతోషమును, గూఢముగాఁ బోవుచున్నఁ దమ్ము వెలిపుచ్చుటచే సంకోచమును గలిగించుచున్నది.

శ్లో॥ ఆసారేణ న హర్మ్యతః ప్రియతమై ర్యాతుం బహిః శక్యతే
శీతోత్కమ్పనిమిత్త మాయతదృశా గాఢం సమాలిఙ్గ్యతే।
జాతాః శీకరశీతలా శ్చ మరుతో రత్యన్తఖేదచ్ఛిదో
ధన్యానాం బత దుర్దినం సుదినతాం యాతి ప్రియాసఙ్గమే॥ 95

టీ. ప్రియతమైః = వల్లభులచేత - పతులచేత, ఆసారేణ = వడగండ్లచేత-వడగండ్లు పడుటంబట్టి యనుట, హర్మ్యతః=ఉప్పరిగనుండి, బహిః=వెలుపలికి, యాతుం=పుటకు, నశక్యతే=అలవికాదు-వడగండ్లు పడుటవలనఁ బురుషు లుప్పరిగలనువిడిచి యటఁబోవ నేర రనుట, ఆయతదృశా = విశాలములగు కన్నులు గల) చెలువచేత, శీతకమ్పనిమిత్తం = చలిచేతనైనవడఁకు కారణముగా-చలిచేఁ గలిగినవడఁకుఁబంభో ఁగో

ట్టుటకై యనుట, గాఢం = మిక్కిలిబిగిగా, సమాలిఙ్గ్యతే=కౌఁగిలింపఁబడుచున్నది. శీకరశీతలాః = తుంపరలచే చల్లగా నున్నవియు, రత్య...చ్ఛిదః-రతి అన్త=మరుకేళి కడపటఁ గలిగెడు, ఖేద =శ్రమమును, 'శ్రమః ఖేదోఽధ్వరత్యాదేర్జాతః స్వేదాదిభూమికృత్' అని ఖేదలక్షణము, ఛిదః = త్రుంచినవియును - సురతంపుకడపటఁ గలుగు బడలికను బాపునట్టియు యనుట, అగు, మరుతశ్చ=వాయువులును, జాతాః=పుట్టినవి-వీచుచున్న వనుట, కాఁబట్టి, ధన్యానాం = పుణ్యాత్ములకు, ప్రియాసఙ్గమే సతి = కాంతతోడి సంభోగము ఉండఁగా, దుర్దినం = దుష్టదిన మైనను-మబ్బు క్రమ్మినదిన మైనను అనియు గ్రాహ్యము, 'మేఘచ్ఛన్నేఽహ్ని దుర్దినమ్' అని యమరుఁడు, సుదినతాం = మంచిదిన మగుటను, యాతి=పొందుచున్నది - మంచియుప్పరిగలు వాలుంగన్నులయొప్పులాండ్రు కొండలైన భాగ్యవిశేషములు గల పుణ్యాత్ములకు మబ్బు క్రమ్మి పసమాలినదినములుకూడ మిక్కిలి సుఖప్రదములై మంచిదినములవలెనే యుండును. పుణ్యహీనులకో యట్లుగాదని భావము. ఇచట 'దుర్దినమపి సుదినతాం యాతి' అనుచో స్ఫురించువిరోధము క్రిందఁజెప్పఁబడినసమాధానములచే నాభాసితమయ్యెం గాన విరోధాభాస మలంకారము.

ఉ. కేరుచు మేడనుండి వెలిక్శకిం జన శక్యము గాకయుండె నా
సారముచేత శీతమున౯ జవ్వనికౌఁగిలి గల్గ శీకరో
దారసమీరణంబు సురతశ్రమవారణ మయ్యె దుర్దినం
బారయ నయ్యెడన్ సుదిన౯ మయ్యెఁ గృతార్థుల కంగనారతిన్.

తా. మబ్బుక్రమ్మిన కొరగానిదినము జనులను వడగండ్లుకురిసి యిండ్లు వెడల నీయకయును, జలి పుట్టించి మిక్కిలి వడఁకునట్లును, తుంపరలతోఁ గూడినవాయువులను జిల్లుమని వీవఁజేసి గాసిపడునట్లును జేయుచున్నది. ఇట్లది సామాన్యముగా నందఱికి బాధకర మగుటచేఁ జెడుదినమయ్యు ప్రియాసంగమభాగ్యము గల పుణ్యాత్ములకది యావడగండ్లు మున్నగువానిచే సుఖమునే కలిగించి తాను సుదినమే యగుచున్నది. ఎట్లన వడగండ్లు కురిసి వారిని బయట పోనీయక మేలియుప్పరిగలయందే యిందువదనలతో సుఖముగావసించియుండునట్లు చేయును. చలి వారిప్రియురాండ్రకు వడఁకుఁ బుట్టించి వారిని బిగియఁగౌఁగిలింపఁజేయుటచే బిగికౌఁగిలింతల సొంపును గలిగించుచున్నది. తుంపరతోఁ గూడినచలిగాలి, మరుకేళియం దలసి సొలసియున్న వారియలఁత నెల్లఁ దీర్చుచున్నది. ఔరా! దుర్దినమైనను బుణ్యాత్ములకు సుదినమే యగుంగదా!

అవ. ఒకశ్లోకముచే శరదృతువును వర్ణించుచున్నాఁడు.

శ్లో॥ అర్ధం సుప్త్వా నిశాయాః సరభససురతాయాససన్నశ్లథాఙ్గః
ప్రోద్భూతాసహ్యతృష్ణో మధుమదనిరతో హర్మ్యపృష్ఠే వివిక్తే

సమ్భోగక్లాన్తకాన్తాశిథిలభుజలతావర్జితం కర్కరీతో
జ్యోత్స్నాభిన్నాచ్ఛధారం పిబతి న సలిలంశారదం మన్దపుణ్యః॥ 96

టీ. నిశాయాః=రాత్రియొక్క, అర్ధం=సగము, సుప్త్వా = నిదురించి, రాత్రి తొలిరెండుజాములు నిద్రచేఁగడపి యనుట, ('అర్ధం నీత్వానిశాయాః' అనుచో రాత్రి సగము నెట్లోకడపి యని యర్ధము), సరభస...ధాఙ్గః-సరభస=ఉరవడితోఁ గూడిన, సురత=రతిచేతఁ గలిగిన, ఆయాస=శ్రమచేత, సన్న=వాడి, శ్లథ=ప్రిదిలిన - బిగివీడి సోలిన యనుట, అఙ్గః=అవయవములు గలవాఁడును, 'మధ్యం నక్త ముదాహృతం శరదిచ ప్రత్యూషకాలే హిమమ్' అను భోజవచనముంబట్టి శరత్కాలమం దర్ధరాత్రసురతమే భోగ్యముగాన నప్పుడు *రతికేళి సలిపి యలసియున్నవాఁ డనుట, కావుననే, ప్రోద్భూత...తృష్ణః-ప్ర+ఉద్భూత=మిక్కిలియుం బుట్టినదియు, కావుననే, అసహ్యా=సహింపరానిదియు నైన, తృష్ణః=దప్పిగలవాఁడును, మధు...నిరతః= మధు=సంభోగమునకు మందు త్రాగినమద్యముచేత నైన, మద = మత్తుచేత, నిరతః= పరవశుఁడును, మద మనఁగా 'మదిరాదికృతో మోహో హర్షవ్యతికరో మదః, అని మద్యపానముచేతఁ గలిగినమోహము (తెలివితప్పుట), ఇట్టివాఁడై, వివిక్త = ఏకాంతమైన, హర్మ్యపృష్ఠే=ఉప్పరిగమీఁదిభాగమున, కర్కరీతః = కర్కరికలనుండి-గిండివంటి మట్టిపాత్రమునుండి, సమ్భోగ...వర్జితం-సమ్భోగ=రతిచేత, క్లాన్త=వాడిన-అలసిన, కాన్తా=తనప్రియురాలియొక్క, శిథిల=సోలునట్టి, భుజలతా = తీఁగవంటి భుజముచేత, ఆవర్జితం = ధారగాఁ బోయఁబడినదియు, శారదం = శరత్కాలమునకు సంబంధించినట్టిదియు నైన, సలిలం = జలమును - †హంసోదకము ననుట,

---

*దీనిచే నాయకుఁడు కామతంత్రకుశలుండనియు నాయిక మూఁడవజామున రతి గోరునదగుటచే శంఖినియనియుఁ దెలియునది. 'రమయతిచ తృతీయే శఙ్ఖినీ మార్ధ్రిభావాం, గమయతి రమణీయాం పద్మినీ తుర్యయామే' అనియు 'కుసుమితవన మధ్యే కూచిమార స్తృతీయే తిమిరనిబిడయామే శఙ్ఖినీం సంలభేత, అనియు శంఖినీ లక్షణము దెలియునది.

† ద్రవ్యరత్నమాలయందు 'అహ్నితప్త మహిమాంశురశ్మిభిః, శీత ముచ్చ శశిరశ్మిభి ర్నిశి। ఏవమేవ తదహర్నిశంస్థితం, తచ్చ హంసజలనామకం స్మృతమ్' పగలు సూర్యకిరణములచేఁ గ్రాఁగి రాత్రి చంద్రకిరణములచేఁ జల్లనై యిట్లు రేయుంబవలు నుండుజలము హంసజల మనఁబడును' అని హంసజలలక్షణము చెప్పంబడియె. దీనిని ద్రాగుటచేఁ గలుగు గుణములు 'ప్రసాదకం త్రితోషఘ్నం హృద్యం లఘుచశీతలమ్। వృష్యం మనోహరం స్వాదు విషఘ్నం కాన్తికృత్వరమ్' అనియందె చెప్పఁబడినవి. మఱియొకచో శరత్కాలమందు దీనిని ద్రాగునియమము 'కర్పూరాగరుజంతాద్యభిరస్త్రైహ్వంసోదకంవాసితం।పాథ శ్చాతిమనోహరం శిశిరతో ముగ్ధాఙ్గనాలిఙ్గనమ్' ని చెప్పఁబడియున్నది.

జ్యోత్స్నా...ధారం-జ్యోత్స్నా= వెన్నెలచేత, భిన్న = కూడినట్టియు, కావుననే అచ్ఛ=తెల్లనైనట్టియు, ధారం యథాతథా=ధారకలుగునట్లుగా, మన్దపుణ్యః=భాగ్యహీనుఁడు, నపిబతి=త్రావఁడు-భాగ్యవంతుఁడే త్రాగుననుట. శరత్తున నెవఁడు నడిరేయిని రతిసలిపి యలసి బలుదప్పిగొని యిట్టి కామిని పోసినజలమును త్రాగునో వాఁడే ధన్యుఁడని భావము.

చ. ప్రియముగ రేసగంబు నిదురించి నితాంతరతాంతవిహ్వలుం
డయి దగఁ జెంది యాసవమదాలసుఁడై రతిఖిన్నకామినీ
శయమునఁ గర్కరీగళితచంద్రవిభాచ్ఛశరజ్జలంబు లా
రయుఁ గృతపుణ్యుఁ డింపెసఁగఁ ద్రాగు రహస్స్థితసౌధసీమలన్.

తా. ఎవఁడు రాతిరి తొలిరెండుజాములు నిదురించి పిదప సురతడిగమరుకేళి సలిపి యలసిసొలసి మిక్కిలియుఁ దప్పిగొన్నవాఁడై, మును త్రాగియున్న మద్యంపుమత్తునఁ దడఁబడుచు, నొంటిగా నుప్పరిగమీఁదనుండి రతికుందు నలంగిన తన చెలువ చేతులు సోల గిండిని వంచి నీరుపోయఁగా నచ్చంపుఁదెలివెన్నెలతోఁ గూడి తెల్లగాఁబడుచున్న యాధారను త్రాగఁడో వాఁడు భాగ్యహీనుఁడే యగును.

అవ. ఇప్పుడు రెండుశ్లోకములచే హేమంతమును వర్ణించుచున్నాఁడు.

శ్లో॥ హేమన్తే దధిదుగ్ధసర్పిరచనా మాఞ్జిష్ఠవాసోభృతః
కాశ్మీరద్రవసాన్ద్రదిగ్ధవపుషః ఖిన్నా విచిత్రై రతైః।
వృత్తోరుస్తనకామినీజనకృతాశ్లేషా గృహాభ్యన్తరే
తామ్బూలీదళపూగపూరితముఖా ధన్యాః సుఖం శేరతే॥ 97

టీ. హేమన్తే=మంచుకాలమునందు, దధి...రశనాః-దధి దుగ్ధ సర్పిః=పెరుఁగు పాలు నేయి అనునివి, అశనాః=ఆహారముగాఁ గలవారును, పాలును నేయియును చలువను బోఁగొట్టునుగాన వానిని సేవించుట దగునుగాని చలువహెచ్చించు పెరుఁగు నుపయోగించుట యాఋతువునఁ దగునాయన్నచో నాయుష్కాముఁ డైనవాఁడు హేమంతమునను బెరుఁగు సేవింపవచ్చునని భోజరాజు చారుచర్యయందు ఋతుప్రస్తావమున 'త్రిషుచ దధి నిషేవ్యం గ్రీష్మకాలే వసన్తే, శరదిచ పరివర్జ్యం వాఞ్ఛతా దీర్ఘమాయుః। యది ఖలు పరివాఞ్ఛాసేవ్యతాం సర్వకాలం, సహగుడమధుపాత్రే శర్కరాముద్గయూషైః' అని చెప్పియున్నాఁడుగాన దోషము లేదని తెలియునది, మాఞ్జిష్ఠ= మంజిడివన్నెగల, వాసః = వలువలను, భృతః = తాల్చువారును-మిక్కిలి యెఱుపువన్నెవలువలు గట్టువారనుట, 'నిర్వాతం భవనం సురక్తవసనంవహ్నిః పరంసేవనమ్' అని మంచియొట్టినివలువ వసంతమున, గట్టదగినదిగాఁ జెప్పఁబడియు ని

మతాంతరముంబట్టి హేమంతమునందును గట్టందగినదిగాఁ జెప్పఁబడెనని తెలియు నది, కాశ్మీ... వపుషః-కాశ్మీరద్రవ=కుంకుమపంకముచే, సాన్ద్ర=దట్టముగా, దిగ్ధ=పూయఁబడిన, వపుషః=దేహములుగల వారును, విచిత్రైః=బాహ్యములని అభ్యంతరము లని నానావిధములైన, రతైః=సురతములచేత, ఖిన్నాః = అలసియున్న వారును, వృత్తో... శ్లేషాః-వృత్త=గ్రుండ్రనివియు, ఉరు=గొప్పలును నైన, స్తన=చన్నులుగల, కామినీజన=స్త్రీసమూహముచేత, కృత=చేయఁబడిన, ఆశ్లేషాః = కౌఁగిలింతలు గల వారును - ఇదియే 'కస్తూర్యాగురు కుఙ్కుమైరతికృతం పానం తటాకస్థితం, శీతం నైవవిశీర్యతే ప్రియతమైః రాలిఙ్గనం కమ్బలమ్' అని చెప్పఁబడియున్నది. తామ్బూలీ ...ముఖాః-తామ్బూలీదళ=తమలపాకులచేతను, పూగ = పోకలచేతను, పూరిత = నిండింపఁబడిన, ముఖాః=నోళ్ళుగల వారును-బాగాలునములుచుండు వారనుట,ఇట్టివారైన ధన్యాః=భాగ్యవంతులు, గృహ+అభ్యన్తరే=ఇంటిలోపల, సుఖం యథా తథా = సుఖముగా, శేరతే=నిదురింతురు. తాంబూలము మనస్సునకు సొంపుఁబుట్టించుట మొదలైన బహుగుణములు కలిగించుటచే దానిని నములుట యిట చెప్పఁబడినది-ఇది చారుచర్యయందు - 'మనసో హర్షణం శ్లేష్మం రతిదం మదకారణమ్! ముఖరోగహరం హృద్యం దీపనం బస్తిశోధనమ్। ముఖశుద్ధి క్రిమిహరం తామ్బూలం శ్రీకరం పరమ్' అని చెప్పఁబడియున్నది.

చ. ఘృతదధిదుగ్ధభోజన మొకగిన్ భుజియించి సురంగవస్త్రముల్
హితముగఁ దాల్చి కుంకుమముఁ హెచ్చుగ మేన నలంది ధన్యు ల
ద్భుతరతిఖిన్నులై విడెముఁ గుక్కిట నుంచి పృథుస్తనాంగనా
కృతపరిరంభులై కడు సుఖింతురు మేడలలోన సీతునన్. 97

తా. హేమంతమునందు దాని కనుగుణమైన యుపచారముగా వీర్యవృద్ధి కరమైనదిగానఁ దొలుత నెయ్యి పాలు పెరుఁగుతోఁ గూడిన మృష్టాన్నమును గుడిచి,పిదప మెయినిండ కుంకుమపూవు కస్తూరి మొదలగువానితో మెత్తిచినకలపంబులందుకొని,పలువిధములైన సురతక్రీడలు సలిపి యలసిసొలసి, గబ్బిగుబ్బలాండ్ర బిగి కౌఁగిలింతలం జొక్కి యెప్పుడు బాగాలు నములుచు నుండు సుకృతాత్ములు సుఖముగా గాలిలేని యింటిలోపలిభాగమునందు నిదురింతురు.

శ్లో॥ ప్రోద్యత్ప్రౌఢప్రియఙ్గుద్యుతిభృతి వికసత్కున్దమాద్యద్ద్విరేఫే
కాలే ప్రాలేయవాతప్రచలవిలసితోదారమన్దారధామ్ని।
యేషాం నో కణ్ఠలగ్నా క్షణమపి తుహినక్షోదదక్షా మృగాక్షీ
తేషా మాయామయామా యమసదనసమా యామినీ యాతి
[యూనామ్॥

టీ. ప్రోద్య . భృతి-ప్రోద్యత్ = పొడరూపుచున్న, ప్రౌఢ = ప్రవృద్ధములైన-చక్కఁగాఁ బెరిఁగియున్న, ప్రియఙ్గు = ప్రేంకణపుఁ జెట్లయొక్క, ద్యుతి = కాంతిని - అది యొదుగుటచేఁ గలుగుశోభమును, భృతి = తాల్చినదియు, వికస...రేఫే - వికసత్ = వికసించుచున్న, కుంద = మొల్లలచేత, మాద్యత్ = మత్తిలుచున్న, ద్విరేఫే = తుమ్మెదలుగలదియు, ప్రాలేయ...దామ్ని-ప్రాలేయ వాత = మంచు గాలిచేత, ప్రచల = కదలునదియు, కావుననే, వికసిత = విరిసినవియు, ఉదార = రమ్యములైనవియు, నగు, మన్దారదామ్ని = మందారపు బూదండలు గలదియు, ('విలసితో దార మన్దార ధామ్ని' అను పాఠమున, మంచుగాలిచే చలించునవియు, కావుననే, విలసిత = ప్రకాశించుచున్నవియు, ఉదార = రమ్యములైనవియు నగు, మన్దారధామ్ని = వేపచెట్లక స్థానమైనది-లేక సంతానవృక్షములకుఁ బట్టు అయిన దని యర్థము. 'పారిభద్రో నిమ్బతరుర్మన్దారః పారిజాతకః' అని యమరుఁడు) ఇటువంటిదైన కాలే = హేమంత సమయమునందు యేషాం యూనాం = ఏవయసుకాండ్రకు, తుహిన...దక్షా-తుహిన = మంచును, క్షోద = నివారించుటయందు, దక్షా = సమర్థురాలైన (తుహిన క్షోద రక్షా' అనుపాఠమున తుహిన = మంచుయొక్క, క్షోద - పొడినుండి = తుంపరనుండి యనుట, రక్షా = రక్షించునదని యర్థము)-గుబ్బచన్నులు వెచ్చగానుండునుగాన వాని గాఁగిలించుటచే మంచుతుంపరలవలనిచలిని బోఁగొట్టఁ జాలినదనుట. మృగాక్షీ = (లేడివంటికన్నులుఁగల) స్త్రీ, క్షణమపి = అల్పకాలమైనను, కణ్ఠలగ్నా = మెడయందు దగులుకడినది-మెడయం దాలింగనము చేయఁబడినది-లేక, తమ మెడ నాలింగనము చేసినది, నో = కాదో, తేషాం = వారికి - ఆవయసుకాండ్రకు, ఆయామ యామవతీ = ఆయామ = నిడినిచే విశిష్టములైన-నిడుదలైన యనుట, యామా సతీ = జాములు గలదియగుచు-విరహవేదనచే జాములు మిక్కిలి గడపరానంత దీర్ఘములుగాఁ దోఁచుచున్నట్టి యని భావము, యామినీ = రాత్రి, యమసదనసమా = యమలోకముతో సాటియైనదై - మిక్కిలియు దుఃఖావహమై యనుట, యాతి = జరుగుచున్నది హేమంతపు రాత్రులయందు ప్రియాంగనాలింగనము లేక విరహవేదన సహించుట అతికష్టముగా నుండునుగాన నవి మిక్కిలి దుఃఖావహము లగునని భావము. 'ప్రోద్య ప్రౌఢప్రియఙ్గు' ఇత్యాదులందు అనుప్రాసము. 'యమసదనసమా' అనుచో ఉపమ శబ్దార్థాలంకారములు రెంటికి సంసృష్టి.

స్రగ్ధ॥ ప్రోద్యత్ప్రౌఢప్రియంగుస్ఫుటరుచియుతమైఫుల్లమల్లీ మతల్లీ
మాద్యత్సారంగమై హైమసపవనచలన్మంజుమందారభూజా
తద్యోతం బైన హేమంతమున విరహసంతప్తులౌ వారి కెల్లన్
సద్యామాయామరాత్రుల్ తచను విషయమన్ స్థానసాదృశ్యమూ_రి

తా. దట్టముగాఁ బెరుఁగుచున్న ప్రేంకణపుఁ జెట్లకాంతిం దళుకొత్తు
టూచుచున్న మొల్లలచే మత్తిలి చెలరేఁగుచున్న మొకరితుమ్మెదలచే నిమ్మజా

మంచుగాలిసోఁకుటచే రేకులు ప్రిదిలి విరియుచున్నమందారంపుఁబూదండలు మెండుకొనుచును, మంచుకారుఠాఁగా, మెచ్చులుఁగులుకుగుబ్బచన్నులవెచ్చందనముచే మంచుతుంపరలనిచలిని మానుపుచుఁ గలఁవకంటి యొవరిమెడఁ గౌఁగిలించుకొనదో యా వయసుకాండ్రకు రాతిరి విరహవేదనచే మిక్కిలి నిడుదయై కడవరాక కడచినదగును.

అవ. రెండుశ్లోకములచే శిశిరఋతువును వర్ణించుచు నిగమించుచున్నాఁడు.

శ్లో॥ చుమ్బన్తో గణ్డభిత్తీ రలకవతి ముఖే సీత్కృతా న్యాదధానాః
వక్షః సూత్కఞ్చుకేషు స్తనభరపులకోద్భేద మాపాదయన్తః।
ఊరూ నాకమ్పయన్తః పృథుజఘనతటా త్స్రంసయన్తోంశుకాని
వ్యక్తం కాన్తాజనానాం విటచరితభృతః శైశిరా వాన్తి వాతాః॥99

టీ. ఇట చలిగాడ్పులను విటకాండ్రతోఁ బోల్చుచున్నాఁడు, కాన్తా జనానాం = స్త్రీ సమూహములయొక్క, గణ్డభిత్తీః=చెక్కిలిగోడలయందు-గచ్చుగోడల వలె నద్దముగా నున్న చెక్కులయందు-కపోలస్థలములం దనుట, చుమ్బన్తః=ముద్దిడుచును - సోఁకుచు నని వాతపరము, 'స్తనయుగకపోలా శ్చుమ్బనస్థాన మాహుః' చన్నులకన్నులు చెక్కిళులును ముద్దిడుచోటులని రతిరహస్యము, కాఁబట్టియే, అలకవతి = అలకలుగల-కౌఁగిలించుటవలన నలకలు గ్రమ్మినట్టి యనుట, ముఖే=మొగమందు, సీత్కృతాని = సీత్కారములను-'సీత్' అని యనుకరణశబ్దము. ఆదధానాః= చేయుచును-పుట్టించుచు ననుట-చలిచేతనని వాతపరముగాను మోవినొక్కుటచేతనని విటపరముగాను గ్రాహ్యము. వక్షఃసు = ఱొమ్ములు, ఉత్ + కంచుకేషు సత్సు అపి = చక్కఁగా ముడివేయఁబడిన రవికెలుగలవి యయ్యు-లేక, తీసివేయఁబడిన రవికలు గలవి యగుచుండఁగా ననియు నర్థము, స్తన...ద్భేదం - స్తనభర = బలితంపుఁ జన్నులయందు, పులక = గగురుపాటుపుయొక్క, ఉద్భేదం = పొటమరించుటను, ఆపాదయన్తః = కలుగఁజేయుచున్నవియును-చలిచేత నని వాతపక్షము- చేతఁ బుడుకుటచే నని విటపక్షము-ఇందురోమాంచ మను సాత్త్వికభావము చెప్పఁబడినది, ఊరూన్= తొడలను, ఆకమ్పయన్తః=కదల్చుచున్నవియును, రతికొఱకుఁ బట్టి కదల్చుచున్నాఁడని విటపరముగాను చలిచే వడఁకించుచున్నదియని వాతపరముగాను గ్రహించునది, పృథుజఘనతటాత్ = విశాలమైన కటియొక్క ప్రదేశమునుండి-విరివియగు మొలనుండి యనుట, అంశుకాని=చీరలను-పోకముళ్ళ ననుట, స్రంసయన్తః=జార్చుచున్నవియు, కాఁబట్టియే, వ్యక్తం=స్పష్టముగా, విటచరితభృతః=విటకాండ్రవంటినడవడి దాల్చినట్టి, శైశిరాః=శిశిరఋతువునఁబుట్టిన, వాతాః=గాడ్పులు, వాన్తి=వీచుచున్నవి, 'అలకచిబుకగణ్డాన్ నాసికాగ్రంచ చుమ్బన్, పునరుపహితసీత్కం తాలుజిహ్వాంచ భూయః। భరిత లిఖితనాభీమూలవక్షోరుహోరు, శ్లథయితధృతధైర్యః శ్లాఘయిత్వాథనీవీమ్' అని

రతిరహస్య(ప్రో)క్తములైన గండాదిచుంబనముఖసీత్కారములుమొదలైన విటలక్షణములు గలిగి యుండుటచే వాతములు విటచరితభృతము లనఁబడినవి. వలిదెమ్మెరలు చెలువల చెక్కులపై సోఁకి చలిచే వారి నుస్సురని సీత్కారముచేయించుచు, బొమ్ములందలి గుత్తంపుఅవిక లుండియు గుబ్బచన్నులందు చలిచే గగురు పుట్టించుచు దానిచేత నే తొడల వడంకఁజేయుచు నావడఁకుచే మొలయందలి వలువ సడల్చుచు వీచు నని భావము. 'విటచరితభృతః' అనుచో ఉపమ, 'వ్యక్తమ్' అనుటచే నుత్ప్రేక్షయు వ్యంజితమై యాయుపమ కంగమగుచున్నది; కాన రెంటికి సంకరము.

ఉ. చెక్కులు ముద్దుగొంచు ముఖసీమను సీత్కృతుల్ ఘటించుచుం
జక్కనిచన్నవం బులకజాలములన్ మొలపించుచుం గటిం
జెక్కిన చేలముం దొలఁగఁజేయుచు శైశిరమారుతంబు లిం
పెక్కఁగఁ గాంతలందు విటకృత్యముఁబూని చరించు నత్తఱిన్.

తా. శిశిరఋతువునందలి చలిగాడ్పులు విటకానివలెఁ జలువలనిద్దంపుఁ జెక్కు లను ముద్దుగొనుచు, నుస్సురని సీత్కారముచేయించుచు, గుత్తంపు అవికలు దాల్చి యున్నను బిగిగుబ్బలయందు గగురు పుట్టించుచుఁ, దొడల నాడించుచు, మొలనుండి వలువ జార్చుచు వీచుచున్నవి.

శ్లో॥ కేశా నాకులయన్ దృశో ముకుళయన్ వాసో బలా దాక్షిప
న్నాతన్వన్పులకోద్గమం ప్రకటయ న్నఙ్గేషు కమ్పం శనైః।
వారం వార ముదారసీత్కృతకృతో దన్తచ్ఛదాన్ పీడయన్
ప్రాయః శైశిర ఏష సమ్ప్రతి మరుత్కాన్తాసు కాన్తాయతే॥ 100

టీ. ఈశ్లోకమున శిశిరర్తువునందలి చలిగాలి నొకచెలఁ వునితోఁ బోల్చియుభయ లకు నన్వయించునట్లు విశేషణముల నిబంధించినాఁడు. కేశాన్ = వెండ్రుకలను, ఆకులయన్ = చెల్లచెదరుగాఁ జేయుచు - వడిగా వీచుటచేత నని గాలిపరముగాను నురవడిగా రతిసలుపుటచేత నని కాంతుని పరముగాను గ్రాహ్యము, దృశః=కన్నులను ముకుళయన్ = మొగుడ్చుచు - బిట్టుగా సోఁకుటచేత నని గాలిపక్షము. సుఖపార వశ్యముచేత నని కాంతునిపక్షము, వాసః = కట్టినవలువను, బలాత్=బలవంతముగా, ఆక్షిపన్=ఈడ్చివైచుచు-ఒకటి వీచువడిచేత ననియు మఱియొకటి రమించుకోరికచేత ననియుఁ దెలియనది, పులక ఉద్గమం = గగురుపొడుచుటను, ఆతన్వన్ = కలి గించుచు-ఒకట చల్లగా నుడియుటచేత ననియు, నింకొకట శృంగారరస ముప్ప తిల్లుటచేత ననియు గ్రాహ్యము, అఙ్గేషు = అవయవములయందు, శనైః=మెల్ల కంపం=వడఁకును, ('ఆవేగకమ్పం' అనుచో ఉద్వేగమువలన వడఁకునని యర్థము

ప్రకటయన్ = బయలుపఱుచుచు-తెలుపుచు ననుట - ఈ రెండు విశేషణములందును రోమాంచకంపములను సాత్త్వికములు చెప్పఁబడినవి, ఉదారసీత్కృతికృతః = మనోహరములైన సీత్కారములను జేయునట్టి, దన్తచ్ఛదాన్ = పెదవులను - క్రింది పెదవులననుట, వారంవారం = మాటిమాటికి, పీడయన్ = గాసిపఱుచుచు-ఒక్కట మిక్కుటంపుచలిచేతననియు మఱొక్కట మోవినొక్కుటచేత ననియు నూహ్యము, ఏషః = ఈ, శైశిరః = శిశిరర్తుసంబంధియైన, మరుత్ = గాలి-చలిగాలియనుట, సమ్ప్రతి = ఇప్పుడు-ఈశిశిరఋతువునందనుట, ప్రాయః = తఱుచుగా, కాన్తాసు = స్త్రీలయందు స్త్రీలవిషయమునందనుట, కాన్తాయతే = *కాంతునివలె నాచరించుచున్నది. కురులఁ గలంచుట, కన్నులు మొంగిడించుట, వలువను వీడ్చుట మొదలగు కాంతుని కృత్యము లుండుటచే కాంతునివలె నగు నని యర్థము. కురులను చెల్లచెదరు గావించుచు, బిట్టుగా సోఁకుటచే వారికన్నులు మూసికొనఁజేయుచును, వడిగా వీచి వారి మొలవలువ నూడ్చుచు, చల్లఁగాదాఁకుటచే గగురుపాడువఁజేయుచు, మిక్కుటంపు చలిచే నొడలెల్ల వడఁకునట్లు చేయుచుఁ బెదవులయందు నుస్సురని సీత్కారముఁ బుట్టించుచును వీచునని భావము. ఇచట నలంకార ముపమ. 'ప్రాయః' అనుటచే నుత్ప్రేక్షయు వ్యంజితమై యంగ మగును గాన, రెంటికిని సంకరము.

ఉ. వేనలిఁ గొన్ననల్ చెదర * విప్పుచుఁ గన్నుల మూయఁ జేయుచుం
బూనిన సీత్కృతుల్ నెఱపు * మోవుల నొక్కుచు నీవు లూడ్చుచున్
జానుగ మేనులం బులక * జాలములన్ వెలయించుచున్ బర
స్త్రీనికరంబునందుఁ బతి * రీతిఁ జరించు సమీరుఁ డత్తఱిన్. 100

తా. శిశిరర్తువందలి యీచలిగాలి చెలువలకురులఁ గలంచుచు, కన్నులు మూయించుచు, బలిమి మొలవలువ జార్చుచు, గగ్గురు పుట్టించుచు, మేనియం దెల్లనల్లన వడఁకుఁ గలిగించుచు, మాటికి నుస్సురని కెమ్మోవి సీత్కారము నొనరించునట్లు చేసి గాసిపఱుచుచు, వారియెడ నొకచెలువునివలె మెలంగుచున్నది.

ఇది శృంగారశతకమున ఋతువర్ణన మన్నది పంచవింశతి.

చ. ఉపనిషదర్థవేద్య దురి * తోగ్రభవామయవైద్య వాసరా
ధిపశశివహ్నినేత్ర సము * దీర్ణపవిత్రచరిత్ర సత్కృపా

---

* 'కథాభిః కమనీయాభిః కామ్యైర్భోగైశ్చ సర్వదా ఉపచారైశ్చరమయేద్యః సకాన్త ఇతీర్యతే' ఇంపైన కథలచేతను నిచ్చకువచ్చిన భోగములచేతను దగిన యుపచారములచేతను నెవ్వఁడెప్పుడును రమింపఁజేయునో వాఁడు కాంతుఁడనఁబడును.

స్నపితసమస్తలోక కర - సంగతదివ్యపినాక భీకర
ద్విపసురవైరిభంజన సు - ధీజనరంజన నిర్గతాంజనా.

ఉత్సాహ. తారకాసురారిజనక - దక్షయాగభంజనా
తారకాచలేంద్రవాస - దానకల్ప భూరుహా
తారకాధినాయకావతంస భవపయోధి సం
తారకాభిధాన యాతుధానవైరిసన్నుతా.

క. దండధర చండవిక్రమ
దండనపాండిత్యమండితప్రబలభుజా
దండ సుపర్వాలయకో
దండ యఖండప్రమోద - తాండవలోలా.

శృంగారశతకము - అధికశ్లోకములు.

అవ. ఈసంసారమునఁ బరోపకారమునకు మించినపుణ్యమును గలువకంటికి మించినసొంపును లే దనుచున్నాఁడు.

*శ్లో॥ భవన్తో వేదాన్తప్రణిహితధియా మాప్తగురవో
విచిత్రాలాపానాం వయమపి కవీనా మనుచరాః ।
తథాప్యేత ద్బ్రూమో నహి పరహితా త్పుణ్య మధికం
న చాస్మిన్ సంసారే కువలయదృశో రమ్య మపరమ్॥

టీ. భవన్తః=మీరు, వేదాన్తప్రణిహిత ధియాం=వేదాంతమునందు ఉంపఁబడిన బుద్ధి గలవారలకు - వేదాంతవేత్తల కనుట, ఆప్తగురవః = ఆప్తులును ఆచార్యులును, అగుదురని శేషము - మీరు వేదాంతివేత్తలకును వేత్తలని భావము. వయమపి = మేమును, విచిత్ర ఆలాపానాం=(రసాలంకారాది వైచిత్రిచే) విచిత్రములైన భాషణములుగల, కవీనాం=కవులకు, అనుచరాః=అనువర్తించువారము, మిగుల గొప్పయగు బ్రహ్మవిచారము సేయు వేత్తలకును మీరు గురువులు, సామాన్యములై చదురు పలుకు లాడుకవులకు మేము శిష్యులము. మహనీయులైనట్టివారికిని గురువులైన మీకంటెను, సామాన్యులకును శిష్యులమైనమే మెంతయో తక్కువవార మనిభావము, తథాపి = అయినను-వస్తుతత్త్వ మెఱుఁగుటయందు జ్ఞానసంపన్నులైన మీకంటెను మే మెంతయో తక్కువజ్ఞానము కలవారమై యున్నను అనుట, (ఈరెండువిషయములను

*ఈశ్లోకము పూర్వార్థమునందుమాత్రము భిన్నమై-పుటయందుఁ జూపబడె

మాత్రము సత్యములైనవని మేముధీరముగా నొక్కిచెప్పఁగల మనుచున్నాఁడు. అవి యేవనఁగా,) అస్మిన్ సంసారే=ఈ సంసారమునందు, పరహితాత్ = పరోపకారమునకంటె, అధికం = హెచ్చైన, పుణ్యం=పుణ్యము, నహి=లేదు, కువలయదృశః=కలువకంటికంటెను, అపరం = వేఱైన, రమ్యంచ = ఇంపైనవస్తువును, న=లేదు,అని ఏతత్=దీనిని-ఈరెంటిని, బ్రూమః=చెప్పుదుము. పరోపకారమునకు మించినపుణ్యము లేదు. కలువకంటికి మించినయింపు లేదు, అని మే మెంత యల్పజ్ఞానులమైనను మిము బోఁటి జ్ఞానసంపన్నులొప్పుకొనకపోయినను దృఢముగా సత్యమని చాటిచెప్పఁగల మని భావము.

శా. చింతింపన్ నిగమాంతతత్పరులకుం ◆ జె న్నొందుటల్ మీరు మే
మంతేవాసులమే కవీశ్వరుల క ◆ ట్లయ్యుం దెగం బల్కఁగాఁ
బంతం బూనితి మా పరోపకృతికిన్ ◆ బాగైనపుణ్యంబునుం
గాంతారత్నము మించుసొంపు నెదియుం ◆ గా దీమహాసంసృతిన్.

తా. మీరువేదాంతవిదులకును గురువులు గాన మిక్కిలిజ్ఞానసంపన్నులైనను, మేమింపుగా మాటలాడు కవిమాతురులకనుశిష్యులమే గానఁనల్పజ్ఞానులమైనను 'సంసారమునందు పరోపకారముకంటె మించినపుణ్యము లేదు; కలువకంటికంటె మించిన సుఖము లేదు' అను నీరెండుమాత్రము సంసారదూరులగు మీరు కల్లన్నను మేము సత్యమేయని సాహసించి చెప్పఁగలము.

అవ. తరుణిబిగికౌఁగిలింతలో రాత్రి పరుండి నిదురించువాఁడే ధన్యుఁ డనుచున్నాఁడు.

శ్లో॥ మత్తేభకుమ్భపరిణాహిని కుఙ్కుమార్ద్రే
కాన్తాపయోధరతటే రతిఖేదఖిన్నః।
వక్షో నిధాయ భుజపఞ్జర మధ్యవర్తీ
ధన్యః క్షపాం క్షపయతి క్షణలబ్ధనిద్రః॥

టీ. (యః=ఎవఁడు,) రతిఖేదఖిన్నః సన్=రతిసలుపుటవలని శ్రమచే బడలినవాఁడై, మత్తే...హిని—మత్త+ఇభ = మదపుటేనుఁగుయొక్క, కుంభ = కుంభస్థలమువలె, పరిణాహిని=వితివిగలదియు, కుఙ్కుమ+ఆర్ద్రే = కుంకుముచేతఁ దడిసినదియు-కుంకుమ పూఁతగలదియును, అగు, కాన్తాపయోధరతటే = ప్రియురాలియొక్క చన్నుపట్టునందు, వక్షః=ఱొమ్మును, నిధాయ=ఉంచి, భుజ...వర్తీ—భుజపఞ్జర=ప్రియురాలి బుజము అనెడిపంజరముయొక్క, మధ్య=నడుము, వర్తీ=వర్తించువాఁడై-పంజరంబునం దగుల్పడిన శుకోదులెట్టు లిటునటుఁ బోలక యుండె

తిరముగా నుండునో యట్లు ప్రియురాలు బుజములచే బిగ్గఁ గౌఁగిలించుకొనఁగా నా కౌఁగిటిలోఁ దగిలి యిటునటుఁ బోవక తిరముగా నుండువాఁడై యనుట, కావునసే, క్షణలబ్ధనిద్రః=క్షణమాత్రములో పొందఁబడిన నిద్రగలవాఁడై, క్షపాం=రాత్రిని, క్షపయతి=గడపునో, (సః=వాఁడు. ధన్యః=ధన్యుఁడు. ఈ సంసారమునందు గబ్బిగుబ్బలాఁడి బిగి కౌఁగిలిలోఁ బరుండి నిదురించుటయే పరమసుఖావహ మని భావము. అలంకారము ఉపమ.

తే. కుంకుమార్ద్రంబు జితకుంభికుంభ మైన
కాంతకుచకుంభమున రతిశ్రాంతుఁ డగుచు
లీల నెదఁ గ్రుమ్మి బిగికౌఁగిలింతఁ జిక్కి
హాయిగాఁ గూర్కుచును బుచ్చు రేయి సుకృతి.

తా. మదపుటేనుంగు కుంభమువలె విరివియై, కుంకుమపూఁతచేఁ బొంకమై, మురుపుచూపు ముద్దరాలి గబ్బిగుబ్బలయందు రొమ్ము గ్రుమ్మి దానిబుజముల బిగికౌఁగిలింతలోఁ బరుండి హాయిగా నిదురగూరుకుచు రాత్రిని గడపువాఁడే కడుధన్యుఁడు.

అవ. ప్రియురాలిముక్కుముత్తియమును జంద్రునిఁగా నుత్ప్రేక్షించి వర్ణించుచున్నాఁడు.

శ్లో॥ సుధామయోఽపి క్షయరోగశాన్త్యై
నాసాగ్రముక్తాఫలకచ్ఛలేన ।
అనఙ్గసఞ్జీవనదృష్టశక్తి
ర్ముఖామృతం తే పిబతీవ చన్ద్రః॥

టీ. (హే నాయికే=ఓ నాయికా, అని అధ్యాహార్యము), సుధామయః=అమృతమయుఁడైనవాఁడును, కావునసే, అనఙ్గ...శక్తిః-అనఙ్గ=మన్మథునిని, సంజీవన = పుట్టించుటయందు, దృష్ట=చూడఁబడిన, శక్తిః=సామర్థ్యముగలవాఁడును-అమృతము బ్రతికించునట్టిది గాన అమృతమయుఁడైన చంద్రుఁడును శివునిచే మృతుఁడైన మన్మథుని బ్రతికించువాఁడగుననుట-చంద్రుఁడు మన్మథోద్దీపకుఁడు గాన కాము నుద్దీపింపఁ జేయువాఁడని భావము, అపి=అయ్యును, చన్ద్రః=చంద్రుఁడు, క్షయరోగశాన్త్యై = తనకుఁ గలిగిన క్షయరోగమును అడంచుటకు - కృష్ణపక్షమున క్షయించుట యిచట క్షయరోగముగాఁ జెప్పబడినదని పారస్యము గ్రహింపవలయును, నాసాగ్ర..చ్ఛలేన-నాస-అగ్ర=ముక్కుకొనయందలి ముక్తాఫలక=ముక్కుముత్తెము నెడి, ఛలేన= నెపముచేత - ముక్కుముత్తెపురూపముఁ దాల్చినవాఁడై యనుట, తే = నీయొక్క ముఖ+అమృతం=మొగమునందలి యమృతమును, పిబతి ఇవ=త్రాగుచున్నట్లున్నది,

తలఁచుచున్నానని శేషము, చంద్రుఁడు మన్మథునిఁగూడ బుట్టించునట్టి మహిమగల తనయందలి యమృతముచేతను దనక్షయము తీఱవందున నీముఖమునందలి యమృతమును ముక్కుఅను ముత్తెపు రూపముగా వచ్చి గ్రోలుచున్నాఁ డని నాకుఁ దోఁచుచున్నదని యర్థము. అలంకారము, 'పిబతీవ' అనుచో ఉత్ప్రేక్ష 'నాసాగ్రముక్తా ఫలకచ్ఛలేన' అనుచోఁగలయపహ్నుతిచే నీయుత్ప్రేక్ష యుత్థాపితమైనది.

తే. అమృతమయుఁ డయ్యుఁ జంద్రుఁ డనంగజీవ
నౌషధం బయ్యుఁ దనదుక్షయంబు మాన్ప
నలవి గామి ముక్కఱను త్రియంబు పేర
నబల! యానెడినో నీముఖామృతంబు.

తా. చంద్రుఁ డమృతమయుఁడు, కావుననే మన్మథునిఁగూడ నుజ్జీవింపఁ జేయుచున్నాఁడు. ఇట్టిమహిమగల యమృతమే తనయొద్దఁగలవాఁడయ్యును నతఁడు తన(కృష్ణపక్ష) క్షయమును గుదుర్చుకొనలేక దానిని నీముఖమునందలి యమృతముచేఁ బోఁగొట్టుటకు నీ ముత్తెపుముక్కఱరూపముఁ దాల్చి దానిని గ్రోలుచున్నాఁ డేమో యని తలంచెద.

అవ. స్త్రీపురుషులు చిత్తము లొక్కటిగాఁ గలసి చేయుసంగమమే కామపురుషార్థఫలము గాని చిత్తము వేఱువేఱై యుండఁగాఁ జేయు సంగమము శవసంగమమువలె నిష్ఫలమే యగు ననుచున్నాఁడు.

శ్లో॥ ఏత త్కామఫలం లోకే, యద్ద్వయో రేకచిత్తతా।
అన్యచిత్తకృతే కామే, శవయోరివ సఙ్గమః॥

టీ. లోకే=లోకమునందు, ద్వయోః=స్త్రీపురుషు లిరువురయొక్క, ఏకచిత్తతా=ఒకమనస్సు గలిగియుండుట - మనసు లొక్కటిగాఁ గలసియుండుట, (ఇతి) యత్ = అనునది యేదియో, ఏతత్ = ఇదియె. కామఫలం=కామపురుషార్థమునకు ఫలము - కామపురుషార్థమును గైకొన్నందుల కదియే ఫల మనుట, అగునని శేషము. కామే=కామము, అన్యచిత్తాకృతే సతి=ఇతరులయందలి మనస్సుతోఁ జేయఁబడినది- పురుషుఁడు మఱొక స్త్రీయందును స్త్రీమఱొకపురుషునియందును మనస్సునుంచి చేయునట్టిది యగుచుండఁగా శవయోః=రెండుపీనుఁగులయొక్క, సఙ్గమ ఇవ = సంగమమువలె, అగును.

క. మానసము లిరువు రొక్కటి
గా నుంచియుఁ గూడు టదియ కామఫలం బౌం
డైన తెఱంగునఁ గూడినఁ
బీనుంగులకూడినట్లు బెరయుం గాదే.

తా. స్త్రీపురుషు లిరువురు నొండొరులమనంబు లొక్కటిగాఁ గలసి కావించు సంగమముచేతనే కామము సఫల మగును గాని మనస్సులు మఱొక్కరియెడనుంచి యొండొరులఁ గామించి చేయుసంగమము రెండుపీనుగులసంగమముతో సాటియగును.

అవ. రాగులయందుఁగాని విరాగులయందుఁగాని శివుఁడొక్కఁడే రాజిలుచున్నాఁడు గాని మఱెవ్వరు నట్లు గానేర రనుచున్నాఁడు.

శ్లో॥ ఏకో రాగిషు రాజతే ప్రియతమాదేహార్ధహారీ హరో
నీరాగేష్వపి యో విముక్తలలనాసఙ్గో న యస్మాత్పరః ।
దుర్వారస్మరబాణపన్నగవిషజ్వాలావలీఢో జనః
శేషః కామవిడమ్బితో హి విషయాన్ భోక్తుం న మోక్తుం క్షమః॥

టీ. ప్రియ...హారీ-ప్రియతమా=ప్రియురాలైన పార్వతియొక్క, దేహార్ధ=సగముదేహమును, హారీ=కయికొన్న వాఁడగు, హరః=శివుఁడు, ఏకః=ఒక్కఁడే, రాగిషు=విషయము లందు రక్తిగలవారియందు-కాములయందనుట. రాజతే=ప్రకాశించుచున్నాఁడు - తనసగముదేహమునందే ప్రియురాలి నెప్పుడుఁ దాల్చియుండువంతటిరాగి మఱియొకఁడు లేఁడు గాన నట్లు దాల్చియున్న శివుఁడొక్కఁడే రాగులలో నెల్ల మిక్కిలి యతిశయించినరాగి యనిభావము. అతఁడు మఱియు నెట్టివాఁడనఁగా. యః=ఎవఁడు, విముక్త...సఙ్గః సన్-విముక్త=విడువఁబడిన, లలనాసఙ్గస్సన్=స్త్రీలతోడికూటువగలవాఁడై, నీరాగేష్వపి=రాగము లేనివారియందును, (ఏకః రాజతే=ఒక్కఁడే రాజిలునో), యస్మాత్=ఎవనికంటె, పరః=అధికుఁ డైనవాఁడు, న=లేడో, ఆశివుఁడు 'రాగిషు రాజతే' రాగులయందు రాజిలు నని పూర్వముతో నన్వయము, ప్రియురాలికి దేహము సగమునిచ్చి రాగులయందుఁ దానొక్కఁడే యగ్రగణ్యుఁడగును, సడఁతులతోఁడి సంగమము నేమాని విరాగులయందు నొక్కఁడే యగ్రగణ్యుఁడగును, కాన రాగిత్వవిరాగిత్వములు రెంటియందును నతనికంటె నధికుఁ డైనవాఁడు లేఁడని భావము. దీనినే సహేతుకముగా నుపపాదించుచున్నాఁడు. దుర్వార...లీఢః=దుర్వార=వారింపరాని, స్మరబాణ=మన్మథుని బాణములనెడు, పన్నగ=సర్పములయొక్క విషజ్వాలా=విషంపుసెగలచేత-విషముతోఁగూడిన నాలుకలచేతననుట, అవలీఢ=నాకఁబడిన, శేషః=తక్కిన, జనః=జనుఁడు, కామవిడమ్బితః సన్=కామునిచే మోసపుచ్చఁబడినవాఁడగుచు, విషయాన్=స్త్రీలు మొదలగు విషయములను, భోక్తుం=(శివునివలె) ననుభవించుటకును, మోక్తుం=(శివునివలె) విడచుటకును, క్షమః=సమర్థుఁడు నహి=కాఁడుగదా, విషజ్వాలావలీఢుఁడు ఎట్లు భోగ్యవస్తువుల ననుభవింపలేఁడో యట్లె స్మరబాణ విషజ్వాలావలీఢుఁడును కా న్యాదిభోగముల జక్కఁగా ననుభవింపలేఁడు; కామునిచే వంచితుఁడుగాన వాని విడువను లేఁడు. శివుఁడు స్మరబాణవిషావలీఢుఁడుగాఁడు గనుక నాభోగములను

జక్కఁగా ననుభవింపఁ గలవాఁడును కామునే జయించినవాఁడు గాన నాభోగములను విడువఁజాలువాఁడును అగును. కనుక రాగులందును విరాగులందును నాతఁడొక్కఁడే యప్రతిముఖుఁడై వెలుఁగును గాని తక్కినవారట్లుగారని భావము. శివుఁడు పార్వతిని బెండ్లియాడకమును పుత్తన్ను మోహింపఁజేయుటకు మన్మథుఁడు పూనినను వానిం గాల్చుట జేసి విముక్తలలనాసంగుండై విరాగులందు వెలింగె ననియుఁ. బార్వతితపంబునకుఁ దుష్టిం జెందినవాఁడై తద్వియోగభంగము గలుగునను భీతిచేత తన సగము దేహముగా నా దేవిం దాల్చినవాఁడై రాగులందును వెలింగె ననియు తెలియునది. ప్రియతమా దేహార్ధహారిత్వముచేతను విముక్తలలనాసంగత్వముచేతను రాగివిరాగులందు రాజిల్లుట యనుపదార్థము సమర్థితము. కాన అలం. కావ్యలింగము. స్మరబాణవిషాగ్నిజ్వాలా వశీభూత్వముచేతను కామవిడంబితత్వముచేతను విషయభుక్తి ముక్తులం దక్షమత్వము సమర్థింపఁబడిన యిచటను, మఱొక కావ్యలింగము. ఈ కావ్యలింగము పూర్వకావ్య లింగముచే సమర్థితము గాన రెంటికిని సంకరము.

శా. రామం గూడియు సామమే నొసఁగియున్ భ్రాజిల్లెఁ దా రాగులన్
రామాసంగవిదూరుఁడై పరముఁడై భ్రాజిల్లె నీరాగులం
గామారాతి యొకండ యుక్కరణి భోగం బూనఁగా మానఁగాఁ
గామక్రూరశరాహిదష్టుఁ డగు నేకష్టుండుఁ దా నేర్చునే.

తా. శివుఁడు ప్రియురాలికిఁ దనసగము దేహమునిచ్చి రాగులందును, నంతకు మున్న లలనాసంగమునే వీడియుండి విరాగులందును దానొక్కండ యతిశయించి వెలుంగుచుఁ దనకంటె మించినవాఁడు లేనివాఁడయ్యె ఇది యిట్లేయగును. ఏలన నతడు తప్ప తక్కిన జనుఁడెవ్వఁడుగాని మరుతూపులచే విషముసోఁకినట్లు కడఁబడి విషయముల నతనివలె ననుభవింపను జాలఁడు; కామునికి లోనై యుండుటచే నతనివలె విషయములను విడువనుం జాలడు. కాఁబట్టి రాగివిరాగు లుభయులందును విషయభుక్తి ముక్తులంబట్టి శివుఁడొక్కఁడే యతిశయిల్లును.

అవ. స్త్రీల భ్రూవిక్షేపము మిక్కిలి యుపకారము చేయునది గాన దుర్జనులతోఁ బోల్చి వర్ణించుచున్నాఁడు.

శ్లో॥ అజితాత్మసు సంబద్ధః, సమాధికృతచాపలః।
భుజఙ్గకుటిలః స్తబ్ధో, భ్రూవిక్షేపః ఖలాయతే॥

టీ. అజిత ఆత్మసు=జయింపనిమనస్సు గలవారియందు-జితేంద్రియులు కాని వారియెడ ననుట, సంబద్ధః=సంబంధించినది-జితేంద్రియులు కానివారిని మరులు కొలుపునదని భ్రూవిక్షేపపరము జితేంద్రియులు. కానివారితోఁ గూడియుండువాఁడని ఖలపరము, సమాధి...చాపలః-సమ్ ఆధి=చక్కఁగా మనస్సును బీడించుటయందు,

కృత=చేయఁబడిన, చాపలః=ఆసక్తిగలది అని భ్రూవిక్షేపపరము-సమాధి = చిత్తము యొక్క ఐకాగ్ర్యమందు-మనస్సు ఒక్కదానియందే స్థిరముగ నెలకొనియుండు విషయమున, కృత=చేయఁబడిన, చాపలః=చాంచల్యముగలవాఁడు-ఒక్కటను దిరముగా నెలకొనక చలించువాఁడని ఖలపరము, భుజఙ్గకుటిలః = సర్పమువలె వంకరయైనదని భ్రూవిక్షేపపక్షము-విటకానివలె కుటిలుఁడని ఖలపక్షము, స్తబ్ధ=స్థిరమైనది-ఉభయ పక్షమున గర్వించినవాఁడని యర్థము, ఇట్టి, భ్రూవిక్షేపః కనుబొమ త్రిప్పు, ఖలాయతే= ఖలునివలె నాచరించుచున్నది. జితేంద్రియులు కానివారిని మిరులుగొలుపుచు మనస్సును మిక్కిలియుఁ బీడించుచు, సర్పమువలె వక్రముగాఁ బొలయుచు భ్రూవిక్షేపముండునని భావము 'ఖలాయతే' అనుచో నుపమ. ఇది 'సమాధికృతచాపల' ఇత్యాది విశేషణము లందలి శ్లేషచే అనుప్రాణిత మైనది.

క. అజితాత్మ సమాగతమును
భుజంగకుటిలంబు స్తబ్ధ భూతంబు సమా
ధిజనితచాపలమును నై
కుజనుంబలె నొప్పు బొమల కులుకుం ద్రిప్పుల్.

తా. కనుబొమత్రిప్పు, మనస్సు జయింపనివారితో సంబంధించియుండును. సమాధి (మనఃపీడ' మనోలయము) యందు చాపలము కలిగియుండును. భుజంగము (సర్పము, విటుని) వలె కుటిలముగా (వంకరగా, కపటముగా) వర్తించును. స్తబ్ధమై (స్థిరమై, గర్వితమై) యుండును; కాఁబట్టి యది దుర్జనునివలె నడచుకొను చున్నది.

భర్తృహరిసుభాషితము శృంగారశతకమునందలి
యధికశ్లోకములు సంపూర్ణము.

భర్తృహరిసుభాషితము - వైరాగ్యశతకము

తృష్ణాదూషణము.

శ్లో॥ చూడోత్తంసితచారుచన్ద్రకలికాచఞ్చచ్ఛిఖాభాస్వరో
లీలాదగ్ధవిలోలకామశలభః శ్రేయోదశాగ్రే స్ఫురన్ ।
అన్తస్స్ఫూర్జదపారమోహతిమిరప్రాగ్భారముచ్చాటయం
శ్చేతఃసద్మని యోగినాం విజయతే జ్ఞానప్రదీపో హరః॥ 1

టీ. ఇందు శివుని నొకదీపముగా రూపించి వర్ణించుచున్నాఁడు. చూడో... భాస్వరః-చూడా=సిగయందు, ఉత్తంసిత=భూషణముగాఁజేయఁబడిన, చారు=మనోహరమైన, చన్ద్రకలికా = చంద్రకల యనెడి, చఞ్చత్ =చలించుచున్న-అల్లలాడుచున్న, శిఖా=సెగచేత, భాస్వరః=ప్రకాశించునదియు, లీలా...శలభః-లీలా=విలాసముచేత-అనాయాసముగాననుట, దగ్ధ=కాల్పఁబడిన, విలోల=చపలమైన, కామ=మన్మథుఁడనెడి, శలభః=మిడుతగలదియు, శ్రేయో...గ్రే-శ్రేయః = శుభమనెడు, దశా-వత్తియొక్క, అగ్రే=కొనయందు, స్ఫురన్=ప్రకాశించుచున్నదియు - నిచట శ్రేయఃపరముగా 'అగ్రే' అనుటకు 'ముందు' అనియర్థము, శుభముకలుగుటకు ముందు స్ఫురించువాఁడనుట-అతఁడు స్ఫురించినతోడనే శుభముకలుగునని భావము, అన్తః... ప్రాగ్భారం-అన్తః=లోపల హృదయమునం దనుట, స్ఫూర్జత్=విజృంభించుచున్న, అపార=మేరలేని, మోహ=అజ్ఞానమనెడి, తిమిర=చీఁకటియొక్క, ప్రాగ్భార=అతిశయమును, ఉచ్చాటయన్=పోఁగొట్టునదియును అయిన, జ్ఞానప్రదీపః = జ్ఞానమనెడి దీపము-దీపమువలె స్వయంప్రకాశమైయున్న జ్ఞానమే స్వరూపముగాఁ గలవాఁడనుట, అగు. హరః=శివుఁడు-శివుఁడనెడి జ్ఞానమయదీపమనుట, యోగినాం = సనకాది యోగులయొక్క, చేతఃసద్మని=మనస్సులనెడిగృహమునందు, విజయతే=సర్వోత్కృష్టుఁడై వర్తించును. ఒకదీపము జ్వాలకలదై, తనయందుఁబడినమిడుతల నవలీలఁ గాల్చుచు, వత్తికొనయందు వెలుఁగుచు. చీఁకటినెల్లఁ బోఁగొట్టుచు, గృహమునందు ఎట్లు మిక్కిలి విలసిల్లునో యట్లే శివుఁడనెడిజ్ఞానాత్మకమైనదీపము, చంద్రుఁ డను జ్వాలగలదియై. మన్మథుఁ డనుమిడుతను గాల్చి, శుభమనెడివత్తికొనయందు వెలుఁగుచు (శుభప్రాప్తిఁ బూర్వము స్ఫురించుచు ననుట), అజ్ఞానమనెడిచీఁకటిని బోఁగొట్టుచు, యోగులమనస్సులనెడి గృహములందు సర్వాతిశయమై విలసిల్లునని యర్థము. ఇచట చంద్రుఁడనక చంద్రకలికయనుటచేత నదీపశిఖగా రూపించుట పొసఁగుచున్నది. శిఖాశబ్దమునకు జ్వాలయు అగ్రమును అర్థములగును గాన తలయందుఁ దాల్పఁబడిన

చంద్రకలిక హారుఁ డనుదీపమునకు శిఖాగ్రముగా నున్నదను నర్థవిశేషము స్ఫురించెడి. తలయందు అగ్నిజ్వాలవలెఁ బ్రకాశించుచంద్రరేఖం దాల్చి, అగ్ని మిడుత నెట్లోక యట్లే యనాయాసముగాఁ గామునింగాల్చి, శుభావహముగా స్ఫురించుచు, భక్తజనాంతఃకరణములయందుఁ జీఁకటివలెఁ గ్రమ్ముకొన్నయజ్ఞానమును దొలఁగించుచు, నిండ్లయం దతిస్వస్థముగా వసించునట్లు యోగిజనహృదయారవిందంబుల నెలకొని, జ్ఞానస్వరూపుఁడగు నీశ్వరుఁడు సర్వోత్కృష్టుఁడై వర్తిల్లునని భావము, తొలుత, 'మాడ్యోత్తంసిత' అనువాక్యమున చంద్రపదమును గ్రహించుటచే భక్తతాపహారి యనియు, 'లీలాదగ్ధ' అనువాక్యమున కామశలభ యనుపదము గ్రహించుటచే మహాశత్రువులనైన నవలీల సంహరించువాఁ డనియు నర్థము లభించెడిని. అలం. సావయవ రూపకము.

క. శ్రీరమణధృతమృదంగగ
భీరధిమిందిమినినాదశభేదక్రమయో
గ్యారంభగుంభనటన
శ్రీరంజితసుఖనివేశ శ్రీసోమేశా.

చ. కలితవతంసితేందుకలికాశిఖచే విలసిల్లి చిత్తభూ
శలభము నుగ్గుచేసి శుభసారదశాగ్రమునన్ వెలుంగుచున్
బలవదపారమోహభరబాధతమోహరణంబు సేయుచుం
దెలివివెలుంగు పొల్చు శివదేవుఁడు యోగిమనోగృహంబులన్. 1

తా. హారుం డనుజ్ఞానమయదీపము, తలపువ్వుగాఁ దాల్చుచందురుకళ యనెడి సెగకొన గలిగి, యవలీల మరుఁ డనుమిడుతం గాల్చి, మంగళమనెడి వత్తిమొనను వెలుఁగుచు, లోనఁ గడలుకొనుజ్ఞాన మనుచీఁకటిపెల్లును దూలించుచు, సనకాది యోగులమనంబు లనెడి యిండ్లయందు సర్వోత్కృష్టుఁడై వర్తిల్లుచున్నాఁడు.

అవ. వైరాగ్యమునకు విరుద్ధమైనది రాగము. రాగమునకు మూలము తృష్ణ. ఇట్టితృష్ణను నిరసింపనియెడ వైరాగ్యము సిద్ధింపదు గాన నది సిద్ధించుటకై దానికి మొదటిశత్రు వైన తృష్ణను రాఁగల తొమ్మిదిశ్లోకముల దూషించుచున్నాడు. అందుఁ దొలుత తృష్ణచేఁ దాను జేసిన కార్యములును బడినకష్టములును దెలుపుచు దానిం బేర్కొని మూఁడుశ్లోకముల దూషించుచున్నాఁడు.

శ్లో॥ భ్రాన్తం దేశ మనేకదుర్గవిషమం ప్రాప్తం న కిఞ్చిత్ఫలం
త్యక్త్వా జాతికులాభిమాన ముచితం సేవా కృతా నిష్ఫలా।

భుక్తం మానవివర్జితం పరగృహేష్వాశఙ్కయా కాకవ
త్తృష్ణే జృమ్భసి పాపకర్మనిరతే నాద్యాపి సన్తుష్యసి ॥ 2

టీ. అనేక...విషమం-అనేకదుర్గ = పెక్కుదుర్గములచేత - కొండలు చెట్లు జలములు మొదలైనవానిచే, బోవరానిప్రదేశములచేత ననుట, విషమం = వికటమైన, దేశం ప్రతి = దేశమునుగూర్చి - దేశమునం దనుట, భ్రాన్తం = (నాచే) తిరుగఁబడినది- నేను తిరిగితిననుట, ఇట్లు తిరిగియు, కిఞ్చిత్ = కొంచెమైనను. ఫలం = ఫలము, ప్రాప్తంన=పొందబడినది కాదు-మిక్కిలి ఫలముఁ గోరి పోరానిదుర్గములకు బోయినను అనంతఫలమును గలుగదయ్యెనని యర్థము. ఉచితం=తగిన-నాకుండఁదగినట్టియనుట, జాతికుల అభిమానం=జాతియందును కులమునందునుగల యభిమానము-నాగొప్పజాతిని మంచికులమునుబట్టి నాకుండఁదగినయభిమాన మనుట, త్యక్త్వా=విడిచి, నిష్ఫలా=ఫలశూన్యమైన, సేవా=కొలువు-ధనవంతులఁగొలుచుట, కృతా = చేయఁబడినది-రెంటను గష్టమే దక్కినదిగాని ఫలమేమియు లేదయ్యెనని భావము. మానవివర్జితంయథాతథా = మానములేనట్టుగా-మరిగౌరవమును వదలియనుట, పరగృహేషు=యితరులయిండ్లను, కాకవత్ = కాకివలె, ఆశఙ్కయా=జంకుచేత, భుక్తం భుజింపఁబడినది-కాకి తలఁచినపుడు తన్నుఁ దరిమివేయుదు రనుజంకుచే నెట్లు గుడుచునో యట్లె నేనును గుడిచితిననుటఁ అవమానముతో నొరులు పెట్టినపిండము తింటి వనిభావము. ఇన్నికష్టములు పడియు, పాపకర్మనిరతే=పాపకార్యములయందు ఆసక్తి గలిగియున్న, తృష్ణే=విషయరాగమా - విషయములందలి పేరాసా, జృమ్భసి= చెల రేఁగుచున్నావు-పయింబయి పెరుగుచునేయున్నావు కాని, అద్యాపి = ఇంకను-ఇట్టి కష్టములుపరిచియు, నసంతుష్యసి = సంతోషమునొందవు - తృప్తినొంది యుండుగ వనుట, ఇంతటితోఁ దృప్తినొందక యింకను పాపకర్మములు చేయ నొడిఁగట్టి యున్నావని నాకు, దోఁచుచున్నదని భావము.

చ. విసిగితి దుర్గదుర్విషమదుర్గవిభ్రమయుక్తిఁ గులాభిమానముం
బస చెడ సేవఁ జేసితి విశపన్నుఁడనై పరగేహసీమ వా
యసమువలెన్ భుజించితిఁ బ్రయత్నము నిష్ఫలమై నశించె సం
తసపడ వుగ్రకర్మపిశునత్వముఁ జూపెద వాశ యేటికిన్. 2

తా. ఎక్కరానికొండలు దాఁటరానియేఱులు మున్నగుదుర్గములచే నొడుదొడుకై యున్నదేశ మంతయుఁ దిరిగితినిగాని యాశంతఫలము నొందనైతి, నాజాతి గొప్పదియయ్యు, వంశము మేలైనదయ్యు వానినిగూడఁ బాటింపక ధనవంతుల కొలువుఁ గొలిచి యేలాభమును బడయనైతి. మానమువిడిచి పరులయిండ్లఁ గాకివలె తలఁచి ంత నే తఱిమివైతురోయని జంకుకొంకులతోఁ గుడిచితిని. ఓకృష్ణా! నన్నిన్నిపాట్లు

వలచితివి. ఇంతటితో నైన నుడుగక పయిఁబయిఁ బెరుఁగుచు తృప్తిపడకున్నావు. ఇంకను నేదుష్కర్మమున కొడిగట్టుదువో తెలియరాదు.

శ్లో॥ ఉత్ఖాతం నిధిశఙ్కయా క్షితితలం ధ్మాతా గిరేర్ధాతవో
నిస్తీర్ణః సరితాంపతి ర్నృపతయో యత్నేన సన్తోషితాః।
మన్త్రారాధనతత్పరేణ మనసా నీతాః శ్మశానే నిశాః
ప్రాప్తః కాణవరాటకోఽపి న మయా తృష్ణే సకామా భవ॥ 3

టీ. నిధిశఙ్కయా=పాఁతు ఉన్నదను భ్రమచేత, క్షితితలం = భూప్రదేశము. ఉత్ఖాతం = పెల్లగింపఁబడినది- త్రవ్వబడినదనుట, అప్పటికిని ఏమియు లభింపలేద యర్థము, గిరేః ధాతవః=కొండయొక్క మనశ్శిలాది *ధాతువులు, ధ్మాతాః=ఊఁదఁ బడినవి-అవి బంగారమగునని తలంచి మూసయందు తగినమూలికలచోఁ గూడఁ జేర్చి యుంచి నిప్పునఁబెట్టి కాఁచి యూఁదబడినవనుట, అప్పటికిని ఏమియుఁ గలుగ లేదనియర్థము, సరితాంపతిః=(నదులకు మగఁడైన) సముద్రము, నిస్తీర్ణః=దాఁటఁబడి నది- ద్వీపాంతరములందు వర్తకముచేసి బహుధనము సంపాదించెదనని యాత్రికుఁడనై సముద్రమును దాఁటినవాఁడ ననిభావము, నృపతయః=రాజులును, యత్నేన=పూనికచే వారియిష్టము ననుసరించి కొలుచుప్రయత్నముచే ననుట, సన్తోషితాః=సంతోషపెట్టఁ బడిరి. మన్త్రి ఆరాధన తత్పరేణ=మంత్రములను జపించుటయందలి యాసక్తి గల, మనసా=మనస్సుచేత, శ్మశానే=ప్రేతభూమియందు, నిశాః=రాత్రులు, నీతాః= కడపఁబడినవి - భూతప్రేతపిశాచాదులవలనిభయమును గణింపక నిధిచెందరైనవానిని జూపి యనుగ్రహించినట్టిదేవతలు ప్రసన్నలగునట్లు చేయుటకు వలయుమంత్రము లను జపించుచు రాత్రులు ప్రేతభూమియందుఁ గడపితిననుట. కాణవరాటకోఽపి= గ్రుడ్డిగవ్వయైనను-ఇఁక ధనమును జెప్పనేల యనుట, మయా=నాచేత, ప్రాప్తః న = పొందఁబడినదికాదు. కాఁబట్టి, తృష్ణే=విషయరాగమా, సకామా=తీరినకోరిక గలదానవు, భవ=కమ్ము-నీ వాసపెట్టిచూపినయర్థము లేవియుఁ గలుగమిచే నీ విఁక నైనఁ దలంపులన్నియు నొడఁగూడినట్లుగాఁ దలఁచుకొని యూఱడుమనుట.(తృష్ణేఽధునాముంచమామ్' అనుపాఠమున తృష్ణా! ఇప్పుడు నన్ను విడిచిపెట్టుమని యర్థము. ఇంతవఱకు నీవలనిలాభము చాలు నిఁక నీజోలి నాకువలదని (భావము), అన

* 'సువర్ణరూప్యతామ్రాశ్మ హరితాలమనఃశిలాః। గైరికాఞ్జనకాశ్మీర లోహ సీసాశ్చహిఙ్గులాః। గన్ధకాభ్రక మిత్యాద్యా ధాతవో గిరిసంభవాః' అని - సువర్ణర తాదులు గైరికధాతువు లగును. బంగారుదొరకుటకై వానినూఁదినాఁడని యిచ్చట దెలియునది. అయిననేమియు దొరకలేదనుటచే బంగారు వెండి ధాతువులు గా తక్కినధాతువులనే యూఁదినాఁడని యూహ్యము.

ర్థము లిట్లు గలిగించు తృష్ణను బట్టి వ్యర్థముగాఁ బాటుపడి ప్రయాసయే దక్కినది కాని కోరిక యీడేఱినది గాదు. కాఁబట్టి వానిని మొదలంట మానవలయు నని భావము.

చ. నిధి యనుశంక భూతలము ♦ నిచ్చలుఁ ద్రవ్వితి నావచే మహో
దధిఁ దరియించితిన్ శిఖరి ♦ ధాతువు లూఁదితి రాజుఁ గొల్చితిన్
వ్యథ గొని ఘోరమంత్రజప ♦ వృద్ధి నొనర్చితి గవ్వయైన నే
విధమునఁ బొందనైతిఁ గదవే ముద మందఁ గదే దురాశరో. 3

తా. పాఁతు దొరకునని పుడమిని వెల్లగించితిని. బంగారు మొదలైనవి చిక్కునని కొండధాతువు లెల్ల మూసనుంచి యగ్గిలోఁ బెట్టి యూఁదితిని. దీవులకుఁ బోయి వర్తకము సేసి యవ్వారిగా గడన సేయుదునని యోడలెక్కి సముద్రముమీఁదను గడచి పోయితిని, రాజులను వారిమనస్సునకు వచ్చువట్లెల్లఁ గొలిచి సంతోషపెట్టితిని. లిబ్బి మొదలైనవి చూపునని దేవతలను వశము చేసుకొనుటకై తత్పరముతైన మంత్రములను జపించుచు ప్రేతభూమియందుఁ బెక్కురాత్రు లుంటిని. ఇన్నిపాటులు పడియు నొక గ్రుడ్డిగవ్వయు నాకు దొరికినది కాదు. తృష్ణా! ఇఁకనైన నీకోరిక లెల్ల నీడేఱినట్లు తలఁచుకొని యూఱడిలుమా.

శ్లో॥ ఖలోల్లాపాః సోఢాః కథమపి తదారాధనపరై
ర్నిగృహ్యాన్తర్బాష్పం హసితమపి శూన్యేన మనసా।
కృతో విత్తస్తమ్భ ప్రతిహతధియా మఞ్జలిరపి
త్వమాశే మోఘాశే కిమపర మతో నర్తయసి మామ్॥ 4

టీ. ఖల+ఉల్లాపాః=దుర్జనులయొక్క చెడుమాటలు, తత్ ఆరాధన పరైః=వారిని మనమునకు వచ్చునట్లు గొలుచుటయందు తత్పరులైన, (అస్మాభిః = మాచేత అని శేషము), కథమపి=ఎట్లో-మిక్కిలికష్టముతో ననుట, సోఢాః = ఓర్చుకొనఁబడినవి-ఓర్వకున్న కార్యభంగము కలుగునని వెఱచి ఓర్వబడిన వనుట, అపరుసంపు మాటల నూరక యోర్చుకొను టేకాదు, అన్తః=లోపలనే, బాష్పం=కన్నీటిని, నిగృహ్య=అడంచి-ఆవాఁడిమాటలను వినుటచేఁ బొడమిన యశ్రుజలమును బయటికి రానీక లోపలనే యడంచి యనుట, శూన్యేన = వట్టిదియైన - నవ్వుబుట్టించునట్టి భావము లేనట్టిదైన యనుట, మనసా = మనస్సుతో, హసితమపి = నవ్వును, ('కృతః=చేయఁబడినది' అని శేషము) నవ్వుపుట్టించు విషయమేదైన మనస్సునందుండిననే నవ్వుకలుగును, అట్టి విషయమేదియు లేక మనస్సు శూన్యముగానుండినను 'వీరలు మన మెంతదురుసులాడినను సంతోషముతో నున్నవారుగాని విషాదమొందరు, కాఁబట్టి వీరు మిక్కిలియు విశ్వాసపాత్రు' లని యాఖలులకుఁ దోఁచునట్లుగా లేనినవ్వు తెచ్చుకొని నవ్వను గూడ నవ్వితిమని భావము. విత్త...ధియాం-విత్త=ద్రవ్యముచేనైన, స్తంభ=మ్రానుపాటుచేడభావముచే - గర్వముచేతననుట, ప్రతిహత = కొట్టఁబడిన, ధియాం = బుద్ధిగలవారికి - ద్రవ్యగర్వముచే బుద్ధిచెడి మాయెడ నడుచుకొను వారి కనుట, అఞ్జలిరపి =

కేలుమోడ్పును, కృతః=చేయఁబడినది. ఇంతసేసియు నేమిలభింపదయ్యెనని భావము, ('కృతశ్చిత్తస్తంభః ప్రతిహతధియాం' అనుచో, చిత్తస్తంభః = మనస్సుయొక్క ప్రాణపాటు-మనస్సునం దేవికారము కలిగినను వెలికి, దోఁపనీక మాటు సేయుట యనుట, కృతః = చేయఁబడినది, ప్రతిహతధియాం-ప్రతిహత=కొట్టఁబడిన-అనఁగా చెడిన, ధియాం=బుద్ధిగలవారికి, అఞ్జలిరపి=కేలుమోడ్పును, కృతః = చేయఁబడినది-ఈపాఠమందే 'ప్రహసితధియాం' అనుచో మిక్కిలి నవ్వునందు బుద్ధిగలవారికి - మిక్కిలియు మమ్ముఁజూచి నవ్వునట్టివారికినని యర్థము.) కాఁబట్టి, మోఘ ఆశే = వ్యర్థమైన మనోరథముగల-కోరిక యీడేఱనట్టియనుట, ఆశే = తృష్ణా, త్వం=నీవు, మాం=నన్ను, అతః=దీనికంటెను దురసుల కోర్చుట మొదలుగా నాడించినయాటల కంటె, అపరం=వేఱైనదానిని-వేఱైనయాటను, కిం=దేనిని, నర్తయసి = ఆడించెదవు ఇంతవఱకాడించినయీయాటలే కాక మఱివేఱే యాటనాడించుదువనుట. ఏయాటయు లేదని భావము-ఇంతవఱ కాడించిన యాటలకంటె నీచమైనవి లేమింజేసియు, నింక నన్నేమియాడించినను 'నీవూనిక వ్యర్థమేగావునను నన్నాడింపవలసిన దింతకంటె మఱే దియు లేదని భావము.

చ. పలువలుఁ బల్కుమాట లోర్చి భంగి సహించితి బాప్పవారి లో
పలనె హరించి శూన్యమగు భావమునన్ వెడనవ్వు నవ్వితిం
బాలుపఱి విత్తజాడ్యహతబుద్ధుల కంజలి చేసితిం గటా
తలఁకక యింక నేపనికిఁ దార్చెదు నన్ను దురాశ నీవిటన్. 4

తా. దుష్టులను వారిమనస్సునకు వచ్చునట్లు కొలిచి వా రాడినదురుసులనెల్ల నెట్లో యోర్చుకొంటిమి. ఆ వాఁడిమాటలకుఁ గన్నులనీరు గ్రమ్ముఁబోవఁగా దానిని లోపలనే యడంచి రిత్తమనస్సుతో లేనినవ్వు తెచ్చుకొని వారు మమ్ము మంచివారని మెచ్చుకొనుటకై నవ్వితిమి. ద్రవ్యగర్వముచే వివేకముమాలి మాయెడల నడచుకొన్న వారికిని జేయెత్తి మ్రొక్కితిమి. ఓతృష్ణా! నీవు మాకుఁ గోపము కలిగింపవలయు నని యెన్నిపాటులు పడినను నీకోరిక యీడేఱినదిగాదు. ఇంతవఱకు నన్నాడించినవాని కంటె మఱియేమి యాడింపఁగలవు? అట్లాడించియు దానివలన నీకుఁ బనియేమి?

అవ. తృష్ణయొక్క చెడు పర్యాటము చేతనే మిక్కిలియుం దగనికార్యముకూడఁ జేయఁబడిన దని చెప్పుచున్నాఁడు.

శ్లో॥ అమీషాం ప్రాణానాం తులితబిసినీపత్రపయసాం
కృతేకిం నాస్మాభి ర్విగళితవివేకై ర్వ్యవసితమ్ ।
య దాఢ్యానా మగ్రే ద్రవిణమదనిస్సంజ్ఞమనసాం
కృతం వీతవ్రీడై ర్నిజగుణకథాపాతక మపి ॥

టీ. తులిత...పయసాం-తులిత=సమానముగాఁజేయఁబడిన, బిసినీపత్ర=తామ రాకునందలి, పయసాం=నీరుగల-తామరాకునందలి నీటితో సమానమైనయనుట-అతి భంగురమైన యని భావము, అమీషాం=ఈ-ఇట్లు మిక్కిలి నమ్మరానియనుట, ప్రాణా నాంకృతే=ప్రాణములకొఱకు-ప్రాణములరక్షించుటకై యనుట, విగళితవివేకైః=భ్రష్ట మైన తెలివిగల-తెలివి మాలినట్టియనుట. అస్మాభిః=మాచేత, కిం=ఏది-ఏదుష్కర్మ మనుట, నవ్యవసితం = పూనఁబడినదిగాదు-అన్ని దుష్కార్యములును పూనఁబడినవే యనుట,యత్=దేనిచేత-ఏలనఁగాననుట, ద్రవి...నసాం-ద్రవిణమద=ధనగర్వముచేత నిస్సంజ్ఞ=సంజ్ఞలేని-భ్రమనుబడినయనుట, మనసాం=మనస్సుగల-విమర్శ చేయులేనట్టి యంతఃకరణములుగల యనుట, ఆఢ్యానాం=ధనపరిపూర్ణులైనవారియొక్క, అగ్రే = ఎదుట, వీతవ్రీడైః పోయినలజ్జగల లజ్జమాలిన, మాచేతనని యధ్యాహార్యము, నిజ...పాతకమపి-నిజగుణకథా=సొంతగుణములను చెప్పికొనుటయనెడి - స్వవిద్యావిన యాదిగుణములను బొగడికొనుటయను, పాతకమపి=పాపముకూడ,కృతం=చేయఁబడినది 'ఆత్మప్రశంసాపరగర్హణమివ; తన్నుఁబొగడికొనుట పరులనునిందించుటవలె' 'ఆత్మ ప్రశంసామరణం పరనిన్దాతథైవచ; తన్నుఁబొగడికొనుటయు నట్లే పరులనిందించుటయు మరణము' అనువచనములంబట్టి తనగుణములఁ బొగడుట నిషిద్ధము. అది నరకమును గలిగించునట్టిదిగాన పాతకమునగును. ఇట్టిపాతకమైనయాత్మగుణప్రశంసచేసియైన ధనము సంపాదించి ప్రాణములను తృప్తిపఱిచెద ననెడి యాశచేత యిట్టి యనుచితమును గూడ చేసితిని. అప్పటికిని ధనము దొరికినదిగాదు అని అపిశబ్దార్థము.

మ. నళినీపత్రగతాంబుచంచలము లెవ్వన్నం బ్రాణముల్ వీనికై
గళితప్రజ్ఞత మేము చేయని యసత్కార్యంబు లేదేమియున్
బలవద్విత్తమదాతిరేకజనితాపస్మారు లైనట్టి లు
బ్ధులఁ జేరాలన్ నిజసద్గుణస్తుతి మహాదోషంబు గావించుటన్. 5

తా. ఈప్రాణములో తామరాకునందలి నీటిబొట్టులవలె మిక్కిలి యస్థిరము లైనవి. అయినను ఇట్టివానిని గాపాడఁగోరి తెలివిమాలినమే మే యకృత్యములైనను వెనుదీయక చేసెదము. ఎట్లనఁగా, ధనగర్వముచేఁజొక్కి మతిమాలి యున్నధనాఢ్యుల యొద్ద మాగుణములను లజ్జ విడిచి పొగడుకొంటిమి. ఇట్టి పాతకమునే చేసినప్పుడు మఱి యే యకృత్యము చేయము.

అవ. ఉచితమునే చేసినను, దానిని ఎట్లు చేయుఁదగునో యా రీతిని జేయుమిచే దానిచే ఫలము గలుగదయ్యె ననుచున్నాఁడు.

శ్లో॥ క్షాన్తం న క్షమయా గృహోచితసుఖం త్యక్తం న సన్తోషతః
సోఢో దుస్సహశీతవాతతపనక్లేశో న తప్తం తపః।
ధ్యాతం విత్తమహర్నిశం నియమితప్రాణైర్న శమ్భోః పదం
తత్తత్కర్మ కృతం యదేవ మునిభిస్తైస్తైః ఫలైర్వఞ్చితాః॥ 6

టీ. క్షమయా=(అవమానమునకు హేతువైనది యుండియు మనస్సు ఉద్వేగము పొందకుండుటయే ఓర్పు, అట్టి) ఓర్పుచేత, నక్షాన్తం = (అవమానాదులు) ఓర్వఁబడినదికాదు. అయితే అశక్తిచేతనో భయముచేతనో యా యవమానాదు లోర్వఁబడిన వనుట, గృహ + ఉచితసుఖం=గృహమునందుతగినసుఖము-మృష్టాన్నభోజనము భార్యా సంభోగము మొదలైనవానిచే గృహంబునఁగలుగఁదగినయానందాదు లనుట, సన్తోషతః= సంతోషముచేత - 'ఇసీయిది యేమి'యని మనఃపూర్వకముగా రోయుటచేతననుట, నత్యక్తం=విడువఁబడినదికాదు-అయితే త్రోసిపుచ్చరాని బ్రహ్మచర్యముచేతనో పార తంత్ర్యముచేతనో విడువఁబడినదనుట, దుస్స...క్లేశః-దుస్సహ=సహింపరాని, శీత వాతతపన=చలి గాలి యెండ అను వీనిచేఁ గలుగునట్టి, క్లేశః=దుఃఖము, సోఢః= ఓర్వఁబడినది-దేహయాత్రకొఱకు దేశాంతరసంచారముచేయునప్పుడు వీనినెల్ల సహించితి ననుట, అయితే, తపః = తపస్సు, నతప్తం = తపింపఁబడినదిగాదు - శీతవాతాదుల నోర్చుట తపస్సునుబట్టికాదు దేహయాత్రకొఱ కని భావము. విత్తం=ద్రవ్యము, అహ ర్నిశం=రేయుంబవలు, ధ్యాతం=ధ్యానముచేయఁబడినది-చింతింపఁబడినదనుట, అయితే నియమితప్రాణైః = లోపల నడ్డగింపఁబడినప్రాణవృత్తులచేత - ప్రాణవ్యాపారముల లోపలనే నిరోధించియనుట, శమ్భోః=శివునియొక్క, పదం=చరణము, న(ధ్యాతం)= ధ్యానింపఁబడినదికాదు. కాఁబట్టి, మునిభిః=ఈశ్వరుని మననముచేయునట్టివారిచేత, యత్ కర్మ=ఏయేకర్మము-క్షమ సుఖత్యాగము మొదలైనవనుట, కృతం=చేయఁబడి నదో, తత్ తత్ కర్మ=ఆయాకర్మమే, కృతం = మాచేతను జేయఁబడినది. అయితే, తైః తైః=ఆయా, ఫలైః=ఫలములచేత - ఆయాకర్మములకు నియతములైయున్న యా యాఫలములచేత ననుట, వఞ్చితాః=(మేము) వంచింపఁబడితిమి, మునులకుఁ గలిగిన యాయాఫలములే మాకుఁ గలుగక మమ్మువంచించినవనుట - మునులాచరించినక్షమాది కర్మములనే మేమును ఆచరించినను వారువానిని జేసినరీతిని మేముచేయనందునవానివలన వారు పొందినఫలములు మాకుఁ గలుగవయ్యెనని భావము. ఋషులవలె క్షమాదుల చేతనే యవమానాదులను ఓర్చుకొనియుండుమేని ఫలలాభము కలిగియే యుండునని యాశయము. ఆరీతిని వానినాచరింపకుండుటకు మూలము దృష్టాదుర్విలసితమే యని భావము,

మ. క్షమచేఁగా దవమాన మోర్చుట మహోగ్రసంతుష్టిచేఁ గాదు గే
హమునం దైవసుఖంబు మానుట తపోవ్యాసక్తిచేఁ గాదు దు
ర్దమశీతోష్ణజయంబు కాదు హరుపై ధ్యానంబు విత్తంబుపై
నమరెన్ మాకు మునీంద్రకృత్యములు లేవా సత్ఫలాభ్యున్నతుల్. 6

తా. మే మవమానాదుల నోర్చితిమి కాని యది క్షమచేతఁ గాదు. ఇండ్లయం దనుభవింపఁదగిన సుఖములను విడిచితిమి గాని యది మనఃపూర్వకమైనది గాదు. చలిగాలి యెండలకుఁ దాళితిమిగాని దానిచే తపము సేయలేదు, రేయుంబవలు ధనమునే ధ్యానించితిమి కాని ప్రాణవృత్తులను లోపల నాపి శివచరణములను ధ్యానింపలేదు. ఇట్లు మునులు సేయు క్షమ గృహసుఖత్యాగము శీతవాతాదిసహనము ధ్యానము మొదలైన కర్మములు మేమును జేసినను వానిని జేయవలసినరీతిని జేయనందున వారికిఁ గలుగుఫలములు మాకుఁ గలుగక యేమఱినవార మైతిమి.

అవ. మూఁడుశ్లోకములచే ముదిమిని దూషించుచు తన్మూలమున తృష్ణను నిందించుచున్నాఁడు.

శ్లో॥ భోగా న భుక్తా వయమేవ భుక్తా, స్తపో న తప్తం వయమేవ తప్తాః
కాలో న యాతో వయమేవ యాతా, స్తృష్ణా న జీర్ణా వయమేవ జీర్ణాః॥

టీ. భోగాః=భోగములు-హారచందనాదిసుఖానుభవములనుట: నభుక్తాః=అనుభవింపఁబడినవిగావు, అయితే, వయమేవ=మేమే, భుక్తాః=భుజింపఁబడితిమి-ఆభోగములకొఱకైన దురంతచింతచే మేమే గ్రసింపఁబడితిమనుట-లేక సర్వభక్షకుఁడైన కాలమనెడి రాక్షసునిచేత మేమే భుజింపఁబడినవార మైతి మనుట - భుక్తశబ్దమునకు భోగపక్షమున అనుభవింపఁబడుటయు, 'వయం' అను పక్షమున భుజింపఁబడుటయు నని యర్థములు. తపః=తపస్సు, నతప్తం=తపింపఁబడినదిగాదు, వయమేవ = మేమే, తప్తాః=(ఆధ్యాత్మికాదితాపత్రితయముచేత) తపింపఁజేయఁబడితిమి-తప్తశబ్దము తపస్సు చేయఁబడుటకును తపింపఁజేయఁబడుటకును గ్రాహ్యము. కాలః=కాలము, నయాతః=పోయినదిగాదు, అయితే, వయమేవ = మేమే, యాతాః = (జీవితకాలపుమేరను దాఁటి)పోయితిమి-అవసానము నొందితిమనుట. అప్పటికిని, తృష్ణా=తృష్ణ, జీర్ణాన = శిథిలమైనదికాదు-దానికి శిథిలత్వము గలిగించునది లేనందుచే నని భావము, వయమేవ = మేమే, జీర్ణాః=ముదిమిచేనవయవములు సోలినవారమైతిమనుట, కాఁబట్టి యిటమీఁద వేగమ తృష్ణను నిర్మూలించుదానిని సంపాదింపవలయునని భావము. అలం. విశేషము.

క. భోగానుభవంబు తపో
యోగము కాలంబు చనుటయును ఘనతృష్ణో

దోగవిరామము లే దహా
హా గురుత వహించి తృష్ణకు లజడి దెచ్చెన్. 7

తా. భోగములు భుక్తములు (అనుభవింపఁబడినవి) గావు, మేమే భుక్తులము, (దురంతచింతచేఁ గ్రసింపఁబడినవారము.) తపస్సుతప్తము (తపస్సు చేయఁబడినది) గాదు, మేమే తప్తులము (తాపత్రయముచే తపింపఁ జేయఁబడినవారము), కాలము (అనంత మగుటచే) పోయినదిగాదు. మేమే పోయినవారము (అంత్యదశను బొందినవారము), తృష్ణ జీర్ణించినది (శిథిలమైనది) గాదు మేమే జీర్ణించిన (ముదిసిన) వారము.

శ్లో॥ వలిభి ర్ముఖ మాక్రాన్తం పలితై రఙ్కితం శిరః।
గాత్రాణి శిథిలాయన్తే*తృష్ణైకా తరుణాయతే॥ 8

టీ. వలిభిః=(ముదిమిఁచేగలిగిన) ముడుతలచేత, ముఖం=మొంగము, ఆక్రాన్తం= ఆక్రమింపఁబడినది-ముఖము విరూపమైనదనుట, పలితైః=నరలచేత, శిరః=తల, అఙ్కితం=గుఱుతుగలదిగాఁ జేయఁబడినది-తల నరసినదనుట, గాత్రాణి = శరీరములు-కరచరణాద్యవయవములనుట, శిథిలాయన్తే=శిథిలము లగుచున్నవి-ముదిమిచే బిగితప్పి తమతమవ్యాపారములుసేయుట కశక్తము లగుచున్నవనుట, అయితే, ఏకాతృష్ణా = తృష్ణయొక్కటి, తరుణాయతే = పరువమైనదానివలె నాచరించుచున్నది-బలిష్ఠమైన దనుట-దేహేంద్రియాదులశక్తులన్నియు నుడిగిన దృష్ణ యొకదానిశక్తి మాత్ర ముడుగక బలీయముగానే యుండు నని భావము.

క. కరచరణాద్యవయవముల
భర ముడిగెన్ వళులు మొగముపై నిండారెన్
శిర సెల్లఁ దెల్లఁబాఱెను
దరి మాలినతృష్ణ యొకఁడె తరుణతఁ బూనెన్. 8

తా. మొంగమెల్ల ముడుతలుపడినవి. తలయంతయు నరసినది. అవయవము లెల్లబిగితప్పినవి. అయినను తృష్ణయొకటిమాత్రము పరువంపుదానివలె బలీయముగానే యున్నది.

శ్లో॥ నివృత్తా భోగేచ్ఛా పురుషబహుమానో విగళితః
సమానాః స్వర్యాతాః సపది సుహృదో జీవితసమాః।
శనైర్యష్ట్యుత్థానం ఘనతిమిరరుద్ధేచ నయనే
అహో ధృష్టః కాయ స్తదపి మరణాపాయచకితః॥ 9

* ఇదియే 'జీర్యన్తే జీర్యతః కేశాః, దన్తా జీర్యన్తి జీర్యతః। జీర్యత శ్చక్షుషీ శ్రోత్రే, తృష్ణైకా తరుణాయతే' అనుచోటను జెప్పఁబడినది.

టీ. భోగ + ఇచ్ఛా = విషయానుభవమునందలి స్పృహ (నివృత్తా = నివర్తించినది-సామర్థ్యము లేమిచే ననిభావము. పురుషబహుమానః = పురుషుఁడనెడి సన్మానము, విగళితః = విడిపోయినది-పూర్వపౌరుషాదులు లేమిచేననుట, లేక, పురుషబహుమానః = పురుషులయొక్క (అనఁగా వయసుకాండ్రయొక్క) తమ్ము గొప్పగాఁ దలఁచుకొనుట-వయస్సునందలి గర్వమనుట, వీడిపోయినదనియు నర్థము. పురుషబహుమానః = ఇతర పురుషులయొక్క గొప్పగాఁ దలఁచుట-ఇతరులు తమ్ము గొప్పగాఁ దలంచుట వీడినదనియు నర్థాంతరము. మృదులైన సుహృదులనుగుఱించి శోకించుమూలమున తనవ్యర్థజీవమును సూచించుచున్నాఁడు. జీవితసమాః = ప్రాణముతో సాటియైనవారును, సమానాః = సమానవయస్సుగలవారును, అగు, సుహృదః = సఖులు లేక బంధువులు, సపది = తోడనె-మొదటి రాకమునుపే యనుట-లేక, నాయట్టి దుర్దశ రాకమునుపే. స్వః = స్వర్గమునుగూర్చి, యాతాః = పోయినవారైరి-తమ పుణ్యపరిపాకమువలనఁ బుణ్యలోకమును బొందిరి-ముదిసి పెంపు సొంపు దక్కిన నేనుబోలక వ్యర్థముగా బ్రతికి పడియున్నాననుట, ఇట్లు తన్ను దూఱుకొన నేలయనఁగా జెప్పుచున్నాఁడు. శనైః = మెల్ల మెల్లగా, యష్టిఉత్థానం = కొయ్యచేత లేచుట-కాళ్ళయందు పటుత్వము లేమివలనఁ దనంతలేవను దిరుగను సత్తువలేమిచే కఱ్ఱనూనికొని మెల్లగా లేచుటయైనదని భావము. నయనే చ = రెండుకన్నులును, ఘనతిమిరరుద్ధే = ఘనతిమిర = దట్టమయిన మితిరమను కంటితెవులుచేత, రుద్ధే = అడ్డగింపఁబడినవి-ప్రసరించి విషయములను గ్రహింపనీయకుండునట్లు చేయఁబడిన వనుట, ఇట్లు కుంటియూ గ్రుడ్డియునై బ్రతికియుండు తాను నిందార్హుఁడే; ఇట్టి దుర్దశ కలుగకమునుపే గతించిన తనసుహృదులు పుణ్యాత్ములే యగుదురని భావము. తదపి = అయినను-ఇట్లు కుంటును గ్రుడ్డితనమును గలిగి జీవించుటకంటెను మరణమే మేలయినను, ధృష్టః = లజ్జలేని 'మూఢః' అనుచో తెలివిలేనియనుట), కాయః = దేహము, మరణా...కితః మరణాపాయ = మరణముచేత, గలుగు చెడుఁబాటువలన-లేక, మరణరూపమైన యెడఁబాటువలన-దేహము చెడఁబోయుటవలన ననుట, చకితః = భయపడినది, అగునని శేషము, ఇచట దేహిధర్మమైన భయపడుట తద్దేహమునందు ఉపచరించునదని తెలియునది, అహో = ఆశ్చర్యము *ఇట్టికష్టదశ గలిగినను జీవితాశయే బలీయముగా నున్నదిగాని జ్ఞానోదయము గాదని యాశ్చర్యము - ఇట్టికష్టములు కలుగుటయు తృష్ణావిలసితమే యని భావము. అలం. విభావన.

*'అతికష్టాస్వప్యవస్థాసు జీవితనిరపేక్షా న భవన్తి ఖలు ప్రాణినాం ప్రవృత్తయః' మిక్కిలి కష్టములైన యవస్థలు గలిగినను జీవితమం దపేక్ష మాని ప్రాణులు నడచుకొనరు' అని కాదంబరి.

శా. భోగాపేక్ష దొలంగెఁ బూజ్యత సెడెం బోరానిమిత్రుల్ మహా
భాగుల్ సెల్లిరి దండమూఁతగొనుటల్ ప్రాప్తించెఁగన్నుల్ తమో
రోగచ్ఛన్నము లయ్యె దేహము జరారూఢంబు ప్రాణానిల
త్యాగాపాయభయంబునన్ వడఁకెడుం దా నెంతసమున్మాథమో. 9

తా. అనుభవించుటకు శక్తిలేమిచే భోగములం దాశమానినది. పురుషత్వమువలనిగర్వమును వీడినది. నాకుఁ బ్రాణపదమై నాయాడువారైన చెలికాండ్రందఱును నప్పుడే స్వర్గప్రాప్తులైరి. నేనో మందిమిగ్రమ్మరయు బ్రదికియె యున్నాను. ఎందుల కీ బ్రతుకు? కొయ్యనూనియే లేవవలసియున్నది. కంటికిఁ దెవులు దట్టముగాఁ గలిగి విషయములు గానరావయ్యె. ఇట్టిదుర్దశ గలిగి బ్రతుకుటకంటె మరణమే మేలయ్యు సిగ్గుమాలిన యీదేహమో మరణమన్న భయపడుచున్నదే. ఏమాశ్చర్యము! ఆశ్చర్య మేమి? ఇదియంతయు తృష్ణాదుర్విలసితము గదా.

అవ. ఇటువంటితృష్ణ నుల్లంఘించి స్వకీయాత్మసుఖము ననుభవించుమహాత్ము లెవ్వరేని గలరా యని యాశంకించినవాఁడై కలరే యని నిగమించుచు నాతృష్ణ యట్టిమహాత్ములు తప్ప నితరులకు దాఁటరాదని తెలుపుటకై యొకమహానదిగా రూపించుచున్నాఁడు.

శ్లో॥ ఆశానామ నదీ మనోరథజలా తృష్ణాతరఙ్గాకులా
రాగగ్రాహవతీ వితర్కవిహగా ధైర్యద్రుమధ్వంసినీ ।
మోహావర్తసుదుస్తరాతిగహనా ప్రోత్తుఙ్గచిన్తాతటీ
తస్యాః పారగతా విశుద్ధమనసో నన్దన్తి యోగీశ్వరాః॥ 10

టీ. ఆశానామ = ఆశయనెడి, నదీ=ఏఱు, మనోరథజలా = (మృష్టాన్నపానభోజనము విచిత్రవస్త్రభూషణధారణము యువతీసంభోగము పొందలైనవానియందువర్తించు మనోవ్యాపారములనెడి) కోరికలనెడిజలముగలది, తృష్ణా...కులా-తృష్ణా=లభింపరాని వస్తువులు లభింపవలయు నను నభిలాషవిశేషములైన) తృష్ణలనెడి, తరఙ్గ=అలలచే, ఆకులా=వ్యాపించినది, రాగ...వతీ-రాగ=(అభిమతములైన వస్తువులందు స్నేహరూపమైన) రాగములనెడి, గ్రాహవతీ=మొసళులుగలది, రాగశ[illegible]ము ద్వేషాదులకు నుపలక్షణము, వితర్కవిహగా-వితర్క=(ఇట్లుచేసిన నిది కలుగునో లేదో యను) ఊహలనెడి, విహగా=పక్షులుగలది, ధైర్యద్రుమధ్వంసినీ=వికారముకలిగించు హేతువులుండియు మనస్సు వికారమునొందకయుండుట ధైర్యము. అట్టిధైర్యమ[illegible] ద్రుమమును నిర్మూలనము చేయునది. మోహా...స్తరా - మోహ=అజ్ఞానవృత్తులనెడి

ఆవర్త=సుడులచేత సుదుస్తరా=దాఁటుటకు మిక్కిలియుఁ గష్టమైనది, అతిగహనా=(ఆశాపక్షమున) మిక్కిలియుఁ దెలిసికొనరానిది - (నదీపక్షమున) మిక్కిలియు, జొరరానిది, ప్రోత్తుఙ్గ..తటీ-ప్రోత్తుఙ్గ=మిక్కిలిపొడవులైన, చిన్తా = చింతలనెడి, తటీ=దరులు గలది, తస్యాః=దానియొక్క, పారగతాః=గట్టును బొందినవారును-జ్ఞానమును తెప్పచేత ననుట, కావుననే, విశుద్ధమనసః=నిర్మలమైన అంతఃకరణము గలవారును, అగు, యోగీశ్వరాః=మహాయోగులు, నన్దన్తి=ఆనందించుచున్నారు - బ్రహ్మానంద మనుభవింతురనుట. కాఁబట్టి శ్రేయస్సును గోరువాఁడు తృష్ణను దరించునుపాయము నెల్లపుడు వెదకవలయునని భావము. ఇచట ప్రవాహరూపమున నవిచ్ఛిన్నముగా సాగుచుండుటచే ఆశను నదిగాను, దానికి స్వరూపనిరూపకమై నలుగడల భ్రమించుచుండుటచే మనోరథములను జలముగాను, ఒకటివెనుక నొకటి వరుసగా లేచుచు మునుఁగుచు నడుగక యుండుటచే తృష్ణలను తరంగములుగాను, దుష్టస్వభావమునఁ బట్టుకొనుగుణము కలిగియుండుటచే రాగాదులను గ్రాహములుగాను, నానావిధగతులు కలిగియుండుటచే వితర్కములను విహగములుగాను, మిక్కిలి స్థిరముగానుండుటచే ధైర్యమును ద్రుమముగాను, ఎడతెగక సుళ్ళు బెట్టుచుండుటచే మోహములను ఆవర్తములుగాను, లోఁతై యొసికిని దెలుపుటచే చింతలను తటములుగాను, గవి రూపించినాఁడని తెలియుచున్నది. కావున నలం. సమస్తవస్తువర్తి సావయవరూపకము.

చ. కలితమనోరథంబు లుదకంబులు తృష్ణలు భూరివీచికా
ళులు లనురాగముల్ మకరవర్గము మోహవితర్కముల్ సుడుల్
పులుఁగులు గాఁగ ధైర్యఫలభూజముఁ గూల్చెడురాశపేరు పు
ష్కలనది దాఁటినిత్యసుఖసంపద గాంతురు యోగిపుంగవుల్. 10

తా. కోరికలనెడిజలములు గలిగి, తృష్ణలనెడియలలు గొట్టుచు, రాగాదులనెడి మొసళులు కలిగి, వితర్కములనెడి పక్షులతోఁగూడి, దలలందున్న ధైర్యమనెడి మ్రాఁకును గూల్చుచు, మోహము లనెడి సుళ్ళతోను, చింతలనెడి పొడవులైన దరులతోను గూడి, చొరరానిదై యాశ యనెడి నది యొప్పును. నిర్మలాంతఃకరణులైన యోగీశ్వరులు దాని నుత్తరించి బ్రహ్మానందము ననుభవించుచుందురు.

ఇది వైరాగ్యశతకమున తృష్ణాదూషణ మన్నది ప్రథమదశకము

వైరాగ్యశతకము - విషయపరిత్యాగవిడంబన.

అవ. యోగులు తృష్ణానదిని దాఁటి యానంద మనుభవించుదురయ్యు విషయపరిత్యాగము సేయుట యది వారికిఁ గలుగఁ

జాలదు గాన *విషయపరిత్యాగవిడంబన యిఁకఁ బదిశ్లోకములఁ జెప్పఁ
బడుచున్నది.

శ్లో॥ న సంసారోత్పన్నం చరిత మనుపశ్యామి కుశలం
విపాకః పుణ్యానాం జనయతి భయం మే విమృశతః ।
మహద్భిః పుణ్యౌఘై శ్చిరపరిగృహీతా హి విషయాః
మహాన్తో జాయన్తే వ్యసన మివ దాతుం విషయిణామ్॥ 11

టీ. సంసార ఉత్పన్నం—సంసారమందుబుట్టిన, చరితం = నడవడి-లేక, ఫల
ద్దేశముతోఁ జేయఁబడు పుణ్యాచరణము, కుశలం = క్షేమకరమైనదిగా, న అనుపశ్యా
మి=కనుఁగొనను-అనాదిజన్మపరంపరారూపము గానుండునిహసంసారమునందు నడచు
కొనునట్టియేనడవడిగాని క్షేమకరముకాదని నాకుఁ దోఁచుచున్నదనుట. ఏలనఁగా,
పుణ్యానాం=పురాకృతములైన సుకృతములయొక్క, విపాకః=పరిపాకము-ఫలమనుట,
విమృశతః = పరామర్శించుచున్న-ఇది నిజముగా సుఖప్రదమో కాదా యని విమర
సేయుచున్నట్టి, మే=నాకు, భయం=వెఱపును, జనయతి = కలిగించుచున్నది-పుణ్య
ముచేనగు సంపదలన్నియు నాపుణ్యముయొక్క వ్యయముచేతనే కలుగును. కావున నవి
విపత్తులేయగునని భయపడుచున్నారనుట. ఇదియే 'పూర్వపుణ్యవిభవవ్యయలబ్ధాః సంపదో
విపద ఏవ విమృష్టాః - పూర్వము చేసిన పుణ్యవిభవముయొక్క వ్యయముచేలభించి
సంపదలువిమర్శించి చూడఁగా విపత్తులేయగు' నని శ్రీహర్షుఁడును జెప్పియున్నాఁడు-
లేక, పుణ్యములయొక్క - అనఁగా జ్యోతిష్టోమాది సత్కర్మములయొక్క - విపా
మనఁగా స్వర్గాదిరూపమైన ఫలమును ముందు వెనుక నాలోచించి చూడఁగా 'క్షీణే
పుణ్యే మర్త్యలోకం విశన్తి - పుణ్యము అనుభవించి తీఱఁగా మరల మనుష్యలోకమున
ప్రవేశింతురు' అనువచనముం బట్టి యాఫలము తీఱఁగా మరల భూలోకమును ప్ర
శించి మహాదుఃఖకరములైన గర్భనరకాదు లనుభవింపవలసివచ్చుచున్నది గాన నిట్టిప
ణామములుగల పుణ్యములు భయమే నాకొసంగుచున్నవనియు కావున నీసంసార
నందుఁ జేయఁబడునదేదిగాని కుశలమైనది కాదని కనుఁగొనుచున్నాననియు భావము
మఱియును, మహద్భిః=గొప్పలైన, పుణ్య+ఓఘైః=పుణ్యసమూహములచేత, చిరపరిగృహీ
తాః=చిరకాలము గయికొనంబడిన-చిరకాలముగా అనుభవింపఁబడుచున్న యను
విషయాః=భోగములు, విషయిణాం=విషయాసక్తులైనవారికి, వ్యసనం = దుఃఖము

---

* విషయములనఁగా రూపరసాదులు గాని లేక హారచందనవనితాదులు గా
గ్రాహ్యము. పరిత్యాగమనఁగా సన్న్యసించుట. విడంబన యనఁగా ననుకరణ
అభినయమనుట-విషయసన్న్యాసము నభినయించుట యిఁకఁ జెప్పఁబడునని భావ

దాతుమివ=ఇచ్చునట్లు-లేక 'ఇవ' శబ్దము అవధారణార్థకముగా గ్రహించినయెడల, ఇచ్చుటకే, మహాన్తః=మిక్కిలి పెద్దవిగా-మఱిమఱిసుఖప్రదములుగా ననుట, జాయన్తే=అగుచున్నవి. ఆపుణ్యములచే బహుకాలముగా ననుభవింపఁబడుచున్న భోగములో మఱిమఱి సుఖముచూపి విషయాసక్తుల నాకర్షించుటచే వారికి దుఃఖమే కలిగించునట్లుగా నున్నవి గాని సుఖమును గాదనుట. కాఁబట్టి యైహికాముష్మికభోగము లన్నియు ననిష్టములయందే పర్యవసించుటచే వానినెల్ల పరిత్యజించుటయే శ్రేయ మని భావము.

అవ. విషయములు సర్వవిధములను ద్యాజ్యములే యని చెప్పుటకై వాని వ్యవస్థితిని జెప్పుచున్నాఁడు.

శ్లో॥ అవశ్యం యాతార శ్చిరతర ముషిత్వాపి విషయాః
వియోగే కో భేద స్త్యజతి న జనో యత్స్వయ మమూన్ ।
వ్రజన్తః స్వాతన్త్ర్యా దతులపరితాపాయ మనసః
స్వయం త్యక్తా హ్యేతే శమసుఖ మనన్తం విదధతి ॥ 12

టీ. విషయాః = శబ్దాదులు-శబ్దాదివిషయభోగము లనుట, చిరతరం = బహుకాలము, ఉషిత్వాఅపి=నిలిచియుండియు, అవశ్యం =నిశ్చయముగా-సిద్ధముగాననుట, యాతారః=పోవునవి *ఆగమాపాయులు (వచ్చుచు పోవుచుండునవి) గాన తమ్మనుభవించు పురుషుని విడిచి పోవునే కాని పరిచయముబట్టి పురుషుని జీవపర్యంతముండునవిగావనుట, యత్ = ఎందుచేత, జనః =పురుషుఁడు, అమూన్ = వీనిని, స్వయం= తానే, నత్యజతి = విడువఁడో, (తత్=అందుచేత), వియోగే=ఇవి తామైపాసిపోవుట యందు. భేదః=విశేషము, కః=ఏమి-విషయములను తానైవిడువఁడుగాన అవి తామే విడిచిపోయిననే పోనిచ్చునని తెలియుచున్నది, తానే వానిని విడుచుటకంటె అవితామే విడిచిపోవుటయందుఁ గలయతిశయమేమి ? ఏమియులేదు. కావున తానే వానినేల విడువరాదు? అని భావము తానై వానిని విడువఁడు కాఁబట్టి అవియే తన్ను విడిచి పోవుటయందుఁ గలవిశేషమేమి యని యాక్షేపము, దీనినే యుపపాదించుచున్నాఁడు. స్వాతంత్ర్యాత్ = స్వాతంత్ర్యమువలన-తమంతనే యనుట, వ్రజన్తఃసన్తః = పోవునవి-పురుషుని విడుచునవి, అగు, (విషయములు అని శేషము), మనసః = మనస్సునకు, అతుల పరితాపాయ = మిక్కిలి సంతాపముకొఱకు, అగుచున్నవి అని శేషము. తామై పురుషుని విడిచిపోవునేని వానికి దుఃఖకరములే యగునని యర్థము. స్వయం = తనంతనే-పురుషునిచేతనే యనుట, త్యక్తాః = (తుచ్ఛములుగా తృణీకరించి) విడువఁ డినవై, ఏతే=ఇవి-విషయభోగములు, అనన్తం=కొలఁదిలేని * శమసుఖం = మన

* 'మాత్రాస్పర్శాస్తు కౌన్తేయ శీతోష్ణసుఖదుఃఖదాః। ఆగమాపాయినోఽనిత్యాః ...తితిక్షస్వ భారత' అని గీతయు విషయములయొక్క ఆగమాపాయిత్వమును ...పెడిని.

శ్శాంతివలనిసుఖమును, విదధతిహి = కలిగించుచున్నవి. మనస్సుయొక్క తృష్ణనడంచి నెమ్మది గలుగఁజేయు నని భావము.

చ. ఉరుగతితోడ నేఁగుఁ దద * వుండియు భోగములట్టివానిఁ దా
నరుఁడు పరిత్యజింపఁడు క * నం గన దద్వ్విరహంబు భిన్నమే ,
పురుషుని భోగముల్ విడిచి * భూరిమనోవ్యథ లాచరించు నా
పురుషుఁడె భోగముల్ విడిచి*పొందు నిరామయశాంతిసౌఖ్యముల్.

తా. విషయభోగములు చిరకాలము పురుషునిచే ననుభవింపఁబడు చుండినను దుదకు నవి వానిని విడిచిపోవునవే యగుననుట సిద్ధము. పురుషుఁడు తానై వానిని విడుపఁడు కాఁబట్టి యవియే విడిచిపోవున వగుచున్నవి. పురుషుఁడే విడుచుటకంటె నవియే విడిచిపోవుటయందు విశేషమేమియు లేదు. మఱియు నవి తమంత విడిచిపోవు నేని పురుషుని మనస్సునకు మిక్కిలియు సంతాపము కలుగుచున్నది. పురుషుఁడు తానే వానిని విడిచెన్నేని వానిమనస్సుఁ గలంచుచున్న తృష్ణ నిమ్మళించి దానిచే వానిఁ మిక్కిలి సుఖము కలుగును, కాన విషయములు తామే విడిచిపోవుటకంటె పురుషుఁడు తాన్వవానిని విడుచుట మిక్కిలియు శ్రేయము.

అవ. విషయములను త్యజింపఁజాలిన పురుషులెట్టివారని యాలోంకించి జ్ఞానులే యిట్టివారు గాని మాబోఁటులు గాదనుచున్నాఁడు.

శ్లో॥ బ్రహ్మజ్ఞానవివేకినోఽమలధియః కుర్వన్త్యహో దుష్కరం
యన్ముఞ్చన్త్యుపభోగభాఞ్జ్యపి ధనా న్యేకాన్తతో నిఃస్పృహాః।
న ప్రాప్తాని పురా న సంప్రతి నచ ప్రాప్తౌ దృఢప్రత్యయో
వాఞ్ఛామాత్రపరిగ్రహాణ్యపి పరం త్యక్తుం నశక్తా వయమ్॥ 13

టీ. బ్రహ్మజ్ఞానవివేకినః=బ్రహ్మవిషయమైన జ్ఞానముచే గలిగినవివేకము గల వారు, అగు, అమలధియః = నిర్మలమైనబుద్ధి గలవారు-బ్రహ్మజ్ఞానముచే మంచిచెడ్డల తేలువేలు తెలియునట్టిశక్తిగలిగి దానిచే బుద్ధియు నిర్మలమైనవా రనుట. (బ్రహ్మజ్ఞానవివేకనిర్మలధియః' అనుచో బ్రహ్మజ్ఞానముచేఁ గలిగినవివేకముకలనఁ దేటయైన బుద్ధిగలవారని యర్థము), యత్ = ఎందుచేత, ఉపభోగభాఞ్జి = అనుభవమునుబొందు నట్టి-హారచందనాదిరూపముగా ననుభవింపఁబడుచున్నట్టి యనుట, ధనాని = ద్రవ్య

---

* ఇదియే 'యచ్చ కామసుఖం లోకే యచ్చదివ్యం మహత్సుఖమ్।తృష్ణాక్షయ సుఖస్యైత నార్హతః షోడశీం కలామ్'॥ అనియు 'విహాయ కామాన్ యస్సర్వాన్ పుమాంశ్చరతి నిఃస్పృహః। నిర్మమో నిరహఙ్కారః స శాన్తి మధిగచ్ఛతి' అనియు చెప్పఁబడినది.

ములను, ఏకాన్తతః=నిశ్చయముగాఁ-బొత్తిగా ననుట, నిఃస్పృహాః=ఇచ్ఛలేనివారై, ముఞ్చన్తి=విడుతురో, (తత్=అందుచేత), దుష్కరం=చేయ నలవి కానిదానిని-అనుభవింపఁబడుచున్న ధనములను విడుచుట దుష్కర మైనను అట్టిదానినిగూడ నని భావము, కుర్వన్తి = చేయుచున్నారు. అహో=ఆశ్చర్యము. పురా=పూర్వము, ప్రాప్తానిన=లభించినవి కావు, మాకు ముందైన నీధనములు గలిగినవి కా వనుట, సంప్రతి=ఇప్పుడును, న=(లభించినవి) కావు, ప్రాప్తౌ=అవి కలుగుటయందు, దృఢప్రత్యయశ్చ=గట్టినమ్మికయు, న=లేదు-అని మాకు నిఁకఁ గలుగునని గట్టిగా నమ్ముటకును వీలు లేదనుట, వాఞ్ఛామాత్రపరిగ్రహాణి అపి=కోరికమాత్రముచేతనే పరిగ్రహింపఁబడుట గలవి యయ్యును-మనస్సునందు మాత్రము కోరఁబడుచున్నవే కాని నిజముగా అనుభవింపఁబడునవి కాకపోయినను అనుట, త్యక్తుం=విడుచుటకు, వయం=మేము-మాబోఁటులనుట, పరం=మిక్కిలి, నశక్తాః=సమర్థులు కానివారము-కాఁబట్టి పూర్వోక్తులైన బ్రహ్మజ్ఞానులే ధన్యులని భావము. విషయపరిత్యాగమునకు బ్రహ్మజ్ఞానమే ముఖ్యసాధనము. కాఁబట్టి బ్రహ్మజ్ఞానము సంపాదించి విషయత్యాగము అవశ్యము చేయఁదగినది.

చ. అనఘులు బోధపూర్ణులు మహాత్ములు భోగనిదానమౌ మహా
ధనముఁ బరిత్యజింతురు గతస్పృహులై పరమాద్భుతంబుగా
మునుపును బొంద కిప్పుడును బొందుటకు యింకను జెందలేక నె
మ్మనమునఁ దోఁచుభోగములకై మానఁగఁజాలము మే మొకింతయున్.

తా. హారచందనాదిరూపముగా ననుభవింపఁబడుచున్నధనములను విడచుట దుష్కరము. అయినను బ్రహ్మజ్ఞానముచే సారాసారవివేకముకలిగి నిర్మలబుద్ధినొందిన జ్ఞానులు బొత్తిగా నాశ మానినవారై బేరా! యట్టిదుష్కర మైన ధనపరిత్యాగమును జేయుదురు. మాఁబోటులకో ధనము లింతకు ముందును గలిగినవిగావు. ఇప్పుడును గలిగినవికావు. ఇఁక గలుగునను గట్టినమ్మికయు లేదు. కాఁబట్టి యేయనుభవించుట లేక యూరక మనస్సునందుఁ గోరఁబడుచుమాత్రమే యుండునవయ్యు నట్టివానిని గూడ విడుచుటకు మేమెంతయు నశక్తులమై యున్నారము.

అవ. చెప్పినదానినే మరొకరీతిని జెప్పుచున్నాఁడు.

శ్లో॥ ధన్యానాం గిరికన్దరేషు వసతాం జ్యోతిః పరం ధ్యాయతా
మానన్దాశ్రుజలం పిబన్తి శకునా నిఃశఙ్క మఙ్కేశయాః॥
అస్మాకం తు మనోరథోపరచితప్రాసాదవాపీతట
క్రీడాకానన కేళికౌతుకజుషా మాయుః పరిక్షీయతే॥ 14

టీ. గిరికన్దరేషు=కొండగుహలయందు, వసతాం=వసించువారును, 'వివిక్తసేవీ లఘ్వాశీ' అనునట్లు జనసమ్మర్దము లేని కొండగుహలం దొంటిగా వసించుచుండునట్టివారు ననుట, పరంజ్యోతిః=స్వప్రకాశమైన పరబ్రహ్మమును, ధ్యాయతాం = ధ్యానించువారును, అగు, ధన్యానాం=పుణ్యాత్ములయొక్క, ఆనన్ద అశ్రుజలం = ఆనందమువలనకన్నీటిని, నిశ్శఙ్కం=(వారు తపస్సమాధి నుండుటవలన) జంకులేనట్లుగా, అఙ్కేశయాః=తొడయందు నెలకొన్న-వారు నిశ్చలులై తపంబుసేయుచుండఁగా జంకక వారితొడలయందు వ్రాలినట్టి, శకునాః=పక్షులు, పిబన్తి=త్రాగుచున్నవి, తు=అయితే, మనోరథో...జుషాం-మనోరథ=కోరికమాత్రముచేత-మనస్సుచేమాత్ర మనుట, ఉపరచిత=కల్పింపఁబడిన, ప్రాసాద=ఉప్పరిగలందును, వాపీతట=చిన్నకొలంకులకెలఁకులందును క్రీడాకానన=ఉద్యానవనములందును, కేళీ=విహారములందలి, కౌతుకజుషాం=కుతూహలము గలిగియున్నవారైన, అస్మాకం=మాకు-పూర్వోక్తులైనవారికి ।వ్యతిరిక్తమైననడవడి ।గలవారికనుట. ఆయుః=ఆయువు, పరిక్షీయతే=మిక్కిలిక్షీణించుచున్నది-పూర్వోక్తులైన ధన్యులయాయువు బ్రహ్మజ్ఞానప్రాప్తిచే సఫలమగుచున్నది. దుర్లభవిషయములను చింతించుకొనుచు బ్రహ్మజ్ఞానము పొలినమాయాయువు ఊరకయే గడపంబడి వ్యర్థమగుచున్నది. కాఁబట్టి వారివలె మేము ధన్యులము కామని భావము.

చ. గిరిగుహలన్ వసించి వృషకేతనచింతన మాచరించుస
త్పురుషులసమ్మదాశ్రుకణపుంజముఁ గ్రోలుచు నంకశయ్యలం
దిరవుగ నుండుఁ బక్షులు సమిద్ధమనఃకృతసౌధవాపికా
వరవన కేళిశీలురగు వారల కాయువె విక్షతం బగున్. 14

తా. కొండగుహలం దొంటిగా వసించి జ్యోతిఃస్వరూపమైన పరబ్రహ్మమును ధ్యానించుచు బ్రహ్మానుభవజనితమైన యానందమువలనఁ దొరఁగుతమబాష్పజలముల నొడియందు జంకులేక వ్రాలి పక్షులుఁ ద్రాగునంతనిశ్చలులై కాలము గడపుధన్యుల యాయువే సార్థకము. అట్లుకాక మనస్సుమాత్రముచేతనే యుప్పరిగలు కొలఁకులు నుద్యానవనములు మొదలగువానిని గల్పించుకొని యందుఁ గల్ల విహారములు సలుపుచు నేదియు నిజముగా ననుభవింపక బ్రహ్మజ్ఞానమును గడింపక యూరక కాలము పుచ్చు మముబోఁటులయాయువో నిరర్థకము.

అవ. విషయములవలనిపస గానక విఫలుఁడై యొకానొకఁడు చెప్పికొనుమాటను జెప్పుచున్నాఁడు.

శ్లో॥ భిక్షాశనం తదపి నీరస మేకవారం
శయ్యా చ భూః పరిజనో నిజదేహమాత్రమ్।

వస్త్రం సుజీర్ణ శతఖణ్డమయీ చ కన్థా
హాహా తథాపి విషయా న్న జహాతి చేతః॥ 15

టీ. భిక్షా=బిచ్చము, ఆశనం=ఆహారము, తదపి=అబిచ్చపుగూడైనను, నీరసః = రసములేనిది-చప్పిడియైనదనుట, అదియును, ఏకవారం=ఒకసారియే - ఒక్కపూఁటకే దొరకుననుట. శయ్యా చ=పడుకయు, భూః=భూమి-చాపమొదలైనవి లేని వట్టికఱకు నేలయే యనుట, పరిజనః=సేవకజనము, నిజదేహమాత్రం = సొంతదేహముమాత్రమే-తనకుఁదానే పరిజనుఁడుగాని మఱియొకఁడు పరిజనుఁడు లేఁడనుట, వస్త్రం = గుడ్డ సుజీర్ణ...మయీ-సుజీర్ణ=మిక్కిలిచివికిన,శతఖణ్డ=నూఱుపేలికలచే,మయీ=నిండారిన, కన్థా=బొంత, తథాపి=అట్లయ్యును-విషయములందు విరక్తిపుట్టించునిట్టి నీచదశ కలిగినను అనుట, చేతః=మనస్సు, విషయాన్=విషయములను-విషయభోగముల ననుట,నజహాతి=విడువదు. హాహా=అయ్యయ్యో-ఇది విషాదవిస్మయాతిశయములను దెలిపెడిని, ఇచట విషయపరిత్యాగమునకు పలయు కారణములు సమగ్రముగానుండియు నాకార్యము కలుగమిచే నలంకారము విశేషోక్తి.

చ. నిరతము దిండి బిచ్చ మగు నీరస మద్దియు నొక్కపూఁటయే
ధరణితలంబు సెజ్జ సతతంబును దోడు శరీరమాత్రమే
చెఱుఁగులచీరతున్కగమికచేత నమర్చినబొంత పుట్ట మీ
కరణి మెలంగినన్ విషయకాంక్ష లొకింతయుఁ బాయ వక్కటా.

తా. బిచ్చమేకూడు, అదియును జప్పిడిదియై యొకపూఁటకే దొరకును, పడుక చాఁపమొదలైనవిలేని వట్టి కఱకునేల, సేవకుఁడు తనదేహమే, వస్త్రమోమిక్కిలిప్రాఁతగిలిననూఱు పేలికలతోఁ గుట్టిన ఒట్టిబొంత. విషయసుఖములందు విసుగు పుట్టించు నిట్టి తక్కువదశ దగిలియు పాడుమనసా విషయములను విడువ ననుచున్నది.అక్కటా! ఏమివింత యిది.

అవ. విషయానుభవమునందు స్త్రీలే ముఖ్యులు గాన వారిని దూషింపనియెడల వానిని విడుచుట సులువుగాదని తలఁచి యూ స్త్రీలను దూషించుచున్నాఁడు.

శ్లో॥ స్తనౌ మాంసగ్రన్థీ కనకకలశా విత్యుపమితౌ
ముఖం శ్లేష్మాగారం తదపిచ శశాఙ్కేన తులితమ్।
స్రవ న్మూత్రక్లిన్నం కరివరశిరఃస్పర్ధి జఘన
మహో నిన్ద్యం రూపం కవిజనవిశేషై ర్గురుకృతమ్॥ 16

టీ. స్తనౌ=చన్నులు, మాంసగ్రన్థీ=మాంసపిండములు-మాంసపు కంతు లనుట, థాపి=అట్లయినను, కనకకలశౌ=బంగరుకుండలు, ఇతి=అని, ఉపమితౌ=పోల్చఁ

బడినవి-వానికి నీడుగా వర్ణింపఁబడినవనుట, ముఖం = మొగము, శ్లేష్మ అగారం= తెమడకు పట్టయినది, తదపి=అయినప్పటికిని శశాఙ్కేన=(జింకను గుఱుతుగాఁగల) చంద్రునితో, తులితం=పురుడింపఁబడినది, దానితో సెనయైనదిగా వర్ణింపఁబడిన దనుట, జఘనం=మొల, ప్రవ...క్లిన్నం-స్రవత్=కాఱుచున్న, మూత్ర=మూత్రము చేత, క్లిన్నం=తడిసినది-మిక్కిలి అపవిత్రమైనదనుట, అయినప్పటికిని, కరివర శిరః స్పర్ధి-కరివర=శ్రేష్ఠమయినయేనుఁగుయొక్క, శిరః=తలతో-కుంభస్థలములతో, స్పర్థి= సచ్చరించునది-దానితో సెనయైనదిగా వర్ణింపఁబడిన దనుట, అహో = ఔరా, నిన్ద్యం=గ్రంథి మొదలైన యాకారముచే నేవగింపఁదగిన, రూపం=స్త్రీయొక్కరూపు, కవిజనవిశేషైః = (కామిజనులను రంజించుటయం దాసక్తిగల) కొందఱుకవులచేత, గురుకృతం=గొప్పదిగా చేయఁబడినది - కనకకలశాదులతో సాటిచెప్పి శ్రేష్ఠము గావింపఁబడినది. ఈరూపము కవిజనవాఙ్మాత్రసారమే కాని నిజమైనసారము కలది కాదనుట, ఇచట స్తనములు మాంసపిండములనుటచే పిసుకఁదగని వనియు, ముఖము శ్లేష్మాగార మగుటచే చుంబింప నర్హము కాదనియు, జఘనము స్రవన్మూత్ర క్లిన్న మగుటచే హేయమై సంభోగమునకు పాత్రముకాదనియు సూచితము. కామినుల యొక్క యీయవయవములే సంభోగమునకు స్థానములుగా నంగీకరింపఁబడియున్నవి. ఇట్లంగీకరింపఁబడినవే యీతీరున హేయములై యుండు నేని స్త్రీయందు మఱేది భోగయోగ్య మగు నని తాత్పర్యము.

చ. స్తనములు మాంసపిండములు ; చక్కనిబంగరుకుండ లందు నా
ననము కఫాలయంబు తుహినకరద్యుతితుల్య మటంచు మూత్ర భా
జనజఘనస్థలంబు కరిచారుశిరస్సను మంచుఁ గామినీ
జనములినాంగముల్ సుకవిచాతురి వర్ణన కెక్కె నిమ్మహిన్. 16

తా. చనుగుబ్బలు వట్టిమాంసపుముద్దలైనను బంగరుకుండలనియు, మొగము తెమడ జొల్లు మొదలైనవానికిఁ బట్టయినను చందురునితో సాటియైనదనియు, మొల మూత్రము కాఱి తడిసి యుండుటచే నేవగింపఁ దగినదయ్యు, నేనుంగుకుంభములవంటి దనియు, నిట్లు మిక్కిలి నింద్యము లైనవానిని కడుంగొప్పగాఁ గొందఱు కవులు కాముకుల రంజించుటకై వర్ణించెదరు.

అవ. పరమేశ్వరుఁ డొక్కఁడే పూర్ణముగా అనురక్తుఁడును విరక్తుఁడును అగును. తక్కినవారు అట్లు అనురక్తులుగాని విరక్తులుగాని కారు గనుకఁ గష్టులే యనుచున్నాఁడు.

శ్లో॥ ఏకో రాగిషు రాజతే ప్రియతమాదేహార్ధహారీ హరో
నీరాగేషు జనో విముక్తలలనాసఙ్గో న యస్మాత్పరః।

దుర్వారస్మరబాణపన్నగ విషవ్యావిద్ధముగ్ధో జనః
శేషః కామవిడమ్బితా న్న విషయాన్ భోక్తుం న మోక్తుం క్షమః॥

టీ. ప్రియ...హారీ-ప్రియతమా=ప్రియురాలైనపార్వతియొక్క, దేహ=శరీరముయొక్క, అర్ధ=సగభాగమును, హారీ=కయికొన్నవాఁడైన-మిక్కిలియు కాముకత్వముచేత క్షణమాత్రమేని ప్రియురాలి నెడఁబాసి యుండనోపకయామెను తనదేహమునందె సగభాగముగా కల్పించుకొన్నవాఁడైన యనుట, హరః=శివుఁడు, ఏక ఏవ=ఒక్కఁడే రాగిషు అనురక్తులందు-కాముకులందనుట, రాజతే=సాటిలేక ప్రకాశించుచున్నాఁడు, దేహమునందు సగ మిల్లాలుగానే చేసికొన్నరాగి మఱెవ్వఁడును లేనందున అట్లు చేసికొన్నశివుఁడొక్కఁడే వారిలోనెల్ల అగ్రగణ్యుఁడని భావము. నీరాగేషు=విరక్తులయందును, విముక్తలలనాసఙ్గః=విడువఁబడిన స్త్రీలతోడి కూటువ గలవాఁడైన, జనః=పురుషుఁడు-విరక్తపురుషుఁడనుట, యస్మాత్=ఎవనికంటె-ఏశివునికంటెననుట, పరః=అన్యుఁడు, న=లేఁడో-తపస్సుచేయునప్పుడు మన్మథుని గాల్చుట మొదలైన కృత్యములచే నట్టివైరాగ్యమును బ్రకటించుటవలన శివునికంటె విరక్తుఁడును మఱొక్కఁడు లేఁడని భావము, అయితే, దుర్వార...ముగ్ధః-దుర్వార=వారింపనలవికాని, స్మరబాణ=మన్మథునిబాణము లనెడి, పన్నగ=సర్పములయొక్క, విష=విషము చేత-విషతుల్యమైన వ్యామోహము చేతననుట, వ్యావిద్ధ=కొట్టువడి, ముగ్ధః=మూఢుఁడైన నిశ్చేష్టుఁడైన యనియు నర్థము, పాము విషపుకాటుచే నెట్లు మూఢుఁడగునో యట్లె మరునితూపులచేతను మూఢుఁడగును గాన మరునితూపులు పాములుగా రూపింపఁబడియె. సర్పపక్షమున మూర్ఛిలినవాఁడనియు, బాణపక్షమున మరులుచే మతితప్పినవాఁడనియు మూఢశబ్దమున కర్థము గ్రాహ్యము, ఇట్టివాఁడైన, శేషః జనః=తక్కిన జనుఁడు-శివుఁడు తప్పఁ దక్కినవాఁడనుట, కామవిడంబితాన్=మన్మథునిచే మోసముగాఁ గల్పింపఁబడిన, విషయాన్=విషయములను స్త్రీసంభోగాదుల ననుట, భోక్తుం=అనుభవించుటకును, మోక్తుం వా=విడుచుటకును, క్షమః=సమర్థుఁడు, న=కాఁడు, శివునికిఁ గలయనురాగాతిశయము గాని విరాగాతిశయము గాని లేనందున నతనివలె భోగించుటకును త్యజించుటకును జాలఁడనియర్థము. అఘటితఘటనా చతురుఁడైన పరమేశ్వరుఁడొక్కఁడే అనురక్తులయందును విరక్తులయందును మిక్కిలి యుత్కృష్టుఁడగును. తక్కినవారందఱును ఉభయభ్రష్టులేయని భావము. విషము మేన వ్యాపించి సొమ్మసిలినవాఁడు దేనిని జేయను గాని మానను గాని నేరఁడు. కాఁబట్టియే మరుతూపులను సర్పములుగా రూపించి తద్విషవ్యావిద్ధుఁడై ముగ్ధుఁడైనవానికి విషయములను భోగింపను ద్యజింపను సాధ్యము కాదని సమర్థింపఁబడినది. మన్మథబాణములను పన్నగములుగా రూపించుటచే అలం. రూపకము.

చ. కాముకులందు మే సగముఁ గ్ర గాంతకు నిచ్చినశంకరుండె ని
ష్కాములలోనఁ బంచశరశాసనుకన్నఁ బరుండుఁ గల్గఁ డు
ద్దామమనోజబాణవిషదగ్ధులు తక్కినమూఢు లోపరే
సీమల భామినీసుఖముఁ క్ర శేరి భుజింపఁ బరిత్యజింపఁగన్. 17

తా. శివుఁడు ప్రియురాలికినే తనసగదేహము చేసికొన్నవాఁడు గాన నతఁడే కాముకులలో నగ్రగణ్యుఁడు. స్త్రీసంగమును మానినవాఁ డతనికంటె మఱెవ్వఁడును లేఁడుగాన నతఁడే విరక్తులలోను అగ్రగణ్యుఁడు. తక్కినజనులలోమరుతూపులనాటగా పామువిషపు కాటులచేతఁబోలె మతిదప్పి కాముఁడు కపటముగాఁబన్నిన విషయము లను నతనివలె ననుభవింపను జాలరు; పరిత్యజింపను జాలరు.

అవ. విషయములందలిదోషములు తెలిసినప్పటికిని వానిని విడువకుండుటకుఁ గారణమును జెప్పుచున్నాఁడు.

శ్లో॥ అజాన న్దాహాత్మ్యం పతతు శలభో దీపదహనే
స మీనోఽప్యజ్ఞానా ద్బడిశయుత మశ్నాతు పిశితమ్।
విజానన్తోఽప్యేతే వయ మిహ విపజ్జాలజటిలా
న్న ముఞ్చామః కామా నహహ గహనో మోహమహిమా॥ 18

టీ. శలభః=మిడుత, దాహాత్మ్యం=దహించుస్వభావము కలిగియుండుటను, అజానన్=తెలియనిదగుచు, దీపదహనే=దీపపునిప్పునందు, పతతు=పడును గాక-పడి నీఱగును గాకయనుట, సః=ఆ-ప్రసిద్ధమగు, మీనః అపి=చేఁపయు, అజ్ఞానాత్=తెలియఁమిచే-తన్ను నశింపఁజేయునదియను వివేకములేమిచేననుట, బడిశయుతం=గాలముతోఁ గూడిన-గాలమున గ్రుచ్చఁబడినయనుట, పిశితం=మాంసమును, అశ్నాతు=తినును గాక-ఎరయందలి లోభముచే గాలము మ్రింగి కుత్తుకయం దడ్డుపడి చచ్చునుగాక యనుట, 'పతఙ్గ మాతఙ్గ కురఙ్గ భృఙ్గ మీనా హతాః పఞ్చభిరేవ పఞ్చ' అనున్యాయంబునంజేసి యీ మీనశలభము లేమఱుట వానియపరాధముగాదు, అజ్ఞానముచేఁ జేయఁబడినవిగాన వానికార్యము లపరాధములు కానేరవు. అయితే, ఇహ=ఈలోకమునందు. విజానన్తః అపి=(ఇవి వినాశహేతువులు అని) తెలియుచున్నవారమైనను, ఏతే=ఈ, వయం=మనము, విప...టిలాన్-విపత్ జాల=ఆపదలసమూహముచేత, జటిలాన్=పెనఁచుకొనియున్న-విపత్తులతోఁ గూర్పఁబడియున్నయనుట, కామాన్=విషయములను, నముఞ్చామః=విడువము, విషయములస్వరూపము తెలిసియు వానిని విడువకున్న మనదే యపరాధమని భావము. విచారింపఁగా మిక్కిలిప్రబలమైమఱొకకారణముండుటచే మనకుఁగూడ నపరాధము లేదనుచున్నాఁడు. మోహమహిమా=అజ్ఞానముయొక్క మాహాత్మ్యము

గహనా = తెలిసికొనరానిది. అహహ = అక్కటా, అఘటితఘటనాచతురమైన యవిద్యయొక్క విలాసమహిమచేత లోకులు విహితము కానట్టిదానిని సైతము చేయుదురు. కాఁబట్టి మనయపరాధ మేమియు లే దని భావము.

చ. తెలియక నాశహేతు వగు౯తీవ్రతరానలకీలలోపలన్
శలభము చొచ్చుఁ గాక మతి ౯ చాలక మీనము గాలపుంగొనం
గలపిశితంబు తా మెసఁగుఁ ౯ గాక యెఱింగియు మేము దుఃఖదో
హలవనితాసుఖంబు విడ౯నాడము మోహమహత్త్వ మెట్టిదో. 18

తా. దీపపుసెగ తన్ను నీఱుగాఁ గాల్చునని తెలియమిచే మిడుత యందుఁ బడి చెడుచున్నది. ఎర గాలములో గ్రుచ్చఁబడియున్న దని యెఱుఁగనిదై చేఁప దానిని మ్రింగి బ్రుంగుడుపడుచున్నది. ఈ రెండును దెలియమిచే నిట్లు చేసినవి. కావున వీనియం దేయపరాధమును లేదు కాని విషయములు పెక్కువిపత్తులను గలిగించునవని చక్కఁగాఁ దెలిసియున్నవారమైనను వానిని విడువకున్న మనమే సాపరాధులము. మనమును అపరాధులము కాము. ఏలన, నిదియంతయు అజ్ఞానము యొక్క మహిమ. ఆ మహిమయో కట్టా! యిట్టి దట్టి దని తెలియరాకున్నది.

అవ. అజ్ఞానమహిమయే సుఖప్రదములు కాని యన్నపానాదివిషయములందును సుఖబుద్ధిని కలిగించుచున్న దనుచున్నాఁడు.

శ్లో॥ తృషా శుష్య త్యాస్యే పిబతి సలిలం శీతమధురం
క్షుధార్తః శాల్యన్నం కబళయతి మాంసాదికలితమ్।
ప్రదీప్తే కామాగ్నౌ సుదృఢతర మాలిఙ్గతి వధూం
ప్రతీకారం వ్యాధేః సుఖ మితి విపర్యస్యతి జనః॥ 19

టీ. తృషా = దప్పిచేత, ఆస్యే = నోరు, శుష్యతిసతి = ఎండుచుండఁగా, శీతమధురం = చల్లనిదియు తాపహారమును నైన, ('స్వాదు సురభి' అనుచో తీయనిదియు వాసనగలదియునైన యనియర్థము), సలిలం = జలమును, పిబతి = త్రాగుచున్నాఁడు - ఇట 'మధురం' అనఁగా 'శీతలీక్రియతే తాపో యేన తన్మధురం స్మృతమ్' అన్నట్లు తాపహారమైనదనుట - లేక చక్కెర మొదలైనవానిచేఁ దీయనిదిగాఁ జేయఁబడిన దనియు గ్రాహ్యము, క్షుధార్తః సన్ = ఆఁకలిచేఁ బీడింపఁబడినవాఁ డగుచు, మాంసాదికలితమ్ - మాంసాది = మాంసము మొదలైన వానితో - మాంసము నేయి పాలు పెరుఁగు మొదలైన వ్యంజనద్రవ్యములతో ననుట, కలితమ్ = కూర్పఁబడిన, శాల్యన్నం = వరియన్నమును, కబళయతి = ముద్దగొనుచున్నాఁడు. (క్షుధార్తః సన్ శాలీ న్కబళయతి శాకాదివలితాన్, అనుచో, శాకాదివలితాన్ = కాయగూరలు మొదలైన వ్యంజనములతోఁ గూడిన, శాలీన్ = బియ్యమును - బియ్యపుటన్నము ననుట, తినుచున్నాఁడని యర్థము)'

కామాగ్నౌ = మన్మథాగ్ని, ప్రదీప్తేసతి = మిక్కిలి వెలుఁగుచుండఁగా - మరులు చెలరేఁగగా ననుట, ('రాగాగ్నౌ' అనుచో రాగ మనెడియగ్నియని యర్థము), సుదృఢతరం = మఱింత మిక్కిలి గట్టిగా, వధూం = స్త్రీని, ఆలింగతి = కౌఁగిలించుకొనుచున్నాఁడు. కాఁబట్టి, వ్యాధేః = రోగముయొక్క - ఆఁకలి దప్పి మొదలైన బాధలయొక్క యనుట, ప్రతీకారం - మాఱుచేయుట - వానిని అన్నపానాదులచే నుపశమింపఁజేయుట, సుఖం ఇతి = సుఖము అని, జనః = మనుష్యుఁడు, విపర్యస్యతి = తబ్బిబ్బుపడుచున్నాఁడు - తలక్రిందుగా గ్రహించుచున్నాఁడు. సుఖమనునదియే లేదు; సుఖముగా ననుభవింపఁబడున వెల్ల బాధ తొలఁగుటచే నట్లు తోఁచుచున్నవే కాని యథార్థములుగా సుఖములు గావు. అయినను జనులు వానిని సుఖము అని తప్పుగా నెన్నుచున్నా రని భావము.

ఉ. శీతలవారిఁ ద్రావు వడఁ జెందినవాఁడు క్షుధార్తుఁ డిష్టమృ
ష్టాతతభక్ష్యమాంసకలితాన్నము సాపడు మన్మథాగ్నితా
పాతురుఁ డైనవాఁడు జవరాలిఁ గవుంగిటిలోనఁ జేర్చు నీ
రీతిని రోగశాంతికరకృత్యము భోగ మనంగఁ జెల్లునే. 19

తా. మనుజుఁడు దప్పిచే మొగము వడలునట్లు పట్టినపుడు తీయని చల్లనినీరు త్రాగుచున్నాఁడు. ఆఁకలి పీడించినపుడు పాలు నేయి పెరుఁగు మొదలైన వానితోఁ గూడినవరియన్నమును దినుచున్నాఁడు. మరులుగొన్నయెడల జవరాలిని బిగ్గఁగౌఁగిలించు కొనుచున్నాఁడు. ఇట్లు బాధకు మాఱుసేయుటయే సుఖ మని తలక్రిందుగాఁ దలఁచుచున్నాఁడు. కాని నిజముగా సుఖ మెక్కడిది?

అవ. అజ్ఞుఁడు సంసారవిషయంబులందు బద్ధుఁ డగుచున్నాఁడు జ్ఞానియో సర్వసంగములను వదలి కృతకృత్యుఁ డగుచున్నాఁ డనిచెప్ప నిగమించుచున్నాఁడు.

శ్లో॥ తుఙ్గం వేశ్మ సుతాః సతా మభిమతాః సఙ్ఖ్యాతిగాః సంపదః
కల్యాణీ దయితా వయ శ్చ నవ మి త్యజ్ఞానమూఢో జనః।
మత్వా విశ్వ మనశ్వరం నివిశతే సంసారకారాగృహే
సందృశ్య క్షణభఙ్గురం త దఖిలం ధన్యస్తు సన్న్యస్యతి॥ 20

టీ. తుఙ్గం=పొడువైన, వేశ్మ=ఇల్లు, సతాం = సజ్జనులకు, అభిమతాః = ఇష్టులగువారైన, సుతాః = పుత్రులు - విద్యావినయాదిగుణంబులు వడసినవా రనుట, సఙ్ఖ్య+అతిగాః = లెక్కనుగడచిన-లెక్కపెట్టరాని, సంపదః=సంపత్తులు, కల్యాణీ= శుభకారిణియైన-దైఅనుకూల్యాదిగుణములతోఁ గూడినదనుట - ఇదియే 'అనుకూలాఁ

విమలాఙ్గీంకులజాం కుశలాం సుశీలసంపన్నాం । పఞ్చాలకౌరాం భార్యాంపురుషః పుణ్యోదయాల్లభతే' అని చెప్పఁబడియున్నది దయితా=స్త్రీయురాలు, నవం = క్రొత్తదైన, వయః=వయస్సు-యౌవనమనుట, ఇతి = అని, అజ్ఞాన మూఢః = మోహముచే మతిమాలిన-వివేకశూన్యుఁడైన, జనః=జనుఁడు, విశ్వం=సమస్తమును - ఇల్లు బిడ్డలు ధనము పెండ్లము మొదలుగాఁ గల ప్రపంచము ననుట, అనశ్వరం = శాశ్వతమైనదిగా, మత్వా=తలఁచి, సంసారకారాగృహే=సంసారమనెడి చెఱసాలయందు నివిశతే = మిక్కిలి చొచ్చుచున్నాఁడు - సంసారమునందు తగులువడుచున్నాఁడుగాని అది యనర్థకమని తెలియఁడనుట. అతిసంకటమై మిక్కిలి నిర్బంధము కలిగించునది గాన సంసారము కారాగృహముగా నిరూపింపఁబడినది. ధన్యస్తు=జ్ఞానియైన పుణ్యాత్ముఁడన్ననో, తత్ అఖిలం = దానినంతయు - ఆయిల్లు మొదలైన యఖిలప్రపంచమును క్షణభఙ్గురం = క్షణకాలములో నశించునదిగా - అనిత్యమైనదిగా ననుట, సందృశ్య=లెస్సగా కనుఁగొని, సన్యస్యతి = సన్యసించుచున్నాఁడు - వానియందుఁ దగులువడఁడు గాని విరక్తుఁడగునని భావము. కాఁబట్టి జ్ఞానముచే సర్వానర్థములకు మూలమైన యజ్ఞానమును దొలఁగించి కృతకృత్యత పొందవలయు నని యాశయము.

చ. పొడవులు మేడవుల్ ఘనులుసత్పుత్రులు పెక్కురు రమ్యసంపదల్
 పడఁతుక చారుశీల యెలప్రాయ మటంచు నరుండు మూఢుఁడై
 కడు జగ మెల్ల శాశ్వతముగాఁ గొని సంసృతిబందిలోపలం
 బడు నిది కాయమంచు మతిమంతుఁడు దా విడుచున్ సమస్తమున్.

తా. పొడవులైన మిద్దెలను మేడలను, సజ్జనులచేఁ గొనియాడంబడినకొడుకులను, కొలఁది యిడరాని సంపదలను, అనుకూలవతియైనయిల్లాలిని, ఎలజవ్వనమును మొదలుగాఁ గల ప్రపంచమునంతయు నజ్ఞాని యగుజనుఁడు నిత్యముగా నమ్మి సంసారమునం దగులువడుచున్నాఁడు. జ్ఞాని యగు పుణ్యాత్ముఁడో వానినెల్ల ననిత్యముగా గ్రహించి సన్యసించుచున్నాఁడు.

ఇది వైరాగ్యశతకమున

విషయపరిత్యాగవిడంబన యన్నది ద్వితీయదశకము.

వైరాగ్యశతకము-యాచ్ఞాదైన్యదూషణము.

అవ. విషయములు యాచనయు దానివలన దైన్యమును గలిగించుచున్నవి. కాన విషయపరిత్యాగవిడంబనము ప్రస్తావించినపిదప యాచ్ఞాదైన్యమును దూషింపఁ దగును గానఁ బదిశ్లోకములచే దానిని దూషించుచున్నాఁడు.

శ్లో॥ దీనా దీనముఖైః సదైవ శిశుకై రాకృష్టజీర్ణామ్బరా
క్రోశద్భిః క్షుధితై ర్నిరన్నవిధురా దృశ్యా న చే ద్గేహినీ ।
యాచ్ఞాభఙ్గభయేన గద్గదగళత్రుట్యద్విలీనాక్షరం
కో దేహీతి వదే త్స్వదగ్ధజఠరస్యార్థే మనస్వీ పుమాన్. 21

టీ. దీనా = పేదరాలును, కావుననే, దీనముఖైః = విన్ననైన మొగములు గలవారును - కాంతిలేనిముఖములు గలవారనుట, దేనిచేతననఁగా, క్రోశద్భిః = ఏడ్చుచున్నవారును, ఇది దేనిచేతననఁగా, క్షుధితైః = ఆఁకలిగొన్నవారును, (అగు) శిశుకైః = శిశువులచేత, సదా ఏవ = ఎప్పుడును, ఆకృష్ట జీర్ణ అమ్బరా = పట్టి లాఁగ బడిన చినిగిన వలువగలదియు - బిడ్డలు అన్నాదు లడుగుచు వలువనుబట్టి యీడుచు చుండుట గలది యనుట, నిరన్నవిధురా = అన్నము లేనిదియు (కావుననే) కష్టపడు చున్నదియు, 'విధురః ప్రత్యవేతేస్యాత్కష్టవిశ్లిష్టయోరపి' అని విశ్వము, అగు, గేహినీ = ఇల్లాలు, దృశ్యా = కనఁబడునది, నచేత్ = కాదేని, ('నరై ర్నవిధురాదృశ్యేతచే ద్గేహినీ' అనుచో, విధురా = అన్నాదులు లేమిచే కష్టపడునట్టి, గేహినీ = ఇల్లాలు, నరైః = మనుజులచేత, నదృశ్యేతచేత్ = చూడఁబడదేని), మనస్వీ = ధైర్యశాలియగు, కః = ఏ, పుమాన్ = పురుషుఁడు, యాచ్ఞాభఙ్గభయేన - యాచ్ఞా = యాచనయొక్క, భఙ్గ = చెడిపోవుటవలని, భయేన = దిగులుచేత - యాచించుట విఫలమగునో యనుతెలుపుచే ననుట, గద్గద ... క్షరం యథాతథా - గద్గద = డగ్గుత్తికగల - హీనస్వరముగల యనుట - గద్గదశబ్దము అనుకరణశబ్దము, గళ = కుత్తుకయందు. త్రుట్యత్ = తునుఁగుచు, కావుననే విలీనా = లోపలనే యడంగునట్టి - ఇంచుమించుగా నుచ్చరింపఁబడనట్టి, అక్షరంయథాతథా = అక్కరములు గలుగునట్లుగా - డగ్గుత్తికచే నక్షరములొక్కొక్కటియు కొంతగొంతులోపలనే యడంగి కొంత బయటికివచ్చునట్లు అనుట, స్వదగ్ధజఠరస్య - స్వ = తనయొక్క దగ్ధ = కాలిన తుచ్ఛమైనయనుట, జఠరస్య = పొట్టయొక్క, అర్థే = కొఱకు - దాని నిందించుటకొఱకు - దగ్ధశబ్దము నిర్వేదమును సూచించెడి, ఇట్లే సురేశ్వరవార్తికమున 'అస్వదగ్ధోదరస్యార్థేకిం న కుర్వన్త్యసాంప్రతమ్' అని చెప్పఁబడినది, దేహి ఇతి = ఇమ్ము అని, వదేత్ = చెప్పును - అట్లు ఆఁకటిచేతను నిసువులవలని రొదచేతను నవయుచున్న ఇల్లాలిని జూడనియెడల మాట తొట్రుపడం బాడుపొట్టకొఱకు 'దేహి' యని ధీరుఁడెవ్వఁడును యాచింపఁడనుట. అట్టియిల్లాలి జూచుటవలననే యిట్టి యవస్థ గలుగుచున్నది గాన అనర్థమూలమైనయద్దాని నవశ్యము పరిత్యజింపవలయు నని భావము.

ఉ. ఆఁకొని యేడ్చు లేఁజిఱుత క్కలన్నముకై గనకొంగు లాఁగ బె
ల్లాఁకట సోలు చుండెడు నిజాంగనదుర్దశఁ జూడఁడేని యా

చ్ఞాకలనావిభంగభయసంభృతగద్గదశూన్యకంఠుఁడై
చేకొని దేహి యంచడుగఁజేసెనె కాలినపొట్ట కెవ్వఁడున్. 21

తా. నిఱుపేదరా లగుటచే బిడ్డలకుఁ గూడు పెట్టుటకు గతిలేకుండుటవలన వారుఁ గలిగొని యేడ్చుచు పెంకములు వాడఁ దనచినిఁగినచీర చెఱంగుఁ బట్టి యెడ తెగక లాగుచుండఁగాఁ, దాను నన్నాదులు లేక నవయుచున్న యిల్లాలు కంటఁ డకుండు నేని ధీరుఁ డెవ్వఁడుగాని యీపాడుపొట్టకొఱకు యాచింపఁబూని, యాచించినచో నేమియు నియ్యక యెవరు దన్నుఁ దూలనాడుదురో యనుదిగులు చేత గొంతుకలో నుండి యక్షరములు సగము వచ్చియు రాక తొట్రుపడుచుండఁ కొట్టుకొనుచు 'దేహి' యని యడుగఁడు.

అవ. ఇపుడు దీనత్వమునకును అర్థమునకును మూల మైన యుదరమును నిందించుచున్నాఁడు.

శ్లో॥ అభిమతమహామానగ్రన్థిప్రభేదపటీయసీ
గురుతరగుణగ్రామామ్భోజస్ఫుటోజ్జ్వలచన్ద్రికా ।
విపులవిలసల్లజ్జావల్లీవితానకుఠారికా
జఠరపిఠరీ దుష్పూరేయం కరోతి విడమ్బనమ్॥ 22

టీ. అభిమత...పటీయసీ - అభిమత = (కీర్తి మొదలైనవి కలిగించున టచే) ఇష్టమైనదియు, మహత్=గొప్పదియు, మాన=అభిమానముయొక్క న్న గొప్పగా నెన్నుకొనుటయొక్క, గ్రన్థి=ముడియొక్క, ప్రభేద=విడఁ యుటయందు. పటీయసీ = మిక్కిలి సమర్థమైనదియు - ముడిని విడఁదీయుట నఁగా పట్టులేకుండఁజేయుట - అనగా ఛేదించుట, కనుక మానముయొక్క డిని నీక్చునది అనఁగా మానమును నాశముచేయునది యని భావము, మఱి ను, గురుతర...చన్ద్రికా - గురుతర=మిక్కిలిగొప్పలైన, గుణగ్రామ=గాంభీర్య ర్యాది గుణగణములనెడి, అమ్భోజ = తామరలకు, స్ఫుట = విశదమును, జ్జ్వల = ప్రకాశించుచున్నదనియు - విశదముగా వెలుఁగుచున్నట్టి యనుట, రికా=వెన్నెలయైనదియు - తామరలను వెన్నెల యెట్లో యట్లె గుణగణము ను సంకోచింపఁజేయునది యనుట, విపుల...కుఠారికా - విపులం యథాతథా = క్కిలిగా, విలసత్ = ప్రకాశించుచున్న, లజ్జా=సిగ్గుఅనెడి, వల్లి = తీఁగల క్క, వితాన=సమూహమునకు, కుఠారికా=గొడ్డలియైనదియు - తీఁగలను చు గొడ్డలివలె సిగ్గును ద్రుంచివైచునదనుట, దుష్పూరా=పూరించుటకలవి నిదియు - ప్రతిదినమును అన్నపానాదులచే నిండించినను చాలు ననకుండున ది, అగు, ఇయం = ఈ, జఠర పిఠరీ = ఉదరమనెడికంటకుండ, విడ =డిందుపడుటను = అనఁగా అకార్యములు సేయుట అవాచ్యములు పలుకుట నియమాలు విడుచుట మొదలగు వానిని, కరోతి = చేయుచున్నది, లేక,

యాచన ననుకరింపఁ జేయు ననుట, యాచ్ఞాదైన్యమును మనల నభినయింపఁ జేయు చున్నదని భావము. ఇంతకంటె దైన్యము గలిగినది మఱొక్కటి లేదని యాశయము. అలం. రూపకము.

శా. మానగ్రంథివిభేదనక్షమము శంకాభద్ధైర్యగాంభీర్యము
ఖ్యానేకప్రియసద్గుణాంబుజసమూహజ్యోత్స్నలజ్జాలతా
హానిస్ఫారకుఠారధార జఠరంబన్నట్టి పెన్బావి యా
రా నిండారదు దైన్యవృత్త్యభినయప్రాగల్భ్యముం జూపుచున్.

తా. ఈ యుదర మను నెసరుకుండ మిక్కిలియు నిష్టమై విడువరానట్టి పెను మానమునుగూడఁ దూలునట్లు చేయుచున్నది. మిక్కిలి గొప్పలైనగుణముల నెల్ల, వెన్నెలఁ దామరనుంబోలె, సంకోచింపఁజేయుచున్నది, మిక్కిలి విలసిల్లులజ్జను, గొడ్డలి తీఁగను ద్రుంచునట్లు ద్రుంచుచున్నది. ఎంతనిండించినను నిండదు. మఱి యాచనను సేయించి దీనత్వము కలిగించుచున్నది.

అవ. మానియైనవానికి బంధువులకడ యాచించుటకంటె మరొకచోట భిక్షమెత్తి బ్రతుకుట మేలనుచున్నాఁడు.

శ్లో॥ పుణ్యే గ్రామే వనేవా మహతి సితపటచ్ఛన్నపాలీం కపాలీ
మాదాయ న్యాయగర్భద్విజహుతహుతభుగ్ధూమ ధూమ్రోపకణ్ఠే
ద్వారం ద్వారం ప్రవిష్టో వర ముదరదరీపూరణాయ క్షుధార్తో
మానీ ప్రాణైః సనాథో నపున రనుదినం తుల్యకుల్యేషు దీనః॥ 2

టీ. న్యాయ...కణ్ఠే-న్యాయగర్భం యథాతథా మీమాంసాశాస్త్రము చెప్పఁబడినవిధానములలోపలఁగలుగునట్లుగా - లేక, న్యాయములలోపలఁగల వారైనఅని ద్విజశబ్దమునకు విశేషణము-స్వరప్రకారమునకు మంత్రములనుబఠించు వారైన యనుట, ద్విజ=బ్రాహ్మణులచేత'హుత=వేల్వఁబడిన, హుతభుక్=అగ్నిప్ర త్రముల యొక్క, ధూమ=పొగచే, ధూమ్ర=నలుపుమించినరెుుపుగల, ఉపకణ్ఠే సమీపప్రదేశముగల, పుణ్యేగ్రామే=పవిత్రమైన యొకగ్రామమందుగాని - అగ్రహారమందుఁగాని యనుట, మహతివనే=గొప్పయడవియందుఁగాని- అడవియందును ప్రస్థాదులుండుటచే నందుఁగాని యనుట, సిత...పాలీం-సిత=తెల్లని, పట=గుడ్డ ఛన్న=కప్పబడిన పాలీం=ఓరలుగల-ఇతరులదృష్టికిఁ దెలియకుండునట్లు గుడ్డ గప్పబడిన యనుట-ఇట్లు గప్పుట శిష్టాచార మని తెలియునది, కపాలీం=బిచ్చ మూకుఁడును, ఆదాయ=కొని, క్షుధార్తః = ఆఁకటిచేఁబీడింపఁబడిన, మానీ=మానముగల పురుషుఁడు, ఉదర...పూరణాయ-ఉదరదరీ = పొట్టయనెడిగుహను, పూరణాయ=నిండించుకొనుటకు, ద్వారం ద్వారం=గృహస్థులయొక్క యిండ్లకడప కలను, ప్రవిష్టః=చొచ్చినవాఁడై, ప్రాణైః సనాథః చేత్ =ప్రాణములతోఁగూ

వాఁడగు నేని-ఇంటింట బిచ్చమెత్తితిని బ్రతుకు నేని, వరం = కొంతమేలు. పునః = ఆయితే, అనుదినం = ప్రతిదినమును, తుల్యకుల్యేషు = సమానకులజులయందు - తనకు సమానకులజనితులైనవారినడుమ, దీనః = దీనుఁడగు నేని - వాఁడు విన్నఁదనముతో బ్రతుకు నేని, న = మేలు కాదు. (మానీ ప్రాణీ సధనోఽ్యనపునః' అనుపాఠమున - ఇంటింట నట్లు బిచ్చమెత్తు మానవంతుఁడైన ప్రాణియగువాఁడే ధన్యుఁడు. తన సమానకులజులైన వారినడుమ తక్కువపాటుతో దీనుఁడైయుండి బ్రతుకువాఁడు ధన్యుఁడు గాడని యర్థము), బంధువులనడుమ యాచించి నీచముగా బ్రతుకుట కంటె మఱియొకచో నింటింట బిచ్చమెత్తి బ్రతుకుట మేలని భావము. 'న బన్ధుమధ్యే ధనహీనజీవనమ్; ధనము లేక బంధువుల నడుమ బ్రతుకరాదు, అనువచన మట నూహ్యము. అయినను 'త్యజన్త్యసూన్ శర్మచ మానినో వరం త్యజన్తి న త్వేకమయాచితవ్రతమ్ - మానవంతులు ప్రాణములను సుఖము నైన మేలుగావిడు తురుగాని యాచింపకుండునట్లు తాము చేసికొన్న వ్రతము నొకటిని మాత్రము విడువరు' అన్నట్లు మానులకు నెప్పుడుయాచింపకుండుటయే ముఖ్యవ్రతమయ్యెను, మిక్కిలి యాఁకటికెల్లుచే నొకవేళ యాచింపఁ బూనిరేని యప్పుడు పరిచితము కాని యొకానొకచోట శ్రోత్రియుల గృహములందుఁ గపాలంబున బిచ్చమెత్తి కడుపుఁ బ్రోచుకొన దగునుగాని ప్రాణసంకటము గలిగినను బంధుజనులయాచించి బ్రతుకుట యతినీచముగాన వారికి దగదు అని గూఢాభిసంధి.

చ. అవసిసురాపలీహులిహుళితాళనరోమలధూమధూమలా
ప్రవిశదవాటియందువనభాగమునందుఁ గపాలపాణియై
భవనములందు భిక్షఁగొని ప్రాణముఁబ్రోచుట కొంతమేలు బాం
ధవులను జేరి వేఁడి కడు దైన్యముఁ జెందుటకంటె మానికిన్. 23

తా. స్వర్గప్రకారమున బ్రాహ్మణులు మంత్రములు పఠించుచు వేల్చునగ్ని హోత్రములనుండి వెడలుపొగలచే నలుపుమించిన యొలుపుకన్నె గాంచిన చుట్టు బట్టుగలిగిన యొక పుణ్య గ్రామమునఁగాని గొప్పయడవినిగాని తెలిసుద్ధ కప్పిన ముక్కు తిరిపపు మాఁకుడుగోని యాఁకలిగొన్నప్పుడు పెనుఁగడుపుఁ బ్రోచికొను టకై యిల్లిల్లుదిరిగి తిరిప మెత్తి బ్రతుకుట మానవంతునికి గొంతమేలుగాని ప్రతి దినము తనసరి యగుకులజులనడుమ యాచించుచు దీనవృత్తి నుండుట యెంతయు మేలుగాదు.

అవ. ఈ యాచనకంటె మేలైనగతి మఱి వేఱొకటి లేదా యని వితర్కించుచు నట్లుండఁగా నిదిమేల యని దూషించుచు న్నాఁడు.

॥ గఙ్గాతరఙ్గహిమశీకరశీతలాని
విద్యాధరాధ్యుషితచారుశిలాతలాని।

స్థానాని కిం హిమవతః ప్రళయం గతాని
యత్సావమానపరపిణ్డరతా మనుష్యాః। 24

టీ. గఙ్గా...శీతలాని-గఙ్గాతరఙ్గ = గంగానదియలలయొక్క, హిమ = చల్లని, శీకర = తుంపురులచేత, శీతలాని = చల్లనైనవియు. విద్యా ..తలాని - విద్యాధర = విద్యాధరులనెడి దేవయోని విశేషులచేత, అధ్యుషితాని = అధిష్ఠింపఁబడిన, చారు = రమ్యములైన, శిలాతలాని = రాతిప్రదేశములు గలదియు - ఈరెండువిశేషణముల చేతనే పరమపవిత్రమైనదని సూచితము, అగు, హిమవతః = మంచుకొండయొక్క, స్థానాని=ప్రాంతప్రదేశములు, ప్రళయం=నాశమును, గతాని కిం = పొందినవా యేమి? కింశబ్దమిట వితర్కమును దెలుపును. హిమాలయస్థానములు నశింపకుండఁగా నవి నశించెనా యని యేల వితర్కింపవలసె ననఁగా జెప్పుచున్నాఁడు. యత్ =ఎందుచేత, మనుష్యాః=మనుజులు, సావ...రతాః-సావమాన = అవమానముతో గూడిన-తిరస్కారపూర్వకముగా పెట్టంబడు, పరపిండ=ఇతరుల కూళ్ళయందు, రతాః=ఆసక్తులో, అందుచేత నని నశించినవా యని వితర్కమనుట. హిమగిరిస్థానములు నశింపకుండు నేని జనులిట్లు కష్టపడి యాచించి బ్రతుకువారుగా నేరరు. అవి నశించుటంబట్టి యిట్టికష్టదశపాలైరని తలఁచి యీవితర్కము కలిగెనని వాక్యార్థము. యాచ్నయనెడి పాడుపిశాచము నెత్తిని పిడుగువైచి పర్వత పరిసరంబున సుఖముగా వసింపఁ దగునని సూచితము.

తే. పూతగంగోర్మిశీకర శీతలములు
లలితవిద్యాధరాధ్య శిలాతలములు
హిమగిరిస్థానములు నశియించె నొకో
నరులు నిందితపరపిండనిరతు లగుట.

తా. పరు లవమానపూర్వకముగాఁ బెట్టు పిండమును దినుటకంటె, గంగయలలవలని చల్లనితుంపురులచేఁ జల్లనై విద్యాధరులు విహరించు మనోజ్ఞ శిలాప్రదేశములు గలిగి వెలయు హిమాలయమునందలి ప్రదేశములందు సుఖముగా వసించి కాలము పుచ్చుట మనుష్యులకు మిక్కిలి శ్రేయము.

అవ. ఇప్పు డింతకంటె వేఱొకజీవనోపాయము లేదా యని వితర్కించుచు నట్లుండఁగా నిదియేల యని దీనిని దూషించుచున్నాఁడు.

శ్లో॥ కిం కన్దాః కన్దరేభ్యః ప్రళయ ముపగతా నిర్ఝరా వా గిరిభ్యః
ప్రధ్వస్తా వా తరుభ్యః సరసఫలభృతో వల్కలిన్య శ్చ శాఖాః
వీక్ష్యన్తే యన్ముఖాని ప్రసభ మపగతప్రశ్రయాణాం ఖలానాం
దుఃఖోపాత్తాల్పవిత్తస్మయపవనవశానర్తితభ్రూలతాని॥

టీ. కన్దరేభ్యః=గుహాంతరములనుండి, కన్దాః=గడ్డలు - కందమూలఫలాదులనుట- ఆఁకలిని బోఁగొట్టజాలినపదార్థములని భావము, ప్రళయం=నాశమును - మొలవకయుం డుగుటను, ఉపగతాః కిం=పొందినవారేమి? ఇచట కింశబ్దము వితర్కసూచకము గిరిభ్యః=కొండలనుండి, నిర్ఝరాః=సెలయేళ్ళు-దప్పినిబోఁగొట్టఁజాలునవియనుటకింవా ప్రళయముపగతాః=నశించినవారేమి-దీనిని పైమీఁద నెల్ల గ్రహించుకొనునది. తరుభ్యః= చెట్లనుండి, సరసఫలభృతః = మాధుర్యరసముతోఁగూడిన పండ్లను తాల్చునవియు వల్కలిన్యః=నారచీరలుగలవియు, అగు, శాఖాః=కొమ్మలు, ప్రధ్వస్తా వా=నశించిన వారేమి? 'సరసఫలభృతః' 'వల్కలిన్యః' అను రెండువిశేషములచేత మంచిభోజ్య వస్తువులతో నిండియుండుటయు కట్టుపుట్టములు గలిగియుండుటయు సూచితములు. ఇందు కందమూలాదులెల్ల నుండఁగా అవి లేవా యని వితర్కింపనేల యనఁగాఁ జెప్పు చున్నాఁడు. యత్=దేనివలన, ప్రసభం యథాతథా=మిక్కిలియు, అపగతప్రశ్రయాణాం=పోయినవినయముగలవారగు-వినయశూన్యులనుట, ఖలానాం=దుర్జనులయొక్క- దుష్టప్రభువులయొక్కయనుట, దుఃఖ...లతాని-దుఃఖ=కష్టముచే, ఉపాత్త=పొందఁ బడిన, అల్ప=కొంచెమైన, విత్త=ధనమువలనఁగలిగిన, స్మయ=గర్వమనెడి, పవన= గాలియొక్క, వశ=అధీనతచేత, ఆనర్తిత=ఆడింపఁబడిన, భ్రూలతానాం = తీఁగల వంటికనుబొమలుగల-భ్రూవికారములు గలిగినట్టి యనుట, ముఖాని = మొగములు, వీక్ష్యన్తే=చూడఁబడుచున్నవో-యాచకజనులచేత నని శేషము, అందుచేత నే కందమూ లాదులు కందరాదులందు లేవా యని వితర్కింపఁబడెనని భావము. ఆఁకలిదప్పులకు గట్టుకొనుటకు కందమూలఫలనిర్ఝరవల్కలాదులు కందరాదులందు వలయునంత యుండఁగా నొకరిని యాచింపక యావస్తువులతో గౌరవముగాను సుఖముగాను కడు పుఁబోచుకొనక దుష్టప్రభువులఁగొలిచి జనులు గష్టపడుచున్నారు. వారుకష్టపడుటం జూచి కందమూలాదులుగల గిరికందరాదులు లేవా యని యిట్లు వితర్కింపవలసి వచ్చినదికాని మఱేమికాదని భావము. వినయశూన్యులగు దుష్టప్రభువులఁ గొలుచుట మిక్కిలి నీచమును శాస్త్రనిషిద్ధము నగునుగాన యట్టికొలువుచే బ్రదుకుట దగదని యభి సంధి. 'స్మయపవన' 'భ్రూలతా' అనుచోట్ల ఉపమారూపకములు రెండును గూడును గాన సందేహసంకరము.

మ. ఇలఁ గందంబులు మూలముల్ మడిసెనో యేళ్లింకెనో కొండలన్
ఫలముల్ నారలు వృక్షశాఖలయెడం బాడయ్యెనో చూడఁ గే
వలదుఃఖాప్తమితార్థగర్వపవన వ్యానర్తిత భ్రూలస
త్ఖలభూపాస్యము లర్థిఁజూచెదరు భ్రాంతస్వాంతులై యాచకుల్.

తా. ఆఁకలిదీర్చుటకు గుహలందుఁ గందమూలములును, దప్పిపోఁగొట్టుటకు, గొండలందు సెలయేళ్ళును, వపులుగా మెసవుటకుఁ జెట్లయందుఁ దియ్యనిపండ్లును,

పయింగప్పుకొనుటకు, వారియందే నారలును, వలయునంతయుండఁగా వానితో సుఖముగాఁ గడుపుఁ బోఁచుకొనవచ్చునుగాని, కష్టపడి యొక్కింత ధనమార్జించినంతనే మరియాద తప్పి గర్వ మెచ్చి బొమ లెగాదిగఁ ద్రిప్పు దుష్టుల వెంగముల మాచుచు వారిని గొలుచుట మిక్కిలి తగదు.

అవ. యాచకులు ఖలుల ముఖములు చూచుచుఁ గొలుచుచున్నారని మున్ను వారియెడఁ దాను సూచించిన నింద నిపుడు ప్రకటముగాఁ దెలుపుటకై, దుష్టప్రభువును జిరకాలము గొలిచి వేసరిన యొకానొకఁడు చెప్పుమాటలను నిరూపించుచున్నాఁడు.

శ్లో॥ పుణ్యై ర్మూలఫలైః ప్రియే ప్రణయినీ వృత్తిం కురు ష్వాధునా
భూశయ్యా నవపల్లవై రకరుణై రుత్తిష్ఠ యావో వనమ్।
క్షుద్రాణా మవివేకమూఢమనసాం యత్రేశ్వరాణాం సదా
విత్తవ్యాధివికారవిహ్వలగిరాం నామాపి న శ్రూయతే॥ 26

టీ. ప్రియే=ప్రియవస్తువునందు, ప్రణయినీ = ఆశగలిగియున్న - కోరినదానినొడఁగూర్చుకొనఁజాలినదానవైన, (త్వం = నీవు), పుణ్యైః=పవిత్రము లైన, మూలఫలైః=వేళ్ళచేతను పండ్లచేతను, అకరుణైః=దయలేని-కఠినమైన యనుట, భూశయ్యా నవవల్కలైః=భూశయ్యచేతను క్రొత్తనారచీరలచేతను-భూమియే శయ్యగాఁ బరుండియు క్రొత్తనారలనే వలువలుగాఁ గట్టికొనియు ననుట, వృత్తిం = బ్రతుకును అధునా=ఇప్పుడు, కురుష్వ=చేసికొనుము. ఇఁక వేళ్ళు పండ్లు దినిపుడమి నేపండుకొని నారలే కట్టుకొని బ్రతుకునట్లు పూనుమనుట, (భూశయ్యాం నవపల్లవై రకృపణైః' అనుచో, అకృపణైః=వాడనట్టి, నవపల్లవైః=క్రొత్తచిగుళ్ళచేత, భూశయ్యాం = భూమియందలిపడుకను, కురుష్వ=కావించుకొనుము. అని యర్థము), ఇట్లు బ్రతుకుటకై ఉత్తిష్ఠ=లెమ్ము, వనం=అడవికి, యావః=ఇరువురము బోవుదము. ఇచటనుండి నీచులను గొలిచి కుచ్ఛితపుబ్రదుకు బ్రదుకక యడవికిఁ బోవుదము రమ్మనుట. అట్లచటికిఁ బోవుటవలనిఫలమును జెప్పుచున్నాఁడు. యత్ర=ఏయడవియందు-ఆయడవియందనుట, క్షుద్రాణాం=నీచులైనవారును, అవివేకమూఢమనసాం = వివేకములేమిచే తెలివిమాలినమనస్సు గలవారును, సదా = ఎప్పుడును, విత్త...గిరాం-విత్తవ్యాధి=ధనమనెడిరోగముచేత, కలిగిన, వికార=విపరీతభావముచేత విహ్వల= వికలమైన, స్పష్టముకాని. గిరాం=పలుకులు గలవారును, అగు, ఈశ్వరాణాం = ఏలికలయొక్క-ప్రభువులయొక్క, నామఅపి=పేరుకూడ, నశ్రూయతే=వినఁబడదో-వారిపేరే వినఁబడదేని వారిదర్శనాదు లెక్కడివని భావము. ధనమదాంధులైన వారివలన మర్మములు దూఱ నాడుమాటలు వినుటకంటె కాఱడవియందు నాకులలములు తిని

బ్రదుకుట యుత్తమమని భావము. ఐహికాముష్మికఫలలేశమును గలిగింపని నీచులఁ గొలుచుటమాని సకలశ్రేయంబుల నొడఁగూర్చువనంబునకుఁ బొమ్ము; వనవాసము కర్తవ్యమని యాశయము.

చ. ప్రవిమలకందమూలఫలసత్పంక్తుల జీవికఁ జేయు మూర్విపై
నవనవపల్లవంబుల నొనర్పుము పానుపు లెమ్ము పావనా
టవికిని బోవు మయ్యెడ దృశద్రవిణామయదుర్వికార గా
రవవికలోక్తులై మెలఁగుక్ష్మారాజుల పేరును జెప్పఁ డెవ్వఁడున్. 26

తా. ఓసీ! నీచులఁ గొలిచి బ్రతుకరాదనుకోరిక నెఱవేర్పఁగోనఁదలఁచితివేని, యిది మెండలుగా కందమూలాదులు దిని పుడమియె పడుకగాఁ బరుండి నారలు వలువలుగాఁ గట్టుకొని బ్రతుకు జరుపఁ జూడుము, లెమ్ము. అందులకై మనయిరువుర మడవికే పోవలయు. ఏలన, నడవియందు, మతితెలివిమాలి ధనమదముచే తాఱుమాఱుగ నోరికొలఁదు లాడు నీచప్రభువుల పేరైనను వినరాదు గాన నీకోరినట్లు వారితోడి కూడికయే మనకుఁ గలుగదు.

అవ. బ్రతుకుటకు వలయుసాధనములెల్ల మితిగాని యడ్డుగాని లేక సమృద్ధముగా నుండఁగా కృపణుఁడు తన కార్పణ్యమును విడువక యొరుల యాచించుదైన్యముచేఁ గుందుచున్నాఁడే, ఏమి చేయువచ్చు ననుచున్నాఁడు.

శ్లో॥ ఫలం స్వేచ్ఛాలభ్యం ప్రతివన మఖేదం క్షితిరుహాం
పయః స్థానే స్థానే శిశిరమధురం పుణ్యసరితామ్।
మృదుస్పర్శా శయ్యా సులలితలతాపల్లవమయీ
సహన్తే సన్తాపం తదపి ధనినాం ద్వారి కృపణాః। 27

టీ. ప్రతివనం=ఒక్కొకయడవియందును-ఒక్కొకచోటనేకాదనుట, అఖేదం యథాకథా=అనాయాసముగా, స్వేచ్ఛాలభ్యం=తనయిచ్ఛచే దొరకఁదగినవి. తానే స్వంతముగాఁ బడయవచ్చును; ఒకరినిగొని పడయనక్కఱలేదనుట, క్షితిరుహాం = చెట్లయొక్క-అరఁటి మామిడిపనస మొదలైన ఫలవృక్షములయొక్క, ఫలం=పండు, ఉన్నదని శేషము-కడుపునిండించుటకుఁ జాలినన్ని యున్నవని భావము. స్థానేస్థానే= ఒక్కొక్కచోటను; శిశిరమధురం=చల్లనై తాపమునుఁ బోఁగొట్టునట్టి దగు, పుణ్యసరితాం = గంగ గోదావరి మొదలైన పవిత్రనదులయొక్క, పయః=తీర్థము, అస్తి= ఉన్నదని శేషము-సరిత్తులకు 'పుణ్య' అను విశేషణముచే స్నానపానములవలన బాహ్యాభ్యంతరకాలుష్యములను దొలఁగించి తృష్ణనుపశమింపఁ జేయునవై యున్నవని భావము. శాస్త్రములు 'పరోపకారాయ ఫలన్తి వృక్షాః పరోపకారాయ వహన్తి నద్యః' అని వృక్షములకును నదులకుఁ జెప్పుపరోపకారవృత్తి యిట సూచితము. సులలితలతా

పల్లవమయీ - సులలిత = మిక్కిలికోమలములైన, లతాపల్లవ = తీఁగలయాకులచేత మయీ=ప్రచురమైనదియు, కావుననే, మృదుస్పర్శా = మెత్తనితాఁకుడు గలదియు-అంటుటకు మృదువైనదియు, అగు, శయ్యా=పడుక, ఉన్నదని శేషము-సుఖముగా నిదురించుటకుఁ దగినదైయున్నదని భావము, తదపి = అయినను, ధనినాం=ధనవంతుల యొక్క, ద్వారి=మోసలయందు, కృపణాః=ధనపరాయణులైనవారు, సన్తాపం=వారలను గొలుచుట యనువర్తించుట మొదలైనవారికలని గొందలపాటును, సహన్తే=ఓర్చుకొనియెదరు. వారిట్టినీచులై యుండఁగా ఇఁక వారిమేలుం గోరి మే మేమిచేయ వచ్చునని యర్థము. ఏఫలమును గలిగింపనిదై, బలవదవిష్టపరంపరలఁ గూర్చుచు, దురంత సంతాపముం జేయుచు, నతికార్పణ్యము పుట్టించుచు, కీర్తిప్రతిష్ఠాభంజకమైన యీ దుష్టప్రభుసేవను మాని సకల శ్రేయస్సంపాదనమైన వనవాసజీవనమే చేయందగునని *తాత్పర్యము.

చ. కలవు పచేళిమంబు లయి ; కానలలోపలఁ బండ్లు ప్రమాఁకులం
గలవు పవిత్రవాహినులఁ ; గమ్మని శీతలవారిపూరముల్
గలవు చివుళ్లపాన్పు లవి ; గైకొననేరక దీను లై ధనా
ఢ్యులగవనిన్ వసించి నరు ; లోలి సహింతురు తీవ్రతాపమున్. 27

తా. ఒక్కొక్కయెడవియందును జెట్లలోనిపండ్లు కడుపునకుఁ జాలినన్ని సుఖముగా దొరకుచున్నవి. ఎడనెడ నొక్కొకచోటఁ బుణ్యనదులందు చల్లనితియ్యనినీరు దాపముఁ బోఁగొట్టుట కున్నది. తీఁగెలలేఁజిగుళ్ళచేనైన మెత్తని సెజ్జయు సుఖముగా నిదురించుటకుఁ గలిగియున్నది. ఇట్లన్నియుండియు ద్రవ్యాశాపరు లగునీచులు ధనవంతులయిండ్ల వెంగసాలలకడఁ గొలువుగొలిచి కష్టపడియెదరు, ఏ మాశ్చర్యము!

అవ. విరక్తుఁడై సమాధి నధిగమించినయొకఁడు మున్ను ధనాఢ్యులఁ గొలుచుచు విషయలంపటుఁడై యున్నకాలమందు దినములు పుచ్చినరీతిని జెప్పుచున్నాఁడు.

శ్లో॥ యే వర్ధన్తే ధనపతిపురః ప్రార్థనాదుఃఖభాజో
యే చాల్పత్వం దధతి విషయాక్షేపపర్యస్తబుద్ధేః।

---

* ఇదియే 'చీరాణి కిం పథి న సన్తి దిశన్తి భిక్షాం, నైవాఙ్ఘ్రిపాః ఫలభృతః సరితోఽప్యశుష్యన్, శుద్ధాగృహాః కిము న సన్తి మహానుభావా, యస్మాద్భజన్తి యతయో ధనదుర్మదాన్ధాన్-దారియందువలువలులేవా? బిచ్చములు పెట్టరా? పండ్లుగల చెట్లులేవా? నదులుకూడ యెండిపోయినవా? నిర్మలములైన యిండ్లు లేవా? మహాత్ములు లేరా? యతులు, ద్రవ్యముచే మత్తిలి కన్నుగానని వారిని గొలువనేల' అని భాగవతమునను జెప్పఁబడినది.

తేషా మన్తః స్ఫురితహసితం వాసరాణాం స్మరేయం
ధ్యానచ్ఛేదే శిఖరికుహరగ్రావశయ్యానిషణ్ణః॥ 28

టీ. ధనపతిపురః - ధనపతి = ధనాఢ్యుఁడైనవానియొక్క, పురః = ప్రోల, ప్రార్థనాదుఃఖభాజః=యాచ్ఞాదైన్యమును బొందినవానికి, యే=ఎవ్వి-ఏదినము లనుట, వర్ధన్తే=పెరుఁగుచున్నవో-దీర్ఘములుగానుండునో - ధనవంతులఁ గొలుచుకష్టమునంబట్టి దినములు గడపరాక దీర్ఘములుగాఁ దోఁచునోయనుట, విషయా...బుద్ధేః-విషయ = విషయభోగములయొక్క, ఆక్షేప=ఆకర్షణమువలన, పర్యస్త=వ్యాకులమైన, బుద్ధేః= బుద్ధిగలవానికిని - విషయసుఖానుభవములందు మగ్నుఁడై చొక్కి బుద్ధి తడఁబడి యున్నవాని కనుట, యేచ = ఏదినములు, అల్పత్వం=కుఱుచఁదనమును-కుఱుచగాఁ దోఁచుటను, దధతి=తాల్చుచున్నవో, తేషాం వాసరాణాం=ఆదినములను, శిఖరి... నిషణ్ణః-శిఖరి=కొండయొక్క, కుహర=గుహయందలి, గ్రావ=ఱాయియనెడి, శయ్యా= పడుకయందు, నిషణ్ణస్సన్ = కూర్చున్నవాఁడనై, ధ్యానచ్ఛేదే = ధ్యానమును వీడిన పిదప-ధ్యానమును నిలిపియున్న వ్యుత్థానములం దనుట, లేక-ధ్యానముయొక్క కడపట, అన్తఃస్ఫురితహసితం యథాతథా = లోపలనే స్ఫురించినట్టి నగవు గలుగునట్లుగా - లోపలనే నవ్వుకొనుచు ననుట, స్మరేయం=తలఁచుకొనుచున్నాను. ఇప్పుడు నేను విషయలంపటుఁడనైదినములు గడపుచున్నాను. ఇఁక నీశ్వరానుగ్రహమువలన దీనిని విడిచి యొకకొండగుహకుఁ జని యందలిఱాతిపై కూర్చుండి ధ్యానసమాధి నొందువాఁడ నగుదు నేని యపుడు ధ్యానముచేసి తీఱుపాటు గలిగినకాలమందుఁ గాని ధ్యానము చేయుచు నడుమనడుమ తెఱపిగా నుండుకాలమందుఁగాని యిప్పుడు నేను జరుపుచున్న యీవిషయానుభవవృత్తిని మనస్సులోనే నవ్వుకొనుచుఁ దలఁచుకొందును. ఇట్టివిషయసుఖమును దలఁపునకు తెచ్చునట్టి దేదైన 'సదృశాః దృష్టిచిన్తాద్యాః స్మృతిబీజస్యబోధకాః' అన్నట్లు కంటికిఁ గాని మనస్సునకు గాని తగిలినట్లయిన నప్పుడీయనుభవించుచున్నవి నాతలఁపునకు వచ్చును. నేను వీనిని దలఁచి లోపలనే నవ్వుకొందు నని భావము.

చ. ధనపతిప్రోల నిల్చి కడుదైన్యముఁ జూపెడువార లెవ్వఁగో
ఘనవిషయాభిలాష మతిఁకల్పన మీఱిననేచు లెవ్వరో
మొనయుచు వారిదుష్టదినకృత్యముల్ మది నవ్వి తలంతు నాత్మదిం
తనమున్ దొకిన్ గుహాంతరమునన్ రుచిరోపలతల్పశాయినై. 28

తా. నేను, దైవానుగ్రహంబున విరక్తి గుదిరి యొక కొండకేఁగి యందలిగుహ యందలిఱాతిసెజ్జపైఁగూర్చుండి, ధ్యానసమాధినొందువాఁడనగుదు నేని యిపుడు ధనవంతులప్రోల యాచించి కష్టముగా బ్రతుకుచో గడుపై దీర్ఘములుగాఁ దోఁచుదినములును, విషయానుభవములం దగిలి మతి తడఁబడ చొక్కియున్నప్పుడు కడుఁ

గులుచగా సాఁగుదినములును నప్పుడు సమాధి తీఱిపోవున్నకాలమునందు తలఁపునకు వచ్చెనేని 'ఇన్ని ఎన్నాళ్ళదినములుగడపితిమి!' అని వింతయును వెగటును బిరికొన లోలోన నవ్వుకొందును.

అవ. తృష్ణ యెంతకును నుడుగదు గాన దానికొఱకై యాచించి దీనతను బొందనేల ననుచున్నాఁడు.

శ్లో॥ యే సన్తోషనిరన్తరప్రముదితా స్తేషాం నభిన్నాముదో
యే త్వన్యే ధనలుబ్ధసఙ్కులధియ స్తేషాం న తృష్ణా హతా।
ఇత్థం కస్య కృతే కృతః సవిధినా తాదృక్పదం సమ్పదాం
స్వాత్మన్యేవ సమాప్తహేమమహిమా మేరు ర్న మే రోచతే॥ 29

టీ. యే = ఎవరు, సన్తోష...ముదితాః-సన్తోష = (దైవికముగా లభించినవస్తువుచేఁ గలుగుమనోవిలాసమైన) సంతోషముచేత, నిరన్తర = ఎడతెగకుండునట్లు, ప్రముదితాః = మిక్కిలి తుష్టులగుదురో - తృప్తులైయుందురో యనుట, తేషాం = వారికి, ముదః=ఆనందములు, న భిన్నాః = వేర్వేఱై చెడినవికావు-అయితే పయింబయి వర్ధిల్లునవే యగుననుట, అన్యే = ఇతరులైన, యే=ఎవరు, ధన...ధియః-ధన = ద్రవ్యమునందు, లుబ్ధ=లోభము కలదియు-పేరాసగలది యనుట, కావుననే, సఙ్కుల=వ్యాకులమైనదియు, నగు, ధియః=బుద్ధిగలవారో, తేషాం = వారికి, తృష్ణా = విషయస్పృహ, న హతా = నశించిదికాదు-ఉడిగినది కాదనుట, ధనలోభమునకు కొలఁది లేదుగాన యెంతకు నుడుగదనిభావము, ఇత్థం=ఇట్లు విషయము లిట్లుండఁగా ననుట, సంపదాం= రత్నాదిసమృద్ధులకుఁ తాదృక్ = అటువంటి - వర్ణింప నలవికాని యనుట, పదం = స్థానమైనదియు, స్వాత్మని ఏవ=తనయందే, సమాప్తహేమమహిమా - సమాప్త = పర్యవసించిన-తనకొఱకే యుపయోగించునదై పరోపకారముకొఱకుఁ గానట్టి యనుట, హేమ=బంగారముయొక్క, మహిమా=సంపత్తిగలదియు - తనబంగారపుపెంపు తనకేకాని యితరుల కుపయోగింపనిదిగాఁ గలయట్టియనుట, సః మేరుః = అప్రసిద్ధమైన బంగారుకొండ, బ్రహ్మణా=బ్రహ్మచేత, కస్యకృతే=ఎవనికొఱకు, కృతః = నిర్మింపఁబడినది - నిత్యసంతోషతృప్తులు, ధనలోభదుఃఖితులు అని యిరుతెగలపురుషులు గలరు. అందు నిత్యసంతోషుల కపేక్షయుండదుగాన వారికి మేరు వక్కఱలేదు. ధనలుబ్ధులకు అనేకమేరువులైనను జాలవుగాన వారికి నొక మేరువు ఉపయుక్తమును కాదు. ఇట్లు ఇరుతెగలవారికి నుపయుక్తము గానిదై యున్నమేరువును అట్టివర్ణనాతీతరత్నాదిసమృద్ధులతో స్వర్ణమయిగా బ్రహ్మ మఱియెవ్వరికొఱకు సృజించెనో యనియర్థము. అది యెవ్వరికి నుపయోగింపమిచే దానిని బ్రహ్మ నిర్మించుట వ్యర్థమే యని భావము. కాఁబట్టి, మే=నాకు, నరోచతే=రుచింపదు-మేరువును నిర్మించుట నాకు సమ్మతము గాదనుట. మేరువునంతధనరాసులు దొరికినను తృష్ణాధనపిశాచికి సంతోషము కలు

గదా గావున నది కలిగించు యాచ్ఞాదైన్య విభ్రమమును దత్త్వవిచారముచే నిరసించి సంతుష్టాంతరంగులై యాయుష్కాంతము లుండవలయునని యాశయము.

మ. వరసంతోషనిరంతరప్రముదితుల్ వర్ణింప నెవ్వారు ని
ర్భరముల్ వారికి మోదముల్ కనకలుబ్ధస్వాంతులౌ వారికిన్
విరతిం బొందదు తృష్ణ యెవ్వనికిఁ గావింపంబడెన్ బ్రహ్మచే
స్థిరసంపన్నిధి మేరు వాత్మధృతలక్ష్మీకంబు నాకిష్టమే. 29

తా. దైవికముగా నేది దొరికిన నంతటితో సంతుష్టులై తృప్తినొందియుండు పురుషులకు నానందమెట్లను జెడక పెరుగుచునేయుండును, ద్రవ్యమునందుఁ బేరాస నొంది యుండుచున్న వారికి తృష్ణయెట్లు నుడుగకయే యుండును. నిత్యసంతుష్టులకు మేరువునందు నపేక్షకలుగదు. ధనలుబ్ధులకు మేరువును జాలదు. ఇట్లగుటంజేసి మేరువునందలి బంగరురాసులు దానికొఱక్క కాని మఱెవ్వరికి నుపకరింపనివయ్యె. ఇట్టి మేరువును గొలఁదియిడరానట్టి రత్నాదిసంపదలతో బ్రహ్మ నిర్మించుట యెవ్వనికి నుపకరింపమిచే వ్యర్థమే యగునుగాక నాకును సమ్మతము కాదయ్యె.

అవ. యాచింపరాదన్నచో నిఁక జీవించుట యెట్లు? అని యాశంకించినవాఁడై జీవించునుపాయమును దానిపరికరములతోఁ, దెలుపుచు నిగమించుచున్నాఁడు.

శ్లో॥ భిక్షాహార మదైన్య మప్రతిముఖం భీతిచ్ఛిదం సర్వదా
దుర్మాత్సర్యమదాభిమానమథనం దుఃఖౌఘవిధ్వంసనమ్ ।
సర్వత్రాన్వహ మప్రయత్నసులభం సాధుప్రియం పావనం
శమ్భోః సత్ర మవార్య మక్షయనిధిం శంసన్తి యోగీశ్వరాః॥ 30

టీ. యోగీశ్వరాః=పరమార్థతత్త్వజ్ఞులైనమహాయోగులు, భిక్షాహారం = బిచ్చమే యాహారముగాఁగలదియు-యాచింపవలయు, దైన్యములేక 'దేహి' యన్నప్పుడే మంచి గృహస్థులు బహుమానపూర్వకముగాఁ బెట్టునట్టి బిచ్చమును భుజించుట గలది యనుట, కాఁబట్టియె, అదైన్యం=దీనత్వములేనిదియు. అప్రతిముఖం=ఎదురులేనిదియు-తన కెదురైన సుఖము మఱొకటి లేక తానే నిరతిశయసుఖమైనదనుట, సర్వదా=ఎప్పుడును, ('సర్వతః' అనుచో అన్నియెడల ననుట), భీతిచ్ఛిదం=భయమును బోఁగొట్టునదియు-భిక్షాశనము సేయువాని కెందును భయములేదనుట, దుర్మా..మథనం-దుష్ట=దుష్టస్వభావములయిన, మాత్సర్య=అసూయ, మద=దర్పము, అభిమాన=గర్వము అనెడి వీనిని, మథనం=నిరసించునదియు, దుఃఖ+ఓఘ విధ్వంసనం=(సాంసారికములైన) బాధల సమూహములను నాశము సేయునదియు, సర్వత్ర=అన్నియెడల-అన్ని దేశములందు ననుట, అన్వహం=ప్రతిదినమును, అప్రయత్నసులభం=ప్రయత్నములేకయే సుఖముగా

లభించునదియు, సాధుప్రియం=అహంకారరహితులగు సజ్జనులకు నిష్టమైనదియు, పావనం=పవిత్రమైనదియు, అగు, శమ్భోః=శివునియొక్క, సత్రం=పూజనమును లేక 'రుద్రోఽయేనకపాలపాణిపుటకే భిక్షాటనం సేవతే' అనునట్లు శివునికి తృప్తిసాధన మైన దనియు, నర్థాంతరము, అవార్యం=అడ్డగింపఁ బడని ఎవ్వరికిని దొరకుటకు నభ్యంతరము లేని, యక్షయనిధిం=తఱుఁగని పాత్రలగా, శంసన్తి=చెప్పుచున్నారు.

మ॥ అభివర్ణింతురు యోగిపుంగవులు భిక్షాహారమున్ భూతదై
న్యభయక్రోధమదాభిమానజడిమా౽హంకారమున్ సత్సుఖ
ప్రభవం బక్షమలభ్య మూర్జిత మవార్యం బక్షయం బుగ్రదుః
ఖభిదాదక్షము శంభుసత్రము మహాకైవల్యసత్పాత్రమున్. 39

తా. 'శివునిపూజనము అక్షయనిధివంటిదై యెవ్వారికిని అడ్డులేక దొరకునది. అందు గృహస్థులు గౌరవముతోఁ బెట్టుబిచ్చమే యాహారము గావున దీనత్వముకలుగదు. అది మఱియు నిరతిశయసుఖమై యెయ్యెడను వెలపును బోఁగొట్టును. మాత్సర్యగర్వాహంకారములఁ దూలించుచు, దుఃఖసమూహంబుల నిర్మూలించుచు నన్నియెడలఁ బ్రబలిదినమును సులభముగా లభించునదై సజ్జనులకుఁ బ్రియమై పవిత్రమై యొప్పునది' అని మహాయోగులు చెప్పెదరు.

ఇది యాచ్ఞాదైన్యదూషణ మన్నది తృతీయదశకము.

భర్తృహరిసుభాషితము-భోగాస్థైర్యవర్ణనము.

అవ. భోగము లస్థిరములుగా వర్ణించుట యాచ్ఞాదైన్యమును దూషించుటతో నించుమించుగా సాటియగునని మనసున నుంచుకొని యాచ్ఞాదైన్యమును దూషించినపిదప భోగములయస్థైర్యమును జెప్పు చున్నాఁడు.

శ్లో॥ భోగే రోగభయం కులే చ్యుతిభయం విత్తే నృపాలాద్భయం
మానే దైన్యభయం బలే రిపుభయం రూపే జరాయా భయమ్
శాస్త్రే వాదభయం గుణే ఖలభయం కాయే కృతాన్తాద్భయం
సర్వం వస్తు భయాన్వితం భువి నృణాం వైరాగ్యమే వాభయమ్॥

టీ. భోగే=విషయముల భోగించుటయందు, రోగభయం=వాతపిత్తాదిరోగము వలనిభయము, ఉన్నది అనిశేషము-రోగములు భోగమును అడ్డుపఱుచునని భావము, కులే=మంచివంశమునందు, చ్యుతిభయం = ఆచారభ్రంశమువలనభీతి-ఆచారభ్రంశమ

కులమునకు అప్రతిష్ఠావహ మైనదిగాన నని భావము, విత్తే = ధనమునందు. నృపాలాత్ = రాజువలన, భయం = భయము-రాజు అపహరించునని భయమనుట, మానే = అభిమానమందు, దైన్యభయం = దీనత్వమువలనిభయము-దీనత్వము చూపుటవలన మానము చెడునని భయ మనుట, బలే = బలిమియందు-లేక, సామర్థ్యమునందు, రిపుభయం = పగతునివలన భయమును-శత్రువు తనబలంబు నడంచునని భయమనుట, రూపే = సౌందర్యమందు, జరాయాః = ముదిమివలన, భయం = భయము-ముదిమివలన సౌందర్యము మాయునని భయ మనుట, శాస్త్రే = వేదాంతాదిశాస్త్రములందు, వాదభయం = వాదమువలన భయము-కుతర్కములు సేసి రిత్త కలహించు కంటకులవలన భయము, గుణే = గుణములందు-విద్యావినయాదిగుణములం దనుట, ఖలభయం = దుర్జనునివలనభయమనుట-ఖలుఁడు గుణములను దూషించుటచే భయమనుట, కాయే = దేహమునందు, కృతాన్తాత్ = యమునివలన, భయం = భయము-యముఁడు దేహమునంతము నొందించుటచే ననుట, కాఁబట్టి, భువి = భూమియందు, నృణాం = మనుష్యులయొక్క-మనుష్యులను సంబంధించినట్టి, సర్వం = సమస్తమైన, వస్తు = వస్తువును-సకలభోగాద్యర్థములని యనుట, భయాన్వితం = (ముందు చెప్పఁబడినరీతిని) భయముతోఁగూడినవి-అంతము గలవిగాన అపాయమును గలవి యనుట, అయితే, వైరాగ్యం ఏవ = విరక్తియే, అభయం = భయములేనిది-నిరాతంకమైనది గాన నిరపాయ మైన దనుట.

చ. బలగుణభోగరూపకులశర్మకళేబరశాస్త్ర మానముల్
బలిఖలరుగ్జరాచ్యుతి నృపాలయము ప్రతివాది దైన్య సం
కులభయయుక్తముల్ నరులకున్ భువి నెవ్వియు నిర్భయంబు లే
నెలకొని యెన్నిభంగులను నిర్భయ మొక్కవిరాగమే సుమీ. 31

తా. భోగము అనుభవించునపుడు రోగ మెక్కడవచ్చి చెఱుపునో యని భయము. మంచికులంబునఁ బుట్టినయెడల నాచారము భ్రంశమునొందిన కులప్రతిష్ఠ చెడుననిభయము. ద్రవ్యమున్నయెడ రాజపహరించుకొనునో యనిభయము. మానము కలిగినయెడ నేదైనదీనత్వము చూపఁగలిగినయెడ నది చెడునో యనిభయము. బలముండినచో నెవఁడేని పగతుఁడు వచ్చిగెలుచునో యని భయము. రూపముగలయెడ ముదిమిచే నది తీసిపోవునోయనిభయము, శాస్త్రములు తెలిసినయెడ వితండాదివాదము లేమిప్రసక్తించునో యనిభయము. మంచిగుణము లుండిన దుర్జనుఁడు చూపోపక వానినేమినిందించునో యని భయము. దేహమును జూచినపుడు యముఁ డెపుడు దానిం దుదముట్టించునో యని భయము. ఇట్లు భూమియందుఁ గలయొక్కొక్కవస్తువును భయముతోఁ గూడినదిగా నున్నది. వైరాగ్య మొక్కటియే భయము కలిగించనిది.

అవ. భోగము లస్థిరము లని చెప్పఁదొడఁగి దానినే వేర్వేఱు రీతులఁ దొమ్మిదిశ్లోకములచే వర్ణించుచున్నాఁడు.

శ్లో॥ ఆక్రాన్తం మరణేన జన్మ జరయా విద్యుచ్చలం యౌవనం
సన్తోషో ధనలిప్సయా శమసుఖం ప్రౌఢాఙ్గనావిభ్రమైః।
లోకై ర్మత్సరిభి ర్గుణా వనభువో వ్యాళై ర్నృపా దుర్జనై
రస్థైర్యేణ విభూతయోఽప్యుపహతా గ్రస్తం న కిం కేన వా॥ 32

టీ. జన్మ=పుట్టుక, మరణేన=(స్వరూపనాశకమైన) మృత్యువుచేత, ఆక్రాన్తం=ఆక్రమింపఁబడినది - గ్రసింపఁబడినదనుట - దీని నిట్లె మీఁద నధ్యాహరించుకొనునది. విద్యుత్ చలం=మెఱుపుఁదీగవలె చంచలమైన, యౌవనం=ప్రాయము, జరయా=ముదిమిచేత, గ్రసింపఁబడినది ('జరసా చాత్యుజ్జ్వలం యౌవనం' అనుచో-అత్యుజ్జ్వలం=మిక్కిలి ప్రకాశించుచున్న, యౌవనము, జరసా = ముదిమిచేత, గ్రసింపఁబడినదని యర్థము), సన్తోషః = (దైవికముగా లభించిన వస్తువులచేఁగలుగు) సంతోషము, ధనలిప్సయా=(దానికి నుపద్రవము సేయు) ద్రవ్యాశచేత, గ్రసింపఁబడినది. శమసుఖం-శమ-ఇంద్రియవ్యాపారోపరతివలనఁ బుట్టిన-లేక, అంతఃకరణ నిగ్రహమువలనఁగలిగిన సుఖఁ=ఆనందము, ప్రౌఢాఙ్గనా విభ్రమైః-ప్రౌఢాఙ్గనా=ప్రోఢలైన విలాసినులయొక్క విభ్రమైః=కత్తుమ విరుల్చుట, చెవులగీలుట. చన్నుఁగవ రాయుట మొదలైన) విలాసములచేత, ఆవరింపఁబడినది. గుణాః = (విద్యావినయాది) గుణములు, మత్సరిభిః=అసూయగల, లోకైః=జనులచేత-ఆగుణములం దపవాదము మోపు వారిచేత ననుట, ఉపహతాః-కొట్టుపడినవి. వనభువః=అరణ్యప్రదేశములు, వ్యాళైః=దుష్టగజములచేత-లేక, సర్పములచేత - అడవియందుఁ జొరనీయక దిగులుకొలుపువానిచేత ననుట, (ఉపహితాః=గ్రసింపఁబడినవి). నృపాః=రాజులు, దుర్జనైః=దుర్మంత్రము లుపదేశించి వారిబుద్ధిని తడఁబడఁజేయు దుష్టులచేత, (ఉపహతులైరి). విభూతయః=సంపదలును, అస్థైర్యేణ=నిలుకడలేమిచేత, (ఉపహతాః=కొట్టుపడినవి). కాఁబట్టి, కిం=ఏది-ఏవస్తువనుట, కేనవా=దేనిచేత-ఏయుపద్రవముచేత. నగ్రస్తం=గ్రసింపఁబడినది కాదు, ముందు చెప్పంబడినట్లు సర్వము గ్రసింపఁబడినదే యనుట. ఇట్లన్నియు నస్థిరము లగుటచే నెందును నమ్మిక యుంపక నిత్యవస్తువగు పరమేశ్వరునియందే మనసు నుంపవలయునని భావము.

చ. జననము చావుచేత శమసౌఖ్యము కాంతలీలచేత జ
వ్వనము జరార్తిచేత గుణవర్గము కూళలచేత రాజు దు
ర్జనములచే ముదంబు ధనరాగముచే సిరులెల్ల లేమిచే
ననిహతిఁ జెందె దోషవిద్ధము గాదె తలంప నెద్దియున్. 32

తా. జన్మమును మరణము స్వరూపముతో మాపుచున్నది. అతిచంచల మగు యౌవనమును ముదిమి చెఱిపివైచుచున్నది. సంతోషమును ద్రవ్యాశ పడఁగొట్టుచున్నది. శాంతిసుఖము ప్రౌఢ లగుపడఁతులకులుకుబెళుకులచేఁ గలఁత నొందుచున్నది. గుణములు మచ్చరము గల జనులచే నిందపా లగుచున్నవి. అడవిపట్టులు సర్పములచేతను దుష్టగజములచేతను జొరరాకయున్నవి. రాజులు దుర్మంత్రులు చెప్పాదుష్టులచేఁ జెడుచున్నారు. సంపదలు నిలకడలేకున్నవి. ఇట్లు సర్వమును ఉపద్రవగ్రస్తముగానే యున్నది. నిరుపద్రవమైనది యీశ్వరధ్యానమే గాన బుద్ధిమంతులు దానినే కయికొనవలయును.

అవ. మరల శ్రోతలకుఁ బూర్వము చెప్పినదాని యందు నమ్మిక దృఢముగాఁ గలుగుటకై దానినే మఱొకరీతిని జెప్పుచున్నాఁడు.

శ్లో॥ ఆధివ్యాధిశతైర్జనస్య వివిధై రారోగ్య మున్మూల్యతే
లక్ష్మీర్యత్ర పతన్తి తత్ర వివృతద్వారా ఇవ వ్యాపదః।
జాతం జాత మవశ్య మాశు వివశం మృత్యుః కరో త్యాత్మసా
త్తత్కిం నామ నిరఙ్కుశేన విధినా య న్నిర్మితం సుస్థిరమ్॥ 88

టీ. వివిధైః=నానాప్రకారములైన, ఆధివ్యాధిశతైః-ఆధి = మనోవ్యథలయొక్కయు, వ్యాధి = శరీరవ్యాధులయొక్కయు, శతైః = వందలచేత-నూఱులకొలఁది మానస శారీరవ్యథలచేత ననుట, 'పుంస్యాధి ర్మానసీ వ్యథా' అని యమరుఁడు. జనస్య=మనుజునియొక్క, ఆరోగ్యం=దేహము స్వస్థమైయుండుట, ఉన్మూల్యతే = నిర్మూలింపఁబడుచున్నది. యత్ర=ఎచట-ఎవనియందనుట, లక్ష్మీః=ఐశ్వర్యము, ఉన్నదోయని శేషము, తత్ర=అచట-ఆజనునియందు, వ్యాపదః-వి+ఆపదః=వివిధములైన సంకటములు, వివృతద్వారా ఇవ=తెఱవఁబడినద్వారములు గలవానివలె-ఏ ప్రతిబంధమును లేక యనుట, పతన్తి=పడుచున్నవి-చొచ్చుచున్నవియనుట, మృత్యుః=యముఁడు, జాతంజాతం = ప్రారబ్ధకర్మవశమున మాటిమాటికిఁ బుట్టుచున్న - లేక, పుట్టినమాత్రముగల, కావుననే, వివశం విహ్వలమైన-తనకు వశముగాక తత్తఱపడునట్టి యనుట, జంతువును అని శేషము, అవశ్యం = నియతముగా, ఆశు = శీఘ్రముగానే ఆత్మసాత్ =తనకులోనుగా; కరోతి=చేయుచున్నాఁడు-చంపుచున్నాఁడనుట, తత్ = కాఁబట్టి, నిరఙ్కుశేన = ఏయడ్డులేక విచ్చలవిడిగానున్న - అప్రతిహతవ్యాపారుఁడైన యనుట, విధినా = దైవముచేత-లేక బ్రహ్మచేత, యత్ =ఏది, సుస్థిరం = మిక్కిలిస్థిరమైనదిగా, నిర్మితం = నిర్మింపఁబడినదో, (తత్ =అది), కిం నామ = ఏదిదా-ఏదియు లేదనుట.

శా. ఆధివ్యాధిశతంబుచే జనులధైర్యం బెల్ల నిశ్శోభమై
బాధింపంబడు సంపదల్ గలుగుచోఁ బ్రత్యాపత్తులై ద్వారసం
రోధం బేమియు లేక దుర్దశలు చేకూరున్ మృత్యువున్ మర్త్యుల
న్వేధించున్ విధి యేది సుస్థిరముగా నిర్మించెఁ దర్కించినన్.

తా. నానావిధములైన మనోవ్యథలచేతను శరీరరోగములచేతను ఆరోగ్యము నిర్మూలమగుచున్నది. ఐశ్వర్యమున్నచోట నిరాతంకముగా నాపదలు పెక్కువిధములు కలుగుచున్నవి. పుట్టినప్రాణి నెల్ల మృత్యువు పట్టికొని రూపుమాపుచున్నది. విధి నిర్మించిన దేదియు సుస్థిరము కాదు. విధియో నిరంకుశమైనది. కావున దానివ్యాపారములకు నడ్డువడ నెవరితరము?

అవ. ఇట్లయినచో నిఁకఁ జేయఁదగిన దేమి యని యాశంకించి భోగములయస్థిరత్వమును జెప్పుచునే చేయఁదగినదానిని మూఁడుశ్లోకముల నుపదేశించుచున్నాఁడు.

శ్లో॥ భోగా స్తుఙ్గతరఙ్గభఙ్గతరలాః ప్రాణాః క్షణధ్వంసినః
స్తోకాన్యేవ దినాని యౌవనసుఖస్ఫూర్తిః ప్రియాసు స్థితా।
తత్సంసార మసార మేవ నిఖిలం బుద్ధ్వా బుధా బోధకా
లోకానుగ్రహపేశలేన మనసా యత్నః సమాధీయతామ్॥ 34

టీ. భోగాః=హారచందనాది విషయములు, తుఙ్గ...తరలాః-తుఙ్గ=పొడవులైన, తరఙ్గ=అలలయొక్క, భఙ్గ=చెడుటవలె, తరలాః=చపలములైనవి-అతిసూక్ష్మములేకాని కొన్నిదినములైన నవి నిలుకడగా నుండునవి కావనుట, ప్రాణాః=ప్రాణములు, క్షణధ్వంసినః=క్షణకాలములో నశించునవి-మిక్కిలి యస్థిరములనుట, యౌవనసుఖస్ఫూర్తిః=యౌవనమునందలి విషయసుఖముయొక్క తోఁపిక - ప్రాయమునందలి విషయసుఖానుభవమనుట, స్తోకాన్యేవ దినాని=స్వల్పదినములే, ప్రియాసు=ప్రియురాండ్రయందు, స్థితా = ఉండునట్టిది - ప్రియురాండ్రతో విషయభోగము అనుభవించుట యౌవనమందు కొన్నిదినములవఱకే కాని వార్ధకమునం దా వనితాసుఖము పీడుటచే నది యావజ్జీవ ముండునది కాదనుట. ('యౌవనసుఖం ప్రీతిః ప్రియే ష్వస్థిరా' అనుచో-యౌవనసుఖం=యౌవనమువలనిసుఖము, స్తోకాన్యేవ దినాని = కొన్నిదినములే' ప్రియేషు=ప్రియులైనవారియందు, ప్రీతిః=ప్రేమ, అస్థిరా=నిలుకడలేనిది, అని యర్థము). తత్=కాఁబట్టి, బోధకాః=హితోపదేశము సేయువారగు, బుధాః=విద్వాంసులారా, నిఖిలం=సమస్తమైన, సంసారం = భోగాదిరూపమైనసంసారమును, అసార మేవ=అనిత్య మనియే-అసిద్ధ మనియే యనుట, బుద్ధ్వా=తెలిసి - ఆలోచించి

యనుట, లోక అనుగ్రహ పేశలేన=లోకుల ననుగ్రహించుటయందు నేర్పుగల, మనసా=మనస్సుచేత యత్నః=ప్రయత్నము, సమాధీయతాం=చేయఁబడును గాక, పరమదయాళుత్వమువలనఁ గలిగిన యనుగ్రహముచే మీరు జ్ఞానోపదేశాదులమూలమున సంసారార్ణవమగ్నులగు జనుల నుద్ధరింపఁ జేయుచుండవలయును గాని యుపేక్షింపరాదని భావము. లేక, లోకానుగ్రహపేశలేన = లోకసంగ్రహమునందు ఆసక్తిగల, మనస్సుచేత యత్నము సేయుచుండవలయును-అనఁగా 'యద్యదాచరతి శ్రేష్ఠ స్తత్తదేవేతరో జనః। స యత్ప్రమాణం కురుతే లోక స్తదనువర్తతే' అను ప్రమాణముంబట్టి, మిమ్మును జూచియే జనులు నడచుకొందురు గాన మీరు లోకసంగ్రహమునందు రక్తి గలిగి యిట్టి ప్రయత్నములు చేసినయెడ జనులు సైతము వానిని తామును జేసి కృతార్థులగుదురో యట్టి ప్రయత్నములను తప్పక చేయవలయు ననియు భావము.

ఉ. తుంగతరంగభంగములకైవడిఁ దూలదూఁగువిలోలభోగముల్
భంగపడున్ నిమేషమునఁ బ్రాణము కొన్నిదినంబులే సుఖం
బంగనలందు నిట్లు మది నారసి బ్రహ్మవిచారయత్నము
పొంగుచుఁ జేయుఁ గావలయు భూరిజగద్ధితబుద్ధిఁ బండితుల్. 34

తా. భోగములు పెనుఁగరుళ్ళవలె నురువుగాఁ దోఁచి వానివలెనే చంచలములై యుండును ప్రాణములో మఱింతనిలుకడలేనివి. వనితలవలనిసుఖమో యౌవనముండు కొన్నిదినములవఱకే గాని యావజ్జీవ ముండునది గాదు. కాఁబట్టి, హితోపదేశకులగు విద్వాంసులు సంసారమంతయు ననిత్య మని యెఱింగి లోకానుగ్రహమందు రక్తి మది గలిగి యందులకై తగినప్రయత్నము చేయవలయును.

అవ. మరల మఱింతనమ్మిక గట్టియుగుటకును, యుక్త్యంతరము లభించుటవలనను, జెప్పినదానినే మఱొకరీతిని జెప్పుచున్నాఁడు.

శ్లో॥ భోగా మేఘవితానమధ్యవిలసత్సౌదామినీచఞ్చలా
ఆయు ర్వాయువిఘట్టితాబ్జపటలీ లీనామ్బువ ద్భఙ్గురమ్।
లోలా యౌవనలాలసా తనుభృతా మి త్యాకలయ్య ద్రుతం
యోగే ధైర్యసమాధిసిద్ధిసులభే బుద్ధిం విధద్ధ్వం బుధాః॥

టీ. తనుభృతాం=దేహధారులకు, భోగాః = పూర్వోక్తములైన భోగములు, మేఘ...చఞ్చలాః-మేఘవితాన=మబ్బులసమూహముయొక్క, మధ్య=నడుమ, విలసత్=ప్రకాశించుచున్న, సౌదామినీ=మెఱపుదీఁగవలె, చఞ్చలాః=చపలములైనవి-క్షణికములైనవనుట, ఆయుః=ఆయువు-బ్రతుకనుట, వాయు..నామ్బువత్ - వా

యు=గాలిచేత, విఘట్టిత=కదల్పఁబడిన, అబ్జపటలీ=తామరాకునోరలందు, లీన=అంటియున్న, అమ్బువత్=జలమువలె-జలబిందువువలె ననుట, భఙ్గురం=నశించునట్టిది. ఇదియె 'నళినీదళగతజల మతితరళమ్' అని చెప్పబడినది, ('వాయువిఘట్టితాభ్రపటలీ లీనామ్బువత్' అనుచో-వాయువిఘట్టిత = గాలిచే నెగురఁగొట్టఁబడిన, అభ్రపటలీ=మబ్బులబంతియందు, లీన=ఉన్నట్టి. అమ్బువత్=జలమువలె' నని యర్థము.) యౌవనలాలనా=యౌవనమందలిసుఖము, లోలా = చంచల మైనది, (లోలా యౌవనలాలసాః' అనుచో-యౌవనలాలసాః = యౌవనమునందలి మహాభోగాభిలాషలు- 'కామోఽభిలాష స్తర్షశ్చ స మహాన్ లాలసాద్వయోః' అని యమరుని చెప్పిన 'లాలసా' యన మహాభిలాష, లోలాః చంచలము లైనవని యర్థము), ఇతి=ఇట్లు, ఆకలయ్య=ఆలోచించి, హేబుధాః=పండితులారా, ధైర్య... సులభే-ధైర్య=ధైర్యముచేతఁగలిగిన సమాధిసిద్ధి=సమాధియొక్క సిద్ధించుటచేత, సులభే=సుకరముగా లభింపఁదగిన, యోగే=యోగమునందు-పరమాత్మతోడిసంయోగమునం దనుట-విడువనిపూనికతో ధ్యానము సేయుటచే చిత్తసమాధానరూపమైన సమాధి సిద్ధింపఁగా దానివలన పరమాత్మతోడఁ గలుగుసంగతియం దనుట-సమాధి యనఁగా మనస్సు బాహ్యవిషయములనుండి మరల్చి ఆత్మస్వరూపమునం దేకాగ్రముగా నెలకొల్పుట, అట్టియోగమునందు, బుద్ధిం=బుద్ధిని ద్రుతం=శీఘ్రముగా, విధద్ధ్వం=చేయుఁడు. పరమాత్మధ్యానమందుబుద్ధిని బట్టుకొలుపుఁడనుట. అలం-ఉపమయు, కావ్యలింగమును.

చ॥ జలదములోనిక్రొమ్మెఱుఁగుకైజాడలు భోగపరంపరల్ మహా
నిలపరిఘట్టితాబ్జదళసీకరతుషారము జీవితంబు చం
చలతరముల్ వయోభిమతసౌఖ్యము లీగతి నాలకించి స
భ్యులు పరమాత్మ యోగమునఁ బుద్ధి ఘటింపుఁడు సత్వరంబుగన్.

తా. భోగములు మబ్బుపిండునడుమఁ దళుక్కని మెఱసి మఱుఁగుపడు మెఱుఁగుదీఁగవలె చంచలమైనవి. ఆయువో గాలిచేఁ గదల్పబడిన తామరాకునందలి నీటిబొట్టువలె నశ్వరమైనది. యౌవనసుఖమో యతిచపలమైనది, కాఁబట్టి విద్వాంసులు దీని నంతయు నాలోచించి యెడతెగనిపూనికచే సిద్ధించు సమాధివలన సులభమైనపరమాత్మధ్యానమందు మనస్సు నెలకొలుపవలయును.

శ్లో॥ ఆయుః కల్లోలలోలం కతిపయదివసస్థాయినీ యౌవనశ్రీ
రర్థాః సంకల్పకల్పా ఘనసమయతటిద్విభ్రమా భోగపూగాః।
కణ్ఠాశ్లేషోపగూఢం తదపి చ నచిరం యత్ప్రియాభిః ప్రణీతం
బ్రహ్మణ్యాసక్తచిత్తా భవత భవభయామ్భోధిపారం తరీతుమ్॥

టీ. ఆయుః=ఆయువు, కల్లోలలోలం=అలవలె చంచలమైనది-ఆచంద్రార్కస్థాయియైనది గాదనుట, యౌవనశ్రీః=యౌవనసంపద, కతిపయదివసస్థాయినీ=కొన్ని

దినములే నిలకొనియుండునది-యావజ్జీవముండునది గాదనుట, అర్థాః=ధనధాన్యాది వస్తువులు, సంకల్పకల్పాః=తలంపుతో సాటియైనవి-మనస్సులోనితలంపువలె అస్థిరములైన వనుట, భోగపూగాః=విషయపరంపరలు ('భోగపూరాః' అనుచో విషయప్రవాహము లనుట), ఘన...విభ్రమాః=ఘనసమయ=వర్షాకాలమందలి, తటిత్ = మెఱపుఁదీగలయొక్క, విభ్రమాః=విలాసమువంటివిలాసముగలవి - లేక, స్ఫురణమువంటి స్ఫురణము గలవి-క్షణభంగురములైన వనుట, ప్రియాభిః=ప్రియురాండ్రచేత, యత్ = ఏ కణ్ఠా...గూఢం - కణ్ఠ ఆశ్లేష = కుత్తుకను గాఁగిలించుటగల, ఉపగూఢం = కౌఁగిలింత-కంఠమునందుఁ గౌఁగిలించుకొనుట. ప్రణీతం = రచింపఁబడినదో, తదపి = అదియును, చిరం = చిరకాల ముండునది, న (భవతి) = కాదు, కాఁబట్టి, భవ... పారం-భవ=సంసారమువలని, భయం=భయమునెడి, అంభోధి = సముద్రముయొక్క, పారం=గట్టును, తరీతుం=దాఁటుటకు-సంసారసముద్రమును దరించుటకు, బ్రహ్మణి= బ్రహ్మమునందు, ఆసక్తచిత్తాః = తగులుగల మనస్సులు గలవారు - బ్రహ్మధ్యానైక పరాయణు లనుట, భవత = కండు-బ్రహ్మధ్యానముకంటె మఱియొక తరుణోపాయ మేదియుఁ గానిపింపదని భావము. ఇట్లు పరమార్థము నొడఁగూర్చు బ్రహ్మధ్యాననిష్ఠయందు దృఢతరవిశ్వాసము గలుగుటకై యని మూఁడుశ్లోకములచేఁ జెప్పఁబడినది. కాని యనర్థము నొనఁగూర్చు సంసారాసక్తి చెప్పఁబడినదికాదు. తత్త్వవిచార వేత్తలిందేదియుక్తమో దానిని గైకొనవలయు నని శ్లోకత్రయ తాత్పర్యము. అలం. కావ్యలింగము.

ఉ. ఆయువు వీచిచంచలము ◆ యౌవన మల్పదినోచితంబు పు
ష్పాయుధ కేళిజన్యసుఖ ◆ మస్థిర మర్థము వాంఛవోలె సా
పాయము భోగముల్ మెఱపుఁదీఁగలట్ల భ్రమించు భవాబ్ధిలంఘనో
పాయము బ్రహ్మచింతనముఁ ◆ బాయక చేయుఁడు సజ్జనోత్తములే.

తా. ఆయువు వొకయలవలెఁ జంచలమైనది. ప్రాయంపుసొంపు కొన్నిదినములవఱకే యుండునది. ద్రవ్యములో తలంపువలె క్షణికములైనవి. భోగములు వానకాలమందలి మెఱుపులవలె నొకింతసేపు మిక్కిలి వెలింగి తోడనే మటుమాయమగునవి, కుత్తుక నలము ప్రియురాలి కౌఁగిలింతయుఁ జిరకాల ముండునదిగాదు. ఇట్టి సంసారసముద్రమును దాఁటుటకు బ్రహ్మధ్యానమే సాధనము. కాఁబట్టి బ్రహ్మధ్యానైక పరులు కండు.

అవ. లోకమునందుఁ దఱచుగా సంసారసుఖపరాయణులే కనఁబడుచున్నారు. కాఁబట్టి యట్టిసంసారము నిషేధించుట యెట్లు? అని యాశంకించి మరల దాని నుత్పత్తిమొదలుకొని విచారముసేయఁగా నందుఁ సుఖలేశమును లే దనుచున్నాఁడు.

శ్లో॥ కృచ్ఛ్రేణామేధ్యమధ్యే నియమితతనుభిః స్థీయతే గర్భవాసే
కాన్తావిశ్లేషదుఃఖవ్యతికరవిషమో యౌవనే చోపభోగః।
వామాక్షీణామవజ్ఞావిహసితవసతి ర్వృద్ధభావోఽప్యసాధుః
సంసారే రే మనుష్యా వదత యది సుఖం స్వల్ప మప్యస్తికించిత్ ॥

టీ. గర్భవాసే = గర్భమునందు వసించునపుడు - లేక, గర్భాశయమునందు, అమేధ్యమధ్యే=మూత్రపురీషములనడుమ, నియమిత తనుభిః = అయాకొంటములలోపల వడంపఁబడిన దేహములు గలవారైన - దేహమును ముడుఁచుకొన్నవారగు, ప్రాణుల చేత నని శేషము, కృచ్ఛ్రేణ = మిక్కిలికష్టముతో, స్థీయతే = ఉండఁబడుచున్నది - ప్రాణులు గర్భాశయమునందు మలమూత్రములనడుమ దేహములు ముడుఁచుకొని కష్టపడుచు నుందురనుట. యౌవనే=యౌవనమందు, ఉపభోగశ్చ = సంభోగమును, కాన్తా...విషమః=కాన్తావిశ్లేష = ప్రియురాలి నెడఁబాయుటచేతఁ గలుగు, దుఃఖ = దుఃఖముయొక్క, వ్యతికర = సంబంధముచేత, విషమః = వికలమైనది - కటువైనదనుట, అగు నని శేషము. వామాక్షీణాం = (సొగసుఁగన్నులు గల) స్త్రీలయొక్క, అవజ్ఞా...వసతిః=అవజ్ఞావిహసిత = అవమానముతోఁ గూడిన పరిహాసములయొక్క, వసతిః - స్థానమగు; వృద్ధభావః అపి = ముసలితనమును, అసాధుః = మంచిదికానిది- పడఁతులయుపహాసమునకుఁ బాత్రమైనముదిమి మంచిది యెట్లగునని భావము. కాఁబట్టి, రే మనుష్యాః = ఓరిమనుష్యులారా, 'రే' యని నీచసంబోధనము; ఇచట సాంసారికులై యుండుటయే నీచత్వముగాన నట్టివారికి 'రే' యని సంబుద్ధి. సంసారే = (గర్భవాసము జన్మించుట ముదిమి మొదలగు రూపముగా నుండు) సంసారమునందు, స్వల్పం=అల్పమైన, సుఖం=సుఖము, కిఞ్చిదపి=కొంచెమైనను, అస్తి యది = ఉన్నయెడల, వదత=చెప్పుడు, కొంచెమైనను సుఖము లేదనుట. కాఁబట్టి గర్భనరకాది సాంసారిక దుఃఖముల నొంది యుండ నేల? పునరావృత్తిరహితమైన నిత్యనిరతిశయ బ్రహ్మానంద ప్రాప్తికై ప్రయత్నింపుఁ డని భావము.

ఉ. కాయము గుంచి గర్భనర కంబున నుండుట దుఃఖ మాదియౌఁ
దాయతలోచనావిరహ మబ్బుట దుఃఖము జవ్వనంబునం
బాయక భామినీహసన పాత్రము దుఃఖము వృద్ధభావ మిం
కేయెడఁ గల్గు సౌఖ్యలవ మించుకయే జనులార చెప్పుఁడీ. ౮

తా. మొదటఁ దల్లికడుపునందుఁ గాలుసేతులు ముడుఁచుకొని మలమూత్రముల నడుమఁ గష్టముతో నుండఁగలుగుచున్నది. పిదపఁ బుట్టి యౌవనమును బొంది భోగము లనుభవింపఁ జూచినయెడల, నదియు నొక్కతీరుగానే యుండక ప్రియురాలి యెడఁబాటుకలిగి దుఃఖముతోఁ గలసియుండుటచే వికలముగుచున్నది. యౌవనము

గడచి ముదిమియందైన సుఖముగా నుండుదమన్నచోఁ బడఁతుల పరిహాసములకు నది పట్టుగా నుండుటచే మంచిది కానేరదు, తల్లికడుపుండొట్టి ముదిమివఱకు నిట్టిదై యున్న యీ సంసారమునందు గొప్పది కాకున్నను అల్పమైన దగు సుఖము గొంచెమేనియుఁ గలుగదు.

అవ. లోకులు తమ్ము ననుబడఁగూల్చు హేతువును నిరూపించియే యున్నను మంచివారు గాకున్నారు; ఇదేమాశ్చర్యమనుచున్నాఁడు.

శ్లో॥ వ్యాఘ్రీవ తిష్ఠతి జరా పరితర్జయన్తీ
రోగాశ్చ శత్రవ ఇవ ప్రహరన్తి దేహమ్।
ఆయుః పరిస్రవతి భిన్నఘటా దివాంభో
లోకస్తథా ప్యహిత మాచర తీతి చిత్రమ్॥ 38

టీ. జరా=ముదిమి, వ్యాఘ్రీఇవ=ఆఁడుపులివలె, పరితర్జయన్తీసతీ=బెదరించుచు తిష్ఠతి=ఉన్నది-బొందిని జీర్ణింపఁ జేయుచున్నదై మృత్యువు దాపున నుండుటఁ దెలుపుచున్నదనుట. రోగాః=వ్యాధులు, శత్రవః ఇవ=పగవాండ్రవలె, దేహం=శరీరమును, ప్రహరన్తి=కొట్టుచున్నవి-మిక్కిలి పీడించుననుట, ఆయుః = ఆయువు, భిన్నఘటాత్=పగిలిన కుండనుండి, అమ్భఃఇవ=నీటివలె, పరిస్రవతి=కాఱుచున్నది, ప్రతిక్షణమును నశించుచున్నదనుట, తథాపి=అట్లయినను, లోకః=జనము, అహితం=పరులకపకారమును-లేక, తమకు శుభముకానిదానిని, ఆచరతి = ఆచరించుచున్నది, ఇతి=అని, చిత్రం=ఆశ్చర్యము, రానున్నయనర్థముల నాలోచించియైన తమకు హితమైన (శుభమైన) వానియం దభినివేశము కలిగియుండుటలేదు. ఇదేమి చిత్రమనుట. అలం. ఉపమ.

చ. కను వెఱపించుచున్ ముదిమి క్రొ గద్దఱిబెబ్బులిమాడ్కి నున్న వె
క్కుడుపగదాయులంబలెఁ దెగుళ్లు శరీరము నొంచుచున్న వె
వ్వడఁ జను భిన్నకుంభజలకమ్ముఁ బలెన్ నాయువు లిట్టులయ్యుఁ దా
రుడుగక మానవుల్ దురితక్రియ మోలి నొనర్చుచు నున్నవారహో,

తా. ముసలితన మొకయాఁడుపులివలె బెదరుచూపుచున్నది. రోగములును పగవారివలె దేహమును బీడించుచున్నవి. ఆయువు నోటికుండలోని నీరువలె తీసిపోవుచున్నది. ఇట్లయ్యును మనుష్యుఁడు తనకు హితము కానిదానినే యాచరించుటను జూడఁ జిత్రముగా నున్నది.

అవ. మాయోపదేశమందు విశ్వాసముగలదేని దానిచొప్పున నాశలన్ని ద్రుంచి మదికి శాంతి గలిగింపుము. అదియే తగు ననుచున్నాఁడు.

శ్లో॥ భోగా భఙ్గురవృత్తయో బహువిధాస్తైరేవ చాయం భవ
స్తత్కస్యేహ కృతే పరిభ్రమత రే లోకాః కృతం చేష్టితైః।
ఆశాపాశశతోపశాన్తి విశదం చేతః సమాధీయతాం
కామోచ్ఛిత్తివశే స్వధామని యది శ్రద్ధేయ మస్మద్వచః॥ 39

టీ. బహువిధాః=నానాప్రకారములైన, భోగాః=విషయములు, భఙ్గురవృత్తయః=భంగమునొందువృత్తి గలవి - ఆగమాపాయి అగుటచే నస్థిరములైనవనుట తైరేవ=వానిచేతనే, అయం=ఈ, భవః=సంసారము, కల్పితమైనదని శేషము. కారణగుణాః కార్యేఽనువర్తన్తే' అన్నట్లు అస్థిరములైన యాభోగములచే రచింపఁబడిన యీసంసారమును అస్థిరమే యగు నని భావము, తత్=కాఁబట్టి రేలోకాః=ఓలోకులారా, ఇహ=ఇందు-ఈసంసారమందనుట, కస్యకృతే=దేనికొఱకు-ఏభోగమును బ్రాపించుకొఱకనుట, పరిభ్రమత=తిరుగాడుచున్నారు. చేష్టితైః=వ్యాపారములచేత-భోగముల నొడఁగూర్చుకొను ప్రయత్నములచేత, అలం=చాలును-అస్థిరములైన భోగములకై యింతవఱకుఁ జేయుచున్న మీవ్యాపారముల నిఁక నిలుపుఁడనుట. ఇఁకఁ జేయవలసినదాని నుపదేశించుచున్నాఁడు. అస్మత్ వచః=మాయొక్కమాట-మేము చేయునుపదేశము, శ్రద్ధేయం యది=విశ్వసింపఁదగినది యేని, మీకు అని శేషము, ఆశా...విశదం-ఆశా=ఆశయొక్క, పాశా=రజ్జువులయొక్క - బంధహేతువగుటచే రజ్జువు అనుట దెలియునది, శత=నూఱులయొక్క-పెక్కులైనయాశాపాశములయొక్క యనుట, ఉపశాన్తి=ఉడుగుటచేత, విశదం=నిర్మలమైన, చేతః=మనస్సును, కామ ఉచ్ఛిత్తివశే=కామము నిర్మూలమగుటచే స్వాధీనమైన, స్వధామని=తనపట్టునందు-దానియొక్క పట్టునం దనుట-ఇట మనస్సే దానికి గృహముగాఁ జెప్పఁబడుట తెలియునది, సమాధీయతాం=స్థిరముగా నిలుపఁబడుఁగాక-కామములను ద్రెంచుటచే లోనై యున్నదానిగృహమునందు దానిని నిలుకడగా నెలకొలుపుఁడనుట-ఆశాపాశము లన్నియు నుడిపి దాని నిర్మలముగాఁజేసి కామమును బొత్తిగా విడిచి దానికి నెమ్మది కలిగింపుఁడని భావము. మనస్సు ఆశలచే కలుషితమును గామముచే చంచలమునగుటచే నాశల నుడుగుటచే నిర్మలముగాను గామమును ద్రెంచుటచే స్థిరముగాను అది యగు నని యాశయము.

చ. తరళతరంబులున్ బహువిధంబులు భోగము లీదురంతసం
సరణము వానిచేఁ బొడమెఁ జాలుఁ బరిభ్రమణంబు వానికై
నరులు మదీయభాషణము నమ్మెదరేని శమప్రసన్నమై
పరఁగుమనంబు శంభుపదపద్మయుగప్రవణంబు సేయుఁడీ, 8

తా. పలువిధములుగాఁ గానంబడుచున్న భోగములన్నియు క్షణభంగురములు కాని స్థిరములు కావు. ఇట్టియస్థిరములచేతనే యీసంసారము చేయఁబడినది గాన నిదియు స్థిరము గాదు. కనుక నిట్టిసంసారము జేయుర్థమై యెవఁ డిరుగాడెదరు ? ఆస్థిరములగు భోగములకొఱకైన మీవ్యాపారములెల్ల నిఁకఁ జాలింపుఁడు. మేమొక యుపదేశము సేసెదము. అది మీకు నమ్మఁదగినదిగాఁ దోఁచెనేని దానిచొప్పున, నాశాపాశములన్నియు నుడిపి మనస్సును నిర్మలముగావించి కామమును బొత్తిగా విడిచి దానికి నిలుకడ గలిగింపుఁడు.

అవ. నీకు భోగమునందు సర్వవిధముల స్పృహ యుండునేని మేముపదేశించు నట్టిభోగమందే యభిరతి గలిగియుండుము; తక్కిన దానియందు వలదని చెప్పి యుపసంహరించుచున్నాఁడు.

శ్లో॥ బ్రహ్మేన్ద్రాదిమరుద్గణాం స్తృణకణా న్యత్రస్థితో మన్యతే
యత్స్వాదా ద్విరసా భవన్తి విభవా స్త్రైలోక్యరాజ్యాదయః।
భోగః కోఽపి స ఏక ఏవ పరమో నిత్యోదితో జృమ్భతే
భో సాధో క్షణభఙ్గురే తదితరే భోగే రతిం మాకృథాః॥ 40

టీ. యత్ర=ఎందు - ఏనిరతిశయనిత్యభోగసామ్రాజ్యమునం దనుట, స్థితః= ఉన్నట్టివాఁడు, పురుషుఁ డని శేషము, బ్రహ్మ ఇంద్ర ఆది మరుత్ గణాన్=బ్రహ్మ యింద్రుఁడు మొదలుగాఁగల దేవతాసమూహములను - ఇఁక తక్కినవారిని జెప్పనేల యనుట, తృణకణాన్=గడ్డిపరకలనుగా- మిక్కిలి నిస్సారులనుగాను పరమనీచులను గాను ననుట, మన్యతే=తలఁచునో - బ్రహ్మభోగమును ఇంద్రభోగమునుగూడ నిట్టి భోగసామ్రాజ్యమునందు వేయింట నొకపాలును సాటిగామెచ్చేనట్లు తలఁచునో యనుట, యత్ స్వాదాత్=దేనిరుచివలన, త్రైలోక్యరాజ్యాదయః=మూఁడు లోకములయాధిపత్యము మొదలుగాఁగల, విభవాః=సంపదలు, విరసాః=హేయములు- అనిష్టము లనుట, భవన్తి=అగుచున్నవో, త్రైలోక్యాధిపత్యాదులుకూడ నీభోగ సామ్రాజ్యమునంతయు చికరములు గావనుట, క్షుద్రములగు నితరానందములెల్ల బ్రహ్మా నందమునం దంతర్భూతములు. ఇదియే 'ఏతస్యైవానన్ద స్యాన్యాని భూతాని మాత్రా ముపజీవన్తి, అను శ్రుతిని జెప్పఁబడియె. కోఽపి=ఇట్టిదట్టిదని చెప్పరానిదియు, పరమః=సర్వోత్కృష్ట మైనదియు, నిత్య+ఉదిత=ఎప్పుడును అభ్యుదయసంపన్న మైనదియును, అగు, సః=ఆ, భోగః=భోగము-బ్రహ్మానందరూపమైనభోగ మనుట, ఏక ఏవ=ఒకటియే, జృమ్భతే=సర్వోత్కృష్టమై వర్తించుచున్నది. కాఁబట్టి, భోసాధో=ఓయీ సజ్జనుఁడా, తానుపదేశించుదానిని ఆలించి దినుటకైస్తుతిరూపముగా 'సాధో' యని సంబోధించినాఁడు, ఇట ఏకవచనము సమూదాయము గుఱించినదియే

గాన 'తేలోకాః' అను పూర్వశ్లోకమందలి బహువచనమునకు విరుద్ధము కాదు. క్షణభఙ్గురే=అనిత్యమైన-ఇది నీచత్వమునకును ఉపలక్షణము గనుక పరమనీచమునైన, తదితరే=దానికంటె వేఱైన, భోగే=భోగమునందు - బ్రహ్మానందానుభవముకంటె నితరమై యనిత్యమై తుచ్ఛమునైన సాంసారికసుఖానుభవమునం దనుట, రతిం=రాగమును - ప్రీతిని, మాకృథాః=చేయకుమీ, అయితే పూర్వోక్తబ్రహ్మానుభవమునందే రతిం జేయుము; అది పరమశ్రేయస్కరమని భావము.

ఉ. ఎందు వసించి ధన్యుఁడు విబుధేంద్రముఖామరకోటి నెల్ల నెం
చుం దృణమట్లు దేనిఁ జవిఁజూచుటచే రసహీనభావముం
జెందు జగత్ప్రభుత్వమును జెప్పఁగరాని యనంతకేవలా
నందము దాని యందు మది నాటుము మానుము నీచభోగముల్.

తా. బ్రహ్మానందానుభవమునందు నెలకొన్నవాఁడు బ్రహ్మేంద్రాదిదేవతలం గూడ గడ్డిపరకలవలెఁ జూచును. దానిని జవిచూచినవారికి ముల్లోకములయాధిపత్యము వంటివిభవములుకూడ నిస్సారములుగాఁ దోఁచును. కావున నాబ్రహ్మానందానుభవము ఇట్టి దట్టి దనరానిదై అద్వితీయమై సర్వోత్కృష్టమై సంతతాభ్యుదయసంపన్నమై వెలయుచున్నది. అట్టిదానిని విడిచి యితర మగుసాంసారికసుఖానుభవము క్షణభంగురము గాన నందు సజ్జను లాసక్తులు కాఁదగదు.

ఇది వైరాగ్యశతకమున భోగాస్థైర్యవర్ణన మన్నది చతుర్థదశకము.

భర్తృహరిసుభాషితము-కాలమహిమానువర్ణనము.

అవ. అన్నియును గాలమునకు లోనై యుండుటవలన దానిమహిమను బది శ్లోకముల వర్ణించుచున్నాఁడు. అందు మొదట దాని నియామకత్వమును దెలుపుచు నమస్కరించుచున్నాఁడు.

శ్లో॥ సా రమ్యా నగరీ మహాన్స నృపతిః సామన్తచక్రం చ త
త్పార్శ్వే తస్య చ సా విదగ్ధపరిషత్తాశ్చన్ద్రబిమ్బాననాః।
ఉద్రిక్తః స చ రాజపుత్రనివహ స్తే వన్దిన స్తాః కథాః
సర్వం యస్య వశా దగాత్ స్మృతిపథం కాలాయ తస్మై నమః॥ 41

టీ. సా=ఆ-పూర్వమనుభవించినట్టియనుట, *ఇం దన్నిటం గలతచ్ఛబ్దము పూర్వ

* ఇదియే 'ప్రక్రాన్తప్రసిద్ధానుభూతార్థగోచర స్తచ్ఛబ్దో న యచ్ఛబ్ద ముపేక్షతే' అని కావ్యప్రకాశమందును జెప్పఁబడినది.

మనుభవింపఁబడినదానిని సూచించినది కాన దీనికి యచ్ఛబ్ద మపేక్షితముకాదు, రమ్యా=క్రీడించుటకుం దగిన-మనోహరమైన, నగరీ=పట్టణమును-రాజధానియును, అందు, సః=ఆ, మహాన్=గొప్పవాఁడైన, నృపతిః=రాజును, తస్య=ఆతనియొక్క-ఇది మీఁద నెల్లఁగూర్చుకొనునది, పార్శ్వే=ప్రక్కను. తత్=ఆ, సామన్తచక్రం=సామంతరాజమండలమును, సా=ఆ, విదగ్ధపరిషత్=విద్వాంసులసభయును-లేక కర్తవ్యార్థములందు చతురులైనవారి సభయు, 'కృత్యవస్తుషు చాతుర్యం వైదగ్ధ్యం పరికీర్త్యతే' అని లక్షణము, తాః=ఆ, చన్ద్రబిమ్బాననాః=చంద్రబింబమువంటి మొగములు గల స్త్రీలును, ఉద్రిక్తః=గర్వించిన, సః=ఆ, రాజపుత్రనివహాశ్చ=రాజకుమారుల సమూహమును, తే=ఆ,వన్దినః=స్తుతిపాఠకులును,తాః=ఆ,కథాశ్చ=కథలును-ఇంపైన వచనములు ననుట, (ఇది)సర్వం=(అను)సమస్తమును, యస్య=దేనియొక్క-వశాత్=ఆధీనతవలన, స్మృతిపథం=స్మరణమార్గమును-ఊరక తలంచుకొనఁబడుటను, ఆగాత్=పొందెనో-అన్నియు ననుభవింపఁబడుట పోయి యిపుడూరక వానినిమనస్సున దలంచుకొనుటమాత్రము దేనిచేఁ గలిగెనో యనుట, తస్మై = ఆ,కాలాయ=కాలముకొఱకు, నమః=నమస్కారము.

మ. అదిమేలైనపురంబు పూజ్యచరితుం డారాజు రాణ్మండలం
బది పార్శ్వంబున నావిదగ్ధసభ వా రబ్జాస్య లత్యుద్ధతం
బది రాజన్యక షద్ది వందినికరం బాగాథలున్ సర్వముం
గదలం జేసినకాలమూర్తికి నమస్కారంబు సత్కీర్తికిన్.

తా. మును దనుభవింపఁబడుచుండినయాసాగసైనపట్టణము, అందేలుచుండిన యాగొప్పరాజు, నాతనిచుట్టు గొలుచుచుండిన సామంతరాజులు, నతనికొలఁకుల సరసగోష్ఠి సలుపు విద్వాంసులు, చంద్రబింబమువంటి మొగంబులుగల యాతనికాంతలు, భుజగర్వంబున విఱ్ఱవీఁగుచు నతని బలసియుండిన యారాజకుమారులు, నతని పొగడుచుండిన స్తుతిపాఠకులు, నతనిముచ్చటలు, నివి యన్నియును నశించినవై యిపుడు కేవలము స్మరింపబడుచు మాత్రమున్నవి. ఇదియంతయు కాలమహిమయే. కాన నట్టి కాలమునకు నమస్కరించెద.

అవ. కాలమును బాచికలాడుజూదరితోఁ బోల్చి సర్వప్రాణుల నది నియమించుచున్న దని చెప్పుచున్నాఁడు.

శ్లో॥ యత్రానేకే క్వచిదపి గృహే తత్ర తిష్ఠ త్యథైకో
యత్రాప్యేక స్తదను బహవ స్తత్ర నైకోఽపిచాన్తే।
ఇత్థం చేమౌ రజనిదివసౌ దోలయ న్ద్వావివాక్షౌ
కాలః కాల్యా భువనఫలకే క్రీడతి ప్రాణిశారైః॥ 42

టీ. యత్రక్వచిత్ = ఏ యొకానొక, గృహే = ఇంటియందు - నెత్తపలకయందలి యింటియందు, ఇట్లే యర్థద్వయము మీఁద నెల్లఁ దెలియునది, అనేకే = పెక్కండ్రు - పెక్కండ్రు ప్రాణు లనుట - పెక్కుసారె లని యర్థాంతరము, ఉండిరో యని శేషము, అథ = పిమ్మట, తత్ర = అందు - ఆయింటియందు - ఆ నెత్తపలకలోని యింటియందు, ఏకః = ఒకఁడు - ఒకప్రాణి - ఒకసారె, తిష్ఠతి = ఉండును. యత్ర = ఎందు - ఏయింటియందు, ఏకః = ఒకఁడును - ఒకసారెయు, తదను = పిదప, బహవః = పెక్కండ్రును - పెక్కుసారెలును, ఉండిరో, తత్ర = అందు, అన్తే = కడపట, ఏకోఽపి = ఒకఁడును - ఒకసారెయు, న = ఉండఁడు, ఇత్థం = ఈప్రకారముగా, కాలః = కాల మను పురుషుఁడు, ఇమౌ = ఈ, రజనిదివసౌ = రేయింబవలు రెంటిని, అక్షౌ ద్వౌ ఇవ = రెండుపాచికలవలె, భువనఫలకే = జగము అనెడి నెత్తపుఁబలకయందు, దోలయన్ = దొర్లించుచు, కాళ్యాసహ = కాళితోఁగూడ ప్రాణిశారైః = ప్రాణులనెడిసారెలచేత, క్రీడతి = ఆడుచున్నాఁడు - జూదమాడుచున్నాఁ డనుట, పాచికలదొర్లుటచేతనే సారెల రాకపోకలు గలుగునట్లు రాత్రిందివముల గతిచేతనే ప్రాణుల జీవితముల రాకపోకలు గలుగుచున్నవి గాన రేయింబగలు పాచికలుగాను, ప్రాణులు సారెలుగాను రూపింపఁబడినవి - "అక్షావివ" అనుచో 'ఇవ' యను నుపమాలింగము స్పష్టముగా నుండుటచే నన్నిట నుపమితసమాసముగా గ్రహించినయెడల నలంకార ముపమ. లేక 'క్రీడతి' యనుట కుపయుక్తముగా రూపకమునే యాశ్రయించిన యెడ నలంకారము రూపకము. అదియు 'కాలః' అనుచో అక్షధూర్తత్వరూపణము గమ్యముగా నుండుటచే ఏకదేశవర్తి యగు, అందులకు 'అక్షావివ' అనునుపమ యంగము.

శా. ఏయింటన్ వసియించుఁ బెక్కు లొకఁ డొకయింటం బ్రవర్తించు నే
చాయన్ నిల్చు నొకండు పెక్కు లచటన్ సంధిల్లు నొండైన లే
దాయింటన్ మఱి యిట్లు రాత్రిదినరూపాక్షద్వయిం జిమ్ముచుం
జేయుం గాలుఁడు క్రీడ లోకఫలకన్ శ్రేణిన్ నృశారంబులన్. 42

తా. నెత్తపలకయం దేయింట మొదట నొకసారె యుండెనో యందే పెక్కుసారెలుండుటయు, నెందొకసారెయుఁ బిదపఁ బెక్కుసారెలు నుండెనో యందుఁ గడపట నొక్కసారెయు లేకుండుటయు నెట్లో యట్లే భూమిలో సాంసారికగృహములం దెచటఁ బెక్కండ్రుండిరో యచట నొక్కఁ డుండును. ఎచ్చట నొకఁడును బిదపఁ బెక్కండ్రునుండిరో యచటఁ గడపట నొక్కఁడు నుండఁడు. దీనినిబట్టి చూడఁగా నిట్లు తేలుచున్నది. ఈపుడమి యనెడి నెత్తపుఁబలకయందు రేయింబవ లనెడి రెండు పాచికలం దొర్లించుచుఁ బ్రాణు లనెడి సారెలతో కాల మనుజూదరి కాళికతోడ జూదమాడుచున్నాఁడు.

అవ. లోకులు నిత్యము పరాకువలన నీకాలమహిమను దెలియంజాల కున్నా రనుచున్నాఁడు.

శ్లో॥ ఆదిత్యస్య గతాగతై రహరహః సంక్షీయతే జీవితం
వ్యాపారై ర్బహుకార్యభారగురుభిః కాలో న విజ్ఞాయతే।
దృష్ట్వా జన్మజరావిపత్తిమరణం త్రాసశ్చ నోత్పద్యతే
పీత్వా మోహమయీం ప్రమాదమదిరా మున్మత్తభూతం జగత్ ॥

టీ. ఆదిత్యస్య=సూర్యునియొక్క, గతాగతైః = రాకపోకలచేత-ఉదయాస్తమయములచేత ననుట, అహరహః=ప్రతిదినమును, జీవితం=ఆయువు, సంక్షీయతే=మిక్కిలి తఱుగుచున్నది-కాలక్రమమున నాయువు క్షయించుచున్నదనుట. అయినను, బహు...గురుభిః-బహు=అనేకములైన, కార్యభార = కార్యాతిశయములచేత-దేహగేహాదుల కొఱకు వలయునర్థపరంపరలచేత ననుట, గురుభిః=గొప్పలైన, వ్యాపారైః=చేష్టితములచేత-జీవనమునకై నపూనికలచేత ననుట, కాలః=కాలము, నవిజ్ఞాయతే=విశేషించి తెలియఁబడదు - జీవితార్థమైన వ్యాపారపరంపరలందు మునిగియుండుటచే కాలముపోకడను విశేషించి పాటించుటలేదని యర్థము జన్మజరావిపత్తిమరణం=పుట్టుట ముదిమి ఆపద చావు అనువానిని, దృష్ట్వా = చూచి, త్రాసశ్చ=భయమును, న ఉత్పద్యతే = పుట్టదు. ఈజన్మాదులు క్లేశపూర్ణములైనవి, ఇందు సుఖలేశమునులేకుండియు వీనిని సుఖప్రచురములుగా మూఢులు దలఁచి వీనిని గలిగించు నవిద్యాకామకర్మముల నుడుగకయుందురని భావము. జగత్=జగము-లోకులందఱు ననుట, మోహమయీం=అజ్ఞానముచే నిండారిన-బుద్ధిని తలక్రిందు సేయునట్టి యనుట, ప్రమాదమదిరాం=పరాకు అనెడి మద్యమును, పీత్వా=త్రాగి, ఉన్మత్తభూతం = వెఱ్ఱిగొన్నది-వివేకశూన్యమైనది, అగునని శేషము. కాలముచేతనే లోకులు పరాకునొందుటవలన దానిమహిమ వారెట్లు నెఱుంగనేరక యిట్లెల్ల నాచరించుచున్నా రని భావము.

చ అనుదినమున్ నశించుఁ బర కాయువు సూర్యుని రాకపోకలన్
ఘనబహుకార్యభారములఁ గాలము పోవుట గానరాదు సం
జననజరామయంబులును జావును జూచి భయంబు లేదు దు
ర్జనభువనంబు మోహమదిరారసవిహ్వాల మయ్యె నయ్యయో. 43

తా. సూర్యునియుదయాస్తమయములచే నాయువు మిక్కిలి నానాఁట క్షీణించుచున్నది. అయినను లోకులు జీవితార్థమై పెద్దకార్యములందు మునిగియుండుటచే కాల మట్లుబోవుచు నాయువును దగ్గించుచుండుటను విశేషించి పాటింపరు. పుట్టుక,

ముదిమి, యిడుమలు, చావు మొదలగు కష్టములం జూచియు దిగులునొందరు. పరాకు వలన లోకులబుద్ధి తడఁబడి యున్నది. లేకున్న వారు పిచ్చిగొనియుండ్లెల్లఁ జేయరు.

అవ. చెప్పినదానినే మఱొకరీతిని జెప్పుచున్నాఁడు.

శ్లో॥ రాత్రిః సైవ పునః స ఏవ దివసో మత్వా బుధా జన్తవో
ధావ న్త్యుద్యమిన స్తథైవ నిభృతప్రారబ్ధ తత్తత్క్రియాః।
వ్యాపారైః పునరుక్తభుక్తవిషయై రేవంవిధే నాముమా
సంసారేణ కదర్థితా వయ మహో మోహా న్న లజ్జామహే. 44

టీ. రాత్రిః=జరుగుచున్న రాత్రి, పునః=మరల, సైవ=అదియే-కడచినరాత్రివంటిదేయనుట, దివసః=ఇప్పుడు జరుగుచున్న దినము, పునః=మరల, సఏవ=అదియే-కడచిపోయిన దినమువంటిదే, (ఇతి=అని-), మత్వాపి=తెలిసియు, అబుధాః=ఎఱుకలేని, జన్తవః=ప్రాణులు, ఉద్యమినః=పూనికగలవారై, తథైవ=అట్లే-మునుపటివలెనే, నిభృత.. క్రియాః-నిభృత=దృఢముగా-లేక, రహస్యముగా, ప్రారబ్ధ=ఆరంభింపఁబడిన, తత్తత్క్రియాః సన్తః = ఆయాకార్యములుగలవారు అగుచు, ధావన్తి=పరుగిడుచున్నారు. జరుగుచున్న రాత్రియుఁ బగలును గడచిపోయినరాత్రిని బగటిని బోలినవేయని తెలిసియు నిందేమో విశేషము కలిగియున్నట్లు తలఁచి మునుపటికార్యములనె మరలఁబూనిచేయుఁదమకింతురనియర్థము. పునరుక్తభుక్తవిషయైః-పునరుక్తం యథాతథా=పునరుక్తముగా, భుక్త=అనుభవింపఁబడిన-మునుపటివేయైమరలమరల ననుభవింపఁబడిన, విషయైః=విషయములుగల, వ్యాపారైః = చేయుట్లచేతను-(ఏవ్యాపారమునందును మును దనుభవించిన విషయములే మరలమరల ననుభవింపఁబడుచున్నవిగాని విశేషమేమియు లేదనుట), ఏవంవిధేన=ఇట్టివిధముగల-ఇట్లునిర్వేదము కలిగించునదైన, అమునా సంసారేణ=ఈసంసారముచేతను, కదర్థితాః = ఎగ్గింపఁబడినవారమైన - నిరర్థకులుగాఁ జేయఁబడినవారమైన యనుట. వయం=మన మిట్లు చర్వితచర్వణముగా మునుపటి విషయములనే యనుభవించుకార్యములు సేయుటచేతను నిట్టివానివలన నిర్వేదావహమైన యీసంసారముచేతను వ్యర్థులమై మనప్రబతుకునకు లజ్జపడఁదగినవారయ్యును, మోహాత్ = అజ్ఞానమువలన, నలజ్జామహే = సిగ్గుపడకున్నారము, అహో=ఆశ్చర్యము, మోహమహిమచే నిస్సారులుగా మన మయ్యుండులకై లజ్జింపకుండుట మిక్కిలి యాశ్చర్యమని భావము.

ఉ. వచ్చినరాత్రులే తిరిగి వచ్చుట పోయినవాసరంబులే
వచ్చు టెఱింగి గూఢతరసవర్తనులై పునరుక్తకార్యముల్
నిచ్చలుఁ జేయుచున్ జనులు నిశ్చలవృత్తిఁ జరింతు రీభవా
భ్యుచ్చయరీతిచేఁ జెడి కుబుద్ధులు సిగ్గు వహింప రెంతయున్. 44

తా. ఇప్పుడు జరుగుచున్నరాత్రిగాని పగలుగాని కడచిన, పోయిన రాత్రినిఁ బగటిని బోలినవేకాని మఱి విశేషించిన వేమియుఁగావు. ఇట్లని తెలిసియు ప్రాణు లెఱుకమాలి యిందేమో విశేషముండునట్లు తలఁచి పనిపూని మునుపటి యాకార్యములనే మరల, జేయుటకుఁ బరుగిడుచున్నారు. ఇట్టికార్యము లేల? ఏవ్యాపారము నందును మున్ననుభవించినవిషయములే మరల ననుభవింపఁబడుచున్నవికాని వింత యేమియు లేదు. ఈ సంసారమో ఎంతయు నిర్వేదకరము, ఇట్టివ్యాపారములచేతను నిట్టి సంసారముచేతను గలిగిన మనబ్రతుకున కెంతో లజ్జింపవలసినవార మైనను అజ్ఞానమువలన లజ్జింపకుండుట యెంతయు వింతగా నున్నది.

అవ. లోకంబునఁ బురుషులకు ధర్మార్థకామమోక్షము లనెడి చతుర్విధపురుషార్థములు సంపాదించుటకు సాధనములుగా పరమేశ్వర పదధ్యానము, యజ్ఞము, అధ్యయనము, యశోవిత్తార్జనము, గురుశుశ్రూష, అంగనాలింగనము మొదలైనవి యాయాదానికిఁ దగునట్లు విహితములై యున్నవి, మేమో వానియం దొకటియుఁ గావించిన వారము గాము, కాన మాజన్మము నిరర్థకమైనదని సారెసారెకు శోకించువారలవచనము నభినయించి చెప్పుచున్నాఁడు.

శ్లో॥ న ధ్యాతం పద మీశ్వరస్య విధివత్సంసారవిచ్ఛిత్తయే
స్వర్గద్వారకవాటపాటనపటు ర్ధర్మోఽపి నోపార్జితః।
నారీపీనపయోధరోరుయుగళం స్వప్నేఽపి నాలిఙ్గితం
మాతుః కేవలమేవ యౌవనవనచ్ఛేదే కుఠారా వయమ్॥ 45

టీ. సంసారవిచ్ఛిత్తయే = సంసారమును నిర్మూలించుటకొఱకు-మోక్షప్రాప్తి కొఱకనుట, ఈశ్వరస్య=శివునియొక్క, పదం=అడుగు-పాదారవిందయుగళ మనుట, విధివత్ =శాస్త్రముచొప్పున, నధ్యాతం=ధ్యానింపఁబడినదికాదు. 'శమ్భుపాదా మ్బుజధ్యానం సాక్షాన్మోక్షైకసాధనమ్' అని యనేకపురాణేతిహాస సంహితావచనములచేత సాక్షాన్మోక్షసాధనముగా విధింపఁబడిన శంభుపదధ్యానము సేయమిచే తత్ఫలమైన మోక్షపురుషార్థమును మేము గడించినవారము కామైతిమని భావము. ఇట్లే ధర్మార్థములను సంపాదింపమికి శోకించుటను జెప్పుచున్నాఁడు. స్వర్గ... పటుః-స్వర్గద్వార=స్వర్గద్వారముయొక్క కవాట=తలుపును, పాటన=చీల్చుటయందు పటుః=సమర్థమైనదగు-ఇట స్వర్గము అపవర్గమునకును ఉపలక్షణముగా స్వర్గాపవర్గములను నిరాతంకముగాఁ జొరనిచ్చునట్టి దగు, ధర్మోఽపి=జ్యోతిష్టోమాది కర్మమును, న ఉపార్జితః=సంపాదింపఁబడినదికాదు. 'జ్యోతిష్టోమేన స్వర్గకామో యజేత' 'ధర్మాత్సుఖంజ్ఞానా న్మోక్ష మవాప్నుయాత్' ఇత్యాదిశ్రుతిస్మృతులందు స్వర్గాధి

సాధకముగాఁ బ్రతిపాదింపఁబడిన ధర్మము ననుష్ఠింపమిచే తత్ఫలమైన పురుషార్థములను మాకు సిద్ధింపవయ్యెనని భావము. నారీ...యుగళం - నారీ=స్త్రీలయొక్క పీన=బలుపుగల, పయోధర=స్తనములయొక్క, ఊరు=గొప్పదైన,యుగళం=జంట-బలితంపుగబ్బిగుబ్బచందోయియనుట-లేక, పీన=బలుపుగల, పయోధర=చన్నులయొక్కయు, ఊరు=తొడలయొక్కయు, యుగళం=జంట, అనియు నర్థము, స్వప్నే ఒపి=కలయందుఁగూడ, ఇఁక మేలుకొనియున్నప్పుడు చెప్పనేల యనుట. న ఆలిఙ్గితం=కౌఁగిలింపఁబడినది కాదు. సంసారే పటలాన్తతోయతరళే సారం యదేకం పరం। యస్యాయంచ సమగ్ర ఏవ విషయగ్రామప్రసక్తో జనః। తత్సౌఖ్యం పర తత్త్వవేదనమహానన్దోపమం మన్దధీః। కోవా నిన్దతి సూక్ష్మమన్మథకలా వైచిత్ర్యమూఢో జనః॥ మబ్బులచాలు చివరలోని నీటివలె నిలుకడలేని సంసారమునందు ఏది యద్వితీయమై మిక్కిలియుత్కృష్టమగు సారమో, విషయసమూహములనాశ్రయించిన యీజనుఁడు దేనికిఁ జాలినవాఁడో, పరబ్రహ్మానుభవజనిత మహానందముతో సాటియైన యాసౌఖ్యమును, సూక్ష్మములగు మన్మథకళా విచిత్రములను దెలియక నిందించు మందమతి యెవఁడు' అని కామశాస్త్రోక్తిప్రకారమున నుపాదేయమైన కామపురుషార్థము నొడఁగూర్చునదిగాఁ జెప్పఁబడిన యంగనాకుచ కుంభాలింగ నాదికముఁగూడ మేము చేసినవారము గాము గాన తత్ఫలమైనకామపురుషార్థమును మాకు సిద్ధింపదయ్యె నని భావము. అయితే కేవలం=మిక్కిలియు, మాతుః=తల్లియొక్క యౌవనవనచ్ఛేదే = ప్రాయమనెడి వనమును చీల్చుటయందు, వయం=మేము, కుఠారా ఏవ = గొడ్డండ్రమే-యౌవనము పుత్రోత్పత్తిపర్యంత మైనదిగాన మేము పుట్టి తల్లియౌవనమును బోఁగొట్టితి మింతేకాని మఱియేయర్థము సాధించినవారముగాము; కాఁబట్టిమాజన్మము నిరర్థకమె యని భావము.

ఉ॥ శ్రీరమణీయశంభుపదసేవ యొకర్చుట లేదు గోపుర
ద్వారకవాటపాటనసుకధర్మము సేయుట లేదు సుందరీ
హారికుచోరులబ్ధిఁ గలసైన నెఱుంగము మాతృయౌవనో
దారవనీకుఠారముఖమై జనియించినవార మిమ్మహిన్. 45

తా. సంసారము దూలునట్లు పరమేశ్వరపదధ్యానము సేయమిచే మోక్షమును బొందమైతిమి. స్వర్గము నిరాతంకముగాఁ జొరనిచ్చుధర్మమును గడింపకపోయితిమి. వగలాండ్రగబ్బిగుబ్బలను నూరువులను గలలోనైనఁ గౌఁగిలింపమిచే కామపురుషార్థమునకు దూరుల మైతిమి. కాన తల్లియొక్క ప్రాయము దూలించుటకొఱకే మేము జన్మించితిమి గాని మఱి యేపురుషార్థమును గడించుటకొఱకుఁ గాదు గాన నిరర్థక జన్ములమైతిమి.

శ్లో॥ నాభ్యస్తా భువి వాదిబృన్దదమనీ విద్యా వినీతోచితా
ఖడ్గాగ్రైః కరికుమ్భపీఠదళనై ర్నాకం న నీతం యశః।

కాన్తాకోమలపల్లవాధరరసః పీతో న చన్ద్రోదయే
తారుణ్యం గతమేవ నిష్ఫల మహో శూన్యాలయే దీపవత్॥ 46

టీ. భువి = పుడమియందు, వాదిబృన్దదమని=ప్రతివాదుల సమూహము నడంచునట్టిదియు, వినీత ఉచితా= వినయసంపన్నులైన సజ్జనులకుఁ దగినదియు, అగు, విద్యా = వేదశాస్త్రాదిరూపమైన విద్య, న అభ్యస్తా=అభ్యసింపఁబడినది గాదు, ఖడ్గ అగ్రైః = కత్తిమొనలచేత, కరి...దళనైః-కరి-ఏనుఁగులయొక్క, కుమ్భపీఠ=పీటల వంటి కుంభస్థలములను, దళనైః= చీల్చుటలచేత, యశః=కీర్తి, నాకం = స్వర్గమును గూర్చి నీతం న = కొనిపోఁబడినదిగాదు - కీర్తి యాకసము ముట్టునట్లు కత్తిగొని శత్రుగజకుంభములను జీల్పలేదని యర్థము, క్షత్రధర్మముచే లోకాంతరమునను బొగడ్తకెక్కునట్టికీర్తిని గడింపలేదని భావము. 'కీర్తిః స్వర్గఫల మాహు రాసంసారం విపశ్చితః' అనువచనమూంబట్టి స్వర్గసాధనముగాఁ బ్రతిపాదితమైనకీర్తి నార్జింపమిచే స్వర్గమును గలుగదనియు 'కింజన్మకీర్తింవినా' అనుటచే పుడమియందు కీర్తి లేనిచో జన్మమును సఫలముకాదనియు నాశయము. చన్ద్రోదయే=చంద్రుఁడుదయించునపుడు, కాన్తా...రసః-కాన్తా = ప్రియురాలియొక్క, కోమల=మృదువైన, పల్లవాధర = మోవిచిగురుయొక్క - చిగురువంటి క్రిందిపెదవియొక్క, రసః = రసము-అధరామృతమనుట, పీతః న = క్రోలంబడినదికాదు. కాఁబట్టి కామపురుషార్థమును గడింపలేదని భావము. 'మలయానిలచన్ద్రాద్యా స్తటస్థాః పరికీర్తితాః' అన్నట్లు చంద్రుఁడు తటస్థమైన శృంగారరసోద్దీపనవిభావ మగుటంజేసి చంద్రోదయ మిట చెప్పఁబడినది. తారుణ్యం=యౌవనము, శూన్యఆలయే=ఎవరు లేనియింటియందు, దీపవత్ = దీపము వలె - పాడుపడినయింటియందుఁబెట్టినదీపమువలె ననుట, నిష్ఫలమేవ = నిరర్థకముగానే, గతం = పోయినది. పాడుపడినయింటియుందలిదీప మెవ్వరికి నుపయోగింపమిచే నిరర్థకమైనట్లు యౌవనమును ఏపురుషార్థమును గడింపమిచే నిరర్థకమే యయ్యె నని యర్థము. అహో = అకటా!

చ. వలనుగ విద్య నేర్చి ప్రతివాదుల గెల్చుటలేదు కుంభికి
రళననిశాతఖడ్గముల కై దైవతలోకమునందుఁ గీర్తులున్
నిలుపుట లేదు చారురమణీమధురోష్ఠముఁ గ్రోలలేదు ని
ష్ఫలమయి జవ్వనం బరిగెఁగా పాడుగృహంబున దీపముంబలెన్. 46

తా. ప్రతివాదుల మూఁకలనడంపఁజాలినదియు వినీతులకు వలయునదియు నగు విద్యను గఱచినవారము గాము. వాఁడికత్తిమొనచేతఁ బగవారియేనుఁగులకుంభముల వ్రయ్య నడుముపీరత్వంబున మిన్నుముట్టినట్టికీర్తియుఁ బొందినవారము గాము. శృంగారరస మిగురొత్తు చంద్రోదయసమయమునఁ బ్రియురాలిచిగురాకువంటి నునుమోవి తేనియ నానినవారముగాము. ఇట్లు విద్యయులేక కీర్తియుఁ గానక సుఖమును బడయక పాడింట నెత్తినదీపమువలె మాజవ్వన మంతయు కట్టా! రిత్తవోయినది.

శ్లో॥ విద్యా నాధిగతా కళఙ్కరహితా విత్తంచ నోపార్జితం
శుశ్రూషాపి సమాహితేన మనసా పిత్రోర్న సమ్పాదితా।
ఆలోలాయతలోచనాః ప్రియతమాః స్వప్నేఽపి నాలిఙ్గితాః
కాలోఽయం పరపిణ్డలోలుపతయా కాకైరివ ప్రేరితః॥ 47

టీ. కళఙ్కరహితా=కళంకములేని-సప్రమాణమైన యనుట, విద్యా = విద్య, న అధిగతా = అభ్యసింపఁబడినది కాదు. విత్తంచ = ధనమును-త్యాగభోగసాధనమైన దనుట, న ఉపార్జితం = ఆర్జింపఁబడినది కాదు. 'యస్యాస్తి విత్తం స నరః కులీనః' 'ధనమార్జయ కాకుత్స్థ ధనమూలమిదంజగత్ । అన్తరం నాభిజానామి నిర్ధనస్య మృతస్యచ' ఇత్యాదివచనముల నుపదిష్టమైనయర్థార్జనములేమిచే దానివలనిఫలమును మాకు లేదనిభావము. సమాహితేన = ఎచ్చరికగల, మనసా = మనస్సుచేత. పిత్రోః = తలిదండ్రులకు, శుశ్రూషా = పరిచర్య, సమ్పాదితా న = చేయఁబడినది కాదు, 'మాతాపిత్రుసమం దైవం సర్వేషాం నహివిద్యతే । తస్మాత్సమర్చయే న్నిత్యం పితరౌ దేవరూపిణౌ' ఇత్యాదివచనములవలన పరమేశ్వరారాధనముతో సాటిగాఁ జెప్పఁబడిన పితృసేవయుఁ గావించినవారము గామనుట, ఆలోల ఆయతలోచనాః = చంచలములును విశాలములు నగు కన్నులుగల, యువతయః = జవరాండ్రు, స్వప్నేఽపి = కలయందును, ఆలిఙ్గితాః న = కౌఁగిలింపఁబడినవారుగారు. వట్టిమిథ్య యగుకలలోని సుఖమే లేనపుడు మేలుకొనియున్నప్పుడు నిజముగా ననుభవించుట కలుగనే కలుగదని చెప్పనేల యనిభావము. అయం = ఈ, కాలః = కాలము-ఈ జరుగుచున్న కాల మనుట, కాకైః ఇవ = కాకులచేతంబోలె, మాచేత నని శేషము, పరపిణ్డలోలుపతయా = ఒరులకూటియందలి పేరాస కలిగియుండుటచే, ప్రేరితః = కడపఁబడినది. ('ప్రేర్యతే' అనుచో కడపఁబడియున్నది. యని యర్థము).

చ. వినయవిశేషహృద్య లగుసద్విద్యలు నేర్చుటలేదు నీతిచే
ధనమును గూర్పలేదు తలిదండ్రులసేవయుఁ జేయలేదు చ
క్కనిచిగురాకుఁబోండ్లబిగికౌఁగిలియుం గలనైన లేదు గో
ష్ఠ్యున సమయంబు కాకులకుఁబోలె గతించెఁ పరాన్నభుక్తులన్.

తా. నిష్కళంకమైనవిద్య నభ్యసింపలేదు. త్యాగభోగసాధనమైన ద్రవ్యము నార్జింపలేదు. ఎచ్చరికతోడఁ దలిదండ్రులకు బరిచర్య సేయలేదు. వాలుఁగన్నులజవరాండ్ర గలనైనఁ గౌఁగిలింపలేదు, కాలమంతయుఁ గాకులవలెఁ బరులకూటిలోఁ బొట్టప్రోచికొనుచుఁ గడిపితిమి. కాని మఱేపురుషార్థమును గడింపమైతిమి.

అవ. కాలపరిపాకమును జెప్పుచున్నాఁడు.

శ్లో॥ వయం యేభ్యో జాతా శ్చిరపరిగతా ఏవ ఖలు తే
సమం యైః సంవృద్ధాః స్మృతివిషయతాం తేఽపి గమితాః।

ఇదానీ మేతే స్మః ప్రతిదివస మాసన్నపతనా
గతా స్తుల్యావస్థాం సికతిలనదీతీరతరుభిః॥ 48

టీ. వయం=మనము, యేభ్యః=ఎవరివలననుండి-ఏతలిదండ్రులవలననుండియనుట, జాతాః=పుట్టితిమో, తే=వారు, చిరపరిగతా ఏవ ఖలు=చాలకాలమునకు మునుపే మృతులైనవారలేగదా. ('చిరపరిచితాః' అనుచో చాలకాలమునకు మునుపటి పరిచయముగలవారనుట-వారితోడిపరిచయము పోయిచాలకాల మైనదనుట), యైఃసమం=ఎవరితోఁగూడ, సంవృద్ధాః=చక్కఁగాఁ బెరిఁగితిమో, తేఽపి=వారుకూడ, స్మృతివిషయతాం=స్మరణమునకు గోచరు లగుట-మనస్సులో తలఁచుకొనఁ బడుటను, గమితాః = పొందింపఁబడినవారైరి-మనస్సునఁదలంచుకొనఁబడువారేకానిపుడమిలోఁ జూచుటకు లేనివారనుట-మృతులైరనిభావము. ఇదానీం=ఇప్పుడు-ఈ వార్ధకదశయందనుట, (వయం = మేము), ప్రతిదివసం = ఒక్కొక్కదినమును - నాఁడు నాఁటికి, ఆసన్నపతనాః=సమీపించినపాటు గలవారును-నాశము సమీపించుచున్నవారు ననుట కాఁబట్టియే, సిక...తరుభిః-సికతిల = ఇసుకపాఱయైన, నదీతీర = ఏటిగట్టునందలి, తరుభిః = చెట్లతోడ, తుల్యఅవస్థాం = సమానమైనదశను, గతాః = పొందినవారును-అగు, ఏతే = వీరు-ఇట్టివారమైయునుట, స్మః = ఉన్నారము. ఇదియంతయూ కాలము సేఁతయే;మఱొకరి కిట్టిసామర్థ్య మెక్కడిదనిభావము. అలలుగొట్టుటచే నిసుకలోలఁగిపోవఁగా నందుమొలచినచెట్లు త్వరలోఁ బెల్లగిలికూలుచున్నవి. కావున నే నదీతీరమున కిచట 'సికతిల' విశేషణము. ఆచెట్లవలె నానాఁటఁ ద్వరలో నాశము సమీపించుచుండుటవలన వానితోడి సామ్య మిట సబద్ధము. అలం. ఉపమ.

ఉ. తాలిమి మాలి కన్న తలిదండ్రులఁ దోడ మెలంగువారలం
గాలము గోలుపుచ్చె నని కానరు ఘోరజరాభరార్తులై
తూలుచు నిత్యసన్నిహిత దుర్దశులై సికతాలగన్నదీ
కూలమహామహీజములకున్ సరివత్తురు మూఢమానవుల్. 48

తా. మనల, గన్నవా రుపోయి చిరకాలమైనది. మనమెవరితోఁగూడఁ బెరిఁగితిమో వారిపుడు తలంపునమాత్రమే యున్నారు. మేమో యిసుకపాఱైన యేటిగట్ల చెట్లవలె నానాఁటికి నాశము సమీపించుచు నిండె యున్నారము.

అవ. ప్రాణులకు విచారింపఁగా కొంచెమేనియుఁ దీఱుపాటు లే దనుచున్నాఁడు.

శ్లో॥ ఆయుర్వర్షశతం నృణాం పరిమితం రాత్రౌ తదర్ధం గతం
తస్యార్ధస్య పరస్య చార్ధ మపరం బాలత్వవృద్ధత్వయోః।

LIBRARY No.

శేషం వ్యాధివియోగదుఃఖసహితం సేవాదిభి ర్నీయతే
జీవే వారితరఙ్గచఞ్చలతరే సౌఖ్యం కుతః ప్రాణినామ్॥ 49

టీ. నృణాం=మనుష్యులయొక్క, ఆయుః=ఆయువు, వర్షశతం=నూఱుసంవత్సరములుగా, పరిమితం = కొలఁదిపెట్టఁబడినది-బ్రహ్మచేత నని శేషము, తదర్ధం=దానిసగము-ఏఁబదిసంవత్సరము లనుట, రాత్రౌ=రాత్రియందు, గతం=పోయినది-ఇంద్రియవ్యాపారము లడఁగియుండు నిద్రాదశచే గళితమైనదనుట, తక్కినదైన, పరస్యతస్య అర్ధస్య=తక్కిన ఆసగముయొక్క-మేలుకొని కడపు కడమ యేఁబదిసంవత్సరములయొక్కయనుట, అపరం=మఱియొక, అర్ధం = సగము-అనఁగా నిరువదియైదుసంవత్సరము లనుట, లేక, చకారమువలన 'తస్య అర్ధస్య అర్ధం; పరస్య అర్ధస్య అర్ధం' అని రెండుగా విభజించుకొని 'తస్య = అయేఁబదియొక్క, - అర్ధస్య = సగముయొక్క - అనఁగా నిరువదియైదింటియొక్క, అర్ధం = సగమును అనఁగా పంద్రెండున్నరయు, పరస్య అర్ధస్య = (అయేఁబదియొక్క) తక్కినసగముయొక్క, అర్ధం = సగమును పంద్రెండున్నరయు, బాలత్వవృద్ధత్వయోః = బాల్యవార్ధకములందు, గతం = పోయినది. బాల్యమునందు పంద్రెండున్నరయు వార్ధకమునందు పంద్రెండున్నరయుఁ బోయిన వనియర్థము- అజ్ఞానముతోఁగూడినబాల్యదశయందును, అశక్తితోఁగూడిన వార్ధకమునందును వ్యర్థముగాఁ జెఱి పంద్రెండున్నరసంవత్సరములు గడచిపోయెనని భావము. ఇట బాల్యవార్ధకము కాలనిర్ణయమందు రాత్రులు గణింపఁబడవు. పగళ్ళుమాత్రమే కైకొనఁబడినవి కాన చెఱి పంద్రెండున్నర యనఁగా నిది వట్టిపగళ్ళ మొత్తమే యగును. రాత్రులతోఁగూడ గణించిన చెఱి యిరువదియైదువత్సరము లగు నని యూహించునది. శేషం = తక్కినది-మిగిలిన యిరువదియైదువత్సరము లనుట; వ్యాధివియోగదుఃఖసహితంసత్ =రోగములయొక్కయు పుత్రకళత్రాదుల నెడఁబాయుటలయొక్కయు దుఃఖములతోఁగూడిన దగుచు, సేవాదిభిః=కొలువు మొదలైనవానిచేత-పొట్టపోసికొనుటకు విత్తవంతులఁగొలుచుటమున్నగు కష్టకర్మములచేత ననుట, నీయతే=కడపఁబడుచున్నది. కాఁబట్టి, వారి...తరే-వారితరఙ్గ=నీటికరుళ్ళవలె, చఞ్చలతరే=మిక్కిలియస్థిరమైన, జీవే=ఆయువునందు ప్రాణినాం=ప్రాణులకు, సౌఖ్యం = సుఖము, కుతః = ఎక్కడిది - ఎట్లును సుఖము లేదనుట. విచారింపఁగా ప్రాణులకు రవ్వంతసుఖముఁ బొందుటకును దీఱుపాటు లేదని భావము.

ఉ. ఆయువు నూఱువత్సరము ♦ లందు సగంబు నశించె నిద్రచేఁ
నాయువులలో సగంబు గత ♦ మయ్యెను బాల్యజరాప్రసక్తిచేఁ
బాయక తక్కినట్టిసగ ♦ బాలు గతించుఁ బ్రయాసవృత్తిచే
నాయువు చంచలం బగుటఁ ♦ బ్రాణుల కెల్ల సుఖంబు చేకుఱు

తా. మనుష్యులకాయుష్కాలము నూఱేండ్లకొలఁదిగా నేర్పఱుపఁబడియున్నది. అందు సగము (ఏఁబదియేండ్లు) ఇంద్రియవ్యాపారములేని నిద్రావశ గలరాత్రి యందు బోయినది. మిగతసగమునందు సగము (ఇరువదియైదేండ్లు) అజ్ఞానముతోఁ, గూడిన బాల్యముచేతను అశక్తితోఁగూడిన ముదిమిచేతను జరుపఁబడినది. మిగిలిన సగమో (యిరువదియైదేండ్లో) రోగములు వియోగములు మున్నగువానివలన దుఃఖములబడుచు నుదరపోషణమునకై కొలువుసేయుట మొదలైన కష్టములందుఁ గడపఁబడినవి. ఆయువో నీటికరుళ్ళవలె నతిచంచలమైనది. ఆదియు నిట్లు జరుపఁబడెనేని ప్రాణులకు సుఖము కలుగుట కవకాశ మెక్కడిది?

అవ. బాల్యాదిదశలను వరుసఁగా బొందుచు మనుజు లందఱును మృతిం జెందుచున్నారని యుపసంహరించుచున్నాఁడు.

శ్లో॥ క్షణం బాలో భూత్వా క్షణమపి యువా కామరసికః
క్షణం విత్తైర్హీనః క్షణమపి చ సమ్పూర్ణవిభవః ।
జరాజీర్ణై రఙ్గై ర్నట ఇవ వలీమణ్డితతను
ర్నరః సంసారాన్తే విశతి యమధానీయవనికామ్॥ 50

టీ. నరః=మనుష్యుఁడు-మనుష్యులెల్ల వారుననుట, నటఇవ=నర్తకునివలె, క్షణం=క్షణమాత్రమున-స్వల్పకాలమనుట, బాలః=బాలుఁడు, భూత్వా=అయి, క్షణమపి=క్షణముననే, కామరసికః=మన్మథునిచే రసజ్ఞుఁడైనవాఁడగు-శృంగార రసాభిజ్ఞుఁడగు, యువా=వయసుకాఁడు, అయి, క్షణం=క్షణములోన, విత్తైః=ద్రవ్యములచేత, హీనః=తక్కువయైనవాఁడు-దరిద్రుఁడనుట, అయి, క్షణమపిచ=క్షణముననే, సంపూర్ణవిభవః=పరిపూర్ణమైన ధనముగలవాఁడు, 'అర్థైర్విభవా అపి' అనివిభవశబ్దము ధనపర్యాయముగా నమరుఁడు, అయి, జరాజీర్ణైః=ముదిమిచే జీర్ణించిన-సంధులబిగిసప్పినట్టి యనుట, అఙ్గైః=అవయవములచేత, వలీ...తనుః-వలీ=ముడుతలచే, మణ్డిత=అలంకరింపఁబడిన గుర్తింపఁబడిన యనుట, తనుః = దేహముగలవాఁడును, అయి, నటుఁడు బాలుఁడుగాను, యౌవనవంతుఁడుగాను, ధనికుఁడుగాను, దరిద్రుఁడుగాను, వృద్ధుఁడుగాను నల్పకాలమున నాయావేషములు దాల్చినట్లు మనుష్యుఁడు నాయాబాల్యకౌమార్యాద్యవస్థలు స్వల్పస్వల్పకాలములే తాల్చినవాఁడై కడపట వార్ధకమునుజెంది యనుట, సంసార అన్తే=బాల్యయౌవనాదిరూపసంసారముయొక్క కడపట యని నరపక్షము-నాట్యప్రవర్తనాడంబరము కడపట యని నటపక్షము, యమ...యవనికాం-యమధానీ=యముని రాజధానియనెడు-సంయమనియనెడు, యవనికాం=తెరను, విశతి=చొచ్చుచున్నాఁడు-మృతుఁడగుచున్నాఁడనుట-తెరచొచ్చుచున్నాఁడని నటపక్షము. అలం. ఉపమ.

ఉ. బాలకుఁడై క్షణంబు యువభావయుతుండయి కొంతకాల ము
ద్వేలదరిద్రుఁడై క్షణము విత్తసమన్వితుఁడై క్షణంబు జీ
ర్ణాలసగాత్రుఁడై నటునిక్రియట్ల నటించి తుదిన్ నరుండు యా
మ్యాలయనామమైన తెరక్రియుండుఁ జొరంబడు సత్వరంబుగన్.

తా. మనుష్యుఁ డొక నర్తకునివలె నొకింతకాలము బిడ్డగాను, గొంతకాలము, కామసుఖము లనుభవించు పడుచువాఁడుగాను, గొంతకాలము దరిద్రుఁడుగాను, మఱికొంతకాలము సంపద పెంపారినవాఁడుగాను, గనఁబడి ముదిమిచే నంగములబిగి సడలి యొడలెల్ల ముడుతలుపడినవాఁడై యా నర్తకుఁ డాటతుదను దెరచొచ్చి మఱుఁగైనట్లు తాను సంసారము తుదను యమపురముసొచ్చి మాటుపడుచున్నాఁడు.

ఇది వైరాగ్యశతకమున కాలమహిమానువర్ణన మన్నది
పంచమదశకము.

భర్తృహరిసుభాషితము-యతినృపతిసంవాదవర్ణనము.

అవల నెవఁడేనొకఁ డొకానొకభాగ్యవశమునఁ గాల మిట్లు విషమమైనదని యెఱింగి విరక్తిఁ బొంది యతి యగునేని వాఁ డప్పుడు నిరపేక్షుఁడై జగజ్జాలమును గడ్డిపరకవలె జూచుచు రాజునను వర్తించుట రోసి యారాజుతో సంవాదముసేయ శక్తుండగును గాని మఱొక విధమున నట్లు శక్తుండు గానేరఁడు. కాఁబట్టి రాజునేని సరకుసేయ నంత నిరంకుశత్వముగల యతిభావ మవశ్యముం బడయువలయునని వివేకి జనులకుం దెలుపుటకై యతిసంవాదప్రకారముం జెప్పుచున్నాఁడు.

శ్లో॥ త్వం రాజా వయ ముప్యుపాసితగురుప్రజ్ఞాభిమానోన్నతాః
ఖ్యాత స్త్వం విభవైర్యశాంసి కవయో దిక్షు ప్రతన్వన్తి నః ।
ఇత్థం మానధనాతిదూర ముభయో రప్యావయో రన్తరం
యద్యస్మాసు పరాఙ్ముఖోఽసి వయమప్యేకాన్తతో నిఃస్పృహాః॥

టీ. త్వం=నీవు, రాజా=రాజవు, వయమపి = మేమును, ఉపా...న్నతాః- ఉపాసిత=సేవింపఁబడిన, గురు=గురువులచే లభించిన, ప్రజ్ఞా=కార్యాకార్యవివేకముగల బుద్ధియొక్క-లేక, త్రికాలగోచరబుద్ధి విశేషముయొక్క. అభిమాన = గర్వముచేత-అతిశయముచేతననుట, ఉన్నతాః=హెచ్చైనవారము, త్వం=నీవు, విభవైః = ఐశ్వర్యములచేత, ఖ్యాతః = ప్రసిద్ధుఁడైనవాఁడవు. నః=మాయొక్క, యశాంసి = కీర్తులను కవయః=విద్వాంసులు.

దిక్షు=దిక్కులయందు, ప్రతతిం=మిక్కిలి విస్తరింపఁజేయుచున్నది-కాఁబట్టి మేమును ప్రసిద్ధులమైనవారమే యనుట. ఇత్థం=ఈప్రకారముగ, మానద=శత్రువులమానము ఖండించువాఁడా, ఆవయోః ఉభయోరపి=మనయిరువురకును. అన్తరం=తారతమ్యము, న అతిదూరం=మిక్కిలి దవ్వైనదికాదు-మిక్కిలి యెచ్చైనదికాదనుట, ('మానధనాతి దూరమ్' అనుచో, మానధన=మానముచేతను ధనముచేతను, అతిదూరం = మిక్కిలి దవ్వయినది-అనగా మేము ప్రజ్ఞాభిమానము గలవారము నీవు ధనము గలవాఁడవు కాఁబట్టి మనయిరువురకుఁ దారతమ్యము మిక్కిలియుఁగలదని యర్థము), అస్మాసు= మాయందు, పరాఙ్ముఖః = ఆదరములేనివాఁడవు, అసి యది=అగుదువేని, వయమపి= మేముగూడ, ఏకాన్తతః = అత్యంతము, నిఃస్పృహాః = స్పృహలేనివారము - నీ యెడ నాదరము లేని వారము-లేక ఐహికవిషయములందు రక్తిలేని వారము.అనఁగా మాకు నైహికవిషయములం దావంతయు స్పృహలేదుగాన నీయనాదరమువలన మాకిసుమంతయుఁ బాధ లేదని భావము.

ఉ. రాజవు నీవు మేము గురుసత్కృపాకలిత ప్రతిభాభిమాన వి
భ్రాజితమహోన్నతాత్ములము నీ భవ్యధన ప్రథితుండ వీవు స
ద్రాజి నుతించు మా యశముదవ్వు సుమీ మనవాసి మమ్ము ని
ర్వ్యాజతఁ జూడవేని యనురాగము మాకును లేదు నీయెడన్.

తా. నీవు రాజవు మేమును గురుసేవచేఁ బడసిన ప్రజ్ఞావిభవముచే నతిశయించిన వారము. నీ వైశ్వర్యములచేఁ బ్రసిద్ధుండవు. మాకీర్తులను గవులచే నలుగడల వ్యాపితమై యున్నవిగాన మేమును బ్రసిద్ధులమే కాఁబట్టి నీకును మాకును దారతమ్యము విశేషముగాలేదు. నీవేయెక్కుడని తలఁచుకొని మాయెడ ననాదరము చూపుదువేని నీయందు మాకుఁగూడ నాదర మిసుమంతయు లేదు. మే మైహికవిషయము లన్నిటియందు రక్తియే లేనివారము గాన నీయనాదరమువలన మాకేమి నష్టియుఁ గలుగదుసుమీ.

అవ. చెప్పినవిషయమునే మఱియొకరీతిని జెప్పుచున్నాడు.

శ్లో॥ అర్థానా మీశిషే త్వం వయమపిచ గిరా మీశ్మహే యావదర్థం
శూరస్త్వం వాదిదర్పవ్యుపశమనవిధా వక్షయం పాటవం నః ।
సేవన్తే త్వాం ధనాఢ్యా మతిమలహతయే మామపి శ్రోతుకామా
మయ్యప్యాస్థా న తే చేత్త్వయి మమ సుతరా మేష రాజన్గతోఽస్మి॥

టీ. త్వం=నీవు, అర్థానాం=ధనములకు, ఈశిషే=ఈశ్వరుఁడగుదువు, వయమపిచ=మేమును, యావదర్థం=అర్థమువఱకు-అర్థమెంతో యంతవఱకుననుట, గిరాం= శాస్త్రవచనములకు, ఈశ్మహే = ఈశ్వరులగుదుము-సమస్తశాస్త్రార్థములను తెలియుదుమనుట, త్వం=నీవు, శూరః = శూరుఁడవు-శత్రువుల నడంచుటయందనుట.

నః=మాకును, వాది...పధా-వాది=ప్రతివాదులయొక్క, దర్ప = గర్వముయొక్క, వ్యుపశమనవిధౌ=అడంచువిధానమందు, అక్షయం=నశింపని, పాటవం=శక్తి, ఉన్నదని శేషము. త్వాం = నిన్ను, ధనాఢ్యాః=ధనాధిపతులు, సేవన్తే=కొలుచుచున్నారు, మామపి=నన్నును-మమ్మనుట, మతిమలహాతయే = బుద్ధిజాడ్యముయొక్క నివృత్తికొఱకు, 'యస్తుపర్యటతేదేశాన్ యస్తుసేవేతపణ్డితాన్ । తస్య విస్తారితాబుద్ధి స్తైలబిన్దురివామ్భసి' అనువచనమంబట్టి బుద్ధిశుద్ధినిమిత్తముగా జ్ఞానము బ్రాపించుట కనుట, శ్రోతుకామాః=విననిచ్ఛగించువారు-శుశ్రూషువు లనుట, 'గురుముఖాచ్ఛ్రోతవ్యమ్' అన్నట్లు మాముఖమువలన శాస్త్రశ్రవణము నభిలషించువారు, కొలుతురు. కాఁబట్టి, హేరాజన్=ఓరాజా, తే=నీకు, మయి=నాయందు, ఆస్థా నచేత్ =ఆస్థలేనియెడల, మమ=నాకు, త్వయిఅపి=నీయందును, సుతరాం = మిక్కిలియు, (న=కలుగదనుట-నీయందును నాకును ఆదరముకలుగదనుట,) అయితే, ఏషః=ఈనేను, గతః అస్మి= మఱొకచోటికిఁ బోవుచున్నాను, తాను నిరంకుశుఁ డగుటం దెలుపుటకై 'ఏషః' యన్నాఁడు.

చ. ధనపతి వీవు మేము వివిధశ్రుతిపుంజపదార్థతత్త్వశా
సనులము నీవు శూరుఁడవు ప్రచండతరప్రతివాదిగర్వభం
జనులము మేము నిన్ను ధనశాలురు మమ్ము భజింతు రాశ్రితుల్
వినయము సేయువేని పృథివీవర సాఁగెద మీఁతణంబునన్. 52

తా. రాజా! నీవు ధనములకు నధిపతివి, మేము శాస్త్రవచనములకు వానియశేష విశేషార్థములతోఁగూడ నధికారులము. పగతుర నడఁచుటయందు నీవు శూరుఁడవు. ప్రతివాదుల గర్వమడంచుటయందు మేమును జెడనిపటిమ గలవారము. నిన్ను ధనము గోరువారు గొలుతురు. మమ్ము మనఃకలుషములు నశించుటకు శాస్త్రములు వినఁగోరువారు సేవింతురు. కాఁబట్టి మనమిరువురము సమానులమే నాయందు నీకాదరము లేదేని నేను నిరపేక్షుఁడ నగుటచే నీయందు మిక్కిలియు నాకాదరము గలుగదు. కాన యిదె నే నొండొకచోటికిఁ బోయెద.

అవ. 'మఱొకచోటికిఁ బోయెద' మనుట యెట్లని యడుగఁగా మేము నిత్యసంతుష్టాంతరంగుల మగుటచే నెచటికిఁ బోయినను గష్టమేమియునుండ దనుచున్నాఁడు.

శ్లో॥ వయ మిహ పరితుష్టా వల్కలై స్త్వం దుకూలైః
సమ ఇహ పరితోషో నిర్విశేషో విశేషః।
స తు భవతు దరిద్రో యస్య తృష్ణా విశాలా
మనసి చ పరితుష్టే కోఽర్థవాన్ కో దరిద్రః॥ 53

టీ. ఓరాజా! వయం=మేము, ఇహ=ఇందు-లేక, యిపుడు, వల్కలైః=నారలచేత, పరితుష్టాః=తృప్తినొందినవారము, త్వం=నీవు, దుకూలైః=పట్టుపుట్టములచే, (పరితుష్టః=తృప్తినొందినవాఁడవు అని విపరిణామము.) ఇహ=ఇందు, పరితోషః=సంతోషము, సమః=నీకును మాకును సమానమే. విశేషః=విశేషము-నీకును మాకును భేదమనుట, నిర్విశేషః = విశేషములేనిది - భేదరహితమైనదనుట-మనమిద్దఱిసంతోషములకుఁ దారతమ్య మేమియు లేదనుట, కింతు=అయితే, యస్య = ఎవనికి, తృష్ణా=ధనాశ, విశాలా=విరివియైనదో, సః=వాఁడు, దరిద్రః=పేద, భవతు=అగుఁగాక-మఱొకఁడు దరిద్రుఁడు గాఁడనుట. ఎట్లనఁగా, మనసి=మనస్సు. పరితుష్టేసతి=తృప్తిఁబొందిన దగుచుండఁగా, కః=ఎవఁడు, అర్థవాన్=ధనవంతుఁడు, కః=ఎవఁడు. దరిద్రః=పేదవాఁడు-ఎవఁడును గాఁడనుట, మనస్సు తృప్తినొందియుండఁగా లాభాలాభములు రెండును సమానములే యగుటంజేసి యట్టిమనస్సుగలవాఁడు ధనికుఁడును గాఁడు దరిద్రుఁడును గాఁడనిభావము. మేము నట్టివారమే కాన మరెచటికిఁ బోయినను మాకును గష్టములేదని భావము.

చ. కలితదుకూలవస్త్రములు కట్టిననీకును జీర్ణవల్కలం
బులు ధరియించుమాకును బ్రమోదము తుల్యము లేదు వాని యు
గ్గల మగుతృష్ణ యెవ్వనికిఁ గాఢదరిద్రుఁడు వాఁడు లేమియుం
గలిమియు నేల సమ్మదవిశేషస్వరమానసు లైనవారికిన్. 53

తా. రాజా! మాకు నారలచేతనే తృప్తి. నీకుఁ బట్టుపుట్టములచేఁ దృప్తి. కాన మనయిరువురసంతోషములును సమానములుగానే యున్నవి గాని వానియం దేతారతమ్యమును గానము, ఎవనికి ద్రవ్యమందుఁ బేరాసయో వాఁడు దరిద్రుఁడుఁ గాని, మనస్సు తృప్తినొందియుండువానికి ద్రవ్యమును లేదు దారిద్ర్యమును లేదు.

అవ. అయినను శరీరయాత్ర దుర్జనులను గొలువక యే మఱొకవిధమున జరుపఁగూడదను గాన నాదుర్జనులు మాయెడల వినయములేక నడచుకొన్నయెడల దానిని మేము సైఁపజాల మనుచున్నాఁడు.

శ్లో॥ ఫల మల మశనాయ స్వాదు పానాయ తోయం
క్షితి రపి శయనార్థం వాససే వల్కలం చ।
నవధనమధుపానభ్రాన్తసర్వేన్ద్రియాణా
మవినయ మనుమన్తుం నోత్సహే దుర్జనానామ్॥ 54

టీ. ఫలం = పండు, అశనాయ = (శరీరధారణమునకైన) భోజనముకొఱకు, అలం=చాలును, స్వాదు=తియ్యని, తోయం=నీరు, పానాయ=(దప్పినడంచుటకై) త్రాగుటకు చాలును, క్షితిరపి=భూమియు, శయనార్థం = పరుండుటకు, చాలును,

వల్కలంచ=నారయూ, వాసకే=(కట్టుకొనుటకై) పుట్టముకొఱకు, చాలును. ('శయన మవనిపృష్ఠం వల్కలేవాససీచ, అనుచో.అవనిపృష్ఠం=భూతలము, శయనం=పడుక, వల్కలే రెండునారలు, వాససీచ = రెండువస్త్రములు - పడుకకు రిత్తనేలయుఁ గట్టుకొనుటకు రెండునారపట్టలును జాలు నని యర్థము.) కాఁబట్టి, నవ...యాణాం-నవ=క్రొత్తగాఁ గలిగిన, ధన=ద్రవ్య మనెడి, మధుపాన = మద్యముఁ ద్రాగుట చేత, భ్రాన్త=దారితప్పిన-తడఁబాటునొందిన, సర్వే=సమస్తమైన, ఇన్ద్రియాణాం=ఇంద్రియములు గలవారికి-మద్యము ద్రాగుటచే నెట్లో నడిమంతరమున వచ్చినధనము చేతను అట్లే యింద్రియములు తడఁబడునుగనుక నవధనము మద్యపానములోఁ బోల్పఁబడినది, ఇట్టివారైన, దుర్జనానాం=దుష్టులయొక్క, అవినయం=అడఁకువలేమిని-ఉద్ధతినుట, అనుమన్తుం=అంగీకరించుటకు, న ఉత్సహే = ఉత్సహింపను-పూననుట. బ్రదుకుటకు గత్యంతరముండఁగా వారియుద్ధతిని సైచుకొనవలసినదేలయని భావము.

చ. ఫలములు చాలు జీవికకుఁ ద్రావమునేయు జలంబు చాలు వ
ల్కలములు చాలుఁ గట్టుట కిలాతలముల్ శయనింపఁ జాలు ని
ష్ఫలనవవిత్తశీధురసపానవిజృంభితమోహలీన చి
త్తు లగు నికృష్టభూపతులదుర్ణయ మించుకయున్ సహింతునే. 54

తా. దేహధారణమునకై భుజించుటకుఁ బండ్లు చాలును. దప్పితీఱఁ ద్రావుటకు దియ్యనినీరుచాలును. పరుండుటకు వట్టినేల చాలును. కట్టుకొనుటకు నారలుచాలును. ఇట్లు దుర్జనులను గొలువకయే దేహయాత్ర జరుపుటకు నయితికలిగియుండఁగా నడిమంతరపుసిరిచేఁ గన్నుఁగానక కల్లుద్రాగినవానివలె నింద్రియములెల్లఁ దడఁబడుచుండు దుర్జను లుద్ధతిం జూపిరేని దాని నెట్లును సైఁపఁజాడను.

అవ. ఈ యర్థమునే శ్లోకవిధముగఁ జెప్పుచున్నాఁడు.

శ్లో॥ *అశ్నీమహి వయం భిక్షా, మాశావాసో వసీమహి
శయీమహి మహీపృష్ఠే, కుర్వీమహి కి మీశ్వరైః॥ 55

టీ. వయం=మేము, భిక్షాం=భిక్షాన్నమును, అశ్నీమహి=భుజింతుము. ఆశావాసః=దిక్కుల నెడిపుట్టమును, వసీమహి=కట్టుకొందుము-దిగంబరుల మగుదుమనుట,

* ఇందుఁ బ్రతిపాదింపఁబడిన స్థితియే బ్రహ్మనిష్ఠుల లక్షణము. ఇదియే 'యేన కేన చిదాచ్ఛన్నో యేనకేనచిదాశిత.। యత్రక్వచన శాయీ స్యాత్తందేవా బ్రాహ్మణం విదుః' అని మహాభారతోద్యోగపర్వమునను, 'సంవీతో యేనకేనాశ్న న్భక్ష్యం వాభక్ష్యమేవవా। శయానో యత్ర కుత్రాపి సర్వాత్మా ముచ్యతేఽత్ర సః', అని శివగీతయందును జెప్పఁబడియున్నది.

మహీపృష్ఠే=భూతలమున-నట్టి నేలమీఁద ననుటఁ శయీమహి = పరుండుదుము. కాఁబట్టి, ఈశ్వరైః=అధిపతులతో-రాజులతో, కిం=ఏమి, కుర్వీమహి = చేయఁగలము - వారివలన మాకేమియుఁ బ్రయోజనము లేదని భావము.

తే. కోరి భిక్షాన్న మారగించెదము మేము
కట్టెదము దిక్కు లనియెడి కలితశాటిఁ
బవ్వళించెద మిల యను పాన్పుమీఁద
నేమికార్యము మాకు నరేంద్రులందు. 55

తా. బిచ్చమెత్తి పొట్టఁ బ్రోచికొందుము. దిక్కులనే వలువగాఁ గట్టుకొందుము. నట్టినేలమీఁదఁ బరుండుము. ఇట్టిమాకు రాజులతోఁ బనేమియు లేదు.

అవ. తాము రాజును దర్శించుటకుఁ దగువారము కామని తెలుపుమిషచే నాతని నిందించుచున్నాఁడు

శ్లో॥ న నటా న విటా న గాయకా, నచసభ్యేతరవాదచుఞ్చవః ।
నృపమీక్షితు మత్ర కే వయం, స్తనభారానమితా నయోషితః॥

టీ. వయం=మేము, నటాః=నటులము, న=కాము-వివిధవేషములు ధరించి విచిత్రనాట్యములచే నయనానందము గూర్చువారము గామనుట, విటాః=విటులము, ముఖస్తుతులు సేయువారము-లేక, నాయకునకు నాయిక ననుకూలింపఁజేయు*ఏకవిద్యు లగు విటులమనియు నర్థము న=కాము, గాయకాః=పాడువారము-సంగీతకుశలులమై కర్ణానందము సేయువారమనుట, న=కాము, సభ్యే...చుఞ్చవః-సభ్య ఇతర=సజ్జనుల కంటె నితరులైనవారియొక్క-ఏవగింపుమాట లాడువారే కాని శాస్త్రసంవాదులు కానివారనుట, ఇట్టివారియొక్క, వాద=వాక్యములచేతఁ చుఞ్చవః = సమర్థులమైన వారము-మనస్సునకు వినోదముకలిగించు హాస్యకారుల మనుట, న = కాము. ('నపర ద్రోహనిబద్ధబుద్ధయః' అనుచో ఇతరులును ద్రోహము సేయుటయందు చిక్కులకట్టఁబడిన బుద్ధులు గలవారు, న=కాము. అనియర్థము), స్తనభారఆనమితాః=చన్నులబరువుచేఁ గొంత వంగిన, యోషితః=స్త్రీలును, న = కాము, సంరంభసంభోగమునకుఁ దమి కొల్పువారమును గామనుట, కాఁబట్టి, నృపం=రాజును, ఈక్షితుం = చూచుటకు

---

* నాయకునకు నాయిక ననుకూలించుటయందు సహాయులగువారు పీఠమర్దన, విట, చేట, విదూషకు లని నలుగురు. అందు, 'కిఞ్చిదూనః పీఠమర్దః ఏకవిద్యో విటః స్మృతః। సన్ధానకుశల శ్చేటో హాస్యప్రాయో విదూషకః' ప్రధాననాయకునికి గుణములందుఁ గొంతతక్కువయయినవాఁడు పీఠమర్దుఁడు. నాయకుని కుపయుక్తములగునృత్త గీతాదివిద్యలయందు దొకవిద్యమాత్ర మెఱింగినవాఁడు ఏకవిద్యుఁ డనంబడు విటుఁడు. తక్కిన వారిలక్షణములు సుగమములు.

దర్శనముఁ జేయుటకనుట, అత్ర ఇందు - ఈ చెప్పఁబడిన నటవిటాదులందు, వయం = మేము, కే = ఎవ్వరము - వారిలో నెవ్వరును గామనుట, వారిలో నొకరుగా నుందుమేని రాజదర్శనమునకు యోగ్యులగుదుమని భావము. రాజు అసభ్యులకే యవకాశ మొసంగును గాని సభ్యులకు నొసంగఁడని తన్నింద సూచితమగుచున్నది. ('నృపసద్మని నామకే వయమ్' అనుచో నృపసద్మని = రాజునింట, వయం = మేము, కేనామ = ఎవర మగుదుము - ఎవ్వరును గామనుట, ఎందుకును గొఱగామని భావము)

క. విటగాయక వైతండిక

నటజనులము గాము పృథు ఘనస్తన నమితో

త్కటవారకాంతలము గా

మటుగావున నృపునిఁ జూడక నగునే మాకున్. 56

తా. రాజుదర్శనముం బడయుటకుఁ గంటి కింపుగా, వేసములు వైచి వింత లుగా నాడు నటులైనను, నాయిక ననకూలించుటయందు సాయపడు విటులైనను, జెవికింపుగాఁబాడు గాయకులైనను, ముఖస్తుతులు మదికింపుగాఁ బ్రేలుచుండువారైనను రతిసుఖ మొసంగు బలితంపుగబ్బిగుబ్బలాండ్రయినను గావలయు, వీరియందు మేమె వ్వరమును గాము. కాన రాజును దర్శింప మేము దగువారము కాము.

అవ. రాజనిందయే నాలుగుశ్లోకములు విస్తరించుచున్నాఁడు.

శ్లో॥ విపులహృదయై ర్ధన్యైః కైశ్చి జ్జగ జ్జనితం పురా

విధృత మపరై ర్దత్తం చాన్యై ర్విజిత్య తృణం యథా।

ఇహ హి భువనా న్యన్యే ధీరా శ్చతుర్దశ భుఞ్జతే

కతిపయపురస్వామ్యే పుంసాం క ఏష మదజ్వరః ॥ 57

టీ. విపులహృదయైః = ఉదారములైనమనసులు గలవారగు, కైశ్చిత్ ధన్యైః = కొందఱు ధన్యులచేత - ధన్యాత్ములగు ప్రజాపతులచేత ననుట, పురా = ముందు - సృష్టి కాలమందనుట, జగత్ = జగము, జనితం = పుట్టింపఁబడినది. అపరైః = మఱికొందఱి చేత - పాలకులైన విష్ణువు మొదలైనవారిచేత, విధృతం = పాలింపఁబడినది. అన్యైః = మఱియితరులచేత - పరశురామాదులచేతననుట, విజిత్య = జయింపఁబడి, తృణంయథా = గడ్డివలె, దత్తం = (బ్రాహ్మణులకు) ఒసంగఁబడినది, ఇహహి = ఇందే - ఈలోకమందే యనుట' అన్యే ధీరాః = ధీరులైన మఱికొందఱు - బలిప్రముఖులనుట, చతుర్దశ భువనాని = పదునాలుగు జగములను, భుఞ్జతే = అనుభవించుచున్నారు - ఇప్పుడు ననుట, కతిపయ పురస్వామ్యే = కొన్నిపట్టణములయొక్క యధిపతిగా నుండుటయందు - కొన్నిపట్ట ణము లేలఁగలుగఁగానే యనుట, పుంసాం = మనుష్యులకు, ఏషః = ఈకనఁబడుచున్న, మదజ్వరః = మద మనెడి జ్వరము - దర్పాతిశయ మనుట - మదము బుద్ధిభ్రంశముకలిగిం

చుటచే జ్వరముగా రూపింపఁబడినది, కః = ఏమి, ఎందుల కనుట, వారల కీ పెను గర్వమువలనఁ బ్రయోజనము లేదని భావము.

ఉ. అంచితబుద్ధు లైనమనుజాధిపతుల్ జగ మెల్లఁ దొల్లి ని
ర్మించిరి దానిఁ గొందఱు భరించిరి యిచ్చిరి గొంద ఱర్థికి
న్నించి జగంబు లన్నియును నెమ్మి భుజించుచుఁ గొందఱుండఁగాఁ
బంచపట్టణేశుల కశపాకమదజ్వర మింత యేటికిన్. 57

తా. ఈ జగత్తు మొదట నుదారమనస్కు లగు కొందఱు ధన్యులచే సృజింపఁబడినది. పిదప మఱికొందఱిచే నిది పాలింపఁబడినది. అవ్వల మఱికొందఱు దీనిని జయించి గడ్డిపరకవలె దానము చేసిరి. ఇప్పుడు మఱికొందఱు ధీరులు పదునాలుగు లోకములను బాలించుచున్నారు. మహాత్ము లిట్లుండగా నేవో నాలుగయిదు పట్టణము లేలునంతపదవి కలిగినా మనుజులు మదాంధు లయి కన్నుఁ గానకుందురు.

శ్లో॥ అభుక్తాయాం యస్యాం క్షణమపి న యాతం నృపశతై
ర్భువ స్తస్యా లాభే క ఇవ బహుమానః క్షితిభృతామ్।
తదంశస్యాప్యంశే తదవయవలేశేఽపి పతయో
విషాదే కర్తవ్యే విదధతి జడాః ప్రత్యుత ముదమ్॥ 58

టీ. నృపశతైః=వందలకొలఁదిరాజులచేత, యస్యాం = ఏది-ఏభూమి యనుట, అభుక్తాయాం సత్యాం=అనుభవింపఁబడనిదగుచుండఁగా, క్షణమపి=క్షణమంతకాలమైనను, న యాతం=జరుపఁబడదో-ఏది క్షణకాలమైనను రాజులనేకులచే నేలఁబడకుండినది కాదో యనుట-దీనిని ప్రతిక్షణమును రాజులు పెక్కండ్రు నేలుచునే యుందురో యని భావము, తస్యాః భువః=ఆభూమియొక్క, లాభే = ప్రాప్తియందు-క్షణముసేపుకూడ నవకాశములేక పెక్కండ్రురాజులచే ననుభవింపఁబడుచునే యుండునట్టిభూమిని బడయుటవలన ననుట, క్షితిభృతాం=రాజులకు, బహుమానః=ఉత్కర్షము-పేర్మి, క ఇవ=ఏమిదా-ఏమియు లేదనుట-అందఱికి నిది సాధారణమై యుండుటచే నేరాజునకును దీనివలన నొకయతిశయము కలుగదని భావము. అయితే, తదంశస్య= ఆభూమిలోని భాగముయొక్క, అంశేఽపి = భాగమునందును, తదవయవలేశేఽపి= తత్=ఆభాగముయొక్క, అవయవ=ఒకకొంతభాగముయొక్క, లేశేఽపి=ఒక్కింతయందును - రవ్వంతమాత్ర మైనదియొక భూలేశమునందు ననుట, పతయః = అధిపతులు-రాజులు, విషాదే=దుఃఖము, కర్తవ్యేసతి=చేయఁదగినదై యుండఁగా-మిక్కిలి కొంచెమైన భూభాగమునకే మన మధిపతులైతిమిగదా యని దుఃఖపడవలసియుండఁగా ననుట, జడాః సన్తః = మందులై - బుద్ధిహీనులై యనుట, ప్రత్యుత = విపరీతముగాఁ విషాదపడుటకు మాఱుగా ననుట, ముదం=సంతోషమును, విదధతి=చేయుదురు.

భూమియో పెక్కండ్రచే నెడతెగక భుజింపఁబడుచుండునది. అదియును బూర్ణముగాఁ గాక అందు నేదోయొకపాలలో, బాలుగాని, ఆపాలలోనొక పాలైనచోటిలో నేదోయొకమూలగాని తమ కేలుటకుఁ గలిగెనా యిసీ! పెక్కండ్రచే భుజింపఁబడిన దానిలోని పాలిలోను మిక్కిలి యల్పంతిపాలికే మనము పతులమైతిమే యని దుఃఖింపక మనము రాజులమని యుబ్బుచున్నారు. వీరియవివేక మే మనవచ్చునని యాశయము. 'ప్రత్యేతే త్యక్తే వైపరీత్యే' అని గణవ్యాఖ్యానము.

చ. ఎడ నిమిషంబు లేక ధరణీశశతంబు భుజించుచున్నయి
పృథివి లభించినన్ మహిమఁ బొందుదు రాజుల నేల తున్కలో
నడరు లవంబులోఁ దునియన్ గొని నొకమూలకు నాథులైనవా
రడలక వైపరీత్యమునఁ హర్షముఁ జెందుదు రెంత మందులో. 58

తా. భూమండలమంతయుఁ బ్రతిక్షణమును పెక్కండ్రు రాజులచే నేలంబడుచునేయుండునది కాని వారు దాని నేలనిక్షణ మొకటియును లేదు. కాఁబట్టి యిట్టి భూమియంతయుఁ గలిగినను రాజులకేమతిశయమును గలుగదు. ఇట్టిభూమిలోని భాగములో నొక పాలుగాని, యాపాలిలోని యొకపాలుయందొకనొకమూలగాని యేల గలిగినంతనే మూఢులు కొంద ఱంతయల్పమునకుఁ దాము పతులైనందులకు నగచుటకు మాఱుగా మిక్కిలి యుబ్బఁగొందెదరు. ఏమి వీరియవివేకము!

అవ. క్షుద్రులగు రాజులవార్త యటుండఁగా వారిని యాచించి బ్రతుకువారు వారికంటెఁ బరమక్షుద్రులని చెప్పుచున్నాఁడు.

శ్లో॥ మృత్పిణ్డో జలరేఖయా వలయితః సర్వోఽప్యయం నన్వణుః
స్వాంశీకృత్య సఏవ సంయుగశతై ర్రాజ్ఞాం గణై ర్భుజ్యతే।
నో దద్యు ర్దదతేఽథవా కిమపి తే క్షుద్రా దరిద్రా భృశం
ధిగ్ధిక్తాన్ పురుషాధమాన్ ధనకణాం వాఞ్ఛన్తి తేభ్యోఽపియే॥ 59

టీ. జలరేఖయా = సముద్రాకారముగానుండు నీటిరేకచే, వలయితః = చుట్టఁబడినది–ముద్దగాఁ గూర్పఁబడిన యని యర్థాంతరము, అయం = ఈ, సర్వోఽపి=సమస్తమునైన, మృత్పిణ్డః = భూమియనెడి మట్టిముద్ద – నీటిచేఁ గూర్పఁబడిన మట్టిముద్దయుం బోలె సముద్రజలముచేఁ గూర్పఁబడిన మట్టిముద్దయగు నీపుడమి యని చమత్కారము ధ్వనించెడి, భూమిని మృత్పిండ మనుట అతిశయము కామిని చూపుటకొఱకు; జలరేఖచే వలయితమనుట కొలఁదిఁ యిడరానిదికాక యొకకొలఁదికి లోనైనదని తెలుపుటకొఱకు నని తెలియనది. ఇట్టిభూమి, అణుఃనను=అణువేకదా–మిక్కిలియు స్వల్పమేయగుననుట, సఏవ = అదియే – అట్టి యతిస్వల్పమైన మృత్పిండ మాత్రమేయనుట, రాజ్ఞాంగణైః = రాజులగమూహములచేత, సంయుగశతైః = హింసాప్రచురములైన వందల

కొలఁదిలేని యుద్ధములచేత, స్వాంశీకృత్య=తమతమ భాగములుగాఁ జేయఁబడి - తమతమ సొంతభాగములుగా భాగించుకొని యనుట, భుజ్యతే = అనుభవింపఁబడుచున్నది. 'స్వాంశీకృత్య తమేవ సజ్జనశతై రాజ్ఞాం గణా భుఞ్జతే' అనుచో రాజులసమూహములు వందలకొలఁదియుద్ధములచే దానినే తమతమవిగాఁ జేసికొని యనుభవించుననియర్థము.) తే=వారు-భూమి సంతయుఁగాక నందులో నొకానొకపాలును బొందుటకై యనేక ప్రాణులను జంపునట్టి యారాజులు, కిమపి=కొంచెమైనను, నో దద్యుః=(ఇక) ఇయ్యరు, అథవా=లేక, నో దదతే=ఇప్పుడిచ్చుచున్నవారును గారు. కాఁబట్టి, భృశం=మిక్కిలి క్షుద్రాః=నీచులును, దరిద్రాః=పేదలును, అగుదురు, అనేక యుద్ధములంబడి యార్జించినమృత్పిండమును ననుభవించువారగుటచే క్షుద్రులును, దానియందుగూడ నంశములే గలవారుగాన దరిద్రులునని భావము. కావుననే యొకరికిప్పుడును బెట్టరు, మఱెప్పుడును బెట్టఁబోరు అని యర్థము. తేభ్యోపి=ఇట్టివారివలనఁగూడ, యే=ఎవరు, ధనకణం=ద్రవ్యలేశమును-అధికముగా నొసంగు దాతృత్వము లేమిచే అత్యల్పధనము ననుట, వాఞ్ఛన్తి=కోరుదురో, తాన్ పురుషాధమాన్=ఆ నికృష్టమనుష్యులను-అట్టి వారింగూర్చి యనుట, ధిక్ ధిక్=ఛీఛీ-మోఁచేతిక్రింది నీటిని ద్రాగునట్లు అతినీచమైన యిట్టియాచన సేయువారా రాజులకంటెఁ బరమనీచులు గాన ఇమ్మడిగా వారు నింద్యులని భావము. తమతమ కాలినపొట్ట ప్రోచికొనుటయే ప్రయోజనముగాఁ జేసి పురుషాధములను గావించుక్షుద్రయాజ్ఞను దూలఁబుచ్చి స్వతస్సిద్ధానందముచే నేకలంక లేని నెమ్మది నొందించి పురుషోత్తములను గావించు యతిత్వమే బ్రదుకుఁదెరువుగాఁ గయికొనవలయునని భావము.

చ. తగ జలరేఖచే వలయితంబగు కొంచెపు మంటిముద్దకై
జగడము లాడి యోడి పెలుచన్ విభజించి భుజించుచున్నదు
ర్భగనృపు లిచ్చువారె కలఁతపం గడు నీచులు వారియందు నొ
ప్పుగ ధనలేశకాంక్ష గల పూరుషులుం గడుహీనులే కదా. 59

తా. ఈ పుడమి వట్టిపెనుమట్టిముద్దయేకాని వేఱుకాదు. అదియును గొలఁది లేనిదికాక నలుగడల సముద్రజలములచేఁ జుట్టఁబడి కొలఁదికి లోనైయున్నది. అది యంతయును మొత్తమునకు మిక్కిలియు స్వల్పమైనదే. ఏలనఁ బెక్కురాజులు లెక్క-లేనియుద్ధము లాడి దానిని దమతమవిగా రచించుకొని యనుభవించుచున్నారు. వారట్లామట్టిపెళ్ళకై యటు పోట్లాడినవారుగాన క్షుద్రులును, అదియును బూర్ణముగా గాక యందొక్కొక్కపాలే గలవారుగాన దరిద్రులునగుదురు. కాన వారొకరి కిప్పుడును బెట్టరు; ఇఁక బెట్టువారును గారు. అట్టివారిని బోయి యాచించుహీనులు వారికంటె నీచులుగాన మఱిమఱి నిందింపదగినవారే యగుదురు.

అవ. వేయేల, వానిజన్మమే సార్థకమనుచునిగమించుచున్నాఁడు.

శ్లో॥ స జాతః కోఽప్యాసీ న్మదనరిపుణా మూర్ధ్ని ధవళం
కపాలం యస్యోచ్చై ర్వినిహిత మలఙ్కారవిధయే।
నృభిః ప్రాణత్రాణప్రవణమతిభిః కైశ్చి దధునా
నమద్భిః కః పుంసా మయ మతులదర్పజ్వరభరః॥ 60

టీ. యస్య=ఎవనియొక్క, ధవళం=తెల్లనైన, కపాలం=తలపునుక, మదనరిపుణా=మన్మథునికి శత్రువైనశివునిచేత, ఉచ్చైః=పొడవుగా-అన్నిటికంటె నతిశయించినదిగా, మూర్ధ్ని=శిరస్సునందు, అలఙ్కారవిధయే=భూషణముగా విధించుటకొఱకు-సొమ్ముగాననుట, వినిహితం=పెట్టుకొనఁబడినదో-శివుఁడు కపాలశేఖరుఁడుగావునను యుద్ధమున హతులైనవారి కపాలముల నతఁడు సొమ్ములుగాఁ దాల్చుటం జేసియు నట్టివనిపునుక నాదేవుండు సొమ్ముగాఁ దలయందుఁదాల్చునోయని యర్థము. *సః=అ, కోఽపి=ఒకానొకఁడే, జాతః ఆసీత్=జన్మించినవాఁడయ్యెను-సఫలమైన జన్మముగలవాఁడయ్యెను-తక్కినవారిజన్మములు సఫలములైనవి గావని యర్థము. అయితే,అధునా=ఇప్పుడు,ప్రాణ...మతిభిః-ప్రాణత్రాణ=తుచ్ఛములైన ప్రాణములను రక్షించుకొనుటయందు, ప్రవణ=ఆసక్తమైన, మతిభిః = మనస్సులు గలవారును, కావుననే,నమద్భిః=నమస్కరించువారును.అగు,కైశ్చిత్=కొందఱు, నృభిః=మనుష్యుల, చేత-కొందరుమనుజులు బ్రతుకుకొఱకుఁ దమకు మ్రొక్కినట్టి కారణముచేత ననుట, ఇచట హేతువునందుఁ దృతీయ,పుంసాం=మనుష్యులకు, అయం= ఈ,అతుల...భరః అతుల=ఎనలేని,దర్ప=గర్వమనెడి,జ్వరభరః =జ్వరాతిశయము-మిక్కుటపుజ్వరమువలె తబ్బిబ్బుపఱుచుగర్వమనుట, కః=ఏమి-ఎందులకనుట, మరణించినపిదపఁగూడ నెవని శిరసు ఆదరపూర్వకముగా మిక్కిలి యుపాదేయ మగునో వానిజన్మమే సార్థకము. వాఁడే పురుషోత్తముఁడు. తక్కినవారెల్ల నిష్ఫలజన్ములును బురుషాధములు నగుదురని భావము.

చ. అతఁడు సుజన్ముఁ డెవ్వని సరోమంచిత శుభ్రకపాల ముద్రిజా
పతి కుతుకంబుతోడఁ దలకపై ధరియించె విభూషణంబుగా
క్షితిపయిఁ బ్రాణరక్షణముసేయుటకై తముఁ జేరి కొంద ఱా
నతు లయి రంచు దుర్మదఘనజ్వర మేటికి మానవాళికిన్. 60

* శివుఁడు యుద్ధహతులైనవారికపాలములు సొమ్ములుగాఁ దాల్చుటగలదు. యిన నిచట నొకకపాలమె తాల్చునట్లు చెప్పఁబడియున్నది. ఇందులకు ప్రమాణము గానరాదు, మఱియు గపాలములను సరులుగా దాల్చుటే కాని తలయందుఁ దాల్చుట విచారణీయము.

తా. ఎవని తెల్లనితలపువునకును శివుండు సొమ్ముగాఁ దనతలయందుఁ దాల్చెనో యట్టివాఁ డొక్కఁడే సార్థకజన్ముఁ డయ్యెను గాని తక్కినవా రందఱును సార్థకజన్ములు గారు. ఇప్పుడో కొందఱు మనుష్యులు పొట్టపోసికొనుటకై యెవరేని కొందఱు తమకు ప్రెముక్కుదురేని, తామే సార్థకజన్ములుగాఁ దలఁచి కన్ను మిన్ను గానక గర్వింతురు. ఇది యెందులకో తెలియరాదు.

ఇది వైరాగ్యశతకమున యతినృపతిసంవాదవర్ణనమన్నది షష్ఠదశకము.

భర్తృహరిసుభాషితము - మనస్సంబోధనియమనము.

అవ. మనస్సును నియమింపంజాలువాఁడే యతి యగుంగాన యతిని గుఱించిన ప్రసక్తి యైనపిదప మనోనియమనముఁ జెప్పం బూని మనస్సును సంబోధించుచు దాని నియమించు ప్రకారముం జెప్పుచున్నాఁడు.

శ్లో. *పరేషాం చేతాంసి ప్రతిదివస మారాధ్య బహుధా
ప్రసాదం కిం నేతుం విశసి హృదయ క్లేశకలిలమ్।
ప్రసన్నే త్వయ్యన్తః స్వయ ముదితచిన్తామణిగుణే
విముక్తః సఙ్కల్పః కి మభిలషితం పుష్యతి న తే॥ 61

టీ. హేహృదయ=ఓమనసా, ప్రతిదివసం=ప్రతిదినమును, బహుధా= అనేకవిధములచేత, పరేషాం=ఇతరులయొక్క, చేతాంసి = మనస్సులను, ఆరాధ్య= ఆరాధించి-తత్కాలమునకుఁ దగిన యనువర్తనములచే అభిముఖములుగాఁ జేసికొని, ప్రసాదం=తేటదనమును-సంతోషము ననుట, నేతుం = పొందించుటకు, క్లేశకలిలమ్=కష్ట

---

* ఈ శ్లోకమున నుత్తరార్థమునకు

'ప్రసన్నే త్వయ్యన్తః స్వయ ముదితచిన్తామణిగణో వివిక్తః సంకల్పః కిమభిలషితం పుష్యతి న తే॥' అని పాఠాంతరము. అప్పుడు, అన్తః = లోపల, ప్రసన్నే త్వయి సతి= నీవు ప్రసన్నమైయుండఁగా, స్వయం=తనంత, ఉదితచిన్తామణిగణః=పుట్టిన చింతామణులసమూహమైనదియు - పెక్కుచింతామణులవలె సకలవాంఛితములనొడఁగూర్పఁజాలినదియు, వివిక్తః = నిర్మలమైనదియు, అగు, సఙ్కల్పః=ఇచ్ఛావిశేషము, నీకోరికను దేనిని బూరింపదని యర్థము. నీవు లోనఁ బ్రసన్నమైతివేని పెక్కుచింతామణులవంటిదైన నీ విమలసంకల్పము కోరినదానినెల్ల నొడఁగూర్చు నని తాత్పర్యము. ప్రసన్నమగుచిత్తమేది తనలో సంకల్పించిన నది సమకూఱు ననుట.

ములగజిబిజిని, కిం=ఏల, విశసి=చొచ్చుచున్నావు? ఒకరిమనస్సు నెట్లో ప్రసన్నము కావించి కోరికలనొడగూర్చుకొందుమందువేని. అన్తః=లోపల, స్వయం=తనంతనే ఉది...గుణే-ఉదిత = పుట్టిన, చిత్తామణిగుణే = చింతారత్నముయొక్క గుణములుగల-చింతామణివలె సకలార్థములనొసగూర్చునట్టిదై యనుట, త్వయి=నీవు. ప్రసన్నేసతి= ప్రసన్నమగుచుండఁగా-నీవు ప్రసన్నతనొంది దానివలనఁ జింతామణింబోలె కోరికల నెల్లనొడఁగూర్పఁజాలినదికాఁగా ననుట, విముక్తః సఙ్కల్పః=త్యజింపఁబడినకోరిక-కోరికలనెల్ల పరిత్యజించుట యనుట, తే=నీయొక్క, అభిలషితం=కోరినదానిని, కిం= దేనిని, నపుష్యతి = పూరింపదు-నీవు కోరినవానినెల్ల నొడఁగూర్చుననుట-మనస్సుప్రస న్నతనొందఁగా కోరుట కేదియుఁగలుఁగదుగాన గోరికలన్నియు వీడును, అట్లువీడియు కోరికలన్నియు నొడఁగూడుటవలన నెట్టి తృప్తి కలుగునో యట్టితృప్తియే కలుగును కావున కోరికలన్నియు వీడుట (అనఁగా సంకల్పము విముక్త మగుట) కోరికలన్నియు నొడఁగూడుటతో సాటియగును. కావుననే విముక్తమైన సంకల్పము ఏ కోరికను బూరింపదు అనఁబడియె ఇదియె 'విహాయ కామాన్ య స్సర్వాన్ పుమాం శ్చరతి నిస్పృహః। నిర్మమో నిరహఙ్కార స్సశాన్తి మధిగచ్ఛతి॥ ఏషా బ్రాహ్మీ స్థితిః పార్థనైనాం ప్రాప్య విముహ్యతి' అని గీతయు; 'యదా సర్వే ప్రముచ్యన్తే కామాయేఽస్య హృదిస్థితాః। అథ మర్త్యోఽమృతో భవ త్యత్ర బ్రహ్మ సమశ్నుతే' అని కఠోపనిషత్తును ప్రతిపాదించెడి, లేక, సంకల్పమనుటకు 'మనః సమ్భోగేభ్యః స్పృహయతి న సఙ్కల్పనిరతమ్' చండకౌశికము; 'సఙ్కల్పప్రభవాన్ కామాం స్త్యక్త్వా సర్వా నశేషతః' గీత-అనుచోఁ గల ప్రయోగములంబట్టి మనోవ్యాపారము అని యర్థము. కావున మనస్సుయొక్క (విముక్తః సఙ్కల్పః) వ్యాపారము వీడినదై యది ప్రసన్న మగునేని కోరికలన్నియు నొడఁగూడు నని యర్థాంతరము.

చ. పరులమనంబు లోలబహుశ్రమంగులఁ గొల్చి ప్రసన్నతాగుణ
స్ఫురణ వహింపఁ జేయుటకుఁ కై బూనఁగ నేటికి నీవు చిత్తమా
స్థిరముగ సుప్రసాదము భజించి నిలింపమణీగణోదయ
స్ఫురితగతిన్ మనోరథము కై సొంపు వహింపదె నీకు మేలుగన్ 61

తా. మనసా! ఇతరులమనస్సులను బలువిధములఁ గొలిచి వానిని ప్రసన్నములుగాఁ జేయుటకై పెనుఁగష్టములపాలు పడెదవేల ? నీవే ప్రసన్నమై చింతామణి వంటిగుణములం బడసితివేని కోరికలన్నియు విడివడి నెమ్మది కలుగును. దానిచేఁ గోరికలన్నియు నొడఁగూడినవే యగును.

అవ. ఇట్లు మనః ప్రసాదమునం గలగుణమును జెప్పి యిపుడా మనంబుయొక్క యువగుణమును జెప్పుచున్నాఁడు.

శ్లో॥ పరిభ్రమసి కిం వృథా క్వచన చిత్త విశ్రామ్యతాం
స్వయం భవతి యద్యథా భవతి తత్తథా నాన్యథా।
అతీత మననుస్మర న్నపి చ భావ్యసఙ్కల్పయ
న్నతర్కితసమాగమా ననుభవామి భోగా నహమ్॥

టీ. హే చిత్త=ఓమనసా, వృథా=వ్యర్థముగా, కిం=ఏల, పరిభ్రమసి=తిరుగాడుచున్నావు-ప్రయోజనము లేమిచే నూరక తిరుగఁదగదని, భావము. అయితే చేయఁదగినదేమి యనఁగాఁజెప్పుచున్నాఁడు, క్వచన = ఒకానొకచో, విశ్రామ్యతాం=విశ్రమింపఁబడునుగాక-స్వస్థానమందే నిశ్చలు నెలకొనియుండువుగాక యనుట, ఇట్లు చేసినయెడ కార్యస్థితి యెట్లనఁగా చెప్పుచున్నాఁడు. యత్ = ఏది-ఏవస్తువు - లేక ఏకార్యము, స్వయం = తనంత-భావముచేతనే, యథా = ఎట్లు, భవతి = అగునో తత్ = అది, తథా=అట్లే-తనప్రకృతిచొప్పుననే, భవతి=అగును, న అన్యథా(భవతి) =మఱొకవిధముగాఁగాదు,'యద్భావి తద్భవత్యేవ' అన్నట్లు అన్నియు దైవాయత్తముగా నేరీతిని గలుగుచున్నవో యారీతినే కలుగును గాని వేఱొకరీతిని కలుగవు. కావన వానికై పాటుపడక యూరక విశ్రమించియుండుమని సంబంధము. అట్లు విశ్రమించుట యందుఁగలఫలముం జెప్పుచున్నాఁడు. అహం = నేను, అతీతం = కడచినదానిని అననుస్మరన్=తలచుకొనకయు - కడచిపోయినదానినిగుఱించి శోకింపకయు ననుట భావిచాపి=కలుగనున్నదానిని, అసఙ్కల్పయన్=సంకల్పించుకొనకయు - కోరకయు ననుట, అతర్కితసమాగమాన్ = ఊహింపబడనిరాకలు గలిగిన - తలంపబడకయే ప్రాప్తించునట్టి యనుట, భోగాన్=విషయసుఖములను. అనుభవామి=అనుభవించెదను- దైవికముగా లభించినవానితోఁ దృప్తినొందియుండెదను కావన నాకై నీ వీయవలదని భావము. ('అతర్కితగమాగమా ననుభవ స్వభోగానిహ' అనుచో, ఇహ = ఈప్పుడమి యందు, అతర్కిత=ఊహింపరాని, గమ ఆగమాన్ = పోకయు రాకయుఁ గల, స్వభోగాన్=నీభోగములను, అనుభవ=అనుభవింపు మని యర్థము), ఇట్లు చేసిన 'యో న హృష్యతి న ద్వేష్టి న శోచతి। న కాఙ్క్షతి శుభాశుభపరిత్యాగీ భక్తిమాన్యః స మే ప్రియః' అనుభగవద్వాక్యము చొప్పునను 'గతార్థా న్నానుశోచన్తి నార్థయన్తే మనోరథాన్। వర్తమానేన వర్తన్తే తేన మే పాణ్డవాః ప్రియాః॥' అనువచనమునను పరమేశ్వరుని కవశ్యము ప్రియుఁడనగుదునని భావము.

ఉ. ఏల పరిభ్రమించెద వ నేకవిధంబుల వెట్టిచిత్తమా
తాలిమి విశ్రమింపు మొక తావున యత్నము లేకయే యగున్
మేలును గీడు నేఁ దలఁప కిమ్మించినకార్యము భావికార్యమున్
లాలసవృత్తిఁ గోర విధిక లబ్ధఫలంబులు నే భుజించెదన్. 62

తా. చిత్తమా ! ఊరక నాకై యేల నలుగడల భ్రమించెదవు ? ఇఁకనొకచో విశ్రమింపుము, ఏది యెట్లు జరుగుమన్నదో యది యట్లే జరుగును గాని వేఱొకవిధమున జరుగదు. కావున నీపాట్లవలన నాకు విశేష మేమియుఁ గలుగఁబోదు. నీవు నెమ్మదిగా నిలుకడచెందుదువేని నేనును గడచినదానికి వగవక కలుగనున్నదానికై తలపోఁతలు సేయక దైవికముగాఁ గలిగినభోగములనే తృప్తితో ననుభవించెద.

అవ. ఇప్పుడు విశేషించి సంబోధించురీతినే చెప్పుచున్నాడు.

శ్లో॥ ఏతస్మా ద్విర మేన్ద్రియార్థగహనా దాయాసకా దాశ్రయ
శ్రేయోమార్గ మశేషదుఃఖశమనవ్యాపారదక్షం క్షణాత్ ।
శాన్తం భావ ముపైహి సన్త్యజ నిజాం కల్లోలలోలాం గతిం
మా భూయో భజ భఙ్గురాం భవరతిం చేతః ప్రసీ దాధునా॥ 63

టీ. హేచేతః=ఓమనసా, ఆయాసకాత్ = అయాసపెట్టునదియగు, ఏతస్మాత్ =ఈసర్వానుభవసిద్ధమైన యనుట, ఇన్ద్రి...హనాత్ = ఇంద్రియార్థ = ఇంద్రియవిషయములైన శబ్దాదు లనెడి, గహనాత్ =అడవికలన-విరమ=ఉడుగుము, విషయములు మిక్కిలి యనర్థములు కలిగించి చిక్కులం బెట్టునవికాన వానియం దాసక్తి వలదనుట, క్షణాత్ = క్షణమాత్రమున, అశేష...దక్షం-అశేషదుఃఖ=సమస్తదుఃఖములన, శమన=పోగొట్టుట యనెడి, వ్యాపార=కార్యమునందు, దక్షం=సమర్థమైన, శ్రేయోమార్గం జ్ఞానమార్గమును - లేక మోక్షమార్గమును. ఆశ్రయ =అనుసరింపుము = జ్ఞానమార్గంబునందు వర్తింపుమనుట, శాన్తం=గంభీరమైన, భావం=భావమును, ఉపైహి= పొందుము, ('స్వాత్మీభావ ముపైహి' అనుచో, నీయాత్మ యగుటను (అనగా నీయాత్మస్వరూప మనుసంధించుటను పొందుమని యర్థము), నిజాం = నీదైన, కల్లోలలోలాం =పెనుకరుడువలె చంచలమైన, గతిం = వ్యాపారమును, సన్త్యజ=బొత్తిగా విడువుము-స్థిరుఁడవుగమ్మనుట, భూయః = మరల భఙ్గురాం = నాశశీలమైన-శాశ్వతముకాని యనుట, భవరతిం=సంసారమందలి ఆసక్తిని, మాభజ=భజింపకుమా, అధునా ఇప్పుడు, ప్రసీద = ప్రసన్నము కమ్ము, చిత్తప్రసన్నత లేక తక్కిన పుణ్యశతముల చేతను శ్రేయఃప్రాప్తి కలుగ దని భావము.

శా॥ ఆయాసప్రద మిన్ద్రియార్థగహనం బాత్రోవ వర్జింపుమీ
శ్రేయోమార్గము సర్వదుఃఖనికరచ్ఛేదార్థమై చేరుమీ
ధ్యేయాద్వైతముఁ బొందుమీ స్థిరచేతదీపింపుమీ చిత్తమా
మాయాకేళికి వెండియుం జొరకుమీ మాలిన్యమున్ వీడుమీ.

తా. మనసా ! మిక్కిలి యలంచునట్టి యీ శబ్దాదివిషయముల సందడినుండి వీడి సకలదుఃఖములను దోడనే పోఁగొట్టఁ జాలుజ్ఞానమార్గమునం బ్రవర్తింపుము.

గంభీరభావముతో నాత్మస్వరూపానుసంధానము సేయుచు, పెద్దకరుడువలె నతిచంచలమగు నీ వృత్తినిబొత్తిగా విడిచి యనిత్యమైన సంసారమం దాసక్తిని మరలఁ బొందక యిఁక నిది మొదలుగాఁ బ్రసన్నత నొందుమా.

అవ. నమ్మఁదగినవానినే నమ్ముము. తక్కినవానిని వల దనుచున్నాఁడు.

శ్లో॥ మోహం మార్జయ తా ముపార్జయ రతిం చన్ద్రార్ధచూడామణౌ
చేతః స్వర్గతరఙ్గిణీతటభువా మాసఙ్గ మఙ్గీకురు ।
కో వా వీచిషు బుద్బుదేషుచ తటిల్లేఖాసుచ స్త్రీషుచ
జ్వాలాగ్రేషుచ పన్నగేషుచ సరిద్వేగేషుచ ప్రత్యయః॥ 64

టీ. హే చేతః=ఓమనసా, మోహం = (పుత్రమిత్రాదులం దాసక్తిని గలిగించు) అజ్ఞానమును, మార్జయ = ఊడ్చివైవుము-విడువు మనుట - వానియందు నమ్మిక వలదని భావము, అయితే, చంద్రార్ధచూడామణౌ = అర్ధచంద్రుఁడు తలమానికముగాఁ గల శివునియందు, తాం=ఆ-పరమ సుఖప్రదమని ప్రసిద్ధినొందినట్టి యనుట, రతిం - అనురక్తిని - ప్రీతిని, ఉపార్జయ=సంపాదింపుము. స్వర్గ..భువాం స్వర్గతరఙ్గిణీ= దేవలోకపునదియగు మందాకినియొక్క, తట=తీరముతోఁజేరిన, భువాం=ప్రదేశములయొక్క, ఆసఙ్గం = సామీప్యమును, అఙ్గీకురు = కైకొనుము - శివుఁడును గంగాతీర ప్రదేశములును శ్రేయస్కరము లగుటచే నారెంటియందే నమ్మికయుంపుమనుట, ఏలనఁగా, వీచిషు=అలలందును, బుద్బుదేషుచ = నీటిబుగ్గలందును తటిత్ లేఖాసుచ=మెఱపుఁదీఁగలయందును, స్త్రీషుచ = స్త్రీలయందును ('శ్రీషుచ' అనుచో, సంపదలయందును. జ్వాలాగ్రేషు=అగ్నిసెగలకొనలయందును, పన్నగేషుచ=సర్పములందును, సరిత్ వేగేషుచ = నదీవేగములందును. ('సుహృద్వర్గేషుచ' అనుచో, బంధుసమూహములందును) ప్రత్యయః = విశ్వాసము-నమ్మిక; కో వా = ఏది-ఏనమ్మికయు లేదనుట-గృహదీపమును 'చుమ్బనకరణే శ్మశ్రుదాహః' ముద్దుపెట్టిన మీసముకాలుననను లోకన్యాయమునఁ బ్రత్యక్షముగా దహించు జ్వాలాగ్రములందును, స్పష్టముగాఁ బ్రాణములను హరించుసర్పములందును, నిలుకడలేని నదీప్రవాహములందును ఆపదలందు విడిచిపోవు బంధుజనులందును విశ్వాసముదగదని యర్థము. 'ప్రత్యయోఽధీన శపథ జ్ఞాన విశ్వాస హేతుషు' అని యమరుఁడు. ఇందు ప్రస్తుతములైన స్వబంధుజనాదులకును అప్రస్తుతములైన వీచి ప్రభృతులకును ఔపమ్యము గమ్య మగుటచే దీపకాలంకారము.

చ. దురితపుమోహముం దొలఁగఁ ద్రోయుము సేయుము భక్తిశూలిపై
వరసురవాహినీతటనివాసముఁ జేకొను మేటినమ్మికల్
తరఁగలయందు బుద్బుదవితానములందు మెఱుంగుఁదీఁగెలం
దరయఁగ గీలలందు ఫణులందు సుహృజ్జనులందు నొందమా, 64

తా. మనసా! మోహమును మానుము. చంద్రధరునియందుఁ బ్రీతియు గంగాతీరప్రదేశములందు వాసమును శ్రేయః ప్రదములు గాన వానినే కయికొనుము. స్త్రీలుగాని, శ్రీలుగాని, యలలు, నీటిబుగ్గలు, మెఱపుఁదీఁగలు, అగ్గిసెగకొనలు. సర్పములు, నదీవేగములు మొదలైనవానివంటివి కాన వానిని నమ్మఁదగదు.

అవ. మఱొకరీతిని సంబోధించుచున్నాఁడు.

శ్లో॥ చేతశ్చిన్తయ మా రమాం సకృదిమా మస్థాయినీ మాస్థయా
భూపాలభ్రుకుటీకుటీవిహరణవ్యాపారపణ్యాఙ్గనామ్।
కన్థాకఞ్చుకితాః ప్రవిశ్య భవనద్వారాణి వారాణసీ
రథ్యాపఙ్క్తిషు పాణిపాత్రపతితాం భిక్షా మపేక్షామహే॥ 65

టీ. హేచేతః=ఓమనసా, అస్థాయినీం = అస్థిరమైనదియు, ఎట్లనఁగా। భూపాల...పణ్యాఙ్గనాం భూపాల=రాజులయొక్క' భ్రుకుటీ=బొమముడిపాటనెడి, కుటీ=ఇంటియందు, విహరణ=విహరించుట యనెడి, వ్యాపార = వ్యాపారముగల, పణ్యాఙ్గనామ్=భోగముది యైనదియు-రాజులు ప్రీతితో బొమలు త్రిప్పిన లక్ష్మి కలుగుటయు కోపముతో బొమలు ముడిఁచిన నదితొలఁగుటయు సంభవించునుగాన నా బొమ్మలు లక్ష్మికి విహారించుగృహముగాఁ జెప్పఁబడినది. బొమలయందు కేవల ముండుటను జెప్పక విహరించుటను జెప్పుటచే బొమలు నిగ్రహానుగ్రహములచే నెట్లు దిరుగునో యట్లే తానును లోనై తిరుగునని యాశయము. అనఁగా కేవలము బొమలందుఁ గాక బొమల త్రిప్పులందే లక్ష్మి,కలిమి,లేములు కలుగునుగాన నాత్రిప్పులంబట్టి యిచట విహరణశబ్దము ప్రయుక్తము. అయిన నది యొక్కటను నిలుకడలేక వ్యభిచరించునది గాన పణ్యాంగనగా రూపితమైనది. ఇట్టిదియు, అగు, ఇమాం=ఈ-ఈకనఁబడుచున్న యనుట, రమాం = సిరిని, ఆస్థయా = ఆదరముతో-పట్టుతోననుట, సకృత్ = ఒకప్పుడును, మాచిన్తయ=చింతింపకుమా-ఆసింపకుమనుట,అయితేజీవించుటయెట్లనఁగాఁ జెప్పుచున్నాఁడు, కన్థాకఞ్చుకితాః సన్తః - కన్థా = బొంతచేత, కఞ్చుకితాః = చొక్కాయిగలవారును - బొంతను గప్పుకొన్నవారై యనుట, (వయం=మేము, అని శేషము,) వారాణసీ రథ్యాపఙ్క్తిషు=కాశియొక్క రాజమార్గములవరుసలందు, భవనద్వారాణి = ఇండ్లవాకిళ్ళను, ప్రవిశ్య = చొచ్చి పాణిపాత్రపతితాం చేతు లనెడి పాత్రలందు బడిన, భిక్షాం = బిచ్చమును, అపేక్షామహే = కోరుచున్నాము. 'పాణిపాత్ర ఉదరమాత్రపాత్రే పతిత మశ్నీయాత్, ఇత్యాదిశ్రుతిచోదిత ప్రకారముననాయాసముగా దొరకు భిక్షాహారమున శరీరయాత్ర నడుపుచుఁ బుణ్యక్షేత్రముల సుఖముగా వసింతు మని యర్థము.

మ. అవనీశభ్రుకుటీకుటీవిహరణవ్యాపారపణ్యాంగనన్
భువిలో సంపద నించుకం గొనకు మిథ్యాభోగార్థమై చిత్తమా

శివమోదావహ కాశికానగరసుశ్రీరాజమార్గంబులన్
భవనద్వారములందుఁ జేత నిడు సద్భైక్షంబ పేక్షించెదన్. 65

తా. మనసా! రాజులయనుగ్రహముచేఁ గలుగుచు నిగ్రహముచేఁ బోవుచు వారవనితవలె నొక్కరెడను గుదుటలేక చపలమైయుండులక్ష్మిఁ గాంక్షించి నన్నల యింపవలదు. నేను బొంతఁ గప్పుకొని కాశీక్షేత్రమునకుఁ బోయి యందలి పెనువీథులలో నిల్లిల్లు సొచ్చి చేతులలోఁ బడినభిక్షము గొని బ్రతుకుదును సుమా.

అవ. నీకు సంసారమునందే యెప్పుడు నభినివేశముండు నేని యది యీచెప్పఁబడుపరికరములతోఁ గూడినయెడ నందాసక్తి కలిగియుండుము. ఇట్లుగానిచో ధ్యానమందు నిష్ఠగలిగియుండుమని చెప్పుచున్నాఁడు.

శ్లో॥ అగ్రే గీతం సరసకవయః పార్శ్వయోర్దాక్షిణాత్యాః
పశ్చాల్లీలావలయరణితం చామరగ్రాహిణీనామ్।
యద్యస్త్యేవం కురు భవరసాస్వాదనే లమ్పటత్వం
నో చేచ్చేతః ప్రవిశ సహసా నిర్వికల్పే సమాధౌ॥ 66

టీ. హేచేతః=ఓమనసా, అగ్రే=ముంగల, గీతం=గానము-గాయకజనులనుట, పార్శ్వయోః=ఇరుప్రక్కల, దాక్షిణాత్యాః=దక్షిణదేశపువారైన, సరసకవయః=రసికులైనకవులును, పశ్చాత్=వెనుకప్రక్క, చామరగ్రాహిణీనాం=చామరలను వీచు చెలువలయొక్క, లీలా...రణితం-లీలా=వింజామరలను వీచు విలాసముచేతఁ గలుగు, వలయ=మణికంకణములయొక్క, రణితం=ఝుణత్కారమును, ఇదియెల్ల, ఏవం=ఈప్రకారమున, అస్తియది=ఉండెనేని, భవరస ఆస్వాదనే=సంసారమునందలి చవులను ఆస్వాదించుటయందు-సంసారసుఖానుభవమునం దనుట, లమ్పటత్వం=లోలుపత్వమును - ఆసక్తి యనుట, 'లోలుపోలోలుభోలోలో లాలసో లమ్పటశ్చ సః' అని యాదవము, కురు=చేయుము, నోచేత్=కాదేని-అట్లుకలుగదేని, సహసా=తోడనే, నిర్వికల్పే=ధ్యేయరూపమైనవికల్పము లేని-ధ్యానమందు వే రేదియు స్ఫురింపక తన యాత్మస్వరూపము మాత్రమే స్ఫురించుచుండునది నిర్వికల్పమనుట, అట్టి, సమాధౌ=సమాధియందు-అసంప్రజ్ఞాతసమాధియందనుట, ప్రవిశ = చొరుము - ఆత్మస్వరూపధ్యాననిష్ఠమవు గమ్మని యర్థము.

చ. సరసులు దాక్షిణాత్యకవిచంద్రులు చెంతలయందు ముందటన్
సురుచిరగీతమున్ వెనుకన్ శోభితచామరపాణిమానినీ
కరమణికంకణక్వణముఁ గల్గెనయేని భవానుభూతిచేఁ
బరఁగుము గల్గదేని భవభంజనయోగముఁ బూను మానసా. 66

తా. ఓమనసా! మ్రోలవీణాధివాద్యములు వాయించుగాయకులును, నిరుప్రక్కల రసికులైన దక్షిణదేశపుకవులును. వెనుకదెసఁ జామరల వీచుచున్న ముద్దియల మురుపు నూపురతనంపుఁగడియముల రవళియును, నను వినియెల్ల నుండెనేని యీసంసారసుఖము ననుభవింపుము. లేదేని తోడనే నిర్వికల్పసమాధిం గయికొని యాత్మస్వరూపనిష్ఠుఁడ వగుము.

అవ. విచారింపఁగా సంపత్తికలుగుట పగతురఁ గెలుచుట మొదలైనవానివలనఁగూడ నేమియుఁ బస లేదనుచున్నాఁడు.

శ్లో॥ ప్రాప్తాః శ్రియః సకలకామదుఘా స్తతః కిం
న్యస్తం పదం శిరసి విద్విషతాం తతః కిమ్ ।
సంపాదితాః ప్రణయినో విభవై స్తతః కిం
కల్పం స్థితం తనుభృతాం తనుభి స్తతః కిమ్॥ 67

టీ. ఓమనసా! తనుభృతాం=శరీరులకు, సకలకామదుఘాః = సమస్తములైన కోరికలను బిదుకునట్టి, శ్రియః=సంపదలు, ప్రాప్తాః=పొందఁబడినవి. తతః=దానివలన-అట్లువానిని పొందుటవలన, కిం=ఏమి-ప్రయోజనమేమి? విద్విషతాం=శత్రువుల యొక్క, శిరసి=తలయందు, పదం=అడుగు, న్యస్తం=పెట్టఁబడినది-పరాక్రమాతిశయముచే సర్వశత్రువులు పాదాక్రాంతులుగాఁ జేసికొనఁబడిరనుట, తతః కిం=దానివలనఁ బ్రయోజనమేమి? విభవైః=ధనములచేత, ప్రణయినః=సుహృదులు-చెలికాండ్రు, సంపాదితాః = సంపాదింపఁబడిరి, ('సమ్మానితాః' అనుచో, బహుమానింపఁబడిరనుట), తతః కిమ్=దానివలనఁ బ్రయోజనమేమి? తనుభిః = శరీరములచేత, కల్పం=కల్పాంతకాలము, స్థితం=ఉండుటయైనది. ('కల్పస్థితా స్తనుభృతాం తనవః' అనుచో, తనవః = శరీరములు, కల్పస్థితాః=కల్పము ఉండునవి యనుట), తతః కిమ్=దానివలనఁ బ్రయోజనమేమి? బ్రహ్మానుభవమొకటియే అతిశయింపరాని యానందమై నిత్యమైయుండునది. తక్కినవెల్లఁ దమకంటె నతిశయించినవి గలవియై యవశ్యముగా నశించునవియు నై యున్నవి. కాన యవియన్నియు నిష్ప్రయోజనములే యని భావము.

చ. సకలశుభంబు లిచ్చు శ్రియుక్సంపద వచ్చిన నేమి దానిచేఁ
బ్రకటవిరోధిమస్తకముపైఁ బద మూంచిన నేమి దానిచే
నికటధనంబుచే హితుల నేర్పుగ నేలిన నేమి దానిచే
వికృతము గాక ప్రాణికి భువిం దను వుండిన నేమి దానిచేన్. 67

తా. ఓమనసా! దేహధారులకుఁ గోరికల నెల్ల నొడఁగూర్చుసంపదలు గలిగినను, శత్రువులు పాదాక్రాంతులైనను, ధనము లొసంగి సుహృదులను చెలికాండ్ర సంపాదించినను, దేహములు కల్పాంతమువఱ కుండినను నివియన్నియు నిరతిశయ నిత్యశ్రేయస్సాధనములు కావు గాన వీనివలనఁ బ్రయోజన మేమియు లేదు.

అవ. శ్రేయస్సాధనములుగాఁ జెప్పఁబడినవీని నెల్ల వల దన్న యెడల మఱేది శ్రేయస్సాధన మని యడుగఁగాఁ జెప్పుచున్నాఁడు.

శ్లో॥ భక్తిర్భవే మరణజన్మభయం హృదిస్థం
స్నేహో న బన్ధుషు న మన్మథజా వికారాః।
సంసర్గదోషరహితా విజనా వనాన్తా
వైరాగ్య మస్తి కిమితః పర మర్థనీయమ్॥ 68

టీ. ఓమనసా! భవే=శివునియందు, భక్తిః=భక్తి, చేయఁదగినదని శేషము. మరణజన్మభయం=పుట్టుకచావులవలని భయమును, హృదిస్థం=మనసునందు నెలకొన్న దిగా-మఱవరానిదిగా ననుట, చేయఁదగునని శేషము. ఇట్లు నిరతిశయ శ్రేయస్సునకు సాధనములైన కర్తవ్యములను రెంటిని జెప్పి దానిని సాధింపనివిగాన అకర్తవ్యములైన మఱిరెంటిని జెప్పుచున్నాఁడు. బన్ధుషు=పుత్రమిత్రకళత్రాదిరూపులగుబంధుగులయందు, స్నేహః=అనురక్తి, న=(చేయఁదగినది) కాదు. మన్మథజాః=మన్మథునిచేఁ బుట్టినవే - మరుఁడు పుట్టించునట్టి, వికారాః=(స్త్రీలంపటత్వము మొదలైన) వికారములు, న=(చేయఁదగినవి) కావు. ఇఁక ముఖ్యకర్తవ్యమైనవానిని జెప్పుచున్నాఁడు. విజనాః = జనులులేనివియు, కావునసే, సంసర్గదోషరహితాః - సంసర్గ = సంగమువలని, దోష= కామక్రోధాది దోషములచే, రహితాః=విడివడినవియు-'సఙ్గాత్సఞ్జాయతే కామః' ఇత్యాదివచనముల ప్రకారము సంగముచేఁ బుట్టుకామక్రోధాదిదోషములు లేనివి యనుట, అగు, వనాన్తాః=వనమధ్యప్రదేశములు, సేవింపఁదగినవని శేషము. ఇట్లెల్ల జేయుటచే నేమికలుగుననఁగా జెప్పుచున్నాఁడు. వైరాగ్యమ్=విరక్తి, అస్తి=ఉన్నది-కలుగుననుట, ఇతః=దీనికంటె-ఈవైరాగ్యమునకంటె, పరం=వేఱైనది, కిం = ఏది, అర్థనీయమ్=కోరఁదగినది. వైరాగ్యమునకంటెఁ గోరఁదగినది వేఱెద్దియు లేదనుట - వైరాగ్యమే పరమశ్రేయస్సాధనమని భావము.

చ. హరచరణాబ్జయుగ్మమున కంచితభక్తి మనంబులో జరా
మరణభయంబు బాంధవసమూహముపై స్పృహ లేమి దుస్సహ
స్మరశరనిగ్రహంబు మునిమాన్య వివిక్తవనప్రదేశముల్
పరమవిరక్తియుం గలుగ భాగ్యమహోన్నతి వేఱయున్నదే. 68

తా. ఓమనసా! శివునియందు భక్తియు, జననమరణములవలన మనంబునందు భయమును, పుత్రకళత్రాదులందు రక్తిలేమియు, మన్మథప్రేరితము లైనవికారముల నొందకుండుటయు, నిర్జనములై సంగదోషములు గలిగింపని వనప్రదేశములును గయి కొనవలయును. ఏలన, వానివలన వైరాగ్యము సిద్ధించును. ఇదియే పరమశ్రేయస్సాధన మగుటచే దీనికంటెఁ గోరఁదగినది మఱేదియు లేదు.

అవ. బ్రహ్మవిచారతత్పరమ వగు నీకు లోకాధిపత్యములు మొదలైనవి యెల్లను దుచ్ఛములుగానే తోఁచుచున్నవని యుపసంహరించుచున్నాఁడు.

శ్లో॥ తస్మా దనన్త మజరం పరమం వికాసి
తద్బ్రహ్మ చిన్తయ కి మేభి రసద్వికల్పైః
యస్యానుషఙ్గిణ ఇమే భువనాధిపత్య
భోగాదయః కృపణ లోకమతా భవన్తి॥ 69

టీ. తస్మాత్=దానిచేత - వైరాగ్యమే యభ్యర్థనీయమగు కారణముచేత, ఓ మనసా, అనన్తం=అంతములేనిదియు-ఆది లేనిదిగాన అంతమును లేనిదనుట, కావుననే, అజరం=ముదిమిలేనిదియు-క్షీణతలేనిదనుట-ఏదిపుట్టునో యదియే క్షీణించును-బ్రహ్మము పుట్టుకలేనిది గాన క్షీణతయును లేనిదనుట, కావుననే, పరమం = సర్వోత్కృష్టమైనదియు, వికాసి=ప్రకాశరూపమైనదియు-లేక, సర్వవ్యాపియైనదియు, అగు, తత్ బ్రహ్మ=ఆబ్రహ్మమును, చిన్తయ=చింతింపుము-అజ్ఞానమువలననీకుఁ బరోక్షమైనట్లుండియు దానినే చింతింపుమనుట ఏభిః=ఈ-ఈచేయఁబడుచున్న, అసత్ వికల్పైః - అసత్=మంచివికాని, వికల్పైః=విచారములచేత, లేక ఏభిః = అనఁగా ప్రత్యక్షముగా ననుభవింపఁబడుచున్నవి యయియ్యును, అసత్ వికల్పైః=మిథ్యాభూతములేయైనభావముల చేత, కిం=(ప్రయోజనము) ఏమి-వికల్పమువలన సాధింపదగున దేమియులేదనుట, యస్య=దేనియొక్క-ఏబ్రహ్మముయొక్క, అనుషఙ్గిణః=సంబంధించినవానికి-నీకు అగికేమను, ఇమే=ఈ-కోరఁబడుచున్న, భువనా...దయః - భువన ఆధిపత్యం=లోకాధిపత్యము, భోగ=సుఖానుభవములు,ఆదయః= మొదలైనవి-లేక, యస్య=ఏబ్రహ్మముయొక్క, అనుషఙ్గిణః=అనువర్తించునవియైన, ఈ భువనాధిపత్యభోగాదులనియు నన్వయము-బ్రహ్మమును ఈభువనాధిపత్యాదు లనువర్తించునవే కాని మఱివేఱుకాదని యర్థాంతరము, కృపణలోకమతాః-కృపణ=దీనులయొక్క-బ్రహ్మవిచారహీనులయొక్క లోక=సమూహమునకు, మతాః=ఇష్టములైనవి-యోగ్యములైనవనుట, భవన్తి=అగునో తోఁచునో యనుట-ఆబ్రహ్మమును జింతింపుమని పూర్వముతో నన్వయము. కృపణుండనఁగా 'యోవా ఏతదక్షరం కార్యవిదిత్వాస్మాల్లోకాత్ప్రైతిసకృపణః' బృహదారణ్య శ్రుతి; 'కార్పణ్యదోషోపహతః' గీత; అనునట్లు బ్రహ్మవిచారదూరు లగుదీనులు, 'అనుషఙ్గిణః'అనుటకు అనువర్తించునవి-అనఁగా బ్రహ్మమునకు లోనైనవి, యనునర్థమువ ఒకానొకమందుఁడు అజ్ఞానమువలన రాజును విడిచి రాజపరతంత్రుఁడగు నొకసేవకుని రాజుగాఁ దలఁచి వానిని బ్రసన్నునిగావింపుమనునట్లు బ్రహ్మమును విడిచి వానికి లోనైన భువనాధిపత్యాదులకై లిప్సుఁడట యగు నని భావము.

తే. కావున ననంత మజర మక్షర మజంబు
బ్రహ్మము భజింపు మతివికల్పనములు వలదు
బ్రహ్మసంగికి భువనాధిపత్యభోగ
పదవియును నీకుఁ దుచ్ఛమై పరఁగుఁ జువ్వె. 69

తా. కాఁబట్టి, ఓమనసా! యనంతమై, నాశరహితమై సర్వోత్కృష్టమై, సకలవ్యాపియై యొప్పు బ్రహ్మమును జింతింపుము. మంచివి కాని యీ వెఱచింత లేల? ఆ బ్రహ్మమునకుఁ బరతంత్రుఁడైనవానికి లోకాధిపత్యము పెండలైన యివియన్నియుఁ గృపణులకు యోగ్యము లైనవిగాఁ దోఁచునే కాని తనకుఁ దగినవిగా దోఁపదు.

అవ. ఈ యర్థమునే మఱొకరీతి నుపదేశించుచు నిగమించుచున్నాఁడు.

శ్లో॥ పాతాల మావిశసి యాసి నభో విలఙ్ఘ్య
దిఙ్మణ్డలం భ్రమసి మానస చాపలేన।
భ్రాన్త్యాపి జాతు విమలం కథ మాత్మనీనం
తద్బ్రహ్మ న స్మరసి నిర్వృతి మేషి యేన॥ 70

టీ. హేమానస=ఓమనసా, చాపలేన = ఆయావిషయములందలి యాసవలని చాపల్యముచేత, పాతాళం=పాతాళమును-మిక్కిలి యీఁ గ్రిందైన ప్రదేశము నైన ననుట, ఆవిశసి=చొచ్చుచున్నావు, నభః=ఆకసమును, విలఙ్ఘ్య=దాఁటి - మిక్కిలి పొడవైన ప్రదేశము నైనను గడచి యనుట, యాసి=పోవుచున్నావు, దిక్ మండలం=దిక్కులగుంపున, భ్రమసి=తిరుగుచు - మిక్కిలియు దూరదేశమైనను బరుగిడుచున్నావనుట, భ్రాన్త్యా అపి=భ్రమచేతనైనను-వివేకముచేతఁ గాకపోయినను అనుట, జాతు = ఒకానొకప్పుడు, విమలం = నిర్మలమైనదియు, ఆత్మనీనం=ఆత్మకు హితమైనదియు-నీ కుపకారక మైనది యనుట, ('ఆత్మనీనః' అనుచో ఆత్మయం దంతర్భూతమైయుండునదియనుట). అగు, తత్ బ్రహ్మ=ఆ బ్రహ్మమును, కథం = ఎట్లు, నస్మరసి=స్మరింపకున్నావు-ధ్యానింపవనుట, యేన=దేనిచేత-ఏస్మరణముచేత, నిర్వృతిం=ఊఱట-మోక్షమనెడి నిరతిశయమైనయానందమును, ఏషి = పొందుదువో-ఎట్టిని స్మరించినంతనే యానందప్రదమైనది గాన నట్టిబ్రహ్మమును అవశ్యముస్మరింపవలయు నని యర్థము.

చ. బలిసదనంబు, జొచ్చెదవు ప్రాఁకెద వభ్రపదంబు దాఁటి ది
గ్వలయము సంక్రమించెదవు వారక చిత్తమ చాపలంబునం
దలఁప వొకప్పుడున్ మఱచి తప్పియు లోన వెలుఁగు బ్రహ్మము
న్దలఁచెదవేని పొందెదవు నాశవివర్జితనిత్యసౌఖ్యమున్. 70

తా. ఓమనసా! పాతాళమును జొచ్చెదవు. ఆకాశమును గడచియుం బోయెదవు. నలుదిక్కులకడలకును దిరిగెదవు. నీ విట్టిగమనశక్తి గలదానవయ్యు వివేకము చేఁ గాకున్నను భ్రమచేతనైన నొకానొకప్పుడేని మలరహితమై యాత్మోపకారకమై యున్న యాబ్రహ్మమును స్మరింపవేమి? బ్రహ్మస్మరణమువలన నిరతిశయమైన యాత్మతృప్తి నొందుదువు గదా.

ఇది వైరాగ్యశతకమున మనస్సంబోధననియమనమన్నది సప్తమదశకము.

భర్తృహరి సుభాషితము-నిత్యానిత్యవస్తువిచారము

అవ. వేదాధ్యయనము, స్మృతిపర్యాలోచనము, శాస్త్రపఠనము, పురాణశ్రవణము మొదలైనవానివలన నే లాభమును గలుగదు. విచారింపఁగా శ్రవణమనననిదిధ్యాసనాదులచే ఆత్మస్వరూపము ననుభవించుటయే లాభ మని తలఁచి జనులం జూచి బోధించుచున్నాఁడు.

శ్లో॥ కిం వేదైః స్మృతిభిః పురాణపఠనైః శాస్త్రైర్మహావిస్తరైః
స్వర్గగ్రామకుటీనివాసఫలదైః కర్మక్రియావిభ్రమైః ।
ముక్త్వైకం భవదుఃఖభారరచనావిధ్వంసకాలానలం
స్వాత్మానన్దపదప్రవేశకలనం శేషా వణిగ్వృత్తయః॥ 71

టీ. వేదైః=ఋగ్యజుస్సామాదిచతుర్వేదములచేత, కిం=ఏమి-ప్రయోజనమేమి యనుట ఏమియు లేదనిభావము, స్మృతి మొదలైనపదునెనిమిది స్మృతులచేత, కిం=ప్రయోజనమేమి-ఏమియు లేదనుట, పురాణపఠనైః=బ్రహ్మాండాదులైన పదునెనిమిది పురాణములను బఠించుటచేతను, కిం = ఏమి-ఏమియును లేదనుట, మహావిస్తరైః=మిక్కిలివిపులివిగల, శాస్త్రైః = తర్కవ్యాకరణాదిశాస్త్రములచేత, న్యాయమీమాంసాది శాస్త్రములచేత, కిం=ఏమియు లేదనుట, స్వర్గ=స్వర్గమనెడి, గ్రామకుటీ = పల్లెటూరియింటియందు-వేదాంతులకు స్వర్గమునందుఁగలజుగుప్సచే దానికొకపల్లెటూరి యిల్లుగా నిట చెప్పిరని తెలియునది, నివాస=వసించుటయనెడి, ఫల=ఫలమును, దైః=ఇచ్చునట్టివగు, కర్మక్రియావిభ్రమైః-కర్మ=స్నానసంధ్యావందనాగ్నిహోత్రాదికర్మముల యొక్క, క్రియా=వ్యాపారములయొక్క, లేక, అనుష్ఠానముయొక్క, విభ్రమైః=విలాసములచేత, కిం=ఏమి-ఏమియు లేదనుట, భవ...లానలం-భవ=సంసారమువలని, దుఃఖభార = దుఃఖాతిశయముయొక్క, రచనా = ఏర్పఱుచుటయొక్క - ఒనగూర్చుటయొక్క - భారాకృతకర్మముచే పయింబయి నేర్పఱుపఁబడునట్టి దుఃఖపరంపరల

యొక్కయనుట, విధ్వంస=తూటాడుట యందు, కాలఅనలం=ప్రళయాగ్నియైనదగు స్వాత్మ...కలనం-స్వ=తనయొక్క, ఆత్మ ఆనంద=ఆత్మసుఖానుభవముయొక్క, పద=స్థానమునందు, ప్రవేశ=చొచ్చుటయొక్క, కలనం=సంపాదనము-ఆత్మస్వరూపానుభవమును గడించుట, ఏకం=ఒక్కటిని, ముక్త్వా=విడిచి, శేషాః=తక్కినవి, వణిక్ వృత్తయః = వర్తకవ్యాపారములైనవి - వర్తకవృత్తులతో సాటియైన వనుట, వర్తకు లొకపరకునిచ్చి మఱొకటిఁ గొనునట్లు మనుజులు వేదాధ్యయనాదుల నాచరించి స్వర్గాదులను గొనుచున్నారుగాన నివి వట్టిబేరములే యగును, కాన వీనివలనఁ బ్రయోజనమేమియు లేదని భావము. ఆత్మజ్ఞానముతప్ప వేదాధ్యయనాదులవలనఁ బనులేదు; వేదాంతవాక్యము అన్నియు పరబ్రహ్మమునందే పర్యవసించుటవలన వానిని విడిచి యాబ్రహ్మజ్ఞానమే సంపాదింప వలయు నని యాశయము.

ఉ. శ్రీమహితశ్రుతిస్మృతులచే బహుశాస్త్రపురాణయుక్తిచే
నేమిఫలంబు లౌక్యజనవృత్తికి నీఁ దగు నిర్జరాలయ
గ్రామకుటీనివాసఫలకర్మముచే ఫల మేమి జన్మదుః
ఖామయభేషజాత్మసుఖ మొక్కటి దక్క నన్నిటన్. 71

టీ. వేదములచేఁగాని, స్మృతులచేఁగాని, పురాణములఁ జదువుటచేఁగాని, మిక్కిలి విరివిగలశాస్త్రములచేఁగాని, స్వర్గమనెడి యొకపల్లెటూరియింటఁ గాఁపురము గుదుర్చుస్నానాది కర్మానుష్ఠానములందుఁ బ్రిమ్మరుటలచేతఁగాని యేమియుఁ బ్రయోజనము గలుగదు. పూర్వకర్మములచే పయింబడి నోడఁగూర్పఁబడుచుండు సంసారదుఃఖసమూహములఁ గాలాగ్నివలెఁ దూలించునదైన యాత్మస్వరూపానందానుభవమును గడించుట యొక్కటిదక్కఁ దక్కినవన్నియు రిత్తబేరపు వ్యాపారములతో సాటియే యగును.

అవ. బ్రహ్మముతప్పఁ దక్కినవెల్ల ననిత్యములగుట విస్తరించి చెప్పుచున్నాఁడు.

శ్లో॥ యదా మేరుః శ్రీమాన్నిపతతి యుగాన్తాగ్నివలితః
సముద్రాః శుష్యన్తి ప్రచురమకరగ్రాహనిలయాః।
ధరా గచ్ఛత్యన్తం ధరణిధరపాదై రపి ధృతా
శరీరే కా వార్తా కరికలభకర్ణాగ్రచపలే॥ 72

టీ. యదా = ఎప్పుడు, శ్రీమాన్ = (మణిసువర్ణాదిసకలవస్తు) సమృద్ధి గల, మేరుః = మేరుపర్వతము, యుగా.. లితః సన్ - యుగాంతాగ్ని=ప్రళయకాలపు వహ్నిచేత, వలితస్సన్= చుట్టుకొనఁబడినదగుచు, నిపతతి=పడుచున్నదో, యదా= ఎప్పుడు, ప్రచుర...లయాః-ప్రచుర=మిక్కిలియైన మకర=పెద్దచేఁపలకును, గ్రాహ

=మొసళులకును, నిలయాః=వాసస్థానములైన, సముద్రాః=సముద్రములు, శుష్యన్తి= ఎండిపోవుచున్నవో, యదా = ఎప్పుడు, ధరణిధరపాదైః = (కుల) పర్వతములనెడి కాళ్లచేత, ధృతా = ధరింపఁబడినదైన, ధరాఅపి=భూమియును, అన్తం=నాశమును గచ్ఛతి=పొందునో-ఇచటను ప్రళయాగ్ని చేతనే యని తెలియునది, (తదా=అప్పుడు.) కరి...చపలే - కరికలభ = ఏనుఁగుగున్నయొక్క, కర్ణాగ్ర=చెవికొనవలె, చపలే = చంచలమైన, శరీరే = శరీరవిషయమున, కా వార్తా = ఏమికథ - చెప్పవలసిన దేమి యున్నది, ఏమియు లేదని భావము. ఎంతయుఁగొలఁదిపెట్టరానిదై యత్యంతస్థిరములైన మేరువు మొదలైనవియే నశించుచుండఁగా నిఁక మిక్కిలియుఁ గొలఁదికిలోనై క్షణ భంగురమైన శరీరము నశించునని చెప్పవలసిన దేమున్నదని యాశయము, 'గజాయత్ర నగణ్యన్తే మశకానాంతు కాకథా' అను న్యాయ మిట అనుసంధేయము. అన్నియు నశ్వరములే; శరీర మన్నింటికంటె నశ్వర మని భావము.

చ. స్థిరతర మైన మేరువు నశించు యుగాంతకృశానుకీలలన్
వరమకరాకరంబు లగు వారినిధానము లెల్ల నింకు భూ
ధరములచే ధరింపఁబడి కె ధారుణి పోఁడిమి దప్పఁ గావునం
గరికలభశ్రవశ్చపలకాయమునం దిఁక వార్త లేటికిన్. 72

తా. సర్వసమృద్ధిగల మేరుపర్వతము ప్రళయాగ్నిని గ్రాఁగి నీఱగుచున్నది. పెనుఁజేపలకును మొసళ్ళకును బట్టయినసముద్రములును దానిచే నెండిపోవుచున్నవి. కులపర్వతము లనియెడి కాళ్ళపయి నెలకొన్నభూమియు దానిచేతనే నాశముఁ బొందుచున్నది. ఇటువంటివే యిట్టియవస్థనుబొందఁగా నిఁకయేనుఁగుగున్న చెవికొనవలె నతిచంచలమైన శరీరము నశించునదని చెప్పనేల?

అవ. శరీరులకు ముదిమిచేఁ గలుగుదురవస్థను రెండుశ్లోకములచేఁ జెప్పుచున్నాఁడు.

శ్లో॥ గాత్రం సఙ్కుచితం గతి ర్విగళితా భ్రష్టా చ దన్తావలి
దృష్టి ర్నశ్యతి వర్ధతే బధిరతా వక్త్రం చ లాలాయతే।
వాక్యం నాద్రియతే చ బాన్ధవజనో భార్యా న శుశ్రూషతే
హా కష్టం పురుషస్య జీర్ణవయసః పుత్రోఽప్యమిత్రాయతే॥ 73

టీ. గాత్రం = దేహము, సఙ్కుచితం=ముడిఁగినది-అయ్యెనని శేషము. ఇట్లే మీఁదనెల్ల నెఱుంగునది, గతిః=నడక, గళితా=జాఱినది - పటుత్వముతప్పినదనుట' దన్తావళిః=పండ్లవరుస, భ్రష్టా=ఊడినది, దృష్టిః=చూపు, నశ్యతి = నశించుచున్నది- విషయముల గ్రహించుటకుఁ జాలకున్నది. బధిరతా = చెవుడుఁ వర్ధతే=పెరుఁగుచున్నది, వక్త్రం = నోరు, లాలాయతే = చొల్లుచేనిండియుండును-జొల్లు కారుచున్న

దనుట, బాన్ధవజనః=బంధువర్గము, వాక్యం=(తాను జెప్పిన) మాటను, నఆద్రియతే=ఆదరింపదు, వేయేల, భార్యా=పెండ్లమును, నశుశ్రూషతే=కొలువదు, కాఁబట్టి, జీర్ణవయసః=జీర్ణించినవయస్సుగల-ముదిసిన, పురుషస్య=పురుషునికి, పుత్రోపి=కొడుకు గూడ, అమిత్రాయతే=శత్రువువలె నాచరించుచున్నాఁడు, హా కష్టం = అయ్యో ఏమికష్టము!

చ. తనువు ముడుంగుఁ బాదగతి తప్పును దంతము లూడుఁ జీఁకటుల్
గనుఁగవ వర్తిలుం జెవుడు గ్రమ్మును జొంగలు గాఱు మోమునన్
జనములు మాట చేకొనరు సన్నిధిఁ జేరదు భార్య పుత్రుఁడుం
గొనకొని శత్రువట్ల తిరుగుం గడుఁగష్టము వృద్ధదేహికిన్. 73

తా. ముదిమియందు దేహము ముడుఁగుకొనుచున్నది. నడక తొట్రిలుచున్నది. పండ్లు రాలిపోవుచున్నవి. చూపు మందగిలుచున్నది. చెవుడు మీఱుచున్నది. నోర, జొల్లు దొరఁగుచున్నది. బంధువులు చెప్పినమాట నాలింపరు. పెండ్లమును గొలువు సేయదు కన్నకొడుకును బగవాఁ డగును. ముదిసిన వానికష్టమకటా! ఏమనవచ్చును.

శ్లో॥ వర్ణం సితం శిరసి వీక్ష్య శిరోరుహాణాం
స్థానం జరాపరిభవస్య తదా పుమాంసమ్।
ఆరోపితాస్థిశకలం పరిహృత్య యాన్తి
చాణ్డాలకూప మివ దూరతరం తరుణ్యః॥ 74

టీ. తరుణ్యః=జవరాండ్రు, శిరోరుహాణాం=కురులయొక్క, సితం = తెల్లని, వర్ణం=వన్నియను, శిరసి=తలయందు వీక్ష్య=చూచి తదా=అప్పుడు-అట్లు చూచిన తోడనే యనుట, జరాపరిభవస్య=ముదిమిచేత యవమానమునకు, స్థానం=పట్టుఅయిన వాఁడును,ఆరో...శకలం-ఆరోపిత=ఎక్కింపఁబడిన-బిగిగాఁ బెనఁచుకొని యుండునది గాక యూరక యందదుకులవలె నున్న యనుట, అస్థిశకలం = ఎముకతునుక గల వాఁడును-ముదిమిచే నెముకలబిగి సడలినవాఁడు ననుట, అగు, పుమాంసం=పురుషుని, ఆరోపితాస్థిశకలం=వ్రేలఁగట్టఁబడినయెముకతునుక గల - ఇది పురుషునికిని చండాల కూపమునకును సామాన్యమగు విశేషణము, చాణ్డాలకూపమివ=చండాలుర నూతివలె-చండాలజాతులనూతిపయి నెముక వ్రేలబడియుండు ప్రతీతి యిట ననుసంధేయము. పరిహృత్య=పరిత్యజించి, దూరతరం=మిక్కిలిదవ్వుగా, యాన్తి=పోవుదురు. 'వర్ణం సితం శిరసి వీక్ష్య... పరిభవస్య యదేవ పుంసామ్' అనుచో, యదేవ=ఏదియే, పుంసాం=పురుషులయొక్క, జరాపరిభవస్య=ముదిమిచేనైన యవమానమునకు స్థానం = స్థానమగునో, శిరసి=శిరస్సునందు, శిరోరుహాణాం=కురులయొక్క సితం వర్ణం= ఆ తెల్లని వన్నె, యనియర్థము. కురుల తెల్లఁదనమె - యనఁగా నరలే, జరాపరిభవస్థాన మని యాశయము.)

ఆ. కురుల తెలుపు చూచి కొఱగాఁడు వీఁ డని
ముసలివాని విడిచి ముదిత లెల్ల
దూరముగఁ దొలంగుదురు పాస్థికల మా
మాలనూతి విడిచి మలఁగుభంగి. 74

తా. జవరాండ్రెవరేని పురుషులతలయందలి నరల తెలుపుంజూచిరేని ముదిమిచే వికారపడి యందుదుకులై యున్నయెముకలు గలవారిం జూచినతోడనే యెముకల్ వ్రేలం గట్టఁబడిన చండాలజాతి నూతింబోలె విడిచి కడుదవ్వుగాఁ దొలఁగుదురు.

అవ. కాఁబట్టి దురవస్థ యాక్రమించుకొనక మునుపే శ్రేయస్సును సంపాదించుటకు యత్నము సేయవలయుఁగాని మఱొకప్పుడు గాదనుచు దృష్టాంతపూర్వకముగాఁ జెప్పుచున్నాఁడు.

శ్లో॥ యావత్స్వస్థ మిదం కళేబరగృహం యావచ్చ దూరే జరా
యావ చ్చేన్ద్రియశక్తి రప్రతిహతా యావత్క్షయో నాయుషః।
ఆత్మశ్రేయసి తావదేవ విదుషా కార్యః ప్రయత్నో మహా-
న్ప్రోద్దీప్తే భవనే తు కూపఖననం ప్రత్యుద్యమః కీదృశః॥ 75

టీ. యావత్=ఎంతవఱకు, ఇదం=ఈ, కళేబరగృహం = కళేబరమనెడియిల్లు, స్వస్థం=పీడలేక లెస్సగానుండునో. ('శరీర మరుజం' అనుచో, శరీరం=దేహము, అరుజం=రోగము లేనిదై, స్వస్థం=నెమ్మదిగానుండునో యనుట), యావచ్చ=ఎంతవఱకు జరా=ముదిమి, దూరే=దూరమునందు-ఉండునోయని శేషము-ముదిమి యెంతవఱకు నలముకొనదో యనుట, యావచ్చ=ఎంతవఱకు, ఇన్ద్రియశక్తిః=ఇంద్రియముల పటిమ, అప్రతిహతా=ఖండితముకానిది అగునో, యావత్=ఎంతవఱకును, ఆయుషః = ఆయువునకు, క్షయః=తఱుఁగుట-నాశము, న=లేదో తావదేవ=అంతవఱకే-అంతకు లోనుగానే యనుట, విదుషా=తెలిసినవానిచేత - ఎఱుకగలవానిచే, ఆత్మశ్రేయసి= తనశ్రేయస్సునందు-మోక్షప్రాప్తివిషయమునం దనుట, మహాన్=గొప్పదియైన-పూజనీయమైన,యత్నః=ప్రయత్నము-జ్ఞానవైరాగ్యతపంబులసంపాదించుపూనిక, కార్యః= చేయఁదగినది, అయిన నిప్పుడే యట్టిప్రయత్నము చేయవలయునను నియమమేల? అవసానమం దట్టిప్రయత్నమును జేసికొనరాదోయనఁగా దానిని దృష్టాంతముచూపి నిషేధించుచున్నాఁడు. భవనే=ఇల్లు, ప్రోద్దీప్తేసతి=అగ్నిచేఁ గాలుచుండఁగా,కూపఖననం ప్రతి=బావిత్రవ్వుటనుగూర్చి, ఉద్యమః=యత్నము, కీదృశః=ఎట్టిది - అవకాశము వలయునంత లేమిచే నది యయుక్తమనుట. ఇల్లుగాలునప్పుడు నీటికై నూయిద్రవ్వ

నట్లె యవసానకాలమందు శ్రేయఃప్రాప్తికై ప్రయత్నించుట యుక్తము కానేరదని యర్థము. కావున బుద్ధిమంతుఁడైనవాఁడు స్వస్థుఁడై యుండునపుడె శ్రేయఃప్రాప్తికి తగిన సాధనములు సంపాదించుకొనవలయు నని భావము.

చ. ధృతిఁగొని రోగముల్ జరయు దేహమునొంపకముందె యింద్రియ
ప్రతిహతి లేకయుండె తనప్రాణవిరామము రాకయుండె పం
డితజనుఁ డాచరింపఁ దగు క్రీవిఁ బ్రయత్నము ముక్తికిన్ మహో
ద్ధతశిఖి నిల్లు గాలుతఱిఁ క్రొ దాలిమి నూతులు ద్రవ్వ టొప్పునే. 75

తా. ఈదేహము తెలుపులేక యెంతవఱకు దిటవుగానుండునో, యెంతదనుక ముదిమిరాక దవ్వనసేయుండునో, యెందాఁక నింద్రియములపటుత్వము నూటిదప్ప కుండునో, యెంతకాల మాయువు క్షయింపకుండునో యంతకులోపలనే యెఱుకగల వాఁడు తనశ్రేయస్సుకొఱకు మంచియత్నము సేయఁ గడంగవలయు. అట్లు యున్నట్టుగాక కడపట నాప్రయత్నము సేయఁజూచుటయెల్ల నిల్లు కాలుచుండఁగా నీటికై నూయి త్రవ్వుటతో సాటియగును.

అవ. తపస్సు మొదలైనవానిని బెక్కింటిని జేయఁదగునా తగదా యని వితర్కించి పిదప నొకకొందఱినిశ్చయముచొప్పునఁ దపమే సం పాదింపఁదగిన దని రెండుశ్లోకములఁ జెప్పుచున్నాఁడు.

శ్లో॥ తపస్యన్తః సన్తః కిమధినివసామః సురనదీం
గుణోదారాన్దారా నుత పరిచరామః సవినయమ్।
పిబామః శాస్త్రౌఘా నుత వివిధకావ్యామృతరసా
న్నవిద్మః కిం కుర్మః కతిపయనిమేషాయుషి జనే॥ 76

టీ. తపస్యన్తః సన్తః = తపస్సుచేయువారమగుచు, సురనదీం = మందాకినిని-మందాకినియందు ననుట. అధినివసామః కిం = వసింతుమా- కేవలవిరక్తిచేతననుట, ఉత = లేక, సవినయం యథాతథా = అడఁకువగా-అనుకూల్యముతోఁ గూడినట్టుగా ననుట. గుణఉదారాన్ = సౌభాగ్యసౌశీల్యాది) గుణములచే శ్రమణీయములైన, దారాన్ = భార్యల ను, పరిచరామః కిం= అనుసరింతుమా- సాంసారికధర్మముచే ననుట; శాస్త్రౌఘాన్ = శాస్త్రకలాపములను, పిబామః కిం = త్రాఁగుదుమా - తద్రసమాస్వాదింతుమా-కీర్తి ప్రతిష్ఠావిజ్ఞానములకొఱకనుట; ఉత = లేక, వివిధ...రసాన్ - వివిధ = పలువిధ ములైన. కావ్య=కావ్యములనెడి-లేక, కావ్యములందుఁగల, అమృతరసాన్ = సుధా ద్రవములను, పిబామఃకిం = త్రాగుదుమా - సకలకళాకౌశలముకొఱకనుట; జనే = జనుఁడు-జనసమూహాయమనుట, కతి...యుషిసతి-కతిపయ=కొన్ని, నిమేష=నిమిష ములు కొలఁదిరేదయైన- ఆయుషిసతి=ఆయువుగలవాఁడగుచుండఁగా, ఇట జనశబ్దము

జాత్యేకవచనమగునేని, జనులమగు మేము కొన్నినిముసములపాటి యాయువు గలవార మగుచుండఁగా ననియర్థము, కిం = దేనిని- మునుచెప్పఁబడిన తపశ్చరణాదులలో దేనిని కుర్మః = చేయుదుము - కొన్ని నిముసముల బ్రతుకులో దేనినిఁ జేయుటకు నవకాశము లేమిచేననుట, న విద్మః=ఎఱుఁగము - నిశ్చయింప శక్యము కానందున నేమిసేయుట కును దెలియకున్నదని యర్థము.

మ. తపముల్ సేయుచు దేవతాతటిని చెంతన్ నిల్తుమో కాక దా
రపరత్వంబున నుందుమో వివిధశాస్త్రశ్రవ్యకావ్యామృతం
బుపభోగింతుమొ యేమి సేతుము హితం బూహింపఁగా లే మని
త్యపులోకంబున మానవుల్ మితనిమేషప్రాయుష్కులై యుండఁగన్.

తా. ఆయువో కొన్నినిముసములపాటి దైయున్నది. ఇంతకాలములో విరక్తి నొంది తపముసల్పుచు గంగాతీరమున వసింతుమా; లేక సాంసారికులమై యానుకూల్యముతో గుణవతులగు రమణులను గొలుతుమా; లేక కీర్తివిజ్ఞానములొసఁగు శాస్త్రములను గరతుమా; కళాకౌశలములొసఁగు గావ్యముల యమృతరసముఁ గ్రోలుదుమా, దేనికిని నవకాశములేమిచే నేదియుఁ జేయుటకు మాకుఁ దోఁపకున్నది.

అవ. అవ్వల నేమి సేయవచ్చునని యాశంకించి పిదప నిశ్చయించుచున్నాఁడు.

శ్లో॥ దురారాధ్యాశ్చామీ తురగచలచిత్తాః క్షితిభుజో
వయం తు స్థూలేచ్ఛాః మహతి చ పదే బద్ధమనసః।
జరా దేహం మృత్యుర్హరతి దయితం జీవితమిదం
సఖే నాన్యచ్ఛ్రేయో జగతి విదుషోఽన్యత్ర తపసః॥ 77

టీ. తురగచలచిత్తాః=గుఱ్ఱమువలె చంచలములైనమనస్సులు గలవారగు అస్థిర హృదయులైన, అమీ = ఈ కానంబడు. క్షితిభుజః=రాజులు, దురారాధ్యాః=ఆరాధించుటకు అనఁగా (ప్రసన్నులఁగావించుటకు) శక్యముకానివారు, వయస్తు=మనమో, స్థూలఇచ్ఛాః = మిక్కుటమైనయాశగలవారము. మహతిపదేచ = గొప్పస్థానము నందును ('సుమహతిఫలే' = మిక్కిలియు గొప్పఫలమునందు), బద్ధమనసః=నెలకొల్పఁబడినమనసు గలవారము. మాకు పేరాసమాత్రమే కాని యారాజు లిచ్చువారు గారని భావము. జరా=ముదిమి, దేహం = శరీరమును, హరతి = క్షీణింపఁజేయుచున్నది, మృత్యుః=అంతకుఁడు, దయితం= ప్రియమైన, జీవితం=ఆయువును-ఈప్రాణము లను హరతి=కొనిపోవుచున్నాఁడు. కాఁబట్టి, హేసఖే=ఓ చెలికాఁడా, జగతి=ఈలోక మునందు. విదుషః=తత్త్వజ్ఞునకు, తపసః = తపస్సుకంటె, అన్యత్ర=ఒండుచోటు - వేఱొకటియనుట; అన్యత్ = అసాధారణమైన-ఉత్తమమైన, శ్రేయః = మోక్షసాధ

నము - మంగళము. న=లేదు. కాఁబట్టి సర్వవిధములఁ దపస్సునే సంపాదింప వలయు నని భావము.

ఉ. వాజిచలస్వభావు లగువారు ప్రసన్నులు గారు భూపతుల్
రాజసవృత్తి మానరు దురాశయు నెక్కుడు మాకు సొమ్ముపైఁ
దేజ మడంచు వృద్ధదశ దీకొని ప్రాణము నొంచుఁ గాలుఁడ
వ్యాజతపంబుకన్న భువి నాత్మహితం బగుకృత్య మున్నదే. 77

తా. గుఱ్ఱమువలె నిలుకడ లేనిమనసులు గలయీరాజులను ప్రసన్నులుగాఁ జేయుట యెంతయుఁ గష్టము. మనకో యాశ యతిమాత్ర ముఘటయోగాక గొప్పపదవులే కావలయునని బుద్ధి యువ్విళులూరుచుండును. ముదిమియో దేహమును జీర్ణింపఁ జేయుచున్నది. మృత్యు వత్యంతప్రియమైన యీ ప్రాణములను దీసికొనుచున్నది. కావున, చెలికాఁడా! ఎఱుకగలవానికి నీజగంబునందు తపంబుకంటె మించిన శ్రేయస్సు మఱొకటిలేదు.

అవ. తపస్సు శ్రేయము కలిగించునదేని దాని నాచరించుటకుఁ దగినచో టెయ్యది యనఁగా జెప్పుచున్నాఁడు.

శ్లో॥ మానే మ్లాయిని ఖణ్డితేచ వసుని వ్యర్థం ప్రయాతేఽర్థిని
క్షీణే బన్ధుజనే గతే పరిజనే నష్టే శనై ర్యౌవనే।
యుక్తం కేవల మేతదేవ సుధియాం యజ్జహ్నుకన్యాపయః
పూతగ్రావగిరీన్ద్రకన్దరదరీకుఞ్జే నివాసః క్వచిత్॥ 78

టీ. మానే = (జాతికులాదులవలని) అభిమానము, మ్లాయినిసతి = తీసిపోవునదగుచుండఁగా వసుని = ధనము, ఖణ్డితేసతి = నశించినదగుచుండఁగా, కాఁట్టిమే, అర్థిని = యాచకుఁడు, వ్యర్థం = (తనమనోరథ మొనఁగూడమివలన) నిరర్థకముగా, ప్రయాతేసతి=పోయినవాఁడగుచుండఁగా, బన్ధుజనే = పుత్రమిత్రాది బంధువర్గము, క్షీణేసతి = (అన్నాదులులేమిచే) క్షీణించుచుండఁగా పరిజనే = భృత్యసమూహము, గతేసతి = (బత్తెము లందరికిపోవుటచే మఱొకచోటికి) పోయినదగుచుండఁగా, శనైః = మెల్లగా, యౌవనే=జవ్వనము, నష్టేసతి = తీసిపోయిన దగుచుండఁగాఁ అనిత్యస్వభావము లగుటవలన సర్వమును విపన్నము లగుచుండఁగా ననుట, క్వచిత్ = ఒకానొక, జహ్ను...కుఞ్జే - జహ్నుకన్యా = గంగానదియొక్క, పయః = జలములచేత, పూత=పవిత్రమైన, గ్రావ=ఱాళ్లుగల. గిరీన్ద్ర=పర్వతశ్రేష్ఠము యొక్క, కన్దర=గుహాయొక్క, దరీ=గట్టునందలి, (తటీ = చోటునందలి,) కుఞ్జే = పొదరింటియందు, నివాసః=వసించియుండుట, (ఇతి) యత్ = (అనునది) ఎదియో, ఏతదేవ= ఇదియే, కేవలం=మిక్కిలియు, సుధియాం = బుద్ధిమంతులకు, యుక్తం = ఉచితము, అచ్చట వసించుటయే శ్రేయస్సాధన మగుతపంబునకు యోగ్యమైనస్థలమని భావము.

ఉ. మానము గ్రుంగఁగా ధనము మట్టముగా నిజబాంధవాశ్రితుల్
దీనతఁ జెంది యేఁగ నతిథిప్రకరంబు నిరాశమైఁ జనన్
మానుగ జవ్వనం బఱుగ మాన్యనకుం దగు జహ్నుకన్యకా
నూనతరంగపూతకలితోపలశైలనికుంజవాసముల్. 78

తా. మానము చెడిపోవుచును, ధనము నశించుచును, కావుననే యాచింప వచ్చినవాఁడు వ్యర్థముగా మరలియుండను, బంధుజనులు నశించియుండఁ, బరిజనులు కొలఁవువిడిచిపోయియు, యౌవన మల్లల్ల తీసిపోయియు నున్నపుడు, బుద్ధిమంతులైనవారికి గంగాజలములచేఁ బవిత్రములైన శిలలుగల యొకపెనుఁగొండగుహాలోని యొకానొక పొదరింట వసించియుండుటయె మిక్కిలియు నుచితము.

అవ. చిత్తమునకు నిత్యానిత్యవస్తువివేకము కలిగినపుడు రమ్యములయ్యు నెల్లవియు నరమ్యములుగానే తోఁచు ననుచున్నాఁడు:

శ్లో॥ రమ్యా శ్చన్ద్రమరీచయ స్తృణవతీ రమ్యా వనాన్తస్థలీ
రమ్యం సాధుసమాగమాగతసుఖం కావ్యేషు రమ్యాః కథాః।
కోపోపాహితబాష్పబిన్దుతరళం రమ్యం ప్రియాయా ముఖం
సర్వం రమ్య మనిత్యతా ముపగతే చిత్తే న కిఞ్చి త్పునః॥ 79

టీ. చన్ద్రమరీచయః=చంద్రకిరణములు, రమ్యాః=మనోహరములైనవి-ఉద్దీపకములగుటచే నని భావము, తృణవతీ = పచ్చికగల - పచ్చగానున్న యనుట, వనాన్తస్థలీ=వనమధ్యప్రదేశము, రమ్యా = మనోహరమైనది, సాధు . సుఖం-సాధు = సజ్జనులతోడి, సమాగమ=కూడికవలన, ఆగత=వచ్చిన, సుఖం = సుఖమును, రమ్యం= రమణీయమైనది, కావ్యేషు=కావ్యములందు, కథాః = కథలు-ఉపాఖ్యానములనుట, రమ్యాః=మనోహరములైనవి. కోప...తరళం-కోప=(ప్రణయకలహములందలి) కినుకవలన, ఉపాహిత=కైకొనబడిన-పుట్టిన, బాష్పబిందు = కన్నీటి బొట్టుచేత, తరళం= కలఁతనొందిన - లేక, ప్రకాశించుచున్న, ప్రియాయాః = ప్రియురాలియొక్క, ముఖం = మొగమును, రమ్యం మనోహరము. కాఁబట్టి, సర్వం = సమస్తమును, రమ్యం=(మీఁదఁ జెప్పఁబడినట్లు) మనోహరమే. చిత్తేపునః = మనస్సో, అనిత్యతాం= (సమస్తమును) అనిత్యమగుటను, ఉపగతేసతి = పొందినదగుచుండఁగా - సమస్తమును అసత్యమైనదను వివేకమునొందఁగా, కిఞ్చిత్=ఏదియు, న (రమ్యం) = మనోహరము కాదు, లేక, చిత్తము, అనిత్యతాం=నిలుకడలేమిని, ఉపగతేసతి = పొందియుండఁగా మనస్సు స్థిరముగాక కలఁతనొందియుండఁగా ననుట, ఏదియు రమ్యముగాదని యర్థాంతరము.

ఉ. మంచివి పండువెన్నెలలు మంచివి పుష్పవనప్రదేశముల్
మంచిది సాధుసంగమసమాగతసౌఖ్యము చాటువాక్యముల్
మంచివి మంచిద్రాక్షయుతమానవతీముఖ మాసమస్తమున్
మంచిది కా దనిత్య మని మానసవృత్తి నెఱుంగువారికిన్. 79

తా. చందురుని తెలివెలుంగులును, పచ్చగానుండు నడవినడిమిపట్టులును సజ్జనులతోఁ గూడికవలని సుఖమును, కావ్యములందలి కథలును, ప్రణయకోపముచేఁ బొడమిన కన్నీటిబొట్టుతోఁ గూడిన ప్రియురాలి నెమ్మొగమును, అన్నియును రమ్యములే యగును. కాని మనస్సునకవి యనిత్యము లనువివేచన గలిగెనా యేదియు రమ్యము కాదు. (లేక, మనస్సు కలఁత నొందియుండునేని యపు డేదియు రమ్యము కాదని యర్థాంతరము.)

అవ. చెప్పినయర్థమునే వివరించుచు నిగమించుచున్నాఁడు.

శ్లో॥ రమ్యం హర్మ్యతలం న కిం వసతయే శ్రావ్యం న గేయాదికం
కిం వా ప్రాణసమాసమాగమసుఖం నైవాధికప్రీతయే।
కిన్తు భ్రాన్తపతఙ్గపక్షపవనవ్యాలోలదీపాఙ్కుర
చ్ఛాయాచఞ్చల మాకలయ్య సకలం సన్తో వనాన్తం గతాః॥ 80

టీ. రమ్యం=మనోహరమైన, హర్మ్యతలం= ప్రాసాదప్రదేశము-ఉప్పరిగపట్టు, వసతయే=వాసస్థానముకొఱకు. నకిం=లేదాయేమి, గేయాదికం=గానము మొదలైనవి-ఆదిశబ్దముచే వీణావాదాదులు గ్రాహ్యములు, శ్రావ్యం=చెవికింపైనది, న కిం=కాదా యేమి, ప్రాణ... సుఖం-ప్రాణసమా=ప్రాణములతో సమానురాలైనట్టిదానితోడి-ప్రాణప్రియురాలైన నాయికతోడి, సమాగమ=సంభోగముచేఁ గలుగు. సుఖం=సుఖము, అధికప్రీతయే=మిక్కిలిసంతోషముకొఱకు, నైవ కిం=కాదాయేమి, తప్పక యగునదిభావము. కిన్తు=అయినను, సన్తః=సజ్జనులు-వస్తువిచారతత్పరులగు పురుషులనుట సకలం = (హర్మ్యతలనివాసము మొదలుగాఁగల) సమస్తమును, భ్రాన్త...చఞ్చలం భ్రాన్త=పడఁగోరి భ్రమసిన, పతఙ్గ=మిడుతయొక్క, పక్ష=ఱెక్కలయొక్క, పవన=(ఈఁకల) గాలిచేత, వ్యాలోల=అల్లలాడుచున్నదీపాఙ్కుర = దీపపుమొగ్గయొక్కఁ ఛాయా=కాంతివలె-లేక నీడవలె, చఞ్చలం=నిలుకడలేనిదిగా, ('కిన్తూద్భ్రాన్తపతత్పతఙ్గ తల...' అనుచో, ఉద్భ్రాన్త=పయికి భ్రమించినదై, పతత్=పడుచున్న, పతఙ్గ=మిడుతలయొక్క, పవన=ఱెక్కలగాలిచేత, నని యర్థము), ఆకలయ్య=నిశ్చయించి, వనాన్తం=వనమధ్యముంగూర్చి, గతాః=పోయిరి - శాశ్వతబ్రహ్మానందమునకు సాధనమైన తపశ్చర్యకొఱకనుట.

ఉ. సంతతమున్ సుఖం బొసఁగుఁ జాలవె చాల విశాలసౌధముల్
కాంతలసంగమున్ మధురగానములున్ వివరించి చూడ సం

భ్రాంతపతంగపక్షభవక్రమారుతఘాతవిధూతదీపికా
కాంతిచలంబు సర్వ మని కానల కేఁగిరి పండితోత్తముల్. 80

తా. వసించుటకు మంచియుప్పరిగలును, వినుటకునింపైనగానాదులును, మిక్కిలి సంతుష్టినొందుటకుఁ బ్రియురాండ్రతోటిసంగమువలని సుఖమును గలవు. అయినను సుజనులు, మిడుత మిడిసిపడఁగా దాని యాఁకలగాలిచే నల్లలాడు దీపపుమొగ్గకాంతి వలె నివియెంతయుఁ జంచలము లని విచారించి వీనినెల్ల మాని వనాంతమునకుఁబోయిరి.

ఇది వైరాగ్యశతకమున నిత్యానిత్యవస్తువిచారమన్నదియష్టమదశకము.

భర్తృహరి సుభాషితము శివార్చనము.

అవ. వస్తువిచారమును గుఱించి ప్రసక్తి రాఁగా తన్మూలమునం దపస్సుయొక్క ప్రస్తావము గలిగి యది మిక్కిలి యావశ్యకమైనదని చెప్పఁబడినది. అది యెట్టిదని యాశంక కలుఁగగా నది శివార్చనము తప్ప వేఱెద్దియుఁగాదని మదినుంచుకొన్నవాఁడై యిపుడు మొదట శివార్చనమును వర్ణించుచున్నాఁడు. ఆ యర్చనము బాహ్యము, ఆభ్యంతరము అని రెండువిధములైనది అందు మొదటిది పెక్కుకరణములచే సాధింపఁదగినదై దేవతలకే చెల్లునదగుటంజేసి ముఖ్యము కాదని యెంచి దాని నుపేక్షించి ముఖ్యమగు నాభ్యంతరపూజాప్రకారము ననుభవించున ట్లభినయించుచుఁ జెప్పుచున్నాఁడు.

శ్లో॥ ఆసంసారం త్రిభువన మిదం చిన్వతాం తాత తాదృ
క్నైవాస్మాకం నయనపదవీం శ్రోత్రమార్గం గతో వా।
యోఽయం ధత్తే విషయకరిణీగాఢగూఢాభిమాన
క్షీబస్యాన్తఃకరణకరిణః సంయమాలానలీలామ్. 81

టీ, హేతాత=నాయనా-ఇది యాదరాతిశయమున మఱొకనిఁబిలుచుమాట, ఆసంసారం = సంసారముండువఱకు ఇదం = ఈ, త్రిభువనం=మూఁడులోకములను, చిన్వతాం=వెదకుచున్న లేక పరామర్శించుచున్న, అస్మాకం=మాయొక్క, నయనపదవీం=నేత్రమార్గమును గాని, శ్రోత్రమార్గంవా=చెవులదారిని గాని, తాదృక్=అటువంటివాఁడు-అట్టిపురుషుండు, నగతః=పొందినవాఁడు గాఁడు, అట్టిపురుషుని మేము

వినను లేదు చూడను లేదనుట, ఎట్టిపురుషుఁడనఁగా చెప్పుచున్నాఁడు, యః=ఏ, అయం=వీఁడు-ఏపురుషుఁడనుట, విషయ...క్షీబస్య-విషయ=హారచందనాది విషయములనెడి, కరిణీ=ఆఁడు యేనుఁగులందలి, గాఢ=అత్యంతమును, గూఢ=మిక్కిలి గైనదియు, నగు, అభిమానః=మిక్కిలి యాసక్తిచేత, క్షీబ=మత్తిల్లిన-'మత్తేశౌణ్డోత్కటక్షీబాః' అని యమరుఁడు, అన్తఃకరణ=మనస్సనెడి, కరిణః = ఏనుగుయొక్క, సంయ...లీలామ్-సంయమ = చక్కఁగా నియమించుటయందు-లేక, చక్కఁగా నిగ్రహించుట యనెడి, ఆలాన=కట్టుకంబమువంటివిలాసమును, లీలాం= విలాసమువంటివిలాసమును, ధత్తే = ధరించునో - నిగ్రహింపరానిమనస్సును నిగ్రహించుటయందు సమర్థుఁడగునో యనుట, తాదృక్ నయన...గతః' అట్టివాఁడు చూడఁబడను లేదు వినఁబడను లేదు అనిపూర్వముతో నన్వయము. ('సంయమానానుతీలామ్' అనుచో మనోనిగ్రహమనందు దారముతోఁ జేయఁబడిన యూరియొక్క లీలను అని యర్థము 'అనాయః పుంసిజాలంస్యాత్' అని యమరుఁడు), ఇట్టిపురుషుఁడు నయనశ్రోత్రమార్గవిషయత్వమును సంబంధించియుండియు నసంబంధమును జెప్పుటచే సంబంధాతిశయోక్తి. దీనిచేత, మనోనియమనము మిక్కిలి యశక్యమనెడివస్తువు వ్యంజితమగుటచే అలంకారముచే వస్తుధ్వని ఏదేనియొకయోగమున మనస్సును నియమించి యందు బ్రహ్మానందమునకు సాధనభూతమయి యంతరంగశివునర్చించుటయను తపంబు నవశ్యము చేయందగినదని గూఢాభిప్రాయము. 'ఆలానలీలామ్' అనుచో నిదర్శనాలంకారము. అది 'సంయమాలాన' అనురూపకముతో నంగాంగీభావముచే సంకీర్ణము.

మ. లగ సంసారము వాఁటనుండి మును దగ్ధత్తత్కర్మసంయుక్తి ము
    జ్జగముం ద్రిమ్మరి మూకఁ గానఁబడఁ డేకచందంబునం గర్ణమా
    ర్గగతుం డైనను గాఁడు భోగకరిణీగాఢాదరోన్మత్త చి
    త్తగరిష్ఠద్విపరాజసంయమపటుస్తంభాత్మకుం డెవ్వఁడున్. 81

తా. అనాదిసంసారము మొదలుకొని యీమూఁడులోకములను వెదకి చూచితిమి గాని విషయము లనియెడునాఁడు యేనుఁగులందు మిక్కిలిదృఢమైన యాసక్తిచే మత్తిలియున్న మనస్సనెడియేనుఁగును నియమించుటకుఁ గట్టుకంబమువంటివాఁడగుపురుషుని మేము చూచినవారమును విన్నవారమును గాము.

అవ. తపస్సునఁ బ్రవర్తించువిధమును జెప్పుచున్నాఁడు.

శ్లో॥ యదేతత్స్వచ్ఛన్దం విహరణ మకార్పణ్య మశనం
    సహార్యైః సంవాసః శ్రుత ముపశమైకవ్రతఫలం।
    మనో మన్దస్పన్దం బహిరపి చిరస్యాపి విమృశ
    న్న జానే కస్యైషా పరిణతి రుదారస్య తపసః॥ 82

టీ. స్వచ్ఛన్దం= యథేచ్ఛమైన-ఒకరికిలోఁబడక గాని, విహరణం=విహారమును, అకార్పణ్యం=కృపణత్వములేని-దీనత్వముకలుగని, అశనం = భోజనమును-భిక్షాన్నభోజనమును, లేక, కందమూలఫలాహారమును, ఆర్యైఃసహ = శ్రేష్ఠులైనవారితోఁగూడ-విజ్ఞానసంపన్నులతోడననుట, సంవాసః=వసతియు-కూడియునుటయు, ఉప...ఫలమ్ - ఉపశమ = శాంతియనెడు - విషయభోగ నివృత్తి యనెడు, ఏకం=ముఖ్యమైన, వ్రత ఫలం = వ్రతముఫలముగాఁగలదియగు- శాంతిఫలమునొసంగు తపశ్చరణమును బోధించునట్టి యనుట, శ్రుతం=వేదాంతశాస్త్రశ్రవణమును, బహిః=వెలుపల-వెలివిషయములం దనుట, మన్దస్పన్దం = మెల్లని చలనము గలవు - మందముగా ప్రసరించునట్టియనుట మనఃఅపి=మనస్సును, (ఇతి) యత్ ఏతత్ (సర్వం వర్తతే)=(అనెడి)యేయిది (యంతయు (కలదో), ఏషా = ఇది - ఈస్వచ్ఛందవిహరణాదికము, విధేయప్రాధాన్యత్వముంబట్టి యిట స్త్రీలింగత్వము, కస్య=ఏ, ఉదారస్య=గొప్పదైన, తపసః= తపముయొక్క, పరిణతిః=పరిపాకమో-లేక. పరిణామమో, చిరస్య=చిరకాలముగా, విమృశన్ అపి= పరామర్శించుచుండినను నజానే = తెలియకున్నాను; ఏతపస్సు ఈస్వచ్ఛంద విహారాదికముగా పరిణమించెనో యెంతకాలమాలోచించియు నాఁకుదెలియకున్నదియనియర్థము. ఆతపస్సు శివపూజనమేయగును. కాకున్నమతియొకదానికి నిట్టిఫలమును సాధించుటకుఁగాని యిట్టిపరిణామమును బొందుటకుఁగాని సామర్థ్యము కలుగదనిభావము.

ఉ. ఇచ్ఛకు వచ్చినట్లు చరియించుట దైన్యము లేనితిండియున్
నిచ్చలు సాధుసంగమును నిర్మలకాంతియు శాస్త్రబోధమున్
మచ్చిక లోనఁ బూని వెలి మట్టనిచిత్తము నాఁగ నింతయున్
వచ్చుట యే మహోన్నతతపంబుఫలంబొ యెఱుంగ నేర్తుమే. 82

తా. ఒకరికిలోఁబడక గాక యిచ్చమెయిఁదిరుగుట. దీనత్వములేనికుడుపు. గొప్పవారితోఁగూడి మనుట. శాంతినొసంగు వేదాంతశాస్త్రశ్రవణము. మనస్సు బాహ్యవిషయములందు మిక్కిలికొంచెముగాఁ బ్రసరించుట. యను నిదియంతయు నేగొప్పతపము వలన సిద్ధించునో యెంతకాలము విచారించియు నాకుఁ దెలియరాకున్నది.

అవ. శివచరణమే శరణమని తదీయస్మరణ మభినయించి చెప్పుచున్నాఁడు.

శ్లో॥ జీర్ణా ఏవ మనోరథాశ్చ హృదయే యాతంచ తద్యౌవనం
హన్తాఙ్గేషు గుణాశ్చ వన్ధ్యఫలతాం యాతా గుణజ్ఞైర్వినా
కిం యుక్తం సహసాభ్యుపైతి బలవా న్కాలః కృతాన్తోఽక్షమీ
హా జ్ఞాతం మదనాన్తకాఙ్ఘ్రియుగళం ముక్త్వాస్తి నాన్యాగతిః॥ 83

టీ. మనోరథాః = విషయాభిలాషములును, హృదయే = అంతరంగమునందే జీర్ణాః = నశించినవి - వానిని గోరుటమాత్రమే కాని యనుభవించుటలేదని యర్థము. తత్ = అటువంటి, యౌవనంచ = ప్రాయమును, యాతం = పోయినది. ('యాతం జరాం యౌవనమ్' అనుచో, యౌవనము ముదిమిని జెందినదని యర్థము,) హన్త = అక్కటా. అఙ్గేషు = అవయవములందు, గుణాశ్చ = గుణములును-ఆయా యవయవముల సామర్థ్యములన్నియు ననుట, గుణజ్ఞైః = గుణమును దెలిసినవారు లేక-గుణముల నెఱింగి యభినందించురసజ్ఞులు లేమింజేసి యనుట, వన్ధ్యఫలతాం = వ్యర్థమైనఫలము గలిగి యుండుటను-నిష్ఫలమగుటను, యాతాః = పొందినవి. బలవాన్ = బలిష్ఠమైన, కాలః = కాలమును - కాలస్వరూపమును, అక్షమీ = ఓర్పులేని, కృతాన్తః = యముఁడును-లేక, బలవాన్) = బలిష్ఠమును, కృతాన్తః = నాశముసేయునదియు, అక్షమీ = ఓర్పులేనిదియు-నిర్దాక్షిణ్యమైనదియు, నగు, కాలః = మృత్యువు, అని యర్థాంతరము, సహసా = తోడనే-వేగముగా, అభ్యుపైతి = ఎదురుకొని వచ్చుచున్నది-ప్రాణము నపహరించుకొనుటకనుట, కాఁబట్టి, కిం = ఏది, యుక్తం = ఉచితమైనది-ఇట్టిదశయందు ఏమి చేయఁదగినదనుట, హా = ఓహో, జ్ఞాతం = తెలిసినది - ఇట్టియవస్థయందుయుక్తమైనదియని తెలియనైనదియనుట, అది యేదియన, మదనా...గళం-మదనాన్తక = (మరునిం గూల్చిన) శివునియొక్క. అఙ్ఘ్రియుగళం = అడుగులజంటను, ముక్త్వా = విడిచి అన్యా = వేఱైన, గతిః = శరణము, నాస్తి = లేదు. కాఁబట్టియదియెశరణము-ఇట్టిస్థితియందు దానినే కయికొనవలయు నని స్మరించి చెప్పినాఁడని తెలియునది.

ఉ. చిత్తమునందె కోరికలు ♦ జీర్ణము లయ్యె నశేషగాత్రమున్
హత్తినజవ్వనం బరిగె ♦ నార్యులు లేమి గుణంబులున్ ఫలో
చ్ఛిత్తి వహించె నెద్ది తగుఁ ♦ జేరక మానఁడు కాలుఁ డక్కటా
చిత్తజవైరిపాదయుగ సేవనమే ♦ గతిగా నెఱింగితిన్. 83

తా. కోరికలన్నియు నొడఁగూడుటకు నయితిలేక హృదయములోనే యడంగినవి. ప్రాయమును జాఱినది. ఆయాయవయవముల సామర్థ్యములును దానిని మెచ్చందగువేత్తలులేమిచే నిష్ఫలములైనవి. బలీయమై నాశముసేయుచుఁ గనికరమింతయు లేక మృత్యువు వేగముగాఁ బైకొని వచ్చుచున్నది. ఇట్టిస్థితియందుఁ జేయఁదగినదేమి? ఆ! తెలిసినది. మరుని గెలిచిన పరమశివుని పాదారవిందయుగళమును విడిచినచో వేఱొకదిక్కు లేదు. కాన నదియే శరణము.

అవ. 'యచ్ఛ్వాచ నిఃస్రుతసరిత్ప్రవరోదకేన, తీర్థేన మూర్ధ్నివిధృతేన శివః శివోఽభూత్ । దాతుర్మనశ్చకులశైలవిసృష్టవజ్రం ధ్యాయేచ్చిరం భగవతశ్చరణారవిన్దమ్' ఇత్యాదులచే శివుం డాదిగాఁగలసకల దేవతలకును గల్యాణప్రదమైయఖిలలోకారాధ్యమై సంసారసాగరోత్తా

రకమై యొప్పుభగవచ్చరణారవిందము వెలయుచుండఁగా శివాంఘ్రి యుగళము తప్ప వేఱుగతి లేదని ప్రలపించెదవేల యని యడుగఁగాఁ జెప్పుచున్నాఁడు.

శ్లో॥ మహేశ్వరే వా జగతా మధీశ్వరే, జనార్దనేవా జగదన్తరాత్మని।
న వస్తుభేదప్రతిపత్తి రస్తిమే, తథాపి భక్తిస్తరుణేన్దుశేఖరే॥ 84

టీ. జగతాం=పదునాలుగు లోకములకు, అధీశ్వరే=స్వామియగు,మహేశ్వరే వా=శివునియందుఁగాని, జగత్ అన్తరాత్మని - జగత్=జగంబులకు; అన్తరాత్మని=అంతర్యామియైన-లోపల నాత్మస్వరూపమునఁ జొచ్చి వ్యాపించి జగంబుల నియమించువాఁడైన, జనార్దనేవా=విష్ణువునందుఁగాని, మే=నాకు, వస్తుభేదప్రతిపత్తిః=(ఇతఁడుశివుఁడు ఇతఁడువిష్ణువు అని) వస్తువునందుఁ గలుగుభేదబుద్ధి-వేఱువేఱు వస్తువులుగా గ్రహించుటయనుట, న=లేదు. 'శివాయ విష్ణురూపాయ' ఇత్యాదులచే వారిద్దఱికి వస్తువుంబట్టి భేదములేదని భావము, తథాపి=అయినను-భేదబుద్ధిలేకున్నను, తరుణ ఇందు శేఖరే=(లేతచందురుని తలపువ్వుగాఁ గల) శివునియందు భక్తిః=కొలుచుననురక్తి, ఉన్నదని శేషము. కాఁబట్టియె శివాంఘ్రియుగళి తప్ప 'నాన్యాగతిః' వేఱుగతి లేదనఁబడియె నని భావము. 'స్వభావో దురతిక్రమః' అను న్యాయమిటఁ దెలియనగు.

తే. జగదధీశ్వరుఁ డగుమహేశ్వరునియందు
సకలజగదంతరాత్ముఁడౌ కైటభారియందు
భేదవిజ్ఞాన మెయ్యెడ లేదు మాకు
నైనఁ దరుణేందుశేఖరునందె భక్తి. 84

తా. జగంబులకునెల్ల స్వామియగు శివునియందుఁగాని సకలలోకంబుల నంతర్యామియై వ్యాపించియున్న విష్ణువునందుగాని వీరిరువురు వేఱువేఱు వస్తువులను భేదబుద్ధి నాకులేదు. అయినను, లేఁతచందురుని దాల్చుశివునియందే నాకు భక్తిస్వభావసిద్ధముగాఁ గుదిరియున్నది.

అవ. శమము స్థాయిగాఁబుట్టుటం జేసి శాంతరసమును జిప్పిలు వాక్యముల రాఁగలయైదుశ్లోకములం జెప్పుచున్నాఁడు.

శ్లో॥ స్ఫురత్స్ఫారజ్యోత్స్నాధవళితతలే క్వాపి పులినే
సుఖాసీనాః శాన్తధ్వనిషు రజనీషు ద్యుసరితః।
భవాభోగోద్విగ్నాః శివ శివ శివే త్యార్తవచనః
కదా స్యామానన్దోద్గతబహుళబాష్పాప్లుతదృశః॥ 85

టీ. శాన్తధ్వనిషు-శాన్త=ఉడిగిన, ధ్వనిషు = పక్షిమృగాదిశబ్దములు గల, రజనీషు=రాత్రులందు-ఇట చిత్తముకలఁతలేకుండుటకై రాత్రులకు నిశ్శబ్దత్వము చెప్పఁబడియె, స్ఫుర...తలే-స్ఫురత్=ప్రకాశించుచున్నదియు, స్ఫార = అధికమైనదియు, నగు, జ్యోత్స్నా=వెన్నెలచేత, ధవళిత=తెల్లనిదిగాఁజేయఁబడిన, తలం=ప్రదేశము గల, క్వాపి=ఒకానొక, ద్యుసరితః=గంగానదియొక్క, పులినే=ఇసుకదిన్నెయందు, సుఖాసీనాఃసన్తః = సుఖముగాఁ గూర్చున్నవారమగుచు, భవా...ద్విగ్నాః-భవ = సంసారముయొక్క, ఆభోగ=విరివివలన, ఉద్విగ్నాః = విహ్వలులమై-వెగడుపడినవారమై యనుట సంసారము దుఃఖకరమగుటచేతను, ‘మేము’ అని శేషము, శివ శివ శివ ఇతి = శివశివశివయని, ఆర్తవచసః = కయికొనఁబడినమాటలుగలవారై (‘ఉచ్చవచసః’ అనుచో, గట్టిగా పలుకఁబడువచనములు గలవారైయనుట), శివశివశివయని పలుకుచు ననుట, కదా=ఎప్పుడు, ఆనన్దో...దృశః-ఆనన్ద ఉద్గత=ఆనందముచే వెలికి వచ్చిన, బహుళ=అధికమైన, బాష్ప=కన్నీళ్ళచేత, అప్లుత=అంతటఁ దడుపఁబడిన, దృశః=కన్నులుగలవారము, స్యామ=అగుదుము. (‘ఆర్తవచసః కదా యాస్యామోఽన్తర్గతబహుళబాష్పాకులదశామ్’ అనుచో, ఆర్తవచసః=దైన్యపుఁబలుకులుగలవారమై, అన్త...దశామ్-అన్తర్గత=లోపల నడంపఁబడియున్న, బహుళ అధికమైన, బాష్ప=కన్నీళ్ళచే, ఆకుల=వ్యాకులమైన, దశాం=స్థితిని, కదా=ఎప్పుడు, యాస్యామః=పొందఁగలము? అని యర్థము.)

శా. శాంతారావనిశీథకాలముల భాస్వత్స్నాంద్రచంద్రాతపా
క్రాంతస్వచ్ఛమరున్నదీపులినదేశాగ్ర్యక్షోణిఁ గూర్చుండి జ
న్మాంతోద్వేగులమైన మేము శివశబ్దావృత్తితో నెప్డు డ
త్యంతానందభవాశ్రుసంకులదశావ్యాప్తిన్ సుఖం బుందుమో.

తా. రాత్రులందుఁ జప్పుడులన్నియు నడంగినపిదపఁ దళతళలాడుచున్న యగ్గలపువెన్నెలచేఁ దెల్లగా విలసిల్లుచున్న యొకానొకగంగానదియిసుకదిన్నెయందు హాయిగాఁ గూర్చుండినవారమై మేము, సంసారము మిక్కిలి విసివికలదై తడవ రాకుండుటకుఁ జింతిలుచు, ‘శివశివశివ’ యని యుచ్చరించుచున్నవారమై, దానంజేసి కలిగినయానందమువలన నానందబాష్పము లుప్పతిలి కన్నుల జాలుకొన్న వారమగుట యెప్పుడో!

శ్లో॥ వితీర్ణే సర్వస్వే తరుణకరుణాపూర్ణ హృదయాః
స్మరన్తః సంసారే విగుణపరిణామాం విధిగతిమ్।
వయం పుణ్యారణ్యే పరిణతశరచ్చన్ద్రకిరణా
స్త్రియామా నేష్యామో హరచరణచిన్తైకశరణాః॥ 86

టీ. తరుణ...హృదయాః-తరుణ=లేతయైన-మృదువైన, కరుణా = భూతదయచేత, పూర్ణ=నిండిన, హృదయాఃసన్తః = హృదయములు గలవారగుచు,సర్వస్వే =

(తమకుఁగల) సకలధనమును, వితీర్ణేసతి = (అర్థులకు) దత్తముకాఁగా-మృదుకరుణాపూరితహృదయులై తమధనమెల్ల యాచకుల కియ్యఁగా ననుట, సంసారే=సంసారమునందు, విధిగతిం=దైవముయొక్క ప్రవృత్తిని, విగుణపరిణామాం=విషయమైన పరిపాకముగలదిగా-చెడ్డదై పర్యవసించునదిగానను‌ట, ('విగుణపరిణామాః విధిగతీః' అనుచో, విగుణపరిణామాః = నిర్గుణమైన-అనఁగా అనిష్టమైన-పరిణామములుగల - అనిష్టముగాఁ బరిణమించు, విధిగతీః = దైవవిలసితములను, అనియర్థము), స్మరన్తఃసన్తః = స్మరించుచున్నవారమగుచు, వయం = మేము, పుణ్యారణ్యే=తపోవనమునందు, హర...శరణాః సన్తః-హర=శివునియొక్క, చరణ=అడుగులందలి, చిన్తా=చింతనమే, ఏక=ముఖ్యమైన, శరణాఃసన్తః = దిక్కుగాఁ గలవారమగుచు, పరిణత...కిరణాః-పరిణత = పరిపాకము నొందిన-లేక చుట్టు వ్యాపించిన, శరత్ చన్ద్రకిరణాః = శరత్కాలపుచందురునియొక్క వెలుంగులు గల, త్రియామాః=రాత్రులను, నేష్యామః=కడపఁగలము-ఎప్పుడు కడపుదుమో యనుట.

చ. కలధన మంతయున్ సెఁవుకగానిడి నూత్నకృపాప్రపూర్ణచి
తులమయి ససృతిం గుశలకదూరవిపాకము గాఁగ దైవముం
దలఁచుచుఁ గానలో శివపకదస్మృతినిష్ఠుల మై నయుంపఁ గాఁ
గలము శరత్ప్రసన్నమిహికకాకరరమ్యము లై నరాత్రులన్॥ 86

తా. మేము మనంబుల మెత్తనికరుణ గడలుకొనఁగా సకలధనములను యాచకులకు నొసంగి, సంసారమందు దైవము సేయుననిష్టవ్యాపారములు మనస్సునఁ దలంచుకొనుచు వానినిరోసి తపోవనంబున కరిగి శివచరణధ్యానమే రక్షకముగా నుంచుకొని శరదృతువునందలి పండువెన్నెలలఁ జెన్నారురాత్రులఁ గడుపుదుము. అది యెన్నఁడో తెలియరాదు.

శ్లో॥ కదా వారాణస్యామమరతటినీరోధసి వస-
న్వసానః కౌపీనం శిరసి నిదధానోఽఞ్జలిపుటమ్।
అయే గౌరీనాథ త్రిపురహర శమ్భో త్రినయన
ప్రసీదేతి క్రోశ న్నిమిషమివ నేష్యామి దివసాన్॥ 87

టీ. కదా=ఎప్పుడు, వారాణస్యాం=కాశియందు. అమరతటినీరోధసి = గంగాతీరమునందు, వసన్=వసించుచు, కౌపీనం=గోఁచిని, వసానః = కొట్టుకొనుచు-వస్త్రమేయక్కఱలేకున్నను లోకవిరోధమును బరిహరించుటకై యంత్రమాత్రమేని కట్టుకొనువాఁడనగుచు ననిభావము. శిరసి=తలయందు, అఞ్జలిపుటం=చేమోడ్పును, నిదధానః సన్=ఉంచుకొన్నవాఁడనగుచు, అయే=ఓ, గౌరీనాథ=పార్వతీపతీ, త్రిపురహర=త్రిపురములను నాశనముజేసినవాఁడా, శమ్భో=శంభుఁడా! 'శం+భూ'శం=సుఖం,

అస్మా ద్భవతీతి శమ్భుః-సుఖము వీనివలనఁ గలుగు నని వ్యుత్పత్తి. త్రినయన = ముక్కంటి, 'గౌరీనాథ'యనుట, లోక సంగ్రహ కారణత్వమును, 'త్రిపురహర' యనుటచే అశక్యకార్యకరణశక్తియు 'శమ్భో' అనుటచే భక్తజనసుఖసంధాయకత్వమును, 'త్రినయన' అనుటచే అసాధారణమహిమాస్పదత్వమును సూచితములయ్యెనని తెలియునది, ప్రసీద=ప్రసన్నుఁడవగుము, ఇతి=అని, క్రోశన్=బిగ్గరఁ జెప్పుచు, దివసాన్=దినములను, నిమిషమివ=క్షణమువలె, నేష్యామి=కడుపుదునో, ఇటఁ రాఁగల తీవ్రనరక యాతనను జింతించుట మొదలగు విభావములచేఁ బుట్టి, గోఁచికట్టుట తలనుచేమోడ్పు గీలించుట మొదలగు ననుభావములచేఁ నభివ్యక్తమై 'కదా' అనుపదముచే సూచితమగు చింతయనెడి సంచారీభావముచేఁ బుష్టినొంది, తన్ను అవమానించుకొనుటయే లక్షణముగాఁ గల నిర్వేదమును స్థాయిగాఁ గలిగి వెలయుశాంతరసము మిక్కిలియు స్ఫురించెడి నని తెలియునది. ఇట్లే మీద నెల్ల నెఱుంగునది.

ఉ. శ్రీనుత కాశియం దమరసింధువుచెంగట నిల్చి గోఁచినిం
బూని ప్రణామముద్రఁ దలఁ జేమోపి పురాంతక పార్వతీశ శం
భో నిటలాక్ష రక్ష యనిమొఱ్ఱలు వెట్టుచు నిశ్చలానుసం
ధానత యెన్నఁ డేఁ గడపెదన్ దినముల్ నిమిషంబులై వడిన్.

తా. కాశియందు గంగాతీరమున వసించువాఁడనై గోఁచిమాత్రము దాల్చి తలయందుఁ జేమోడ్పుఁ గీలించి 'ఓపార్వతీనాథా! త్రిపురాంతకా! శంభూ! త్రినయనా! ప్రసన్నుఁడవగుమని బిగ్గరఁగూయిడుచు దినములను క్షణములవలెఁగడపఁ గలుగుట యెప్పుడో యెఱుంగను.

శ్లో॥ స్నాత్వా గాఙ్గైః పయోభిః శుచికుసుమఫలై రర్చయిత్వా విభో త్వాం
ధ్యేయే ధ్యానం నియోజ్య క్షితిధరకుహరగ్రావపర్యఙ్కమూలే।
ఆత్మారామః ఫలాశీ గురువచనరత స్త్వత్ప్రసాదా త్స్మరారే
దుఃఖం మోక్ష్యే కదాహం సమకరచరణే పుంసి సేవాసముత్థమ్॥

టీ. గాఙ్గైః=గంగాసంబంధియగు, పయోభిః=జలములచేత, స్నాత్వా=స్నానము చేసి, హేవిభో=ఓప్రభూ, త్వాం=నిన్ను, శుచికుసుమఫలైః-శుచి = శుద్ధములై నశాస్త్రసమ్మతములైన, కుసుమఫలైః=పూవులచేతను పండ్లచేతను, అర్చయిత్వా = ఆరాధించి-దీనిచే బాహ్యపూజయు కొంతప్రధానమగునని సూచితము. ధ్యేయే=ధ్యానింపఁదగినవస్తువునందు-నీ చరణారవిందమునం దనుట, ధ్యానం = ధ్యానమును, నియోజ్య= నియోగించి, (నివేశ్య=ఉంచి) - ఏకాగ్రచిత్తుఁడైయనుట, క్షితి...మూలే-క్షితిధర = కొండయొక్క, కుహర=గుహయందలి, గ్రావ=ఱాయియనెడి, పర్యఙ్క=మంచము యొక్క, మూలే=మూలను, 'కూర్చున్నవాఁడగుచు' అని శేషము. సమాధివ్యుత్థానదశను, విదప సుఖముగాఁ గూర్చుండఁదగియుండునది దని తెలుపుటకై గ్రావమును

పర్యంకముగా రూపించినాఁడు. ఆత్మారామః=ఆత్మయందే రమించువాఁడును - విషయాంతరములం దాసక్తిలేక ఆత్మస్వరూపమునందే యాసక్తుఁడనుట - 'రమన్తేయోగినో ఽనన్తే సత్యానన్దేచిదాత్మని' అని స్మృతి, ఫల+ఆశీ=పండ్లుభక్షించువాఁడును-శరీరధారణార్థమనుట, గురువచనరతః=ఆచార్యుఁ డుపదేశించినదానిని ఆచరించుటయందాసక్తుఁడును అగుచు, అహం=నేను, హేస్మరారే=మదనునకు శత్రువైనయోశంభూ, త్వత్ప్రసాదాత్=నీయనుగ్రహమువలనఁ సమకరచరణే=సమానములైన కాలు సేతులు గల-సాటిలెనే కాలుసేతులుగల-తనకు సాటియే యయి యొక్కఁడు గానట్టి యనుట-కాలుసేతులుఁగొని వాఁడు స్వతంత్రుఁడై యుండఁగాఁ దానవి యుండియు నస్వతంత్రుడైయుండుట యతినింద్యమని సూచితము, పుంసి=పురుషుని విషయమందు, సేవాసమర్థం=కొలువు సేయుటవలన, బుట్టిన, దుఃఖం=దుఃఖమును, కదా = ఎప్పుడు, మోక్ష్యే=వీడుదునో, లేక, సమకరచరణే-సమకర = మొసలియాకారముగలరేఖతో, గూడిన, చరణే=పాదములుగల-అనఁగా 'మకరో మత్స్యరేఖాచ పద్మశఙ్ఖాకృతిః పదే, మహాధనీ మహాభోగీ దాతా దీర్ఘాయురేవచ' అనుసాముద్రికవచనరీతిని మకరరేఖ పదమునంగలవాఁడు మహాభాగ్యసంపన్నుండుగాన నట్టివాఁడైన, పుంసి=పురుషుని విషయమందు, అని యర్థాంతరము.

ఉ. వేలుపుటేటఁ దోఁగి సుపవిత్రఫలాదులఁ బూజచేసి ని
న్నోలి మనంబులో నిలిపి యోగ్యగుహాశిలయందు నాత్మసం
శీలుఁడనై ఫలాశి నయి శ్రీగురువాక్యరతుండనై మహీ
పాలకసేవనశ్రమముఁ బాసెద నెన్నఁడు మన్మథాంతకా. 88

తా. ప్రభూ! గంగానదీజలంబుల స్నానంబుసేసి శుద్ధంబులైన పుష్పఫలంబులచేత నన్నారాధించి, ధ్యానింపదగు నీపదారవిందమును ధ్యానించియు, కొండగుహ మందలిజాతిసజ్జపయి హాయిగాఁ గూరుచుండి, యితరవిషయములను మాని యాత్మస్వరూపమునందే యాసక్తిఁ గలిగి, శరీరధారణకొఱకుఁ బండ్లాహారముగాఁ గొనుచు, నాచార్యుం డుపదేశించినదానిని దప్పక యనుష్ఠించుచు, నావలెనె కాలుసేతులు గలిగి నాతో సాటియేయగు నొకపురుషుని గొలుచుటవలని దుఃఖమును మదనాంతకా నీయనుగ్రహమువలన నెప్పుడు వీడుదునో.

శ్లో॥ ఏకాకీ నిఃస్పృహః శాన్తః, పాణిపాత్రో దిగమ్బరః।
కదా శమ్భో భవిష్యామి, కర్మనిర్మూలనక్షమః॥ 8

టీ. హేశమ్భో=ఓశంకరా, ఏకాకీ=అసహాయుఁడును - లేక సంగరహితుఁడును-'సఙ్గాత్సఞ్జాయతే కామః' ఇత్యాదిసంగజనితములైన కామాదిపరంపర యనర్థహేతువగుటవలన సంగరహితుఁడును అనుట, దేనిచేననఁగా, నిఃస్పృహః=తృష్ణలే వాఁడును-విషయాభిలాష లేనివాఁ డగుటచే ననుట, కావుననే, శాన్తః = రాగ

దులచే కొట్టుబడనిచిత్తముగలవాఁడును - లేక, ఉపరతములైన యింద్రియములు గలవాఁడును, కావునసే, పాణిపాత్రః=చేయే భిక్షాపాత్రముగాఁ గలవాఁడును, దిక్+అమ్బరః సన్=దిక్కులే వస్త్రముగాఁ గలవాఁడును అగుచు, నేను అని శేషము, కర్మనిర్మూలనక్షమః = కర్మములను నాశముసేయుటయందు సమర్థుఁడైనవాఁడను, కదా=ఎప్పుడు, భవిష్యామి=అగుదునో - కర్మబంధమునుండి యెప్పుడు విముక్తుఁడనగుదునసుట. 'ఏకాకీ యతచిత్తాత్మా త్యక్తసర్వపరిగ్రహః । శారీరం కేవలం కర్మ కుర్వన్నాప్నోతి కిల్బిషమ్' అనుగీతావచన మిట గ్రాహ్యము.

తే॥ ఒంటి దిరుగుచుఁ గోరిక లుజ్జగించి
శాంతిఁ జేకొని పాణిభాజనుఁడనై ది
గంబరుఁడనై సమస్తకర్మంబు లెపుడు
మొదలుచెడఁ ద్రుంతుఁ బరమేశ సదయహృదయ. 89

తా. ఓశంకరా ! నేను సంగరహితుఁడును, దృష్టాదూరుండును, శాంతుండునై, చేతుల బిచ్చముగొని, దిగంబరుఁడనై నాపూర్వకర్మములెల్ల నిర్మూలింపఁజాలుట యెప్పుడో.

అవ. ఇట్టివారికి శివప్రసాదమువలన మోక్షమార్గము విలంబము లేకయే సులభ మగు నని చెప్పి నిగమించుచున్నాఁడు.

శ్లో॥ పాణిం పాత్రయతాం నిసర్గశుచినా భైక్షేణ సంతుష్యతాం
యత్రక్వాపి నిషీదతాం బహుతృణం విశ్వం ముహుః పశ్యతామ్।
అత్యాగేఽపి తనో రఖణ్డపరమానన్దావబోధస్పృశా-
మధ్వా కోఽపి శివప్రసాదసులభః సంపత్స్యతే యోగినామ్॥ 90

టీ. పాణిం=చేతిని, పాత్రయతాం=పాత్రవలె నుపయోగించువారును, నిసర్గశుచినా=స్వభావముచే పవిత్రమైన, భైక్షేణ=భిక్షాసమూహముచేత, సంతుష్యతాం=సంతోషించువారును, 'భైక్షం భిక్షాకదమ్బకమ్' అనియమరుఁడు, యత్రక్వాపి=ఏదోయొకానొకచోట=ఎచ్చోటనైనను-శ్మశానమందుఁగాని వనమందుఁగానియనుట, నిషీదతాం=కూర్చుండువారును, ముహుః=మాటిమాటికి, విశ్వం=ప్రపంచమును, బహుతృణం=కొంచెము తక్కువయగు తృణముగా - పూర్ణముగా తృణమని కాక యించుమించుగా తృణమనియనుట-తృణప్రాయముగా, 'స్యాదీషదసమాప్తౌతు బహుచ్ప్రకృతిలిజ్గకః' అని బహుచ్ప్రత్యయ మిట నీషదసమాప్తియందు వర్తించును, పశ్యతాం=చూచువారును-ఎంచువారనుట, తనోః=దేహముయొక్క, అత్యాగేపి=విడువమియందును-దేహసంబంధమును విడువకున్నను అనుట, అఖణ్డ...స్పృశాం-అఖణ్డ=అపరిచ్ఛిన్నమైన, పరమానన్ద=శ్రేష్ఠమైన బ్రహ్మానందముయొక్క, అవబోధ=తెలియుటను, స్పృశాం=తాఁకుచున్నవారును - అనుభవించుచున్నవారును-జీవన్ముక్తులనుట, అగు, యోగినాం=ధ్యాననిష్ఠ

లైనయోగులకు, శివప్రసాదసులభః=శివునియనుగ్రహముచే సుకరముగా లభింపఁదగిన, కోఽపి=అనిర్వాచ్యమైన-ఇట్టిదట్టిదనరాని, అధ్వా=మార్గము - మోక్షమార్గమనుట, సంపత్స్యతే = కలఁగును. (అత్యాగేఽపి తనోరఖ...బోధస్పృహాం । మర్త్యఃకోఽపి శివప్రసాదసులభాం సంపత్స్యతేయోగినామ్) అనఁ చో, యోగినాం = పూర్ణోక్తలక్షణ ములుగల యోగులయొక్క, శివప్రసాదసులభాం=శివప్రసాదముచే సులభముగా కలుగు నట్టిదైన, అఖణ్డ...స్పృహాం-అఖణ్డపరమానన్ద = అపరిచ్ఛిన్నమైన మహానందమును-పూర్ణోక్తులైన యోగులు అనుభవించు నఖండబ్రహ్మానందమును, అవబోధ=తెలియు టకు, స్పృహాం=కోరికను, కోఽపిమర్త్యః=ఒకానొకమనుష్యుఁడు, తనోః అత్యాగేపి= దేహమును విడువకున్నను-దేహసంబంధము వీడకయనుట, సంపత్స్యతే=పొందును. (పాణియె పాత్రగాఁ గలిగి స్వభావ సిద్ధమైన భిక్షలచేతనే తృప్తినొందుటకు సెంచేని కూర్చుండుచు ప్రపంచమును తృణప్రాయముగాఁ జూచుచునుండుయోగు లనుభవించు అఖండబ్రహ్మానందము నెఱుంగవలయు ననుకోరికయ నేకశతసహస్రజనులలో నెవఁడో యొకానొకనికి, నీదేహ సంబంధముతోఁ గూడియుండినను, శివప్రసాదమువలన సులభముగా లభించు నని యర్థము).

చ. హితునకుఁ బాణిపాత్రమున కన్ననిచ్ఛనకున్ శుచిభైక్షమాత్రతో
పితునకు నెట్టిలావున వసించెడువానికి విశ్వముం దృణ
ప్రతినిధిఁ జేయువానికిఁ బునరసితుఁ డయ్యె నఖండసౌఖ్యసం
గతుఁడగుయోగి కేర్పడు నొకానొకమార్గము శంభుసత్కృపన్.

తా. అఱచేతినే పాత్రగా నుపయోగించుచు స్వభావపవిత్రమగు భిక్షములచేతనే తృప్తినొందుచు, నెయ్యెడ నేని కూర్చుండుచు, మాటికి జగంబు నెల్ల నించు మించుగా గడ్డిపరకవలెఁ జూచుచు, దేహసంబంధమును విడువకుండియే నపరిచ్ఛిన్న బ్రహ్మానంద జ్ఞానము ననుభవించుచు (జీవన్ముక్తులగా) నుండు యోగులకు నిట్టిదట్టిదని వర్ణింపరాని మోక్షమార్గము శివప్రసాదమువలన సులభముగా లభించును.

ఇది వైరాగ్యశతకమున శివార్చన మన్నది నవమదశకము.

భర్తృహరిసుభాషితము-అవధూతచర్య

అవ. శివార్చనము మోక్షమున కుపయుక్తమగు నవధూత భావమును గలిగించునదిగా వునను, 'అత్యాగేఽపితనోరఖణ్డపరమానన్దావ

*అవధూత యనఁగా బ్రహ్మాత్మ స్వరూపానుసంధానతత్పరుఁ డై వెలుపలి ప్రపంచమును మఱచి మలినుఁడై కానంబడుచు జీవన్ముక్తుఁ డనంబడు నొకయోగ పురుషుఁడు.

బోధస్స్పృశామ్' అని యవధూతవిషయము నుపక్రమించి యుండుటంజేసియు, నిప్పు డవధూతచర్యను రాఁగల పదిశ్లోకములం జెప్పుచున్నాఁడు.

శ్లో॥ *కౌపీనం శతఖణ్డజర్జరతరం కన్థా పునస్తాదృశీ
నైశ్చిన్త్యం నిరపేక్షభైక్షమశనం నిద్రా శ్మశానే వనే
స్వాతన్త్ర్యేణ నిరఙ్కుశం విహరణం స్వాన్తం ప్రశాన్తం సదా
స్థైర్యం యోగమహోత్సవేఽపి చ యది త్రైలోక్యరాజ్యేన కిమ్॥

టీ. శత...తరం-శతఖణ్డ=నూఱుతునకలచే, జర్జరతరం = మిక్కిలి శిథిలమైన, కౌపీనం = గోఁచియు, తాదృశీ = అటువంటిదైన - ఆగోఁచివలె నూఱుచింపులతోఁ గూడినదైన యనుట, కన్థాపునః=బొంతయును, నైశ్చిన్త్యం = విషయచింతలేమియు, నిరపేక్షభైక్షం-నిరపేక్ష = అన్నముకొఱకు నొకరిని అనువర్తింపవలసిన యపేక్ష లేని, భైక్షం = భిక్షాసమూహ మను, అశనం = భోజనమును, శ్మశానే = ప్రేతభూమియందుఁగాని, వనే= అడవియందుఁగాని, నిద్రా=నిదురయు, స్వాతన్త్ర్యేణ= స్వతంత్రతతో - ఒకరియిచ్ఛకు లోఁబడక గాక, నిరఙ్కుశం = ఏయడ్డపాటును లేని,

---

* ఈశ్లోకముయొక్క పాఠాంతరము.

శ్లో॥ కౌపీనం శతఖణ్డజర్జరతరం కన్థాపున స్తాదృశీ
నిశ్చిన్తం సుఖసాధ్యభైక్ష మశనం శయ్యా శ్మశానే వనే।
మిత్రామిత్రసమానతాతివిమలా చిన్తాఽథ శూన్యాలయే
ధ్వస్తాశేషమదప్రమాదముదితో యోగీ సుఖం తిష్ఠతి॥

టీ. కౌపీనం... తాదృశీ-(సుగమము), నిశ్చిన్తం = చింతలేకుండునట్లుగా, సుఖసాధ్యభైక్షం= సుఖముగా సాధింపఁదగినదియగు భిక్షాసమూహము, అశనం=భోజనము, శ్మశానే వనే - (సుగమము), శయ్యా = పడుక, మిత్రామిత్ర సమానతా = మిత్రులయందును శత్రులయందును సమభావము, శూన్యాలయే = నిర్జనమైనస్థానమునందు, అతివిమలా = మిక్కిలి శుద్ధమైన, చిన్తా = సమాధి, ఇవియెల్లఁ గలవాఁడైన, ధ్వస్త...ముదితః-ధ్వస్త=నశించిన, అశేష = సమస్తమైన, మదప్రమాద= గర్వముచేతను పరాకుచేతను- మదప్రమాదములు పూర్ణముగా నశించుటచేత ననుట, ముదితః=సంతోషించినవాఁడగు, యోగీ=యోగి, సుఖం=హాయిగా, తిష్ఠతి=ఉండును.

తా. నూఱుచింపులగోఁచియు నట్టిదే యగుబొంతయు, నేచింతయు లేక సులువుగా దొరకఁదగినబిచ్చము తినుటయు, ప్రేతభూమినో యడవినో పరుండుటయు, మిత్రులయందును శత్రులందును సమభావమును, నిర్జనప్రదేశమునందు నతివిమలసమాధియుఁ గలవాఁడై మదమును ప్రమాదమును బూర్ణముగా విడిచి యోగి సుఖముగా నుండును.

విహారణం=తిరుగుట కును, సదా = ఎప్పుడును, ప్రశాన్తం=ప్రసన్నమైన, స్వాన్తం= మనస్సును,యోగమహోత్సవే= సమాధియనెడి పెనుఁబండువునందు - పెనుఁబండువు వంటియోగసమాధియందు, స్థైర్యంఅపిచ = నిలుకడయును, యది (అసి) ఉండెనేని, త్రైలోక్యరాజ్యేన = త్రిలోకాధిపత్యముచేత, కిం = ఏమి - ఏమిలేదనుట-కౌపీనాదులే త్రైలోక్యరాజ్యాధిపత్యమునకన్న పరమసౌఖ్యప్రదము అని భావము.

శా. కౌపీనంబును జీర్ణకంథయును నపేక్షయాశూన్యభైక్షంబుఁ జిం
తాపాయంబు వనశ్మశానముల నిద్రావాప్తి దుర్వారస
ద్వ్యాపారంబుఁ బ్రశాంతచిత్తమును యోగారూఢియున్ వృత్తిసం
క్షేపంబుం గలజేని యోగికిఁ ద్రిలోకక్షిప్రాభవం బేటికిన్. 91

తా. నూలుచింపులచే పెంపుమాలినగోచిగాని, బొంతగాని, విషయచింత లేమిగాని, యొకరినిగోలువనక్కఱలేని బిచ్చపుఁదిండిగాని, ప్రేతభూమియందో యడవి యందో నిదురించుటగాని, యొకరికిలోఁకువగాక యే యడ్డుపాటునులేక తిరుగుటగాని, యెప్పుడును బ్రసన్నమైయుండు మనస్సుగాని, యోగమునందు నిలుకడగాని యుండిన యెడల త్రైలోక్యరాజ్యాధిపత్యము సయితమక్కఱలేదు.

అవ. మిక్కిలి సౌఖ్యావహమైనదిగాఁ బొగడొందిన త్రైలోక్యరాజ్యమును నిషేధించి కౌపీనాదులకలిమియే యుపపాదించుట యొప్పదు; ఎట్లన త్రైలోక్యరాజ్యమే మిక్కిలి యాసగొలువునది కాని కౌపీనాదులు కావు; కాఁబట్టి యదియే యుత్తమ మని శంక రాఁగా, మనస్వి యగువానికి త్రిలోకరాజ్యమే కాదు బ్రహ్మాండములైన తమయాస గొలుపనేరదు. కాన కౌపీనాదులఁ తప్ప మఱెద్దియు వాని కుత్తమము గాదని సమర్థించుచున్నాఁడు.

శ్లో॥ బ్రహ్మాణ్డమణ్డలీమాత్రం, కిం లోభాయ మనస్వినః॥
శఫరీస్ఫురితేనాబ్ధిః, క్షుబ్ధో న ఖలు జాయతే॥ 92

టీ. మనస్వినః=ధీరునకి-ఆత్మజ్ఞాని కనుట, బ్రహ్మాణ్డమణ్డలీమాత్రం = బ్రహ్మాండములసమూహములంతమాత్రమును- అతిమాత్రవిస్తారముగల బ్రహ్మాండసమూహములైనను అనుట, లోభాయ = పేరాసకొఱకు - మనస్సునకుఁ బేరాసగొలుపుటకు, కిం భవతి = (అగునా) యేమి-కానేరదనుట-మనస్విబ్రహ్మాండములనైని యాసింపఁడనుట- ఇఁక వానియందు దొకానొకములని నడఁగియుండు త్రైలోక్యపురాజ్యమును గోరుట చెప్పనేల యనిభావము. దీనికి దృష్టాంతము చెప్పుచున్నాఁడు. అబ్ధిః = సముద్రము, శఫరీస్ఫురితేన = ఎగసిపడెడుమీనుయొక్క అదరుటచేత, క్షుబ్ధః=కలఁగినది, నజా

యతేళులు=కాదుగదా ('శఫరీస్ఫురితే నాబ్ధేః క్షుబ్ధతా జాతు జాయతే' అనుచో, శఫరీస్ఫురితముచేత, అబ్ధేః = సముద్రమునకు, క్షుబ్ధతా=కలఁత, జాతు=ఒకప్పుడేని, కిం జాయతే=కలుగునా-కలుగదు అనియర్థము-త్రైలోక్యరాజ్యముచే మనస్వికి లోభము కలుగుట మీ నదరుటచే సముద్రము కలఁగుటతో పాటి యగునని భావము.) అలం. దృష్టాంతము.

క. మండలమాత్రంబగుబ్రబ,హ్మాండములో భకరమగునెడ యతిధీరులకున్
సిందుసముద్రము జలచర, తాండవగతిచే విలోడితము గాదుగదా.

తా. ఒకమీ నదరుటచే సముద్రము కలఁగుడుపడనట్లు ఆత్మజ్ఞాని యగుధీరుని బ్రహ్మాండసమూహములును నాసగొలిపి కలఁపజాలవు.

అవ. వైరాగ్యప్రకారముఁ జెప్పుచున్నాఁడు.

శ్లో॥ మాతర్లక్ష్మి భజస్వ కంచి దపరం మత్కాఙ్క్షిణీ మాస్మభూ
ర్భోగేషు స్పృహయాళవ స్తవ వశే కా నిఃస్పృహాణా మసి।
సద్యః స్యూతపలాశపత్రపుటికాపాత్రే పవిత్రీకృతే
భిక్షాసక్తుభి రేవ సంప్రతి వయం వృత్తిం సమీహామహే॥ 93

టీ. మాతః=తల్లీ, హేలక్ష్మి=లక్ష్మీ, ఇట 'మాత' అనుట యింతవఱకు నీచే రక్షింపఁబడితిమని భక్త్యతిశయసూచనార్థముగాఁ దెలియునది, అపరం=వేఱు, కంచిత్=ఒకానొనిని, భజస్వ=కొలువుము. మత్కాఙ్క్షిణీ నన్నుఁగోరునది-నావిష యమునందభిలాష గలది, మాస్మభూః=కాకుమా-ఇప్పుడింత వైరాగ్య మెట్లు కలిగె ననఁగాఁ జెప్పుచున్నాఁడు. భోగేషు = హారచందనాదివిషయానుభవములయందు, స్పృహయాళవః = ఆసగలవారు, తవ=నీయొక్క, వశే=వశమునందు, వర్తింతురని శేషము. అయితే మీరెవ్వరని యడుగఁగా జెప్పుచున్నాఁడు. నిఃస్పృహాణాం = భోగాభిలాష లేనివారికి, కా = ఎవ్వతెవు-ఎట్టిదానవు, అసి=అగుదువు-ఎట్టిదానవును గావనుట, మేమును నిఃస్పృహులము. మాకు నీతోఁబనిలేదుగాన మమ్ము విడిచి పఱొకచోటికిఁ బొమ్మని భావము. ('భోగేభ్యః స్పృహయాళవో నహివయమ్' అనుచో, మేము భోగములఁదెస నాసగలవారము గాముగదా. అట్లు నిఃస్పృహుల మగుహాకు నీవెవ్వతె వని యర్థము.) మిమ్ము నేను విడిచితినేని మీరు బ్రతుకుట యె ట్లనఁగా చెప్పుచున్నాఁడు. వయం=మేము, సంప్రతి=ఇప్పుడు, పవిత్రీకృతే=('పలాశంపద్మ పత్రంచ' ఇత్యాదివచనములచే) పావనముగాఁజేయఁబడినది యగు, సద్యః...పాత్రే-సద్యః=లోడనే, స్యూత=కుట్టఁబడిన-చాలసేపు కష్టపడి సంపాదింపవలసినది గాక తలఁచినంతనే కుట్టియనుభవింపఁగూడినదనుట, పలాశపత్ర=మోదుగాకుల చేత్సైన, పాత్రే = పాత్రయందు, భిక్షాసక్తుభిరేవ = బిచ్చమెత్తితెచ్చుకొన్న పేలపిండ్లచేతనే,

('పవిత్రీకృతైః భిక్షావస్తుభిరేవ' అనుచో, పవిత్రీకృతైః = పవిత్రములుగాఁజేయఁబడిన, శాస్త్రవిహితములైన పలాశపత్రాదుల నుంపఁబడుటచే పావనములు గావింపఁబడిన, భిక్షావస్తుభిః ఏవ = అన్నపుఁబిడుచలు కాయగూరలు మొదలైన బిచ్చపుపదార్థముల చేతనే యని యర్థము), వృత్తిం=జీవికను, సమీహామహే=కోరుచున్నారము.

క. అమ్మా లక్ష్మి నమస్కా, రమ్ములు గావించి నిన్నుఁ బ్రార్థించెద నా
నెమ్మదిలో విజ్ఞానరూ, పమ్మున నేలుఁకొను సుఖ్యార్థఫల మదియుకదా.

తా. ఓతల్లీ! లక్ష్మీదేవీ! మమ్మువిడిచి మఱెవ్వరి సేని గొలువుము. మమ్ముఁగోరకుము. ఏలన, భోగములం దాసక్తిగలవారే నీ కధీనులుగాని, భోగస్పృహ లేని మాకు నీవెవ్వతెవు? నీవులేకున్న మాకు బ్రతుకు జరుగదనకుము. మేమిపుడు పవిత్రము లగు మోదుగాకుపాత్రలు గుట్టుకొని యందు తిరిప మెత్తిన పేలపిండ్లు తిని మా బ్రతుకు జరుపఁగోరుచున్నాము. ఇట్లు బ్రతుకుమాకు నీప్రాపక్కఱలేదు.

అవ. యోగులు సార్వభౌములతో సాటి యగుదు రని చెప్పుచున్నాఁడు.

శ్లో॥ మహీ రమ్యా శయ్యా విపుల ముపధానం భుజలతా
వితానం చాకాశం వ్యజన మనుకూలో౽య మనిలః ।
స్ఫురద్దీప శ్చన్ద్రో విరతివనితా సఙ్గముదితః
సుఖీ శాన్తం శేతే ముని రతనుభూతి ర్నృప ఇవ॥ 94

టీ. మహీ = భూమి, రమ్యా శయ్యా = ఇంపైనసెజ్జ, ('మహాశయ్యా పృథ్వీ' అనుచో భూమి పెద్దసెజ్జ), భుజలతా=బాహువల్లి-తీఁగవంటిభుజము, విపులం=విశాలమైన, ఉపధానం=తలయంపి, ఆకాశంచ=ఆకాశమును, వితానం=మేలుఁకట్టు, అయం=ఈ-వీచుచున్నయనుట, అనుకూలః=మనసునకెక్కినవాఁడగు, అనిలః=గాలి, వ్యజనం=వీవన, చంద్రః=చంద్రుఁడు, స్ఫురత్ దీపః=ప్రకాశించుచున్న దీపము. ('శరచ్చన్ద్రోదీపః' అనుచో శరత్కాలపుచంద్రుఁడు దీపము. ఇట శరత్తును గ్రహించుట ప్రకాశాతిశయమును దెలుపుటకొఱకు), ఈశయ్యాదులన్నియు యత్నములేకయే సిద్ధించునవియు అపరిచ్ఛిన్నములు నగును-ప్రసిద్ధములైనశయ్యాదు లిట్లుగావని భావము. తానన్నచో, విరతి...ముదితః-విరతి=విరక్తి-లేక శాంతియనెడి, వనితా=స్త్రీతోడి, సఙ్గ=సంభోగముచేత, ముదితః = సంతుష్టుఁడైనవాఁడును, కావున నే, శాన్తః=శాంతుఁడును, అగు, మునిః=యోగి, అతనుభూతిః=అధీనమైనవిభవము గల-అఖండితైశ్వర్యసంపన్నుఁడైన, నృపఇవ = రాజువలె - సార్వభౌమునివలె ననుట, సుఖం = సుఖముగా, శేతే = నిదురించుచున్నాఁడు. రూపకసంకీర్ణమైనయుపమాలంకారము. ఉపమానమగు నృపునికంటె నుపమేయమగు మునికి అపరిచ్ఛిన్నమైన

శయ్యాదిసంపత్తివలన నాధిక్యము ప్రతీతమగుటచే వ్యతిరేకము వ్యంజిత మయ్యెడిని గాన నలంకారముచే నలంకారధ్వని.

చ॥ ధరణి విశాలతల్ప ముపధానము బాహువు నింగి చందువా
సురటులు గంధవాహములు శోభనదీపము చందురుండుగా
విరతివధూమణిం గలసి వేడుక మీఱ సుఖించి శాంతుఁడై
నిరుపమలీల యోగి శయనించు మహీపతిమాళికైవడిన్. 94

తా. మునికి నేల పఱపైనసెజ్జ; తీఁగలవలె నిడుదయైన బుజము తలయుంపి; మిన్ను మేలుకట్టు; ఇంపుగా వీచుచున్నగాలియే వీవన; చంద్రుఁడే దీపము; (అయత్నసిద్ధములును అపరిచ్ఛిన్నములునైనయిట్టిశయ్యాదులు కలవాఁడై) విరక్తి యనెడి కాంతతోడిసంభోగమువలన సంతుష్టుఁడై శమంబుగాంచి యాముని యఖండైశ్వర్య సంపన్నుండైన సార్వభౌమునిం బోలి హాయిగా నిదురించును.

అవ. యోగిస్వరూపమును నిరూపించుచున్నాఁడు.

శ్లో॥ భిక్షాశీ జనమధ్యసఙ్గరహితః స్వాయత్తచేష్టః సదా
హానాదానవిరక్తమార్గనిరతః కశ్చిత్తపస్వీ స్థితః ।
రథ్యాకీర్ణవిశీర్ణజీర్ణవసనై రాస్యూతకన్థాధరో
నిర్మానో నిరహఙ్కృతిః శమసుఖాభోగైకబద్ధస్పృహః॥ 95

టీ. భిక్షాశీ=బిచ్చమును దినువాఁడును-భిక్షాన్నమాత్రభోజనముచే దేహధారణము సేయువాఁడు, జన...రహితః-జనమధ్య=జనులనడుమ, సఙ్గరహితః=ఆసక్తిలేనివాఁడును-జనులనడుమనుండియు వారియందుఁ దగులులేనివాఁడనుట, సదా=ఎప్పుడును, స్వాయత్తచేష్టః=తనకులోనైనవ్యాపారములు గలవాఁడు-తననియమమునకు లోనైనయింద్రియవ్యాపారములు గలవాఁడని యర్థము-జితేంద్రియుఁడని భావము, హానా...నిరతః-హాన=విడుచుట, ఆదాన = కయికొనుట, అనెడి యీరెంటియెడ, విరక్త=రక్తిలేని-ఉదాసీనమైన, మార్గ=మార్గమందు-నడవడియందు, నిరతః=ఆసక్తుఁడైనవాఁడును-'నిస్త్రైగుణ్యేపథివిహరతాం కోవిధిః కోనిషేధః' అన్నట్లు ఇది హేయము ఇది యుపాదేయ మనుబుద్ధిలేనివాఁడును. రథ్యా...వసనైః-రథ్యా=పెద్దమార్గము అందు, కీర్ణ-పాఱవైవంబడినవియు, విశీర్ణ=చినిఁగినవియు, జీర్ణ=ప్రాఁతవియునగు వసనైః=గుడ్డలచేత, ఆస్యూత=అంతటఁ గుట్టంబడిన, కన్థా=బొంతను, ధరః=ధరించువాఁడను, ('రథ్యాకీర్ణవిశీర్ణజీర్ణవసనః సంప్రాప్తకన్థాసనః' అనుచో, మార్గముఅందు పాఱవైవంబడిన చినిఁగిన ప్రాఁతవస్త్రమును గలవాఁడును, ప్రాప్తించినబొంతయే యాసనముగాఁ గలవాఁడును-అనఁగా బొంతను నాలుగు మడతలుగా మడచి క్రిందఁ

బలిచుకొని కూర్చున్నవాఁడును, అని యర్థము). కావుననే, నిర్మానః=అభిమానము లేనివాఁడు-తన్ను గొప్పగా నెన్నుకొననివాఁడనుట, నిరహంకృతిః=అహంకారము లేనివాఁడును, శమ...స్పృహః - శమ = (వైరాగ్యముచే మనస్సు వికారము నొందకుండుట యనెడి) శమమువలని, సుఖ=సుఖముయొక్క, అభోగ = విస్తారమునందు, లేక, సుఖ=సుఖమును, ఆభోగ=అనుభవించుటయందు, ఏక=ముఖ్యముగా, బద్ధ=పట్టుకొన్న, స్పృహః=స్పృహగలవాఁడును-అగు, తపస్వీ=తపస్సంపన్నుఁడు-యోగీశ్వరుఁడు, కశ్చిత్=ఒకానొకఁడు - ఎవఁడోయొకఁడే యనుట, స్థితః=ఉన్నవాఁడు - కానఁబడుచున్నాఁ డని భావము. అలం. స్వభావోక్తి.

శా. హీనాదానవిరక్తమార్గనిరతుండై డత్యభిక్షాశి స్వా
  ధీనారంభుఁడు లోకసంగదురితాతీతస్వభావుండు ర
  థ్యానిష్ఠప్తవిశీర్ణవస్త్రకృతకంథాసీనుఁడాత్మాక్షర
  ధ్యానాసక్తుఁడొకానొకండు విగతాహంకారుఁ డొప్పున్ భువిన్.

తా. బిచ్చముచేతనే దేహయాత్రగడపుచు, జనులనడుమనుండియు వారియందుఁ దగులులేక, యింద్రియవ్యాపారముల లోఁబఱచుకొని, హేయ మిది యుపాదేయ మిది యనుతలంపుమాలి, మార్గమునందు పాఱవైచఁబడి చినిఁగియున్న ప్రాఁతపేలికలతో గుట్టినబొంతను గట్టుకొని యభిమానమును నహంకారమును లేక, శమమువలనియానందాతిశయము ననుభవించుటయందే కోరిక గలవాఁడైతపస్వి యెవఁడో యొకఁడే యరుదుగాఁ గనుపట్టుచున్నాఁడు.

అవ. యోగులకు మానావమానములు రెండును సమములనుచున్నాఁడు.

శ్లో॥ చణ్డాలః కిమయం ద్విజాతి రథవా శూద్రోఽథ కిం తాపసః
  కిం వా తత్త్వవివేకపేశలమతి ర్యోగీశ్వరః కోఽపి కిమ్।
  ఇత్యుత్పన్నవికల్పజల్పముఖరై రాభాష్యమాణా జనై
  ర్న క్రుద్ధాః పథినైవ తుష్టమనసో యాన్తి స్వయం యోగినః॥ 96

టీ. అయం=వీఁడు-ఈ కనఁబడుచున్నవాఁడనుట, చణ్డాలః కిం=చండాలుఁడా యేమి? అథవా=లేక, ద్విజాతిః వా=బ్రాహ్మణుఁడా, అథ=లేక, కింశూద్రో వా=శూద్రుఁడా, తాపసః కింవా = తపసియా, తత్త్వ...మతిః-తత్త్వ = పరమార్థమును వివేక=పర్యాలోచించుటయందు, పేశల=నేర్పుగల, మతిః=బుద్ధిగలవాఁడైన, కోఽపి=ఒకానొక, యోగీశ్వరః=గొప్పయోగియా, ఇతి=అనియిట్లు, ఉత్పన్న...ముఖరైః-ఉత్పన్న=పుట్టిన, వికల్ప = సందేహములను, జల్ప=వదరుటచేత, ముఖరైః=

మ్రోఁగుచున్న-ఇట్టి సందేహపుబలుకులు పలుకుచున్న యనుట, జనైః = జనులచేత, పథి=మార్గమునందు, అభాష్యమాణాః = అధిక్షేపింపఁబడినవారు-లేక, సంభాషింపఁబడినవారు, అయ్యును, నక్రుద్ధాః = కోపించినవారును గాక-చండాలత్వాదుల నాక్షేపించుటవలన ననుట. నైవతుష్టమనసః=సంతోషించినమనస్సులు గలవారును గాక - ద్విజాతిత్వాదుల నాక్షేపించుటచేననుట, *యోగినః=యోగులు, స్వయం=తమంత - ఊరక యనుట, యాన్తి=పోవుదురు-బ్రహ్మనిష్ఠు లగుటచే నేయాక్షేపములను బాటింపరని భావము.

ఉ. మాలఁడొ వీఁడు విప్రకులసత్తముఁడో మఱి శూద్రుఁడోఁ దప
శ్శీలుఁడొ సిద్ధుఁడో యనుచుఁ గ్రొత్తలఁ జేరి వికల్పజల్పవా
చాలజనంబు లాడఁగ వెసం గుపితాత్ములు గారు సమ్మదో
ద్వేలురు గాన మిన్నక భువిన్ విహరింతురు యోగిపుంగవుల్.

తా. జనులు దారియందుఁ బోవుచున్నయోగులను జూచి వీఁడెవఁడు చండాలుఁడా? బ్రాహ్మణుఁడా? శూద్రుఁడా? తపస్వియా? పరమార్థమును వివేచించుబుద్ధి గల యెవఁడో నొకయోగీశ్వరుఁడా? యని సందేహములు కలిగి తమ్మాక్షేపింపఁగా వారు కోపముగాని సంతోషముగాని లేక యూరక తమదారిని బోవుదురు.

అవ. యోగులు హింసాదిరహితవృత్తులై యుండుటను జెప్పుచున్నాఁడు.

శ్లో॥ హింసాశూన్య మయత్నలభ్య మశనం ధాత్రా మరు త్కల్పితం
వ్యాళానాం పశవ స్తృణాఙ్కురభుజః సృష్టాః స్థలీశాయినః।
సంసారార్ణవలఙ్ఘనక్షమధియాం వృత్తిః కృతా సా నృణాం
యా మన్వేషయతాం ప్రయాన్తి సతతం సర్వే సమాప్తిం గుణాః॥

టీ. హింసాశూన్యం=హింసలేనిదియు - ఇతరప్రాణులను వధించి పడయునట్టిది కానిది యనుట, అయత్నలభ్యం=యత్నములేక దొరకఁదగినదియు - అనాయాసముగా దొరకునది యనుట, అశనం=ఆహారము, వ్యాళానాం=సర్పములకు, ధాత్రా=బ్రహ్మచేత, మరుత్ = గాలి - గాలిరూపముగా ననుట, కల్పితం = నిర్మింపబడినది. స్థలీశాయినః = అకృత్రిమమైన ప్రదేశమునఁ బరుండునట్టి, పశవః = పశువులు, తృణఅఙ్కురభుజః=గడ్డిమొలకలు దినునవిగా, సృష్టాః = నిర్మింపఁబడినవి, వ్యాళములును బశువులును బుద్ధివివేకము లేనివి గాన వాని తెలివికిం దగినట్లు సులభముగా దొరకఁ

* ఈయోగులే 'నప్రహృష్యేత్ప్రియం ప్రాప్య నోద్విజే త్ప్రాప్యచాప్రియమ్। స్థిరబుద్ధి రసమ్మూఢో బ్రహ్మవిద్బ్రహ్మణి స్థితః॥ శీతోష్ణసుఖదుఃఖేషు తథా మానావమానయోః। జ్ఞానవిజ్ఞానతృప్తాత్మా కూటస్థో విజితేన్ద్రియః॥ యుక్త ఇత్యుచ్యతే యోగీ సమలోష్టాశ్మకాఞ్చనః' అని గీతయందును జెప్పఁబడిరి.

దగిన యాహారములు బ్రహ్మచే నిర్మితములైనవి. ఇఁక బుద్ధిసంపన్నులైన మనుష్యుల కెట్లు నిర్మించెనో చెప్పుచున్నాఁడు. సంసా...ధియామ్-సంసారార్ణవ=సంసారమనెడి సముద్రమును, లఙ్ఘన=దాఁటుటయందు, క్షమ=శక్తిగల, ధియాం=బుద్ధిగలవారైన, పశువ్యాళములవలెఁగాక సంసారములు దరింపఁ జాలినట్టి బుద్ధిని బడసినవారైన, నృణాం=మనుష్యులకు, సా=ఆ, వృత్తిః=జీవిక-బ్రతుకు, కృతా=చేయఁబడినది, యాం=దేనిని-ఏవృత్తిననుట, అన్వేషయతాం = వెదకువారికి-పొందఁగోరు వారికి, సతతం=ఎప్పుడును, సర్వేగుణాః=(విద్వత్తు నేర్పు మొదలైన) సమస్తగుణములును, సమాప్తిం=ముగియకను-పూర్తిని-పూర్ణముగా నెఱపఁబడుటకు, ప్రయాన్తి=పొందునో, (సావృత్తిః) ఆవృత్తి, చేయఁబడినదని పూర్వముతో నన్వయము. బ్రహ్మబుద్ధిసంపన్నులైన మనుష్యులకు వారిగుణము లన్నియు సంపూర్ణముగ నెఱపి కష్టపడి సాధింపఁ దగినట్టి బ్రతుకును నిర్మించినాఁడు. వ్యాళాదులు బుద్ధిహీనములు కాన వారికి నప్రయత్నలభ్యములైన యాహారములను గల్పించినాఁడు. మనుష్యులు కష్టముగు తమబ్రతుకు జరపుటకుఁ దమ శక్తులన్నియు నెఱపి యుండే మగ్నులై యుండవలసియున్నది కాన నిత్యానందమునకై పాటుపడుటకు వారి కవకాశ మెక్కుడిదని భావము.

చ. చిలువల గాలిమేపరులఁ జేసి తృణాంకురభోజనంబు భూ
తలశయనంబు గోవులకుఁ దామరచూలి విధించెఁ దత్త్వపే
శలమతులైనవారలకు సన్నుతవృత్తి ఘటించె దానిచేఁ
దొలఁగు రజస్తమోజనిత దోషము లెల్ల భజించువారికిన్. 97

* తా. సర్పములును నేలనుం బరుండుపశువులును బుద్ధివివేకము లేనివి గాన బ్రహ్మవానికి నేప్రాణిహింసయు లేక సుఖముగా దొరకునట్టి గాలిని గడ్డిపోఁచలను వరుసగా నాహారముగాఁ గల్పించినాఁడు. సంసారమును దరింపఁజేయునట్టి బుద్ధిం

* ఈశ్లోకము మనుష్యసామాన్యవిషయమైనదిగాని యోగివిషయము కాదు. అయినను దీనిని యోగివిషయముగాఁ నర్థము వ్యాఖ్యాత పాఠాంతరముచే కల్పించి యీదశకమునం జేర్చినాఁడనితోఁచెడి. ఈ యర్థమంతగా సంభావ్యము కాకున్నను బ్రకరణముంబట్టి వ్యాఖ్యాత చేసినయర్థము తెలుపుట యావశ్యకము. ఈయర్థమున 'యామన్వేషయతామ్' అనుచో 'తామన్వేషయతామ్'అని పాఠాంతరము. మొదటి సగమునకుఁ బూర్వోక్తమైనయర్థమే గ్రాహ్యము. రెండవ సగమున కర్థాంతరమెట్లన: సంసారార్ణవలంఘనక్షమబుద్ధు లగునరులకు, సా=ఆ-పూర్వోక్తమైన-పూర్వశ్లోకము నందువర్ణితమైన, వృత్తిః = బ్రతుకు, కృతా = కావింపఁబడినది; తాం=ఆవృత్తిని,

బడినిన మనుష్యులకో వారిశక్తులన్నియుఁ బూర్ణముగా తెలిపి పడయందగినట్టి బ్రతుకును గావించినాఁడు.

అవ. నివృత్తిప్రకారమును జెప్పుచున్నాఁడు.

శ్లో॥ గఙ్గాతీరే హిమగిరిశిలాబద్ధపద్మాసనస్య
బ్రహ్మధ్యానాభ్యసనవిధినా యోగనిద్రా గతస్య।
కిం తైర్భావ్యం మమ సుదివసైర్యత్ర తే నిర్విశఙ్కాః
కణ్డూయన్తే జరఠహరిణాః స్వాఙ్గమఙ్గే మదీయే॥ 98

టీ. గఙ్గాతీరే = గంగానదిగట్టునందు, హిమ...పద్మాసనస్య - హిమగిరిశిలా = హిమవంతముయొక్క ఱాతిబండయందు, బద్ధ=రచింపఁబడిన, పద్మాసనస్య = పద్మాసనముగలవాఁడును - రెండుపాదములను దొడలమీఁద అందుంచుకొని కూర్చుండుట పద్మాసనము, బ్రహ్మ .. విధినా - బ్రహ్మ= బ్రహ్మయొక్క, ధ్యాన=ధ్యానమును, అభ్యసన= అభ్యసించుట-అలవాటు, విధినా =చేయుటచేత, యోగనిద్ర=సంప్రజాత సమాధిని, గతస్య= పొందినవాఁడును, అగు, మమ=నాకు, తైః=ఆ, సుదివసైః=పుణ్యదినములచేత, భావ్యం కిం= అవునాయేమి - అట్టిపుణ్యదినములను నేను జూతునాయేమి యనుట. యత్ర= ఏదినములందు, తే=ఆ, జరఠహరిణాః=ముసలిజింకలు, నిర్విశఙ్కాః సన్తః=జంకులేని వగుచు, స్వాఙ్గం = తమశరీరమును, మదీయేఅఙ్గే = నాదైనశరీరమునందు కణ్డూయన్తే = గీఱునో-ఆదినములు కలుగునా యని పూర్వముతో నన్వయము.

ఉ. శ్రీసురసింధుతీరమున శీతనగోపలపీఠమందుఁ బ
ద్మాసనవర్తినై శివు నుపాస్తి యొనర్చుచు యోగనిద్రచే
భాసిలుచున్ననాతనువుపైఁ దమమేనులతీఁట దీఱ న
త్రాసములై కురంగములు రాపులు సేయుట గల్గునేకదా. 98

తా. గంగానదీతీరంబున హిమగిరియందలి యొకఱాతియందుఁ బద్మాసనము వైచుకొని కూర్చుండి బ్రహ్మధ్యానము నలవాటు సేయుచు యోగసమాధి నొందినవాఁడై యుండఁగా నడవిముసలిజింకలు కదలమెదలకున్న నన్నుం జూచి జంకుమాలి తమమేనులు నామేనియందుఁ దీఁటవోవరాచుచు నుండఁగాఁ గడచునట్టి పుణ్యదినములు నాకుఁ గలుగునా యేమి ?

అన్వేషయతాం= వెదకునట్టి వారికి-రజస్తమోదోషములు నిరసించిన యోగులకనుట, సర్వేగుణాః = సమస్తగుణములును, సతతం=ఎప్పుడును, సమాప్తిం=నాశమును, ప్రయాన్తి=పొందును. అట్టివృత్తి నాచరించువారు 'మనవృత్తు లీశ్వరుండు జాగరూకుఁడై తెలుపుచుండును. అందులకై మనగుణములు తెలుపనక్కరలేదు' అని తలఁచి వర్తింతురు గాన వారిగుణములు తెలుపఁబడమింజేసి యుండియు నశించినవే యగు నని భావము.

అవ. కేవలము సర్వసంగపరిత్యాగమును జెప్పుచున్నాఁడు.

శ్లో॥ పాణిః పాత్రం పవిత్రం భ్రమణపరిగతం భైక్ష మక్షయ్య మన్నం
విస్తీర్ణం వస్త్రమాశాదశక మపమలం తల్ప మస్వల్ప ముర్వీ।
యేషాం నిస్సఙ్గతాఙ్గీకరణపరిణతస్వాన్తసన్తోషిణ స్తే
ధన్యాః సంన్యస్తదైన్యవ్యతికరనికరాః కర్మనిర్మూలయన్తి॥ 99

టీ. పాణిః=చేయియే, పవిత్రం=పరిశుద్ధమైన, పాత్రం=పాత్రయు, భ్రమణపరిగతం=తిరుగుటచేత కలిగిన-తిరిపమెత్తుటచే దొరకిన యనుట, భైక్షం = భిక్షాసమూహము, అక్షయ్యం=కలుఁగని, అన్నం=ఆహారమును, ఆశాదశకం=పదిదిక్కులు, అపమలం=మాలికిలేనిదియు, విస్తీర్ణం = విరివియైనదియు, అగు, వస్త్రం = వలువయు, ఉర్వీ=భూమి, అస్వల్పం=కొంచెముకాని-పెద్దదియైన, తల్పం=పడుకయు, యేషాం=ఎవ్వరికో, నిః సఙ్గ...సంతోషిణః-నిస్సఙ్గతా = అనాసక్తిని-సంగములేమిని, అఙ్గీకరణ=కయికొనుటచేత, పరిణత = పరిపక్వమయిన. స్వాన్త = మనస్సుచేత, సన్తోషిణః = సంతుష్టులైన, తే=ఆ, ధన్యాః = ధన్యులు. సంన్యస్త...నికరాః - సంన్యస్త=విడువఁబడిన, దైన్య=దీనత్వమువలని, వ్యతికర = వ్యసనములయొక్క, నికరాః సన్తః=సమూహములు గలవారగుచు, 'అథవ్యతికరః పుంసివ్యసనవ్యతిషఙ్గయోః' అని మేదిని, కర్మ=కర్మమును, నిర్మూలయన్తి = నాశము సేయుదురు.

ఉ. పాత్రము పాణిపంకజము భైక్షము భోజ్య మనల్పతల్ప మీ
ధాత్రి దిశాష్టకంబు పరిధాన మగున్ భువి నేరి కా సుచా
రిత్రు లసంగతాగుణధురీణులు రీణసుఖానుభూతికిం
బాత్రులు మోహపాశములఁ బాసి దహింతురు కర్మబీజమున్. 99

తా. చేయియే పరిశుద్ధమైన పాత్రగాను, తిరిప మెత్తి తెచ్చికొన్న బిచ్చమే తఱుఁగని యన్నముగాను, పదిదిక్కులే విఱివియై మాలికిలేనట్టి వలువగాను, పుడమియే పెనుఁజప్పుగాను గలిగి, సంగమును మానుటవలన పరిపాకము నొందినమనస్సు గలిగి సంతసిల్లుచుండు పుణ్యాత్ములు దైన్యమువలనఁ గలుగువ్యసనము లన్నియుఁ బరిత్యజించి జన్మపరంపరలం గూర్చు కర్మబంధము నెల్ల నిర్మూలము సేయుదురు.

అవ. పంచభూతములను బేర్కొని చెప్పుచున్నాఁడు.

శ్లో॥ మాత ర్మేదిని తాత మారుత సఖే తేజః సుబన్ధో జల
భ్రాత ర్వ్యోమ నిబద్ధ ఏష భవతా మన్త్యః ప్రణామాఞ్జలిః।
యుష్మత్సఙ్గవశోపజాతసుకృతస్ఫారస్ఫురన్నిర్మల
జ్ఞానాపాస్తసమస్తమోహమహిమా లీయే పరబ్రహ్మణి॥ 100

టీ. హేమాతః=ఓతల్లీ, మేదిని=భూమీ, హేతాత=ఓతండ్రీ, మారుత=వాయూ, హేసఖే=ఓచెలికాఁడా, తేజః = తేజమా, హేసుబన్ధో=ఓమంచిచుట్టమా, జల= జలమా, హేభ్రాతః=ఓతోఁబుట్టువా, వ్యోమ=ఆకాశమా, భవతాం = మీకుఁ అంత్యః=కడపటిదైన, ఏషః=ఈ, ప్రణామ అఞ్జలిః=నమస్కారముయొక్క చేమోడ్పు నమస్కారముకొఱకైనచేమోడ్పనుట, నిబద్ధః=రచింపఁబడినది, యుష్మ... మహిమా- యుష్మత్ సఙ్గ=మీకూడికయొక్క వశ=అధీనతచేత, ఉపజాత=పుట్టిన, సుకృత = పుణ్యముచేత, స్ఫార = అధికమును, స్ఫురత్ =ప్రకాశించుచున్నదియు, నిర్మల=పరిశుద్ధమైనదియు, అగు, జ్ఞాన=జ్ఞానముచేత, అపాస్త=దూరముగా విడువఁబడిన, వాఁడ నగుచు, (అహం=నేను,) పరంబ్రహ్మణి=పరబ్రహ్మమునందు-సచ్చిదానంద స్వరూపమై నిర్వికారమై నిష్కళంకమై నిరంజనమై యొప్పు బ్రహ్మమునం దనుట లీయే= లీనుడ నగుచున్నాను.

మ. జననీ మేదిని తాత మారుత వయస్యా వహ్నీ చుట్టంబ జీ
వనమా సోదర తారకాపథమ భవ్య ప్రేమ సంధిల్ల మీ
కొనరింతుం జరమప్రణామము భవద్యోగస్ఫురత్పుణ్యసం
జనితజ్ఞాననిరస్తమోహతతి నైసద్బ్రహ్మముం బొందెదన్. 100

తా. తల్లివగుభూమీ! తండ్రివైన వాయూ! చెలివగుతేజమా! మంచిచుట్టము వగుజలమా! తోఁబుట్టువగునాకాశమా! యిదె మీకుఁ గడపటిసారి చేమోడ్చి మ్రొక్కెద. మీతోడికూడికవలనఁ గలిగిన సుకృతముచే నాకు మిక్కిలియుఁ బ్రకాశించుచున్న విమలజ్ఞాన ముప్పతిల్లఁగా దానిచే నజ్ఞానమంతయు నశించినవాఁడనై యానంద స్వరూపమగు పరబ్రహ్మమందు లీనుండ నయ్యెద.

ఇది వైరాగ్యశతకమునందు అవధూతచర్య యన్నది దశమదశకము.

భర్తృహరిసుభాషితము - అధికశ్లోకములు

అవ. నిరతిశయమగు బ్రహ్మానందమునకుఁ బరిమితమగు నింద్ర విభవమును సాటి గా దనుచున్నాఁడు.

శ్లో॥ వివేకవ్యాకోశే వికసతి శమే శామ్యతి తృషా
పరిష్వఙ్గే తుఙ్గే ప్రసరతితరాం సా పరిణతిః
జరాజీర్ణైశ్వర్యగ్రసనగహనాక్షేపకృపణః
కృపాపాత్రం యస్యాం భవతి మరుతామప్యధిపతిః॥ 1

టీ. వివేకవ్యాకోశే=వివేకముచేత విరిసిన-వివేకముచేఁ బరిణమించినయనుట, శమే=శమము-శమ మనఁగా శ్రవణమనననిదిధ్యాసములఁతప్పఁ దక్కినవానినుండి మనస్సును నిగ్రహించుట, వికసతి = వికసిల్లుచుండఁగా, తుఙ్గే=పొడవైన-దృఢమైన యనుట, తృష్ణాపరిష్వఙ్గే=తృష్ణయొక్క కౌఁగిలి, శామ్యతిసతి=తీసిపోవుచుండఁగా - శమము పెరిఁగి తృష్ణయొక్క పట్టువీడఁగా ననుట, సా=ఆ, పరిణతిః=నిరతిశయసుఖరూపమైన పరిపాకము, ప్రసరతితరాం=మఱింత విస్తరిల్లుచున్నది, ఆపరిణతి యెట్టిదనఁగా, యస్యాం=దేనియందు-ఏపరిణతియందు, జరా...కృపణః-జరా=ముదిమిచే-ఇంద్రత్వము నిత్యమైనదికాక కాలపరిమితి గలది గనుక నిట జర యనఁగా ముదిమి కాక యామితి సమీపించుట యని తెలియునది, దానిచే, జీర్ణ=ప్రాఁతగలిగిన-ఇంద్రుని తోనే యాతనియైశ్వర్యమును దీసిపోవునుగాని నతనికాలము సమీపింపఁగా దానును దీసిపోవునట్టియనుట శాశ్వతము కానిదైన యని భావము, ఐశ్వర్య = ఐశ్వర్యమును, గ్రసన=అనుభవించుటచేతనైన, గహన=తెలియనలవికాని, ఆక్షేప=వ్యాకులతచేత - లేక, నిందచేత, కృపణః=దీనుఁడైన-అనిత్యమై నసచెడి తూలునైశ్వర్యమునే యనుభవించుటవలన మిక్కిలి దీనతనొందినయనుట, మరుతా మధిపతిరపి=దేవేంద్రుఁడును, కృపాపాత్రం=కనికరమున కాస్పదము, భవతి=అగునో, సాపరిణతిః అని పూర్వముతో నన్వయము. ఇంద్రునియైశ్వర్యమును అతనికి అస్థిరమైనది గాన దుఃఖకరమగుచున్నది. కాఁబట్టి, యది తృష్ణ వీడి శమము వికసిల్లునప్పుడు గలుగు నిరతిశయ సుఖరూపమైన పరిణతితో సాటిగాదని భావము.

మ. శమమునుం జారువివేకయుక్తిని వికాసంబొందఁగా దృష్ణదు
శ్శమమాపట్టును వీడఁగా గలుగు నాకసౌఖ్యాతిరేకంపుఁబా
కమునుం జూడ జరావిజీర్ణవిభవగ్రాసాగతాక్షేపవి
శ్రమదీనం బగు వేల్పుఱేనిదశయున్ జాలిం దగం జేయదే. 1

అవ. చదువు నానాఁట దురుపయోగముపాలై చెడుటను జెప్పుచున్నాఁడు.

శ్లో॥ పురా విద్వత్తాఽసీదుపశమవతాం క్లేశహతయే
గతా కాలేనాసౌ విషయసుఖసిద్ధ్యై విషయిణామ్।
ఇదానీం తు ప్రేక్ష్య క్షితితలభుజః శాస్త్రవిముఖా
నహో కష్టం సాపి ప్రతిదిన మధోఽధః ప్రవిశతి॥ 2

టీ. పురా=తొల్లి, విద్వత్తా=పాండిత్యము, ఉపశమవతాం = శాంతిపరుల యొక్క, క్లేశహతయే = దుఃఖమునశించుటకొఱకు, ఆసీత్=ఉండెను. కాలేన = దీర్ఘ

కాలముచే-బహుకాలము కడచఁగా, అసౌ=ఇది, విషయిణాం = విషయలోలురయొక్క, విషయసుఖసిద్ధ్యై=విషయసుఖముల నొడఁగూర్చుటకొఱకు, గతా=పోయినది-ప్రవర్తించినది, ఇదానీంతు=ఇప్పుడో, క్షితితలభుజః=రాజులను, శాస్త్రవిముఖాన్=శాస్త్రపరాఙ్ముఖులనుగా, ప్రేక్ష్య=చూచి, సా = అదియు, ప్రతిదినం = నాఁడునాఁటికి, అధోఽధః = క్రిందుగా - మిక్కిలి క్రిందుగా, ప్రవిశతి = పోవుచున్నది, రాజులు పరాఙ్ముఖులై తమ కాశ్రయ మీయనందున నిపుడు నానాఁటికిఁ గ్రిందుపడుచున్న దని భావము.

చ. చదువది తొల్లి శాంతిపరసంతతి వంతలఁ బాచుచుండె దాఁ
బదపడిఁ గాములోలజనపాళిసుఖంబులు గూర్పఁ జొచ్చె న
య్యది మఱి శాస్త్రదూరమతు లౌ పతు లిప్పు డుపేక్ష సేయఁగాఁ
బొదుపఱి నాఁడునాఁటికిని గ్రుంగుచుఁ గ్రుంగుచు నున్నదక్కటా!

అవ. ఒకవిరక్తుఁడు చేసికొను నిశ్చయమును జెప్పుచున్నాఁడు.

శ్లో॥ అతిక్రాన్తః కాలో లలితలలనాభోగసుభగో
భ్రమన్తః శ్రాన్తాః స్మః సుచిర మిహ సంసారసరణౌ।
ఇదానీం స్వఃసిన్ధో స్తటభువి సమాక్రన్దనగిరః
సుతారైః ఫూత్కారైః శివశివశివేతి ప్రతనుమః॥ 3

టీ. లలితలలనాభోగసుభగః=మనోజ్ఞలైన స్త్రీలను అనుభవించుటచే రమణీయమైన, కాలః=కాలము, అతిక్రాన్తః=అతిక్రమింపఁబడినది - కడచినది, ఇహ= ఈ, సంసారసరణౌ=సంసారమనెడి మార్గమునందు, సుచిరం=దీర్ఘకాలము, భ్రమన్తః=తిరుగుచు, శ్రాన్తాఃస్మః=అలసినవార మగుచున్నారము, ఇదానీం = ఇప్పుడు, స్వఃసిన్ధోః=గంగయొక్క, తటభువి=గట్టునందలి ప్రదేశమున, సుతారైః=మిక్కిలి నిడుదలగు, ఫూత్కారైః సహ=ఫూత్కృతులతో-నిట్టూర్పులతో ననుట, ఇది ఖేదసూచకము, శివశివశివఇతి= శివశివశివ యని, సమాక్రన్దనగిరః=పిలుపుపలుకులను - శివశివా యని బిగ్గరగ, బిలుచుపిలుపులను, ప్రతనుమః=మిక్కిలి జరుపుదుము.

ఉ. చారుముఖీసుఖైకరతి జానగు కాలము పోవుదెంచె సం
సారపుఁ ద్రోవఁ ద్రిమ్మరుటఁ జాలశ్రమంబును గల్గె నింకఁ బూ
త్కారపురస్సరంబుగను దైవతరంగిణి తీరసీమ నె
పారు నెలుంగునన్ శివశివా యని కూయిడువార మెంతయున్.

శ్లో॥ అహో ధన్యాః కేచిత్త్రుటితభవబన్ధవ్యతికరా
వనాన్తేఽచిన్వన్తో విషమవిషయాశీవిషగతిమ్।
శరచ్చన్ద్రజ్యోత్స్నాధవళగగనాభోగసుభగాం
నయన్తే యే రాత్రిం సుకృతచయచిన్తైకశరణాః॥ 4

టీ. అహో = ఔరా, త్రుటితభవబన్ధవ్యతికరాః = త్రెస్పిన సంసారమనెడి బంధముయొక్క సంబంధము గలవారును, విషమవిషయ ఆశీవిషగతిమ్=కఠినములైన యింద్రియార్థము లనెడి సర్పముల మార్గమును, అచిన్వన్తః = వెదకనివారును-ఇంద్రియార్థములత్రోవఁబోవనివారనుట, సుకృతచయచిన్తా ఏకశరణాః = పుణ్యముయొక్క వృద్ధినిగురించినచింతయే ముఖ్యమైనయాశ్రయముగాఁ గలవారును, అగుచు, వనాన్తే=వనమధ్యమున, శర...సుభగాం-శరత్ చంద్ర జ్యోత్స్న = శరత్కాలపుచంద్రునివెన్నెలచేత, ధవళ=తెల్లనైన, గగన ఆభోగ = ఆకసమువితతిచేత వితతియగు నాకాశప్రదేశముచేత, సుభగాం=మనోహరమైనదగు, రాత్రిం=రేయిని, యే = ఎవరు, నయన్తే=కడపుదురో, (తే) కేచిత్ = ఆకొందఱు, ధన్యాః = ధన్యులు, అహో= ఔరా - సంసారబంధము తెగి విషయములదెసఁ బోక పుణ్యమును గూర్చుటయందే చింతగలిగి వనమునకుఁ బోయి శరత్కాలపువెన్నెలచేఁ దెల్లనగుమిన్నునఁ జెన్నారు రాత్రిఁగడపునట్టికొందఱెంతధన్యు లని యర్థము.

ఉ. దారితబంధులై విషయదారుణసర్పవిమార్గదూరులై
భూరితపోవనంబునను బుణ్యచయైకపరాయణాత్మలన్
శారదచంద్రికాధవళచారునభఃపరిభాసమానమై
వారక వెల్గురేల్ గడపువారలు మాయురె యెంతధన్యులో.

శ్లో॥ మహాదేవో దేవః సరిదపి చ సైవామరసరి-
ద్గుహా ఏవాగారం వసనమపి తా ఏవ హరితః।
సుహృద్వా కాలోఽయం వ్రతమిదమదైన్యవ్రతమితి
కియద్వా వక్ష్యామో వటవిటప ఏవాస్తు దయితా॥ 5

టీ. మహాదేవః=శివుఁడే, దేవః = దేవుఁడు, సా అమరసరిత్ ఏవ=ఆదేవనదియగు గంగయే, సరిత్ =నది, గుహా ఏవ=గుహయే, అగారం = ఇల్లు, తా దిశః ఏవ= ఆదిక్కులే, వసనమపి=వస్త్రమును, అయం కాలః=ఈమృత్యువే, సుహృత్ =చెలికాఁడు, ఇదం=ఈ, అదైన్యవ్రతం=యాచించుటయనెడిదీనత్వము లేకుండుట యను వ్రతమే, వ్రతం=వ్రతము, ఇతి=అని, కియద్వా=ఎంతగా, వక్ష్యామః=చెప్పఁగలము-లేక, కియత్ = కొంచెము, వక్ష్యామః=చెప్పెదము - వేయేల సంగ్రహముగాఁ జెప్పెదమనుట, అది యేమన, వటవిటపః ఏవ = మఱ్ఱిచెట్టే, దయితా=ప్రియురాలు,

అస్తు=(మాకు) అగుఁగాక. గృహస్థాశ్రమమందు దయితయెట్లో విరక్తియోగమందు వటవృక్షమునట్లే ప్రియమైనదనిభావము. వటవృక్షముక్రిందఁ గూర్చుండి శివధ్యానము సేయుదుమనుట.

మ. దివిషద్వాహిని మాకు వాహిని మహోగ్రదేవుండె దేవుండు బ
ల్గవియే మాకు గృహంబు నీదశదిశల్ కల్పాగ్రనపుట్టంబు మృ
త్యువచూడం జెలికాఁడు సువ్రతము నెంతేనో యీయుదైన్యవ్రతం
బు విచారింపఁగ వేయునేల వటవృక్షచ్ఛాయం బె కంజాక్షియున్. 5

శ్లో॥ జ్ఞానం సతాం మానమదాదినాశనం
కేషాంచిదేత న్మదమానకారణమ్।
స్థానం వివిక్తం యమినాం విముక్తయే
కామాతురాణా మతికామకారణమ్॥ 6

టీ. జ్ఞానం=ఎఱుక, సతాం=సజ్జనులకు, మదమాననాశనం = మదమును అభిమానమును జెఱుపునది, ఏతత్ = ఇదియే, కేషాంచిత్ = కొందఱికి-కొందఱునీచులకనుట, మదమానకారణం = మదమును అభిమానముగలిగించునది, దీనిని సదృష్టాంతముగా నుపపాదించుచున్నాఁడు, వివిక్తం=నిర్జనమైన, స్థానం=స్థానము, యమినాం=జితేంద్రియులకు, విముక్తయే=ముక్తికొఱకు, అగును. అదియే, కామాతురాణాం = కాముకులకు, అతికామకారణం = మిక్కిలి కామమునకు హేతువు, అగును. నిర్జనస్థానము జితేంద్రియులకు ముక్తియు కామిజనులకుఁ గామమును నెట్లు కలిగించునో యట్లే జ్ఞానము సజ్జనులకు మదమాననాశమును నీచులకు మదమానోత్పత్తియుఁ గలిగించునని యర్థము.

క. జ్ఞానము మదమానంబుల
నూనుచు సుజనులకు నిచ్చు కొమతికొందఱకున్
జ్ఞానికిఁ గామికి విజన
స్థానము ముక్తియును రక్తి దా నొసఁగుగతిన్. 6

శ్లో॥ శయ్యా శైలశిలా గృహం గిరిగుహా వస్త్రం తరూణాం త్వచః
సారఙ్గాః సుహృదో నను క్షితిరుహాం వృత్తిః ఫలైః కోమలైః।
యేషాం నైర్ఝర మమ్బుపాన ముచితం రత్యైచ విద్యాఙ్గనా
మన్యే తే పరమేశ్వరాః శిరసి యై ర్బద్ధో న సేవాఞ్జలిః॥ 7

టీ. యేషాం=ఎవ్వరికి, శైలశిలా=కొండయందలిఱాయియే, శయ్యా = పడుకయో, గిరిగుహా=కొండయందలిగుహయే, గృహం=ఇల్లో, తరూణాంత్వచః=చెట్ల

పట్టలు-నారలు, వస్త్రం=వలువయో, సారఙ్గాః=జింకలు, సుహృదః=చెలికాండ్రో, క్షితిరుహాం=చెట్లయొక్క, కోమలైః ఫలైః=మెత్తనిపండ్లచేత, వృత్తిః=మనుగడ-అపండ్లుదిని బ్రతుకుటయో, నైర్ఝరం = సెలయేటితోఁ జేరినదైన, అమ్బుపానం = జలమునుద్రావుట, ఉచితం=తగినదో, రత్యై=క్రీడకొఱకు, విద్యా అఙ్గనా=విద్యయనెడిస్త్రీయో, యైః=ఎవరిచేత, శిరసి=తలయందు, సేవాఅఞ్జలిః = ఊడిగముకొఱకైన చేమోడ్పు, బద్ధా న=రచింపఁబడనిదో-ఎవరొకరికి చేమోడ్చి కొలువుసేయరోయనుట, తే=వారు, పరమేశ్వరాః=మిక్కిలియుధన్యులని, మన్యే=నేను దలఁచుచున్నాను - ఈపాడుపొట్టఁ బ్రోచుటకై స్వాతంత్ర్యమును వీడి యొకరిని గొలువక శైలశిలాదులే శయ్యాదులుగాఁ గలిగి కాలముపుచ్చువారే పరమధన్యాత్ములని యర్థము.

చ. శిల దగుశయ్య యిల్లు గుహ చీరయు నార చెలుల్ కురంగముల్
వలు వగుపండ్ల నిర్ఝరజలంబుల మన్కియు మారు కేళికిం
జెలువయు విద్యయై యమరఁ జేతుల నొదల మోడ్చి యన్యులం
గొలుపక యుండువారలె యకుంఠితభూరికృతార్థులారయన్. 7

శ్లో॥ సత్యామేయ త్రిలోకీసరితి హరశిరశ్చుమ్బినీవిచ్ఛటాయాం
సద్వృత్తిం కల్పయన్త్యాం తటవిటపిభవైర్వల్కలైః సత్ఫలైశ్చ।
కోఽయం విద్వాన్విపత్తిజ్వరజనితరుజాతీవ దుఃఖాసికానాం
వక్త్రంవీక్షేతదుఃస్థేయదిహినబిభృయాత్స్వేకుటుమ్బేఽనుకమ్పామ్॥

టీ. హర...చ్ఛటాయాం-హరశిరస్ చుమ్బి=శివునితలను తాఁకుచున్న, నీవి = కటివస్త్రముయొక్క, ఛటాయాం = కాంతులుగలదియు - తనకటివస్త్రము కాంతులు శివునిశిరంబున వ్యాపించుట గలదియు, తటవిటపిభవైః = (తన) గట్టునందలి చెట్లవలనఁ బుట్టిన వైన, వల్కలైః = నారలచేతను, సత్ఫలైశ్చ = మంచిపండ్లచేతను, సద్వృత్తిం=మంచిబ్రతుకును, కల్పయన్త్యాం=కల్పించుచున్నదియు-తనకడ నాశ్రయించినవారికి కట్టుకొనుటకు నారలును దినుటకు బండ్లును నిచ్చి లెస్సగా మనుపునదియు ననుట, అగు, త్రిలోకీసరితి=మూఁడులోకములనది - గంగ, సత్యామేవ = తప్పక ఉండఁగా, కః అయంవిద్వాన్=ఏ యీవిద్వాంసుఁడు-ఎఱుకగలవాఁడైనఁడు, దుఃస్థే=కష్టమునందున్న, స్వే = తనయొక్క, కుటుమ్బే=కుటుంబమునందు, అనుకమ్పాం=కరుణను, బిభృయాత్ న యది = కలిగియుండఁడేని విపత్తిజ్వరజనితరుజా= ఆపద (దారిద్ర్య) మనెడిజ్వరముచేఁ బుట్టిన రోగముచేత, అతీవ = మిక్కిలియు, దుఃఖాసికానామ్-(దుఃఖమాస్తే అను ఇతి దుఃఖాసికా) = దుఃఖపు స్థితులయొక్క - కష్టసదర్భములయొక్క వక్త్రం=ముఖమును, వీక్షేత=చూచును. ఎఱుకగలవాఁడెవ్వఁడుగాని దారిద్ర్యరోగపీడితుఁడై దుర్దశయం దున్న తనకుటుంబమునందు జాలి కలిగియుండుటచేతనే వారలఁ బోషింప కష్టములపాలగుచున్నాఁడుకాని, కానిచో

నాదుఃఖములదిక్కు చూడక గంగాతీరమునందలి చెట్లనారలు గట్టికొని వానిపండ్లుదిని యంతే సుఖముగా నుండు నని యర్థము.

చ. హరుతల సోఁకుసోఁకముడికయుంచితకాంతుల మించుగంగయున్
దరి గల్గ్రమానిపండులను కె నారల నల్వగుప్రోపుఁ జూప నే
వెరవరిగాని పేదతిమి కె వేదనఁ బొక్కుచు సుక్కు బిడ్డలాం
డ్రురు దయఁజూడకుండినఁ గకము బెనువంతలదారిఁ ద్రొక్కనే.

శ్లో॥ ఉద్యానేషు విచిత్రభోజనవిధి స్తీవ్రాతితీవ్రం తపః
కౌపీనావరణం సువస్త్ర మమితం భిక్షాటనం మణ్డనమ్।
ఆసన్నం మరణం చ మఙ్గళసమం యస్యాం సముత్పద్యతే
తాం కాశీం పరిహృత్య హన్త విబుధై రన్యత్ర కిం స్థీయతే॥ 9

టీ. యస్యాం = ఎందు-ఏకాశియందు, తీవ్రాతితీవ్రం = అత్యంతతీవ్రమైన, తపః=కృచ్ఛ్రాదిరూపమైన తపస్సు, ఉద్యానేషు=ఎలదోఁటయందు, విచిత్రభోజనవిధిః=వింతలైనభోజనముల ప్రకారముగా, సముత్పద్యతే = అగునో-ఇది మీఁదనెల్లఁ గూర్చుకొనునది-ఎందలి తపస్సు ఎలదోఁటలలోని వింతలైన విందుకుడుపులతో సాటి యగునో యనుట, కౌపీనావరణం = గుహ్యమును గప్పుట-గోఁచి యనుట, సువస్త్రం మంచివస్త్రముగా - దానితో సాటిగా, అగునో, అమితంభిక్షాటనం = కొలఁదిలేని బిచ్చముకై తిరుగుట, మణ్డనమ్ = భూషణముగా-ఎందు బిచ్చమెత్తుటయే యలంకారముగా అగునో, ఆసన్న మరణంచ=దాపించినమరణమును మరణము దాపించుటయు, మఙ్గళసమం=శుభముతో సాటిగా, అగునో, తాం కాశీం=ఆకాశిని, పరిహృత్య=విడిచి, హన్త=అక్కటా, విబుధైః=ప్రాజ్ఞులచేత, అన్యత్ర = మఱొకచోట, కిం=ఏల, స్థీయతే= ఉండుట యగుచున్నది. అట్టికాశిని విడిచి ప్రాజ్ఞులు మఱొకచోట నుండనేల యని యర్థము.

చ. అరిదిమహాతపంబు చెలు కె వానెలదోఁటలఁ గుడుపువిందుగా
గరువపుగోఁచి బల్వలువకాఁ దిరపం బడి భూషణంబుగా
మరణముదాపు మంగళకసమంబుగ సొంపలరారు నెందు నా
యర వగుకాశి వీడి బుధు కె లేటికి నొండొకచోట నుండఁగన్. 9

శ్లో॥ నాయం తే సమయో రహస్య మధునా నిద్రాతి నాథో యది
స్థిత్వా ద్రక్ష్యసి కుప్యసి ప్రభు రితి ద్వారేషు యేషాం వచః।
చేత స్తా నపహాయ యాహి భవనం దేవస్య విశ్వేశితు
ర్నిర్దౌవారికనిర్దయోక్త్యపరుషం నిస్సీమశర్మప్రదమ్॥ 10

టీ. చేతః=మనసా, అయం=ఇది, తే=నీకు, సమయః=వేళ, న=కాదు, అధునా=ఇప్పుడు, రహస్యం=ఏకాంతము, నాథః=ఏలిక, నిద్రాతి=నిదురించుచున్నాఁడు, స్థిత్వా=(పోక) నిలిచి, ద్రక్ష్యసియది=చూతువేని, ప్రభుః=ఏలిక, కుప్యతి=కోపించును, ఇతి=అని, వచః=పలుకు, యేషాంద్వారేషు = ఎవ్వరి మొగసాలలందు, కలఁగునో యని శేషము, తాన్=వారిని, అపహాయ=విడిచి- నిర్దౌవారికనిర్దయోక్తి=దౌవారికుల దయలేని పలుకులు లేనిదియు, కావున నే. అపరుషం = పరుసనిది కానిదియు, కావున నే, నిస్సీమశర్మప్రదమ్=మేరలేనిసుఖము నిచ్చునదియు, అగు, దేవస్య, విశ్వేశితుః భవనమ్=దేవుఁడగు విశ్వేశ్వరుని యాలయమునుగూర్చి, యాహి=పొమ్ము.

శా. నీకుం గా దిది వేళ మంతనము నూ నిద్రించెడిన్ నాథుఁడుం
బోకే నిల్చియుఁ జూచితేఁ గినియుఁ బో పొమ్మన్నయవ్వాకిళుల్
వీఁకన్ వీడి మనంబ వేగ చనుమా విశ్వేశుసద్మంబుకై
నీకుం గల్గు సుఖంబు క్రూరు లరయున్ లే రందు దౌవారికుల్.

శ్లో॥ అకిఞ్చనస్య దాన్తస్య శాంతస్య సమచేతసః॥
సదా సన్తుష్టమనసః సర్వాస్సుఖమయా దిశః॥ 11

టీ. అకిఞ్చనస్య=ఏమియు లేనివాఁడును-పేదయు, దాన్తస్య=బహిరింద్రియముల యుపరతి గలవాఁడును, శాన్తస్య=అంతఃకరణము నిగ్రహించినవాఁడును, సమచేతసః=సమమైనమనస్సు గలవాఁడును, సదా=ఎప్పుడును, సన్తుష్టమనసః=సంతోషించినమనస్సు గలవాఁడును, అగువానికి, సర్వాదిశః=దిక్కులన్నియు, సుఖమయాః = సుఖప్రచురములైనవి-మిక్కిలియు సుఖ మెటు చూచినను గలుగు ననుట-సర్వసుఖములకును గారణమైన సంతుష్టి నొందఁగా అన్నియు మిక్కిలి సుఖములుగానే యుండునని భావము.

క. దాంతుఁడు నకించనుండును
శాంతుఁడు సమచిత్తవృత్తి సంయుతుఁడు సదా
సంతుష్టుఁడు నగువానికి
సంతత మెల్లదిశలు సుఖసంతతిమయములు. 11

అవ. దారిద్ర్యముకంటె మరణమే శ్రేయమని తెలుపుచున్నాఁడు.

శ్లో॥ ఉత్తిష్ఠ క్షణ మేక ముద్వహ గురుం దారిద్ర్యభారం సఖే
శ్రాన్తస్తావ దహం చిరం మరణజం సేవే త్వదీయం సుఖమ్॥
ఇత్యుక్తో ధనవర్జితేన సహసా గత్వా శ్మశానే శవో
దారిద్ర్యా న్మరణం వరం వర మితి జ్ఞాత్వైవ తూష్ణీం స్థితః॥ 12

టీ. హేసఖే=చెలీ-ఇది శవమును సంబోధించుట, ఉత్తిష్ఠ = లెమ్ము, ఏకం క్షణం=ఒకక్షణముసేపు, గురుం=భరింపరాని, దారిద్ర్యభారం = పేదఱికపుబరువును-నాబరువైన పేదఱికమును, ఉద్వహ=భరింపుము. అహం= నేను, తావత్=ఇప్పుడు, శ్రాన్తః=(సంసారభారమును మోచి) యలసియున్నవాఁడను, మరణజం=మృతివలనఁ బుట్టిన, త్వదీయం=నీదయిన, సుఖం=సుఖమును, చిరం=పెద్దకాలము, సేవే=భజించెదను-అనుభవించెద. ఇతి=అని, ధనవర్జితేన=ధనములేనివానిచేత, సహసా=తోడనే-దారిద్ర్యమనుభవింపలేక వేగముగా, గత్వా=పోయి, శ్మశానే = శ్మశానమునందు, ఉక్తఃసన్=చెప్పఁబడినదగుచు పేదవాఁడు శ్మశానమునకు వేగపోయి చెప్పఁగా ననుట, శవః=పీనుఁగు, దారిద్ర్యాత్=పేదఱికమునకంటె, మరణం=చావు, వరంవరం ఇతి=మేలుమేలు అని, జ్ఞాత్వా=తెలిసి, తూష్ణీమేవ=ఊరకయే - పేదవాఁడడుగు కొన్నందులకు బదులు సెప్పకయే, స్థితః=ఉండినది.

శా. ఆకొం బేద యొకండు ప్రేతమును డా కుంబోయి యోమిత్రయో
దారిద్ర్యంబును గొమ్ము లెమ్ము మృతిచేకతం గన్నసొంపిమ్ము వే
సారం జొచ్చితి నంచు వేఁడ శవముం జా వెంతయున్ మేలుమేల్
దారిద్ర్యంబునకంటె నంచు నదియుం దాఁబల్కకుండెంగడున్.

అవ. స్త్రీలుకపటచిత్తలుగానవారిని త్యజింపఁదగుననుచున్నాఁడు.

శ్లో॥ ఏతా హసన్తిచ రుదన్తిచ కార్యహేతో
ర్విశ్వాసయన్తిచ పరం నచ విశ్వసన్తి।
తస్మాన్నరేణ కులశీలసమన్వితేన
నార్యః శ్మశానఘటికా ఇవ వర్జనీయాః॥ 13

టీ, ఏతాః=ఈ స్త్రీలు, కార్యహేతోః=కార్యార్థము, హసన్తిచ = నవ్వుదురు, రుదన్తిచ=ఏడ్తురును, పరం=ఇతరుని, విశ్వాసయన్తిచ=తమ్ము నమ్మునట్లుగ జేయుదురు, విశ్వసన్తి నచ=తాము నమ్మరు, తస్మాత్ =కాఁబట్టి, కులశీల సమన్వితేన=కులముతోను శీలముతోను గూడియున్న, నరేణ=మనుష్యునిచేత, నార్యః= స్త్రీలు. శ్మశానఘటికాః=ప్రేతభూమియందలి మట్టిపాత్రలవలె. వర్జనీయాః=విడువఁదగినవారు.

తే. చిగురుఁబోఁడులు కార్యంబు నిగుడుకొఱకు
నగుదు రేడ్తురు నమ్మింతు రమ్మ రొరులఁ
గాన కులశీలవంతుండు మానవలయు
నాగులను వల్లకాటిప నంట్లఁబోలె.

అవ. సంసారవైచిత్రిని జెప్పుచున్నాఁడు.

శ్లో॥ క్వచి ద్వీణావాదః క్వచి దపిచ హాహేతి రుదితం
క్వచిద్విద్వద్గోష్ఠీ క్వచిదపి సురామ త్తకలహః।
క్వచిద్రామా రమ్యా క్వచిదపిగళత్కుష్ఠవపుషో
నజానే సంసారః కిమమృతమయః కిం విషమయః॥ 14

టీ. సంసారమునందు, క్వచిత్=ఒకచోట, వీణావాదః=వీణియవాయించుట క్వచిదపిచ=మఱియు నొకచోట, హాహాఇతి రుదితం=హాహాయను నేడ్పు, క్వచిత్=ఒకచోట, విద్వత్ గోష్ఠీ=పండితుల శాస్త్రప్రసంగము, క్వచిదపిచ=మఱొకచోట, సురామత్తకలహః=కల్లుచే మత్తుగొన్నవారి జగడము, క్వచిత్=ఒకచో, రమ్యాః=ఇంపైన, రామాః=స్త్రీలు, క్వచిదపి=మఱొకచోట, గళత్ కుష్ఠవపుషః = కాఱుచున్నపులుముగల దేహములు గలవారగు, రామాః స్త్రీలు, సంసారః = సంసారము, అమృతమయః కిం=అమృతమయమా - వీణావాదవిద్వద్గోష్ఠిరమ్యరామాదులచే సుఖప్రచురమైనదా, విషమయః కిం=రుదితకలహాదులచే దుఃఖప్రచురమా? నజానే = నే నెఱుంగకున్నాను-పరస్పరవిరుద్ధావస్థలు గానిపించుటచే నిది యిట్టిదని నిశ్చయింప నేరకున్నా నమట.

చ. ఒకయెడ వీణియల్ మొరయు నొక్కెడహా యని యేడ్పువిన్చు వే
ఱొకయెడ సూరిగోష్ఠి మఱియొక్కెడ దాగిరియొనర్చు చివ్వయొం
డొకట బెడంగుఁ జేడియలు నొక్కటఁ గుష్ఠము గాఱువారు లో
నొకటి యెఱుంగరాదమృతమో మఱిసంసృతి దా విషంబొకో.

శ్లో॥ చలా లక్ష్మీ శ్చలాః ప్రాణా, శ్చలం జీవితయౌవనమ్।
చలాచలే చ సంసారే, ధర్మ ఏకోహి నిశ్చలః॥ 15

టీ. లక్ష్మీః=సంపద, చలా=చంచలమైనది, ప్రాణాః=ప్రాణములు, చలాః=అస్థిరములైనవి. జీవితయౌవనమ్ = జీవితమునందు ప్రాయమును, చలం = అస్థిరమైనది, చలాచలే=చంచలమైన, సంసారే=సంసారమునందు, ధర్మః=ధర్మము, ఏకః=ఒక్కటియే, నిశ్చలం=చలనములేనిది-నిత్యమైనది.

క. చలము సిరి చలము ప్రాణము
చల మగయుఁగ జీవనంబు జవ్వన మతిచం
చల మగుసంసారమునం
దలఁపఁగ నిశ్చలన మొక్కధర్మము కాదే. 15

శ్లో॥ న భిక్షా దుష్ప్రాపా పథి మమ మహారామరచితే
ఫలైః సంపూర్ణా భూ ర్వటపిమృగచర్మాసి వసనమ్।

సుఖై ర్వా దుఃఖై ర్వా సదృశపరిపాకః ఖలు తదా
త్రినేత్రం క స్త్యక్త్వా ధనలవమదాన్ధం ప్రణమతి॥ 16

టీ. మమ=నాకు, మహారామచరితే = గొప్పతోఁటలచే రచింపఁబడిన-పెరు తోఁట లిరుప్రక్కలఁ గల, పథి=మార్గమునందు, భిక్షా=బిచ్చము, దుష్ప్రాపా న = దొరకరానిదికాదు-దొరకునదే యనుట, భూః = భూమి, ఫలైః సంపూర్ణా=పండ్లచే నిండినది విటపిమృగచర్మఅపి=చెట్లయు మృగములయు తోలును-నారలును కృష్ణాజినమును, వసనం=వస్త్రము, సుఖైర్వా = సుఖములచేతఁగాని, దుఃఖైర్వా = దుఃఖములచేతఁగాని, సదృశపరిపాకః = సమమైనపరిణామమేగదా - భిక్షాదుల సేవించునట్టినియతిని బూనినపుడు - సుఖములైనఁగాని దుఃఖములైనగాని సమానముగానే స్ఫురించునుగాని భిన్నముగాఁ దోఁపదనుట, తదా = అప్పుడు-అట్టిపరిపాకము గలిగినప్పుడు, కః = ఎవఁడు, త్రినేత్రం = ముక్కంటిని, త్యక్త్వా=విడిచి, ధనలవమదాన్ధం=ద్రవ్యమొకింతచేనైన గర్వముచేఁ గన్నుఁగానని వానిని, ప్రణమతి=నమస్కరించును-వానికి నడఁగిమడఁగి కొలువుసేయును-ఎవ్వఁడును జేయఁడని భావము.

ఉ॥ పంటవలంతివింగలవు కపండులు నారలుఁదోలు బుట్టమా
గొంటకు బిచ్చమున్ సులువగుం బెనుఁదోఁటలమీఁలుత్రోవలో
రెంట సుఖాసుఖంబు లనుకరీతి యొకం డగు నిట్లయేని ము
మ్మూక్కంటిని వీడి యల్పధనగర్వితు నెవ్వఁడుఁ గొల్వఁ బూనునే.

శ్లో॥ యద్వక్త్రం ముహురీక్షసే న ధనినాం బ్రూషే నచాటుం మృషా
నైషాం గర్వగిరః శృణోషి న పునః ప్రత్యాశయా ధావసి।
కాలే బాలతృణాని ఖాదసి సుఖం నిద్రాసి నిద్రాగమే
తన్మే బ్రూహి కురఙ్గ కుత్ర భవతా కిం నామ తప్తం తపః॥ 17

టీ. హేకురఙ్గ=ఓజింకా, యత్ = దేనిచేత, ధనినాంముఖం = ధనవంతుల మొగమును, ముహుఃఈక్షసేన=మాటికినిజూడవో, మృషా=వ్యర్థముగా, చాటుం = స్తుతిభాషణమును, బ్రూషేన = పలుకవో; ఏషాం = వీరియొక్క-పూర్వముచెప్పఁబడిన ధనికులయొక్క, గర్వగిరః = గరువంపుమాటలు, న శృణోషి=వినవో, పునః= మఱియు, ప్రత్యాశయా = పేరాసచేత, ధావసిన (వారినిగూర్చి) పరుగునఁ బోవో, కాలే=ఆఁకలికాలమున, బాలతృణాని=లేఁతగడ్డిపరకలను, ఖాదసి=మేయుదువో, నిద్ర ఆగమే=నిద్రరాకయందు-నిద్రరాఁగా, సుఖం=హాయిగా, నిద్రాసి = నిదురింతువో. తతః=దానిచేత-ధనికముఖమును జూడమి మున్నగుకారణములచేత, భవతా= నీచేత, కుత్ర=ఎక్కడ, కింనామ=ఏమిటా, తపః=తపము, తప్తం=తపింపబడినదో, మే బ్రూహి=నాకుఁ జెప్పుము. ధనికుల మొగము చూడకుండుటమున్నగు నీ యిటువంటి చరితము బుద్ధిమంతుఁడగు పురుషునియందు గానిపింపదు. కావున యిట్టిచరిత యే తపముయొక్క పరిపాకమో తెలియదు, దానిం జెప్పు మని యర్థము.

చ. కనుఁగొన వర్ధవంతుల మొగంబులు మాటికి మెచ్చులాడవున్
వినవును వారి బెట్టిదము వేమఱుఁ జెంతకుఁ బాఱి నాసమైఁ
గొనుదువు పూరియుం దఱిని గూర్కెదు నిద్రవేళ హాయిగా
నొనరఁగ నేతపంబుఫలమో యిది చెప్పఁగదే కురంగమా. 17

శ్లో॥ సమారమ్భా భగ్నాః కతిన కతివారా స్తవ పశో
పిపాసోస్తుచ్ఛేస్మిన్ద్రవిణమృగతృష్ణార్ణవజలే।
తథాపి ప్రత్యాశా విరమతి న తేఽద్యాపి శతధా
నదీర్ణం యచ్చేతో నియత మశనిగ్రావఘటితమ్, 19

టీ. హేపశో=(కొమ్ములును తోఁకయులేని) పశువా - పశుప్రాయుఁడా యనుట, తుచ్ఛే=నీచమైన, అస్మిన్ = ఈ, ద్రవిణమృగతృష్ణార్ణజలే = ద్రవ్యమనెడి యెండమావుల సముద్రమందలినీటియందు. పిపాసోః = త్రావనిచ్ఛగింపు, తవ=నీకు, కతివారాః = ఎన్నిమాఱులు, కతిసమారమ్భాః=ఎన్ని కార్యారంభములు,నభగ్నాః చెడినవికావు- పెక్కుమాఱులు, పెక్కుప్రారంభములు చెడిపోవనుట, తథాపి = అట్లయ్యును, తే=నీకు, ప్రత్యాశా=పేరాస, అద్యాపి=ఇంకను, నవిరమతి=ఉడుగకున్నది, ఇట్లయ్యును, యతః=ఏందుచేత, చేతః=నీమనస్సు, శతధా = నూఱుభాగములుగా, నవిదీర్ణం=చీల్పఁబడదో-చీలదోయనుట, (అతః=అందుచేత, తత్=అది), నియతః= నిశ్చయముగా, అశనిగ్రావఘటితమ్=వజ్రపుఱాయితో చేయఁబడినది. ఇంతకఠినము కాకున్నచో అన్నికార్యములు భగ్నమైనందుల కది చీలియేయుండు నని భావము.

చ. ద్రవిణమరీచికాబ్ధికలితం బగు తుచ్ఛజలంబుఁ ద్రావఁగాఁ
దివిరెడునీదుపూనికలు దేఁకువ నెన్నియొ యెన్నిమాఱులో
యవిసెను గాదె యోపశువ వైనను నింక దురాశ మానవీ
వవు నవు నీదుచిత్త మరయం బటువజ్రశిలాకృతం బగున్. 18

భర్తృహరిసుభాషితము అధికశ్లోకములు

సమాప్తము.

శ్రీరస్తు

మహోపాధ్యాయ ఎలకూచి బాలసరస్వతీకృత

మల్లభూపాలీయము

నీతిశతకము

మూర్ఖపద్ధతి

శా. శ్రీమద్బాలసరస్వతీ ప్రకటలక్ష్మీహేతు వై శాంత వై
యామోదావహ వై నిజానుభవవేద్యం బై యనేహోదిశా
ల్యామేయ ప్రవిబోధగూఢమహితం బై యొప్పు తేజంబు ప్రా
పై మీకు న్నిరు లీవుతన్ సురభిమల్లా నీతివాచస్పతీ. 1

మ. బుధులెల్ల న్మది మత్సరాఢ్యులు పరిజ్ఞాత క్ష్మామహీనాథు లా
తతసంపన్మదదుష్టచిత్తు లితరు ల్తర్కింప నజ్ఞాన దూ
షితభావు ల్వినువార లెవ్వ రొడలన్ జీర్ణంబు లౌఁ గాక యా
ర్యతతు ల్నేర్చిన సూక్తము ల్సురభిమల్లా నీతివాచస్పతీ. ౨

మ. నిలుప న్వచ్చు స్వభావమూర్ఖుఁ డగువానిం గొల్చి యత్యంతము
న్నిలుప న్వచ్చు విశేషవేది యగువానిం గొల్చి యెందేని జ్ఞా
నలవాహంకృతిదుష్టుఁ డైనమనుజు న్రంజింప శక్యంబు గా
దలభాషాపతి కేనియు న్సురభిమల్లా నీతివాచస్పతీ. ౩

శా. కౌలాహిం దలఁ దాల్చ వచ్చు విరిపాంకౌనం, దరంగవ్రజో
త్తాలం బైనపయోధిఁ జేతులనె యీఁద న్వచ్చు, నక్రోగ్ర దం
ష్ట్రాళిలగ్నం బగుమానికంబు హరియింప న్వచ్చు నెట్లైని మూ
ర్ఖాళిం దెల్పఁగ రాదు శ్రీసురభిమల్లా నీతివాచస్పతీ. ౪

మ. వసుధం గుంటెటికొమ్ము దెచ్చుకొనఁగా వచ్చుం బ్రయత్నంబున
న్సికతం ద్రావ న్జల మెండమావుల నెయేనిం గాంచ వచ్చు న్నిజం

ఇసుక న్నూనియుఁ బిండ వచ్చుఁ బ్రతిభాహీనాత్ముఁ డౌమూర్ఖుఁ డె
ల్ప సమర్థత్వము లే దిల న్సురభిమల్లా నీతివాచస్పతీ.

మ. దిరిసెంపువ్విరిచేత వజ్రమణి భేదింపం దలంచు న్మద
ద్విరదేంద్రంబు మృణాళతంతువున బంధింపంగ నూహించు మా
ధురి నింపం జనుఁ దేనెచే లవణపాథోరాశికి న్మూర్ఖుఁ దె
ల్ప ఋజూక్తం బిడువాఁడు శ్రీసురభిమల్లా నీతివాచస్పతీ.

శా. స్వాయత్తంబు కడు న్హితంబు నయి మౌఢ్యం బప్రకాశంబుగాఁ
జేయన్ బ్రహ్మ సృజించినట్టివిబుధశ్రేణీసమాజంబులన్
డాయ న్మిక్కిలియుం బ్రియావహము మౌనం బొక్కటే భూషణం
బై యజ్ఞావళి కొప్పెడు న్సురభిమల్లా నీతివాచస్పతీ. 7

మ. కరియుంబోలె మదాంధుఁ డౌచు నొరులం గైకోక తొల్దొల్త ము
మ్మరుఁ డొక్కొక్కఁడు తా ఘనుండ ననుఁ బ్రజ్ఞావంతు లౌధీరశే
ఖరులం జూడఁగ జూడఁగా వరుసఁ దద్గర్వంబు రోగంబున
ట్లరుగ న్నీచుఁడఁ దా నను న్సురభిమల్లా నీతివాచస్పతీ. 8

శా. క్రువ్వ ల్గాఱుచు నీచుకంపుకళిమున్ రోఁతై తఱిం బాసి పె
ద్దవ్వ న్బ్రుంగినగర్దభాస్థిఁ దినుచున్ సుప్రీతి మై జాగిలం
బ వేల్పుందొరఁ జూచి కొంకదు గృహీతార్థావమానం బొరు
ల్లెవ్వ న్నీచుఁడు లోఁగునే సురభిమల్లా నీతివాచస్పతీ. 9

మ. తొలుత న్మిన్నున నుండి శంభుజడలందు న్వ్రాలె నాపిమ్మటన్
మలరాజోటిపయిం బడె న్మహి మఱిన్ జాఱెం బొరి న్నంబుధిం
గుఱిఁ బాథోనిధిఁ జొచ్చె గంగ యవివేకు ల్సేయనుద్యోగము
ల్పలుపాట్లం జనుఁ జూ కడు న్సురభిమల్లా నీతివాచస్పతీ. 10

విద్వత్పద్ధతి.

మ. చదువు ల్చెప్పుచు శిష్యులన్ మనుచు ప్రజ్ఞావంతు లెందేనిఁ బేం
పొదవ న్గొల్లని కమ్మఁజూఁపుమణులట్లున్నన్ ధరాభర్తకే
కొఱత గా కర్థము లేక యుండియు నుదగ్రు ల్పండితగ్రామణుల్
మది నూహింప నలంతులే సురభిమల్లా నీతివాచస్పతీ. 11

శా. ఏనాఁట న్జన దేరి కిచ్చిన సుఖోర్వృద్ధంబ యై యుండు ని
త్యానందం బొనరించు బ్రముచ్చుల కశక్యం బౌ హరింప న్విరియుం
బూన న్విద్యయె పో మహాధనము మాన్యం బైనవిద్యాధన్యు లేఁ
డా నొంప న్దగు నల్కచే సురభిమల్లా నీతివాచస్పతీ. 12

మ. గురుశాస్త్రార్థగరిష్ఠు లైన బుధుల న్గోపింపఁ గా రాదు రా
జ్యరమల్ వారికి దొడ్డు గావు తృణ మెట్ల ట్లుద్యద్క్రాంతబం
ధురదానార్ద్రకపోల మైనకరికి న్దొడ్డా మృణాళంబు గా
వ్యరసాస్వాదనభోజ శ్రీసురభిమల్లా నీతివాచస్పతీ. 13

శా. ఉల్లం బక్కలహంసపైఁ గుపితమై యున్న న్వినోదింపఁ గా
నిల్లా దానిసరోజినీవనమె మాయింప న్సమర్థుండు తా
నీళ్ళు న్పాలును వేర్పరింపఁ గలపాండిత్యంబు మాన్పంగ లేఁ
డల్లోకేశ్వరుఁ డేమెయి న్సురభిమల్లా నీతివాచస్పతీ. 14

మ కమనీయం బగువిద్యభంగిఁ దనుశృంగారంబు గల్పింప లే
వసుధేందుద్యుతు లైనహారములు కేశాలంక్రియ ల్మజ్జనం
బు మనోజ్ఞాంగదచందనాదు లఖిలంబు న్బోవుఁ బోదెందు వా
క్యమయం బౌ తొడ వేరికి న్సురభిమల్లా నీతివాచస్పతీ. 15

మ చదువే రూపము గుప్త మౌధనము పూజ్యశ్రేణిపూజ్యంబు స
మ్మదము న్కీర్తియు భోగ మిచ్చు నృపసన్మానంబు గల్పించు నె
ల్లదెస న్దోడ్పడు దైవతుల్యము సిరు ల్దా మిట్టివే యాపసుల్
చదువు ల్నేరనివారె సూ సురభిమల్లా నీతివాచస్పతీ. 16

మ. సుకవిత్వంబె ప్రభుత్వ మీరసమె ద్వేషు ల్కాండెకాఁడే మహా
హిశరం బోర్మియె జోడు విద్యయె ధనం బిష్టుండె దివ్యౌషధం
బకృతజ్ఞుం బగుజ్ఞాతియే యనల మిం పౌసిగ్గె సద్భూషణం
బకరాళ ప్రతిభానిధీ సురభిమల్లా నీతివాచస్పతీ. 17

మ. హితు మైత్రి న్జడు ధూర్తత న్గురు క్షమ న్భృత్యు న్దమ న్వైరి శూ
రతఁ దజ్ఞున్ ఋజుత న్నృపాలు నయచర్య న్దుష్టు సత్ప్రీతి నా
ర్యతతి న్భీతి యథార్థత న్మెలపునయ్య ల్సమ్మ లోకస్థితుల్
జత గావించుమహామహు ల్సురభిమల్లా నీతివాచస్పతీ. 18

మ. మతిజాడ్యం బడఁచున్ నిజంబుగలప న్మానోన్నతి న్నించు దు
ష్కృతముల్ ద్రుంచు మనఃప్రసాద మిడుఁ గీర్తిస్ఫూర్తి గావించు నీ

క్షితి నార్యుండు తదీయసంగతిమెయి న్సిద్ధించు సర్వార్థముల్
ప్రతిభానూత్నఫణీశ్వరా సురభిమల్లా నీతివాచస్పతీ. 19

మ. తుల లే కెందుఁ బ్రసిద్ధు లౌచు రససిద్ధుల్వోలె విద్వత్కవీం
ద్రులు భాసిల్లుదు రమ్మహాత్ములయశస్స్తోమంబు లవ్విగ్రహం
బుల కెక్కాలమున న్జరామరణసంభూతవ్యథల్ లేవు శీ
లితసత్పుణ్యగుణాశ్రయా సురభిమల్లా నీతివాచస్పతీ. 20

శౌర్యపద్ధతి

మ. జర నైన న్క్షుధ నైన నొప్పి నయిన న్శైథిల్యసంప్రాప్తి నై
న రుజాదుర్దశలందు నైనఁ దుది నైన న్మత్తవేదండకుం
భరసైకాశనకాంక్షి యైనమృగభూపాలుండు పుల్మేయునే
యరయ న్మానధనుండు శ్రీసురభిమల్లా నీతివాచస్పతీ. 21

మ. పసి మెక్కింత గలాదొ లేదొ క్షుధ దీర్ప న్జాల కెప్పాటిదో
పసరం బెమ్మె లభించి యుక్క చెలఁగు న్భజ్జ న్మొకా లెన్నియేన్
వసియింపం గన డేసఁగుం దినఁ జను న్హార్యక్షు మా నా జనుల్
స్వసమర్థస్పృహు లౌదు రా సురభిమల్లా నీతివాచస్పతీ. 22

మ. భువిపైఁ జాఁగిలి తోఁక యూఁచు వదనంబు న్బొట్టయు న్సారెఁ జూ
పు వెస న్బట్టెఁడుముద్దకై శునక మొప్పు న్భద్రవేదండ మా
ఖవణం బల్లనఁ గైకొను న్బహునుతు ల్గావింపఁ దా నెంతొ సొం
పవ్వుఁజూపులఁ జూచుచు న్సురభిమల్లా నీతివాచస్పతీ. 23

మ. జనుఁ డెవ్వాఁడు జనింపఁ డెల్లజనులు న్సంసారచక్రంబునన్
జననం బెత్తెదువారె కారె విను జన్మం బెవ్వఁడే నెత్తినన్
దనవంశంబు ప్రకాశ మా నతఁడు జన్మం బెత్తినాతండు పా
వనసంతోషితభూజనా సురభిమల్లా నీతివాచస్పతీ. 24

మ. అలరుంగుత్తికిఁ బుణ్యశీలునకు యోగ్యస్థానముల్ రెండె సు
మ్మలరించు న్మతి రెండు నెవ్వి యనిన న్వ్రాలించన్మహారణ్యమం
డలి యుండె న్ధరణీజనప్రవరచూడాసీమ యుండెం జుమీ
అలనానూతనమన్మథా సురభిమల్లా నీతివాచస్పతీ. 25

శా. కేరా వెండియు నేగు రార్గురు ఘను ల్మింట న్గురుం డాదిగా
వాని న్మస్తక శేషుఁ డయ్యెఁ జెనక న్వాంఛింపఁ డత్యంత తే
జోరాము ల్రవిచంద్రము ల్తగుదు రంచు న్రాహు వూహించి ప
ర్వారంభంబుల మార్కొను న్సురభిమల్లా నీతివాచస్పతీ. 26

మ. భువనశ్రేణి ధరించు శేషుఁడు ఫణాభోగంబుపై శేషుఁ గూ
ర్మవరేణ్యుండు భరించు వెన్నుపయిఁ గూర్మంబు న్వరాహంబు దా
ల్చు వరాహంబు నయున్నత న్జలధి దాల్చు న్నిత్ర చిత్రంబు లీ
యువనిం బెద్దలవర్తన ల్సురభిమల్లా నీతివాచస్పతీ. 27

శా. నానాజ్వాలవిలోలవహ్నిరుచిసాంద్రం బై నభంబోలిచేఁ
దా నత్యంతము తండ్రి శీతగిరి సంత్రస్తాత్ముఁడై యుండఁగా
మైనాకాద్రికిఁ జెల్లునే యకట యాత్మప్రాణసంరక్ష యే
లా నక్క న్జలరాశిలో సురభిమల్లా నీతివాచస్పతీ. 28

మ. తనపై నయ్యరవిందబాంధవుఁడు పాదం బూనినప్డే యచే
తన మయ్యు న్వడిఁ జూపు మంట లినకాంతం బార తేజస్వి లా
జను లేరీతి సహింతు రన్యుఁడు తిరస్కారం బొనర్ప న్విశా
లనయ శ్రీజితభార్గవా సురభిమల్లా నీతివాచస్పతీ. 29

మ. ప్రకటోద్యాంతమదార్ద్రి మైనకరిణీఫాలంబుపై సింహ మ
ర్భక మయ్యుం దుముకు న్స్వభావ మిది శూరశ్రేణికి న్సత్త్వల
క్ష్మికిఁ బ్రాయంబులు గావు హేతువులు చర్చింప న్మదారాతిజా
లకజీమూతసమీరణా సురభిమల్లా నీతివాచస్పతీ. 30

అర్థపద్ధతి

శా. పోవు న్జాతి యధోగతం బయి కడు న్బోవు న్సదాచారస
ద్భావం బన్వయశుద్ధి నిష్ఫల మగు న్బాహాబలశ్రీ వృథా
భావం బొందు గుణానుభావము తృణప్రాయం బగున్ నిర్ధనుం
డౌ వాఁ డెన్నిట ముఖ్యుఁడా సురభిమల్లా నీచవాచస్పతీ. 31

మ. ధని యెవ్వాఁ డగు వాఁడె సత్కులుఁడు మేధాశాలి సర్వార్థద
ర్శనుఁ డత్యుజ్జ్వలమూర్తి యప్రతిమవాగ్జాలుండు సర్వజ్ఞుఁ డౌ

వనఁగా శోభిలు నెల్లసద్గుణము లర్థికాశ్రయంబు లున్నమీ
యనిశశ్రీజితవాసవా సురభిమల్లా నీతివాచస్పతీ. 32

మ. యతి సంగంబు కుపుత్త్రుఁ డిల్లు గృషి నవ్యాలోక సుప్రీతి మి
త్రత లజ్జ న్సుర పుత్త్రుఁ గూర్మి పతి దౌర్మంత్ర్యంబు విశ్లేష మి
ష్టత దుస్సేవ బుధున్ గునీతి సిరి వెచ్చం బర్థము న్వేదబా
హ్యత విప్రు న్జెఱుచు న్గదా సురభిమల్లా నీతివాచస్పతీ. 33

మ. సరవి న్దానము భోగము న్మఱి వినాశం బన్నయిమ్మూఁడు నై
ఖరుల న్మర్త్యులు సంచరించుధనసంఘాతం బపేతం బగున్
ధరలో నాద్యము లైనరెండువిధము ల్దప్ప న్దృతీయంబె యె
ల్లరయర్థంబున కాఁ జుమీ సురభిమల్లా నీతివాచస్పతీ. 34

మ. రతుల న్బాల కళావిశేషత నిశారాజీగి నర్థార్థుఁ డు
గ్రతరాస్త్రశ్రుతి జోదు శాణకలన న్రత్నంబు దానాతిని
స్రుతి నేనుంగు శరత్కృశాంభమున నేఱు న్శోభిలన్ జూడ న
ల్పత గన్పించియుఁ బెంపుచే సురభిమల్లా నీతివాచస్పతీ. 35

మ. తొలుతం జేరెఁడువడ్ల కేఁకరు దరిద్రుం డంత సంపన్నుఁ డై
యిల సర్వంబు తృణీకరించు ఘనము న్హీనంబునుంగా గురు
త్వలఘుత్వంబులనిశ్చితంబు లగు చర్థశ్రేణి దోఁపించుఁ బెం
పలర న్దిష్టవిశేషము ల్సురభిమల్లా నీతివాచస్పతీ. 36

మ. భువి గోధేనువుఁ జేసి భూజనముఁ గ్రేపుం జేసి పోషించుభూ
ధవుఁ డేయిష్టము నేనియు న్బడికిన న్దద్భూమీశుఁడు యిష్టమున్
సవిశేషస్థితి నిచ్చుఁ గల్పలతచందాన న్ద్విషద్భూమిపా
లకసాభీలదవానలా సురభిమల్లా నీతివాచస్పతీ. 37

మ. నిజము న్బొంకును గ్రౌర్యము న్బ్రియము నెంతే వెచ్చము న్విత్తసం
భజనంబు న్మఱి హింసయు న్గృపయు లోభంబు న్వదాన్యత్వమున్
సృజియించు న్ధరయం దనిశ్చయగతిన్ జెన్నారు నవ్వేశ్యలీ
ల జనాధీశులనీతి శ్రీసురభిమల్లానీతి వాచస్పతీ. 38

శా. త్యాగంబు న్ద్విజరక్షణంబు స్వజనత్రాణంబు సత్కీర్తియున్
భోగం బాజ్ఞయు నాఁగ నాఱుగుణముల్ పొల్పొందె నేనిన్ స్థిరో
ద్యోగుండై భజియింపఁగా వలయు లేకున్న న్వృథా గాక యే
లా గోత్రాపతిఁ గొల్వఁగా సురభిమల్లా నీతివాచస్పతీ. 3

శా. దేవుం డిచ్చినయంత గల్గు నడవి న్దేవాద్రి నైన న్జడుం
డై విత్తార్థుల కేఁకర న్వలదు తోయం బిద్ధర న్గుండకున్
బావి న్ముంచినఁ గుండెఁడు న్జలధి ముంప న్బట్టెఁడున్ బట్టునా
లావణ్యాపరమన్మథా సురభిమల్లా నీతివాచస్పతీ. 40

దుర్జనపద్ధతి

మ. కరుణాలేశము లే దకారణమె యుగ్రం బైనకోపం బిడున్
బరనారీపరవిత్తవాంఛితము లాత్మన్ నిత్యమున్ జేయు వే
మఱు విద్వజ్జనబంధుబృందము నలంపన్ జూచు నిప్పాటఁ గ
ల్లరి యావానిగుణం బగు న్సురభిమల్లా నీతివాచస్పతీ. 41

మ. బహువిద్యావిదుఁ డయ్యు దుష్టజనుఁ డెప్పాట న్వివర్జ్యుండు గా
ని హితుం జేసికొనం దగండు ఫణమాణిక్యోజ్జ్వలం బయ్యు న
య్యహి సంత్యాజ్యమె కాని చేకొనఁగ నర్హంబే విభాస్వద్దయా
లహరీనిర్ఝరిణీశ్వరా సురభిమల్లా నీతివాచస్పతీ. 42

మ. ముని మూఢుం డను సిగ్గరి న్జడుఁ డనున్ బుణ్యవ్రతు న్డాంభికుం
డను శుద్ధుం గితవుం డనున్ స్థిరు నశక్తాత్ముం డను న్మంజువా
దిని దీనుం డను వక్తఁ బ్రల్లదుఁ డనున్ దేజస్వి గర్వాధికుం
డనుఁ గూ ళెవ్వరి మే లను న్సురభిమల్లా నీతివాచస్పతీ. 43

మ. సుమహత్త్వంబె విభూష సజ్జనతయే చుట్టంబు తొండెంబె పా
పము లుబ్ధత్వమె దుర్గుణంబు చదువే భాగ్యంబు సత్యంబె స
ద్విమలం బౌతప మాత్మశుద్ధియె మహాతీర్థంబు దుష్కీర్తియే
యమితక్లేశము దేహికి న్సురభిమల్లా నీతివాచస్పతీ. 4

మ. తొలుత న్దీర్ఘములై పిఱిం గృశములై తోఁచుం బ్రభాతంపుఛా
యలుపోలె న్ఖలుతోడిమైత్రి యపరాహ్ణచ్ఛాయలుంబోలెఁ దొ
ల్దొలుత న్స్వల్పములై పిఱి న్ఘనములై తోఁచు న్సుధీసఖ్యముల్
కలినాశీనవమన్మథా సురభిమల్లా నీతివాచస్పతీ. 45

మ. స్ఫురణ న్బాసినసజ్జనుండు ధనలుబ్ధుం డైనరాజున్ నిర
క్షరుఁ డౌదూపరి రచ్చలో ఖలుఁడు నిష్కంజంబు లౌతోయముల్

తరుణత్వం బుడివోవునింతి పగ అల్పజ్యోతి యాచందురుం
డరయ న్మానసశంసువు లుస్సురభిమల్లా నీతివాచస్పతీ. 46

మ. మెఱుఁగై యొప్పుఁ బ్రచండకోపుఁ డగుచుం బోనాడుభూభర్త కొ
క్కరుఁ డాత్మీయుఁ డనం గలాఁడె సముదగ్రజ్వాల మా వహ్ని దు
ర్భరమై వ్రేల్చెడిహోత నైన స్పృశియింప న్గాల్చుఁ గాదే విశా
లరమా వైభవవాసవా సురభిమల్లా నీతివాచస్పతీ. 47

మ. క్షమతో నుండ భయస్థుఁ డండ్రు కినియ న్దయ్యాళి వాఁ డండ్రు మా
న మిడ న్మూఁగ యటండ్రు వాక్పటిమఁ జెంద న్వాద రం చండ్రు పా
ర్శ్వమునన్ నిల్వ మదాంధుఁ డండ్రు కడ నిల్వ న్మోదకుం డండ్రు శ
క్యమె భూపాలకసేవ దా సురభిమల్లా నీతివాచస్పతీ. 48

మ. సముఖానన్ జెడు గాడుఁ గాని యొరులన్ జాలింపఁ డుచ్ఛృంఖల
త్వమునన్ వర్తిలుఁ దొంటిపాట్లు మదిలోఁ దర్కింపఁ డొక్కింత భా
గ్యముచే నౌనడుమంత్రపుంబదవిచే గర్వించుభూపాలుఁ డ్రెూ
ల మనం జూతురె పండితు లుస్సురభిమల్లా నీతివాచస్పతీ. 49

మ. తృణవృత్తి న్జలవృత్తి నాత్మసుఖవృత్తి న్వర్తిలంగా మృగీ
గణముం జేఁపల సాధుల న్మృగయులు న్గైవర్తులన్ దుర్జనుల్
క్షణమాత్రంబు సహింప కేమిపనికై కారింతు రీధాత్రిఁ గీ
ర్త్యణుమధ్యావరణోత్సుకా సురభిమల్లా నీతివాచస్పతీ. 50

సుజనపద్ధతి

మ. దమసంపత్తి మహేశభక్తి నిజకాంతాసక్తి విద్యానుర
క్తి మహత్సంగమవాంఛ దేశికవరాంఘ్రిప్రీతి దుస్సంగమో
క్ష మనిందామయబుద్ధి యన్యగుణహర్షం బేరికుం దుండు వా
రమరన్ భూమి కలంకృతు లుస్సురభిమల్లా నీతివాచస్పతీ. 51

శా. ఆపత్తిన్ధృతి సంపద న్క్షమ శ్రుతి న్వ్యాసక్తి సద్గోష్ఠి శౌ
చాపాండిత్యము పోత విక్రమము భాస్వత్కీర్తిపై వాంఛయున్
రూపింప న్మహనీయము లౌజనుల కెందు న్లక్షణంబు లుస్సవిూ
యూహూర్జప్రతిభానిధీ సురభిమల్లా నీతివాచస్పతీ. 52

మ. సిరి లేకైన విభూషితుండె యయి భాసిల్లున్ బుధుం డౌదలన్
గురుపాదానతి కేల నీగి చెవులందు న్విన్కా— వక్త్రంబునన్
స్థిరసత్యోక్తి భుజంబుల న్విజయము న్జిత్తంబున న్స్వచ్ఛనో
హరసౌజన్యము గల్గిన న్సురభిమల్లా నీతివాచస్పతీ. 53

మ. కలయ ట్లీవి పరాంగనాధననిరాకాంక్షత్వ మాచార్యవ
ర్యులపై భక్తి విధిప్రవర్తనము కారుణ్యంబు శీలంబు నా
ర్తుల రక్షించుట సర్వశాస్త్రి సమచిత్తుం డౌట తృష్ణాప్రవా
హాలయంబున్ సుఖమార్గము ల్సురభిమల్లా నీతివాచస్పతీ. 54

మ. నవనీలోత్పలకోమలంబు లగుచు న్భాసిల్లు డెందంబు లా
ర్యవితానంబునకు న్సిరు ల్గలుగుచో నాపద్దశన్ బర్వతేం
ద్రవిశాలోపలనిష్ఠురంబులగుచు న్భాసిల్లుఁ జు మ్మంత్రిప
ల్లవపీఠానత శాత్రవా సురభిమల్లా నీతివాచస్పతీ. 55

మ. అసువు ల్పోవుతఱి న్సఖు న్నయితము న్యాచింపఁ డాపద్దశన్
విసువం డెత్తఱిఁ బాప మన్నఁ జొరఁ డెందే నల్పు న్యాయార్జనం
బు సదాచార మొనర్చు నీచు నడుగ న్బోఁ డెందు నేర్చె న్బుధుం
డసిధారావ్రత మింతయు న్సురభిమల్లా నీతివాచస్పతీ. 56

మ. ఒసఁగున్ గుప్తముగా గృహాగతుఁ బ్రియం బొందించు మేల్చేసి మా
నసమేతుం డగు నన్యమేలు సభల న్వ్యాఖ్యానము న్సల్పుఁ గ్రొ
వ్వెసలారండు సిరిం బరుం దెగడఁ బోఁ డెచ్చోట నేర్చె న్బుధుం
డసిధారావ్రత మింతయు న్సురభిమల్లా నీతివాచస్పతీ. 57

మ. అడఁగు న్దోయము తప్తలోహపతితం బై పద్మినీపత్రమం
దిడిన న్ముత్తెముభంగి నుండు మణి యై యేర్పాటగు న్శుక్తిలోఁ
బడి యుండే ఖలమధ్యమోత్తములకు న్బాటించు మే లిట్ల యై
యడరు న్జుమ్ము గ్రమంబుతో సురభిమల్లా నీతివాచస్పతీ. 58

మ. జనకు న్బ్రోచినవాఁడు పట్టి పతికి న్సంప్రీతి గావించునం
గన యిల్లాలు సుఖాసుఖంబుల సమాకారక్రియం డాప్తుఁ డెం
దును బుణ్యాత్ముల కిట్టి మూఁడువహులు న్లోకంబులోఁ జేకుఱున్
హనుమత్కేతన విక్రమా సురభిమల్లా నీతివాచస్పతీ. 59

మ. పరకార్యంబు లొనర్పఁగాఁ దనపను ల్పాటిల్లు నోర్వ న్ఖలో
త్తము లామార్ఖుల పెం పణఁగున్ బరుచరిత్రల్ మెచ్చ నాత్మీయ మా

చరితం బెన్నిక కెక్కు నప్పుడు అయిన స్వర్గోన్నతత్వస్థితుల్
జరగుం దజ్ఞుల కెట్లొకో సురభిమల్లా నీతివాచస్పతీ. 60

పరోపకారపద్ధతి.

శా. న్యాయం బొప్ప ఫలించియు న్మహిజము ల్నమ్రంబు లై కన్పడుం
దోయంబు ల్గొనియు న్విదూరముగ నుండు న్మేఘు, లత్యున్నత
శ్రీయుక్తుం డయియున్ వినమ్రుతఁ బ్రవర్తిల్లున్ బుధుం, డార్యు లా
హా యీదృక్చరితు ల్గదా సురభిమల్లా నీతివాచస్పతీ. 61

మ. చెవికిం గుండల మొప్పు గాదు శ్రుతమే, చేదమ్మికి న్గంకణం
బు విభూషాఢ్యము గాదు దానమె, మహి న్బుణ్యాత్ము నెమ్మేనికిన్
ప్రవిలేపంబులు గావు సొమ్ము లుపకారప్రౌఢియే, నిక్క మా
లవితేంద్రాతిగ వైభవా సురభిమల్లా నీతివాచస్పతీ. 62

మ. జలజాతంబులు వేఁడెనే రవి వికాసం బొందఁగాఁ జేయుఁ, గ
ల్వలు ప్రార్థించెనె చందమామ యనువేలం బొప్ప రంజించు, లో
కులు లంచం బిడిరే తటి న్జలము మేఘుం డిచ్చుఁ; బుణ్యాత్మకుల్
దలఁప న్విశ్వహితవ్రతు ల్సురభిమల్లా నీతివాచస్పతీ. 63

మ. తమయర్థంబు త్యజించి కూర్తురు పరార్థం బుత్తముల్, మధ్యముల్
తమయర్థం బెడకుండఁ గూర్తురు పరార్థంబుల్, పరార్థంబు స్వా
ర్థముకై ద్రుంతురు మర్త్యరాక్షసులు, వ్యర్థం బల్గియు న్వ్యర్థముల్
సమయం జేయ మనుష్యులే సురభిమల్లా నీతివాచస్పతీ. 64

మ. సమయం బైన నొసంగు మే ల్దెలుపు దోషంబున్ నివారించు నొ
చ్చెము దాఁచుం బ్రకటీకరించు గుణము ల్చేడ్పడ్డవేళ న్విడం
డు మహామిత్రునిచంద మిట్టు లనుచు న్సూచించి రార్యోత్తముల్
సమరక్ష్మాతలఫల్గునా సురభిమల్లా నీతివాచస్పతీ. 65

మ. మును త న్గూడిననీళ్ళకున్ నిజగుణంబు ల్పా లిడున్ బాలు గ్రాఁ
గు నెడ న్వాని నటించి యజ్జలము గ్రాఁగున్ బాసె తన్మిత్రనా
శనము న్గన్గొని వహ్నిఁ గూలఁ జనుఁ బా ల్యాంతం బొనర్చున్ జలం
బనయం బిట్టివి సఖ్యము ల్సురభిమల్లా నీతివాచస్పతీ. 66

మ. ఒకచో వెన్నుఁడు పవ్వళించె నొకచో నున్నారు దైత్యేంద్రు లొం
డొకచో శైలచయంబు నిల్చె నొకచో నుగ్రానలంబున్ బలా
హకము ల్వర్తిలె నెంత భారసహుఁ డాహా ధన్యుఁ డౌ సింధుపా
లకుఁ డైశ్వర్యపురందరా సురభిమల్లా నీతివాచస్పతీ. 67

మ. మహి సర్వంబు ధరించుకూర్మపతిజన్మం బొప్పగు న్గ్రిందటన్
గ్రహచక్రంబు భ్రమింపఁ జేయు ధ్రువుజన్మం బొప్పగున్ బై నిజం
బహహా యన్యులు వ్యర్థపక్షులు అజాండౌదుంబరాంతస్థలా
న్వహజాతాంతరితక్రిము ల్సురభిమల్లా నీతివాచస్పతీ. 68

మ. అమదుం డై కలుషంబు లేక దయ సత్యం బొప్ప సత్కీర్తి గ
ల్గి మహాత్సేవ యొనర్చుచు న్స్వగుణము న్గీర్తింప కాశం ద్యజిం
చి మహి న్వైరుల కైన మేలె యిడుచు న్శిష్టప్రియుం డై సుశీ
లతనన్ వర్తిలు జ్ఞాని శ్రీసురభిమల్లా నీతివాచస్పతీ. 69

మ. ఒరులందు న్గుణలేశ మున్న నది యోహో యంచుఁ గొండంతఁ జే
సి రహి న్జెందు మహోపకారముల రక్షించు న్జగం బెల్ల న
త్యురుపుణ్యామృతపూర్ణవాఙ్మనసకాయుం డుండు నొక్కొక్కఁ డె
ల్లరలోఁ బుణ్యశరీరి దా సురభిమల్లా నీతివాచస్పతీ. 70

ధై ర్య ప ద్ధ తి.

మ. మును రత్నంబులు వార్ధిఁ బుట్ట మది సమ్మోదాప్తియున్ జెంద దం
తనె హాలాహల ముద్భవిల్ల సురబృందం బార్తియున్ జెంద దా
న్ననకార్యంబు సుధార్థ మాట నది జన్మింప న్జనెన్ సజ్జనుల్
పని యీడేఱక పోదురే సురభిమల్లా నీతివాచస్పతీ. 71

మ. పని గానేరద టంచుఁ బూనక వెలం బ్రాపింతు రెంతే జడుల్
పనికి న్మైకొని విఘ్నలేశము జనింప న్మధ్యము ల్వేఁగి యం
తనె చాలింతు రనేకవిఘ్నతతు లుత్పన్నంబు లైన న్ఘనుల్
పని సాధింతురు పూనిన న్సురభిమల్లా నీతివాచస్పతీ. 72

శా. నేల న్మంజులశయ్యయందు నయినన్ నిద్రించు వేడ్కన్ స్ఫుర
చ్చేలం బేనియు బొంతయేని సరిగాఁ జింతించి పైఁ దాల్చుచు
న్నాలీయాశన మైనఁ గూర యయిన్ భక్షించు ధీరాత్ముఁ డే
లా లోఁగున్ సరసాగ్రణీ సురభిమల్లా నీతివాచస్పతీ. 73

మ. నయశాస్త్రజ్ఞులు తిట్టనీ పొగడనీ నానాఁటి కైశ్వర్య మ
క్షయమై వర్తిలనీ కరం బణఁగనీ కాయంబు వోనీ తిరం
బయి భాసిల్లఁగ నీ స్వధర్మము విడ న్వాఞ్ఛింప రత్యుత్తముల్
దయమానాక్షికుశేశయా సురభిమల్లా నీతివాచస్పతీ. 74

శా. ఏపుణ్యాత్ము నలంప లేవు మహి నెందే నింద్రియార్థంబు లా
శాపాశంబులు రోషవహ్నిశిఖలున్ శ్యామాదృగస్త్రవ్రజం
బాపుణ్యాత్ముఁడె పో జగత్త్రయి మనాయాసంబున న్గెల్చువాఁ
డాపూర్ణప్రతిభానిధీ సురభిమల్లా నీతివాచస్పతీ. 75

శా. ధీమంతు ల్విధిదుర్విపాకమున నార్తి న్జెందియున్ ధీరతా
సామగ్రిం ద్యజియింతురే శిఖిశిఖాజాలం బధోగామి యౌ
నే మర్త్యు ల్తలక్రిందుగాఁ గొనిరయేనిన్ భాగ్యసౌభాగ్యలీ
లామందీకృతవాసవా సురభిమల్లా నీతివాచస్పతీ. 76

మ. తనసద్ధర్మముఁ దప్పకన్న గిరిమూర్ధం బెక్కి దేహంబు తు
త్తునియ ల్గా మహిఁ బడ్డ మేలె శిఖియందు న్జొచ్చిన న్మేలె పం
చినకాలాహి మెయిగానఁ గే లొసఁగిన న్మేలే సుమీ యాజిఖే
లనగాండీవశరాసనా సురభిమల్లా నీతివాచస్పతీ. 77

మ. ఘన మా శీలము గల్గుధీరులకు సింగంబుల్ శశప్రాయముల్
వనరాసు ల్చిఱుగాలువ ల్ఫణులు మాల్యంబు ల్మహోగ్రాగ్ని చ
ల్లనితోయంబు విషద్రవంబు సుధ శైలశ్రేష్ఠ మల్పోపలం
బనవద్యోదయభాసురా సురభిమల్లా నీతివాచస్పతీ. 78

మ. పయిపైఁ గొమ్మలు గొట్టిన న్మఱి యిగుర్పన్ జూడమా ద్రుమాళులన్
క్షయము న్బొందియు నెండియున్ గళలు గాంచ న్జూడమా చంద్రు నెం
తయు దైవం బనుకూల మౌఁ బ్రమద మంద న్గాంతు మంచు న్ఘను
ల్భయము న్జెంద రొకప్పుడు న్సురభిమల్లా నీతివాచస్పతీ. 79

మ. తప మక్రోధత సౌమ్యత న్సిరి మహత్త్వం బోర్మి ధర్మంబు ని
ష్కపటత్వంబున బల్మి మానమున శాస్త్రశ్రీ వినీతి న్ధనం
బు పవిత్రార్పణ జ్ఞానలక్ష్మి ప్రశమస్ఫూర్తి న్సమస్తంబు నీ
లపరత్వంబున శోభిలు న్సురభిమల్లా నీతివాచస్పతీ. 80

దైవపద్ధతి.

మ. గురుఁ డాచార్యుఁడు, వజ్ర మాయుధము, లేఖుల్ సేన, పైదిక్కు శ్రీ
హరి, స్వర్లోకము పాళెపట్టు, ద్విరదం బైరావతం, బిట్టియ
చ్చెరు వౌపాధన మండియు న్మఖభుజుం డాజి న్బలు దైవంబు లే
కరయం బౌరుష మెంప్పనో సురభిమల్లా నీతివాచస్పతీ. 81

మ. ఆశానాశేతుఁ గరండమున్ గొఱికి డాయ న్మూషిక న్మింగి త
త్పిశితప్రాశనతృప్తుఁడై యరిగె నెందేఁ బెట్టెలోఁ బాము త్వ
త్కృశితన్పాసి సుఖాసుఖంబులకు నుర్విన్ దైవమే కారణం
బశితస్వచ్ఛమనోబ్జ శ్రీసురభిమల్లా నీతివాచస్పతీ. 82

మ. పడి యాశుక్రియ లేచు చెండుకరణి న్భంగంబుఁ బ్రాపించియున్
వడిమైఁ గార్యము చక్కఁ బెట్టుకొను విద్వాంసుండు మృత్పిండమ
ట్లడఁగున్ గాని యపండితుండు పతితుం డై లేవఁగా లేఁడు త
ల్లడపా టొందుచు ధాత్రిలో సురభిమల్లా నీతివాచస్పతీ. 83

శా. ఎండన్ నెత్తి తపింప బట్టతలవాఁ డొండే నిలన్ నీడఁ గూ
ర్చుండన్ దాళకుజంబుక్రింది కరుగన్ బ్రోత్కంప మై దానియ
ప్పం డవ్వేళనె తెప్పున న్బయిఁ బడె న్బ్రాణంబు వో దుర్దశ
ల్దండం బాయునె డాఁగిన న్సురభిమల్లా నీతివాచస్పతీ. 84

మ. రవిశీతాంశుల కావిధుంతుదునిచే నారళ్ళు గన్న న్భుజం
గవిహంగద్విరదేంద్రబంధనవిధు ల్గన్గొన్న విద్వజ్జనుల్
భువిలో యాచకులై చరించెడివిధంబు ల్చూడ దైవంబె చా
ల వరిష్ఠం బని తోఁచెడి న్సురభిమల్లా నీతివాచస్పతీ. 85

మ. మహికి న్భూషణ మై మహామత్త్వములకు న్బట్టౌ నరశ్రేష్ఠునిన్
మహి నిర్మించి యనంతకాలము మనన్గానీఁడు లోకేశ్వరుం
డిహిహీ యంతకు నింత పెం పొసఁగఁగా నేలా వృథా గాక బా
లహరిద్వాహసముద్యుతీ సురభిమల్లా నీతివాచస్పతీ. 86

మ. ఉరుతేజోనిధిహేళి చంద్రపరిభుక్తోన్ముక్త మైనట్టియం
బరఖండంబె గ్రహించి వర్తిలఁ బగ ల్పద్మారియు న్సేయఁ గ్ర
మ్మఱ నేతెంచి గ్రహించుఁ దా నదియె యీనామాలిన్యము న్బాయ లే
రరయ న్వారలు సైతమున్ సురభిమల్లా నీతివాచస్పతీ. 87

మ. క్షితి మృత్యుంజయసంశ్రితుం డయి సముత్కృష్టామృతస్థాన మై
సతతం బోషధినాథుఁ డై శతభిషక్సంసేవ్యుఁ డై యొప్పుచుం
డుతుషారాంశుని రాజయక్ష్మ విడ దెందున్ దైవపాకం బన
ల్పతరం బేరికి శక్యమే సురభిమల్లా నీతివాచస్పతీ. 88

మ. అమలజ్ఞానుని వెఱ్ఱిదైవము వృథాయాసంబుచేఁ జిత్తదో
షము పొందించుట కోపద ల్సలిపిన న్సల్పంగనీ కల్పనా
శమునం దేని కలంగునా యతఁడు నిస్సారంబు లౌ సప్తశై
లములు న్వారిధులుం బలెన్ సురభిమల్లా నీతివాచస్పతీ. 89

మ. ప్రభు వౌదైవము మేర చేసినది దప్పన్ జాలి హెచ్చుబ్బులే
విభవం బాధ్యులఁ జేరినంతటనె ప్రావృడ్వారిదం బెల్లచో
నభివర్షింపఁగఁ జాతకంబునకు నాల్గైదంబుబిందు ల్గదా
లభియించు న్మిగ మెత్తిన న్సురభిమల్లా నీతివాచస్పతీ. 90

కర్మపద్ధతి

మ. విధిచే గాని సుర ల్తమంతనె ఫలావిష్కారకు ల్గారు త
ద్విధి యన్నన్ నియతక్రియాఫలదముర్వి ద్దత్ఫలం బన్నఁ గ
ర్మధురాయత్త మి టౌటఁ జేసి భజనార్హం బౌచుఁ గర్మంబె య
త్యధికం బై ప్రవిభాసిలు న్సురభిమల్లా నీతివాచస్పతీ. 91

మ. అజు బ్రహ్మాండఘటాళి సల్ప ఘటికారాచార్యుఁ జేసెన్, వృష
ధ్వజు భిక్షాటనుఁ జేసె, సూర్యు భ్రమణవ్యాసంగిఁ గాఁ జేసె, నం
బుజనాభున్ వివిధావతారతరళాత్ము న్జేసె, నక్కర్మ మెం
ల్లజనశ్రేణి కలంఘ్య మా సురభిమల్లా నీతివాచస్పతీ. 92

మ. ఘను నత్యల్పునిగా, వివేకి జడునిం గాఁ, జెంత దూరంబుగా,
నసదత్యామృతము న్విషంబుగ, సఖు న్బ్రాణాపహుం గా, నొన
ర్చు నహో కర్మము దారి మాని మతి దుర్బుద్ధు ల్గుణౌఘోపలా
లనము న్గోరుదు రేలొకో సురభిమల్లా నీతివాచస్పతీ. 93

మ. శుభకర్మంబు కలంతసేపు దయితల్ శుద్ధాంతము ల్ఛత్రముల్
సుభటౌఘం బది దీఱిన న్సకలము న్సూత్రంబు విచ్ఛిన్న మై

న భువి న్జెందినము త్రియంబులగతిన్ నానావిధం బౌను వ
ల్లభతారంజితభూజనా సురభిమల్లా నీతివాచస్పతీ. 94

మ. అగుణంబేని గుణాఢ్య మేని యిలకార్యం బెద్దియైన న్మదిన్
ముగియ న్యోజనఁ జేసి పూనఁగఁదగు న్బ్బన్కి క్రమోత్పాదితం
బగు నేనిన్ గడగండ్లు గాక యధికం బౌచిత్తశల్యం బగున్
అగదత్యుజ్జ్వలసద్గుణా సురభిమల్లా నీతివాచస్పతీ. 95

మ. ఘనసారంబునఁ గోద్రవాకృతి యొసంగ న్రత్నఖాడంబు చం
దనదారు ల్గాని తెల్కపిండి దగ వండం బైఁడినాఁగంట దు
న్ని నెతి న్దూఁతికి సాట జిల్లేడులు చింతించు న్మహిం బుట్టి పు
ణ్యనిరీహుం డగువాఁడు శ్రీసురభిమల్లా నీతివాచస్పతీ. 96

శా. ప్రావీణ్యంబుల రావు బల్చదువులన్ రా వన్వవాయంబులన్
రా వుర్వీశ్వరనిత్యసేవకతన న్రా వుజ్జ్వలాకారతన్
రా వేనాఁట ఫలించు వృక్షముగతి న్సత్కర్మ మైశ్వర్యముల్ 97
తా వైనాఁటికిఁ జేకుఱు న్సురభిమల్లా నీతివాచస్పతీ.

మ. మునుఁగు న్గాక పయోధిలో రిపుచయంబు న్గెల్చుఁగా కెట్టులేన్
వినువీథి న్జన నేర్చుఁ గాక కృషివాణిజ్యాదులం బొర్లుఁ గా
క నిలింపాచల మెక్కుఁ గాక చదువు ల్పైకట్టుఁ గా కెచ్చు రా
దనయం బున్నది పోదు శ్రీసురభిమల్లా నీతివాచస్పతీ. 98

మ. అనియందు న్వనియందు దావశిఖియం దంభోధియం దద్రిసా
నునికాయంబులయందు శత్రుతతియందు న్సుప్తు నైన న్బ్రమ
త్తుని నైన న్విషమాసనస్థు నయిన న్దో డై సుకర్మంబు పా
లనము న్జేయు జనావళి న్సురభిమల్లా నీతివాచస్పతీ. 99

మ. భయదారణ్యము రాజధాని యగు, భూభాగం బశేషంబు ర
త్నయుతం బై కనిపించు, నెల్లజనులు న్సన్మిత్రులై కొల్తు రెం
తయుఁ దొల్మైనను బెట్టి పుట్టినమహాత్మశ్రేణి కిష్టార్థ మె
ల్లయెడ న్గల్గు సుఖంబున న్సురభిమల్లా నీతివాచస్పతీ. 100

నీతిశతకము సమాప్తము.

శృంగారశతకము

స్త్రీ ప్రశంస

శా. శ్రీమత్సోమవతంసపంకజభవ శ్రీనాథుల న్నిత్యమున్
భామామందిరకుంభదాముల నొనర్ప న్జాలె నేమేటిజో
దామీనాంకుఁడు వాగగోచరచరిత్రాళీపవిత్రుండు పూ
ర్ణామోదం బొనరించుత న్సురభిమల్లా మానినీమన్మథా. 1

మ. కులుకు న్జిన్నియలు ఓరలేసొగసుఁజూడ్కు ల్కల్కిలీల ల్వగల్
పొలయల్క ల్భయము ల్ముగ్ధవచనంబుల్ వ్రీడయు న్హాసకం
దళము ల్నాఁగలసర్వభావములచేత న్గాదె చెల్వంపుఁజె
ల్వలు లోఁజేయుదు రెల్లర న్సురభిమల్లా మానినీమన్మథా. 2

మ. భామ లాడించుచుఁ బ్రౌఢిఁ జూచిజిగిచూపు ల్నిద్దపున్ముగ్ధవా
క్యము లంతంతట సిబ్బితిం దొలఁకుహాసాంకూరముల్ మందయా
నము లొయ్యారము నిల్పునంగనలకున్ సర్వాంగశృంగార మై
యమరు న్శౌర్యము నై తగు న్సురభిమల్లా మానినీమన్మథా. 3

శా. సారె న్సిగ్గున వ్రాలుచు న్బలుకుచున్ సారె న్వెలి న్దేలుచున్
సారె న్గోపముచే బొమ ల్ముడివడ న్వర్తింపుచు న్బొల్చుత
న్వీక్షణంబులదృగ్విలాసములచే నీలాబ్జముల్ చల్లిన
ట్లై రాజిల్లుఁ జుమీ చెలు ల్సురభిమల్లా మానినీమన్మథా. 4

మ. అళుల న్మెచ్చనిసోగ పెన్నెఱులు ఫుల్లాబ్జంబులన్ నవ్వుక
న్నులు దంతావళకుంభలక్ష్మి గలచన్ను ల్చంద్రునిన్ డౌ మొగం
బులు సత్కాంచనకాంతి తీయపలుకు ల్పొల్పౌనితంబంబు బా
లలకు న్బట్టనిసొమ్ము లౌ సురభిమల్లా మానినీమన్మథా.

మ. నడుము న్బోయిన నంతయుం బొసగ సెచిందు న్జూచిన న్బెళ్కులున్
బెడఁగుల్ ప్రోవగు భాగ్యసమ్మిళిత మై పెంపొందు మందస్మితం
బిడిన న్జెన్నుదలిర్పు నొయ్యఁ జన నెందే నింతికి న్వింతరం
గడరున్ బ్రాయము వచ్చుచో సురభిమల్లా మానినీమన్మథా. 6

మ. విన భామామణిపల్కులు న్గనుఁగొన న్బ్రేమాంచితం బైనయా
ననము న్మూర్కొన వక్త్రమారుతము నానన్ మోవియు న్మేనఁ జే
ర్ప నుదారం బగుమే న్దలంచుకొన లేఁబ్రాయంపుటొయ్యారముల్
ఘను లౌవారి కభీష్టము ల్సురభిమల్లా మానినీమన్మథా. 7

మ. ఘలుఘల్లంటలు హస్తకంకణచయంబుల్ పాదమంజీరముల్
ఘలుఘల్లంచు మరాళపాళికి మనఃకంపం బొనర్ప న్సము
త్కలికన్ డాయుచు లేడిచూపుల వశు ల్గాఁ జేకొన న్జాలరే
లలనారత్నము లందఱు న్సురభిమల్లా మానినీమన్మథా. 8

శా. ఆసాంద్రం బగుకుంకుమ న్సరస మౌనంగంబుతోఁ బాదవి
న్యాసప్రస్వనరత్నహంసములతో హారాళి చన్దోయిపై
భాసిల్లంగ మెలంగువంగనలకు న్వాభవస్పృహ న్భాజనుల్
దాసు ల్గా కెటుఁ బోదురే సురభిమల్లా మానినీమన్మథా. 9

మ. సుకవు ల్మూఢులె పో హిహీ యబల లంచు న్బామల న్సారసా
రకు వర్ణింతు ర దేమి వా రబల లా దృగ్లేశ మాత్రంబున
న్జకితస్వాంతులఁ జేసి రింద్రముఖుల న్సైతంబు బాహాగ్రలో
లకృపాణీనిహతాహిపా సురభిమల్లా మానినీమన్మథా. 10

శా. నాకు న్జూడఁ బ్రసూనకార్ముకుఁడు కాంతాకోటికి న్బంటు సు
మ్మీ కాకున్నఁ గటాక్షసంజ్ఞల నె కామిశ్రేణి నెల్లన్ దదా
జ్ఞాకారిత్వముతో మెలంగ నిడు నా సంసూచితోద్యోగుఁ డై
యాకల్పస్థిరవైభవా సురభిమల్లా మానినీమన్మథా. 11

మ. భ్రమరమత్తాళకముల్ కుచంబులు ఘనప్రత్యంత సంవ్యాప్తి క
న్గవ స్వచ్ఛద్విజయుక్త మాస్యము కచౌఘంబుల్ సదాసంయముల్
నవలా మే నిటువంటిశాంతరసవంతం బయ్యు రాగావహం
బవు టాశ్చర్యము ధారుణిన్ సురభిమల్లా మానినీమన్మథా. 12

మ. అతిచిత్రం బగు నిట్టి కార్ముకకళాభ్యాసంబు సీమంతినీ
తతు లెచ్చోట నెఱింగిరో విశిఖబృందం బెన్నఁడు న్బట్ట రా
తత మైనట్టిగుణవ్రజంబున నె చిత్తంబుల్ విభేదింతు రె
ల్లతటి న్గాముకకోటికి న్సురభిమల్లా మానినీ మన్మథా. 13

శా. భ్రూరేఖ ల్చలము ల్స్వభావచపలంబు ల్నేత్రము ల్మోవి యెం
తే రాగాస్పద మింతిచన్నుఁగవ యుద్వృత్తంబు పెల్లేచుఁ బో

మారాజ్ఞుప్తశుభాక్షరాళి సమమై మధ్యస్థత న్బొల్చునూఁ
గా రెల్లేచు విచిత్ర మోసురభిమల్లా మానినీమన్మథా. 14

మ. ఘనతారాగ్రహబృంద మున్న మణివర్గం బున్న దీపంబు లు
న్న నిశానాయకుఁ డున్నఁ దమ్మిచెలి యున్నన్ వెండియే మున్న సే
మనయుంబు న్బ్రియభామినీ విరహితుం డౌవానికి న్లోక మె
ల్లను బెంజీఁకటి గాఁ గానున్ సురభిమల్లా మానినీమన్మథా. 15

మ. కరయుగ్మంబులు పద్మరాగములు వక్త్రంబుల్ మనోహారిచం
దిరకాంతంబులు కుంతలంబులు మహానీలంబులు న్గావున
న్దరుణు ల్రత్నమయంపుబొమ్మలు సుమీ తథ్యంబుగా భోజతు
ల్యరసజ్ఞత్వసువిశ్రుతా సురభిమల్లా మానినీమన్మథా. 16

మ. గురుభారంబున వర్తిలు న్బటువుఁజన్గుబ్బల్ పదంబు ల్మనై
శ్చరభావంబున భాసిలున్ నిజము భాస్వద్భావము న్దాల్చి పా
ల్చు రహి న్వక్త్రసరోజము ల్గ్రహమయ ల్సుమ్మా వినీలాలకల్
హరపాదాంబుజభృంగ శ్రీసురభిమల్లా మానినీమన్మథా. 17

మ. అదిరా యెంతఘనంబు జవ్వనిపిఱుం దౌరౌర వక్షోజముల్
వదనం బర్ఘురె యంచుఁ జిత్తము వృథా వాదంబుచేత న్దపిం
పదు పుణ్యంబు లొనర్చువారికి మహాభాగ్యోపభోగంబు గ
ల్గదె పుణ్యంబు లొనర్చినన్ సురభిమల్లా మానినీమన్మథా. 18

మ. కొమరుంబ్రాయపుఁజల్వపున్బొగరు మేకొల్ప న్నతాటోపసం
భ్రమముల్ చూపుచుఁ బొల్చుకాంతలయొయ్యారంబు ల్వికారప్రదీ
పము లై రమ్యము లై మనోజు గెలిపింప న్బూటకాడ్రై సుభా
వ్యము లై చిత్రము లై తగు న్సురభిమల్లా మానినీమన్మథా. 19

మ. ప్రమదోద్దీపము లై క్రమశ్లథనసౌభాగ్యంబు లై ముగ్ధము
గ్ధము లై ప్రేమమనోహరంబు లయి కందర్పప్రకాశంబులై
యమనోవాగ్విషయంబు లై సదనురాగార్ద్రంబు లై పూవుఁబోం
డ్లమృదూక్తుల్ చెలఁగు న్రతిన్ సురభిమల్లా మానినీమన్మథా. 20

సంభోగవర్ణనము.

శా. నాళీకాహితతీవ్రతీవ్రకరకాండశ్రేణికి న్జాటుగాఁ
గేల న్బయ్యెదకొంగు పట్టుకొని సంక్రీడించు నుద్యాన భూ

పొలచ్చాయల నిల్చుచున్ నిలుచుచుం జంద్రాస్య యొక్కర్త లీ
లాలావణ్యసుధాంబుధీ సురభిమల్లా మానినీ మన్మథా. 21

మ. విని వీక్షించినదాఁక ముచ్చటపడు న్వీక్షించి గాఢోపగూ
హనలాభం బగుదాఁకఁ గోర్కిపడు గాఢాలింగనం బబ్బినన్
దనుమధ్యామణిమేనితోడ నిజగాత్రం బ్రభిన్నంబు సే
య నెదన్గోరు జనుం డిలన్ సురభిమల్లా మానినీమన్మథా. 22

మ. మయిఁ గాశ్మీరజగంధచర్చయును సిగం బ్రత్యగ్ర మౌ జాజిదం
డయుఁ బై యౌవనవంత యైనచెలియున్ భాసిల్లఁగా నౌసుఖం
బ యిల స్వర్గము గాక మీఁద ననుశబ్దం బప్రమాణంబు సు
మ్మయశోభీరుమనస్క శ్రీసురభిమల్లా మానినీ మన్మథా. 23

మ. తొలుత న్మేళన కింతసేపు పెనఁగు న్దోడ్తోడ నాసక్తిమై
సలుపు న్నిబ్బితి వల్చియు న్వలవమి న్నైరించి యంత న్ధృతిన్
దొలఁగించున్ బ్రియ ముప్పతిల్ల రతుల న్సొక్కించి యెంతే మనం
బలరించుం గులకాంత మే ల్సురభిమల్లా మానినీమన్మథా, 24

మ. తళుకుం జెక్కులు చెమ్మగిల్లఁ గచబంధం బూడి వ్రేలంగఁ దొ
య్యలి పుంభావ మొనర్చి బిట్టలసి నేత్రాంభోజము ల్మోడ్చి ని
శ్చలత న్వక్షముమీఁద వ్రాలినపు డోష్ఠం బానుధన్యాత్మకుల్
దలఁప న్భాగ్యఘనుల్ సుమీ సురభిమల్లా మనినీమన్మథా. 25

మ. ప్రమదావేశనిమీలితాక్షు లగుచు న్రాత్రిందివావారితో
ద్యము లౌచు న్మతి మేర లేనితమిచేఁ దర్పించుచున్ నిందు చే
ర్మి మెయి న్సొక్కుచుఁ దేల్చు కేళికలె సుమ్మీ కామినీకామిజా
లము పొలింటికి బ్రహ్మము ల్సురభిమల్లా మానినీమన్మథా. 26

మ. జర గన్పించియు మానవుల్ మదనచేష్ట ల్మాన లేకుండినన్
దరుణు ల్చన్నులు వ్రాలియు న్మదనతృష్ణ న్బాయ లేకుండినన్
బరమార్థం బెడ రోయుంగు నయ్యధికబీభత్సంబు నొఁజెల్ల కే
యరి రాడ్గర్వనివారణా సురభిమల్లా మానినీమన్మథా. 27

మ. అమితానందజలరాశిలో మునిఁగి మర్త్యశ్రేణి యర్థజనో
ద్యమకం బ్రసుమ్మరు నర్థ మేల యొలబ్రాయుం బెంతయున్ జన్నవె
స్క మనోహారిణు లౌ చెలు ల్వలితయు క్తగ్లా కము న్నె స్వగే
హమూఁ జేరం జను నిక్క మౌ సురభిమల్లా మానినీమన్మథా. 28

మ. ఘనసమ్మోహపదం బనేకనరకోగ్రక్లేశసంపాది రా
గనిజస్థానము జ్ఞానచంద్రజలదౌఘం బంగజన్మప్రవ
ర్ధన మాపాదితదోషరాశి కొమరుం బ్రాయంబ దుష్కార్యజా
లనిదానం బిదియే సుమీ సురభిమల్లా మానినీమన్మథా. 29

శా. శృంగారద్రుమనీరదంబు వితతక్రీడారసౌఘంబు త
న్వంగీనేత్రచకోరచంద్రుఁడు ప్రవీణాలాపరత్నాబ్ధి స
ర్వాంగశ్రీనిధి కామబంధు వెలఁ బ్రాయం బిందు ధైర్యంబు ని
ల్పంగా శక్తుఁడె యోగి యౌ సురభిమల్లా మానినీమన్మథా. 30

మ. బటువుంజన్నలు చందమామతళుకుల్ పాపిష్ఠవాక్ కాంచీలస
త్కటిలీల ల్గలజవ్వనుల్తవులు గాఁగాఁ గాక తత్త్వజ్ఞుఁడు
త్కటరాజన్యులపంచలం బడుచు నిస్త్రాణంపుసంసారప
ర్యటన న్గీడ్పడఁ జొచ్చునే సురభిమల్లా మానినీమన్మథా. 31

మ. ప్రియ మై సిద్ధనిషేవ్య మై హరకృపక్రీడాంక మై గాంగతీ
ర్థయుతం బై చలిగొండ యుండఁగనె చేర న్లేక తజ్జ్ఞుల్పరా
శ్రయదైన్యంబుల నుండు టెల్ల మృగచంచన్నేత్ర లామించుఁబోం
డ్లయొయ్యారంబులఁ జిక్కి సూ సురభిమల్లా మానినీమన్మథా. 32

మ. అరవిందాక్షులు చేటిపెన్దరఁగల ట్లై యడ్డగింపంగ దు
స్తర మై యుండెడుఁ గాక చుల్కన ధరించ న్రాదె సంసారసా
గర మేమాత్రపుదూరపార మిది లోకశ్రేణి చూడ న్మనో
హరసౌభాగ్యవిభాసురా సురభిమల్లా మానినీమన్మథా. 33

మ. మలల న్లేళ్ళకు నండ యీఁదగు శిలాశ్మచ్ఛిన్నమూలంబు లై
యొలమి న్శోభిలుదర్భపుంజములు కా దేనిన్ నఖచ్ఛిన్నముల్
తెలనాకు న్మడుపు ల్వధూజనుల కింతే నంది యీయన్దగున్
లలితాంతర్భవనంబుల స్సురభిమల్లా మానినీమన్మథా. 34

మ. గడు పాకొక్కఁడు నిత్యదూష్య లనుచు న్గంజాక్షుల న్రోయునీ
చెడవాదంబుల కేమి నామదికి భావింప న్నతి నోర్చుల ని
ప్పుడమి న్గామిత వస్తువు న్బతహితంబు నోర్చులఁ బుణ్యంబు లే
దడర న్భోగపురందరా సురభిమల్లా మానినీమన్మథా. 35

మ. మది మాత్సర్యము మాని నిశ్చయగతి న్మాన్యు ల్విచారించి చె
ప్పుదు రిమ్మర్త్యుల కాశ్రయింపఁగ మహాభూభృన్నితంబాళి మం

చిది లేదేని వధూనితంబతలము స్సేవ్యంబు అంచున్ నిమీ
అదరాతీశ్వరవైభవా సురభిమల్లా మానినీమన్మథా. 36

మ. చలనప్రాయము స్వల్పసార మగుసంసారంబున న్బుద్ధిమం
తులకు న్రెండుగతు లున్నవీ యుచితము ల్వంభత్ప్రిబోధామృతో
జ్వలనసంసేచన మేని వృత్తకుచయోషారమ్యగేహస్థలీ
లలితస్పర్శన మేనియు న్సురభిమల్లా మానినీమన్మథా. 37

మ. నియతుండై జనుఁ డాశ్రయింపఁగఁ దగు న్విశ్వాఘసంహారి యై
నయమర్త్యాపగవారిచేరువల నైనన్ హారియౌ న్జిత్తహా
రియు నాస్త్రీచనుదోయి నైన నివి ధాత్రి న్భూరిచేతస్సుఖో
దయసంసిద్ధికి హేతువు ల్సురభిమల్లా మానినీమన్మథా. 38

మ. వినుమింక న్బెనుజోలి రిత్తచదువుల్ వేయేల నీవిశ్వభూ
జనసంఘంబునకు న్మదాలసలసమ్ముగ్ధ కాంతాసుయా
తన మైన న్గుమి యా తనం బయిన సేవాయోగ్యము ల్రెండు సు
మ్మనిశప్రాభవభాసురా సురభిమల్లా మానినీమన్మథా. 39

మ. నిజ మోహో నిజ మెంక్క మాట యిదె విన్పింతు వ్యథార్థంబు స
ర్వజగజ్జీవులకు న్మనోహరవయస్సంపన్న లైనట్టివా
రిజపత్రాక్షులె సుమ్ము సమ్మదము సాత్రి న్జేయు పెన్హేతువుల్
భజమానార్యసురద్రుమా సురభిమల్లా మానినీమన్మథా. 40

కామినీగర్హణము.

మ. చనుబంతు ల్పిఱుదుఁ ల్ముఖాబ్జము బొమ ల్నేత్రాకాంతియు న్గన్నుడో
యి నిరీక్షించి యశౌచ పున్బ్రితిమ నెంతే నాఁడుదానిన్ నుతిం
చును సాక్కు న్రమియించు సంతసపడు న్సజ్ఞాని నైతంబు మో
హానివేశం బవురౌర శ్రీసురభిమల్లా మానినీమన్మథా. 41

శా. వ్యాత్తాపం బొనరించు విన్న మఱి సంవీక్షించినన్ దద్దయున్
జిత్తోన్మాద మొనర్చు నంతట సమాశ్లేషంబు గావించినన్
మత్తున్ జేయు మరాళయాన శ్రీయ యున్వాక్యంబు లెట్లొక్క న
ల్గత్తేజోవ్రజధాటికా సురభిమల్లా మానినీమన్మథా. 42

మ. అమృతంబు న్విషము న్స్మరాంతయె సుమీ యారెండు నెట్లన్న న
గ్రమున న్వర్తిలునంతసేపు నమృతాకారంబున న్దోఁచు ని

క్కముగా దగ్గఱఁ బాసె నేని మతి యుగ్రం బైనత్వేళంబులీ
ల మది స్దాప మిడుం జుమీ సురభిమల్లా మానినీమన్మథా, 33

మ. ప్రమదం దప్ప నొకించుకం తమృతము న్బ్రాసింప దెంతే విషం
బమర న్బోలదు రక్తిచే నమృతవల్లి పేర్చు నానాగతిన్
దమి లేకుండినయంతనే విపల తై దారించు నిస్సారి యై
యమితోదార గభీర శ్రీసురభిమల్లా మానినీమన్మథా. 44

మ. గరళంబుం గపటంబు సాహసము దుష్కర్మం బవిశ్వాసమున్
దిర మావంచన సందియంబును మన న్వీ డైన స్త్రీయంత్రమున్
నరకద్వారముఖంబు స్వర్గసుఖవిఘ్నంబు న్జగత్పాశవ
ల్లరి నెవ్వాఁడు సృజించెనో సురభిమల్లా మానినీమన్మథా. 45

మ. కవు లొత్రింతురు గాక చందురుఁడె వక్త్రం బబ్జయుగ్మం బె క
న్గవ బంగారుసలాక నైనదియె త్వఙ్మాంసాస్థిరూపంపుమే
ను వితర్కింపఁగ దుర్వివేకిలు రహి న్భోగింత్రు తే లెల్ల నే
ల విమూఢాత్మకు లైరొకో సురభిమల్లా మానినీమన్మథా. 46

మ. అళి స్వాభావిక మైన రాగమున నాహ్లాదింపుచు న్వారిజం
బులయందు న్భ్రమియించుచందమున నమ్ముగ్ధుండు పంకేజ నే
త్రల నైసర్గిక విభ్రమంబులకుఁ జేతఃప్రీతిఁ గావించి దా
నలరు న్దైరకుఁ దేరగా సురభిమల్లా మానినీమన్మథా. 47

శా. రాకాశీతమయూఖలీల నమృతప్రాయుం బగున్ దొల్త నో
హో కాంతామణిమోహ భూజనుల కత్యుల్లాసదం బౌచుఁ గిం
పాకత్మజఫలంబుకై వడి విషప్రాయం బగు న్బిమ్మటన్
వ్యాక్ష్య ప్తాసుఖ మాచు శ్రీసురభిమల్లా మానినీమన్మథా. 48

శా. ఘోరం బై త్రివళీతరంగ మయి వక్షోజస్ఫురత్కోక మై
ధీరత్వద్రుమభంజి యై దగు సుగాత్రీనామ మాకేల సం
సారాంభోధి మునుంగ నొల్లనిసుధీశాలు ల్ప్రవేశింప రు
గ్రాశిస్తోమతమోరవీ సురభిమల్లా మానినీమన్మథా. 49

వ. అభిరామంబుగఁ జూతు రొక్కని మదిన్ ధ్యానింతు రొం డొక్కనిన్
నిభృతప్రేమని వేదితస్మితముల న్వేఱొక్కని న్నాణితో
నభిభాషింతురు దుర్మతుల్జలరుహాస్య ల్వారి కెవ్వాఁడు వ
ల్లభుఁడన్ దా ననువాఁడు శ్రీసురభిమల్లా మానినీమన్మథా. 50

మ. నవలాపల్కులఁ దేనె లుండ మదిలోన న్గాలకూటంబ యుం
డు విశేషజ్ఞుఁడు దానఁజేసియె కదా నోరూరుచు న్మోవి గ్రో
లి వెస న్వక్షము ముష్టిఘట్టనలఁ దాడించు న్సదా కేళివే
ళ విపశ్చిత్సురభూరుహా సురభిమల్లా మానినీమన్మథా. 51

శా. కన్పించు న్విషమత్వ మేర్పడి కటాక్షంబు ల్విషజ్వాల లై
తన్వీచక్కఁదనంబు పెన్పడగ యై తన్వంగి సర్పాకృతిన్
మాన్ప న్వచ్చు స్వభావసర్పవిషము న్సన్మంత్రము ల్వైద్యముల్.
మాన్ప న్లే విది మూర్ఖున న్సురభిమల్లా మానినీమన్మథా. 52

మ. మరుఁడజ్ఞాలరి వాఁడు భూజనము లన్మత్స్యంబుల న్బాసురా
ధరమాంసగ్రథితంబు లౌనవలతాకన్యంగు లన్గాలముల్
గరిమ న్సంసరణాబ్ధిలోఁ బఱపి యాకర్షించి రాగాగ్నిఁ బెం
పరుగ న్బేర్చు నజస్రము న్సురభిమల్లా మానినీమన్మథా. 53

మ. స్తనదుర్గంబులచే దురంత మగు కాంతాదేహకాంతార భూ
మి ననంగుం డనుదొంగ తావుకొని కామిశ్రేణిచిత్తవ్రజం
బనుపాంథావళి నడ్డగించుకొని ధైర్యప్రౌఢి యన్విత్త మె
ల్ల నిమేషార్ధములోఁ గొను న్సురభిమల్లా మానినీమన్మథా. 54

మ. చల మై వ్యాకుల మై తమోరాశి మయి భాస్వత్తేజ మై భోగి యై
నలు వై యెప్పుడుభామినీనయన మన్సర్పంబు మూర్ఖున్న ప్రా
ణులకు న్వైద్యము లేదు గాని కల వెందు న్వైద్యము ల్తక్క చి
ల్వలు మూర్ఖున్నజనాళికి న్సురభిమల్లా మానినీమన్మథా. 55

మ. సరసీజాస్యల మోవితావి యుఁ గుచస్పర్శంబు వృత్తంబు నో
ష్ఠరసంబు న్మృదుగీతము న్మరపి యాసల్బాపి యాలోకులన్
బరమార్థంబు నెఱుంగలేని చెడుగు ల్పంచేంద్రియంబు ల్హరీ
హరి యొప్పింపఁ దొడంగెఁగా సురభిమల్లా మానినీమన్మథా. 56

మ. అమతి న్గన్నులు ద్రిప్పఁ జేయుఁ గడు విం తౌ గాత్రభంగంబు వి
భ్రమవాక్యంబులు నెట్టుకొల్పు మదనాపస్మార మేకాంతికూ
పము లేమంత్రము లేమహౌషధము లాపాదించిన న్మాన దు
ల్లమలంచు న్జనకోటికి న్సురభిమల్లా మానినీమన్మథా. 57

మ. అవి లైన న్జడుఁ డైనఁ బంగయినఁ జీ కైన న్మహారోగి యై
న వినూధాత్మకుఁ డైన రోయక మది న్మాకళ్పలాభస్పృహన్

సువిలాసం బగుమే నొసంగు వెలయింతుల్ భాగ్యలే జ్ఞానక
ల్పవనీవల్లి కుఠారము ల్సురభిమల్లా మానినీమన్మథా. 58

మ. ప్రవిలాసాకృతిసంపద న్ధరణయి స్వాభిల్లువేశ్యాజనం
బు వలత్కామకృశానుకీల లగుచు న్బొల్పొందుచు న్విత్తముల్
నవతారుణ్యములు న్విటాళి హుతము ల్గావించిన న్జైకొనన్
లవము న్జిక్కఁగ నీక శ్రీసురభిమల్లా మానినీమన్మథా. 59

మ. అలరు న్గాక మనోహరంబు లయి వేశ్యావక్త్రము ల్దర్విటా
దు లనేకు ల్చవి గ్రోలి క్రోలి విడువ న్దూష్యంబు లై నట్టియెం
గిలిమూకు ల్పవి యేల ముద్దుగొనఁ దర్కించు న్గుళస్థానముల్
గలచారిత్రఘనుండు శ్రీసురభిమల్లా మానినీమన్మథా. 60

సువిరక్తదుర్విరక్తవర్ణనము.

శా. పంచారించినగుబ్బచన్నుఁగవతో భాస్వద్వళు ల్మ్రోఁదఁ గ
న్పించ న్బొల్చునలంతి నెన్నడుముతోఁ బెంపొందు లేఁ బ్రాయపున్
మించు న్బోఁడి బెడంగుఁ జూచి మది గంపించంగ నీకుండు వాఁ
డంచద్ధైర్యఘనుం డిలన్ సురభిమల్లా మానినీమన్మథా. 61

మ. చెలువ ల్సల్పువిలాసదృష్టిరచన ల్చిత్తంబులో రోఁతగాఁ
దలఁచు న్గానలయందె కోర్కె రొమసఁగు న్దా లౌల్యసమ్మోహముల్
దొలఁగించు న్ద్రుణసన్నిభంబుగ జగత్తు న్జూచు వేఁబోకకుఁ డై
యలరు న్వృద్ధవిరాగి శ్రీసురభిమల్లా మానినీమన్మథా. 62

శా. ఏలా చూచెద రుజ్జ్వలోజ్జ్వలము లౌ దృష్టు ల్పచారించి యీ
లోలాక్షు ల్చిడుజంతువు ల్మదనభిల్లుం డేచు తీవ్రాస్త్రపున్
జ్వాల ల్వ్యంతము లయ్యె హోహా ముడిగెన్ నాకేల వీం డ్రింక నం
చాలోచించు విరాగి దా సురభిమల్లా మానినీమన్మథా. 63

మ. హరపాదాంబుజసక్తచిత్తు లగుసన్న్యాసు ల్పరికంపింతురే
తరుణు ల్నేర్పున నల్ల ముద్దు లొలుకన్ దర్శించిన న్గాకువ
ల్గురుతి న్గోవెల ప్రేలిన న్మరుఁడు దా గొడ్డేటిచాపధ్వనుల్
శరమోక్షంబు నొనర్చిన న్సురభిమల్లా మానినీమన్మథా. 64

మ. హృదయంబు న్హృదయంబు సంగతము లౌ నేని న్వియోగంబు గా
వదిరే దవ్వుల నుండిన న్మతి సహధ్యానంబుతో నుండినన్

హృదయంబు న్హృదయంబు భిన్నగతు లై నేని న్వియోగంబు సు
మ్మది ధాత్రీజపకోటికి న్సురభిమల్లా మానినీమన్మథా. 65

మ. అచట న్బ్రియసి యింతకు న్మదనబాణాపన్నమై పోయెనే
ని చనన్గాఁ బనిలేదు లేక నియతి న్జీవంబుతో నున్న ము
న్నె చనంగాఁ బని లే దటంచు మెయిలు న్వీక్షించి వైదేశికుం
డచలుం డై వసియించు శ్రీసురభిమల్లా మానినీమన్మథా. 66

మ. కృపయున్ బ్రజ్ఞయు మైత్రియు న్సతులు గాకే తత్సతీసంగమం
బుపయి న్లాలస లేక భంగురము లౌ పూఁబోండ్లపొందు ల్విమో
హపరు ల్మెత్తురు కాలఁ ద్రేచుతఱిఁ దోడై కాచునే వాండ్రచె
ల్వపుగుబ్బ ల్ఘననితంబముల్ సురభిమల్లా మానినీమన్మథా. 67

శా. యోగాభ్యాసతఁ జిక్కి యాత్మయు మనం బుజ్జృంభ మామైత్రిచే
రాగిల్లంగఁ బొరింబొరి న్మనులకు న్సామారతిక్రీడ లే
లా గాఢస్తనసంవిమర్దనము లేలా తన్ముఖాఘ్రాణ మే
లా గేయాదిక మేల శ్రీసురభిమల్లా మానినీమన్మథా. 68

మ. ఘన మాసూనశరాంధకారము మది న్దార్కొన్న నీలోక మె
ల్లను నారీమయ మై కనంబడు వివేకాలం బొవివేకాంజనం
బున నంతంతటఁ జూడ సాగిన జగంబు ల్బ్రహ్మరూపంబు లై
యనఘశ్రేణికిఁ గన్పడు న్సురభిమల్లా మానినీమన్మథా. 69

మ. గుము లై రచ్చలలోనఁ గూడుకొని యుక్తు ల్చెప్పఁగా నేమి శా
స్త్రము లెల్లం బఠియించినట్టిచతురు ల్సైతంబు కాంతామణీ
రమణీయేక్షణముల్ తయి న్బడినమాత్ర న్రోత లై పోదు రు
ల్లము ల్తేతెయ్యలు సల్పఁగా సురభిమల్లా మానినీమన్మథా. 70

మ. అమతు ల్కొందఱు గొన్నికుమ్మనిగమవ్యాఖ్యానము ల్నేర్చి సం
గము ఛీఛీ కడు దుష్కృతం బనుచు వక్కాణించుచే కాని ర
మ్యమణిప్రాంచితకాంచికాన్వితనితంబాభోగ యాక్రాంత ను
ల్లములో నేమఱ కుందు రో సురభిమల్లా మానినీమన్మథా. 71

మ. సకియ ల్నింద్య ల టంచు వట్టివెడనిష్ఠ ల్పాపపాషండు లూ
రక తాము న్జెడి లాఁతిని న్జెఱచు నిర్భాగ్యు ల్సమీ యధ్వరా
దిక పుణ్యంబుల కెల్లఁ బ్రాప్యఫలము ల్దివ్యాంగన ల్గారె స్త్రీ
లకు నింద్యత్వము గల్గునే సురభిమల్లా మానినీమన్మథా. 72

మ. మృగరాజు న్నగరాజుఁ గుంభి మతి గింబిం ద్రుంచి తూటాడు స
త్త్వగరిష్ఠు ల్గల రింతె కానిస్మరదోర్దండావలేపం బడం
పుగుణోదగ్రుఁ డొకండు లేఁడు బలిమిన్ మోహాడ కిబ్భూమి బ
ల్మగ లెల్ల న్నినుఁ జెప్పెద న్సురభిమల్లా మానినీమన్మథా. 73

శా. ఆచారంబు జితేంద్రియత్వము విధేయత్వంబు లజ్జాగుణ
ప్రాచుర్యంబును సామనష్టము అగు న్బత్స్మాంకితంబు ల్దృఢ
భూరిచాపచ్యుతముల్ శ్రవఃపథగతంబు ల్నిర్విద్ధ్యగ్బాణముల్
క్రొఁచ జ్ఞాగినయంతలో సురభిమల్లా మానినీమన్మథా. 74

శా. ఇత్త్రన్వంగులఁ గా దనం గలుగువారే తక్కొరు ల్వారు ప్రో
న్మత్త ప్రేమవిహార లై సలుపుకర్మంబు ల్త్రిలోక క్రియా
యత్తుం డైనవిధాత్రుఁడు న్వయితము న్వ్యాశవృత్తము ల్సేయ లేఁ
డాత్తాశేషసుధీజనా సురభిమల్లా మానినిమన్మథా. 75

శా. అంగంబు న్విపమాస్త్రపావకసముద్యజ్జ్వాలిక ల్గాల్చుదాఁ
కం గానంబడుఁ గాని యంతటను జీకా కై చను న్వేగ పెం
పుం గీర్తింపఁగ నాకులీనతయు న్నేర్పు న్బ్రిజ్ఞయు న్బంతముల్
సంగీతాగమదోహలా సురభిమల్లా మానినీ మన్మథా. 76

మ. నిరయద్వారకవాటపాటనముఖాంబెం బొల్చుబల్కుంచికల్
తరుణీభ్రూలత అంచు నెంచుఘనబోధస్వాంతుఁ డొక్కొక్కఁ డి
ద్ధర సంసారులలోపలం గలఁడు శాస్త్రజ్ఞానపారీణుఁ డె
ల్లరలో సద్గతిపాత్రుఁడై సురభిమల్లా మానినీ మన్మథా. 77

మ. అతిదీనంబు విలూనవాలము వికర్ణాగ్రంబె పూయవ్రణాం
కితగాత్రంబు గళేకపాలము క్షుధాఖిన్నంబు ఖంజంబు జీ
ర్ణతమం బంధము నైన వేఁపి శునివెంట న్గుర్కు భోగార్థ మై
యతనుం డెవ్వరి నొంచఁడే సురభిమల్లా మానినీమన్మథా. 78

మ. సకలార్థప్రదల న్స్వమాత్ర లగుచంచన్నేత్రల న్రోసి కూ
హకు లై తుచ్ఛఫలార్థు లౌ జడులఁ బుష్పాస్త్రుం డు ద్వేషించి న
గ్నకులు న్బంచశిఖు ల్జటాధరధరు ల్కాపాలికు ల్బిక్షు లై
యకటా క్రమ్మఱఁ జేయుఁ గా సురభిమల్లా మానినీమన్మథా. 79

మ. రమణీబృందముఁ జూచి వాయుజలపర్ణగ్రాసు లౌ గాధిపు
త్రిముఖు ల్స్త్రైణము ప్రాలుమాలిరి పయోదధ్యాజ్యశాల్యన్నభో

గహనం బ్రోవ్వనరుల్ జితేంద్రియులనంగాఁ జెల్లునే వింధ్యశై
లము పాథోనిధిఁ దేలునే సురభిమల్లా మానినీమన్మథా. 80

ఋతువర్ణనము

మ. దయివాఱు న్జిగి గాడ్పుల న్వలవు లందం బై చెలంగు న్వన
ప్రియనాదావళి పల్లవోజ్జ్వల మగు న్వృక్షాళి భామాస్యపం
క్తి యొసంగు న్విరళ శ్రమాంబుకణయుక్తి న్సర్వము న్సద్గుణో
దయత న్భాసిలు నామని న్సురభిమల్లా మానినీమన్మథా. 81

మ. విరహిశ్రేణికిఁ బ్రాణసంకటము గావించె న్వసంతంబునన్
సరసం బౌపిక భామినీవిరుతము న్మందానిల వ్రాతమున్
ధర నాపన్నులకు న్సుధారసము సైకంబు న్విషంబే కదా
యరిరాడ్గర్వవిఘాత శ్రీసురభిమల్లా మానినీమన్మథా. 82

మ. వనదండ ల్సిగఁ జుట్టి పూవుఁబోదరిండ్ల న్సత్కవు ల్గొల్వఁ జెం
త నెలంత ల్కిలికించితంబు లిడుచు న్వర్తింపగా వెన్నెలల్
చినుకంగాఁ బికభామిను ల్చెలఁగఁగా శృంగార మాచైత్రవే
శను ధన్యు ల్విహరింతు రౌ సురభిమల్లా మానినీమన్మథా. 83

మ. విరహస్త్రీవిరహానలాహుతికళావిష్కార లై చూతమం
జరు లొప్పన్ బికగేహినీహితము లై చైత్రంబునన్ బాటలా
పరమామోదకదంబసంభృతము లై ప్రక్రాంతిఘర్మాంబువుల్
హరియించు న్ననుగాడుపు ల్సురభిమల్లా మానినీమన్మథా. 84

మ. సుదతు ల్మోవులు జేవురింప నింకోంచు న్గ్రామ్యప్రాణేశులన్
బెదరింపంగ నొసంగినట్టియులుక ల్భేదిల్ల కెట్లుండు స
న్మదసంవర్ధనచందనద్రుమసుగంధక్లిన్న మాచైత్రఖే
లదణీయఃపవనంబు రా సురభిమల్లా మానినీమన్మథా. 85

శా. లీలాకంపనబాలచూతకుసుమపాళీకేసరాళీసమా
న్మీలత్సౌరభవాసితాఖిలవనానీకంబు శ్లోచ్యతన్మరం
దాలోలభ్రమరార్భటీముఖరితం బౌరా వసంతంబు రా
గాలంబం బయి భాసిలున్ సురభిమల్లా మానినీమన్మథా. 86

మ. అల గ్రీష్మర్తువునన్ సుగంధరసపూర్ణార్ద్రాద్రివక్షోజ లా
నలివేణు ల్మలయానిలంబు ధవళం బౌహార్మ్యగర్భంబు వె

వెన్నెల ధారాగృహముల్ ప్రియానవులు సందీపింపఁ జేయు స్మరున్
లలితోత్సేకవికారము స్సురభిమల్లా మానినీమన్మథా. 87

మ. జలకేళీశ్రమ మేఁగ శీధురస మాస్వాదించి కూశ్మాంశుకం
బులు పూదండలు దాల్చి చంద్రకిరణంబుల్ పర్వుసౌధంబుపైఁ
జెలువల్ సివిరు లేయఁ జందనరసస్నిగ్ధాంగులై గ్రీష్మవే
ళల ధన్యుల్ విహరింతురా సురభిమల్లా మానినీమన్మథా. 88

మ. అమలజ్యోత్స్న సుధావదాతశుభగేహంబుల్ ప్రియావక్త్రప
ద్మము శ్రీగంధరసంబు ఘుమ్మనువిరుల్ దీర్ఘమ్మసౌఖ్యంబు రా
గిమనఃక్షోభము సేయుఁగాని ప్రవిరాగిస్వాంత మింతైన లా
భ్యము నొందింపఁగ లేవయా సురభిమల్లా మానినీమన్మథా. 89

మ. ధృతపీనోన్నతిమత్పయోధరభరశ్రీలై నవోజ్జృంభిమా
లతికాజాతిసుగంధులై ఘనతటిల్లాలిత్యవిస్ఫారలై
శతతోద్దీపితకాములై యలరువర్షావేళ రంజించుఁ జె
ల్వలెలం గేర్పడి ధన్యుల స్సురభిమల్లా మానినీమన్మథా. 90

మ. అవిరామంబుగ వర్తిలు న్జుటజనీపామోదు లాగాడుపుల్
నవకేకివ్రజకేకలంబు లగుఁ గొనల్ కాండళచ్ఛన్న యా
భువియు స్గార్స్త్రాగు లల్లుకొన్నగగనంబు న్జిత్తడి న్నాప్రిణిజా
అవికారైకపదంబులై సురభిమల్లా మానినీమన్మథా. 91

మ. భువి దర్శించినఁ బాండుకందళచయంబు ల్దోఁచు దిబ్మండలం
బు విలోకించిన బర్హినాట్యరుచిరంబు ల్శైలము ల్పాసదున్
దివిఁ గన్గొన్న మెఱుగుల్లు గాన నగు నర్థి న్బాంధుడిం కెందుఁ వా
నవలోకం బిడువాఁ డౌకో సురభిమల్లా మానినీమన్మథా. 92

మ. మెఱపుల్ పారె తళుక్కుమంచు మెఱయు న్మింటైదై పయోదధ్వనుల్
సెలయ న్ఝుమ్మనుకన్నె గేదఁగివిరు ల్చెతోభవు న్బిల్వఁగాఁ
బఱచు న్నెమ్ములు గూయఁగాఁ గటకటా ప్రావృడ్దినం బెంత యా
క్కుఱఁ జేయు న్పథికాంగనన్ సురభిమల్లా మానినీమన్మథా. 93

శా. ఏపై జీఁకటి కూడి మోప నెడ యీ కేర్పడ్డవేళ న్ధ్వనుల్
చూపట్టం జిటిపొట్టిచిన్కులు ఘనాళు ల్మింట వర్తిల్లఁగా
మాపించు న్జెలఁగు స్దళుక్కునఁ దటిత్తు ల్దోఁచిన న్బిల్ల వె
ల్లాపున్గత్తె చరింపుచున్ సురభిమల్లా మానినీ మన్మథా. 94

మ. జడి యట్టిట్టు చనంగ నీ కెఱుఁగు నాసారంబు కేళీశ్రమం
బడఁప న్నీతున కల్కివల్లభులు గాఢాశ్లేషము ల్సల్పఁ బ
ల్విడి సంక్రీడ లొనర్చుభోగినుల కుర్వి న్దుర్దినంబు న్సుఖం
బడరించు న్సుదినంబ యై సురభిమల్లా మానినీమన్మథా. 96

మ. అమలాత్ముండు శరద్విభావరుల హర్మ్యాగ్రంబుల న్స్వాదుమ
ద్యమదోన్మత్తతఁ గొంతసేపు శయితుండై లేచి సంభోగజ
శ్రమతృష్ణ న్దయితారతిశ్లథకరాంచత్కర్కరీస్రస్తతో
యము లాను న్శుచివారము న్సురభిమల్లా మానినీమన్మథా. 96

శా. సే పాల్మ్రించు భుజించి లోగృహములో నిద్రించుధన్యుండు వీ
టీపూర్ణాననుఁడై కుసుంభమయశాటీచ్ఛన్నుఁడై కుంకుమా
లేపప్రోజ్జ్వలుఁడై ప్రియాపృథుకుచాశ్లిష్టాంగుడై కంతుఖే
లాపర్యాసితుఁ డౌఁ జలి న్సురభిమల్లా మానినీమన్మథా. 97

మ. అనుఁగుజ్జైల్వలఁ బాసిన న్గడచునే యామామహామావళుల్
ఘనకుందప్రచలద్ద్విరేఫము స్ఫురద్గంధప్రియంగువ్రజం
బును బ్రాలేయమరుద్విలోలితవనాభోగంబు నాశీతవే
ళనిశ లాక్కలగృహోపము ల్సురభిమల్లా మానినీమన్మథా. 98

మ. అలరుం జెక్కులు చుంబనం బిడఁ గుచవ్యాప్తంబు లౌ స్త్రీముఖం
బుల సీత్కార మెసంగఁ జేయు నవిక ల్పోవనోత్తుచు న్గుబ్బలన్
బులక ల్నించుఁ బిఱుందున న్మృదుపటంబు ల్జార్చు నూఁపు న్దొడల్
చలిగాడ్పు ల్విటులట్ల యై సురభిమల్లా మానినీమన్మథా. 99

మ. చలిగాడ్పు ల్మగలన్బలెన్ జెలఁగికే స్వాసోచ్చలాకర్షణం
బులు దృఙ్మీలనము ల్తనూవిచలనంబు ల్కంఠలాలోలనం
బులు బింబాధరబాధసీత్కృతిచయంబు ల్సాంద్రరోమాంచముల్
గలుగ జ్జేయు నజస్రము న్సురభిమల్లా మానినీమన్మథా. 100

మ. సతులు న్దామును వీడము ల్సలుపుచు న్సంభోగము ల్సేయుచు
న్నతటి న్శైశిరరాత్రి వేగఁ జను సాంద్ర న్నిబిడలన్ బ్రోచు సం
తతఖేదంబునఁ గూర్కు పట్టక మది న్ధ్యానించు పేదయ్యె కా
యత మ్మై యంతటనే గడౌ సురభిమల్లా మానినీమన్మథా. 101

శృంగారశతకము సమాప్తము.

వైరాగ్యశతకము

తృష్ణాదూషణము

శా. శ్రీమచ్చంద్రకళాకలాపశిఖ మై శ్రేయోదశాగ్రస్ఫుర
ద్ధామం బై ప్రవిలోలకామశలభాధఃకారియై యాంతర
వ్యామోహోరుతమోహరం బగుశివాఖ్యజ్ఞానదీపంబు సొం
పై మీకు న్మహి మీవుత న్సురభిమల్లా వైదుషీభూషణా. 1

మ. కుమహారణ్యసుదూరదేశగతుఁ డౌచున్ గాకిభంగి న్దుర
న్నము అందందు భుజించుచుం దిరియుచు న్జాత్యాల్పులం బెక్కుగా
లను గొల్చున్ నరుఁ డేమియుం దొరక దేలా యెప్పుడు న్బాయ దు
ల్లములోఁ బాపపుఁదృష్ణ దా సురభిమల్లా వైదుషీభూషణా. 2

మ. ఇలద్రవ్యున్ విధివాంఛ ధాతువితతు ల్ధ్మామింప నూఁదు న్మహీ
శులఁ గొల్చున్ నరుఁ డోడబేరము గమించు న్మంత్రితుండై నరేం
ద్రులభూమి న్బసుఁజీఁకటి న్దోణఁగు నెందు న్గడ్డికో సైన లే
దలరు న్వేండియుఁ దృష్ణ దా సురభిమల్లా వైదుషీభూషణా. 3

మ. తనుఁ బోనాడిన సుత్తరం బిడక యంతర్బాష్పుఁడై యూరకుం
డునగు న్మాన్యమనస్కుఁడై ధనమదాంధు ల్మెచ్చఁ గేల్మోడ్చు భూ
జనుఁ డోహోహో వృథావిడంబ మగు తృష్ణంజేసి యేయేవిధే
లనము ల్సల్పు నొకో యిక న్సురభిమల్లా వైదుషీభూషణా. 4

మ. అమితు ల్తామరపాకుమీఁదిజల మెట్ల ట్లైనయాయుఃప్రా
ణముకోసంబు ధనాంధచిత్తులకడ న్సంకోచ మింతైన లే
క మహాపాతక మైన యాత్మనుతియు న్గావింతు రింకేమి సే
య మది న్గోరరు తృష్ణచే సురభిమల్లా వైదుషీభూషణా. 5

మ. క్షమ లేకున్కని దాల్మియు న్నివపదాస్వాదంబు లేకున్కి ధ్యా
నము సంతోషము లేకయుండునికి సుఖసన్యాసంబు యోగానుభా
వము లేకున్కి హిమాతపాదిసహనత్వంబుం జెడు న్యోగికృ
త్యము లయ్యు న్ఫలహీనత న్సురభిమల్లా వైదుషీభూషణా. 6

మ. తపము న్దప్తము గాదు భోగమును భుక్తం బౌట లేదాశయున్
తృషితం బైనది కాదు కాలమును జీర్ణం బౌట లేదేపు మా
ని ప్రజల్ తప్తులు భుక్తులున్ తృషితులు జీర్ణాంగులున్ దామె రై
యపటుత్వంబువహింతు రౌ సురభిమల్లా వైదుషీభూషణా. 7

మ. మొగ మెల్ల న్వళిపూర్ణ మైనయపుడు న్మూర్ధంబున న్జవ్వనా
రగతిన్ బాండిమ యల్లుకొన్నపుడు గాత్రంబు న్జరాక్రాంత మై
మిగుల న్సత్తువఁ దప్పినప్పుడును భూమిన్ నిత్యశామార మె
ట్లగునో మర్త్యులతృష్ణకు న్సురభిమల్లా వైదుషీభూషణా. 8

మ. బహుమానస్థితి మాలె భోగసుఖ లిప్స ల్దప్పెఁ బ్రాణాబువం
టిహిత శ్రేణి యొకండు లేక యరిగె న్దృష్టు ల్పొర ల్గప్పెఁ బ్ర
త్యహము న్యష్ట్యభిలాషి యయ్యె గమనం బట్లయ్యెఁ బాపంపుదే
హమహో తృష్ణఁ దొలంగ దౌ సురభిమల్లా వైదుషీభూషణా. 9

మ. అగు సంసిద్ధి విమోహావర్తభ్రమము తృష్ణాళీతరంగంబు రా
గగురుగ్రాహము దుర్మనోరథజలాక్రాంతంబు చింతాఖ్యతీ
రగరిష్ఠంబు వితర్కపక్షికము ధైర్యక్ష్మాజభంగ ప్రదం
బగునాశానది దాఁటినన్ సురభిమల్లా వైదుషీభూషణా. 10

విషయపరిత్యాగవిడంబనము

మ. పస సంసారమునందు లేదొకటియు న్భావించి చూడంగఁ బు
ణ్యసముల్లాసము నార్తిదంబ యది యెట్లన్న న్స్వకర్మంబులన్
బ్రసభప్రాప్తము లై భుజింపఁబడుఁ దన్మాత్రంబు లాత్మేంద్రియ
వ్యసనాపాదకము ల్గదా సురభిమల్లా వైదుషీభూషణా. 11

మ. నిల కెన్నంటికి నైనఁ బోవు విషయానీకంబు దా మై జనుల్
దొలఁగ న్నేరుతమంతట న్దొలఁగినన్ దోడ్తో శమానంద మ
గ్గల మై చేకుఱువేళ నవ్వియె దొలంగ న్నెంటికిం దప్పి య
ల్లలనాఁడు న్మది ఖిన్న మై సురభిమల్లా వైదుషీభూషణా. 12

మ. అనఘాత్ముం డెటువంటిదుష్కరకతుం డత్యంతము న్రోసి చెం
దినభోగంబులె సన్యసించు నిపు డేని ద్రొల్త సేనిన్ బరం
బున న్లేని న్దమకున్ లభింపనిస్పృహాభోగంబులు న్మాన లే
రనయంబు న్సజనారు సురభిమల్లా వైదుషీభూషణా. 13

శా. ఆనందాశ్రులు గ్రోలుచు న్బులుఁగు లంకాగ్రంబులం దాడఁగా
ధ్యానారూఢత నుండు నద్రిగుహల న్ధన్యాత్ముఁ డౌయోగి యా
ప్రాణాంతంబు మనోరథోపచితసౌధారామకేళీరతిన్
ధ్యానించం జెలువాఁ డిల న్సురభిమల్లా వైదుషీభూషణా. 14

మ. అకటా మోహము వోదు స్థండిలశయుండై నీరసాహారపుం
బికిరం బెత్తి చతుర్థవేళ దినుచు న్వేనూఱుజీర్ణంపుఁబే
లికల న్గట్టినబొంత గప్పుకొని జోలి న్బూని వర్తించునన
య్యకు నైతంబు జగంబున న్సురభిమల్లా వైదుషీభూషణా. 15

మ. మొగముం జీమిడిబుట్ట యిందునిక్రియం బోల్పొందు నే రోఁతప
ట్లగుపూఁబోండ్లనితంబముల్ కరటికుంభాభంబులే కానుదో
బ్బగుదుల్ చన్నులు హేమకుంభములె బీభత్సం బిసీ లోకు లే
ల గరిష్ఠంబుగ నెంతురో సురభిమల్లా వైదుషీభూషణా. 16

మ. ఉమ సామేన వసించివట్టియభవుం డొక్కండు పెన్రాగి బా
ల్యమునందుండి యనంగుఁ డౌజనుఁ డొకం డత్యంతనీరాగుఁ డు
గ్రమనోజాహివిషార్తు లన్యు లుభయభ్రష్టు లున్మీ యందఱున్
గ్లమనిర్ముక్తభుజాబలా సురభిమల్లా వైదుషీభూషణా. 17

మ. దుముకు న్వహ్నిశిఖాళియందు శలభస్తోమంబు మీనంబు గా
లము గ్రింగున్ మది బుద్ధిలేక మనుజుల్ తత్త్వజ్ఞు లయ్యు న్విపా
దమునన్ గ్రుంగుదు రింతె కాని విషయత్యాగోత్సుకు ల్గారు శ
క్యమె మోహంబు తరింపఁగా సురభిమల్లా వైదుషీభూషణా. 18

శా. ఆసుం దప్పి జనింప స్వాదుశిశిరం బౌవారి భక్ష్యాన్వితం
బౌనన్నంబు దిను న్బుభుక్షు వొడమ న్స్వాయమాతతి నొందు గా
ఢానంగానల మేర్ప నిట్టివి సుఖంబా రుక్ప్రతీకార మ
జ్ఞానీకంబు సుఖం బను న్సురభిమల్లా వైదుషీభూషణా. 19

మ. తనకు న్సంపద మెండు భార్య ఘనసౌందర్యాంగి తారుణ్య మె
న్న నవీనంబు సుతు ల్ప్రశస్తు లనుచు న్వ్యామోహి సంసారమో
ర్వ నడంగు న్దిర మంచు భ్రాంతుఁ డయి సర్వం బధ్రువం బంచు మో
హనివృత్తిం జను జ్ఞాని దా సురభిమల్లా వైదుషీభూషణా. 20

యాచ్ఞాదైన్యదూషణము

శా. వాపోచు న్క్షుధఁ గుంది చాల సుతు లవ్వా బువ్వ బువ్వంచు ని
ల్లాపై జీర్ణపటాపకర్షముల నుద్దాడింపఁగాఁ జూచి కా
కాపన్నుండగు మనీషి భీతిని పరం బౌ దేహి యన్వాక్యమే
లాపల్కుం దనపొట్టకై సురభిమల్లా వైదుషీభూషణా. 21

మ. సముదంచద్గుణపద్మచంద్రరుచి లజ్జానూత్నవల్లీసమూ
హదృఢోదగ్రపరశ్వథంబు కడు నుద్యన్మానవిచ్ఛేదనం
బిది పూరింపఁగ రానిబాన నరు నేమేనిటులం ద్రిప్పఁ జా
లదు దుర్వారవిడంబ మై సురభిమల్లా వైదుషీభూషణా. 22

మ. ఒకపుణ్యస్థలిఁ జేరి వస్త్రపిహిత ప్రోక్షితభిక్షాకపా
లకుఁ డై పావనహోమధూమపటలాప్లావంబు లౌ భూసురేం
ద్రకులశ్రేణులఁ జేరి మాధుకర మెత్త న్లేఁడె మర్త్యుండు తు
ల్యకుల న్వేఁడఁగ నేల శ్రీసురభిమల్లా వైదుషీభూషణా. 23

మ. అమరద్వీపవతీ తరంగకణశీతారామము ల్దాపసో
త్తమవిద్యాధరసిద్ధసంఘరుచిరోదంచచ్ఛిలాభోగముల్
హిమవత్పర్వతభూమి లేవఱదఁ బోయె న్గూటికై మర్త్యజా
లము నాసింతురు పండితు ల్సురభిమల్లా వైదుషీభూషణా. 24

మ. ద్రుమశాఖోద్భవవల్కలప్రకర మబ్ధు ల్గాచ్చెనే శైలజా
లములందున్ ఫలమూలకందజలము ల్వాడయ్యెనే కృచ్ఛ్రల
బ్ధమనాగ్విత్తమదానిలాప్తి భ్రామ లుత్కంపించుమన్నీలఁ గొ
ల్వ మాదం బేమి జనాళికి న్సురభిమల్లా వైదుషీభూషణా. 25

మ. ఖలు లై వైభవగర్వదుర్వికృతిరోగగ్రస్తు లై తూఁగు క్షు
ద్రుల వర్జించి దరిద్రులైన నిల కౌయ్య ల్వల్కలాస్తీర్ణభూ
తలశయ్య న్ఫలమూలసేవను బ్రమోదస్ఫూర్తిఁ బ్రాపింతు ర
త్యలఘూర్వీధరవాసులై సురభిమల్లా వైదుషీభూషణా. 26

మ. అభిరామాకృతి సెల్లెడన్ నదులతోయం బుండఁగా నెప్పుడై
న భుజింపం దరుశాఖల న్ఫలము లుండంగాఁ బరుండ న్వినూ
త్నభవత్పల్లవరమ్య మాధరణి యుండంగా వగన్ విత్తవ
ల్లభులన్ గొల్వఁగ నేలొకో సురభిమల్లా వైదుషీభూషణా. 27

V.R. MARLA MEMORIAL LIBRARY V.R.N. D.P.R.I. Acc. No

శా. క్ష్మానాథాశ్రయదుఃఖభారమున భోగస్వాదుసౌఖ్యంబులన్
నానాభంగులఁ బోయెఁగా దినము లిన్నాళ్ళంచు లోలోనఁగున్
ధ్యానాంతంబులఁ దొల్లి తాఁ బడినపాట్లంతంతఁ దోఁపం బ్రబో
ధానందుండు కనస్థుఁడై సురభిమల్లా వైదుషీభూషణా. 28

మ. పరితుష్టాత్ములు వాంఛ సేయు రతిలుబ్ధస్వాంతు లక్షవాంద్రకుం
బరితోషం బొనరింపఁ జాలుదురె సంపద్ధామ మాహేంద్రభూ
ధర మాత్మైకసమాప్తవైభవము వ్యర్థం బంచు నే నెంచెదన్
హరసేవానిరతాత్మ శ్రీసురభిమల్లా వైదుషీభూషణా. 29

శా. అక్షీణం బభయం బనల్ప మతులం బానందసంపాది యా
ర్యక్షేమంకర మప్రయత్నసులభం బద్వేషదోషం బిలన్
భిక్షాజీవిక శంభుసత్ర మది యందే జ్ఞాను లాసింతు ర
ధ్యాక్షేపస్థిరవిక్రమా సురభిమల్లా వైదుషీభూషణా. 30

భోగాస్థైర్యము.

మ. చ్యుతిచే వంశము రాజుచే ధనము రోగౌఘంబుచే భోగసం
తతి విద్వేషులచే బలంబు జరచేత న్రూపు కార్పణ్యసం
స్థితిచే మానము చాడిచే గుణము భీతిన్ జెందు నిర్భీతికం
బతులజ్ఞానమె సుమ్ము శ్రీసురభిమల్లా వైదుషీభూషణా. 31

మ. జర తారుణ్యము దుర్జనాళి నృపు నస్థైర్యంబు శ్రీ నాశ మ్మ
త్పరితోషంబు ఘను ల్వనప్రతతిఁ గాంతా విభ్రమంబు ల్వికాం
తిరుచి స్పష్టజనంబు సద్గుణవిభూతి నొన్సంపలం చేయుఁ జె
ల్లరె సాతంకము సర్వము న్సురభిమల్లా వైదుషీభూషణా. 32

శా. దేవుం డెద్ది తిరం బొనర్చె నతఁ డాధివ్యాధి నానావికా
రావృత్తి న్ధృతి మాలి ప్రాణితతి నంతంత న్జర న్ముంచు ద్వా
రావష్టంభము లేక దుర్దశలు డాయు న్జయలక్ష్మీవిలా
సావేశంబుల కిమ్మెయిన్ సురభిమల్లా వైదుషీభూషణా. 33

మ. అలతుంబ్రాయము లధ్రువంబులు తరంగాకారము ల్వైభవం
బులు ప్రాణంబులు నశ్వరంబులు దినంబుల్ స్వల్పము ల్కాఁపురం
బులు తుచ్ఛంబు లటంచు నెంచి యనయంబున్ బుణ్యసంకల్పముల్
తలఁచున్ దత్త్వవిదుండు శ్రీసురభిమల్లా వైదుషీభూషణా. 34

మ. ప్రసరద్వాయుపరిప్లవాభ్రసలిలప్రాయంబు ప్రాణంబు మే
ఘసమూహాంతరచంచలాచలము భోగశ్రేణి తారుణ్యలా
లసలుం దుచ్ఛము లంచు నెంచి యవిలోలస్వాంతుఁ డేఁగు న్సధై
ర్యసమాధిస్థితసిద్ధికి న్సురభిమల్లా వైదుషీభూషణా. 35

మ. యువతీభోగకథ ల్త్రుటిత్సహము లాయుస్సీమ కల్లోలజా
లవిలోలం బెలప్రాయము ల్మిషకత్వంబు ల్ధనశ్రేణు ల
ధ్రువము ల్భోగము లస్థిరంబు లనుచున్ దూషించి తత్జ్ఞుండు బ్ర
హ్మవిచారంబునకుం జను న్సురభిమల్లా వైదుషీభూషణా. 36

మ. ప్రసరచ్ఛోణితమాతృకుక్షితలనిర్బంధాధివాసంబు ని
ష్టసతీసంగవియోగ చింతలును రోగాపాదూషితం బౌజరా
వ్యసనం బింతియె కాక సీ భవమునం దాత్మ న్విచారింప స్వ
ల్పసుఖం బైన లభించునే సురభిమల్లా వైదుషీభూషణా. 37

మ. నిరతం బాయువు భగ్నకుంభ సలిలానీకంబున న్శ్లేఁగఁగా
నరుల ట్లామయము ల్తనువ్యథలు సేయంగా వెస న్లోఁగొనన్
జర దా బెబ్బులిభంగిఁ గాచుకొని యుండంగా నయో యేల సే
యరు లోకు ల్హితయత్నము ల్సురభిమల్లా వైదుషీభూషణా. 38

మ. అమితాకారము లైనభోగములు మాయాజాలముల్ తత్ప్రసం
గమె సంసారనిమిత్తభూత మిది యాకాంక్షింప కాశాతరం
గముల న్వ్యాప్యము లైనచిత్తము సమాకర్షించి యల్లల్ల బ్ర
హ్మమునం జేర్చుట మే లగున్ సురభిమల్లా వైదుషీభూషణా. 39

మ. పరమేష్ఠిప్రముఖోన్నతు ల్తృణకణప్రాయంబు లింద్రాదిరా
జ్యరతు ల్తుచ్ఛము లంచు నెంచఁగల బ్రహ్మానంద ముజ్జృంభ మై
పరమం బై పరిపూర్ణ మై యలరఁగా భావించియు న్యోగి చి
ల్లరభోగంబులు గోరునే సురభిమల్లా వైదుషీభూషణా. 40

కాలమహిమ

శా. ఇంబు ల్గల్కొడఁ సేవ సేన పురము ల్పృథ్వీశులు న్వారియ
ర్థంబు ల్వారిసుతాప్తభృత్యబలము ల్రాజౌఘము ల్వారిభో
గంబు ల్వెంబడి మఱ్ఱుకొబ్బులయి పోఁ గావింపుచుం బొల్చు కా
లంబే దైవ మవశ్యము న్సురభిమల్లా వైదుషీభూషణా. 41

మ. ఒకని న్సేవయు న సేయఁగా నొకనిఁ జేయుం డా ననేకాత్ముఁ గొం
జక మాయించు ఘటించుఁ బ్రాణివితతు ల్వారె ల్పగ ద్రేయి పా
చికలు న్లోకము లెల్లఁ బాళియనుగాఁ జేమార్చి కాలంబు ఖే
లనుఁ జొచ్చెం గతవాకృతిం న్సురభిమల్లా వైదుషీభూషణా. 42

మ. గృహకృత్యంబులచే నసంవిదితమై క్షీణించు నిక్కాల మ
న్వహము న్సూర్యగతాగతక్రమవశం బై యాయువు వేఁగు ద్రుంచుల్
బహుభంగు ల్సకలం బెఱింగియును జను ల్సమ్మోహకాదంబరీ
లహరి న్భ్రాంతి వహింతు రా సురభిమల్లా వైదుషీభూషణా. 43

మ. ఇనుఁ డేతెంచె నినుండు గ్రుంకెఁ బగ లయ్యె న్రాత్రిజా మయ్యె రెం
డనుచున్ నిత్యముఁ బిష్టపేషణసమవ్యాపారము ల్సేయుచున్
జను లున్మాదులు గాక యీచెనఁటిసంసారంబులో నేమి మే
ల్గన వర్తించెద రీమహి న్సురభిమల్లా వైదుషీభూషణా. 44

మ. జనివిచ్ఛేదన మైనశంభుచరణాబ్జధ్యానమా లేదు స్వ
ర్గనిజద్వారకవాటపాటి యగుధర్మంబా నహి సుందరీ
స్తనసంశ్లేషకమా యభావము మహి న్జన్మింప నేలా జడుల్
జననీయౌవనఘాతుకు ల్సురభిమల్లా వైదుషీభూషణా. 45

మ. జవరాండ్ర న్రమియింపఁగా నరతి భాస్వచ్చంద్రికారాత్రులన్
సవిశేషం బగువిద్య నైన నని నైన న్వైరుల న్గెల్చి ప్రా
భవ మొప్ప న్యశ మొందఁ గానరు జను ల్పాడింటిదీపంబులీ
ల వయశ్శ్రీ వృథ త్రోచి చన న్సురభిమల్లా వైదుషీభూషణా. 46

మ. అనిశంబు న్దలిదండ్రుల న్మనుప లే రర్థం బుపార్జింప లే
రనవద్యం బగువిద్యచే నృపుల డాయ న్లేరు కాంతావిశే
లనసౌఖ్యంబులు గాంచ లేరు పలుగూళ్ళ న్గాకులున్బోలె న
ల్పనరుల్ గాలము పుత్తు రా సురభిమల్లా వైదుషీభూషణా. 47

మ. తమపెద్ద ల్చన సాత్మతుల్యహితమిత్రవ్రాత మేఁగం గ్రమ
క్రమభంగి న్సికతానదీతటతరువ్రాతంబుచందంబునన్
దమురు న్సన్నిహితప్రణాశు లగుచు న్వర్తించువారల్ నరుల్
ప్రమదం బేక్రియఁ గాంతురో సురభిమల్లా వైదుషీభూషణా. 48

మ. శతసంవత్సర మాయు వందు నిశల న్సా మేఁగు న్బాలత్వవృ
ద్ధతల న్దక్కినసాములోన సగ మున్సన్నం బగున్ నిల్చియు

స్సతతి న్వ్యాధివియోగదుఃఖభయచింత ల్పెక్కు లేదీ సుఖం
బతితుచ్ఛం బగుమేనికి స్సురభిమల్లా వైదుషీభూషణా. 49

శా. బాలుం డై కౌమరుం డగుం గృశుఁ డై భాగ్యోపసంపన్నుఁ డౌ
సోలుం బాండుశిరోరుహుం డయి వళీవ్యాప్తాంగుఁ డై పిమ్మటన్
గాలాగారమహాతిరస్కరిణి కేఁగం జాగు భూరిభ్రమంబున
ట్లే లోకంబునఁ బ్రాణి దా సురభిమల్లా వైదుషీభూషణా. 50

యతినృపతి సంవాదము

మ. అతఁ డైశ్వర్యమునం బ్రసిద్ధుఁడు ప్రసిద్ధాచార్యుఁడన్ నేను రా
జతఁ డే సద్గురుభక్తిసంజనిత మేధాఢ్యుండ నాతం డనా
దృతిఁ గావించిన నిస్పృహుండ నగునా కే మా నటంచు న్మతిన్
యతి పాటింపఁడు భూపతి న్సురభిమల్లా వైదుషీభూషణా. 51

మ. అతఁ డర్థేశ్వరుఁ డాగమార్థపతి నే నాతండు శూరుండు వా
దితతి న్గెల్వఁగ నే ఘనుండ నతఁ డర్థిశ్లాఘ్యుఁ డే నార్యవం
దితుఁడన్ వ న్దొర మెచ్చకున్న మును పే నే మెచ్చనంచు న్మదిన్
యతి నిష్కామత భాసిలు న్సురభిమల్లా వైదుషీభూషణా. 52

మ. దొర దుర్వల్వలు దాల్చవల్కలము దాల్తున్ నే సమానంద మి
ద్దఱకుం బేద యన న్మహాశకుఁ డై పో ధన్యుం డన న్దుష్టి భా
సురుఁ డే పో మఱి యేఁ బ్రతిష్ఠుఁ డ నటంచు న్మెచ్చుఁ డర్థేశు బ్ర
హ్మరసాస్వాదపరుం డిల న్సురభిమల్లా వైదుషీభూషణా. 53

శా. కట్టం జీరము లుండఁగాఁ దిన ఫలౌఘం బుండఁగా శయ్యకున్
బట్టై ధారుణి యుండఁగాఁ గొలఁకులం బానోదకం బుండఁగాఁ
గట్టా వైభవమద్యపానచలితాక్షప్రాతు లౌదుర్జనుల్
దట్టింప న్బుధు లోర్తురే సురభిమల్లా వైదుషీభూషణా. 54

శా. భిక్షాహారము లారగింపుచుఁ బ్రతృప్తిం బొంది యే చోద లే
కక్షీణం బగు మేదినీజనితశయ్యాసౌఖ్యు లౌచు న్దిశల్
సుక్షౌమంబులుగా ధరించుచు రహి న్సొంపొందుధన్యుల్ నృపా
లక్షుద్రు న్మది మెత్తురే సురభిమల్లా వైదుషీభూషణా. 55

మ. పలుసుద్దుల్ పలురజ్జులున్ బదరునల్పప్రజ్ఞులన్ గుబ్బచ
న్నులు గుల్కించు మెలంతలున్ సొగసుకాంద్రున్ గూడ నా నాటపా

టలవాండ్రున్ గొలఁ గాక రాజులకు నిష్ఠావంతు లౌతద్ జ్ఞశే
ల లసద్దానశిబీశ్వరా సురభిమల్లా వైదుషీభూషణా. 56

మ. భువనం బెందఱు సేర్ప రెందఱు ప్రగల్భు ల్పోవిరి పో రెందఱా
ర్యవరు ల్గెల్చి తృణీకరించిరి ధరన్ జ్యాధీశు లల్లేఁగ నా
రవురా యిందొకకొన్ని పల్లెలకుఁ దా రధ్యక్షు లై యుబ్బిపలే
ల వృథా గర్వ మొనర్తురో సురభిమల్లా వైదుషీభూషణా. 57

మ. ధరణీశాయితభుక్తముక్త మగునిద్ధాత్రీతలం బంతయున్
బరిపాలించినవారు నైతము తృణప్రాయుల్ తదంశాంశముల్
పరిపాలించునృపాధముల్ మది జుగుప్సాఖేదము ల్దక్క యే
ల రహిన్ గ్రొవ్వి చరింతురో సురభిమల్లా వైదుషీభూషణా. 58

మ. వివిధాయోధనదారుణంబుల మిథోవిద్వేషు లై తోయపం
క్తిభృతం బౌపరమాణుకూటకృతమృత్పిండంబు భోగించుచున్
ద్రవిచారు ల్దూర లీవు లిత్తు రవి తత్స్వల్పార్థ మాశించువా
రపమప్రాణులు గారొకో సురభిమల్లా వైదుషీభూషణా. 59

మ. భవుఁ డాత్మీయకపాల మాదట వహింపన్ మన్న వాగ్దేవతా
ధవుఁ డొక్కండె విభుండు తక్కొక్కరుల కాత్మప్రాణసంరక్షణ
ప్రవణు ల్నల్వురు మ్రొక్కినంతనె మదింపం జెల్లునే వాని నే
ల విభుం డండ్రు సుధీజను ల్సురభిమల్లా వైదుషీభూషణా. 60

మనస్సంబోధనము

మ. పరచేతఃప్రియ మాచరింపఁ జనుచున్ ప్రశ్రాంత మూఁ గాని తా
నరయ న్మర్త్యుల మానసంబు విమలం బై యుండ దట్లున్నఁ జె
చ్చెర నిష్టార్థము లన్నియు న్గలుగవా చింతామణిస్తోమవ
ల్లరి చేపడ్డవిధంబున న్సురభిమల్లా వైదుష్షీభూషణా. 61

మ. అపు నర్థం బగుఁ గానియర్థ మిది గా దామాత్రకుంజిత్తమో
లవె తన్ జెందు నతీతభావిసరణు ల్తర్కింప కై నప్డు భో
గవితానంబు భుజించు శ్రనితతి నిక్కం బూరకుండు న్బుధుం
డవలం దా నికఁ నేమి శ్రీసురభిమల్లా వైదుషీభూషణా. 62

మ. విషయైకస్పృహమైఁ జరింపుచు భవస్వీకారి గా కుల్ల ము
న్నిషదాయాసనివర్తకం బయినస్వాత్మీభావమున్ జెందినన్

విషమక్లేశవిదూర మా సుఖగతి న్విశ్రాంత మా నాజిఖే
లపదాస్యప్రతిరూప శ్రీసురభిమల్లా వైదుషీభూషణా. 63

మ. విలసజ్జహ్ను సుతాతటాభిరతిమై విశ్వేశుఁ జింతింప రు
త్కలిక న్సంపద లేల కోరుదొకొ చిత్తం బకట్టా వీచికల్
కలుము ల్బుద్బుదము ల్మెఱుంగులు నరౌఘంబు ల్ఘను ల్వహ్నికీ
లలు నమ్మం దగునా మహి న్సురభిమల్లా వైదుషీభూషణా. 64

మ. నృపతిభ్రూలతికాకుటీగణిక యాత్రీఁ గోర కార్యండు కా
శిపురిం జేరి వినీతకంధుఁ డగుచున్ శిష్టాత్ము లచ్చో జనుల్
గృప నర్పించినపాణిపాత్రభృతము ల్భిక్షాన్నముల్ దించు శీ
లపరుం డై మెలఁగం దగున్ న్సురభిమల్లా వైదుషీభూషణా. 65

మ. ఎదుటన్ గాణలు వెన్కఁ జామరధరల్ హేలావయోరమ్య లా
సుదతు ల్కేళివల దాక్షిణాత్యసుకవీశు ల్గొల్తు రేని న్బ్రియం
బెదగ న్మర్త్యుఁడు కోఁపురింపఁ దగు లేదే యోగి యై యొక్కటై
లదరిం జేరికొనం దగు న్సురభిమల్లా వైదుషీభూషణా. 66

మ. అభిరామం బగులక్ష్మి చేకుఱిన నే మాత్మీయమిత్రాళులన్
విభవోపేతులఁ జేసి శాత్రవరమావిస్ఫూర్తిఁ గైకొన్న నే
మి భయప్రోజ్ఝిత మై మనం గలదె భూమిన్ మర్త్యసంఘంబు దు
ర్లభ మౌదేహము నిత్య మై సురభిమల్లా వైదుషీభూషణా. 67

మ. మమకారంబు త్యజించి కామవికృతు ల్మాయించి సంసారక
ర్మము లెల్ల న్మది రోసి యీశ్వరునిపై రాగంబు సంధించి దూ
రము లౌకానలు చేరి మానవుఁడు వైరాగ్యస్థుఁ డౌ నేని యే
ల మహేంద్రాదిపదంబులు న్సురభిమల్లా వైదుషీభూషణా. 63

మ. సకలాశావలయంబుల న్సతతసంచారంబు గావించుఁ గొం
చక నైసర్గికలోలభావమున విశ్వం బెల్ల వ్యాపించుఁ దా
నొకనాఁ డేమతి నైన మర్త్యులమనం బూహింప దుల్లాసక
ల్పకుఁ డైనట్టిమహేశ్వరున్ సురభిమల్లా వైదుషీభూషణా. 69

మ. అమరేంద్రాదిపదంబు లన్నియు దరిద్రాపేక్ష్యముల్ వానిమీఁ
ద మనం బుంచక నిర్వివేకత ననంతం బై పరం బై ప్రకా

శమదమం బై యలరారుబ్రహ్మము రహి న్జర్చింప సర్వార్థముల్
సమకూరు న్సులభంబు లై సురభిమల్లా వైదుషీభూషణా. 70

నిత్యానిత్యవస్తువిచారము

మ. అమరావాసకుటీవిహారఫల మా యాగాళి యంచు న్పురా
ణము లంచున్ స్మృతు లంచు వేద మనుచున్ శాస్త్రం బటుంచున్ నరుల్
భ్రమచేఁ గోమటిబేరపున్ వగల కేలా చొత్తురో యాత్మ బ్ర
హ్మమునం జేర్పఁగ లేక శ్రీసురభిమల్లా వైనుషీభూషణా. 71

శా. కాలాంతాగ్ని సువర్ణశైలము పడంగా వారిరాసు ల్పెడం
గా లోకాశ్రయ మైనధారుణి నశంబాఁ గుంజరేంద్రశ్రవో
లోలం బౌ తను వెంతమాత్రము నరు ల్మోహాంధు లై దీని కే
లా లోభింతు రెఱింగియు న్సురభిమల్లా వైదుషీభూషణా. 72

శా. వ్యామోహంబు వహించి వీను బధిరం బై నోరు లాలాయుతం
బై మే నావశ మై రదాళి పతితం బై దృష్టి యుత్సాదికం
బై మానస్థితి భ్రష్ట మై నరుఁడు పంగై యున్నఁ గైకోరు పెం
డ్లాము న్బిడ్డలు సైతమున్ సురభిమల్లా వైదుషీభూషణా. 73

మ. జరఁ బ్రాపించి కరంబు పాండురశిరోజశ్మశ్రుఁ డై యున్నయ
న్నరు నుత్క్షిప్తగవాస్థిఖండ మగుచండాలోదపానంబు వై
ఖరి దౌదవ్వుల రోసి పాయుదు రిలన్ గంజాతు లుద్వేల్ల బ
ల్లరగండాదిమహాంక శ్రీసురభిమల్లా వైదుషీభూషణా. 74

మ. జర ప్రాప్తింపకమున్నె యక్షీబల ముత్పన్నంబు గాఁ గాకము
న్నె రుజల్ మూంపకమున్నె యాత్మహిత మన్వేషింప కజ్ఞుండు మం
దిరదాహం బగునప్డు శాంతినిధి కెంతే కూపముం ద్రవ్వు నా
లరియ స్త్రై వగుఁబా టగు న్సురభిమల్లా వైదుషీభూషణా. 75

మ. ఇతిహాసాగమకావ్యము ల్చదువఁ బ్రొద్దేదీ మల ల్చేరియా
వృతిపై యోగతపఃక్రియ ల్సలుపఁ బ్రొద్దేదీ యతిప్రశ్రయా
న్వితుఁ డై దాతృజనంబులం గొలువఁ బ్రొద్దేదీ కటా యాయు వ
ల్పతరంబై చను ప్రాణికిన్ సురభిమల్లా వైదుషీభూషణా. 76

మ. దొర లత్యంతమదాంధకుల్ చపలచిత్తుల్ సౌఖ్యవాంఛ లృదు
ర్భరము ల్దేహవిఘాతి యైనజర దుర్వారంబు కాలుండు ము
మ్మరుఁ డొం డెద్దియు లేదు మేలు విమలజ్ఞానంబుకన్నన్ నిజం
బరయం బండితకోటికి న్సురభిమల్లా వైదుషీభూషణా. 77

మ. ధనహీనుం డయి మిత్రభృత్యరహితత్వం బొంది యర్థార్థి వ
చ్చిన నీయం దగఁ దప్పి దైన్యదశల న్జెడ్పడ్డవేళ న్సువ
ర్ణనదీతోయపవిత్రకుంజయుత మాప్రాలేయశైలంబు మె
ల్లనఁ జేరం దగు జ్ఞానికి న్సురభిమల్లా వైదుషీభూషణా. 78

మ. హితసాంగత్యము లిందుకాంతిసుఖముల్ శృంగారకావ్యంబు లి
ష్టతమావక్త్రములు న్విలాసవనము ల్సర్వంబు నత్యంతర
మ్యతరం బయ్యు ననిత్యతామతి జనింపం దద్దయుం దా నర
మ్యతరం బై కనిపించు నా సురభిమల్లా వైదుషీభూషణా. 79

మ. ఘనహర్మ్యంబులు కామినీలలితము ల్గా నాడికంబు ల్మనం
బునకు న్సైఁపక కాదు తజ్జ్ఞు లనయంబు న్గీటపక్షానిల
ప్రచటద్దీపశిఖాచయంబు అనుచు న్భావించి సుమ్మీ గిరుల్
వనము ల్చేరుదు రక్మలి న్సురభిమల్లా వైదుషీభూషణా. 80

శివార్చనము

శా. ఏనాఁడైనను వేజగాన నయనన్ దృగ్లక్ష్యుఁ డైనన్ శ్రుతుం
డైనం గాఁడు తథావిధుండు విషయోద్యత్కుంజరీరూఢదు
ర్మానక్షీణమనఃకరిన్ నిలుప నౌరా యెవ్వఁడో సంయమా
లానం బయ్యెడు ధారుణి న్సురభిమల్లా వైదుషీభూషణా. 81

మ. శమసంపాదిని యైనవిద్య దొరకు న్సద్గోష్ఠి గల్గు న్మనో
దమనం బబ్బు నదైన్యవృత్తియును లబ్ధం బౌ నసంగప్రచా
ర మొంగిం జేకులు నొక్క పుణ్యఫలసంప్రాప్తిన్ నిరూపింప శ
క్యము గా దెద్దియు జ్ఞానకి న్సురభిమల్లా వైదుషీభూషణా. 82

మ. సుగుణశ్రేణు లనన్యగోచరము లౌచు న్నిత్తక్షీణింప నిం
పగుతారుణ్య మతిక్రమింపఁ దలఁపుల్ వ్యర్థంబు లై పోవ ను
గ్రగతిం గాలుఁడు చేర రా జనులకు న్గారీకళత్రుండె ది
క్కగు నంచున్ దెలియం దగు న్సురభిమల్లా వైదుషీభూషణా. 83

మ. సకలస్థావరజంగమైకవిభుఁ డాశంభుండు సర్వాంతరా
త్మకుఁ డావిష్ణుఁడు వస్తుతత్త్వము దలంపంగా నభిన్నస్వరూ
పకు లయ్యున్ మది నాదుభక్తి పరమబ్రహ్మంబు భర్గుండె యం
చకలంకస్థితి భాసిలు న్సురభిమల్లా వైదుషీభూషణా. 84

మ. కనదిందుద్యుతిపాండురంబు లగుగంగాసైకతశ్రోణులన్
ఘనసంతోషభవాశ్రు లై శివశివా కాశీపతీ యంచు న
త్కనినాదంబుల దిగ్గరం బలుకుచున్ గాఁదారిమోఁదారివే
శను ధన్యు ల్విహరింతు రా సురభిమల్లా వైదుషీభూషణా. 85

మ. తుద ము ప్పాఁ గద యంచుఁ గాఁపురపుసుద్దు ల్లోని సన్యస్తసం
పదు లై సాత్త్వికు లై వనస్థలుల సంప్రాపించి సంపూర్ణశా
రదచంద్రాతప లోమహానిశల శర్వశ్రీపదాంభోజముల్
మదిఁ జింతింతురు పండితు ల్సురభిమల్లా వైదుషీభూషణా. 86

శా. కాశిం జేరి త్రివేణిచెంగటఁ గటీకౌపీనమాత్రాంశుకుం
డై శీర్షంబునఁ గేలు మోడ్చుకొని శర్వా శంకరా శైలజా
ధీశా యంచు వచింపుచుం గడపుఁ బ్రీతి న్వాసరంబు ల్ఘనుం
డాశిష్టప్రవరుండు శ్రీసురభిమల్లా వైదుషీభూషణా. 87

శా. గంగాతోయముల న్సుపుష్పజలసంఘాతంబున న్విశ్వభ
ర్తం గామాంతకుఁ బూజచేసి పిదప న్ధ్యానంబు గావింపుచున్
తుంగగ్రావనిషణ్ణు లై యలరుధన్యుల్ దైన్యసంతానముల్
భంగం బంద సుఖింతు రా సురభిమల్లా వైదుషీభూషణా. 88

మ. అనవద్యుండును బాణిపాత్రహృతభిక్షాహారుఁడున్ నిస్పృహుం
డును శాంతుండున్ దిగంబరుండు నయిధన్యుం డొంటి యై భూతలం
బున వర్తింపుచు శంకరుం దలఁచుచు ముక్తాత్ముఁ డై కత్మజా
అనిరాసం బిడుఁ జుల్కన న్సురభిమల్లా వైదుషీభూషణా. 89

మ. ఒకచో నిత్యక పాణిపాత్రహృతనిత్యోదాత్తభిక్షాన్నుఁ డై
సకలంబు న్మదిలోఁ దృణోపమముగాఁ జర్చింపుచు న్యోగిభా
వకుఁ డై కాంచునఖండబోధసుఖజీవన్ముక్తి చంద్రార్ధచూ
డకృతం గాని జనింప దా సురభిమల్లా వైదుషీభూషణా. 90

అవధూతచర్య

మ. అనిశస్వైరవిహారుఁ డై సతతభిక్షాహారుఁ డై శూన్యకా
ననదేశైకశయాళుఁ డై శిథిలకంథాజీర్ణ కౌపీనుఁ డై
ఘనయోగస్థిరుఁ డై ప్రశాంతుఁ డయి వేడ్కన్సర్వవిజ్ఞాని కే
ల నగారిప్రముఖోన్నతు ల్సురభిమల్లా వైదుషీభూషణా. 91

మ. అలఘుజ్ఞానసమగ్రుఁ డౌ విబుధుఁ డాహా పద్మగర్భాండమం
డలమాత్రంబున కేల యాసపడు నానాశైలసంవాస మా
జలధిప్రోష్ఠము చేఁప గంతు లిడినన్ సంక్షోభముం జెందునే
అలనానూతనమన్మథా సురభిమల్లా వైదుషీభూషణా. 92

మ. సపరిస్ఫూర్తిపలాశపాత్రమున భైక్షం బెత్తి తద్గ్రాసభు
క్తిపరుం డౌ నవధూతశేఖరుఁడు లక్ష్మీ తల్లి యొండేని నీ
కృప వేఁ డొక్కెడ నిల్చు నిస్స్పృహుల మానే వెల్ల మే మెల్ల మం
చపరాగస్థితి భాసిలు న్సురభిమల్లా వైదుషీభూషణా. 93

మ. నవతల్పం బిల దివ్వె చంద్రుఁడు వితానం బాకసం బంచితం
బవువింజామర మందవాత ముపబర్హం బాత్మహస్తంబునై
సువిరక్తిం బ్రియభామఁ గూడుకొని రాజుం బోలి సద్భూతితో
నవధూతేంద్రుఁడు భాసిలు న్సురభిమల్లా వైదుషీభూషణా. 94

శా. హీనాదానవిరక్తమార్గనిరతుం డై గ్రామరథ్యాచల
న్నానాచీరసుబద్ధకంథుఁ డయి శాంతస్వాంతుఁ డై భిక్షుఁ డై
మానాహంకృతిశూన్యుఁ డై జనపతిం బ్రాపింప కాత్మేచ్ఛ బో
ధానందుం డిలఁ గ్రుమ్మరు న్సురభిమల్లా వైదుషీభూషణా. 95

మ. జడుఁడో భిక్షుఁడొ విప్రుఁడో వృషలుఁడో జ్ఞానాఢ్యుఁడో సిద్ధుఁడో
కడవాఁడో యనుచున్ జను ల్పొరిఁబొరిన్ గన్గొంచు భాషింపఁగా
నుడువం డల్గఁడు సంతసం బిడఁడు తన్నుం గానియ ట్లుర్వి న
ల్గడ యోగీంద్రుఁడు గ్రుమ్మరు న్సురభిమల్లా వైదుషీభూషణా. 96

మ. సతతంబున్శుచిగా నయత్నత నహింసాసాధ్య మాఘాసవా
యుతతి న్మేసి మహీశయాళు వగు నేణోరంగమ శ్రేణియా
కృతి యోగీంద్రుఁడు దాల్చు నవ్విధువు ధాత్రి న్సర్వధర్మోత్తమం
బతులాచారధురంధరా సురభిమల్లా వైదుషీభూషణా. 97

మ. మలటాపైఁ జడలేటియొడ్డుశిలలం బద్మాసనాసీను లై
తలఁ పాత్మేశ్వరుఁ జేర్చి యోగమయనిద్ర న్భాసిలంగా మృగం
బులు పై రాచుకొన న్దపస్వులదినంబు ల్సద్దినంబు ల్సుమీ
లలితజ్ఞానధురంధరా సురభిమల్లా వైదుషీభూషణా. 98

మ. అమలం బాకరపాత్ర తోరమగుభిక్షాహార మస్వల్ప మై
న మహీతల్ప మఖండదిక్పటము నానందంబు సేయంగ సం
గమహార్దైన్యవిముక్తు లై మను ఘను ల్కర్మాఘనిర్మూలనో
ద్యము లై పొల్తురు సుమ్ము శ్రీసురభిమల్లా వైదుషీభూషణా, 99

శా. అంబా మేదిని మిత్ర తేజ సహజా యభ్రంబ తండ్రీసదా
గంబా యాప్త జలంబ యోయమ్మదనుషంగప్రాప్తసత్పుణ్యాని
ష్టం బెంపొందితి మీకు మ్రొక్కెద ననుజ్ఞాతుండనా యంచు బ్ర
హ్మంబున్ గాంచు మనీషి శ్రీసురభిమల్లా వైదుషీభూషణా. 100

వైరాగ్యశతకము సమాప్తము.

మల్లభూపాలీయము సంపూర్ణము.

శ్రీధరాయ నమః.

పుష్పగిరి తిమ్మకవికృత

నీతిశతకము

ఉ. శ్రీలసమానభానుశిఖిశీత మయూఖరుచు ల్గ్రమించి ది
క్కాలపదాద్యుపాధులను గాంచక యంతయు లేక జ్ఞానమా
త్రాలఘుతాద్వితీయపరమాకృతి స్వానుభవైకగమ్య మై
చాల వెలుంగుశాంతమయశాశ్వతతేజముఁ గూర్చి మ్రొక్కెదన్.

మూర్ఖపద్ధతి

ఉ. బోద్ధలు మత్సరోచ్ఛలితబుద్ధుల నూఁకొనఁబో రహంక్రియా
బద్ధులు గావునన్ బ్రభులు బాలిమెయి న్వినలే రబోధపు
న్వృద్ధతి నున్కిఁ దక్కినయపండితు లొల్ల రసద్విభేదస
న్నద్ధసుభాషితంబు లివి నాతనువందె యణంగుఁ గా కిఁకన్. 1

ఉ. అజ్ఞుఁడు సజ్జనోక్తు లెటు లైన విను న్సులభంబుగా విశే
షజ్ఞుఁడు దెల్పినంత సరసస్థితి నూఁకొను జ్ఞానలేశదు
ష్ప్రజ్ఞుల దుర్విదగ్ధుఁ డగుపామరుఁ డేగతిఁ దెల్పబోయిన
న్బ్రాజ్ఞతఁ జెందఁ డజ్ఞుఁడని బ్రహ్మయు రంజిలఁజేయఁబోవునే. 2

చ. మకరముకోఱ నున్న పెనుమానిక మైన హరింపవచ్చు దు
శ్చకచలదూర్మిఘోష మగుసాగర మైనఁ దరింపవచ్చు ను
త్ప్రకుపితభోగి నైనఁ బువుదండవలె న్దలఁ దాల్చవచ్చుఁ బా
యక ప్రతికూలమూర్ఖహృదయం బది త్రిప్పఁగరా దొకప్పుడున్. 3

చ. ఇసుకఁ బ్రయత్నత న్పిడిచి హెమ్మగఁ దైలముఁ గ్రాఁచవచ్చుఁ బె
ల్లెసఁ గెడుడప్పి గ్రుక్కి మృగతృష్ణజలంబులు గ్రోలవచ్చు నల్
దెసలఁ జరించి యొక్కపుడు దే దొరకున్ శశపువిషాణము
న్బ్రసఁగదు దుర్వివేకి యగుమూర్ఖునిచిత్తము ద్రిప్ప నేరికిన్. 4

ఉ. బాలికుచిత్త మేజనుఁడు బల్మి సుధోక్తులఁ ద్రిప్పఁ బూను వాఁ
డీలవణాబ్ధిఁ దీపు ఘటియింపఁగఁ బూనును దేనెబొట్టుచే

బాలమృణాలతంతువునఁ బన్నగ రాజముఁ గట్టఁబోవు వ
జ్రాలను బెజ్జముల్ నునుపఁజాలు శిరీషసుమాంతసంహతిన్. 5

చ. పరమహితంబుగాఁ దగునుపాయముగా ననిశం బధీన మై
పరఁగెడునట్టు లజ్ఞతకు బల్విగు కప్పడ మొప్పఁ జేసె ము
న్సరసిజగర్భుఁ డె ట్లనిన సర్వ మెఱింగినవారిరచ్చలం
దెఱుఁగనివారి కాభరణ మెంచ విశేషపుమౌనమే కదా. 6

చ. ఎపు డొకయింత గంటి నని యేనుఁగురీతి మదించి యుంటినో
యపుడె సమస్తవిత్ప్రభుఁడ నైతి నటంచు మదించె నామనం
బెపు డొకయించుకించుక బుధేంద్రులచెంత నెఱింగికొంటినో
యపుడె విమూర్ఖతాత్తగురహంకృతి వీడె జ్వరంబుకైవడిన్. 7

చ. తొరఁగెడుజొల్లున న్దడిసి దుష్టపుఁగంపునఁ జేరరాక లోఁ
బురువులు గాఱ నంజుడును బోఁడిమి లేనినరాస్థిఁ జొక్కుచు
న్గొఱికెడుకుక్క పార్శ్వమునకు న్జనుదెంచినయింద్రుఁ గాంచిన
న్నొఱయదు శంక తుచ్ఛులకుఁ బొందినతక్కువ లెక్క సేతురే. 8

చ. సురపురినుండి శంకరునిజూటము జూటము వాసి గట్టు గ
ట్టురవడి వీడి భూమి భువినుండియు వారిధి వార్ధి నిల్వక
న్నురగులలోకము న్బొరసియు న్మెఱసె న్నటి గంగ గావునన్
నుఱుకులు స్థానము ల్విడిచి నూఱుముఖంబుల గాసిఁ జెందరే. 9

... ... 10

విద్వత్పద్ధతి

చ. పురుచిరశాస్త్రపాఠపరిశుద్ధవచస్కులు శిష్టదేయసు
స్థిరనిగమాగముల్గడుఁ బ్రసిద్ధులు నౌఘను లేన్నృపాలుచేఁ
బొలసిరొ లేమి యక్కొదవ భూపతిదే ఘను లైనవారిలే
మరసి పరీక్షకుండు వెల యల్పము సేసిన రత్నమల్పమే. 11

చ. కనఁబడ దెవ్వ రేఖలిమిఁ గైకొనివచ్చిన నిచ్చలున్ సుఖం
బెనయఁగఁ జేయు నర్థులకు నిచ్చిన హెచ్చు యుగాంతవేళలం
దును జెడ దట్టివిద్య యనునూత్నధనంబు గడించికొన్నవా
రిని సవరింప సేరనిప్రభృత్తులతోడ విరోధ మేటికిన్. 12

చ. అధిగతవేదశాస్త్రపరమార్థులఁ బండితు లైనవారి నీ
వధిప ! నిరాకరింపనల తల్పతృణోపను నీదులక్ష్మి యు

య్యధికుల నడ్డగింపఁగలఁడా మదవార్యసితోరుగండభా
స్కధరనిభేభరాజములకుం బిసతంతువ దేమి యడ్డమో. 13

చ. అలికమలాసనుండు మది నల్కవహించిన నేని యంచపై
లలితసరోజినీవనవిలాసనివాసము మాన్పఁగాఁ దా
బలియుఁడ నంచు దానిదగుపాలును నీరును నేర్పరించు నే
ర్పులఁ గలసుప్రసిద్ధయశము న్హరియించుటకు న్సమర్థుఁడే. 14

చ. జలకము గంధమున్ గుసుమచారుశిరోజములున్ భుజాంగదం
బులు శశిగౌరహారముఖభూషలు మర్త్యు నలంకరింప లే
వలర నలంకరించు విమలాంచితసంస్కృతవాణి యొక్కటే
పొలుపగు సొమ్ము లెల్లఁ జెడిపోవదు వాక్సుభూషణం బిలన్. 15

చ. నరులకుఁ గాంచి పెట్టినధనంబును జక్కనిదాఁపు శ్రీయశ
స్కరియును భోగభాగ్యసుఖకారిణియున్ గురుకోటికి న్మహా
గురువు విదేశబంధువును గూర్చినదైవము రాజవశ్యమున్
వెరవు సువిద్యయే ధర నవిద్యుఁడె పో పశువర్గ మిట్టిదే. 16

చ. క్షమ యది యున్న నేల కవచం బరి యేటికి క్రోధ మున్న దా
య మలయ నేల చిచ్చు పరమౌషధ మేల సుహృత్తు గల్గ మూ
ర్ఖమనుజుఁ డున్న నేల ఫణి ద్రవ్య మ దేల సువిద్య యున్న సి
గ్గమరిన సొమ్ము లేల కవితాఢ్యత గల్గిన రాజ్య మేటికిన్. 17

చ. పరిజనకోటిపై గరుణ బంధులపై మెంగమోట మల్పులం
దరతియుఁ బ్రీతి సాధుజనులం దిల ఱేనియెడ న్నయంబు తెం
పరులపయిన్ బుధాళియెడ నార్జవమున్ గురులందు నోర్పు బి
త్తరులెడ ధూర్తతం దెలుపు ధన్యులయందె తగు న్జగద్గతుల్. 18

చ. మతిఁ గలజాడ్యము ల్చెఱచు మాటల సత్యము గూర్చు మాన ము
న్నతి నెనయించుఁ బాపములు నాశ మొనర్చు మనంబున న్బ్రస
న్నత గదియించు దిక్కుల ఘనంబుగఁ గీర్తులు నించు సాధుసం
గతి యిఁక నేవి శేషములు గల్గఁగఁ జేయదు మర్త్యకోటికిన్. 19

చ. చతురమతిప్రసిద్ధియు వచఃపరిశుద్ధి ప్రబంధవర్ధన
స్థితికలనాసమృద్ధి రససిద్ధియుఁ గాంచి యగణ్యపుణ్యభా
గతులితకీర్తిదేహధరులై సుకవీశ్వరు లెయ్యెడ న్జరా
మృతిజనితోగ్రభీతులు వహింపక యిప్పుడు నున్నవా రిలన్. 20

శౌర్యపద్ధతి

ఉ. ఆకటఁ గ్రుక్కిన న్ముదిమి నంగము చిక్కినఁ గష్టదుర్దశ
లోఁకినఁ గాంచి దక్కిన నసువ్రజము న్జనుచున్న దస్సిన
నీఁక మదేభకుంభపదపీపిశితస్పృహఁ జెందుసింగ మ
ఱ్ఱాఁకట వాడుపు ల్మెసవునా యభిమాని మృగేంద్రుఁ డెయ్యెడన్. 21

ఉ. స్నాయువసాదు లల్పములు నంజుడు లే దది పంకదూష్య మా
హేయపుటస్థిఁ గుక్క భుజియింపుచు రంజిలుఁ దాన తృప్తునుం
బాఱుదు ప్రాప్తజంబుకము మాని మృగేంద్రము చించు నేనుఁగున్
డాయుదు రెల్లవారు కడు డస్సియుఁ శక్తికొలందికోరికల్. 22

ఉ. బలువిడి తోఁకఁ ద్రిప్పి పతిపాదము లానుచుఁ గ్రిందఁ ద్రాలుచు
న్వెలికిల నేలపైఁ బడుచు వేమఱు నో రుదరంబె చూపుచు
న్బలుకురు కుక్క కొక్కకడిఁ బెట్టరు ధీరతఁ జూచుచున్ మదా
వళము భుజించుఁ జాటుశతవాక్కులఁ బెన్గవణంబు లిమ్ములన్. 23

ఉ. ఎడతెగ కిట్లు సంసరణ మెల్లపుడున్ బరివర్తిలంగ నే
యొడ మృతిఁబొంది యెవ్వఁ డుదయింపఁడు పుట్టుక కేమి యెవ్వఁ డీ
పుడమి జనింపఁ దత్కులము భూరిసమున్నతిఁ జెందు వానిదే
యొడలును జన్మము న్బరువు లొక్కకచోఁ బడికోట్లు పుట్టవే. 24

చ. మాసరవాసనైకకుసుమస్తబకాకృతి రెండువృత్తుల
న్బూనిలు మానశాలి యగుప్రాజ్ఞుఁ డ జెట్లనఁగాఁ బురంబు దాఁ
జేసినసర్వలోకములఁ జెల్వుగ నాదలఁ దాల్ప నుండు న
య్యాసలు వాసిన న్దపసి యై వనసీమల నుండు నెమ్మదిన్. 25

ఉ. అలగురుభార్గవప్రభృతు లైదుగురు న్మరు వొంద వారిపై
నలుగక శీర్షమాత్రయుతుఁ డయ్యును జూడు విశేషవిక్రమే
చ్ఛలు గలరాహు దైత్యపతి చంద్రదినేంద్రులఁ బట్టు నిర్వర
జ్జలమునఁ బర్వవేళల యశంబున కింతె మహద్విరోధముల్. 26

ఉ. ఘనుఁ డహిభర్త భోగఫలకంబునఁ దాల్చు జగంబు లెల్ల నా
యన నలకూర్మరాజు చరమాంగమునఁ న్భరియించు నాగుణా
ఢ్యుని ధరియించు ఘోణిమణి యూనుఁ దదంగభరం బనాదృతి
న్వవధి యయారె యార్యులయుదారచరిత్రము లౌ విచిత్రముల్. 27

ఉ. ఆకటఁ దండ్రి క్లేశవశుఁడై కృశియింపఁగఁ గాంచుచున్న మై
నాకునకు న్బయోధిభువనంబులఁ గూలుట సర్వమా సడిం
జేకొనుకంటెఁ దృప్తసురశేఖరభూరిశిఖిస్ఫులింగకీ
లాకరభీకరోరుకులిశాహతిఁ జచ్చినఁ గీర్తి గల్గదే. 28

చ. కరముఁ బ్రకాశ మొందు రవికాంత మచేతన మయ్యుఁ జూచితే
యెఱబతికంబు కోప మొకయించుక భానుఁడు పాద మూఁదినన్
గలకటఁ జెందినట్లు అధికత్వర మండెడుఁ జండతేజమున్
బొరసినపూరుషుల్ పరులు పూని యొనర్చునవజ్ఞ లోర్తురే. 29

ఉ. సింగముగన్నయక్కొదము చిన్నది యయ్యు నభంగవాసనా
సంగతభృంగదానఝురసంఘములీమసగండరంగమా
తంగవిభంగభంగులకు దాఁకు బలాఢ్యులకున్ స్వభావ మీ
యంగు వయోవిశేషము పరాక్రమసంపదకున్ బ్రధానమే. 30

అర్థపద్ధతి

చ. కులము రసాతలస్థలిని గూలిన మంచిగుణం బధోగతిం
బొలసిన శీల మద్రితటభూమిని జాతి విదగ్ధ మైన ద్వి
ట్కులహరశౌర్యమందుఁ బిడుగుల్ పడినన్ గడు మేల్ ధనంబె కా
వలె నది లేనిచోఁ దృణలవంబులుగా గుణకోటు లిన్నియున్. 31

ఉ. వాఁడె కులీనుఁ డుత్తముఁడు వాఁడె రసజ్ఞుఁడు వాఁడె యార్యుఁడున్
వాఁడె బహుశ్రుతుండు మఱి వాఁడె గుణాఢ్యుఁడు వాఁడె వక్తయున్
వాఁడె సురూపి యంచు ధనవంతుని నందఱు నెంతు రెంతయుం
బోఁడిమి గాన సర్వగుణముల్ గనకాశ్రయభూతము ల్గదా. 32

చ. కుమతులయోచనన్ నృపతి కూటమిచే యతి లాలనన్ సుతుం
డమహితవిద్య విప్రుఁ డసదాత్మజుచేఁ గుల మల్పుచే సుశీ
లము త్రప హాలచేఁ గృషి యలక్ష్యతఁ జెల్మి ప్రవాసవృత్తి వి
య్య మరతి దుర్ణయాప్తి సిరి యర్థము లీవిఁ బ్రమాదతన్ జెడున్. 33

చ. అనుపమదానభోగవిలయంబు లన న్దగు మూఁడుమార్గముల్
దనరు ధనంబునం దది యుదారమతిన్ మనుజుం డెఱింగి దా
ననుభవి గావలెన్ బుధుల కర్థుల కీవలె లేక మూఁడయిం
టనె పెనుఁగాంతు దాఁప నది దక్కఁడు మూఁడవత్రోవఁ గైకొనున్. 34

ఉ. శాణవిలీఢరత్న మరిసందళితాంగజయోధ్యుఁడున్ మద
క్షీణగజంబు నిర్జలవిశీర్ణ సైకతశారదాపగా
శ్రేణి కళావశిష్టశశి చెల్వనిచే రతిఁ జిక్కుబాల వి
శ్రాణనలీలఁ బేదగిలురాజులు మింతురు కార్శ్య మొందియున్. 35

ఉ. చేరఁడుగంజికోస మెరుచెంగటి కేఁగుచు డస్సి యున్నవాఁ
డే రమఁ జెంది వెన్క జగ మెల్లఁ దృణంబుగ నెంచు నర్థముల్
మీఱినయందునన్ దుదను లేక యణంగినయందున న్నరున్
జేరును బెక్కవస్థలు గృశించుట మించుట దాన నే కదా. 36

ఉ. తడవ నిబద్ధి యొక్కపుడు దబ్బఱ యొక్కెడ నిష్ఠురోక్తు లొ
క్కెడఁ బ్రియవాద మొక్కపుడు హింస యొకప్డు దయాళుభావ మొ
క్కెడ ధనకాంక్ష యొక్కపుడు నిచ్చుట లొక్కెడ వెచ్చ మొక్కెడన్
గడన యొకప్డుగా గణికకైవడి నా నృపనీతి నైకతన్. 37

చ. ఇల యను ధేనువు న్పిదుక నిచ్చ జనించినయేని రాజ నీ
వెలమిని దూడఁ బెంచినటు లెప్పుడు లోకముఁ బ్రోవుమయ్య నీ
వలన జనంబు లెస్స యయి వర్ధిలుచుండినఁ గల్పవల్లి యో
బలె సకలేప్సితార్థఫలవర్గము లీధర యీనకుండునే. 38

ఉ, భూరితరాజ్ఞ కీర్తియును భూసురరక్షయుఁ బాత్రదాత యై
మీఱుట భోగ మొందుటయు మిత్రులఁ బ్రోచుట నాఁగ నొప్పునీ
యాఱుగుణంబు లేనృపులయందు రహింపవో వారి నూరకే
యాఱడిఁ గొల్వ నేల గలదా ఫల మాశ్రితకోటి కెంతయున్. 39

చ. వనజభవుండు మా నొసట వ్రాసిన దెంతయొ యంత కొంచెమో
ఘనమొ సురాద్రి నున్న మరుఘట్టముఁ జేరిన వచ్చు హెచ్చు రా
దనఘ వృథావ్యథ ల్గనకు మాఢ్యులచెంత ధరించు ధైర్య మా
నిన ఘటి కెచ్చునే జలము నీరధి ముంచిన నూత ముంచినన్. 40

దుర్జనపద్ధతి

ఉ. కారణ మింత లే కొకరిఁ గాంచినఁ గిన్క వహించు టాత్మని
ష్కారుణికత్వ మొందు టొరుకాంతఁ దలంచుట లన్యవిత్తము
ల్గోరుట బంధులు న్సుజనుల న్గను మేలు సహింప కుండుటల్
క్రూరవిచారు లౌనరులకున్ మృష గాదు స్వభావసిద్ధముల్. 41

చ. లలితకళావిలాససమలంకృతుఁ డైనను దుర్జనుండు చెం
తల వసియింపఁగాఁ దగఁ డనర్హుఁడు వానిఁ ద్యజింపనే తగున్
గలితనవారుణారుణధగద్ధగితోరుఫణామణిప్రభల్
గల దని చెంత నున్న భయకంప మొనర్పదె సర్ప మేరికిన్. 42

చ. త్రప జడవృత్తి సద్వ్రతము దంభము శుద్ధత మైదుబంటు ని
ష్కృపుఁడు శూరుండు బుద్ధి ప్రియరీతులు పల్కుట దైన్యవృత్తి తే
జపుఁబస గర్వ మాస్థిరుఁ డశక్తుఁడు వక్త బహుప్రజల్పుఁ డం
చెపుడును నింద సేయు ఖలుఁ డేసుగుణం బిఁక వాఁడు మెచ్చునో. 43

చ. అవగుణ మేల లోభ మెనయన్ గొలు వేటికి గొండె మున్న స
త్యవచన మున్న నేల తప మాత్మశుచిం గనఁ దీర్థ మేల మే
లవుసుజనత్వ మేల సుగుణాళిమహత్త్వమె చాలు సొమ్ము లే
ల విభవ మేల విద్య ప్రబలన్ సడిఁ జెందిన మృత్యు వేటికిన్. 44

చ. పగలిటఁ గాంతి లేనిశశి పాయము దీఱినభామ పద్మలిం
దగులమి రిత్త యౌకొల నవక్షరరూపవదాస్యమున్ ధనా
శ గలప్రభుండు లేమి ననిశంబుఁ గృశించుబుధుండు భర్తయో
లగమున నుండునూచకుఁ డిలన్ విడఁగూడని సప్తశల్యముల్. 45

ఉ. ఆతతచండకోపదహనాత్మయురాత్మకటాత్ము లైనధా
త్రీశుల నేతలందుఁ గలడే తనవారను ప్రీతి తప్పినన్
ఘాతయు సేయఁజూతు రధికత్వర ముండెడువహ్ని వ్రేల్చుచో
హోత నటంచు నంటుకొన నోరిచి శీతలవృత్తిఁ జూపునే. 46

ఉ. ఊరక యున్న మూఁగ వచనోద్ధతిఁ జూపిన గొంటు చేరువన్
జేరిన దంట దవ్వుల వసించినచో నసమర్థుఁ డోర్పుతో
నోరిచికొన్న భీరుఁడు దురుక్తులు సైఁచిన జాతిహీనుఁ డం
చాఱడిఁ బెట్టు రాజు వశమా నృపసేవ యగమ్య మేరికిన్. 47

చ. సకలబలావళిన్ బ్రియ మెసంగ బ్రకాశ మొనర్చి హెచ్చి పా
డికిఁ జొరర్త్రక తామును ఘటించినదుష్టతమాధమక్రియా
ప్రకరము లన్నియున్ మఱచి భాగ్యముచే సిరిఁ జెంది సర్వదూ
షకుఁ డగుదుష్టదృష్టిఁ బడి సౌఖ్యము లెవ్వరు గందు రిమ్మహిన్. 48

ఉ. హెచ్చిలుఁ దొల్తఁ బిమ్మట క్షయించును లేపటిపూఁటనీడ నాఁ
గుచ్చితుచెల్మి దొల్తఁ గడుఁగొంచెమ యై మఱి మీఁద హెచ్చుచున్
వచ్చు వివేకిమచ్చిక ధ్రువంబుగ మాపటిపూఁటనీడ నా
నిచ్చలు నిత్తెఱం గెఱిఁగి నెయ్యము సేయఁదగు న్వివేకితోన్. 49

ఉ. నీరముఁ బూరి సంతసము నిచ్చలు జీవన మై పొసంగ నె
వ్వారికిఁ గీడు సేయక ప్రవర్తిలు మీనమృగార్యులందు ని
ష్కారణవైర మూనెదరు కష్టులు దాశకిరాతసూచకుల్
వారిజగర్భుకట్టడరయి వారిదయారహితస్వభావమౌ. 50

సుజనపద్ధతి

చ. పరగుణరీతిఁ బ్రీతి గురుపట్ల వినీతి బుధాప్తివాంఛయున్
దఱచుగ విద్య నాస్థయు సధర్మిణిపై రతి లోకనిందలన్
వెఱపు శివార్చభక్తి మతి నిగ్రహశక్తియు దుష్టసంగమం
దరతియుఁ గూర్చి యొప్పెడుమహాత్ములఁ గూర్చి నమస్కరించెదన్. 51

ఉ. ఆపదలందు ధైర్యము మహాభ్యుదయంబున నోర్పు బ్రౌఢవా
చాపటిమంబు రచ్చలను సంగరరంగమున న్పరాక్రమా
టోపము కీర్తి నిచ్ఛయుఁ గడున్ వ్యసనంబు శ్రుతిన్ దలిర్ప బ్ర
జ్ఞాపరు లొప్పుచుందు రివి సాజము లై తమయందుఁ బొందఁగన్. 52

చ. కరమున శ్లాఘ్యదాన మెసఁగన్ దల శ్రీగురుపాదవందనం
బొరయ ముఖంబు సత్వరమఁ బూన జయాస్పదవృత్తి బాహులన్
మెఱయ మహాచ్ఛవృత్తి మది మించ శ్రుతంబు శ్రుతిద్వయిన్ దగన్
సిరులు వినావిభూషలుగఁ జేయుదు రీగుణముల్ మహామహుల్. 53

చ. ఒకరిధనంబుఁ గోర కనృతోక్తులు పల్కక వధ్యు నైనఁ జం
పక తగువేళ నీవి కలమాత్రము మానక నన్యుఁ గూర్చి ప
ల్కక గురుభక్తి వీడ కతికాంక్షల గూడక భూతమైత్రిఁ బా
యక నరుఁ డున్న మంచి తెరువంచు శ్రుతుల్ స్మృతు లెంచు నెప్పుడున్. 54

ఉ. సంపదఁ గన్నవేళ గుణశాలు లచిత్తము గ్రూరవృత్తి వ
ర్తింపక నూత్నపల్లవశిరీషసుమోత్పలకోమలస్థితిన్
సొంపు వహించు నాపదలు సోఁకినవేళ విశాలశైలని
ష్కంపతటస్థలస్ఫురదఖండశిలాకృతిఁ గర్కశంబగున్. 55

చ. నయగతిఁ బ్రీతి ప్రాణములు నాశిలినన్ మలినత్వ మింతలే
మియు ఖలు లన్నఁ జేరమియు మిత్రుల నొచ్చియు వేడఁబోనియు
నిక్కయు వెతలందుఁ దాల్మియు మనీషులజాడ మెలంగుటల్ బుధా
శయములు కత్తిమీఁదిపెనుసాము లి వెవ్వరిచేత నేర్చిరో. 56

ఉ. ఎంతయినన్ సుగుప్తముగ నిత్తురు సజ్జను లిల్లుఁ జేరఁ బూ
జింతురు ప్రీతిఁ జేసినది చెప్పరు మేల్ సభ నెంతు రన్యు మె

ప్పిం దన కొగ్గడింతు రనయింతురు శ్రీ గలగర్వ మంచిత
స్వాంతులు కత్తిమీఁది పెనుసాము లి వెవ్వరిచే నెఱింగిరో. 57

చ. బలువుగఁ గ్రాఁగునయ్యినుముపైఁ బడుతోయకణంబు నాశిలున్
బొలుపరి తామరాకుపయి ముత్యముఱూపున నిల్చుఁ గొంతసే
పల జలబిందువే యుదధియందలిశుక్తిని వ్రాలి ముత్య మై
మలరును దత్సమం బధమమధ్యమసత్తమసఖ్యముల్ క్రియల్. 58

చ. తగునడవళ్లఁ దండ్రికి ముదం బొదవించినవాఁడె పుత్త్రుఁడున్
మగనికి సంతసం బెసఁగ మక్కువఁ జూపినదే పురంధ్రి ప్రే
మ గలిగి కల్మిలేముల సమంబుగ వర్తిలువాఁడె మిత్త్రుఁడీ
ముగ్గురు లభింతు రచ్ఛమతి మున్ సుకృతంబు లొనర్చువారికిన్. 59

చ. ఒరులకు నమ్రులై ఘనత నొంది పరస్తుతి నాత్మసద్గుణ
స్ఫురణ వెలార్చి యన్యుపనిఁ బూనియు స్వార్థములు న్వహించి ము
ష్కరులదురుక్తిసూక్తు లతిశాంతిని మార్చి తదార్తికారులై
యరు దగుచర్యల న్మెఱఁగునార్యులు పూజ్యులుగారె యేరికిన్. 60

పరోపకారపద్ధతి

చ. ఫలములఁ బిక్కటిల్లియును బాదపముల్ గను నమ్రభావమున్
జలధరపంక్తి దవ్వుల నెసంగియు నమ్రత నిచ్చు దోయముల్
గలిమిఁ జెలంగియున్ ఘనులు గర్వముఁ జెందక యుందు రింతయున్
దలఁపఁ బరోపకారు లగుధన్యుల కెన్న స్వభావకృత్యముల్. 61

చ. చెవు లురుకుండలద్యుతులచేతను గాదు శ్రుతి న్వెలుంగు ర
త్నవలయయుక్తిఁ గాదు కయి దానముచేఁ జెలఁగున్ దయామతిన్
సవు రగువారిదేహములు చందనకుంకుమ చర్చచేతఁ గా
దవనిఁ బరోపకారమహిమాతిశయంబునఁ జాల శోభిలున్. 62

చ. జలజపరంపరన్ సురుచిసంపద నింపు నినుండు కైరవో
త్పలనికరంబుల న్గరము భాసిలఁ జేయు సుధాంశుఁ డంబుదా
వళి తనయంతఁ దాఁ గురియు వర్షము హర్షముఁ జెంద లోక మి
ట్లలఘుమతుల్ స్వయంగతపరారహితుల్ సుకృతుల్ దలంపగన్. 63

చ. ఒరులపనుల్ ఘటింతురు నిజోద్యమముల్ ద్యజియించి యుత్తముల్
పరులపనుల్ స్వకార్యములఁ బాయక పూనుదు రుర్వి మధ్యముల్
పరహితముల్ నిజాగ్రరతి భగ్న మొనర్తురు మర్త్యరాక్షసుల్
పరహిత మూరకే చెఱచువారు లెవ్వరొ తోఁప దాత్మకున్. 64

ఉ. పాపము సేయనీఁడు హితపద్ధతిఁ గూర్చు రహస్య మాపనుల్
దాఁపను జూచు సద్గుణవితానము నంద తెలుంగ నెంచుఁదా
నాపద వచ్చిన న్విడువఁ డక్కఱవేళల నిచ్చుఁ దీర్చు సం
తాపము మంచిమిత్రుఁ డని తద్గుణముల్ బుధు లెంతు రెంతయున్. 65

చ. తనుఁ గలసెన్ జలంబు అని దానికిఁ బాల్ స్వగుణం బొసంగి వెం
టనె యది గావఁగాఁ బడునెడన్ జల మోర్వక కాఁక నింకె న
య్యనుఁగువిపత్తు సైఁపక మహాగ్నిఁ బడంగఁ దొడంగెఁ బాలు గ్ర
క్కున జలమంతలోఁ గలయఁ గ్రమ్మఱె నిట్టివి సాధుమైత్రులున్. 66

ఉ. ఇందె శయించినాఁడు కమలేశ్వరుఁ డిందె వసించెఁ దద్విప
ద్బృందము లిందె చెందె శిఖరిచ్ఛటలున్ శరణంబు వాడబం
బుం దగ నిందె యుండె ఘనపుష్కలముఖ్యము లున్న వద్దిరా
యెందునుఁ గాన మెంతబరు వీజలధీంద్రుని మేలు పూనెడిన్. 67

ఉ. ఆతతలోకధారిచరమాంగలసత్కమఠేంద్రుఁ డొక్కఁడే
జాఁతుడు జన్మ మన్న ధ్రువజన్మమె సద్గ్రహచక్రవర్తన
స్వీకృతక్రిందమీఁద హితశీలురు గానిజనుల్ వృథాభవా
బ్జాతభవాండభాండఫలజంతుసముల్ మృతజాతులేటికిన్. 63

ఉ. ఆస నడంపు మాను క్షమ యానతు గర్వము నాడు సత్యమే
దోసము సేయఁబోకుము బుధు ల్చనుత్రోవ నిపొమ్ము విద్వదు
ల్లాస మొనర్పు మాగ్రరిపులన్ సమియింపు వహింపు కీర్తి సం
త్రాసులఁ బ్రోవు సద్గుణము దాఁపు మివేఁ కద సాధుకృత్యముల్. 69

చ. మనసులు వాక్కులంగములు మానితపుణ్యసుధాప్రపూర్ణతం
దనర నిజోపకారు లుదితత్రిజగజ్జను లై పరు ల్పరిం
చినపరమాణుమాత్రగుణశీలము లద్రులు చేసి హర్షతో
యనిధుల నోల లాడుచు మహామహు లుందురు కొంద ఱిద్ధరన్. 70

ధై ర్య ప ద్ధ తి

చ. అసురులు వార్ధి ద్రచ్చునెడ నం దుదయించినరత్నపాళి హ
ర్షము గన రాహలాహలవిషంబున భీతి వహింప రాత్మ న
య్యమృతముఁ గన్నదాఁక విడ రప్పని రే తెఱఁగైన ధీరస
త్తములు సునిశ్చితార్థ మవుదాఁకఁ బ్రయత్నము మాననేర్తురే. 71

ఉ. ఊనిన నేడ విఘ్న మగునో యని నీచులు భీతిఁ గార్యమే
పూనరు మధ్యముల్ తొలుతఁ బూనియుఁ బూనక విఘ్నమైనచో

మానుదు రెన్నివిఘ్నములు మాటికి వచ్చిన నెంత నొచ్చినన్
మానరు తాము పూనినపనుముచితకార్యము ధీరమానసుల్. 72

చ. ఒకయెడ భూమిసే పరుఁడు నొక్కెడఁ బాన్పున నుండుఁ గూర లే
కొకయెడ మెక్కు లోఁగొను రసోదన మొక్కెడ బొంతఁ బూనుఁ బై
నొకయెడఁ గట్టు దుప్పటము లొక్కెడఁ గార్యభరార్థికిన్ మన
స్వికిఁ గలదే సుఖాసుఖవిశేషవిభాగణనాప్రసంగముల్. 73

ఉ. నీతు లెఱుంగువారు తమ నింద ఘటించిన నెంచినన్ మహా
భూతులు పాయ కున్న నవి పోయినఁ జావపుడైనఁ గల్పసం
ఘాతవిరామకాలములఁ గల్గినఁ గల్గెడుఁ గాకొకప్పుడున్
నీతిపథంబునం జెదర నేరరు ధైర్యరమాధురంధరుల్. 74

చ. యువతికటాక్షవీక్షణశరోద్ధతి ప్రక్కలుగా కురుక్రుధా
పవనసఖోపతాపములఁ బాకము చెందక లోభపాశము
న్దవులక దుర్వ్యథాస్పదపృథగ్విషయాశల గాసిఁ బొందకే
యవిరళపుణ్యబుద్ధిఁ దగునాతఁడు గెల్చు సమస్తలోకముల్. 75

ఉ. ఎంతదురంతచింత ఘటియించియు ధీరునియంతరంగసం
క్రాంతనితాంతధైర్యరమ గ్రాఁప నశక్యము ప్రజ్వలచ్ఛిఖా
వంతు నొకింత క్రిందుగను వంచిన వంపఁగవచ్చుఁ గాక దు
ర్దాంతతదంతరస్ఫురదుదగ్రశిఖావళి వంపఁగూడునే. 76

చ. హిమగిరితుంగశృంగమున కెక్కి తదుగ్రతటస్థలంబునన్
దుమికిన మేలు తద్విషమదుష్టశిలాహతి మేను వ్రయ్యలై
నమిలియు మేలు వ్యాళరదనంబునఁ గే లిడుకొన్న మేల్ శిఖిం
గుమిలిన మే లటంచు ననఘుల్ విడఁజాలరు శీలసంపదన్. 77

చ. జ్వలనుఁడు తోయ మా జలధి స్వల్పపుఁగాలువఁ బోలుఁ గొంచె మా
శిల యగుఁ గాంచనాచలము సింహము లేడి యగున్ మహోరగం
బలరులదండ యౌ విషముఁ ద్రావ సుధారస మౌ జగద్ధితా
కలితసుశీలమేఘుని కాయమునం దగు సట్టిమేలికిన్. 78

చ. అసదృశసద్గుణాస్పదయు నార్యయు నిర్మలచిత్తయైన త
ల్లి సరిగఁ జూచి లజ్జ విడలేక భరించిన సూనృతవ్రత
...సనులు దీవ్రతేజులు నిజానుచరుం బయినన్ సుఖంబుగా
...నో పుకూరు మానఁగలేరు కృతప్రతిజ్ఞలన్. 79

...్యము పొగడ్తకుఁ బూనమి బల్మి కోర్చుట
...రుణ వినయదృష్టి ధనాప్తిఁ బాత్రదానమ...

యలుఁగమి సత్తపస్యకు మహాప్రభువృత్తికిఁ దాల్మి ధర్మిక
చ్ఛలతవిభూషణంబు అగు సర్వగుణాఢ్యము శీలమే సుమీ. 80

దైవపద్ధతి

చ. గురుఁడు ప్రబోధకుం డశని ఘోరపువా లమరుల్ స్వసైనికుల్
పురి దివి దంతి యభ్రకరి పోర సహాయుఁడు దైత్యభేది, యి
ట్లరు దగుబల్మి గల్గియు బలారి బలా రిపుధాటి కోడఁడే
శరణము దైవమే పురుషశక్తి వృథా యది యేల కొల్వనే. 81

చ. అసువుల నాస గ్రుంగఁ దను వంతయుఁ బెద్ద మునుంగ నింద్రియో
ల్లసన మణంగ నాఁకట నలంగుచు నోటన రేయి యెల్క బె
ట్టెసరఁగఁ దానపడ్డలరి డిగ్గన లోఁగొను భోగి తత్పథన్
వెసఁ జను దైవ మిచ్చు క్షయవృద్ధుల స్వస్థత నుండుఁడీ జనుల్. 82

ఉ. లేవడిఁ బొందియున్ వెతల లీనతఁ బొందియు లేచు గ్రక్కునన్
దైవబలంబునన్ బుధుఁ డుదారతఁ గందుకవృత్తి హత్తి దు
ర్భావుఁడు తద్విధంబున విపద్దశ వచ్చిన నొచ్చి సాశిలున్
లేవక మంటిముద్ద ధరణిం బడి యట్టె యణంగుకైవడిన్. 83

చ. వడి నెద రెండ బట్టతలవాఁ డొకఁ డెండను నెత్తి మండ నల్
గడలను నీడచోటరసి కానక దవ్వుల తాటిచెట్టు గ
న్పడఁ జని క్రింద నిల్వ నలపండు పడన్ దల బ్రద్దలయ్యె నె
య్యెడలకుఁ జన్న దైవహతు నించుక డించక ముంచు నాపదల్. 84

చ. గజభుజగంబులం బలుఖగంబులఁ గట్టుట సూర్యచంద్రులన్
గజిబిజి చేసి దుర్గ్రహము క్రౌర్యమున న్గబళించి యేఁచుటల్
బుధావళు లౌమహాత్ములు దరిద్రత వేఁగుటఁ జూచి యయ్యయో
నిజగతి నెంత చేసె నతినిష్ఠురదైవ మటంచుఁ గుందుచున్. 85

చ. సరసగుణాద్యశేషగుణసంపద నిల్వ నిధాన మౌ మహా
పురుషశిఖామణిన్ భువికి భూషణరాజముగా సృజించి య
త్తటి క్షణభంగురంబుగను దాని నొనర్చినయేని యేటి నే
ర్పరి విధి యాతఁ డూనినయపండితభావము కష్ట మక్కటా.

చ. అతులసుధారసైకనిధి యై సకలౌషధు లేలునాథుఁ డై
శతభిషగన్వితోద్గమనసంభృతుఁ డై శివమౌళిభాగలం
కృతిమణి యై వెలుంగుశశి యెప్పుడుఁ బాయఁడు రాజయక్ష్మ [illegible]
[illegible]రల కైనను దాఁట నలంఘ్యమే కదా.

చ. హతవిధి యన్కులాలవరుఁ డాత్మ యనం దగు మృత్తికన్ బలో
ద్ధతిఁ గొని ముద్దఁజేసి వ్యథ యన్ పృథుచక్రముఁ జేర్చి యాపదు
న్నతఘనదండఘాతన మనంబును బల్మిఁ ద్రిప్పుచున్న వాఁ
డతఁ డిఁక నేమి సేయునొ కదా చెలికాఁడ యెఱుంగ నేమియున్. 88

చ. చెడుపను లూనిరే యలఁతిఁ జెందెద వీయుడియాస మాను మే
జడనిధి యాపదల్ పెనిచి సాధులధైర్య మడంపఁ బూనినన్
జెడక దది కల్పసంక్షయవిశీర్ణ నిజక్రమపర్వతంబులో
యడఁకఁగ నింకఁ జేయఁగ నవార్యపయోధులొ యా మహాత్మకుల్. 89

చ. పతివిధి యేమి యెవ్వరికిఁ బ్రాప్త మొనర్చునొ వచ్చు నంతయే
యతనికి నీచసంశ్రయమహాశ్రయముల్ గణి గావు సర్వది
క్పరితతులు నిండి మేఘములు ప్రత్యహముం గురియంగ నే యభీ
ప్సితములు గల్గె ద్విత్రిజలబిందువులే కద చాతకాళికిన్. 90

ఉ. అంబుజబాంధవుం డహరహంబును దగ్గతి వారిఁ గూడి యే
యంబరఖండ మూని తిరుగాడుచునుండును గ్రుంకుఁ బాఁకఁ న
య్యంబరఖండ మొందియె సుధాంశుఁడు ద్రిమ్మరు రాత్రు లెల్ల దై
వంబె ఘటించినన్ గడపవచ్చునె దుర్గతి యెంతవారికిన్. 91

కర్మపద్ధతి

ఉ. ఆనతి సేతునో సురల కయ్యమరుల్ హతవిధ్యధీనులే
యా నిఖిలైకవంద్యుఁ డజుఁ డాతఁడు కర్మఫలప్రదుండె క
ర్మానుగుణంబు తత్ఫల మజాదులచే నగు నేమి పద్మజుం
డేనియుఁ గర్త కాఁడు ప్రభు వింతకుఁ గర్మము గాన మ్రొక్కెదన్. 92

చ. నెఱి నజు నండభాండకృతి నేమపుఁ గుమ్మరిఁ జేసె నెద్ది శ్రీ
హరిని దశావతారగహనాప్తిని సంకటపెట్టె నెద్ది శం
కరునిఁ గపాలపాణిపుటకంబున భిక్షకుఁ జొన్పె నెద్ది భా
స్కరు దివిఁ ద్రిప్పు నెద్ది యలకర్మముఁ గూర్చి నమస్కరించెదన్. 93

చ. కొఱగను సాధుగా మొఱకుఁ గోవిదుగా నలి మిత్రుగా నగో
చరము సుగోచరంబుగ విషం బమృతంబుగఁ జేయు నెద్ది యా
స్థిరతరసత్కృతిన్ భగవతిన్ భజియింపు మభీష్టసిద్ధి కో
నరనుత మానితామితగుణంబుల నేల వృథాస్థఁ జెందఁగన్. 94

చ. సురుచిరకర్మ మున్నపుడు సున్నపుమిద్దెలు చిన్నప్రాయపు
న్దెఱవలు తెల్ల నాగొడుగునీడల హెచ్చిలు లచ్చియు న్నిరం

తర మయినట్టు లుండు నది తప్పిన నెంతయుఁ గంతుసంగరాం
తరతంతు మౌక్తికవితానగతిన్ వితతయై పడిన్ జెడున్. 95

చ. గుణ మగుణంబు నైనక్రియ గోరి యొనర్పఁగఁ బూనుపండితా
గ్రణి మును మున్నె చేయఁదగు కర్మముపాకము నిశ్చయించి ని
ర్వాణమతి చేయఁజెల్లు శుభసత్క్రియ లెంచక చేసినన్ దదు
ల్బణఫల మబ్బుదాఁకఁ గృతిపాకము హృద్గతి నేర్చు శల్యమై. 96

చ. జననము కర్మభూమి గని సత్క్రియ లేనిజడుండు చందనేం
ధనముల నువ్వుపొట్టు తలసంపుఘటంబున వండువాఁడు కాం
చనహల మూని క్షోణి దివసప్రభుదూదికి దున్నువాఁడు పా
య నటికి కప్పూరంపువెలుఁ గారిగచేనికిఁ బెట్టువాఁ డగున్. 97

చ. సుమహితరూపమున్ గులము శుద్ధశీలము విద్యయున్ బ్రయ
త్నము గలరాజసేవ విదితంబులె నిక్కము పూర్వజన్మపు
ణ్యములఁ జనించుసంచితసమంచితభాగ్యములే ఫలించుఁ గా
లమున ఫలించువృక్షములలాగున సత్యము మర్త్యకోటికిన్. 98

చ. జలముల మున్గఁగాక సురశైలము పైకొనఁగాక శత్రులన్
గెలుపుర సేయుఁగాక కృషి బేరము సేవలు సేయుఁగాక వి
ద్య లెఱుఁగాక పక్షివలె నభ్రగతిన్ జనుఁగాక యెంత గా
సిలినను రాదు రానిది గృశింప దవార్యము కర్మపద్ధతిన్. 99

చ. అడవుల నైనఁ దోయముల నైన విరోధులలోన నైన మం
డెడుదవమధ్యమం దయిన నీరధి నైన మహాద్రినైన నె
క్కడ నయినన్ బ్రమాదగతిఁ గాంచిన నిద్ర వహించినన్ భరం
పడి విషమస్థితుం డయినఁ బ్రాక్సుకృతంబులె ప్రోచు మర్త్యునిన్. 100

ఉ. ఘోరవనంబు పట్టణ మగున్ జను లెల్ల స్వకీయు లౌదు రి
ద్ధారుణి యంతయున్ ధననిధానమణీగణపూర్ణ యై తగున్
భూరితరైకసత్క్రియలు పూర్వభవంబునఁ జేసి యున్నటం
గౌరవ మొందు ధన్యులకుఁ గావున ధర్మము సేయఁగాఁ దగున్. 101

చ. ఉరుగుణయోగి భర్తృహరి యోగి చమత్కృతి సంఘటింపఁగాఁ
గరముఁ దనర్చునీతిశతకం బది పట్టి తెనుంగుబాసచేఁ
దిరముగఁ జెప్పెఁ బుష్పగిరితిమ్మన చంపకమాలికాపరం
పరలు శివాంఘ్రిపూజలుగఁ బండితు లెంతయు సంతసింపఁగన్. 102

నీతిశతకము సమాప్తము.

శ్లోకానుక్రమణిక.

శ్లోకారంభము.	శతకము.	శ్లోకసంఖ్య.	శ్లోకారంభము.	శతకము.	శ్లోకసంఖ్య.
అకరుణత్వ మకారణవిగ్రహః	నీతి	42	ఆవాసః కిలికిఞ్చితస్య	శృంగా	×3
అగ్రేగీతం సరసకవయః	వైరా	66	ఆవాసః క్రియతాం గాఙ్గే	"	38
అచ్ఛాచ్ఛచన్దనరసార్ద్ర	శృంగా	87	ఆశానామనదీమనోరథ	వైరా	10
అజానన్దాహాత్మ్యం పతతు	వైరా	18	ఆసంసారాత్త్రిభువనమిదం	,,	81
అజ్ఞస్సుఖమారాధ్యః	నీతి	3	ఆసారేణనహర్మ్యతః	శృంగా	95
ఆదర్శనే దర్శనమాత్ర	శృంగా	22	ఇతఃస్వపితి కేశవ	నీతి	68
అధిగత పరమార్థాన్	నీతి	14	ఇతో విద్యుద్వల్లీ విలసిత	శృంగా	93
అపసరసఖే దూరాదస్మాత్	శృంగా	51	ఇద మనుచిత మక్రమశ్చ	,,	27
అభిమతమహామానగ్రన్థి	వైరా	22	ఇమే తారుణ్యశ్రీనవపరిమలాః	,,	19
అభుక్తాయాం యస్యాం క్షణమపి	,,	58	ఇయం బాలా మాం ప్రత్యనవ	,,	63
అమీషాం ప్రాణానాం తులిత	,,	5	ఇహాహి మధురగీతం	,,	55
అమ్భోజినీవనవిహార	నీతి	15	ఉత్ఖాతం నిధిశఙ్కయా	వైరా	3
అయమమృతనిధానం నాయకో	,,	88	ఉద్భాసితాఖిలఖలస్య	నీతి	43
అర్థానామీశిషే త్వం వయమపి	వైరా	52	ఉద్వృత్తః స్తనభార ఏష	శృంగా	15
అర్ధం సుప్త్వా నిశాయాః	శృంగా	96	ఉన్మత్తప్రేమసంరమ్భా	,,	75
అవశ్యం యాతారశ్చిరతర	వైరా	12	ఉన్మీలత్త్రివలీతరఙ్గ	,,	49
అశ్నీమహి వయం భిక్షా	,,	55	ఉపరిఘనం ఘనపటలం	,,	92
అసారాస్సన్త్వేతే విరతి	శృంగా	35	ఉరసి నిపతితానాం	,,	25
అసూచీసంచారే తమసి	,,	94	ఏకాకీ నిఃస్పృహః శాన్తః	వైరా	89
ఆక్రాన్తం మరణేన జన్మ	వైరా	32	ఏకో రాగిషు రాజతే	,,	17
ఆజ్ఞాకీర్తిః పాలనం	నీతి	40	ఏతస్మాద్విరమేన్ద్రియార్థ	,,	63
ఆదిత్యస్య గతాగతై	వైరా	43	ఏతాశ్చలద్వలయసంహతి	శృంగా	8
ఆధివ్యాధిశతైర్జనస్య	,,	38	ఏతే సత్పురుషాః పరార్థ	నితి	65
ఆమీలితనయనానాం యః	శృంగా	26	ఐశ్వర్యస్య విభూషణం	,,	81
ఆయుః కల్లోలలోలం	వైరా	30	కదర్థితస్యాపి హి ధైర్య	,,	77
ఆయుర్వర్షశతం నృణాంపరి	,,	49	కదా వారాణస్యామమరతటినీ	వైరా	87
ఆరంభగుర్వీ క్షయిణీ	నీతి	50	కరే శ్లాఘ్యస్త్యాగః శిరసి	నితి	54
ఆవర్తః సంశయానామవినయ	శృంగా	45	కశ్చుమ్బతి కులపురుషో	శృంగా	59

శ్లోకారంభము.	శతకము.	శ్లోకసంఖ్య	శ్లోకారంభము	శతకము.	శ్లోకసంఖ్య
కాన్తాకటాక్షవిశిఖా	నీతి	76	చుమ్బన్తోగణ్డభిత్తీ	శృంగా	99
కాన్తేత్యుత్పలలోచనేతి	శృంగా	41	చూడోత్తంసితచన్ద్రచారు	వైరా	1
కామినీకాయకాన్తారే	,,	53	చేతశ్చిన్తయమారమాంసకృధి	,,	65
కింవేదైఃస్మృతిభిః	వైరా	71	ఛిన్నోపిరోహతితరుః	నీతి	8[illegible]
కిం కన్దర్పశరం కదర్థ	శృంగా	6[illegible]	జయన్తితే సుకృతినో	,,	21
కింకన్థాః కన్దరేభ్యః ప్రలయ	వైరా	25	జల్పన్తి సారమన్యేన	శృంగా	50
కింగతేన యదిసాన	శృంగా	66	జాడ్యంహ్రీమతిగణ్యతే	నీతి	44
కిమిహబహుభిరుక్తైః	,,	39	జాడ్యంధియోహరతి	,,	20
కుఙ్కుమపఙ్కకలఙ్కితదేహా	,,	9	జాతఃకూర్మస్సఏకఃపృథు	,,	69
కుసుమస్తబకస్యేవద్వయీ	నీతి	26	జాతిర్యాతురసాతలం	,,	32
కృచ్ఛ్రేణామేధ్యమధ్యే	వైరా	37	జాత్యన్ధాయచదుర్ముఖాయ	శృంగా	57
కృమికులచితం లాలాక్లిన్నం	నీతి	9	జీర్ణాఏవమనోరథాశ్చహృదయే	వైరా	83
కృశఃకాణఃఖఞ్జః శ్రవణ	శృంగా	78	తపస్యన్తస్సన్తః	,,	76
కేయూరాణి నభూషయన్తి	నీతి	16	తరుణీవేషోద్దీపిత	శృంగా	90
కేశాస్సంయమినః శ్రుతే	శృంగా	18	తస్మాదనన్తమజరం	వైరా	6[illegible]
కేశానాకులయన్దృశో	,,	100	తస్యాః స్తనౌ యదిఘనౌ	శృంగా	18
కౌపీనం శతఖణ్డజర్జరతరం	వైరా	91	తావదేవకృతినామపి	,,	80
క్వచిత్పృథ్వీశయ్యః క్వచిదపి	నీతి	74	తావదేవామృతమయీ	,,	43
క్వచిత్సభ్రూభఙ్గైః క్వచిదపి	శృంగా	4	తావన్మహత్త్వంపాణ్డిత్యం	,,	76
క్షణంబాలోభూత్వాక్షణమపి	వైరా	50	తుఙ్గంవేశ్మసుతాఃసతామభి	వైరా	20
క్షాన్తంనక్షమయాగృహోచిత	,,	6	తృషాశుష్యత్యాస్యే పిబతి	,,	19
క్షాన్తిశ్చేత్కవచేన కిం	నీతి	18	తృష్ణాంఛిన్ధిభజక్షమాం	నీతి	70
క్షీరేణాత్మగతోదకాయ	,,	67	త్వంరాజావయమప్యుపాసిత	వైరా	51
క్షుత్క్షామోపి జరాకృశోపి	,,	22	దాక్షిణ్యం స్వజనే దయా	నీతి	19
ఖల్వాటో దివసేశ్వరస్య	,,	85	దానంభోగోనాశస్తిస్రో	,,	35
ఖలోల్లాపాః సోఢాః కథమపి	వైరా	4	దిక్కాలాద్యనవచ్ఛిన్నా	,,	1
గఙ్గాతరఙ్గహిమశీకర	,,	24	దిశవనహరిణేభ్యో	శృంగా	34
గఙ్గాతీరే హిమగిరిశిలా	,,	98	దీనాదీనముఖైస్సదైవ	వైరా	21
గజభుజఙ్గవిహఙ్గమ	నీతి	86	దురారాధ్యాశ్చామీతురగ	,,	77
గాత్రంసఙ్కుచితంగతిర్విగలితా	వైరా	73	దుర్జనఃపరిహర్తవ్యో	నీతి	43
గుణవదగుణవద్వాకుర్వతా	నీతి	96	దైవేనప్రభుణాస్వయం	,,	91
గురుణా స్తనభారేణ	శృంగా	17	దౌర్మన్త్ర్యాన్నృపతిర్వినశ్యతి	,,	34
చణ్డాలః కిమయంద్విజాతి	వైరా	96	ద్రష్టవ్యేషు కిముత్తమం	శృంగా	7

శ్లోకారంభము.	శతకము.	శ్లోకసంఖ్య	శ్లోకారంభము.	శతకము.	శ్లోకసంఖ్య
ధన్యానాంగిరికన్దరేషు	వైరా	14	ప్రదానంప్రచ్ఛన్నంగృహ	నీతి	58
ధన్యాస్తఏవధవలా	శృంగా	16	ప్రసహ్యమణి ముద్ధరేత్	,,	4
నసంసారోత్పన్నం చరిత	వైరా	11	ప్రాజ్ఞామేతిమనాగనాగత	శృంగా	24
నకశ్చిచ్చణ్డకోపానాం	నీతి	47	ప్రాణాఘాతాన్నివృత్తిఃపర	నీతి	55
నగమ్యోమన్త్రాణాం నచ	శృంగా	56	ప్రాప్తాఃశ్రియఃసకలకామ	వైరా	67
నధ్యాతంపదమీశ్వరస్య	వైరా	45	ప్రారభ్యతేనఖలువిఘ్నభయేన	నీతి	73
ననటానవిటానగాయకా	,,	56	ప్రియసఖివిపద్దణ్డ వాత	,,	89
నమస్యామోదేవాన్నను	నీతి	92	ప్రియాన్యాయ్యావృత్తిర్మలిన	,,	57
నమ్రత్వేనోన్నమన్తఃపర	,,	61	ప్రీణాతియస్సుచరితైః	,,	60
నాభ్యస్తాప్రతివాదిబృన్ద	వైరా	46	ప్రోద్యత్ప్రౌఢప్రియఙ్గుద్యుతి	శృంగా	98
నామృతం న విషం కిఞ్చిత్	శృంగా	44	ఫలంస్వేచ్ఛాలభ్యంప్రతివన	వైరా	27
నిన్దన్తునీతినిపుణాయది	నీతి	75	ఫలమలమశనాయస్వాదు	,,	54
నివృత్తాభోగేచ్ఛాపురుష	వైరా	9	బాలే లీలాముకులిత	శృంగా	62
నూనంహితేకవివరావిపరీత	శృంగా	10	బోద్ధారోమత్సరగ్రస్తాః	నీతి	2
నూనమాజ్ఞాకరస్తస్యాః	,,	11	బ్రహ్మజ్ఞానవివేకనిర్మలధియః	వైరా	18
నేతాయస్యబృహస్పతిః	నీతి	82	బ్రహ్మాణ్డమణ్డలీమాత్రం	,,	92
నైవాకృతిఃఫలతినైవకులం	,,	98	బ్రహ్మయేనకులాలవత్	నీతి	93
నోసత్యేనమృగాఙ్కఏష	శృంగా	46	బ్రహ్మేన్ద్రాదిమరుద్గణాన్	వైరా	40
పద్మాకరందినకరోవికచం	నీతి	64	భక్తిర్భవే మరణజన్మభయం	,,	68
పరిక్షీణః కశ్చిత్స్పృహయతి	,,	87	భగ్నాశస్యకరణ్డపిణ్డితతనోః	నీతి	83
పరిభ్రమసి కిం ముధాక్వచన	వైరా	62	భవన్తినమ్రాస్తరవః	,,	62
పరిమళభృతోవాతాఃశాఖా	శృంగా	81	భిక్షాశనంతదపినీరస	వైరా	15
పరివర్తిని సంసారేమృతః	నీతి	25	భిక్షాశీజనమధ్యసఙ్గరహితః	,,	95
పరేషాంచేతాంసిప్రతిదివస	వైరా	61	భిక్షాహారమదైన్యమప్రతి	,,	30
పాణిఃపాత్రం పవిత్రం భ్రమణ	,,	99	భీమంవనంభవతియస్య	నీతి	101
పాణింపాత్రయతాంనిసర్గ	,,	90	భోగానభుక్తావయమేవభుక్తా	వైరా	7
పాతాలమావిశసియాసి	,,	79	భోగాభఙ్గురవృత్తయో బహు	,,	59
పాన్థస్త్రీవిరహానలా	శృంగా	84	భోగామేఘవితానమధ్య	,,	35
పాపాన్నివారయతియోజయతే	నీతి	66	భోగాస్తుఙ్గతరఙ్గభఙ్గ	,,	34
పుణ్యైర్గ్రామేవనేవామహతి	వైరా	28	భోగే రోగభయం కులే	,,	31
పుణ్యైర్మూలఫలైస్తథాప్రణయి	,,	26	భ్రాన్తందేశమనేకదుర్గవిషమం	,,	2
ప్రణయమధురాః ప్రేమోద్గా	శృంగా	20	భ్రూచాతుర్యాత్కుఞ్చితాక్షాః	శృంగా	43
ప్రథితఃప్రణయవతీనాం [రాః	,,	85	మణిశ్శాణోల్లీఢఃసమర	వైరా	36

శ్లోకారంభము.	శతకము	శ్లోకసంఖ్య	శ్లోకారంభము.	శతకము	శ్లోకసంఖ్య
మజ్జత్వమ్భసియాతు మేరుశిఖరం	నీతి	99	రత్నైర్మహార్హైస్తుతుషుర్న	నీతి	72
మత్తేభకుమ్భదలనేభువి	శృంగా	73	రమ్యంహర్మ్యతలంనకింవసతయే	వైరా	80
మధుతిష్ఠతివాచియోషితాం	,,	60	రమ్యాశ్చన్ద్రమరీచయస్తృణవతీ	,,	79
మధురంమధురైరపి	,,	82	రాగస్యాగారమేకంనరక	శృంగా	29
మనసి వచసి కాయే పుణ్య	నీతి	71	రాజం స్తృష్ణామ్బురాశేర్నహి	,,	28
మహాశయ్యాపృథ్వీవిపుల	వైరా	94	రాజన్దుధుక్షసియదిక్షితి	నీతి	38
మహేశ్వరేవాజగతా	,,	84	రాత్రిఃసైవపునస్సఏవ	వైరా	41
మాతర్మేదిని తాత మారుత	,,	100	లభేతసికతాసుతైల	నీతి	5
మాతర్లక్ష్మిభజస్వ	,,	93	లాఙ్గూలచాలనమధశ్చరణావ	,,	24
మాత్సర్యముత్సార్యవిచార్య	శృంగా	36	లీలావతీనాం సహజా	శృంగా	47
మానేమ్లానిఖణ్డితే	వైరా	78	లోభశ్చేదగుణేనకిం	నీతి	45
మాలతీశిరసిజృమ్భణోన్ముఖీ	శృంగా	23	వక్త్రంచన్ద్రవికాసిపఙ్కజ	శృంగా	5
ముఖేన చన్ద్రకాన్తేన	,,	16	వచసిభవతిసఙ్గత్యాగ	,,	71
ముగ్ధేధానుష్కతాకేయం	,,	13	వనేరణేశత్రుజలాగ్ని	నీతి	100
మృగమీనసజ్జనానాంతృణ	నీతి	51	వయంయేభ్యోజాతాశ్చిర	వైరా	48
మృత్పిణ్డోజలరేఖయావలయిత	వైరా	59	వయమిహపరితుష్టావల్కలై	,,	58
మోహంమార్జయతాముపార్జయ	,,	64	వరంతుఙ్గాచ్ఛృఙ్గాద్గురు	నీతి	78
మౌనాన్మూకః ప్రవచనపటు	నీతి	48	వరంప్రాణోచ్ఛేదస్సమద	,,	29
యతో మేరుః శ్రీమాన్నిపతతి	వైరా	72	వర్ణంసితంశిరసి	వైరా	74
యత్రానేకఃక్వచిదపిగృహే	,,	42	వలిభిర్ముఖమాక్రాన్తం	,,	8
యథాకన్దుకపాతేనోత్పతత్యా	నీతి	84	వహతిభువనశ్రేణింశేషః	నీతి	28
యదచేతనోపిపాదైఃస్పృష్టః	,,	30	వహ్నిస్తస్యజలాయతే	,,	79
యదా కిఞ్చిజ్జ్ఞోహం	,,	8	వాఞ్ఛాసజ్జనసంగతౌ	,,	52
యదాసీదజ్ఞానంస్మరతిమిర	శృంగా	69	వితీర్ణేసర్వస్వేతరుణ	వైరా	86
యదాయోగాభ్యాసవ్యసన	,,	68	విద్యానాధిగతాఃశ్రుత	,,	47
యదేతత్పూర్ణేన్దుద్యుతిహార	,,	48	విద్యానామనరస్యరూప	నీతి	17
యదేతత్స్వచ్ఛన్దం	వైరా	82	విపదిధైర్యమథాభ్యుదయే	,,	53
యద్ధాత్రానిజఫాలపట్ట	నీతి	41	విపులహృదయైరీశైరేతజ్జగ	వైరా	57
యస్యాస్తి విత్తంసరసః	,,	33	విదుదుపచితమేఘంభూమయః	శృంగా	91
యావత్స్వస్థమిదంశరీరమరుజం	వైరా	75	విరమతబుధాయోషిత్సఙ్గాత్	,,	60
యసాధూంశ్చఖలాన్కరోతి	నీతి	94	విరమవిరసాయాసాద	నీతి	97
యేవర్తన్తేధనపతిపురః	వైరా	28	విరహేపిసఙ్గమఃఖలు	శృంగా	61
యేసంతోషనిరన్తరప్రముదితా	,,	29	విశ్రమ్యవిశ్రమ్యవన	,,	25

శ్లోకారంభము	శతకము	శ్లోకసంఖ్య	శ్లోకారంభము	శతకము	శ్లోకసంఖ్య
విశ్వామిత్రపరాశరప్రభృత	శృంగా	80	సన్మార్గేతావదాస్తే ప్రభవతి	శృంగా	74
విస్తారితం మకరకేతన (యో	,,	52	సపరప్రతారకోసౌ నిన్దతి	,,	72
వేశ్యాసౌమదనజ్వాలా	,,	58	సమ్పత్సుమహతాంచిత్తం	నీతి	56
వ్యాఘ్రీవతిష్ఠతిజరా	వైరా	38	సహకారకుసుమకేసర	శృంగా	86
వ్యాదీర్ఘేణచలేన	శృంగా	54	సారమ్యానగరీమహాన్స	వైరా	41
వ్యాలంబాలమృణాల	నీతి	6	సింహఃశిశురపినిపతతి	నీతి	31
శక్యోవారయితుంజలేన	,,	11	సిద్ధాధ్యాసితకన్దరే	శృంగా	32
శంభుస్స్వయంభుహరయో	శృంగా	1	సుధాశుభ్రంధామస్ఫురద	,,	89
శశిదివసధూసరో	నీతి	46	సృజతితావదశేషగుణాకరం	నీతి	87
శాస్త్రజ్ఞోపి ప్రగుణిత	శృంగా	77	స్తనౌమాంసగ్రన్థీకనక	వైరా	16
శాస్త్రోపస్కృతశబ్దసున్దరగిరః	నీతి	12	స్త్రీముద్రాంకుసుమాయుధస్య	శృంగా	9
శిరశ్శార్వంస్వర్గాత్పశుపతి	,,	10	స్థాల్యాంవైదూర్యమయ్యాం	నీతి	97
శుభ్రంసద్మసవిభ్రమాయువ	,,	95	స్నాత్వాగాఙ్గైఃపయోభిః [శి	వైరా	88
శృఙ్గారద్రుమనీరదే	శృంగా	30	స్ఫురత్స్ఫారజ్యోత్స్నాధవళి	,,	85
శ్రోత్రంశ్రుతేనైవనకుణ్డల	నీతి	63	స్మితంకిఞ్చిన్ముగ్ధంసరల	శృంగా	6
సంసారతవపర్యన్త	శృంగా	33	స్మితేనభావేనచలజ్జయా	,,	2
సంసారేఽస్మిన్నసారే	,,	31	స్మృతాభవతితాపాయ	,,	42
సంసారేస్వప్నసారేపరిణతి	,,	37	స్రజోహృద్యామోదావ్యజన	,,	88
సజాతఃకోప్యాసీన్మదన	వైరా	60	స్వల్పస్నాయువసావసేకమలి	నీతి	28
సతిప్రదీపేసత్యగ్నౌ	శృంగా	14	స్వాయత్తమేకాన్తహిత [నం	,,	7
సత్యంజనావచ్మి	,,	40	హర్తుర్యాతినగోచరంకిమపి	,,	13
సత్యానృతాచపరుషాప్రియ	నీతి	89	హింసాశూన్యమయత్నలభ్య	వైరా	97
సంతప్తాయసిసంస్థితస్య	,,	69	హేమన్తేదధిదుగ్ధసర్పి	శృంగా	97
సన్త్యన్యేపిబృహస్పతిప్రభృత	,,	27			

6

BCI

V.R. NAPLA M

AOUA101B 157

BC

Head Office:
ELLORE

మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	AOUA101B137
పుస్తకం పేరు	సుభాషితత్రిశతి
తారీఖు	31 December 2025
ముందు అట్ట	yes
వెనుక అట్ట	yes
మొత్తం పేజీలు	465
పెద్ద సైజు పేజీలు	no
ఖాళీ పేజీలు	CI,b,16,OCI
లేని పేజీలు	no
తయారు చేసినది	Jayalakshmi
పేజీలు విడదీసినది	Jayalakshmi
స్కాన్ చేసినది	Nandini
పరీక్ష చేసినది	SARANYA
పేజీలు పరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good.